Barcode : 5010010077981
Title - aandhrabhaashhaacharitramu bhaagamu 1
Author - chilukuuri naaraayand-araavu
Language - Telugu
Pages - 866
Publication Year - 1937
Barcode EAN.UCC-13
5010010077981

HISTORY
OF
TELUGU LANGUAGE

(IN TWO VOLUMES)

BY

C. NARAYANA RAO, M.A., L.T., Ph.D.,

Lecturer in Languages, C. D. College, Anantapur.

(Published from the income derived from the Maharajah of Bobbili Endowment for the furtherance of research in Sanskrit and Telugu.)

VOL. I.

WALTAIR.

PRINTERS:

ANANDA PRESS, MADRAS.

1937.

All Rights Reserved] [Rs. 6.

[30-c-27(17-2-37)—300]

ఆంధ్ర విశ్వకళాపరిషద్ గ్రంథమాల

(18-వ ప్రచురణము)

శ్రీః

ఆంధ్రభాషాచరిత్రము

కర్త:

చిలుకూరి నారాయణరావు, ఎమ్. ఏ., ఎల్. టి., పి హెచ్. డీ.

సంస్కృతాంధ్ర కర్ణాటక భాషాధ్యాపకుడు,

రాయలసీమ కళాశాల, అనంతపురము.

1-వ భాగము.

వాల్తేరు.

1937

మద్రాసు:

ఆనందముద్రణాలయమునందు

ముద్రితము.

సర్వస్వామ్య సంకలితము]

[రూ. 6-0-0

ఆంధ్రభాషాచరిత్రము.

ప్రథమముద్రణము: 300 ప్రతులు.

ఆంధ్రవిశ్వవిద్యాలయపు రిజిష్ట్రారుగా రయిన

సి. డి. ఎస్. చెట్టి, ఎమ్. ఏ. గారిచే ప్రచురితము.

వాల్తేరు.

ముద్రాపకులు:

ఆనందముద్రణాలయము: లోన్ స్క్వేర్,

మద్రాసు.

"స్వస్థాన వేష భాషాభిమతా స్సన్తో రసప్రలుబ్ధధియః
లోకే బహుమన్యన్తే వైకృతకావ్యాని చాన్య దపహాయ."

"దేవతల భాషగావునఁ దెలుఁగుకన్న
సంస్కృతమె మిన్నయని యంద్రు, సరియె తెలిసె;
రసికుఁడగువాఁడు తనదు జోరుసిగలోనఁ
దులసినే యిడుకొనునొ జాజులనె యిడునొ !"

ఏవం హి శ్రూయతే:

" బృహస్పతి రింద్రాయ దివ్యం వర్షసహస్రం

ప్రతిపదోక్తానాం శబ్దానాం

శబ్దపారాయణం

ప్రోవాచ

నాన్తం జగామ. "

(మహాభాష్యము)

పీఠిక.

అన్ని దేశములలోను జనులందఱును నొక్కటే భాష నెందుకు మాట్లాడరు? శబ్దములు మొట్టమొదట నెట్లుత్పత్తి నొందినవి? మాటకును నది తెలియజేయు వస్తువునకును గల సంబంధమేమి? ఒక మనుష్యునికిఁగాని, ఒక వస్తువునకుఁగాని, యున్న పేరే యేల యుండవలెను? మఱియొక పే రెందుకు లేదు?—ఇట్టి ప్రశ్నలు మనుష్యులు తమ భాషనుగుఱించి యాలోచింప మొదలుపెట్టిన నాఁటనుండియు కలుగుచునే యున్నవి. పూర్వకాలమున నిట్టి ప్రశ్నలకు సమాధానములు మతమునకు సంబాధించి యుండెడివి. దైవమో, ఏదో యొక పేరుగల దేవుఁడో భాషను సృజించినాఁడనియో, లేదా, దేవుఁడు జంతువులనన్నిటిని మొట్టమొదట సృష్టినందిన పురుషునియొద్దకు తీసికొనిపోఁగా, ఆ మనుష్యుఁడు వానికి పేళ్లుపెట్టినాఁ డనియో, సమాధానము చెప్పుచుండెడివారు. మనుష్యుఁడు చేసిన పాపములకును, నతని యహంభావమునకును దండనముగా మనుష్యులభాషలలో ననేకత్వము సంభవించినదని బైబిలుప్రాచీన భాగమునందు తెలుపఁబడియున్నది. యూదు లిట్టి సామాన్యప్రశ్నములను గూర్చికాక స్వయంవ్యక్తములు కాని కొన్ని సంజ్ఞావాచకశబ్దముల లను గూర్చి విచారించుచుండెడివారు.

గ్రీకు వైయాకరణులుకూడ నిట్టి వ్యుత్పత్తులనుగూర్చియే వాదములు చేయుచుండిరి. కాని, వారి వ్యుత్పత్తులు శాస్త్రీయములుకాక, ధ్వనిసామ్యము ననుసరించి యుండెను. ఊహచేత కిట్టించిన వ్యుత్పత్తులతోఁ వారు తృప్తిపడుచుండెడివారు. అయినను, వా రిట్టి స్వల్పవిషయములనేకాక, మాటలు తాము తెలియఁజేయు భావములకు స్వాభావికములును, ఆవశ్యకములును నయిన చిహ్నములా? లేక, సాంకేతికములును, ఇచ్ఛాధీనముగ నేర్పరుపఁబడినవియు నయిన గుఱుతులా? ఆయా భావముల కాయామాటలనేకాని, ఇతర శబ్దముల నుపయోగింప వీలులేదా?—అనునిట్టి సామాన్య విషయములనుగుఱించి కూడ నెక్కువగా వాదములు చేసియుండిరి. ప్లేటో వ్రాసిన "క్రేటిలాస్" అను గ్రంథమువంటి గ్రంథములలో నిట్టి యనంతములయిన వాదములు కనఁబడుచున్నవి. వీని కొకదారియు నొకతెన్నును నుండదు; సిద్ధాంతము తేలదు. వారి వాదమున కాధారము తమ గ్రీకుభాష మాత్రమే యగుటచేత నొక సిద్ధాంతమును తేల్చుటకు వీలు లేకపోయినది. ఇట్టివాదములే చాలకాలమువఱకును జరిగినవి. పరస్పర సామ్యభాషాశాస్త్రమును గుఱించి (Comparative Philo-

logy) యొక్క శతాబ్దమునుండియు కృషి జరుగుచున్నను, నిప్పటికి నిట్టి ప్రశ్నలకు సరియైన సమాధాన మిదియని చెప్ప వీలులేదు. గ్రీసుదేశములో భాష స్వాభావికమనియు (phusei), సాంకేతికమనియు (thesei) వాదించువారు రెండు పక్షములుగా నేర్పడి ఘోరముగా వాదములు చేసినారు. సోక్రెటీసను తత్త్వవేత్త శబ్దమునకును వస్తువునకును స్వాభావికమైన సంబంధ మేమియు లేదని యొప్పుకొన్నను, నట్టి స్వాభావికసంబంధముగల భాషయొకటియావశ్యకమని యభిప్రాయపడినాఁడు. ఈ యభిప్రాయము ననుసరించియే బిషప్ విల్కిన్సు మొదలయిన నవీనులు తాత్త్వికభాషానిర్మాణమునకుఁ బ్రయత్నములు చేసినారు.

పైని చెప్పఁబడిన వాదము లెంత మనోహరములుగా నున్నను, నవి శాస్త్రీయములని చెప్ప వీలులేదు. భాషావిషయముల నొకచోటఁ జేర్చి, వానిని వర్గీకరించి, అందువలన తేలిన సామాన్యసూత్రముల నేర్పరించుటయే భాషాశాస్త్రము చేయవలసిన పని. గ్రీకు వైయాకరణు లట్టిపనిని చేయలేదు. శాస్త్రీయముగా భాషావిషయమై తత్త్వదృష్టితో నాలోచించినవారు ప్రాచీనభారతవర్షీయులు. ప్రాచీనవేదభాష కొన్నిపట్టుల దుర్గ్రాహమయ్యెను; కాని, వేదమత ప్రాబల్యముచేత మంత్రములలోని యొక మాత్రయైనను తప్పకుండ, తరువాతి తరములవారు వేదములను కాపాడుకొనుచు వచ్చినారు. స్వల్పవిషయములలోఁ గూడ వేదములలో నెట్టి వ్యత్యాసమును కలుగ లేదు. ఇందువలన ధ్వనులను సంస్కృతవైయాకరణులు స్థాన, కరణ, ప్రయత్నాది భేదములతో వర్గీకరణముచేసి, వ్యాకరణరూపముల నద్భుతముగా నేర్పరించి, కృత్రిమమును సాంకేతికమును నయినను, నల్పాక్షరత్వాసందిగ్ధత్వాది నియమములతో నాశ్చర్యకరముగ భాషాశాస్త్రమును రచించినారు. ఈ ప్రాచ్యపద్ధతికిని పాశ్చాత్యపద్ధతికిని చాల భేదమున్నది. పాణిన్యాదుల గ్రంథములను పఠించిన పాశ్చాత్యుల కీపద్ధతి యద్భుతావహమైనది. అందుచేతనే, సంస్కృత వ్యాకరణ సంజ్ఞలను పాశ్చాత్య భాషాశాస్త్రజ్ఞులు కూడఁ గొన్నిటి నవలంబించి యిప్పటికిని వానిని విడువలే కున్నారు.

ఐరోపాఖండములో భాషాశాస్త్రము మొదట గ్రీసుదేశములోను, తరువాత రోములోను చాల మందముగా నభివృద్ధి పొందినది. అరిస్టాటిలు మొట్టమొదట భాషాభాగముల నేర్పాటుచేసి, విభక్తియను నూహను బయలు పఱిచినాఁడు. ఈతఁ డారంభించినదానిని స్టోయికులు (Stoics) అను తత్త్వవాదులు సాగించినారు; వీరు కల్పించిన వ్యాకరణ విభాగములను, సంజ్ఞలను తరువాతివారు కూడ నవలంబించినారు కాని, యా సంజ్ఞలు లాటినుభాషలో నుండుటచేత, వానికి తప్పు టర్థములను కల్పించినారు. 'జెనికె' (genikē)

అనగా 'విశేషవిభక్తి' అను నర్థమున వాడినదానిని 'జెనిటివుస్' (genitivus) 'ఉత్పత్తివిభక్తి' అను నర్థమునను, 'ఐతిఆతికె' (aitiatikē) అనగా కర్త విభక్తి యను నర్థము కలదానిని 'ఐతిఆఓమై' (aitiaomai) 'నిందించుచున్నాను' అను నర్థమునను వాడినారు. తరువాతికాలమున నలగ్జాండ్రియా పట్టణమున వైయాకరణులు బయలుదేరినారు. పూర్వకవుల కావ్యముల కర్థము దుర్గ్రాహ్యముకాఁగా, వాని కర్థము చెప్పుటయే వీరి ముఖ్యోద్దేశమయ్యెను. వీరు విభక్తి విశేషములను గుఱించియు, మాటల యర్థములను గుఱించియు కృషిచేసి, సామ్యము, సామ్యరాహిత్యము, అను రెండు విషయములనుబట్టి యాయా విభాగములను చేసినారు. కాని, భాషాస్వభావమును గూర్చిన జ్ఞానము నలగ్జాండ్రియా వైయాకరణులుగాని, వారి ననుసరించిన తరువాతి రోముదేశపు వైయాకరణులుగాని వృద్ధిపొందింపలేదు. అందుచేత చాలకాలమువఱకును వ్యుత్పత్తి శాస్త్రము (నిరుక్తము) బాల్యావస్థలోనే నిలిచిపోయినది.

ఐరోపాలో మధ్య యుగమునఁ గూడ భాషాశాస్త్ర మభివృద్ధి పొందలేదు. చర్చి ప్రాబల్య మెక్కువగా నుండుటచేతను, చర్చి అవలంబించిన భాష లాటినుభాష యగుటచేతను, లాటినుభాషను, ఆనాఁటి నాగరకతనుగుఱించియు మాత్రమే యా కాలములో కృషిచేయుచుండెడివారు. కాని, ఈ లాటినుభాష నప్పటిపండితులు శాస్త్రదృష్టితో పరిశీలింపలేదు. ఒకదాని తరువాత నింకొకటిగాఁ బొడచూపుచుండిన దేశభాషలనుగుఱించి వారు మొదలే యాలోచింపలేదు.

మధ్యయుగ మంతరించిన వెంటనే యైరోపాలో జాతీయోజ్జీవనము కలిగినది. అందుమూలమున నన్నివిషయములందును విశాలదృష్టి యుదయించినది. లాటినుభాషకుఁ దోడుగా గ్రీకుభాషకుఁ గూడ ప్రాముఖ్యము కలిగినది. లాటినువాఙ్మయమున నుత్తమగ్రంథపఠనము మూలమున ప్రమాణ లాటినుభాషా పరిశోధనను హెచ్చయి వ్యాకరణముఁ గూర్చిన కృషి ప్రబలినది. పండితు లందఱు నప్పటినుండియు సిసిరో వ్రాసిన లాటినుభాషను పరమలక్ష్యముగా నుంచుకొని, యతనివలె వ్రాయుటకు ప్రయత్నములుచేయ నారంభించిరి. ఈ లోఁగా దేశభాషలలో వాఙ్మయ సృష్టి కలుగుటచేతను, వాని ప్రాధాన్య మెక్కువ యగుచుండుటచేతను, నంతర్జాతీయ సహవాసమును వ్యాపారమును నభివృద్ధి యగుటచేతను, ఐరోపాలోని దేశభాషలను గూర్చిన వ్యాసంగ మభివృద్ధి యాయినది. ఈ కాలముననే ముద్రణయంత్రనిర్మాణము జరిగినది. ఇందుమూలమున దేశభాషలను చదువుట కవకాశములు హెచ్చయినవి. బైబిలు ప్రాచీనభాగమునకు మూలముహీబ్రూ 1

భాషలో నుండుటచేత నానాఁటి మతాచార్యులు హీబ్రూభాషలో నెక్కు వగా కృషిచేయ మొదలుపెట్టిరి. హీబ్రూభాష స్వర్గములో దేవతలుమాట్లాడు భాష యను నభిప్రాయము స్థిరపడుటచేత, ప్రపంచములోని భాష లన్నియు హీబ్రూభాషాజన్యములే యను నభిప్రాయము కుదురుకొన్నది. హీబ్రూభాష సెమెటిక్ భాషా కుటుంబములోనిది. ఈ సెమెటిక్ భాషల స్వభావ మానాఁటివారికి తెలిసియుండలేదు. ఈ సెమెటిక్ భాషల నిర్మాణ మునకును, యూరోపియను భాషల నిర్మాణమునకును నెట్టి సంబంధమును లేకపోయినను, యూరోపియను భాషలు హీబ్రూభాషాజన్యములే యను నిశ్చ యముచేత, హీబ్రూ పదములకును యూరోపియను భాషా పదములకును నేదో యొకరీతిగా ముడిపెట్టుట కారంభించినారు. అందువలన భాషాశాస్త్ర మెన్నో దోషములపా లయినది. హీబ్రూభాషను కుడినుండి యెడమ వైపునకు వ్రాయుదురు; ఆ పద్ధతినుండియే యూరోపియను భాషలలో నెడమనుండి కుడివైపునకు వ్రాయుపద్ధతి పుట్టినదని యూహించినవా రగుటచేత, నెట్టి మాటలనయినను వానిలోని యక్షరములను, ధ్వనులను తారుమారు చేసి, మార్చి, చేర్చి, యర్థసామ్య మెంతదూరముగా నున్నను సరే, వారు యూరో పియను శబ్దములకు హీబ్రూ ప్రకృతుల నేర్పాటు చేయుచుండిరి. ఈ రీతిగా నెవరి యిష్టానుసారము వారు తమయూహల ననుసరించి వ్యుత్పత్తులను గల్పించి నను, నిందువలన భాషాశాస్త్రము మొట్టమొదట తప్పుత్రోవ త్రొక్కినను, కొంత కాలమునకు శబ్దజాలము నొకచోటఁ జేర్చి, వర్గీకరణము చేయుటచేత, తరువాతివారు కొంత నిదానముతో నాయా శబ్దములనుగురించి శాస్త్రీయ దృష్టితో నాలోచించుటకు మార్గ మేర్పడినది.

ప్రాచీన గోథానికు (జెర్మానికు) భాషలలో 'వుల్ఫిలా' అను నతఁడు వ్రాసిన బైబిలుయొక్క గాథికు భాషాంతరీకరణము మొదలయిన గ్రంథము లీ లోఁపుగా బయలుపడినవి. అదే సమయమున నాంగ్లో - సాక్సను (ప్రాచీ నాంగ్లభాష), జర్మను, ప్రాచీన ఐస్లాండికు భాషలలోఁ గూడ బైబిలు వ్రాయఁబడినది. ఇందు మూలమున 18, 19 శతాబ్దములలో నీ భాషా కుటుంబమునుగురించి చారిత్రాత్మక మగు వ్యాకరణము వ్రాయుట కవకాశ మేర్పడినది. అయినను నాకాలములో భాషాచరిత్రనిర్మాణముమీఁద దృష్టి తక్కువయనియే చెప్పవలెను. ఏదోయొకభాష పరిణామమునుగురించి యెక్కు వగా నాలోచింపక, యప్పటి విద్వాంసులు వ్యవహారములో నున్న యనేక భాషలలోని శబ్దజాలము నొకచోట చేర్చుటయందే శ్రద్ధవహించియుండిరి. ఇట్టివారిలో లీబ్నిజ్ అను తత్త్వవేత్త ముఖ్యుఁడు. ప్రపంచ మంతటికిని సామాన్యముగా నొక భాషను నిర్మింపవచ్చునని యాతని నిశ్చయమగుట

చేత, నతడు పీటర్ ది గ్రేట్ అను చక్రవర్తిని ప్రేరేపించి యాతని రాజ్యమున వాడుకలోనున్న యన్నిభాషలకును సంబంధించిన పదసముదాయములను సమకూర్పింపఁ బ్రయత్నించినాఁడు. కేథరీన్ (II) చక్రవర్తినికిఁగూడ నిట్టిపనియందు చాలకుతూహల ముండెడిది. ఈ రాజాదరమువలననే 'పల్లాసు' (1786-87), హెర్వాసు (1800-5), ఆడెలుంగు (1806-17), అనువారు తమ నానాభాషాకోశములను రచించినారు. ఈ నిఘంటువులలో లోపములు లేకపోలేదు. వీనిలో విమర్శదృష్టి లేదు. అన్నిభాషలను గురించియు నొకటే రీతిగా వీనిలో వ్రాయలేదు. నైఘంటుక విషయములే వీనిలో నెక్కువగాని, వ్యాకరణవిషయము లెక్కువగా లేవు. బైబిలుగ్రంథము మాత్రమే వీని కాధారము. అయినను నీ కోశము లానాఁడు చాలముఖ్యములుగా నుండెడివి. వైయాకరణులు వానిని ప్రమాణగ్రంథములుగా తలంచి, వాని యాధారమునఁ బరిశోధనలు చేయుచుండిరి. ఈపరిశోధనములమూలముననే పందొమ్మిదో శతాబ్దమున భాషాశాస్త్రమునకుఁ గ్రొత్త జీవము వచ్చినది. ఇదిగాక, భాషాశాస్త్రమునకు శబ్దజాలముకాక వ్యాకరణమే ముఖ్యమని తలంచినవారిలో పైని చెప్పిన హెర్వాసు పండితుఁడే మొదటివాఁడని జ్ఞాపక ముంచుకోవలెను.

సామ్యభాషాశాస్త్రము (Comparative Linguistics) ఆరంభము కాకమునుపు భాషలనుగురించియు, భాషాబోధనముగురించియు నెట్టి యభిప్రాయము లుండెడివో కొంచె మాలోచింపవలసి యున్నది. అభ్యసింపఁదగిన భాష లాటిను. పండితులకుఁ బరిచయముండిన వ్యాకరణము లాటిను వ్యాకరణము. అందుచేత, వ్యాకరణమనిన లాటినుభాషావ్యాకరణమనియే చాలమంది యభిప్రాయమై యుండెను. ఇప్పుడు పిల్లలు నేర్చుకోవలసిన ముఖ్యవిషయములు దేశభాష, శాస్త్రము, చరిత్రము, మొదలయినవి; కాని, ఆకాలములో వీనిని బోధించుచుండలేదు; బదులలో లాటినుభాషావ్యాకరణమే ప్రధానపాఠ్యవిషయముగా నుండెడిది. ఇప్పుడు 'సెకండరీస్కూలు' అని చెప్పబడు పాఠశాలకు అప్పుడు—చాలకాలమువఱకు—'గ్రామరుస్కూలు' అనియు, డెన్మార్కుదేశములో 'లాటిన్‌స్కోలె' అనియు పేళ్లు. ఈపేళ్లు కలుగుటకు కారణము లాటిను భాషమీఁది యభిమానమే. సామాన్యముగా భాషాశాస్త్రము విషయమై లాటిను భాషాపఠనమునకుఁ గల ప్రాముఖ్యమునుగురించియే మనమిప్పు డాలోచింపవలసిన విషయము; ఈ లాటినుభాష భాషాశాస్త్రవిషయమున ననేకవిధములుగాఁ బ్రాముఖ్యమును వహించియుండెడిది.

లాటినుభాష ప్రకృతి ప్రత్యయ సంయోజనమువలన నేర్పడినది. అయినను నితరభాషా వ్యాకరణములనుగురించి ముచ్చటింపవలసి వచ్చినప్పు

షా భాషలకును లాటినునకును నెట్టి సంబంధమును లేని సందర్భములలో గూడ లాటిను వ్యాకరణసంజ్ఞల నుపయోగించుచు వచ్చినారు. ఇంగ్లీషు, డేనిషు, భాషలలో ద్వితీయా, చతుర్థీ, పంచమీ విభక్తి ప్రత్యయములు లేకున్నను నా భాషల వ్యాకరణములలో నా విభక్తులను జేర్చినారు. విచక్షణత లేకుండ నన్ని భాషల వ్యాకరణములలోను క్రియా ప్రక్రియయంతయు లాటిను వ్యాకరణము ననుసరించి చేరినది. అందుకోస మాయాభాషల నిజస్థితికి మార్పు, కూర్పు, చేర్పులు కలుగవలసి వచ్చినది. ఆ యా భాషలలో లేని విషయములను లాటిను భాషలో నున్నవిగదా యని చేర్చుట, లాటినులో లేవను కారణము చేత నా భాషలలో నుండు విషయములను వదలిపెట్టుటకూడ జరిగినది. లాటిను వ్యాకరణ ప్రమాణముతో నితర భాషలనుగూర్చి యోచించుటయిప్పటికిని నంతరించలేదు. చాల వ్యాకరణములలో లాటిను భాషావ్యాకరణదృష్టి యిప్పటికిని కనంబడుచునే యున్నది.

లాటినుభాషను వ్రాతమూలముగా నేర్పుచు, నుచ్చారణమును గురించి శ్రద్ధ తీసికొనకపోవుటచేత నక్షరములే ప్రధానములయినవి కాని, ధ్వనులకుం బ్రాధాన్యము కలుగలేదు. పదియాఱవ శతాబ్దమునాటికే ఫ్రెంచి విద్వాంసులును, ఇంగ్లీషు విద్వాంసులును నొకటే లాటినుభాషలో పాండిత్యము సంపాదించియున్నను, నా భాషలో సంభాషణ చేయునప్పు డొకరిమాట లొకరికి బోధపడకుండ నుండెడివి. భాషింపబడున దేభాష, వ్రాతలోనున్నది భాషకుసరియైన గుఱుతుకాదు. భాషాజీవము నోటిలోను, చెవిలోను నున్నది; కలములోను, కంటిలోను లేదు, అను విషయము నానాటి విద్వాంసులు గ్రహింపలేదు. ఇందువలన భాషాతత్త్వము, భాషా పరిణామములంగూర్చి సరియైన జ్ఞానము కలుగలేదు. ఒకభాషను మాట్లాడనేర్చుకొనుట కెవకాశము లున్నను పండితులు దానిని చదువుటతోనే తృప్తిపడుచుండెడివారు. భాష ధ్వన్యాత్మకమను సంగతి పదియాఱవ శతాబ్దమునుండియు భాషాతత్త్వవాదులకు సంపూర్ణముగా నిప్పటికిని పట్టువడలేదు. స్వరశాస్త్రమునుగుఱించి యెక్కువగా నిప్పుడు కృషి జరుగుచున్నది. కాని, భాషనుగుఱించి వ్రాసినప్పటికిని చాలమంది యక్షర విన్యాసమునుగూర్చి యాలోచింతురుగాని, ధ్వని పరిణామమును గుఱించి యాలోచింపరు. వారు తాము వ్రాసినదానిని మరల చదువుకొన్నప్పుడు తబ్బిబ్బులు పడుటకూడ తటస్థించుచుండును. "పరిశోధకునికి సర్వశాస్త్ర శిక్షణము లేకపోవుటవలన ముఖ్యమయిన భాషాశాస్త్ర విషయములను, సూత్రములను, విడిచిపెట్టుటయో, తారుమారు చేయుటయో, జరుగుచున్నదన్నందు కనేకోదాహరణములను చూపవచ్చును. స్లీకరుపండితుఁడు లిథువేనియను భాషలోని స్వరములను గుర్తించకపోవుటయు, కుర్షాటుపండి

తుఁడు వానిని తెలియఁజేసినను తెలిసికొనలేక పోవుటయు నిందుకుఁ గారణము" అని స్వీటు తన 'Handbook of Phonetics' శిక్షాసంగ్రహము అను పుస్తకమున 1877 సం॥ రములో తెలిపిన అభిప్రాయ మిప్పటికిని వర్తించుచున్నది. ఈ రీతిగాఁ జెవికి సంబంధించిన శబ్దశాస్త్రముకంటె కంటికి సంబంధించిన శబ్దశాస్త్రము ప్రాముఖ్యమును బొందుటకుఁ గారణము లాటిను భాషాభ్యాసమునకు ప్రాధాన్యము నిచ్చుటయే యనిచెప్పుట కెట్టిసందేహమును లేదు.

మధ్యయుగములో లాటినుభాషనే యంతముఖ్యముగా నభ్యసించుటకుఁ గారణము జ్ఞానసంపాదనము నిమిత్తము కాదు; జ్ఞానసంపాదము నిమిత్తమైనయెడల నేదయిన నొక యాఫ్రికాదేశపు భాషనుగాని అమెరికాదేశపుభాషనుగాని పరిశోధింపవచ్చునుగదా. లాటినువలన నేదయిన ప్రయోజనము కలుగునని కాని, అందు మూలమున నాధ్యాత్మిక విజ్ఞానము కలుగునని కాని, యప్పటివా రాభాష నభ్యసింపలేదు. అట్టి యభిప్రాయమే యుండినఁ బూర్వకాలపు లాటినువాఙ్మయమును గాని, తర్వాతికాలపు మత వాఙ్మయమునుగాని యా కాలమువారు పఠించియుందురు. లాటిను ప్రయోజనము పండితు లొకరితో నొకరు మాట్లాడుకొనుటమాత్రమే. లాటినుభాషను కొలఁదిగానో గొప్పగానో యభ్యసింపని వాఁ డానాఁటి పండితకోటిలోఁ గాని, చర్చిలోఁ గాని చేరుట కర్హుఁడు కాకుండెను. అందుచేత వ్యాకరణమనిన శబ్దముల ప్రకృతి ప్రత్యయవిభజనమును చెప్పుశాస్త్రముకాదు. అదియొక కళ. పదముల నామ క్రియా విభక్తులను వర్ణించి వానిని సంభాషణలోను, వ్రాఁతలలోను, నుపయోగించుటయే యాభాషాసంపాదనమువలని ప్రయోజనము. 'నీ విట్లే యనవలెను, ఇట్లనకూడదు' అనిమాత్రమే పాఠశాలలలో బోధించుచుండిరి. శబ్దములను వల్లెవేయుట, సూత్రములను రుక్కవేయుట, వానిప్రకారము వ్రాయను మాట్లాడను నేర్చుకొనుట, ఇవే వ్యాకరణముయొక్క యుపయోగములు. భాషావిషయములను న్యాయముగా పరిశీలించుట వ్యాకరణమునకు విరుద్ధము. ఇందుమూలమున వ్యాకరణ మాజ్ఞాపించుశాస్త్ర మయినదికాని, భాషా మర్యాదను వర్ణించుశాస్త్రమయినది కాదు. ఈ ప్రకారముగా వ్యాకరణము ప్రయోజనములు సుశబ్దము నుపయోగించుట, యపశబ్దమును పరిహరించుట యనునవి. తరువాతికాలములో దేశభాషలకు వ్యాకరణములు పుట్టినప్పుడుఁ గూడ వాని ప్రయోజనము నిట్టిదే యయి యుండినది.

శబ్దజాలము విషయమై కూడ నాకాలపువారి దృష్టి యీ మార్గమునే త్రొక్కినది. ఆకాలపు ఫ్రెంచి, ఇటాలియను సాహిత్యపరిషత్తులు ప్రకటించిన నిఘంటువులలో నుత్తమ వాఙ్మయమున వాడుట కర్హమని యా పరిషత్తులు

తలంచిన శబ్దములు మాత్రమే చేరినవి. ఇప్పటి నిఘంటుకారులవలె వారాయా భాషలలోఁ దమదృష్టిపథమునఁ బడిన పదముల నన్నిటిని చేర్చియుండలేదు. అందుచేత నా నిఘంటువులలో నప్పటి వాడుకలోని శబ్దముల యర్థములను వివరింపక వానిని వ్రాసినవా రుండవలసినదని యుద్దేశించిన ప్రకారమర్థములను వివరించుచుండెడివారు.

భాష యిట్లే వాడవలెను అని ఆజ్ఞాపించుటవలన చాల ననర్థములున్నవి. భాషల చారిత్రకపరిణామము, భాషకుసంబంధించిన మానసికశాస్త్రము, వీనిని గుఱించి తెలిసిననాజ్ఞాపించువిధానము పోవును. ఆరీతిగాఁ జేయకున్న సుశబ్దాపశబ్దపరిజ్ఞానము వైయాకరణుల యిచ్ఛాధీనమగును. అందుచేత నొకప్పుడు వాడుకప్రకారము సుశబ్దమయినది నిషేధింపఁబడవచ్చును. ఒక శబ్దమునకు వైయాకరణులు రూపాంతరమును గూడ నిచ్చినప్పుడు రెండింటికిని లేనిపోని భేదములను కల్పించుచుండెడివారు. ఆభేద మెంత యముఖ్యమయిన దయినను నావ్యాకరణములను చదువుకొనువారు చెమటలుకార్చుకొని వల్లెవేయవలసినదే. ఇట్టి సూక్ష్మభేదములను కల్పించినవారిలో ఫ్రెంచిసాహిత్యపరిషత్తువారు ముఖ్యులు; ఇంగ్లాండువారు పరిషత్తును స్థాపించుకొనలేదు; లేనిపోని సూక్ష్మపరీక్షలను చేయను లేదు. వారు తమభాషను సహజముగా పెరుగనిచ్చినారు. అయినను ఇంగ్లీషు బడులలోను, వార్తాపత్రికాలయములలోను నప్పుడప్పుడు సుశబ్దాపశబ్దపరిజ్ఞానమునుగుఱించి సంకుచితాభిప్రాయములు బయలు వెడలుచునే యున్నవి. ఇప్పటికిని నిట్టి యభిప్రాయము లింగ్లాండులోనే యుండఁగా పదియెనిమిదో శతాబ్దమున నట్టి వున్నవనుట యొక యాశ్చర్యము కాదు.

లాటిను భాషాభ్యాసమువలన దేశభాషలకుఁ గొన్నియెడలఁ గీడు కలిగినది. లాటినుభాషామర్యాదకు విరుద్ధముగా నున్నను దేశభాషలు లాటిను వ్యాకరణసూత్రములనే యనుసరింపవలసియుండెను. మనుష్యుఁడు స్వభావముచేత పూర్వాచారపరాయణుఁ డగుటచేతను, బడిపంతు లట్టివారిలో నగ్రేసరుఁ డగుటచేతను, భాషలకు సహజాభివృద్ధి కలుగక కొంత నిరోధము కలిగినది.

పదునెనిమిదో శతాబ్దమునాఁటి గొప్ప వైయాకరణులు భాష సహజముగా ఉత్పత్తి యయినదా, కాదా, అను విషయమునుగుఱించి యెక్కువగా నాలోచించినారు. ఆదిమ మనుష్యు లందఱును నొకచోటఁ జేరి యీవస్తువులకును నీ భావములకును నీ మాటలను వాడుకొందమని పరస్పరము నేర్పాటు చేసికొన్నారను సిద్ధాంతమును రూసో పండితుఁడు ప్రతిపాదించినాఁడు. ఈవాదమునకుఁ బ్రబలమైన యాక్షేపణ లున్నవి. అంతకుఁబూర్వము భాష లేకుండ

కాలక్షేపముచేసికోఁ గలిగిన మనుష్యులకు భాషను వాడుకొనవలెనను నక్కఱ యెట్లు కలిగినది? వారి కంతకుముందే యభిప్రాయ ప్రకటనమున కొక సాధనము లేకున్న నీ భావమున కీమాట యని యెట్లే యేర్పాటుచేసికోఁ గలిగినారు? రూసో యభిప్రాయము భాషాచరిత్ర నిర్మాణమునకు ప్రయోజనకారి కాదు.

మాటలురాని స్త్రీపురుషులు సహజములయిన ధ్వనులతోను నభినయముతోను, బలమైన భావములచేత ప్రేరితులై సహజముగానే యొకరీతి భాషను సంపాదించినారని కాండిలాక్ పండితుని యభిప్రాయము. అట్టి ధ్వనులు సామాన్య భావములకు సంకేతము లవుననియు, క్రొత్త భావము లుదయించిన కొలఁది నభినయముతోఁ బాటు క్రొత్త ధ్వను లుత్పన్నములయి,మాట్లాడువారు కోరిన వస్తువులకును భావములకును గుఱుతు లవుననియు నాతని యభిప్రాయము. ఈ యాదిమ స్త్రీపురుషులకుఁ గ్రొత్తధ్వనులను పుట్టించు శక్తి యుండకున్నను వారిపిల్లల నాలుక లింకను బాగుగాఁ దిరిగి క్రొత్త ధ్వనులను పుట్టింతురు. ఆ ధ్వనులనుబట్టియు,వారి యభినయమును బట్టియు వారి తలిదండ్రులా క్రొత్తధ్వనుల కర్థముల నూహించి, యాధ్వనులను తాముగూడఁ జేయుటకుఁ బ్రయత్నింతురు. ఈరీతిగా నంతకంతకుఁ దరములు గడచినకొలఁదిని క్రొత్త మాటలు పుట్టుచుండును. చాల తరములవారు శ్రమపడి సాధించిన ధ్వనిసముదాయ మొక భాషగా నేర్పడును అని కాండిలాకు నభిప్రాయము.

పదియెనిమిదో శతాబ్దమున నీ భాషాప్రశ్నములనుగుఱించి యెక్కువగా నాలోచించినవాఁడు జోహన్ గాట్ ఫ్రీడ్ హెర్డరు అను విద్వాంసుఁడు. ఈతఁడు శాస్త్రీయమైన పరిశోధన మేమియుఁ జేయకపోయినను భాషాశాస్త్రోదయమునకుఁ గారణ మయినాఁడు. ఆతఁడు 1772 సం॥ రమున "భాషోత్పత్తి" అను వ్యాసమును వ్రాసి, దానికి బహుమానమును పొందినాఁడు. ఆవ్యాసమున నతఁడు భాష మనుష్యకల్పితమైనది కాదు; దైవదత్తము, అను నభిప్రాయమును ఖండించినాఁడు. దేవుఁడే భాషను నిర్మించి, మనుష్యుని మనస్సులోనికిఁ జొప్పించియున్న, నది యిప్పు డున్నదానికంటె సంపూర్ణముగాను తర్కశాస్త్రానుసారిగాను నుండియుండును. మనుష్యుల భాషలో నిప్పు డెంతో భాగము గందరగోళముగాను, క్రమరహితముగాను నున్నది. అందుచేత నది దైవనిర్మితము కాదు. మనుష్యకల్పితమే. మనుష్యుఁడు భాషల నిచ్ఛాపూర్వకముగాఁ గూర్చుండి సృష్టింపను లేదు. అది యతని యంతఃప్రకృతినుండి యావశ్యకమగుటచేత నుద్భవించినది. గర్భస్థ శిశువు భూమిపైఁబడుట కుబలాటము పడునట్లు, భాషకూడ మనస్సులోనుండి బయటికి వచ్చినది. తక్కిన జంతువులవలెనే మనుష్యుఁడుకూడఁ దన

భావములను ధ్వనులమూలముగా వ్యక్తముచేయును; కాని, భావప్రేరితమయిన ధ్వనుల మూలమునననే భాషయంతయు నుత్పత్తియయినదని చెప్ప వీలులేదు. ఆ ధ్వను లెంతస్థిరముగా కుదురుకొనియున్నను, మనుష్యుఁడు తానయి కోరి యాయా ధ్వనుల నాయాయర్థములలో వాడకున్న నది మనుష్యభాష కానేరదు. జంతువులకంటె నొకమెట్టుపైగా నుండి, క్రొత్త శక్తులను సంపాదించుటవలన మనుష్యుఁ డధికుఁడు కాలేదు. తన సర్వశక్తులను వేఱుమార్గమున నభివృద్ధిపొందించుకొనుటచేత నతని కా యాధిక్యమువచ్చినది. మనుష్యుఁడు జంతువులకంటె బలములోను, నంతఃకరణము (instinct) లోను తక్కువవాఁడే; అయినను నతని కన్నిమెడలను జంతువులకంటె శ్రద్ధ యెక్కువ. అతని సంపూర్ణమనస్తత్త్వ మతనిని జంతువులనుండి వేఱుచేయుచున్నది. ఈ మనస్తత్త్వ మిట్టిదియని విభజించి తెలియఁజేయ వీలులేదు. మనుష్యుఁడు తన మనస్సులోనికి సర్వేంద్రియములద్వారా చొరఁబడు వేదనలలోనుండి యొకదానిని వేఱుచేసి, దానిపై శ్రద్ధనిలుపఁగలఁడు. ఒక మేఁకపిల్లను చూచి, దానికి ముఖ్యమైన గుఱుతు 'మే' అని యార్చుటయని యేర్పాటుచేసికొని తరువాత మేఁకపిల్లను చూచునప్పుడు 'మే' అని ధ్వనిచేసి, దాని కాధ్వనినే పేరుగా నతఁడుకల్పించుకొనును. కనుక మేఁక 'మే' అని యఱచు జంతు వనునర్థము కలుగును. విశేష్యములు క్రియలనుండి పుట్టును. భాష దైవదత్తమే యైనచో మొదట విశేష్యములును దరువాత క్రియలును పుట్టియుండును. అనేకవిధములయిన భావములు మనస్సులో మెలఁగి యొకదానిలోని కింకొకటి సంక్రమించుచుండును. అందువలన మాటలకు సూక్ష్మమైన యర్థభేదములు కలిగి, యుత్ప్రేక్షలమూలముగాఁ గ్రొత్తశబ్దములు పుట్టుచుండును. ఇందుమూలమున నాకారము కనఁబడకుండ పులిమిన రంగులుగల యొకపట మేర్పడును. ఇదే తొల్లింటి భాషల స్వభావము. "భాషోత్పత్తికి మనుష్యుని హీనమనస్సంపదయును, వివిధభావము లొకదానిలోని కొకటి సంక్రమించుటయుఁ గారణము." ఇందువలన నాదిమ భాషలలో పర్యాయపదము లెక్కువగా నుండును. మనోదారిద్ర్యముతోఁబా టనావశ్యకపద సమృద్ధికూడ యాదిమ భాషల కొక లక్షణముగా నున్నది.

పైని తెలిపిన యాదిమభాషలు హెర్డరు నుదేశమునఁ బ్రాచ్యభాషలు. వానిలో హీబ్రూభాష ముఖ్యమైనది. హీబ్రూభాషయును, హోమరునాఁటి గ్రీకుభాషయును, నాదిమభాషకు దగ్గఱగా నున్నవని హెర్డరు నభిప్రాయము. కాని, ఇప్పుడు మన మాదిమభాషోత్పత్తియై నాగరకత యభివృద్ధియగుటకు లక్షలు, కోట్లు, సంవత్సరములు పట్టియుండవలెనని యనుకొనుచున్నాము.

హెర్డరు తలంచినట్లు భాష హీబ్రూభాషాస్థితికి వచ్చుట కతఁ డూహించిన రెండు, మూఁడువేల యేండ్ల కాలము చాలదు.

హెర్డరు తన 'భాషోత్పత్తి' అను గ్రంథము మూలముననే భాషా శాస్త్ర జనకుఁడు కాలేదు. అతఁడు తన జీవితమంతయు నా శాస్త్రచర్చలను చేయుచు, నితరులను తన యభిప్రాయమునకు మార్చుకొన్నాఁడు. సహజమగు పరిణామ మన్నివిషయములలోను కలుగుచున్నదన్న యతని సిద్ధాంతమునే యాధారముగా జేసికొని తరువాతికాలపు "రొమాంటిసిస్టు" లను సాహిత్య పరు లతనిదేశమున నానావిధములైన విషయములను తమ భాషలోనికి పరి వర్తనము చేసికొనిరి. వా రనేకదేశములవారి, అంతకుపూర్వ ముపేక్షింప బడిన పామరజనుల కవిత్వమును తమ భాషలోనికి భాషాంతరీకరించిరి. మధ్య యుగమునాఁటి జర్మనువాఙ్మయమును జర్మనుపామరకథలును జాల ముఖ్యము లని హెర్డరు తలంచియుండెను. అందుచేత నతఁడు తరువాతికాలపు గ్రీకు పండితుల కాధ్యాత్మిక గురువని చెప్పవచ్చును. భాషకును మానవజాతి యాదిమ కవిత్వమునకును గల సంబంధము నాతఁడు గుర్తించెను. మానవజాతి శైశవా వస్థయందలి సంగీతమునకును, తరువాతి కృత్రిమకవిత్వమునకును గల భేదము నాతఁడు వెల్లడించినాఁడు. అతనిదృష్టిలో భాషయనునది వాఙ్మయ మునకు సాధనము మాత్రము కాదు; భాషయే వాఙ్మయము. భాషయే కవి త్వము. ఒకజాతియొక్క ఆత్మ వా రుపయోగించు మాటలలో వ్యక్తమగును. హెర్డరు తన మాతృభాష నెక్కువగా పొగడుకొన్నాఁడు. అది గ్రీకుకంటె కొంచెము హీనమయిన దయినను, తక్కిన భాషలకంటె గొప్పది. తన జర్మను భాషలోని సంయుక్తవ్యంజనములు దానికొక ధీరగమనమును కల్పించును. తన భాష పరుగులువారక, జర్మనీదేశస్థునివలె గంభీరముగా నడచును. తన భాషలోని యచ్చులు వ్యంజనముల కాఠిన్యమును మృదువు పఱచును; అందు లోని యవిరామవ్యంజనములు భాషను శ్రుతిరంజకముగాను, మనోహరము గాను చేయును. దానిలోని మాత్రలు నిండుగను స్థిరముగాను నుండును; మాటలు రీవిగలిగి యుండును. జాతీయములు స్పష్టముగా నుండును. అయి నను, ఆధునాతన జర్మనుభాష లూథరునాఁటిదానికంటెను, సువేబియను చక్ర వర్తులనాఁటిదానికంటె నింక నెక్కువగను హీనముగా పరిణమించినది. అందు చేత దానిని పునరుజ్జీవింపఁజేసి, శక్తిమత్పదభూయిష్ఠముగాఁ జేయవలెను. ఇట్టి యభిప్రాయములను ప్రకటించి, హెర్డరు గెటే యను కవీశ్వరుని, రొమాంటిసిస్టులను తన దృక్పథమునకు మార్చుటయేకాక, పిన్నవారికి ప్రాచీనకావ్యముల శుష్కపఠనమునుండి పరిశోధనమార్గములోనికి దింపి నాఁడు.

భావములను ధ్వనులమూలముగా వ్యక్తముచేయును; కాని, భావప్రేరితమయిన ధ్వనుల మూలముననే భాషయంతయు నుత్పత్తియయినదని చెప్ప వీలులేదు. ఆ ధ్వను లెంతస్థిరముగా కుదురుకొనియున్నను, మనుష్యుఁడు తానయి కోరి యాయా ధ్వనుల నాయాయర్థములలో వాడకున్న నది మనుష్య భాష కానేరదు. జంతువులకంటె నొకమెట్టుపైగా నుండి, క్రొత్త శక్తులను సంపాదించుటవలన మనుష్యుఁ డధికుఁడు కాలేదు. తన సర్వశక్తులను వేఱు మార్గమున నభివృద్ధిపొందించుకొనుటచేత నతని కా యాధిక్యమువచ్చినది. మనుష్యుఁడు జంతువులకంటె బలములోను, నంతఃకరణము (instinct) లోను తక్కువవాఁడే; అయినను నతని కన్నియెడలను జంతువులకంటె శ్రద్ధ యెక్కువ. అతని సంపూర్ణమనస్తత్వ మతనిని జంతువులనుండి వేఱుచేయుచున్నది. ఈ మనస్తత్త్వ మిట్టిదియని విభజించి తెలియఁజేయ వీలులేదు. మనుష్యుఁడు తన మనస్సులోనికి సర్వేంద్రియములద్వారా చొరఁబడు వేదనలలో నుండి యొకదానిని వేఱుచేసి, దానిపై శ్రద్ధనిలుపఁగలఁడు. ఒక మేఁకపిల్లను చూచి, దానికి ముఖ్యమైన గుఱుతు 'మే' అని యార్పుటయని యేర్పాటుచేసికొని తరువాత మేఁకపిల్లను చూచునప్పుడు 'మే' అని ధ్వనిచేసి, దాని కాధ్వనినే పేరుగా నతఁడుకల్పించుకొనును. కనుక మేఁక 'మే' అని యఱచు జంతు వను నర్థము కలుగును. విశేష్యములు క్రియలనుండి పుట్టును. భాష దైవదత్తమే యైనచో మొదట విశేష్యములును దరువాత క్రియలును పుట్టియుండును. అనేకవిధములయిన భావములు మనస్సులో మెలఁగి యొకదానిలోని కింకొకటి సంక్రమించుచుండును. అందువలన మాటలకు సూక్ష్మమైన యర్థభేదములు కలిగి, యుత్ప్రేక్షలమూలముగాఁ గ్రొత్తశబ్దములు పుట్టుచుండును. ఇందు మూలమున నాకారము కనఁబడకుండ పులిమిన రంగులుగల యొకపట మేర్పడును. ఇదే తొల్లింటి భాషల స్వభావము. "భాషోత్పత్తికి మనుష్యుని హీనమనస్సంపదయును, వివిధభావము లొకదానిలోని కొకటి సంక్రమించుటయుఁ గారణము." ఇందువలన నాదిమ భాషలలో పర్యాయపదము లెక్కువగా నుండును. మనోదారిద్ర్యముతోఁబా టనావశ్యకపద సమృద్ధికూడ యాదిమ భాషల కొక లక్షణముగా నున్నది.

పైని తెలిపిన యాదిమభాషలు హెర్డరు నుద్దేశమునఁ బ్రాచ్యభాషలు. వానిలో హీబ్రూభాష ముఖ్యమైనది. హీబ్రూభాషయును, హోమరునాఁటి గ్రీకుభాషయును, నాదిమభాషకు దగ్గఱగా నున్నవని హెర్డరు నభిప్రాయము. కాని, ఇప్పుడు మన మాదిమభాషోత్పత్తియై నాగరకత యభివృద్ధియగుటకు లక్షలు, కోట్లు, సంవత్సరములు పట్టియుండవలెనని యనుకొనుచున్నాము.

హెర్డరు తలంచినట్లు భాష హీబ్రూ భాషాస్థితికి వచ్చుట కతఁ డూహించిన రెండు, మూఁడువేల యేండ్ల కాలము చాలదు.

హెర్డరు తన 'భాషోత్పత్తి' అను గ్రంథము మూలముననే భాషాశాస్త్ర జనకుఁడు కాలేదు. అతఁడు తన జీవితమంతయు నా శాస్త్రచర్చలను చేయుచు, నితరులను తన యభిప్రాయమునకు మార్చుకొన్నాఁడు. సహజమగు పరిణామ మన్నివిషయములలోను కలుగుచున్నదన్న యతని సిద్ధాంతమునే యాధారముగా జేసికొని తరువాతికాలపు "రొమాంటిసిస్టు" లను సాహిత్యపరు లతనిదేశమున నానావిధములైన విషయములను తమ భాషలోనికి పరివర్తనము చేసికొనిరి. వా రనేక దేశములవారి, అంతకుపూర్వ ముపేక్షింపబడిన పామరజనుల కవిత్వమును తమ భాషలోనికి భాషాంతరీకరించిరి. మధ్యయుగమునాఁటి జర్మనువాఙ్మయమును జర్మనుపామరకథలును జాల ముఖ్యములని హెర్డరు తలంచియుండెను. అందుచేత నతఁడు తరువాతికాలపు గ్రీకు •పండితుల కాధ్యాత్మిక గురువని చెప్పవచ్చును. భాషకును మానవజాతి యాదిమ కవిత్వమునకును గల సంబంధము నాతఁడు గుర్తించెను. మానవజాతి శైశవావస్థయందలి సంగీతమునకును, తరువాతి కృత్రిమకవిత్వమునకును గల భేదము నాతఁడు వెల్లడించినాఁడు. అతనిదృష్టిలో భాషయనునది వాఙ్మయమునకు సాధనము మాత్రము కాదు; భాషయే వాఙ్మయము. భాషయే కవిత్వము. ఒకజాతియొక్క ఆత్మ వా రుపయోగించు మాటలలో వ్యక్తమవును. హెర్డరు తన మాతృభాష నెక్కువగా పొగడుకొన్నాఁడు. అది గ్రీకుకంటె కొంచెము హీనమయిన దయినను, తక్కిన భాషలకంటె గొప్పది. తన జర్మను భాషలోని సంయుక్తవ్యంజనములు దానికొక ధీరగమనమును కల్పించును. తన భాష పరుగులువారక, జర్మనీదేశస్థునివలె గంభీరముగా నడచును. తన భాషలోని యచ్చులు వ్యంజనముల కాఠిన్యమును మృదువు పఱచును; అందులోని యవిరామవ్యంజనములు భాషను శ్రుతిరంజకముగాను, మనోహరముగాను చేయును. దానిలోని మాత్రలు నిండుగను స్థిరముగాను నుండును; మాటలు రీవిగలిగి యుండును. జాతీయములు స్పష్టముగా నుండును. అయినను, ఆధునాతన జర్మనుభాష లూథరునాఁటిదానికంటెను, సుఏబియను చక్రవర్తులనాఁటిదానికంటె నింక నెక్కువగను హీనముగా పరిణమించినది. అందుచేత దానిని పునరుజ్జీవింపఁజేసి, శక్తిమత్పదభూయిష్ఠముగాఁ జేయవలెను. ఇట్టి యభిప్రాయములను ప్రకటించి, హెర్డరు గెటీ యను కవీశ్వరుని, రొమాంటిసిస్టులను తన దృక్పథమునకు మార్చుటయేకాక, పిన్నవారికి ప్రాచీనకావ్యముల శుష్కపఠనమునుండి పరిశోధనమార్గములోనికి దింపినాఁడు.

శుద్ధమయిన భాష యేది? ప్రమాణ భాష యేది? ఆయాభాషలలో మిక్కిలి సమర్థమయిన దేది? అందమయిన దేది?—ఇట్టి ప్రశ్నలు సాధారణముగా సనాలోచితములుగా పుట్టుచుండును. ఇట్టివి శాస్త్రీయ ప్రశ్నలు కావు. అట్టి ప్రశ్నలమీఁదనే దృష్టినుంచువా రుత్తమమైన, సంపూర్ణమైన భాష యెట్లుండును, అను విషయమునుకూడ చర్చించుచుందురు. శాస్త్రపరిషత్తేదియు నిట్టి ప్రశ్న నాదరింపదు. అయినను బెర్లినుసాహిత్యపరిషత్తువారు 1794 సం॥ రమున నుత్తమభాషాలక్షణ మేమి? యూరోపియను భాషలలో ముఖ్యమయినవానిలో దేని కీ లక్షణము పట్టును? అను విషయమునుగుఱించి పోటీ వ్యాసములను వ్రాయించినారు. అందులో డి. జెనిష్ అను బెర్లిను నగరములోని యొక మతగురువు బహుమానమును పొందెను. ఈ వ్యాసమునుగుఱించి నాఁటనుండి నేఁటివఱకు విద్వాంసులు తలంపనైనను దలంపలేదుగాని, యది తప్పక చదువవలసిన వ్యాసము. "మనుష్యుని బుద్ధియొక్కయు నీతియొక్కయు సారము భాషలో వ్యక్తమవును. మాటతీరులోనే మనుష్యుని స్వభావము తెలియునని ప్రాచ్యులు చెప్పుమాట సత్యము. అనాగరకుని మాట మోటుగాను, మొద్దుగాను నుండును; నాగరకునిభాష లలితముగా నుండును. గ్రీకువారి భావన నున్నతముగాను, ఆలోచన సరసముగాను నుండును. రోమనులు తాత్త్వికబుద్ధి కలవారు కారు; వారు కార్యసాధనపరులు. ఫ్రెంచివారు జనసమ్మానపాత్రులు; స్నేహభావము కలవారు. బ్రిటిషువారు గంభీరస్వభావము గలవారు. జర్మనులు తత్త్వైకదృక్కులు పైజాతుల స్వభావమెట్టిదో, వారి భాషకూడ నట్టిదే యని జెనిషు తన బహుమాన వ్యాసముయొక్క పీఠికలో వ్రాసిన వాక్యము లతని ననుసరించినవారు కాకపోయినను హాంబోల్టు, సైన్థాలు, పిన్కు, బిర్ను, మొదలయిన భాషాతత్త్వవేత్తల గ్రంథములకు మేలుబంతులుగా నుండఁదగినవి.

భాషయనునది మన భావముల నితరులకు తెలియఁజేయు నొకసాధనము; ఆక్షణమున కలిగిన భావము నప్పటికిఁ దెలియజేసిన దాని యుపయోగము తీరి పోవును.

(1) శబ్దసంపద (2) శక్తి (3) స్పష్టత (4) శ్రావ్యత - అను నాలుగును భాషల ముఖ్యలక్షణములు. శబ్దసంపద విషయమై యాలోచించునప్పుడు, ఈ భాషలో వస్తువులకును భావములకును శబ్దము లెతవఱకు నున్నవి అను విషయమేకాక యున్నశబ్దములనుండి క్రొత్త శబ్దముల నెంతవఱకు కల్పించుకోవచ్చును అను దానినికూడ నాలోచింపవలెను. భాషయొక్క శక్తి నిఘంటువులలోను, వ్యాకరణములలోను వ్యక్తమవును. వ్యాకరణమెంత

సులభమయిన ఆ భాష యంతశక్తి కలిగియుండును; భాషాశక్తి జాతిశక్తిని, ఆ జాతిలో స్వతంత్ర గ్రంథములను వ్రాయఁగలిగినవారిని ననుసరించి యుండును. స్పష్టత శబ్దజాలము వ్యాకరణములమీఁద నాధారపడి యుండును. ముఖ్యముగా నది కారకము ననుసరించి యుండును. శాబ్దవ్యత స్వరవ్యంజనముల వలననే కాక, వాని సంయోజనమువలనఁ గూడఁ దెలియును. శాబ్దవ్యతా విషయమున సూక్ష్మవిషయములను కాక, మొత్తముమీఁద భాష చెవి కెట్లు గోచరించునో యాలోచింపవలెను.

ఈ లక్షణములనుబట్టి జెనిషు తన జర్మనుభాషను ఫ్రెంచిభాషతో సరిపోల్చి తనభాషకంటె ఫ్రెంచిభాషయే యుత్తమమయినదని నిష్పాక్షికముగ తెలిపినాఁడు. హెర్డరునకును, జెనిషునకును మాతృభాషయొక్కటే యయినను ఒకఁడభిమానపేరితుఁడై తనభాషను పొగడుకొన్నాఁడు. ఇంకొకఁడు తా నేర్పరిచిన లక్షణములనుబట్టి తనభాషను నిరసించుకొని, శాస్త్రదృష్టిని ప్రకటించినాఁడు.

పందొమ్మిదో శతాబ్దారంభమున భాషాశాస్త్రనిర్మాణవిషయమునఁ గ్రొత్త దృక్పథ మేర్పడినది. పూర్వపరిశోధకులు కొన్నిభాషలనుగూర్చి మాత్రమే యాలోచించుచుండెడివారు. ఇపుడు ప్రపంచమందలి యనేకభాషల పరస్పర సంబంధమునుగూర్చియే కాక, యాయా ప్రత్యేకభాషల నిర్మాణమునుగూర్చియు, నాయాభాషలయందలి వ్యాకరణరూపముల చరిత్రమును గూర్చియు సూక్ష్మపరిశోధనము లారంభమయినవి. ఐరోపాఖండమున భాషలవిషయమున నైచారిత్రక దృష్టికిఁ గారణమచటి శాస్త్రజ్ఞులకుఁ గ్రొత్తగా సంస్కృతభాషాపరిచయము కలుగుటయే. ఇంగ్లీషువారును ఫ్రెంచివారును నిండియాలోఁ బ్రభుత్వముకొఱకుఁ బెనఁగులాడుచుండిన కాలమున నింగ్లీషు విద్వాంసులును ఫ్రెంచివిద్వాంసులును నీ దేశపు నాగరకతనుగూర్చియు, భాషనుగూర్చియు వాఙ్మయమునుగూర్చియుఁ దెలిసికొనఁ బ్రయత్నించిరి. ఫ్రెంచి మిషనరీ యగు కోర్డో (Coeurdoux) సంస్కృతపదములకును లాటినుపదములకును గల సంబంధమును దెలుపుచు నొక వ్యాసము వ్రాసెను ఇంగ్లీషువిద్వాంసుఁడగు సర్ విలియమ్ జోన్సు భాషాశాస్త్రమున సంస్కృతము ప్రాధాన్యమునుగూర్చి వ్రాయుచు "సంస్కృతభాషా ప్రాచీనత విషయమై భేదాభిప్రాయము లుండవచ్చును; కాని, దాని నిర్మాణ మద్భుతమైనది. అది గ్రీకు భాషకంటె సంపూర్ణమైనది; లాటినుకంటె శబ్దసంపదయందు విశాలమయినది; గ్రీకు లాటిను భాషల రెంటికంటె నెక్కువ సంస్కారము నొందినది. దానికిని నీ రెండుభాషలకును క్రియాధాతువుల విషయమునను, వ్యాకరణరూపముల విషయమునను దగ్గఱ సంబంధము గలదు. ఈ సంబంధము యాదృ

శుద్ధమయిన భాష యేది? ప్రమాణ భాష యేది? ఆయాభాషలలో మిక్కిలి సమర్థమయిన దేది? అందమయిన దేది?—ఇట్టి ప్రశ్నలు సాధారణముగా సనాలోచితములుగా పుట్టుచుండును. ఇట్టివి శాస్త్రీయ ప్రశ్నలు కావు. అట్టి ప్రశ్నలమీఁదనే దృష్టినుంచువా రుత్తమమైన, సంపూర్ణమైన భాష యెట్లుండును, అను విషయమునుగూడ చర్చించుచుందురు. శాస్త్రపరిషత్తేదియు నిట్టి ప్రశ్న నాదరింపదు. అయినను బెర్లినుసాహిత్యపరిషత్తు వారు 1794 సం॥ రమున నుత్తమభాషాలక్షణ మేమి? యూరోపియను భాషలలో ముఖ్యమయినవానిలో దేని కీ లక్షణము పట్టును? అను విషయమునుగురించి పోటీ వ్యాసములను వ్రాయించినారు అందులో డి. జెనిష్ అను బెర్లిను నగరములోని యొక మతగురువు బహుమానమును పొందెను. ఈ వ్యాసమునుగురించి నాఁటనుండి నేఁటివఱకు విద్వాంసులు తలంపనైనను దలంపలేదుగాని, యది తప్పక చదువవలసిన వ్యాసము. “మనుష్యుని బుద్ధియొక్కయు నీతియొక్కయు సారము భాషలో వ్యక్తమవును. మాటతీరులోనే మనుష్యుని స్వభావము తెలియునని ప్రాచ్యులు చెప్పుమాట సత్యము. అనాగరకుని మాట మోటుగాను, మొద్దుగాను నుండును; నాగరకునిభాష లలితముగా నుండును. గ్రీకువారి భావన నున్నితముగాను, ఆలోచన సరసముగాను నుండును. రోమనులు తాత్త్విక బుద్ధి కలవారు కారు; వారు కార్యసాధనపరులు. ఫ్రెంచివారు జనసమ్మాననపాత్రులు; స్నేహభావము కలవారు. బ్రిటిషువారు గంభీరస్వభావము గలవారు. జర్మనులు తత్త్వైక దృక్కులు పై జాతుల స్వభావమెట్టిదో, వారి భాషకూడ నట్టిదే యని జెనిషు తన బహుమాన వ్యాసముయొక్క పీఠికలో వ్రాసిన వాక్యము లతని ననుసరించినవారు కాకపోయినను హంబోల్టు, స్టైన్థాలు, ఫిన్కు, బిర్ను, మొదలయిన భాషాతత్త్వవేత్తల గ్రంథములకు మేలుబంతులుగా నుండఁదగినవి.

భాషయనునది మన భావముల నితరులకు తెలియఁజేయు నొకసాధనము; ఆక్షణమున కలిగిన భావము నప్పటికిఁ దెలియజేసిన దాని యుపయోగము తీరి పోవును.

(1) శబ్దసంపద (2) శక్తి (3) స్పష్టత (4) శ్రావ్యత - అను నాలుగును భాషల ముఖ్యలక్షణములు. శబ్దసంపద విషయమై యాలోచించునప్పుడు, ఈ భాషలో వస్తువులకును భావములకును శబ్దము లెంతవఱకు నున్నవి అను విషయమేకాక యున్నశబ్దములనుండి క్రొత్త శబ్దముల నెంతవఱకు కల్పించుకోవచ్చును అను దానినికూడ నాలోచింపవలెను. భాషయొక్క శక్తి నిఘంటువులలోను, వ్యాకరణములలోను వ్యక్తమవును. వ్యాకరణమెంత

సులభమయిన ఆ భాష యంతశక్తి కలిగియుండును, భాషాశక్తి జాతిశక్తిని, ఆ జాతిలో స్వతంత్ర గ్రంథములను వ్రాయఁగలిగినవారిని ననుసరించి యుండును. స్పష్టత శబ్దజాలము వ్యాకరణములమీఁద నాధారపడి యుండును. ముఖ్యముగా నది కారకము ననుసరించి యుండును. శ్రావ్యత స్వరవ్యంజనముల వలననే కాక, వాని సంయోజనమువలనఁ గూడఁ దెలియును. శ్రావ్యతా విషయమున సూక్ష్మవిషయములను కాక, మొత్తముమీఁద భాష చెవి కెట్లు గోచరించునో యాలోచింపవలెను.

ఈ లక్షణములనుబట్టి జెనిషు తన జర్మనుభాషను ఫ్రెంచిభాషతో సరిపోల్చి తనభాషకంటె ఫ్రెంచిభాషయే యుత్తమమయినదని నిష్పాక్షికముగ తెలిపినాఁడు. హెర్డరునకును, జెనిషునకును మాతృభాషయొక్కటే యయినను ఒకఁ డభిమానపూరితుఁడై తనభాషను పొగడుకొన్నాఁడు. ఇంకొకఁడు తా నేర్పరచిన లక్షణములనుబట్టి తనభాషను నిరసించుకొని, శాస్త్రసృష్టిని ప్రకటించినాఁడు.

పందొమ్మిదవ శతాబ్దారంభమున భాషాశాస్త్రనిర్మాణవిషయమునఁ గ్రొత్త దృక్పథ మేర్పడినది. పూర్వపరిశోధకులు కొన్నిభాషలనుగూర్చి మాత్రమే యాలోచించుచుండెడివారు. ఇపుడు ప్రపంచమండలి యనేకభాషల పరస్పర సంబంధమునుగూర్చియే కాక, యాయా ప్రత్యేకభాషల నిర్మాణమునుగూర్చియు, నాయాభాషలయందలి వ్యాకరణరూపముల చరిత్రమును గూర్చియు సూక్ష్మపరిశోధనము లారంభమయినవి. ఐరోపా ఖండమున భాషలవిషయమున నీచారిత్రక దృష్టికిఁ గారణమచటి శాస్త్రజ్ఞులకుఁ గ్రొత్తగా సంస్కృతభాషాపరిచయము కలుగుటయే. ఇంగ్లీషువారును ఫ్రెంచివారును నిండియాలోఁ బ్రభుత్వముకొఱకుఁ బెనఁగులాడుచుండిన కాలమున నింగ్లీషు విద్వాంసులును ఫ్రెంచివిద్వాంసులును నీ దేశపు నాగరకతనుగూర్చియు, భాషనుగూర్చియు వాఙ్మయమునుగూర్చియుఁ దెలిసికొనఁ బ్రయత్నించిరి. ఫ్రెంచి మిషనరీ యగు కోర్డు (Coeurdoux) సంస్కృతపదములకును లాటినుపదములకును గల సంబంధమును దెలుపుచు నొకవ్యాసము వ్రాసెను. ఇంగ్లీషువిద్వాంసుఁడగు సర్ విలియమ్ జోన్సు భాషాశాస్త్రమున సంస్కృతము ప్రాధాన్యమునుగూర్చి వ్రాయుచు "సంస్కృతభాషా ప్రాచీనత విషయమై భేదాభిప్రాయము లుండవచ్చును; కాని, దాని నిర్మాణ మద్భుతమైనది. అది గ్రీకు భాషకంటె సంపూర్ణమైనది; లాటినుకంటె శబ్దసంపదయందు విశాలమయినది; గ్రీకు లాటిను భాషల రెంటికంటె నెక్కువ సంస్కారము నొందినది. దానికిని నీ రెండుభాషలకును క్రియాధాతువుల విషయమునను, వ్యాకరణరూపముల విషయమునను దగ్గఱ సంబంధము గలదు. ఈ సంబంధము యాదృ

చ్చికము గాదు. భాషాశాస్త్రజ్ఞుఁ డీ మూఁడుభాషలను సరిపోల్చునపు డవి యన్నియు నేకమాతృకనుండి యుత్పన్నములై నవని తలంపకపోఁడు. ఆ మాతృక నేఁడు లేకపోవచ్చును. ఇట్లే గాథికు, కెల్టికుభాషలును సంస్కృతముతో సాజాత్యము గలిగినవని యూహింపవచ్చును. ప్రాచీనపెర్షియను భాషయు నీ కుటుంబమునకుఁ జేరినదనియే చెప్పవచ్చును" అని తెలిపెను; కాని, యాతఁడు తన వాదమును సమర్థించుట కాయాభాషలందు తగిన కృషిని జేయలేదు.

సంస్కృతభాషా పరిచయమువలన భాషాశాస్త్రమునకుఁ గ్రొత్త మార్గము ననుసంధింపఁ గృషిచేసినవారిలో 'స్లెగెల్' (Schlegel) అను నాతఁడు ప్రథముఁడు. కాని, యీతఁడు తత్తద్భాషలయందలి పదము లే ధ్వని పరిణామ సూత్రములచే వేర్వేఱు రూపములఁ దాల్చినవొ యను విషయమును గూర్చి కృషిచేయక, పైకి స్పష్టముగఁ గానవచ్చు కొన్ని పోలికలను మాత్రము గుర్తించితృప్తినొందెను. అతఁడు చేసిన సిద్ధాంతములలో ముఖ్యమయినది ప్రపంచమందలి భాషలను (1) సంస్కృతముతో సంబంధించిన భాషలు (2) తక్కినవి, అను రెండు వర్గములుగా నేర్పఱుచుట.

స్లెగెలు తరువాత నాతని మార్గమునఁ గృషిచేసినవారిలో బాప్ (Bopp), గ్రిమ్ (Grimm), రాస్క్ (Rask) అనువారు మువ్వురును ననేక భాషలతోఁ బరిచయముఁ గలుగఁజేసికొని, వానిలోఁ గొన్నిటికిఁ బ్రత్యేకముగ వ్యాకరణములను వ్రాసి యాయాభాషలకుఁ గల సూక్ష్మ సంబంధములను గుర్తించి భాషాశాస్త్రమున ధ్వనిపరిణామ సూత్రముల నేర్పఱుపఁ బ్రయత్నించిరి.

రాస్కు నభిప్రాయమున లిఖితాధారములులేని యా యా జాతుల చరిత్రమును భాషమూలముననే తెలిసికొన సాధ్యమగును. మతము, ఆచారములు, రాజశాసనములు, సంస్థలు, అన్నియును మాఱిపోవచ్చును; కాని, సాధారణముగ భాషమాత్రము స్థిరముగ నిలుచును. దాని స్వరూపము కొంత వఱకు మాఱవచ్చును; అయినను కొన్నివేల సంవత్సరములు గతించినను నా స్వరూపము గుర్తింపరానంత యెక్కువగ మాఱదు. ఒక భాష కితరభాషల తోడి సంబంధమును దెలిసికొనుటకు దాని నిర్మాణమును గూర్చి యాలోచింప వలయును గాని, ప్రత్యేక పదములనుగూర్చి యాలోచింపఁగూడదు. పదముల నొక భాషనుండి మఱియొక భాష యెరవు తెచ్చుకొనవచ్చును; కాని, వ్యాకరణరూపముల నెరవు తెచ్చికొనదు. మిక్కిలియుఁ జిక్కయిన వ్యాకరణ నిర్మాణముగల భాష మాతృకకు దగ్గఱగ నుండును. భాష యెంత సంకీర్ణమైన దైనను నందలి యత్యావశ్యకములగు పదము లితరభాషల పదములతో

సంబంధించి యుండినయెడల నా యీ భాషలు పరస్పరసంబంధము గలవని చెప్పవచ్చును. ఈ విషయమున సర్వనామములును, సంఖ్యావాచకపదములును ముఖ్యములు. రెండుభాషల యక్షరములందు (ధ్వనులయందు) సామాన్య పరిణామము కాన్పించుచున్నయెడల, నా భాషల నిర్మాణవిషయమున సాదృశ్యము కాన్పించుచున్నయెడల, నా భాషలకుఁ బరస్పరసంబంధము గలదని నిశ్చయముగఁ జెప్పవచ్చును.

ఈయభిప్రాయము ననుసరించి రాస్కు ఆర్యభాషాకుటుంబమున నంతర్భాగముల నేర్పఱిచెను. ద్రావిడభాషలకును సంస్కృతమునకును సంబంధములేదని మొదట తెల్పిన యాతఁడీతఁడే. గ్రిమ్ (Grimm), బాప్ (Bopp) లాయాభాషలవిషయమున సూక్ష్మ విమర్శనములుచేసి, కొన్ని ధ్వని పరిణామ సూత్రముల నేర్పఱిచిరి. బాప్ (Bopp) భాషల నన్నిటిని మూఁడు వర్గములుగ నేర్పఱిచెను. (1) ధాతువులుగాని ప్రత్యయములుగాని లేని భాషలు : ఉదా. చీనాభాష. ఇట్టి భాషలయం దాయాపదములు వాక్యమునందున్న స్థానమును బట్టి యర్థస్ఫూర్తి కలుగును. (2) ఏకాక్షర ధాతువులుగల భాషలు: ధాతువులితర ధాతువులతోఁ జేరి వివిధ వికారములను బొందుటచేత వివిధ వ్యాకరణరూపము లేర్పడును : ఉదా. సంస్కృతము, మొద. (3) ద్వివర్ణక ధాతువులుగల భాషలు, లేక మూఁడు వ్యంజనములుగల ధాతువులు మూలముగాఁ గల భాషలు: ఉదా. అరబ్బీ, హీబ్రూ, మొదలయిన సెమిటికు భాషలు. ఇందాయా వ్యంజనముల యంతరమున వివిధాచ్చులుచేరి వ్యాకరణరూపము లేర్పడుచుండును. ఈ విభాగమును గూర్చి తరువాతికాలమున నభిప్రాయ భేదము లేర్పడెను.

పై వారితరువాత భాషాశాస్త్రమునఁ బేరుగడించినవాఁడు హుంబోల్టు (Wilhelm von Humboldt). ఇతని యభిప్రాయముప్రకారము భాష యొక వస్తువుకాదు; అది పరిపూర్ణత నొందినదికాదు. అది చైతన్యము. అది యూహలను దెలుపుటకు వాగింద్రియ మూలమున మనస్సు చేయుచుండు నిరంతరకృషి ... భాష యేకము; ప్రత్యేకపదములును వాక్యములును భాష కాఁ జాలదు. భాషను పదములుగ విభజించి సూత్రముల నేర్పఱుచుట యది మృతదేహ మనుకొని యిచ్చవచ్చునట్లు దానిని ఛేదించుటవంటిది. భాషలో నేదియు నిలుకడఁ గాంచియుండదు; అది చైతన్యవంతమై చలనాత్మకమై యుండును. భాష యొకచో నిలుకడఁ గాంచుటకుఁ దావులేదు. అది వ్రాఁతయందును నిలువఁ జాలదు. అందు నశించిన భాగమును మనస్సునందు పునఃస్సృష్టి చేసికొనుచుండవలెను. భాషయనునది భాషింపఁబడవలెను; ఇతరులకు బోధపడవలెను. లేకున్న దానికి వ్యక్తిత్వము లేకుండును. ఎంత యనాగరక

చ్ఛికము గాదు. భాషాశాస్త్రజ్ఞుఁ డీ మూఁడుభాషలను సరిపోల్చునపు డవి యన్నియు నేకమాతృకనుండి యుత్పన్నములై నవని తలంపకపోఁడు. ఆ మాతృక నేఁడు లేకపోవచ్చును. ఇట్లే గాథిక, కెల్టికుభాషలును సంస్కృతముతో సాజాత్యము గలిగినవని యూహింపవచ్చును. ప్రాచీనపెర్షియను భాషయు నీ కుటుంబమునకుఁ జేరినదనియే చెప్పవచ్చును" అని తెలిపెను; కాని, యాతఁడు తన వాదమును సమర్థించుట కాయాభాషలందు తగిన కృషిని జేయలేదు.

సంస్కృతభాషా పరిచయమువలన భాషాశాస్త్రమునకుఁ గ్రొత్త మార్గము ననుసంధింపఁ గృషిచేసినవారిలో 'స్లెగెల్' (Schlegel) అను నాతఁడు ప్రథముఁడు. కాని, యాతఁడు తత్తద్భాషలయందలి పదము లే ధ్వని పరిణామ సూత్రములచే వేర్వేఱు రూపములఁ దాల్చినవో యను విషయ మును గూర్చి కృషిచేయక, పైకి స్పష్టముగఁ గానవచ్చు కొన్ని పోలికలను మాత్రము గుర్తించితృప్తినొందెను. అతఁడు చేసిన సిద్ధాంతములలో ముఖ్య మయినది ప్రపంచమందలి భాషలను (1) సంస్కృతముతో సంబంధించిన భాషలు (2) తక్కినవి, అను రెండు వర్గములుగా నేర్పఱుచుట.

స్లెగెలు తరువాత నాతని మార్గమునఁ గృషిచేసినవారిలో బాప్ (Bopp), గ్రిమ్ (Grimm), రాస్క్ (Rask) అనువారు ముప్వురును ననేక భాషలతోఁ బరిచయముఁ గలుగఁజేసికొని, వానిలోఁ గొన్నిటికిఁ బ్రత్యేకముగ వ్యాకరణములను వ్రాసి యాయాభాషలకుఁ గల సూక్ష్మ సంబంధములను గుర్తించి భాషాశాస్త్రమున ధ్వనిపరిణామ సూత్రముల నేర్పఱుపఁ బ్రయత్నించిరి.

రాస్కు నభిప్రాయమున లిఖితాధారములులేని యా యా జాతుల చరిత్రమును భాషమూలముననే తెలిసికొన సాధ్యమగును. మతము, ఆచా రములు, రాజశాసనములు, సంస్థలు, అన్నియును మాఱిపోవచ్చును; కాని, సాధారణముగ భాషమాత్రము స్థిరముగ నిలుచును. దాని స్వరూపము కొంత వఱకు మాఱవచ్చును; అయినను కొన్నివేల సంవత్సరములు గతించినను నా స్వరూపము గుర్తింపరానంత యెక్కువగ మాఱదు. ఒక భాష కితరభాషల తోడి సంబంధమును దెలిసికొనుటకు దాని నిర్మాణమును గూర్చి యాలోచింప వలయును గాని, ప్రత్యేక పదములనుగూర్చి యాలోచింపఁగూడదు. పదముల నొక భాషనుండి మఱియొక భాష యెరవు తెచ్చుకొనవచ్చును; కాని, వ్యాక రణరూపముల నెరవు తెచ్చికొనదు. మిక్కిలియుఁ జిక్కయిన వ్యాకరణ నిర్మాణముగల భాష మాతృకకు దగ్గఱగ నుండును. భాష యెంత సంకీర్ణమైన దైనను నందలి యత్యావశ్యకములగు పదము లితరభాషల పదములతో

సంబంధించి యుండినయెడల నా యీ భాషలు పరస్పరసంబంధము గలవని చెప్పవచ్చును. ఈ విషయమున సర్వనామములును, సంఖ్యావాచకపదములును ముఖ్యములు. రెండుభాషల యక్షరములందు (ధ్వనులయందు) సామాన్య పరిణామము కాన్పించుచున్నయెడల, నా భాషల నిర్మాణవిషయమున సాదృశ్యము కాన్పించుచున్నయెడల, నా భాషలకుఁ బరస్పరసంబంధము గలదని నిశ్చయముగఁ జెప్పవచ్చును.

ఈయభిప్రాయము ననుసరించి రాస్కు ఆర్యభాషాకుటుంబమున నంతర్భాగముల నేర్పఱిచెను. ద్రావిడభాషలకును సంస్కృతమునకును సంబంధములేదని మొదట తెల్పిన యాతఁడీతఁడే. గ్రిమ్ (Grimm), బాప్ (Bopp) లాయీభాషలవిషయమున సూక్ష్మ విమర్శనములుచేసి, కొన్ని ధ్వని పరిణామ సూత్రముల నేర్పఱిచిరి. బాప్ (Bopp) భాషల నన్నిటిని మూఁడు వర్గములుగ నేర్పఱిచెను. (1) ధాతువులుగాని ప్రత్యయములుగాని లేని భాషలు : ఉదా. చీనాభాష. ఇట్టి భాషలయం దాయాపదములు వాక్యమునందున్న స్థానమును బట్టి యర్థస్ఫూర్తి కలుగును. (2) ఏకాక్షర ధాతువులుగల భాషలు: ధాతువులితర ధాతువులతోఁజేరి వివిధ వికారములను బొందుటచేత వివిధ వ్యాకరణ రూపము లేర్పడును : ఉదా. సంస్కృతము, మొద. (3) ద్వివర్ణక ధాతువులు గల భాషలు, లేక మూఁడు వ్యంజనములుగల ధాతువులు మూలముగాఁ గల భాషలు: ఉదా. అరబ్బీ, హీబ్రూ, మొదలయిన సెమిటికు భాషలు. ఇందాయీ వ్యంజనముల యంతరమున వివిధాచ్చులుచేరి వ్యాకరణరూపము లేర్పడుచుండును. ఈ విభాగమును గూర్చి తరువాతికాలమున నభిప్రాయ భేదము లేర్పడెను.

పై వారితరువాత భాషాశాస్త్రమునఁ బేరుగడించినవాఁడు హుంబోల్టు (Wilhelm von Humboldt). ఇతని యభిప్రాయముప్రకారము భాష యొక వస్తువుకాదు; అది పరిపూర్ణత నొందినదికాదు. అది చైతన్యము. అది యూహలను దెలుపుటకు వాగింద్రియ మూలమున మనస్సు చేయుచుండు నిరంతరకృషి ... భాష యేకము; ప్రత్యేకపదములును వాక్యములును భాష కాఁ జాలదు. భాషను పదములుగ విభజించి సూత్రముల నేర్పఱుచుట యది మృతదేహ మనుకొని యిచ్చవచ్చినట్లు దానిని ఛేదించుటవంటిది. భాషలో నేదియు నిలుకడఁ గాంచియుండదు; అది చైతన్యవంతమై చలనాత్మకమై యుండును. భాష యొకచో నిలుకడఁ గాంచుటకుఁ దావులేదు. అది వ్రాఁతయందును నిలువఁ జాలదు. అందు నశించిన భాగమును మనస్సునందు పునఃస్సృష్టి చేసికొనుచుండవలెను. భాషయనునది భాషింపఁబడవలెను; ఇతరులకు బోధపడవలెను. లేకున్న దానికి వ్యక్తిత్వము లేకుండును. ఎంత యనాగరిక

భాషయైనను సంపూర్ణ చైతన్యముగల వ్యక్తియే. దానిని మాట్లాడువారి మనఃపరిణతి నది తెలియఁజేయును. భాషను మాట్లాడువారి మనఃపరిణామము ననుసరించి యా భాషయందును బరిణామము గలుగుచునే యుండును. ఈ పరిణామమునందు నూతనసృష్టి గలుగుచుండు నవస్థయు, నా సృష్టి మందగించి నిలుకడ కలిగిన యవస్థయు నను రెండవస్థ లుండును. మొదటి యవస్థయందు భాషాప్రయోజనమునుగూర్చికంటె భాషను గూర్చియే శ్రద్ధ యెక్కువగ నుండును. అందుచేతఁ గ్రొత్త వ్యాకరణరూపము లేర్పడుచుండును. రెండవ యవస్థయందా సంపూర్ణవ్యాకరణరూపములు శిథిలములయి యంతకంతకు నంతరించుచుండును. మనస్సు విషయప్రకటనమును గూర్చి యెక్కువగ నాలోచించునప్పుడు భాషనుగూర్చి యంతి శ్రద్ధ వహింపదు. కావున, నీ యవస్థయందు భాష యెక్కువ మార్పులకు లోనగును. అభిప్రాయ ప్రకటనమే ముఖ్యమని తలంచి, వ్యాకరణరూపములందలి సూక్ష్మభేదముల నీ యవస్థయందు లక్ష్యపెట్టరు.

పందొమ్మిదవ శతాబ్దారంభమున నైరోపాయందలి భాషా శాస్త్రజ్ఞుల వ్రాతలయందు కొన్ని ముఖ్యవిషయములను గమనింపవచ్చును. (1) సంస్కృతభాషకుఁ బ్రాధాన్యము వచ్చెను. ఏ భాషయందలి రూపము చరిత్రమును దెలుపవలసినను మొదట సంస్కృతరూపము నెత్తుకొనవలెను. 'సంస్కృత భాషా పరిచయములేని భాషాశాస్త్రజ్ఞుఁడు గణితశాస్త్రము తెలియని జ్యోతిష్కుని వంటివాఁ' డని మాక్సుమ్యూల రనెను. (2) ఈ కాలమున శాస్త్రజ్ఞులా యా భాషలయందలి పోలికలను మాత్రము గుర్తించుచుండిరిగాని, భేదములను గూర్చి శ్రద్ధ వహింపలేదు. (3) ఆ కాలపు శాస్త్రజ్ఞులు సాధారణముగ వ్యవహారభ్రష్టములగు భాషలను గూర్చియే యెక్కువ కృషిచేయుచుండిరి. వ్యవహారమునందున్న భాషలనుగూర్చి యాలోచించునపుడైనను, వారు వానియందలి పురాతనరూపములను గుర్తించుటయందే యెక్కువ శ్రద్ధ వహించుచుండిరి.

పందొమ్మిదవ శతాబ్దమధ్యమున శాస్త్రజ్ఞుల దృక్పథమునఁ గొంత మార్పు కలిగెను. ఒక మూలభాష వివిధమార్గములఁ బరిణామమునొంది వివిధభాషలుగ నేర్పడియుండెనని వారు గ్రహించినను, భాష లేలమారును? సజాతీయములయిన యొకభాషకును మఱియొక భాషకును నంతటి భేదము గలుగుటకుఁ గారణమేమి? యను ముఖ్య విషయములనుగూర్చి వారాలోచింపలేదు. బ్రెడ్స్ డార్ఫ్ (J. H. Bredsdorff) అనునతఁడు పదములయందలి మార్పులకు (1) తప్పుగా వినుట, తప్పుగా నర్థముచేసికొనుట (2) ఒకమాట యథాస్వరూపమున స్మృతికి రాకుండుట (3) వాగింద్రియము

లందలి దోషము (4) అలసత;- భాషయందలి మార్పులకు పదికి తొమ్మిది వంతున నిదియే కారణమని యాతని యభిప్రాయము (5) స్వరసామ్యమునుబట్టి క్రొత్త పదముల నేర్పఱుచుట (6) స్పష్టోచ్చారణమునకై ప్రయత్నము (7) నూతన భావప్రకటనావశ్యకత, అనునవి కారణములుగ నిరూపించి యున్నాఁడు. ఈ కారణములలోఁ గొన్నిటిని దరువాతివా రంగీకరింపలేదు.

ఈ కాలమున భాషాశాస్త్రమునఁ గలిగిన క్రొత్త పద్ధతి యీ శాస్త్రము భాష యేరీతిగా నుండవలెను, ఎట్టి భాష యుత్తమభాష యను విషయములను నిర్ణయించుట గాక, వృక్షశాస్త్రము మొదలగు శాస్త్రములందువలె భాషయందు కానవచ్చు వివిధవిషయములను క్రోడీకరించి, వర్గీకరించి, వాని స్వరూపము నున్నదున్నట్లు చెప్పుట. ఈ పద్ధతి ననుసరించి పందొమ్మిదవ శతాబ్దము మధ్యమున ననేక భాషల స్వరూపము నిర్ణయింపఁ బ్రయత్నములు జరిగెను ఆయా భాషల యథార్థస్వరూపములనుబట్టి మ్యాక్స్ మ్యూలరు (Max Muller) మొదలగువారు ప్రపంచభాషల నన్నిటిని వాని వాని లక్షణముల ననుసరించి వివిధభాషాకుటుంబములుగ నేర్పఱిచిరి. ఇట్లేర్పడిన యనేక కుటుంబములందలి ప్రత్యేక భాషల లక్షణములను, నొక భాషయందలి ధ్వనులు మఱియొక భాషయందు పరిణమించిన తీరును, ననుసరించి యీ కుటుంబములోని భాషలన్నిటికిని నొకమాతృక యుండవలెనని యూహించి, యా మాతృభాష స్వరూపమును నిర్ణయింప విద్వాంసులు పూనిరి. అందు ప్రాచీన ఇండో-జర్మానిక మాతృభాషా నిర్మాణమును గూర్చి యెక్కుడు కృషి జరిగెను. ఇందుకొఱకు 'స్వరశాస్త్రము' (Phonetics) నెక్కువగ నభివృద్ధి చేసికొనసాగిరి. కాని, యీ మూలభాషానిర్మాణ విషయమున ననేక కారణములచే శాస్త్రజ్ఞులు కృతార్థులు కాలేదు. వారీవిషయమున నవలంబించిన పద్ధతి తీవ్రముగ విమర్శకు గుఱియైనది.

పందొమ్మిదవ శతాబ్దము నంతమువఱకును పాశ్చాత్యపండితులు భాషాశాస్త్రమునఁ జేసిన కృషినిగూర్చి యింతవఱకును సంగ్రహముగాఁ దెలుపఁబడినది. ఆ తరువాత నీ శాస్త్రమును గూర్చి నిరంతరకృషి జరుగుచునే యున్నది. నేఁడు భాషాశాస్త్రమున మఱియొక యుగ మారంభమయినదని చెప్పవచ్చును. ఈ క్రొత్తయుగమును గూర్చి విట్నీ (Whitney) "పూర్వ కాలమున నశాస్త్రీయముగ పదముల వ్యుత్పత్తులను నిర్వచించుటకును నేఁటి పద్ధతికిని జాల భేదముగలదు. పూర్వు లేర్పఱిచిన వ్యుత్పత్తుల నిప్పటివారు కొన్నియెడల శాస్త్రసాధ్యము లని యొప్పుకొన్నను దగినంత ప్రమాణములేక, వానిని పరిగ్రహింపరు. ఎంత చిన్న విషయమైనను దానికి సంబంధించిన యితర విషయములనన్నిటిని నేఁటివా రొకచోఁ జేర్చుకొందురు. అనేక విషయముల

భాషయైనను సంపూర్ణ చైతన్యముగల వ్యక్తియే. దానిని మాట్లాడువారి మనఃపరిణతి నది తెలియఁజేయును. భాషను మాట్లాడువారి మనఃపరిణామము ననుసరించి యా భాషయందును బరిణామము గలుగుచునే యుండును. ఈ పరిణామమునందు నూతనసృష్టి గలుగుచుండు నవస్థయు, నా సృష్టి మందగించి నిలుకడ కలిగిన యవస్థయు నను రెండవస్థ లుండును. మొదటి యవస్థయందు భాషాప్రయోజనమునుగూర్చికంటె భాషను గూర్చియే శ్రద్ధ యెక్కువగ నుండును. అందుచేతఁ గ్రొత్త వ్యాకరణరూపము లేర్పడుచుండును. రెండవ యవస్థయందా సంపూర్ణవ్యాకరణరూపములు శిథిలములయి యంతకంతకు నంతరించుచుండును. మనస్సు విషయప్రకటనమును గూర్చి యెక్కువగ నాలోచించునప్పుడు భాషనుగూర్చి యంత శ్రద్ధ వహింపదు. కావున, నీ యవస్థయందు భాష యెక్కువ మార్పులకు లోనగును. అభిప్రాయ ప్రకటనమే ముఖ్యమని తలంచి, వ్యాకరణరూపములందలి సూక్ష్మభేదముల నీ యవస్థయందు లక్ష్యపెట్టరు.

పందొమ్మిదవు శతాబ్దారంభమున నైరోపాయందలి భాషాశాస్త్రజ్ఞుల వ్రాఁతలయందు కొన్ని ముఖ్యవిషయములను గమనింపవచ్చును. (1) సంస్కృతభాషకుఁ బ్రాధాన్యము వచ్చెను. ఏ భాషయందలి రూపము చరిత్రమును దెలుపవలసినను మొదట సంస్కృతరూపము నెత్తుకొనవలెను. 'సంస్కృత భాషా పరిచయములేని భాషాశాస్త్రజ్ఞుఁడు గణితశాస్త్రము తెలియని జ్యోతిష్కుని వంటివాఁ' డని మాక్సుమ్యూల రనెను. (2) ఈ కాలమున శాస్త్రజ్ఞులా యా భాషలయందలి పోలికలను మాత్రము గుర్తించుచుండిరిగాని, భేదములను గూర్చి శ్రద్ధ వహింపలేదు. (3) ఆ కాలపు శాస్త్రజ్ఞులు సాధారణముగ వ్యవహారభ్రష్టములగు భాషలను గూర్చియే యెక్కువ కృషిచేయుచుండిరి. వ్యవహారమునందున్న భాషలనుగూర్చి యాలోచించునపుడైనను, వారు వానియందలి పురాతనరూపములను గుర్తించుటయందే యెక్కువ శ్రద్ధ వహించుచుండిరి.

పందొమ్మిదవు శతాబ్దమధ్యమున శాస్త్రజ్ఞుల దృక్పథమునఁ గొంత మార్పు కలిగెను. ఒక మూలభాష వివిధమార్గములఁ బరిణామమునొంది వివిధభాషలుగ నేర్పడియుండెనని వారు గ్రహించినను, భాష లేలమారును? సజాతీయములయిన యొకభాషకును మఱియొక భాషకును నంతటి భేదము గలుగుటకుఁ గారణమేమి? యను ముఖ్య విషయములనుగూర్చి వా రాలోచింపలేదు. బ్రెడ్స్ డార్ఫ్ (J. H. Bredsdorff) అనునతఁడు పదములయందలి మార్పులకు (1) తప్పుగా వినుట, తప్పుగా నర్థముచేసికొనుట (2) ఒకమాట యథాస్వరూపమున స్మృతికి రాకుండుట (3) వాగింద్రియము

లందలి దోషము (4) అలసత;- భాషయందలి మార్పులకు పదికి తొమ్మిది వంతున నిదియే కారణమని యాతని యభిప్రాయము (5) స్వరసామ్యమునుబట్టి క్రొత్త పదముల నేర్పఱుచుట (6) స్పష్టోచ్చారణమునకై ప్రయత్నము (7) నూతన భావప్రకటనావశ్యకత, అనునవి కారణములుగ నిరూపించి యున్నాఁడు. ఈ కారణములలోఁ గొన్నిటిని దరువాతివా రంగీకరింపలేదు.

ఈ కాలమున భాషాశాస్త్రమునఁ గలిగిన క్రొత్త పద్ధతి యీ శాస్త్రము భాష యేరీతిగా నుండవలెను, ఎట్టి భాష యుత్తమభాష యను విషయములను నిర్ణయించుట గాక, వృక్షశాస్త్రము మొదలగు శాస్త్రములందువలె భాష యందు కానవచ్చు వివిధవిషయములను క్రోడీకరించి, వర్గీకరించి, వాని స్వరూపము నున్నదున్నట్లు చెప్పుట. ఈ పద్ధతి ననుసరించి పందొమ్మిదవ శతాబ్దము మధ్యమున ననేక భాషల స్వరూపము నిర్ణయింపఁ బ్రయత్నములు జరిగెను ఆయా భాషల యథార్థస్వరూపములనుబట్టి మ్యాక్స్ మ్యూలరు (Max Muller) మొదలగువారు ప్రపంచభాషల నన్నిటిని వాని వాని లక్షణముల ననుసరించి వివిధభాషాకుటుంబములుగ నేర్పఱిచిరి. ఇట్లేర్పడిన యనేక కుటుంబములందలి ప్రత్యేక భాషల లక్షణములను, నొక భాషయందలి ధ్వనులు మఱియొక భాషయందు పరిణమించిన తీరును, ననుసరించి యీ కుటుంబములోని భాషలన్నిటికిని నొకమాతృక యుండవలెనని యూహించి, యీ మాతృభాష స్వరూపమును నిర్ణయింప విద్వాంసులు పూనిరి. అందు ప్రాచీన ఇండో- జర్మానిక మాతృభాషా నిర్మాణమును గూర్చి యెక్కుడు కృషి జరిగెను. ఇందుకొఱకు 'స్వరశాస్త్రము' (Phonetics) నెక్కువగ నభివృద్ధి చేసికొనసాగిరి. కాని, యీ మూలభాషానిర్మాణ విషయమున ననేక కారణములచే శాస్త్రజ్ఞులు కృతార్థులు కాలేదు. వారివిషయమున నవలంబించిన పద్ధతి తీవ్రముగ విమర్శకు గుఱియైనది.

పందొమ్మిదవ శతాబ్దము నంతమువఱకును పాశ్చాత్యపండితులు భాషాశాస్త్రమునఁ జేసిన కృషినిగూర్చి యింతవఱకును సంగ్రహముగాఁ దెలుపఁబడినది. ఆ తరువాత నీ శాస్త్రమును గూర్చి నిరంతరకృషి జరుగుచునే యున్నది. నేఁడు భాషాశాస్త్రమున మఱియొక యుగ మారంభమయినదని చెప్పవచ్చును. ఈ క్రొత్తయుగమును గూర్చి విట్నీ (Whitney) "పూర్వకాలమున నశాస్త్రీయముగ పదముల వ్యుత్పత్తులను నిర్వచించుటకును నేఁటి పద్ధతికిఁ జాల భేదముగలదు. పూర్వు లేర్పఱిచిన వ్యుత్పత్తుల నిప్పటివారు కొన్నియెడల శాస్త్రసాధ్యము లని యొప్పుకొన్నను దగినంత ప్రమాణములేక, వానిని పరిగ్రహింపరు. ఎంత చిన్న విషయమైనను దానికి సంబంధించిన యితర విషయములనన్నిటిని నేఁటివా రొకచోఁ జేర్చుకొందురు. అనేక విషయముల

పరిశీలనము చేసిననగాని నేఁడెవ్వరును సిద్ధాంతముచేయరు. భాషాశాస్త్రజ్ఞుఁడు నేఁడు శబ్దరూపముల నన్నిటినిఁ జేర్చి ప్రతిశబ్దము చరిత్రమును ప్రత్యేకముగ శాస్త్రపద్ధతి ననుసరించి యేర్పఱుచుకొనును" అని చెప్పియున్నాఁడు. నేఁటి శాస్త్రజ్ఞు లెన్నో స్వరపరిణామ సూత్రముల నేర్పఱచుకొని క్రొత్త సిద్ధాంతములను చేయుచున్నారు. నేఁడు వ్యవహారభ్రష్ట భాషలుకాక, జనవ్యవహారమందున్న జీవద్భాషలు పరిశోధనమునకు గుఱియగుచున్నవి. సంధి, స్వరము, అర్థపరిణామము, మొదలగు ననేకవిషయములనుగూర్చి విద్వాంసులు సూక్ష్మచర్చలఁ జేయుచున్నారు.

పాశ్చాత్య విద్వాంసులు భాషాశాస్త్ర విషయమునఁ జేసిన కృషి యమితముగ నున్నది. కాని, ద్రావిడభాషలను గూర్చిన పరిశోధనము చాల తక్కువ యనియే చెప్పవలెను. తమిళభాషను గూర్చి 'పోపు (Pope), మలయాళ భాషనుగూర్చి గండర్టు (Gundert), కన్నడమునుగూర్చి రైసు (Rice), కిట్టెలు (Kittel), తెనుఁగున బ్రౌను (Brown), మొదలగువా రాదియందు కొంత కృషిచేసియుండిరి. వారి తరువాత నీ ప్రత్యేకభాషల విషయమునను, నీ భాషల పరస్పర సంబంధము విషయమునను, ద్రావిడభాషా వర్గమునకును నితర భాషావర్గములకును గల సంబంధము విషయమునను నెక్కువ కృషి జరుగలేదు. కాల్డువెల్లు 1856 సం॥ ర ప్రాంతమున వ్రాసిన 'కంపేరెటివ్ గ్రామర్ ఆఫ్ ది డ్రెవిడియన్ లాంగ్వేజస్' అను గ్రంథమే ద్రావిడభాషల పరస్పర సంబంధమును గూర్చియు, వానికిని నితర భాషావర్గములకును గల సంబంధమును గూర్చియు చర్చలుగల గ్రంథముగా నున్నది. దానినే నేఁటి వారు పరమప్రమాణముగా నంగీకరించుచున్నారు. కాని, కాల్డువెల్లు తనకు తమిళముతోమాత్ర మెక్కువ పరిచయము కలదనియు, తక్కిన ద్రావిడ భాషలను బాగుగ నభ్యసించినవారు, తమతమ భాషలను ప్రధానముగఁ జేసికొని యాలోచించినయెడల వేఱు సిద్ధాంతములఁ జేయుటకవకాశ మున్నదనియు, అట్టి కృషిచేయుటకుఁ దగినవా రీదేశపు పండితులే యనియు, ప్రత్యేక ద్రావిడభాషలనుగూర్చి యెక్కువ కృషి జరిగిననగాని యీ విషయమున నిద మిత్థమని చెప్ప వీలులేదనియు తెలిపియుండెను. కాని, యాతఁ డాశించినట్లీవిషయమున దేశీయపండితు లెక్కువ కృషిచేసి యుండలేదు. ఇఁకముందు ఒకొక్క ద్రావిడభాషయొక్క చరిత్రమును దెలిసికొనఁ బ్రయత్నములు జరుగవలసి యున్నవి.

ఆధునిక భారతీయ భాషలలో బాంగ్లా (Bengali) భాషకు సునీత్ కుమార్ ఛాటర్జీ చరిత్రమును వ్రాసెను. మఱియే భారతీయ భాషకును నట్టి చరిత్రము బయలువెడలినట్లు కానిపింపదు. ఆంధ్రభాష కట్టి చరిత్రమును

వ్రాయుటకు నాకుఁ జాలకాలమునుండియుఁ గోరికయుండినది. వ్యావహారికాంధ్రభాషోద్యమ మట్టి చరిత్రను వ్రాయుటకు సహకారియైనది. ఈ గ్రంథమా యుద్యమమున కొక ఫలమని చెప్పవచ్చును. వ్యావహారికభాష నేఁటి వారి వ్రాఁతలయం దెట్లు వ్యాపించుచున్నదియుఁ దెలుపుట యప్రస్తుతము.

ఆ యుద్యమము నారంభించునపుడు గ్రామ్య లనియు నలాక్షణికము లనియు పండితులు నిషేధించుచుండిన శబ్దములకును వ్యాకరణరూపములకును కవుల గ్రంథములనుండి ప్రయోగముల నెత్తిచూపవలసి వచ్చెను. దానికొఱకు కృషి యమితముగా జరిగినది. వ్యావహారికాంధ్రభాషా ప్రవర్తకు లట్టి పూర్వకవుల ప్రయోగములఁ జూపుటయే కాక నేఁటి గ్రంథకర్తలు తమ గ్రంథములందు నేఁటి వ్యవహారము నెట్లతిక్రమింపఁ జాలకున్నారో, పూర్వకాలపు భాషతో సరియగు పరిచయము లేకపోవుటచేత పూర్వకావ్యభాష ననుసరింపఁబోయి యెట్టి భ్రమ ప్రమాదములకు లోనై యెట్టి కృతకభాషను గల్పించి, భాషాభివృద్ధిని తన్మూలమున జ్ఞానాభివృద్ధిని లక్ష్యమునం దుంచుకొనక, యొకరితప్పుల నొకరెంచుకొనుటతోడనే కాలక్షేపము చేయుచున్నారో వివరింపవలసివచ్చినది. ఆ యుద్యమమువలనఁ బూర్వకాలపుభాషయందు వ్రాయుటవలన నెట్టి ప్రయోజనమును లేదనియు, భాషకు ముఖ్యప్రయోజనమగు నభిప్రాయ ప్రకటనమును, జనులయందెల్ల విద్యావ్యాప్తియు సిద్ధింపవనియు కొందఱికి నచ్చి, వ్యావహారిక భాషయందే గ్రంథములను వ్రాయఁజొచ్చిరి. వ్యావహారిక భాషావాదుల కృషిమూలమున నేఁడు క్రొత్తరీతి భాషారచన బయలుదేరినది. ఆ రచనలయందు లోపములు లేకపోలేదు. ఆ లోపముల నెట్లు సవరించుట యను విషయమును గూర్చి ప్రసంగించుట కిది తావుగాదు.

పూర్వకవుల ప్రయోగములే సాధువులనియు నర్వాచీన కవుల ప్రయోగములు దుష్టములనియు గ్రాంథికవాదు లందురు. కాని, పూర్వకవుల భాషస్వరూపము నెవ్వరు నేర్పఱచియుండలేదు. అట్లేర్పఱచుటకుఁ బూర్వకావ్యముల నన్నిటిని పూర్వభాషా సంప్రదాయ సూచకములగు పూర్వకాలపు శాసనముల మూలమునను పూర్వకాలపు వ్రాఁతప్రతులమూలమునను సరిచేసి, వానిలోని భాషను వ్యాకరింపవలయును. ఆంధ్రభాషాచరిత్ర నిర్మాణమునకుఁ బూర్వ మిట్టికృషి యెంతయో జరుగవలసియున్నది. ఇప్పటి ముద్రిత గ్రంథములలోఁ గొన్ని పండిత పరిష్కృతములయినను నాపరిష్కరణము శాస్త్రీయముగ జరుగలేదు. కావున, నాయా వ్యాకరణ

రూపముల వివిధ కాలావస్థలను గూర్చి యిదియే సిద్ధాంతమని చెప్పుట
సాహసమే. కాని, యీ గ్రంథమున నాంధ్రభాషాచరిత్ర నిర్మాణమునకు
దారితీయఁ బ్రయత్నించితిని. అందుకు నన్నయ భారతభాగము భాష నా
నాఁటి శాసనముల మూలమునను, ఇంచుమించు నూఱు వ్రాఁత ప్రతుల
సహాయమునను నిరూపింపఁ బ్రయత్నించితిని. ఈ గ్రంథమందలి 'పదునొకం
డవు శతాబ్దమునాఁటి తెనుఁగుభాష'యను నధ్యాయ మాకృషికి ఫలము. అటు
పిమ్మట ననేకాంధ్ర కావ్యముల భాషయందు గానవచ్చిన వ్యాకరణ శేవి
షములను సాధ్యమయినంతవఱకును గుర్తించి, వానిని వర్గీకరించి యా
యా విషయముల ననుసరించి యేర్పఱిచితిని. నేఁటికిఁ బ్రకటింపఁబడిన
శాసనముల నన్నిటిని బరిశీలించి యందలి ప్రయోగముల నాయా ప్రక
రణములందు చేర్చితిని. వ్యావహారికభాష యేయే కాలములందు గ్రంథస్థ
మగుచు వచ్చినదో నిరూపించితిని. కావ్యములందు చేరని వ్యావహారిక
రూపములను నచ్చటచ్చట నుదాహరించితిని. పూర్వవైయాకరణులు వ్యాక
రణ విషయమునఁ జేసిన కృషి నంతటి నుపయోగించికొంటిని. ఆంధ్రభాష
కును దక్షిణ ద్రావిడభాషలకును, ద్రావిడభాషా వర్గమునకును నార్య
భాషావర్గమునకును గల సంబంధమును నాకుఁ దోచినట్లు వివరించితిని.

ఈ గ్రంథమునఁ గ్రియాప్రకరణము నవ్యయప్రకరణమును స్థలసం
కోచముచే ననుకొన్నంత విస్తరించి వ్రాయుటకు వీలు లేకపోయినది. ఈ రెండు
ప్రకరణములందును దెలుపవలసిన విశేషము లనేకములు మిగిలిపోయినవి.
గ్రంథపునర్ముద్రణమున వానిని జేర్చెదను. శిశువుల భాష, స్త్రీల భాష,
మాండలిక భాషలు, సాంకేతిక రహస్యభాషలు, మొదలగు మఱికొన్ని విష
యములను గూర్చియు వివరింపక యాంధ్రభాషాచరిత్రము సంపూర్ణము
కాఁజాలదు. వానిని గూర్చి యీ గ్రంథమునఁ దెలుపుటకుఁ దావు లేకపోయి
నందుకుఁ జింతిల్లుచున్నాను.

ఈ గ్రంథరచనమునందు నా గురువుగారగు మహారాజశ్రీ రావుసాహెబు
గిడుగు రామమూర్తి పంతులుగారు వాఙ్మయమునుండి గుర్తించికొని యుం
డిన యనేక ప్రయోగముల నుపయోగించుకొన్నాను. ఆంధ్రభాషను గూర్చి
వారికంటె నెక్కువ కృషిచేసిన వారు లేరు. వారే యీ యాంధ్రభాషా
చరిత్రమును వ్రాయ నర్హులు. కాని, వారి జీవితములో ముఖ్యభాగ మం
తయుఁ బండితులతోడి వాదములతోను, వ్యావహారికభాషా ప్రవర్తనోద్య
మముతోడను గడచిపోయినది. మేమిద్దఱమును నొకచోటనుండి పనిచేయు
నవకాశములు లభింపలేదు. అట్టిది సందర్భపడియుండిన, వారి యుపదేశాను

సారముగ నింకను నెక్కువగ భాషనుగూర్చి పరిశ్రమ చేసి యుండును. రామమూర్తి పంతులుగారికిని నాకును ప్రధాన విషయమగు ద్రావిడభాషలకును నార్యభాషలకును గల సంబంధమును గూర్చి యభిప్రాయ భేదము గలదు. నా వాదమును వా రంగీకరింపరని నాకుఁ దెలియును. కాని, యా విషయమున నేను సేకరించిన సాక్ష్యమునంతటి నొకచోఁ జేర్చి చూపియున్నాను. అది సరిపోయిన సరిపోవుఁ గాక; సరిపోకున్న నింకను నా విషయమున నెక్కువ కృషి జరుగ వలసి యున్నదని మాత్రము చెప్పవలసియుండును. తమతమ వాదములే గెలువవలె నను పట్టుదల తత్త్వైకదృక్కుల కుండఁగూడదు. ఉన్న విషయములను పరామర్శింపక విడిచిపెట్టను గూడదు. వారీ విషయమున నేను చూపిన సాహసమునకు హర్షింతురనియే నా నమ్మకము.

ఈ గ్రంథమున వివాదగ్రస్తములగు ననేక విషయములను గూర్చిన చర్చలు గలవు. అనేకులు నా యభిప్రాయములతో నేకీభవింపరని నాకుఁ దెలియును. కాని, యాయా విషయములను గూర్చి వ్యక్తిగతముగఁ గాక నిష్పక్షపాతముగ విమర్శింతురు గాక యని ప్రార్థించుచు పండితమండలి కంజలి యెత్తుచున్నాను. ఇందు లోపములును దోషములును లేవని తలంచునంతటి వెఱ్ఱినిగాను. లోపములున్నవి, దోషములు నున్నవి. ఆంధ్రభాషా చరిత్ర నిర్మాణమున కిది ప్రథమప్రయత్నము. మున్ముం దెవ్వరైన నీ మార్గమునఁ బనిచేసి యింతకంటెఁ బ్రామాణికమును సమగ్రమును నగు గ్రంథమును వ్రాయుట కిది దారియగును గదా యని సంతోషించుటకు మాత్రము నాకు స్వేచ్ఛకలదని మనవిచేసికొనుచున్నాను.

ఆంధ్రభాషాచరిత్రమునఁ దెలుపవలసిన విషయము లింక నెన్నియో యున్నవి. ఇప్పటికే గ్రంథము విస్తరించుటచేత నెన్నియో విషయములను జేర్పఁజాలనైతిని. గ్రంథములోని కెక్కక మిగిలిపోయిన ప్రయోగసామగ్రిని నితర విషయములను నింకముం దెన్నఁడైన వేఱు సంపుటమున పొందుపఱచుకొందును.

ఈ గ్రంథమును వ్రాయుటకు నాకుఁ దోడ్పడిన గ్రంథము లనేకములు గలవు. వాని నా యా సందర్భములందు తెలిపియే యున్నాను. వానికి వాడిన సంక్షేప సంకేతములు సులభముగనే తెలియును గావున, వాని పట్టికను బ్రత్యేకముగఁ జేర్పలేదు.

ఈ గ్రంథమును వ్రాయుటకు నన్ను బ్రేరేచినవారు డాక్టరు కట్టమంచి రామలింగారెడ్డి, ఎమ్. ఏ. (కేంటబ్), డి. లిట్. గారు. ఆంధ్ర విశ్వ

రూపముల వివిధ కాలావస్థలను గూర్చి యిదియే సిద్ధాంతమని చెప్పుట సాహసమే. కాని, యీ గ్రంథమున నాంధ్రభాషాచరిత్ర నిర్మాణమునకు దారితీయఁ బ్రయత్నించితిని. అందుకు నన్నయ భారతభాగము భాష నా నాఁటి శాసనముల మూలమునను, ఇంచుమించు నూఱు వ్రాఁత ప్రతుల సహాయమునను నిరూపింపఁ బ్రయత్నించితిని. ఈ గ్రంథమందలి 'పదునొకం డవ శతాబ్దమునాఁటి తెనుఁగుభాష'యను నధ్యాయ మాకృషికి ఫలము. అటు పిమ్మట ననేకాంధ్ర కావ్యముల భాషయందు గానవచ్చిన వ్యాకరణ శేవి షములను సాధ్యమయినంతవఱకును గుర్తించి, వానిని వర్గీకరించి యా యా విషయముల ననుసరించి యేర్పఱిచితిని. నేఁటికిఁ బ్రకటింపఁబడిన శాసనముల నన్నిటిని బరిశీలించి యందలి ప్రయోగముల నాయా ప్రక రణములందు చేర్చితిని వ్యావహారికభాష యేయేకాలములందు గ్రంథస్థ మగుచు వచ్చినదో నిరూపించితిని. కావ్యములందు చేరని వ్యావహారిక రూపములను నచ్చటచ్చట నుదాహరించితిని. పూర్వవైయాకరణులు వ్యాక రణ విషయమునఁ జేసిన కృషి నంతటి నుపయోగించికొంటిని. ఆంధ్రభాష కును దక్కిన ద్రావిడభాషలకును, ద్రావిడభాషా వర్గమునకును నార్య భాషావర్గమునకును గల సంబంధమును నాకుఁ దోఁచినట్లు వివరించితిని.

ఈ గ్రంథమునఁ గ్రియాప్రకరణము నవ్యయప్రకరణమును స్థలసం కోచముచే ననుకొన్నంత విస్తరించి వ్రాయుటకు వీలు లేకపోయినది. ఈ రెండు ప్రకరణములందును దెలుపవలసిన విశేషము లనేకములు మిగిలిపోయినవి. గ్రంథపునర్ముద్రణమున వానిని జేర్చెదను. శిశువుల భాష, స్త్రీల భాష, మాండలిక భాషలు, సాంకేతిక రహస్యభాషలు, మొదలగు నుతికొన్ని విష యములను గూర్చియు వివరింపక యాంధ్రభాషాచరిత్రము సంపూర్ణము కాఁజాలదు. వానిని గూర్చి యీ గ్రంథమునఁ దెలుపుటకుఁ దావులేకపోయి నందుకుఁ జింతిల్లుచున్నాను.

ఈ గ్రంథరచనమునందు నా గురువుగారగు మహారాజశ్రీ రావుసాహేబు గిడుగు రామమూర్తి పంతులుగారు వాఙ్మయమునుండి గుర్తించికొని యుం డిన యనేక ప్రయోగముల నుపయోగించుకొన్నాను. ఆంధ్రభాషను గూర్చి వారికంటె నెక్కుడ కృషిచేసిన వారు లేరు. వారే యీ యాంధ్రభాషా చరిత్రమును వ్రాయ నర్హులు. కాని, వారి జీవితములో ముఖ్యభాగ మం తయుఁ బండితులతోడి వాదములతోను, వ్యావహారికభాషా ప్రవర్తనోద్య మముతోడను గడచిపోయినది. మేమిద్దఱమును నొకచోటనుండి పనిచేయు నవకాశములు లభింపలేదు. అట్టిది సందర్భపడియుండిన, వారి యుపదేశాను

సారముగ నింకను నెక్కువగ భాషనుగూర్చి పరిశ్రమ చేసి యుందును. రామమూర్తి పంతులుగారికిని నాకును ప్రధాన విషయమగు ద్రావిడభాషలకును నార్యభాషలకును గల సంబంధమును గూర్చి యభిప్రాయ భేదము గలదు. నా వాదమును వా రంగీకరింపరని నాకుఁ దెలియును. కాని, యీ విషయమున నేను సేకరించిన సాక్ష్యమునంతటి నొకచోఁ జేర్చి చూపియున్నాను. అది సరిపోయిన సరిపోవుఁ గాక; సరిపోకున్న నింకను నా విషయమున నెక్కువ కృషి జరుగ వలసి యున్నదని మాత్రము చెప్పవలసియుండును. తమతమ వాదములే గెలువవలె నను పట్టుదల తత్త్వైకదృక్కుల కుండఁగూడదు. ఉన్న విషయములను పరామర్శింపక విడిచిపెట్టను గూడదు. వారీ విషయమున నేను చూపిన సాహసమునకు హర్షింతురనియే నా నమ్మకము.

ఈ గ్రంథమున వివాదగ్రస్తములగు ననేక విషయములను గూర్చిన చర్చలు గలవు. అనేకులు నా యభిప్రాయములతో నేకీభవింపరని నాకుఁ దెలియును. కాని, యాయా విషయములను గూర్చి వ్యక్తిగతముగఁ గాక నిష్పక్షపాతముగ విమర్శింతురు గాక యని ప్రార్థించుచు పండితమండలి కంజలి యొత్తుచున్నాను. ఇందు లోపములును దోషములును లేవని తలంచునంతటి వెఱ్ఱినిగాను. లోపములున్నవి, దోషములు నున్నవి. ఆంధ్రభాషా చరిత్ర నిర్మాణమున కిది ప్రథమప్రయత్నము. మున్ముం దెవ్వరైన నీ మార్గమునఁ బనిచేసి యింతకంటెఁ బ్రామాణికమును సమగ్రమును నగు గ్రంథమును వ్రాయుట కిది దారియగును గదా యని సంతోషించుటకు మాత్రము నాకు స్వేచ్ఛకలదని మనవిచేసికొనుచున్నాను.

ఆంధ్రభాషాచరిత్రమునఁ దెలుపవలసిన విషయము లింక నెన్నియో యున్నవి. ఇప్పటికే గ్రంథము విస్తరించుటచేత నెన్నియో విషయములను జేర్పఁజాలనైతిని. గ్రంథములోని కెక్కక మిగిలిపోయిన ప్రయోగసామగ్రిని నితర విషయములను నికముం దెన్నడైన వేఱు సంపుటమున పొందుపఱచుకొందును.

ఈ గ్రంథమును వ్రాయుటకు నాకుఁ దోడ్పడిన గ్రంథము లనేకములు గలవు. వాని నా యీ సందర్భములందు తెలిపియే యున్నాను. వానికి వాడిన సంక్షేప సంకేతములు సులభముగనే తెలియును గావున, వాని పట్టికను బ్రత్యేకముగఁ జేర్పలేదు.

ఈ గ్రంథమును వ్రాయుటకు నన్ను బ్రేరేచినవారు డాక్టరు కట్టమంచి రామలింగారెడ్డి, ఎమ్. ఏ. (కేంటబ్), డి. లిట్. గారు. ఆంధ్ర విశ్వ

విద్యాలయ కేంద్రస్థానము బెజవాడలో నున్నపుడు వారికి నే నాంధ్రభాషా విషయమునఁ జేసిన కృషినిగూర్చి కొంత నివేదించితిని. వారును సంతోషించి యీ గ్రంథమును వ్రాయుమని సెలవిచ్చుటయే కాక, దీని నాంధ్ర విశ్వ విద్యాలయము పక్షమునఁ బ్రచురింపించు నవకాశముఁ గల్పించిరి. వారు విశ్వ విద్యాలయోపాధ్యక్షులుగ నుండినప్పుడు వ్రాయ నారంభించిన యీ గ్రంథము వారు మఱల నా స్థానమున నున్నపుడే ముద్రణమునంది ప్రకటనముఁ గాంచుట నాకు ముదావహముగ నున్నది.

గ్రంథముద్రణవిషయమున నతిశ్రద్ధవహించి నా కనేక విధములఁ దోడ్పడిన శ్రీ ఆనంద ముద్రణాలయమువారికి నే నెంతయుఁ గృతజ్ఞుఁడను. ఇట్టి గ్రంథమును ముద్రించుట కష్ట సాధ్యమయినపని. సాధారణమయిన మఱి యే ముద్రణాలయమువారికయినను నీ గ్రంథముద్రణ మసాధ్యమనియే చెప్పవచ్చును.

అనంతపురము, }
1-11-1936. }

చిలుకూరి నారాయణరావు.

విషయ సూచిక.

ఉపోద్ఘాతము: ఆంధ్రము గృహభాషగా నున్నవారి సంఖ్య 1; గృహభాషగాఁ గాక యితర ప్రాంతములలో నాంధ్రమును మాటలాడువారి సంఖ్య 2; ఆంధ్రభాషా విస్తీర్ణము 5; ఆంధ్రమునకు సంబంధించిన యుపభాషలు, 6; గ్రాంధికభాష, వ్యావహారికభాష 7; ఆంధ్రులు 8; తొల్లిటి యాంధ్రరాజుల నాసిక శాసనములలోని భాష స్వరూపము 10-25; ఆంధ్రదేశపు అశోకుని శిలాశాసనములు 25-30; తెలుఁగు, తెనుఁగు, అను పదముల వ్యుత్పత్తివిచారము 31-38; తెనుఁగునకు సంబంధించిన మాండలిక భాషలు: కోంటావు 38; కామాఠీ 39; దాసరి 40; బేరాది 41-43.

ఆర్యభాషలు: ఇండో - యూరోపియను భాషల వివరణము 43-45; ఇండియాలోని యార్యభాషల వ్యాప్తి 47-52; ద్రావిడభాషలు 52-55; ద్రావిడభాషలకును నిండో - యూరోపియను భాషలకును గల సంబంధము 55-56; ఉచ్చారణము 56-58; శబ్దనిర్మాణము 58-62; వాక్యనిర్మాణము 62-63; శబ్దజాలము 63-64; ద్రావిడభాషల ప్రాచీనత 64-66; కాల్డువెల్లు వాదము, దానికి సమాధానము 66-75; ద్రావిడభాషలయందు తెనుఁగున కీయఁదగిన స్థానము 75-76.

ఉపోద్ఘాతమున కనుబంధము: మాతృభాష యనఁగా నేమి 77; ఉపభాషలు 77; చెన్నరాజధానిలోని భాషలు 78; తెలుఁగుభాషకు సరిహద్దులు 78; తెలుఁగువారి యుపభాషలు 79; ద్రావిడభాషా కుటుంబమునఁ దెనుఁగునకు గల స్థానము.

రెండవ ప్రకరణము: సంస్కృత ప్రాకృతములకును దెనుఁగునకును గల సంబంధము: సంస్కృత ధ్వనులకును బ్రాకృత ధ్వనులకును గల సంబంధము 83-90; తెనుఁగు ధాతువులకును సంస్కృత ప్రాకృతి ధాతువులకును గల సంబంధము 90-118; ధాతువులలోని భేదములు 118-125; ఉపసర్గములు 126-133; ప్రత్యయములు 133-157; సహాయకక్రియలు 157-180.

మూఁడవ ప్రకరణము: ఆంధ్రలిపి, ఆంధ్రధ్వనులు: ఆంధ్రలిపి 183-185; ఆంధ్రలిపి సంస్కారము 185-191; ఆంధ్రధ్వనులు 191-197; అచ్చతెలుఁగు 197-198; అస్పష్టాచ్చులు 198-200; అచ్చుల పరస్పరాకర్షణము

విద్యాలయ కేంద్రస్థానము బెజవాడలో నున్నపుడు వారికి నే నాంధ్రభాషా విషయమునఁ జేసిన కృషినిగూర్చి కొంత నివేదించితిని. వారును సంతోషించి యీ గ్రంథమును వ్రాయుమని సెలవిచ్చుటయే కాక, దీని నాంధ్ర విశ్వ విద్యాలయము పక్షమునఁ బ్రచురింపించు నవకాశముఁ గల్పించిరి. వారు విశ్వ విద్యాలయోపాధ్యక్షులుగ నుండినప్పుడు వ్రాయ నారంభించిన యీ గ్రంథము వారు మఱల నా స్థానమున నున్నపుడే ముద్రణమునంది ప్రకటనముఁ గాంచుట నాకు ముదావహముగ నున్నది.

గ్రంథముద్రణవిషయమున నతిశ్రద్ధవహించి నా కనేక విధములఁ దోడ్పడిన శ్రీ ఆనంద ముద్రణాలయమువారికి నే నెంతయుఁ గృతజ్ఞుఁడను. ఇట్టి గ్రంథమును ముద్రించుట కష్టసాధ్యమయినపని. సాధారణమయిన మఱే ముద్రణాలయమువారికయినను నీ గ్రంథముద్రణ మసాధ్యమనియే చెప్పవచ్చును.

[illegible],
1-11-1936.

చిలుకూరి నారాయణరావు.

విషయ సూచిక.

ఉపోద్ఘాతము: ఆంధ్రము గృహభాషగా నున్నవారి సంఖ్య 1; గృహభాషగాఁ గాక యితర ప్రాంతములలో నాంధ్రమును మాటలాడువారి సంఖ్య 2; ఆంధ్రభాషా విస్తీర్ణము 5; ఆంధ్రమునకు సంబంధించిన యుపభాషలు, 6; గ్రాంథికభాష, వ్యావహారికభాష 7; ఆంధ్రులు 8; తొల్లిటి యాంధ్ర రాజుల నాసిక శాసనములలోని భాష స్వరూపము 10-25; ఆంధ్రదేశపు అశోకుని శిలాశాసనములు 25-30; తెలుఁగు, తెనుఁగు, అను పదముల వ్యుత్పత్తివిచారము 31-38; తెనుఁగునకు సంబంధించిన మాండలిక భాషలు: కోంటావు 38; కామాఠీ 39; దాసరి 40; బేరాది 41-43.

ఆర్యభాషలు: ఇండో - యూరోపియను భాషల వివరణము 43-45; ఇండియాలోని యార్యభాషల వ్యాప్తి 47-52; ద్రావిడభాషలు 52-55; ద్రావిడభాషలకును నిండో - యూరోపియను భాషలకును గల సంబంధము 55-56; ఉచ్చారణము 56-58; శబ్దనిర్మాణము 58-62; వాక్యనిర్మాణము 62-63; శబ్దజాలము 63-64; ద్రావిడభాషల ప్రాచీనత 64-66; కాల్డువెల్లు వాదము, దానికి సమాధానము 66-75; ద్రావిడభాషలయందు తెనుఁగున కీయఁదగిన స్థానము 75-76.

ఉపోద్ఘాతమున కనుబంధము: మాతృభాష యనఁగా నేమి 77; ఉపభాషలు 77; చెన్నరాజధానిలోని భాషలు 78; తెలుఁగుభాషకు సరిహద్దులు 78; తెలుఁగువారి యుపభాషలు 79; ద్రావిడభాషా కుటుంబమునఁ దెనుఁగునకు గల స్థానము.

రెండవ ప్రకరణము: సంస్కృత ప్రాకృతములకును దెనుఁగునకును గల సంబంధము: సంస్కృత ధ్వనులకును బ్రాకృత ధ్వనులకును గల సంబంధము 83-90; తెనుఁగు ధాతువులకును సంస్కృత ప్రాకృత ధాతువులకును గల సంబంధము 90-118; ధాతువులలోని భేదములు 118-125; ఉపసర్గములు 126-133; ప్రత్యయములు 133-157; సహాయకక్రియలు 157-180.

మూఁడవ ప్రకరణము: ఆంధ్రలిపి, ఆంధ్రధ్వనులు: ఆంధ్రలిపి 183-185; ఆంధ్రలిపి సంస్కారము 185-191; ఆంధ్రధ్వనులు 191-197; అచ్చ తెలుఁగు 197-198; అస్పష్టాచ్చులు 198-200; అచ్చుల పరస్పరాకర్షణము

200-202; ప్రకృతిభావనివారణము 202-203; ద్రుతస్వరూపము 203-207; అర్ధానుస్వారము 208-229; మూర్ధన్యాక్షరముల యుత్పత్తి 229-236; ఱ కారము 236-244; శకటరేఫము 244-280; తెనుఁగు శబ్దములందలి ధ్వనుల మార్పులు 280-300; ఊఁత 300-302; స్వరము 301-304.

ఆంధ్రధ్వనులు, వాని యుచ్చారణము: తత్సమధ్వనులు: అచ్చులు, తద్భేదములు 304-308; హల్లులు 308-315; ఆచ్ఛికధ్వనులు 315-316.

నాలుగవ ప్రకరణము : సంధి : సంస్కృతసంధి : అచ్సంధి 319 - 320; హల్సంధి 320 - 322, విసర్గసంధి 323 - 324, స్వాదిసంధి 324.

ప్రాకృతసంధి: అచ్సంధి: సాధారణసంధి 325 - 326; సవర్ణదీర్ఘసంధి 326 - 327; గుణసంధి 327 - 329; వృద్ధిసంధి 329; యణాదేశసంధి 329-330; ఉద్వృత్తాచ్చులసంధి 331 - 333; నేఁటి యుత్తరహిందూస్థాన భాషలయందు సంధి 333.

ద్రావిడభాషలలో సంధి: 333 - 334; తమిళమునసంధి 334; ఆగమ సంధి 335 - 337; ఆదేశసంధి 337 - 338; లోపసంధి 338; బహుళసంధి 338 - 339.

మళయాళమున సంధి: అచ్సంధి 339; వ్యంజనసంధి 339 - 340.

కన్నడమున సంధి: స్వరసంధి 340 - 342; హల్సంధి 342 - 344; తెనుఁగునసంధి 344; అచ్సంధి 345; ఉత్వసంధి 346 - 349; ఇత్వసంధి 349-357; అత్వసంధి 357 - 359; ఇతరసంధి: దీర్ఘాచ్చులపై సంధి 359 - 360; ఆమ్రేడితసంధి 361 - 364; సమాససంధి 364 - 374; లోపసంధి 374 - 378; అనుకరణసంధి 378 - 383; తెనుఁగున హల్సంధి 383 - 387; ద్రుతసంధి 387 394; గసడదవాదేశము 394 - 401; గసడదవాదేశమా, పరుషాదేశమా? 401 - 405.

అయిదవ ప్రకరణము : ఆంధ్రశబ్దజాలము : వాక్యప్రధానత్వము; శబ్దజాల స్వరూపము 406 - 412; ధాతువాదము, క్రొత్తశబ్దముల సృష్టి 412-415; తత్సమపదములు: సంస్కృత సమములు 416 - 417; అకారాంత పుంలింగ శబ్దములు, మహద్వాచకములు 417 - 419; మహతీవాచకములు (419 - 420); మహతీత రామహద్వాచకములు 420 - 421;— అకారాంత నపుంసకలింగ శబ్దములు : మహద్వాచకములు 421 - 422; మహతీవాచక ములు 422; మహతీత రామహద్వాచకములు 422 - 423;— ఆకారాంత స్త్రీలింగ శబ్దములు, మహద్వాచకములు, మహతీవాచకములు 423; మహతీత

రామహద్వాచకములు 424-425;— ఇకారాంతశబ్దములు 425; ఈకారాంతశబ్దములు 425; ఉకారాంతశబ్దములు 427; ఉకారాంతపుంలింగ శబ్దములు, మహద్వాచకములు 426; అమహద్వాచకములు, మూఁడులింగములు 426;— ఊకారాంత శబ్దములు 426-427;— ఋకారాంతశబ్దములు 427-429;— ఇతరాచ్చు లంతమందుగల శబ్దములు 429-430.

హలంతశబ్దములు : 430-432; సంస్కృత హలంతశబ్దములు తెనుఁగునఁ దత్సమములగు విధము 432-444.

ఆచ్ఛికప్రకరణము : ఆచ్ఛికశబ్దముల స్వరూపము 441-446; కృతక శబ్దములు 446-458; అర్వాచీన తద్భవములు : తద్భవములయ్యు శబ్దరత్నాకరమున దేశ్యములుగ నిరూపింపఁబడిన పదములు 458-463; తెనుఁగుధాతువులు, అందుండి కలిగిన యితర రూపములు 463-479; ఉభయములు 479-495; యుగళములు 495-500; ధ్వన్యనుకరణ శబ్దములు 500-502; ఇతర శబ్దములు 502-504; నష్ట శబ్దములు 505; ధాతువులు 505-508; శబ్దపల్లవ ధాతువులు 508-511; మహద్వాచక పదములు 511-513; మహతీవాచక పదములు 513; మహతీతరామహద్వాచకములు 513-524; ఆచ్ఛిక శబ్ద జాలము 524-547.

పైశాచీ భాష 547-560; ఆంధ్రభాషయందలి పైశాచీ లక్షణములు 560-570; చూలికా పైశాచి 571; ఆధునిక పైశాచీభాషలు: కాశ్మీరి 571-573; సింధీ, లహందీ భాషలు 573-574.

తెనుఁగునఁ జేరిన యన్యదేశీయ శబ్దజాలము: హిందూస్థానీ 575; హిందూస్థానీ, అరబ్బీ, పెర్షియను పదములు తెనుఁగునఁ జేరునప్పుడు గలుగు మార్పులు 578-591; తెనుఁగునఁ జేరిన హిందూస్థానీపదములు 592-603.

ఇంగ్లీషు 604-608; ఇంగ్లీషు పదములు తెనుఁగున మాఱిన విధానము 608-614; తెనుఁగువారి వ్యవహారమునఁ జేరిన యింగ్లీషు పదములు 615-618.

బుడతకీచు (Portuguese) భాష 618-619; పరాసభాష (French) 619; ఒలాందుల భాష (Dutch) 619, భారతవర్షీయాధునికార్యభాషాపదములు 620; ఇతర ద్రావిడభాషాపదములు 620-621.

అనుబంధము I. తెనుఁగున నావిక పదజాలము 622-646.

అనుబంధము II. అనంతపురము జిల్లాలోని గ్రామనామధేయములను గుఱించిన మీమాంస 647-667.

అనుబంధము III. తెనుఁగు వాఙ్మయమున శబ్దజాలము 668-675.

ఆఱవ ప్రకరణము : సమాస ప్రకరణము : సమాస లక్షణము 676-677; సిద్ధసాంస్కృతిక సమాసములు 677-744; ప్రాకృతభాషలలో సమాస విధానము 744-745; తెనుఁగున సంస్కృత సమాసములు 745-748; మిశ్ర సమాసములు 749-751.

తెనుఁగునఁ దత్సమ సమాసములు 751-753; ఆచ్ఛిక సమాసములు 753-776; సమాసము లేకపదములై వాని యంగములు మఱుఁగుపడుట 777-781;— కొన్నిశబ్దముల విచారము : కవ్వడి 781-785; వడముడి 785; ఐదువ 785; ద్విరుక్త ప్రకరణము 787; మిశ్రసమాసములు 797-799.

శ్రీ

ఆంధ్రభాషా చరిత్రము

ఉపోద్ఘాతము.

ఆంధ్రభాష ద్రావిడభాషలలో నొకటిగా నేఁడు పరిగణింపఁబడు చున్నది. ద్రావిడభాషలకును ఇండోయూరోపియను భాషలకునుగల సంబంధమును గూర్చి వివిధాభిప్రాయము లున్నవి ఈ యభిప్రాయములు మఱియొక యధ్యాయయనందు వివరింపఁబడును ఆంధ్రభాష యిప్పటి స్వరూపముతో క్రీస్తుశకము 8-వ శతాబ్దమునుండియు నుండినట్లు నిదర్శనములు కానవచ్చుచున్నవి.

భరతవర్షమున వాడుకలోనున్న భాషలలో జనసంఖ్యనుబట్టి యాంధ్రభాష మూఁడవస్థానము నాక్రమించుచున్నది హిందీ బంగాలీ భాషల తరువాత నెక్కువ ప్రచారములోనున్నదియు నెక్కువ ప్రదేశమున వాడుకలో నున్నదియునగు భారతీయభాష యాంధ్రభాషయే ఈ వివరములు లింగ్విస్టిక్ సర్వే ఆఫ్ ఇండియా, 4- సంపుటమునుండి తీసికొనఁబడినవి.

ఆంధ్రము గృహభాషగానున్న వారిసంఖ్య.

	1891 సం॥ జనాభా.	1901 సం॥ జనాభా
మధ్యపరగణాలు ..	99,527 ..	79,927
చాంద ...	69,000 .	71,789
బస్తరు ...	30,527 ...	8,138

	1891 సం॥ జనాభా.		1901 సం॥ జనాభా.
బేరారు ...	28,750	..	23,006
బంగాళారాజధాని ...	11,522	.	14,226
కటకము ...	4,800	. .	6,292
పురి ...	4,307	...	4,150
ఒరిస్సాసామంతరాజ్యములు.	2,525	..	3,784
	11,632	.	14,226
చెన్నరాజధాని	12,017,002	...	12,575079
గంజాము	722,87	.	342,9,10
,, (ఏజెన్సీ)	3,366	...	5,864
విశాఖపట్టణము	1,881,678	...	1,999,791
,, (ఏజెన్సీ)	113,052		153,168
గోదావరి	1,914,769	.	2,099,417
(ఏజెన్సీ)	96,784		119,503
కృష్ణ	1,739,326	.	2,015,815
నెల్లూరు	1,364,445	...	1,385,097
కడప	1,139,891	.	1,160,567
కర్నూలు	717,140		763,085
బళ్లారి	267,327		282,791
అనంతపురము	570,921	.	333,796
చెంగల్పట్టు	242,737	..	312,946
ఉత్తర ఆర్కాడు	842,880	...	856,480
సేలము	360,915	..	416,120
బనగానపల్లి	28,021	...	26,139
సండూరు	1,463	..	1,590
	12,017,002	..	12,575,079

గృహభాషగాఁ గాక యితర ప్రాంతములలో నాంధ్రమును మాటలాడువారి సంఖ్య.

	1891 సం॥ జనాభా.	1901 సం॥ జనాభా.
అండమాను నికోబారు దీవులు	...	212
అస్సాము ...	...	5,259

	1891 సం॥ జనాభా.	1901 సం॥ జనాభా.
బెలూచిస్థానము		36
బంగాళారాజధాని		4,454
బీరారు	14,488	12,425
అమరావతి	3,593	3,221
ఆకోల	3,170	3,312
ఎల్లిచిపురము	1,225	1,315
బుల్డాన	2,750	2,606
	14,488	12,425
బొంబాయిరాజధాని	62,860	109,988
బర్మా		96.601
మధ్యపరగణాలు	21,295	22,654
కుడగు	3,751	2,974
చెన్నరాజధాని	16,94,466	17,60,361
మద్రాసు	1,03,423	1,084,96
కోయంబత్తూరు	4,40,307	4,681,35
నీలగిరులు	4,332	4,391
దక్షిణ ఆర్కాడు	2,27,055	2,28,260
తంజావూరు	80,630	94,872
తిరుచానపల్లి	1,61,342	1,69,784
మధుర	3,67,61,3	3,94,358
తిరునవ్వేలి	2,59,048	2,59,936
మలబారు	20,309	19,587
దక్షిణకనర	2,096	1,340
పుదుక్కోట	10,797	11,066
కొచ్చిరాజ్యము	12,087	11,676
తిరువాన్కూరు	5,426	7,460
పశ్చిమోత్తరపరగణాలు	..	203
పంజాబు		7
సంయుక్తపరగణాలు		640
బరోడా	...	322

	1891 సం॥ జనాభా	1901 సం॥ జనాభా.
మధ్య యిండియా ..	...	777
రాజపుత్రస్థానము ...	..	61
	17,96,860 ...	2,16,974

ఆంధ్రభాషతో సంబంధించిన చిన్న చిన్న మాండలికభాషలను మాట్లాడు వారిసంఖ్య యీక్రిందచూపఁబడినది.

	1891 సం॥ జనాభా		1901 సం॥ జనాభా.
కోష్టావు ...	3,827	...	67
సాలేవారి ...	3,660	...	...
గోలరి ...	25	..	22
బేరాది ...	1,250	.	..
వడెరి ...	27,099	...	3,860
కామాఠి ...	12,200	...	4,704
మొత్తం	48,061		4,704

పై యంకెలన్నిటినిగూడిన నాంధ్రభాషను దానియుప భాషలను మాట్లాడువారి సంఖ్యవచ్చును.

	1891 సం జనాభా		1901 సం॥ జనాభా.
ఆంధ్రమును మాతృభాషగాఁగలవారు.	17,938,980	...	18,675,586
ఆంధ్రేతర ప్రదేశములలో	1,796,860	..	2,016,974
ఉపభాషలను మాట్లాడువారు	48,061	...	4,704
మొత్తము.	19,783,901	...	20,697,264

ఆంధ్రులజనసంఖ్య గడచిన ముప్పదివత్సరములలో నీక్రిందిరీతిగా పెరిగినది.

(చెన్నరాజధానిలో 10,000 మందికి.)

1901	1911	1921	1931
3,706	3,769	3,772	3,768



నిజాము రాజ్యము, మధ్యపరగణాలలో చుక్కలతో గుర్తింపఁబడిన దేశమున నాంధ్రుల సంఖ్యయే యెక్కువగా నున్నది.

విస్తీర్ణము.

ఆంధ్రభాష ప్రచారములో నున్న ప్రదేశమునకు తూర్పుదిక్కున నంతయు బంగాళాఖాతమున్నది. దాని కుత్తరపు స్వాభావికమయిన యెల్ల ఋషికుల్యానది. ఆనది కుత్తరమునఁగూడ నాంధ్రులు వాసమేర్పఱచు కొని యున్నారు. ఋషికుల్యనుండి పడమటగా నాయెల్లపోయి తూర్పుకనుమలను దాఁటి నైఋతిమూలగా బస్తరు సంస్థానములోని సుంకము, బిజ్జితాలూకాల సరిహద్దయిన శబరీనదిని దాఁటి, బెలదిలగుట్టలవెంబడి జరగి యింద్రావతి వఱకుఁబోవుచున్నది. అక్కడనుండి యానది యొడ్డునసాగి, యది గోదావరిని గలియువఱకుఁబోయి, చాందాజిల్లా దక్షిణభాగ మంతటిని దనలో నిముడ్చు కొని, యింకను దూర్పుగ సాఁగి వూనుజిల్లా దక్షిణభాగమునంతటిని దనలోఁ జేర్చుకొనుచున్నది అచ్చటనుండి దక్షిణముగ మంజీరానది గోదావరియందు సంగమించు స్థానమువఱకునుబోయి యింకను దక్షిణముగసాఁగి బీదరు మండల మున కన్నడముప్రచారములోనున్న ప్రదేశములోనికి చొచ్చుకొనిపోవు చున్నది. అచ్చటనుండి సరిగ దక్షిణముగ నైజామురాష్ట్రములోని యాఱు జిల్లాలను దనలోఁ జేర్చుకొని, తిరిగి బ్రిటిషు ఇండియాలోని బళ్లారి జిల్లాను సరిగ రెండుభాగములు చేయుచున్నది. ఆ తరువాత నది యట్లేసాగి యనంతపురము జిల్లా ద్వారా మైసూరుసంస్థానమును చొచ్చుకొని యందలి బెంగుళూరు, కోలారు, నందిదుర్గము, చిత్రదుర్గము జిల్లాలను దనలోఁ జేర్చుకొనుచున్నది. అక్కడనుండి యుత్తరఆర్కాడు, చెంగల్పట్టు జిల్లాల మధ్యభాగముగ సాఁగి తిరిగి బంగాళాఖాతమును జేరుచున్నది.

ఆంధ్రమున కుత్తరమున ఒటియాభాష, హాళబీ ఉపభాష, గోండి, మరాఠీభాషలును, పశ్చిమమున మరాఠీ కన్నడములును, దక్షిణమున తమిళ మును ప్రచారములోనున్నని. ఆంధ్రమున కితరభాషలతో సంయోగము కలుగుకొన్నిచోట్ల నది చల్లచల్లగ వ్యాప్తమగుచున్నది. గంజామున కుత్తర మున నొరిస్సాలోను, మధ్యపరగణాలలోను, నైజామురాష్ట్రములోను, నది నానాఁటికిని విస్తరించుచున్నది. మైసూరు సీమలో కన్నడ మాంధ్రమును వెనుకకు తఱుము చున్నది.

ఆంధ్రమునకు సంబంధించిన యుపభాషలు.

ఆంధ్రము మాతృభాషగానున్న ప్రదేశమునందంతటను నొకటే రూపమున నుండక యీషద్భేదములను గలిగియున్నది. సరిహద్దు ప్రాంతములం దితరభాషలతో సంయోగము గలిగినచోట్ల నాయాభాషల శబ్దజాలమును, కొంచెము మట్టుకు భాషారూపమును నాంధ్రము సంగ్రహించుట వింతగాదు. గంజాముజిల్లాలో బరంపురము, ఛత్రపురము మొదలగు ప్రాంతములందోఢ్రపుమాట లెక్కువగా నాంధ్రమున గలియుచుండును. ఉండెను అనుటకు ఉంటిడి యను రూపమిచ్చుట వింతగాఁ గానవచ్చును. బళ్లారి మొదలగు ప్రాంతములందు 'కొఱకు,' అనుటకు 'కోస్కరము' అని తెనుఁగు 'కు' ప్రత్యయమునకును కన్నడపు ఓస్కర ప్రత్యయమునకును సమ్మేళనము కలిగినది. ఇట్టి కొంచెపు భేదములను పాటింపనిచో నాంధ్రభాష యన్నిప్రదేశములందును నొక్కతీరుననే యున్నదని చెప్పవచ్చును. ఏసనుబట్టియు పదములపై మాట్లాడువారుండు నూతగలస్థానములఁబట్టియు పదములు వివిధ వికారములను బొందుటయు స్వాభావికమే. ఇదిగాక యాయాప్రదేశముల చరిత్రమును బట్టియు నందలి యన్యదేశీయుల ప్రాబల్యమును బట్టియు శబ్దజాలము కొంతవఱకు వేర్వేరుగా నుండుట సంభవించును, ఏప్రాంతమునందైనను జీవద్భాష యెల్లప్పుడు నొక్కటే తీరున నుండుట యసంభవము. ఏప్రాంతపు భాషయయినను పరిశుద్ధమయినదని చెప్పుటకు వీలులేదు. గోదావరీ కృష్ణా మండలములవారిభాష యుత్తమమయినదనియుఁ బరిశుద్ధమయినదనియుఁ గొందఱనుకొనుట గలదు. కాని, యిట్టి యభిప్రాయము కేవల మభిమాన ప్రేరితమని వేరే చెప్పనక్కఱలేదు.

జాతివర్ణములఁబట్టియు వృత్తులనుబట్టియుఁగూడ నుచ్చారణము మారుచుండును. ఏకకాలమునందే, ఏకప్రదేశమునందే వివిధములగు నుచ్చారణములు వినఁబడుట యనుభవసిద్ధము, మాటలతీరునుబట్టి యొకఁడు బ్రాహ్మణుఁడో, క్షత్రియుఁడో, వైశ్యుఁడో, శూద్రుఁడో, ఇతర జాతివాఁడో చెంటనే పోల్చుకొనవచ్చును. ఇదిగాక మాటతీరునుబట్టి యొకఁ డేమండలమువాఁడో కూడ తెలిసికొనవచ్చును. ఇట్టి యుచ్చారణభేదము లన్నియు నే భాషయందైనను స్వాభావికముగ నుండక తప్పదు. అంతమాత్రమున నవియన్నియు భాషాభేదములని యెంచరాదు.

అయినను, సాధారణాంధ్రభాషకు మిక్కిలి విలక్షణముగాఁ గనఁబడు కొన్ని యుపభాష లాంధ్రేతరప్రదేశములందు ప్రచారములోనున్నవి. మధ్య

పరగణాలలోని చాందాజిల్లాలో నాంధ్రభాషకు, కోంటావు, సాలేవారి, గోలరి అను పేళ్లున్నవి. ఈమూఁడును వేర్వేరగు నుపభాషలుగా నెంచుటకు వీలున్నను వానియుచ్చారణమును, సుప్తిఙంతవిధానమును నొక్కతీరుగనే యున్నవి. కర్నాటక దేశములోను. బొంబాయి యందును, నాంధ్రమునకు సంబంధించిన కొన్ని యుపభాషలు కలవు. అవి కొన్నివృత్తులకు సంబాధించినవారి యాంధ్రభాషా వికారములుగా నున్నవి. బెల్గాము జిల్లాలో శేరాది, దాసరి, యనుభాషలును, బొంబాయి పట్టణమునందలి కామాఠీభాషయును, బొంబాయిరాజధాని, బేరారు మొదలగు ప్రదేశములలో సంచారశీలురగు నొకజాతివారు మాటలాడు వడరీ భాషయును నట్టివి ఇవియెవ్వియుఁగూడ సాధారణవ్యవహారభాషకెక్కువ విలక్షణముగ నుండక పోవుటచే వీనినిగూడఁ బ్రత్యేకోపభాషలుగాఁ బరిగణింప నక్కఱలేదు.

గ్రాంథిక భాష, వ్యావహారిక భాష.

భాష కేవలము వాగ్రూపముగా నున్నంతకాలమును మార్పులను పొందుచుండుట సహజము. కాని, దానిని వ్రాతరూపమునఁ బెట్టిననాఁట నుండియుఁ గొంత స్థిరత్వ మేర్పడుచుండును. వ్రాతను చదువనేర్చినవారు పూర్వకాలపు శబ్దస్వరూపమును నిలబెట్టుటకుఁ బ్రయత్నించుచుందురు. ఈ ప్రయత్నము సంపూర్ణముగా సాధ్యము కాకపోవచ్చును. లిఖిత భాషా స్వరూపము గూడ వ్యవహారభాష ననుసరించి మారుచుండుట యసంభవము కాదు. కాని వ్యవహారభాషయంత శీఘ్రముగ లిఖితభాష మాఱఁ జాలదు. కొన్నినాళ్ల కాభాషయం దుత్తమగ్రంథములు వెలువడినచో నాగ్రంథముల యందలిభాష తరువాతివారికి మార్గదర్శకముగా నేర్పడును. దానికొక ప్రమాణత్వము గలుగును. సాధ్యమగు నంతవఱకుఁ దరువాతివా రాభాషనే యనుకరింపఁ బ్రయత్నింతురు. అయినను, వ్యవహారభాషనుబట్టి యాగ్రంథకర్తల గ్రంథములందలి భాషాస్వరూపమును మాఱుచుండును. భావములనుబట్టియు రుచులనుబట్టియు నాయాగ్రంథకర్తల నుడికారము మారుచుండుట వింత గాదు. అందుచేత నిదియే ప్రమాణ గ్రాంథికభాషయని నిరూపింప వీలు లేదు. తొలుదొల్త వ్యావహారికభాషయే గ్రంథస్థమై యుండినను నానాఁటికిని దానికిని గ్రాంథికభాషకును నంతర మెక్కువయగుట సంభవించి, యారెండును వేర్వేరుగ నేర్పడుచుండును. గ్రాంథికభాష మిక్కిలి మెల్లగ మాఱుచువచ్చుచుండ, వ్యావహారికభాష ముందంజవేయుచుఁ దన సహజమార్గమున మార్పులు

పొందుచుండును. ఏభాషకైనను నీగ్రాంథిక వ్యావహారికావస్థా భేదములు తప్పవు. ఇతరదేశములలో గ్రంథకర్తలీయంతరము నెక్కువగా నుండనీయక వ్యవహారమునే లక్ష్యముగ నుంచుకొని యుండ, భారతీయభాషలు గ్రంథస్థభాషనే పరమలక్ష్యముగఁ జేకొనియుండుటచే వ్యవహారమునకును గ్రంథస్థభాషకును మిక్కిలి యంతరమేర్పడినది. సంస్కృతభాషా ప్రాబల్య మిందుకు ముఖ్యకారణమని వేఱేచెప్ప నక్కఱలేదు. సంస్కృతభాష పాణినీయాది వ్యాకరణములమూలమునను నిఘంటువులమూలమునను స్థిరీభూతమగుటచేతను, వ్యవహారభ్రష్టమగుటచేతను, నందు చాలవఱ కెట్టిమార్పును గలుగకుండెను. కాని నాఁటనుండి నేఁటివఱకుఁ బ్రవాహరూపమున వచ్చుచున్న జీవద్భారతీయ భాషలుగూడ సంస్కృతభాషానుయాయులగుటచే గ్రంథస్థభాషకును వ్యవహార భాషకును నింతటి భేదమేర్పడినది. ఈ యంతరముండుట మంచిదా కాదా యనువివాద మన్నిభాషలయందును గలదు. అన్ని ప్రాంతముల యందును వ్యావహారికభాష పూర్వకాలపు గ్రాంథికభాషను గొంతవఱకైనను త్రోసి పుచ్చి, యాస్థానము నాక్రమించుకొనుచున్నది. ఇట్లుండఁ బూర్వగ్రాంథిక భాషతోడి పరిచయము సంపూర్ణముగ లేకపోవుటచేతను, వ్యవహారము నతిక్రమింప సాధ్యము కాకపోవుటచేతను, గ్రంథకర్తలు కొన్నికృతకరూపములఁ గల్పించుకొనుట సంభవించుచున్నది. ఈ కృతకరూపములు కొన్నియెడల వ్యవహారములోఁగూడ స్థిరములగుట సంభవించుచుండును. ఈ రీతిగ నాంధ్ర భాషయందును వివిధములగు మార్పులు కలుగుచున్నవి. ఈ మార్పులన్నియు నేరీతిగ నేయే కారణములచేఁ గలిగినవో తెలియఁ జేయుటయే యాంధ్ర భాషా చరిత్ర ముఖ్యోద్దేశము.

ఆంధ్రులు.

ఆంధ్రులను జాతివారినిగుఱించి మనకు వేదకాలమునుండియుఁ దెలియ వచ్చుచున్నది. ఐతరేయ బ్రాహ్మణమున నీక్రింది వాక్యములున్నవి. "తస్య హ విశ్వామిత్రస్యైకశతం పుత్రా ఆసుః; పంచాశత్ ఏక జ్యాయాంసో మధుచ్ఛందసః; పంచాశత్ కనీయాంసః; తద్వై ్వ జ్యాయాంసో న తే కులమ్ మేనిరే. తాన్ అనువ్యాజహారన్ తాన్వః ప్రజా భక్షీస్తేతిత ఏతేంధ్రాః పుండ్రాః శబరాః పుళిందా మూతిబా ఇత్యుదంత్యా బహవో భవంతి వైశ్వామిత్రా దస్యూనామ్ భూయిష్ఠాః"—పైదానిప్రకార మాంధ్రులు విశ్వా

మిత్రుని సంతానమైనట్లును, వారు పుండ్ర, శబర, పుళింద, మూతిబాది జాతులతో దస్యులుగాఁ బరిగణింపఁ బడినట్లును తెలియుచున్నది మనుస్మృతిలో— "కారవరం నిషాదాత్తు చర్మకారం ప్రసూయతే। వైదేహకా దంధ్రమేదా బహిర్గ్రామమవ్యవస్థితౌ" అని యున్నది. దీనిప్రకారము ఆంధ్రులు వైదేహకులకు జనించినవారనియు, వారు గ్రామములకు బయట నుండవలసిన వారనియుఁ దెలియుచున్నది. పురాణములలో నాంధ్రుల ప్రశంస గానఁబడుచున్నది ఆంధ, ఆంధ్ర శబ్దములు రెండును గానవచ్చుచున్నవి. వాయు మత్స్యపురాణములలో నంధ్రులనుపేరును, వాయుపురాణమున నంధ్రియులను పేరును గానవచ్చుచున్నది. భాగవత పురాణమున చాణూరమల్లుఁ డాంధ్రుఁడని యున్నది మెగాస్తనీసు అను గ్రీకు రాయబారి యాంధ్రులను పేర్కొని యున్నాఁడు. అశోకుని శాసనములందు ఆంధ్రశబ్ద మున్నది. అశోకుని గిర్నారు శాసనములందు 'అంధ పిరిందేషు' అనియు, షాబాజుగిఢీ శాసనములందు 'భోజపితినికేషు ఆంధ్ర పులిదేషు' అనియు నున్నది క్రీ పూ. 150 సంవత్సరపు హాథీ గుంఫా శాసనమున నాంధ్రవంశములోని మూఁడవరాజగు శాతకర్ణి పేర్కొనఁబడి యున్నాఁడు. ఇతఁడు కళింగరాజగు ఖారవేలునకు సమకాలికుఁడు. కృష్ణాజిల్లాలోని చిన్నచిన్న యను గ్రామమునకు సమీపమున కృష్ణానదికి దక్షిణమునఁ సముద్రతీరమున నాంధ్రరాజగు యజ్ఞశ్రీ గౌతమీపుత్ర శాతకర్ణి 27 వ రాజ్య సంవత్సరపు శాసనమొకటి దొరకినది. పులమావి యను నాంధ్రరాజు నేడవరాజ్యసంవత్సరపు శాసనమొకటి కార్లెయొద్దను, మఱియొకటి భిల్సానగరము నొద్దను దొరకినవి. గుంటూరుజిల్లాలోని యమరావతియొద్ద గౌతమీపుత్ర శాతకర్ణి తరువాత రాజ్యమునేలిన వాసిష్ఠీపుత్ర శ్రీపులుమావి శాసనము చిక్కినది క్రీ శ. 554 లోని హరహ శాసనము నందాతఁ డాంధ్రపతిని జయించినట్లున్నది. విగ్రహపాలుని పండ్రెండవ రాజ్యసంవత్సరపు శాసనమున—"మహత్తమోత్తమకుటుంబి ప్రోషాన్ మేదాంధ్ర చండాల పర్యంతాం" అని యున్నది. దీని ప్రకార మాంధ్రులు మేదులతోడను చండాలురతోడను చేర్పఁబడినట్లు [illegible]యుచున్నది. క్రీ. శ. 1115 సంవత్సరపు జాజల్లదేవుని రత్నపుర శిలాశాసనమున నాంధ్రకిమిడి, కోసలాంధ్ర కిమిడి యను నామములు గానవచ్చు చున్నవి. క్రీ. శ. 1171 సంవత్సరపు మనగిహాల్లు శాసనమున బిజ్జలుఁడు ఘూర్జర మగధ కళింగాంధ్ర సౌరాష్ట్ర వేంగీ రాజులను జయించినట్లున్నది. క్రీ. శ. 1358 సంవత్సరపు ఒక శాసనమున ముమ్మిడి నాయకునిగూర్చి "ఆంధ్రశ్రీశో దేశానంధ్రాన్ రక్షితుం" అని యున్నది. క్రీ. శ. 1368 సంవత్సరపు సింగనాయకుని అక్కలపూడి శాసనమున నాంధ్రదేశప్రశంస యున్నది. క్రీ. శ. 1466 సంవత్సరపు విరూపాక్షు

దేవుని శ్రీశైల తామ్రశాసనము నందాతనికి ద్రావిడాంధ్ర మహీపతి అను బిరుదమున్నది.

పై శాసనములఁ బట్టియు నితరాధారములఁ బట్టియు నాంధ్రులు తొలుత మ్లేచ్ఛులుగాఁ బరిగణింపఁ బడియు నానాఁటికి దేశమందంతటను వింధ్య పర్వత ప్రాంతములనుండి నానాముఖముల వ్యాపించి ప్రబలులై రాజ్యముల స్థాపించుకొన్నట్లును వారు వ్యాపించిన దేశమున కాంధ్రదేశమను సంజ్ఞ కుదురుకొన్నట్లును దెలియనగును. ఈ యాంధ్రదేశమును క్రీస్తు శకారంభమున శాతకర్ణులను వారు జయించి రాజ్యమును సాగించినట్లు గొందఱు చెప్పుదురు. శాతకర్ణు లాంధ్రులేయను వాదముగూడ గలదు ఈ శాతకర్ణులలో గౌతమీ శాతకర్ణులు, వాసిష్ఠీపుత్ర శాతకర్ణులు, మాఢరీపుత్ర శాతకర్ణులు, అను మూఁడు విధములవా రున్నట్లు రాజుల పేళ్లనుబట్టి తెలియవచ్చుచున్నది. ఈ యాంధ్రరాజ్యము తూర్పుతీరమునుండి పడుమటితీరమునకు వ్యాపించినదో పడుమటనుండి తూర్పుతీరమునకు వ్యాపించినదో యను విషయమై వివాదము లున్నవి. కృష్ణాజిల్లాలోని శ్రీకాకుళ మాంధ్రరాజులకు మూలస్థానమను వా రాంధ్రులు పశ్చిమమునకు వ్యాపించినట్లు చెప్పుదురు. నాసిక మూలస్థానమను వా రాంధ్రులు తూర్పునకు వ్యాపించినట్లు చెప్పుదురు.

ఇట్లాంధ్రులనియు నాంధ్రదేశమనియు వ్యవహరింపఁ బడుచున్న శబ్దము లాంధ్రరాజుల శాసనములందు కానరాకుండుట చిత్రముగా నున్నది. ఆంధ్రభాషయను పేరుగూడ నాంధ్రరాజుల శాసనములందు గానరాదు. తిక్కనకాలమునఱకును తెనుఁగున కాంధ్రనామమున్నట్లు నిదర్శనములు లేవు. ఆంధ్రరాజుల శాసనములన్నియుఁ బ్రాకృతమునం దున్నవి. ఇవి నాసిక కార్లేయను పశ్చిమతీర ప్రదేశములనుండి గోదావరీ కృష్ణానదీ మార్గముల ననుసరించి యిప్పటి యాంధ్రదేశమునకు గర్భమనఁదగు గుంటూరు సమీపమున నున్న అమరావతి, ధాన్యకటకము, నాగార్జునకొండ మొదలగు ప్రదేశము లందు నిబిడములై తూర్పు సముద్రతీరమున కృష్ణానదీముఖమువఱకు వ్యాపించి యున్నవి. ఈ శాసనముల భాష యాంధ్రభాష యనుకొనినచో నది నేటి తెలుఁగు రూపమును దాల్చువఱకు నెట్టి పరివర్తనములఁ బొందినదియుఁ దెలిసి కొనవచ్చును. ఈ యాంధ్రదేశపు భాష యెట్టిప్రాకృత మనువిషయమున వివిధాభిప్రాయములు కలవు. క్రీస్తు శకారంభమున నీ ప్రదేశమంతయు బౌద్ధమతాక్రాంతమై యున్నట్లు చరిత్రమువలనఁ దెలియుచున్నది. సింహళ ద్వీపమునం దేర్పడిన తిపిటకములను బౌద్ధ ధర్మగ్రంథములభాష పాలిభాష యని పిలువఁబడుచున్నది. ఈ పాలిభాష యెక్కడిదను విషయమును ఓల్డెన్ బర్గు పండితుఁడు తాను సంపాదించిన తిపిటకములను గ్రంథము రెండవ సంపుట

మగు ధమ్మసంగ్రహమునకు వ్రాసిన పీఠికలో నీ పాలిభాష యశోకుని పుత్త్రుఁడగు మహేంద్రుని జన్మస్థానమగు నుజ్జేనీభాష కాదనియుఁ గళింగాంధ్ర దేశములం దాకాలమున బౌద్ధమతము మిక్కిలి ప్రచారములో నుండెననియు, బుద్ధఘోషుఁ డాంధ్రులకు సంబంధించిన బౌద్ధగ్రంథమగు అట్ఠకథను తెలుఁగుగ స్మరించినాఁడనియు, కావున నీ పాలిభాష యాంధ్రదేశమునందలి ప్రాకృతభాషయే యనియు, నాంధ్రరాజుల శాసనముల భాషకును పాలిభాషకును నెక్కువ భేదము లేదనియుఁ, గావున నాకాలమున నాంధ్రులభాష పాలిభాషగా నుండి యుండవలెననియు నభిప్రాయ పడియున్నాఁడు. ఈ యాంధ్రశాసనములలోని నాగార్జునకొండయందలి శాసనము లింకను ప్రచురింపఁబడలేదు. మనకు లభ్యములగు నాంధ్రశాసనములలో నెక్కువగా లభించినవి నాసికయందలి శాసనములు కావున వానియందలి భాష కుదాహరణముగ మూఁడవ గుహ పనారా వెనుకగోడపై ద్వారమునకుఁ బైగానున్న యీ శాసన ముదాహరింపఁ బడుచున్నది.

1. సిద్ధం[1] రఞో వాసిఠిపుతస[2] సిరిపుళుమాయిస సవచ్ఛరే[3] ఏకునవీసె 19 గిమ్హాణ[4] పఖె బితీయె 2 దివసె తెరసె 13 రాజరఞో గోతమీపుతస హిమవత - మెరు-

2 మదర - పవత సమసారస అసిక - అసక[5] - ముళక - సురఠ - కుకుర - అపరాంత[6] - అనుప - విదభ - ఆకరావతి - రాజస విఝ - ఛవత - పారిచాత[7] - సహ్య - కణ్హగిరి - మచ - సిరిటన - మలయ - మహిద-

3 సెటగిరి - చకోర - పవతపతిస సవరాజలోక[8] మడల పతి - గహీతసాసనస దివసకరకర[10] విబోధిత కమల విమల సదిసవదనస తిసము ద - తోయపీతవాహనస పటిపుణ చదమడల ససికీక-

4 పియదసనస వరవారణ వికమ చారువికమస భుజగపతి భోగపీన వాట[11] - విపులదీఘ సుదర భుజస[12] అభయోదక దాన కిలిన నిభయ కరస అవిపన మాతు సుసూ సాక సను విభతతివగ దెసకాలస-

5. పొరజన నివిసెస సమసుఖ దుఖస ఖతియదప మాన మదనస[14] సక - యవన - పల్హవ - నిసూదనస ధమొపజితకర వినియోగకరస కితాప రాధెపి సతుజనె అపాణహిసారుచిస దిజావరకుటుబ వివధ-

6. నస ఖఖరాతవస[15] నిరవసెసకరస సాతవాహన కులయస పతి ధాపన[16]కరస సవమడలా[17] భివాదితచ ణస వినివతిత చాతువణస కరస అనెక సమరావజితసతుసఘస అపరాజిత విజయపతాక సతుజన దు - పధసనీయ[18]-

7. పురవరస కులపురిస ఏరపరాగిత విపులరాజసదస ఆగిమాస[19]- నిలయస సపురిసానం అసయస సిరీయ్ - అధిరానస ఉపచారాన[20] పభవస ఎక కుసస ఎకధనుధరస ఎక సూరస[21] ఎకబమ్హణస రామ-

8. కేస - వాజున - భీమసెన - తులపరకమస[22] చ్ఛణఘను సన-[23] సమాజకారకస నాభాగ -[24] సహుస - జనమెజయ - సకర - యయాతి - రా - మాబరీస - సమతెజస అపరిమితమ్ అఖయమ్ అచితమ్ అభుత[25] పవన - గరుళ -[26] సిధ - యఖ - రఖస - విజాధర - భూత - గధవ - చారణ-

9. చద - దివాకర - నఖత - గహ - విచిణసమరసిరసి జితరిపు సఘసనాగ[27] వరఖధాగగన తలమ్ అభివిఘాఢస కులవిపులసిరి కరస **సిరి - సాతకణిస** మాతుయ మహా - దెవీయ[28] **గోతమియ బలసిరీయ** సచవచన దాన ఖమా[29] హిసా[30] నిరతాయ తప - దమనియ-

10. మొపవాస తపరాయ రాజరిసి మధుసదమ్[31] అఖిలమ్ అను- విధీయమానాయ కారితె దెయ ధమ ... ...[32] సిఖరసదిసె తిరణ్హు - పవతసిఖరె విమ్[33] నర - నివిసెస మహిఢీకలెణ ఎతచలెణ మహాదేవి మహా రాజమాతా మహారాజప్ x తామహీ[34] దదాతి నికాయస భదావని- యానం[35] ఖఖుసఘస [36].

11. ఎతస చలెణస చితణ నిమిత[37] మహాదెవీయ అయకాయ సెవ- కామొ[38] పియకామొ చణట్ .. . . [39] పధెసగొ[40] పితుపతియొ ధమ సెతుస దదాతి గామ[41] తిరణ్హు పవతస అపరదఖిణ పసె **పిసాజిపదకం**[42] సవజాత భొగనిరతి.

పైదానిలో వివిధపండితులుచేసిన సవరణలు.

1. సిద్ధర. 2. °సిరపు.° 3. సవచ్ఛగే, సంవచ్ఛరే. ('వీ' లోని 'ఈ' స్పష్టముగా నున్నది. అశోకుని సాహస్రముశాసనములో 'సంవిచ్ఛల' అని యున్నది. ప్రాకృతములో 'అ' 'ఇ' గా మాఱుటగలదు 4. గిహ్మాణ. 5. అసిక - సుసక. 6. °పరాత°. 7. పరివాత°—— 8. 'లో' అంత స్పష్టముగా లేదు. 9. °మండల.° 10 రెండవ 'కర' లోని 'క' అంత స్పష్టముగా లేదు. 11. °పీనవటం° 12. 'ర' ను పండితులు పూర్తిచేసినారు. 13. °సుసుణ° 14 'దస' లోని 'స' మీఁది తలకట్టు పరుండియున్నది. 'మదణస' అని లేఖకుని యుద్దేశమేమో. 15. °వంస.° 16. °పతిఠాప°,

‘ ధ ’ తోడిరూపమే సరియైనది. 17. °మండలా°. 18 °పినసనియ° 19. °మూనం°. 20. °చారాపం°. 21. °ఏకసూరస° - దీని నొక పండితుఁడు చదువక విడిచినాఁడు. 22. °పరాక°. 23. °చ్ఛణయనుస°. 24 °నభాగ°. 25. °భుతం°. 26 °గరుడ°. 27. °ణగ°. 28. °జవియ°. 29. °ఖమా°. లోని ‘ మా ’ మీఁది ఆత్వము సంశయాస్పదముగా నున్నది. 30. °హింనా° 31. వధూసదమ్. 32. °[కెలాస] ప [వతి]° - అని యొకరు పూర్తిచేసినారు. 33. °విమా[న]° - అని యొకరు పూర్తిచేసినారు. 34 పతామ, పితామ (‘ పి ’ మీఁదిగుడి యింకను కానవచ్చుచునేయున్నది.) 35. °నిమా°. °యానభి.” 36. °సంఘుస°. 37. °చితనా°. 38. °సినాకామొ°. 39. °ణ [తా … … … . దక్షిణా.] 40. °పరసరో°. 41. °గామం° 42. పిసాచి°.

నాసికయందలి యీ శాసనములో లేఖకుఁడు సున్నలను, జడ్డక్షరములను, ఏ ఓ లమీఁది దీర్ఘములను చెక్కక విడిచినాఁడు కొన్నిచోట్ల క్రింద యొత్తులు కానవచ్చుచున్నను నవి క్వాచిత్కములుగానే యున్నవి. ఈ శాసనములందు ఋ ౠ ఐ ఔ ః ఙ ఞ ష అను నక్షరములు కానరావు. చొత్థి, ఒత్తరాహ అను పదములయందు హ్రస్వ ఒకారమును, చెతియ, నెకమ అను పదములయందు హ్రస్వ ఎకారమును నున్నవని యూహింపనగును. శవర్ణ మీశాసనములందు సాధారణముగ కానరాక నవర్ణముగానే యున్నది. శవర్ణము మాగధీ ప్రాకృతమునకు సంబంధించినది. అయినను కుశణ, శోర్పారగ, శక, సకశ = శకస్య అను పదములయందు శవర్ణము కానవచ్చుచున్నది. సాధారణముగ నేకాక్షర ద్విత్వములే కానవచ్చుచున్నను, హ్మ, హ్న, హ్య, ర్ణ, ర్ప, లు కనఁబడుచున్నవి. పదమధ్యమందు కేవల మచ్చులుండుట ‘ మహా అరియక,’ ఫులుమాఇ,’ ‘ నఇతి ’ అను పదముల మధ్యమందచ్చు కనఁబడుచున్నది ణకారముతో శబ్ద మారంభింపవచ్చును ;

ఉదా. ణియాతం (నిర్యాచితమ్)

అచ్చులయందలి మార్పులు.

సంస్కృతమునందలి యచ్చులీ క్రింది విధముగా నాసికయందలి యాంధ్రశాసనములందు మారినవి.

అ = ఆ—పవతి (పర్వతి)

అ = ఈ—సవీచ్ఛరే (సంవత్సరే)

అ = ఇ—ససిరీక (చంచరీక)

అ = ఒ—యోణకస (యవనకస్య)

అఉ = ఓ—చఉత్థ, ఛోత్థ (చతుష్పథ)

అప = ఓ—ఓవరకో (అపవరకః)

అయ = ఏ—పరిహారేర (పరిహారయథ)

అవ = ఓ—అనోమస (అనవమృశ్య) ; లోణ (లవణ)

ఆ = అ—అపరంత (అపరాంత), పురిసానం (పురుషాణాం), పరకమస (పరాక్రమస్య.)

ఇ = ఇ—సిద్ధం (సిద్ధం) ; వాసిగీ (వాసిష్ఠీ.)

ఈ = ఈ—ససరీక (చంచరీక.)

ఈ = ఇ—పతిగయ్హా (ప్రతిగృహీత = పతిగహీయ = పతిగయిహా = పతిగయ్హా.)

ఉ = ఉ—రిపు (రిపు.)

ఉ = ఇ—పురిస (పురుష.)

ఉ = ఈ— దీహితు (దుహితుః)

ఋ = అ—కణ్హాగిరి (కృష్ణగిరి) ; వధి (వృద్ధి) ; గహపతి (గృహపతి.) తతియే (తృతీయే) ; పతిగహీత (ప్రతిగృహీత.)

ఋ = ఇ—సదిసే (సదృశే), కితాపరాధే (కృతాపరాధే.)

ఋ = ఇ = యి—పులమాయిస (పృథుమాతృకస్య.)

ఋ = ఉ—వుధిక (వృద్ధిక), సుజమాన (సృజ్యమాన), మాతు (మాతృ)

ఋ = ర—రసి (ఋషి) ; రతు (ఋతు).

ఋ = రు—రుతుం (ఋతౌ.)

ఋ = రి—రాజరిసి (రాజర్షి.)

ఏ = ఏ—నివిసేస (నిర్విశేష.)

ఏ = ఇ—మహిద (మహేంద్ర)

ఏ = ఆ—వాథవాసు (వాస్తవ్యేషు)

ఏ = ఓ—దో (ద్వే), ఇచ్చట వకారసంయోగమువలన నిట్టిమార్పు గలిగినది.

ఐ = ఏ—వేజయంతియే (వైజయంత్యాః), వేశాఖమాసె (వైశాఖ మాసె) ; చేతియ (చైత్య.)

ఐ = ఎ—నెకమ (నైగమ.)

ఐ = ఈ—ఏకీకస (ఏకైకస్య.)

ఓ = ఉ—ఏకునవీస (ఏకోనవింశతి.)

ఓ = ఓ—చకోర (చకోర); తోయ (తోయ.)

ఔ = ఓ—గోతమీ (గౌతమీ); పోర (పౌర); కోసిక (కౌశిక.)

ఔ = ఒ—ఒతరాహ (ఔత్తరాహ.)

హల్లులయందలి మార్పులు.

క = క—కుల (కుల)

క = గ—గిలాన (క్లిన్నానాం.)

ఖ = ఖ—సుఖ (సుఖ.)

ఖ = ఘ—లేఘక (లేఖక.)

గ = గ—గిరి (గిరి); నేగమ (నైగమ.)

గ = క—సకర (సగర) ఈ మార్పు పైశాచీభాష ననుసరించి యున్నది.

చ = చ—చకోర (చకోర.)

చ = స—సెటగిరి (చైత్యగిరి); ససికిక (చంచరీక.)

జ = జ—రాజ (రాజ.)

ట = ట—వాట (వాట.)

ట = డ—కుడుంబినియ (కుటుంబిన్యాః.)

డ = డ—మండల (మండల.)

డ = ళ—గరుళ (గరుడ); సోళస (షోడశ.)

ణ = ణ—బమ్హణస (బ్రాహ్మణస్య.)

ణ = న—పురిసానం (పురుషాణాం.)

త = త—గోతమీ (గౌతమీ); తతియే (తృతీయే) - ఈ రూపము పైశాచీభాష ననుసరించినది-

త = ట—పటిపుణ (ప్రతిపూర్ణ); కటా (కృతా); కుమారాటస (కుమారాతస్య.)

త = ధ—ఏధ (ఏతత్.)

త = అ = య—పతిగయ్హ (ప్రతిగృహీత = పతిగహిఅ = పతిగహియ = పతిగయిహ = పతిగయ్హ)

త = ద—సదకణి (శాతకర్ణి.)

త = డ—పడిక (ప్రతీక) ; అపడి దాతవా (అప్రతి దాతవ్యా.)

త = ర—సతరి (సప్తతిః.)

థ = ళ—పుళుమాయిన (పృథుమాతృకస్య.)

థ = ర—సురర (సురథ) ; పరిహారేర (పరిహారేథ.)

థ = ద—మదనస (మథనస్య.)

ద = ద—దినసే (దినసే) మందర (మందర.)

ద = ర—తేరస (త్రయోదశ) , బారసక (ద్వాదశక.)

ద = య—పాయూన (పాదోన.)

ధ = ధ—సిద్ధం (సిద్ధం.)

ధ = వ—నిధి (నివి) - ధకారము వకారముగమారుట వింతయే. నిధి= నిఇ, అయి వకారమాగమముగా వచ్చినది.

న = న—వాహన (వాహన.)

న = ణ—విచిణ (విచ్ఛిన్న) కుటుమ్బిణియ (కుటుంబిన్యాః) ; ణియుత (నియుక్తా) ; మహామతేణ (మహామాత్యేన) ; కుటుంబకేణ (కుటుంబకేన) ; మహాసేణాపతిణియ (మహాసేనాపత్న్యాః.)

ప = ప—పీత (పీత) ; పటిపుణ (ప్రతిపూర్ణ.)

మ = మ—పంచమే (పఞ్చమే) ; మందర (మందర.)

య = య—తోయ (తోయ) ; మలయ (మలయ.)

ఇ = ఇ—పవఇత (ప్రవర్తయితృ.)

య = చ—పారిచాత (పారియాత్ర) ; - ఈమార్పు పైశాచీభాష ననుసరించి యున్నది

య = జ—భరిజాయ (భార్యాయాః.)

ర = ర—రాజ (రాజ.)

ర = ల—నాలిగేరాన (నారికేలానాం.)

ల = ల—మలయ (మలయ.)

ల = ర—నాలిగేరాన (నారికేలానాం.)

వ = వ—దివసె (దివసె)

వ = బ—బితీయె (ద్వితీయె.)

వ = అ = య—భయంత (భవంతః = భఅంత = భయంత.)

వృ = ఉ—ఉసభదతేన (వృషభదత్తేన.)

శ = స—ఏకునవిస (ఏకోనవింశతిః); సాసనస (శాసనస్య) ; సుసూసా (శుశ్రూషా); నివిసేస (నిర్విశేష); సక (శక); వంస (వంశ) ; యస (యశస్) ;

సాతవాహన (శాతవాహన) ; నిరవసేస (నిరవశేష) ; సిరసి (శిరసి) ; దాసక (దాశక); బారసక (ద్వాదశక); సత (శత); సోళస (షోడశ); కోసిక (కౌశిక.)

శ్య = స్స—అపావేస (అప్రావేశ్యమ్) ; అనోమస (అనవమృశ్యమ్.)

ష = ఛ—చ్ఛఠే (షష్ఠే)

ష = స—నిసూదన (నిషూదన); నహుస (నహుష); అంబరీస (అంబరీష) ; నివిసేస (నిర్విశేష) ; ఉసభదతేన (వృషభదత్తేన) ; సోళస (షోడశ.)

స = స—దివసె (దివసే) , సిధం (సిద్ధం) ; సమసారస (సమసారస్య)

ః = ఓ—గామో (గ్రామః) ; తతో (తతః.)

హ = హ—హిమవత (హిమవత్.)

హ = ఖ—ఖఖరాత (క్షహరాత.)

సంయుక్తాక్షరములు.

క్త = త్త—వతవ్వో (వక్తవ్యః); విభతా (విభక్త.)

క్ర = క్క—వికమ (విక్రమ) ; పరకమ (పరాక్రమ.)

ఃఖ = ఖ్ఖ—దుఖ్ఖ (దుఃఖ.)

క్ష = ఖ—ఖహరాటస (క్షహరాతస్య)

క్ష = ఖ్ఖ—లఖ్ఖయ (లక్షయ); ఉపరఖ్ఖితో (ఉపరక్షితః); పఖ్ఖే (పక్షే); అఖ్ఖయాం (అక్షయాం); యఖ్ఖ (యక్ష) , రఖ్ఖస (రాక్షస) ; నఖ్ఖత (నక్షత్ర) : దఖ్ఖిన (దక్షిణ.)

క్ష = ఖ—ఖేతస (క్షేత్రస్య); ఖతియ (క్షత్త్రియ) ; ఖఖరాత (క్షహరాత.)

జ్ఞ = ఞ—ఞాయతే (జ్ఞాయతే.)

జ్ఞ = ఞ్ఞ—యఞ్ఞ (యజ్ఞ) ; అఞ్ఞాతియ (ఆజ్ఞాత్య ?) ; రఞ్ఞో (రాజ్ఞః.)

జ్ఞ = ణ—ఆణత్తం (ఆజ్ఞప్తమ్.)

జ్ఞ = న—ఆనపయతి (ఆజ్ఞాపయతి.)

జ్య = జ్జ—భోజ్జా (భోజ్యాః) ; సుజ్జమాన (సృజ్యమాన.)

త్త = య్య—దేయ్య (దత్త.)

త్ప = ప్ప—తప్పర (తత్పర.)

త్య = త్త—మహామత్తేణ (మహామాత్యేన)

త్య = చ్చ—అమచ్చ (అమాత్య.)

త్య = త్త = ట్ట—సెట్టగిరి (చైత్యగిరి = చెత్తగిరి = సెట్టగిరి.)

త్ర = త్త—నఖత్త (నక్షత్ర); చిత్తణ (చిత్రణ) ; సతుసఘస (శత్రుసంఘస్య) , ఫుతస (పుత్రస్య)

త్రి = త్తి—ఖత్తియ (క్షత్త్రియ.)

త్త్వ = త్త—సత్తకం (సత్త్వకమ్.)

త్స = స్స—ఉస్సవ (ఉత్సవ)

త్స = చ్ఛ—సంవచ్ఛరే (సంవత్సరే.)

త్స్య = చ్ఛ—మచ్ఛ (మత్స్య)

ద్య = జ్జ—విజ్జాధర (విద్యాధర)

ద్ర = ద్ద—చంద్ద (చంద్ర); మహింద్ద (మహేంద్ర); సముద్ద (సముద్ర.)

ద్వ = ద—దో (ద్వే.)

ద్వ = బ—బారసక (ద్వాదశక) ; బే (ద్వే.)

ధ్య = ఝ్ఝ—విఝ్ఝ (వింధ్య)

బ్ద = ద్ద—సద్దస (శబ్దస్య)

భ్య = బ్భ—అబ్భంతరం (అభ్యంతరమ్)

ర్ఘ = ఘ్ఘ—దిఘ్ఘ (దీర్ఘ.)

ర్జ = జ్జ—అజ్జున (అర్జున) ; ధమ్మోపజ్జిత (ధర్మోపార్జిత.)

ర్ణ = ణ్ణ—చాతువణ్ణ (చాతుర్వర్ణ) ; పటిపుణ్ణ (ప్రతిపూర్ణ)

ర్త = త్త—వివత్తన (వివర్తన) ; వినివత్తిత (వినివర్తిత.)

ర్థ = ద్ద—చొద్దే (చతుర్థే)

ర్ధ = ద్ధ—గోవద్ధనె (గోవర్ధనే) ; ధనుద్ధరస (ధనుర్ధరస్య) ; వివద్ధనస (వివర్ధనస్య.)

ర్ప = ప్ప—దప్ప (దర్ప.)

ర్భ = బ్భ—గబ్భం (గర్భం) ; విబ్భయ (విర్భయ) ; వినబ్భ (వినర్భ.)

ర్గ = గ్గ—చతుగ్గబ్భం (చతుర్గర్భం)

ర్మ = మ్మ—ధమ్మ (ధర్మ)

ర్య = య్య—ణియ్యాచితం (నిర్యాచితం.)

ర్వ = వ్వ—గంధవ్వ (గంధర్వ) ; చాతువణ్ణ (చాతుర్వర్ణ) ; నివ్విసేస (నిర్విశేష) ; సవ్వ (సర్వ) ; పవ్వత (పర్వత.)

ర్శ్వ = స్స—పస్సే (పార్శ్వే)

ర్ష = స్స—వస్సపఖే (వర్షపక్షే) ; దుప్పధస్సనీయ (దుష్ప్రధర్షణీయ.)

ల్య = ల్ల—ముల్లేన (మూల్యేన.)

ష్య = స్స—సత్తస్సొ (సత్త్వస్యః)

శ్మ = ణ్హ—తిణ్హు (త్రిశ్మః.)

శ్ర = స—సమణేహి (శ్రమణైః)

శ్ర = స్స—సుస్సూసా (శుశ్రూషా)

శ్వ = స్స—విఢేస్స (విఢేశ్వాః)

ష్క = క్ఖ—పొక్ఖరాణీ (పుష్కరాణీ)

ష్ట = ట్ఠ—అట్ఠ (అష్ట)

ష్ఠ = ట్ఠ—ఛట్ఠే (షష్ఠే), దిట్ఠా (దృష్టా.)

ష్ఠ = ఠ—పతిఠాపన (ప్రతిష్ఠాపన), నిఠాపిత (నిష్ఠాపిత.)

ష్ట్ర = ట్ఠ—రట్ఠ (రాష్ట్ర)

ష్పి = ప్ప—పుప్పసమాయు (పుష్పసమయ)

ష్ణ = ణ్హ—విణ్హుపాల (విష్ణుపాల), కణ్హ (కృష్ణ)

ష్ణ = న్హ—కన్హ (కృష్ణ)

ష్మ = మ్హ—గిమ్హ (గ్రీష్మ.)

ష్య = స్స—భవిస్సతి (భవిష్యతి)

స్క = ఖ—సినఖాల (సినస్కాల), ఖదా (స్కాదాత్.)

స్త = థ—హాథనస (హస్తస్య); హాథే (హస్తే)

స్థ = ఠ—నిఠరి (నిస్థరి)

స్థ = ఠ—నిఠాపిత (నిష్ఠాపిత.)

స్య = స్స—పుతిస (పుత్రస్య.)

స్వ = స్స—సతికం (స్వస్తికం.)

హ్మ = మ్హ—బమ్హణ (బ్రాహ్మణ)

హ్ల = ల్హ—పల్హవ (పహ్లవ)

కొన్నిచోట్లఁ గొన్ని వర్ణము లాగమములుగా వచ్చును:—

వరిసాణి (వర్షాణి); నిఠాపిత (నిష్ఠాపిత), చేతియ (చైత్య), జామాతరా (జామాత్రా); సిరి (శ్రీ), కిలేస (క్లేశ).

కొన్నిచోట్ల శబ్దములలోని వర్ణములు లోపించును:—

పవతిత (ప్రవర్తయిత్రి), బతీయే (ద్వితీయే), దిజావర (ద్విజవర), తేరస (త్రయోదశ), కీణితా (క్రీణిత), తాణ (త్రాణ), పటిపుణ (ప్రతిపూర్ణ); తిసముద్ద (త్రిసముద్ర), పతిగహీత (ప్రతిగృహీత); గహ

(గ్రహా) ; పతిథాపన (ప్రతిష్ఠాపన) , యస (యశస్) ; నమ (నమస్) , తప (తపస్) ; ఏకోనవీస (ఏకోనవింశతిః.)

అక్షరలోపమును బూర్తి చేయుటకుఁ బూర్వాచ్చునకు దీర్ఘము —

వాస (వర్ష) , [illegible] ([illegible]) , [illegible] ([illegible] మిత్రీ) ; సాతమే (సప్తమే)

అక్షరవ్యుతి

నాలిగేరాన (నారికేలానామ్) , [illegible] (వాస్తవ్య.)

తాలవ్యీకరణము.

త్రయోదశ = తేరస.

హల్లులకు లేని ఒత్తువచ్చుట

చతుర్థ = [illegible] = [illegible] , [illegible] = [illegible]

విభక్తులు.

సంస్కృతమునందలి [illegible] తుల్యత్వమును [illegible] యున్నను నాటి [illegible] మున్నవి. హలంతశబ్దము [illegible] లేదా, అజంతములై [illegible] మారుచున్నది:—

హిమవత్ = హిమవంత , [illegible] = [illegible] , [illegible] = సేతుస , రాజ్ఞః = రాజస , [illegible] = [illegible] , [illegible] = [illegible] , తేజసః = తేజస , [illegible] = [illegible] , [illegible] = [illegible] , [illegible] = చాతుడసస , [illegible] = [illegible] , [illegible] = [illegible] , [illegible] మాయిస.

సంస్కృతములోని ద్వివచనము లోపించి దానిస్థానమున బహువచనమే వచ్చుచున్నది:—

మాతా పితృభ్యామ్ = మాతా పితుహి = మాతాపితృభిః ; మాతా పిత్రోః = మాతాపితరో ; పోథీ = రెండు పుస్తకములు = పోథియో ;

ఈ క్రింది విభక్త్యంతములుగల రూపములు గానవచ్చుచున్నవి.

ప్రథమైకవచనము.

సేవకామో (సేవాకామః) ; పియకామో (ప్రియకామః) . ఆణత్తో (ఆజ్ఞప్తిః) ; సామకో (సామకః) వతివ్వో (వక్తవ్యః) ; గామో (గ్రామః) ; ఓవరకో (అపవరకః) ; ఘరో (గృహం) ; ఉపరిఖితో (ఉపరిక్షితః)

ప్రథమాద్వివచనమునకు బహువచనము.

ఘోడియో.

తృతీయైక వచనము.

మెధునేన , వెణ్హుపాలేన , అవియేన ; అమచేన , సివగుతేన , తాపసేన ; ఉసభదతేన ; పుతేన ; నాసికతేన ; సమణేన ; కుటుంబకేణ ; దణమేణ ;—ఈ రూపములలో సంస్కృతములోని ఇన ప్రత్యయము చేరినది. కొన్నిచోట్ల సంస్కృతమునకు విరుద్ధముగా నకారమునకు బదులు ణకారము కానవచ్చుచున్నది. భమనందిన అను రూపమునందు నకారాంతశబ్దమునకు వలె రూపమున్నది.

తృతీయా బహువచనము.

సంస్కృతమునందువలెఁ గాక యిందు ఏభిః అను ప్రత్యయమునకు వికారమైన (ఏహి), అను ప్రత్యయము తృతీయా బహువచనమునఁ జేరుచున్నది:—సమణేహి (శ్రమణైః), దాసేహి (దాసైః), భదాయనియేహి (భద్రాయణైః); పరిహారకేహి (పరిహారకైః): మహాసామియేహి (మహాస్వామిభిః) మాలయేహి (మాల్యైః), సహస్రేహి (సహస్రైః)·—ఇకారేతరాజంత రూపములపై 'హి' మాత్రము చేరును:—చతూహి (చతుర్భిః), భిఖుహి (భిక్షుభిః)

పంచమ్యేకవచనము.

ఇందు అత్ ప్రత్యయములోని తకారము లోపించును:—ఖదా (స్కంధాత్); ఖధావారా (స్కంధావారాత్); భటారకా (భట్టారకాత్.)

పంచమ్యేకవచన షష్ఠ్యేకవచనములందు స్త్రీలింగ నామశబ్దములకు వలె కొన్నిరూపములు గానవచ్చుచున్నవి:—అనువిధీయమానాయ (అనువిధీయమానాయాః), మాతియ (మాతుః); మహాదేవీయ (మహాదేవ్యాః); గోతమియ (గౌతమ్యాః), బలసిరియ (బాలశ్రియః); నితాయ (నిత్తాయాః); పరాయ (పరాయాః). కుటుంబినీయ (కుటుంబిన్యాః); నందసిరియ (నందశ్రియః), మహామాతుయ (మహామాతుః), అంతేవాసినియ (అంతేవాసిన్యాః); పవయితాయ (ప్రవ్రజితాయాః), తాపసినియ (తాపసిన్యాః); భటపాలికాయ (భటపాలికాయాః), భారియాయ (భార్యాయాః), కుషణకమాతుయ (కుషణక మాతుః), ఉపసికయ (ఉపాసికాయాః), మహ్మాయయ (మహ్మాయాః); భరిజాయ (భార్యాయాః), సేనాపతినియ (సేనాపతిన్యాః), వాసుయ (వాసోః) కణ్హాహినియ (కృష్ణాహినేః), సకమిత్రాయ (శకమిత్రాయాః), వీసాయ (వింశత్యాః), ఉజెనియ (ఉజ్జయిన్యాః), బనాసయ (వారాణస్యాః) ఉపాసికాయ (ఉపాసికాయాః); విణ్హుదతాయ (విష్ణుదత్తాయాః); జీవసుతాయ (జీవసుతాయాః), రాజమాతుయ (రాజమాతుః), రటిహాంకయ (రక్షితః); లోటాయ (లోటాయాః), అంఞాతియ (అజ్ఞప్త్యాః); నగరసీమాయ (నగరసీమ్నః), నిగమసభాయ (నిగమసభాయాః)

పితుపతియో (పితుః పత్యేః), సేనాయే (సేనాయాః). విజయంతియే (వైజయంత్యాః)-అనురూపములును, పురిసదతాస (పురుషదత్తస్య), నదాసిరియావ (నందాశ్రియః)-అనురూపములును, తసిల్ ప్రత్యయముతో, ఖేతాతో (క్షేత్రతః) అను రూపమును గానవచ్చుచున్నవి

షష్ఠ్యేకవచనము.

రాజస (రాజ్ఞః), పతిస (పత్యుః), సాసనస (శాసనస్య) వాహనస (వాహనస్య), వసనస (వసనస్య), అమచస (అమాత్యస్య), సామకస (సామకస్య), సాతకణిస (శాతకర్ణినః), వసథస (వాస్తవ్యస్య), పవఇతస (ప్రవ్రజితస్య)- పైవానిలో స అను ప్రత్యయము శబ్దముల యంతముతో నిమిత్తము లేకుండ నుపయోగింపబడినది

షష్ఠీ బహువచనము

భదానణీయాణం (భద్రాపనీయానాం), పవజితాన (ప్రవ్రజితానాం) తెకిరసిణ (తైకిబుషీణాం), పతిపసతాం (ప్రతిపసతాం), వాసాన (వర్షాణాం), గిమ్హాణ (గ్రీష్మాణాం), సవనానం (సవనానాం), ఉతమభద్రకానం (ఉత్తమ భద్రకానాం), ఖతియానం (క్షత్రియాణాం), భిఖూనం (భిక్షూణాం); తెరణ్హుకానం (త్రిరశ్మికానాం), నసంతానం (నసతాం), వసుధాన (వాస్తవ్యానాం); నాలిగెరాన (నారికేలానాం), దేవానం (దేవానాం); బ్రాహ్మణానం (బ్రాహ్మణానాం), సహసణ (సహస్రాణాం); గిలానాన (గ్లినానాం), హేమంతాణ (హేమంతానాం), నాసికకానం (నాసికకానాం),

సప్తమ్యేకవచనము.

గిమ్హాణపఖే (గ్రీష్మాణాం పక్షే), పితిపఖే (పితృపక్షే). తేరసే (త్రయోదశ్యాం), తిరణ్హుమ్హి (త్రిరశ్మిని), అనాగామిమ్హి (అనాగామిని), రాజని (రాజని),

సప్తమీ బహువచనము.

కఖడీసు (కఖడీషు), వాస్తవ్యసు (వాస్తవ్యేషు), ఆగతానాగతేసు (ఆగతానాగతేషు.)

క్రియలు

ఈక్రింది క్రియారూపములు కానవచ్చుచున్నవి భవిసంతి (భవిష్యంతి), నిబధాపేథ (నిబద్ధాపయథ), వసతి (వాస్యతే); సిసతే (సృష్యతే)—ఆత్మనే పదిరూపమిది యొక్కటియే కానవచ్చుచున్నది.

అపావేస (అప్రావేశ్యం); అనోమస (అనవమృశ్యం)

సర్వనామములు.

అమ్హేహి (అస్మాభిః); అమ్హ (అస్మాకం.)
ఏథ (ఏతత్); ఎతత (ఏతత్); ఏతో (ఏతత్)?
ఏతహి, ఏతేహి (ఏతైః), ఏతస (ఏతస్య); ఇమేస (అస్య)?
సో (సః); నేన (అనేన); యం (యద్).

అవ్యయము.

దాని (ఇదానీం.)

సంధి.

అప + అవసితం = అపయవసితం.

కారకము.

నమ భగవతస జినవరస బుధస (నమోభగవతే జినవరాయ బుద్ధాయ.)

ఈక్రింది గ్రామముల పేళ్లు కానవచ్చుచున్నవి.

చలిసీలణ, నాసిక, ధంభిక, ధనపుర, ఛాకలేప, దాహనూకానగర, కేకాపుర, ఉజేని, కాపురాహార, చిఖలపద్ర, పిండీతకానడ, సువణ్ణముఖ, రామతీర్థ, గోవర్ధన, శోర్పారగ, భరుకచ్ఛ, బెనాకటక, ధనకట, సామలిపద, సుదసన, నవనర, పిసాజపతకం.

ఈక్రింది మనుష్యుల పేళ్లు కానవచ్చుచున్నవి.

ధమ్మదేవ, ఈంద్రాగ్నిదత, మాఢరీపుత, శివదత్తాభీర, అభీర, ఈశ్వర సేన, సకగివమ్మ, గణపక, రేఖిల, ఇసవగ్గ, సకసిక, శివమిత, రామణక, హారిదత, భటపాలికా, మహాహకసిరి, ఉదమేయ, ఉగియతేణక, కపణణక

సదాసిరీ, సాదవాహన, కన్హా, మమ్హా, భవగోప, బొపకి, దామచిక, పులుమాఇ, ధణమ, సాతకణి, విణ్హుదత, కుహరాత, కుతప, నహపాన, కినీక, ఉషవదాత, గోతమిపుత, సదకణి, విణ్హుపాలిత, అవరకఖడి, సివగుత, మిధున, పుళుమవి, సవస.

ఈక్రింది సంఘములపేర్లు కానవచ్చుచున్నవి.

ఉత్తమభాద్ర (యోధులసంఘము) ; (తేకిరసి, ఒక యతులసంఘము); భదాయనీయ (భిక్షుసంఘము) ; చతిక (ఒక భిక్షుసంఘము) ; కులరిక శ్రేణి (ఒక యాంత్రిక శ్రేణి,) తిలపిషక శ్రేణి, (వృత్తులకు సంబంధించిన సంఘములు.)

పర్వతములు.

తిరణ్హు, గోవధన,

నదులపేళ్లు.

బాణ్ణశా, ఇగా, పారాదా, దమణ, తాపీ, కరబేణా, దహనుకా,

పైదానినిబట్టి యాంధ్రరాజుల శాసనములభాష పాలిభాషకు మిక్కిలి దగ్గఱగనున్నట్లుఁ దెలిసికొనవచ్చును. నాసికయాందేశాక నేటి యాంధ్రదేశ మునఁ గానవచ్చిన యాంధ్రరాజుల ప్రాకృతి శాసనముల భాషయుఁ బైదానిక పోలియుండును. ఆంధ్రదేశమున నశోకుని శాసనములు మొన్నటివఱకును దొరకలేదు. అనంతపురముజిల్లాలోని గుత్తి కేడుమైళ్ల దూరముననున్న యెఱ్ఱగుడి గ్రామమునకు సమీపమున చిన్నగుట్టలపై చెక్కఁబడియున్న యశోకుని పదునాలుగు శిలాశాసనములను నేను స్వయముగ ప్రథమముగఁ గనుగొని వాని ప్రతులనెత్తి చేదివితిని. అందలి రెండుశాసనముల నిక్రింద నుదాహరించుచున్నాను.

ఏడవ శిలాశాసనము.

1. దేవానంపియే పియదసినే లాజా సవతా ఇఛతి.
(దేవానాంప్రియః ప్రియదర్శీ రాజా సర్వత్ర ఇచ్ఛతి.)

2. సవపాసండ వసేయు సవే హి తే సయమం భావసుధిం చా
(సర్వేపాషండా వసేయుః సర్వే హి తే సంయమం భావశుద్ధిం చ.)
3. ఇఛంతి జనేచు ఉచావుచఛందే ఉచావుచలాగే తే సవం ఏక [దేశం పి
(ఇచ్ఛంతి జనః తు ఉచ్చావచచ్ఛందః ఉచ్చావచరాగః తే సర్వం [ఏకదేశమపి.)
4. కఛంతి విపులె పి చు దానే అస నథి సయమే భావసుధి కిటనాతా
(కరిష్యంతి విపులమపి తు దానం యస్య నాస్తి సంయమో భావ [శుద్ధిః కృతజ్ఞతా.)
5. దిఢభతితా చా నిచే బాఢం
(దృఢ భక్తితా చ నీచా బాఢం.)

తెనుఁగు.

దేవానాంప్రియుఁడు ప్రియదర్శిరాజు సమస్తజనులను తమ యిచ్ఛ వచ్చినచోట వసింపవచ్చునని కోరుచున్నాఁడు. వీరందఱును సంయమమును భావశుద్ధిని, కోరుదురుగదా. కాని జనులు వేర్వేరు కోరికలను, వేర్వేరు రాగములను కలిగిఉందురు. వారు తమధర్మములలో అన్నిటినిగాని, కొన్నిటిని మాత్రముగాని నిర్వర్తింతురు. విపులమైనదానమును, సంయమమును, మనశ్శుద్ధియు, కృతజ్ఞతయు, దృఢభక్తియు లేనివారు తప్పక నీచులగుదురు.

11-వ శిలాశాసనము.

---

1. దేవానంపియే హేవం ఆహా నథి ఏదిసే దానె అదిసే ధయదానే [ధంమసంథవే
(దేవానాంప్రియః ఏవం ఆహా నాస్తి ఈదృశం దానం యాదృశం) [ధర్మదానం ధర్మసంస్తవః.)
2. ధంమస విభాగే ధంమసంబంధే తత ఏస దాసభటికసి.
(ధర్మసంవిభాగః ధర్మసంబంధః తతః ఏషా దాసభృతకే.)
సంమ్యాపటిపతి మాతాపితు సుసుస.
(సమ్యక్ప్రతిపత్తిః మాతాపితృ శుశ్రూషా.)

3. మితసంథుత నాతికానం సమన బంభనానం దానె పానానం.
(మిత్రసంస్తుత జ్ఞాతికానాం శ్రమణ బ్రాహ్మణానాం దానం
[ప్రాణానాం.)

అనాలంభే ఏస వతవియే పితినాపి.

(అనాలంభః ఏతద్ వక్తవ్యం పితృణాపి.)

4. పుతేనపి భాతినాపి సువామిక్యేపి మితసంథుతేనాపి అవటి.
(పుత్రేణాపి భ్రాత్రాపి స్వామికేనాపి మిత్రసంస్తుతేనాపి ప్రతి)
వేసియేనా ఇయం నాధు ఇయం కటవియే సే తథా.
(వేశికేన ఇయం నాధుః ఇయం కర్తవ్యం స తథా.)
కలంత హిదలోకే చ సే ఆలధే.
(కుర్వన్ ఇహలోకే చ ఆరాధ్యవాన్.)

5. హోతి పలత చ అనంతపునా ప్రసవతి తేన ధమదానా.
(భవతి పరత్ర చ అనంతపుణ్యం ప్రసూతే తేన ధర్మదానా.)

6. నేస

(నేవ.)

తెనుఁగు.

దేవానాం ప్రియుఁ డిట్లు చెప్పుచున్నాఁడు ధర్మదానము, ధర్మసంస్తవము, ధర్మవిభాగము, ధర్మసంబంధము అనువానిని పోలిన ధర్మము లేదు. అందుచేత దాసభృత్యులయెడల ప్రవృత్తి, తల్లిదండ్రులకు శుశ్రూష. మిత్రులు, పరిచితులు, బంధువులు, శ్రమణులు, బ్రాహ్మణులు వీరికి దానము, ప్రాణులను హింసింపకుండుట, (అనఁగా ధర్మప్రవర్తనము) ఈ ధర్మప్రవర్తనమును గురించి తండ్రిచేఁ గాని, కొడుకుచేఁ గాని, సోదరునిచేఁ గాని, ... పరిచితునిచేఁ గాని కేవలము ఇరుగుపొరుగువారిచేఁ గాని, ఇది సాధువు, ఇది కర్తవ్యము అని చెప్పవలెను ఇట్లుచేసి, ధర్మదానమువలన ఈ లోకమున సౌఖ్యమును, పరలోకములో అనంతపుణ్యమును పొందును.

ఈ క్రిందిశాసన మాంధ్రదేశమునకు ప్రత్యేకముగా నశోకునిచే వ్రాయఁబడినది. దీనిప్రతి భారతవర్షమున మఱియొకచోటను గానరాదు.

1. (అసక) స దేవానంపియే హేవం ఆహ మమ చ ఏకాని.
(అశోకః దేవానాంప్రియః ఆహ అపి మమ చ ఏకోన.)

2. తేన సంవచర వసంకర కేస నోకస పాజకయాయ.
(త్రింశద్ సంవత్సరే చాసంకృతం కీదృశం నఃకార్యస్య ప్రయోజ
[నాయ.)

3. పు ససాసతే కయం ఖు సవఛలే యమాయా సంయేపధరయే.
(పున స్స శాస్తి కార్యాంఖలు సంవత్సరేఽయమాజ్ఞా సంజ్ఞాప
[ధారితా.)

4. మాలభాయే మునీసాసనలేకా చు న మితేకే పమే వుధం ఏతే.
(మమలాభాయ మనుష్యశాసనలేఖా తు న మిత్రకే ప్రేమ
[వృద్ధం ఏతే.)

5. దకనపిపుక దేవపితరే నిగాసి సూభాపకమస ధ-
(దక్షిణ ... ... దేవపితరో నిగ్గతాఃస్యుః శుభప్రక్రమస్య ధ-)

6. రామమోనేన సాకయే వ్రా రతిమే ఏనకోయే కిసవేనే.
(రా మమ అనేన సాకం యే వా అగ్ఘతమాః యేనకేనాపి యా
[దృ కీదృశ్యా.)

వ్రా పమయా.
(వా ఉపమాయా.)

7. అపి వ నం పవిఖో సధాకే పులె మోభో అశోకాయ చ.
(అపి వా అస్మాన్ ప్రవీక్ష్య శ్రద్ధాంకే పురా మమ అభవన్
[అశోకస్య చ.)

అధాయే ఏయం.
(అర్థాయ ఇయం.)

8. హవం యం పకమ హోభవం పు దక మహాధకా ఇమం పి.
(ఏవం యః ప్రక్రమో భవత్యభూత్ పునః దక్షిణ మహార్థకాః
[ఇమమపి.)

ఏకమోవ అ ఇ
(ఏకమేన అతి (ను ?))

9. గవ్రాపి చే యిధం నభేతకమోమపి ఛేచకేబాఢి రవివ్రునే.
(గమిష్యంత్యంచేత్ ఇమం అభేసగ్మమపి చేత్స్యంతి భ్రాన్తి
[జనా)

జమే వుభా.
(నావుభా.)

10. యదేకే ఓనపేం భవాయే రం నహూవా వాఉసో వా.
(యదేకే అవనిపా భవేయుః రాజానః యే వ్యాసృషో వా.)
వఘసి భాలపపధియా దేయా వివ
(వర్ధయిష్యంతి భావప్రవృద్ధ్యై ధియా వివ-)

11. ఓనే ఆదంపిప జనో దతి మభూడస అతపం ధనపియానె నావం-
(ర్ధనా అర్థమపి న జనో దత్త మభూత్తస్య ఉర్థానాం దేవప్రియా
[నిశ్శ్యాలవ-)

యుఇ.
(యుత వ్యాః.)

12. పంయుస సుతిరా వృతాని చా సుసితవియే జయేయు
(ప్రజ్ఞాన సుష్ఠిం వృత్తాః చ సుశ్రావయితవ్యాః జయాయ.)
వధ ఏయే అం పయధాకే దే.
(వృద్ధ్యై ఏవం ప్రయత్నే కృతం.)

13. సినువాయు హామేవ గచు పు సుసువియానహా భడే.
(సుశ్రావణేన అహామేవ గచ్ఛామి పునః శుశ్రావణాయ వా
[అహంభటః.)
ఆతిధకధా అపి ఆయే పనహా.
(యధా (తధా) కధమపి ఆగమిష్యామి పునర్వా)

14. సుసుమ ధంమశవ పవతితాని యుయేచు దయాని యు దయితవయు.
(శుశ్రూషా ధర్మశాసన ప్రవర్తితాని యానియాని తు దత్తాని
[యాని దాతవ్యాని.)
సవే వేతివ్యయే.
(సర్వాణి వర్తితవ్యాని.)

15. యధపధి యాఛే చాసోకాగునకోభి ఇమం సుసుసిత తపంతి
(యధాపధి యాదృశినః ఉపాసకారిణః అపి ఇమం శ్రావయిష్యంతి.)
పయాధ దేవానంపియు వనేన హా
(ప్రయుక్తాః దేవానాంప్రియ వచనేన అ-)

16. ధ అంతేవాసిని యూరాసా ధంమునేహ భికాని యువానపియు.
(ధ అంతేవాసినః యాదృశాః ధర్మపద్ధాః భిక్షుకాః)
అనాని వేసుథ హంవనియూ అవమ

17. యస యథా సంఘోస అచుపయస నాభాకా భాథవాసయే మాద-నా పితాయనాయ వాముచే పసమానస్యా.

18. పరేపచాసి సుయథాపవ ఝే అసంపయానా భికసు పెప భాథవి యే పేవమే.

19. భాకేకసి మహాపస థానివసథారి నాసేయా భా యథాసపసథ సాప.

20. పసథపవ అభచాసి యుపయ.

21. ఖాయస్గ ఆయాపంపవా.

పై శాసనములోని వాక్యములన్నియు సుస్పష్టముగా నున్నవి. పంక్తు లొకదానిలోని ... సంస్కృతమిశ్రములు చేసి నొక పంక్తులోని వాక్యములు మహారాష్ట్రీప్రాకృతములోనివిగా గనుపడుచున్నవేమో యను సందేహము గలుగుచున్నది ... శాసనము ... ను ... . పై శాసనములకును నాసికయందలి శాసనములకును గల ముఖ్యభేదము ... ములు లక్షణములుగా మారుట యని గుర్తింపవచ్చును. ఈమార్పు పైశాచీ మాగధీ భాషలకుఁ బ్రత్యేకలక్షణముగా లాక్షణికులు చెప్పియున్నారు.

సంస్కృతములోని చాల పదములు లోపించుటయు నేకపదమునందే యచ్చులు ప్రత్యేకముగ నెట్టి మార్పులు లేకుండఁగను, సంధి కాకుండఁగను త్రేలాడుచుండుటయు లాక్షణికులు తెలిపిన మహారాష్ట్ర్యాది ప్రాకృతములందు గానవచ్చును. కాని వ్యవహారమునందు దాయచ్చులకు సంధి యగుటయో వాని మధ్యమున నాగమములు చేరి వానికి సంధియగుటయో సంభవించెను. ఇట్టిమార్పులు జరిగిన భాషలలో ... మాగధి, ... మహారాష్ట్రి, జైనశౌరసేని, ... మొదలగు ముఖ్యములు. ... మాగధి, ... మహారాష్ట్రి, ... శౌరసేని, యను భాషలయందు ... గ్రంథములు విస్తారముగ వెలువడినవి. ... గ్రంథములు వెలసినవి. వీనిలో గ్రంథస్థములైన భాష స్థిరమై, లక్షణబద్ధమై చాలకాలము మారకుండ నిలిచిపోయినది. కాని వ్యవహారమునందలి భాష నానాటికి మార్పునొందుచునే యుండెను. దక్షిణహిందూదేశమున నిర్ణయించుటకు క్రీ. శ. 6-వ శతాబ్దము వఱకును ప్రాకృతభాషలు తప్ప నితరభాషలు ప్రచారములో నున్నట్లు గానరాదు. తమిళభాష క్రీస్తుశక ప్రారంభమునుండియుఁ బ్రచారములో నుండెడిదను నభిప్రాయము నేఁడు విడనాడఁబడుచున్నది. క్రీస్తుశకము 6, 7 శతాబ్దములవఱకు ద్రావిడ భాషలలో సంవత్సరములు నిరూపింపఁబడిన శాసన

ములు గాన్పింపవు. క్రీస్తుశకము 4, 5, శతాబ్దములనుండియుఁ బల్లవరాజుల కాలమున సంస్కృతమునకుఁ బ్రాధాన్యముగలిగి ప్రాకృతముల ప్రచారము వెనుకపడినట్లు గాన్పించును. ఈలోఁగఁ బ్రాకృతము మార్పుఁజెందుచు వచ్చెను. దానికిని నితరభాషలకును వ్యవహారమునఁ దొలుతనుండియుఁ గలుగుచుండిన సాంపర్క్యమువలన గ్రంథస్థప్రాకృతమునకుఁ బ్రాకృతమని గుర్తింపరాని యొకయవస్థ యేర్పడెను. ఈ తొల్లింటి ప్రాకృతమే మార్పునొందుచు నేఁటి యాంధ్రభాషగాఁ బరిణమించినదా? అట్లైనచో నా పరిణామక్రమ మెట్టిది? ఆ ప్రాకృతభాషా స్వరూపమెట్టిది? దానితో సంపర్కముఁ బొందిన యితర భాషల స్వరూపమెట్టిది? ఆంధ్రమునకును నితర ద్రావిడభాషలకును గల సంబంధమేమి?—అను విషయములను గూర్చిన చర్చ యీ గ్రంథమున నందందు గాన్పింపవచ్చును. ఆంధ్రము ప్రాకృతభాషా వికారమగునేమో యను దృష్టితో నీగ్రంథము వ్రాయఁబడుటచేఁ బ్రాకృతభాషలగూర్చిన ప్రశంస యించుకెక్కువగాఁ గాన్పించును.

ఈభాష కాంధ్రమను పేరు నన్నయభట్టు విరచితమైన నందంపూడి శాసనమునఁ దొలుతఁ గానవచ్చుచున్నది. అందాతఁడు నారాయణభట్టు నాంధ్రభాషాకవిశ్వాసునిగాఁ బేర్కొనియున్నాఁడు. ఆనాఁటికే యీ భాషకుఁ దెనుఁగను నామము కుదురుకొనియుండెను. భారతమును దెనుఁగునఁ జెప్పుమని రాజరాజు తన్నుఁ గోరినట్లు నన్నయభట్టు చెప్పియున్నాఁడు. ఈ తెనుఁగను పదము స్వరూపమునుగూర్చి విచారింతము.

తెలుఁగనుపదము త్రిలింగ శబ్దభవమని పండితుల యభిప్రాయము. ద్రాక్షారామ, శ్రీశైల, కాళహస్తులను మూఁడు ప్రసిద్ధ శైవక్షేత్రములకు నడుమనున్న దేశము త్రిలింగమనియు నదియే తెలుఁగుదేశమనియు నప్పకవి చెప్పియున్నాఁడు. అంతకుఁబూర్వము కాకతీయులు రాజ్యముచేసిన దేశమునకుఁ ద్రిలింగమని యనుకొనుచుండినట్లు విద్యానాథకవిప్రణీతమగు ప్రతాపరుద్రీయమునఁ బ్రతాపరుద్రుఁడు త్రిలింగాధిపతియని చెప్పఁబడుటచేఁ దెలిసికొనవచ్చును. అంతకుఁ బూర్వము తెలుఁగుదేశమునకుఁ ద్రిలింగసంజ్ఞ యుండెనో లేదో తెలియదు. శాసనములం దీదేశమునకు తెలింగ, తెలుంగ, తిలుంగ, తిలంగ, తెలగి, తెలింగి, యనుపేళ్లు గానవచ్చుచున్నవి. శా. శ 1194 ప్రాంతముల రాజ్యమేలిన యాదవరాజగు రామచంద్రునికి "తెలింగ తుంగ తరూన్మూలన దంతావల" యను బిరుదముండినట్లు తెలుపఁబడినది. కుంతల దేశాధీశుఁడగు రాచమల్లదేవునకుఁ దెలగిలమారి యను బిరుదముండెను.

ఆంధ్ర భాషా చరిత్రము

"పశ్చాత్పురస్తాదపి యస్య దేశా
ఖ్యాతా మహారాష్ట్ర కలింగసంజ్ఞా
అవాగుదక్ పాండ్యక కన్యకుబ్జా
దేశాస్స తత్రాస్తి త్రిలింగనామ.
పురా త్రిలింగాన్ ప్రతిమంచి కొండా
వావానయన్ నాయకవంశ ముఖ్యౌ
తాభ్యాం వినిర్మాపితమాత్మ నామ్నా
పురం మహచ్చ ప్రథితేంధ్ర దేశే."

అను శ్లోకము ఎపి గ్రాఫియా ఇండికా 14-వ సంపుటమున వ్రాయఁబడియున్నది. శా. శ. 1539 సంవత్సరమున మీసర గండక తారిసాలువ తెలుంగురాయఁ డుండినట్లొక శాసనమువలనఁ దెలియుచున్నది. ప్రతాపరుద్రీయమున త్రిలింగశబ్దము వాడఁబడియున్నది. అల్లాఉద్దీనను తురుష్కరాజు తిలంగ దేశమును జయించినట్లు తెలియుచున్నది. తిలుంగు బిజ్జలుఁడను వాఁడు నెల్లూర రాజ్యమేలిన తెలుఁగుచోడుల వంశములోనివాఁడు. ఈ రీతిగా నున్న దేశపుపేళ్లను సంస్కృతీకరించి త్రిలింగశబ్దమును పండితులు కల్పించినారని యనుకొనుట కవకాశమున్నది.

తెలుఁగుశబ్దము త్రినగశబ్ద భవమని మఱికొంద అందురు. మహేంద్రము, శ్రీశైలము, కాళహస్తి యను మూఁడునగముల మధ్యనున్న ప్రదేశము త్రినగదేశమనియుఁ ద్రినగశబ్దమే తెనుఁగుగా మాఱినదనియు వారి యభిప్రాయము. త్రినగశబ్దమునందు లేని యనుస్వారము తెనుఁగుశబ్దమునం దుండుటయు, తెనుఁగుదేశమునకుఁ ద్రినగమను వ్యవహార మేనాఁడును లేకుండుటయు నీ వ్యుత్పత్తి కాధారము లేనట్లు తెలుపఁగలదు.

త్రికళింగ శబ్దభవము తెలుఁగని మఱికొంద అనుచున్నారు. త్రికళింగశబ్దము ప్రాకృతమున 'తిలలింగ' యని మాఱి తెలింగ, తేలింగ యను రూపములను పొందుట సాధ్యమేయయినను తెనుఁగుదేశ మంతటికిని త్రికళింగసంజ్ఞ లేకుండుటచే నీ వ్యుత్పత్తియు నిరాధారమగుచున్నది. త్రికళింగమను దిప్పటి గంజాము, విశాఖపట్టణము జిల్లాలును వానికి పడుమట మధ్యదేశాలలోని కొంతభాగమును నయి యుండెను. నేటి ముఖలింగమున్న దేశమునకు మోదోగలింగే యను పేరు గ్రీకు చరిత్రకారుల వ్రాతలయందుఁ గాన్పించుచుండుటచే మోదో అనగా మూఁడగు అని అర్థము చెప్పి త్రికళింగమునకు మూఁడగు కళింగమని యర్థముచెప్పి యా త్రికళింగమునుండి తెలుఁగను పదము పుట్టినట్లు కేంబెల్ మొదలగు పాశ్చాత్య

పండితు లభిప్రాయపడిరి. మోదోగలింగ మనునది మధూకలింగ శబ్దభవము గాని మూఁడగు కళింగము అనుదాని మాఱురూపము కాదు. మూఁడగు కళింగమని త్రికళింగమున కెన్నడును వ్యవహారము లేదు.

తేనె + అగు, అనగా తేనెవలె తియ్యనిదగుటచే తెనుఁగయ్యెనని కొందఱును తెలి + అగు = తేలికయగు, లేక స్వచ్ఛమగునట్టిది కావున నీ భాషకుఁ దెలుఁగను నామము వచ్చెననియుఁ గొందఱి యభిప్రాయము. ఈ వ్యుత్పత్తి కేవలము స్వాభిమాన పూరితమని వేఱె చెప్పనక్కఱలేదు. తెన్ అనగా దక్షిణమని తమిళమున నర్థముండుటచే దక్షిణదేశపు భాషగావునఁ దెనుఁగనుపేరు గలిగినదని కొందఱనుచున్నారు. తమిళులకుఁ దెలుఁగువా రుత్తరమున నుండుటచేతను, తెలుఁగువారు తమ్ము దక్షిణదేశపు వారమని చెప్పుకొనుట యసంభవ మగుటచేతను నీ వ్యుత్పత్తికూడ సమంజసముగ లేదు.

కన్నడకవియగు నృపతుంగుఁడను రాజు తాను రచించిన కవిరాజ మార్గమను లక్షణగ్రంథమున గోదావరినుండి కావేరివఱకుఁగల ప్రదేశ మంతయుఁ గర్ణాటకసంజ్ఞను గలిగియున్నదని చెప్పియున్నాఁడు. కన్నడమునం దాదికవులగు పంప, రన్న, పొన్న, యనువారు వేంగీదేశవాసులయినట్లు వారి గ్రంథములవలనఁ దెలియుచున్నది. ఇంతేకాక పూజ్యపాదుఁడు (క్రీ. శ. 470) దండి (క్రీ. శ. 7-వ శతాబ్దము), నాగార్జున (క్రీ. శ. 8 శతాబ్దము), నాగ వర్మ (క్రీ. శ. 990), రాజాదిత్య (క్రీ. శ. 1120), మైదునరామయ్య (క్రీ. శ 1160), మోళిగయ్య (క్రీ. శ. 1160), మరుళదేవ (క్రీ. శ. 1160), మల్లికార్జున పండితారాధ్య (క్రీ. శ. (1160), హరీశ్వర, రాఘవ, కెరెయపద్మరస (క్రీ. శ. 1165), చక్రపాణి రంగనాథ (క్రీ. శ. 1195), పోలాళ్వ దండనాథ (క్రీ. శ. 1223), భీమకవి (క్రీ. శ. 1369),—వీరును నిట్టివారు మఱికొందఱును తెనుఁగుదేశమువారు కన్నడమున గ్రంథములను రచియించియున్నారు ఓరుగంటియందును హంపీ - విజయనగరమునందును రాజులు తెలుఁగు కన్నడముల నొక్కరీతిగఁ బ్రోత్సహించియుండిరి. శ్రీనాథుఁ డానాఁటి వాడుకను బట్టి కాబోలు తెలుఁగును కర్ణాటభాష యన్నాఁడు. ఇట్లే కన్నడదేశము నందును తెనుఁ గెక్కువ ప్రచారములోనున్నది. నేఁటి కర్నాటక దేశమగు మైసూరు సీమయందలి కోలారు, బెంగుళూరు, చిత్రదుర్గము, నందిదుర్గము జిల్లాలయందు చాలవఱకుఁ దెలుఁగే ప్రచారములోనున్నది. దీనినిఁబట్టి కన్నడమువారును తెలుఁగువారును మొదటినుండియుఁ గలసియుండుటయేకాక యొకరిభాష నొకరు బోధపరుచుకొనఁ గలిగియుండిరని యూహింపవచ్చును.

ఈ రెండుజాతులవారికిని ప్రాఁతవలెనే భాషయు నొక్కటియై యుండవోపును. ఆచార వ్యవహారములందును మతాది సంప్రదాయములందును ఈరెండు జాతులవారికిని నొకరీతి నైక్యముండినటుల గోచరించును. కన్నడ భాష యయిదువిధములుగా నున్నదనియు నందొకరీతి కన్నడమునకుఁ దెళు గన్నడమను వ్యవహారమున్నదనియుఁ, దెళుగన్నడమనఁగా కన్నడులు తమ మూలస్థానమునువిడిచి దూరదేశములకుఁబోయి తమ భాషను తేలికగా నుచ్చరించుటవలనఁ గలిగినభాషయనియు, నొక కర్ణాటక లాక్షిణికుఁడు చెప్పి యున్నాఁడు. ఇట్లే "కుండ" అనగా కొండలయందున్న కన్నడులు మాట్లాడు భాష కుడ గన్నడమనియు, కుడగన్నడమే నేఁటి కుడగు భాషగా వ్యవహార మందున్న దనియుఁ జెప్పుదురు. ఈ సాదృశ్యము ననుసరించి తెలుఁగన్నడము తెలుఁగుగా వ్యవహరింపఁ బడుచున్నదని యూహింపవచ్చును. శబ్దజాలము నందు దెలుఁగు కన్నడములకు నూటికి డెబ్బదివంతున సమానముగ నున్నది. అట్లే ప్రత్యయాది సంబంధమును మిక్కిలి దగ్గఱగనున్నది. ఈ కారణముల చేతఁ దెలుఁగు కన్నడము లొకప్పు డేకభాషగా నుండెననియు గాలక్రమ మున మాండలిక భేదమునుబట్టి యవి భిన్నము లయ్యెననియు నూహించుట కవకాశము గలదు.

తెనుఁగు శబ్దములోని గుప్రత్యయమును గూర్చి కొంతవిచారము చేయవలసి యున్నది. గు, కు, క, గ, క్, గ్, ంక్, ంగ్, కి, మొదలగు ప్రత్యయము లంత మందుగల భారతీయ భాషలనుగూర్చి విచారించినచోఁ దెలుఁగు శబ్దమునందలి గుప్రత్యయ తత్త్వము తెలియవచ్చును. దక్షిణ హిందూ దేశ భాషలలోఁ గన్నడమునకు "హవిక ' యను మఱియొకపేరున్నది. తమిళ మును కొన్ని ప్రాంతములలో "సొలగ" లేక "షొలగ" యని పిలుతురు. "పుల్ రంగ్" అనునది తమిళభాషామాండలిక భేదమగు బుర్గండీభాషకు మఱియొకపేరు. నీలగిరులలోఁ దమిళభాషా భేదమగు ఇరులభాషకు "ఎరిల గారు" అను మఱియొకపేరున్నది. తమిళభాషాభేదమగు కొర్వా భాషలో "ఎర్నగ" లేక "సింగ్లి" యనుపేరున్నది. కొర్వాభాషకు "కోడా-కూ", కోటా-కూ అనియు కొరగ, కొర్యా, కూర్యా, కోట్-కూ, యనుపేళ్లు గూడ నున్నవి. బడగభాషయనునది కన్నడభాషావికారము. దీనిని బడక్ అని కూడనందురు. కొడగుభాష కన్నడభాషావికారము. పేంగ్ అనునది తెనుఁగుతో సంబంధించిన "కుయి" అను భాషకు మాండలికభేదము. "కోయ్ కొంగ్" అనునది కొంకణీ మళయాళభాషల సమ్మేళనము వలనఁ గలిగినది. భత్కల్, బుత్కల్ అనుభాష మరాఠీభాషావికారమైన కొంకణీభాషా భేదము. "ధనగరీ" యనునది మరాఠీభాషకు మాండలిక రూపము. ఇట్లే

దేపరుక్; కాంగ్ పాంగ్, త్సోతిగ, యనునవి గూడ మరాఠీభాషా వికారములే.

టిబేటు దేశములోని భోటియా మండలమునందు గ్యారూంగ్ కైగిలి, డాన్జోంగ్-కా, యను భాషలున్నవి. ఇంక బర్మాదేశములోఁ జావఱకు భాషలు కంఠ్య వర్గాక్షరాంతములుగాఁ గానఁబడు చున్నవి. ఉదాహరణములు:—ఘోక, గకు, గుకు, హిరోఇలమ్‌గాంగ్, గన్హగ, హ-అంగ్ హ్మాంగ్, హ్మోంగ్, హూమైంగ్, హూమోంగ్, హూర్ త్సెంగ్, హ్రాంగ్-ఖోల్, ఇంబంగ్, ఈషంగ్, జక్ తుంగ్, హు అల్హగో, క-హాంగ్, కంగ్ కత్ లంగ్, ఖె-లోంగ్, ఖుగ్-నాన్, ఖుగ్హ, ఖులుంగ్-ముదున్, ఖుక్‌లోంగ్ ఖ్యంగ్ (చ్యంగ్), ఖ్యెంగ్, క్లున్ లోంగ్, ఖానుంగ్, నుంగ్, కోమ్‌రోంగ్ కోల్హ రెంగ్, కోతంగ్, కుక్‌లోంగ్, క్విన్‌పంగ్, కోవ్యేయ్‌రెంగ్, (లీయాంగ్) లకూ, లల్లెంగ్, లాలుంగ్, లంగ్రోంగ్, లంగ్‌తుంగ్, లథంగ్, లాక్‌లంగ్ లెంగ్‌రెంగ్, మోంగ్, లోంగ్, మోషాంగ్, మ్రుంగ్, ములుంగ్, ముంగ్ ముంతుక్, నమ్‌సంగ్, సరింగ్, పల్లంగ్, పల్లెంగ్, ఫడంగ్, ర-అంగ్, రాబకంవ్గ్, రవంగ్, రేఅంగ్, రి-అంగ్, రోంగ్, రుబ్రంగ్, సైంగ్ బాంగ్, సెరంగ్, సెంకదోంగ్, సెంతుంగ్, షైయాంగ్, తాంగ్-ఖుల్, షామ్ తురూంగ్, సిన్లెంగ్, సీయంగ్, సొంగ్‌లోంగ్, స్త్రీఎంగ్, తఅంగ్, తబైంగ్, తబాంగ్, తబ్లెంగ్, తైచాంగ్, తైఖాంగ్, తషోంగ్, తరేంగ్, తవ్‌హ్వాంగ్, తయంగ్, తయింగ్, త్లంత్‌లంగ్, త్విలిఫంగ్, వెలాంగ్, యబైంగ్, యకైంగ్, యల్లెంగ్, యమ్‌లంగ్, యంగ్‌కా లెంగ్, యెమ్‌షాంగ్, రి అంగ్, అంగ్‌క, అక, అకో, ఆంగ్‌కూ, ఆంగ్‌వాన్-కూ (తబ్లెంగ్) అనుంగ్, నుంగ్, ఖునుంగ్, అమైంగ్, బెయ్క్, బోకి, ద-అంగ్, ద-ఎంగ్, దరాంగ్, పతాంగ్, దిగారు, దులేంగ్.

ఈ క్రిందిభాషలు టిబెటో- బర్మనుభాషా వర్గమునకుఁ జేరినవి:—గురుంగ్, విదంగ్, లీయంగ్, లోయ్‌లోంగ్, మంగ్, తోంగ్, లోంగ్, మ్హాంగ్, ఆర్లెంగ్, అరుంగ్, ఎమ్పేన్ ఛేపాంగ్, ఛిన్‌బోక్, చ్యంగ్, ఖ్యంగ్,

ఈ క్రిందిభాషలు అస్సాము దేశములోనివి:—ధేకేరీ, ఛిబోక్, డైకో, ఖంగోయ్, కోన్యక్, మయాంగ్, మిలెననంగ్, మించ్ఛాణంగ్, మియాంగ్‌ఖంగ్, మూజుంగ్, వనాంగ్, అస్సిరింగియా, అసురింగ్, ఆతింగ్, ఆతోంగ్.

ఈక్రింది భాషలు నేపాళదేశములో వ్యవహారములో నున్నవి:—ధింగ్‌తాంగ్, గోర్‌ఖాలీ, గోర్ఖియా, ఖాలింగ్, కూలుంగ్, ఖంబూ, వాలింగ్, లింబూ, బాహింగ్.

ఉత్తర హిందుస్థాన భాషలలో ఓడ్ర భాషావికారములగు గచికోలో, బంగాలి, ఉత్కలీ భాషలును, తూర్పు హిందీభాషావికారమగు "కలంగ" భాషయును పశ్చిమ హిందీభాషావికారములగు పింగళ్, డాండా భాంగ్, డాంగీ, భాషలును, బంగాళము, ఒరిస్సా, బేహారము, ఛోటానాగపూరు దేశములలో సంచారశీలురగు నొకజాతివారు మాట్లాడు "గుల్ గులియా" భాషయును, బంగాళాదేశములోని బంగ, హైజోంగ్, ఆబెంగ్, అరంగా, భాషలును, మార్వాడీ భాషావికారములగు ఢటకీ, డింగళ్, అనుభాషలును, నిట్టి ప్రత్యయములనే కలిగియున్నవి. కాంగ్రా యనునది పంజాబీ భాషావికారము. అవాంకారీ, అవాంకీ, అనుభాష పశ్చిమోత్తర పరగణాలలోని కోహాత్ జిల్లాలోనిది. ఇది లహందా భాషావికారము. గంగోలాయనుభాష హిమవత్పర్వత పాదమునందలి పహాడీభాషకు మాండలిక రూపమైన కుమానీ భాష యంతర్భాగము, డుంగరీ, ఢంకీ, యనునవి బెలూచిస్థానములోఁ బ్రచారమున నున్నవి. పశ్చిమోత్తర పరగణాలలోని హింద్కో భాషయందుఁ గూడ నీ ప్రత్యయము కనఁబడుచున్నది. వైగలీయను పిశాచభాష కాశ్మీర ప్రాంతమునందలిది. జ్గాంగ్, ఢరగార్, దిక్కూకాజీ, ఔరంగ్, ఉరంగ్ అనునవి ముండా భాషావిశేషములు.

బర్మాలో తలైంగ్ అనునొక భాషయున్నది. ఇది ఆష్ట్రో-ఏషియాటిక్ భాషా కుటుంబమునకుఁ జేరిన మోన్-ఖ్మేర్ శాఖకు సంబంధించినది. దీనిని మాట్లాడువారి సంఖ్య 224424. ఇది బర్మాలోని అమ్హర్స్టు, థాటోను జిల్లాలోఁ బ్రచారమునన్నది. తలైంగ్-కలసీ యనునొక భాష బర్మాలోని యామేథిను జిల్లాలో వాడుక యందున్నట్లు తెలియవచ్చుచున్నది. తలైంగ్ కయిన్, అను మఱియొకభాష బర్మాలోని చాలజిల్లాలలో వాడుక యందున్నట్లును దానిని 352466 మంది మాట్లాడుచున్నట్లును బర్మాదేశపు జనాభా లెక్కల వలనఁ దెలియుచున్నది. బర్మాలోని యుత్తర భాగమున తైలోంగ్ అనునొక భాషను 18074 మంది మాట్లాడుచున్నారఁట. అస్సాము దేశములో తురూంగ్ అను మఱియొక పేరుగల తైరోంగ్ భాషయున్నది. నేపాళదేశములో థూలుంగ్ అనునొకభాష మాట్లాడఁ బడుచున్నది. బర్మాలోని తెలైంగ్ దేశమునకును తెలుఁగుదేశమునకును చిరకాలమునుండి వాణిజ్యాది సంబంధముండినట్లు బర్మాదేశపు చరిత్రమువలనఁ దెలియనగును. కాని తెలుఁగు భాషకును తెలైంగ్ భాషకును నేఁడెట్టి సంబంధమును సన్నిహితమైన దానిని కనిపెట్టుటకు వీలులేకున్నది. నేఁడు ప్రిజులిస్కీ మొదలగు పండితులు ఆఫ్రిక్ భాషలకును ద్రావిడభాషలకును సంబంధమున్నట్లు తెలియఁజేయుచుఁ దద్విషయమై పరిశోధనములఁ గావించుచున్నారు. పరిశోధనముల మూలమున

ద్రావిడభాషలకును ఆస్ట్రిక్ భాషలకును కొన్ని సంబంధములు నిరూపింపఁబడినవి. ఈ పరిశోధనములవలన నీరెండు భాషాకుటుంబములకును సంబంధ మేర్పడిన యెడల నాస్ట్రిక్ భాషలకే సంబంధించిన తెలైంగ్ భాషకును తెలుఁగుభాషకును సంబంధ మేర్పడవచ్చును. అసంబంధము తేలునఱకును నీ విషయమై ఇదమిత్థమని చెప్పుటకు వీలులేదు.

పైని వివరించిన గుప్రత్యయ విచారమునకు సంబంధించిన యొక విశేషము గలదు. ప్రాకృత వైయాకరణులు పైశాచీభాష కాంచీ, పాండ్య, పాంచాల, గౌడ, మాగధ, వ్రాచడ, దాక్షిణాత్య, శౌరసేన, కైకయ, శాబర, ద్రావిడ, బాహ్లిక, సహ్య, నేపాళ, కుంతల, గాంధార, సుదేష్ణ, ఘోట, హైవ, కనోజన, దేశములందుండునదని వివరించిరి. ఆర్యభాషలయందు ముండా, ద్రావిడ, భాషల సంబంధమువలన గలిగిన భాషావిశేషములే పైశాచీ భాషలుగాఁ బరిణమించి యుండనచ్చునని హార్యయర్నెల్, సెనార్టు, పండితు లభిప్రాయపడియున్నారు. ఇంతకుముందు గుప్రత్యయాంతములుగా వివరింపఁబడిన భాషలన్నియు పైశాచీభాషా ప్రదేశములందలివని ప్రాకృత వైయాకరణులు తెలిపిన ప్రదేశములందే సరిగానుండుట విచిత్రముగా నున్నది. గుణాఢ్యుఁడు బృహత్కథను పైశాచీభాషయందు వ్రాసియుండెనను ప్రతీతియందు సత్యమున్నచో నాంధ్రభాష పైశాచీభాషా విశేషమై యుండవచ్చును. ఈ యూహల కాంధ్ర వైయాకరణుల యభిప్రాయమును దోడ్పడుచున్నది. ఇందువలన తెనుఁగుభాష నేఁడుగూడ కేవలము పైశాచీభాషతోనే సంబంధించినదని యనుకొనఁగూడదు. ఒక భాషయొక్క చరిత్రయం దెన్నోమార్పులు కలుగుచుండును. తనతో సంబంధించినట్టియు సంబంధింపనట్టియు నెన్నోభాషలతో దానికి సంపర్కము కలుగవచ్చును. అందుచేత నాభాష కేవలము మూలభాషా రూపముననే నిలిచియుండుట యసంభవము. అయినను నది మూలభాషా సూత్రముల ననుసరించియే మార్పులను బొందుచుండును. ఈ విషయమై తెనుఁగునకు సంబంధించినంత మట్టుకు మఱియొకచోట వివరింపఁబడును.

తెనుఁగుశబ్దమునుగూర్చి విచారించునపుడు భరతవర్షమునకుఁ దూర్పు తీరమున వరుసగా నంగ, వంగ, కళింగ, తెలింగ, దేశములున్నవను విషయము గోచరింపక మానదు. కలింగయనగా నెత్తైనదేశము, తెలింగయనఁగాఁ బల్లపు దేశమనియుఁ గళింగ తెలింగములు వాస్తవముగ నొక్కటేదేశమనియు, గొందఱు చెప్పుదురు. కళింగాంధ్రములకు భాషయొక్కటియే యని కుహార్ణ పండితుఁ డభిప్రాయ పడియున్నాఁడు. కలింగదేశపు బౌద్ధగ్రంథముల భాషయు

ఆంధ్రదేశమునకు సంబంధించిన బౌద్ధమత గ్రంథమగు అట్టకథలోని భాషయు నొక్కటియే యయియుండు టీయూహ కాధారము.

గ, గు, ప్రత్యయములు సంస్కృతములోని క ప్రత్యయమునకుఁ బ్రాకృతభాషా వికారములని చెప్పుట కవకాశమున్నది. మాదిగ, గోసగి, ఒడంగి, కోణంగి, పడ్రంగి, మొదలగు శబ్దములలోని ప్రత్యయములు సంస్కృతములోని క, కి, ప్రత్యయ వికారములే. మధ్యపరగణాలలోని తేల్ నదీ ప్రాంతమునుండి వచ్చినవారగుటచే తెలుఁగులను నామము కలిగినదని కొందఱు చెప్పుదురు. తైలికశబ్దభవము తెలుఁగని కొందఱి యభిప్రాయము. తెలివిగలవారు కావున తెలుఁగులను పేరు గలిగినదని కొందఱందురు. తెల్ అను పదము సంస్కృతములోని ధవల, తృప్త,దృప్త మొదలగు శబ్దముల ప్రాకృతవికారము కావచ్చును. ఈ వ్యుత్పత్తులన్నియు నూహామాత్రములు. తెలుఁగుశబ్దము వ్యుత్పత్తినిగూర్చి ఇదమిత్థమని చెప్పుటకు నేటికిఁదగిన యాధారములు లభింపలేదని మాత్రముచెప్పి యింతటితో విరమింపవలసి యున్నది. ఈ విషయమై "జనపదేలుప్; తదశిష్యం సంజ్ఞాప్రమాణత్వాత్." "లుబ్యోగా-ప్రఖ్యానాత్" "యోగప్రమాణేచ తదభావేఽదర్శనంస్యాత్," "ప్రధాన ప్రత్యయార్థవచన మర్థస్యాన్య ప్రమాణత్వాత్," అను పాణినీయ వచనములను స్మరింపవలసియున్నది.

తెనుఁగు భాషకుఁ దమిళదేశమునందు వడుగ, బడగ, యను పేర్లున్నవి. పోర్చుగీసువారు తెనుఁగును బడగేస్ అని పిలుచుచుండిరి. జర్మనులు దానిని వరుగ యనిరి. ఐరోపియనులు తెనుఁగును జెంటూ భాషయని పిలుచుచుండిరి. ఈపదము పోర్చుగీసు శబ్దమగు జెంటియో, (అనఁగా మ్లేచ్ఛుఁడు, క్రైస్తవేతరుఁడు) అనుపదమునకు వికారము.

తెలుఁగునకు సంబంధించిన కొన్నివికార రూపములనుగూర్చి యింతకుఁ ముందుఁ దెలుపఁబడినది. వానికీ క్రింది యుదాహరణములు లింగ్విష్టిక్ సర్వే ఆఫ్ ఇండియా 4-వ సంపుటమునుండి తీసికొనఁబడినవి.

కోంటావుభాష.

ఒక మనిషికి యిద్దఱు పిల్లగాండ్లు వుండిరి. వాండ్లో చిన్నవాడు తండ్రితో అంటాడు, "తండ్రి, యేదో మాలమతది నాకు వచ్చేవలది అది యిర్వు." వెనకవాఁడు పిల్లనికి ధనము పంచి ఇచ్చిండు. వెనక కొన్ని దెవ[illegible]లకు చిన్నపిల్లడు అంత సొమ్ము జేమాజేషి దూరదేశానకు పోయిండు

యింక అక్కడా అవిచారముతో నడ్చి తన సంపత్తు పాడుగొట్టినాడు. తర్వాతా వాఁడు అంతా వెచ్చిసంక ఆ దేశములో లావుకరువు బడది. అందుకు, వానికి కఠినము బడది; అప్పుడు వాఁడు దేశములో ఒక్కమనిషి దగ్గిర పోయి వున్నడు. వాడే తేను వాని పందులు కాపేకొరకు తన చేండ్లోకి తోల్లాడు. అప్పుడు పందులు తినేది పట్టుతో వాడు తన పొట్ట నింపుకోవలె అని వానికి అనిపించింది, యింకా యెవ్వరు వానికి యివ్వలేదు. తర్వాతావాఁడు తెల్వి మీదికివచ్చి అన్నాడు; మాతండ్రి యింట్లో యెందరు సవుకరలకు పుష్కళంగా అన్నం వున్నది, యింకా నేను ఆకలితో చేస్తా. నేను లేశి నా తండ్రి దిక్కుకు పొయ్యేను. వానితో అనెను, "ఓతండ్రి, నేను యీశ్వరుని విరుద్ధం నీముందర పాపం జేసినాను; యిక్కడినుంచి నీ కొడుకును అనేటందుకు నేను యోగ్యుని కాను. నీ ఒక్క నౌకరివానివలె నన్ను వుంచు."

కామాశీభాష.

వక్క మనశికి ఇద్దరు కొడుకులు ఉండుండ్రి. చిన్నోడు తండ్రికి అంటడు "అయ్యా, నా అంతుకు యేమి జిందగి అస్తది అది నాకు ఇయ్యానా." మరి తాను అది ఇద్దర్కి పంచి ఇచ్చిండు. తోడ్యం దినాల్లు కాలే, ఇంతట్లా చిన్నకొడుకు తనది అంత హిస్స జేమాచేసి దూరం దేశంకు యెల్లిపోఇండు. అడ అంత ముల్కు మజోలా యగరకొట్టిండు. యప్పుడు అంత ముల్కు యగర కొట్టిండు అప్పుడు ఆ ఊరల్యాకా పెద్దకాలం పడిండ్యా. అప్పుడు తనకు తిండికి మొతాదు ఆయా. మరలా ఆడు ఆ ఊరల్యా దండ్యోడు దగ్యరపోఇ ఉండ్యా. మరి ఆడు ఆడ్కి తన శేనులా పందులు మేపతనకు తోలిండు. పందులు తినేటి పొట్టు తిని పొట్టనింప తనకు తాను కబుల్ ఆయా గని అది బీ యవ్వరు ఇయ్యరు. యప్పుడు ఆడు సుద్దిమిద అచ్చా. అప్పుడు మనసులం అనకుండ్యా, "నా అయ్యా ఇంట్లా యంతమంది నౌకిర్ చేశి సుకంగా పొట్ట నింపుకుంతరు, ఇంకా నేను ఇడ ఉపాసం సస్తా. నేను ఇప్పుడు లేశి నాతండ్రి దగ్యర పోతా. ఇంక నేను ఆడ్కి అనేను, "అయ్యా, మీదీ వ దేవరుదీ అపరాధీ ఉన్నాను. దానికోసంకి మీకొడకు అనపించే కునతందుకు లాయక్ కాను. నీవు నాకు నౌకరోడు మేరగా ఉంచే" అప్పుడు లేశి తండ్రి దగ్యర్కి పోయా. ఆడ్కి దూరంకెల్లి కొడకు రాంగా తండ్రి సూశా. ఇంక గోశావచ్చి తండ్రి ఉర్కి అల్సుకున్యా. ఇంక ఆడికి ముద్దిచేకున్యా. మరలా కొడుకు తండ్రికి చప్యా, "అయ్యా, నీ ముంగట నేను సామిదీ

...వం చేసినా. గందుగోసంకి ఇప్పుడు మీకొడుకు అనిపించేకుంతనకు నాకు ...గ్గ అ_స్తది." మరలా తండ్రి నౌకర్ గాల్లకు చప్యాకీ, "మంచిబట్టలు తేండ్రి. ఇంక ఈడకి తొడగిపియుండ్రి. ఈడిచేతికి ఉంగ్రం పెట్టుండ్రి, ఇంక ...ల్లకు పావసాలు తొడకుంతనకు ఇయుండ్రి, ఇంక మనము తిని చేసి ఆనం ...ము చే_స్తము, కారణము ఈనా కొడుకు సచ్చి ఇండ్యా, ఆడు ఇపొద్దు లేశి ...చ్చిండు; ఆడు కారి పోఇండ్యా, గని ఇపొద్దునాకు దొర్కుంఞు." మరలా ...ల్లు తా ఆనందము చెయ్య తలగిరి.

దాసరీ భాష.

ఒక్కొడొక్కొడ్ మనిశికె ఇద్దర్ నుగపిలగాళ్లు ఉండ్లి. వాళ్లోన చిన్నాపిలగడు తన తండ్రికె అనె. "తండ్రీ, నీ బడకల్లోన నాకె పచ్చ్యట్టి పాల నాకె ఈ". తండ్రివాళ్లోన తన బదక పంచిఇచ్చె. చిన్నాపిలగడు తన పాల తిస్కొని దూరము నాట్కుపొయ్యి, శినా వద్దల్ ఆవలేదు, అంతట్లోన వాడు శన ఖర్చ్ శేశి తనబదకంతా పాడశేసె. నాడు ఇట్ల శేశిన మంట్కు ఆదేశంలోన పెద్ద్ కరవపడి వానికి ప్యాదర్కుం వచ్చె. వాడు ఆదేశంలోన ఒగ మనిశికి పక్కు చాక్రి జేరే. ఈ మనిశి వాని పందిలి మేపడన్కు తన చేనక తోలే. ఆడా ఆకగ్లోని కళవళిచుటి పంది తినేట పట్టు సుదా తినె కడపు నింపకుతుండె, ఆతె వాన్కు యవళ్లించి ఏమీ చికకుండె. ఇట్ల తొడెం వద్దల్ పాయె; తన ఎనకటి జ్యలమం నెప్పయ్యి వాడు తన మక్సల్లోన అనె, "నాతండ్రి పక్కు ఉండేట చాక్రిమంద్కు కడపు నింశి ఎక్కుయిటంత ఇరి ...మము చికతడి. ఆతె ఈడా నానూత్రన్కు ఆకల్గోని తస్తా. నా లేని నా తండ్రి తక్కు పొయ్యిఅనె, "తండ్రీ నా ద్యావర్ది కర్మం తండ్రీకర్మం కటొక్స్న. నాను నీ పిలగడంటని అనిపిచకోగడ దాన్కు భాగలేదు. నన ఒగ చ్యాక్రి మనిశి తిరశీ నీ పక్కు పెట్కో, "వాడు ఆనించి లేసి తన తండ్రికాడికి వస్తె ...డు తండ్రి దూరంనించి వాని తూసి అంతకరణం పుట్టి ఉ_ర్తపొయ్యి పట ...ని ముద్దాడె. అప్పడ పిలగడు తండ్రికె అనె, "తండ్రీ న ద్యావరముందలా ... ముందలా తప్ప శేస్న, నన నీ పిలగనంట్ పిలవకు. "దీన్కు తండ్రి తన ...క్రీమండ్కు అనె, "మంచిది ఏశెం తెచ్చి నా పిలగన్కు తొడగుడి, ఏలు ...న ఉంగరం ఏయిండి, కాళ్లోన్న చ్యప్పలు ఏయిండి, తినిపిచిదన్కు తయార

శేవిచ్చుండి, మాము తిని సంతోసం ఆతం. ఏమంటె ఈ నా పిలగడు తచ్చిండె, తిరగా జీవవచ్చె? తప్పిచ కోనండె, చిక్కినడు.” దీని ఇని అందర్కి బాగఆయె.

ఈ యాళాకు వాని పెద్ద్‌పిలగడు చ్యాన్లాఉండె. వాడు ఇంట్లిపక్క వచినప్పు వాన్కి పాడ ఎడ్డిచోలి బట్టెడ్డి ఇనవచ్చె. వాడు చాక్రొల్యోన ఒగనిపిల్చి, “ఏయ్‌నడచింది”? అంటా అడిగె. దాన్కివాడు, “నీ తమ్మ,” వచినాడు? వాడు బాగ వచ్చి పట్టే కారణమ్ నీతండ్రి తినిపిచినాడుడు అంటా చెప్పె. దీని ఇని వాని పెద్ద్‌పిలగడు కోపమెయ్యి నోన్కి పాకపాయె. దానించి వన తండ్రి బేల్కి వచ్చినోన్కి దాఅంటని వాన్కి శన చపకోని, దాన్కి వాడు తనతండ్రికె అనె, “నా ఇన్నొడ్డల్లాకా నీ చాక్రీశేసి ఎప్పడూ నీమాట మీరలేదు. ఎయినగనీ నా గెణేకాళ్ల కూడపకోని తినిపిచిడదన్కి నివ్వు నాకు ఎప్పడూ ఒగమ్యాకుసుదా ఈయక్‌పోతివి. ఆతె లంజెల్ కాల్ సోబతీ కూడి నీ జింజిగెంత మింగెనంత్ ఈ నీ పిలగడు ఇంటకూ వచిన మంట్కి నివ్వు వానించి తినిపిచినావు.” తండ్రి పిలగన్కి అనె, “నివ్వు పగ లెల్లానా పక్కుంటావు. నాత ఉండడంత నీదె తచ్చిని నీతమ్ముడు, మళ్లా జీవంత డాసె? తప్పిచ్కి పోయినోడు చికినడు, అంటని మాము సంతోసం ఏడ్డి మంచిది. ఉండది.

బేరాదీ భాష-1.

ఒకనికొకనికి గిరెస్తనక్ ఉద్రుపటి బిడ్ల్ ఉండ్రి. వర్దానాన్ సణ్ణ్, కొడక్ తన్ ఐకె అందె, “అయ్యా, నీ జిందిగినాన్ నాకివసన్ పాల్ ఈయి,’ అంటండె. అయి వర్దానాన్ తన్ బదక్ పంచిశిదె. సణ్ణ్ కొడక్ తన్ పాల్ చికోని దూర్ రాజనక్‌పోయి బాళ్ నాడ్ల్ అగ్గల్యా. హంత్నాన్ వాడు దుందుకేశి తన్ బదుక్తేల్ హాళ్‌కేశడి. వాడు హిళ్ళ్ కేశడిపైని ఆదేసనాన్ పెద్ద్ బరపడి వనికె బడతక్ వశా. వాడు ఆ దేసనాన్ బకన్ బల్లి చాక్రి ఇచ్చి. ఈ గిరెస్త్ వాంత్ పందల్ మేబసగ్ తన్ సేనక్ అంపిశిడె. అంద్ సర గనుటి కళసళస్తి పంది తాగ్‌హంతాది పోట్టోసుద్దై తిని బళ్ళ్ నిప్పికోతుడతె. అగితేక్ వానికె యార్నుటి ఏమీశిక్కగల్యా. హిళ్ళ్‌కొంత్ యాళేమపోయి ఎనక్ అగింది నెనపగి వాడు తన్ మనసనాన్ అండె, “మాయయ్యా హెంతోచాకర వర్కె బళ్ళ్ నిప్పి సాలగనంత్ అన్నం శిక్కాయి, అగి హింద్ నానటూ సగరి సస్తాన్. నాను లేశి మాఅయ్య బల్లి పోయి, అయ్యా, నా దేవరదు పాపం అయ్యేన్ పాపం కట్టికోడాన్. నాను నీ కొడక్

అనిబేటలనుకోగ చలూ లేదు. నత్తొ బక్ అళోక్కడక్ తతె నీ బల్లి పెట్టకో."
అరటు అందుటి లేశి తన్ అయ్యా బల్లి వసినావద్, అయ్యా వాంత్ దూర్నుటి సూడి పిరితివశి పారిపోయి పటికోని ముద్దిశిడి. అవడ్ కొడక్ అయ్యాక్ అండె, "అయ్యా, నాను దేవర్ బల్లి నీ బల్లి తప్పుకేశుడతె. నత్తొ నీ కొడక్ అంట బడరొద్ద్". దినికె అయ్యి తన్ చాకరికె అండె, "చలు పోశాక్ తెశి నా కొడక్కు పెడస్, బొట్టనాక్ ఉంగరం యయ్యి, కాలాన్ శెప్పల్ పెడస్, ఊటమ్ తయారంకేబ్స్. నాము తిగి సంతోసగదమ్. యాలంటేన్ ఈ నన్ కొడక్ సశుడ్డె, మర్కళి జీమగడాడ్? తెపిసికోడాడు, శిక్కిడి" దీత ఆలిసి ఎల్లారు సంతోసం అగిరి.

ఈ యాలేమ వన్ పెద్ద్ కొడక్ శేనాన్ ఉడ్డి. వాడు గుడస్ బల్లి వశినావడ్ వానికి పాట్లా కున్సందా ఇనివశ్యా. వాడు ఆ చాకరినాన్ బకంత్ బదరి, "ఇదేమ్ అగ్గడాయి"? దాత్ అడిగితి. దానికె వాడు అండె, "నీ తమ్మడ్ బస్డాడ్. వాడా చలూనాన్ ముట్టిందికారణమూ మీ యయ్యి ఊటమ్ కేబస్డాడ్", అంట్ శెప్పిడి. దీత్ అడిగి ఆ పెద్ద్కొడక్ శిట్ట్కేశి నోనికె పోకయిడి. దన్నుటి వారయ్యి ఎలికివశి, "నోనికెదా," అంట్ వానికె బాళం శెప్పికోడి. దానికె వాడా తన్ ఐకె అండె, "నా ఇన్ని వరసల్ తన్కానీ చాకరి కేశి యండూ నీ మాత్ మీర్కగతి. ఇంతూనాను నా గెణేలు కూడికొని ఊటమ్ కేబసగ్ నివ్వ ఎండూనాకె బక్కమక్ సుద్దె ఇస కగతి కాదు. అగితేన్ సూళిగార్ సోబతి పట్టి నీ బదుక్ తెల్ల నుంగినంటా ఈ నీ కొడక్ గుడస్కవశిన్ బారక్ నివ్వవాన్ కడిశింద్ ఊటమ్కే బస్డ.' అయ్యి కొడక్ అండె, "నివ్వపోగలెల్లా నా హింమాల్ ఉడతావు. నా బల్లి ఉణ్ణిదెల్లా నీదే. సశిన్వాడ్ నీతమ్మడ్, తిరిగి జీమగడాడ్? తెపిసుకోని పోని వాడ్, శిక్డాడ్, అంట్ నాము సంతోస్ అగతెమె పాడు ఉడాయి."

బేరాది. 2.

చండుకోలాట్.

రంగంత్ హుడిగేడ్ గోవిందనక్ శపకాడ్, "గోవిందా, రేవు ఆవక్కె ఉసల్ బైల్లాన్ చండుకోలాట్-ఆడగ్ బాళం హుడిగేల్ పోడార్. నాను ఆకడెగె. పోతాను. నివ్వ వస్తావు కాద్?"

గోవింద్:—"హాంద్, అగితేన్ మాయవ్వ గుడసాన్ లేదు. దాన్ అపణి ల్యాక్ హెళ్ళ బత్తు? అది గడసక్ వశిన్ బళక్ నాను అడిగి ఒస్తాన్. అవ్వ ఎలికె పోనావక్, "గుడస్ తిడిసీ వక్కడూ పోవద్ద్" అంట్ నాకె అపణి కేసడాయి."



రంగ్ :— మీా యవ్వ్ యాతడ్ బస్తాడు [illegible] హాద్దర్. అంద్ ఆట్ ఒళేబార [illegible] చేయుదు ? నాను అవడ్ [illegible] అగితేక [illegible] నవ్ ఒదర్'' అంటు నివ్వ్ మున్నా [illegible] బదళగ్ ఓస్తి ? నీకి ఒసంద్ మవసా ల్యాకు [illegible] హాతాను.''

గోవింద్:—'' రంగా, నివ్వ హిళ్ళ్ కే సంద్ [illegible] ? ఖరా నిచ్, మా యవ్వ ఇవ్రుక్ ఒసక్.''

రంగ్:—'' మీా యవ్వ్ ఎంద్ పాడాయి ? ''

గోవింద్:—'' మా సినవ్వ్ కూత్ర మెయనాన్ చలూలేదు ? దాన్ కాజా డస్ పోడాయి.''

రంగ్:—'' హాళ్లగితేన్ ఆడేమ్ లగ్గ్ బస్తాయి ? అందునాల్ గళగలా కున ర్బడి, దక్ పైని వసన్ ? దన్నుటి నివ్వ కునర్బదు, నాను పోతాను. ఈపార్ద్ ఆట్ ఒళె చమత్ అగతాయి.''

ఆర్య భాషలు.

---

1. ఇండో యూరోపియను భాషలీ క్రిందివిధముగఁ
పాశ్చాత్య పండితులచే విభజింపఁ బడియున్నవి.

1. ఇండో ఐరేనియను శాఖ.
2. ఆర్మేనిక్ శాఖ.
3. బాల్టిక్ - స్లావిక్ శాఖ.
4. ఆల్బేనియన్ శాఖ.
5. హెల్లెనిక్ శాఖ.
6. ఇటాలిక్ శాఖ.
7. కెల్టిక్ శాఖ.
8. జర్మానిక్ లేక ట్యూటోనిక్ శాఖ.

ఈ శాఖలలో మొదటిదగు ఇండో - ఐరేనియను, లేక ఆర్యశాఖకు సంబంధించిన భాషలు మనకు ముఖ్యములైనవి. ద్రావిడభాష ఆర్యభాషలతో సంబం[illegible] ప్రాయము నిరూపింపవలసియున్నది కావున వానిని గూర్చి యిచట ముచ్చటించుట యావశ్యకమగుచున్నది.

2. ఆర్యభాషల శాఖోపశాఖల నీ క్రిందివిధముగాఁ బండితులు నిరూపించి యున్నారు.

i. ఇండికు, ఇండియను, లేక ఇండో - ఆర్యభాషలు:—వేదభాష, సంస్కృతము, ప్రాచీన ప్రాకృత శాసనములలోని ప్రాకృతభాషలు, పాలి, పూర్వవాఙ్మయ గ్రథితములైన ప్రాకృతభాషలు, అపభ్రంశభాషలు, నేటి యార్యభాషలు, ఎళు, లేక, ప్రాచీన సింహళభాష, ఆధునిక సింహళభాష, ఆర్మీనియా, సిరియా, తుర్కీ, యూరోపు దేశములలోని జిప్సీభాషలు, ఈ వర్గములలో చేరినవి.

ii. దర్దికు, లేక పిశాచభాషలు, (అ) కాఫిర్-బాష్గలి, వై - గలా; వసీ - వెరి, లేక, ప్రెసున్; కలష, గవర్‌బతి; పషై. (ఆ) ఖో - వార్, లేక, చిత్రాలీ. (ఇ) షిణ; కోహిస్తాని, కాశ్మీరీ; - యనుభాష లీ వర్గములోనివి

iii. ఐరేనియను భాషలు; ఇవి యీ గ్రంథపట్టికలో చూపఁబడినవి.

3. దర్దికభాష లిండో - ఆర్యవర్గమునకుఁ జెందినవి కావున కాని యివి పైశాచీభాష లగుటచే ప్రాకృతభాషాచరిత్ర సంబంధము కలదని స్మరింపక తప్పదు. ఇవి కాశ్మీర దేశమునందును, కాశ్మీరమునకు ఉత్తర, వాయవ్య భాగములందనగా దర్దిస్థానము, చిత్రాల్, కాఫిర్‌స్థానములందు వాడుకలో నున్నవి. ఈభాషల మూలము ఇండో - ఆర్యభాషలగు లహందీ, సింధీ, మున్నగుభాషలు కొంత వికారమును పొందినవి. ఈ భాషల నిప్పుడిరువదిలక్షల జనులుమాత్రము మాట్లాడుచున్నారు. ఇందు కాశ్మీర భాషను మాట్లాడువారి సంఖ్యయే పదలక్షలున్నది. కాశ్మీరభాషదప్ప తక్కిన దర్దిక భాషలందు వాఙ్మయములేదు. పందొమ్మిదవ శతాబ్దము వఱకుగూడ నీభాషలు లిఖితరూపము నొందలేదు. కావున నీ భాషల ప్రాచీనరూపము దెలిసికొన వీలుకాకున్నది. ప్రాచీనకాలమునుండియు రాజకీయవిషయము లందును విజ్ఞానవిషయములందును కాశ్మీరమునకును నార్యప్రదేశములకును పరస్పర సంబంధమున్నది. కాని తక్కిన దర్దికభాషలుగల ప్రదేశములు పర్వతాక్రాంతములయి, చేర వీలులేకుండుటచే నందలి వారి భాషలు సంస్కృతముతోడను ప్రాకృతభాషలతోడను సంబంధము లేక నిలిచినవి. ప్రాచీన కాశ్మీరభాషయందు గ్రంథములు వెలువడినవి. గుణాఢ్యుఁడు రచించిన బృహత్కథ ప్రాచీన కాశ్మీరభాషయందు రచింపఁబడినదేమోయని యొకరూహించుచున్నారు. ఈగ్రంథ మాంధ్రరాజగు శాతవాహనుని యాస్థానమున వెలువడినదను ప్రతీతి యుండుటచే నీ యూహ సరియైనదిగాఁ దోఁపదు.

ఇండో - ఐరేనియను.


(ఆర్యభాషలు)
ఇరేనియను.
దర్దికు.
ఇండికు.
పెర్సికువర్గము.
అవస్తికు.
సిధికువర్గము.
తూర్పు ఐరేనియను
ప్రాచీన పెర్షియను.
?
?
మధ్యకాలపు పెర్షియను (పహ్లావి.)
కేల్డియో పహ్లావి.
సోగ్దియను
ఓసెటికు
యఘ్నోబి
ఘల్చభాషలు
కుర్దు భాషలు.
ఆధునిక పెర్షియను.
ఉత్తర, మధ్యపెర్షియను భాషలు.
ఆర్మూరీ బుర్గిస్తా.
పష్టో.
బలోచీ.

4. పైశాచ భాషలనుగూర్చి యెక్కువగా డాక్టరు గ్రియర్సన్‌గారు పరిశోధనములు గావించిరి. వారి యభిప్రాయములు "ది పిశాచ లాంగ్వేజెస్ ఆఫ్ నార్త్ వెస్టెర్న్ ఇండియా' (The Pisaca Languages of North-Western India)" అను గ్రంథమున వివరింపఁబడియున్నవి వాని సారాంశముమాత్ర మీక్రింద నీయఁబడినది.

రషియాదేశమునకు దక్షిణముననున్న మైదానములలో నిండో-యూరోపియను భాషలను మాట్లాడువారి పూర్వికు లార్యులనుండి విడఁబడిన ప్రదేశము 'ఖివ'యను పచ్చిక బయలని పరిశోధకులు విశ్వసించుచున్నారు. ఇచ్చట ఐరేనియనులకును, ఇండో-ఆర్యులకును పూర్వికులగు జాతివా రార్యభాషయను నొకభాషను చరిత్రకాలమునకుఁ బూర్వము మాట్లాడుచుండిరి వా రక్కడనుండి బయలువెడలి, ఆక్సను, జక్సార్టెసు నదులమార్గము ననుసరించి ఖోఖందు, బదక్షను పీ భూములఁ జేరిరి. అచ్చట వారిలోఁ గొందఱు తక్కినవారినుండి విడఁబడి, దక్షిణమార్గమును బట్టి, హిందూకుష్పర్వతముల కనుమల మీదుగాఁ గాబూలు నదీప్రదేశమును జొచ్చిరి. అటనుండి వారు ఇండియాదేశపు మైదానములలోనికి వ్యాపించిరి. వీరే నేటి ఇండో - ఆర్యుల పూర్వికులు. ఆ కాలమున వారికి సామాన్యమగు నార్యభాషకుఁ గొన్ని ప్రత్యేక లక్షణములుండెను కాలక్రమమున నవి నేటి ఇండో - ఆర్యభాషా లక్షణములుగఁ బరిణమించెను.

హిందూకుష్పర్వతముల కుత్తరమున నిలిచిపోయి, కాబూలునదీ ప్రాంతములకు వలసపోవని యార్యులు తూర్పునకును పడమటికిని వ్యాపించిరి తూర్పునకుఁ బోయినవారు పామీరు పర్వతముల నాక్రమించిరి వీ రిప్పుడు ఘల్చహ భాషలను మాట్లాడుచున్నారు. పశ్చిమముగఁ బోయినవారు మెర్వ్, పెర్షియా, బెలూచిస్థానముల నాక్రమించిరి. నేఁడు వారి సంతతివారు ఘల్చహ భాషలతో సంబంధించిన ఐరేనియను భాషలను మాట్లాడుచున్నారు. వీరు విడిపోవుచు, ఇండియావంకకు బయలుదేరినప్పు డార్యులందఱు నొక్కటే భాషను మాట్లాడుచుండిరి. కాని ఐరేనియనులభాష తరువాతికాలమున వేరు మార్గమున పరిణామము నొందెను. కావుననే పామీరు పర్వతములందును పెర్షియాదేశమునందును మాట్లాడు భాషలకును, ఇండియాదేశపు ఆర్యభాషలకును జాల వ్యత్యాసము గలిగినది. ఐరేనియను భాషలు ప్రాచీనార్యభాషనుండి తిన్నగఁ బరిణమించినవిగను, ఇండో-ఆర్యభాషలు దానినుండి విడఁబడి ప్రత్యేక పరిణామము నొందిన శాఖగను తలంపవచ్చును.

ఈ దర్దికు, లేక పిశాచ భాషలకుఁ జాల ప్రత్యేక లక్షణములున్నవి. కొన్ని విషయములం దవి ఇండో - ఆర్యభాషలను బోలియున్నవి. తకారము

రేఫముగను, త్మయను సంయుక్తాక్షరము తకారముగను మాఱుటయు, సంయుక్తాక్షరము దాని సంయుక్తతను బాసినపిదప దాని వెనుకనున్న హ్రస్వాచ్చు అట్లే నిలచి యుండుటయు వాని ప్రత్యేక లక్షణములలోఁ జేరినవి. ఐరేనియను భాషలలో 'స్మ' యనునది 'హ్మ' గా మాఱఁగా నార్యభాషలయందు 'స్మ' గానే నిలచిపోయినది. ఈపిశాచభాషలు ఐరేనియను భాషయొక్కగాని ఇండో-ఆర్యభాషల యొక్కగాని సంపూర్ణ లక్షణములు లేవు. కావున నవి ప్రాచీనార్య భాషనుండి విడఁబడినాంటికి ఇండో-ఆర్యభాషలు ప్రత్యేకముగ విడియుండెననియు, ప్రాచీనార్యభాష యప్పటికే నైరేనియను భాషామార్గమునఁ బరిణామము నొందెనందుచేఁ గాని యా పరిణామము నైరేనియను భాషాలక్షణములన్నియుఁ గలుగునంతవఱకుఁ జరుగలేదనియు నిండో-ఆర్యులు కాబూలు నదీ ప్రాంతములకు బయలుదేఱకపూర్వముండిన భాషాలక్షణములఁ గొన్నిటిని నిలుపుకొని యుండెననియు నూహింపవలసి యున్నది. ఆ కాలాఁ దొల్లింటి యార్యభాషనుండి ఇండో-ఆర్యభాషలు వేఱుపడి విడిపోయెను. మఱి కొంతకాలమునకు దర్దికభాషలు ప్రత్యేకమైనవి. ఈ రీతి యార్యభాషయే తిన్నగఁ బరిణామము నొందుచు నైరేనియను భాషయైనది.

ఇండో-ఆర్యులు హిందూకుష్పర్వతములను పశ్చిమోత్తర కనుమలద్వారా దాఁటిరి. కాబూలు నదీమార్గమున వా రిండియాలోనికిఁ బ్రవేశించునప్పు డిప్పటి చిత్రాల్, గిల్గిత్ అను దేశములు, అనఁగా దర్దిస్థానము వారికెడమ ప్రక్కనుండెను. హిందూకుష్పర్వతముల మీఁదుగఁ జిత్రాలు దేశమునకు ఉత్తరమున పామీరు పర్వతము లున్నవి. ఈ ప్రాంతమునందే ఘల్చా భాషలున్నవి. దర్దిక్ భాషలన్ని ఐరేనియను లక్షణములన్నియు ఘల్చా భాషలను గలవు. ఈ ఐరేనియను ఘల్చా భాషలను ఇండో-ఆర్యభాషలకు సమానములగు లక్షణములు కొన్ని ఐరేనియను భాషయందు గానరావు, కావున దర్దిక్ జాతులవారి పూర్వీకులు 'దోర' మొదలగు కనుమలద్వారా నేటి తమ వాసస్థానమునఁ జేరిరని యూహింపవలసి యున్నది.

ఇట్లు దర్దిక్ జాతులవారు నేటి తమ పర్వత వాసస్థానమును జేరిన తరువాత వారిభాష సొంత మార్గమున మాఱుచు ఇండో-ఆర్య, ఐరేనియను భాషలకు విలక్షణమైన రూపమును బొందెను. వారిదేశము పర్వతాక్రాంతమై ఫలవంతము కాకపోవుటచే దానినెవ్వరును జొరకయుండిరి. క్రీస్తుపూర్వము 327 వ సంవత్సరమున నలెగ్జాండరు, క్రీస్తుశకము 1398 వ సంవత్సరమున తైమూరును తమసైన్యములతో నీదేశము మీఁదుగ నిండియాకుఁ బోయినప్పుడు తప్ప మఱి యెవ్వరును వీరిజోలికి పోయినవారు లేకుండిరి. ఇండియా దేశములోని ప్రాకృతభాషలు శీఘ్రముగ మాఱుచుఁ గ్రొత్త

రూపములను బొందుచుండఁ బైశాచీభాష తన లక్షణముల వీడకుండుట యాశ్చర్యకరముగ నున్నది. వేదములలోఁ దప్ప నిండియాదేశములో మఱి యెచ్చటను గానరాని కొన్నిశబ్దములు నేఁటి పైశాచీ భాషలయందు చెక్కు-చెదరక నిలిచి యున్నవి.

పిశాచజాతులవారు సింధునదీమార్గమున నేఁటి సింధుదేశము వఱకును వ్యాపించినట్లు తెలియు చున్నది. అశోకచక్రవర్తి వ్రాయించిన శిలాశాసనము లాయాప్రాంతముల వ్యవహారమునందున్న భాషయందున్నవి. నేఁటి యూసుఫ్‌జాయి దేశమునందలి షాబాజుగఢీ యొద్దనున్న యశోకుని శాసనములందలి భాష పైశాచీభాషా రూపమును బ్రకటించు చున్నది.

5. ఇక నిండియాదేశమును బ్రవేశించిన ఇండో-ఆర్యభాషల చరిత్రమును గమనింతము. ఈభాషాస్వరూపము మనకు వేదములనుండి స్పష్టపడు చున్నది. వేదమంత్రములన్నియు నొక్కచోటే ప్రదేశమున రచింపఁ బడినవి కావు. ఆఫ్ఘనిస్థానమునుండి యమునానదీ తీరమువఱకును గల ప్రదేశము నందవి రచింపఁ బడుచు వచ్చినవని పరిశోధకుల యభిప్రాయము.

ఆర్యులందఱు నొక్కసారిగ భరతవర్షమునఁ బ్రవేశింపక తెర తెరలుగా వచ్చినట్లు తెలియుచున్నది. వీరిలో మధ్యదేశమునందలి యార్యులు వింధ్య పర్వతమువఱకును వ్యాపించిరి. ఈ మధ్యదేశమునందలి యార్యభాషలన్నియు నొక్కటే లక్షణమును గలిగి యున్నవి. ఈ మధ్యదేశము చుట్టును మఱికొన్ని ప్రాకృతభాష లావరించుకొని యున్నవి. మధ్యదేశ భాషలకును వానిని చుట్టుకొనియున్న భాషలకును కొన్నిముఖ్యములగు భేదము లున్నవి మధ్యదేశభాషలయందు శషస లు, సకారముగా మాఱినవి. చుట్టునున్న భాషలను మాట్లాడువారు సకారమును బలుకలేరు. సకార మీ భాషలలోఁ గొన్నిటియందు షకారముగను, గొన్నిటియందు హకారముగను మాఱినవి. మధ్యదేశీయభాషలలో సంస్కృతములోని సుప్పులు లోపించి, ఆ ప్రత్యయముల స్థానమున వేరుశబ్దములే యుపయోగింపఁ బడుచున్నవి. ఈ శబ్దములు తమప్రత్యేక శబ్దత్వమును విడనాడి కేవల ప్రత్యయములుగ మాఱలేదు. చుట్టునున్న భాషలయందుగూడ నిట్లే సుప్ప్రత్యయములు లోపించి, వాని స్థానమునఁ బ్రత్యేకశబ్దములు వాడుకలోనికి వచ్చినను, ఆశబ్దములు తిరిగి ప్రత్యయములుగఁ బరిణమించుట సంభవించినది.

తిఙ్ విషయమునగూడ నీరెండు వర్గముల భాషలకును ముఖ్యములయిన భేదములు గలవు. ప్రాచీన సంస్కృతములోని లఙ్ రూపములు లోపించినవి. సాధారణముగ క్రియల లడ్రూపములు వేర్వేరుభాషలయం దర్థభేదమును బొందినను నిలచియున్నవి. పూర్వకాలపు లుట్ లృట్ రూపములు

కొన్నికొన్ని భాషలయందు మాత్రము మిగిలినవి. 'భవిష్యతి' అనుటకుఁ గొన్ని భాషలలో 'భవితవ్యం' అను రూపము రూఢిగ నిలిచినది. అట్లె 'అగచ్ఛత్' అను లజ్ రూపమునకు బదులు 'గతః' అను రూపమే వాడుకలోనికి వచ్చినది. 'అహం అగచ్ఛం' అనుటకు బదులు 'మయాగతం' అని వాడవచ్చును. అప్పుడు 'గతం' అనుదానితో నెట్టి తృతీయారూపమును వాడినను అదిమాత్రము మాఱదు. 'తేనగతం' 'తయాగతం' 'జనైర్గతం' అని యీరీతిగా వాడుకొన వచ్చును. లేదా 'మే' మొదలగు ప్రత్యయములనైన నీసందర్భమున వాడుకొన వచ్చును. ఇట్టి ప్రత్యయములు పూర్వశబ్దములతో సమసించి ప్రత్యేకింపవీలు లేక యుండును. అందుచేత మూఁడు పురుషములందును వేర్వేరు క్రియా రూపము లేర్పడును. మధ్యదేశీయ ప్రాకృతభాషలలోఁ గ్రియారూపములకు మాఱుగ క్రియాజన్యవిశేషణములే మూఁడు పురుషములందును నెట్టిమార్పులును లేక వాడబడుచుండ వానికి చుట్టునుండు ప్రాకృతభాషలలో పురుషమునుబట్టియు వచనమునుబట్టియుఁ గ్రియారూపములు మాఱుచుండును.

ఈ లక్షణభేదముల ననుసరించి ఉత్తరహిందూస్థానభాష లీ క్రింది రీతిగా వర్గీకరింపఁ బడినవి.

(అ) బయటి అంతశ్శాఖ.

I. వాయవ్య వర్గము.

1. లహందా
2. సింధి.

II. దాక్షిణాత్య వర్గము.

3. మరాఠీ

III. ప్రాచ్యవర్గము.

4. ఒఱియా
5. బిహారీ
6. బంగాలీ
7. అస్సామీ

(ఆ) మధ్యాంతశ్శాఖ.

IV. మధ్యదేశీయ వర్గము.

8. పూర్వహిందీ

(ఇ) లోపలి యంతశ్శాఖ.

V. మధ్య వర్గము.

9. పడమటి హిందీ
10. పంజాబీ
11. గుజేరాతీ
12. భీలీ
13. ఖాన్‌దేశీ
14. రాజస్థానీ

VI. పహాటీ వర్గము.

15. తూర్పు పహాటీ లేక నైపాలీ
16. మధ్యపహాటీ
17. పడమటి పహాటీ.

6. ఋగ్వేదభాష వాడుకభాషగా నుండెను. అదియును దానికిసంబంధించిన తక్కిన వాడుకభాషలును బరిణామము నొందుచువచ్చెను. అందొకటి సంస్కృతభాషగ వైయాకరణులచే స్థిరత్వమునొందెను. తక్కినభాషలు మాఱుచునేయుండెను. ఆభాషలు ప్రాకృతమనుపేర వ్యవహరింపఁబడుచుండెను. వైదికప్రాకృతములకు ప్రాథమిక ప్రాకృతములనియు, వీనినుండి తఱువాత నేర్పడిన ప్రాకృతములకు ద్వైతీయ ప్రాకృతములనియు, వానినుండి పరిణమించిన నేఁటి యార్యభాషలకుఁ దార్తీయ ప్రాకృతములనియు సంజ్ఞలను పరిశోధకులిచ్చియున్నారు. ప్రాథమిక ప్రాకృతములందు సుప్తిఙ్విధానము సంపూర్ణముగనుండెను. ఉచ్చారణకాఠిన్యముగల సంయుక్తాక్షరములు ప్రచారములోనుండెను. ద్వైతీయావస్థలో సుప్తిఙ్విధానము నిలిచియున్నను ఐ ఔలును కఠినసంయుక్తాక్షరములును లోపించినవి. పదమధ్యములందు హల్లులే లోపించి కేవలమచ్చులే నిలిచియుండుట సంభవించినది. ఇందువలన తార్తీయావస్థయందీయచ్చులు కలిసి వేఱురూపములను బొందుటయో, వానిమధ్యమునఁ గ్రొత్తహల్లులు చేరుటయో సంభవించినది. సుప్తిఙ్ ప్రత్యయములు లోపించినవి. క్రొత్తసంయుక్తాక్షరము లేర్పడినవి.

పాలిభాష ద్వైతీయావస్థకుఁ జెందినది. బౌద్ధమతగ్రంథము లీభాషయందు వ్రాయఁబడినవి. ఈభాష గ్రాంథికము కాఁగానే స్థిరరూపమును బొందెను. కాని వ్యావహారిక ప్రాకృతము లింకను మాఱుచునే వచ్చెను. ఈ ప్రాకృతములుకూడ కొలఁదికాలములో గ్రంథస్థములయ్యెను. కాని పండితుల చేతులలోఁబడి యీప్రాకృతములు సంస్కారమునుబొంద నారంభిం

చెను. కావున గ్రంథస్థ ప్రాకృతము లెంతవఱకు వ్యవహారరూపక భాష కుదాహరణములో జెప్పవీలులేదు. కాని అశోకుని శాసనములవలనను నితరాధారములవలనను నీప్రాకృతములందు ప్రాచ్యప్రతీచ్య భేదములు రెండుండెనని చెప్పనగును శౌరసేనీభాష ప్రతీచ్యప్రాకృతము. మాగధీభాష ప్రాచ్య ప్రాకృతము. ఈరెండిటికిని మధ్యమున నుభయలక్షణసహితయయిన యర్ధమాగధీభాష యొకటియుండెను. జైనమతకర్తయగు మహావీరుఁ డుపయోగించిన భాష యిదియే. జైనగ్రంథము లీభాషయందే వ్రాయఁబడియున్నవి. ఈ యర్ధమాగధీభాషకు సంబంధించి ప్రతీచ్యభాషాలక్షణములకంటె ప్రాచ్యభాషాలక్షణములనే యెక్కువగాఁ గలిగియుండినభాష మాహారాష్ట్రీభాష. ప్రాకృతకవిత్వ మీభాషలో నెక్కువగ వెలువడినది.

సంస్కృతము వైయాకరణుల మూలమున స్థిరపడినట్లే, ప్రాకృతములు గూడ గ్రంథస్థములును లక్షణసిబద్ధములునై స్థిరత్వమునుబొందెను. కాని, వ్యావహారిక ప్రాకృతములు పరిణామము నొందుచునే యుండెను. ఈప్రాకృతములందాయా దేశముల శబ్దజాలము చేరుచు దేశ్యపదములసంఖ్య నానాఁటికిని బ్రాకృతములందు హెచ్చు కాఁజొచ్చెను ఈరీతిగఁ గొన్ని యపభ్రంశ భాష లేర్పడెను. ఈ భాషలలో నాగరాపభ్రంశమను భాషయందు గ్రంథములు వెలువడఁజొచ్చెను. ఇట్లపభ్రంశభాషలయందే గ్రాంథిక వ్యావహారిక భేదములుకలిగెను. వ్యావహారికాపభ్రంశములు మాఱుచు వేర్వేఱు ప్రాకృతములుగ నేర్పడెను. సింధునదీ దక్షిణప్రాంతముల వాడుకలోనుండిన యపభ్రంశమునకు 'వ్రాచడ'మని పేరు. దీనినుండియే నేటి సింధీ, లహందా భాషలు పుట్టినవి. వీనిలోఁ బైశాచభాషాసంపర్కముగూడఁ గలిగెను. నర్మదానదిక దక్షిణమున నరేబియాసముద్రమునుండి యొరిస్సావఱకును వైదర్భ లేక దాక్షిణాత్యాపభ్రంశభాష యుండెను ఈదేశమునకు మహారాష్ట్రమని పేరు. ఈ దేశమందలి యపభ్రంశమును నితరాపభ్రంశమును నేటి మరాఠీభాషకు మూలములు దాక్షిణాత్యాపభ్రంశమునకుఁ దూర్పుగ బంగాళాఖాతమువఱకును నౌత్కల లేక యౌఢ్రాపభ్రంశముండెను. దానినుండియే నేటి ఒఱియాభాష జనించినది. ఔఢ్రభాష కుత్తరముగ కాశీవఱకును మగధాపభ్రంశముండెను. దీనినుండియే నేటి బిహారీభాష పుట్టినది. బిహారీభాషాంతర్భేదమైన 'మగహ'భాష పూర్వపు మాగధీభాషను స్మరింపఁజేయుచున్నది. మాగధీభాషకుఁ దూర్పుగఁ బ్రాచ్యాపభ్రంశముండెను. ఇది నేటి బంగాలీభాషకు మూలము. ఈభాషయే యుత్తరముగ వ్యాపించి నేటి యస్సామీభాషగాఁ బరిణమించినది. అర్ధమాగధికి సంబంధించిన యపభ్రంశమునుండి నేటి తూర్పుహిందీభాష కలిగినది. ఇంతకుముందు పేర్కొనిన

నాగరాపభ్రంశమునుండి గుజరాతీభాష యేర్పడినది. ఈ యపభ్రంశభాషయే యింకను వ్యాపించి శౌరసేనాపభ్రంశముగఁ బరిణమించి నేఁటి పశ్చిమ హిందీ భాష యయినది. దీనితో సంబంధించిన దే'శాక్క'యను నపభ్రంశమును నుప-నాగరాపభ్రంశమును నయియున్నవి. ఇవి పంజాబుదేశములోని మాండలిక భాషలకు మాతృకలయినవి. ఆవంత్యాపభ్రంశము దీనివికారమే. దీనినుండియే నేఁటి రాజస్థానీభాష కలిగినది.

ఇఁక నుత్తరదేశీయ భాషావర్గమునకు సంబంధించిన ప్రాకృతాపభ్రంశ భాషలు పేర్కొనఁదగిన వెవ్వియులేవు. ఇక్కడి జనుల పూర్వికులు టిబెటో-బర్మను జాతులవారు. వీరికిని నార్యజాతులవారికిని సమ్మేళనము కలిగెను. అటుపిమ్మట పిశాచ లేక దర్దికు జాతులవా రాదేశమునఁ బ్రవేశించిరి. మధ్యాసియానుండి గూర్జరులొక యార్యభాషతోఁ బ్రవేశించిరి. అటుపిమ్మట రాజపుత్రస్థానమునుండి కొందఱందుచేరిరి. కావున నిచ్చటి భాషలు మిక్కిలి సంకరములై యుండుట సంభవించినది. రాజపుత్రస్థానమునుండి వచ్చినవారి భాషాలక్షణము లెక్కువగా నుండుటచే నిచ్చటి భాష కావంత్యాపభ్రంశము మూలమని చెప్పవచ్చును.

పైని వివరించిన ప్రాకృతభాషలయొక్కయు నేఁడార్యభాషలుగా గ్రహింపఁబడుచున్న వానియొక్కయు సంబంధ మీప్రక్కపట్టికయందు చూపఁబడినది.

ద్రావిడభాషలు.

దక్షిణ యిండియాదేశమందలి ముఖ్యభాషలన్నియు ద్రావిడభాషా కుటుంబమునఁ జేరినవి. ఈ భాషలను మాట్లాడువారిసంఖ్య యించుమించు 570 లక్షలు.

ద్రవిడమనునది సంస్కృతపదమనియు దానినుండి ద్రమిడ, తిరమిడ, ద్రమిళ, దమిళ, తమిట్, తమిళ్, శబ్దములు పుట్టినవనియుఁ గొందఱభిప్రాయ పడుచున్నారు. మఱికొందఱు పాలిభాషయందు వ్రాయబడిన మహావంశమను గ్రంథమునందు దమిళశబ్దము కాన్పించుటచేఁ దానిని సంస్కృతీకరించి ద్రమిళ, ద్రవిడ శబ్దములుగా మార్చిరనియుఁ దమిళశబ్దమునుండియే తమిళము అను పదముకలిగినది కాని యది ద్రవిడశబ్దభవము కాదనియుఁ దెలుపు చున్నారు. ప్రాకృతవాఙ్మయమున దమిళ, దవిడ, యనురూపములు గాన్పించుచున్నను, దమిళయనునదే యతిప్రాచీనరూపము. దమిళ, దవిడ శబ్దములే ద్రమిల, ద్రమిడ, ద్రవిడ యను రూపములను దాల్చియుండునని వీరి

యభిప్రాయము. భాగవతపురాణమున ద్రమిళశబ్దము వాడబడియున్నది. వరాహమిహిరుఁడు బృహత్సంహితయందు ద్రమిడశబ్దమును వాడియున్నాఁడు, ప్రాచీన మళయాళభాషలో రచింపఁబడిన పురాణములందును మహాకూటమునొద్ద మంగళేశుఁడనురాజు స్థాపించిన శిలాశాసనమునందును (597-608), ద్రమిళశబ్దము కాన్పించుచున్నది. గ్రీకుచరిత్రకారుల గ్రంథములలో దరిమిసె, దమిరిచ యను రూపములు కానవచ్చుచున్నవి.

ఈ క్రిందివి ద్రావిడభాషలుగ నేఁ డెంచఁబడుచున్నవి. 1 తమిళము 2 మళయాళము 3 తుళు 4 కొడగు 5 తోద 6 కోత 7 కన్నడము 8 కురుఖు 8 మల్తో 10 గోంది 11 కుఇ 12 కోలామీ 13 తెలుఁగు 14 బ్రాహూఇ. ఇవిగాక మఱికొన్ని చిన్నమాండలికభాషలును ద్రావిడభాషావర్గములోఁ జేరినవి. ఈ భాషల పరస్పరసంబంధము ప్రక్కపుటలో నివ్వఁబడినది.

ద్రవిడశబ్దము జాతిపరముగ మనుస్మృతియందును, వరాహమిహిరుని బృహజ్జాతకమునందును, మహాభారతమునందును, ఇతర సంస్కృత వాఙ్మయమునందును స్మరింపఁబడియున్నది. శత్రుంజయమాహాత్మ్యమను గ్రంథమున ద్రావిడజాతివారు వ్రాత్యులయిన క్షత్త్రియులనియు, వృషభస్వామి పుత్త్రుఁడగు ద్రవిడుని తనయులనియుఁ దెలుపఁబడియున్నది. పంచ ద్రావిడులనియు పంచగౌడులనియు నొక వ్యవహారమున్నది. పంచద్రావిడులనఁగ నంధ్రులు, కర్ణాటకులు, గుర్జరులు, తైలంగులు, మహారాష్ట్రులు నని చెప్పుదురు. కుమారిలభట్టురచించిన తాంత్రవార్తికమున నాంధ్రద్రావిడభాషయనునది పేర్కొనఁబడెనని బర్నెలు పండితుఁడు తానురచించిన దాక్షిణాత్యలిపి చరిత్ర (South Indian Paleography) మను గ్రంథమున వ్రాసియున్నాఁడు. ఇది సరికాదనియు "అథ ద్రావిడభాషాయాం" అని గ్రంథమునయున్నదానిని "ఆంధ్రద్రావిడభాషాయాం" అనిచదివి బర్నెలు భ్రమపడెననియు పి. టి. శ్రీనివాసఅయ్యంగారు తెలిపియున్నారు.

ద్రావిడభాషల పరస్పర సంబంధమునుగూర్చియు ద్రావిడభాషాకుటుంబమునకును నితరభాషా కుటుంబములకును గల సంబంధమును గూర్చియు వివరించుచుఁ గాల్డ్వెల్ పండితుఁడొక యుత్కృష్టగ్రంథమును రచించియున్నాఁడు అతఁ డాగ్రంథమున ద్రావిడభాషల సమానలక్షణముల నేర్పఱిచి వాని యేకత్వమును జక్కగ నిరూపించియున్నాఁడు. ద్రావిడభాషాకుటుంబమునకును నితర భాషాకుటుంబములకును గల సంబంధమును గూర్చి యెక్కువగాఁ జర్చించి ద్రావిడభాషలకును ఇండోయూరపియను భాషలకును దగ్గఱ సంబధము లేదనియు, సిథియనుభాషాకుటుంబముతో వానికి సన్నిహితసంబంధముగలదనియుఁ దెలిపియున్నాఁడు. ఆతనికాలముననే


మూలద్రావిడభాష.
తమిళ్
మళయాళము
తుళు
కొడగు
తోద
కోత
కన్నడము
హురుఖు
మల్తో
గోండి
కుఇ
కోలామీ మొదలయినవి
తెలుగు
బ్రాహూఈ

పోపు మున్నగుపండితు లాతనియూహ సరికాదని యాక్షేపించియుండిరి. కాల్డ్వెల్ గారి సిద్ధాంతము పరిశోధకలోకమునందుకొలఁది కాలము క్రిందటివఱకును ప్రమాణముగఁ దలంపఁబడుచుండెను. కాని యిటీవల నాతనిసిద్ధాంతము విషయమై వివిధాభిప్రాయములు వెలువడినవి. ఈ విషయమై గ్రియర్సన్ పండితుఁడిట్లు వ్రాయుచున్నాఁడు.—" సిథియనుపద మంతసమంజసముగ లేదు. గ్రీకుగ్రంథకర్తల గ్రంథములలోఁ గనఁబడు సిథియనుపదములు స్పష్టముగ నైరేనియను భాషలలోనివి, అనఁగా నవి ఇండోయూరోపియను కుటుంబమునకుఁ జెందినవి. అయినను నాపద నాసియా యూరోపుఖండముల లోని ఇండోయూరోపియను సెమిటికు కుటుంబములకుఁ జెందనిభాషల కన్నిటికిని సామాన్యమగు పదముగ నుపయోగింపఁబడినది. ఇదిగాక యీభాషల నేవిధమునను నేక భాషాకుటుంబములోనికిఁ జేర్ప వీలులేదు. చీనాదేశము తత్ప్రాంతదేశములలోని యేకమాత్రాకములగు భాష లిండో - యూరోపియను కుటుంబమునుండి యెంత భేదించుచున్నవో, కాకసస్ ప్రాంతములందలి ఫిన్నులు, మాగ్యారులు మాట్లాడుభాషలనుండియు నంత భేదించుచున్నవి. ఆ భాషలయందు గాన్పించు సామాన్యలక్షణములు సాధారణముగ నన్ని భాషలయందును గాన్పించునవియే. వీని సామాన్యలక్షణములకంటె వీని యందుగల మహత్తరములగు మూలలక్షణములందలి భేదములే యెక్కువగ నున్నవి. ద్రావిడభాషల నిండియాదేశమునకు వెలుపలనున్న భాషాకుటుంబములతోఁ గలుపుటకుఁ జేసినప్రయత్నములు విఫలములయ్యెనని సాధారణముగఁ దలంపఁబడుచున్నది. కావున మనము వానిని ప్రత్యేకభాషా కుటుంబముగనే యెంచవలెను. ముండాభాషలతో ద్రావిడభాషలకు సంబంధమున్నట్లు పైకి కనఁబడును గాని యట్టిసంబంధములేదు. ఇండోయూరోపియను కుటుంబముతో దిగ్గఱ సంబంధమును జూపుటకుఁ జేసినప్రయత్నములుగూడ నట్లే విఫలములయినవి. ఇటీవల ద్రావిడభాషాకుటుంబమునకును బర్మాదేశమునందలి భిన్నులభాషకును గల సంబంధమునుగూర్చి యొకరు ముచ్చటించిరి గాని యా వాదము పండితులదృష్టి నాకర్షించినట్లు కనఁబడదు. ఆస్ట్రేలియా భాషలకును ద్రావిడభాషలకును సంబంధమున్నదని ఫ్రీడ్రికు మిల్లరుగారు ప్రతిపాదించిరిగాని యది సమర్థింపఁబడినదని యూహింపవీలులేదు" అని.

ద్రావిడభాషలకును నితరభాషా కుటుంబములకును గల సంబంధముఁ గూర్చి కాల్డ్వెల్ చర్చించినంత విపులముగ మఱియెవ్వరును జర్చించియుండ లేదు. ఆతఁడు ద్రావిడమునకును నిండో - యూరోపియను భాషలకును గల సంబంధమును గుర్తించియుండకపోలేదు. కాని యాసంబంధము చాల ప్రాచీనమైనదనియు, ఆర్యభాషలతోడి సంబంధముకంటె సిథియనుభాషలతోడిసంబంధ

ధము మిక్కిలిసన్నిహితమైనదనియు నాతనియభిప్రాయము. ఇండోయూరోపియను భాషలతో సంబంధములేదని యాతఁడు చూపినవివరములతోఁ దఱువాతి పరిశోధకు లేకీభవించి యా సిద్ధాంతమునందు స్థిరమగు విశ్వాసమును గలిగియున్నారు. కాని, సిథియనుభాషా కుటుంబముతోఁగూడ ద్రావిడమునకు సంబంధములేదని సారు కాల్డ్వెల్ సిద్ధాంతమును త్రోసిపుచ్చియున్నారు. కాల్డ్వెలును దక్కిన పండితులును ద్రావిడభాషలు మిక్కిలి ప్రబలమయినవనియు, వానిమూలమున భారతీ యార్యభాషలలో గొప్పమార్పులు గలిగినవనియు, నా మార్పుల మూలమున నాయా యార్యభాషల ప్రాచీనస్వరూపమే మాఱినదనియుఁ దలంచు చున్నారు. ద్రావిడభాషాప్రాబల్యమార్యభాషలపై గలిగిన సందర్భములని తనకుఁ దోఁచినవానిని సునీత్కుమార్ ఛాటర్జీ యను బంగాళీ పండితుడు తాను రచియించిన "బంగాళీ భాషోత్పత్తి తత్పరిణామము"(The Origin and Development of the Bengali Language.) అను గ్రంథమున నిట్లు వివరించియున్నాఁడు:—

1. ఉచ్చారణము

1. ఈ రెండుకుటుంబములలోను ద్వ్యచ్ సంయోగముగల యచ్చులు చాల కొంచెముగా నున్నవి. ఉద్వృత్తాచ్చుల నడుమ య, వ, లను చేర్చి వైదికభాషయందును, సంస్కృతభాషయందును ప్రకృతిభావము లేకుండఁ జేసియుందురు. అచ్చులనడుమనుండు హల్లులు లోపించినప్పుడు ప్రాచీన ప్రాకృతభాషావస్థనుండి నేఁటివఱకును నిట్లే జరుగుచున్నది. జైన అర్ధమాగధీ భాషలో నుద్వృత్తాచ్చుల నడుమ యకారమును వ్రాయుచుండెడివారు. తక్కిన ప్రాకృతభాషలలో నాహల్లును వ్రాయకుండినను నుచ్చారణములో నది వినఁబడియుండవలెను. తాలవ్య, ఓష్ఠ్యాచ్చులనడుమ య, వ, లును నకారమును జేరుట ద్రావిడభాషలయందును గలదు

2. జోరుడు ధ్వనులు నేఁటి ఇండో - ఆర్యభాషలయందును గూడ నెక్కువగా లేవు. ఇండో-ఐరేనియనులోని 'జే',జే=Z, Zh, ధ్వని జ, ఝలుగ మాఱుట ద్రావిడభాషాసంపర్కమువలనఁ గలిగియుండును కాని ఘ, ఝ, ధ, భ, యను హల్లులు హకారముగా మాఱుట ఋగ్వేద భాషకు మూలభాషయగు నైరేనియనుభాషకు దగ్గఱగానుండిన యొక ప్రతీచీభాషకు లక్షణముగానుండెను. ఐరేనియను భాషలో జోరుడు ధ్వను లెక్కువగా నుండెను.

3. రెండు కుటుంబములందును మూర్ధన్యాక్షరము లున్నవి. ట, డ, ణ, ళ, ఴ యనునవి ద్రావిడభాషాధ్వనులు. ఇవి వేద, సంస్కృతభాషలయందు తప్ప మఱి యే ఇండోయూరోపియను భాషయందును లేవు. ఆధునిక

ఇండోయూరోపియను భాషలలో స్వీడిషుభాషయందు రేఫదకారముల సంయోగమున డకారమేర్పడినది. ఇట్టి మూర్ధన్యీకరణమే ప్రాచీనమాగధీ భాషయందునుగలదు, మాగధియందు రేఫమునుండి లకారమును, రేఫదంత్యాక్షరసంయోగమువలన మూర్ధన్యధ్వనియుఁ గలుగుచుండెను. రేఫము లకారముగ మాఱి దానితో దంత్యవర్గీయహల్లు చేరి, మూర్ధన్యవర్గీయ హల్లుగాఁ బ్రాచీన ఇండో - ఆర్యభాషలలో సహజముగనే మాఱి యుండును. ఇట్లే ఇండో - ఆర్యభాషలలో మూర్ధన్యాక్షరములు సహజముగఁ బ్రాచీనకాలమునుండియు నుత్పత్తియగుచుండుట కుదాహరణములు గానవచ్చును. రెండచ్చుల నడుమనుండు డ, ఢ, లను ళ, ళ, లుగ నాధునికార్యభాషలయందును బ్రాకృతభాషలయందును ద్రావిడ భాషయందు వలెనే కాననగును.

4, ద్రావిడభాషలయందువలెనే యాధునికార్యభాషలందును బ్రాకృతభాషలందును స్వరభక్తి, లేక విప్రకర్షముచేత సంయుక్తాక్షరములు విడఁబడుట సంభవించెను.

ఉదాహరణములు:— ప్రాకృతము- కిలేశ (క్లేశ); సినేహ (స్నేహ) ; హరిస (హర్ష) ; రతన (రత్న) ; సుమిణ (స్మరణ) ; పరాణ (ప్రాణ) ; బరాహ్మణ (బ్రాహ్మణ) ; మొ.

తమిళము—పిరామ్మణన్ (బ్రాహ్మణ) ; శినేగమ్ (స్నేహం) ; మిత్తి-రన్ (మిత్రమ్) ; తిరు (శ్రీ) ; కిరుట్టినన్ (కృష్ణ) ; శందిరన్ (చంద్ర); మొ.

ద్రావిడభాషలలోఁ బదాదియందు సంయుక్తాక్షరము లుండవనియు, బదమధ్యమందు ద్విత్వాక్షరములుండుననియు, నీలక్షణము ప్రాకృతభాషలకు ద్రావిడమునుండి కలిగినదని సాధారణముగ నొకయభిప్రాయము గలదు. కాని యతిప్రాచీనకాలమున ననఁగాఁ గ్రీస్తుపూర్వము చాలశతాబ్దముల క్రిందట నిండో - ఆర్యభాషలయందువలె ద్రావిడమునందును త్ర, ద్ర వంటి సంయుక్తాక్షరము లుండెననియు పదాదియందు ద్ర యను సంయుక్తాక్షరమును గలిగిన ద్రమిడ, ద్రవిడ శబ్దములు ప్రాచీన ద్రావిడశబ్దములే యనియు నా శబ్దములనుండి తమిళ్ అనుపదము దమిళ అనుపదము ద్వారా తమిళభాషలోఁ గ్రీస్తుతరువాతఁ గలిగినదనియు దమిళశబ్దమును పాలి, ప్రాచీనసింహళభాషలు దమిళ యను రూపముతో నెరవు తీసికొనినవనియు, నిట్లే దమిళకం అనుపదము గ్రీకుభాషలో దమిరికేయనియు, లాటిన్ భాషలో దమిరిచెయనియు వ్రాయఁబడెననియు బ్లాకు పండితుఁ డభిప్రాయపడి యున్నాఁడు. కావున సంయుక్తాక్షరములు విడఁబడుట ఇండో - ఆర్యభాషలయందును ద్రావిడభాషలయందును నొక్కటేవిధమున గలిగి

యుండెను. ప్రాచీన ఇండో - ఆర్యభాషలయందలి సంయుక్తహల్లులు హల్సావర్ణ్యప్రాప్తి (Assimilation) వలన నేకస్వరూపమును బ్రాకృతభాషలయందు పొందుట ప్రాకృతభాషలయందే కలిగియుండవలెను. ఇట్లగుట ఇటాలికు భాషయందును మఱికొన్ని ఇండో-యూరపియను భాషలయందునుగూడ గలిగెను. కాని ఈ మార్పు ద్రావిడభాషలయందుకంటె నిండో - ఆర్యభాషలలో వేయిసంవత్సరములకుఁ బూర్వమే సంభవించెను ఇండో - ఆర్యభాషలచరిత్రమున ద్రావిడు లార్యభాషను చాల ప్రాచీనకాలముననే యవలంబించుటయు నార్యభాషలతో ద్రావిడమునకు సంబంధముగలుగుటయు దీనికి కారణమైయుండును.

చ, జ, లు, చే, జే లుగను, సకారము హకారముగను నచ్చులమధ్యనుండు పరుషాక్షరములు సరళాక్షరములుగను మాఱుటయును, నంత్యాచ్చులు లోపింపక నిలుచుటయును, మొదలగువిషయములందు ప్రాకృతభాషలకు ద్రావిడభాషాసంపర్కము కారణమని గ్రియర్సన్ పండితుఁడు చెప్పియున్నాఁడు. కకారతకారములు గకార దకారములుగ నచ్చులమధ్యమున మాఱుట ప్రాకృతభాషలయందే సహజముగ గలిగియుండును. కొన్నిప్రదేశములలో ద్రావిడభాషాసంపర్కము గూడ నుండియుండవచ్చును.

---

2. శబ్దనిర్మాణము.

---

1. ఉపసర్గలు నానాఁటికి నిండో - ఆర్యులభాషలయందు లోపించినవి. తక్కిన ఇండో- యూరోపియను భాషలలో నుపసర్గలు సుప్తిఙ్విధానమునకుఁ దోడ్పడినవి. సుప్తిఙ్ ప్రత్యయము లంతరించిపిమ్మట నింగ్లీషు, పెర్షియను, ఫ్రెంచి, బల్గేరియను, భాషలయందువలె నుపసర్గలు వానిస్థానము నాక్రమించెను. దాతువులకర్థభేదము గలిగించు నుపసర్గలు పై భాషలలో నింకను నున్నవి. ప్రాచీన ఇండోయూరోపియనుభాషలలో నుపసర్గలు తొలుత నవ్యయములుగానుండి క్రియకుముందుగఁగాని వెనుకనుగాని చేరుచుండెను. ఇండో - ఆర్యభాషలలో నుపసర్గము సంపూర్ణముగ నంతరింపలేదుగాని యది క్రియకుఁ దరువాతనే వచ్చుటను గమనింపవచ్చును. ఇట్లే ప్రాకృతములందును నాధునికార్యభాషలయందును విశేష్యములనుండియుఁ గ్రియలనుండియుఁ బుట్టిన కొన్నిసహాయకపదము లుపసర్గలస్థానమునఁ జేరుటయు గమనింపఁదగును.

ఆధునికార్యభాషలలో సుబ్విధానము ద్రావిడభాషలందలి దానినెక్కువగఁ బోలియున్నది. బహువచనమున గణ, గులా (కులా), సబ్ (సర్వ), మాన (మానవ), లోగ్ (లోక), సకల, మొదలగుశబ్దములు

చేరుటయు మే, నూ (మధ్య), కో (కక్ష), తాయ్ (స్థాను), పాస్ (పార్శ్వ), సే (సహితి), దా (దిత), కా (కృత), మొదలగునవి విభక్తి ప్రతిరూప కావ్యయములుగ ద్రావిడభాషలయందువలె కానఁబడుచున్నవి. ఇట్లే బంగాళీ భాషలో హైతే, లాగియా, ధాకియా, దియా, యనునవియు నాధునికార్య భాషలలోని యిట్టిరూపములను క్రియావిశేషణములును త్వార్థకములునైన ప్రత్యయములుగ వాడఁబడుట ద్రావిడభాషా సంప్రదాయము ననుసరించి యున్నది. తమిళములో, కత్తియైక్కొణ్డు (కత్తిఁగొని),అవనోడు (వానితోడ), ఇన్రు, నిన్రు (నిలిచి), మొదలగురూపముల నీ సందర్భమున నుదాహరింవ వచ్చును.

అమహద్వాచకములకుఁ జతుర్థీ - ద్వితీయాప్రత్యయమగు నాధునిక ఇండో-ఆర్యభాషలలోని కో, కే, కు, ప్రత్యయములును ద్రావిడభాషలలోని కుప్రత్యయమును జేరకుండుట రెండు కుటుంబములయందును గాన్పించు చున్నది.

పైని వివరించిన విషయములం దాధునికార్యభాషలకు ద్రావిడ సంపర్కము నూహించుటకు వీలున్నది. కాని యిట్టిమార్పులు ద్రావిడ భాషామూలముననే గలిగినవని చెప్ప వీలులేదు. ఆధునికార్యభాషలలోఁ బశ్చిమ హిందీభాషయందు 'కో', బంగాళీభాషయందు 'కే', ఒఱియాభాష యందు 'కు' అను ప్రత్యయములు ప్రాకృతభాషావస్థయందును నాధునికార్య భాషలయందును 'కక్ష'యను సంస్కృతిపదమునుండి యేర్పడుటకును ద్రావిడ భాషలలోని కుప్రత్యమునకును నెట్టి సంబంధమును లేదు. ఈ ప్రత్యయ ములు రెండుకుటుంబములయందును బోలియుండుట కాకతాలీయన్యాయ మున గలిగినదిగాని వేఱుగాదు. ఇట్లే బంగాళీభాషలోఁ బదునాల్గవ శతాబ్ద మున వాడుకలోనికి వచ్చిన రా, గులా, (గులి) అను బహువచన ప్రత్యయ ములకును ద్రావిడభాషలలోని ఆర్, గళ్, ప్రత్యయములకును సంబంధ మున్నదని చెప్పుట మిక్కిలి సాహసము. బంగాళీభాషలో (రా) ప్రత్యయ మును ద్రావిడభాషలలో (ఆర్) ప్రత్యయమునుగూడ మహద్వాచకముల తోడనే చేరినను నీరెంటికిని సంబంధమున్నదని చెప్పఁగూడదు.

ఆధునికార్యభాషలయందును ద్రావిడభాషలయందును విశేష్య ములు విశేషణములుగ నుపయోగింప వీలగుట యీ రెండు కుటుంబముల కును సామాన్యలక్షణముగఁ గొందఱు చెప్పుదురు.

ఉదాహరణము:—బంగాలీ: సోనార్ - బాటీ ; తమిళ్ : పొన్నిన్ - కుడమ్ = బంగారుగిన్నె. కాని యిట్టి వాడుక యింక ననేకభాషలలోఁగూడ నుండుటచే నది కేవలద్రావిడభాషా లక్షణమేయని చెప్పఁగూడదు.

2. ఆధునికార్యభాషలయందును ద్రావిడభాషలయందును గూడ విశేషణములకుఁ దరతమ భావము దెలుపు ప్రత్యయములు లేవు. ప్రాచీన ఇండో - ఆర్య ప్రత్యయములగు ఈయస్, ఇష్ఠ; తర, తమ, అనునవి లోపించినవి. ఈ భావము, విశేష్యమును చతుర్థీ, పంచమీ, లేక సప్తమీ విభక్తుల యందుంచి దానితో విశేష్యజమైనట్టి కాని, క్రియాసంబంధమైనట్టి కాని యొక మాటను చేర్చుటవలనఁ దెలుపఁబడుచున్నది.

ఉదాహరణములు:—బంగాలీ: ఏర్ చేయే - ఖాలో = దీనిని చూచిన మేలు ; సబార్ మాఝే ఖాలో = అన్నిటి మధ్యను మంచిది, మొ. ద్రావిడభాషలలోఁగూడ తర - తమభావమిట్లే తెలుపఁబడును. నేఁటి యిండో యూరోపియను భాషలలోఁ గొన్ని యెడల నీ భావము ప్రత్యయముల మూలముననే తెలుపఁబడుచున్నది.

ఉదాహరణము:—పెర్షియను : తర్, తరీన్ ; ఆర్మీనియను : కుఇన్ = గొఇన్; ఆధునిక గ్రీకు : తెరోస్, తతోస్ ; రషియను: జెఇశిఇ, జీ ; ఇంగ్లీషు : ఎర్, ఎస్ట్. కొన్నియెడల తరతమ భావమును దెలుపు ప్రత్యేకశబ్దములు వాడబడుచున్నవి.

ఉదాహరణములు:—ఇంగ్లీషు : మోర్, మోస్ట్ ; ఫ్రెంచి : ప్లుస్, లేప్లుస్ ; ఆధునిక గ్రీకు : ప్లెబస్, ఒ ప్లెబస్.

3. ధాతువులం దర్థభేదముల గలిగించుట కుపసర్గలు లోపించినందున నాధునికార్యభాషలయందును ద్రావిడభాషలయందును నొక్కటే తీరున త్వార్థకములును క్రియా విశేషణములును నవ్యయార్థములందు ధాతువులతోఁ జేరి ధాతుపల్లవము లేర్పడినవి.

ఉదాహరణములు:—సంస్కృతము: నిషద్; ఇంగ్లీషు: సిట్ డౌన్ ; బంగాలీ: బసియా పటా ; హిందీ : బైఠ్ జానా ; ఇంగ్లీషు : రబ్ ఆఫ్, బంగాలీ: ముచియా ఫేలా. ఇట్టి వాడుక ద్రావిడభాషలయందును గలదు.

4. ప్రాచీనార్యభాషలలోని దశవిధ లకారములందు చాలమట్టుకు లోపములు కలిగినవి. అట్లే మైరేనియను భాషలలోఁగూడఁ జాలవఱకు లకారము లంతరించినవి. వైదికభాషలో సోఽగమత్, సోఽగచ్ఛత్, స జగామ అను రూపములకుఁ బ్రాకృతములందు స గతః అను రూపమువికారము లగు సో గదో, సో గఓ, శే గడే, శి గయిల్ల, సు గఉ, సా గఅఉ, మొదలగు రూపములు గలిగెను. వానినుండియే యాధుని కార్యభాషలయందు పశ్చిమ హిందీ సో గయవ్, గయా; బంగాలీ: సే గేల, మొదలగు రూపములు కలిగెను. ఈమార్పు ద్రావిడభాషా సంపర్కమువలన గలిగియుండును. ద్రావి

డములోఁ గ్రియ విశేష్యతుల్యమైయున్నది. ద్రావిడభాషలలోని లకారములు క్రియావిశేషణమునుండి జనించినవి. ఆర్యభాషా వికాసమునం దిండో - యూరోపియను సంపూర్ణక్రియారూపము లంతకంతకును లోపించి వానిస్థానమున క్రియావిశేషణ రూపములుచేరుట కాననగును. సంస్కృతములో కరిష్యతి యనుటకు కర్తా అనుటయు, కరిష్యామి అనుటకు కర్తాస్మి యనుటయు ద్రావిడభాషా వ్యవహారము ననుసరించి యున్నది. వైదికభాషలో సకృత్తుగాఁ గాన్పించు తవన్త్ ప్రత్యయము ద్రావిడభాషలలోని దవన్ ప్రత్యయమును బోలియున్నది.

ఉదాహరణము:—సంస్కృతము:కృత,కృతవంత్; తమిళము: శెయ్దు, శైదవన్. ఆధునిక మగధభాషలగు బంగాలీ, ఒఱియా, మైథిలీ, మగహీ, భోజపురియా, భాషలయందు క్రియల లజ్, లుట్, రూపము 'ధాతువు + భూత, లేక, భవిష్యత్క్రియాజన్య విశేషణము + సర్వనామప్రత్యయము'గా నుండుట ద్రావిడభాషలయందువలె నున్నది. క్రియల క్త్వార్థకరూపములతో సంపూర్ణక్రియలనుచేర్చి వాడుట యాధునికార్య ద్రావిడభాషలకు సామాన్య లక్షణము.

ఉదాహరణములు:—తమిళము: కొండువా; బంగాలీ: వైయా ఆఇ స = నీవ ఏసో; హిందీ: లాఓ = లే + ఆఓ. ఈ నుడికార మార్యభాషలకు ద్రావిడమునుండి సంక్రమించియుండును.

ప్రాచీనార్యభాషలలోని కర్మణి ప్రయోగమాధునికార్యభాషలలోఁ జాలవఱకు నంతరించినది. దానికిబదులుగ నేఁటి యార్యభాషలలో ద్రావిడము నందువలె 'పోవు, పడు, పట్టు, పెట్టు, తిను' అను నర్థములనిచ్చు ప్రత్యేక ధాతువు లుపయోగమున నున్నవి.

(5) ఆధునికార్యభాషలయందును ద్రావిడభాషలయందును ధ్వన్యనుకరణశబ్దము లనేకములున్నవి. వైదికభాషయం దిట్టివి చాలనరుదు. ఇవి ప్రాకృతావస్థనుండియు నానాఁటికి నధికమగుచు వచ్చినవి. ధ్వన్యనుకరణ శబ్దములు కోలుభాషలయందును నెక్కువగనున్నవి. బహుశః ఈ విషయమున కోలుభాషల సంపర్కమును నార్యభాషలకుఁ గలిగియుండును.

(6) రెండుకుటుంబములయందును 'ప్రతిధ్వనిశబ్దము' లెక్కువగ వాడుకలో నున్నవి. శబ్దమునకుఁ బాక్షికముగఁ బునరుక్తికలుగును. పునరుక్త పదము నాద్యక్షరములు నియతముగనుండును. పునరుక్తపదమర్థరహితమైనదైనను మొదటిపదమునకు 'మొదలగు', 'పోలిన,' 'సంబంధించిన' అను మొదలగునర్థములఁ గలుగఁజేయుచుండును.

ఉదాహరణములు:—బంగాలీ: ఘోరాటోరో; మైథిలీ: ఘోరా-తోరా; హిందోస్థానీ: ఘోడా-ఉడా; గుజరాతీ: ఘోడో - బోడో; మరాఠీ; ఘోడా-బీడా; సింహాలీ: అశ్వయా-బశ్వయా; తమిళము: కుదిరెయ్ - కిదిరెయ్; కన్నడము: కుదిరె - గిదిరె; తెలుఁగు: గుఱ్ఱము, గిఱ్ఱము.

ఇట్టిరూపములకును గుడ్డ - గుడును; పెట్టె - పేడ; కుండ - మండ; మొదలగు సమాసములకును భేదమున్నది. ఇట్టి సమాసములలో రెండవ మాట మొదటిపదమునర్థమునే కలిగిన ప్రాచీనపుమాట; మీఁదఁ దెలిపిన వానిలో రెండవపద మర్థరహితము. ఇట్టి సమాసము లాధుని కార్యభాషల యందును గలవు.

ఉదాహరణములు:—కాపట్ - చోపట్; చాటీ - భాటీ; మొ.

III. వాక్యనిర్మాణము.

ఉచ్చారణ, శబ్దనిర్మాణములకంటె, వాక్యనిర్మాణము భాషల సంబంధమును నిర్ణయించుట కెక్కువగ నుపయోగించును. వాక్యనిర్మాణవిధానము పరంపరాగతమై, చాలవఱకు మాఱకయుండును. క్రొత్తయుచ్చారణమును, శబ్దములందలి మార్పులును నితరభాషాసంపర్కమువలన సులభముగఁ గలుగ వచ్చును. వాక్యనిర్మాణవిషయమున ఆధునిక ఇండో-ఆర్యభాషలును ద్రావిడ భాషలును నైక్యమును వహించియున్నవి. శబ్దముల క్రమమును మార్చకుండ పదములకు పదములనుంచి తమిళువాక్యమును బంగాళీవాక్యముగనో, హిందీ వాక్యముగనో మార్చవచ్చును. కాని, పెర్షియను, ఇంగ్లీషువాక్యముల నట్లు మార్ప వీలులేదు. ఈ వాక్యనిర్మాణమునందలి యైక్య మీరెండు కుటుంబములకును ప్రాకృతముల కాలమునుండియుఁ గలుగుచువచ్చినది. పాలి ప్రాకృతభాషల వాక్యనిర్మాణమును గమనించినయెడల నీవిషయము బోధపడఁగలదు. ఈ రెండుకుటుంబముల వాక్యములందును మొదట విశేషణములతోడి కర్తయును, తరువాత విశేషణములతోడి కర్మమును, పిదప క్రియార్థమును వివరించు పదములును, దుదను సంపూర్ణ క్రియాపదమును వచ్చును.

రెండు కుటుంబములందును కర్తృకర్మములను గలుపు అస్త్యర్థక ధాతువు లేకుండును.

ఉదాహరణము:—బంగాళీ: ఏ-టా ఆమాదేర్ బాటీ; కన్నడము; ఇదు నమ్మమనె; తమిళము: ఇదు ఎంగలుడైయ వీడు; తెలుగు: ఇది మాయిల్లు; బంగాలీ: మానుష్-టీ భాల; తమిళము: మనిదన్ నల్లవన్;

కన్నడము: మనుష్యను ఒళ్లేయనను; తెనుఁగు: మనుష్యుఁడు మంచివాఁడు.

నుడికారములో రెండు కుటుంబములకును మిక్కిలి దగ్గఱపోలికలున్నవి.

(i) 'అని' అను క్త్వార్థక శబ్దముల యుపయోగము:—బంగాళీ: బొలియా; తూర్పుహిందీ: బోల్-కే; మరాఠీ: మ్హణూన్; సింహాళీ: కియా; తమిళము: ఎన్ఱు; కన్నడము: ఎందు; తెనుఁగు; అని.

(ii) క్రియల లోట్ రూపములకు మాఱుగ తుమున్నంతాది రూపములను వాడుట:—పశ్చిమహిందీ: యహ్ కామ్ కర్నా; కన్నడము: ఈకెలస మాడువుదు; తెనుఁగు: ఈపని చేయునది.

(iii) క్రియల లోడ్రూపమున కోకయర్థమున 'నిచ్చు' ధాతువు రూపములను వాడుట:—సంస్కృతము: వదాని; బంగాళీ: ఆమాకే బొలితే దేఓ; హిందోస్థానీ: ముఝే బోల్నేదో, తెనుఁగు: నన్ను చెప్పనిమ్ము, చెప్పనీ.

ఇండో-ఆర్యభాషల కీపోలిక లిండియాకు వెలుపలనున్న యిండో-యూరోపియను భాషలతో లేవు. ఈ విషయమున నార్యభాషలపై ద్రావిడ భాషల ప్రోద్బలమున్నదని చెప్పక తప్పదు.

IV. శబ్దజాలము.

ఆర్యభాషలు భరతవర్షమును జొచ్చిననాఁటినుండియు నందు ద్రావిడ భాషాపదములు గలియుచునే యున్నవి. బ్రాహూఈ జాతివా రిండియాకు వెలుపలనున్న ద్రావిడజాతివారే. ఇరానుదేశములో నితరద్రావిడభాషల వారుండుట యసంభవముగాదు. వారితో నార్యులకు సంపర్కము కలిగి యుండును.

కాల్డ్వెల్, గండర్ట్, కిట్టెల్, మున్నగువారు ద్రావిడభాషలనుండి యార్యభాష తెరచ్చుకొన్న పదముల పట్టికల నిచ్చియున్నారు. ఇండో-యూరోపియను భాషలలో సమానపదములులేని యార్యభాషలలోని దేశీయ పదములన్నియు ద్రావిడపదములై యుండును. కొన్ని కోల్ భాషాపదములునై యుండును. కొన్ని ద్రావిడ, కోల్ భాషలకు పూర్వదేశమందుండిన భాషల లోని పదములునునై యుండును."

కాల్డ్వెల్ పండితుఁడు ద్రావిడభాషలకును నిండో-యూరోపియను భాషలకును గల సంబంధమునుగూర్చి విపులముగఁ జర్చించి యా రెండు కుటుంబములకును నెట్టిసంబంధమును లేదనియు సిథియను భాషలతోడనే ద్రావిడభాషల కెక్కువసంబంధ మున్నదనియు నిర్ధారణము చేసెను. తనకు

సిథియను సంబంధములు కనఁబడిన చోట్లనెల్ల నిండో యూరోపియను సంబంధములుగూడఁ బొడగట్టుచునే యుండెను. ఆతఁడు వానినిగుర్తించి యుండక పోలేదు. కాని యాతని యభిప్రాయమంతయును సిథియను సిద్ధాంతము ప్రక్క కొరగియుండుటచే నాతఁ డిండో-యూరోపియను సంబంధముల నంగీకరింప లేకుండెనని యాతని గ్రంథమును చదివినవారికి స్ఫురింపకపోదు. విశేష్యముల బహువచన ప్రత్యయమగు నకారము, పదప్రత్యయ సంయోజనవిధానము, ద్వితీయావిభక్తి ప్రత్యయములగు మకార నకారములు, చతుర్థీవిభక్తి ప్రత్యయము, ఇన్ అను షష్ఠీవిభక్తిప్రత్యయము, అ, ఇం, దె అను షష్ఠీవిభక్తి ప్రత్యయములు, ఇల్ అను సప్తమీవిభక్తి ప్రత్యయము, ఒందు, అంజు, ఎట్టు అను సంఖ్యావాచకములు, ఉత్తమ మధ్యమ పురుష సర్వనామములు ఆత్మార్థక సర్వనామము, సర్వనామముల బహువచన ప్రత్యయములు, నిర్దేశార్థక సర్వనామ విశేషణములు గౌరవార్థక సర్వనామములు, భూతార్థక తప్ప్రత్యయము, భూతార్థక్రియలయం దామ్రేడితము, భూతార్థకములగు ఇ, ద, ప్రత్యయములు, భవిష్యదర్థ బోధక ప్రత్యయములు, శబ్దజాలము,—— ఈ విషయములఁ జర్చించిన సందర్భములనెల్ల నాతని కిండో యూరోపియను సంబంధములు కనఁబడుచునే వచ్చినవి. కాని యాతఁడు వాని నన్నిటిని నిరాకరించెను.

ఇటీవల జరిగిన పరిశోధనముల ఫలితముల మూలమున గ్రియర్సన్ పండితుఁడు కాల్డ్వెల్ చేసిన సిథియను సిద్ధాంతము నెట్లు నిరాకరించెనో యింతకుముందు తెలుపబడియున్నది సిథియను జాతిగాని, సిథియను భాషా కుటుంబముగాని, లేనప్పుడు సిథియను సిద్ధాంతము నిలుచుట కవకాశము లేదు కదా.

కాల్డ్వెల్ కాలమునకుఁ బ్రాకృత భాషలనుగూర్చి కాని, ఆధునికార్య భాషలను గూర్చి కాని పరిశోధనము లెక్కువగా జరిగియుండలేదు. ఇటీవల జరిగిన పరిశోధనముల ఫలితములను సునీత్ కుమార్ ఛాటర్జీ పైన వివరించి నట్లుగా నొక్కచోటఁ జేర్చియున్నాఁడు. ఆతఁడు చూపిన సంబంధములే కాక యింక నెన్నిటినో చూపవచ్చును. ద్రావిడభాషలు ప్రాకృతములుకావను కొనుటచే నార్యభాషలు వేఱనియు, ద్రావిడభాషల ప్రోద్బలమువలన నార్య భాషలు ప్రాకృతములుగాను, నేటియార్యభాషలుగాను బరిణమించినవనియు చెప్పుట సంభవించినది. ప్రాచీన ఇండో-ఆర్యభాషలు నేటియార్యభాషలుగా మాఱుట యవి సహజముగ సొంతమార్గమునఁ బరిణమించుటచేతనైనను, ఇతరభాషల ప్రోద్బలముచేతనైనను కలిగియుండవచ్చును. నేటి పరిశోధకులు శైంధవకారణమును దెలుపుచు ద్రావిడభాషల నార్యభాషలనుండి ప్రత్యే

కించుచున్నారు. వా రట్లు చెప్పుటకుఁ బ్రాచీన ప్రాకృతభాషలు ప్రచారమునం దున్నకాలమునకే ద్రావిడభాషలు నేఁటిరూపమునగాని తత్తుల్యమైన రూపమునగాని యుండెనని నిరూపింపవలసియున్నది. ప్రాచీనప్రాకృతభాషలకాలమునకు నేఁటిరూపమున ద్రావిడభాష లుండెననిచూపుట కెట్టి నిదర్శనములును లేవు. ఆనాఁడు దక్షిణదేశపు భాషలకు దాక్షిణాత్య యను పేరుండెను. మృచ్ఛకటికమున చందనకుఁడు పలికిన "కణ్ణాడకలహప్పవిఅం కరేమి" అనువాక్యము దాక్షిణాత్యభాష కుదాహరణముగ గనపడుచున్నది. మార్కండేయుఁ డీభాషలకు లక్షణాకరణత్వమును దెలిపి దానిని ర్చి వివరింపలేదు. ఈ భాష శౌరసేనీభవమైన యావంతికి సంబంధించినట్లు లాక్షణికులు తెలుపుచున్నారు. ఇదిగాక దక్షిణదేశభాషలయందలి ప్రాకృతములలో ద్రావిడప్రాకృత మొకటి యుపభాషగాఁ దెలుపఁబడియున్నది. దాక్షిణాత్యయను ప్రాకృతమును ద్రావిడీప్రాకృతమును పైశాచీభాషావికారములని కొందఱియభిప్రాయము. ఎట్లైనను నీవిషయమై ప్రాకృతలాక్షణికులుగాని ద్రావిడభాషలకు వ్యాకరణముల వ్రాసిన వైయాకరణులుగాని ద్రావిడభాషల ప్రాకృతత్వమునుగూర్చి విచారింపలేదు. ఇండియాదేశపుభాషలలో లిఖితరూపమున నున్నవానిలో సంస్కృతముతఱువాత ప్రాకృతములు మొదటివి. ఆ తఱువాత లిఖితములయినభాషలు ద్రావిడభాషలు; తమిళములో 5 లేక 6 వ శతాబ్దమునుండియు గ్రంథములుకాన్పించుచున్నవి. అంతకుఁ బూర్వమే యా భాషయందు గ్రంథము లున్నవని కొందఱందురు గాని తగిన నిదర్శనములు లేకపోవుటచే నాయూహ నేఁడు విడనాడఁబడుచున్నది. తమిళముతఱువాత లిఖితమైనభాష కన్నడము (7 వ శతాబ్దము.) తఱువాత లిఖితమైనది తెనుఁగు (9వ శతాబ్దము.) తక్కిన భారతవర్షీయ భాషలన్నియుఁ బదునొకొండవశతాబ్దమున కీవల గ్రంథస్థములైనవే. వానిలోఁ బశ్చిమహిందీభాషాభేదములగు బుందేలీ (12 వ శతాబ్దము); బ్రజ్ భాష, (1192); మరాఠీ (13 వ శతాబ్దముమధ్యమము); మళయాళము (13 లేక 14 వ శతాబ్దము); బంగాళీ (14 వ శతాబ్దము); కాశ్మీరి (14 వ శతాబ్దము); పంజాబీ (15 వ శతాబ్దము); గుజరాతీ (15 వ శతాబ్దము); మైథిలీ (15 వ శతాబ్దము); అస్సామి, అవధీ లేక కోసలీ 16 వ శతాబ్దము); బఘేలీ (1563); ఒఱియా (17 వ శతాబ్దము) ఖస్కూర లేక నేపాళీ (17 వ శతాబ్దము); కనౌజీ (17 వ శతాబ్దము); సింధీ (18 వ శతాబ్దము); కుమానీ (1790); గఢ్వాలీ (1876); - ఆయా భాషలలో నాయాకాలములందు ప్రథమగ్రంథములు వెలువడినట్లు తెలియవచ్చుచున్నది. అంతకుఁ బూర్వము వానిస్వరూప మెట్లుండెనో తెలిసికొనుట

కాధారములు లేవు. క్రీస్తుపూర్వము 3 వ శతాబ్దమునుండి క్రీస్తుశకము 5 వ శతాబ్దమువఱకును భారతదేశమందంతటను ప్రాకృతభాషలు ప్రచారమందుండినట్లు మనకుఁ దెలియును. నాఁటనుండి 6, 7 వ శతాబ్దముల వఱకు దక్షిణహిందూదేశమునందును, 12 వ శతాబ్దమువఱకును తక్కిన భారతవర్షమునందును ప్రచారమునం దుండినభాషల స్వరూపమెట్లుండెనో తెలిసికొనుట కాధారములు లేవు. అట్టిసందర్భమున ద్రావిడభాషలమూలమునఁ బ్రాకృతభాషలును నేఁటి యార్యభాషలును కలిగినవని యూహించుట సమంజసము కాదని తోఁచుచున్నది. కావున నా యభిప్రాయమునకుఁ దగినయాధారములు నిరూపింపఁబడువఱకును బూర్వలాక్షణికులతో నేకీభవించి ద్రావిడభాషలుగూడఁ బ్రాకృతభాషలే యనియుఁ దక్కిన ప్రాకృతభాషలెట్లు గలిగినవో ద్రావిడ భాషలును నట్లే గలిగినవనియుఁ బ్రాకృతభాషలపై ద్రావిడీ ప్రాకృతమున కెంతటి ప్రోద్బలము కలిగెనో ద్రావిడ భాషలపైఁ గూడఁ దక్కిన ప్రాకృతభాషలవలన నంత ప్రోద్బలము గలిగెననియుఁ బ్రాచీనార్యభాషలనుండి తక్కిన ప్రాకృతములవలె ద్రావిడభాషలును వికాసము నొందినవనియుఁ దలంచుచు నాదృష్టితోఁ బరిశోధనముల సాగించినచో ద్రావిడభాషాతత్త్వము తేలఁగలదని చెప్పుట సాహసము కానేరదు.

కాల్డ్వెల్ సిద్ధాంతమును గూర్చి విచారించుట యిచ్చట నప్రస్తుతము కానేరదు. ఆతఁ డేయే విషయములందు సంస్కృతమునకును ద్రావిడ భాషలకును సంబంధము లేదని తెలిపెనో యావిషయములందెల్ల ద్రావిడ భాషలకును బ్రాకృతములకును సంబంధము కానవచ్చుచున్నది. కాల్డ్వెల్ తన సిద్ధాంతమునకుఁ బోషకములుగఁ జూపిన యుపపత్తులును వానికి సమాధానములును నీక్రింద చూపఁబడుచున్నవి.

1. "ద్రావిడభాషలలోని శబ్దజాలమునందు సంస్కృతేతరభాగము సంస్కృతభాగముకంటె నెక్కువగానున్నది."

సమాధానము.

కాల్డ్వెల్ సంస్కృతేతరభాగమనుకొన్నది నిజముగఁ బ్రాకృత భాగము. కేవల దేశ్యమని తలంపఁబడు ద్రావిడ శబ్దజాలము ప్రాకృత మార్గమున నెక్కువగ వికారమునొందినదై యున్నది. నిజముగ దేశ్యమైన భాగము కొలదిగనే యున్నదని పరిశోధనము వలనఁ దేలగలదు.

2. "ద్రావిడభాషలలోని సర్వనామ సంఖ్యావాచక శబ్దములును సుప్తిఙ్ ప్రత్యయములును వాక్యనిర్మాణమును—అనఁగా భాషకు జీవమనఁ

దగినదంతయు—మొదటినుండియు సంస్కృతమునకును ద్రావిడభాషలకును వేర్వేరుగనున్నది.''

సమాధానము.

సర్వనామములు సంస్కృతమునకును ప్రాకృతములకును సమానమూలమగు నిండో-ఇరేనియను భాషలనుండి వేర్వేరు మార్గములఁ బరిణామముల నొందివచ్చియుండుటచే భేదముగలిగినది. సంఖ్యావాచకముల విషయమున నిండోయూరోపియను భాషలందును నేఁటియార్యభాషలయందును జాలపోలికలను జూపవచ్చును. వీనినిగూర్చిన ప్రశంస మఱియొకచోటఁ జేయఁబడును. సుప్తిఙ్ ప్రత్యయములు ప్రాకృత భాషలలోనే లోపించినవి. విభక్తిరూపము లన్నియు సామాన్యముగ నేకరూపమును దాల్చుటచే నావిభక్తి సంబంధమును దెలుపుటకుఁ గ్రొత్తమార్గములు చెప్పఁబడుచు వచ్చినవి. ఈమార్పు ద్రావిడ భాషలయందువలెఁ దక్కిన నేఁటి యార్య భాషలయన్నిటి యందును గానవచ్చుచున్నది. వాక్యనిర్మాణవిషయమున సంస్కృతమునందు పదప్రత్యయ సంయోజనము సంపూర్ణముగ నుండుటచే వాక్యములోని శబ్దముల స్థానము విషయమున నొకనియతి లేకుండెను. కాని ప్రాకృత భాషలయందును వాని పరిణామ రూపములగు నేఁటి భారతీయభాషలయందును ప్రత్యయములు లోపించుటచే వాక్యములోని శబ్దములస్థానము విషయమున నొకనిర్ణయ మేర్పడవలసివచ్చెను.

3. "ద్రావిడనిఘంటువులలో సంస్కృత పదజాలమెక్కువగ నున్నదని ద్రావిడభాషలు సంస్కృత భాషాజన్యములని తలంపఁగూడదు. ఆనిఘంటువులలో దేశభాషాపండితులు దేశ్యములను బ్రత్యేకించియే యున్నారు."

సమాధానము.

శబ్దజాలమును తత్సమ, తద్భవ, దేశ్య, భాగములుగా విభజించుట ద్రావిడ భాషలలోనే కాక ప్రాకృతము లందును నున్నది. తత్సమము లనునవి సంస్కృతమునుండి క్రొత్తగా నెరవు తెచ్చుకొన్నట్టివి. అవి నిత్యజీవనమున సమస్తజనులకు సమస్త విషయములందును నుపయోగపడునట్టివి కావు. అవి మతము, విజ్ఞానము, శాస్త్రములకు సంబంధించినవి. కావున నవి సాధారణ జనులనోటిలోఁ బడి చివికిపోక నిలచియున్నవి. తక్కిన ప్రాకృతములనుండి వచ్చిన శబ్దజాలములోఁ గొంత మార్పు చెందక యట్లేనిలచినది. కాని సాధా

రణజనుల వ్యవహార ప్రవాహమునఁ బడి కొన్ని సంస్కృత ప్రాకృత శబ్దములు వర్ణలోప, వర్ణాగమ, వర్ణాదేశ, వర్ణవ్యత్యయముల మూలమునఁ గొంతవికారమును బొందినవి. వీనికే తద్భవములని పేరు. వీనికిని వీనిమాతృకలకును నింకను గొంతపోలిక నిలచియున్నది. కాని యీతద్భవములలోఁ గొన్నియింకను మార్పుల నొందుచుఁ దొల్లింటి మూలరూపములతో నెట్టిపోలికయు లేకుండ మాఱినవి. ఇట్టిపోలికలు గుర్తింపరాని శబ్దములనే వైయాకరణులును నిఘంటుకారులును దేశ్యములనిరి. ప్రాకృతభాషలలోని దేశ్యశబ్దములకును నేఁటి యార్యభాషలలోని దేశ్యశబ్దములకును నిటీవల భాషాశాస్త్రమున గలిగిన యభివృద్ధిమూలమున మాతృకలు కనుగొనఁబడుచున్నవి. ద్రావిడ భాషల విషయమున నిట్టిపరిశోధన మింకను జరిగియుండలేదు. కాల్డ్వెల్ నాఁటనుండియు ద్రావిడ భాషలకును నార్యభాషలకును సంబంధములేదను నభిప్రాయము స్థిరముగ నిలుచుటచేఁ బరిశోధకు లీవంకకుఁ దమదృష్టిని ద్రిప్పరయిరి. తక్కిన ద్రావిడభాషల మాటయెట్లున్నను నాంధ్రభాషను గూర్చి యీ విషయమై నేనుచేసిన పరిశోధనముల ఫలితమును మఱియొక యధ్యాయమునఁ జూపుచున్నాను. కాల్డ్వెల్ పండితుఁ డీసందర్భమున సంస్కృతముతో సంబంధింపవని యిచ్చిన పదముల పట్టికను గూర్చి మాత్రమిచ్చట ముచ్చటించుట యుక్తము. అతఁ డాయాపదములకు సంబంధింపని సంస్కృత శబ్దముల నిచ్చుటచేఁ బోలికలు సరిగఁ గానరాకున్నవి. కాని యాపదములకన్నిటికిఁ దగిన సంస్కృత శబ్దములను నిరూపింపవచ్చును. ఈక్రింది పట్టికలో కాల్డ్వెల్ ఇచ్చిన తమిళపదములు, ఆతఁడిచ్చిన సంస్కృతపదములు, వానికి సరియైన సంస్కృత పదములును వరుసగాఁ జూపఁబడుచున్నవి.

తమిళము.	కాల్డ్వెల్ ఇచ్చిన సంస్కృతపదము.	సరియైన సంస్కృత పదము.
అప్పన్	పితృ	ఋంబః
ఆయి	మాతృ	మాయి (హిందీ)
తాయి	మాతృ	ధాత్రీ
మగన్	సూను	మహాన్
మగళ్	దుహితృ	మహతీ
తలెయ్	సిరస్	తల
శెవి	కర్ణ	శ్రవస్
వాయ్	ముఖ	వక్త్ర
మయిర్	కేశ	శ్మశ్రు

కెయ్	హ స్త	కర
వాన్	దివ్	వ్యోమన్
నాళ్	దివస	నాళీ
ఇరవు	నక్	రాత్రి
ఞాయిరు	సూర్య	ప్రా. నేసర్
తీ	అగ్ని	తేజస్
నీర్	అప్	నీర, నార,
మీన్	మత్స్య	మీన
మలెయ్	పర్వత	మలయ
కల్	అశ్మన్	గ్రావన్
ఇల్	వేశ్మన్	నిలయ
ఊర్	గ్రామ	పూర్
ఆనెయ్	హస్తిన్	అనేకప
కుదిరెయ్	అశ్వ	ఘోట
నాయి	శ్వాన	శ్వాన
పఱి	సూకర	పోత్రిన్
పరవెయ్.	వయస్	పారావత
కఱు	కాల	కృష్ణ
వెళ్	శుక్ల	శ్వేత
శె	రక్త	శోణ.
పెరు	మహత్ . . .	పృథు
శిఱు	అల్ప	శ్లక్ష్ణ
ఇన్	మధుర	ఇక్షు.
తిను	భక్ష్	తృణ్
నిల్ ... :	స్థా	నిష్ఠా
ఏఁగు	చర్	ఇ
కొల్	హన్	క్రూర

మొదలయినవి.

4. "ద్రావిడభాషలలో గ్రంథస్థలములుగాని వనేకములున్నవి. వీనిలో సంస్కృతపదములు లేనేలేవని చెప్పవచ్చును. సంస్కృతపదముల నుపయోగించుఁ గొన్నిభాషలలో నవి యంత యావశ్యకములు కావు. వానిని విడనాడినను నాభాషలకు లోపములేదు."

సమాధానము.

గ్రంథస్థములుగాని ద్రావిడభాషలనుగూర్చి యెక్కువగాఁ బరిశోధనము జరుగలేదు. వీనిలో సంస్కృతపదము లెక్కువగా లేకుండుటకుఁ గారణము తఱువాతికాలపు ఆర్య విజ్ఞాన మీభాషలను మాట్లాడు జాతులకుఁ జేరకుండుటయే. సంస్కృతపదములుగాక తక్కిన శబ్దజాలమునకును, గ్రంథస్థములయిన భాషలలోని తద్భవ, దేశ్యశబ్దజాలమునకును సంబంధము పరిశోధకులు గుర్తించియే యున్నారు. సంస్కృత ప్రాకృతభవములైన శబ్దములను ద్రావిడభాషలు విడనాడఁ గలవనుట సరికాదు. గంజి, నీరు, అంబలి, కూడు ; గరిటె, తెడ్డు, గిన్నె ; కట్టెలు, విసనకఱ్ఱ, మంచము, చాప, గొడ్డలి, కత్తి; ఇల్లు, కొట్టు, అంగడి, అటక ; మేక, గొఱ్ఱె, గుఱ్ఱము, గాడిద; అప్ప, అమ్మ, మామ, అత్త, బావ, అక్క:—ఇట్టి వందలకొలది సంస్కృత ప్రాకృతభవములను తెలుఁగువారు విడనాడఁ జాలరు.

5. "భాషానిర్మాణము:—శబ్దజాలముమాట యెట్లున్నను భాషానిర్మాణవిషయమున సంస్కృతమునకును ద్రావిడభాషలకును నెట్టి సంబంధమును లేదని చెప్పుచు కాల్డ్వెలు ఈ క్రింది విషయములను వివరించి యున్నాఁడు

1. "సంస్కృతములోని లింగమునకును ద్రావిడభాషలలోని లింగమునకును సంబంధమేలేదు. సంస్కృతములో లింగము శబ్దముల యంతములను బట్టియుండును. ద్రావిడభాషలలో నిది సహజలింగము. ఇందు శబ్దముల యంతములతోఁ బనిలేదు."

సమాధానము.

సంస్కృతములోఁగూడ సంపూర్ణముగ శబ్దముల యంతముల ననుసరించి లింగమేర్పడునని తలంపవీలులేదు. అకారాంత శబ్దములలో దారాః వంటి శబ్దములు కొన్ని పుంలింగములు. ఇకారాంతములలో పుంలింగములును స్త్రీలింగములునుగూడ గలవు. అ, ఇ, ఉ, ఋ, లు అంతమందుగల శబ్దములు మూఁడు లింగములందును గలవు. ఇట్లే హలంతశబ్దములందుగూడ నొక నిర్ణయములేదు. కాని శబ్దముల లింగము ననుసరించి వానితోఁ జేరు విభక్తి ప్రత్యయములు మాఱుచుండుననుట నిజము. ప్రాకృతభాషలలో శబ్దముల యంతములు వివిధముగ మార్పుల నొందుటచే నేశబ్ద మేలింగమో నిర్ణయించుట కవకాశము లేకపోయినది. రానురాను నేఁటి యార్యభాషలయందు గొన్నిటిలోఁ దప్ప శబ్దములనుబట్టి తెలియఁదగిన లింగజ్ఞాన మంతరించినది.

ఈ లింగజ్ఞాన మున్నకొలఁది యార్యభాషలలోఁగూడ నెన్నియో తబ్బిబ్బులు గానవచ్చుచున్నవి. ద్రావిడభాషలలో లింగముల యవస్థయు నిట్లే యున్నది. ఆర్యభాషలలో లింగజ్ఞానము మిగిలియున్నంత మట్టుకు ద్రావిడభాషలలోఁ గూడ లేకపోలేదు. శబ్దమును వినినంతనే దాని యంతమునుబట్టి కొన్నిమాటల లింగమును ద్రావిడభాషలలోఁ దెలిసికొనవచ్చును. తెనుఁగులో తొయ్యాలి, పైదలి, కలికి, ముండమోపి, నంగనాచి, మారి, ఆలి, ఉగ్మలి, మొదలగు శబ్దములలోని ఇకారమును, మించుఁబోడి, వన్నెలాడి మొదలగు శబ్దములలోని ఇప్రత్యయమును, ఎఱుకత, కొఱవత, బోయత, మెలత, చేకిత, మాలెత మొదలగువానిలోని తప్రత్యయమును, పొలఁతి, పడతి, నాతి, గోతి మొదలగు వానిలో తిప్రత్యయమును, వెలఁది, మాలది, మొదలగువానిలోని ది ప్రత్యయమును స్త్రీలింగద్యోతకములుగ నున్నవి. బుడ్డ, బుడ్డి ; టింప, టింపి; పిచిక పిచికి, మొదలగు జంటలలో మొకటిది శబ్దరూపమునుబట్టియే పుంలింగమనియు రెండవది స్త్రీలింగమనియు ద్యోతకమగుచున్నది. ఇట్లే స్త్రీలపేళ్లను హ్రస్వము చేసి పిలుచునప్పుడు పాపి, సూరి, గురివి, వెంకి, మొదలగురీతుల ఇకారమును స్త్రీలింగ ప్రత్యయముగ వాడుట సర్వసాధారణము. ఇట్లే యితర ద్రావిడ భాషలయందును గలదు.

2,4. "సంస్కృతములోవలె ద్రావిడభాషలలో విభక్తి ప్రత్యయములు లేవు. విభక్తి ప్రతిరూపకావ్యయములు మాత్రము ప్రాతిపదికములకుఁ జేర్పఁబడును. ఏకవచనములో విభక్తుల కేప్రత్యయములు చేరునో బహువచనమునందును నవియేచేరును. ఏకవచనమునఁ బ్రాతిపదికమునకును, బహువచనమున బహువచన ప్రత్యయమునకును నివి చేర్పఁబడును. సంస్కృతములో మూఁడు వచనములందును మూఁడు ప్రత్యయములు చేరును."

సమాధానము.

ఈ విషయమై యింతకుముందే కొంత వివరింపఁబడినది. సంస్కృతములోని విభక్తిప్రత్యయములన్నియు వికారముల నొందుటయు విభక్తిజ్ఞానమంతరించుటయుఁ దిరిగి విభక్తులను బోధించుటకుఁ బ్రత్యేకావ్యయములను బ్రాకృతములోను నేఁటి యార్యభాషలలోను నుపయోగింపఁ బడుటయు నింతకుముందు తెలిసికొంటిమి. నేఁటి యార్యభాషలలో సరిగ ద్రావిడభాషల యందువలెనే విభక్తివిధానము కాన్పించుచున్నది. ఒక్క యుదాహరణము చాలును,

హిందీ: రామ్; తెలుఁగు: రాముఁడు.

	ఏక.		బహు.	
	హిందీ	తెనుఁగు	హిందీ	తెనుఁగు
ప్ర.	రామ్	రాముఁడు	రామ్-లోగ్	రాములు
ద్వి	రామ్-కె	రాముని	రామ్-లోగక్-కె	రాములను
తృ	రామ్-సే	రామునిచే, రామునితో.	రామక్-లోగ్-సే	రాములచే, రాములతో
చ.	రామ్-కే	రామునికై	రామక్-లోగ్-కే	రాములకై
ప.	రామ్-సే	రామునికంటె	రామక్-లోగ్-సే	రాములకంటె
ష	రామ్-కే	రామునికి	రామక్-లోగ్-కే	రాములకు
స	రామ్-మే	రామునియందు	రామక్-లోగ్-మే	రాములందు
సం.	హేరామ్-	ఓరామ	హేరామక్-లోగ్	ఓరాములారా

3. "ద్రావిడభాషలలో సముహాద్వాచక శబ్దములకు బహువచనరూపములు లేవు. క్రియలలో సముహద్బహువచనము లింకను నడుదుగనున్నవి. సంస్కృతములో నట్లుగాదు."

సమాధానము

తమిళములోఁ బూర్వకాలమున నెట్లున్నను నేఁటి తమిళమునందును నితర ద్రావిడభాషలయందును నిట్టివాడుక కానరాదు. ప్రాకృతావస్థలో నేకవచన బహువచన రూపములకు భేదము పోయినది. నేఁటి యార్యభాషలలోఁ గూడ నట్లే యున్నది. బహుత్వమును దెలుపుటకు నేఁటి యార్యభాషలయందు ప్రత్యేక సమూహవాచక శబ్దములుపయోగింపఁబడుచున్నది. అట్లే ప్రత్యేక ద్రావిడభాషలయందును గాన్పించుచున్నది.

5. "ఇండో యూరోపియను భాషలలోఁ గ్రియల కుపసర్గములు చేరుచుండును. ద్రావిడభాషలలో నుపసర్గములు లేవు. వానికిమాఱుగఁ బ్రత్యేక శబ్దములు పదముల తఱువాత చేరుచుండును."

సమాధానము

ప్రాకృతభాషలలోనే యుపసర్గలు ధాతువులతోఁ గలసిపోయి వికారమునుబొంది, యవి యుపసర్గలను గుర్తులేకుండఁ బోయినవి. ఉపసర్గలతోఁ గూడిన సంస్కృతధాతువులు ప్రత్యేకధాతువులుగాఁ బ్రాకృతములో వెలసి

నవి. వానికిఁ బ్రత్యేకపదములు చేర్పఁబడుచు వచ్చినవి. నేఁటి యార్యభాషలలోను ద్రావిడభాషలలోనుగూడ నట్లే జరిగినది

6. సంస్కృతమునందలి విశేషణములకు విశేష్యములకువలె లింగ విభక్తివచనములనుబట్టి వేర్వేరురూపములు గలుగుచుండును. ద్రావిడభాషలయం దట్లుగాదు.

సమాధానము.

సంస్కృతమునందలి యీ విధానముగూడఁ బ్రాకృతములందును మార్పుల నొందినది. ఈ విషయమున నేఁటి యార్యభాషలయందు వైవిధ్యము గాన్పించుచున్నది. సంస్కృతములో విశేషణము వచనమునందును విశేష్యము ననుసరించుచుండ గౌడభాష లన్నిటిలోను ప్రథమేతరవిభక్తి ప్రాతిపదికమే యేక బహువచనములలో నొక్కరూపమున నున్నది. సింధీలో మాత్రము విశేషణముయొక్క స్త్రీలింగ బహువచనము విశేష్యము ననుసరించును. విశేషణములతోఁ జేరు విభక్తిప్రత్యయముల విషయమునఁ గూడ సంస్కృతమునకును నేఁటి గౌడభాషలకును గొంత భేదమున్నది. విశేష్యముల ప్రథమేతర విభక్త్యేకవచన ప్రాతిపదికము తూర్పుహిందీ, వ్రజభాషలలో 'ఆ,' మరాఠీభాషలో 'యా,' లతో నంతమైయుండగా విశేషణముల 'యా' రూపము 'ఆ' తో నంతమగుచున్నది. ఇంకను నిట్టిభేదము లనేకము లున్నవి. ఇట్టి వ్యవహారము గౌడభాషలలో నుండుటకుఁ గారణ మాభాషలలో దీర్ఘాచ్చులతో నంతమగు పదము లుండుటయే. ద్రావిడభాషలలో దీర్ఘము లన్నియు హ్రస్వములగుటచే నీ విధానము నంతరించినది.

7. ద్రావిడభాషలలోఁ గ్రియాజన్య విశేషణముల నెక్కువగ వాడుదురు. సాధారణ విశేషణముల వాడుక చాల తక్కువ.

సమాధానము.

గౌడభాషలలోఁ గూడ, ముఖ్యముగఁ బశ్చిమ దక్షిణ గౌడభాషలలో నిట్లే యున్నది.

8. ద్రావిడభాషలలో నుత్తమపురుష బహువచనమున రెండు రూపములున్నవి. అందొకటి మాట్లాడుచున్నవారిని కలిపియు (మనము), మఱియొకటి మాట్లాడుచున్నవారిని విడిచిపెట్టియు (మేము) ప్రయోగింపఁ బడును. సంస్కృతములో నిట్లులేదు.

సమాధానము.

ఈ విషయమై గ్రియర్సన్ గారిట్లు చెప్పుచున్నారు. "ఉత్తమ పురుష బహువచనములోఁ దమిళము, మళయాళము, కురుఖ్, కుఇ, తెలుఁగు అను ద్రవిడభాషలలోమాత్రము రెండురూపములున్నవి. కురుఖ్, కుఇ, తెలుఁగు అను భాషలలో నెదుటివారిని విడిచిన రూపమే తమిళ మళయాళములలో వానిని చేర్చునట్టి రూపముగా నున్నది. ఇందువలన మూలద్రావిడభాషలో నుత్తమపురుష బహువచనమున రెండు రూపములింకను గలుగలేదని యూహింపవలసి యున్నది. కన్నడము, గోండు, బ్రాహూఈ భాషలలో నుత్తమపురుష బహువచనమున నొక్కరూపము మాత్రముండుట యీ యూహను బలపఱుచుచున్నది. కావున నుత్తమ బహువచనమున రెండు రూపము లుండుట మఱియొక భాషాకుటుంబము సంపర్కమువలనఁ గలిగి యుండవలెను. ముండా భాషలయందు బహువచనమున రెండు రూపము లున్నవి. ద్రావిడ భాషలయందును రెండురూపము లుండుట యీ ముండా భాషల సంపర్కము మూలముననే యయి యుండును"

ఈ విషయమింకను 'సర్వనామప్రకరణము'న ముందు చర్చింపఁబడును.

9. ద్రావిడభాషలలోఁ గర్మణిప్రయోగము లేదు. సంస్కృతములో నున్నది. కర్మణిభావము ద్రావిడభాషలలోఁ బ్రత్యేక క్రియలను జేర్చుటవలనఁ దెలుపఁబడును.

సమాధానము.

నేఁటి గౌడభాషలలో ద్రావిడభాషల యందువలె కర్మణిప్రయోగము మృగ్యముగా నున్నది.

10. ద్రావిడభాషలలో సముచ్చయార్థము శత్రర్థకములును, క్త్వార్థకములును వాడఁబడును. సంస్కృతములో సముచ్చయచిహ్నము ప్రత్యేకముగ నున్నది.

సమాధానము.

నేఁటి గౌడభాషలలో ద్రావిడభాషలయందువలెనే యున్నది.

11. ద్రావిడభాషలలో నఞర్థక్రియలున్నవి. సంస్కృతములో లేవు.

సమాధానము.

ప్రాకృతములలో నఞర్థకమగు నకారము ధాతువులతోఁ జేరుచు వచ్చినది. నేఁటి సింధీభాషలో క్రియారూపములోనే మార్పుగలిగి నఞర్థకము దెలుపఁబడుచున్నది.

12. ద్రావిడభాషలలో సంబంధార్థక సర్వనామములు లేవు. వాని యర్థమును దెలుపుటకు సంబంధార్థక క్రియాజన్య విశేషణములు వాడుకలో నున్నవి.

సమాధానము.

ద్రావిడభాషలలో సంబంధార్థక సర్వనామములు లేవనుట సరికాదు. యావను, ఎవన్, ఎవఁడు మొదలగునవి సంబంధార్థక సర్వనామములే. ఇవి సంస్కృతములోని యః అను సంబంధార్థక సర్వనామమునకు వికారములే. ప్రశ్నార్థక సర్వనామము ద్రావిడభాషలలో లేదనియు సంబంధార్థక సర్వనామమే ప్రశ్నార్థమున నుపయోగింపఁబడుచున్నదనియుఁ జెప్పుట యుక్తము.

13. ద్రావిడభాషలయందలి వాక్యనిర్మాణపద్ధతి సంస్కృతమునకు భిన్నముగా నున్నది. దీనికి సమాధానము లిదివఱకు నీయఁబడియే యున్నది.

ద్రావిడభాషలయందు తెనుఁగున కీయఁదగిన స్థానము.

ద్రావిడభాషల కన్నిటికిని మూలభాష యొకటి యుండవలెను. అట్టి భాషయొక్క లక్షణములు చాలవఱకు నేఁటి తమిళభాషయందు నిలిచియున్నవనియు, అందుచే నదియే ప్రాచీనమ ద్రావిడభాష యనియు కాల్డ్వెల్ పండితుఁడు తలంచియుండెను. కాని యిటీవలి పరిశోధనముల మూలమునఁ బ్రాచీన ద్రావిడభాషా లక్షణములు తెలుఁగు మొదలగు భాషలయందెక్కువగ నున్నవని తెలిసెను.

తమిళ మళయాళములు ఒకే భాషయొక్క రెండు శాఖలు. కన్నడము తమిళముతోఁ గొన్ని పోలికలను గలిగియున్నను నెక్కువ విషయములందు తెనుఁగుతో సంబంధించి యున్నది. తుళు, కొడగు, తోద, కోత భాషలు తమిళకన్నడములకు మధ్యస్థానము నాక్రమించియున్నవి. కురుఖ్, మల్తో భాషలకును నాస్థానమునే యివ్వవలెను. గోండు, కోందుభాషలు తమిళమును కంటెఁ దెలుఁగునే యెక్కువ పోలియున్నవి. కోలామీ, నాయకీ, భీలీ భాషలకుఁ గూడ నదియేస్థానము నీయవలయును. తెలుఁగుభాష తక్కిన ద్రావిడ భాష లన్నిటికంటె స్వతంత్రమగు స్థానము నాక్రమించుచున్నదని గ్రియర్సన్ పండితుని యభిప్రాయము.

తెలుఁగునకుఁ గల యీ ప్రత్యేకత్వమునకుఁ గారణమేమి? ప్రాచీన ప్రాకృతభాషల కిది తక్కిన ద్రావిడభాషలకంటె నెక్కువ దగ్గఱగా నుండుట యే యని యీ గ్రంథమును జదువుచున్నపుడు గోచరింపఁగలదు. ఆంధ్రభాషా

చరిత్రము వ్రాయునప్పు డొకవంక తక్కిన ద్రావిడభాషలకును మఱి యొకవంక ప్రాచీన ప్రాకృతభాషలు, నేఁటి యార్యభాషలకును గల సంబంధములను పోలికలను జూపుట యావశ్యకమగును. ఈ విషయమై పరిశోధనమును క్రొత్తగ నారంభించియుండుటచే నిందు గొన్ని స్ఖాలిత్యము లుండవచ్చును. చిన్నచిన్న వివరములలో నభిప్రాయభేదము లచ్చటచ్చట గలిగినను గ్రంథమును జదివిన వెనుక మొత్తముమీఁద నాంధ్రభాషయు దానితో సంబంధించిన యితర ద్రావిడభాషలును బ్రాకృతభాషాభేదములే యను నభిప్రాయము పండితుల మనస్సునం దంకురించినచో నదియే నేను చేసిన కృషికిఁ బ్రతిఫలము కాఁగలదు.

ఉపోద్ఘాతమున కనుబంధము.

(i) 1931-జనాభా నివేదికలో తెనుఁగును గూర్చి వ్రాయఁబడిన యంశము లీక్రింద సంగ్రహముగా చూపఁబడినవి:—

"మాతృభాషయనఁగా నేమి?"

"1921 - సంవత్సరమున జనాభా తీసికొన్నప్పుడు 'మీ మీయింట సాధారణముగా నేభాష మాట్లాడుకొందురు? అని అడుగుచుండిరి. ఈ (1931) జనాభా సమయమున "నీ మాతృభాషయేమి?" అని అడిగిరి. మాతృభాష యేది యను విషయమున నెవ్వరు నెట్టి సందేహమును పడనక్కఱలేదని యెంచుచుందురు. కాని, జాతులును భాషలును నొకదానితోనొకటి కలియుచుండు నీ దేశమున సాంఘికాచారములందును, మత నియమములందునువలె భాషా విషయమునఁ గూడ మాతృభాష యిదమిత్థమని చెప్పుట కష్టమగుచుండును. కావున, నీ విషయమున నెట్టి ప్రశ్ననువేయుట అను విషయమై నిర్ణయించుట కొంచెము కష్టమయ్యెను. సాధారణ మనుష్యుఁడు సరియైన ప్రత్యుత్తరమిచ్చుటకు సరియైన, సూత్రప్రాయముగనుండు ప్రశ్నను కోరుచుండును. కొందఱీ విషయమున నెట్టి ప్రశ్నయును లేకుండిరి. "తమిళుఁడు తెనుఁగు స్త్రీని పెండ్లాడిన వారిసంతానముభాష యేమగును?" అని యొకఁడు ప్రశ్నించును. గంజాము జిల్లాలో తెనుఁగును ఒఱియాయుఁ గలియుచోట, తెలుగు ఒఱియాభాషల రెండింటిని గూడ మాట్లాడు తెగలవారున్నారు. ఒకటే కుటుంబములోని జనుల పేర్లలో ఒఱియా పేళ్ళు, తెనుఁగు పేళ్లుకూడ వినబడుచున్నవి; తెనుఁగువారిలోనుండు ఇంటిపేళ్లు అట్టివిలేని ఒఱియా కుటుంబములలో వినఁబడుచున్నవి. అట్టి జనులు తమ మాతృభాష యేది యని యడిగినప్పుడు సరిగ చెప్పలేరు. తమ పూర్వులనుండి యీ విషయమై తెలిసి యుండలేదు; తెలిసికొనుటకు వారికిఁ జాలినంత విద్యయులేదు. చిన్ననాఁటనుండియు వారు రెండుభాషలను మాట్లాడుచునే యున్నారు. "నీ వింటిలో ఏ భాష మాట్లాడెదవు?" అని తొలిసారి యడుగఁగా 'తమిళము' అని చెప్పినవాఁడు, నా యెదుటనే తిరిగి 'నీ మాతృభాషయేది?' అని యడిగినప్పుడు 'తెలుఁగు' అని ప్రత్యుత్తరమిచ్చెను. ఈతఁడు తెలుగువాఁడు; తెలుఁగురాని తమిళ స్త్రీని పెండ్లాడినాఁడు; కాఁబట్టి, గృహకృత్యములు సరిగ జరుగుటకు భార్యభాషను నేర్చికొని, ఇంటిలో తమిళమును మాట్లాడుచున్నాఁడు. కడపజిల్లాలో ఒక సూపర్వైజరు తన ప్రశ్నకు సరియైన సమాధానము చిక్కక, "నీ తల్లిపాలతో ఏ భాషను త్రాగినావు?" అని ప్రశ్నించినాఁడు. ఈ ప్రశ్నకు వెంటనే సరియైన సమాధానము వచ్చినది.

ii. ఉపభాష.

ఒక భాష మాతృభాషగాఁ గలవారు కొందఱు ఇతరభాషాప్రదేశనివాసమువలనను, వ్యవహారవశమునను మఱియొక, లేక కొన్ని, భాషలను నేర్చియుండవచ్చును. అట్లు నేర్చిన యితర భాషల కుపభాషలని పేరు.

iii. చెన్నరాజధానిలోని భాషలు.

చెన్నరాజధానిలో తమిళము, మళయాళము, తెనుఁగు, కన్నడము, తుళు, హిందూస్థానీ, అను ప్రాంతగలభాష లాఉన్నవి. వీనిలో తెనుఁగన్నిటికంటె సుస్వరితమును, శ్రావ్యమునునై యున్నది. దీని యైరోపా భాషలలోని 'ఇటాలియను' తోఁబోల్చుట సరిగనే యున్నది. కాని, కొన్ని ఇటాలియను ఉపభాషలు చెవి కసహ్యముగా నుండునట్లే, తెలుగునఁ గూడ నన్ని యుపభాషలును నొక్కరీతిగనే శ్రావ్యముగ నున్నవని చెప్ప వీలులేదు.

iv. తెలుఁగుభాషకు సరిహద్దులు.

(అ) I తెలుగు-ఒరియా సరిహద్దు:— గంజాము జిల్లాలోను, విశాఖపట్టణము ఏజెన్సీలోను కొన్ని ప్రదేశములలో రెండు భాషలును సరిసమానముగ నూటికేఁబది వంతున నున్నారు; కొన్ని ప్రదేశములలో రెండుభాషలును నూటికేఁబదివంతును పొందియుండలేదు. సముద్ర ప్రాంతమందెల్ల తెనుఁగువా రుండుట గమనింప దగినది బుషికుల్యా ముఖద్వారముఁదాఁకుఁ దెనుఁగువారున్నారు. కొన్ని రీతులుగ బుషికుల్యా నదియు, దాని యుపనదులను ఒరియా భాషకు దక్షిణపు టెల్లయని చెప్పవచ్చును .. ..విశాఖపట్టణము ఏజెన్సీలో నారంగపూరు ఉత్తరభాగము, జయపురము, కోరాపుట్టు తాలూకాలలో ఒరియాభాషయే ప్రధానమైనదని వలెను; కాని, యిచటఁగూడ నాభాష కోయమొదలగు భాషల ప్రదేశము నాక్రమించుచున్నదనియే చెప్పవలెను . విశాఖపట్టణము ఏజెన్సీకి దక్షిణముగ వచ్చినకొలఁదిని తెనుఁగు భాష ప్రబలముగ నున్నది, గూడెము, శిరివల్లి తాలూకాలలోను పార్వతీపురం తాలూకా దక్షిణమునను తెనుఁగ ప్రధానభాషయని చెప్పవలెను.

(ఆ) II. తెలుఁగు - కన్నడముల సరిహద్దు:— ఈయెల్ల ఉత్తరమున పాపఘ్నీ నదియు దాని యుపనదియగు చిన్న హగరీయు నని చెప్పవచ్చును. మడకశిరా తాలూకా పశ్చిమ భాగము కొంచెము తప్ప అనంతపురము జిల్లా యంతయు తెనుగుఁ దేశమందే చేరుచున్నది. ఇచట తెనుఁగు సరిహద్దు మైసూరు సంస్థానములోనికి చొచ్చుకొని పోవుచున్నది. ఆ సంస్థానములోని కోలారు జిల్లాలోని జనులలో మూఁడువంతులలో రెండువంతులమంది తెలుఁగునుమాతృభాషగా చెప్పికొని యున్నారు. ఈ యెల్ల హిందూపురమునుండి దుప్పముకటు వఱకున్నదని చెప్పవచ్చును; కాని, యీ విషయము మైసూరు జనాభా లెక్కలవలన నిర్ణయము కావలసియున్నది. ఈ యెల్ల సేలము జిల్లాలోని హోసూరు తాలూకా ఉత్తరపు భాగమును కోసికొనిపోయి, పుత్తూరు, చిత్తూరు,తిరుత్తని తాలూకాలలోని దక్షిణ భాగములను తెనుఁగు ప్రదేశమునఁ జేర్చుచు, చిత్తూరు - ఉత్తరార్కాడు జిల్లాల సరిహద్దు ననుసరించి, చెంగల్పట్టు జిల్లాలోని తిరువళ్లూరు, పొన్నేరి తాలూకాలను తెనుఁగుదేశమునఁ జేర్చుచు, పులికాడు సరస్సునకు దక్షిణమున సముద్రమును గలియుచున్నది.

(ఇ) III. తెలుగు - అరవముల సరిహద్దు:— దక్షిణమున అరవదేశములో తెనుఁగునకెల్లను నిర్ణయింప వీలులేదు. తూర్పు-పడుమటి కనుమల మధ్యమునందెల్ల తెనుఁగు కొలదిగనో గొప్పగనో వ్యాపించి యున్నది. దక్షిణ ఆర్కాడు దక్షిణపు తాలూకాలలోఁదప్ప, తంజావూరుజిల్లా, పుదుకోట సంస్థానము, రామనాథ, శివగంగ జమీందారీలు, తామ్రపర్ణీనదికి దక్షిణముననున్న తిరునల్వేలిజిల్లా,—ఇచట నచట నన నేల, దక్షిణదేశమందెల్లెడల తెనుఁగు మాతృభాషగా వినవచ్చుచున్నది. ఈ యెల్ల ఒక మార్గమును పట్టలేదు; కాని, రెండు విషయములుమాత్రము గమనింపఁ దగినవి— (i) మిట్ట ప్రదేశము ననుసరించుట (ii) రాయల సీమలోని నల్ల రేగడభూముల నాశ్రయించుట. తూర్పు తీరమునను, నదీముఖద్వారములను తెనుఁగు లేదు. తిరునల్వేలి, రామనాథ జిల్లాలలోని కనుమలకు తూర్పుననున్న ఎఱ్ఱమట్టి భూములలో తెనుఁగువారు పలుచగను, సత్తూరు, శ్రీవిల్లిపుత్తూరు, శంకర నారాయణర్ కోవిల్, కోవిల్

పత్తి తాలూకాలలోని నల్లరేగడ భూములలో అధికముగను గానవచ్చుట గమనింపఁదగినది. ఇట్లే, మధురజిల్లాలోని తిరుమంగళము తాలూకా నల్లరేగడభూములకు ప్రసిద్ధి; ఇచట తెనుఁగువారెక్కువగ నున్నారు. ఆ జిల్లాయందే మేలూరు తాలూకాలో పచ్చని భూము లున్నవి; ఇచట తెనుఁగువా రంతగా లేరు.......

(ఈ) IV. పడమటి తీరము:— ఈ తీరమున గూడ తెనుగువారు స్థిరనివాసము నేర్పఱచుకొని యున్నారు. దక్షిణ కనరా జిల్లాలోని 'కొరగ' లట్టివారు. వీరికొక రహస్య భాష యున్నది. ఇతరులు వినుచుండఁగా వారు దానిని మాట్లాడరు కాని, అది తెలుఁగును బోలియుండునని తెలియుచున్నది. శ్రీ రనంతపురమునుండి యొక రాజు సేనతో నా ప్రదేశమునకు వచ్చియుండినట్లు వీరియందొక నైతిహ్యమున్నది.

తెలుఁగువారి యుపభాషలు.

తెనుఁగు మాతృభాషగాఁ గలిగి మఱియొకదాని నుపభాషగా వాడుచుండు తెనుఁగువారి సంఖ్య, తమిళము మాతృభాషగాఁ గలిగి యుపభాషల నవలంబించిన తమిళుల సంఖ్యకంటె నాలుగురెట్లెక్కువగా నున్నది. ఈ దేశమునందు తెనుఁగెంత విరివిగ వ్యాపించియున్నదో తెలియఁగలదు. హిందుస్థానీ భాష మాట్లాడువారికంటెను తెనుఁగు మాతృభాషగాఁ గలవా రెక్కువగ ననేక ప్రదేశములందు వ్యాపించియున్నారు తెనుఁగువారెక్కువగ నుపయోగించు నుపభాష తమిళము; కాని, తక్కిన భాషలు మాట్లాడువారు సుందరిగనో, గొప్పగనో తెనుఁగును మాట్లాడుచుందురు. గోదావరి, కృష్ణా జిల్లాలలో తెనుఁగెక్కువగా నుండుటవలన నితరులకు వారి కుపభాషలు లేవు; పుదుకోట్టై సంస్థానములో తెనుగువారిలో నూటికి తొంబది యెనిమిది మంది తెనుఁగునే యెక్కువ జీవనమునందు వాడుదురు ... తెనుగువారిని రాజులగ 'దక్షిణాపథ విహార' యని వర్ణింపవచ్చును, భాషలను నేర్చుకొనుటయం దసమానులే వారు.''

II

చెన్నరాజధానిలోని జనసంఖ్యలో (ప్రతి 10 000 మంది) ఈ మాతృభాషల మాట్లాడువారీక్రింది విధముగ నున్నారు:—

	1931	1921	1911	1901
తమిళము	4,013	4,11	4,0 0	4 035
తెలుఁగు	3,768	3,772	3,769	3,706
మళయాళము	790	754	740	739
ఒరియా	392	368	383	468
కన్నడము	366	361	382	406
హిందుస్థానీ	260	234	233	230
తుళు	121	126	122	128

III

ఉపభాషలు (Dialects).

తెనుఁగు మాట్లాడువారు తమభాషకు వేఱుగా చెప్పుకొనిన కొన్ని శబ్దములు:—

గంజాముజిల్లా దరుల (2);

విశాఖపట్టణము:—అఘ్రు (84); బగత (27); బోయ (13); చెంచు (277); ద్రవిడ (1, 487); ఏకవన్ (2); ఏతి (40); జోగి (6); మాల (313); మొసిరి (23); ముల్వాళి (2); రెడ్డి (10); తిత్తియ (14); ఉపాప్పరు (2); వైష్ణవ (4); యాత(9).

తూర్పు గోదావరి-బసగొల్ల (7), దొమ్మర (43); వుప్పరి (1).

పశ్చిమ గోదావరి:—మోటు (3) ;

కృష్ణ:—రంగిరాజు (30); యానాది(10).

అనంతపురము:— జోగ (13).

బళ్లారి:—బాటక (3); వడ్డరు (20).

మధుర:—ముత్తువర్ (70).

కోయంబత్తూరు:—తోడియ (2); తొట్టియర్ (3).

IV.

ద్రావిడభాషా కుటుంబములో తెనుఁగునకుఁ గల స్థానము.

వర్గము	భాష	ఉపభాష	మొత్తము సంఖ్య (000లు వదలఁబడినవి) 1931	1921	1911	1901	10,000 కింటికి 1931-లో
ద్రావిడవర్గము,	తమిళ్ము		18,897	17,5[illegible]7	17,038	15,544	4,004
		ఇరుళ	2	1	2	1	...
		కొరవ, లేక యెరుకుల	41	35	43	41	9
	మళయాళము		3,727	3,226	3,099	2,861	790
	కన్నడము		1,686	1,504	1,502	1,531	357
		బడగ	43	40	39	34	9
	తుళు		566	541	513	496	121
	తోడా		1	1	1	1	...
	కోత		1	1	1	1	...
మధ్యస్థవర్గము,	కుయి, లేక కోందు		385	342	371	357	82
		జాతాపు	20	...	...	...	4
		పెంగో	2	...	...	...	...
	గోండీ		3	11	8	4	2
		కోయ్, లేక, కోయ	79	46	49	47	17
	ధ్రువ		2	...	...	...	...
	కొండ		22	25	19	15	5
	పర్జి, లేక, పోరోజ		39	52	59	26	8
		ఝోడియా	5	...	...	...	1
ఆంధ్రవర్గము:—	తెలుఁగు		17,783	16,144	15,782	14,315	3,768

రెండవ ప్రకరణము.

సంస్కృత ప్రాకృతములకును

తెనుఁగునకును గల

సంబంధము.

సంస్కృత ప్రాకృతములు.

ఆంధ్రశబ్దముల వ్యుత్పత్తిని సరిగ నిర్ణయించుటకు సంస్కృత ప్రాకృత ధ్వనులకుఁగల సంబంధమును, ప్రాకృతాంధ్రముల ధ్వనులకుఁగల సంబంధమును ముందుగఁ దెలిసికొనవలెను. ఈ మార్పులను గమనింపక పరిశోధకులింతవఱకుఁ గేవల ద్రావిడదృష్టితోడనే వ్యవహరించియున్నారు. సంస్కృత ప్రాకృత దృష్టితోఁ గూడఁ బరిశోధనలను సాగించినచో నేమి తేలునో యను నుద్దేశముతో చేయఁబడిన కృషి కీ యధ్యాయము ఫలితము. ఇందు పొందుపఱుపఁబడిన దంతయు సిద్ధాంతమని తలంపఁ గూడదు. అది యాంధ్ర విద్వాంసుల దృష్టిని క్రొత్తమార్గమునకు మఱలింపఁజేసిన ప్రయత్నము గాని వేఱుగాదు

ఈ క్రింది పట్టికలలో సంస్కృత ధ్వను లాయా ప్రాకృతములలో నెట్టి మార్పులఁబొందినవను విషయము నేఁటి కచ్చుపడిన ప్రాకృతవ్యాకరణముల సహాయమున నిర్ణయింపఁ బడినది. ఈ పట్టికలు పరిశోధకులకు మున్ముందుః సహాయపడఁగలవని తలంచెదను.

సంస్కృతము.	మహారాష్ట్రి	జైనమహారాష్ట్రి	మహారాష్ట్రి అపభ్రంశ	అర్ధమాగధీ	మాగధీ	మాగధీ అపభ్రంశ	శౌరసేనీ	జైన శౌరసేనీ	ఆవంతీ	ఆభీరీ	నాగర	ఉపనాగర	పైశాచీ	చూలికా పైశాచీ	అపభ్రంశ.
ఋ	ఋ అ ఇ ఈ ఉ ఊ ఎ ఒ రి	అ ఇ ఈ ఉ రి		అ ఇ ఉ ఎ రి	అ ఇ ఉ లి		అ ఇ ఊ ఎ రి	అ ఇ ఉ రి	అ		అ,ఆ ఏ,ఈ,ఉ ఋ		అ ఇ	ఋ	అ ఇ ఉ రి
ఌ	ఇ ఌ ఉ లి				లి										
ఐ	ఐ ఏ అ,ఇ	ఏ అ,ఇ		ఏ అ,ఇ			ఏ	ఏ					ఏ	ఏ	

సం.	మహా.	జై. మ.	మ. అప.	అర్ధమాగధీ	మా.	మా. అప.	శౌర	జై. శౌర	ఆవంతీ	ఆభీరికీ	నాగర	పై.	చూ. పై.	అప.
ఔ	ఔ													
	ఓ	ఓ		ఓ	ఓ		ఓ	ఓ						
అ	అ	అ		అ	అ		అ	అ				అ	అ	అ
	ఇ	ఇ		ఇ	ఇ		ఇ	ఇ						ఇ
	ఉ	ఉ		ఉ			ఉ	ఉ				ఉ		ఉ
	ఎ	ఎ		ఎ	ఎ		ఎ							ఎ
ఆ	ఇ	ఇ		ఇ				ఇ						ఇ
	అ	అ		అ	అ		అ	అ						అ
	ఈ	ఈ		ఈ										ఈ
	ఉ	ఉ		ఉ			ఉ							ఉ
	ఆ	ఆ		ఏ			ఆ				ఆ			
	ఓ			ఓ										
ఇ	అ	అ		అ										
	ఉ	ఉ		ఉ	ఉ									ఉ
	ఎ	ఎ		ఎ			ఇ							
ఈ	ఆ													
	ఈ			ఈ			ఈ	ఈ						
	ఊ			ఊ				ఊ						ఊ
	ఏ	ఎ,ఏ		ఎ,ఏ			ఏ					ఏ		ఎ

సం.	మహా.	జైన మహా.	మహా. అప.	అర్ధమా.	మా.	మా. అప.	శౌర.	జైన శౌర.	ఆవంతి	ఆభీరికీ	నాగర	పై.	చూ. పై.	అప.
ఉ	అ	అ		అ			అ			అ	అ,అ,ఉ			అ
		ఇ		ఇ	ఇ		ఇ	ఇ						
	ఉ,ఒ	ఉ		ఉ,ఒ	ఉ		ఉ,ఒ	ఉ						
ఊ	ఏ			ఉ			ఊ	ఊ						
	ఒ, ఉ	ఒ,ఉ		ఒ,ఊ	ఏ		ఏ							
	ఓ	ఓ		ఓ			ఒ	ఓ						
ఏ	ఏ	ఎయ్					ఏ				ఇ,ఈ,ఏ			
		ఇ			ఇ		ఇ							
		అ			అ									
ఓ	ఓ	ఓ		ఓ				ఉ						ఉ
	అ	అ												

సంయుక్తాక్షరములు

సం.	పాలి.	పై.	చూ.పై.	శౌ.	మా.	అ.మా.	జై.మ.	మ	నాగర.
క	క	క	క	०	०	గ, త, య	గ	०	గ
ఖ	ఖ	ఖ	ఖ	ఘ	ఘ	ఘ, హ	ఘ, హ	హ	హ, ఫ
గ	గ	గ	క	०	०	గ, త, య	०	०	గ
ఘ	ఘ	ఘ	ఖ	ఘ, భ	ఘ, భ	ఘ, హ	ఘ, హ	ఘ, హ	ఘ
చ	చ	చ	చ	०	०	త, య	०	०	०
ఛ	ఛ	ఛ	ఛ	ఛ	శ్చ	ఛ	ఛ	ఛ	ఛ
జ	జ	జ	చ	०	०	త, య	०	०	०
ఝ	ఝ	ఝ	ఛ	ఝ	ఛ	ఝ	ఝ	ఝ	ఝ
ట	ట	ట	ట	డ	ట	డ	డ	డ	డ
టు		టు, ను	•						
ఠ	ఢ	ర	ఠ	ఢ	ఢ, ఠ	ఢ	ఢ	ఢ	ఢ
డ	డ	డ	ట	డ, ట	డ, ట	డ	ల	ల	ల
ఢ	ఢ	ఢ	ఠ	ఢ, ఠ	ఢ, ర	ఢ	ఢ	ఢ	ఢ
ణ	న, ణ	[illegible]	న	న	న	ణ, న	న	న	ణ

సం.	మహా.	జైనమ.	మా.	నాగర.
క్ష	ఖ, ఛ, ఝ	ఖ, ఛ, ఝ	స్క	
క్ష్ణ	ణ్హ			
క్మ	ప్ప			
గ్మ	మ			
జ్ఞ	ణ, జ	ణ, జ	ఞ్జ	
జ్జ			ఞ్ఞ	
ట్ట	ట్ట	ట్ట	స్ట	
డ్మ	ప			
ణ్య	ణ్ణ	న్న	ఞ్ఞ	
త్య	చ్చ	చ్చ		చ్చ
త్ర	ట్ట			
త్వ	చ			
త్స	ఛ			
థ్య	ఛ			
ధ్య	ఛ			
ద్య	జ్జ	జ్జ	య్య	
ద్ర	త్ర			
ద్వ	జ			

త	త	త	త	ద	డ	త, య	ం, డ	ం, డ	త, ద
థ	ధ	థ	థ	ఢ, హ	ధ	ధ, హ	ధ, హ	ఢ, హ	ధ, హ
ద	ద	ఏ	త	ద	ద	ద, త, య	ం, ద	ం, ద	ద
దృ		తి							
ధ	ధ	ధ	ధ	ధ	ధ	ధ, హ	ధ, హ	ధ, హ	ధ, హ
న	న	న	న	ణ	ణ	న	ణ	ణ	ణ
ప	ప	ప	ప	ప	ప	ం, వ	ం, వ	ం, వ	ప, వ
ఫ	ఫ	ఫ	ఫ	ఫ	ఫ	ఫ	భ, హ	భ, హ	భ
బ	బ	వ	వ	బ, వ	బ, వ	బ, వ	వ	వ	వ
భ	భ	భ	భ	భ	భ	భ, హ	భ, హ	భ, హ	భ
మ	మ	మ	మ	మ	మ	మ	మ	మ	వ
య	య	య	య	య	య	అ, య జ, త	య, ం జ	ం, జ	య, ర
ర	ర	ర	ర	ర	ల	ర, ల	ల	ల	ల
ల	ల	ల, ళ, ళ	ల	ల	ల	ల	ల	ల	ల
వ	వ	వ	వ	వ	వ	వ, త, య	య, ం	ం	య, ం
శ	స	స	శ, స	స	శ	స	స, ఛ	స, ఛ	స, ఛ
ష	స	స	స	స	శ	స	స, ఛ	స, ఛ	స, ఛ
స	స	స	స	స	శ	స	స, ఛ	స, ఛ	స, ఛ
హ	హ	హ	హ	హ	హ	హ	ఘ, హ	ఘ, హ	ఘ, హ
ప్	ఓ	ఓ	ఓ	ఓ	ఏ	ఓ	ఓ	ఓ	ఓ

ధ్య	ఝ			
ధ్వ	ఝ			
న్ధ	మ			
న్య	ఞ	ఞ	ఞ	
ప్న	ఛ			
మ్న	ణ			
య్య	జ్జ			
ర్త	ట			
ర్ద	డ			
ర్గ	త్త	త్థ	స్త	
ర్య	జ్జ	జ్జ, య్య		
శ్చ	ఛ			
శ్న	మ్హ	మ్హ		మ్భ, మ్హ
శ్ల	ణ్హ			
ష్ట	ఠ	ర	ష్ట	ర
ష్ణ	ణ్హ			
ష్ఫ	ఫ			
ష్మ	మ్హ			మ్భ, మ్హ
స్త	థ			
హ్మ	మ్హ		స	స

సం.	మ.	జై. మ.	నా.
స్న	ణ్హ		
స్ప	ఫ		
స్మ	మ్హ	మ్స, మ్మ	
హ్న	ణ్హ		
హ్మ	మ్హ		
హ్య	జ్ఝ		
హ్ల	ల్హ		
హ్వ	భ		
హ్ణ	ణ్హ		

అచ్చుల విషయమునఁ గొన్ని విశేషములు.

1. రేఫతో సంయోగమునొందిన సంయుక్తాక్షరములోని యొక హల్లు లోపించినప్పుడు సంయుక్తాక్షరమునకుఁ బూర్వమందుండు హ్రస్వాచ్చునకు దీర్ఘము వచ్చును.

2. అట్లే శ, ష, సలతో సంయోగమునొందిన సంయుక్తాక్షరములకుఁ బూర్వమందుండు హ్రస్వాచ్చులకును దీర్ఘము కలుగును.

3. శ్ర, ష్ర, స్ర, లకుఁ బూర్వమందుండు హ్రస్వాచ్చు విషయమునఁ గూడ నిట్లేయగును.

4. య, వ, శ, ష, స, లు ద్వితీయాక్షరముగాఁ గలిగిన సంయుక్తాక్షర పూర్వ హ్రస్వాచ్చుల విషయమునను నిట్లే యగును.

5. ఎ, ఒ, అను హ్రస్వవర్ణములుగూడఁ బ్రాకృతమునఁ గలవు. ఇవి సాధారణముగ ద్విత్వాక్షరములకుఁ బూర్వమందే యుండును.

6. మయట్ప్రత్యయ పూర్వ హ్రస్వాచ్చునకు దీర్ఘము కలుగును.

7. కొన్ని యెడల ద్విత్వాక్షరములకనుస్వారము చేరుచుండును.

8. కొన్నియెడల ననుస్వారములోపించి, దాని పూర్వహ్రస్వాచ్చునకు దీర్ఘము వచ్చును.

9. కొన్నియెడల ప్రథమ హల్లుమీఁది హ్రస్వాచ్చునకు దీర్ఘము కలుగును.

10. కొన్నియెడల దీర్ఘాచ్చులు హ్రస్వము లగుచుండును.

11. కొన్నియెడల సంయుక్తాక్షరములకు విశ్లేషముకలిగి వాని మధ్యమున నొక యచ్చు చేరుచుండును.

12. అజాది శబ్దముల యాద్యచ్చునకుఁ గొన్ని యెడల లోపము గలుగును.

13. పదమధ్యమందలి యచ్చొకప్పుడు లోపించుటచే రెండుహల్లులు సంయోగమునొంది, సంయుక్తాక్షరములకుఁ గల్గు వికారముల నొందు చుండును.

14. కొన్ని యెడలఁ బదమధ్యమందలి యచ్చు తాను కూడియున్న హల్లుతోఁగూడ లోపించును

15. య, వ, లకు సంప్రసారణము గలిగి యకారము ఇకారముగను వకారము ఒకారముగను గొన్నియెడల మాఱును. అట్లుమాఱిన యిత్వమేత్వమును ఉత్వమోత్వమును గూడఁబొందును.

16. ‘అవ’ ‘ఓ’గను ‘అయ’ ‘ఏ’గను మాఱును.

17. సంధియం దుద్వృత్తాచ్చులకు,ఒనఁగా నేకపదమధ్యమందలి హల్లు లోపింపఁగా మిగిలిన యచ్చులకు మహారాష్ట్ర్యాది భాషలయందు సంధి కలుగక యవి యట్లే నిలుచును. అపభ్రంశ భాషయం దాయుద్వృత్తాచ్చులకు వివిధముగ సంధికలుగుటయో,వాని మధ్యమున వేర్వేఱు హల్లులు, ముఖ్యముగ య, వ, లు, చేరుటయో సంభవించును సాధారణముగ సమస్త పదములందు అ, ఆ + అ, ఆ = ఆ; ఇ, ఈ + ఇ, ఈ = ఇ, ఈ ; ఉ, ఊ+ఉ, ఊ = ఉ, ఊ,లుగ సంధి నొందుచుండును. అ, ఆ + ఇ = ఏ ; అ, ఆ + ఉ = ఓ, గా సమస్త పదములందే సంధినొందును. అ,ఆ, లపై నసవర్ణాచ్చు చేరునప్పుడు సమాసములందు పూర్వాచ్చునకు లోపముగలిగి, యుత్తరాచ్చు మిగులును. సమాసములందును నుద్వృత్తాచ్చు లట్లేనిలుచుటయుఁగలదు. నఞ్ సమాసమందలి అ-కు బదులు ణ, నలును వచ్చును. ఒక్కొకచోఁ బూర్వస్వరము నిలిచి పరస్వరము లోపించును ; ఒకానొకచో ‘ర్య’కుఁ బూర్వమందలి యకార మేకారమగును. ఉపభాషలగు నపభ్రంశ భేదములం దచ్చుల యందలి మార్పు లొకవిధముగ నుండవు. కొన్నియెడల నచ్చుల కనుస్వారోచ్చారణము కలుగును.

హల్లులనుగూర్చిన కొన్ని విశేషములు.

(1) ఒకప్పుడు సంయుక్తాక్షరములలోని మీఁదిహల్లు లోపించును. ఉదా. స్థల = థల.

(2) ఒకప్పుడనునాసికాక్షరములతోఁ గూడిన సంయుక్తాక్షరమున ననునాసికమునకు మాఱుగ ననుస్వారము వచ్చును. పఙ్క్తి = పంతి.

(3) ఒకప్పుడు సంయుక్తాక్షరములలోని మీఁదిహల్లు క్రింది హల్లుగ మాఱిపోవును. మౌక్తికమ్ = మోత్తిఅమ్.

(4) సంయుక్తాక్షరములలోని క్రింది హల్లు లొకప్పుడు మీఁది హల్లుగా మాఱును. అగ్ని = అగ్గి.

(5) కొన్ని సంయుక్త హల్లుల మధ్యమున నొక యచ్చు చేరును. తామ్ర = తంబిర.

(6) కొన్ని సంయుక్తాక్షరములందలి యొక హల్లు రెండవ హల్లగు ఝయ్‌గా మాఱినప్పుడు దానికి వర్గద్వితీయాక్షర మాదేశమగును : నమస్కార = ణమోక్కార.

(7) కొన్నియెడల సంయుక్తాక్షరములు తమ స్థానములను మార్చుకొనును. గ్రీష్మ = గిహ్మ = గిమ్హ.

ఇట్టి విశేషము లింక నెన్నియో యున్నవి. అవి యాయా ప్రకరణములందు తెలుపఁ బడును.

సంస్కృత ప్రాకృతములు.

క్రియలు.

వేదభాషలోఁ గ్రియాధాతువులకు దశవిధలకారములు, దశవిధవికరణములు, ఆత్మనే - పరస్మైపదవిభాగము, ఉపసర్గలతోడి కూడిక, మూఁడు వచనములు, నుండెడివి. లకారములలో లేట్టు సంస్కృతములోనే లోపించినది. తక్కిన లకారములలో లిట్, లుఙ్, రూపములు ప్రాకృతములలో లోపించినవి. మిగిలినరూపములు వేర్వేఱు వికారములను బొంది, యనేక లకారము లేకరూపమును బొంది లకారజ్ఞానమే లోపించినది. ఉపసర్గలు ధాతువుతోఁ గలిసి వికారమునొంది, యిది యుపసర్గ, యిది ధాతువు, నని యేర్పఱించుటకు సాధ్యముకాకుండ నయినది. ఆత్మనేపద ధాతువులు పరస్మైపద ప్రత్యయములనే రాను రాను స్వీకరించి, తుదకొక్క పరస్మైపద ధాతువర్గము క్రింద నేర్పడినవి. మూఁడువచనములలో ద్వివచనము లోపించినది. ఈ రూపములన్నియు నేకరూపమును దాల్చుటచేఁ గ్రొత్తధాతువు లేర్పడి, లకారాదివిశేషములను దెలుపుటకుఁ గ్రొత్తశబ్దములను బ్రత్యయములను వానికిఁ జేర్పవలసి వచ్చినది. నేఁటియుత్తరహిందూస్థాన భాషల యవస్థ యిట్లేయున్నది. ఈ యవస్థ ద్రావిడభాషలలోని క్రియారూపనిష్పత్తి యవస్థనే పోలియున్నది.

ద్రావిడభాషలలోని ధాతువు లేకమాత్రాకములనియు, వానికిఁ గ్రమముగ శ్రుతిసుభగత్వమునకును, సుపవిభక్తిత్వమునకును, నకర్మక సకర్మకత్వమునకును, లింగ, పురుష, వచనములకును వరుసగఁ బ్రత్యయము లొకదాని

కొకటి జిగురుతో నంటించిన ట్లంటించుటవలన సంపూర్ణక్రియ యేర్పడుచున్న వనియు, నీ విధానము సంస్కృతములో లేదనియుఁ గాల్డువెల్ పండితుఁడు తెలిపియున్నాఁడు. సంస్కృతములో నీ విధానము లేదన్నమాట నిజమే కాని సంస్కృతముతో సంబంధించిన నేఁటి యార్యభాషలం దీవిధానమే కానఁబడు చున్నది. బంగాలీ భాషనుండి యీ క్రింది యుదాహరణముల నీయవచ్చును.

	ధాతువు.		అనుబంధము.		పురుషవచన ప్రత్యయము
ఉత్తమపురుషను, ఏకవచనము:	నున్	+	ఇ	+	హాఁ
	విను	+	చున్నా	+	ను,
మధ్యమ-	చల్	+	అ	+	ఓఁ
	చల్ఇంచు	+	చున్నా	+	వు.
ప్రథమ	చల్	+	ఏన	+	ఏ
	చలించు	+	చున్నా	+	ఁడు
ప్రథమ	చల్	+	ఇయ్	+	ఆ
	చలించు	+	ఇ	+	ఎ(ను).
ఉతమ	జాణ్	+	ఆయిల్	+	ఓఁ
	తెల్	+	ఇవెద్	+	అను.
ప్రథమ	నేఉట్	+	ఇ	+	ఆ
	నెవడు	+	ఇ	+	ఎ(ను).

పై యుదాహరణములలో ధాతుప్రత్యయ సంయోగ మేకరీతిగ నుండుటను గమనింపవచ్చును. ఇట్లే యితరాధుని కార్యభాషలనుండియుఁ బ్రాకృతభాషలనుండియు నుదాహరణముల నియవచ్చును. కాల్డువెల్లు పధకము ననుసరించినచో 'నెవడెను' అను క్రియను విభజించి 'ఎ' పురుష - వచనప్రత్యయముగను, '- ఇ' లజ్ - ప్రత్యయముగను, '- అడ్' ఉపవిభక్తిగను, తొలఁగించి, 'నెవ్' అనునది ధాతువుగ నేర్పఱుపవలసి వచ్చును. బంగాలీ భాషలో 'నేఉట్' అనునదియు, తెనుఁగులో 'నెగడు, నెవడు' అను నదియు సంస్కృతమందలి 'నిర్+వృత్' అనువాని సంయుక్త రూపమునకు వికారమని శబ్దశాస్త్రజ్ఞులుకాని, సాధారణజనులకుఁ దెలియదు. బంగాలీలో 'నే ఉ'- తెనుఁగులో 'నెవ్' అనునవి ధాతువులనుట సరికాదుగదా. అట్లే బంగాలీలోని 'సున్' అను ధాతువులో 'ను'అను వికరణ సంజ్ఞ చేరియున్నది.

THE KUPPUSWAMI

సంస్కృతములో 'శ్రు' అనునది ధాతువు. దానికి వికరణచిహ్నమగు - 'ను' చేర్పఁగా 'శ్రుణు' అయి, బంగాళీ మొదలగుభాషలలో 'సున్' అనునదే ధాతు వయినట్లు జనులకు గోచరించుచున్నది. అట్లే తెనుఁగున 'కొను' 'దును, దున్ను'లు వికరణచిహ్నమగు 'ను' తోఁజేరిన 'కృణు, ధును' ల వికారములని చెప్పినచో వింతగా నుండును. కాని, నేఁటి యార్యభాషల యందువలెఁ గొన్ని కొన్ని ధాతువులందు వికరణచిహ్నములు '-ను' ఒక్కటియేకాక యితరములును ద్రావిడభాషలయందును గానవచ్చుచున్నవి. ఈ రీతిగా నుపసర్గములును వికరణ సంజ్ఞలునే కాక మఱికొన్ని ప్రత్యయములును బ్రాచీనార్యభాషారూపములందలివి మేళగించి, వికారమునుబొంది, నేఁటిభాషలలోఁ గ్రొత్త ధాతురూపములను బొందినవని శబ్దశాస్త్రము నభ్యసించినవారికిఁ దెలియకపోదు.

తెనుఁగునందలి ధాతువులలోని తుదివర్ణము లెట్లు నిష్పన్నములైనవో, యా యా ధాతురూపము లెట్లు కలిగినవో యీ క్రింద వివరింపఁబడుచున్నది. క్రింద ధాతువులన్నియు శబ్దరత్నాకరమునఁ దేశ్యములుగ వివరింపఁబడియున్నవి. ఇవి సంస్కృత ప్రాకృత క్రియారూపముల వికారములని చూపుచు నేఁటి యార్యభాషలలోని ధాతువుల నిష్పత్తిక్రమమునే తెనుఁగుధాతువులకును జూపఁ బ్రయత్నింతును.

ధాత్వంతముల విషయమున ద్రావిడభాషల పరస్పరసంబంధము.

ధాతువుల కొననుండు వర్ణములు ధాతువులందలివి కావనియు, నవి క్రియారూపనిష్పత్తికిఁ దోడ్పడు ప్రత్యయములనియుఁ గాల్డువెల్లు నభిప్రాయము. వీనిని తొలఁగించినయెడల మూలధాతువు కనఁబడునని యాతని యూహ. అట్టి బ్రత్యయముల నాతఁడీ విధముగ వివరించియున్నాఁడు.

	అకర్మక సూచకము.	సకర్మక సూచకము.
తమిళము:	గు, -ంగు (తె. గు,ఁగు)	క్కు (తెనుఁగు:——ంచు;-చు,
తమిళము:	చు, (తె.-చు)	చ్చు (తె.-పు.)
తమిళము:	దు, -ందు (తె.-చు.)	త్తు (తె.-చు,-పు.)
తమిళము:	డు, -ండు	ట్టు.
తమిళము:	బు, -ంబు	ప్పు.

పై విధానమంతయు ద్రావిడభాషలలో నొక్క తమిళమునందును, గొంతవఱకు మళయాళమునందును గానవచ్చుచున్నది. సరళాక్షరము లకర్మకత్వమును బోధించుటయు, ద్విత్వపరుషాక్షరములు సకర్మకత్వ బోధకములగుటయు సాధారణముగ తెనుఁగు కన్నడములందు కానరాదు. తమిళ మళయాళము లందయినను నీ విధానము నియతముగ లేదు. ఈ విషయమును

కాల్డువెల్లు కూడ గుర్తించియున్నాడు. ఆయనమాటలివి: "ద్రావిడభాషలలో ప్రతిభాషయందును ననేక ధాతువులు, వర్గములకు వర్గములే, అకర్మకత్వ సకర్మకత్వ విషయమున నెట్టి భేదమును గలిగియుండవు. మూలధాతువునకుఁ జేరు ననుబంధములందుగాని, నిర్మాణవిశేషమునందుగాని యకర్మక సకర్మకధాతువులకు భేదములేదు. అర్థమునుబట్టియే యవి యకర్మకములో సకర్మకములో తెలిసికొన నగును. ఉదాహరణమునకు - తమిళములో భూతకాలద్యోతకముగ - ఇ - కారము చేరు ధాతువులన్నియు సకర్మకములు, సకర్మకములుఁ గూడ నగును. ఉదా. పణ్ణు - సక. పణ్ణుగిఱేన్, పణ్ణినేన్, పణ్ణువేన్; పేశు - అక. పేశుగిఱేన్, పేశినేన్, పేశువేన్.

రూపమునందు సకర్మకాకర్మకధాతువులకు భేదముండుట తక్కిన భాషలలో నంతగా లేదుగాని, తమిళమునం దధికముగా నున్నది. కావున నుదాహరణములను ముఖ్యముగా తమిళమునుండి యిచ్చెదను" (కాల్డువెల్ : కంపే. గ్రా. పు. 450).

ఇట్లుండుటచేఁ దెనుఁగు ధాతువులను దమిళధాతువులతోఁ బోల్చి చూచుటవలన లాభములేదు. కావున, ప్రాకృతమార్గమును బట్టినచో నేమయినఁ దేలునేమో ప్రయత్నించి చూడవలయును.

తెనుఁగు ధాతువుల నీ క్రింది విధముగ వాని యంతములనుబట్టి వర్గములుగ నేర్పఱుపవచ్చును. ఆయా వర్ణముల ప్రక్కకుండలములలోని యంకెలట్టి ధాతువులు శబ్దరత్నాకరములో నెన్నియున్నవో తెలుపును. ఈ ధాతువులన్నియు దేశ్యములుగనే శబ్దరత్నాకరకారుఁడు పరిగణించి యున్నాఁడు. సాధ్యమగు చోట్లనెల్ల సంస్కృత మూలముల నేర్పఱుపఁ బ్రయత్నించిన యాతని యుద్దేశమున వీనికన్నిటికిని సంస్కృత ప్రాకృత మూలములు కానరావనియు, నవి కేవల దేశ్యములే యనియుఁ దప్పక తలంపవచ్చును. ఈ ధాతువుల కన్నిటికిని సంస్కృత సంబంధులగు మూలముల నేర్పఱుపవచ్చునని ప్రతిజ్ఞచేయుటకు వీలులేకున్నను, నూటికెనుబదివంతుననైన మన ప్రయత్నము సఫలముకాఁగలదని నా యభిప్రాయము.

ఁకు (20) ; ంకు (10) ; కు (62) ; క్కు (84)

ఁగు (5) ; ంగు (15) ; గు (58) ; గ్గు (15)

ఁచు (35) ; ంచు (448) ; చు (221) ; చ్చు (22)

ఁజు (7) , ంజు (5) ; జు (0) ; జ్జు (2)

ఁటు (9) ; ంటు (5) ; టు (11) ; ట్టు (21)

ఁడు (9) ; ండు (11) ; డు (34) ; డ్డు (21) ణు (1)

ఁతు (1) ; ంతు (0) ; తు (1) ; త్తు (9)

ఁడు (8) ; ండు (12) ; డు (3) ; ద్దు (4)
ను (17) , న్ను (4)
ఁపు (8) ; ంపు (11) ; పు (65) , ప్పు (12)
ఁబు (0) ; ంబు (1) ; బు (0) ; బ్బు (9)
ము (32) ; మ్ము (17) ;
యు(113); య్యు (11) ;
రు (73) ; ఱు (22) , ఱ్ఱు (3)
లు (119); ల్లు (118) ; ళు (1) ; ళ్లు (8)
వు (50) ; వ్వు (11) ;

పై యంతములే యవివచ్చు తఱచును బట్టి యీ క్రింది విధముగాఁ జూపఁబడినవి.

ంచు (488); ను (211); యు (133); లు (119); ల్లు (118); ఁగు (75); రు (73), పు (65), కు (62), వు (50). ఁచు (35); క్కు, డు (34); ము (32), ఱు (28), చ్చు (22), ట్టు ష్టు (21); ఁసు (20), ను, మ్ము (17); ంగు, గ్గు (15); ండు, ప్పు (12); ందు, ంపు, య్యు, వ్వు (11); ంకు (10); ఁటు, ఁడు, త్తు, బ్బు (9); ఁదు, ఁపు, ళ్లు (8); ఁజు (7), ంజు (5); ద్దు, న్ను (4); ఘు, ఱ్ఱు (3); జ్జు (2); ఞు. ఁతు, తు, ంబు, సు (1); జు, ంతు, ఁబు, బు (0).

పైని వివరించిన 1698 తెనుఁగు దేశ్యధాతువులలో నన్నియు మూల ధాతువులని చెప్ప వీలులేదు. వానియం దేకధాతువునకు రూపాంతరములును, వానినుండి యర్థభేదములతో జనించిన యితరరూపములు నున్నవి.

దేశ్యధాతువులు.

తెనుఁగున దేశ్య క్రియలని శబ్దరత్నాకరమునఁ జేర్పఁబడినవి, వానికిఁ గల రూపాంతరములు, వానినుండి పుట్టిన యితర భేదరూపములతో నీక్రింద పొందుపఱుపఁబడినవి. ఇట్లు వర్గీకరింపఁగా 315 దేశ్యములని శబ్దరత్నాకరకారుఁడిచ్చిన క్రియావర్గము లేర్పడినవి. రూపమునందును, నర్థమునందును గల సామ్యమునుబట్టి యీ విభాగము చేయఁబడినది. ఈ వర్గీకరణ మన్నివిధములను సంపూర్ణమని కాని, తృప్తికరమనికాని చెప్ప వీలులేదు. అయినను మొత్తముమీఁద దేశ్యములని శబ్దరత్నాకరకారుఁడిచ్చిన ధాతువులు 250 నుండి 300 లకు మించియుండవని మాత్రము చెప్పవచ్చును.

తెనుఁగునందలి దేశ్య మూలధాతువులు.

(1) అంకించు, (2) అంగవించు, (3) అంచు, అనుచు, అన్చు, పంచు, పనుచు, అనుపు, అంపు, పనుచు, పంపు; (4) అంజు, (5) అ(ఒ)ంటు,

అంటించు, అంటసిల్లు, ఒట్టు, అ(హా)త్తు, అలందు, అద్దు, అతు(దు)కు, అందు; (6) అగలు, ఔలు, అగలుచు, అగులు, పగులు, పగులుచు, పౌలు, పిగులు, పీలు, ప్రీలు, అవియు; (7) అగు, కావించు; (8) అచ్చు, (9) అడ (ఁ, న) ఁగు - చు; ఆఁగు, - చు, - ఁపు; ఆను, నాఁచు, అడ (ఁ) కించు; (10) అడరు(చు), అదరు(చు), ఉడురు(చు), అగ్రుచు, ఉదరు, కుదులు, అడ (ద)లు(-చు), అడుకు, కదలు, క్రాలు, కసరు, మెదలు, విదలు, వదులు. వసులు, విదులు(చు), విద్రుచు, విసురు; (11) అడుగు, (12) అను, (13) అమయు, - రు(చు), ఒప్పు (- మ్ము, - వ్వు), ఓము (- వు), (13) అమ్ము, (14) అ (ఆ)రయు, రోయు; (15) ఆరుగు, (16) అఱచు, ఆర్చు (-ర్చు). (17) అ (ఆ)ఱు, ఆఱుగు, అఱుచు (-పు), ఒరయు, రోయు, రాయు, రాచు, ఱాచు, రాకించు, రాయిడించు; (18) ఆఱుపు (19) అఱాము, ఒరుము, అలము; (20) అలఁగు(-చు, యు); (21) అలఁ దు(-మ)ు, (22) అలరు, ఎలయు, వెల (లి)యు, ఎలసుచు, లేచు (-పు), బెలయు, వెలయు, బెళుకు; (23) అలుకు, ఒలుకు; (24) అలుగు (-వు), (25) అల్లు (26) అవఘళించు, (27) ఆఁటు (28) ఆము, ఆరు(చు); (29) ఇరుకు, ఈఁకు (-చు); (30) ఇగు (వు) రు (చు), ఇగి (వి) రించు, ఇగ్రుచు, చిగి (వి) రించు, చిగు (వు) రుచు. (31) ఇంచు. (32) ఇందు, ఇనుడు (33) ఇగి (వి) లించు, ఇగు (వు) లుచు. (34) ఇగ్గు; ఈఁగు, వీఁగు. (35) ఇచ్చు, మిసుచు, విసుచు, విఱుచు, ఇడియు, ఇటియు, ఇ (ని-, సీ-, ఈ-) లుగు, - గ్గు, ఈఁగు, (36) ఉక్కు, (37) ఇ (ఈ) సడిలు (-ంచు), (38) ఈఁడు, ఈడిగిల్లు, ఈడు (చు); (39) ఈను, (40) ఈనుచు (-ర్చు) ; ఏను (ర్చు) (41) ఉంకు, ఊఁకు, ఊఁకించు; ఉంకించు; (42) ఉటంకించు. (43) ఉండు, ఉనుచు, ఉంచు (44) ఉచ్చు, ఉట్టు, ఊఁటు, ఊడు, ఊడుచు, ఉడికిల్లు, ఉడుకు, ఊగు, ఊరుచు, ఒడియు, ఓడు, ఓడుచు, ఓడిగిల్లు, ఉఱుకు, దూఁటు, ఎడియు, వడుచు; (45) ఉడుగు (వు), -చు, ఉలుచు (-పు) ఒలుచు, ఒడుచు, ఉసవు, (46) ఉతు (దు) కు, ఉనుము. (47) ఉప్పతి (రి, ళి)ంచు, (48) పొంగు, పొంగలించు, పొక్కు, పొగు (వు) లు, పొడుము (-గు), పొదలు, పొదుగు (వు) , ఉప్పొంగు, ఉబుకు, ఉబ్బు; (49) ఉమ్మలి (కి) ంచు, (50) ఉరడి (ణి, ళి, వడి, వణి) ంచు; (51) ఉరియు, (52) ఉటియు, కురియు. (53) ఉ (ఊ) ఱు. (54) ఉఱును, ఉలియు, ఒలియు; (55) ఊఁగు (-యు, - (వు) వు, (56) ఊఁదు. (57) ఊను, పూను, (చు, - ంచు, (-చు) మొనయు (-పు). (58) ఎంచు, (59) ఎండు, (60) ఎక్కు, ఎగ (గు) చు, ఎగయు, ఎవుచు, ఏచు, ఎగురు, నెగ (వ) యు, నెగచు, వెక్కు విక్కు, వీఁగు, ఎగసిల్లు, ఎచ్చిరిలు, ఎచ్చిఱు, ఎసరు, ఎచరించు, ఎచ్చరించు.

ఎచ్చరికించు, ఎచ్చు, ఎత్తు, ఎగుగు, రేఁగు, రేఁచు, ఱేయు, పెక్కు, పెచ్చు, హెచ్చు, బ్రతు (దు) కు, వదుకు, లేచు; (61) ఎడపు (యు, రు, లు), ప్రిదులు, వెడలు, వెలుచు, విదుయు, ప్రీలు, వెళ్లు; (62) ఎదురు (చు), ఎగ్రుచు, ఎదిరించు; (63) ఎనయు, పెనయు; (64) ఎయిదు, ఎద్యు; (65) ఏర (ఉ) ఁగు (66) ఎరియు, (67) ఎఱుఁగు, (68) ఎసఁగు (వు). (69) ఏఁగు (-ఁచు) (70) ఏడుచు, (71) ఏదు, (72) ఏమఱు (-చు, -ఱెల్లు); (73) ఏలు, (74) ఒందు, పొందు, ఒనరు, (-రించు), ఒనరుచు, పొనరు (చు), మొనరు, ఒప్పు (-ప్వ,-మ్ము), ఓము (-వు) ఒదుగు(వు); (75) ఒగ్గు, మొగ్గు, ఒడ్డు, గిడ్డగిల్లు, ఒత్తు, ఒత్తగిల్లు, ఒత్తిల్లు; (76) ఒదగు (లు), పొదలు, కొదయు, కొనయు; (77) ఉరలు ఒఱలు, ఱోలు, ఒరలు, దొరలు, రాలు (చు), లోఁగు (-చు), లోపు. (78) ఒలయు, లాయు; (79) ఒసఁగు (-పు), పొసఁగు. (80) ఓడు, ఓటిల్లు, ఓహాటిల్లు (81) ఓపు, ఓసమ. (82) కంయు, కక్కు, క్రాయు; (83) కందు, (84) కర్చు (85) కట్టు. (86) కడ (ణ) ఁగు, (-చు, - పు), (87) కడుగు, కడ్గు, (88) కదియు, కదించు, కదియించు, కదుచు (- రు), కమి (చి) యు, కవించు, కవియించు, క్రమ్ము, కప్పు, కమ్మిరించు. (89) కనలు, కణరిలు, కసరు, కినియు, పొనలు; (90) కను, కాంచు, కాన్పించు; (91) కమరు (చు), కాలు (చు), కమలు, కుములు, కుమారిలు, కాఁగు (-చు, - ంచు), (92) కముచు. (93) కరఁగు (- ఁచు), (94) కఱచు (- పు), కాచు, కాయు. (95) కఱుకు, కొఱుకు, కఱచు, (96) కలఁగు (- చు), కలయు (- చు, - పు), కలుపు, క్రయ్యు; (97) కలుగు, (98) కవ్వ, కబళించు. (99) కసుగు. (100) కారు (- ఱు), కారుచు (- ర్చు). (101) కిసుకు. (102) కెఱు (లు) కు, కెలఁకు (- యు); (103) వొంచు, కుంటు, కుంచు, క్రుంగు, కంచు, కుది (సి) లించు, కుదించు, కుదియించు, కుదుచు, కుసురు (చు), కొంచించు, కొంజు, కొంజు, క్రుక్కు, కొంకు, క్రుంకు, కునుకు, కూరుకు, కూలు, కుమ్మరించు (- లు), కు (గు) మ్మ, క్రుమ్ము (104) కుట్టు. (105) కుడుచు (- పు). (106) కులుకు, గులకరించు. (107) కుత్తరించు (108) కు (క్రు) ళ్లు. (109) కూడు (- రు), కూరుచు, కొఱలు (110) కూయు. (111) కెడపు (- యు), గెంటు, గెంటించు; (112) కెరలు, కేరించు, కేరు, క్రాలు. (113) కొందు, కోయు; (114) కొతు (గు) కు (115) కొను, (116) కొలుచు (- (పు), కొలిపించు. (117) కోఁగు, గోఁకు, దోఁకు (- ఁగు), గొఱుగు, కోఱు, క్రొచ్చు, క్రొయ్యు, గ్రొయ్యుచు, (- చ్చు), గ్రుయ్యు (- చు), గివుఱు, గీఱు, చీఱు, చీలు, గీయు, గీఁకు (- చు), గిల్లు, ఱక్కు, (118) కోఁడు (119) క్రచ్చు. (120) క్రియ్యు, క్రుయ్యు, (120) క్రేఁటు.

(121) క్రోఁయు. (122) క్రోలు (చు). (123) గంటు (124) గతు(దు) కు. (125) గదుము, గద్దించు; (126) గాలించు, (127) గిట్టు, గిట్టించు. (128) గిఱు (లు) పు, (129) గీలు, (130) గుంజు (131) గుంపించు. (132) గెనయు. (133) గెబ్బు, గెలుచు, (134) గొంజ (ణ) ఁగు. (135) గోఁజు. (136) గోరించు (137) గ్రక్కతిల్లు, గ్రక్కదలు. (138) చిదుఁగు, చించు (- ంపు), చిందు, చిటిలు, చిట్లు, చితు (దు) కు, చిదియు, చిదుపు (- ము), చినుకు, చిప్పిల్లు, జొబ్బిల్లు, చిరుఁగు, చిలికించు, చిలుకరించు, చిలు (వు) కు, చీలు (- రు), గీరు, చీఱు, చిముడు, చెదరు, చె (సె) లగు (వు), చదియు, చదుపు, చిబుకు, చిముటు, జీరు, చెండు, చెడు, చెఱుచు (- పు), చెఱచు, చీఁకు, జూఁకించు; (139) చిమ్ము, జిమ్ము, చిఱుము, ఱిమ్ము, చిల్లు (140) చివ్వ, జివురు, చెక్కు, చెరువు, (141) చెందు, చెనకు (- యు) (142) చెప్పు, (143) చెలఁగు (- యు), చెల్లు, చేరు, చను, చ (స) లుపు, చారు, చాలు, చాలించు, జర (రు) గు, జర (రు) పు, చెరుగు, చెఱుము, చాలు, చాలించు, (144) చేఁదు (- ఁపు), (145) చ (స) చ్చు (-ంపు) (146) చతి (ది) కిలు (147) చదుము, చమరు, చఱచు, చముగు, చాఁచు, సడపు (148) చా (సా) ఁగు, చాఁచు (-ఁపు), చాఁగిల్లు, సాగు; (149) చాటు, చాటించు (150) చిక్కు (151) చాతు (152) చుందు, చూఁడు, నుడియు, సూడించు, సొక్కు, స్రుక్కు, సోలు, సొగపు, చొక్కు, సొలయు, సుగ్గు, సొగసు, సొంగు, చొలయు, సొలయు, చుట్టు; (153) చొచ్చు, చొచ్చిల్లు, చొనుపు, చొప్పించు. (154) చూఁచు (- పు). (155) జ (ద) డియు, జడు (ఱు) ఁగు, (156) జాడి (ళి) ంచు, జాఱు (చు). (157) జోకు, (158) జౌగు (-కు). (159) డ (ద) ం (- గు, - చు, - పు) (160) డ (ద, త) క్కు, తప్పు, తగ్గు, దగ్గు, తఱుగు, జగ్గు, సగ్గు, స్రగ్గు, డాఁగు, (- చు), దాఁగు (- చు), డాఁగురించు, డా (దా) పలించు, దాపించు, డా (దా) యు, డిందు (- ంచు, - ంపు); డించు (- ంపు), డి (ది) గుచు, డే (దే) ఁకు, డొంకు (- ంగు), దొంగు, దొంగిలించు, డయ్యు (161) డ (ద) బ్బు, (162) డీ (దీ) లు, డులుచు, డుల్లు, డొలుచు, డొల్లు, దులుపు, దొగ్లు, దొరులు, దొలుపు, (163) డూ (దూ) యు, డ (ప) య్యు. (164) డెక్కు. (165) డె (దె) ప్పు, (166) డోఁకు. (167) తండు (168) తగు (- వు), తగు (వు) లు (చు), తాలు. (169) తిట్టు, తెడపు. తడుము, (170) తెడయు, (171) తెనరు, తనుకు, డనుకు, తాఁకు, తాఁకించు, తన్ను, తాఁచు; (172) తనియు, తనుపు; (173) తెర (ఱ) లు (- చు), తఱటు, తఱియు, తఱుము, తలఁకు, తెలఁకించు, తలగు, తలఁగు, తొలఁగు, తెలవు, తలఁచు, తాలుచు. (174) తా (త్రా) గు, (175) తారు (చు), తారసించు

(- ల్లు); తాళు. (176) తాఱు. (177) తాలి (ళి) ంచు. (178) తిక్కు, తిగు (వు) చు; తిగి (వి) యు, తీయు, తొక్కు, త్రొక్కు, త్రిక్కు, తినుకు తేయు, తీయు. (179) తిట్టు, తెగ (న) డు. (180) తెను. (181) తిము (వు)రు (182) తిమ్ము (183) తిరియు, తిరుగు (-వు), దేవు, దేవురించు, త్రిప్పు, త్రిమ్మరు. (184) తీండ్రించు, తీఁడిరించు (185) తీగు (ఱు) చు (-వు), తి(గి)స్తు; దీటు (186) తుడుచు, తొడయు, త్రోయు, ద్రొబ్బు (187) తునియు, తునుఁగు (-ను), త్రుంగు (-ంచు), తుఱుము (188) తుమ్ము (189) తఱుఁగలించు, తు (తి)లకించు, తొంగలించు, (190) తుఱుగు, దుముకు, దూఁకు, దూపిల్లు (-ంచు) (191) తూఁగు (-ఁచు),ఊఁగు (-చు,)తొంగు, తోఁగు. (192) తూరు (ఱు),దూఱు, దూఁటు, తూ(దూ)రు (ఱు)చు, దూర్చు,దోరు(చు),తూలు(చు). (193) తెంచు, త్రెంచు, తెగు(-వు), తెంపు, త్రెంపు, త్రెవ్వు, త్రెయ్యు, త్రమ్ము, త్రచ్చు (-వ్వు), త్రవ్వటించు. (194) తెందు, తేఁపు (195) తెప్పిఱు (-ఱిల్లు - ర్లు), తెమలు (చు), తెరలు (చు), తేలు (చు), తేలగిల్లు, త్రేనుచు, త్రేఁచు (196) తెఱచు (197) తెలియు, తెల (లు) చు, తేఁగు (ఱు) (చు). (198) తొట్రిల్లు, తొట్టు, తొట్టగిల్లు, తొడ (ఁ, వ, ల, లు, ర) కు, తొడఁగు (రు); తొఱ (ల)ఁగు, తుళ్లు, తుళ్లగించు, తొలఁచు, తొలుచు, తొరలు (-చు,-ఇంచు), తోడు (-లు), తోలుచు, త్రోలు (199) తొడు (గు, వు, కు). (200) తోము (201) దున్ను, దును (202) దూఱు (203) దొరకు (-యు), దొఱయు. (204) నక్కు, నంకు (-ంగు) (205) నంజు (206) నగు (-వు), నవ్వు (207) నచ్చు, నమ్ము (208) నడ (డు) చు (-పు) (209) నత్తు (210) ననయు, ననుచు (211) నర (రి) యు (212) నఱకు, న (ను) ఱుము, నూఱు, నలఁగు, నలుగు, నుగ్గు, నల (లు) చు (-వు), నవయు. (213) నాకు (214) నాటు (-డు) (215) నానుచు (-పు), నిండు (-ంచు,-ంపు), నినుచు (-పు), నెర (ఱ) యు (216) నిక్కు, నిగు (వు) డు, నెగ (వ) డు, నిలుగు (-వు), నిగు (వు) డుచు, నిగ్గు, నెగ్గు, నీలుగు (-వు), నిట్రించు (-ల్లు), ఱిక్కించు, నిలుచు (-పు), నిలువరించు (217) నిముకు, నిము (వు) రు (218) నుచ్చు, నులియు, నులించు, నులుచు (-పు), నుసుము (219) నుడుగు (-వు) (220) నసలు, నుస (ను) లు (221) నునుఁగు, నూకు, ను (నూ)ఱుచు. (222) నెట్టు (223) నెరుము, నేము (224) నేరు (-చు,-పు) (225) నొంచు, నొక్కు (-చ్చు), నొగులు (చు), పొగులు (చు), నోయు (226) నోము (227)పంకించు, పట్టు, పట్టించు, పడు, పడచు (-యు), పరవు, పుట్టు, పఱచు (-పు), పఱుచు (-పు), పారు (-ఱు), పదురు (228) పండు, పదు (లు) కు, (229) పంబు (-మ్ము), ప్రబ్బు (-మ్ము), (230) పను (లు) కు (231) పన్ను, పూను (చు)

-ంచు,-ఁచు) (232) పసఁగు (233) పాఁతు, (234) పాచు (-యు,పు),పాయ
గిల్లు (235) పిండు, పిడుచు, పితు(దు)కు, పీఁకు, పిడుచు, వెడలు(చు), పే(ప్ఱే)
లు(చు), పెంపు, పెక (గ)లు (చు), పె(ను)ఱుకు, పెటిలు, పెట్లు, పెటులు,
(236) పెలుచు (237) పుచ్చు, పుప్పించు (238) పుట్టు, పొడము, పొరయు,
(239) పుడు(ఱు)కు (240) పుఱియు (241) పూడు(చు), బ్ఱుంగు(-ంచు)
(242) పెంచు, పెనఁగు(-చు,పు,యు,) పేఁదు (-ను,) పేనుచు, పెలుచు,
పెలియు, పేయు, (243) పట్టు, పెట్టు, పుట్టు (244) పెరుఁగు(-వు), పెఱుగు,
పేర్చు (245) పేరు (246) పొంజించు, పొంజు, పో(ప్ఱో)ఁజు (247) పొగచు
(-యు-పు,)- పొవయు (248) పొగ(వ)డు (249) పొదురు, పూచు (250)
పొరలు(చు), పొగ్లు, పొలయు (251) పొలియు, ప్ఱయ్యు, బ్ఱయ్యు,
ప్ఱుచ్చు, (252) పొలుచు, పోలు(చు) (253) పొసఁగు (254) పోరు (255)
పోవు (256) ప్ఱాఁగు, ప్ఱాకు. (257) ప్ఱేచు, ప్ఱేరేచు (258) బఱటు
(259) బిగించు, బిగియు, (260) బిజుగు, బొంగు, బొంకించు (261) బిద్దు
(262) బుఱియు (263) బెగడు, వంగు, నగచు, వడఁకు, వగచు, వాడు, వెగడు,
బెడఁగు, బెళఁకు (264) బెదరించు, బెదరు, (265) బెరయు (266) మంచు,
మాఁడు (267) మక్కళించు, మడ(ణ)ఁచు (-గు), మడ(ణ)గు(వు), మడుఁగు
(-వు), ముడుఁగు(-వు), మక్కు, మ్ఱక్కు, మ్ఱగ్గు, మ్ఱంగు, మంగు,
మా(మ్ఱా)ఁగు మ్ఱగ్గు, మ్ఱక్కు, ముగు(వు)డు, మగు(వు)డు, మఱుఁగు,
మాఁటు, మాఱు (-లు, -చు), మఱలు, మరలు(చు), మలఁగు (-యు-చు,
-పు), మసలు, మెలయు (-ఁగు-పు), మాడు, మొఱఁగు, మలుగు(-చు),
మెదుగు(-పు),(268) మిక్కుటిల్లు, బ(వ)డలు, వాడు(చు), వక్కు,వట్టు,మఱుగు,
మ్ఱుగ్గు, మ్ఱాలు, మాలు, వ్ఱాలు, వాలు (269) నుదురు (270)మనుచు
(-పు), (271) మానుచు(పు) (272) మాయు(-పు) (273) మించు, మిక్కిలు,
మిగిలు (చు), మిపులు(చు) మిట్టు, మిడియు, మిడుకు, మీఱు, మీటు (274)
మిడుచు, విడుచు, విఱుచు, విచ్చు (275) మినుకు, మెఱచు (-యు), మెఱుచు
(-యు) (276) మినుకు (277) ముడుగు, మునుఁగు,ముగ్గు, మునుచు, ముంచు
(278) మురియు, మూయు,మునుగు, మూసు(-ఁగు), మూడు(చు) (279) ముది
యు, ముడుగు, మురి(ఱి)యు (280) మూనుచు, ముక్కు, మొఱయు, మొఱఁగు
మ్ఱోఁగు, ముల్లుగు,మూలుగు (281) మునుచు (282) మెక్కు, మెసఁగు
(-వు), మేయు(-పు) (283) మెచ్చు (284) మేఁగు, మ్ఱేఁగు, మ్ఱేవు
(285) మొక్కు, మొ(మ్ఱొ)క్కు (-గ్గు), మొఁక (కా)రించు,
మ్ఱొగ్గతిల్లు, మొనయు (పు)- మొలచు (286) మోచు (-యు -వు) (287)
(288) రావించు, వచ్చు (289) వత్తు (-ద్దు-బ్బు) (290) వ(ఱు)వ్వు, ఊవు,

(291) రొప్పు, రొల్లు, రోఁజు, అంతిల్లు (292) లసుకు (293) లాగు (-చు), లాగించు. (294) వండు (295) వదరు (296) పరగు, వఱలు, (297) వలచు (-యు), వాలు, వాడు (298) వలియు (299) వాను (300) వాయు (301) వాగు (చు) (302) విచ్చు, విరియు, విజ్జు, విడు(చు), వీడు, విడ్చు, (303) విడియు (304) విను(చు) (305) విఱుఁగు (-చు) (306) విలుచు (307) వినుగు(వు) (308) విసరు, వీచు, వైచు. (309) వీలు (310) వెచ్చు(-మ్చు), వేఁగు(చు) (311) వారు, వెరఁజు (312) వెల(లి)యు (313) వేఁడు (314) వేచు (315) మఱచు వేస(సా)రు. (316) వేలుచు (317) వ్రాయు (318) వ్రేయు (319) సాఁకు (320) సోఁకు.

పై వివరించిన వర్గములలోని ధాతువులన్నియు దేశ్యములని శబ్ద రత్నాకరకారుని యభిప్రాయము. వీనిలోఁ జాలవఱకుఁ దద్భవములనియు, నవి యుత్తరహిందూస్థాన భాషలయందునవలెనే తెనుఁగునను వికారము నొందినవనియు, ఆ వికారము చాల నెక్కువయగుటచే వాని ప్రాకృత సంస్కృతరూపములు చాల మఱుఁగుపడియున్నవనియు నీ క్రింద చూపఁబడు చున్నది. సంస్కృతములోని ధ్వనులు ప్రాకృతయుగమునను, ప్రాకృత భాషలయందలి ధ్వనులు తెనుఁగునను నెట్లు పరిణమించుచు వచ్చినవో స్వర వ్యత్యయములఁ గూర్చిన యధ్యాయమున వివరింపఁ బడియున్నది. తెనుఁగు ధాతురూపములను గూర్చిన యితర విషయము లీక్రిందఁ దెలుపఁ బడుచున్నవి.

ధాతువులలో రూపాంతరము లీక్రింది విధముగఁ గలిగినవి:

1. పాక్షికముగ ననునాసికత్వము పోయి పూర్వాచ్చుఁ దీర్ఘమగుట-ఉదా. ఇంకు, ఈఁకు.

2. పదమధ్యహల్లు లోపించి పూర్వాచ్చు దీర్ఘమగుట: ఉదా. తనుకు, తాఁకు.

3. హల్లున కనునాసికత్వము గలుగుట: ఉదా. పిక్కు, పింగు.

4. వర్ణస్థాన వినిమయము: ఉదా. కోఁగు, గోఁకు

5. సంయుక్తములైన వేర్వేఱు హల్లు లేకరూపము నొందుట: ఉదా. ఇన్మడించు, ఇమ్మడించు; మఱలు, మళ్లు; వెడలు, వెళ్లు.

6. పరుషములు సరళములుగను, సరళములు పరుషములుగను మాఱుట: ఉదా. అతుకు, అదుకు; తిద్దు, దిద్దు.

7. పదాద్యచ్చు దీర్ఘమగుట: ఉదా. ఒడుచు, ఓడించు.

8. పదమధ్యాచ్చు దీర్ఘమగుట: ఉదా ఆరటించు, ఆరాటించు.

9. పదమధ్యాచ్చునకు లోపము: ఉదా. వెఱుకు, పెర్కు; ఇగురుచు, ఇగుర్చు.

10. సంయుక్త హల్లుల నడుమ నచ్చుచేరుట: ఉదా. క్రీడించు, కేరడించు.

11. (అ) అచ్చులయందలి పరివర్తనము:

i. పదాదిని.

అ - ఉ: అదరు, ఉదరు.

ఇ - ఎ: వెఱుగు, పీకు.

ఇ - ఉ: తిలకించు, తులకించు.

ఎ - ఏ: ఎసరు, ఏసరు.

ii. పదమధ్యమున.

అ - ఉ: అదరు, ఉదురు.

ఇ - ఇయ్: బిగించు, బిగియించు

12 హల్లులయందలి పరివర్తనము:

1 పదాదిని.

(అ) క్రొత్త హల్లు చేరుట: అంచు, పంచు; ఒత్తు - హత్తు.

(ఆ) చ—జ—గ: చిఱు, జిఱు, గిఱు.

జ—డ: జడియు, డడియు

ప—వ: పఱచు, వెఱుచు

త—ద: తనుకు, దనుకు

ద—డ: దక్కు, డక్కు.

ప—మ: పెఱుగు. మెఱుగు

ప—వ: వెలుపించు, వెలువరించు

ప—హ: పెచ్చు. హెచ్చు.

క్క—గ: మిక్కులు, మిగులు

ii. పదమధ్యమున.

(అ) మధ్యహల్ ద్విత్వలోపము, పూర్వాచ్చునకు దీర్ఘము: ఎచ్చరించు, ఏచరించు.

(ఆ) పదమధ్యమున క్రొత్తహల్లుచేరుట: ఉమ్మలించు, ఉమ్మలికించు.

(ఇ) పదమధ్య పరుషములు సరళము లగుట: ఒతుకు, అదుకు.

(ఈ) పదమధ్యహల్లులయందు మార్పులు:

క—మ: పోటకరించు, పొటమరించు

గ—వ: ఇగిరించు, ఇవిరించు.

డ—ణ: పుడుకు, పుణుకు.

డ—ర: ముమ్మడించు, ముమ్మరించు.

త—బ: గలతరించు, గలబరించు.

త—ద: వెతచు, వెదచు

ద—న: వెదకు, వెనకు

న—ర: చినుఁగు, చిరుఁగు

న—ల: తొనఁకు, తొలఁకు

బ—మ: గుబుకు, గుముకు.

బ్బ—మ్మ: ఇబ్బడించు, ఇమ్మడించు.

ర—ళ: ఉప్పరించు, ఉప్పళించు.

ఱ—ర: ఎఱఁగు, ఎరఁగు.

ఱ—ల: గిఱుకు, గిలుకు.

ల—డ—ళ: వెలుఁగు, బెడకు, బెళుకు.

ల—ర: రంగలించు, రంగరించు.

స—త: పోసరించు, పోతరించు

iii. పదాంతమున.

క—గ: తొలఁకు, తొలఁగు.

క్క—గ్గ: ప్రుక్క, ప్రుగ్గు.

గ—య: చెలఁగు, చెలయు.

గ—వ: ఎసఁగు, ఎసవు

చను—చు: కడచను, కడచు.

కొను—కు: తాకొను, తాఁకు.

చు—ఇంచు: వెలారుచు, వెలారించు.

ఇంచు—ఇల్లు: తారసించు, తారసిల్లు

ప్పు—వ్వు: ఒప్పు, ఒవ్వు.

ర—ల: విదురు, విదులు.

వ—గ: అవు, అగు.

వ్వు—మ్ము: ఒవ్వు, ఒమ్ము.

స—ద: సరసు, సరదు.

వై పరివర్తనములను నట్టి యితర స్వర పరిణామమును బాటించినచోఁ దద్భవములని నిరూపింపవలసిన దేశ్యక్రియ లించుమించు మూఁడువందలు మాత్రము మిగులును. ఆయా ధాతువులయంతను లెక్కేర్పడినట్లు యీక్రింద నిరూపింపఁబడినది. ఈ నిరూపణ మాధునికార్యభాషల పరిణామమును నిరూ

పించిన శబ్దశాస్త్రజ్ఞుల మార్గము ననుసరించినదే కాని, ద్రావిడభాషలకుఁ బ్రత్యేకముగ నేర్పఱిచినది కాదని గ్రహింపవలెను.

1.—ఁకు.

ఇది సంస్కృతమందలి 'కృ' అను ధాతువునుండి పుట్టినది. ఉత్తర హిందూస్థాన భాషలలోని 'క' కారంతి ధాతువులు నిట్లే యేర్పడినవి: ఉదా హిందీ: ధ్యాన + కృ = ఝాఁక్ కొన్ని యెడల 'కృ' ధాతువునకు 'ను' వికరణ సంజ్ఞ జేరి 'కృణు' అయి, 'కొను' గా తద్భవమయి, సహాయ ధాతువుగా నేర్పడి, యర్ధానుస్వారయుక్తమగు 'కు' వర్ణకముగా మాఱినది. తాఁకొను, తాఁకు; తలకొను, తలఁకు ; మునుకొను, మునుఁకు మున్నగునవిట్టివే. 'ఁకు' వర్ణక మర్ధానుస్వారయుక్తమగుటకు దానితో సంస్కృతమునందో ప్రాకృతమునందో యనునాసికధ్వని యొకటి యుండుటయే కారణమయి యుండును.

ఉదాహరణములు

1. అనునాసికము + కృ: యమ్ + కృ = ఈఁకు.

2. అనునాసికము + హల్లు + కృ: కృంత్ + కృ = గీఁకు; భింద్ + కృ = వీఁకు.

3. అనునాసికముగా మాఱు స్వభావముగల హల్లు + కృ: కృశ్ + కృ = కెలఁకు; స్తృ + కృ = * తొరఁకు, తొలఁకు, తొనఁకు; త్రుట్ + కృ = తొడఁకు, తొలఁకు, తొణఁకు; సాధ్ + కృ = సాఁకు.

4. ధాతువు + 'ను' వికరణ సంజ్ఞ + కృ: ధూను + కృ = దూఁకు.

5. క్రియాజన్య విశేషణము + కృ: భీత + కృ = బెడఁకు, బెళఁకు, వడ (ణ)ఁకు.

6. ఉపసర్గము + కృ: ఉద్ + కృ = ఊఁకు.

7. అవ్యయము + కృ: సీత్ + కృ = చీఁకు; ధూత్ + కృ = డోఁకు.

2.—ంకు.

1. అనునాసికము + కృ: యమ్ + కృ = ఇంకు.

2. అనునాసికము + ఇతర హల్లు + కృ: న్యఞ్చ్ + కృ = నంకు.

3. ఉపసర్గము + కృ: ఉద్ + కృ = ఉంకు.

4. అనునాసికముగ మాఱు స్వభావముగల హల్లు + కృ: అధస్ + కృ = డుంకు, డొంకు.

5. ధాతువు+కర్మణి ప్రత్యయమగు 'య' + కృ: డీ + య + కృ = డింకు; బ్రూ + య + కృ = బొంకు.

6. సంస్కృత ధాతువు కొననుండు తాలవ్య వర్గీయ హల్లు కంఠ్య వర్గీయ హల్లుగ మారుట: కుంచ్, క్రుంచ్ = కుంగు, క్రుంగు.

3. కు.

1. ధాతువు + వికరణచిహ్నము + కృ: రిశ్ + కృ = ఇఱుకు; రుహ్ + కృ = ఉఱుకు; ఉష్ + కృ = ఉడుకు; ఛిద్ + కృ = చితు (దు) కు; చివుకు; తన్ (తప్) + కృ = తనుకు, దనుకు ; తుష్ + కృ = తనుకు: వర్త్ (వృధ్) + కృ = వడకు; విష్ + కృ = వెతి (ద, న) కు; ధృ + కృ=దొరకు; నట్ + కృ = నడుకు; నశ్ (నష్) + కృ = నఱుకు: నుద్ + కృ = నూకు; బ్రూ + కృ = పలుకు; విధ్ (వేధ్) + కృ = పితు (దు) కు ; పిష్ + కృ = పినుకు; పుట్ + కృ = పుడు (ణు) కు; భ్రశ్ + కృ = బెనుకు; వృధ్ (వర్ధ్) + కృ = బ్రతు (దు) కు; మిఙ్ఙ్ + కృ = మినుకు.

2. ఉపసర్గము + ధాతువు + కృ: ఉద్ + ధావ్ + కృ = ఉతు (దు) కు; ఉద్ + ప్లు + కృ = ఉబుకు, ఉద్ + స్థా + కృ = ఒలుకు; వి + లస్ + కృ = వెళుకు, మెలకు

3. ఉపసర్గము + ధాతువు: అధి + కృ = అడు (ఱు, దు)కు.

4. క్రియాజన్య విశేషణము + కృ: కుస్ + త + కృ = కులుకు; ఛిన్న + కృ = చినుకు, చిలుకు; ధృత + కృ = తొడుకు, ధూ (ధు) త + కృ = తొలుకు, తొనుకు, తొణుకు.

5. క్వాదూ్యపము + కృ: లయ + కృ = లసుకు

4. క్కు.

1. ఉపసర్గము + కృ: ఉద్ + కృ = ఉక్కి.

2. ధాతువు + కృ: ఏధ్ + కృ = ఎక్కు; క్రుఞ్చ్ + కృ = క్రుక్కు; చష్ + కృ = చెక్కు; సుఖ్ (శుష్) + కృ = చొక్కు, తిజ్ + కృ = తిక్కు; తుజ్ (తుడ్, ధృష్) + కృ = తొక్కు, త్రొక్కు; తిజ్ + కృ = దక్కు; నక్ + కృ = నక్కు; నుద్ + కృ = నొక్కు; ప్లుష్ + కృ = పొక్కు; భుజ్ + కృ = బొక్కు; మ్లా + కృ = మక్కు; ముష్ + కృ = ముక్కు; విజ్ + కృ = విక్కు; శుష్ + కృ = స్రుక్కు; భ్రశ్ + కృ = వక్కు.

5. ఁగు.

1. ధాతువు+వికరణ చిహ్నము + కృ: అడ (ణ, న)ఁగు, ఆఁగు (అడ్); అలగు (అలస్); వీఁగు, ఈఁగు (విద్); ఎరఁగు, ఎఱఁగు (ఏష్); ఎసఁగు (-వు)

(ఇష్); ఏఁగు (ఇ); కరఁగు (ఘృ); కలఁగు (క్లిశ్); కా (క్రా)ఁగు (కాశ్); కోఁగు, గోఁకు (కృత్, కృంత్); గొడ (ణ)ఁగు (గుంజ్); చెలఁగు (చల్), చాఁగు (సాధ్); తునుఁగు (త్రుట్); తూఁగు (తుల్); తొరుఁగు, తొఱఁగు, తొడఁగు (స్తృ); పెరుగు, పెర్గు (వృధ్); పొసఁగు (పుష్); మడ (ణ)ఁగు, మడుఁగు, మడ్గు (మృద్); మసఁగు (మస్జ్); సరఁగు, సురుఁగు (సృ); తో (డో, దో)ఁగు (ధును).

2. ఉపసర్గము + ధాతువు + కృ: ఉఁగు (ఉద్వేజ్); ఒదుఁగు (ఉద్ధృ); ఒసఁగు (ఉపాస్); నీఁగు (నివృత్), పసఁగు (ప్రసృ); బెడగు, వెలుఁగు (విలస్).

3. క్రియాజన్య విశేషణము + కృ: కడ (ణ)ఁగు (కృత); చిను (డు)ఁగు (ఛిన్న); తొడఁగు (ధృత); తొలఁగు (తృత); పెనఁగు (పినద్ధ); మొఱ (ఱు)ఁగు, మ్రోఁగు (ముఖర)

4. ధాతువు + కృ: దాఁగు (ధా); మా (మ్రా)ఁగు (మ్లా); మూఁగు (ముష్); మే (మ్రే)ఁగు (మృజ్), రేఁగు (రిచ్); వీఁగు (విజ్); వే (వ్రే)ఁగు (వ్యథ్); సాఁగు (సాధ్).

5. తద్ధితము + కృ: మెసఁగు (ఆమిష్)

6. విశేషణము + కృ: లోఁగు (తుచ్ఛ). చూ. హిం. లుచ్ఛా.

పై యుదాహరణములలోని యర్ధానుస్వారోచ్చారణము (i) సహజముగ ననుస్వారయుక్తముగఁ బలుకు స్వభావముచేతను (ii) దాతువులోనే యనునాసికముండుటచేతను (iii) - ను -, - నా -, - ౕ -, అను వికరణ చిహ్నముల కలయికచేతను సంభవించి యుండును

6.—ంగు.

1. ధాతువు + కృ: క్రుంగు (క్రుఞ్), డంగు, దంగు (దంశ్); డొంగు, దొంగు. (ధా); దొంగు (తుల్); త్రుంగు (త్రుట్); నంగు (నస్, చూ. నాసికా. హిం. నాష్టా); పొంగు (ప్లుత్); బ్రుంగు (బ్రూ); మ్రుంగు (మృద్).

2. ఉపసర్గము + ధాతువు + కృ: ఉప్పొంగు (ఉత్ప్లుత్).

3. తద్ధితము + కృ: మ్రింగు (ఆ-మిష్).

4. విశేషణము + కృ: లొంగు (తుచ్ఛ; చూ. హిం. లుచ్ఛా).

7.—గు.

1. ధాతువు +కృ: అరుగు (ఋ); ఒదుగు(వ్యధ్); కసగు (కక్ష్, ఘుక్ష్); గొరుగు (క్షుర్); చెఱుగు (శూర్ప); చాగు (సాధ్); జరగు, సొరగు (సృ);

ది (డి)గు (డీ); త్రాఁగు (తృష్); తిరుగు (స్తృ); పెఱుగు (వృధ్); మ(మా)లుగు (మ్లా); ఱలుగు (క్షయ్); అలుగు (రుష్); ఇలుగు (రిశ్); ఈగు (ఈజ్); ఈలుగు (లీ); మెదుగు (మృద్).

2. ధాతువు: అగు (భూ); తగు (స్థగ్).

3. ధాతువు + కర్మణి 'య' + కృ: బిజుగు (బ్రూ).

4 క్రియాజన్య విశేషణము + కృ; కడుగు (క్షాలిత); కలుగు (కృత), చెలగు, చెల్గు, సెలగు (*ఛిత్త,ఛిన్న), తల్గు (ధూత), తోడుగు (ధృత); నుడుగు, నోడుగు (నుత); పొడుగు (వృద్ధ); పొదుగు (పుష్ట).

5. ఉపసర్గము + ధాతువు + కృ: ఒర (అ)గు (ఉద్వర్త్); విసుగు (వ్యస్); వేగు (విలస్).

6. ఉపసర్గము + క్రియాజన్య విశేషణము + కృ: ఉడుగు (అప-, ఉపహత); ని (సి) లుగు (నిర్వృత).

7. అవ్యయము + కృ: విడు(ఱు)గు (పృథక్).

8.-గ్గు.

1. ధాతువు + కృ: ఇగ్గు (ఇజ్); గగ్గు (గద్); డ(ద)గ్గు (దహ్); డి(ది)గ్గు(డీ); నుగ్గు (నుద్); మ(మ్ర)గ్గు (మ్లా,మృన్).

2. ఉపసర్గము + ధాతువు + కృ: ఎగ్గు, నెగ్గు (నిర్వహ్).

9.-ంచు.

1. క్ష్, చ్ శ్, ష్, స్- అంతమందుగల ధాతువులు: అలంచు (అలస్); ఊంచు (ఉజ్ఘ్), ఇది 'ఉద్+కృ' నుండి పుట్టి గకారము చకారముగా మాఱుటవలన నైనను గలుగవచ్చును. కెలంచు (కలుష్); క్రాంచు (కర్ష్య); నాంచు (నశ్); పూంచు (పృచ్); రేంచు (రిచ్), లాంచు (లష్); వ్రేంచు (వ్రశ్చ్).

2. త్, థ్, ర్ మొదలగునవి వంతమందుగల ధాతువులు + య-వికరణ చిహ్నము; ఏంచు (ఏష్య); చాంచు (సాధ్య); నోంచు (కుత్స్య); మెలంచు (మిల్ + య); వేంచు (వ్యధ్ + య).

3. ధాతువు + * అచ్ = అస్ (*అచ్ అను ధాతువు ధాతుకోశములలో లేకున్నను నట్టిదుండవలెనని శబ్దశాస్త్రజ్ఞులభిప్రాయపడుచున్నారు. ఈ ధాతుసంయోగమువలననే యాధునికార్యభాషలలోని చకారాంత ధాతువులు కొన్ని కలిగినట్లు వారు నిర్ధారించియున్నారు.) అడ(ణ)ంచు, ఉంచు

(ఉడ్), కఱచు (కృ); పొ(పా)ఁచు (ప), తొఁచు (తుడ్); మస(ను,ణ,ణు)ఁచు, మలఁచు (మృద్)

4. ధాతువు + ఇష్య: 'ఇష్య'లోని 'ఇ' ఆగమముగా వచ్చిన దనియు; 'ష్య' భవిష్యత్సూచక ప్రత్యయమనియు, 'ఇష్య' మునుదయి ఉదాహరించు ధాతువులు కొన్ని పుట్టినవనియు నుత్తరహిందుస్థాన భాషలను బరిశోధించిన శబ్దశాస్త్రవేత్తల యభిప్రాయము. ద్రావిడభాషలయందును నట్టి కలిగియుండ వచ్చును.

వాఁచు(వాదిష్య), పైఁచు (పహాష్య).

5. ఉపసర్గము + ధాతువు * ఛ్: తోఁచు (...)

6. క్రియాజన్య విశేషణము+య : పేలఁచు (ఘూర్ణ, ధవళిత)' సలఁచు (నత).

7. విశేషణము+య: లోఁచు (...).

10-వది.

ఏనియందలి యను నుచ్చారణ ము ... విశేషము. కన్నడమున నిది - సు, - ఇసు, గా నున్నది

1. ధాతువు+ఇష్య : ఈసడించు (ఈర్ష్య), ...ంచు (ప్రంచిష్య).

2. ఉపసర్గము + ధాతువు: ...ంచు (...)

3. ఉపసర్గము + ధాతువు + ఇష్య: ఉచ్చలించు (ఉచ్ఛల్); ఆరటించు (ఆరట్), ఉ...ంచు (...), ఉత్తరించు (ఉత్తృ,ఉత్త్రై), ఉప్పతించు (ఉత్పత్); ఉప్పరించు, ఉప్పలించు (ఉత్ప్లు); ఉఁకించు (ఉత్సహ్); ఊటించు (ఉత్థా).

4. ఉపసర్గము + క్రియాజన్య విశేషణము + ఇష్య: అవఘళించు (అవకృత, అవఘృష్ట), ...ంచు (...); ఉపరించు (ఉపపన్న);

5. క్రియాజన్య విశేషణము + ఇష్య: అంటించు (...); అగ్గలించు (అర్ఘిత, ...), ఉద్దించు (యుక్త).

6. తద్ధితము + ఇష్య: ఇ (చి) గి (వి, వు) రించు (శిఖ); ఇవత(తా)ళించు (హిమకృత).

7. ఆమ్రేడితధాతువు + ఇష్య: ఆటమటించు (అట్).

8. అవ్యయము + క్రియాజన్య విశేషణము + ఇష్య: అడ (ణ)కించు (అధస్కృత); అలమటించు (అలమ్ + అట్): అలవరించు (అలమ్ + పత్): ఇగి (వి) లించు (ఇహీంకృత).

9. శ, ష, స, క్ష లంతమందు గల ధాతువుల కనునాసికోచ్చారణము కలుగుటవలన: ఉంచు (వస్).

11 -చు.

1. ధాతువు + ఇష్య: అడరుచు (ధృష్); అఱచు, ఆర్చు (రస్); అలరుచు (లష్).

2. ధాతువు + య (య-వికరణచిహ్నము, కర్మణి-య): ఏచు (వృధ్); కఱచు (కర్ష్); కాచు (కాశ్); కాలుచు (క్లమ్); కుదుచు (స్కుద్); కొలుచు (కూల్).

3. ఉపసర్గము + ధాతువు + ఇష్య: అలవఱుచు (అధిపత్); ఉలుచు (ఉల్లా); ఎలరుచు (విలస్); ఏడుచు (విలప్); ఏమఱుచు (విస్మృ); ఒలుచు (అవలూ); ఓరుచు (అపధృ).

4. ధాతువున కనునాసికోచ్చారణము కలుగుటవలన: ఉనుచు (వస్).

5. క్రియాజన్య విశేషణము + ఇష్య: అగలుచు (ఖాత, ఘాత); అదలు (రు)చు (దారిత); కడచు, కదలుచు (గత); కెరలుచు (కృత); గెలుచు (జిత); చిముడుచు (*ఛింద, ఛిన్న); చీలుచు (*ఛిత్త, ఛిన్న).

6. తద్ధితరూపము + ఇష్య: ఇ (చి) గురుచు, ఇ (చి) గుఱుచు (శిఖర).

7. విశేషణము + ఇష్య: డు (దు) లుచు (శిథిల).

(12)-చ్చు.

1. ధాతువు + య: ఎ (ఏ) చ్చు (వృధ్); గి (గు, గొ) చ్చు (ఘృష్, కృష్); చొచ్చు (స్యూ); తెచ్చు (ధృష్, తృష్); నొచ్చు (నుద్); రెచ్చు (రిచ్); వచ్చు (వ్రజ్); విచ్చు (విచ్); వ్రచ్చు (వ్రశ్చ్)

2. ధాతువు + ఇష్య: నచ్చు (నర్మ్).

3. ఉపసర్గము + ధాతువు: ఉచ్చు (ఉత్సృ).

13.-ఁజు.

ధాతువు+య: గోఁజు (ఘుష్); పో(ప్రో)ఁజు (పుంజ్); రాజు(రంజ్), రోఁజు (రుష్).

14.-ంజు.

1. ధాతువున కనునాసికోచ్చారణము: గుంజు (కృష్)

2. ధాతువు: పొంజు (పుంజ్)

15.-జ్జు.

ధాతువు + య: రజ్జు (రస్).

16.-ఁటు.

1. ఉపసర్గము + ధాతువు: ఊఁటు (ఉద్వర్త్, ఉత్థాన)

2. క్రియాజన్య విశేషణము: ఆఁటు (ఆర్త, ఆప్త); గీఁటు(క్షిప్త); దూఁటు (ధూత); దోఁటు (దుత్త); పోరఁటు (పృక్త).

3. క్రేఁటు (చూ. క్రేంకార); దాఁటు (చూ. ధాటీ).

17.-ంటు.

1. అనునాసికముగల ధాతుజన్య విశేషణము: ఒంటు (అజ్య); కుంటు (కుంచిత, ఖంజిత, కుంఠిత); గంటు(*ఘ్నంత, హన్; ఘాత, ఖాత, ఖన్).

18.-టు.

1. ధాతువు: చాటు (సాట్).

2. ధాతువు + అట్: తెగటు (తృచ్).

19.-ట్టు

1. క్రియాజన్య విశేషణము: ఊట్టు (ఉద్వర్తిత, ఉత్థాపిత); నెట్టు (నిర్వృత్త); ఒట్టు (వర్తిత); కొట్టు (కుట్టిత); గిట్టు (క్లిష్ట, కృష్ట, ఘృష్ట); తట్టు (తాడిత, తష్ట); పట్టు (వర్తిత, పతిత); వెట్టు (వృత్త); మట్టు మెట్టు(మర్దిత). కట్టు (కృష్ట, కర్షిత); కిట్టు (కర్షిత); కుట్టు (కృష్ట, కుత్థ, కర్షిత); పెట్టు(ప్రహత).

2. తద్ధితరూపము: పుట్టు (చూ. పుత్ర); మొట్టు (ముష్టిత).

20.-ండు

క్రియాజన్య విశేషణము, (* చూఁడు శుష్ట, శుష్క) ; తేఁడు (తిష్ట, తిష్ఠిత) ; తోఁడు (ధృష్ట) , పేఁడు (పినద్ధ) : మూఁడు (మ్లష్ట); లోఁడు (లూత).

21.-ండు.

1. క్రియాజన్య విశేషణము: ఉండు (ఉషిత, *వుష్ట); చుండు (*శుష్ట, శుష్క); పండు (ఫలిత); మండు (మ్లష్ట); నండు (*పక్త, పక్వ); చెండు (ఖండిత, ఛిందిత); తండు (దండిత); పిండు (పిష్ట, వ్యధిత).

2. ఉపసర్గము + క్రియాజన్య విశేషణము: పరుండు (పర్యుషిత).

22.-డు.

1. ధాతువు: ఆడు (అట్); పాడు (పఠ్); పూడు(పూర్); పడు(పత్).

2. ఉపసర్గము + క్రియాజన్య విశేషణము: బెగడు, వెగ్గడు (బిజ్కృత, విహ్వాలిత).

3. క్రియాజన్య విశేషణము: ఇడు, ఇముడు (హిత, *హింత); ఓడు (అవహాత); చిముడు, (ఛిందిత, * ఛింత్త); చెడు (*ఛిత్త, ఛిన్న); తోడు (ధృత); వాడు (మ్లాత, మ్లష్ట); విడు (*భిత్త).

4. ఉపసర్గము + క్రియాజన్య విశేషణము: ఊపు(ఉత్పతిత, ఉత్పాటిత, ఉత్పాతిత); నిగుడు, నివుడు (నిర్గాపిత, నిష్పృత్త, నిర్వృత్త); నెగ(వ)డు (న్యక్కృత, నిష్పృత, నిర్వర్తిత); పొగ(వ)డు (ప్రగీత, ప్రకృష్ట).

5. ఉపసర్గము + ధాతువు + అట్: ఊరడు (ఉచ్ఛ్వస్ + అట్).

6. తద్ధితరూపము: కూడు (చూ. కూట).

7. అవ్యయము + ధాతువు: తెగ(వ)డు (ధిక్కృత).

23.-డ్డు.

1. క్రియాజన్య విశేషణము: అడ్డు (అడ్డ).

2. ఉపసర్గము + క్రియాజన్య విశేషణము: ఒడ్డు (ఉపహిత).

24 -ణు.

తద్ధితరూపము: తెనమణు (శయన).

25.-తు.

క్రియాజన్య విశేషణము: పాతు (పాతిత).

26 -తు.

క్రియాజన్య విశేషణము: చాతు (సజ్జిత).

27.-త్తు.

1. క్రియాజన్య విశేషణము: అ(హ)త్తు (భక్త); ఎత్తు (ఇత); నత్తు (*నద్;*నత్త. చూ. నదన, నాద); మెత్తు (మృత్త, మృదిత); మొత్తు (ముష్టిత, మృదిత); రుత్తు (రుద్ధ).

2. ఉపసర్గము + క్రియాజన్య విశేషణము: ఒత్తు (ఉపహాత, ఉద్ధత, ఉద్వర్తిత).

28.-దు.

1. ధాతువు: అలందు (అర్ద్); చాదు (సాధ్); మోదు (మృద్ ?ముష్టిత).

2. ఉపసర్గము + క్రియాజన్య విశేషణము: ఊందు (ఉద్ధ్మాత).

3. అవ్యయము+క్రియాజన్య విశేషణము: చీందు (సీత్కృత).

29.-ందు.

1. ధాతువు: కందు (క్రంద్); చిందు (ఛింద్); పొందు (స్పంద్, పద్).

2. ఉపసర్గము + ధాతువు: ఒందు (ఉపపద్).

3. క్రియాజన్య విశేషణము: కందు (క్లమిత) ; కుందు (కృశిత); కొందు (కృత్త); మ్రందు (మ్రక్షిత, మ్రష్ట).

30.-దు.

1. ధాతువు: ఎయిదు, ఎద్దు, ఏదు (ఏధ్).

2. ఉపసర్గము+క్రియాజన్య విశేషణము: సరదు (సంస్కృత, సంవృత).

31.-ద్దు.

క్రియాజన్య విశేణము: అద్దు (అర్దిత, ఆర్ద్రిత); బిద్దు (భిత్త); దిద్దు (ఘృత, తరిత); రుద్దు (రుద్ధ).

32 -ను

1. న, ణ, ల, లతో నంతమగు ధాతువులు; అను (అన్, అణ్); కను (అక్ష్ణ్); చను (చల్); తిను (తృణ్); నాను (స్నా).

2. ధాతువు + - ను + -, - నా -, - న్ -, వికరణ చిహ్నము; కొను (కృణు); దును (ధును)

3. తద్ధితరూపము: ఆను (ఆధాన); ఈను (ఈజన); వూను (వహన); (వయన)

33.-న్ను.

1. ధాతువు + - ను - వికరణచిహ్నము: దున్ను (ధును)

2. క్రియాజన్య విశేషణము: పన్ను (*పన్న; పద్, పత్).

3. తద్ధితరూపము: ఎన్ను (హేలన); తన్ను (తాడన).

34. ౘు.

సంస్కృతమున - 'ఆపయ' - అనునది ప్రేరణార్థమున ధాతువులతోఁ జేరుచుండును. హాపయతి, విజ్ఞాపయతి, మొద. దీనిలోని - అయ - ఒక్కటే ప్రేరణార్థమునుగలిగి, - ఆప్ - అనునది కేవలమనుబంధమయినను, సాధారణజనులకు - ఆప్ - అనునదియే ప్రేరణార్థమునఁ గలిగినట్లు తోఁచుటసంభవించెననియు, దానిని ధాతువులకు స్వేచ్ఛగాఁ జేర్చుటవలన నుత్తరహిందూస్థాన భాషలలో ప - కారాంత ధాతువులు గొన్ని యేర్పడె ననియు నా భాషాతత్త్వజ్ఞుల యభిప్రాయము. ద్రావిడభాషలలోను గొన్ని ప - కారాంత ధాతువులట్లే యేర్పడియుండవచ్చును.

1. ధాతువు + (ఆప్) చాఁపు (స్తాఘ్); మలఁపు (మృద్); రేఁపు(రిచ్).
2. ఉపసర్గము+ధాతువు: ఆఁపు (అపహృ); ఊఁపు (ఉపహృ, ఉజ్ఝాప్).
3. తద్ధితరూపము + ఆప్: చేఁపు (సీధు).

35.-oపు.

1. ఉపసర్గము + ధాతువు: నింపు (నిరాప్); పంపు (ప్రాప్).

2. ధాతువు + ఆప్: చింపు (ఛిదాప్); చంపు, సంపు (శవాప్); డింపు (డీ); తె (త్రెం) పు (త్రుట్, త్రుష్, తక్ష్); దంపు (దంశ్); వెంపు (వృధ్).

3. ఉపసర్గము + ధాతువు + ఆప్: అంపు (ఆజ్ఞాప్).

36.-వు.

1. ధాతువు + ఆప్: అఱపు (అశ్, అర్ఘ్య); కఱపు (కృష్); చదుపు, చిదుపు, చెఱపు (ఛిద్); చలుపు, సలుపు, సళుపు (చల్); జరపు (సృ); తరపు (త్యా); తిఱపు (తృష్), నడ(డు)పు (నట్); నానుపు (స్నా;) నిలుపు (నిష్ఠ్, తిష్ఠ్); పఱపు (పత్); పఱుపు (ఫల్); మలపు, మెదుపు (మృద్); మూపు (మ్లుశ్); మెనుపు (మక్థ్); గిలు (ఱు) పు (క్షిప్).

2. ధాతువు + వికరణచిహ్నము + ఆప్: కలపు (చూ. కలయతి); సొనుపు (స్రు, స్యూ).

3. ధాతువున ననునాసికము చేరుట: తనుపు (తృమ్ప్).

4. ఉపసర్గము + ధాతువు: ఓపు (అవాప్).

5. ఉపసర్గము + ధాతువు +ఆప్: అనుపు (ఆజ్ఞాప్); నెర(ఱ)పు (నిర్వర్త్); పాపు (అపాన్).

6. క్రియాజన్య విశేషణము + ఆప్: కడపు (ఘ్నత, క్షత), కొడపు (క్లిష్ట, కౢప్త); కొలుపు (కృత); దులుపు, దొలుపు (ధూత); నుఱు(లు)పు (నుద్); వెనుపు (పినద్ధ).

7. ఉపసర్గము + క్రియాజన్య విశేషణము + ఆప్: ఉదు(లు)పు (ఉపహృత).

37. - ప్పు.

1. ధాతువు+ఆప్: ఉప్పు (ఉష్); కప్పు (ఛద్); గుప్పు (క్షిప్); తప్పు (తర్), తిప్పు (స్తృ); దెప్పు (దిశ్); రొ (రు) ప్పు (రుద్, రుష్).
2. ఉపసర్గము + ధాతువు: ఒప్పు (అవాప్).
3. ఉపసర్గము + ధాతువు + ఆప్: విప్పు (వ్యస్).

38. - ంబు.

ఉపసర్గము + ధాతువు + అప్: పంబు (ప్రవృత్తి).

39. - బ్బు.

1. ధాతువు: గెబ్బు (గ్రహ్); డబ్బు, దబ్బు (డహ్. చూ. దహర; ఒటియా భాష, డక్కుచ్ఛి=పిలుచుచున్నాఁడు); ద్రొబ్బు (ద్రుహ్, దృమ్భ్).

2. ఉపసర్గము + ధాతువు: ప్రబ్బు (ప్రవహ్, ప్రవృత్, ప్రవృధ్. (ప్రనద్).

40-ము.

1. న, మ్ప, మ్బ, మ - లతో నంతమగు ధాతువులు: ఓము (వన్); తును (ఉ) ము (తృమ్ఫ్); చిరుము (జృమ్భ్); అదుము (దమ్); కదుము (క్రమ్).

2. ఉపసర్గము + ధాతువు: అరు (ల) ము (ఆక్రమ్); ఉనుము (ఉద్యమ్); ఒరుము (ఉపక్రమ్); పులుము (ప్రలుమ్ప్).

3. క్రియాజన్య విశేషణము: గదుము (గదితమ్); చదు (ఉ) ము, చిదుము, చెఱుము (* ఛిత్తమ్, ఛిన్నమ్); నోము (నుతమ్, * నుత్తమ్).

4. తద్ధితరూపము: నులుము (ఉన్మూలనమ్, ఉల్లీనమ్); పొడము (స్ఫుటమ్).

41.-మ్ము.

1. మకారాంతధాతువు: క్రమ్ము (క్రమ్); నమ్ము (నర్మ్).

2. క్రియాజన్యవిశేషణము: తుమ్ము (క్షుతమ్).

3. తద్ధితరూపము: చి (జి) మ్ము (స్యందనమ్, సేచనమ్); పమ్ము (ప్రవర్తనమ్, ప్రవహణమ్); ప్రమ్ము (పరివేషణమ్).

42.-యు.

1. క్ష, చ, ఛ, జ, ఝ, శ, ష, స-లతో నంతమగు ధాతువులు: అమయు (మక్ష్); అరయు (రక్ష్, లక్ష్); అలయు (అలస్); అవియు (వ్రశ్చ్); ఇడి (ఱి యు (రిశ్, రిష్); ఎలయు(లష్); ఏయు (ఇష్); కల (లి) యు (కృశ్, కర్ష్); కినియు (క్లి; క్లిన్న); కుదియు (కుత్స్); కూయు (కూజ్); కెడయు (కృశ్, క్లిశ్); క్రిక్కిఱియు (కృశ్కృశ్);క్రోయు (క్రుంచ్); గీయు (కృష్,ఘృష్); తేయు (తిజ్, తిష్); దూ (దూ) యు (దుష్); దొర (ఉ) యు

(దృశ్); పరియు (పృష్); పాయు (భజ్, పాంస్, అపాస్); పొఱ (ఱి) యు (పృష్); పొలయు (ప్లుష్); పోయు (ప్రోక్ష్, ప్రోష్); మలయు (మ్లాశ్); మురి (ఱి) యు (మృశ్); రే (ఱే) యు (రిచ్, రిజ్); రోయు (రుష్, రుశ్); లాయు (లష్, లస్); వ్రేయు (వ్రశ్చ్).

2. ఉపసర్గము + ధాతువు: ఆరయు (ఆరక్ష్, ఆలక్ష్); ఉరి (ఱి) యు (ఉద్రిచ్); ఉలియు (ఉద్రస్); ఒడియు (అవధృష్); ఒలయు (ఉల్లస్); నెర (ఱ) యు (నిర్విశ్); బిగియు (విక్రుష్, విక్రుశ్); బెడియు (విద్రుశ్, విధృష్); బెర (ల) యు (విరచ్); మెఱయు (విలస్); వలయు (అవలష్); విరియు (విరిచ్); వెలయు (విలస్); వలియు (వ్యరిశ్).

3. ఉపసర్గము + ధాతువు + య: పెనయు (పి-, అపినద్ధ).

4. ధాతువు + ఇష్య: ఎగ (ప) యు (ఏధ్); కదియు (స్కన్ద్); కనియు (క్లమ్); కమియు (క్రమ్, క్లమ్); కవియు (క్రమ్); గునియు(క్వణ్); చదియు, చిదియు (ఛిద్); చెనయు (స్విద్); చెలయు, చెలయు (చల్); జడియు (చల్, శ్లథ్, శ్రథ్, శబ్ద్); నోయు (నుద్); పడయు (పత్, పద్); మదియు (మృథ్).

5. అవ్యయము + ధాతువు: ఎడయు (పృథక్కృ); సొలయు (సు-అలస్).

6. తుదియచ్చుపై యడాగమముగలుగుట: ఒడియు (ఉడ్డీ); మాయు (మ్లై, మ్లా); వి (వి) డియు (విడీ); ఒలియు (ఉల్లా).

7. ధాతువు + య: కోయు (కృత్); క్రాయు (గ్రివ్య); మోయు (వహ్య); బులియు (బ్రూయ), చూ. హిం. బూలా; బోల్; చూ. తెనుఁగు: బొల్లిమాట.)

8. విశేష్యము + స్య: తడయు (తటస్థా); మొరయు, మ్రోయు (ముఖరస్).

9. కృద్రూపము: తనియు (తృష్ణా); పులియు (పూతి); ముగియు మొనయు (ముఖ).

10. క్రియాజన్య విశేషణము + ఇష్య: వడియు (ఉదిత).

11. విశేషణము + ఇష్య: తెలియు (ధవల).

43.-య్యు.

ధాతువు + య: క్రయ్యు (కృష్); గ్రొయ్యు (కృశ్, క్రుంచ్); డ (ద) య్యు (దృష్); దు (దు) య్యు(దుష్); త్రెయ్యు (త్రుష్); బ్రుయ్యు (భ్రశ్).

44.—రు.

1. చ, ర, శ, ష, స లంతమందుగల ధాతువులు: అమరు (మృశ్, మృష్); ఆరు (ఆస్, అట్); కసరు (కర్ష్, ఘర్ష్); కోరు (కర్ష్); చూరు (శుష్); తిమ (వు) రు (త్వర్); పేరు (ప్రా. పులర్); వారు (వ్రశ్చ్).

2. ధాతువు: కేరు (గ్యా); తలరు, తూరు (స్తృ); తీ (తూ) రు (తృ); పేరు (ప్యా).

3. ఆమ్రేడితధాతువు: అడ (ద) రు, అదురు (అట్ అట్).

4. ధాతువు + కృ: ఎగురు (ఏధ్, ఏష్).

5. ధాతువు + ఇష్: ఎసురు (రుధ్); కమరు (క్లమ్); చిదురు, చీఱు, గీఱు (ఛిద్); తొడరు (తుడ్); పదరు (వద్), పదురు (పత్), విదురు, బెదరు, పీరు (భిద్); మసురు (మద్); ముదురు (వృధ్); ముసరు, మూరు (ముష్).

6. ధాతువు + అట్: ఎ (ఏ) సరు (ఏష్); కొసరు (కుంచ్); క్రుమ్మరు (క్రమ్); చమరు (శమ్); పొకారు (భాజ్); ముసరు (ముష్); వందురు (వ్యథ్); వద (న) రు (వద్).

7. ఉపసర్గము + ధాతువు: ఉదరు (ఉద్ + అట్); నిమ (వు) రు (నిర్మృశ్).

8. ఉపసర్గము + ధాతువు + ఇష్: పారు (ప్రవృత్); వేస (సా) రు (వ్యస్).

9. ఉపసర్గము + క్రియాజన్యవిశేషణము + అట్: ఒ (పొ-, మొ) నరు (ఉపపన్న).

10. క్రియాజన్యవిశేషణము: చెదరు (ఛిద్ర).

11. క్రియాజన్యవిశేషణము + ఇష్: ఎడరు (విద్ధ).

12. క్రియాజన్యవిశేషణము + అట్: కదురు, కొదరు (ఖదిత, కృత); కుదురు, కూరు (కృత).

13. ద్ధితరూపము + కృ: డాకురు (దక్షిణ + కృ); చమరు (చపేట + కృ).

45.—ఱు.

1. ఋ, శ, ష, స, లంతమందుగల ధాతువులు: అ (ఆ) ఱు (అర్ణ్); ఏమఱు (విస్మృ); కేఱు (కష్); దూఱు (దుష్); మాఱు (మ్లశ్).

2. ఆమ్రేడితధాతువు: ఈడేఱు (ఇష్ ఇష్); దద్దఱు (త్వర్ త్వర్).

3. ధాతువు + ఇష్: ఎచ్చిఱు (ఏష్); క్రమ్మఱు (క్రమ్); గివుఱు, గీ (చీ-,జీ-) ఱు (ఛిద్); జాఱు (సృ, స్రవ్, శ్లథ్); తా (తే) ఱు (త్యా).

4. ఉపసర్గము + ధాతువు: పాఱు (ప్రసృ).

5. ఉపసర్గము + ధాతువు + ఇష్; పాఱు (ప్రవహ్).

46.-ఱ్ఱు.

ధాతువు: జుఱ్ఱు (జుష్); కుఱ్ఱు (కూజ్, ఘుష్).

47.-లు.

1. క్రియాజన్య విశేషణము: అగ (గు) లు, ఔలు (ఖాత, ఘాత); అడ (ద) లు (చూ. హిం. డర్); ఈసడిలు (శిథిలిత); ఎచ్చిఱిలు (ఏషిత, * వృధిత); ఎడలు (*భిత్త, భిన్న); ఏలు (ఏధిత) ; ఒరలు, రోలు (రుదిత) ; కదలు, కుదులు (స్ఖలిత, స్కదిత, స్కుదిత) ; కనలు, కనారిలు (చూ. సం. కనల) ; కమలు, కాలు, కుములు, కుమారిలు (క్లమిత) ; కుదికిలు (స్కుదిత); కుప్పళిలు (గూర్విత) ; కుమ్మరిలు (కుంఫిత), కుసులు, కూలు (కుంచిత); కెరలు (కూజిత, క్రుద్ధ) ; క్రాలు(క్రాంత); క్రుంగిలు (కుంచిత); క్రోలు (గృహీత, కృష్ట) ; చిందిలు, (ఛిందిత) ; చికిలు (చకిత) ; చిటిలు; చిల్లు, దీ (డీ) లు, సడలు (శిథిల) ; చీలు (*ఛిత్త, ఛిన్న) ; చతి (ది)కిలు (సదిత) ; చాలు (సాధిత) ; తగు (వు) లు, తౌలు (స్థగిత) ; తర (ఱ) లు, తర్లు, తెర (ఱ) లు (తరిత) ; తూలు (ఘూత) ; తొడికిలు (త్రుట్కృత, త్రుటీకృత) తొట్రిలు(తోత్కృత, దుష్ట), దొంగిలు (తస్కరిత) ; నొగులు (నుద్+కృత); పగులు (భక్త) ; పిగులు, పీలు, పెక (గ) లు, పేలు (* భిక్త, *భిద్ + కృత, భేదీకృత) ; పొదలు (వర్ధిత) ; పొరలు, పొర్లు (ప్రవర్తిత) ; పొగు (వు) లు ; (*ఫ్లుష్+కృత) ; ప్రేలు (* బ్రూత, *వదిత) ; బ (వ) డ (ద, దు) లు, విదలు (బాధిత, భిద్+కృత); మా (మ్రా)లు,(మ్లాత);ముంగిలు (ముఖరిత); ము (మ్రు)చ్చిలు (ముషిత) ; రగు (వు) లు (రంజిత) ; ఱోలు (రాసిత) వఱలు (వర్తిత); వసులు (అపసృత; భిద్+కృత); వా (వ్రా) లు (అవపాత); వీలు (విహిత) ; విదులు, వెడలు, వెలలు (వికృత, వికల) ; వెలికిలు (బహిష్కృత); వే (వ్రే) లు (విధృత, వివృత) ; సోలు (శ్రమిత, శ్రాంత).

2. ఉపసర్గము+క్రియాజన్య విశేషణము : ఆగుబ్బతిలు (ఆగూర్విత).

48.-ల్లు

1. క్రియాజన్య విశేషణము : అల్లు (వల్లిత, వేల్లిత) ; ఉడికిల్లు (ఉష్ణీకృత) ; ఎగసిల్లు (ఏష్కృత) ; కంటగిల్లు (కంటకిత); క (త) త్తరిల్లు (త్వరిత);

క్రమ్మరిల్లు (క్రమిమిషిత); గిల్లు (క్షత, క్షిప్త); గూనుగిల్లు (ఖుంజిత, కుంచిత); చిప్పిల్లు (క్షిప్త); చెమ్మగిల్లు (తీమ్ కృత); చ (చె) ల్లు, తల్లడిల్లు (చాలిత); చాగిల్లు (సాధ్+కృత); చొ (జొ) బ్బిల్లు (క్షుభిత); రవణిల్లు (స్థానిత, స్థాపిత); డుల్లు, డొల్లు (శిథిలిత), తారసిల్లు (ధర్షిత), తుప్పటిల్లు (తర్పిత); తొట్రిల్లు (త్రుటిత, దుష్ట); తేలగిల్లు (ధృత+కృత, తరిత+కృత), దండసిల్లు (దండిత); దద్దరిల్లు, దద్దిగ్గు (త్రస్త, త్వరిత), దుంపిల్లు (* దూపాపిత), దుసికిల్లు (దుష్కృత); దూపిల్లు, దూపటిల్లు (తృషాపిత), నిట్రిల్లు (నిక్షిత); పిక్కటిల్లు (పృథక్కృత, వర్ధిత), చిప్పిల్లు (ఛిదాపిత), పెల్లగిల్లు (పృథక్కృత, భిద్+కృత); బంకిగిల్లు (బంకీ కృత), బాసగిల్లు (బలాత్కృత); బీటగిల్లు (పృథక్కృత); బెండగిల్లు (భింద్ +కృత); బెగ్గిల్లు, బెగ్గడిల్లు (భగ్జిత, విహ్వాలిత); బొల్లు (*బ్రూత); బోరగిల్లు (చూ. హిం. బోల్తా); మందటిల్లు (మందిత); మంపిల్లు (మదాపిత), మేటిల్లు (మహిత); మోరటిల్లు (ముఖరిత); అంతిల్లు, రొల్లు (రటిత, రాసిత); లొగ్గడిల్లు (రుగ్ణ, రోగిత, * తుచ్ఛిత); సన్నగిల్లు (శ్లక్ష్ణీకృత); సొంపిల్లు (చూ సుందర); హెచ్చిల్లు, హెచ్చిరిల్లు (వర్ధిత, ఏష్+కృత, ఏధ్+కృత).

2. ఉపసర్గము+క్రియాజన్య విశేషణము : ఆవటిల్లు (ఆపతిత); ఊటడిల్లు (ఉచ్ఛ్వసిత); ఊసరిల్లు (ఉత్సరిత, ఉత్సారిత); అడిగిల్లు (అధస్కృత); ఏమఱిల్లు (విస్మృత); ఒడ్డ (త్తి) గిల్లు, ఒత్తిల్లు (ఉపహత); ఒల్లగిల్లు (ఉపహ్వృత); ఓటిల్లు, ఓహటిల్లు (అవహ్వృత); ఓడిగిల్లు, ఓరగిల్లు (అవహ్వృత); దెప్పరిల్లు (ఆపాదిత, ఆపన్న, స్థాపిత); పరిఢవిల్లు (పరిస్థిత); పల్లటిల్లు (పర్యస్త); పాయగిల్లు (అపాస్త, భాగీకృత).

49.-ళు.

క్రియాజన్యవిశేషణము: తాళు (స్థిత, ధృత).

50.-ళ్లు.

క్రియాజన్యవిశేషణము: క (క్రు) ళ్లు (కిర్శిత); త్రెళ్లు (త్రుటిత); త్రుళ్లు (త్రుటిత, దృప్త); నెళ్లు (విధృత, విగత); సళ్లు (శ్లథిత).

51.-వు.

1. తుదిగకారము వకారముగ మాఱుట; ఉత్వముపై వగాగమము వచ్చుట. చూ. (గు, గు).

అఱువు (రిశ్); అలువు (రుష్); ఉడువు (ఉపహ్నా); ఊవు (ఊద్వీజ్); ఎసవు (ఏష్); ఒదువు (ఏర్ధ్); ఒసవు (ఉపాస్); ఓవు (ఉపహ్వా, ఉదాహ్వా); చెరువు (చక్ష్); చెలవు (ఛిద్); చదువు (శబ్ద్); తడవు (తడ్); తలవు (త్వా); తవు (స్థగ్), తొడవు (ధృత); త్రావు (తృష్); త (త్ర)వ్వు (తక్ష్, త్రక్ష్).

2. ధాతువు: అవు (భూ; ప్రాకృతము: ఓ, అఉ, అవు); పోవు (ప్రగ.)

52.-వ్వు.

ఒవ్వు (ఉదాహ్వా., అవహ్వా); కవ్వు (చూ. కవల); కివ్వు (క్లిశ్). చివ్వు (ఛిదాప్); త్ర (త్రె) వ్వు (త్రక్ష్).

53.-సు.

తెనుఁగున సు వర్ణాంతధాతువులు లేవు. 'సరసు' అనునొకటి శబ్దరత్నాకరమునఁ జేరినది. ఇది హిందూస్థానీ భాషనుండి చేరినదేమో. సంస్కృతమున దీనికి సంబంధించిన శబ్దములు 'సదృశ, సరస, సంవృష్' అని చెప్పవచ్చును.

ధాతువులు.

తెనుఁగుధాతువులనొకచోఁ జేర్చిన దాతుకోశ మింకను నేర్పడలేదు; శబ్దరత్నాకరమునఁ జేరిన ధాతుసముదాయమే మన పరిశీలన కాధారముగఁ జేకొనవలసియున్నది. ఈ ధాతువులలో 1. మూలధాతువులు, 2. మూలధాతువులనుండి యనేకవిధములఁ బుట్టినధాతువులు, 3. కృత్తద్ధితరూపములనుండి పుట్టినధాతువులు, 4. ధ్వన్యనుకరణబోధకధాతువులు, నని నాలుగుతరగతులుగ నున్నవి. ఇవియన్నియు సాధారణముగ నాంధ్రవాఙ్మయమునఁ బూర్వకవులచే వాడఁబడినవై యున్నవి. కవిప్రయుక్తములుకాని ధాతువులు కేవలవ్యవహారస్థములైన ధాతువులును గొలఁదిగ నీనిఘంటువునఁ జేరకపోలేదు. పూర్వకవులుపయోగించినధాతువులలోఁ గొన్ని నేఁడు వ్యవహారభ్రష్టములైనవి. వ్యవహారచ్యుతి నొందని కొన్నిధాతువులు నేఁడు క్రొత్తయర్థములను బొందినవి. ఇవిగాక ధాతునిర్దేశము చేయ వీలులేని కొన్ని క్రియారూపములు మాత్రము భాషయందు నిలిచియున్నవి.

తెనుఁగులోని ధాతువుల నీ క్రింది విధముగ వర్గములుగ నేర్పఱుప వచ్చును.

I. ప్రధానధాతువులు.
- 1. ప్రధానధాతువులు—(i) కేవలధాతువులు. (ప్రాచీనార్యభాషలలోనివి).
  - (ii) ఉపసర్గసహితధాతువులు.
  - ప్రాచీనార్యభాషలలోనిధాతువుల కాయా వికరణచిహ్నములును, నితరచిహ్నములును జేర్చుటవలన నేర్పడినవి.
- 3. సంస్కృతమునుండి చేరినధాతువులు (తత్సమములు, అర్ధతత్సమములు).
- 4. వ్యుత్పత్తి సందేహముగల ధాతువులు (దేశ్యములు ?).

(I)I. ధాతుజధాతువులు.
- 1. ప్రేరణార్థకధాతువులు.
- 2. కృత్తద్ధితజన్యధాతువులు
  - (అ) తద్భవములు — (i) ప్రాచీనములు; (ii) మధ్య, ఆధునిక కాలికములు.
  - (ఆ) తత్సమములు.
  - (ఇ) అన్యదేశ్యములు.
- 3. సమస్తములు, ప్రత్యయసహితములు.
- 4. ధ్వన్యనుకరణములు.
- 5. సందేహాస్పదములు.

ఉదాహరణములు.

I. 1. (i) ప్రాచీనార్యభాషలలోని ప్రధానధాతువులు: కేవలధాతువులు. తె. అచ్చు; బంగాళీ. అఛ్; ప్రా. అచ్ఛతి; ఇండోయూరోపియను * ఎస్కేతి; తె. కందు; బం. కాఁద్; సం. క్రంద్; తె. కఱ(చు), కా(గా)డు; బం. కాట్; సం. కృత్; తె. గుణించు; బం. గణ్, గుణ్; సం. గణ్; తె. చీఱు (లు); బం. చీఱ్; సం. ఛిద్; తె. తాకు; బం. ఢాక్ (చూ. తె. ఢాక); ప్రా. ఢక్క; తె. డులు (పు); బం;దుల్.సం. చూ. దోలా; తె. నాను, బం. నాహ్; సం. స్నా; తె. పాచు (ప్రాచిపోవు); బం.పచ్,సం.పచ్; తె.ఫుటుకు; బం. ఫాట్; ఫుట్; ప్రా. ఆర్య. స్ఫాట్ *; స్ఫట్; తె. వంతు (ధాతువు?,)

బం. ఛాఁట్; సం. వంటే్; తె. పట్టు; బం. బట్; సం. వృత్; తె. బొల్లి (మాట) (ధాతువు?), బం. బోల్; సం బ్రూ; తె. వంచు; బం. ఛాఁజ్; సం. భంజ్ తె. సొగయు; బం. సోహ్, సం. శుభ్;- మొ.

I. 1. (ii) ప్రాచీనార్యభాషయందలి యుపసర్గ సహిత ధాతువులు: తె. ఉట్టు; బం. ఉఠ్; సం. ఉఠ్ సం. ఉద్-స్థా; తె. నెవ (గ) డు; బం. నిబా (హ్), సం. నిర్వహ్ మొ.

1. 2. ప్రాచీనార్యభాషాధాతువుల కితరచిహ్నములు చేరినవి: తె. కొను; బం. కిన్; సం. క్రీణు; తె. దును; బం. ధునే; సం. ధును మొ;

1. 3. సంస్కృతమునుండి చేరిన తత్సమములు: ఎట్టి సంస్కృతధాతు వయినను తెనుఁగుప్రత్యయములతోఁ దెనుఁగునఁ జేరవచ్చును. సంస్కృతము నుండి చేరిన యర్ధతత్సమములు: సంతసించు, బుజ్జగించు, ఆరడించు, తగు, తిను మొ.

1. 4. వ్యుత్పత్తి సందేహముగలధాతువులు: వీనినే దేశ్యములని పిలువ వలసియుండును. ఇట్టి వతిప్రాచీనతద్భవములని యాధునికార్యభాషా తత్త్వ జ్ఞుల యభిప్రాయము. వీని తద్భవత్వము నిరూపించుటకు వారు ప్రయత్నించు చున్నారు. ఇట్టి దేశ్యధాతువులు నేఁటి యార్యభాషలయందున్నవానికంటెఁ దెనుఁగున నెక్కువగ లేవు.

II ధాతుజధాతువులు.

II. 1. ప్రేరణార్థక చిహ్నముతోఁ గలసి వికారము నొందినవి: తె. ఓకిలించు; బం. ఉగాః; సం. అవక్రియతే, తె. దాచు, బం. దా; తె. నప్పు; సంజ్ఞాప్యతే; ప్రా. ణప్పేఇ; హిం. నాపే; సం దాపయ; తె. మాపు; బం. మా; సం. మ్లాపయ; తె. పడయు; బం. పాటాయ్; సం. పాతయ; తె. గాలించు. బం. గాలే; సం. గాలయతి; తె. చెలయు; బం. చాలే, సం. చాల యతి; తె. నోయు; బం. నోయ్; సం. నామయతి మొద.

II. 2. కృత్తద్ధిత జన్యధాతువులు : (అ) తద్భవములు (1) ప్రాచీనములు. ఈ వర్గపు ధాతువులు విశేష్యములనుండియు, ధాతుజ విశేషణముల నుండియుఁ గలిగినవి. ఇండో-ఆర్యభాషయందే విశేష్య, ధాతుజ విశేషణముల నుండి క్రియారూపము గల్పింపఁబడుచుండెను. వానికిట్టి సందర్భములఁ జేరు- ఆయ-(కృష్ణాయతే మొద). ప్రత్యయము చేరకయే యవి క్రియారూపముల నొందుచుండెను. సంస్కృత వైయాకరణుల ప్రకార మెట్టి విశేష్యప్రాతిపదిక మైనను క్రియాప్రాతిపదికముగ నుపయోగింపవచ్చును. ప్రత్యయసంయోజనము

వలనఁ గలిగిన క్రియారూపములు నానాఁటికి మార్పులఁ జెంది, యాయా రూపమును బొందుటచే, ఉపసర్గ, ధాతు, వికరణ, ప్రత్యయ విభాగ మస్పష్టమగుచు వచ్చెను. ఈ లోపున భూతకాలధాతుజ కర్మణి విశేషణము ప్రాధాన్యము వహించెను. 'సో ఽగచ్ఛత్' అనుటకు 'స గతః' అనునట్టి రూపములే సాధారణము లయ్యెను. ఈ-'త' ప్రత్యయము గల విశేషణములే ప్రాకృతమునను నేఁటి యార్యభాషలయందును బ్రత్యేక క్రియాప్రాతిపదికములుగ నిలుచుచుండ, పూర్వపు క్రియాప్రాతిపదికము లంతరించుచు వచ్చెను. ఈ-త ప్రత్యయము ప్రాకృతములయందు అ, య, డ, ర, ల, ళ లుగా మాఱుచు వచ్చెను. 'గత' అను రూపమున కాయా ప్రాకృతములందు 'గఅ, గయ, గద, గడ, గఇర, గఇల, గఇళ, అను రూపము లేర్పడెను- వీనిపైఁ దిరిగి పురుష, వచన, లింగబోధకములగు ప్రత్యయములు చేరుచు వచ్చెను. సంస్కృతభాషకుఁ బ్రాకృతములద్వారా నేఁటి యార్యభాషలయందు గలిగిన పరివర్తనమునకుఁ గారణము ద్రావిడభాషలతోడి సంపర్కమే యని కొందఱమతము. సహజముగనే యిట్టి పరివర్తనము గలిగిన దని మఱికొందఱ మతము.

ఈ రెండవమతమే సమంజసమయినట్లు తోఁచుచున్నది. ప్రాచీన ప్రాకృతములు వ్యవహారభాషలుగ నుండిన నాఁటి ద్రావిడభాషల స్వరూపమును దెలిసికొనుట కాధారములు లేవు. ద్రావిడభాషలస్వరూపము దెలిసికొనుటకు శాసనాద్యాధారములు గోచరించిననాఁటికి ప్రాచీనప్రాకృతములు వ్యవహారభ్రష్టములై, కేవలగ్రంథములయు, వ్యాకరణములయు సాహాయ్యమునను దెలిసికొన వీలగుచుండెను. సంస్కృతమును బ్రాకృతభాషలుగను, బ్రాకృతములను నేఁటియార్యభాషలుగను మార్పఁగలిగిన యాద్రావిడభాషాస్వరూప మెట్టిదియో తెలియదు. ద్రావిడభాషల సంపర్కమునఁ బ్రాకృతభాష లేర్పడిన వనుట సరికాదు. సంస్కృతమునుండి ప్రాకృతములుగలిగిన మార్గముననే ద్రావిడప్రాకృతమును నేల కలిగియుండరాదో తెలియదు. ఏయేపద్ధతులపై సంస్కృతమునుండి ప్రాకృతము లుత్పత్తిల్లినవో, యాపద్ధతులనే యవలంబించినచో ద్రావిడభాషారూపములనుగూడ సంస్కృతజన్యములుగ నిరూపింపవచ్చును.

ఈ సందర్భమున నొక విషయమును మఱచిపోఁగూడదు. సంస్కృతమునుండియే ప్రాకృతములు పుట్టినవనుట పొరబాటు. సంస్కృతమును నొక ప్రాకృతభాషయే. దానిని సంస్కరించి వ్యాకరణబద్ధముగఁ జేయుటచే దానికి సంస్కృత మనుపేరు గలిగెను. దానితో సంబంధించినను, కేవలము దానినుండియే యుద్భవింపని యనేక ప్రాకృతభాషలు ప్రచారమందుండెను.

వానిని పండితులు వ్యాకరించియుండలేదు. అట్టివానిలో ద్రావిడభాషావర్గ మొకటి. ఈ విషయము మఱియొకచోట నీ గ్రంథమున వివరింపఁబడి యున్నది.

ధాతుజ విశేషణములనుండియు,విశేష్యములనుండియుఁ గలిగిన క్రియా రూపములు మఱియొకచోట చూపఁబడియున్నవి. వీనిలోఁ జాలమట్టుకుఁ బ్రాచీనములే. ఆధునికకాలమునఁ దద్భవధాతువు లేర్పడుట యంతగా లేదు.

II. 2. (అ) తత్సమములు: ఇట్టిధాతువులు కొన్ని తెనుఁగు వాఙ్మయమునఁ జేరినవి. కరుణించు, దృష్టించు మొదలయినవిట్టి వాని కుదాహరణములు.

II. 2 (ఇ) అన్యదేశ్యజములలో హిందూస్థానీభాషనుండివచ్చిన వెక్కువగా నున్నవి. ఇట్టివానిలో రెండవవర్ణము సాధారణముగ దీర్ఘముగ నుండును. వీని యంతములందు—'ఆయించు—అను ప్రత్యయము చేరుచుండును.

అటకాయించు, అదమాయించు, ఉజ్జాయించు, కే (ఖే)టాయించు, గదిమాయించు, గమాయించు, గుమాయించు, జమాయించు, జుమాయించు, చునాయించు, టలాయించు, రలాయించు, తటాయించు, తమాయించు; తుటాయించు, తుటారించు, దబకాయించు, దబాయించు, దసూయించు, నిభాయించు, పచారించు, పస్తాయించు, ఫుసలాయించు, పురాయించు, ఫర్మాయించు, బలకాయించు, బడాయించు, బిడాయించు, రంగాయించు, వాలాయించు, సతాయించు, సముదాయించు, సొసాయించు, మొద.

సాధారణముగఁ దెనుఁగుశబ్దములలో మొదటివర్ణముమీఁదనే ఊఁత ఉండును. కావున రెండవ మూఁడవవర్ణములు సాధారణముగ దీర్ఘములుగ నుండవు. అవి మూలభాషలో దీర్ఘముగనున్నను తెనుఁగున హ్రస్వములగుటయు, రానురాను లోపించుటయు సంభవించును. ఈ విషయము తెనుఁగునందలి యూఁతనుగూర్చి చెప్పినప్పుడు ముచ్చటింపఁబడినది. హిందూస్థానీ మొదలగు భాషలనుండి తెనుఁగునఁ జేరిన శబ్దములందలి పదమధ్యదీర్ఘములు మాత్ర మట్లే నిలిచియున్నవి. కావున నివి చాల నవీనముగఁ దెనుఁగునఁ జేరినవని చెప్పవచ్చును.

అయినను, పదమధ్యదీర్ఘములుగల కొన్ని దేశ్యక్రియలును దెనుఁగున లేకపోలేదు. దువాళించు = గుఱ్ఱమును బరుగెత్తఁజేయు; నివాళించు = ఆరతెత్తు; పిసాళించు = ప్రకాశించు, పరిమళించు, వ్యాపించు మొద. మురాళించు = నురాళించు=దిగఁదుడుచు; సుమాళించు = ఎక్కువసంతోషము నొందు మొద. ఇట్టివియు నన్యదేశ్యములేమై యుండును. వీనిసంపర్కముచేఁ గేవల తద్భవధాతువులును బదమధ్యదీర్ఘము నొందవచ్చును. ఉదా. కళా

సించు, తళారించు, వెలారించు మొద. తద్భవ, దేశ్యశబ్దములందుండు సంయుక్తాక్షరములు సాధారణముగ నేకవర్ణద్విత్వములై యుండును. ఒకహల్లు వేఱుహల్లుతోఁ సంయోగముగలిగి శబ్దమం దున్నప్పు డట్టి శబ్ద మర్థతత్సమమో, యన్యదేశీయమో యై యుండవలెను. ఉదా:—త్రస్తరించు, మస్తరించు, కుస్తరించు, మొద.

కొన్నియెడల నన్యదేశ్యవిశేష్యములకును 'ఇంచుక్కు' చేరి తెనుఁగున క్రియాప్రాతిపదికము లేర్పడును. ఉదా:—టూకించు (హిం.టూకీ), టాకించు (హిం.టాకా). రంగరించు, రంగలించు, రంగాయించు.

భారతీయార్యభాషలనుండికాక యితరమగు నిండో-యూరోపియను భాషలలో నింగ్లీషునుండి తెనుఁగెక్కువ శబ్దములను జేర్చుకొన్నది. ఆంగ్ల విశేష్యముల నెక్కువగ నాంగ్లవిద్య నభ్యసించినవారును, వారితో సంబంధముగలవారును, నాంగ్లప్రభుత్వముతో సంబంధముగలవారును నుపయోగించుచున్నారు. కాని యాంగ్లక్రియలు మాత్రము తెనుఁగున ధాతువులుగఁ జేరలేదు. ఇతరభాషాపదములకు ముక్కుఁజేర్చి వాడుకొనునట్లు తెనుఁగువా రాంగ్ల పదములకుఁ జేర్చుటలేదు. అట్లాంగ్లపదములను వాడవలసినప్పుడు వానిని 'చేయు' ధాతువుతోఁ జేర్చి వాడుకొనుచుందురు. ఎంజాయ్ చేయు, ఎగ్జామిన్ చేయు, మొద. ఇట్లే హిందూస్థానిపదములను వాడునప్పుడును 'చేయు' ధాతువను ప్రయుక్తమగుచుండును. ఉదా:—రవానాచేయు, మాఫీచేయు, మొద.

II. 3, 4, సమస్తధాతువులు, ప్రత్యయసహితధాతువులు, ధ్వన్యనుకరణధాతువులు, వీనిపట్టికలు మఱియొకచో నియఁబడినవి.

II. 5. సందేహాస్పదములు, నష్టధాతువులు:

కా, కద, కదా, పద, పదము, పదండు; ఇంద, ఇందము; ఊరక; మిన్నక ; లేదు; కావున, కాన—ఈ మొదలగురూపములకును, పోరి, ఒగి, మొదలగు నవ్యయములకును, నిట్టివే మఱికొన్నిటికిని రూపను లసాధారణములుగ నున్నవి వీనిలోఁ గొన్నిటికి ధాతువు లున్నట్లు గానవచ్చినను నా ధాతువులనుండి యారూపము లెట్లు కలిగిన వ్రో తెలుపుట కష్టము. వానిని గూర్చి తెలిసికొనుటకుఁ బ్రాకృతభాషలయు, ఇతర ద్రావిడభాషలయు, సాహాయ్య మావశ్యకమగును.

కొన్నిధాతువులు సంస్కృత ధాతురూపములతోడనే యున్నను వానిని దేశ్యములుగఁ బరిగణించుచున్నారు: ఎడయు (బం. ఏత్, సం. ఏడ్) ; నడచు (బం. నట్, సం. నడ్, ప్రా. ఇ. ఆ. నృత్ ; ప్రా. నట్, నడ్) ; కుదియు (బం. కుద్, సం. కూర్ద్) ; ముడుచు (-ఁగు), ముడియు (బం. మట్, సం.

ముడ్) ; సాపడు (బం. శాపడ్) ; అంచించు (బం. ఆఁచ్) ; కూఱు=దట్టించు (బం. కూట్) ; జోకు (బం. ఝూంక్) ; బుడుఁగు, ముడుఁగు, (బం. డుబ్, బుట్) ; తుఱుము = చిన్నముక్కలుగ ఖండించు (బం. ఘుత్, ఘుర్, సం. ఘుర్వ్ = చంపు) ; పాటించు (బం. పట్) ; పింజించు, పొంజు (బం. పీజ్) ; పురపురఁ బొక్కు (బం. పుత్, సం. పుట్) ; పాతు (బం. పుట్, పూంట్) ; మొద.

పాణినీయ ధాతుకోశమునుండి యీక్రింది వుద్ధృతములు : అగు (*అగ్); అంచు (* అచ్, అఞ్చ్) ; ఆడు (* అట్) ; అడగించు (అడ్) ; అడ్డగించు (* అట్ట్, అడ్డ్) ; అను (* అణ్, అన్) ; అణఁచు (* అణ్) ; అత్తు (* అత్) ; అదుము (* అద్) ; అంజు (* అఞ్జ్) ; అమయు (* అమ్) ; ఆచు (* ఆఛ్) ; ఎగురు, ఎగయు (* ఇఖ్, * ఇగ్, ఈఖ్, ఈహ్) ; ఏలు (* ఇల్) ; ఇయ్యకొను (* ఇష్) ; ఏఁగు, ఈఁగు, వీఁగు, ఇగ్గు (* ఈ,ఋ) ; ఈఁదు (* ఈజ్) ; ఈడాడు (* ఈడ్) ; (ఏయు * ఈష్) ; ఉరుకు (* ఉఖ్) ; కన్నడము: తుంబు (* ఉంభ్) ; కన్నడము: కత్తు (* కత్థ్) కమియు (* క్లమ్) ; కలియు, కలుపు (* కల్) ; (ఎండ) కాయు (* కాశ్) ; కుక్కు, క్రుక్కు (* కుక్) ; కూయు (* కుజ్, కూజ్, కూజ్); కుట్టు, కొట్టు (* కుట్ట్);కుడుచు (* కుడ్) ; కుసుకు (* కుస్) ; చేయు, కొను (* కృ) ; క్రుయ్యు(*కృశ్); కొఱుకు (*కౄ); క్రుంగు (*కుఞ్చ్); క్రుఞ్చ్); క్రుయ్యు, కెలయు (* క్లిశ్); చిక్కు (* క్షి) ; చా (చచ్చు) (* క్షై) ; కట్టు (* ఖట్); (కొబ్బరి) కోఱు, గొఱుగు (* ఖుర్ , క్షుర్) ; చీఱు, చీలు, చిఱుగు, చినుగు (* చిర్) ; చుట్టు (* చుట్) ; (పొగ) చూరు, చూడు (* చూర్) ; చేయు (* చేష్ట్) ; చంపు (* జ్ఞప్) ; త్రచ్చు (* తక్ష్) ; త్రుంచు (* తృమ్ఫ్) ; తిను (* తృణ్) ; త్రుళ్లు, త్రెళ్లు (* త్రుట్); నడచు (* నట్, నృత్) ; పడు (* పట్, పడ్, పత్, వృత్) ; పంచు (* పచ్) ; (పెట్టి) పోయు (* పుష్) ; పూచు (* పుష్ప్) ; పొరయు (* ప్రుష్ట్) ; పొవయు (* ప్లుష్) ; బుక్కు (* బుక్క్) ; తమిళము:—పేసు (* భాష్) ; పూయు (* భూష్) ; బుడుఁగు, బ్రుంగు, మునుఁగు (* భృడ్) , మీటు (* మిట్) ; మూయు (* ముచ్) ; మోయు, మోచు (* ముష్) ; ముడియు, చూ. మూట, ముడి (* మూజ్); మేయు (*మేవ్, మ్లేవ్); మాయు (*మ్లై);వంగు (*వల్, వంచ్); వంచు (* వంచ్); వలగొను (* వల్) ; వ్రయ్యు, వ్రచ్చు(* వ్రస్, వ్రశ్చ్, వ్రద్) ; వేఁడు (* విడ్, వేడ్) ; వెదకు (* విద్) ; వెలయు (* విల్) ; వీచు (* వీ, వీజ్) ; చాటు (* శాడ్) ; చెప్పు (* శీభ్); నుడియు (* శుచ్) ;

చెలఁగు (* చల్, శ్రే); చెలయు (* శ్లిష్); సడలు (* షద్, శ్లథ్); జరుగు (* సృ); ఓడు (* హ్రోడ్); మొద.

పై వానిలో గొన్ని సంస్కృతమందలి రూపములతోను, గొన్ని కొంచెము వికారరూపములతోను గానవచ్చుచున్నవి. సంస్కృతాంధ్రములం దొక్కటే రూపముండుటయు, నెట్టి వికారమును గలుగకుండుటయు వింత గాదు. భాషలచరిత్రమునందు కొన్ని మూలధాతువులు రూపము చెడక వచ్చుట గలదు. కొన్ని రూపములనుమార్చుకొన్నను తుదకు తొల్లింటి రూపమునే పొందుట సంభవించుచుండును. పైని వివరించిన ధాతువులు సమాన రూపములును సమానార్థములును గలవి. వానిలోఁ గొన్ని భ్రాంతి నిరూపితములు గావచ్చును. కాని, యీ భ్రాంతికిఁ గారణమును నిరూపింపవలసి యుండును.

పై రీతిగనే కేవల దేశ్యములని నిఘంటువునఁ జూపఁబడిన ధాతువులు తద్భవములైన యుత్తరహిందూస్థానభాషలతోఁ బోల్చిన నెఱుంగనగును.
ఉదాహరణములు—

ఉంకించు (సం. ఉద్గత, ప్రా. ఉగ్గఅ, బం. ఉగే); ఉజ్జాడు (ఝాట, * ఉర్ఝాడ, బం. ఉజాడే), ఉడుకు (సం. ఉష్ణ, ప్రా. ఉణ్హా, బం. ఉనాప); ఉబ్బు (సం. ఊర్ధ్వ, ప్రా. ఉబ్భ; సం. ఉద్భృత, *ఉల్బిత ప్రా. ఉబ్భఅ); బం. ఉబె, ఉభే); అమయు (సం. ఊష్మ, ప్రా. ఉమ, బం. ఉమాప); కాపు (కాకి అర్చుట), సం. కథయతి, ప్రా. కహేఇ, బం. కహే, కయ్; కప్పు (సం. క్లృప్, పాలి. కప్పేతి); కూడు (సం. కూట, ప్రా. కూడ, బం. కుడాయ్; చీఱు, చీలు (సం. చీవర, ప్రా. చీఅర, బం. చిరే); తట్టు (సం. స్తబ్ధ ?, ప్రా. థట్ఠ, థడ్ఢ, బం. ఠాటాయ్; చిలుకరించు (సం. క్షిప్, ప్రా. ఛిట్ట, బం. ఛిటాయ్); తడయు, చూ. తట్టు; తేరు (సం. స్థిర, ప్రా. థిరాఇ, బం. థిరాయ్); పాచు (సం. పచ్, బం. పాకే); మూయు, చూ. సం. ముద్రా (* ముద్, బం. ముదే); చొక్కు, (సం శుష్క, బం. సుఖాయ్; గోఁజు, (బం. గోఁజా); చఱచు (బం. చటా); ఏఁగు, (బం. ఆగుఆ =. ఏగో); పాడు, (బం. పారు ఆ = పేరో; మొద.

ఉపసర్గములు—ప్రత్యయములు

ఉపసర్గములు

సంస్కృతములోని యుపసర్గములు ప్రాకృతములోఁ బదములతో నేకమై వికృతినొందుచుఁ దమ యుపసర్జనత్వమును గోలుపోయినవి. నేఁటి యుత్తరార్యభాషలలోను, ద్రావిడ భాషలలోను నిట్లే జరిగినది. సంస్కృతములోని యుపసర్గములు నేఁడు భారతీయభాషలయందు గానరావు. ప్రతి, పరి,యను నుపసర్గములు మాత్రము వాడుకలోఁ దద్భవ దేశ్యములతోఁ గలసి యుపయోగింపఁబడుచున్నవి. ఉదాహరణములు:—ప్రతిమాట, ప్రతిపల్లె. కొన్నియెడల సంస్కృత శబ్దములతోఁ గూడఁ గ్రొత్తయర్థములం దీయుపసర్గ ముపయోగింపఁబడుచున్నది. ఉదా. ప్రతిమనుష్యుఁడు, ప్రతిగ్రామము. కొన్నియెడల నీ యుపసర్గము తుదియచ్చు దీర్ఘమును బొందును. ఉదా. ప్రతీమాట, ప్రతీమనుష్యుఁడు ఈదీర్ఘమువలన నర్థభేదము గలుగుచున్నది ఈ యుపసర్గమును బ్రత్యేక విశేష్యముగాఁ గూడఁ బ్రయోగించుట గలదు. ఉదా. ఆమాటకు ప్రతిలేదు ; (అతనికిఁ) బ్రతి రఘువీరుఁ డొకఁడు (విజయ.); ఈపుస్తకము మున్నూఱుప్రతు లచ్చయినవి; ఈ యుత్తరమునకుఁ బ్రతివ్రాయించు ; యతికిఁ బ్రతి; ఎవ్వారు నీ ప్రతిలే రీభువనత్రయంబున. (హరి. ఉ-౧౦.ఆ); ఏను నీ ప్రతిగ నర్చన చేసెదఁగాని శాంభవిని. (జై. ౭. ఆ.) ఇట్లే పరిగొను = చుట్టుకొను; పరిపరి = చాలవిధముల; ఒకపరి = ఒకసారి; (వాడుకలో "ఒకసారి"యనియుఁగలదు); పొరిఁబొరి=పరిపరి;పరిఘూర్ణించు,పరిఘూతించు యనువానిలో పరియను నుపసర్గము గాన్పించుచున్నది 'అనసడి,' అపనమ్మకము, అపదూఱు, నిబద్ధి, నిబ్బద్ధి" మొదలగు వానిలో నుపసర్గములతోఁ గూడిన తద్భవపదములు చేరినవి.

ఈక్రింద నాయా యుపసర్గము లెట్లు ధాతువులతోఁ గలసి, వికారము నొంది, దేశ్యములుగఁ బరిగణింపఁ బడినవో తెలుపుట కుదాహరణము లీయఁబడుచున్నవి.

1. అతి = అడి. ఉదా. అడిసిగ్గు = అధికమైనసిగ్గు; అడిసిగ్గులు తమకంబులు నుడివ్రావగ. మార్క. ౮. ఆ. అడి బీరపుఁ దులువగెలుచునట పాండవులన్. భార. ద్రో. ౪. ఆ. ; అడిత్రాగుడు = అతితృష్ణా = కఱవు. అడి త్రావుడనక యిప్పటి కడిఁదికి నేమాంసమైన గ్రక్కునఁ గొనిరండు; పంచ. నా. ౧. ఆ ; అచ్చోళు=అత్యాచార. ఆరూఢబలయుక్తి నచ్చోళుగాఁగ, ననికి సన్నద్ధులమై యుండమువల = విచ్చలవిడిగ; ఐమూల = అతిమూల.

ఇచ్చట మూల అను సంస్కృత పదము దిక్కు, కోణము అనునర్థములతోఁ దెనుఁగున వాడఁబడుచున్నది.

2. అధి = అడి-అడుపు, అడుకు, అతుకు = అధి + కృ = దగ్గఱచేరు; అలవరుచు = అధి + పత్ = దగ్గఱపడునట్లుచేయు; అడిగట్టు = అధికాష్ఠ = దాపుగానుంచినకట్టె; అడిగొట్టు = అధికృత (అధికారులు గర్వముగలవారగుటచేఁ గుత్సితుఁడను నర్థమువచ్చినది; అడియఁగు, అడిలరి = అధికృతః = పనియందు నియోగింపఁబడినవాఁడు.

3. అను - అనుగు = అనుగః = కలసివచ్చువాఁడు = మిత్రుఁడు; అనువు, అనుము = అనుగం = కలసివచ్చునది, చేరికగానుండునది, అనువరి = అనుకారిన్ = చెప్పినది చేయువాఁడు.

4. అప—వాడుకలో దీనిని తద్భవదేశ్యములతోఁ గూడఁజేర్చిపలుకుట కలదు. ఉదా అపనమ్మకము, అపవాడుక. (అవనిపతులు పలువు రపపాడి నొక్కనిఁ దన్నుఁ బొదివికొనినఁ దరలక; మార్క. ౮ ఆ.)

ఆపు = అపహృ, ఏపు = అపాస్, అపేష్, అపే; పాయగిల్లు = అపేత, అపాస్త; ఉరలు, ఒరలు, రోలు = అపస్రు, అవస్రు.

5. అపి—పెనయు = పినహ్, అపినహ్.

6. అవ—అవఘళించు = అవకృషి, అవఘృష్ట: ఆవులించు = అవకృత; ఓరుచు = అవ + ధృ. ఓపు, ఒప్పు = అవాప్; ఒడియు = అవధృష్; అడగిల్లు = అవధృతి; ఒడ్డగిలు, ఒత్తగిల్లు, ఒత్తిల్లు, ఓడిగిల్లు, ఓరగిల్లు, ఓటిల్లు, ఓహటిల్లు = అవహృతి, అవహతి; ఒరలు, ఉరలు, రోలు = అవస్రు, అపస్రు; ఊడు = అవలూ; ఊగు, ఊవు, ఊగెల, మొద. = ఉద్వహ్.

7. ఆఙ్—అంచు = ఆజ్ఞా; ఉచ్ఛలించు = ఆచ్ఛల్; ఆరటించు = ఆరట్; అంపు, అనుపు = ఆజ్ఞాప్, ఆగము, అలుము = ఆత్రం; అరయు, ఆరయు = ఆరక్ష్, ఆలక్ష్; ఆగుబ్బలు = ఆగూర్ణిత; ఆవటిల్లు = ఆపతిత; దెప్పరిల్లు = ఆపతిత, ఆపన్న; ఆచ్ఛలము = ఆచ్ఛలమ్, అడియాలము = ఆధ్యాతమ్, (అధిధ్యాతమ్?); ఆటంకము = ఆతంకము (అర్థభేదము గలిగినది); అత్తరము, ఆత్రము = ఆత్వరమ్.

8. ఉద్. - ఊఁకు, ఉంకు, ఉక్కు, ఉంకించు = ఉద్ + కృ; ఉతుకు, ఉదుకు = ఉద్ + ధావ్ + కృ; ఉబుకు, ఉప్పొంగు=ఉద్ + ప్లు + కృ; ఒలుకు = ఉద్ + స్థా; ఊగు=ఉద్ + వీజ్ + కృ; ఒదుగు = ఉత్ + ధృ + కృ; ఒరగు, ఒఱగు = ఉద్ + వృత్ + కృ; తోఁచు = ఉద్ + ఈ + అచ్ (ధాతువు, అస్); ఉత్తరించు = ఉత్కృ, ఉత్తృ; ఉప్పతించు = ఉత్ప

తే ; ఉప్పరించు, ఉప్పరించు = ఉత్ప్లు ; ఊఁకించు = ఉత్కృ, ఉత్సహ్ + కృ ; ఊటించు = ఉత్థా ; ఉచ్చు = ఉత్ చ్యు ; ఊటు, ఊడు = ఉద్వర్త్, ఉత్థా; ఉత్పతిత, ఉత్పాదిత, ఉత్పాటిత ; ఊరడు = ఉచ్ఛ్వసిత ; ఒత్తు = ఉద్ధత, ఉద్ - ధ్మాత ; ఊపు = ఉత్థాప్ ; ఉడుపు, ఉలుపు=ఉద్ధత, ఉద్ధృత, ఉపహత ; ఉనుము = ఉద్యమ్ ; ఉరియు = ఉద్రిచ్; ఉలియు = ఉద్రస్ ; ఒలయు = ఉల్లస్ ; ఉదరు = ఉద్భ్రమ్; ఊఁటడిల్లు = ఉచ్ఛ్వసిత; ఊసడిల్లు = ఉత్సరిత, అపసరిత, అవసరిత; ఒడ్డగిల్లు, ఒత్తగిల్లు, ఒత్తిల్లు, ఓరగిల్లు = ఉద్ధృత, అవహృత, ఉపహృత, ఉపహత, అపహత, అపహృత: ఉక్కణము = ఉత్కట; ఉక్కరి = ఉద్+కారిన్ ; ఉక్కిరి బిక్కిరి = ఉత్కృత, భీకృత, ఉక్కివము = ఉత్కృతమ్ ; ఉక్కస = ఉత్కాస ; ఉత్తలము = ఉద్+త్వరమ్ ; ఉదురు, ఉదుటు = ఉద్ధృతిమ్; ఉప్పలి = ఉత్పాతః; ఉల్లసము = ఉత్త్రాసం, ఉత్ప్రాసం ; ఉవ్విళులూరు = ఉద్విజ్ ; ఉసురు = ఉచ్ఛ్వాస.

9. ఉప—ఒసఁగు = ఉపాస్; ఉడుగు = ఉపహత + కృ; ఒనరించు = ఉపపద్; ఒడ్డు = ఉపహిత; ఒత్తు = ఉపహత, ఉద్ధత, ఉద్వర్తిత; ఒందు = ఉపపద్; ఊపు=ఉపహ్రు; ఉలుపు, ఉడుపు=ఉపహత, ఉద్ధత, ఉద్ధృత; ఒరుము= ఉపక్రమ్; ఒనరు, పొనరు, మొనరు = ఉపపన్న ; ఒడ్డగిల్లు, ఒత్తగిల్లు, ఒత్తిల్లు, ఓడిగిల్లు, ఓరగిల్లు = ఉపహృత, ఉపహత, అపహృత, అపహత, అవహృత, అవహత ; ఒల్లగిల్లు = ఉపహృత ; ఓడు, ఓటిల్లు, ఓహటిల్లు = అవహృత, అవహత, ఉపహృత, ఉపహతి ; ఉపతాయి = ఉపస్థాయిన్.

10. దుర్—దురపిల్లు=దుర్ + రట్ ; దూఁబఱ = దుర్భర; దూబ = దుర్బల.

11. ని—నీఁగు = నివృత్ ; నిట్ట, నిట్ర = నిష్ఠా నిలుచు = నిష్ఠా ; నేటు = నిష్ఠా = నిశ్చయము, దృఢము.

12. నిర్—నిక్కచ్చి = నిష్కృతి ; నిక్కము=నిష్కృతమ్; నిక్కల= సం. నిష్కర్షణ ; ప్రాకృతము = నిక్కాల ; దీనికి శ. ర. లో (నిక్కము+ కల అని వ్యుత్పత్తి చెప్పఁబడినవి. ఉదా. "నాకలనిక్కలయయ్యెడు శోకింపకుమమ్మ" అని యీఁబడినది); నిగుడు, నివుడు, నెగడు, నెవడు = నిర్గాపిత, నిర్వృత, నిర్వృత్త; నిగ్గు, నెగ్గు = నిర్వహ్ + కృ; నిట్రు, నిట్టు = నిర్ ; నిట్టుపానము, నిట్రుపానము, అనువానిలో; నిప్పస్తు = నిరుపోషిత; నిబ్బరికము = నిర్భరికమ్; నిమురు = నిర్మృజ్ ; నిముకు = నిర్ముచ్; నిలుగు, నీలుగు = నిర్వృత + కృ; నివ్వెఱ = నిర్విణ్ణ ; నెమకు = నిర్మృగ్; నెమరు= నిర్మృశ్ ; నెరయు, నెఱయు = నిర్విశ్; నెరపు, నెఱపు = నిర్వర్త్ ; నెరసు = నీరస.

13. పరి—పరుండు = పర్యుషిత; పరిథవిల్లు = పరిష్ఠాత; పల్లటిల్లు = పర్యస్త; పరిక=పరిగ = ప్రదక్షిణము (శ.ర. లో మృగ్యము అను నర్థము తప్పు.)

ఉ. "తిరుమల, కంచి, పుష్పగిరితీర్థములం జని కొంగుముళ్లతో నర ములు దంపతుల్ వడయ వారక కాన్కలువైచి యంతటన్, బరికలు, దృష్టి దీపములు పన్నినగద్దలుఁ బెట్టి యేమిటన్ గరమగు పుత్రవాంఛ కడగానఁగ లేక విచారఖిన్నులై. హంస. ౨. ఆ.) పరిచోళిక = పరిసారిక, ఒకమల్ల బంధము; పరిథవము = పరిస్థాపనమ్;

14. ప్ర—పసఁగు = ప్రసృ; పొగడు, పొవడు = ప్రగీత, ప్రకృష్ట; పంపు = ప్రాప్, ప్రజ్ఞాప్; ప్రబ్బు, పంబు, పమ్ము, పరువు, పర్వు, పాఱు = ప్రవృత్, ప్రవహ్, ప్రనద్; పులుము = ప్రలుంప్; పదను = * ప్రదను = ప్రతను = వాడి.

15. వి—బెళుకు, మెలకు, మెఱపు, వెలుగు, పెలయు; వెలుఁగు, ఎలరుచు= విలస్; విసుగు = వ్యస్ ? ఏడుచు = విలప్; ఏమఱుచు = విస్మృ; విప్పు = *వ్యస్; బిగియు = వికృష్, వికృశ్; బెడియు = విధృష్; బెలయు; బెరయు = విరచ్; విరియు = విరిచ్; వేసరు, వేసారు = వ్యస్, విసృ; ఏమరిల్లు = విస్మృత.

16. సం—సమకూరు, సమకుఱు, సమకూడు, సమకోలు, సమ కట్టు = సం+కృ.

17. సు—సొలయు, సొలపు, సొలయిక = సు + అలస్; పొన్ను, హొన్ను = సువర్ణ.

18. ప్రతి—పయ్యెర, పయ్యర, పైర = ప్రతిచార; పఱు, పై = ప్రతి; (పైమాట. మొ.)

19. పర.—పరచి-పరస్త్రీ; పఱ = పర; గొప్ప = ఉ. పఱమొయిలు, భార. విరా. ౪. ఆ; పఱమబ్బు, రుక్మాం. ౫ ఆ.

20. అభి—ఈ యుపసర్గము చేరి వికారము నొందిన తెలుఁగుపదములు కాన్పించలేదు: ‘బిత్తరము’ అనుపదము ‘అభ్యంతర’ శబ్దభవమగునేమో. హిందీలో దీనికి ‘భీతర్’ అని రూప మున్నది.

పైఁ జూపిన పదములన్నియు శబ్దరత్నాకరమున దేశ్యములుగా నిరూపింపఁబడినవి. సంస్కృతిధ్వనులు ప్రాకృతభాషలయందు పొందిన మార్పుల ననుసరించి యింకను నెక్కుడు ధాతువుల నిట్టివాని నేర్పఱింప వచ్చును.

తెనుఁగునందువలెనే నేటి య్యాభాషలయందును నుపసర్గతోఁ గూడిన ధాతువులు వికారము నొంది క్రొత్తధాతువు లయినవి. ఉదా

బంగాళీ, హిందీ, మొద. * ఉత్=ఉత్+స్థా = తెనుఁగు : ఉట్టు, ఉట్టిపడు, ఊట, ఊటించు మొద.

బంగాళీ;ఆచాట్ = ఆ భర్ద్ = తెనుఁగు : అచ్చాళు. బంగాళీ : ఉలహ్, ఉల్, ఉర్=ఉద్ + లభ్ = దిగు ; తెనుఁగు. ఉఱియు, ఉలియు; బంగాళీ : నిహాల్, నిభాల్ = ముగియు, సం. నిర్ + వృత్ = తెనుఁగు : నెగడు, నెవడు, మొద.

తెనుఁగున నుపసర్గములు.

సంస్కృతమునందలి యుపసర్గముల రూపముగలవి కొన్ని తెనుఁగునను నితర ద్రావిడభాషలయందును గలవు. ఇండో-యూరోపియను భాషలలోని యుపసర్గములకును వీనికిని బోలికలేదనియు, సాధారణముగ 'మేల్కొను, కీడ్పడు' మొదలగు క్రియలయందలి 'మేల్ = మీఁదు; కీట్ = క్రిందు', అను నర్థములుగలవే ద్రావిడభాషలయం దున్నవనియు, నిట్టిశబ్దము లుపసర్గధాతువుల సంయోగమువలనఁ గలుగక విశేష్యధాతు సంయోగమువలనఁ గలిగిన వనియు, కాల్డ్వెలుపండితుఁ డభిప్రాయ పడియున్నాఁడు. ఈ యభిప్రాయమునుగూర్చి యాలోచించుటకుఁ బూర్వము తెనుఁగున నుపసర్గములవలెఁ గాన్పించువాని నొకచోఁ జేర్చుట యుక్తము.

1. అందు:—అందుబాటు, అందుబడి = సమీపము. ఇది స్థలవాచకమగు విశేష్యముగాని, గ్రహణార్థకమగు 'అందు' అనుక్రియగాని కానేరదు. ఇది సంస్కృతములోని 'అధి'ని బోలియున్నది; పై రెండుపదములును 'అధిపాత' శబ్దభవములై యుండవచ్చును.

2. అడ్డ:—అడ్డకత్తి, అడ్డకమ్మి, అడ్డగాలు, అడ్డచాఁపు, అడ్డపట్టు. అడ్డపట్టె, అడ్డపాప, అడ్డబాస, అడ్డమూను, అడ్డపాట్లు, అడ్డవాతియమ్ము, అడ్డవేడెము, అడ్డసాళులు, అడ్డాదిడ్డి మొద. వీనిల్లో 'అడ్డ-'కు నిరోధమను నర్థము లేదు.

3. అఱ:—అఱచేయి, అఱకాలు, అఱగొండెతనము, అఱగొడ్డియము, అఱజాతి, అఱమర, అఱవఱలు మొద. వీనిలో 'అఱ'కు సగము, కొఱఁత, అనునర్థములుగాని 'అఱుగు = జీర్ణించు, క్షయించు' అను క్రియయర్థములు గాని లేవు.

4. అసి:—i. అల్పార్థకము: అసికోఁత, అసిగాయము;

ii. ఇత్యర్థకము: "అసియఱచేత నాతఁడటు లాపోసనంబును బట్టుకొన్న న, య్యసుకలె చేటలంజెరిగి యింపగుబియ్యముచేసి వేడ్కతో, నెసరులువ్రాసి వండ వెరవేర్పడ నయ్యశనంబు భూదివో, కసులకుఁ బెట్టెఁ గన్దనిసి గ్రక్కున నాఁకలి దీఱునట్లుగన్."(-భోజరా. vi.)

iii. అసిఁబోవు, అసివచ్చు మొద.

ఇందలి 'అసి' విశేష్యముగాని, క్రియగాని కాదు.

5. ఆరు:—ఆరుదూలు, ఆరుదొండ, ఆరుపోరు:—ఇది 'కలుగు, నిండు' అనునర్థములు గల 'ఆరు' అను క్రియగాదు.

6. ఉడ్డ, ఉడ్డు:—ఉడ్డాకు, ఉడ్డాడించు, ఉడ్డగుచుచు.—ఇట్టి యర్థములందు తెనుఁగున నుడ్డయను పదము లేదు.

7. ఉబ్బు:—ఉబ్బటలూఁగు, ఉబ్బల్లూఁగు, ఉబ్బూఁతలూఁగు:—ఇందు 'ఉబ్బు' అనునది 'ఊఁగు' అను క్రియకు సంబంధించినది కాదు. 'ఉద్' అను నుపసర్గమును బోలియున్నది.

8. ఉల్ల:—ఉల్లకుట్టు, ఉల్లడ, ఉల్లల:—ఇది 'ఉల్లము= హృదయము మనస్సు' అను శబ్దమునకు సంబంధించినది కాదు. 'ఉద్' అను నుపసర్గమును బోలియున్నది.

9. ఉవ్:—ఉవ్వాయి, ఉవ్విళ్లూరు, ఉవ్విళ్లుగొను, ఉవ్వు, ఉవ్వెత్తు:- ఇదియు 'ఉద్' అను నుపసర్గమును బోలినదే.

10. ఊచ:—ఊఁచముట్టు=నిశ్శేషము.

11. ఎగ:—ఎగఁగొట్టు, ఎగఁగ్రోలు, ఎగఁజల్లు, ఎగఁజేఁపు, ఎగఁదన్ను, ఎగఁబట్టు, ఎగఁబాలు, ఎగఁబోయు, ఎగఁబ్రాఁకు, ఎగదువ్వు, ఎగనూఁదు, ఎగనూకు, ఎగనెత్తు, ఎగరోఁజు, ఎగవిఱుచు, ఎగవేయు, ఎగవైచు:—వీనిలో 'ఎగన్' అనునది 'ఎగు' ధాతువు తుమున్నర్థక రూపమైనను, నా ధాతువునుండి పుట్టినదను జ్ఞానము జనులయం దంతరించిపోవుచు దాని కుపసర్గభావ మంత కంతకుఁ గలుగుచున్నది.

12. ఎడ:—ఎడకట్టు = ఆఱినపుండు మఱల చీముపట్టు, చేర్పు; ఎడకారు = మాఘమాసము మొదలు జ్యేష్ఠమాసములోపల పండించెడు పంట; ఎడదవ్వు = అతిదూరము:—వీనికి 'ఎడము = అంతరము, అవకాశము అను నర్థము లేదు.

13. ఏడ్:—ఏడ్గడ, ఏడ్తెఱ:—ఇది అతిశయార్థముగల 'ఏట్' అను ద్రావిడపదమైనను నాజ్ఞానము తెనుఁగువారికి లేదు.

14. ఒడ:—ఒడఁగూడు, ఒడఁబడిక, ఒడంబడిక, ఒడఁబడు, ఒడఁబాటు:- ఇది సహార్థమున నుపయోగింపఁబడును. తెనుఁగున నీ యర్థమున 'తోడు' శబ్దముగలదు. కన్నడమున 'ఒడం, ఒడనె, ఓడు' అనియు, తమిళమున 'ఒడం' అనియు నవ్యయములు గలవు. తెనుఁగున 'ఒడ' అనున దవ్యయమని స్ఫురింపదు.

15. ఒడ్డ:—ఒడ్డగిల్లు, ఒడ్డగెడవు, ఒడ్డోలకము:—'ఒడ్డ'కు తెనుగున ధాతువులేదు. ఇది 'ఒడ్డు' అను ధాతువునుండి పుట్టినదికాదు.

16. ఒత్త:—ఒత్తగిల్లు, ఒత్తరము, ఒత్తిల్లు:—ఇది 'ఒడ్డ' వంటిదే.

17. ఒన:—ఒనగూడు ఇది 'ఒడ-' వంటిది.

18. ఒఱ:—ఒఱకటము, ఒఱకము, ఒఱకాటము, ఒఱగడ్డము, ఒఱగొడ్డము; దీనికిని విశేష్యమైన 'ఒఱ', క్రియయగు 'ఒఱఁగు' లకును సంబంధము లేదు.

19. కీడు-కీడ్పడు, కీడ్పాటు:—దీనికి 'కీడు = హాని' అను నర్థముతో సంబంధములేదు; 'కీళ్ = క్రింద' అనుదానినుండి పుట్టినది. ఈ యర్థమున నీ శబ్దమునకుఁ దెనుఁగునఁ బ్రత్యేకముగఁ బ్రయోగములేదు.

20. కై:—కైసేఁత, కైసేయు.-వీనిలో 'కై' అనుదానికి ప్రత్యేక ప్రయోగము లేదు. కై = చేయి, అనుపదముతో దీనికి సంబంధములేదు.

21. కొన / గొన :—కొన (గొన) కొను—దీనిలోని 'కొన'కుఁ బ్రత్యేక ప్రయోగములేదు. కొన=చివర, అంతము, అనుపదముతో దీనికి సంబంధములేదు. దీనితో సంబంధించిన క్రియగూడఁ దెనుఁగునలేదు.

22. కొని.—కొనియాడు, కొనియాట.—దీనికి సంబంధించిన స్తుత్యర్థకక్రియ తెనుఁగున లేదు.

23. కోలు:—కోలుకొను, కోల్తల.—కొను, ధాతువుతోఁగాని, మఱియొక తెనుఁగు విశేష్యముతోఁగాని దీనికి సంబంధములేదు.

24. గడి:—గడికాళ్లు, గడిత్రాడు, గడివేలు, గడిదొంగ, గడిపోతు. ఈ యర్థములందు దీనితో సంబంధించిన విశేష్యముగాని, క్రియగాని తెనుఁగున లేదు.

25. గిర:—గిరవాటు=విసరుట.

26. తార:—తారకాణించు, తారకాణ.

27. త్రెక్:—త్రెక్కొట్టు, త్రెక్కొను, త్రెక్కోలు, త్రెక్కోలుగొను.—ఇది 'త్రెగు = తెగు' అను నర్థముగలది కాదు.

28. దా(డా):—దాపల, డాపల; ఇది 'దక్షిణ' శబ్దభవము. 'దా' కు ప్రత్యేక ప్రయోగము లేదు.

29. దిగ:—దిగఁదుడుచు, దిగఁద్రావు, దిగనాడు, దిగవిడుచు, మొద. చూ. ఎగ.

30. నిఱు:—నిఱుపేద మొద.

31. నివ్ (= నిర్):—నివ్వెర, నివ్వెఱ, నివ్వెఱఁగు.

32. నూలు:—నూలుకొను, నూలుకోలు; "నూలు = దారము" అను పదముతో దీనికి సంబంధము లేదు.

33. పడి:—పడిగల్లు, పడికట్టు, పడిగాపు, పడితరము, పడియచ్చు, పడివాగె. మొద. దీనికిని 'ప్రతి' కిని సంబంధముండ నోపు.

34. పరి:—పరికాఁడు, పరిగొను, పరిభవము, పరిభవించు (-ల్లు), పరి మాఱుచు, పరిసెనము.

35. పఱి:—పఱిగొను, పఱివ్రావు.

36. పిరు, పిఱు:—పిరువీఁకు, పిఱుతివ్రుచు, పిఱువడ్డు, మొద. 'పిరు = వెనుక, అని ద్రావిడభాషలలో నర్థము. దీనికిఁ దెనుఁగునఁ బ్రత్యేక ప్రయోగములేదు.

37. మెయి, మై, మఁఱు, మే,—:మెయికొను, మెయికోలు, మెయిపాలు, మెయి, మెయిపడి, మెయి (మే)గలి

38. మెఱు:— మెఱుమెచ్చు, మెఱువడి.

39. మడి:—మడిమంచ, మడిసంది.

40. మేలు:—మేలుకట్టు, మేలుకొను, మేలుచేయి, మేలుబంతి, మేలు మచ్చు; 'మేలు = పై' అను నర్థము ద్రావిడభాషల యందున్నను దెనుఁగున నా యర్థజ్ఞాన మంతరించినది.

41. సమ:—సమకట్టు, సమకుఱు, సమకూడు, సమకూరు, సమకొను సమకోలు.—ఇది 'సం' అను నుపసర్గము వికారమై యుండును.

42. సయి:—సై.—సైదోడు. ('సహ' అను నవ్యయమునుండి పుట్టినది.)

ప్రత్యయములు.

భారతీయ భాషలలోని ప్రత్యయములఁ గూర్చిన పరిశోధనములందు హార్నెల్‌గా రుత్తరార్యభాషల ప్రత్యయములను గూర్చి చేసినది చాల ముఖ్యముగ నున్నది. ఆ పరిశోధన ఫలితములను నేఁటికి నెవ్వరును ద్రోసిపుచ్చక ప్రమాణముగఁ జేకొనుచున్నారు. చిన్న చిన్న విషయములఁ దప్ప నాతని సిద్ధాంతములను బండితులందఱు నంగీకరించుచున్నారు. కాని, ద్రావిడభాషలయందలి ప్రత్యయములఁ గూర్చి విచారించిన వారిలోఁ బ్రథములును దుదివారును నగు కాల్డువెల్లుగారు మొదటినుండియుఁ దప్పు త్రోవనే త్రొక్కుటవలన వారికి తేలిన సిద్ధాంతములును విపరీతములుగనే

తేలినవి. సంస్కృతములో ద్రావిడభాషలకు సంబంధము లేదను దృష్టితోఁ బరిశీలించుటవలన నాతని కర్తరింపులన్నియుఁ దప్పయినవి. పదములనుండి ప్రత్యయములను వేఱుచేయు సందర్భములందు వారు సిథియను భాషా ప్రత్యయములతో సంబంధించు ప్రత్యయములు వచ్చునట్లు ప్రయత్నించుట చేత, సంస్కృత ప్రాకృత భాషలతోడి సంబంధము తెగిపోయినది; ఎంత కష్టించినను సిథియను భాషలతోడి పొత్తు కుదిరినదికాదు. తరువాతి పరిశోధకులును కాల్డువెల్లు ననుసరించియు సిథియను భాషలతోడి సంబంధమును గానక, సంస్కృత ప్రాకృత భాషలతోడి సంబంధమును విచారింపక, కొందఱు ఆస్ట్రేలియాభాషల వంకకును, గొందఱు టిబెటో - చీనాభాషలవంకకును, గొందఱు ఆఫ్రికాభాషలవంకకును దృష్టిసారించి ప్రయత్నించుచున్నారు గాని, వారికింకను సరియైన సూత్రములభింపలేదు. కొందఱీ ప్రయత్నమంతయు వ్యర్థమని తలంచి ద్రావిడభాషలు ప్రత్యేకభాషా కుటుంబముగ నేర్పడవలెననియు, వానికిని నితరభాషా కుటుంబములకును, సంబంధము గాన్పింపదనియుఁ జెప్పి తృప్తినొందుచున్నారు. ఇట్టి నిస్పృహఁ జెందక పూర్వము, ప్రాకృత భాషలతోడి సంబంధమును విచారించుట మంచిది.

ప్రాచీనార్య భాషలలోని ప్రత్యయము లనేక విధములుగ మార్పునొందియు, కొన్నియెడల సంపూర్ణముగ లోపించియు నేఁటి భారతీయ భాషలయందు గుర్తింపరాక యున్నవి. కాని, కొన్ని యింకను నట్లే మిగిలియున్నవి. ప్రయత్నించినయెడలఁ గొన్నిటినింకను పోల్చుకొనవచ్చును. కర్త, బ్రహ్మ, శబ్దములు- అన్ అంతములనియు, జామ=జంబూ, ఆమ (వడ) = ఆమ్ర, అనియు, ఇప్పుడు సాధారణజనులకు గోచరింపదు. ఇట్లె 'పోట్ల-మారి' మొదలగు శబ్దములలోని 'మారి' ప్రత్యయము మతుప్ప్రత్యయవికారమని కాని,—కాఁడు, కర్తె, కోలు, మొదలగునవి 'కృ' ధాతుభవములని కాని, కొంతయూహ చేసినచోఁ దెలిసికొనవచ్చును. -ట, అట, అటము, అడము, అణము, ఆట, ఆటము, ఆడము, ఆణము మొదలగునవి సంస్కృతములోని తప్రత్యయ పరిణామరూపములనియు 'టి, డి,' మొదలగునవి తి ప్రత్యయ వికారములనియుఁ గొంత ప్రయత్నముతోఁ బోల్చుకొనవచ్చును. క, ఇక, అక, మొదలగు ప్రత్యయములింకను సంస్కృతమునందువలెనే నేఁటికిని దెనుగున వాడుకలో నున్నవి.

ఈ క్రిందఁ దెనుఁగునఁ గనఁబడు కృత్తద్ధిత ప్రత్యయము లకారాదిగా చూపఁబడినవి. వానికి సంస్కృత ప్రాకృతములలోని రూపములును, నేఁటి యుత్తరహిందూస్థాన భాషలలోని రూపములును, ఇతర ద్రావిడ భాషలలోని రూపములును సాధ్యమయినంతవరకుఁ బొందుపఱుపఁ బడినవి.

I. కేవల ప్రత్యయములు.

1. తెనుఁగు: అ; సం. అ; ప్రా. అ.

i. భావార్థక ప్రత్యయము: కృత్తు

ఇది చేరునప్పుడు ధాతువుతుది సరళము పరుషమగును; రేఫము టకార మగును. ఉదా. ఎఱుఁగు - ఎఱుక; ఊఁగు - ఊఁక; కడఁగు-కడఁక; కాఁగు-కాఁక; కూయు, కన్నడము; కూగు - కూఁక; ఊఅడు - ఊఅట; ఓడు - ఓట; కూరడు - కూరట; తివురు - తివుట; త్రిమ్మరు - త్రిమ్మట; వసరు - వసట; వేసరు - వేసట; తెరలు - తెరల; నిలు - నేల; పీలు - పీల; నెప్పు - నెవ ఉసలు - ఉసల.

2. అక; సం. అక; ప్రా. అ అ

నిలక (నిలు); తానుపోక = పోవుట (నిర్వ. vi. 21; iv. 4, 7); రాక (నిర్వ. iii. 49) అఱక (అఱు); అమరేంద్రుమీఁద రాక, హరి పట్టువడి పోక (నిర్వ. vii. 2)

3. అకము; సం. అకమ్.

i. భావార్థము.

అమరకము (అమరు); అమ్మకము (అమ్ము); అఱకము (అఱు); ఎసకము (ఎసగు); ఒఱకముఁ (ఒఱఁగు), కాటకము (*కఱు. చూ. కఱవు); కాయకము (*కాయు), కుందకము (కుందు); చల్లకము (చల్లు); తోమకము (తోము); నమ్మకము (నమ్ము); పంచకము (*పంచు), పంపకము (పంచు); పన్నకము (పన్ను); పమ్మకము (పమ్ము); పరాచకము (పరిహాసకము); పాటకము(*పాటు); మసకము (మసఁగు); మాఱకము (మాఱు); సజ్జకము (*సజ్జు);

ii. స్వార్థము.

కీలకము (కిలు); తమకము (తమకు = తమస్+క); నవకము (*నవకు= నవ్యక); బరకము (*బరకు=భారక) ; బూటకము (*బూటు=వ్యర్థక) ; వాలకము (*వాలు=వాదక);

4. అగము. సం. అకమ్.

బుజ్జగము (*బుజ్జు = బుధ్) ;

5. అంటరము; సం. అన్త.

ఇల్లంట్రము (ఇల్లు); కోడంట్రము (*కోడ) ; పేరంట్రము (పేరు= పెద్ద)

6. అట; సం. అత; ప్రా. అత.

త్రొక్కట (త్రొక్కు); నుక్కట (నుక్కు); అలమట (అలము); అలసట (*అలసు = అలయు); త్రిప్పట (త్రిప్పు); మల్లట (మఱలు = *మల్లు); మాఱట (మాఱు); లంపట (లంపు).

7. అటము. సం. అతమ్. ప్రా. అటమ్.

i. కృత్.

ఒఱకటము (ఒఱఁగు); త్రస్వటము (త్రవ్వు); ముఱకటము (*ముఱుకు);

ii తద్ధితము.

ఇఱుకటము; (ఇఱుకు) ఇల్లటము (ఇల్లు); కిమ్మటము (కిర్మ); పాపటము (పాపు); పేరటము (పేరు) = పెద్దఱికము.

8. అడ. సం. అత. ప్రా. అడ.

i. కృత్తు.

కట్టడ (కట్టు.)

ii. తద్ధితము.

ఇల్లడ (ఇల్లు.)

9. అడము. సం అతమ్. ప్రా. అడ

i కృత్తు.

ఉంపడము (ఉంచు=ఉంపు); ఒత్తడము (ఒత్తు); కలపడము (కలపు); కాఁపడము (కాఁచు = కాఁపు); కుట్టడము (కుట్టు); కేరడము (కేరు); కేవడము (*కేవు=కేపు); కోఱడము (*కోఱు); చెక్కడము (చెక్కు); జావడము (*జావు); ప్రేలడము (ప్రేలు); ముట్టడము (ముట్టు); (కాశీ). v. 301; ప్రేలడములు, కేరడంబులు (పాండు iii. 43.)

ii. తద్ధితము.

ఈసడము (ఈసు); ఉక్కడము (ఉక్కు); చెంచడము (చంచు); వేఱడము (వేఱు); బొందడము (*బొందు).

10. అడి ; సం. తి; ప్రా. డి.

i. కృత్తు—

ఎద్దడి; దందడి; బజ్జడి; మల్లడి ; లొగ్గడి (లొగ్గు) ; వల్లడి.

ii. తద్ధితము.

రట్టడి (రట్టు) ; వారడి (* వాగు. చూ. హిం. వారా = భేదము, లోపము) ; వెల్లడి (వెలు = బహిస్) , సందడి (సం. సంహతి, సంవృతి); పవడి, సవ్వడి (* శబ్ద).

11. అణ ; సం. అన.

సవరణ (సంవరణ) ; బైసణ (* బైసు).

12. అణము ; సం.-అన

ఉక్కణము(ఉక్కు) , ముట్టణము (ముట్టు) ; రపణము ; (* రప్పు); లావణము (* లాగు).

13. అత: సం.-త

పొగడత (ఉ. రా. పు. 120)

14. అతము. సం. వృత్త ; తి ; ప్రా. అత, అటు.

i. కృత్తు.

సాకతము (సాకు).

ii. తద్ధితము.

కమతము, కమ్మతము (కర్మవృత్తమ్) ;

15 అంతము ; సం. ఇతమ్, బవంతము (భావితమ్).

16. అదము. సం త్వమ్ ; ప్రా. త్త ; ద

i. కృత్తు

ఒప్పందము (ఒప్పు).

ii. తద్ధితము.

ప్రల్లదము (పరుషత్వమ్).

17. అన. సం. అన ; ప్రా. అన.

i. కృత్తు

ఎగపన (*ఎగసు=ఎగయు) ; = త్రెస్వన (త్రెవ్వు); దాఁపన (దాఁచు, దాఁపు) ; వడ్డన (వర్ధన) , ప్రేఁకన (ప్రేఁగు) ; సవరన (సంవరణ).

ii తద్ధితము.

ఉప్పన (ఉప్పు) ; ఏకన (ఏకు) : జోడన (జోడు) ; రజ్జన (రజ్జు) ; పుటపుటనై (పాండు. II. 35) ; నకనకనై నకాను (వరాహ IV-124) ; ప్రేఁకనిచన్నులు (కాశీ. VII. 159) ; మిలమిలని (కాశీ VII. 185) ; గిటగిటన (కాశీ. I. 100) ; మసమసకన (కాశీ. I. 93) ; నున్నన (హరవి.

II. 25) ; వెలవెలని (వేం. పంచ. పు. 61).

18. అనము ; సం. అన.

i కృత్తు.

ఒడ్డనము (ఒడ్డు) ; ఒప్పనము (ఒప్పు) ; కొట్నము (కొట్టు) ; చిమ్మనము (చిమ్ము); నాట్నము (నాటు); సాపనము (సాపు); పొంతనము (పొందు); పోసనము (* పూను = పూయు).

19. అపము ; సం. ఆప్తిక, లేక, ఆపిక.

i. కృత్తు.

పొలపము (పొలుచు) ; మెరపము (* మెరచు = మెరయు).

20. అమి ; సం. ఇమన్.

i. కృత్తు.

ఈఅమి (*ఈఉ) ; ఎడ్డమి (*ఎడ్డు) ; ఎలమి (ఎలయు) ; ఓటమి ఓడు) ; కూటమి (కూడు) ; పైకూటమి

ii. తద్ధితము.

మొల్లమి (మొల్ల) ; లేమి (* ఇల్).

iii. వ్యతిరేకార్థము.

ఒప్పమి (ఒప్పు) ; ఒల్లమి (ఒల్లు); చాలమి (చాలు) ; తీఅమి (తీఉ) ; నేరమి (నేరు) ; పోరామి (పోవచ్చు) ; కొఅగామి, చూపోపమి, వచ్చు రాములు.

21. అము. సం. అమ్.

i. కృత్తు.

అమరము (అమరు) ; ఆరటము (ఆ+రట్) ; ఆరడము (ఆ+రట్) ; ఆవటము (ఆపాతమ్) ; ఇక్కము (ఇఱుకు) ; ఎడ్డము (*ఎడ్డు); ఒగ్గము (ఒగ్గు); ఓటము (ఓడు); కారాకూరము ; పైసరము (పైసరు) ; కూటము (కూడు) ; తూటకము (తూగు); బాదరము (బాదరు); బిత్తరము (అభ్యంతరమ్); మేళము (మిళ్) ; రపము (రప్) ; రెప్పము (రెప్పు) ; వాకము, వాటము (పాతమ్); వెంటము (వేడు) ; త్రేకము (త్రేగు) ; సోలము (సోలు) ; మలచము (మలచు); ఓహటము (అవపాతమ్); బజాఉము (బజాఉ); వగరము (వగరు).

ii. తద్ధితము :

ఊతము (ఊత) ; జోతము (జోత) ; తీయము (తీ, తీయ) ; నొక్కము (నొక్కు) ; మవ్వము (మృదుత్వమ్) ; మేలము (మిాల్) ; మైకము (మధ

కమ్) ; వాయమము (వ్యర్థమ్) ; సాకము (సాకు) ; సెగ్గము (సెగ్గు) ; పదటము (పదటు).

22.— అర ; సం.—కర ;

పప్పర (పర్పర) ; మసర (మషీకర) ; చూ. ధూసర.

23.—అరము ; సం.—కర.

i. కృతు :

ఇంటరము, ఇంట్రము, (ఇటీ) ; ఈండ్రము (ఇడు) ; ఎచ్చరము (ఎచ్చు) ; దాఁపరము (దాఁచు, దాఁపు) ; మిణకరము (మిణుకు) ; వాచరము (వాచు).

ii. తద్ధితము ;

ఎత్తరము (ఎత్తు) ; ఒంటరము (ఒంటు) ; ఒత్తరము (ఒత్తు) ; కప్పరము (కప్పు) ; కావరము (కావు) ; కోటరము, కోట్రము (కోడ) ; డెప్పరము (డెప్పు) ; తీంట్రము (తీఁట) ; తీండ్రము (తీక్ష్ణము) ; తూపరము (తూపు) ; తెక్కరము (తెక్కు) ; దాపరము (దాపు) ; దెప్పరము (దెప్పు); నెప్పరము (నెప్పు) ; పోతరము (పోతు) ; పోసరము (* పోసు = పోతు) ; మంబరము (మంబరు) ; వట్టరము (వట్టు) ; వేండ్రము (వేఁడి) ; వేఁకరము (వేఁకి) ; సీదరము (* సీదు) ; సాగరము (సాగు) ; వెడసరము(*వెడసు).

24.—అరి ;సం.— కారికా.

అలవరి (అలవు) ; కరకరి (కరకు) ; దళసరి (* దళసు. చూ. వెళుసు); మనసరి (మనసు).

25.—అంజము ; సం. —కిం.

ఉల్లజము (ఉల్లు).

26—అల ;—ఆల ;—ఏల ; సం.—త ;—ఇత.

ఊయల, ఊయాల; ఊయెల, ఊయేల, ఉయాల, ఉయేల, ఉయ్యాల, ఉయ్యాల, ఉయ్యేల, ఉయ్యేల (ఊచు సం. ఉజ్ఝిత.)

27. —అలము. సం. త-. ఇత; ప్రా.-ల,- ఇల్ల.

కొందలము (కుందు).

ఇట్టలము (* ఇట్టు) ; ఉమ్మలము (ఉమ్మ) ; కావలము (కావు) ; నిట్టలము (నిడు) ; మొక్కలము (ముక్కరము) : వెగ్గలము (వెగ్గు, వెచ్చు)·

28.—అలి ; సం.—తి.

కావలి (కాచు, * కావు) ; కూడలి (కూడు).

29.—అలికము ; సం.—(అ) తి (కా)

ఉమ్మలికము (ఉమ్మ).

30. —అవ ; సం.— తవ్య.

చూరవ*(చూరు) ; కలవ (కల) ; తడవు (తడ) ;

31.—అవము ; సం.—తవ్య.

బుజ్జవము (బుధ్).

32.—అవి ; సం. —తవ్య.

మనవి (మను) ; సరవి, స్రావి (స్రు) ;

33.—అవు ; సం.—అ+ఉ+కా.

ఉరవు (ఉరు); ఎగివు (ఎగు); కెడవు (కెడ); కెలవు (సం.ఖేల్); తగవు (తగు) ; చనవు (చను) ; నగవు (నగు) ; నెగవు (నెగు, ఎగు) ; పొడవు (పొడు) ; సెలవు (చల్) ; అగవు (అగు), నెరవు (నెరి) ; నెఱవు (నెఱి) ; నెళవు (నెల).

34.—అసము ; సం.—త్య.

గెంటసము (గెంటు) ; తారసము (తారు) ; రాయసము, వ్రాయసము (వ్రాయు) ; దీమసము (దీము) ; దీవసము (దీవు=ధీము=ధీరము) ; బరవసము (భార) ; వెక్కసము (వెక్కు).

35.—అసి ; సం.—త్య + ఇకా

రూపసి (రూపు.)

36.—అళిము; సం; —అల = మాలిన , ప్రా, ఆల, అల,

జాసళిము , బంగిళము , మూసళిము ,

37.—ఆగము ; సం.—అక.

సరాగము (స్రు).

38.—ఆట. సం. వృత్త ; ప్రా. వట్ట, అట్ట, ఆట.

i. ఉరియాట. కారాట, కొనియాట, గోజాట, తిట్టాట, తీర్థమాట, దండాట, పోరాట, బండాట, మాటాట, ఆంకాట, హోరాట, పొరలాట.

ii. బహువచనములమీఁద:—

ఇగ్గులాట, ఊగులాట, గ్రుద్దులాట, చిమ్ములాట, చెరలాట, చెర్లాట, నవ్వులాట, పీకులాట, పెనఁగులాట, పోట్లాట.

39.—ఆటన. సం, వర్తన ; ప్రా. వట్టన,—ఆటణ.

గుంజాటన.

40.—ఆటము. సం. నృత్తకమ్, ప్రా. నట్ట అమ్—ఆట అమ్.

అల్లాటము, ఇఱుకాటము, ఉడుకాటము, ఉబలాటము, ఎడాటము, ఒఱకాటము, కైలాటము, కొండాటము, కోలాటము, చరలాటము, చెరలాటము, జంజాటము, తగులాటము, పితలాటము, పెటికాటము, బూతాటము, బొచ్చాటము, మండాటము, మండ్రాటము, మారాటము, మాఱాటము.

41.— ఆటకము సం. నృత్తకమ్

వెల్లాటకము.

42.—ఆటు ; సం. నృత్త + ఉ + కా.

సదాటు.

43.—ఆడము ; సం ఆత్త ; అత్

పావాడము.

44.—ఆడి : సం.— అటి

మంజాడి.

45. —ఆణము ; సం.—అన.

రువాణము.

46.—ఆది. సం.—తి ప్రా.—ది.

నింపాది, బారాది (వృద్ధి) ; మోసాది ; పంచాది.

47.—ఆసము, సం. త్వస్య ; ఆప్తికా.

కిలాసము (కల).

48.—ఆయ (ము) పుం, సం. అక.

నాలాయము, నా[illegible].

49.—ఆరకము. సం. కారకమ్.

కోలారకము (కోల).

50.—ఆరము.—సం.—కారకమ్.

ఒడ్డారము ; ఒయా (య్యా) రము, ఓయారము (ఓజస్).
తుటారము ; బిట్టారము ; మిటారము (మిష్ట);
లొటారము ; వటారము.

51.—ఆరి ; సం. కారిన్.

వటారి.

52.—ఆఱకము ; సం. కారకమ్.

ఒడ్డాఱకము.

53.—అలము ; సం. ఆల=సంబంధించిన.

బైడాలము ; వింటాలము.

54.—ఆళము ; సం. ఆల = సంబంధించిన.

కాతాళము, పిసాళము, సుమాళము, సురాళము.

55.—ఇ

ఇప్రత్యయాంత శబ్దములను సరిగ నేర్పఱుచుట కష్టమే అవి కేవలము ఇప్రత్యయాంతములో, హల్లుతో ఇ-కారము చేరిన ప్రత్యయములు గలవో ఏర్పఱుచుకొనవలయును. ఇకారాంత శబ్దముల పదప్రత్యయ విభాగ మాయా సందర్భములందు చేయఁబడును.

56. ఇక. సం.-ఇక.

i కృత్తు.

అమరిక (అమరు); అలయిక (అలయు); అల్లిక (అల్లు); ఆడిక (ఆడు); ఆనిక (ఆను); ఇమిడిక (ఇముడు); ఈనిక (ఈను); ఉరమరిక (ఉరమరు); ఊనిక (ఊను); ఎడయిక (ఎడయు); ఎనయిక (ఎనయు); ఎనిక (ఎను, ఎన్ను), ఎన్నిక (ఎన్ను); ఎసలిక (ఎసలు); ఏలిక (ఏలు); బందిక (*బందు); ఒడఁబడిక (ఒడఁబడు); ఒద్దిక (*ఒద్దు, ఒందు); ఒనరిక (ఒనరు); ఒమ్మిక (ఒమ్ము); ఓడిక (ఓడు); ఓపిక (ఓపు); కదలిక (కదలు); కలయిక (కలయు); కానిక (కాను); కుదిరిక (కుదురు); కుదిలిక (కుదులు); కూడిక (కూడు); కెడయిక (కెడయు); చిమిడిక (చిముడు); చీరిక (చీరు); చీలిక (చీలు); చాలిక (చాలు); చేరిక (చేరు); తాలిక (తాలు); తాళిక (తాళు); తీఱిక (తీఱు); తూనిక (*తూను), తెరలిక (తెరలు); తేలిక (తేలు); తొడరిక (తొడరు); నచ్చిక (నచ్చు); నమ్మిక (నమ్ము); నెరయిక (నెరయు); పన్నిక (పన్ను); పాలుమాలిక, పాల్మాలిక, ప్రాలుమాలిక, ప్రాల్మాలిక (పాలుమాలు, ప్రాలుమాలు); పూనిక (పూను), పొంచిక (పొంచు); పొందిక (పొందు); పొగడిక (పొగడు); పొదలిక (పొదలు), పొరలిక, పొర్లిక (పొరలు); పొలయిక (పొలయు); పొలియిక (పొలియు); పోలిక (పోలు); బడలిక (బడలు); బతిమాలిక (బతిమాలు); మలయిక (మలయు); మసలిక (మసలు); మాసిక (మాయు,*మాసు); మూసిక (మూయు,*మూసు); మోపిక (మోపు); సొలయిక (సొలయు); హెచ్చరిక, ఎచ్చరిక (హెచ్చరు, ఎచ్చరు); తోఁపిక; (తోఁపు); సొగయిక (సొగయు); వాడిక (వాడు).

ii తద్ధితము.

అఱ (ర) మఱి (రి) కరు [అఱ (ర) మ(ఱు)].

ఆమిక (ఆము); ఇగరిక (ఇగరు); కచ్చిక (కచ్చు) ; ఖండిక, ఖండ్రిక (ఖండ); గమనిక (గమన); చెందిరిక; చెంద్రిక (చెంద్ర = చంద్ర); చాఱిక

(చాలు); నాడికి (నాడు); పసిక (పస); పసిరిక (పసరు); పెంచిక (పెంచు); పెంటిక, పెంట్రిక (పేడ); పొనిక (పొన్న); బీటిక (బీట); బెత్తిక (బెత్తు); బొమిడిక (బొమిడ); బొమ్మిక (బొమ్మ); భోడిక (భోగు); మచ్చిక (మచ్చు); మూదలిక (మూదల); లత్తిక (లత్తు); వాలిక (వాలు); సానిక (సాన); హావణిక (హావణు)

వైకృతములు.

అమ్మిక (అంబిక); ఇటిక. ఇట్టిక (ఇష్టిక); ఎండ్రిక (ఎండ్ర); ఏడిక (ఏడు) ఏనిక (కన్నడము: ఆనె); కేళిక; కటిక; కట్టిక (కాష్టిక); కొండిక (*కొండ); కోటిక, కొట్టిక (కోష్టిక); గండిక, గండ్రిక (ఖండిక); చిటిక(చిట్ట); చేందిరిక (చంద్రిక); చేదిరిక (చేదర). జంతిక (యంత్రిక); జమలిక, జమళిగ (యమళి); జవనిక (యవనిక); పటిక (స్ఫటిక); పరామరిక (పరామర్శిక); పల్లిక(పల్ల);పాచిక, పాసిక (పాచు), పుటిక, పుట్టిక (పుట); పొత్తిక (పొత్తు);బదనిక, వదనిక, బనిక (బదను); బుట్టిక (పుట); మన్నిక (మాన); మళిక (మాళి); మిత్తిక (మృత్తిక), విన్నపత్రిక (విజ్ఞాపన పత్రిక);వైసిక (*వైసు); సంచిక (సంచయ); హామిక (హామి).

57. ఇకము; సం.—ఇక.

ఒడికము = ఒద్దికము (ఒందు, *ఒద్దు);

కందళికము (కందళి); సలికము (స్వల్ప+ఇకము)

కలికము, కారికము. నలికము, బాసికము, బొమికము, బొమ్మికము, బొమ్మిడికము.

58. ఇకి; సం.—ఇక+ఇక.

i. కృత్తు.

చూడికి (చూడు); ఉనికి (ఉను); పూనికి, పూన్కి (పూను); పోలికి, పోల్కి (పోలు); మనికి, మన్కి (మను);వినికి (విను); వెలియునికి.

ii తద్ధితము.

ములికి (ములు).

59. ఇగ; సం.—ఇక.

ఒడ్డిగ (ఒడ్డు); నచ్చిగ (నచ్చు); నమ్మిగ (నమ్ము).

60. ఇగము; సం.—ఇకమ్.

ఊడిగము, ఉడిగము, కోడిగము, మండిగము, వల్లిగము, సూడిగము.

61. ఇజము; సం.—య.

బేడిజను.

62. ఇడి; సం.—ఇ+తి.

i. కృత్తు.

అలికిడి (అలుకు); ఒత్తిడి (ఒత్తు); తెలివిడి (తెలి); నుఱిపిడి (నుఱుపు); నూఱిపిడి (నూఱుపు); ప్రామిడి (ప్రాము); రాపిడి (రాచు); రాయిడి (రాయు).

ii. స్వార్థము.

ఉలిమిడి (ఉలుము); బచ్చిడి (బచ్చు); ఒరపిడి (ఒరపు); కడిమిడి (కడుము); కురిమిడి (కురుము); గెలివిడి (క. గెలివు); గొలిమిడి (గొలుము); చప్పిడి చప్ప); చలిమిడి (చలుము); చిరిమిడి (చిరుము) చిలిమిడి (చిలుము); చీమిడి (చీము); తూర్పిడి (తూర్పు); పంగిడి (పంగు); పసిఁడి (పసుము); పసిమిడి (పసును); బలువిడి (బలువు); మామిడి, మావిడి (మావు); వలిమిడి (వలుము); వెలిమిడి (*వెలుము).

iii. న్యూనార్థము.

ఉప్పిడి (ఉప్పు); తలవిడి (*తలవు); దోయిడి (దో);
ముక్కిడి (ముక్కు); లోఁతిడి (లోఁతు); వాలిఁడి (వాల).

63. ఇత సం.-ఇ+-త.

i. కృత్తు.

పొగడిత (పొగడు).

ii. తద్ధితము.

లోడిత.

64. ఇతము; సం.—ఇతమ్.

ఆయితము, ఆయిత్తము, ఇంపితము, పంచితము, పోరితము, బిగితము, మప్పితము, మలికితము, సలితము.

65 ఇంత; సం — అన్త.

దీనిని చేర్చునప్పుడు సంధియందు వివిధాగమాక్షరములు వచ్చును, అప్పగింత, ఆకలింత, ఆపులింత, ఇగిలింత; ఇచ్చగింత, ఉప్పిరింత, ఎకిరింత, ఎక్కిరింత, ఎచ్చరింత. ఒప్పగింత, ఓకిలింత, ఓసరింత, కలవరింత, కిక్కిరింత, కికురింత, కుసిలింత, కేకరింత, కొక్కిరింత, క్రుళ్లగింత, గిలిగింత, గిలిగిలింత, చికిలింత, చక్కిలిగింత, చాగిలింత, చౌకళింత, జుడికిరింత, డాగురింత, త్రుళ్లగింత, త్రుళ్లింత, త్రుళ్లుమింత, దాఁగురింత, పటికిరింత, పలుకరింత, పల్కరింత,

పవళింత, పుకిలింత, పుక్కిలింత, పుడికిరింత, పుడిసిలింత, పుణికిరింత, బిబ్బరింత, బుజ్జగింత, బొబ్బరింత, సకిలింత, సగిలింత, సవరింత, సళుపరింత, సోలింత,

62.—ఇద; సం ఇ + త.

సూడిద [సూ(చూ)డు];.

63.—ఇదము; సం. ఇ + - త.

i. ఎల్లిదము, ఏలిదము, ఒప్పిదము, క్రొవ్విదము, తప్పిదము.

ii. చిన్నిదము (స్వర్ణితమ్); వెల్లిదము (వెల్లు); బెట్టిదము (బెట్టు); మెడిదము (* మెడు).

64.—ఇది; సం. ఇ + తి.

ఉటిది (ఉటు)

65.—ఇపము; సం. ఇ + ఆప్తిక.

మురిపము (*మురు); వ(వె)లిపము (వెల).

66.—ఇపి; సం. ఇ + ఆప్తికా.

బుడిపి, బుడ్పి.

67.—ఇంపు; సం. ఆప్ + ఉ+క.

ఆమతింపు, ఆరగింపు, ఇవతాళింపు, ఒంటింపు, ఓరసింపు, కుమ్మరింపు, గుండ్రింపు (ఘూర్ణ్), గోరింపు; చెంగలింపు; తాలింపు, తులకింపు, పట్టింపు, పలుకరింపు, బుడ్డగింపు, బెదరింపు, బెల్లింపు, బోడింపు. మందలింపు, మదింపు, ముగింపు, మొక్కలింపు, రూఢింపు, సడింపు, సెగ్గింపు, హవణింపు.

6౮.—ఇమ; సం.—ఇమన్.

మొటిమ.

69,— ఇమము; సం. ఇమన్.

కలిమము, దలిమము.

70.—ఇమి; సం. ఇమన్ + ఇకా.

i.

అరిమి (అరు); ఒడ్డిమి (ఒడ్డు); ఓరిమి (ఒరు); ఓలిమి (*ఓలు); కలిమి (* కలు); కూరిమి (కూరు); తాలిమి; తాల్మి, (* తాలు); నేరిమి (నేరు); పోడిమి పోణిమి (పోలు); బడిమి (బడి); బ్రదిమి (* బ్రదు); మాలిమి (మాలు); మిసిమి (మిసుము); వేలిమి (వేలు);

ii. తద్ధితము:

అసిమి (* అను); ఈరిమి (* ఈరు); కడిమి, కడ్మి (కడు); చెలిమి(చెలి); పసిమి (పసు); పేరిమి, పేర్మి (పేరు); మగఁటిమి (మగఁడు); మేలిమి (మేలు); మ్రుచ్చిమి, ఉ. హరి. i. 8 (మ్రుచ్చు); వాఁడిమి (వాఁడి); వేఁడిమి (వేఁడి); వే(ఱి) రిమి [వేఱు(రు)].

71.—ఇయ = ఎ = ఇ; సం. ఇక.

అగిసియ (- సె); అంచియ (-ంచె); అండియ (-ండె); అంపియ (-ంపె); అలసందియ (ందె) లు; అవిసియ (- సె); అట్టియ (- ట్టె); అడ్డియ (- డ్డె), అఱిసియ (- సె); ఆణియ (- ణె); అల్లియ (ల్లె). ఆనియ (- నె); ఉదియ, ఉద్దియ (ఉద్ది); ఒంటియ (-ంటె): ఒంకియ (-ంకె); ఇండియ (-ండె): ఇట్రియ (-ట్రె); ఈటియ (- టె); ఈడియ (-డె), ఈనియ (- నె); ఈరియ (- రె); ఉరిడియ (- డె); ఉఱియ (- ఱె); ఎట వారియ (- రె); ఎబ్బియ (- బ్బె) ; ఎమ్మియ (- మ్మె) ; ఏపియ (- పె); ఒడిసియ (- సె); ఒడ్డియ (- డ్డె); ఒట్రియ (-ట్రె) ఒల్లియ (-ల్లె); ఒలియ (- లె); ఓదియ (- దె); కంచియ (-ంచె) కచ్చియ (- చ్చె); కండియ (- ండె); కంపియ(- ంపె); కచ్చియ (- చ్చె); కట్టియ (-ట్టె): కట్లియ (- ట్లె); కరివియ (-వె); కరిసియ(- సె); కలివియ (-వె); కవడియ(- డె); కవిలియ (- లె); కారియ (- రె); కార్తియ (-ర్తె); కాఱియ (- ఱె); కాలియ (- లె) కాళియ (- ళె) కాసియ (- సె, స); కుంచియ(- ంచె); కుచ్చియ (-చ్చె); కుట్టియ(- ట్టె); కుంపియ, కుప్పియ(-ంపె, ప్పె); కుమ్మియ (- మ్మె); కొంటియ(-ంటె); కొట్టియ (-ట్టె) ; కొండియ (- ం డె); కొడిమియ (- మె); కొడిసియ (- సె); కొళఁగియ (- గె); కోడియ(- డె); కోలియ (-లె); కోళియ(- ళె); గజ్జియ(- జ్జె); గంటియ (-ంటె) ; గండియ (-ండె) ; గడసియ (-సె) ; గడియ (-డె); గరిఁటియ (-ఁటె) ; గిరిసియ (-సె) ; గట్రియ (-ట్రె); గాజియ (-జె); గారియ (-రె) ; గిడియ (-డె) ; గిన్నియ (-న్నె) ; గుండియ (- ండె) ; గుడిసియ (-సె) ; గేదియ (-దె) ; గొట్టియ (-ట్టె) ; గొట్లియ (-ట్లె) ; గొడియ (-డె) ; గొలివియ (-వె) ; గ్రందియ (- ందె) ; చవికియ (-కె) ; చాళియ (-ళె) ; చిక్కంటియ (-ంటె) ; చిట్టియ (-ట్టె): చిందియ (-ందె) ; జంకియ (-ంకె) ; చిన్నియ (-న్నె) ; కంటియ (-ంటె) ; కఱియ (-ఱె) ; గడ్డియ (-డ్డె) ; గనియ (-నె) ; గరిడియ (-డె) ; గలఁతియ (-తె) ; గినియ (-నె) ; గుదియ (-దె) ; గొఱియ (- ఱె); గొత్తియ (- త్తె); గోనియ (- నె) ; జంగియ (- ంగె) ; జగి (వి) లియ (- లె) ; జత్తిగియ (- గె); జన్నియ (- న్నె) ; జంపియ

(- ంపె) ; జాలియ (- లె) ; జాళియ (- ళె) ; జీడియ (- డె) ; జేడియ (-డె) ; జోలియ (-లె); టెంకియ (-ంకె) తంతియ (-ంతె);తక్కియ (- క్కె) ; తమ్మియ (- మ్మె) ; తలికియ (- కె) ; తలియ (- లె) ; తళియ (- ళె); తిన్నియ (-న్నె); తీఁగియ (-గె); తీనియ (-నె) ; తీవియ (- వె) ;తుట్టియ (-ట్టె) ; తెట్టియ (- ట్టె) ; తెలియ (- లె) ; తేనియ (- నె); తొట్టియ (- ట్టె); తొట్లియ (-ట్లె); తొస్సియ (-స్సె); తోమాలియ (- లె) ; త్రుట్టియ (- ట్టె) ; దండియ (- ండె) ;దంతియ (-ంతె) ; దిమ్మియ (- మ్మె) ; దివియ (- వె) ; దివ్వియ (- వ్వె) ; దీవియ (- వె); దుడ్డియ (-డ్డె) ; దేబియ (-బె); దోనియ (-నె) ; దోసియ (-సె) ; నల్లియ (-ల్లె) ; నాడియ (-డె) ; నూనియ (-నె) ; నట్టియ (-ట్టె) ; నెడిమియ (-మె) ; నెటియ (-టె) ; నెత్తియ (-త్తె) ; పక్కియ (-క్కె) ; పంచియ (-ంచె) ; పంజియ (-ంజె) ; పంటియ (-ంటె) , పట్టియ (-ట్టె) ; పడిదియ (-దె) , పడియ (-డె) ; పణిదియ (-దె) ; పన్నియ (-న్నె); పరటియ (-టె); పరికియ (-కె) ; పరిగియ (-గె) ; పత్తియ (-త్తె) ; పల్లియ (-ల్లె) ; పస్సియ (-స్సె) ; పాడియ (-డె) ; పాళియ (-ళె) ; పింజియ (-ంజె) ; పిందియ (-ందె) పీకియ (-కె) ; పుచ్చియ (-చ్చె) ; పుటియ (-టె) పుత్తియ (-త్తె) ; పుల్లియ (-ల్లె) ; పుస్తియ (-స్తె); పూజియ (-జె) ; పూదియ (-దె) ; పూనియ (నె-) ;పెంకియ (-ంకె); పెట్టియ (-ట్టె); పెండియ (-ండె) ; పెడిసియ (-సె); పెమ్మియ (-మ్మె) ; పేడియ (- డె) ; పొట్టియ (-ట్టె) ; ప్రక్కియ (-క్కె) ; బట్టియ (-ట్టె) ; బట్లియ (-ట్లె) ; బడియ (-డె) ; బందియ (-ందె); బద్దియ (-ద్దె) ; బరికియ (-కె) ; బత్తియ (-త్తె) ; బాడియ (-డె) ; బిడ్డియ (-డ్డె) ; బిందియ (-ందె) ; బిద్దియ (-ద్దె) ; బూదియ (-దె) ; బూమియ (-మె) ; బూరియ (-రె) ; బొక్కనియ (- నె) ; బొట్టియ (-ట్టె); బొడియ (-డె) ; బొందియ (-ందె) ; బొచ్చియ (-చ్చె) ; బొత్తి (టి) య (-త్తె, టె); బోకియ (బోకె) ; బోదియ (-దె) ; బోలియ (-లె) ; మండియ (-ండె) ; మక్కియ (-క్కె) ; మట్టియ (-ట్టె) ; మల్లియ (-ల్లె) ; మాలియ (-లె) ; మిడియ (-డె) ; మిద్దియ (-ద్దె) ; ముచ్చియ (-చ్చె) ; ముట్టియ (-ట్టె) ; ముడిచియ (-చె) : ముల్లియ (-ల్లె) ; ముస్తియ (-స్తె) ; మొంటియ (-ంటె) ; మొట్టియ (-ట్టె) ; రంపియ (-ంపె) ; ఉంకియ (-ంకె) ; ఉంపియ (-ంపె) ; లంకియ (-ంకె) ; లంజియ (-ంజె) ; లద్దియ (-ద్దె) ; లాడియ (-డె); లొట్టియ (-ట్టె); వంచియ (-ంచె); వడియ (-డె); వందియ (-ందె); వదినియ (-నె) ; వదియ (-దె); వన్నియ (-న్నె) ; వత్తియ (త్తె) ; వల్లియ (-ల్లె) ; వాగియ (-గె) ; వానియ (-నె) ; వాసియ (-సె) ; విద్దియ (-ద్దె);

వీసియ (-సె) ; విణి (ని) య (-ణె ;-నె) ; వెలిచియ (-చె) ; వెలిసియ (-సె) ; సడికియ (-కె) ; సని (న్ని) య (-నె; - న్నె) ; సంపఁగియ (*చంపకిక;-ఁగె); సమ్మియ (-మ్మె) ; సారియ (-రె) ; సాలియ (-లె) ; సిద్దియ(-ద్దె) ; సు_త్తియ (-త్తె) ; సురియ (-రె) ; సూరియ (-రె); సేవియ (-వె) ; సొజ్జియ (-జ్జె) ; సోదియ (-దె) ; సోబియ (-బె).

72.—ఇయము = ఎము ; సం. ఇకమ్.

అంకియ (-ంకె-) ; అండియము (-ండె-) ; అత్తియము (-త్తె) ; అల్లియము (-ల్లె-) ; ఇల్లియము (-ల్లె-) ; ఊడియము (-డె-) ; ఎ (ఏ) క (క్క-) స (సె) క (క్కి-) యము (-కె,క్కె, క్క-, క) ; కండియము (-ండె-) ; కడియము (-డె-) ; క_త్తియము (-త్తె-) ; కన్నియము (-న్నె-) - కసియము (-సె, స్సె); కారియము (-రె-); కేడియము (-డె-); కొంచియము (-ంచె-); కొండియము (-ండె-) ; కొ_త్తియము (-త్తె-) ; గణియము (-ణె-) ; గవిలియము (-లె-) ; గల్లియము (-ల్లె-) ; గిరిసియము (-సె-) ; గూడియము (-డె-) ; గెంటియము (-ంటె-) ; గోడియము (-డె-) ; చిట్టియము (-ట్టె-) ; చెక్కియము (-క్కె-) ; చొల్లియము (-ల్లె-); జాలియము (-లె-) ; తంటియము (-ంటె-) ; తుండియము (-ండె-) ; తెట్టియము (-ట్టె-) తొచ్చియము (-చ్చె-) ; దండియము (-ండె-) ; దిబ్బియము(-బ్బె-) ; దోరియము (-రె-); నాఁడియము (-డె-) ; నాణియము (-ణె-) ; నెట్టియము (-ట్టె-) ; పట్టియము (-ట్టె-) ; పడిదియము (-దె-) ; పచ్చియము (-చ్చె-) , పట్టియము (-ట్టె-); పడిసియము (-సె-) ; పందియము (-ందె-) ; పాళియము (-ళె-) ; పరపత్తియము (-త్తె-) ; పల్లియము (-ల్లె-) ; పాగియము (-గె-) ; పాళియము (-ళె-) ; పించియము (-ంచె-) ; పిడియము (-డె-) ; పున్నియము (-న్నె,-నె-) ; పెండియము (-ండె-); పెల్లియము (-ల్లె-) ; పేరియము (-రె-) ; పెసియము (-సె-) ; పొచ్చియము (-చ్చె-) , పొత్తియము (-త్తె-) ; బత్తియము (-త్తె-) బల్లియము(-ల్లె-); బాగియము(-గె;)బిడియము (-డె-); బొండియము (-ండె-) ; బోరియము (-రె-) ; బోలియము (-లె-); మాఁడియము (* మాండలికము ; -డె-); మురియము -రె-);ము_త్తియము (-త్తె-) ; మొండియము (-ండె-) ; మొండియము (-ండె-) వంటియము (-ంటె-) వడియము (-డె-) ; విడియము (-డె-) ; వీడియము (-డె-); విద్దియము (ద్దె-); వేడియము (-డె-) ; సిబ్బియము (-బ్బె-).

(అ) తెనుఁగున నియాంత శబ్దములు వేర్వేఱు రీతులఁ గలిగినవి.—

i. సం. - ఇక = ఇయ: పైఁజూపినవన్నియు నిందుకుదాహరణములు.

ii. సం. ఈయ = ఇయ: ద్వితీయ = విదియ ; తృతీయ = తదియ ;

iii. సం. సందేహ = తె. సందియము ;

iv. 'య' ఒత్తుగల శబ్దములకు స్వరభక్తి కలుగుట : కన్యా = కన్నియ ; విద్యా = విద్దియ ; పద్య = పద్దియము ; పుణ్య = పున్నియము.

v. వర్ణవ్యత్యయము కలుగుట: పాయసము= పాయెసము= పాసెయము = * పాసియము, పాసెము; యజ్ఞోపవీతమ్ = జన్నిదము = జందియము.

(అ) కొన్ని 'ఇయ' లు '- ఎ' లుగా మాఱవు.

డిగ్గియ, డిగియ, తునియ - పరియ, పఱియ, పుల్లియ, నుడియ, నుకియ, నుడియ; చఱియ, చెలియ, తునియ, దగ్గియ, సకియ.

(ఇ) కొన్నియెడల '-ఇయ' - 'ఇ' గ మాత్రము మాఱును.

సరియ (సరి); కాళంజియ (కాళంజి), ఉన్నియ (ఉన్ని); జన్నియ (జన్ని); ఉద్దియ (ఉద్ది); చక్కియ (చక్కి); చెలియ (చెలి);

(ఈ) కొన్నియెడల '-ఇయ' లు 'ఎ' లుగా మాఱి తాము లోపించినవి, దొన్నె, పగ్గె, సందె, జంకె

(ఉ) కొన్ని 'ఇయ' లు 'ఇ' లుగ మాఱి తాములోపించినవి:- గబ్బి, దొమ్మి, బ్రమ్మి, పిచ్చి, జవా (వ్వా) (ది); గంజి, పుంజ, బావంజి, ముంజి, గజ్జి, గూటి, సొంటి, పోటి, పొట్టి, దట్టి, దట్టీ, బుట్టి, పుట్టి, మేడి, గండి, పిండి ఇత్తడి, కంబడి, కావడి, కైరవడి, కొడి, కోడి, గరుడి, పల్లటీ, దుప్పటీ, గుమ్మడి, జంజాడి, జముదాడి; తక్కిడి, మందడి, లాడి (ణి), గిడ్డి, కామంచి, జడ్డి, దొడ్డి, కడ్డి, గుత్తి, తిత్తి, పొత్తి, మిత్తి, అళది, హాళది, చెయిది, సంది.

(ఊ) కొన్ని '-ఇ'యలు 'ఎ' లుగను 'ఇ' లుగను గూడ మాఱును; జోలియ (-లె,-లి); టెంకియ (-ంకె, - ంకి).

(ఋ) కొన్నియెడల '-ఇయ'లోని 'ఇ' లోపించి, యకారము వెనుకటి వర్ణముతో సంయోగము నొందును.

కన్నియ (కన్య); పళ్లియము (పళ్యము); ముత్తియము (ముత్యము); దివియ (దివ్య); విడియము (విడ్యము); వీడియము (వీడ్యము).

(ౠ) 'తదియ' 'తద్దె' యగును.గాని, 'విదియ' 'విద్దె' గా మాఱదు.

73. - ఇయన =ఎన; సం. ఇక + అన.

కందియన (- ందె -) ; గొల్లియన (- ల్లె -).

74. - ఇరము. - సం. - ఇత.

జాపిరము, తీవిరము.

75. ఇరి; సం. ఇ + - తి

అలిపిరి, ఉలిమిరి, కసిమిరి, కింకిరి, కింగిరి, చలిమిరి, తిమిరి, తిమ్మిరి, నసిమిరి, నింపిరి, పొంపిరి, పందిరి, పిప్పిరి, బవిరి, బ్రవ్రి; మాదిరి, మాద్రి, వలిపిరి, వాఁపిరి ; వావిరి.

76. - ఇలి; సం. ఇ + - తి.

అర్మిలి, ఆవిలి, ఇక్కిలి, ఇరిషిలి, ఒంపిలి, ఒడిపిలి,ఒత్తిలి, ఒందిలి, ఓకిలి, కమికిలి,కొడి (ణి)దలి,గబ్బిలి, గాదిలి, గుప్పిలి, గుబిలి,గుమిలి, గ్రుక్కిలి,చిందిలి, చికిలి, చిమ్మిలి, చీఁకిలి, చెక్కిలి, చొక్కిలి, జంగిలి, జాబిలి (ల్లి) ; జిగిలి, జుట్టి (త్తి)లి; తొంగిలి, తొండ్లి, నక్కిలి, నర్మిలి, నుచ్చిలి, నెంజులి, నొచ్చిలి, పట్టిలి, పందిలి, పికిలి, పిక్కిలి, పిడికిలి, పింపిలి,పుక్కిలి, పుడిసిలి, పుణికలి, పెండిలి, పెండ్లి ; పొంగిలి, పొదిగిలి, బడిలి, మాగిలి, మించిలి, ముచ్చిలి, లొడితిలి, వాకిలి, వావిలి, వింజిలి, వేవిలి, సందిలి,

77. - ఇవము; సం. ఇ + ఉ + క.

ఉక్కివము.

78. - ఇవి; సం. ఇ + ఉ + ఇక్.

గెలివి, తనివి, తన్వి, తెలివి, నిడివి, విరి (తి) వి,

79. - ఇసము. సం. త్య.

బానిసము, బారిసము.

80. ట ; సం.-త.

'ట'ను ఏ ధాతువునకైనను చేర్పవచ్చును. క్రుంగుట (శ. ర. లో లేదు); పాండు iv. 48; కొనియాడుట (ఉ. హరి. iv. 69 అర్థ భేదము.)

81. - డు.

సం. - త + ఉక.

భావార్థమున 'ట' వచ్చు చోట్లనెల్ల 'డు' రావచ్చును. శబ్దరత్నాకరములో నీ క్రింది శబ్దములు మాత్రము భావార్థక డు - ప్రత్యయాంతములు చేర్పఁబడినవి.

అమ్ముడు, అఱుగుళ్లు, అఱువుళ్లు,అలుకుడు, అదుముడు, ఇంకుడు, ఉగ్గుడు, ఉప్పుడు, ఎక్కుడు, ఎగుడు, ఎనుపుడు, ఏరుగుడు, ఏఁకుడు, ఏదుడు, ఒత్తుడు, కక్కుడు, కదలుడు, కప్పుడు, కాఁగుడు, కాఁపుడు, కిముడు, కుట్టుడు, కొలువుడు, క్రాంగుడు, క్రుక్కుడు, క్రుమ్ముడు, గిల్లుడు, గీఱుడు, చిమ్ముడు, చిలుకుడు, చీరుడు, చీఱుడు, చెప్పుడు, చేఁపుడు, చోపుడు, జరుగుడు, జరుపుడు

జాఱుడు, దిగు (గ్గు) డు, తక్కుడు, తగులుడు, తడవుడు, తలఁగుడు, తాఁకుడు, తిరుగుడు, తెగుడు, తెలుపుడు, తొలఁగుడు, తోముడు, త్రాగు (వు) డు, త్రుంగుడు, త్రుప్పుడు, త్రేగు (వు) డు, త్రొక్కుడు, త్రోపుడు, దంగుడు దంపుడు, దాఁపుడు, దిగుడు, దిగ్గుడు, దూఁకుడు, దెప్పుడు, దోఁకుడు, దోఁపుడు నఱకుడు, నఱుకుడు, నలఁగుడు, నానుడు, నిక్కుడు, నూఁకుడు, నెమకుడు, నొక్కుడు, పట్టుడు, పాఱుడు, పిలుపుడు, పులుముడు, పెంపుడు, పెట్టుడు, పెరుగుడు, పేరుడు, పొదుగుడు, పొసఁగుడు, ప్రాకుడు, ప్రాముడు, ప్రేలుడు, మగ్గుడు, మాఁగుడు, మేనుడు, మ్రింగుడు, మ్రొక్కుడు, మ్రోఁగుడు, రాపుడు, రుద్దుడు, రొంజు (ండు, ట్టు, ల్లు)డు, నడఁకుడు, వాలఱుగుడు; వెద (న) కుడు, వెలుపుడు, వేఁపుడు, వేల్పుడు, వ్రేఁపుడు, వ్రేలుడు, సోఁకుడు.

82. - ండు; సం. - అంత.

కలఁగుండు.

83. - త; సం. - త.

తెనుఁగున 'యు' వర్ణాంత ధాతువులపై నిది కలుగుచుండును. మేఁత, కోఁత, నొుద.

II. ప్రత్యేక పదములుగ కాన్పించినను బ్రత్యయత్వమును బొంద నారంభించినవి.

1. కట్టు; సం. కృత.

బంతుకట్టు, వాకట్టు, నాడకట్టు, సజ్జకట్టు, సందుకట్టు.

2. - కడ; సం. కృత.

I. దేశార్థకము:

అఱకడ, మింగడ, మీఁగడ, మీనడ, ముంగడ, లోఁగడ, వలకడ, డాకడ, వెలిగడ, ఇడుగడ, ఎదురుగడ, కుఱుగడ, తలగడ, తల్గడ, (తలాడ), విడుగడ (నిర్వ. VII. 12)

II. కాలార్థకము:

పెందలకడ, రేపకడ, లోఁగడ.

III. భావార్థకము:

తేగడ, బరగడ, నిలుకడ, నిల్కడ, పోకడ, రాకడ, ఎత్తుగడ, ఏడుగడ, ఏడ్గడ, కట్టుగడ, కాపుగడ, చేసుగడ, తరుగడ, తేఱుగడ, దిద్దుగడ, పన్నుగడ, విడుగడ, విఱుగడ, చిలుకడ.

IV. వస్త్వర్థము:

గరగడ, తలగడ, తల్గడ (తలాడ).

3. - గర; సం. - కృత.

ఉడుగర, విడుగర.

4. - కల; సం. - కృత.

ముంగల, వెనుకల (వెనుకాల).

5. - కాటు; సం. - కృత.

వాకాటు.

6. - కాయ; సం. - కా + అకా.

తలకాయ, తిప్పకాయ, పిల్లకాయ, పెఱఁగాయ, బుఱ్ఱకాయ, చంపకాయ, మొట్టికాయ, బుఱ్ఱకాయ, రాలుగాయ, లింగకాయ. లెంపకాయ, లొట్టకాయ, సున్నపుఁగాయ, గుండెకాయ, నీరుకాయ.

7. కొట్టు; సం. - కుట్ట్.

నుడిగొట్టు.

8. - కోలు; సం. - కృత.

'కొను' సహాయక్రియ గాఁగల యన్నిక్రియల నుండియు 'కోలు' అనుస దంతమందుగల భావార్థక విశేష్యములు పుట్టును. శబ్దరత్నాకరమున నీ క్రిందవి చేర్పఁబడినవి.

ఆడికోలు, ఇచ్చిపుచ్చికోలు, ఇయ్యకోలు, ఈకోలు, ఈయకోలు, ఎత్తికోలు, ఎదురుకోలు, ఏటికోళ్లు, ఒప్పనకోలు, కలుపుఁగోలు, కొనుగోలు, చూఱకోలు, తగులుకోలు, తలకోలు, త్రెక్కోలు, దక్కోలు, దగ్గోలు, దీకోలు, డీకోలు దొరకోలు, నాఁచికోలు, నూలుకోలు, నెక్కోలు, నొచ్చుకోలు, పట్టుకోలు, పుచ్చుకోలు, పెట్టుకోలు, పేసకోలు, పేర్కోలు, పొగడికోలు, ప్రబ్బికోలు, ప్రోచికోలు, బడికోలు, ముట్టుకోలు, మునుకోలు, మొయికోలు, మేకోలు, మేలుకోలు, మైకోలు, రెక్కోలు, కాలుకోలు, విడిగోలు, వీడుకోలు, వీడ్కోలు, వెన్నెలకోలు, వేఁడుకోలు.

9. - గరము; సం. - కృతమ్.

ఉలగరము, చెడగరము.

10. తట్టు; సం. - తష్ట

విరిదట్టు.

11. - తనము. వేదము: త్వనమ్: ప్రా. త్తణమ్.

దీనిని సాధారణముగా భావార్థమునం దన్ని విశేష్య విశేషణముల తోడను జేర్పవచ్చును. ఉదా: అత్తగారితనము, ఊరకుండుతనము, మంచితనము, చెప్పరానితనము, ఎఱ్ఱదనము, మొ.

అఱగొండెతనము, కనుకుట్టుఁదనము, కలితనము, ప్రల్లదనము, మకురుతనము, వడికలతనము, కుక్కుతనము (ఉ. రా పు. 124); బండతనము (చెన్నబ. I. 36) గోరతనము (కాశీ. IV. 91) కొయ్యతనము(కాశీ. IV. 94.)

12.—తరము ; వేదము : త్వరమ్.

పడితరము.

13.—తల ; వేదము : త్వన.

i. భావార్థము:—

అగుదల, అచ్చుదల, ఒరుదల, కూడుదల, కొనుదల, కోలుతల, కోల్తల, క్రమ్ముదల, చుట్టుదల, తగులుదల, తగ్గుదల, తప్పుదల, తాఁకుదల, తిరుగుదల, తీఱుదల, తెగుదల (నిర్వ. IX. 53), దిగుదల, పట్టుదల, బాడుదల, మందల, మించుదల, మూఁదల, మోఁపుదల, వాడుదల, విడుదల, ఎగుదల.

ii. ప్రదేశార్థము:

అవతల, ఇవతల, ఈతల, ఎగుదల, క్రిందల, బిత్తల, ముందల, నిడిదల.

14.—తెర ; వేదము :

ఏత్తెర, మొద.

15.—పు ; సం. త్వ. = వేదము : త్వన.

సాళగింపులు (పాండు. iii. 43.)

16.—పట్టు ; సం. - ప్రస్థ. చూ, ఇంద్రప్రస్థ, మొద.

ఆటపట్టు, ఇంటిపట్టు, ఇంతవట్టు, ఏలముపట్టు, చేపట్టు, పిచ్చపట్టు; వెంటపట్టు, రచ్చపట్టు, విడిపట్టు, వింటిపట్టు, వీడుపట్టు.

17.—మట్టు ; సం. - ప్రస్థ.

విడిమట్టు.

18.—పెట్టు ; సం. - ప్రహాత ?

పోఁబెట్టు.

19.—పాటు ; సం. - పాత.

I. భావార్థము.

(అ) ఆకులపాటు, ఆయాసపాటు, ఆయిత (త్త) పాటు, ఆరటపాటు. ఆసపాటు, ఇక్కుపాటు, ఇడుమపాటు, ఉత్తలపాటు, ఉదిరిపాటు, ఉలికిపాటు, ఎగసిపాటు, ఎదురుపాటు, ఏమఱుపాటు, ఏరుపాటు, ఏర్పాటు, ఒంటరిపాటు, ఒంటిపాటు, ఒడఁబాటు, ఓటుపాటు, ఓరపాటు, కట్టుపాటు, కప్పరపాటు, కలఁకపాటు, కష్టపాటు; కళవళపాటు, కింకిరిపాట్లు, కుతిలపాటు, కుదురుపాటు, కునికిపాటు. కొంకుపాటు, కొందలపాటు, కోలుపాటు, గగురుపాటు, గరుపాటు, చిందిలిపాటు, చిక్కుపాటు, చిడిముడిపాటు, చులుకపాటు, చేడ్పాటు, జాఱుపాటు, డిందుపాటు, తక్కువపాటు, తత్తరఱపాటు, తలపాటు, తిరుగుడుపాటు, తీఱుపాటు, తొంగలిపాట్లు, తొక్కటపాటు, తొట్రుపాటు, తోడుపాటు, తోడ్పాటు, త్రొక్కటపాటు, త్రోపాటు, దండపాటు, దిగులుపాటు, దిద్దుపాటు, దుఃఖపాటు, నివ్వెఱపాటు, పైపాటు, పొందుపాటు, బొమముడిపాటు, భంగపాటు, మాఱుపాటు, మిట్టిపాటు రాలుపాటు, ఱెప్పపాటు, లంకెపాటు, వీడుపాటు, వెక్కసపాటు, వెడఁగుపాటు, వెనుకపాటు, వెఱఁగుపాటు, వేగపాటు, వేగిరపాటు, వేఱుపాటు, సాగుపాటు, సాపాటు, సిగ్గుపాటు.

(ఆ) ఈక్రింది వానిలో సరళాదేశము కలిగినది.

ఎడఁబాటు, ఒల్లఁబాటు, కనుఁబాటు, జరుగుఁబాటు, తడఁబాటు, తెగఁబాటు, నగుఁబాటు, నవ్వుఁబాటు, మరలఁబాటు, విఱుగఁబాటు, వెడలఁబాటు, వెనుఁబాటు, గభ్బాటు, దెబ్బాటు.

(ఇ) ఈక్రింది వానిలో 'వ' కారమాదేశముగ వచ్చినది.

ఎరువాటు, ఒదుగువాటు, తగులువాటు, తిట్టువాటు, చీవాట్లు, దిగువాటు, పిడివాటు, పున్వాటు, పూటవాటు, బడిసివాటు, బ్రుంగుడువాటు, ముడివాటు, ఱిచ్చవాటు, వలెవాటు.

(ఈ) ఈక్రింది వానిలో 'పాటు' విశేషార్థములను దెలుపును.

i. విధము, రీతి:—

ఆదోకపాటు, ఒల్లెవాటు, గ్రుడ్డివాటు.

ii. కృషి : పొలము పాటు.

iii. పొందుట ; ఫలముపాటు.

iv. మార్గము ; వెనుకపాటు.

v. వైచుట ; గిరవాటు.

vi. కొట్టుట ; తెరువాటు.

20.—పోక; సం. - ప్రగ

ఆపోక, కోలుపోక, బమ్మెరపోక, వేఁగుఁ బోక, వేఁబోక, వాపోక,

21.—పోటు; సం. - ప్రహాతం.

బందిపోటు, విరిపోటు.

22.—బడి; - సం. - వర్త్ + ఇక; వృత్తి.

i. భావార్థము:—

ఏలుబడి, ఒదవుబడి, ఒదుగుబడి, కట్టుబడి, కనుబడి, కొనుబడి, గిట్టుబడి, చెల్లుబడి, చేపుబడి, చాలుబడి, జరుగుబడి, తగులుబడి, తీరుబడి, దిద్దుబడి, పట్టుబడి, పలుకుబడి, పుట్టుబడి, పెట్టుబడి, పోబడి, మొక్కుబడి, మ్రొక్కుబడి, రాఁబడి, రోనుబడి, వచ్చుబడి, వఱబడి, వీసబడి, వెంబడి, సరబడి, సాగుబడి.

ii. తరబడి = తరముమార్గమున.

iii. కోడిబడి = పిల్లలభక్ష్య విశేషము.

23.—వడి ; సం. వర్త్ + ఇక ; వృత్తి.

i. భావార్థము:—

ఇలు (ల్లు)వడి, ఉరవడి, ఒరవడి, (ఇదితప్పు, 'వరవడి' ఒప్పు), కైవడి, కొలువడి, చలువడి, తరువడి, నడవడి, నడువడి, పరువడి, మెఱవడి, మే(మై)వడి, లేవడి, ఆవడి, హావడి.

ii. సరవడి = ఎడ్లనుకట్టి చొప్ప మొదలగు వానిని తీసికొనిపోవు సాధన విశేషము.

24.—వణి ; సం; వర్త్ + ఇక ; వృత్తి.

పటవణి, లవణి, లావణి.

25.—వళి ; సం. - వర్త్ + ఇక ; వృత్తి.

ఆ (హా) వళి.

26.—మతి ; సం. - మత్ + ఇక ; వృత్తి ; మతి ;

ఎగుమతి, దిగుమతి.

27.—మర ; ప్రా. - అర = కలిగినది;- మతి.

విడుమర.

28.—మానము ; సం. - మాన.

తేమానము, వరుమానము.

- బడి, - వడి, వణి, వళి, - ఈ ప్రత్యయములన్నియు నేకార్థకము లును నొకటితో నొకటి సంబంధించినవియునై యున్నవి. ఇవి సంస్కృతము లోని 'వృత్తి' అను శబ్దము వికారములు. 'వృత్తి' ప్రాకృతమున 'వణి, వళి' గామాఱును.ఉత్తరహిందూస్థాన భాషల యందీ ప్రత్యయములున్నవి.

- మతి, - మానము, - అనునవి సంస్కృత ప్రత్యయములే తెనుఁగు ననునున్నవి.

- మర, - ఇది 'మతి' శబ్దభవమై యుండనోపును.

29.—బరము ; సం. - వర ; వృత్తి ; చూ. సం. కళేబరమ్.

లేబరము.

30. —బళి ; సం. - వృత్తి ; - వత్ + ఇక.

చాఁగుబళి (మను. V. 42).

31.—మాలము . సం. ప్రా. - ఆల = కలిగినది.

లూలామాలము.

32.—రి (ఱి)కము ; సం. అర = కలిగిన + ఇక.

ఇల్లరికము, ఎబ్బెఱికము, ఎఱబఱికము, ఒప్పరికము, కన్నెఱికము, కోడంత్రికము, కోట(డ)ఱికము, చిన్నఱికము, చేతరికము, చుట్టఱికము, తొత్తఱికము, దాఁపఱికము, నెప్పఱికము, దొంగఱికము, నిబ్బరికము, పిన్నఱికము, పెద్దఱికము, పేదఱికము, బాపఱికము, మిండఱికము, మేనఱికము, లంజెఱికము.

33.—వరము ; సం. - అర = కలిగిన.

i. భావార్థము:—

ఉలవరము, కలవరము.

ii. ఇతరార్థములు:—

ఇలువరము (ఇలారము,) = ఇలువారము.

34.—వల, - పల ; సం. - వృత్త

ఈవల, ఆవల ఏవల, ఎవ్వల, దాపల, లోపల, వలపల, వెలుపల.

35.— వాయి ; సం. - ఉక + ఇక.

తరవాయి, తరువాయి, దిగువాయి, వఱువాయి.

36.—సరి ; సం. - సదృశ; ప్రా. సరిఅ.

కంటసరి, లగ్గసరి, లాలసరి.

iii. సహాయక క్రియలు.

ధాతువుల యర్థమును వివరించుటకును, వానికి విశేషార్థములను గల్పించుటకును, గొన్ని యెడల స్వార్థమునందును దెనుఁగున ననేక సహాయక క్రియలు వాడుకలో నున్నవి. కొన్ని యెడల నివి విశేష్యములపైఁ జేరి క్రొత్త సమస్తధాతువుల నేర్పఱుచుచుండును. ధాతువులతోఁ జేరునప్పుడవి కేవల ధాతువుల మీఁదనే కాక, వాని క్త్వార్థక, తుమున్నంతాది రూపముల మీఁదఁగూడఁ జేరుచుండును. ఈ క్రింది సహాయక క్రియలు తెనుఁగున నున్నవి. ఇవి ప్రత్యయములు కాక ప్రత్యేక ధాతు రూపమున నున్నను, వీనికిఁ బ్రత్యయ లక్షణములన్నియు నున్నవి. వీనికి సంస్కృత మూలము లింతకు ముందు తెలుపఁబడినవి.

1. అంటు.

విశేష్యములపై : అడుగంటు, తలయంటు, వెన్నంటు.

2. అంపు.

తుమున్నర్థకముపై : సాగనంపు.

3. అందు.

విశేష్యముపై : వియ్యమందు.

4. అగు.

విశేష్యములపై : ఓఁకువగు, తీలగు, దాఁపురమగు, పెంకిలియగు, పెంపగు, పొట్టు పొరలగు, బైలగు, రూపగు, వెలవెలనగు, వెల్లనగు, సద మదమగు, సరియగు.

5. అడఁగు.

విశేష్యములపై : ఉక్కు- ; గండు - ; గీటు - ; పొడవు -; రూపు - ; గోను.

6. అడఁచు.

విశేష్యములపై : చక్కు - ; చదురు - ; దిసంతు - ; నామము - ; పొడవు - ; మదము - ; వాడు.

7. అదలు.

అవ్యయముపై : గ్రక్కదలు.

8. అను.

ఇది సాధారణముగ ధ్వన్యనుకరణ శబ్దములపైఁ జేరును. ఇదిచేరునప్పుడు కొన్నియెడల 'మ' గాని, రేఫముగాని యాగమసంధ్యక్షరముగ వచ్చును.

'మ' ఆగమము: కనకనమను, గిటగిటమను, గుబ్బుమను, గ్రుక్కుమిక్కుమను, చిటచిటమను, చిటుపుమను, చిటుకుపొటుకుమను, చిఱ్ఱుమను, జల్లుమను, దగదగమను, దడదడమను, దొనదొనమను, పెటపెటమను, బగ్గుమను, బావురుమను, మినుకుమినుకుమను, ముఱముఱమను, ముసముసమను, మిసమిసమను, రెపరెపమను, లొటలొటమను.

రేఫాగమము: గుబ్బురను, చిటుకురను, జల్లురను, దగ్గురను, మినుక్కురను.

మ,ర, రెండును నాగమము: చివుక్కురుమను.

ఆగమములేక: గుటుక్కను, గ్రుక్కుమిక్కను, చిటుకను, చిటుక్కను, జల్లను, డమ్మను, మిడుకుమిడుకను, మినుమినుకను.

అకారాంతములపై యడాగమము: పెళపెళయను.

9. అఱు.

విశేష్యములపై: ఉక్కఱు, ఓటఱు, పాడఱు, రూపఱు, సిగ్గఱు.

10. ఆడించు.

విశేష్యములపై: బోరుకాడించు, వంచాడించు.

11. ఆడు.

ఇది విశేష్యముల యేకవచనముల మీఁదను, గొన్నియెడల బహువచనముల మీఁదను, ధాతువుల క్త్వార్థక తుమర్థక రూపములమీఁదను జేరుచుండును. కొన్నియెడల నవ్యయముల మీఁదను జేరును.

i. విశేష్యముల యేకవచనములపై.

అత్తాడు, ఆటాడు, ఈడాడు: ఉడుకు- ; ఉడ్డ-; ఉలివు-; ఉల్లసము-; ఎగ్గు-; ఎదురు-; కొట్టు-; కొల్ల-; కోడు-; క్రోడు-; గండు-: గినుము-; గిలుబు- ; గోఁజు- ; గోడు- ; చిందు- : చిట్ట- ; చిఱ్ఱుముఱ్ఱు ; చెండుబెండు- ; చక్కు- ; చరలాటము- ; చూఱ- ; జంపు- ; జగడము- ; జలకము- ; జూటు- ; తడవు- ; తిట్టు- ; త్రోపు- ; దాడి- ; నట్టు, నడ-; నఱుము- ; నీరు- ; నుగ్గు- ; నుఱుము- ; నెయ్యము- ; పనుపు- ; పాలు- ; పీఁకుపీఁకు- ; పీండిలి- ; పేటు- ; పోక- ; పోరితము- ; పోరు- ; బొస- ; బోరుకు- ; మంద్ర- ; మల్ల-; మాట- ; మాఱు- ; ముద్దు- ; మేఁత- ; మేలము- ; మొఁడాడు- ; అంకు- ; అవ్వ- ; వాదు- ; వీడుజోడు- ; వెన్ను- ; వెరఁజు- ; వేటం.

ii. బహువచన రూపములపై.

అబ్బాలు-; ఇగ్గులు-; ఈఁదులు-; ఊఁగులు-; ఎగురులు-; ఎగ్గులు-; ఏటులు-; నీలలు-; కనకనలు-; కాటులు-; కిలకిలలు-; కొట్టులు-; కొల్లలు-; క్రమ్ములు-; గడగడలు-; గిజగిజలు-; గుంజులు-; గుజగుజలు-; గుదగుదలు-; గొణగొణలు-; గోరుపులు-; గోర్పిళ్లు-; గ్రుద్దులు-; చిటచిటలు-; చిమ్ములు-; చిఱచిఱలు-; చూఁఱను-; జీరులు-; చెకపికలు-; చెఱచెఱలు-; చల్లులు-; తకపికలు-; తన్నులు-; తఱతఱలు-; తార్పులు-; తికమకలు-; తిరితీపులు-; తచ్చనలు-; తుంపెసలు-; త్రోద్రోపులు-; దుముకులు-; దుముదుములు-; దేవులు-; దొమ్ములు-; నకనకలు-; నఱుకులు-; నేళ్లు-! పాతరలు-; పింపిసలు-; పింపిళ్లు-; పిరువీఁకులు-; పీఁకులు-, పెటపెటలు-; పెనఁగులు-; పోటులు-; ప్రాఁకులు-; బిత్తరములు-; మటమటలు-; మినమినలు-; మిలమిలలు-; ముఱముఱలు-; మెరమెరలు-; బుసబుసలు-; బెకబెకలు-; మొత్తులు-; మొఱమొఱలు-; లాగులు-; లుకలుకలు-; వందఱలు-; వాటులు-; వెంపరలు-; వక్కిరింతలు.

iii. క్త్వార్థకములపై సంధిలేకుండ.

అసియాడు, ఉరియాడు, ఒత్తియాడు, కెరలియాడు, కొనియాడు, దోఁగియాడు, త్రిప్పియాడు, త్రుళ్లియాడు, నుఱిచియాడు; విసరియాడు; వీఁగియాడు.

iv. క్త్వార్థకములపై సంధిగలిగి.

ఊఁగాడు; ఊవాడు; ఊటాడు, ఎక్కాడు; కదలాడు; కొండాడు; ఇచట 'కొండు' అనునది 'కొళ్' అను ద్రావిడధాతువు క్త్వార్థక రూపము; తెనుఁగున ప్రాచీనరూపము, 'కొనియాడు' నకు రూపాంతరము; కోరాడు; గునిసాడు; చెండాడు; చెరలాడు; చరలాడు, తట్టాడు, తట్టుముట్టాడు; తారాడు; తిరుగాడు; తునుమాడు, తూఁగాడు, తూఁటాడు; తూలాడు, తేలాడు; తొలఁకాడు; దోఁగాడు; పాటాడు; పెనఁగాడు; పొదలాడు; పొరలాడు; పోలసాడు; పోనాడు; మట్టాడు; మిట్టాడు; వడఁకాడు; వ్రేలాడు;

v. ధాతువుపై 'కొను' నకురూపాంతరమగు (క) చేరి.

జీరుకాడు, పారుకాడు.

vi. తుమున్నర్థకములపై.

చెడన్-; డి (ది) గ (గ్గ) న్-; విడన్.

vii. అవ్యయములపై.

అల్లాడు; ఓలాడు.

12. ఆరు.

i. విశేష్యములపై: ఏపారు, ఒప్పారు, చల్లారు, జంపారు, తనుపారు, తీపారు, తెలుపారు, నిండారు, నింపారు, నినుపారు, పెంపారు, పెనుపారు, పొంగారు, పొలుపారు, బెడఁగారు, వాచారు.

ii. విశేష్యముల బహువచన రూపముపై: పొంపెసలారు.

iii. క్త్వార్థకములపై: అడఁగారు, అణఁగారు, నిగిడారు.

iv. ధాతువులపై: అలరారు, అసలారు, ఎలరారు, ఎసలారు, తనరారు, పొనరారు, వెలరారు.

13. ఆరుచు.

i. విశేష్యములపై: ఓదారుచు, నీరారుచు, పాలారుచు, పోకారుచు.

ii. బహువచన రూపముపై: అంగలారుచు.

iii. అవ్యయముపై: అల్లారుచు.

14. అఱు.

విశేష్యముపై: ఓటఱు.

15. ఆఱు.

విశేష్యములపై: గరుపాఱు, తెగటాఱు.

16. ఆఱుచు.

విశేష్యములపై: తెగటాఱుచు.

17. ఇచ్చు.

విశేష్యములపై: ఆనతిచ్చు, జట్టియిచ్చు, మొగమిచ్చు, వెన్నిచ్చు, సెలవిచ్చు.

18. ఇడు.

విశేష్యములపై: ఎక్కిడు, చొక్కిడు, పసువిడు, ముద్దిడు, మోపిడు.
బహువచన రూపముపై: కోనలిడు.

19. ఉండు.

కూరుచుండు (దీనికి ధాతువేమో తెలియదు; 'కూరుచు' ధాతువైనచో 'కూరిచి+ఉండు' అని పదచ్ఛేదము; నిలుచుండు (నిలిచి+ఉండు);

తెన్నుండు (*తెన్ని+ఉండు) ; తొన్నుండు (*తొన్ని+ఉండు) ; పన్నుండు (*పన్ని+ఉండు.)

20. ఉబ్బు.

ఏకవచన రూపముపై : పుటముబ్బు.

బహువచన రూపముపై : క్రేళ్ళుబ్బు.

21. ఉలు.

విశేష్యముపై : పెలుకులు, పెల్కులు.

22. ఉలుకు.

ఏకవచన రూపముపై : చెమ్మయులుకు.

విభక్తి రూపముపై : కొలఁతనులుకు.

బహువచన రూపముపై : క్రేళ్లులుకు.

తుమున్నర్థక రూపముపై ; డిగ (గ్గ) నులుకు.

23. ఊఁగు.

బహువచన రూపముపై: ఉఱ్ఱటలు-; ఉఱ్ఱట్లు-; ఉఱ్ఱూఁతలు.

24. ఊరు.

ఏకవచన రూపముపై ; నోరూరు, ముక్కూరు, వాలూరు.

బహువచన రూపముపై ; ఉవ్విళులూరు.

25. ఊరుచు.

అవ్యయముపై ; నిట్టూరుచు.

26. ఎక్కు.

విశేష్యముపై ; దుద్దెక్కు.

27. ఎగయు.

విశేష్యముపై : పుటమెగయు.

28. ఎత్తు.

విశేష్యముపై : తలయెత్తు, తూరుపెత్తు, దండెత్తు, నోరెత్తు, పరుగెత్తు, పేడెత్తు, మొలకెత్తు, రేకెత్తు.

29. ఏఁగు.

విశేష్యముపై ; ఎదురేఁగు.

30. ఒగ్గు.

విశేష్యముపై : పోటొగ్గు.

31. ఒడుచు.

బహువచనరూపముపై : ఓగులొడుచు.

32. ఒడ్డు.

విశేష్యముపై ; మాఱొడ్డు, ఎదురొడ్డు, మెండొడ్డు, వట్టొడ్డు.

33. ఒత్తు.

విశేష్యముపై : అచ్చొత్తు, ఇగురొత్తు, ఎదురొత్తు, చిగురొత్తు, తళుకొత్తు, పోఁకొత్తు, మాఱొత్తు.

బహువచనరూపముపై : కడలొత్తు, కొనలొత్తు.

34. ఒందు.

విశేష్యముపై : వెఱఁగొందు, వెలుఁగొందు.

35. ఒనర్చు.

విశేష్యముపై : జంకె—;

36. ఒడు.

విశేష్యముపై : మొగము—; మోఁ

37. ఓపు.

విశేష్యముపై : చూపు.

38. ఓము.

విశేష్యముపై : పురులు.

39. కట్టు.

విశేష్యముపై: అచ్చుకట్టు, అడ్డకట్టు, అరికట్టు, ఆఁకట్టు = ఆఁక + కట్టు ; ఉట్టు-; ఒడి-; కడ-; కరుడు-; గర-; చెట్టు-; జడ-; తడ-; తుట్టె-; తూఁట-; తూఁటు-; తెట్టువ-; దడ-; దాఁటు-; దాయ-; దీటు-; దోయి-; పిండు-; పూదె-; పూపు-; పెంట-; పెట్ర-; కొలికి-; పొద-; బిల్ల-; మల్లు-; మొగ-; మొన-; మొలక-; మోఁద-; వల-(=వలను)-; వెల్లువ.

బహువచన రూపముపై: తిరుపులు-; తెట్టెలు.

క్త్వార్థక రూపముపై: విఱిచికట్టు.
ధాతువుపై: తివురు.

తుమున్నర్థక రూపముపై ఎండఁ-; తగులఁ-; వడి - (=వడియన్); వడియఁ-;

ఉపసర్గ ప్రతిరూపముపై: ఎడ-; సమ.

40. కడచు.

విశేష్యముపై: సరి.

41. కడుగు.

విశేష్యముపై: జలగడుగు, గాడిగడుగు.

42. కందు

విశేషణముపై: కను—.

43. కను.

విశేష్యముపై: పొడగను.
ఉపసర్గ ప్రతిరూపముపై: మేలుకను.

44. కనుపు.

ఉపసర్గ ప్రతిరూపముపై: మేలుకనుపు.

45. కఱచు.

విశేష్యములపై: ఇలకఱచు, ఇల్కఱచు, ఒగుసుకఱుచు.

46. కలఁగు.

విశేష్యములపై: గాతుకలఁగు (గాతు = ఘాతః); బోటుకలఁగు.

47. కలయు.

విశేష్యముపై: కత్తరిగలయు.

48. కలుపు.

విభక్తిరూపముపై: నేలఁ (గలుపు)

49. కవియు.

విశేష్యముపై: ఆముకవియు, ముసురుకవియు.
బహువచన రూపముపై: చిరుతలుకవియు.

50. కాంచు.

విశేష్యముపై: పొడగాంచు.
ఉపసర్గ ప్రతిరూపముపై: మేలుకాంచు.

51. కుడుచు.

విశేష్యముపై: ఉద్దుగుడుచు, ఊలమాలగుడుచు, తల్లడ-;
బహువచనరూపముపై: నకనకలుగుడుచు.

52. కుడుపు.

విశేష్యముపై: పోల్గుడుపు.

53. కునియు.

బహువచనరూపముపై: తుంపెనలుగునియు.

54. కులు.

విశేష్యముపై: చేకులు.
ఉపసర్గ ప్రతిరూపముపై: సమకులు

55. కూడు.

విశేష్యముపై: చేకూడు.
ఉపసర్గప్రతిరూపముపై: ఒడఁగూడు,ఒనగూడు, తలకూడు;సమకూడు.

56. కూయు.

బహువచన రూపముపై: పింపిళ్లుగూయు.

57. కూరు.

విశేష్యముపై: చేకూరు.
ఉపసర్గ ప్రతిరూపముపై: సమకూరు.

58. కూరుచు.

ఉపసర్గ ప్రతిరూపముపై: సమకూరుచు.

59. కొట్టు.

విశేష్యముపై: అండ - ; ఉలు - ; కడ - ; కనుపు - ; కిల -; కెర-; కొల్ల - ; గిల - : చీ - (దీనిపైఁజేరునపుడా ద్వ్యచ్చునకు హ్రస్వమును కకారమునకు ద్విత్వమును గలిగి 'చిక్కొట్టు' అనియునగును); చాఁగటి-; చుచ్చు-; జిఱ - ; త్రెక్క - (దీనిపై నొక కకారము లోపించి 'త్రెక్కొట్టు' అనియగును.) ; దిసంతు - ; నట్టు - ; నడ - ; నొడు -; పిడి - ; పొడి -; బల -; బుస - ; బెక్క - (చూ. త్రెక్క);

ii. తుమున్నర్థక రూపములపై: ఎండఁ ; - చెంగఁ - ; తెగఁ. పగులఁ - ; పోఁ.

iii. క్రియపై: రా.

iv. అవ్యయముపై: ఊఁ - ; జో.

60. కొను.

i. విశేష్యముపై: అంకె - ; అండ - ; అడ - ; అడుగోలు - ; ఒడగోలు - ; అడ్డు - ; అన్ను - ; అరగలి - ; అరి - ; అసలు - ; ఆఁకలి - ; (- 'కలి' కి లోపము) ; ఆది - ; ఆదు - ; ఆము - ; ఆలి - ; ఇగురు - ; ఇమ్ము - ; ఇయ్య - ; ఇరవు - ; ఇరులు - ; ఇఱుము - ; ఇవము - ; ఈయ - (యకు లోపమును) ; ఉజ్జ - ; ఉదిరు - ; ఉదిరి - ; ఉదిల - ; ఉసి - ; ఊఁత - ; ఎర - ; ఎఱ - ; ఎస - ; ఐర - ; ఒర - ; ఓలమాస- ; కచ్చు - ; కడలు - ; కడి - ; కదు - ('కదువు' నకు రూ.) ; కను- దీనిపై ; ననుస్వారము గూడ) ; కలఁగుండు - కల - ('కలఁత'లోని 'త' కులోపము); కారు - ; కాఱు - ; కాలు - ; కావి - ; కీలు - ; కుదుర - ; కుప్పిగంతు - ; కై - ; కొన - ; కొలువు - ; కొల్ల- ; కోలు - ; క్రొవ్వు - ; గంతు - ; గచ్చు - ; గడ్డు - ; గమి - ; గర - ; గిజగిజ - ; గిజి - ; గుండు - ; గుడి - ; గుత్త - ; గుది - ; గుబులు - ; గుజి - ; గురు - ; గువ్వకరి (కోలు) - ; గెలుపు - ; గోద - ; గోన - ; గ్రుక్క - ; చిందఱ - ; చిగురు - ; చీఁదఱ - ; చెఱ - ; చే - ; చలము - ; చవి - చాఁగఱ - ; చుట్టు - ; చూఱ - ; చూలు - ; జిగురు - జిడ్డు - ; జీబు - ; జంగ - . జజ్జు - ; జడ - ; జడి - ; జాదు - ; జాలి - ; జుజుఱు - ; డక్కు (చూ. త్రెక్కు) - ; డాఁ (దాఁ)గు ('గు' లోపము) ; డా(దా) ; డెక్కు (చూ. త్రెక్కు); తక్కు (చూ. త్రెక్కు) ; తమి - ; తఱటు - ; తఱి - ; తల - ; తవులు - ; తావు - ; తికమక - ; తిక్కు - ; తిమురు - ; తుఱఁగలి - ; తూఁగు (ఁగు - లోపము) ; తెగులు -; తెలి - ; తెవులు - ; తేఁ- ; తొంగలి- ; తొగరు - ; తొడు ; తొట్రు - ; తోడు - (-'డు' కులోపమును); త్రెక్కు - (దీనిపై 'కొను' చేరునప్పు డొక కకారమునకు; లోపము); త్రెక్కోలు - ; దక్కు - (చూ. త్రెక్కు); దమ్ము - ; దరి-; దళ -; దళము; దీటు -; దూయి - (యుకర్ధానుస్వారాదేశము); దొడ్డ- ; దొరఁకు - (కులోపము); దొరకు - (కు- లోపము) ; నట్టు - ; నడుకు (కు-లోపము); నులి-; నూలు - నెక్కు - (చూ. త్రెక్కు); నెట్టు - ;నెప్పు - ; నెమ్ము -; నెల - ; నెలవు-; నేటు - ; పగ - ; పట్టు - ; పదను-; పని - ;పను ; పరువు ; పస-; గర- ; పొటి - ; పొదు - ; పొలు - ; పిరి-; పిఱుందు; పుచ్చు ; పురి; పెల్లు-; పేరు - ; పొందు - ; పొద - పొరి - ప్రాఁచి (చి-లోపము) ; ప్రోది - ; ప్రోవు - ; బందన - ; బందె - ; బలుపు - ; బిగువు - ; బిమ్మిటి - ; బీతు - బుగులు - ; బోరు - ; మంద - ;మంపు - ; మొట్టు - , మన్ని - ;

మబ్బు - ; మలఁపు - ; నల - ; మల్లడి - ; మన - ; మాఁకొను (దీని వ్యుత్పత్తి తెలియలేదు) ; మాఱు - ; ముంపు - ; ముక్కు - (= ముందు, - ముఖము) ముట్టు - ; ముట్టుకోలు - ; ముడి - ; మునుము - ; ముప్పిరి - ; మురి - ; మెండు - ; మెదుక - ; మెలి - ; మొగి - ; మొదలు - ; మొన - ; రక్కు - (చూ. త్రెక్కు) ; రచ్చ - ; రెక్కు - (చూ. రక్కు); లంగి - ; రాఁగు - ; లెక్క - ; వడ - ; వడి - ; వల - ; వలి - ; వసి - ; వాక్కు - ; (ద్విత్వలోపము, ఒక ; క - లోపము) ; వెంటి - ; వెట్టి - ; వెను - ; వెన్నడి - ; వెల్లి - ; వ్రేటు - ; సందడి - సందు - ; సరకు - ; సరము - ; సరి - ; సుడి - ; సూడు - ; సేద - ; సొమ్ము.

ii. బహువచన రూపములపై: ఉవ్విళ్లు - ; కవలు - ; తెట్టువలు - ; తెట్టెలు - : పల్లటీలు - ; వెనఁకువలు - ; వఱువట్లు - ; మిఱుమిట్లు - ;

iii. ధాతువులపై : అందు - ; అచ్చు - ; అడలు - ; అడుగు - ; అలము - ; అ - గుబ్బు - ; ఆడు - ; ఇముడు - ; ఉంచు - ; ఉరలు - ; ఎదురు - ; ఏలు - ; ఒంటు - ; ఒత్తు - ; ఒనవెట్టు - ; ఒప్పు - ; కూరు - ; క్రేఁటు - ; గదుము - ; గిలుబు - ; చుట్టు - ; తగులు - ; తారు - ; తాళు - ; తెఱ - ('తెఱచు' లోని చు - లోపము) ; తేఱు - ; తొట్టు - ; తోలు - ; దాఁగు - (- గు - లోపము) ; దాఁటు - ; దా - ; నడుము కట్టు - ; నాటు - ; నిండు - ; నిలుచు - ; నొచ్చు - ; పండు - ; పెంచు - ; పెట్టు - ; పొదలు - ; బల - ('బలయు'లో యు - లోపము) ; బాఁదు - ; బావు - ; ముసలు - ; ముంచు - ; ముద్దుపెట్టు - ; ముసురు - ; మూరు -; వాడు - ; వీడు - ; వేఁడు.

iv. క్త్వార్థములపై: ఆఁచి - ; ఆడిపోసి - ; ఎత్తి - ; త్రిప్పి - ; పుంజి - ; పొట్టపోసి.

v. విభక్తిరూపముపై: వెనఁగొను.

vi. అవ్యయములపై: ఊఁ (- ; కడు - ; డీ - ; దీ - ; పరి -; పఱి - ; మును - ; మొఱ - ; మే - ; మేలు - ; మై - ; లోఁ - ; సమ.

61. కొలుపు.

విశేష్యములపై: కై - ; పురి.

బహువచన రూపములపై: గుండ్రలు.

ధాతువుపై: వీడు.

ఉపసర్గ ప్రతిరూపములపై: మేలు -; సమ.

62. క్రమ్ము,

అవ్యయముపై: అఱు - ; నిట్ట.

63. క్రుచ్చు.

విశేష్యములపై: పేరు - ; వాక్.

64. చను.

విశేష్యములపై: కడ - ; తని.
విశేషణములపై: నిడు.
ఉపసర్గ ప్రతిరూపములపై: పిఱు.

65. చరించు.

విశేష్యములపై: ప్రహరి.

66. చఱచు.

విశేష్యములపై: బూది - ; వా -; వెఱ.
అవ్యయములపై: వెను.

67. చల్లు.

విశేష్యములపై: వెద - ; వెనుక.

68. చిందు.

విశేష్యములపై: వెద.

69. చీరు.

బహువచనరూపముపై: చట్టలు.

70. చుట్టు.

విశేష్యములపై: తరి - ; ప్రహరి - ; వల.

71. చూచు.

విశేష్యములపై: ఎదురు - ; పొడ - ; మూ - ; సరి.
తుమున్నర్థకములపై: చావ ఁ - ; తెగ ఁ - ; పాఱ ఁ.

72. చూపు.

విశేష్యములపై: తల - ; పొడ - ; ములు.

73. చెడు.

విశేష్యములపై: మొక్క-; రూపు.

74. చెండు.

విశేష్యములపై: మ్రాను.

75. చేయు.

విశేష్యముపై: అనువు - ; అప్పన - ; అఱవఱ - ; ఆవటము - ; ఆస - ; ఇయ్యా - ; ఉజ్జన - ; ఉద్దియ - ; ఎన్నిక - ; ఎఱుక - ; ఐదుపది - ; ఒప్పన - ; ఓటు - ; కట్టడ - ; కవి - ('కవియు' నుండి వి.) ; కాఁడు - ; కై - ; క్రేడి - ; క్రేణి - ; గిలుబు - ; చిందఱవందఱ - ; చిందఱ - ; చిందువాఁదు - ; చికిలి - ; చక్కు - ; చబుకు - ; చలువ - ; చల్ల - ; చౌక - ; జోక - ; తచ్చన - ; తలవట - ; తరితీపు - ; తఱటు - ; తొందర - ; తెలుపుడు - ; త్రోపు - ; దయ - ; దరువు - ; దాడి - ; నుఱుము - ; నేటు - ; పప్పు - ; పిరువీఁకు - ; పూజె - ; పెండిలి - ; పొడి - ; పొదుగు - ; ప్రోది - ; బాగు - ; బగళంబు - ; బారు - ; బో - ('భోజనము' నకు వికృతి -) ; మంబరము - ; మొట్టు - ; లాఁత - ; లెక్క - ; వాకబు - హిం - ; వాపసు - హిం - ; విజయం - ; విరిపోటు.

ii. బహువచన రూపముపై : పౌఁజులు.

iii. అవ్యయముపై : చక్కఁ-; ములుకఁ-; విచ్-(విచ్చేయు) ; వేం - ; వేడుక - ; సంతన - ; సడ్డ - : సదమదము - ; సరకు - ; సరి - ; సవరణ - ; సవరింత - ; సుద్ది.

76. చొచ్చు.

విశేష్యములపై: డొంకారము - ; తొఱఁగు - ; నడు ('నడుమ' కు రూ.)

77. జాఱు.

విశేష్యములపై: కై.

78. తన్ను.

విశేష్యములపై : వెను - ; వెన్ను.

79. తప్పు.

విశేష్యములపై : తలము - ; మొగ - ; మొన.

80. తవులు.

విశేష్యములపై : చే - ; వెను - ; సందు.

81. తాఁకు.

విశేష్యములపై : ఎడ - ; సరి - ;

82. తాఱు.

విశేష్యములపై ; కోడు - ;

83. తిరుగు.

విశేష్యములపై : గుడి - ; చిమ్మ - ; ప్రహరి - ; బ్రమరి - మొగ - ;

84. తిప్పుచు.

ఉపసర్గ ప్రతిరూపములపై : పిఱు-.

85. తివియు.

ఉపసర్గ ప్రతిరూపములపై : పిఱు.

86. తీయు.

విశేష్యములపై : ఎడ - : ఓరు - ; కుచ్చె - ; వలన - ; వెనుక - ; వెను - , తుమున్నర్థకములపై ; దిగఁ - ; సాగ - ;
ఉపసర్గ ప్రతిరూపములపై : పిఱు-.

87. తీరు.

బహువచనరూపముపై : పోఁజులు-.

88. తీరుచు.

బహువచన రూపముపై : పోఁజులు-;

89. తుడుచు.

తుమున్నర్థకముపై': దిగఁ;

90. తూఁగు.

ఉపసర్గప్రతిరూపముపై :—సరి-;

91. తూలు.

బహువచనరూపముపై : తుప్పలు-;

92. తెగు.

విశేష్యములపై : ఎడ - ; కడ - ; పగ-;

93 తెంచు.

ఈధాతువు చేరునప్పుడు కొన్నిధాతువుల తుదివర్ణము లోపించును. ధాతువులపై : అగు - ; అడరు - ; అరుగు - ; అరు - : ఎత్తు - .

ఏఁగు - ; కప్పు - ; కవియు - ; క్రమ్ము - ; చను - ; చొచ్చు - ; చొత్తెంచు) ; తలకొను - ; నడ - (నడచు) ; నిగుడు - ; నెగయు - ; పఱ-; పఱచు) ; పాఱు - ; పొడ - (పొడుచు) ; పోవు - ; ప్రాఁకు - ; మొల -. మొలచు) : మ్రాలు - ; వాడు - ; వీచు - (వీతెంచు).

94. తెచ్చు.

క్త్వార్థకముపై: తొడి - ; త్రోడి-;

95. తేఱు.

విశేష్యములపై : కడ - ; గడి- ; గురువు - ; పచ్చి - ; బయలు-; మ్రాను - ;

96. తేలు.

విభక్తిరూపముపై : తెప్పలఁ;

97. తొట్టు.

విశేష్యములపై : ఎక - (ఏగు) నకు కృద్రూపము క్రే - (క్రేవ కు రూ.)

98. తోఁగు.

విభక్తిరూపముపై : తొప్పఁ-.

99. తోలు.

తుమున్నర్థకముపై : పాఱఁ-;

100. త్రవ్వు.

విశేష్యములపై : కాలు-;

101. త్రావు.

తుమున్నర్థకముపై : ది (డి) గ (గ్గ)ఁ-;

102. త్రిప్పు.

విశేష్యములపై : బడి-;

103. త్రెచ్చు.

విశేష్యములపై : ఎడ-;

104. త్రొక్కు.

విశేష్యములపై : చిందు - ; వెనుక-;

తుమున్నర్థకముపై : విడఁ;

105. త్రోయు.

విశేష్యములపై : గుడి-;

106. దాటు.

విశేష్యములపై : జవ-.

బహువచనరూపములపై : క్రేళ్లు- ; పల్లటీల్;

తుమున్నర్థకములపై : డిగ్గన్-;

107. దిగు.

విశేష్యములపై : పాళెంబు-;

108. నిలుచు.

విశేష్యములపై : పాదు-;

అవ్యయములపై : నిట్ట- ; నిట్టక-.

109. సీలుగు.

ఉపసర్గ ప్రతిరూపములపై : నిట్ట-,

110. పంచు.

విశేష్యముపై ; పని-.

111. పట్టు.

విశేష్యములపై : అడ్డ- ; ఎద్దు- ; కను- ; కోఁత- ; చెట్ట- ; చెద- ; చెమట- ; చెఱ- ; చే- ; చల- (చలము) ; చూం- (చూపు); జన్నియ- ; తరి- ; దిమ్మ- ; బూజు- ; ముట్టుకోలు- ; లగ్గ- ; సూడు-;

విభక్తిరూపములపై : పగఁ-.

క్త్వార్థకముపై : కని-.

తుమున్నర్థకములపై : ఉక్క- ; కాఁ- ; కానఁ- ; తూఱుపాఱఁ-; రాఁ- ; వాగఁ.

112. పడు.

i. విశేష్యములపై: అంటు-; అంద-(అందము) ; అక్కజ-(= -ము); అక్కఱ- ; అగడు- ; అగ-(-అగ్గము); అగ్గ-(-అగ్గము); అచ్చెరు(వు)-; అచ్చు- ; అడ్డ-(= -ము) ; అడ్డి- ; అదవద- ; అనువు- ; అప్పు- ; అబ్బుర- ; అబ్ర- ; అరి- ; అఱిముఱి- ; అఱుగు- ; అలమట- ; అల-(= -వు) ; ఆఁక- ; ఆకుల-(= -ము) ; ఆడిక- ; ఆతుర-(-ము) ; ఆయాస-(= -ము) ; ఆయిత-(= -ము) ; ఆయిత్త-(= -ము) ; ఆరట-(= -ము) ; ఆఱడి- ; ఆస- ; ఇంట్ర-(= -ము) ; ఇరవు- ; ఈచ- ; ఈడు- ; ఉగ్గు- ; ఉత్తల-; (= -ము) ; ఉరు-(ఉరువు) ; ఊఁచ-; ఎడ-; ఎత్తు-; ఎద-;

ఎదురు - ; ఎఱుక - ; ఏరు - ; ఏవ - ; ఒదుఁగు - ; ఒనరు - ; ఒలి - ; ఓజ - ; ఓటు - ; ఓలాను - ; కక్కస - (= - ము) ; కట్టు - ; కడమ - ; కప్పర - (= - ము) ; కరఁగు - ; కలఁత - ; కలగుండు - , కల - ('కలయు' నకు విశేష్య రూపము) ; కలవర - (= - ము) ; కలుచ - ; కల్లు - : కాంతాళ - (= -ము) ; కాడు - ; కాఱియ - ; కింకిరి - ; కిను - (కినుక) ; కీలు - ; కుంటు - ; కుక్క - ; కుతిల - ; కుదురు - ; కుప్ప - ; కుఱుచ - ; కొంగోడు - ; కొంచె - (= - ము) ; కొండల - (= - ము) ; కొట్టు - ; కొతుకు - ; కోఁత - ; కోలు ; - క్రల్ల - ; క్రిందు - ; క్రుమ్మడు - ; గగ్గోలు - ; గడిత - (= - ము) ; గడును - ; గత - (= - ము) ; గర - ; గుడును - ; గుణ - (= - ము) ; గుత్తి - ; గుది - ; గుల్ల - ; గువ్వ - కుత్తుక -; గెంటు - ; గోడి - ; గోర - ; చిక్కు - ; చిందిలి -;చిడిముడి - ; చీకాకు - ; చెట్టు - ; చెఱ - ; చెవుడు - ; చేడ్ - (= చేటు) ; చే - ; చటులు - ; చల్ల - ; చాఁపకట్టు - ; చాటు - ; చూఁకడు - ; చూలు - ; చొప్పు - (చొప్పడు) - ; జిత - (= - ము) ; జడను - ; జడ్డు - ; జత - ; జతన - ; జతను ; జబ్బు - ; జోక - ; డిందు - ; డిగ్గు - ; డిల్ల - ; డీలు - ; తక్కువ - ; తగులు - ; తటకా - ; తట్టు - ; తత్తఱ - (= - ము) ; తను - (= తనువు) ; తప్పుడు - ; తమక (= - ము) ; తల - ; తల్లడ - ; తవులు - ; తహతహ - ; తాఱుమాఱు - ; తిట్టు - ; తెమ్మ - ; తిర - (తిరము) ; తిరి - ; తిరుగుడు - ; తీఱు - ; తీలు - ; తీవర - ; (= - ము) ; తెగు - ; తొందర - ; తొక్కట - ; తెవులు - ; తేట; తెఱఁగు - ; తొర - ; తొట్రు - ; త్రొక్కట - ; త్రొక్కు - ; త్రొక్కుడు - ; త్రోపడు (త్రోవు) - ; త్రోపు - ; త్రుంగుడు - ; తోడు - ; తౌలు - ; త్రాడు - ; దండు - ; దక్కోలు - ; దిగులు - ; దీలు - ; దుఃఖ - (= - ము) ; దూఱు - ; దొరకు - ; దోరగల్లు - ; నట్టు - ; ననువు - ; నఱకుడు - ; నలఁగుడు - ; నల్ల - ; నింగి - ; నివ్వెఱ - ; నెఱి - ; పంపు - ; పట్టు - ; పదిల - (= - ము) ; పని - ; పను - ; పన్ను - ; పరము - ; పరాకు - ; పలుచ - ; పసా - పాటు - ; పాడు - ; పాయ - ; పాలు - ; పుల్ల - ; పూఁట - ; పెంటి - ; పెట్టు - ; పెనఁగు - ; పెను ; (- పెనువు) ; పేద - ; పొంక - (= - ము) ; పొందు - ;పొగడ్త - ; పొడ - ; పొనరు ; పొనుఁగు - ; పొను - ; పొర - ; పొలు - (= నాశనము * 'పొలియు' నుండి); పొల్ల -; పొల్లు-; పో-('పోవు' ధాతువునుండి *'పోవు' అనురూపముం డవలెను,)ప్రయాణ-(=-ము); ప్రాఁత-; ప్రాఁ- (ప్రాఁత) ప్రో-ప్రోవు బడలు-; బన్న - (= - ము) ; బయలు - ; బల - (= - ము) - ;

చీఱు - ; బుడి - ; బెండు - ; బెగడు - ; బెదరు - ; బేలు - ; బ్రుంగుడు-; బ్రుంగు - ; మచ్చిక - ; మట్టు - ; మనికిత - (= - ము) ; మఱు - (మఱుఁగు) ; మాఁగు - ; మాటు - ; మాఁటు - ; మాఱు - , ముందు - ; ముచ్చట - ; ముట్టు - ; ముడి - ; మునుగుడు - ; మెకమెక - ; మెరమెర-; మెలి - ; మేను - ; మైల - ; మొక్క - ; మొగ - ; (= - ము) ; మొత్తు - ; మోడు- ; మ్రాఁగన్ను - ; మ్రాను - ; మ్రింగుడు - ; మ్రోడు - ; రాటు - ; రా - (రాయి) ; లచ్చ - ; లంపట - (= - ము) ; వట్రు - ; వస - (- ము)- ; వాట - (= - ము); వాడుక - ; వాడు -; విచార - ; - (= - ము) ; విజ్జోడు - ; విడి - ('విడుచు' నుండి విశేష్యము); విడు - (విడుపు) ; వితాకు - ; వీడు - ; వీలు - ; వీసర - (= - ము) ; వెక్కస (= - ము) ; వెగడు - ; వెచ్చ - ; వెడఁగు - ; వెడఁగురు - ; వెనుక - ; వెన్ను - ; వెఱఁగు - ; వెలు - (వెలికి రూ.) ; వేగ - ; వేగిర - ; వేడుక - ; వేఱు - ; వ్రీలు - ; వ్రేఁగు - ; సంకట - (= - ము) ; సంజ - ; సంత - ; సంతస - (= - ము) ; సందసి - ; సందియ - (= - ము) ; సడలు - ; సమతు - ; సరి - , సూటి - , - సూత్ర - (= - ము) ; సెల - సాలు - ; సిగ్గు-.

ii క్త్వార్థకములపై: అడిచి-; అదిరి -; ఉట్టి-; ఉదరి-; ఉలికి -; ఎగసి-; కునికి-; మిట్టి-; మిడిసి.

iii. తుమున్నర్థకములపై : ఈడిగిలఁ-; ఉరలఁ-; ఒఱఁగఁ-; కడవఁ-; కదియఁ-; కలఁగఁ-; కలయఁ-; కాఁ-; కుదికిలఁ-; కూడఁ- ; కూర్చుండఁ-; కూల-; క్రమ్మఱ-; క్రయ్యఁ-; క్రుంగఁ-; చెదరఁ- ; చొరఁ-; డిగఁ-; తగులఁ-; తప్పులఁ-; తిరుగఁ-; తూఱఁ-; తెగఁ-; తెట్టగిలఁ-; తొట్టగిలఁ-; తేలగిలఁ-; తొట్రిలఁ- ; తొలఁ - ; దడియఁ - ; దిగఁ - ; నిండఁ - ; నిలఁ -; నిలువఁ - ; వెనఁగఁ - ; పొరలఁ - ; మగుడఁ - ; మరల - ; ముట్టఁ -, మురియఁ -; మోఁకరిల్లఁ - ; మ్రంగఁ - ; మ్రొగ్గఁ - ; మ్రొగ్గతిల్లఁ -; లోఁ- (లోఁగు) ; విరియఁ - ; విరుగ-; వెడలఁ - ; వ్రయ్యఁ - ; వ్రేలఁ - ; స్రుక్కఁ.

iv. బహువచన రూపములపై:— అలుగులఁ - ; ఆపసోపాలు.-

v. విభక్తి రూపములపై : అలుగులఁ - ; కటకటఁ - ; కడఁ - ; చక్కఁ - ; జాలిఁ - ; తడఁ - ; తోడిఁ - ; నకనకఁ - ; వాటునఁ - ; మెత్తఁ; విన్నఁ - ; నుడిఁ.

vi. ఉపసర్గ ప్రతిరూపములపై :—ఒడఁ - ; కీడు - ; పిఱు - ; పై - ; బహి - ; మేలు.

vii. అవ్యయములపై ; మును - ; వెనుఁ.

113. పఱచు.

విశేష్యములపై : ఆయ - (= - ను) ; చొప్పు - (చొప్పఱచు) ; ముట్టుకోలు - ; వెలు.

114. పాయు.

i. విశేష్యములపై : ఇండె - ; పఱియ - ; విరి - ; ప్రక్క - .

ii. విభక్తిరూపముపై : ఎడఁ - ; పెడఁ.

115. పాపు.

i. విశేష్యముపై : చలి.

ii. విభక్తిరూపములపై : ఎడఁ.

iii. బహువచనరూపముపై : చట్టలు.

116. వాఱు.

i. విశేష్యములపై : ఆవ - ; ఎఱ్ఱ - ; కందు - ; కురులు - ; కోఁచ - ; కోపు - ; గాజు - ; చాయ - ; చాలు - ; చుట్టు - ; జాఱు - ; జాలు - ; జోరు - ; తిరుగు - ; తేలు - ; తెర - ; తెలతెల - ; తెల - ; తెల్ల - ; తెలుపు - ; దిగు - ; దొడ్డు - ; నంజు - ; నెత్తురు - ; పరుపు - ; పోఁచ - ; పాయ; పీఁకె - ; పోఁగు - ; బలి - ; బీఱు - ; బుచ్చి - ; బూఁదు - ; బ్రమరి - ; మగ్గుడు - ; మూఁగుడు - ; మూఁగు - ; ముసుఁగు - ; వాడు - ; విరవిర - ; వెలరు - ; వ్రక్క - ; వ్రయ్య - ; సన్న - ; సెల - ,

ii. బహువచనరూపములపై : ఇసెఱింతలు - ; ఉగ్గులు - ; క్రేళ్లు - ; గురువులు - ; చుమ్మలు - ; తీఁగలు - ; తొఱటలు - ; నుగ్గులు - ; పగుళ్లు - ; బీఁటలు.

iii. విభక్తిరూపములపై : కలఁకఁ - ; మెత్తఁ - ; వెలుకఁ - ; వెల్లఁ - ; వెలవెలఁ - .

iv. తుమున్నర్థకములపై : ఉరలఁ - ; ఒదుగఁ - ; కలఁగఁ - ; క్రుయ్యఁ - ; చొరఁ - ; తూలఁ - తెగఁ - ; తెరల - ; తొలఁగఁ - ; పలుకఁ - ; పాయఁ - ; పులియఁ - ; ముడుగఁ - ; మూఁగఁ - ; వాడఁ - ; విరియఁ - ; పెడలఁ - .

117. పుచ్చు.

i. విశేష్యములపై : చుఱు - ; పాపట - ; పాటు - , పొరి - ; పొఱి - ; (=పొలి - పొలియు) - ; పొలియు - ; పొల్ల - ; బుగులు - ; వా - (వాయి); వెలి - ;

ii. విభక్తిరూపములపై : గీటునఁ - ; వీటిఁ - .

iii. క్త్వార్థకముపై : పులిమి - .

118. పెట్టు.

i. విశేష్యములపై : *అంకిలి -; అడబడి -; అడ్డ -; ఆశ -; ఆయాస -;* ఆయిత -; ఆరట -; ఉత్తల -; ఊఁదర -; ఎక్కు -; ఎడ -; ఎత్తు -; ఎన్నిక -; ఎస -; ఒర -; కక్కస -; కను -; కన్న -; కలగుండు -; కాటియ -; కిసు (క్కు) రు -; కుతిల -; కూ - (కూయి); కొల్ల -; గంటు -; గీ-; గాఁజు -; గోడి -; చూ-(చూపు); చొక్కు -; తడ -; తత్తఱ -; తల-; తల్లడ -; తహతహ -; తిరి -; త్రోపుడు -; తోడు -; దండడి -; దబ్బు -; దుఃఖ -; నచ్చు -; నలఁగుడు -; నులి -; పంపు -; పరువు -; పాలు -; పీఁట -; పుట -; పెట్టె -; పెన -; పొడ -; పొరలు; -పోకడ -; పోరు -; బలి -; బేలు -; మట్టు -; మభ్య -; మాఱు -; ముడి -; ముదల -; మొరి -; మొదలు -; మో - (మోపు); మ్రాను -; లంకె -; లెక్క -, లోడ -; వట్ర -; వడి -; వెచ్చ - (= -ము); వెడ్డు -; వెద -, వెరి -, వేఁగిర -; వేడి -; సంత -; సరి -;

ii. బహువచన రూపముపై : ఎక్కులు—.

iii. తుమున్నర్థకములపై : ఎండఁ -; కూడఁ -; తగులఁ -;

iv. విభక్తిరూపములపై : చక్కఁ -, జాలిఁ -; పేటనఁ -; వడిఁ -;

v క్రియపై : జేపెట్టు

vi. అవ్యయములపై . పిఱు -; బహి-.

119. పెనఁగు.

విశేష్యములపై : మల్లు—.

120. పొంగు.

సంఖ్యావాచకముపై : ముప్పొంగు = మూఁడుపొంగులు పొంగు.

121. పొడుచు.

i. విశేష్యములపై : కికురు -; కిఱుకు -; కెరలు -; గగురు -; గుఱు -; చల -; నిట్ట -; పుల -; వెల్లి -;

ii. బహువచన రూపములపై : చిజ్జిలు—.

iii. క్త్వార్థకముపై : ఎత్తి—.

iv. అవ్యయముపై : తూ—.

122. పోయు.

i. విశేష్యములపై : ఆకు -; ఆను -; ఉరి -; కుట్టు -; చెమట -; తల (- పు); పాఱు -; పోఁగు -; బార -; వాస -.

140. మిడుచు.

విశేష్యముపై : చిట్ట-.

141. మీఱు.

విశేష్యములపై : తల -; పెంపు -; మట్టు-.

142. ముట్టు.

విశేష్యములపై :
తుమున్నర్థము

వలు

మర -; మూఱ -; ఒల్ల -,
-; నిదు (ద్దు)ర-; నిలు - (నిలుపు); పాపట-;
పొర(టి) - (=పొలి)-; పొఱడు-; పొలి-; పొల్ల-; బమ్మెర-;
బాహిర-; బిత్తర-; బిమ్మిటి=; బిసి-; బీఱు-; బుగులు-;
బొందు-; బొమ్మర-; బోసి-; మిడి-; మొక్క-; మొద్దు-;
మోస-; రిత్త-; రోటు-; అంకు-; లొట్ట-; లోటు-; వంక
వమ్ము -; వలస -; వస -; వా - (వాయి); విరవిర -; విలవిల -; వీసర
వెచ్చ -; వెలవెల -; వెలవెలన -; వేఱు -; సరి -; సుడి -; సొట
సొట -; సిగ్గు -; సొమ్ము -;

ii. బహువచన రూపములపై : కుమ్మెలు -; గునగునలు -; చిల్లులు-;
చక్కిలిగింతలు -, చొక్కిళ్లు -; దింపులు -; బీటలు -.

iii. విభక్తిరూపములపై : అసిఁ -; ఈచఁ -; కడకుఁ -; తెల
తెలఁ -; మూరిఁ -; విన్నఁ -; వీటిఁ -.

iv. క్త్వార్థకములపై : ఈచుక - (= ఈచుకొని) ; ఐ - ; ఒరసి
కొని -; కొం -; కొని -; తేలి -; విడి -;

v. తుమున్నర్థకములపై: ఈడన్ -;

. ఉపసర్గ ప్రతిరూపములపై: పటీ -; పిఱు -.

vii. అవ్యయముపై: ఒల్లఁ -.

124 ప్రాము.

విశేష్యములపై: కను -;

125. బిగియు.

అవ్యయములపై: బిఱ్ఱ-.

153. రేఁచు.

విశేష్యములపై : పెడ -; పెర-.

154. రేఁపు.

విశేష్యముపై : పెర-.

155. వచ్చు.

విశేష్యముపై : ఎత్తు-.

క్త్వార్థకములపై : అచ్చి -; ఐ -; కొని -; చుట్టి -; తిరిగి-.

156. వట్టు.

విశేష్యముపై : నీరు-.

157. వలయు.

విశేష్యముపై: రూపు—

133. మాయు.

విశేష్యముపై: మచ్చు-; రూపు-.

134. మారు.

విశేష్యముపై: పిలుకు- ;పొల-.

మార్చు. మారుచు.

పొర్చు కంఠ -; పొల -;

136. మా

విశేష్యముపై[redacted]లు -; పిలుకు -; పొరి -; వ్రాలు -; విసి-;

137. మాలుచు.

విశేష్యములపై : పొరి-.

138. మించు.

విశేష్యములపై : తల-.

139. మిగులు.

విశేష్యములపై : తల -; మట్టు -; వీను-.

140. మిడుచు.

విశేష్యముపై : చిట్ట-.

141. మీఱు.

విశేష్యములపై : తల - ; వెంపు - ; మట్టు-.

142. ముట్టు.

విశేష్యములపై : కడ - ; తుది - ; నీరు-.
తుమున్నర్థముపై : కూడ-.

143. ముడుఁగు.

విశేష్యముపై : ముచ్చ-.

144. ముడుచు.

విశేష్యముపై : పైఁడి-.

145. మూయు.

ఓశేష్యముపై : కను-.

146. మెఱయు.

విశేష్యముపై : బయలు-.

147. మొఱఁగు.

విశేష్యముపై : కను-.

148. మోడుచు.

విశేష్యముపై : చే-.

149. మోయు.

విశేష్యముపై : ముండ-.

150. మ్రింగు.

బహువచన రూపములపై : గుక్కలు - ; గుక్కిళ్లు-.

151. మ్రోయు.

విశేష్యముపై : ఎదురు-.

152. రేఁగు.

విశేష్యములపై : ఎస - ; చిందఱ - ; చీఁదఱ-.
క్త్వార్థకముపై : చిమ్మి-.
అవ్యయముపై : [illegible]ల-.

153. రేఁచు.

విశేష్యములపై : పెడ -; పెర-.

154. రేఁపు.

విశేష్యముపై : పెర-.

155. వచ్చు.

విశేష్యముపై : ఎత్తు-.
క్త్వార్థకములపై : అచ్చి -, ఐ -; కొని -; చుట్టి -; తిరిగి-.

156. వట్టు.

విశేష్యముపై : సీరు-.

157. వలయు.

తుమున్నర్థకముపై : కా-.

158 వాఁడు.

బహువచన రూపముపై : నులివాళ్లు-.

159. వాలు.

విశేష్యముపై : మొగ్గ-.

160. విచ్చు

విశేష్యములపై : చే -; పురి -; మొగ్గ-.

161. విడుచు.

విశేష్యముపై : జన్నియ-.
తుమున్నర్థకముపై : దిగ-

162. విను.

విశేష్యముపై : పని-.

163. విరియు.

విశేష్యములపై : విక్క-వెలి -; వెల్లి-.

164. విసరు.

విశేష్యముపై : వెలి-.

165. వీఁగు.

అవ్యయములపై : విఱ్ఱి.

166. వెడలు.

విశేష్యముపై : బయలు-.

167. వెళ్లు.

విశేష్యముపై : కడ-.

168. వేయు.

విశేష్యములపై : అసర -; ఎత్తు -; గిరాటు-; డింక -; తూనిక-; దండూరా -; పిడి -; వెన -; లొట్ట -; వడి -; విలియ -; వెనుక -; వెలి-.

బహువచన రూపముపై : గడికాళ్లు.

క్త్వార్థకములపై : ఎత్తి -; తీసి-.

తుమున్నర్థకములపై : తెగ -; తేల -; పాఱ -; మొల -; సాగ-

169. వేఱు.

ఉపసర్గ ప్రతిరూపములపై : నెఱ-.

170. వైచు.

బహువచన రూపముపై : పల్లటీల్-.

తుమున్నర్థకముపై : పాఱ-.

171. వ్రాలు.

విశేష్యముపై : కై-.

172. వ్రాలుచు.

విశేష్యముపై : కై-.

173. సాఁగు.

విశేష్యములపై : కొన -; తీఁగ-.

మూఁడవ ప్రకరణము.

ఆంధ్రలిపి—ఆంధ్రధ్వనులు.

ఆంధ్రలిపి.

భాషాచరిత్రమునకు లిపిచరిత్రముతో నంతగ సంబంధములేదు. భాషయనగ నుచ్చరింపఁబడు నర్థవంతములగు ధ్వనుల సమూహము. లిపి యాధ్వనులను దూరముగ నుండువారికిని, రహస్యముగ వానియర్థము దెలిసికొన నెంచువారికిని, కాలాంతరమున నా లిపిమూలమున నాయా ధ్వనులను పోల్చికొని వాని యర్థమును గ్రహింపనెంచువారికిని నుపయోగించుటకై యా యా భాషలను మాట్లాడు సంఘముల వారేర్పఱుచుకొను కొన్ని లిఖిత సంకేతముల సముదాయము. లిపి ధ్వనులను సంపూర్ణముగఁ దెలుపఁజాలదు. అది వానిని స్థూలముగఁ దెలుపఁజాలునే కాని, తత్తద్వాగింద్రియ స్థానములందు సరిగ నా యా ధ్వనులు పుట్టునప్పుడు గలుగు సూక్ష్మధ్వనిభేదములు దానివలన స్పష్టపడవు. భాషలయందు గలుగు మార్పుల కా యా స్థానములందు గలుగు సూక్ష్మభ్రంశమే కారణము. ధ్వనులు రానురాను మాఱుచుండ, లిపియంత శీఘ్రముగ మాఱకుండుటచేఁ గొంతకాలమున కేలిఖితాక్షర మే ధ్వనికి గుఱుతుగఁ బూర్వు లుపయోగించికొనిరో తెలిసికొనుట కష్టమగు చుండును. కాని, యాంధ్రమువంటి భాషలలో వ్రాఁతక్రమము సాధారణముగ ధ్వనుల ననుసరించుచుండుటచే నంతటిచిక్కులు కలుగకుండును. 'లచ్చన్న' అని వ్రాయునప్పుడు 'లత్సంన్న' యనియు, 'జ్ఞానము' నకు 'గ్నాన' మనియుఁ బండితులు కానివారు వ్రాయుచుందురు. వారివ్రాఁత యుచ్చారణము ననుసరించియున్నదని చెప్పవలయును. ఆంధ్రలిపియందు దంత్యతాలవ్య 'చ, జ' లకు ప్రత్యేకసంజ్ఞలు లేకపోవుటచే సాధారణు లుచ్చారణము ననుసరించియే వానిని వ్రాసికొందురు. శాసనములలో నచ్చటచ్చట నిట్టి వర్ణక్రమము కానవగును.

ఈ గ్రంథమునం దాంధ్రలిపి చరిత్ర మనావశ్యకమైనను దానిని సంగ్రహముగ నీక్రింది పట్టికమూలమున దెలుపు టుచితము కాకపోదు. మొదటి పటమునుబట్టి భారతీయ భాషాలిపులన్నియు నేరీతిగ నాదిమార్యలిపినుండి వికారము నొందినవో వానివలనఁ దెలిసికొనవచ్చును. రెండవ పటమున దాక్షిణాత్యలిపుల వంశక్రమము తెలుపఁబడియున్నది.—

రెండవ పటము.
దాక్షిణాత్యలిపులు.



185-వ పుట కెదురుగ.

నాలుగవ పటము.

నందంపూడి శాసనము : 11-వ శతాబ్దము.

నన్నయ రచితము : నారాయణభట్టున కిచ్చినది.





అయిదవ పటము.

నన్నయభారతము : మొదటి పద్యములు (11-వ శతాబ్దపు లిపిలో వ్రాయఁబడినవి.)



కాకతి గణపతిదేవుని తామ్రశాసనముల ఒక రేకు.



ఏడవ పటము.

అన్న వేమా రెడ్డి వనపల్లి తామ్ర శాసనములోని యొక రేకు.



ఈప్రక్క 3-వ పటమునం దాంధ్రాక్షరము లెట్లు రానురాను వికాసము నొందినవో చూపఁబడినది.

నాల్గవపటము రాజరాజ నరేంద్రుని నందంపూడి శాసనములోని యొక రేకునకుఁ బ్రతిబింబము. అందలి వ్రాఁత ప్రత్యేకముగ నిప్పటి యచ్చు లిపిలో వ్రాయఁబడినది (క్రీ. శ. ౯౭౬).

అయిదవపటము నన్నయభట్టరచిత భారతాదిపర్వపీఠికలోని మొదటి మైదుపద్యములు నాతనినాఁటి లిపిలో నెట్లు వ్రాసియుందురో యానాఁటి శాసనాక్షరముల యాధారమున నూహించి నేను వ్రాసినది.

ఆఱవపటము తిక్కన కాలమునాఁటి కాకతి గణపతిదేవుని తామ్ర శాసనములోని యొక రేకునకుఁ బ్రతిబింబము (శా. శ. ౧౧౭౩).

ఏడవపటము అన్నవేమారెడ్డి వనపల్లి తామ్రశాసనములోని యొక రేకునకు ప్రతిబింబము (శా. శ ౧౩౦౦).

పై పటముల మూలమున నాంధ్రలిపి నానాఁటికి నెట్లు మాఱుచు వచ్చినదో తెలియనగును. తాటియాకులపై గంటముతో వ్రాయు నాచారము మూలమున రానురాను చదరముగనుండు తెనుఁగక్షరములు గుండ్రముగఁ బరిణమించినవి అవి యచ్చువచ్చిన నాఁటివరకు మాఱుచునే యుండినవి. అచ్చువచ్చిన తరువాతఁగూడ వానియందు మార్పులు కలుగకపోలేదు. క్రీ. శ 1801 సంవత్సరపు ప్రాంతమున నచ్చుపడిన తెనుఁగు పుస్తకములను నేఁటి యచ్చుపుస్తకములతోఁ బోల్చిచూచిన నీ విషయము స్పష్టము కాఁగలదు తాటియాకులమీఁది లిపికిని, అచ్చులిపికిని జాల వ్యత్యాసము గలదు. చే, జే, లపై ౨ అను గుఱుతు క్రొత్తగా నచ్చులో కలిగినది. వెలుపల గిలుకరించు నాచార మచ్చుగ్రంథములనుబట్టి యంతరించినది. 'ఁ' అను నర్ధానుస్వార చిహ్నమొకటి క్రొత్తగాఁ జేరినది. సున్నపై వచ్చు హల్లునకు ద్విత్వము చేయుపద్ధతి పోయినది. ద్విత్వాక్షరము వెలుపల గిలుకరించుట యిప్పుడు భ్రష్టమయినది. గొలుసు కత్తుగ వ్రాయుట యిప్పటి విద్యార్థులయందంతగఁ గానరాదు.

ఆంధ్రలిపి సంస్కారము.

ఆంధ్రలిపి చాలకష్టమైనదనియు, భారతీయ లిపులలో దానియం దెక్కువ చిక్కులున్నవనియు, వేగము, వ్యవహారానుకూలత, క్షిప్తత నపేక్షించు నేఁటి నాగరక ప్రపంచమున కది పనికిరాదనియు, దానిని ప్రస్తుతావశ్యకతల ననుసరించి సంస్కరించుకొన్నచో ననేక లాభములు గలుగఁ గలవనియు నిప్పుడొకయభిప్రాయము బయలువెడలినది. ఆంధ్రలిపిలో నిప్పు

డచ్చుఁ గూటమునందు 509 యక్షరములకు సంబంధించినవి. 10 యింగ్లీషంకెలు, 10 తెనుఁగంకెలు, 14 విరామచిహ్నములు, 5 ఇతర చిహ్నములు, రెండు కొటేషనుమార్కులు, 3 లీడర్లు, 8 అధో నిర్దేశకచిహ్నములు, మఱి 22 అనావశ్యక సంయుక్తాక్షరములు—మొత్తము 583 ప్రత్యేక సీసకాక్షరము లున్నవి. ఇందుమూలమునఁ దెనుఁగున నచ్చుకేసు మిక్కిలి యెత్తు, పొడవు, వెడల్పు గలిగియుండుటచే నచ్చుఁ గూర్చువాఁ డెల్లప్పుడును నిలువబడి, యిటునటు దిరుగుచు, మీఁది కెగురుచుఁగూడుచు నెంతో శ్రమపడవలసి వచ్చుచున్నది. ఇందువలన అచ్చు, కాగితములు, కూలి, మొదలగు వానిపై వ్యయ మెక్కువ యగుచున్నది. ఈ యసౌకర్యములు లేకుండిన నాంధ్ర గ్రంథ ప్రకటనము సులభమై విద్యావ్యాప్తికి మార్గ మేర్పడఁగలదు. ఇట్లే, తెనుఁగునకును గొన్ని భాషలకువలె టైపు-రైటింగు సౌకర్యముకలిగి, వర్తకమున నెంతో సహాయకారి కాఁగలదు. ఇంతటి లాభములతోఁగూడిన యాంధ్రలిపి సంస్కారమునుగూర్చి యాలోచింపకుండుట మంచిదికాదు.

ఆంధ్రలిపి సంస్కారమునకుఁ బూనక పూర్వము దానియందు గల లోపము లెవ్వియో విచారింపవలసియున్నది.

అక్షరములన్నియు నేదియో యొకపద్ధతిపై నేర్పడకుండుట.

1. క, గ, చ, ఛ, ఝ, ఙ, డ, ఢ, త, థ, ద, ధ, న, భ, మ, య, ర, వ, శ, హ, ళ, క్ష—వీనిలోఁ దలకట్టులక్షరము తలను తగిలియున్నవి.

2. ఘ, ప, ఫ, ష, స—వీనిలోఁ దలకట్టు లక్షరములనుండి వేర్పడి యున్నవి.

3. ఖ, జ, ట, ణ, బ, ల—వీనికిఁ దలకట్టులేదు.

4. ఐ, ఙ, ఞ—ఇవి ఒ, ఇ, లకు +, ◡, చిహ్నములఁ జేర్చుటవలనఁ గలిగినవి.

5. ట - ఇది ఉ కడుపులోని యడ్డుగీఁతను తీసివేయుటవలనఁ గలిగినది.

6. ఛ, ఢ, ధ, ఫ—ఈ యొత్తక్షరములు వాని సాధురూపముల ప్రక్కలిలో నొత్తుచిహ్నమును చేర్చుటవలనఁ గలిగినది.

7. ఖ, ఘ, ఝ, ర, థ—వీనికిని వీని సాధురూపములకును బోలిక లేదు.

8. భ—దీనిసాధు రూపమగు 'బ' కు తలకట్టులేదు ; దానికి ఒత్తు చేర్చు నప్పుడు తలకట్టును దగిలించవలెను.

9. ం, ర, ఠ, ఈ, ఝ, యు ; అ, ఆ, ఐ ; ఇ, ఞ ; ట, ఉ, ఊ ; ఌ, ౡ ; ఎ, ఏ, ఐ, ప, ఫ, ఘ, మ, వ, హ, ష ; ఒ, ఓ, ఔ, జ, ఙ, బ, భ, ఋ, ౠ, చ, ఛ ; ద, ధ, థ, డ, ఢ, ఖ, శ, ళ, స, న ;—ఈ వర్గములం

దలి యక్షరములు క్రమముగ నొక్కటే మూలరూపమునుండి యేర్పడినవి. కాని, రూపసామ్యమునుబట్టి యుచ్చారణ సామ్యము స్ఫురించదు.

10. అ, ఉ, ఋ, ఌ, ఎ, ఒ, లనుండియే వానిదీర్ఘము లేర్పడినవి; కాని, 'ఇ' నుండి 'ఈ' కలుగలేదు

11. వ్రాతలో 'క' కు కన్నడమునందలి 'క' వంటి మఱియొక రూపము కూడ వ్యవహారమున నిలిచినది.

ii. గుణింతము.

(అ) అచ్చులు

1. క, గ, ఘ ,చ, ఛ, ఝ, ఠ, డ, ఢ, త, థ, ద, ధ, న, ప, ఫ, భ, ర, వ, శ, ష, స, ళ—వీనికి, గుడి, గుడిదీర్ఘము, ఎత్వ, ఏత్వ, ఒత్వ, ఓత్వ, ఔత్వములు చేరునప్పుడు, తలకట్టుతొలఁగి యా స్థానమున నే యాయాచిహ్నములు నిలుచును. ఉ, ఊ, ఋ, ౠ, ఌ, లు చేరునప్పుడు తలకట్టు కూడ నిలుచును.

2. ఈ, ఊ, ప, ఫ, ష, స, లకు దీర్ఘమాయక్షరముల మధ్యముగఁ బోవును.

3 క, గ, చ, ఛ, ద, డ, ఢ, త, థ, ద, ధ, న, భ, ర, వ, శ, ళ— వీనికి దీర్ఘమిచ్చునప్పుడు తలకట్టుపోయి, దానిస్థానమున నే దీర్ఘచిహ్నముపై చేరును.

4. న, ణ లకు దీర్ఘము ఇ, ఈ, ఎ, ఏ, ఒ, ఓ, ఔ, లవలెఁ దలపైఁ గుడిప్రక్కఁ బ్రత్యేకముగఁ జేరును.

5. బ, ల - ల దీర్ఘము తలపై కుడిప్రక్క నక్షరమునకుఁ గలసిచేరును.

6. బ, ల, శ, ళ—వీని గుడిచిహ్నము తల కుడివైపున నక్షరము లోనికి పోవును.

7. 'ట' కుఁదలపై నచ్చులు చేరునప్పుడు పై నిలుపుగీఁత తొలఁగి పోవును.

8. మ, య, ఘ, జ, ఝ, ట, బ—వీనికి దీర్ఘ మక్షరముతుట్ట తుదను చేరును.

9. 'య' కుగుడి ప్రత్యేకముగ నీయ నక్కఱలేదు. తలకట్టును దొలఁగించినఁ జాలును. 'యి' కి తుట్టతుదను 'ఆ' త్వసంజ్ఞ చేరుటచే 'ఈ' త్వమేర్పడును.

10. ప, ఫ, వ ల కుత్వము పొక్కిలిలోఁ జేరును ; తక్కినహల్లులకుఁ బ్రక్కను జేరును.

11. చేతివ్రాఁతలో 'ఒ' త్వము తలకట్టుస్థానమున ౧ అను ఒత్వ సంజ్ఞను జేర్చియు, ఏత్వఉత్వములను జేర్చియు రెండు రీతులుగఁ గలుగు చున్నది. అ + ఉ = ఒ కాని, ఎ + ఉలు 'ఒ' కానేరదు. కావున వీనిలోని రెండవ రూపములు విచిత్రములైనవి.

12. హకారముపై నచ్చులుగుణింతమునఁ జేరునప్పుడు తలకట్టుస్థానమున నాయాచిహ్నములఁ జేర్చి యొకవిధముగను, తలకట్టును నిలిపి యడ్డగడియు తుదిని జేర్చి మఱియొకవిధముగను రూపములేర్పడును.—ఇది హకారముపై నచ్చులు చేరువిధము.

13. ఘ, ఝ, లకు ఒ, ఓ, లు చేరునప్పుడు మూఁడేసి రూపములు:

i. తలకట్టు స్థానమునఁ జేర్చి ;

ii. తలకట్టును నిలిపి అక్షరము తుదికొమ్ముపైఁ జేర్చి,

iii. తలకట్టును తొలఁగించి, ఎత్వ ఉత్వ సంజ్ఞలు చేర్చి.

14. మ, య, ల పై ఒ, ఓలు చేరునప్పుడు తలకట్టుస్థానమునఁ జేర్చి; మొ, యొ, మో, యో, అని యగును. ఒత్వము చేరునప్పు డెత్వ ఉత్వము లును, ఓత్వము చేరునప్పు డెత్వ, ఆత్వములును నీ యక్షరములపైఁ జేరుట విశేషము.

15. ఐత్వము హల్లునకు సగముపైని, సగము క్రిందను జేరును.

(ఆ) హల్లులు.

1. కప్పు, ఉప్పాడ, కుప్పి, శ్రీ, గ్రుడ్డి, క్రూర, క్రేప, మ్రోగు, అమ్ము, గుర్తు, కన్ను, మొదలగు వానిలోని సంయుక్తాక్షరములందచ్చులు క్రింది హల్లుతోఁ జేరవలసియున్నను మీఁది హల్లుతోఁ జేరియున్నవి ; కప్పు, కొవ్వు మొదలగు పదములలోని సంయుక్తాక్షరములలో నుచ్చారణము నను సరించి క్రిందిహల్లులతోడనే చేరియున్నవి.

2. అత్థిన్ - అని వ్రాయుట ప్రాచీనలేఖన క్రమము ; అర్థిన్ యనుట మధ్యయుగము నాఁటిది ; అర్థి యనివ్రాయుట నేఁటి యచ్చు యుగమున నేర్పడినది. ఉచ్చారణమును బట్టి మూఁడును సరియైన రూపములు కావు. వరుసగ వాని యుచ్చారణములు అతిథ్ ర్, అథ్ ర్, అరిథ్, అని వ్రాఁతను బట్టి తేలుచున్నది.

3. ్క, ్మ, ్న, ్ల, ్త, ్య, ్వ, ్ర, అను ఒత్తులు వాని మూలహల్లులగు క, మ, న, ల, త, య, వ, ర, లనుండి భేదించుచున్నవి తక్కినహల్లు ఒత్తులాయా హల్లుల తలకట్లను దొలగించుటచే నేర్పడుచున్నవి

4. 'దిక్షోణము'లోని 'క్ష'కును, 'లక్ష'లోని 'క్ష'ను నుచ్చారణ భేదము గలదు.

iii. ఉచ్చారణము ననుసరించి యుండని కొన్ని యక్షరములు.

1. ఐ— సంస్కృతమున అ, ఆ+ ఏ=ఐ; 'ఇ' 'ఈ' కారములకు వృద్ధి గలిగియు నైత్వ మేర్పడును. తెనుఁగున అ+ఇ= అయి=ఐ. ఆకారమును బట్టి ఐ=ఎ+ఇ. అరవ మళయాళములలో ఐ=ఎ+ఇ. తెనుఁగున 'ఐ' అనునక్షరము అరవ మళయాళ సంప్రదాయానుబోధి.

2. ఔ— సంస్కృతమున అ, ఆ+ ఓ=ఔ; 'ఉ' 'ఊ' కారములకు వృద్ధి కలిగియు నౌత్వమేర్పడును. తెనుఁగునను దక్కిన ద్రావిడ భాషలయందును అ+ఉ=అవు=ఔ.

3. ఎ— సంస్కృతమున హ్రస్వ ఎ కారము లేదు ఏ కారమున్నది; అది, అ, ఆ+ఇ,ఈల సంధివలనఁ గలుగును; 'ఇ+అ'=య్. తెనుఁగున ఇ+అ= ఇయ=ఎ (ముత్తియము, ముత్తెము, కన్నియ, కన్నె; మొ॥) ఇ+అ=య్ అను సంధి 'ముత్తియము, ముత్యము' అనునప్పుడు గలదు. ఇది యేకపద మధ్యమందే కలుగును. సంధియందు కాదు.

4. క్ష— ఇది క కార ష కార సంయోగమువలనఁ గలిగినను నా సంయుక్తాక్షరము నుచ్చారణము మాఱినది.

5. జ్ఞ— వ్రాతయం దిట్లున్నను నుచ్చారణ మందది 'గ్ఞ, గ్న, గ్నా, గ్గ, గ్గ,' లుగ వివిధ ధ్వనులతో వినఁబడుచున్నది.

6. చ'ద్ద'న్నము మొదలగు శబ్దములలోని హ్రస్వ'అ్వ' కారమునకును వచ్చాను, తాటాకు మొదలగు శబ్దములలోని దీర్ఘ 'ఆ్వ'కారమునకును దెనుఁగు లిపిలో సంజ్ఞలు లేవు.

7. ఋ, ౠ, ఌ ల యుచ్చారణమెట్టిదో తెనుఁగువారు మఱచినట్లు కానవచ్చును. కొందఱు దానిని 'రు'గను, కొందఱు 'రి'గను, సరిగ నుచ్చరించుచున్నా మనుకొనువారు అర్ధమాత్రాక 'అ' కారముతోడి 'ర్' గను నుచ్చరించుచున్నారు.

8. త్స— దీనిని 'త్ స'గా నెవ్వరు నుచ్చరించుటలేదు, దంత్య 'చ్ఛ' కారముగ దాని నుచ్చరింతురు.

9. ఫ— కారమును కేవల స్పర్శముగఁ గొందఱుచ్చరింపరు; ప్రఫుల్ల, కఫము, మొదలగుశబ్దములను గొందఱు 'ప్రఫుల్ల, కఫము,' అని యుచ్చరించుట గలదు.

10. పదమధ్యాంతములందు గల 'ము'వర్ణము కొన్ని ప్రాంతములలో ననునాసికీకృత 'వు'వర్ణముగా వినఁబడుచున్నది. చెవుఁడు, రావుఁడు, వావుఁ, పావుఁ.

11. 'ష్ణ'— వర్ణమును చదువుకొనని తెనుఁగువారును, చదువుకొనిన వారిలోఁ గొందఱును 'ష్ణ, oష్ణ, ష్ణు, ష్ణ'లుగా నుచ్చరింతురు. ప్రష్ణ(ప్రష్ణా,— oష్ణా,— ష్ణా-ష్ణా' మొదలు; ఆష్ణ(-ష్ణా,- oష్ణా,-ష్ణా)దము.

12. 'హ్వ'- వర్ణమును, కొందఱు 'హ్వ'గను, గొందఱు 'వ్వ'గను నుచ్చరింతురు: గహ్వ (-హ్వ-గవ్వ)రము.

13. 'హ్మ'- దీనిని 'హ్మ', 'మ్మ'లుగా నుచ్చరించుట గలదు: బ్రాహ్మ (-హ్మ,- మ్మ)ణుఁడు.

14. 'సీ' వర్ణమును గొందఱు 'శీ'గ వ్రాయుదురు: సీతారామయ్య.

15. పూర్ణానుస్వారముపై వచ్చు హల్లునకుఁ గొందఱు ద్విత్వమిచ్చెదరు; కొందఱీయరు: అనంతరావు, అనంత్తరావు

పై వివరించిన దానిని బట్టి యాంధ్రలిపి యన్ని కాలములందును నొకటే రూపముఁగలిగి యుండలేదనియు, నందలివర్ణము లన్నియెడలను నాయా ధ్వనులను సరిగ నిరూపింపకున్నవనియు, లిపి యొక్క తెన్నున లేకుండుటచే దానిని నేర్చికొనుట చాలఁ గష్ట సాధ్యమనియు, నందు మూలమున విద్యావ్యాప్తి కాటంకము గలుగుచున్నదనియు, దానివలన వ్యవహార సౌకర్యము సంపూర్ణముగఁ జేకూరకున్నదనియుఁ గొందఱనవచ్చును. సంస్కార ప్రియులును, వ్యవహారమే ముఖ్యమని తలంచువారును దానిని సంస్కరింపఁ బ్రయత్నింపవచ్చును. సంస్కార ప్రియులకును, సంస్కార విముఖులకును వారివారి దృష్టులలో భేదముండుటఁ బట్టి వారిరువురికిని సామరస్యమును గుదుర్చుట కష్టము. ఒకరికి లిపి యొక సాధనము మాత్రము, ఆ సాధనము వ్యవహారమున కెంత బాగుగ నుపయోగించిన నంతమేలని వారియభిప్రాయము. రెండవవారి కది పూర్వులు తమకొఱకు దాచిపెట్టిన యందముల రాశి; వ్రాతయనున దొకకళ. మనోహరములగు నూహలను దాచుటకు మనోహరములగు నక్షరపు బరణులు గావలెను. తెనుఁగక్షరములు ముక్తాఫలములవలె గుండ్రముగ నుండవలెనని వారి యభిప్రాయము. అవి యెల్లప్పుడును గుండ్రముగాలేవని శాసన పరిశోధకులు దెలిపిన, వారునమ్మరు; నమ్మినను చక్కఁబడినదానిని దిరుగ నేల పాడుచేయ

వలెనని వారి ప్రశ్న. బియ్యపుగింజపై సీసపద్యమును చిత్రించుట, భగవద్గీతాధ్యాయములను సన్నని తాటియాకులపై వ్రాసి, పూసలుకట్టి, జపమాలగ నేర్పఱచుట, మొదలగు రీతుల వ్రాత నుపయోగించినవారు, తెనుఁగువర్ణములను సంస్కరింపనెంచుట హాస్యాస్పదముగ గణింపకమానరు. గుండ్రని యక్షరములను వ్రాయుట ఎక్కువశ్రమ, యెక్కువ కాలహరణము, అను మొదలగు నసౌకర్యములు వారిదృష్టిలోనంత యెక్కువయైనవి కావు ఈరెండు దృష్టులకును వైరము వ్రాత విషయముననే కాక సర్వ విషయములందును గలదు. ఈ పోరాటములో వ్యవహారదృష్టికి విజయము కలుగుననుటకు సందియము లేదు. లోకములో నందఱును గళాప్రియులును బండితులును గాఁజాలరు. వారికీవివాదముతో నంతగఁ బనిలేదు వ్యవహారమున నేదిమిక్కిలి యుపయోగకరమో వారు దానినే యనుసరింతురు పండితులును గొన్నాళ్లకు వారి దారినే పట్టుదురు. వెలుపల గిలుకరించుట యిప్పుడు చాలమట్టుకు అంతరించినది. ఎన్నఁడును భాషలోలేని యరసున్నకు 'ఁ' అను గురుతేర్పడినది. ఇట్టివన్నియో 'యుక్తివల గలిగినమార్పులే పండితుల కాదరణపాత్రములైనవి. దంత్య చ, జ, లపై రెండంకె నుంచకుండినఁ గోపించువారెందఱో కలరు ఈమార్పు చాల నవీనమైనదైనను వారి దృష్టికది యుచ్చారణభేదమును దెలుపుటకుఁ జాలనావశ్యకము; కావున వారు దానిని పరిగ్రహించినారు; ఆగుఱుతు ప్రాచీనమైనదని వారు తలంచుటమాత్రమే వింత

ఆంధ్రలిపి సంస్కార మెట్లు జరుగవలెనను ప్రశ్నముతో నాంధ్రభాషా చరిత్రమునకుఁ బనిలేదు కలిగినమార్పులను గుర్తించుటయు ,నున్న స్థితిని నిరూపించుటయునే దానిపని.

II

ఆంధ్రధ్వనులు.

సంస్కృతభాషకు వర్ణములేఁబది. అందచ్చులు అ, ఆ, ఇ, ఈ, ఉ ఊ, ఋ, ౠ, ఌ, ౡ, ఏ, ఐ, ఓ, ఔ, ం, ః, అని పదునాఱు వీనిలో ౡకారము లేదని పాణినిమతము. ᳵక (జిహ్వామూలీయము), ᳶప (ఉపధ్మానీయము) లచ్చులలోఁ జేరవలెనని కొందఱిమతము. హల్లులు క, ఖ, గ, ఘ, ఙ, చ, ఛ, జ, ఝ, ఞ, ట, ఠ, డ, ఢ, ణ, త, థ, ద, ధ, న, ప, ఫ, బ, భ, మ, య, ర, ల, వ, శ, ష, స, హ, ళ,—అని ముప్పదినాలుగు. వీనిలో

* భాషధ్వని మూలకము. అర్థవంతములైన ధ్వనులే భాష. కాని వైయాకరణులాయా ధ్వనులను వర్ణములనుచున్నారు 'వర్ణ' సంజ్ఞ లిఖితాక్షరమునకు మాత్రము చెల్లినను పూర్వమర్యాద ననుసరించి యాసంజ్ఞయు గ్రహింపఁబడినది.

'ళ' కారము సంస్కృతమున లేదని యొకమతము. సంయుక్తాక్షరమగు 'క్ష' కారము సంయుక్తవర్ణముగా వినఁబడక పోవుటచే దానిని ప్రత్యేకవర్ణముగఁ గొందఱు పరిగణించిరి.

ప్రాకృతమునకు వర్ణములేఁబది ; అందచ్చులు : అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ, ఋ, ఎ, ఏ, ఐ, ఒ, ఓ, ఔ, ం ః, * అని పదునైదు. హల్లులు : క, ఖ, గ, ఘ, ఙ; చ, ౘ, ఛ, జ, ౙ, ఝ, ఞ, ట, ఠ, డ, ఢ, ణ, త, థ, ద, ధ, న; ప, ఫ, బ, భ, మ; య, ర, ల, వ, శ, ష, స, హ, ళ.—అని ముప్పదియైదు.

ప్రాకృత వర్ణసంఖ్యావిషయమున ననేకు లనేకవిధములుగ నభిప్రాయపడియున్నారు. ఆంధ్రశబ్దచింతామణికారునిమతమునఁ బ్రాకృతమునకు వర్ణములు నలువదిమాత్రము. ఈ మతమునే నేఁటివఱకు నాంధ్రవైయాకరణు లవలంబించియున్నారు. కాని, యీ సంఖ్య మహారాష్ట్రీప్రాకృతమునకు మాత్రము చెల్లునేమో. మహారాష్ట్రీప్రాకృత మొక్కదానికే ప్రాకృతమను సంజ్ఞ చెల్లదు. ప్రాకృతములు, మహారాష్ట్రీ, శౌరసేని, మాగధి, పైశాచి, చూళికాపైశాచి, అపభ్రంశము, అని యాఱుగలవని సాధారణాభిప్రాయము. కాని, యిది సరికాదు. ఈ యాఱును నిటీవలి ప్రాకృత కావ్యములందును, ప్రాకృత లక్షణగ్రంథములందును జేర్కొనఁబడిన ముఖ్య ప్రాకృతములు. కావ్యములలో నుపయోగింపఁబడు మహారాష్ట్రీ, శౌరసేనీ, మాగధీ భాషలలో జైనులు తమగ్రంథములందు వాడినభాషలు సాధారణ భాషలకు విలక్షణముగనుండి జైనమహారాష్ట్రీ, జైనశౌరసేనీ, ఽర్ధమాగధీ సంజ్ఞల నందియున్నవి. పాలిభాష యర్ధమాగధీ భాషాభేదమని కొందఱును, పైశాచీ భాషాభేదమని కొందఱును దలంచుచున్నారు. ఇవియేకాక ప్రాచ్యా, అవంతీ, బాహ్లీకీ, శాకారీ, ఢాక్కీ, చాండాలీ, శాబరీ, ఆభీరికీ, సాక్కీ, నాగర, ఉపనాగర, వ్రాచడ, దాక్షిణాత్య, ద్రావిడాది ప్రాకృతము లెన్నియో యాయా లక్షణగ్రంథములలో స్మరింపఁబడినవి. ఇవి యాయా ప్రధాన ప్రాకృతములకుఁ జేర్పఁబడి వానివాని వికారములుగఁ దెలుపఁబడియున్నవి. అపభ్రంశభాషయనున దొక్కటే కాదు. ప్రధాన ప్రాకృతములలో నొక్కొక్కదానికిని గొన్ని యపభ్రంశము లున్నవి. అట్లే పైశాచీభాషయందు పదునొకండు భేదములను రామతర్కవాగీశుఁడు తన 'ప్రాకృతకల్పతరు' వను లక్షణగ్రంథమందును, లక్ష్మీధరాదులు తమతమ ప్రాకృత వ్యాకరణములందు మఱి

* ప్రాకృతవర్ణములలోఁ జిన్నయసూరి విసర్గమును జేర్చినాఁడు ; అది పాలిభాషలో మాత్రము జిహ్వామూలీయముగఁ గానవచ్చుచున్నది. 'ఞ' విడచినాఁడు ; ఇది సరికాదు.

కొన్ని భేదములను దెలిపియున్నారు. ఈ ప్రాకృతము లన్నిటిలోఁ గల వర్ణ సమూహము నెంచినచోఁ బై వివరించిన ట్లేఁబది వర్ణము లేర్పడును వానిలో వివాదముఁనందున్న వర్ణములకుఁ గ్రమముగ నుదాహరణము లీక్రిందఁ జూపఁ బడినవి.

ఋ : అపభ్రంశము : తృణు = తృణమ్ (హేమచంద్రుఁడు 4, 329; నమిసాధు); సుకృదు (హేమచంద్రుఁడు 4, 329) సుకృదం (క్రమదీశ్వరుఁడు 5, 16) = సుకృతమ్ ; గృణ్హఇ = గృహ్ణాతి ; గృహంతి = గృహ్ణంతి. గృహ్ణేప్పిణు = * గృహ్ణీత్వనమ్ = గృహీత్వా (హేమచంద్రుఁడు 4, 336; 341; 2 394, 438). కృదంతహాే = కృతాంతస్య (హేమచంద్రుఁడు 4, 370, 4) చూలికా పైశాచి , ఖృత, ఖత-ఘృత (క్రమదీశ్వరుఁడు 5, 102).

ఎ : (1) ఐ = ఎ - మహారాష్ట్రి, అర్ధమాగధి. జైన మహారాష్ట్రి, శౌరసేని, మాగధి : తెల్ల = తైల.

మహారాష్ట్రి, జైన మహారాష్ట్రి, అర్ధమాగధి : చెత్త = చైత్ర: (కర్పూరమంజరి 12, 4 9 , విద్ధసాల భంజక 25, 2 , క్రమదీశ్వరుఁడు 19 ; ఆయారంగసుత్త 2, 15, 6 , కప్పసుత్త).

మహారాష్ట్రి, జైన మహారాష్ట్రి : మెత్తీ = మైత్రీ (హాలుని సప్తశతి రావణవహ ; క్రమదీశ్వరుఁడు 7)

మహారాష్ట్రి, జైన మహారాష్ట్రి, శౌరసేని . వెజ్జ = వైద్య (హేమచంద్రుఁడు 1, 148 ; 2, 24 ; హాలుని సప్తశతి ; విక్రమోర్వశీయము 47, 2; మాలవికాగ్నిమిత్రము 26, 5 ; కర్పూరమంజరి 104, 7) , మహారాష్ట్రి, శౌరసేని : సెణ్ణ = సైన్య.

(2) ఏ = ఎ: మహా ; అ మాగ , జై. మహా : పెచ్ఛఇ=ప్రేక్షతే హేమచంద్రుఁడు 4, 181 ; గౌడవహో, హాలుఁడు, రావణవహ ; ఒవవాఇయసుత్త); అ మాగ. పెచ్ఛణిజ్జ = ప్రేక్షణీయ : పెచ్ఛగ (ప్రేక్షక) ; జై. శౌర పెచ్ఛది (ప్రేక్షతే) ; శౌర పెక్ఖది (ప్రేక్షతే) ; మాగ. పెస్కది (ప్రేక్షతే) ; మహా అవెక్ఖి = అపేక్షిా ; మహా-దుప్పెచ్ఛ = దుష్ప్రేక్ష్య = శౌర. దుప్పెక్ఖ = మాగ. దుప్పెస్క ; ముబ్భెజ్జ (దుర్భేద్య) ; అ. మాగ. జై. మహా., శౌర., అప., : మెచ్ఛ (మ్లేచ్ఛ) ; మహా. : ఛెత్త (క్షేత్ర) = శౌర. ఖెత్త ; మాగ. ఏశెక్ఖు (ఏషఖలు = ఏశే ఖు).

(3) ఇ = ఎ : సాగర ఇతి = మహా. సాగరెత్తి ; వేదము : యుష్మేధ = మహా. తుమ్హెత్థ అ + ఇ = ఎ : మాగ. పుత్తకెత్తి (పుత్రక ఇతి).

ఐ : కైఅవ = కైతవ ; ఐరావణ (భట్టికావ్యము 13, 33).

ఒ : (1) ఔ = ఒ : మహారాష్ట్రి, జైనమహారాష్ట్రి : కోత్థుఅ = కౌస్తుభ (భామహుఁడు ; హేమచంద్రుఁడు ; గౌడవహో ; హాలుఁడు ; రావణవహ.) మహారాష్ట్రి, అర్ధమాగధి, జైనమహారాష్ట్రి, శౌరసేని, అపభ్రంశము : జొవ్వణ = యౌవన.

మహారాష్ట్రి : దొచ్చ = దౌత్య (హాలుని సప్తశతి 84). మహారాష్ట్రి, శౌరసేని : దొబ్బల్ల = దౌర్బల్య (గౌడవహో ; హాలుని సప్తశతి ; రావణవహ ; శాకుంతలము ; 63, 1) : జైనమహారాష్ట్రి : పవొత్త = ప్రపౌత్ర.

మహారాష్ట్రి, శౌరసేని : మొత్తిఅ ; జైన మహారాష్ట్రి : మొత్తియ = మౌక్తిక (గౌడవహో ; హాలునిసప్తశతి ; రావణవహ ; మృచ్ఛకటికము 70, 25 ; 71, 3 ; కర్పూరమంజరి, 73, 5; 82, 8 ; విద్ధసాలభంజిక, 108, 2).

మాగధి, అర్ధమాగధి, జైనమహారాష్ట్రి, జైనశౌరసేని, శౌరసేని, అపభ్రంశము : సొక్ఖ = సౌఖ్య (మార్కండేయుఁడు ; గౌడవహో, హాలుని సప్తశతి, రావణవహ ; కప్పసుత్త ; క్రమదీశ్వరుఁడు 9 ; ఓవవఇయసుత్త ; పవయణసార 381, 19, 20 ; 383, 75 ; 335, 69 ; కత్తిగేయాణు వెక్ఖ 402, 261, 362 369 ; మాలతీమాధవము 82, 3 ; ఉత్తరరామచరిత్రము 121, 4 : హేమచంద్రుఁడు 4, 332, 1.) మాగధి : శొక్ఖ : ప్రబోధచంద్రోదయము, 28, 15 ; 56, 1 , 58, 16).

మహారాష్ట్రి, జైనమహారాష్ట్రి, శౌరసేని: సొమ్మ = సౌమ్య. (గౌడవహో, రావణవహ ; క్రమదీశ్వరుఁడు 7 ; రత్నావళి 317, 31 ; మహావీరచరితము 6, 8 ; ఉత్తరరామచరితము 31, 20; 62, 8 ; 71, 8 ; 92, 8 : అనర్ఘరాఘవము 149, 9 ; కంసవధమ్ 9, 2)

(2) ఓ = ఒ.

శౌర : అవహిదొష్ఠి (అవహితోష్ఠి) ; మహా, అ మాగ, జై. మహా., ఒట్ఠ = ఓష్ఠ ; శౌర. ; అణ్ణోణ్ణ = అన్యోన్య, మహా, అ మాగ., శౌర. ; పఒట్ఠ (ప్రకోష్ఠ).

(3) తుది విసర్గము = ఓ + ఇ. ఎ = ఒ ; మహా. అణురాఒత్తి (అనురాగః ఇతి) ; పిఒత్తి (ప్రియ ఇతి) ; జై. మ. పురిసొత్తి (పురుషః ఇతిః ; గఒత్తి (గతః ఇతి) · కాలొవ్వ (కాలః ఇవ) ; జై. శౌర. సమొత్తి (సమ) ఇతి) ; చారొవ్వ (చార ఏవ) ; అ. మాగ. భారొవ్వ (భారః ఇవ) ; సోఒవ్వ (స ఏవ) ; శౌర. బమ్హణొజ్జెవ్వ (బ్రాహ్మణః ఏవ).

ఔ: సౌ అరియ = సౌదర్య ; కౌలవ = కౌరవ (హేమచంద్రుఁడు, ప్రాకృతచంద్రిక, చండుని ప్రాకృతలక్షణము.)

చే, జే: "చజౌతజ్జే ప్రాకృతేచ దంత్యాదేవ నసంశయః" అని యప్ప కవి తన ఛందోగ్రంథమునం దధోక్షజవచనముగ నుదాహరించినాఁడు. ఆ వ్యాకమునే యహోబలుఁడు వ్రాసినాఁడు. ఈ వాక్యము నిరాధారమని కొంద అందురు. కాని, ప్రాకృత భాషలను నుత్తర హిందూస్థాన భాషలను బరిశోధించిన జేమ్సు హోయర్నెల్ పండితులు ప్రాకృతమున దంత్య చే, జే, లుండెననియే యభిప్రాయపడి యున్నారు. వాని దంత్యోచ్చారణమును దెలుపుటకుఁ గొన్ని ప్రాకృతములలో వానివెనుక 'య్' కారమును జేర్చు చుండిరని వారి యభిప్రాయము. ఉదా. తిష్ట = య్చిష్ఠ; చిరమ్ = య్చిలమ్: జాయా = జ్యాఆ; య్చలఅ = చరక: య్చలఇ = చలతి, జ్యలఇ = జ్వలతి; మొదలగువానిలో చ, జ, ల దంత్యోచ్చారణమును దెలుపుటకట్లు ప్రాకృతమునఁ జేర్చియుండవచ్చును. సంస్కృత శబ్దములందలి క్ష, చ, ప్చ చ్ఛ, జ, త్య, త్వ, త్స, థ్య, ద్య, ప్స, ర్త్య, శ్చ, ష్వ, జ్యలు కొన్ని సందర్భములందు కొన్ని ప్రాకృతములలో చే, చ్ఛ, ఛ, చ్ఛ, లుగ నగుచుండును. అట్టి చ, ఛ, లు ల, ఆ, ఉ, ఊ; ఐ, ఔలతోఁ గలిసి దంత్యములయి యుండ వచ్చును.

క్ష: క్షుర = ఛుర: ఇక్షు = ఉచ్ఛూ, క్షుధా=ఛుధా; క్షమా=ఛమా; క్షత = ఛత; క్షణ = ఛణ: కక్ష = కచ్ఛ; పరీక్షా = పరిచ్ఛా; అక్ష=అచ్ఛ; తక్షతి = తచ్ఛఇ, తచ్ఛయి; వృక్ష = వచ్ఛ, మొద

చ : చరక = య్చలఅ: చలతి = య్చలఇ; చత్వర = చత్తర, మొద.

చ్య : పచ్యమాన = పచ్చమాన; ముచ్యతే = ముచ్చతి; రుచ్యతే = రుచ్చతి.

చ్ఛ : ఆచ్ఛల = అచ్ఛల మొద.

జ : వ్రజతి = వచ్చఇ.

త్య : అత్యంత = అచ్చంత; నృత్యతి = ణచ్చఇ, దౌత్య = దోచ్చ; నైయాపృత్య = వేయావచ్చ; సత్య = సచ్చ; నిత్య = నిచ్చ.

త్వ : చత్వర = చచ్చర; తత్త్వ = తచ్చ; కృత్వా=కిచ్చా; శ్రుత్వా = సోచ్చా; భుక్త్వా = భోచ్చా మొద.

త్స : ఉత్సాహ = ఉచ్ఛాహ; వత్స = వచ్ఛ; ఉత్సవ = ఉచ్ఛవ, సంవత్సర = సంవచ్ఛర మొద.

థ్య : నేపథ్య = నేవచ్ఛ; రథ్యా = రచ్ఛా మొద.

ద్య : మాద్యతి = అప. మచ్ఛఇ

ప్స : ప్సాత = చాత, చాఅ; అప్సరా = అచ్ఛరా మొద.

ర్త్య : మర్త్య = మచ్ఛ

శ్చ : నిశ్చయ = ణిచ్ఛయ, ణిచ్ఛఅ; నిశ్చల = ణిచ్చల, దుశ్చరిత = దుచ్చరిఅ; హరిశ్చంద్ర = హరిచ్చంద, మొద.

ష్వ : పితృష్వసా = పిఉచ్ఛా, మాతృష్వసా = మాఉచ్ఛా మొద.

జ్య : రజ్యసె = అప. రచ్చసి.

ప్రాకృతమునందలి జ, జ్జ, జ్ఝ, లకు మూలములు సంస్కృతము నందలి క్ష, జ, జ్య, ద్య, ధ్య, ద్వ, ధ్వ, బ్జ య, య్య, ర్య, హ్య యనునవి. ఈ జ, జ్జ, జ్ఝ లును గొన్నియెడల దంత్యోచ్చారణము గలిగి యున్నట్లూహింపఁబడుచున్నది.

జ : జాయా = జ్జాఆ; జ్వలతి = జ్జలఇ.

జ్య : వాణిజ్యమ్ = వాణిజ్జం, రాజ్యమ్ = రజ్జం.

క్ష: క్షరతి = ఝరేఇ; క్షుర్ =ఝురు ; క్షీయతే=ఝిజ్జఇ, క్షీణ=ఝీణ.

ద్య : ద్యూత = జూద; అద్య = అజ్జ; ఉద్యాన = ఉజ్జాన.

ధ్య : ఉపాధ్యాయ = ఉఅజ్ఝాఅ; వింధ్య = వింఝ.

ద్వ : విద్వాన్ = విజ్జం.

ధ్వ : ధ్వజ = ఝయ; ధ్వని = ఝుణి; బుద్ధ్వా = బుజ్ఝా; సాధ్వస = సజ్ఝస.

బ్జ : కుబ్జ = కుజ్జో.

య : యమ = జమ; యది = జది; యథా=జధా; యౌవన=జొవ్వణ.

య్య : శయ్యా = సెజ్జా.

ర్య : ఆర్యా = అజ్జా; కార్య = కజ్జ.

హ్య : సహ్య = సజ్ఝ; గుహ్య = గుజ్ఝ దంత్య చ, జ, లు ప్రాచీన ప్రాకృతములం దుండెడివనుటకు నిదర్శనము నేఁటి యార్యభాషలందును నవి కానంబడుటయే. నేఁటి మరాఠీ భాషయందు మాత్రమవి కానఁబడుచున్నవని యొకరనిరిగాని, యవి యింకను కాశ్మీరి, పశ్చిమ పహాడీభాషలు, మార్వాడీ భాషలలో మిక్కిలి ప్రచారమున నున్నవి. చ, జ, లేకాక వానియొత్తులగు ఛ, ఝ లు గూడ నాభాషలలో దంత్యోచ్చారణమును గలిగియున్నవి.

ః (విసర్గము) : ఇది పాలిభాషలో జిహ్వామూలీయముగ మాత్రము కనఁబడుచున్నది : దుఃఖో.

జ: ఈ యనునాసికాక్షరము ప్రాకృతమునందు లేదుగాని, దాని యుచ్చారణము 'మంగళో' మొదలగు శబ్దములందు కవర్గమునకు బూర్వము వినఁబడుచున్నది.

ఞ: రాజ్ఞః = రఞ్ఞో: రాజ్ఞా = రఞ్ఞా, ప్రజ్ఞా=పఞ్ఞా; జ్ఞాతికానామ్= ఞాతికానం = ఞాతికాణం; అఞే = అన్యే, హంఞంతి = ఆలభ్యంతే, మొద లగు శబ్దము లశోకుని శాసనములయందును బాలి భాషయందును, మఱికొన్ని ప్రాకృతములందును గానవచ్చుచున్నది.

య: ఇది ప్రాకృతమునందు లేదందురు. కాని, యర్ధమాగధ్యాది భాషలయందిది యుద్వృత్తాచ్చుతోఁ జేరి పలుకఁబడును, గత = గఅ=గయ; కృత = కఅ = కయ, మొద.

శ: మాగధీ భాషయం దిది ప్రత్యేకముగ నున్నది. ఇక పైశాచీ భాషయందును గలదు. అశోకుని శాసనములనుండి యుదాహరణములు.

కాల్సిశిల, 4: దువాడస వశాభిసితేనా పియదశినా = ద్వాదశవర్షా భిషిక్తేన ప్రియదర్శినా.

కాల్సిశిల, 10: శంథుత=సంస్తుత; పశవతి = ప్రసూతే.

12: శాలావఢి = సారవృద్ధిః; శియాతి = స్యాదితి,

శవపాశడానా = సర్వపాషండానామ్; తశ = తస్య.

అతపశడ = ఆత్మపాషండే: పాశండ=పాషండ; శయా = స్యాత్; అప కలనశి=అప్రకరణే.

కాల్సిశిల, 13; లేఖాపేశామి = లేఖాపయిష్యామి.

ష: అశోకుని శాసనములనుండి: కాల్సిశిల, 10: యషో = యశస్: అపపలాషవే షియాతితి = అపపరిస్రవః స్యాదితి; ధంమ సుసుషా = ధర్మ శుశ్రూషా, పియదషి = ప్రియదర్శీ, ఏషే = ఏషః; షవం = సర్వమ్; ఉషుటేస = ఉత్కృష్టేన; కాల్సిశిల, హేడిషే = ఈదృశమ్: ధమష = ధర్మ స్య; అదిష = యాదృశమ్; షంబధే = సంబంధే, దాష = దాస; షమ్యా పటిపతి = సమ్యక్ప్రతిపత్తిః; మాయపితిషు = మాతాపితృషు; షుషుషా = శుశ్రూషా; షవామిక్యేన = స్వామినా; షాధు = సాధు; ఏతిషా = ఏతేషామ్; షంఖేయే కాలనం = సంశయకారణమ్; షిషాయా=తత్స్యాత్, మొద.

అచ్చ తెలుఁగు.

'అచ్చతెనుఁగు' ననుపదమును గూర్చి వేఱొకచో విచారింపఁబడినది. తత్సమేతరమైన, అనఁగా సంస్కృతసమేతరమైన తెనుఁగు భాష యచ్చ

తెనుఁగని యనుకొన్నచో నా భాషయందు ప్రాకృతమునందున్న వర్ణములును దేశ్యమునకు విశిష్టములైన కొన్ని వర్ణములును జేరవలెను. కాని, ప్రాకృతమునందలి వర్ణములన్నియు నచ్చతెనుఁగునఁ జేరలేదు. అచ్చతెనుఁగునఁ బ్రాకృతమందలి ఋ, ః, ఖ, ఘ, ఛ, ఝ, ఠ, ఢ, థ, ధ, ఫ, భ, శ, ష అను పదునాలుగు వర్ణములును లోపించినవి. భంగు, అవఘళించు, మజ్ఘారే, ఠవర, ఢాక, ధడియము, భోషాణము, మొదలగు శబ్దములలో నాయా మహాప్రాణవర్ణములు గాన్పించినను నట్టి యుదాహరణములు క్వాచిత్కముగ మాత్రమున్నవి. ఠ, థ లాదియందు గల శబ్దములు మాత్రము కొంచె మెక్కువగ నున్నవి. తక్కిన మహాప్రాణములును నన్యదేశ్యపదములఁ జేరి తెనుఁగు వ్యవహారమునఁ జొచ్చినవి.

సంస్కృత ప్రాకృతములందు లేని తెనుఁగక్షరములు ఎ, ఒ, చ, జ, ఱ, ఁ, అనునవని పారంపర్యక్రమమున నాంధ్రవైయాకరణులు వ్రాయుచువచ్చిరి. అందు ఎ, ఒ, చ, జ లు ప్రాకృతమునఁ గలవని పైఁ దెలుపఁబడియున్నది. శకటరేఫము సంస్కృత ప్రాకృతములందు లేదు. కాని, నేఁటి యార్యభాషలగు రాజస్థానీ, లహండా, సింధీభాషలలో ప్రత్యేకాక్షరముచే జిహ్నితము గాకపోయినను గొన్ని సందర్భములందు రేఫమునకు మూర్ధన్యోచ్చారణము వినఁబడుచున్నది. ఈ మూర్ధన్యోచ్చారణ మా భాషలందాదినుండియు నున్నదో యిటీవలఁ గలిగినదో చెప్ప వీలులేకున్నది. ఈ శకటరేఫ విచార మీయధ్యాయముననే మూర్ధన్యాక్షరముల గూర్చి చర్చించునపుడు విపులముగఁ జేయఁబడును.

అస్పష్టాచ్చులు (Neutral vowels)

ద్రావిడభాషలయందెల్ల నస్పష్టాచ్చులు గలవు. ఇవి పదముల యాది మధ్యాంతములయందు చేరుచు, పోవుచు వాని రూపములను మార్చుచుండును. తమిళమునందలి 'అరశన్, ఇరశన్, ఇరణ్డు, ఎత్తిక్కెయ్, ఉలగు, మొదలగు శబ్దములందును, తెనుఁగునందలి, ఉరను, ఉరయు, ఎఱుక, ఒలయు' మొదలగు శబ్దములందును మొదలచేరినయచ్చు లిట్టివే. తెనుఁగు పదముల మధ్యమున అకార ఉకారములు చాలవఱకు ననిర్ధారితములుగ నుండుటకు వానియుచ్చారణ మిట్టిదని తెలియకుండుటయే కారణము. ఉదా: నిలకడ, నిలుకడ; పడక, పడుక; పడమర, పడుమర మొద. పదాంతమందుండు నచ్చులు చాలవఱకు నిలుకడలేక యుండునవే. తెనుఁగుభాష యజంత భాషయని కొందఱందురు. నేఁటి తెనుఁగు చాలవఱకజంతమని చెప్పవచ్చునుగాని ప్రాచీనాంధ్రము తక్కిన ప్రాచీన ద్రావిడభాషల

లేఁజాలవఱకు హలంతముగానే యుండెను. నేఁడయినను, పదములతుది యత్వము వ్యవహారము నందును, సంధియందు నాఁడును నేఁడును గూడ లోపించుటగాననగును. అ, ఇ లవిషయమునఁ గూడఁ గొన్నిసందర్భములందు లోపముకలుగుచున్నది.

ఇట్టి యస్పష్టాచ్చు లెక్కువగ పైశాచీప్రాకృత వికారములగు నేఁటి షినా, కాశ్మీరీ, సింధి మొదలగు భాషలయందు గాన్పించు చున్నవి. కాశ్మీరీ భాషయందు వీనిని మాత్రాచ్చులందురు. ఆ భాషయందీ మాత్రాచ్చుల పరివర్తనము వలనఁగొన్ని వ్యాకరణకార్యములును గలుగుచుండును.

ఈ యస్పష్టాచ్చులు తక్కిన ద్రావిడభాషలయందువలె—

1. పదాదిని ద్రావిడులుచ్చరింపఁజాలని 'ర, ల' లకారాంతిగా నిలుచు చుండును. ఉదా. అరను, ఇఱుకు, ఉలక మొద.

2. పదమధ్యమున ద్విత్వములు కాని సంయుక్తాక్షరములను విడదీయుటకుపకరించును. ఉదా. చందురుఁడు, ఈరసము మొద.

3. పదాంతమందు కొన్నియచ్చులు సాధారణముగ వ్యవహారము నందును, వాఙ్మయమునందును వ్యవహారమునందును సంధియందును లోపించు చుండును. ఉదా. భయంపడు, విజయంచేయు ; ధనం, ఫలమ్ మొద.

విభక్త్యాదివ్యాకరణరూపముల యుపధాచ్చులకుసాధారణముగలోపము రాదు. ఉదా. కలికి, కల్కియగును గాని, చలికి, చల్కికాదు; అందున, అంద్నకాదు. 'గనుకను' వ్రాఁతలో 'గన్క' అని వ్రాయుదురుగాని దాని యుచ్చారణము వాఙ్మయమునకును, వ్యవహారమునకునుగూడ విరుద్ధము.

ఈ యస్పష్టాచ్చులు పదములందు చేరుటవలనను, వానినుండి లోపించుటవలనను గొన్ని మాండలిక రూపము లేర్పడుచున్నవి. ఇట్లేర్పడిన రూపాంతరను లాయామండలములందు దమతొంటి యర్థములందే వ్యవహారమున నిలువవచ్చును. కొన్నిట నవి యర్థాంతరముల నందవచ్చును. కొన్ని కేవలము వ్యవహారమునందే నిలువవచ్చును కొన్ని యాయామండలముల కవులు వాడుటచే వాఙ్మయమున కెక్కవచ్చును. ఒకప్పుడు తొంటి రూపము భాషనుండి తొలఁగవచ్చును. ఒకప్పుడు పూర్వరూపమే నిలిచి, నూతన రూపము తొలఁగవచ్చును. కొన్నియెడల రెండు రూపములును నేకమండలమునందు వేర్వేఱర్థములందును, వేర్వేఱు విధములుగను వ్యవహారమునందు నిలువవచ్చును. ఉదాహరణములు:—

1. మాండలిక భేదములు, అర్థభేదము లేనివి: అనంతపురము: మొలక; ఉత్తరసర్కారులు: మొక్క, రాయలసీమ: ఆడ, ఉత్తరసర్కారు లబ్రాహ్మణేతరవర్ణములవారు: అక్కడ.

2. తొల్లింటి రూపములు వ్యవహార భ్రష్టములయి, మాఱిన రూపములు నిలుచుట: ఒఱపు, ఒప్పు: అలవ్రావు, ఆవోవు.

3. తొంటి రూపములు వ్యవహారముననిలువగా మధ్యకాలమున నేర్పడిన రూపములు వ్యవహార భ్రష్టములగుట: అలముకొను, ఆముకొను ; చుఱుకు, సుక్కు.

4. తొంటి రూపములును రూపాంతరములును వ్యవహారభ్రష్టములగుట: ఉదా. ఇలుకువ, ఇక్కువ = ఇలుకు, ఇక్కు = వాసస్థానము , ఉరవు, ఉవ్వు = ఒప్పిదము.

5 తొంటి రూపమును, నర్థమును జాలమఱుఁగుపడియుండుట: నాలి = ఆలి = హాలి = హాలి = నీచత్వము ; చూ. కూలినాలి. ఇచట నొక నకారము పదాదిని చేరుటచే నీపదము వ్యుత్పత్తి మఱుఁగు పడినది

6. తొంటి రూపము చాల మఱుఁగుపడియుఁ బోల్చికొనుటకు వీలుగానుండుట: ఇఱుకుపాటు = ఇక్కట్టు.

7. తొంటిరూపము వ్యవహారమున నిలచియుండ దానిరూపాంతరము ప్రత్యయముగా మాఱుట ; అలరు=ఆరు; చూ. నిండారు, సొంపారు, మొద.

8. తొంటిరూపమును దాని రూపాంతరమును నర్థభేదములతో వ్యవహారమునందు నిలచుట ; అడచు, అచ్చు , ఆణఁగు, ఆఁగు

9. ఏకమండలమునందు తొంటిరూపమును, దాని మాఱినరూపమును వివిధముగ వాడఁబడుట ; మొలకెత్తు ('మొక్కెత్తు కాదు')

ద్రావిడభాషలు ప్రత్యేకభాషలుగఁ బరిగణింపఁబడుటకు ముఖ్య కారణములలో నీ యస్పష్టాచ్చుల మూలమునఁ గలిగిన మార్పుగూడ నొక కారణమై యున్నది.

అచ్చుల పరస్పరాకర్షణము.

(Harmonic sequence of vowels.)

సిథియను భాషలలో ననఁగా ఫిన్నిషు, తుర్కిషు, మంగోలియను, మంచూ భాషలలో నచ్చుల పరస్పరాకర్షణ సూత్రమొకటి కలదనియు, నం దచ్చులు నాలుగు వర్గములుగఁ బరస్పరమైత్రి ననుసరించి యేర్పడియున్న వనియు, ధాతువునందుగాని, పదమునందలి యొకభాగమునందుగాని యున్న యచ్చు ననుసరించి యాపదము తక్కిన భాగమందో, యాపదమునకుఁ జేరు ప్రత్యయములందో వచ్చునచ్చు లాయా వర్గీయాచ్చులుగ మాఱుచుండు

వనియు, నిట్టి సూత్రమె ద్రావిడ భాషలయందు, ముఖ్యముగఁ దెనుఁగున నున్నదనియు, నందుచే ద్రావిడభాషలు సిథియనుభాషలకు సంబంధించిన వనియు, నార్యభాషలలో నట్టియచ్చుల యాకర్షణము లేకుండుటచే వాని కార్యభాషలతో సంబంధము లేదనియుఁ జెప్పుటకిది యొక నిదర్శనమనియు కాల్డువెలు చెప్పియున్నాఁడు. తెనుఁగున నీసూత్రము ఇ, ఉ అను నచ్చులకు మాత్రమనువర్తించునని యాతఁడే వ్రాయుచు నుదాహరణములుగ నీక్రింది వానినిచ్చి యున్నాఁడు

కత్తి+లు=కత్తులు ; కత్తికి, కత్తులకు , కలుగు+ఇ=కలిగి ; కలుగుదును, కలిగితిని —కన్నడము : మాడుత్తేవె, మాడుత్తీరి, మాడిదెవు

ఈ విషయమును తెనుఁగు వైయాకరణులు 'ఇత్తునకు బహువచనంబు పరంబగునపుడుత్వంబగు : హరులు, గిరులు, కవులు మొద' వికృతియందికా రాంతముల యుపోత్తమేత్వంబునకు బహువచనము పరంబగునపుడుత్వం బగు : కలుములు, ములుములు, చెలుములు, బలుములు మొద. "ఇకా రంబుమీఁది కు, ను, వు, క్రియావిభక్తుల యుత్వంబున కిత్వంబగు : హరిని, హరికిని, శ్రీని, శ్రీకిని వారిని, వారికిని, వచ్చితిని, వచ్చితిమి, వచ్చితివి, వచ్చితిరి మొద." అను మొదలగు సూత్రములాదు గుఱుతించి యున్నారు. కాని, ఈ సూత్రము సిథియను భాషలయందువలె సర్వసామాన్యము గాదు. పై సూత్రములకే యపవాదములుగ "ఉనుదంతమగు తెనుఁగు డుమంత ములకు నిగాగమము నిత్యముగానగును : మగనిని , తమ్ముని, అల్లుని, మొద." "డుమంతంబు మీఁది నువర్ణకంబు నుత్వంబున కిత్వంబగు: రాముని మొద"

"ఈ ధాతు యుష్మదర్థంబుల మీఁద వాని యుత్వంబున కిత్వంబు రాదు : ఈను, ఈము, ఈవు, ఈరు, ఈఁడు ; ఈకుము ; నీవు, మీరు, నీకు, మీకు," "కలడోపధ నవార్థాదుల యుపోత్త మేత్వంబున కుత్వంబు గలుగదు: పందిరులు, పిడికిళ్లు, రాసిపులు, తొమ్మిదులు" మొదలగు సూత్రములు చేయఁ బడియున్నవి. సిథియను భాషలలో ధాతువునందలి యచ్చులు పరుష, మృదు, అస్పష్ట భేదములచే మూఁడు విధములుగ నుండును ద్రావిడభాషలయం దట్టిభేద మచ్చులయందు లేదు అందచ్చుల పరస్పరాకర్షణ మాయా మిత్ర వర్గీయా చ్చులయందే కలుగుచుండును ఇదిగాక యందచ్చు లన్నిటికి నిట్టి మార్పుకలు గును. ఇంకను నందు ధాతువునందలి యచ్చుననుసరించి ప్రత్యయములోనియ చ్చు మాఱునుగాని, ప్రత్యయగతాచ్చు ననుసరించి ధాతుగతాచ్చు మాఱదు. పైరీతి మార్యాభాషలయం దెట్టి యపవాదమును లేక కలుగుచుండును. ద్రావిడ భాషల కీవిషయములందు సిథియను భాషలతో నెట్టి సంబంధమును లేదు. తెనుఁగున మాత్రము ఇ, ఉ, ల విషయమునఁ గొన్ని సందర్భములం

దీ యచ్చుల యాకర్షణము కనఁబడుచున్నది. కొంతవఱకు నీ విషయ మునందును భాష తెనుఁగును బోలియున్నది. కాని, తక్కిన ద్రావిడభాష లలో దేని యందైనను నిట్టి మార్పు కలుగు ననుట కాధారములు లేవు. ఈ యచ్చుల యాకర్షణశక్తి ననుసరించియే భాషాకుటుంబముల సంబంధమును నిర్ణయించినచో, నిట్టి యచ్చుల మార్పులఁ గలిగిన జర్మనుభాష నార్యభాషల నుండి తొలఁగించి, సిథియను భాషావర్గమునఁ జేర్పవలసియుండును.

ఈ యచ్చుల యాకర్షణము తెనుఁగునఁ గాన్పించుచున్నదని గ్రహించి నను, నట్టి విశేషము సిథియనుభాషలని తలంపఁబడువానివలనఁ గలిగినదని తలంచుటకు వీలులేదు. ఈ సిథియను భాషలన్నిటి యందును నీ యాకర్షణము గానరాదు. ఇట్లుండ, ప్రాకృతభవములగు కాశ్మీరీ, షినా భాషలయందు, అందు ముఖ్యముగ కాశ్మీరీభాషయందీ యచ్చుల యాకర్షణము సంపూర్ణ ముగ నున్నది ఈయాకర్షణము పైశాచీ భాషలన్నిటియందును గానవగును. ఇందు మూలమున ద్రావిడభాషలకును, అందును దెనుఁగునకును పైశాచీ, ప్రాకృతమునకును గల సంబంధ మేర్పడఁగలదు ఈ విషయమై పరిశోధన ములు జరుగవలసి యున్నవి.

ప్రకృతిభావ నివారణము.

(Prevention of Hiatus.)

ద్రావిడభాషలయందు రెండచ్చు లొకదానితరువాత నొకటి వచ్చి నప్పుడు సంధియైననగును; లేదా, ఆ రెండిటి మధ్యమున నొక హల్లాదేశముగ నైనవచ్చును. అట్లాదేశముగ వచ్చు హల్లులలో య, వ, నలు ముఖ్యము లైనవి. తెనుఁగున య, న, లాసందర్భములందు సాధారణముగఁ జేరుచుం డును. ఉత్తుపై నచ్చు వచ్చునపుడు సంధియగును; అనఁగా పూర్వ పరస్వర ములకు పరస్వరమేకాదేశమగును. అత్వసంధి బహుళము; ఇత్వసంధి కొన్ని యెడల వైకల్పికము; కొన్ని యెడల సంధికాదు. సంధిరానిచోట యడాగ మమువచ్చును. రాముఁడు + అక్కడ = రాముఁడక్కడ; మేన + అత్త = మేనత్త, మేనయత్త; దూత + ఇచ్చెను = దూతయిచ్చెను; మఱి + ఏమి = మఱేమి, మఱియేమి; చేసి + ఇచ్చెను = చేసియిచ్చెను.

తమిళములో భూతార్థక క్రియావిశేషణ చిహ్నమగు 'అ' కారము ఇకారాంతమగు క్త్వార్థకముపైఁ జేరునప్పుడు 'య' కారమైనను 'న' కార మైనను నాగమముగా వచ్చును. ఉదా: కట్టి+అ=కట్టియ, కట్టిన. తెనుఁగున నిట్టిచోట్ల నగాగమమే వచ్చును: కట్టిన, తమిళమున 'కట్టిన' 'కట్టియ' అనునవి మాండలికరూపములు. మండలభేదముచే తెనుగునఁ గూడ య, న కారము లాగమములుగా వచ్చియుండెననుట కొక నిదర్శనము కలదు. కొట్టినాఁడు

కొట్టాఁడు, అనునట్టి క్రియారూపములు మండలభేదమును బట్టి వాడుకయం దున్నవి. కొన్ని మండలములలో కొట్ట్యాడు, కొట్టేడు అనునవి వ్యవహారము నందున్నవి. కొట్ట్యాడు, కొట్టేడు, కొట్టాడు, వంటిరూపములు యడాగమము గలిగిన మాండలిక భాషల యందలివియు, కొట్టినాడు, కొట్టెంను, వంటిరూప ములు నగాగమము గలిగిన మాండలిక భాషలయందలి రూపములనియుఁ జెప్పవచ్చును.

ఏకపదమునందుగాక రెండుపదములు చేరునప్పుడు పూర్వపదము ద్రుతప్రకృతిక మైనచో 'కిషష్ఠి' యందు తప్పఁ దక్కిన యన్నిచోట్లను నచ్చు పరమైనప్పుడు ద్రుతము నిలిచి పూర్వపరస్వరములను బ్రత్యేకముగ నిలుచునట్లు చేయును.

ఈ సందర్భమున ద్రుతవిచారమును జేయవలసి యున్నది. ద్రుతమ నఁగా ద్రవించు, లేక, తొలఁగిపోవు స్వభావము గలదని యర్థము. అది సంధ్యా దికార్యములందు గావలసినప్పుడువచ్చి, యక్కఱ లేనప్పుడు లోపించుచుం డును. ఎప్పుడది కావలయును, ఎప్పుడక్కఱలేదు, అను విషయమునను, ద్రుత స్వరూప మెట్టిదను విషయమునను నభిప్రాయ భేదములు గలవు.

ద్రుత స్వరూపము.

“ద్రుతాఖ్యోనః” (ఆంధ్రశబ్దచింతామణి); అనఁగా అత్వయుక్తమగు నకారము ద్రుతము; “నకారంబు ద్రుతంబు” (బాలవ్యాకరణము; అప్పకవి); అనఁగాఁ బొల్లగు నకారము ద్రుతము; “నకారంబ సాధారణంబు ద్రుతంబు. ప్రత్యయాగ మాన్యయాత్మకమై యుత్వ విశిష్టమయిన నకారంబు ద్రుత సంజ్ఞకంబని యర్థము. ద్రుతమనఁగా నొల్లని యెడ మఱఁగి పోవునదియనుట. ప్రత్యయాత్మకమైన నకారమునకు: తాను, నేను, ధనమును, వనమును, చదు వుచున్నాను, చదువఁగలను మొద; ఆగమాత్మకమైన నకారమునకు: అన్ని యును, తమ్ముండును, మఱియును, ఏనియును మొ; వలయుచో నీ ద్రుతము నందలి యుత్వంబునకు లోపంబగు. ఉన్నాను, ఇత్యాదులయందు ద్రుతము నందలి యుకారంబునకు లోపంబుగలుగదు. శబ్దానుశాసనుఁడు ‘ద్రుతా ఖ్యోనః’ అని కేవల నకార గ్రహణము చేయుట ద్రుతమునకు స్థిరత్వ సిద్ధి కై యని తెలియవలయును” ప్రౌఢ వ్యాకరణము. ‘ఇకార ఉకారములతోఁ గూడినదియు, పొల్లుగా నుండునదియు నయిన నకారము ద్రుతమనఁబడును. (ఆంధ్రభాషానుశాసనము.)

పైదానిని బట్టి ద్రుతస్వరూపమును గూర్చి యేకాభిప్రాయము లేద నుట స్పష్టము. న్, న, ను, ని, లు నాలుగును ద్రుతములుగ వేర్వేఱువైయా మణులచేఁ బరిగణింపఁ బడుచున్నవి. ప్రౌఢవ్యాకరణ కారునియభిప్రాయము

ననుసరించి నకారపు పొల్లుపై అ, ఇ, ఉ,లు ద్రుతమునకు స్థిరత్వము గల్పించుట కేర్పడినవని యనుకొని, నకారపుపొల్లే ద్రుతమని చెప్ప వచ్చును కాని, యా యా వ్యాకరణ సూత్రముల నేర్పఱుచునప్పు డాయా వైయాకరణులు ప, ని, నులనుగూడ ద్రుతముగనే పరిగణింప వలసిన వారైరి.

ద్రుత ప్రస్తావనగల యాంధ్రశబ్ద చింతామణిసూత్రములలోని విషయము.

1. ప్రథమావిభక్తి, కూర్చి, కై, పట్టి, పట్టి, యొక్క. అనువిభక్తి ప్రత్యయములు, అ, ఏ, అను నేవార్థకములు ; అఁటయను కిలార్థకము, వింటిరి కంటిమి, వేఁడిరి మొదలగు తిఙ్మధ్యమములు ; కాంచి, విచారించి, కాంచక, విచారింపక మొదలగు క్త్వార్థకములు ; ఇంచుకయను కించిదర్థకమును; ఔర, బళీ, మజ్జా, అయ్యారె, మొదలగు ప్రశంసనార్థకములును; అద్దిర. ఓహో మొదలగు నద్భుతార్థకములును; కటకట, అక్కట, కట్ట, అయ్యో, మొదలగు సంతాపార్థకములును, 'అద్దిర' ఓహో, మొదలగు ప్రశంసనార్థకములును అపుడు, ఇప్పుడు, ఎప్పుడు అను తదాద్యర్థకములును; ఏమి మొదలగు కీమర్థకములును; అఁటయను కలార్థకమును; ఇంచుక, ఊఱక, మిన్నక, మొదలగు తూష్ణీమాద్యర్థకములును; ఆదిశబ్దముచే అయ్యా, మొదలగు సంబోధనాద్యర్థకములును గళలు. కళలు కాని శబ్దములు ద్రుత ప్రకృతికములు.

2. ఆంధ్రపదాదిని 'యె' యను నెత్వవిశిష్టమైన యాద్యంతస్థముండును ; అది ద్రుత ప్రకృతికములకుఁ బరమందు వచ్చినచో సంధియందు దాని కచ్చువలెఁ గార్యమగును.

3. ద్రుతమున కచ్చుపరమగునపుడు లుక్సంశ్లేషములు లేవు.

4. వర్తమాన విహితమగు చు వర్ణముపై సంధి వైకల్పికముగా నగును ; అనఁగా శత్రర్థక చు వర్ణము ద్రుత ప్రకృతికమని యభిప్రాయము.

5. ధాతుపదసంభవములగు విశేషణములతుది యుత్వముపై నగాగమము వచ్చును. ఈ నగాగమము నప్పకవి ద్రుతముగ భావించినాఁడు.

6. షష్ఠీసమాసమునం దుత్వముపై నచ్చు పరమగునపుడు నుమ్ వచ్చును. దీనిని గూడ నప్పకవి ద్రుతముగనే భావించినట్లు తోఁచును.

7. శత్రర్థరూప మధ్యమందలి నువర్ణముపై నుండు నుత్వమునకు లోపమును మిగిలిన నకారమునకుఁ బూర్ణబిందువును నగును. దీనినిబట్టి యిట్టి నువర్ణము గూడ ద్రుతసంజ్ఞకమని యప్పకవి యభిప్రాయపడినట్లు తోఁచుచున్నది.

8. ఆత్మాస్మచ్ఛబ్దములగు తాను, నేను, పదములందలి ద్రుతమునకు వైకల్పికముగ లోపమగును. తాను, నేను, లలోని తుది నువర్ణమాంధ్ర

శబ్దచింతామణికారుని యభిప్రాయమున ద్రుతసంజ్ఞకమైనట్లు స్పష్టపడు చున్నది

9 వాక్యాంత గతపదములందలి ద్రుతము వైకల్పికముగ లోపించును దీనిపై నప్పకవి వ్యాఖ్యచేయుచుఁ దెనుఁగు పద్యములతుదిని గురు ఉండవలసినచోట్ల నలలపై నిత్వమును, ఉత్వమును లాక్షణికులు చేర్చిరని వ్రాసియున్నాఁడు

10. ద్రుతప్రకృతికముకంటె పరమయిన పరుషములు సరళము లగును. ఆ ద్రుతము బిందువు కూడ నగును. అట్లు ద్రుతము వికారము నొందకున్నను దానిపై సరళములే నిలుచును.

11. ద్రుతప్రకృతికము కంటె సరళస్థిరవర్ణములు పరమైనప్పుడు న వర్ణమునకు లోపము వైకల్పికముగ నగును.

12. ద్రుతప్రకృతికమునకు సరళస్థిరవర్ణములు పరమైయుండ ద్రుతమునకు లోపము కలుగనప్పు డా ద్రుతమునకుఁ బైహల్లుతో సంశ్లేషమును గలుగును దీనిని బట్టి 'న్' అనుపొల్లే ద్రుతమయినట్లాంధ్ర శబ్దచింతామణికారుని యభిప్రాయమైనట్లు తోఁచుచున్నది

13 ఇట్టిసంశ్లేషమును బొందిన ద్రుతమునకు బదులు బిందువు నగునని కొందఱొక్కప్పుడు పలుకుదురు

14. సమాసములం దన్నియెడలను ద్రుతమునకు లోపము గలుగును.

పైవానిలో (3), (6), (12) ల వలన 'న్' ద్రుతమనియు, (5) (8) ల వలన 'న' వర్ణము ద్రుతమనియు; (4) (7) (9) (10) (11) ల వలన ను వర్ణము ద్రుతమనియు, (9) వలన 'ని' వర్ణముగూడ ద్రుతమనియు నభిప్రాయము గోచరించుచున్నది

పైనివివరించిన సందర్భములందేకాక నామవాచకములలో కన్ను, పొన్ను (బంగారము), మను, పెను, మొదలగు కొన్ని శబ్దములపైఁ గొన్ని శబ్దములు పరమగునపుడు, కండెఱ, పొందామర, మంజిల్లి, పెంజీకటి, మొదలగు సమాసములందువలె ద్విత్వలోపమును నుకార లోపమును గలిగి యాశబ్దములు ద్రుతప్రకృతికము లగుననియు, సంధియందును సమాసమునందును ప్రాఁజదువు, లేఁగొమ్మ, సరసపుఁబలుకు, మొదలగు వాని యందువలె నాగమముగా వచ్చిన నకారముగల శబ్దములును ద్రుతప్రకృతికములగుననియు ననేకవిధముల వైయాకరణులు తెలిపియున్నారు. కావలసినప్పుడు వచ్చి, యక్కఱలేనప్పుడు లోపించునది ద్రుతమను నిర్వచనము చొప్పున ఉన్నాను లోని తుది నువర్ణము ద్రుతముకానేరదు. కన్దోయి, పెంజెలువు మొదలగుచోట్ల నువర్ణము కేవలము లోపింపదుగావున దానిని

గూడ ద్రుతమనం గూడదు. ప్రాంజదువు, లేంగొమ్మ, మొదలగువానిలోం దొలుత నువర్ణము లేకుండుటచేతను, వ్యాకరణ కల్పితమగు నుగాగమము వచ్చినను నది కేవలము లోపింపకుండుట చేతను నట్టి సందర్భములందును ద్రుతమున్నదని యనుకొనం గూడదు. ఈ రీతిగ సంపూర్ణముగ లోపింపం గల నకారమే అనంగా 'న్' అనుపొల్లే ద్రుతమనియు, నిపొల్లుపైం గొన్ని యెడల అ, ఇ, ఉ లు చేరుటయు లోపించుటయుం గలుగుననియు, పదములందు సిద్ధములగు న, ని, ను లు ద్రుతములు కావనియు, నయినను నట్టి సిద్ధములగు కొన్ని న, ని, ను లకు ద్రుతమునకువలె వ్యాకరణకార్యములు గలుగుననియుం జెప్పవలసియున్నది.

ఇదిగాక నకారమునకు మాత్రము ద్రుతసంజ్ఞయేల యుండవలెనో, కావలసినప్పుడు వచ్చి, యక్కఱలేనప్పుడు మఱుంగుపడు 'భయపడు' మొదలగు వానియందలి వైభక్తికము వర్ణమును, 'పందొమ్మిది' మొదలగు వానియందలి 'ది' వర్ణమును, 'క్రొత్త' మొదలగువానియందలి ద్విత్వతకారమును, 'ప్రయిల్లు' మొదలగువానియందలి తెజ్వర్ణకమును, నట్టివి మఱికొన్నియును గూడ ద్రుతములని యేల యనంగూడదో తెలియరాకున్నది.*

* పై రీతిగ ద్రుతవిచారము జేసినపిమ్మట బ్రహ్మశ్రీ వజ్ఝల సీతారామస్వామి శాస్త్రులవారు రచించిన "చింతామణి విషయ పరిశోధనము" అను గ్రంథము జూడం దటస్థించినది. వారందు ద్రుతి స్వరూపమునుగూర్చి విపులముగం జర్చించియున్నారు. ఆ గ్రంథమున వారు సిద్ధాంతము చేయదలంచినది చింతామణి నన్నయభట్టకృతము అను విషయము కావునం దమ వాదమునకనుకూలముగ చింతామణి సూత్రములకు సరిపోవునట్లు నన్నయ ప్రయోగములను సాధించుటకై తమ యుక్తి సంతతిని వినియోగించియున్నారు. ద్రుత స్వరూపము నకారపు పొల్లే యను విషయమున వారితో నేకీభవింతుము. కాని, 'ను' వర్ణమునుగూడ ద్రుతముగనే చింతామణికారుఁడు తలంప లేదను విషయమున వారికిని మాకును నభిప్రాయభేదము గలదు. చింతామణి పై వ్యాఖ్యల రచించిన నారాయణును ([illegible] శ్రీ శాస్త్రులవారుగూడ) నకారపు పొల్లునే కాక, న, ను, వర్ణములనుగూడ ద్రుతములయొక్క రూపాంతరములుగనే పరిగణించియుండిరి. చింతామణిలో '[illegible]' [illegible] కిప్పుడు శాస్త్రులవారు క్రొత్త వ్యాఖ్యానమును జేయుచున్నారు. ద్రుతమనంగా ద్రుతి గలది యని యిప్పుడు చెప్పుచున్న యర్థము. అనంగా 'న్' పైని యచ్చు తొలుత నుండెడిదనియు, ఆయచ్చు లోపింపంగా మిగిలిన 'న్' మాత్రము ద్రుతమనియు వారు చెప్పుచున్నారు. వారివాదము చొప్పున ద్రుతి నందినది, అనంగా మఱుంగుపడినది అచ్చు కావున ఆ యచ్చే ద్రుత సంజ్ఞ నందవలసియున్నది గదా. అట్టియెడ నకారపు పొల్లును ద్రుతమనుట పొసంగదు. సరే, నకారపు పొల్లే ద్రుతమని యొప్పుకొన్నను, మఱుంగుపడి యుండిన 'న్' మీది యచ్చు తిరిగి కనంబడుట కాటంకమేమి గలదు? కావున నకారపు పొల్లును ను

సంధికలుగనిచోట్ల స్వరముకంటె పరమయిన స్వరమునకు యడాగ మము వచ్చి యారెండచ్చులను బ్రత్యేకముగనిలుపును.

య, వ, లు తాకి తెనుఁగున నిట్టిసందర్భములందు ట్, మ్, ర్, లు గూడఁ జేరుచుండును. ఉదా: పేరటురము, గణగణమని, పేదరాలు.

వ్యవహారమునందు 'వ్' 'హ్' లు కూడనొకప్పుడు వచ్చును: ఉదా. ఆవూరు, పదిహేను మొ॥

వ్యవహారమునందు 'అ' 'ఈ' లకచ్చుపరమగునపు డుత్తమ వర్ణ ముల వారియందు యడాగమము కలుగదు: మాఅమ్మ, మీఅత్త; పామరజనుల వాక్కులందు మాత్రము యడాగమము వినఁబడును: మాయమ్మ, మీయత్త.

వర్ణమును దద్వికారమగు నివర్ణమునుగూడ ద్రుతసంజ్ఞను పొందవచ్చునని తేలుచున్నది. ను వర్ణమును ద్రుతముగా నంగీకరించినయెడల చింతామణి కర్తృతా విషయమున నొక యాక్షేపము కలుగుచుండుటచే వారి వాదమార్గము ననుసరింపవలసివచ్చెను. 'ను' వర్ణము కేవల ద్రుతముగా నుండు ప్రయోగములు నన్నయ భారతభాగమున లేవని స్థాపించుటకు శాస్త్రిలవారు ప్రయత్నించుచు, ను వర్ణము గావచ్చినచోట్ల సముచ్చయార్థమును జూపుచు నది సముచ్చయ 'ను' వర్ణముగాని ద్రుతముకాదని త్రోసిపుచ్చుచు వచ్చిరి. కాని, ను వర్ణము కేవల ద్రుతముగా నున్న నన్నయభట్టకృత భారత భాగమందలి ప్రయోగములఁ గొన్ని యీ క్రింద పొందుపఱుపఁ బడినవి

1 మ. జననీ శాపభయ ప్రపీడిత మహా-పర్వేంద్రులన్ సర్పయా
గమిథ్యోత్థ మృత్యువకర్త్రి గతులం - గాకుండఁగాఁ గాచె నం
దును నాస్తీక మునీంద్రు నచ్చుల సద - స్యుల్ సంతసంబంది బో
రనఁ గీర్తించిరి సంతత స్తుతి పదా - రావంబు రమ్యంబుగన్—ఆది. II. 227.

2 మధ్యాక్కర. తను మధ్య దా నొక్క కన్య సురనదీ - తటమున నున్నఁ
గని వక్కన్యకఁ జూచి నీ విట్టి - కమనీయ రూప
వౌనర నా సుతునకు భార్య వగుమన్న - నోడఁబడి యియ్య
యనియెఁ గావునను దాని దగ వివాహ - మగుదు నెయ్యమున.
ఆది. IV. 141.

మధ్యాక్కర. తడయక పుట్టిననాఁడ తల్లి చేఁ - దండ్రిచే విడువఁ
బడితి నిప్పుడు పతిచేతను విడువఁ - బడియెద నొక్క
నడుపులు వేయు నింకేల యిప్పాటి నోములు దొల్లి
కడఁగి నోచితిని గాకేమి యంచును - గందె డెందమున—ఆది. IV. 102

ఆ. వె. ఎట్టి సాధ్వులకును బుట్టిన యిండ్లను
బెద్దగాల మండఁ - దగ్గ దగదు.— ఆది. IV. 66

ఇట్టి యుదాహరణముల నింకను నీయవచ్చును.

అర్ధానుస్వారము

వైదిక సంస్కృత భాషలలో నచ్చుల కనునాసికత్వము గలుగుచుండెడిది. ఇట్టి యనునాసికాచ్చులను అఁ, ఇఁ, ఉఁ అని వ్రాయుచుండెడివారు. కొన్ని సందర్భములందు దీర్ఘాచ్చులును ననునాసికత్వము నొందుచుండెను: మహాన్ + అసి = మహాఁ అసి ; రశ్మీః + ఇవ = రశ్మీఁరివ ; సూనూః + యువన్ = సూనూఁర్యువన్ మొ॥ (చూ. విట్నీ : సంస్కృత - వ్యాకరణము, పేరా 70 మొ. పేరా 209. మొ.) ఇట్టి సందర్భములం దచ్చు లనునాసికములుగ మాఱక, వాని తరువాతి ననునాసికోచ్చారణము జనించుచుండెడిది. సంస్కృతమున వర్గీయాక్షరములకు ముందు 'ఙ, ఞ, ణ, న, మ' లను ననునాసికాక్షరములే యుండెడివి: య, ర, ల, వ, శ, ష, స, హ లకుముం దనుస్వార ముండెడిది. ప్రాకృతములందు హల్లులతోఁ గూడిన యనునాసికధ్వను లనుస్వారములుగ మాఱుటచేఁ గేవల మనుస్వార మందు నిలిచినది. శబ్దముల తుదనుండు మకారము లోపించి దానికి పూర్వమందుండు నచ్చున కనునాసికత్వము గలిగినది. గుజరాతీ, మరాఠీ భాషలలో తుది యచ్చులు కొన్ని, అనగా తుది మకారము లోపింపఁగా మిగిలిన ననుస్వారోచ్చారణమును గలిగియున్నవి: గుజరాతీ, కర్వుఁ (* కరి అవ్వఉం = కర్తవ్యకమ్); **హుఁ** (హఉఁ, హఉం = అహకం అహం); **మరాఠీ:** శేఁ (సయం, శతమ్) ; మోఁతీ (మొత్తిఅం, మౌక్తికమ్) ; మొ॥ నేఁటికొన్ని యార్యభాషలలో నీతుదియచ్చుల యనునాసికోచ్చారణము పోయినది

ప్రాకృతములందు ద్విత్వహల్లులు, అల్పప్రాణము + మహాప్రాణము, లేక అనుస్వారము + అల్ప, మహాప్రాణములు మాత్రము సంయుక్తములుగ నుండెడివి. సంయుక్తాక్షరములకుఁ బూర్వ మందుండు నచ్చు సాధారణముగ హ్రస్వముగ నుండెడిది. రానురా నీసంయుక్తాక్షరములలో నొకహల్లు లోపింపఁగా దానికిఁ బూర్వ మందుండు నచ్చుదీర్ఘమయి హల్లు అనుస్వారముతోఁ గూడియున్నచో ననుస్వారోచ్చారణము నందుచువచ్చినది. నేటి యార్య భాషలయం దట్లేయున్నది : పఞ్చ = పాఁచ్ ; అఙ్క = ఆఁక్ ; వన్ధ్యా = వంఝా = బాఁఝ్ ; భాండీ = హాఁటీ ; పఙ్క = పాఁక్ మొ॥

ప్రాకృతములందు కొన్నియెడల మూలమునం దనునాసికముగా ని యనుస్వారముగాని లేకున్నను నచ్చుల కనుస్వారత్వము గలుగుచుండెను : **హిందీ : సత్య** = సాఁచ్ ; నిద్రా = నీఁద్ ; సర్ప = సాఁప్ మరాఠీ : అశ్రు = ఆఁసూ ; **మహిష** = భైఁస్ ; ప్రాకృతము : వక్ర = వక్క = వంక ; పక్షిన్ = పక్షి = పంఖి మొద.

పై విషయము లాంధ్రభాష కెంతవఱకు ననువర్తించునో విచారింపవలసి యున్నది.

1. తుది మకార మనుస్వారమగుట: భయము + పడి = భయంపడి; విజయము+చేయు=విజయంచేయు: వ్యవహారమున : ధనము=ధనం ; భయము=భయం ; ముఖము = ముఖం, మొఖం, ముహం, మొహం ; పాము = పాఁ ; వాము=వాఁ మొన తెనుఁగు వ్యవహారమునఁ బ్రయత్నించినఁ దప్పఁ దుది ము-వర్ణము నిలువదు.

2. పదమధ్య మకార మనుస్వారమగుట: కముఁజు=కౌఁజు; పముఁజు=పంజు; దుముకు = దూఁకు మొద, వ్యవహారమున : రాముఁడు = రావ్ఁడు; భీముఁడు = భీవ్ఁడు మొద

3. అనుస్వారయుక్త హల్లోపము, పూర్వాచ్చునకు దీర్ఘము:-అంక్క=ఆఁక (చూ అంకిలి); అహంకార హంక్కార = * అంక్కార = ఆఁకరము; అణఁగు = అణ్గు =* అంగు = ఆఁగు; అణఁచు = అణ్చు =* అంచ్చు = ఆఁచు; అంట్టు = ఆఁటు; తనుకు = తన్కు = * తంక్కు = తాఁకు; దనుక = దన్క = * దంక = దాఁక; తంట్ట ; = తాఁట , తివుట = తివ్ట =* తింట్ట = తీఁట; తుంట్టికూర = తూఁటికూర, తుండ్డు = తూఁడు; తెంగ్గు = తేఁగు; తెండ్డు= తేఁడు; తొంగ్గు=తోఁగు; పిణ్డ=పెండ=పేఁడ; పెంట=పేఁట; పెండు = * పేఁడు; లంఘు=లంగ్గు=లాఁగు , లెంక్క = లేఁక, కుంక్కటి = కూఁకటి; పించము = పీఁచము, పుంట్ట = పూఁట; పొంజ్జు = పోఁజు; బొంక్కి = బోఁకి; మంగ్గు = మాఁగు; మింగ్గడ = మీఁగడ; తలయంప్పి = తలాఁపి; లొంగ్గు=లోఁగు; పంక్క = పాఁకు(డు); గొంజ్జు = గోఁజు; ఉంక్కు = ఊఁకు; గండ్డి = గాఁడి; గండ్డు = గాఁడు మొద.

4 సహజముగ ననుస్వారము గలిగిన కొన్ని తెనుఁగు శబ్దములు:— నగ్న = నగ్గ = నంగి , దుక్క = దుంగ ; బుగ్గ = బుంగ , ఉగ్గు=ఉంగు ; కగ్గు = కంగు; కుగ్గు = కుంగు; మగ్గు = మంగు = మాఁగు, ఇగ్గు = * ఇంగు= ఈఁగు ; పిక్కు = పింగు, అజ్జ = అంజ ; అట్ట = అంట ; అట్టు=అంటు ; నట్టు = నంటు ; ఇత్సు = ఇచ్ఛు = * ఇచ్చు = ఇంచు ; ఉబ్బ = ఉంబ = ఉమ్మ;-ఇచ్చు= ఇంచు ; పగలిటి = పగలింటి మొద.

పై యుదాహరణములవలన ననుస్వారవిషయమున నాంధ్రభాష ప్రాకృతమార్గమునే యనుసరించుచున్నదని తెలిసికొనవచ్చును

తెలుఁగున ననుస్వారము సిద్ధమనియు, సాధ్యమనియు రెండువిధములనియు, సిద్ధసాధ్యానుస్వారములు తిరుఁగ బూర్ణార్ధ భేదములచే రెండువిధములుగ

నున్నవనియు నాంధ్రశబ్దచింతామణికారుఁడు తెలిపెను. ఒకప్పుడీ యనుస్వారమును బిందువని కొందఱు చెప్పుదురని యాతఁడే వచించెను. అప్పకవి పూర్ణానుస్వారమునకు దీర్ఘానుస్వారము, అఖండానుస్వారమనియు, నర్ధానుస్వారమునకు హ్రస్వానుస్వారమనియుఁ బేళ్ళుగల్పించెను. అప్పకవి కల్పించిన యీదీర్ఘ, హ్రస్వసంజ్ఞ లనుస్వారవిషయమునఁ దార్థ్యాలయినట్లు దోఁపకపోదు. 'రెండు' అనునప్పుడు హ్రస్వముగను, 'రేండు' అనునప్పుడు దీర్ఘముగను ననుస్వారము వినఁబడుచున్నది. హ్రస్వాచ్చుమీఁది యర్ధానుస్వారమును దీర్ఘముగానే వినఁబడును. పెనంగు, తోలంగు మొద. అర్ధానుస్వారమనునది దీర్ఘము కావుననే యొక శబ్దములోని పూర్ణానుస్వార మర్ధానుస్వారమగు నపుడు పూర్వాచ్చునకు దీర్ఘము కలుగుచున్నది.

అనుస్వారమును గొందఱు బిందువని చెప్పుచున్నారను శబ్దానుశాసనుని వచనమున కప్పకవ్యాదులు తమకాలపు సంప్రదాయము ననుసరించి వ్యాఖ్యానము చేసికొనిరి బిందువనఁగా బొట్టనియు. సున్నయనియు నప్పకవి వ్రాసెను బొట్టనఁగాఁ జుక్క, పూర్వకాలమున ననఁగాఁ బండ్రెండవ శతాబ్దమువఱకును ననుస్వారము జుక్కగనే వ్రాయుచుండెడివారు. ఆ చుక్క నక్షరమునకుఁ బ్రక్కగా కాక తలపై నిలుపుచుండెడివారు. రానురానది వ్రాఁతయందు ప్రక్కకుఁ జేరికొనుటయే కాక నిండుసున్నగకూడఁ బరిణమించినది. రాజరాజనరేంద్రుని కాలమున ననుస్వారమును వ్రాయుపట్ల ననునాసికాక్షరములనే చాలవఱకు వ్రాయుచుండెడివారు: డక్కలప్రాణ్ణి, జరిపిబ్బువారు; పూణ్ణ; మీన్ద; మొద. బిందువును దలపై వ్రాయునాచారమును నాకాలమున నుండెను. తరువాతి కాలమునఁ బూర్ణానుస్వారమును వ్రాయవలసినప్పుడు సున్నపెట్టి దానిమీఁది హల్లునకు ద్విత్వ మిచ్చుచుండెడివారు. ఇంద్దుల, ఇంక్క; మొద. ఖండానుస్వారమును దెలుపుటకు ద్విత్వములేని హల్లునుమాత్రము వ్రాయుచుండెడివారు; ఇంక మొద. ఈ యాచారమన్ని శాసనములందను నొక్కతీరున లేదు. చూ మూణ్టికి, ఒకణ్టికి మొద.

సంస్కృతమునందలి ఖండానుస్వారమును దెలుపుట కక్షరముతలపై 'రంగవల్లి' యను నర్ధచంద్రాకృతిగల గుఱుతు నుంచువాడుక గలదు. ఓఀ; సఀంస్కరోతి ; మొద. ఇట్టి గుఱుతును దెనుఁగున నర్ధానుస్వారమునకు వాడుచుండిరో లేదో తెలిసికొనుట కాధారములులేవు. అర్ధానుస్వారమున కఱసున్న—అనఁగా 'ఁ' అను చిహ్నమును వాడుట చాల నవీనాచారము. తెనుఁగునకు ముద్రణసౌకర్యములు కలిగినతరువాత నీ గుఱు తేర్పడినదని చెప్పవచ్చును. ప్రాచీనశాసనములందును దాళపత్రగ్రంథము

లందును నర్ధబిందువుగాని, యఱసున్నగాని కాన్పింపదు. పైఁజెప్పినట్లు నిండు సున్నయే వాడుకయందుండెడిది; హల్లులకు ద్విత్వమును గల్పించుటచే నొక్కప్పుడు పూర్ణానుస్వారోచ్చారణమును దెలుపుచుండెడివారు. వ్యాయసకాండ్రర్ధానుస్వారము నుచ్చరింపనిపట్ల నెట్టి గుఱుతును నుపయోగించెడివారు కారు.

సిద్ధానుస్వారమనఁగా నాంధ్రమున నా శబ్దము వెలసిన నాఁటనుండియు శబ్దములందు గనఁబడుచున్న యనుస్వారము. సిద్ధపూర్ణానుస్వారమున కుదాహరణములు : పొంకము, ఇంతి; పొందు, సొంపు, మొద. సిద్ధార్ధానుస్వారమున కుదాహరణములు : వెలఁద, చెలఁగు, తలఁచు మొద.

సాధ్యానుస్వారమనఁగా సంధి, సమాసాది కార్యములచే శబ్దములందు గలుగు ననుస్వారము. ఇది సకారానుకార స్థానములందు గూడరావచ్చును. సాధ్యపూర్ణానుస్వారమున కుదాహరణములు: క్రొంబసిడి, పందొమ్మిది, అందదుకు, కెందొవ, చెంగల్వ, తళుకుంగజ్జలు, తలంబ్రాలు, వెనుఁగొండ, సంగోరు:— కెందమ్మి, చెంగిలువ, ముంగొంగు, వంజెఱఁగు— మొదలగు శబ్దములందు పూర్ణానుస్వారము మొదటి నుండియు నున్నది గావున వానిని సాధ్యపూర్ణానుస్వారమున కుదాహరణములుగ నిచ్చుట తగదని తోఁచు చున్నది.

సాధ్యార్ధానుస్వారము ప్రతిమ స్థానమునను, గొన్నియెడల సాధ్యపూర్ణానుస్వారమునకు బదులుగను వచ్చుచుండును:— జలజాతముఁగొలుతు ; తలఁబ్రాలు మొద.

ప్రాకృతములందును నేఁటి యార్యభాషలయందును ననుస్వారమే హల్లునకైనను బూర్వమందు రావచ్చును. తెనుఁగునందది పరుషసరళములకుఁ బూర్వమందే కాన్పించును. తెనుఁగున మహాప్రాణములు లేవుగావున వానితోఁ బ్రసక్తిలేదు.* య, ర, ఱ, ల, వ, స, హ, ళ లకుఁ బూర్వమునఁ దెనుఁగున బూర్ణార్ధానుస్వారములు రెండును నుండవు. 'న, మ' లకుఁ బూర్వమందనుస్వారముంచి వ్రాయునాచారము తాళపత్ర గ్రంథములందు గానవచ్చుచున్నది: ఉంన్న, ఉంమ్మ మొద.

దీర్ఘముపై నున్నది యర్ధానుస్వారముగాని పూర్ణముగాదు. అర్ధానుస్వారము 'అఁట, ఇఁక, చుఁడు' అనువానిలోఁ దప్పఁ బదముల తొలియచ్చు పైఁగాన్పింపదు.

తెనుఁగు పదములందలి యర్ధానుస్వారమును నిర్ణయించుట కయిదు మార్గములున్నవి. (1) ఆ పదములందలి యర్ధానుస్వారముతోఁగూడిన హల్లు పద్యముల ప్రాసస్థానమందు గనఁబడుట; లేదా పద్యగణము సరిపోవుట కర్ధా

నుస్వారము పూర్ణానుస్వారమగుట; (2) శాసనములం దాయాపదము లర్ధానుస్వారచిహ్నముతోఁ గాన్పించుట; (3) లాక్షణికులును నైఘంటుకులును నాయాపదము లర్ధానుస్వారయుక్తములని చెప్పుట; (4) నేఁటివాడుకయం దాయాపదములం దర్ధానుస్వారోచ్చారణము వినఁబడుట ; (5) ఇతర ద్రావిడ భాషలయందును, ప్రాచీనార్వాచీనార్యభాషలయందును, తెనుఁగు పదములతో సంబంధముగల పదములం దనునాసికముగాని యనుస్వారముగాని యుండుట.

వీనిలో మొదటి రెండుమార్గములును దెనుఁగుపదములందలి యర్ధానుస్వారనిర్ణయమునకుఁ జాలవఱకుఁ దోడ్పడును. అర్ధానుస్వారజ్ఞానమును నన్నయ, ఎఱ్ఱన, తిక్కన, నన్నెచోడుల గ్రంథములవలన నెక్కువనిశ్చయముగ సంపాదింపవచ్చునని తోఁచుచున్నది. ఆ తరువాతికవుల గ్రంథములందు ప్రాసస్థానమున సాంకర్యము కలిగినది. అర్ధానుస్వార మేశబ్దముననుండవలెనను విషయమునఁ జాల తబ్బిబ్బులు గలిగినవి. ప్రాసముకొఱకును గణముల కొఱకును గొందఱుకవులు కష్టార్తులు పడసాఁగిరి. కావున నర్ధానుస్వారనిర్ణయము పట్లఁ బైనుదాహరించిన కవుల గ్రంథములే ప్రమాణమగుచున్నవి. ఇతర కవుల గ్రంథములందలిపదములు పై వారిమార్గము ననుసరించుచో నా ప్రయోగములకు మఱింత బలము గలుగును ; పూర్వకవుల ప్రయోగములచే స్థిరములుగాని యర్వాచీనుల ప్రయోగములు సందేహాస్పదముల క్రిందఁ జేర్పవలయును ; అందుఁ బూర్వకవిప్రయోగవిరుద్ధములయినచో నర్వాచీనులకుఁ బ్రమాణము లేదనియే చెప్పవచ్చును. శాసనములం దర్ధానుస్వారమున్నయెడల నా కాలమున నాశబ్దమునం దర్ధానుస్వారమున్నదనియే నిర్ణయింపవచ్చును. ఇఁక లాక్షణికులయు నిఘంటుకారులయు నుదాహరణములు పూర్వకవిప్రయోగములనుబట్టి విమర్శించుకొనవలసియున్నది. నేఁటివాడుకయం దర్ధానుస్వారము గొన్ని ప్రాంతములయం దున్నను నది పూర్వకాలముననుండియు నుండెనో, యిటీవలఁ గలిగెనో కనుఁగొనవలెను. ఇతర భాషలయందు మూలపదములలో ననునాసికానుస్వారముల యుచ్చారణమున్నను దెనుఁగునఁగూడ నదియుండవలెనను నియమము లేదు. ఇతరభాషలయందలి యనుస్వారోచ్చారణమును దెనుఁగువా రాదినుండియు విడిచియుండవచ్చును ; అనుస్వారములేని పదములఁ గొన్నిటిని గ్రొత్తగ సానుస్వారముగ నుచ్చరించుకొనవచ్చును. అయినను నర్ధానుస్వారనిర్ణయమునఁ దుదిమూఁడు మార్గములను గొలఁదిగనైన నుపకరింపక పోవు.

ఈ క్రింది పట్టికలో శబ్దరత్నాకరకారుఁ డిచ్చిన యర్ధానుస్వారముగల పదములు చేర్పఁబడినవి. వానికి శాసనములనుండియు, నతఁ డుదాహరింపని యితరగ్రంథములనుండియు పదములు చేర్పఁబడినవి.

ప్రాసగణములచే నిరూఢములైన పదములకును, దక్షిణహిందూదేశ శాసనావళి (South Indian Inscriptions) IV, V, VI, సంపుటములలో దొరకిన పదములకును నాశ్వాసాది సంఖ్య లీఁబడినవి. ఈ పట్టికలో × అను గుఱుతుగల పదము శ. ర. లో నియఁ బడినది కాదనియు, V అను గుఱుతు అప్పకవికూడ నుదాహరించెననియు, v అనునది యితర విధములఁ బట్టికలోఁ జేరినదనియుఁ, బ్రత్యేకముగ నంకెలుండినచో నవి శాలివాహనశకవత్సర సంఖ్యలనియు, రోమనుఅంకెలును పిదప నింగ్లీషు అంకెలును నున్నచో నవి దక్షిణ హిందూదేశశాసనసంపుటములసంఖ్యయు నందలి శాసనసంఖ్య యుననియుఁ దెలియవలెను. పదముతరువాత నెట్టి యంకెయు లేకున్నచో దానియం దనుస్వారమున్నదనుటకు నిఘంటుకారుఁడు తప్ప మఱి యెట్టి ప్రమాణమును లేదని తెలియవలెను.

ఈ క్రిందఁ జూపిన పదములందలి యర్ధానుస్వారములు ప్రాసస్థలము లందుండుటచేతను నాయా పద్యముల గణానుసారముగ నవి నిండుసున్నలగుట చేతను, శాసనములందనుస్వారయుతములుగఁ గాన్పించుటచేతను యర్ధానుస్వారములు గలవిగ నిర్ణయింపఁబడినవి.

ఁక

ఆఁక (ద్రోణ. I. 201; నిర్వ. VII; హరి. పూ. VII. 13 నృసిం. IV. 113; కుమా II. 849); ఉట్టాఁక (కాశీ. III , కాశీ VII); ఆఁక రము (ఆది. VIII. 203; రా. యు కాం.), ఆఁకలి (ద్రోణ II. 19, నృసిం. IV. 113; బసవ. 43); ఇఁక (అర. I.); ఈఁకెర (బసవ. 239 పు. 10 పంక్తి; 160 పు.); ఏఁకట (భీమ. II; మను. III), ఏఁకరు (రుక్మా. IV); కడఁక (విక్ర. III); కఱఁక (భాగ V); కాఁక (జై. I); కాఁకర (బహులా. IV. 49); కూఁకె (శేష. I.); కూఁకట (పండితా. 371 పు; కళా. I); జూఁక (భీమ. IV. 4-వ. అనుప్రాసము); తోఁక (భాగ. VIII; పండితా. 343 పు; బసవ. 238 పు. 22 పం.), నాయఁ(ం)కరము (పాండు. I; శా. శ. 1440, 1453); నూఁకము (శా శ. 1074); పోఁక (కుమా. II. 89; శా. శ. 1021, 1072, 1087, 1094, 1191; ద. ఇం. శా. IV. 102; V. 65); పోఁకముడి (ఉ. రా. VI); ప్రోఁక (పండితా. 72 పు; బసవ. (174 పు. 5 పం.); మలఁక (కాశీ V), మూఁకన (శా. శ, 1156); మూఁకము (శా. శ. 11) మూఁక (ఆది VIII. 203; ద్రోణ. II. 136; ద్రోణ. III. 263; పండితా. 278 పు; బసవ. 29 పు. 130పు. 22పం; 160 పు. 11 పం); మేఁకి (బసవ. 97 పు. 6పం; శా. శ. 1152. 1178); మోఁకరించు (బసవ. 224 పు. 1 పం); మోఁకతెల్లు (భాగ. VIII).

రోఁకలి (నిర్వ. VII ; జై. I) ; లేంక (శా. శ. 1268); వాఁక (బసవ; 130 పు. 22 పం.) ; వీఁక (ఆది. VIII. 203 ; అర. III. 312 ; భీష్మ. I. 254 ; ద్రోణ I. 201 ; II. 19, 136 ; అశ్వ. IV. 21 ; నిర్వ. IV. 55 ; VII; నృసిం. IV. 113 ; కుమా. II. 849 ; పండితా. పుటలు 72, 75, 153, 307, 347; బసవ 97 పు. 6 పం ; 230 పు. 22 పం; 239 పు. 12 పం.; భాగ. VIII. ; రా. బాలకాం.), వ్రేఁకన (ద్రోణ. I. 201) ; వ్రేఁకము (జై. I).

ఁకా

నూంకాండి (శా. శ 1094) ; మాంకాసాని (శా. శ. 11) ; మోఁకాలు (రా. యు. కాం , రామా. యుద్ధ ; పండితా. 371, 372 ; బసవ. 224 పు. 1 పం.)

ఁకి.

వాఁకిట (పండితా. 278పు ; 343పు.) ; తాఁకించు (భో. VI) . మాంకినాయండు (శా. శ. 11.).

ఁకు

ఆంకులు (ద. ఇం. శా. V. 25) , ఊఁకు (భాగ. X), కలఁకులు (అర. III.) ; తేఁకువ (ద్రోణ II. 19 , భో. IV) , తొలఁకు (హ. V ; య. IV ; విష్ణుపు. VII) ; నడుఁకు (నిర్వ II) ; పలుఁకున (చంద్ర.) ; నాయఁకుఁడు (చంద్రా. II) ; నూఁకు (పండితా 397పు ; బసవ. 15పు) ; వెనఁకువ (చంద్ర.), ప్రాఁకు (హరి పూ VII 13 , రా. యు. కాం.) ; బెడఁకు (కళా. IV ; వసు IV) , మొలఁకువ (విరా. I.) ; మ్రాఁకులు (అర III. 312 , ద. ఇం. శా. IV. 1021 , శా శ. 1087) ; *మ్రోఁకు (బసవ. 194పు 5పం.) ; వడఁకు (నై . VI , హ V) పోఁకులు (రా. బాలకాం) ; పలుఁకులు (హరి ఉ. III) ; సోఁకు (బసవ. 67) , సోఁకు (కుమా. II. 89) . తాఁకు (ఆది VIII. 203 , భీష్మ I. 254 , ద్రోణ I. 201 ; II. 263 ; అశ్వ. IV. 21 , నిర్వ. IV. 55; VII ; నృ. IV. 113 ; పండితా. 75, 153, 372, 397 ; బసవ. 174 పు. 7 పం.).

ఁకొ

ఆఁకొను (పండితా. 347పు ; బసవ. 67పు.) ; ఊఁకొను (హరి. ఉ. III) ; తోఁకొని (బసవ. 29పు. 8పం ; భో. IV.) ; దొరఁకొను (భాగ. I.); ప్రాఁకొను (వేమన శతకము).

ఁగ

ఈఁగ (పండితా. 1521 పు.) ; * ఈఁగరులోఁడు (కుమా. I. 492) ; గొజ్జఁగ (మను III), గొజ్జెఁగ (కళా. IV) ; చాఁగఱ (హరి ఉ VI), చాంగలమ్మ (శా శ. 1440) ; తుఱుఁగలించు (విజ. III) ; నాఁగలి (హరి ఉ. VI 181) ; పాఁగము (పండితా. 398పు) ; బలఁగము (కళా. III) ; మండెఁగ (నైష VII) మూఁగను (కవిక. IV) ; లాఁగ (ఆశ్వ. II. 151), లేఁగ (బసవ. 239పు. 7 పం), వలంగలేటి (శా శ. 1191) ; వెలఁగ (భాగ X), సంపెఁగ (య. IV) ; నాఁగటి (పండితా. 29పు ; బసవ. 111పు 7పం)

ఁగా

నూఁగారు (హరి. పూ VI 180), మీఁగాలు (పండితా. 132) ; వీఁగారు (కుమా. II. 9)

ఁగి

కౌఁగిలి (పండితా. 144పు), చెనఁగి (హంస IV) ; జోడఁగి (పు. II)

ఁగు.

అనఁగు (హరి. ఉ IV) ; అనుఁగు (హరి. ఉ. III. ; శా. శ. 1235) ; అరఁగు (ఆము V), అఱుఁగు (రంచా IV) ; అలఁగు (భాగ. I) ; ఆఁగు=అణఁగు, నిషేధించు (ఆప III; అశ్వ 216; కుమా I. 492;పండితా. 352 పు; రామా VIII), ఉఱఁగు (పండితా. 352పు); ఈఁగు (పండితా. 352పు; పాండు I) ; ఏఁగు (పండితా. 94, 132, 144, 352 ; కళా III) ; కడఁగు (హరి. ఉ V) ; కరఁగు (లక్ష్మీ III) ; కాఁగు (భాగ. IX) ; గొడఁగు (పాండు. IV) ; చనుఁగు (గాంసు V) ; చిదుఁగు (కాశీ VI) ; చెఱఁగు (రామా. VII), చెలఁగు (అను 77) ; చాఁగు (బసవ. 9, 11, 213 పు. 6 పం), చాఁగురె (విజ. II) ; జుమ్మఁగు (చంద్రా II); జుణుఁగు (రామా. VIII) ; డాఁగు (కుమా I. 4, 492) ; తఱుఁగు (నిర్వ V), తునుఁగు (అచ్చ. అర కాం), తెఱఁగు (అచ్చ. యు. కాం.) ; తెలుఁగు (శా. శ. 1407 ; ద. ఇం. శా IV. 988) ; * తేఁగు (పండితా 352పు) ; తొడఁగు (శాంతి. II ; పండితా. 28, 371 ; భా. VII) ; తొరఁగు (విజ I) ; తొఱఁగు (కళా. VII) ; తొలఁగు (శివ I) ; తోఁగు (పండితా. 352పు ; పాండు. I ; కళా. III) ; దాఁగు (పండితా. 352) ; నలఁగు (ఉ. హరి. II ; V : కళా. IV) ; నలుఁగు (గాంచా. IV) ; నిసుఁగు (అచ్చ.

యు. కాం); నురుఁగు (రాజ. I.); పలుఁగు (సభా. I ; ఉ హరి. II); (కొమ్మన) పొంగుపూంఁకి (ద ఇం శా. V. 65) ; (గంగన) పొంగు (శా. శ. 1122) ; పెనఁగు (బసవ. 13పు) ; పెరుఁగు (మార్క. III ; పాండు. V ; హంస II) ; పొనుఁగు (లక్ష్మీ I) ; పొసఁగు (ఉద్యో. IV ; హ. వ. II ; పాంచా. I ; శశాం.II) ; బెడఁగు (వసు V : కళా.III ; భాను. I , యుద్ధమల్లుని బెజవాడ శాసనము) ; మడఁగు (మార్క. VI. వ. అనుప్రాసము) ; మనుఁగు (ఉ. హరి. V. ; పా II ; రుక్మి. V) ; మఱుఁగు (కళా. IV) ; మలఁగు (భీ IV) ; మిడుఁగుఱు (మార్క VI) ; మునుఁగు (అను. IV) ; ముసుఁగు (పర IV) , మూఁగు (కళా. III : పండితా. 94, 151, 352 పుటలు ; బసవ. 239పు. 7పం.) ; మెఱుఁగు (కర్ణ. II ; విజ. III ; భల్లా I.) ; మొఱఁగు (భాగ. X. వ. అను ప్రాసము) ; మొఱుఁగు (ఆధ్యా. అ కాం) , మ్రాఁగు (పూ. III) ; మ్రోఁగు (రామా. VIII) , రేఁగు (హరి. ఉ. VI. 181 ; పండితా 29, 352 పుటలు) ; లోఁగు (అశ్వ. II. 151 , కుమా. I 4, 492 ; పండితా. 371 పు ; కళా. III ; అను. V) , వాఁగు (శా. శ. 1440, 1483) ; వీఁగు (ఆది II. 84 ; కుమా.I. 4 ; పండితా. 151, 352, 371 పుటలు ; బసవ 111 పు. 7 పం.) ; వెడఁగు (అశ్వ. I. 195 ; అచ్చ. సుం. కాం.) ; వెలుఁగు (మార్క VII ; చంద్రా I ; శా శ 1076) , వేఁగులవాడు (విక్ర. VIII. 57) ; వ్రేఁగు (హరి. ఉ. 181 , కుమా. II. 9); నురుఁగు (విక్ర. III).

ఁచ

కాఁచర (ఆం. భా. ద్వి. వ.).

ఁచా

నాంచారు.

ఁచి

ప్రాఁచి (బసవ. 70 పు)

ఁచు

అలఁచు (మార్క. V) ; ఆఁచు (కళా. I వ. అను ప్రాసము); ఊఁచు (కళా. I .) ; డాఁచు (పండితా. 82 పు.) ; తొలఁచు (పాండు. II); త్రేఁచు (పండితా. 271 పు.) ; నలఁచు (రాఘ. II) ; పూంచు (పండితా. 271 పు. శశాం. IV) ; పెనఁచు (భో. II) ;*పోఁచు (పండితా. 82 పు) ; మలఁచు

(చంద్రా. II.) ; లాంచు (హరిశ్చ. II.) ; లోంచు (కళా. I.) ; వాంచు (విష్ణు. VI) ; సయించు (భాగ. ద్వి. III.)

ంజు

కడంజు (ఆం. భా. ద్వి. సిం.) ; కురుంజు (విజ. II.) ; పరుంజు (మను. IV.) ; రోంజు (బసవ. 186 పు. 6 పం.) ; వెరజు (ఆము. IV)

ంట

ఏంట (ఆను. III. 104) ; ఒకంట (శా.శ. 1172) ; తీంట (పండితా. 273, 307 పుటలు) , తూంట (పండితా 102, 273 పుటలు) ; తోంట (శా.శ. 1172, 1307, 1440) ; పూండోంట (శా. శ 1186) ; పూంట (ద. ఇం. శా. 1018) ; పైంట (పాంచా. V) , బీంట (అచ్చ కిష్కి- కాం.) ; వేంట (ఉద్యో. IV. 107 ; బసవ. 79 పు. 24 పం , రా. యు. కాం ; భాగ. IX.) ; వేంటగిరి (రా. వి. III.)

ంటా

ఊంటాకు (భాస్క- అర. 197)

ంటి

ంటి,- ఇంటి,- ఇంటి,- ఇన్టి-ఉన్నింటి (అర I 95) ; ఒక్కంటి (విరా. I. 135 , ద ఇం. శా. V. 12); ఒకట్టి. (ద ఇం శా. V 15); ఒక్కట్టి(శా. శ. 1172) నూంటి(శా. శ 1281), ఏంబమిట్టి(శా. శ. 1172) ; ఒదిట్టి (శా.శ. 1172); పదింటి(ద.ఇం. శా. V. 12); యిన్నూంటి (ద ఇం శా. 4); యెంభదింటి (ద. ఇం. శా 15,17); *ఏంటికి=ఏమిటికి (రంగరా. యు 321, కళా. III, భాగ. IV.); తాంటిపత్తి (శా శ 1181), తేంకి (భాస్క- అర. 197); పరంటి (ఆము. I.) ; పరంటి (భో. VI); బంటి (రా. అర కాం); సురంటి (చంద్రా. II) ; సురంటి (శా. శ. 1532) , సురంటి (శశాం III , చంద్ర.)

ంటు

*కాంటు (పండితా 102 పు.), క్రేంటు (భల్లా I);గంటు (భాగ. IV.); తూంటు (ఆను. III. 301) , దాంటు (బసవ. 15 పు. 16 పం.) , * నాంటు (ఉద్యో. IV. 407 ; బసవ. 15 పు 16 పం ; పండితా. 113 పు.) ; పొరంటు (ఆము. IV) ; బేంటు (ఆను V) ; మాంటు (రంగరా. యు 321) ; *మీంటు (ఉద్యో. IV. 497).

ండ

చోండనాట్టి (ద. ఇం. శా. 1014 ; చౌండయ్య (పండితా. I. 3553 పం.) ; మాండలు 1051) ; తూండరి (భో. VI.)

ఁడా

ఏఁడాది (ఉ. రా. VII ; శా. శ. 1172).

ఁడి

ఆండి (పెరుమాండి నాయుండు, ద. ఇం శా. IV. 974) ; బ్రమ్మాండి, భీమాండి (శా. శ. 1123); ఏఁడి=ఎక్కడనున్నాఁడు (అచ్చ. అ కాం); చూఁడి (పండితా. 53 పు), తాండిపటిరి (శా శ 1181) ; పసిఁడి (రాశి V), పిహిండి (ద. ఇం శా. IV, 938;-శా. శ 1211, 1265 , 1275); గాఁడి (ఆరి V. 218 ; శా. శ. 1268) ; పిల్లాఁడి (కళా. VII.) ; పూండి (జీడిపూండి, ద. ఇం శా. V. 43, 74 ; శా. శ. 1192) ; మైఁడి (భాస్క అర 25) ; పోఁడి (ఆది. III. 112 ; ఆర. V. 28 ; బసవ. 76 పు II పం ; 87 పు 12 పం ; 316 పు; పండితా. 41, 210, 311 పుటలు) ; పోఁడిమి (విరా I 238 , V. 110 , ఉద్యో. III. IV. 35 ; భీష్మ III. 325 , ద్రోణ I 232 ; కర్ణ II 375, 392 ; కళా. III); పూఁబోఁడి (భీ. I); వాఁడిమి (ఆది. III. 12; విరా I 238 ; V. 110 ,ఉద్యో. III, IV 35; భీష్మ. III 325, ద్రోణ. I. 232 ; IV. 57, 202 ; కర్ణ. I ; II 392 ; శల్య I. 148 ; సౌ I; శాంతి II 11 , నిర్వ X.); వేఁడి, వేఁడిమి (విరా. V. 110 ; ఉద్యో. III, భీష్మ. III. 325; ద్రోణ I. 232; కర్ణ II 302 ; భో. I ; IV.)

ఁడు

ఆఁడు (పుంప్రత్యయము) ఆశ్ర. II 97 ; ఆఁడు= స్త్రీ (విరా I. 238, పండితా. 54, 210 పుటలు) ; - ఎఁడు=ఒరిమార్థక ప్రత్యయము (అడ్డెండు. శా. శ. 1189 ; 1006 ; ద. ఇం. శా IV 974 ; తివెండు, శా. శ. 1183 . తవ్వెండు, శా. శ 1114 , తూమెండు, శా శ. 1244 , పుటెండు, శా. శ. 1192 ; పుట్టెండు, ద. ఇం శా IV 773 ; తూమెండు, శా శ. 1205 ; ద ఇం. శా. V. 15 ; సోలెండు. శా శ 1154) , ఎక్కుఁడు (అర I 391 , V. 33 ; పండితా. 405 పు.) ; కాఁడు క్రి (పాండు IV);- కాఁడు = పుంప్రత్య యము (ఆర. V. 191 : ఆవజకాండు, కరడకాండు, కహాళకాండు, మద్యల కాండ్రు, శా. శ. 1172) ; చూఁడు = కాల్చు జై. V.); తూఁడు (విజ I.) , నింపుండు (కుమా I 217); నేఁడు (ఆది III 112;ఉద్యో IV. 35; భీష్మ. VI. III. 325 ; ఆశ్ర. II. 97. ద్రోణ I. 232);- నేండు (పుం ప్రత్యయము); శా. శ. 1191 ; ఏఁడులుఁ బూఁడులు (జై. IV. పాంచా. IV);* పోయుండు (కుమా. I. 217); బోండు (శా. శ. 1193); మూఁడు (ద్రోణ. IV. 27.202; కర్ణ II. 375 ; శల్య. I. 148; శాంతి. II. 11 ; హరి. ఉ. IV. 167; పండితా.

53, 113 పుటలు, రా. యు. కాం; శా. శ. 1072, 1268; ద. ఇం. శా. IV. 974); పదుమూండు (శా. శ. 1220); వేఁడు (ఆది. V. 218; అను. II. 280; బసవ. 66 పు; 87 పు. 12 పం; పండితా. 54, 319 పుటలు.

ఁత

అలఁత (కర్ణ IV; అని III), ఊఁత (అను VI; శివ ఉ. III.); కడఁత (ఆ. భా. ద్వి ప); కూంతలు (ద ఇం శా. IV. 938); కొఱఁత (అచ్చ. సుం. కాం); చేఁత (మను. III); చేఁతఱికము (పంచ. నా. I); నేఁత (అను VI), పాఁతఱ (బసవ. 72 పు 12 పం); పూఁత (మను III); పూంతకు లేంతలు (శా. శ 1275), ప్రాఁత (ఉ. హరి. IV; శా. శ. 1121); రోఁత (శివ. ఉ. II, భల్లా V.); లేఁత (మను. III, శివ. ఉ. II; శా. శ. 1275); * వేఁతరు (మను. III)

ఁతి

కడఁతి (శుక. I), * చేఁతిఁ (శివ ఉ II); లాఁతి (ఉ. హరి. IV.) వలఁతి (ఉద్యో. III)

ఁతు

అన్న వ్రాంతు (ద. ఇం. శా. IV. 1380); లోఁతు (నిర్వ. VIII.) 49; బసవ I 74 పు. 12 పం), కూంతులు (శా. శ. 1005; కూన్తులు) (శా. శ. 1151, 1197).

ఁద

చీఁదఱ (హరి. ఉ. I. 103; భో. VI.) బెడఁద (రసి. V.); మీఁద (భీష్మ. I. 188 మాన. 61, బసవ. 25 పు. 19 పం; 71 పు. 1 పం.); నలుఁద (బసవ. 136 పు; చెన్న. IV.); కడిఁది;) ఉర. III; కళా. VII); మఱఁది (భల్లా V; భాను. IV, శా. శ. 1163, 1453); మీఁది (శా శ. 1094, 1326, 1344) వెలఁది (హ. న. II; విజ. I)

ఁదు

అలఁదురు (విరా. I.); ఈఁదు (నిర్వ. VIII. 49); ఊఁదు (భీష్మ I. 188); * ఏఁదు (నృసిం. V. 12); ఏఁదుము (ద. ఇం. శా. IV. 974; శా. శ. 1172, 1235), పిఱుఁదు (ఆది. IV.); మోఁదు (మాన. 61; నృసిం. V. 12. హరి. ఉ. I. 103, ఉ. హరి. VI); వెలఁదుకి (అచ్చ. సుం. కాం.); వేఁదలు (నృసిం. V. 12; లక్ష్మి. V).

ఁగె

గేందెలు (శా. శ. 1072.)

ఁడో.

పూఁడోంట (శా. శ 1186).

ఁప

ప్రాఁపల్లి (శా. శ. 1220).

ఁపు

* అచ్చఁపు (నృసిం. I. 67), కాఁపు (పంచ. వేం. IV, ద ఇం. శా V. 65 ; శా శ. 1043. 1056, 1072, 1481) ; కాఁపురము (పంచ. వేం. IV.) ; చేఁపు (చెన్న IV) ; తలఁపు (ఉద్యో. I); తీఁపురము (పంచ. వేం. IV); లోఁపు (శా శ. 1307, 1319); దాఁపురము (పంచ వేం. IV.) పోఁపు చెన్న. IV) ; మూఁపు (హరి. పూ VI. 180)

ఁబో

ఆఁబోతు (పండితా. 390, శా. శ. 1135), పూఁబోఁడి (?. I.)

భ

యేంభది (శా. శ. 1235) ; యేంభయి (ద ఇం. శా. V. 76), యేంభయును (శా. శ. 1172) ; యేంభయేను (శా. శ. 1172)

పై ప్రయోగములను బట్టి యీ యీ పదములతో సంబంధించిన మఱికొన్ని పదములందును నర్ధానుస్వార మండవలెనని నిర్ణయింపవచ్చును. కాని, వాని యుచ్చారణములకుఁ బ్రమాణములు దొరకలేదని గ్రహింపవలెను. అఁట, అట్టాఁకలి; అలఁతి; ఆఁకట్టు ; ఆఁకత్రాళ్లు, ఆఁకపడు, ఆఁకపెట్టు. ఆఁచికొను, ఆఁడంగి, ఆఁడది,—ఆఁడి, ఆఁడుకట్టు (—కూఁతురు, —తోడు, పడుచు, —పాప, —పుట్టువు,—బిడ్డ), ఆఁకుది, ఆఁదోఁక (-పాటు), ఆఁపు, ఆఁబసి, ఇఁగ, ఈఁదులాడు, ఊఁక, ఊఁకించు, ఊఁకున, ఊఁకువగు, ఊఁకొట్టు, ఊఁగాడు, ఊఁటు, ఊఁతము, ఊఁపు, ఊఁపురము, ఎడఁతాకు, ఎరఁగుడు, ఎలుఁగించు, ఎసరేఁగు, ఏఁకేరి, ఏఁకారు, ఏనుఁగు, ఏఁబంద్రు, ఏఁబది, ఏఁబలము, ఏసరేఁగు, ఓకాఁపు, కముఁజు, కిరఁచు, కలఁత, కలఁకులు, కలఁగు, కలఁచు, కలఁత, కాఁగుడు, కాఁడు, కాఁడి, కాఁపడము, కాఁపుడు, కాఁపురము, కాఁపురించు, కూఁకరించు, కూఁత, కైచాఁపులు, కైసేఁత, కొఱఁకులు, కొలఁకులు, కోఁత, కౌఁగిలించు (-ంత; ంపు); కౌఁజు, క్రాఁక, క్రాఁగు, క్రాఁగుడు, క్రాఁచు, క్రేఁటుకొను, గీఁత, గొణఁగు, గవఁకులు, గాఁడి, గాఁడిగడుగు, గోఁతి, గాఁడు. గూఁడు, గూఁడుబండి, గోఁగులు, చెన్నఁగి, చేఁపుడు, చాఁగిలింత, చాఁగిల్లు, చివ్వఁగి, చెరపఁ, చేఁత్రాడు, చాఁచు, చుఁడి, చుఁడు, దాఁగనమ్రుచ్చులు, దాఁగిలి మూఁతలు

(—మ్రుచ్చులు), డాఁగుడుమూఁతలు, దాఁగురించు (-గత), దాఁగురుమూఁతలు, తాఁపు, తలఁచు, తలపోఁత, తాఁకుడు, తాఁకుడల, తలాఁపి, తల్లఁపి, తాఁబేలు, తీఁడిరించు, తుఱుఁగలి, తూఁటరి, తూఁటు, తూఁటికూర, తునుఁగు, తొండఁకు, తొలఁకాసు, తోఁటకాఁపు, తేఁకు. తోఁటకూర, తోఁటటీఁడు, త్రేఁపు, దాఁక, దాఁకోను, దాఁగనమ్రుచ్చులు, దాఁగిలిమూఁతలు (-మ్రుచ్చులు), దాఁగురించు (-గత), దాఁగురుమూఁతలు, దాఁపన, దాఁపరము, దాఁపరించు, దూఁకలి. దూఁకు, దూఁకోను, దూఁకుడు, దూఁట, దూఁడ, దూఁటుకోను, దూఁబెన, దేఁకు, దొరఁకు సన్న్యాసి, నలఁక, నలఁగుడు, నలుఁగుడు నాఁగెలు, నాఁగేలు, నాయఁకవాఁడి, నిఁగు, నెంజిఁపలు, నెలఁత, నెలఁతుక, నేఁజెల్ల, నేఁతరి, నోఁచు, నోఁత, పడఁతి, పడఁతె, పలుగాఁడి, పాఁత, పాఁతు, పాఁప (రము), పిసఁగు, పిరుపీఁకు, పీఁకు, పీఁక, పీఁచము, పునుఁగు, పులుఁగు, పూఁటకూళ్లి, పూఁపు, బాఁపత, బాఁపన, బాఁపడికము, పేఁక పేఁట, పేఁడి, పేఁడ, పేఁను, పేరఁటము. పేరఁటాలు, పొలఁతి, పొలఁతుక, పోఁత. బాఁప, బాఁపడు, ప్రాఁకుడు. బెళఁకు, బెళుఁకు, బోఁక, బోఁకి, మలఁగి. మడఁక, మడఁచు, మడఁతి, మడఁతుక, మడుఁచు, మణఁగు, మఱుఁగు, మనుఁగు, మఱుఁదలు, మలఁపు, మసఁగు, మాఁగు, మాఁటిసింగ, మూఁడుమణఁగు, మిసుఁగు, మిఱుఁగు, మిణుఁగురులు, మీఁదు, ముక్కఁడు, మూఁతి, మూఁపురము, మెలఁగు, మెలఁచు, మెలఁతుక, మేఁత, మోఁచెయి, మోఁటి, మ్రాఁకు, రేఁగడు, రేఁకులు, రేఁచు, రోఁజుడు, లాఁగలి, లాఁగించు, లాఁగు, లాఁతి, లాఁచె, లాఁపు, లోఁకువ, లోఁగడ, లోఁగలి, లోఁగిలి, లోఁబడు, వణఁకు, వాఁతి, వలఁకువ, వాఁత, వాఁపు, వెడఁద, వెరఁగు, వెఱఁగు, వేఁత, వేఁగ, వేఁటరి, వేఁపు, వేఁపుడు, వేసఁగి, వేఁబోక, వ్రాఁత, వ్రేఁకట, వ్రేఁచు, వ్రేఁత. వ్రేఁపు, వ్రేఁపుడు, సిగ్గఁడి, సైఁపు, సైఁపుడు, సోఁకుడు.

ఈ క్రింది పదములలో శబ్దరత్నాకరమున నరసున్న చేర్పఁబడినది. అందుఁ జాలాపదములకుఁ బ్రయోగము లీఁబడలేదు. ఇచ్చిన ప్రయోగములు ప్రాసస్థానమందు లేవు; గణములచే నిర్ణయింపఁ దగినవి కావు.

అడఁకువ, అడఁగారు, అడఁగు, అడఁచు, అనఁటి, అరఁటి, అరగూఁడు, అలఁదు, అలుఁగు, ఆఁగాకలి, ఈఁకె, ఈఁజేటి, ఈఁటియ, ఈఁటె, ఈఁద, ఈఁదర, ఈఁదాడు, ఊఁచి, ఊఁచబియ్యము, ఊఁచముట్లు, ఊఁది, ఊఁదర, ఊఁదువత్తి, ఊఁదువెండ్రు, ఎఱుఁగు, ఎక్కుఁగు, ఎలుఁగు, ఎల్లాఁపి, ఏఁజెల్ల, ఏఁడికోల, ఏఁడుడి, ఏఁదరి, ఓఁక, ఓఁకలించె, ఔఁగు, కణఁకు, కణఁగు, కణఁజము, కణఁజు, కణఁత, కణఁతి, కలుఁగు, కలుఁజు, కాఁచి, కాఁదారి, కాఁదారి

మాఁదారి, కీఁచు, కీఁచట్లు, కెలఁకు, కొఱఁతనుఱుకు,కోఁచీ, కోఁడు, కోఁదాడు, క్రోఁతి, గాఁజర, గీఁకు, గీఁజు, గూఁటి, గోఁకు, గోఁకుడుపాఱు, గోఁచి (-కట్టు, కాఁడు, - బాఁపఁడు), గోఁజాట, గోఁజాడు, గోఁజు, గోఁటు, గోఁదు, గోఁదుకు, గ్రాఁజ, చీఁకిలి, చీఁకు, చీఁద, చీఁదు, చీఁపురు, చెనఁటి, చెన్నఁటి, చెలఁది, చేఁతరాసి, చేఁతి = చేఁదుగల, చేఁద, చేఁదు, చాఁప, (-కట్టు,-గద్ద), చాఁపట్టు, చాఁపఱాయి, చాఁపలు, జూఁకించు, టేఁకి, టేఁకు, డాఁకొను, డోఁకు, డోఁగియాఁడు, డోఁగు, తరఁగ, తలఁకు, తలఁగు, తలఁగుడు, తాఁగలి, తాఁట (-కత్తె,-దమ్మఁడు), తాఁపు, తాగాఁడి, తూఁతకొమ్ము, తూఁని (నీ)ఁగ, తూఁపు, తేఁకు, తేఁజెట్టు, తోఁచిగాడు. తోఁచ; తోఁచు, తోఁ డెఁడే) లు, తోఁప, తోఁపిక, త్రాఁచు, దాఁగర, దోఁకిన, దోఁకు, దోఁకుడు, దోఁగాడు, దోఁగు, దోఁగురు, దోఁచు, దోఁటమ్ము, దోఁటి, దోఁటు, దోఁపరి, దోఁపిడి, దోఁపు, దోఁపుడు, నాఁగు, నాఁగురు, నాఁచు, నాఁపఱాయి, నునుఁగు, నూఁక, నూఁగు, నూఁగుడు, పడఁతి, పరఁటి, పాఁచి, పాఁపర, పీఁచర, పీఁచు, పీఁట, పుడుఁకులు, పొలఁకు, పోఁగు, పోఁచ, పోఁజు, ప్రాయిఁడి, ప్రేఁపుడు, ప్రోఁగు, ప్రోఁజు, బూఁజు, బూఁదు, మాఁడెము, ముక్కిఁడి, ముల్లుచిఁత, మూఁకుడు, మూఁగ, మూఁడుచు, మేఁగు, మేఁడి, మోఁద, మ్రేఁగు, రాఁజు, ఱాఁగ, ఱాఁగతుంగ, ఱేఁచు, లాఁక, లోఁడు, వాఁకుడు, వాఁగరత, వాఁగడువు, వాఁపి, వాఁపిరి, వేఁకటి, వేఁకరము, వేఁకరి, వేఁకి, వేఁపి, వ్రాఁకుడు, సాఁగు, సాఁడు, సాఁతు, సైఁదము, సోఁగు, సోఁపు.

పై పదములలోఁ గొన్నిటియం దితరభాషా సంబంధమునుబట్టి యరసున్న లున్నవని నిర్ణయించు కొనవచ్చును.

అడఁకువ, అడఁగారు, అడఁగు, అడఁచు-తమి. అడఙ్గు; ఈఁదాడు - తమి. ఈన్దు; కదుఁదురు, కణుఁదురు - కన్న. కన్దురు, మళ. కడన్నల్; కదున్నల్; కాఁచి - కన్న. కాచి, కాంచి; కామంచ, కామంచి, కావంచి, కోఁతి - తమి. కోన్ది; గూఁడు - తమి. కూణ్డు; గోఁజాట, గోఁజాడు, గోఁజు - తె. కన్న. గుంజు; గోఁటు - కన్న. గోణ్టు; గోఁదు - హిం. గోంద్; తూఁత కొమ్ము - కన్న. తూన్తు; తేఁకు - కన్న. తేంగు; పీఁకు - తమి. పిడుంగు; బూఁజు, బూఁదు - తమి. పూంజి, పూంజు; సోఁపు - తమి. చోమ్పు.

ఇతరభాషాసంబంధము ననుసరించి కొన్నిపదములలో నఱసున్న యుండవలసినను, శబ్దరత్నాకరమున నట్టి పదములం దది చేర్పఁబడలేదు: గోద- కన్న. గోన్దె; చిలుక - కన్న. చిలంకు; బరుసు - తమి. పఱాణ్డు, పుఱాణ్డు, పఱణ్డు; అలుగు - తమి. అల (లు)ంగు; కన్న. - అలుంగు.

ఇతరభాషాసంబంధమునుబట్టి యీక్రింది పదములలో నరసున్న యుండకూడకపోయినను శబ్దరత్నాకరమున నఖసున్నలు చేరియున్నవి : గోఁచి-కన్న. గోచి ; చీఁకు - కన్న. చీపు ; తమి. చూప్పు ; చీఁపురు - కన్న. చీపరి ; తమి. చీ ; చీక్కు ; తోఁచు-కన్న. తోచు ; తోఁపు - కన్న. తోపు; మళ. తోప్పు ; తమి. తొగుప్పు, తోప్పు ; దోఁకిస, దోఁకు, దోఁకుడు - కన్న. దోకరి ; దోఁటి, దోఁటు-కన్న. దోటి ; మళ. తోట్టి ; పేఁట = కన్న. పేట ; హిం. పేట్ ; మేఁడి - కన్న. మేడి ; రేఁగు - కన్న. రేగు ; రేఁగుడు - కన్న. రేగు; సాఁగు-కన్న. సాగు ; సోఁగు - కన్న. సోగు ; వేసఁగి - సం. వైశాఖ ; సంపఁగె - సం. చమ్పక ; చేఁత - సం. చేష్టా ; పలుఁగు సం. స్ఫటిక.

ఈ క్రింది హిందూస్థానీ పదములలోఁ గూడ శబ్దరత్నాకరమున నఖసున్నలను జేర్చినారు :

గోఁదు (హిం. గోంద్) ; దూఁబఱ (హిం. దుబారా) ; పేఁట (హిం. పేట్) ; పోఁచి, పోఁచీ (హిం.పోచీ); బాఁకు (హిం. బాఖ); బాఁజు (హిం. బాజ్); లాఁపరా.

సాధారణముగ దీర్ఘాచ్చులపైఁ దెనుఁగునఁ బూర్ణానుస్వారము గానరాదు ; కాని, కొన్ని యన్యదేశ్యములపై నది నిలచియున్నది :

నాంచారు ; బ్రాంది ; మొద.

కొన్ని శబ్దములలోని యఖసున్నలను గూర్చిన విచారము:—

(1) అన్నిఁటి, ఒకఁటి,- ఈమొదలగు - 'ంటి' రూపాంతరములు గల శబ్దములలో నఖసున్నలను నిలుపవచ్చునా ? శాసనములలో నాయా శబ్దములందు సున్న గనఁబడుచుండుటచేఁ జేర్పవచ్చుననియే తోఁచుచున్నది. శ. ర. లో 'ఎన్నఁడు'లో నఖసున్న యున్నది.

(2) 'ఎఁడు'- అను పరిమాణార్థక ప్రత్యయమునఁగూడఁ బైకారణము ననుసరించి యఖసున్నను జేర్పవచ్చునేమో !

(3) హీనార్థమున వచ్చు 'ఇడి' ప్రత్యయమున నఖసున్నఁ జేర్చుటకుఁ దగిన ప్రమాణములు కానరాలేదు. 'వాలిడి' మొదలగు శబ్దములను బట్టి యిది మహద్వాచకము కాదు; సాధారణముగ మహదమహద్వాచక శబ్దము లన్నిటికి నిది చేరును. కావున నిందుకుఁ దగిన ప్రమాణము దొరకువఱకు దీనిని నిరనుస్వారముగనే యెంచవలయును.

'ఆఁటు' అని శ. ర; నిర్వ. VII. 52-లో 'ఆటున' అని ప్రాసస్థానమున నఱసున్న లేదు; - 'ఆఁటది' అనిశ. ర; 'ఆటదానికి' అని విరాటపర్వమునఁ బ్రాసస్థానమున; 'ఊఁదు' (శ. ర.) ; బసవపురాణము - 15 పుటలో 'బూది' తోఁ బ్రాసయతి; ఎసఁగు (శ. ర.) ; శాంతి, III. 88-లోఁ బిగువు ... నగములు .. ... వెల్లగు ... యె, సగు అనిపాఠము. మఱియొక ప్రతిలో 'యె, యొనగొనుఁ బురాస్థితిన,' అని పాఠాంతరము. ఈపాఠాంతరము నంగీకరించిన యెడల 'ఎసగు' లోని యఱసున్నకుఁ దగిన ప్రమాణము కొఱకింకను వెదకవలసి యుండును. ఏఁచు (శ. ర), విరా. III. 356-లో 'చూచుచు ...' ఆచపలాక్షి ... కీచక ... ఏచిన ; విరా. III. 44 - లో కీచక ..., వేచిన ..., ఏచిన ... కాచి ; ద్రోణ. V. 175. సీ. ఏచిదృష్టద్యుమ్నుఁ - డాచార్యు నురమున ; శాంతి. III. 105-లో, తే. 'ఏచు తెఱఁగున నేచుచు-నీచకుటిల '; ఇందు ముద్రితపాఠమున 'ఏఁచు' అనియున్నది; అప్పుడు ప్రాససాంకర్యము కలుగును; ఇట్లే, నిర్వ. IV, 50. లో ప్రాసస్థానమున 'ఏచు'; 'ఏఁపు' (శ. ర.) ; అర. I, 294. సీ. పాపంగనోపక-యేపుటడని; అర. IV. 169 'సీ. ఏపునవెప్పుడు-పాపంబుసేయుచు'; విరా. III. 209 'క. మీఁపనిచిన ... ఏపారిన . . ఆ, టోపము ... మ, హీపతి' ; ద్రోణ. I. 214 'క. రేపకడ . ఏపును ... ఆ, టోపంబున ... సన్నా, హోపక్రము; ఇట్లే, ద్రోణ. III. 140; నిర్వ. VII. 30; నృసిం. IV. 73 ; హరి. పూ. VI - 30 ; VII. 127 - లలోఁ బ్రాసస్థానమున 'ఏపు'. ఒసఁగు (శ. ర.) ; ఆశ్ర. II. 121 - 'క. తగ నాకురు వృద్ధునకు నొ, సగె ... ; ముద్రితపాఠములో 'నొసఁగె' ; అప్పుడు ప్రాససాంకర్యము. భారతకవుల గ్రంథములలో 'ఒసగు' లో నఱసున్న కనఁబడలేదు. భర్తృహరి నీతిశతకములో "నింగి .. ఒ, సంగు" అనియు, పండితారాధ్య చరిత్రము, 251 పుట ద్వి. "చాంగుభళా ... నుతులొ, సంగుచు"; 344, 345 పుటలు "జనులెల్ల దారమొ - సంగరాయనుచు," అనియున్నవి. భారతకవులకుఁ బ్రామాణ్యమున్నచో 'ఒసగు' లో నఱసున్న యుండఁగూడదు.

'గాఁటము' లో నఱసున్న యుండవలెనేమో! చూ. కళా. IV. "నాఁటికి గాఁటపు ... పూఁ, దోఁటకు ... ఏఁటికి.

'చీఁకటి' లో నఱసున్న యుండఁగూడదు. విరా. II. 271; "క. నాకొఱత ... నీకొఱఁత ... లోకము ..., చీకటి" ; ఇట్లే, నిర్వ. VI. 107; కుమా. I. 198 లలో, బ్రాసస్థానమున చీఁకటి లో నఱసున్న లేదు.

'తాఁచు' (శ. ర.); హరి-పూ. VII. 87 లో ప్రాసస్థానమున, 'తాచు'.

'తీఁగ, తీఁగె' (శ. ర.); నిర్వ. VIII. 30లో 'తీగె ... రాగిల్లు'; కుమా. I. 445 లో 'తీగలు'; కవిక. VI. లో 'తీఁగ' అని సానుస్వారముగ నున్నది.

'తూఁగాడు' (శ. ర.); హరి. ఉ. VI. 168-లో 'తూగాడు ... వేగంబు';

'తూఁగు' (శ. ర.) నిర్వ. VIII. 30-లో 'తూఁగు'; కళా. II. హరి. పూ. II. పండితా. 352 పుట, లలో తూఁగు

'తోఁతెంచు', (శ. ర.); కర్ణ. III. 174 "క. కేతన ... తోతేరఁగ ... ద్యోతిత ... శ్వేత ...; శాంతి. V. 627. 'క. ఈ తెరువున ..., ఏ తెఱఁగున ..., ఆతత ..., తోతెంచును .." ఇట్లే, నిర్వ. VII. 44 ప్రాసము.

'దాఁపు' (శ. ర.) - అందే, 'దాఁపు' తో 'ప్రాసముగా నిబడినది.

'పరఁగు' (శ. ర.) - ద. ఇం. శా. IV. 675 - లో నిరనుస్వారము 'పరగు';

ఉ. హరి. V. లో 'పరగు'; మార్క. V. పరంగు.

'పేఁదటికము' నృసిం. V. 12; శాంతి. I. 97; కుమా. I. 323 లలో 'పేదటికము.'

'పోఁకు' (శ. ర.) హరి. పూ. VI. 10 - లో "పోకు ... వేకువ."

'వేఁకువ'-భాస్క. అర. 153; బసవ, 43 పుటలలో సానుస్వారము; దశ. III. 93. హంస II; - లలో నిరనుస్వారము. శ. ర. 'వేకువ' నిరనుస్వారమైనచో 'పోఁకు' లోఁగూడ నట్లనున్న యుండఁగూడదు.

'బాఁతి, బ్రాఁతి'; (శ. ర.)-మాన. 24 "ఉ. జాతర ... బ్రాతిగ .. ఖ్యాతిగ .. స్వనోః పేతము ..." మాన. 118 క. ఆతఁడు .. బ్రాతిగ ... చేతో గతి ... పరి, స్ఫీతములు ...

'మాఁడు (శ. ర.) కుమా. I. 626 'మాడిన'; రా. సుం. కాం. "నేఁడు .. పోఁడి—మాఁడక".

'పీఁపు' (శ. ర.) - ఆది. II. 42. "క. ఆపన్నగ ... పీపున ... ద్వీపములు ... ది, శాపాలపురములు." ఇట్లే, నృసిం. IV. 181.

సార్ధానుస్వార నిరర్ధానుస్వార పదములకుఁ బ్రాసమున మైత్రి నంగీకరించుచో నిఁక పద్యగణములను బట్టి మాత్రమర్ధానుస్వార నిర్ణయముఁ జేసికొన వలయును.

ఒకవేళఁ గొన్ని పదము లర్ధానుస్వారముఁ గలిగిన నొకయర్థమును, నది లేకున్న నింకొకయర్థమును బూర్వకాలమున నిచ్చుచుండెడివి. ఇప్పుడర్ధాను

స్వరోచ్చారణము లోపించినను బ్రకరణమునుబట్టి యాయా యర్థములు గోచరించుచునే యుండును. కొన్ని యుదాహరణములు:—

అఁట = వృత్తాంతమును దెలుపు నొక యవ్యయము ; అట = అక్కడ, ఆవల ; అరుఁగు = తిన్నె ; అరుగు = పోవు ; అలుఁగు = ఖడ్గము, చెఱువు తూము, బాణపు ఉక్కుతునుక ; అలుగు = కోపించు ; ఆఁకరము = ఆగ్రహము ; ఆకరము = స్థానము, సమూహము ; ఆఁటు = చాలు, తాళు ; ఆటు = అడుపు, హాతి ; ఆఁడు = స్త్రీ ; ఆడు = చలించు ; ఈఁక = వెంట్రుక ; ఈక = ఈయక ; ఈఁగు = చొచ్చు, ప్రవేశించు ; ఈగు = ఇగ్గు ; ఊఁచు = ఊఁగఁజేయు ; ఊచు = రాలు ; ఊఁటు = దూఁటు, పొడుచు ; ఊటు = వానచినుకుల చెమ్మ ; ఊఁతము = పట్టు, అవలంబనము ; ఊతము. సం. = కుట్టఁబడినది ; ఊఁదర = కాయలు పండుటకు వేసినపొగ ; ఊదర = ఒకగడ్డి, ఒకధాన్యము ; ఏఁచు = కాఱించు ; ఏచు = అతిశయించు ; ఏఁట = సంవత్సరమున ; ఏట = పశుము ; ఏఁడు = ఎవడు, సంవత్సరము ; ఏడు = 7 ; ఏఁపు = కాఱియ, బాధ ; ఏపు = అతిశయము ; ఒదుఁగు = తొలఁగు ; ఒదుగు = సమృద్ధమగు ; కలుఁగు = బొక్క ; కలుగు = అగు ; కాఁక = వేఁడిమి ; కాక = కాకుండ ; కాఁచి = ఒక చెట్టు ; కాచి = ఎండకాచి, కాయలు కాచి ; కాఁచు = కాఁగఁజేయు ; కాచు = ఎండకాచు, కాయలుకాచు, రక్షించు ; కాఁడు = క్రియ ; వాఁడు, కాఁడు మొద ; కాడు = శ్మశానము, అడవి ; కాఁపు = కర్షకుఁడు, నివాసి ; కాపు = కాచుట (కాయలు, ఎండ) ; రక్షించుట ; కురుఁజు = దూలము మీఁదిగుజ్జు, మంచె ; కురుజు = జున్ను, ఒకగ్రద్ద, బాణాసంచు, ఈఁకలు రాల్చినపక్షి ; కొఱఁకు = కంచె ; కొఱకు = ప్రయోజనార్థము ; కొఱఁత = తక్కువ, కొఱత = కొఱ్ఱున ; కోఁడు క్రి. = బియ్యము మొద. ; కోడు = మంచపు కోడు ; ఊరిదరినీటి పల్లము ; గాఁడి = నిడుపుగా త్రవ్వి తొలిచిన పల్లము ; గాడి = బండి ; గీఁత = రేఖ , గీత = పాట ; గోఁతి = స్త్రీ ; గోతి = గోయియొక్క ; చీఁకు = చప్పరించు ; చీకు = అంధుఁడు ; చెలఁగు = ఉత్సహించు ; చెలగు = ఖండించు ; చేఁత = చేష్ట ; చేత = చేతితో, చేతియందు ; చూఁడు = కాల్చు ; చూడుము ; డాఁగు = దాఁగు ; డాగు = గుఱుతు, మచ్చ ; తఱుఁగు = తగ్గు; తఱుగు = ఖండించు ; తాఁకు = మార్కొను, స్పృశించు ; తాకు = కాలితాకు ; తాఁచు = తన్ను ; తాచు = చెక్కు, ఖచించు ; తోఁడు = కెల్లగించు ; తోడు = సహాయము ; దాఁక = వఱకు ; దాక = మట్టిపాత్ర ; దాఁపు = దాఁచు ; దాపు = సమీపము ; భయము ; నేఁత = నేయుట ; నేత. సం. నాయకుఁడు ; పలుఁగు =

స్ఫటికము ; పలుగు = దుర్జనుఁడు ; పాఁడి = క్షీరము ; పాడి = ధర్మము ; పాఁత = జీర్ణవస్త్రము ; పాత=సం. కాఁచువాడు , పాఁప=పాము సంబంధమైన; పాప = శిశువు ; కంటిపాప; పుడుఁకు=ఒకభక్ష్యము; పుడుకు=ఇచ్చు, వ్రేళ్లతో గ్రహించు ; పూఁచు = పూన్చు ; పూచు = పుష్పించు ; పూఁత = పూచుట ; పూత సం. = పవిత్రమయిన ; పెరుఁగు = వర్ధిల్లు ; పెరుగు = తెగు ; పేఁట = గ్రామము ; పేట = సరిగలోని చేరు ; పేఁటు = బీటిక ; పేఁటు = సరిగంచు ; పేఁడు. క్రి. = పేను ; పేడు = చిన్నచెక్క ; పొలఁకు = తృణశ్రేణి ; పొలకు = ఒకపండు ; పోఁక = పూగము ; పోక = పోవుట ; పోఁకు = గడ్డి ; పోకు=పోవకుము, నడవడి ; పోఁగు = దారపుపోఁగు ; పోగు = ప్రోగు ; ప్రాఁచి = ప్రాఁతది ; ప్రాచి = సం. తూర్పుదిక్కు ; మిడుఁగు = మిడుఁగుఱు ; మిడుగు = కఠినశిల ; మీఁది = మీఁదనున్న ; మీది = మీసంబంధమైనది ; ముక్కిఁడి = ముక్కులేనివాఁడు ; ముక్కిడి = ఒకచెట్టు ; మూఁగు = 3 ; మూడు = కలుగు ; రాఁజు = రగులు ; రాజు = ఏలిక ; రేఁపు = రేఁగఁజేయు ; రేపు = ఉదయము ; రోఁజు = ఎగశ్వాసము చేయు ; రోజు = దినము ; లాఁగు = లంఘనము ; లాగు = ఆకర్షించు ; లోఁడు = కెల్లగించు ; లోడు = ఒఱగుదిండు ; వాఁపు = ఏకరు, శోఫ, ఊఁదు ; వాపు = వాయింపు ; వెలుఁగు = వెలుతురు ; వెలుగు = కంచె; వేఁగు = తపించు ; వేగు = ఉదయమగు ; వేఁచు = వేఁగఁజేయు, వేచు, ఎదురుచూచు, ప్రతీక్షించు మొద.

ఈ రీతిగ నర్థభేదములుండుటచే నా భేదములను దెలియఁజేయుట కఱసున్న నదిలోపించిన నేఁడును దప్పక వాడవలెనని కొందఱందురు. కాని యర్థభేదము ప్రకరణమునుబట్టి కలుగును ; అర్థము కేవలము శబ్దగతము కాదు. అఱసున్నగల యేకశబ్దమునకే యనేకార్థములున్నపుడును, నఱసున్నలు లేనిశబ్దముల కనేకార్థము లున్నప్పుడునుగూడ సందర్భమునుబట్టియే యర్థము నూహించికొనవలెను. ఉదా. అఱసున్న గలపదములు: ఈఁత = ఈఁతచెట్టు; ఈఁదుట ; - ఎలుఁగు = కంఠస్వరము, ఎలుఁగుగొడ్డు ; ఏఁడు = సంవత్సరము; ఏవఁడు ; - కురుఁజు=జున్ను ; ఒకగ్రద్ద, బాణాసంచా, ఈఁకలురాల్చిన పక్షి , గాఁడు = కామమదము ; (రామి) గాఁడు, మొద ; రేఁగు = విజృంభించు, ఒకచెట్టు ; రేఁచు = రేఁగఁ జేయు, ఒకకుక్క ; మొద.

అర్ధానుస్వారములేని యేకపదమున కనేకార్థములుండుట కుదాహరణములకై నానార్థనిఘంటువులను జూడవలయును. కొన్ని యుదాహరణములు: కాచు = ఎండ, కాయలు కాచు ; రక్షించు ; ఏదు = నశించు, ఏదుపంది ; కాలు = కఱచిన గాయము ; మాడియడుగంటుట ; కోడు =

బియ్యము మొద. కోడుట ; నీటిపల్లము ; తోడు = సహాయము ; పాలను పెరుగు చేయుటకు చేర్చుమజ్జిగ ; దాపు = సమీపము, భయము ; పాప = శిశువు, కంటిపాప ; పలుగు = దుర్జనుఁడు, ఇనుపతగడు ; పుడుకు = ఇచ్చు, వ్రేళ్లతో గ్రహించు ; పోకు = పోవకుము, నడవడి ; మొద.

ఈ క్రింది శబ్దములతో నఱసున్నలు లేవని ప్రాసము, గణము ననుసరించి నిర్ణయింపఁబడినది.

క.

ఆకులపడు (అర VII. 107) ; కాకులు (అర VII. 107); చీకటి (విరా. II. 271; నిర్వ. VI. 107 ; కుమా. I. 198); చీకాకు (నిర్వ. IV. 84) ; చీకు (అర. III. 352) ; పోకు (హరి. పూ. VI. 10) ; ప్రోక (కుమా. II. 94) ;

గ.

ఈగి (శాంతి II. 372); తూగు (నిర్వ. VIII. 30); తీగ (కుమా. I. 445); తీగె (నిర్వ. VIII, 30); తూగాడు (హరి. ఉ. VI. 168); పరగు (ద. ఇం. శా. IV. 675) ; వేగు = ఉదయమగు (భీష్మ. II. 167, 274 ; కాశీ. IV. 132 ; శాంతి. VI. 512); ఎసగు (శాంతి. III, 89) ; ఒసగు (ఆశ్వ. II. 121).

చ.

ఏచు (విరా. II. 356; III. 45; శాంతి. III. 105 ; ద్రోణ. V. 175 ; నిర్వ. IV. 150); కాచు (విరా. III. 45; కుమా. II. 687) ; చూచు (అర. I. 195; II. 86); తాచు (హరి. పూ. VII. 87); త్రోచు (కుమా. II. 687, 811); పాచు (అర, I. 195 ; కుమా. II. 687, 811) ; లేచు (అర. II. 86) ; వీచు (కుమా. II. 811) , వేచు (అను. III. 338; విరా. III. 45; అశ్వ. IV. 150); వైచు (కుమా. II. 811).

ట.

అటున (నిర్వ. VII. 52); ఏటు (విరా. III. 164); కాటుక (నిర్వ. VIII. 52); కీటు (నిర్వ. VIII. 52); చోటు (విరా. III. 164) ; జోటి (నిర్వ. IX. 91); పాటుబండి (హరి. పూ. V. 142); పాటు (విరా. V. 89); పోటు (విరా. III. 164; V. 89; కుమా. II. 609); మాటలు (విరా. V. 89; నృసిం. IV. 102) ; మేటి (నృసిం. IV. 102, హరి. పూ. V. 142); మోమోట (నృసిం. IV. 102); వీటికి (అర. VII. 37); వ్రేటు (విరా. III. 164.)

డ.

ఈడు (నృసిం. IV. 3); ఏడు=7 (అర. IV. 271; ఉద్యో. I. 224); ఓడు (ద్రోణ. V. 102); కాడు (కర్ణ. I. 111; కుమా. II. 626) ; కూడు (ఉద్యో. I.

224 ; ద్రోణ. V. 102) ; తోడు (ఉద్యో. I. 224, V. 102); పాడు (కుమా. I. 445); నూడు (కుమా. II. 626); వాడు (కుమా. II. 626); వీడు (కుమా. II. 626) ; నావుడు (శాంతి. IV. 139); వేడుక (ద్రోణ. I. 168; కుమా. II. 279).

త.

ఏతెంచు (అర. I. 191 ; VII. 195; ఉద్యో. III. 293; అశ్వ. III. 207 ; IV. 131 ; హరి. పూ. VI. 134; కోతులు (అను. III. 234); తోతెంచు (శాంతి. V. 627); తోతేరఁగ (కర్ణ. III. 174 ; నిర్వ. VII. 44) ; పోతులు (హరి. పూ. VI. 134, 152); బ్రాతి (మాస. 24, 120).

ద.

ఆదట (కుమా. I. 604); ఐదు (హరి.ఉ. VI. 48) ; గ్రక్కదల (అర. IV. 18) ; పేద (శాంతి I. 97; కుమా. I. 323) ; బూది (అర. IV. 412 ; కుమా. I. 869) ; వాదు (కుమా. I. 869) ; సేద (కుమా. I. 445).

ప.

ఏపు (అర. I. 294; IV. 169; ద్రోణ I. 214. III. 180. నిర్వ. VII. 30 ; నృసిం. IV. 73 ; హరి. పూ. VI. 30; VII. 127; విరాట. III. 210 ;) ఓపు (కుమా. I. 855, హరి. పూ. VII. 127) ; కాపించు (కుమా. I. 381) ; క్రేపు (హరి. పూ. VI. 30;VII. 127); అచ్చపు (నృసిం. I. 67); చూపు (అను. I. 48); తీపు (అర. VI); తూపు (ద్రోణ. I. 253; అను. I. 48); తేప (అర. VII. 274; నృసిం. IV. 73); త్రోపు (కుమా. I. 381); ప్రోపు(అర. V. 126); ద్రోణ I. 253; మోపు (కుమా. I. 381); తీయపు (నృసిం. I. 67); రేపు (ద్రోణ. I 214) ; వీపు (ఆది. II. 42; నృసిం. IV. 181).

మూర్ధన్యాక్షరములు యుత్పత్తి.

"ట, ఠ, డ, ఢ, ణ, ఱ, ళ, శ, ష, - యనుహల్లులు మూర్ధన్యములు. వీనిలో ద్రావిడ భాషలయందు ఠ, ఢ, ష, లు తప్పఁ దక్కినవి మిక్కిలి ప్రచారములో నున్నవి. సంస్కృతమునను నీధ్వనులుగలవు. సంస్కృత మూలమున నవి ప్రాకృతములద్వారా నేఁటి యార్యభాషలయందు వ్యాప్తిఁ గాంచినవి. ఈ ధ్వనులు మొదట నార్యధ్వనులు కావు. ద్రావిడ భాషా సంపర్కమువలన నార్యభాషలు వానిని పరిగ్రహించినవి. ఇట్లనుటకుఁ గారణములు:—

(1)మూర్ధన్యహల్లు లనేక ప్రాచీన ద్రావిడ ధాతువులందు ముఖ్యములగునంగములు ; అవి ముఖ్యముగఁ దమిళమునం దొక ధాతువునుండి మఱియొక

ధాతువును ప్రత్యేకించుటకుఁ జాల నావశ్యకములు. సంస్కృతమున దంత్యములకు మాఱుగ మూర్ధన్యముల నుపయోగించుట, అందుముఖ్యముగ 'న' కారమునకు మాఱుగ 'ణ' కారమును వాడుట కేవల శ్రుతి సుభగత్వము కొఱకే.

(2) సంస్కృతముతో సజాతీయములగు ప్రాచీనభాషలలో దేనియందును నీమూర్ధన్య హల్లులు గానరాలేదు. అవి గ్రీకు, లాటిను, గాథికు, కెల్టికు, లిథుఏనియను, స్లవోనియను, ఆధునిక పెర్షియను భాషలలో లేవు. సంస్కృత భాషను మాట్లాడువారు సింధునదిని దాఁటి యార్యావర్తమును బ్రవేశింపక పూర్వము సోదరీభాషగానుండిన క్యూనెఫారము పెర్షియను, లేక జెండుభాష యందును నివి లేవు. ఇట్లుండ ద్రావిడభాషలయందవి యార్యభాషాసంపర్కము గలుగక పూర్వమునుండియు ననాదిగా నెలకొని యున్నవి. అవి బ్రాహుఈ భాషయందును గలవు. సింధునదికిఁ బడుమటనుండు భాషలలో నా ధ్వను లున్నవనుటకు నిదర్శనములు లేవు కాని, యా భాషలు సింధునదిని దాఁటి ద్రావిడజాతులకుఁ బ్రాచీనకాలమున నునికిపట్టులుగ నుండిన దేశములను బ్రవేశించినంతనే యీ మూర్ధన్యధ్వనులు పొడచూపుచుండును. సంస్కృతమునందుకంటెఁ బ్రాకృతభాషలలో నీధ్వను లెక్కువ ప్రచారములో నుండుటయుఁ గమనింపఁదగిన విషయము.

(3) ద్రావిడవాఙ్మయకాలమున సంస్కృతమునుండి ద్రావిడభాష లెరవు తెచ్చికొనిన పరుషోచ్చారణముగల ధ్వనులన్నియు ద్రావిడభాషా ధ్వనిసంప్రదాయము ననుసరించి మాఱిపోయినవి. ఉదాహరణమునకు సంస్కృతమందలి మహాప్రాణములన్నియు ద్రావిడతద్భవములం దల్పప్రాణములుగ మాఱినవి. ఊష్మములన్నియు మాఱినవి, లేదా లోపించినవి. పరుషాక్షరము లన్నియు సరళాక్షరములైనవి. సంస్కృతమందలి 'ష' కారమునుగూడ తమిళు లుచ్చరింపలేరు. ఇట్లుండ మిక్కిలి పరుషోచ్చారణముగల మూర్ధన్యాక్షరములను సంస్కృతమునుండి ద్రావిడు లెరవు తెచ్చికొని వానిని మార్చకుండ నుంచికొనిరనుట నమ్మఁదగినది కాదని తోఁచుచున్నది.

(4) సంస్కృతముతో తెనుఁగున కెక్కువ సంబంధమున్నది. తమిళమున కంతటిసంబంధము లేదు. మూర్ధన్యాక్షరములు సంస్కృత ధ్వనులైనచో నవి తెనుఁగునం దెక్కువగఁ గానరావలయును. కాని, యవి తమిళమునందే యెక్కువ ప్రచారము నందున్నవి.

(5) ద్రావిడ ధాతువులందలి దంత్యములకుమాఱుగ మూర్ధన్యములను జేర్చినయెడల గొప్ప యర్థభేదము గలుగును. ఉదాహరణములు:

కుది = గంతుట; కుడి = త్రాగుట; పుదెయ్ = దాఁగుట ; పుడెయ్ = చెరఁగుట; కత్తు - ధ్వనిచేయుట; కట్టు = బంధించుట: కొత్తు = త్రవ్వుట; కొట్టు = తాడనముచేయుట; అరి=పండ్లతోఁగొఱుకుట; అఱి=తెలియుట; అడి= నాశనముచేయుట; ఎన్ = చెప్పుట; ఎణ్ = లెక్కించుట; మనెయ్ = ఇల్లు; మణెయ్ = పీఁట ; అరు = అరుదగుట; అఱు = కోయుట; అఱు = ఏడ్చుట; కొల్ = చంపుట; కొళ్ = తీసికొనుట; తులెయ్ = అంతమగుట, తుళెయ్ తొలవేయుట.

ఈ రీతిగ ద్రావిడమునందు మూర్ధన్యములు ధాతుస్వరూప నిర్ణయము నందును, ధాత్వర్థనిరూపణమునకును, వ్యాకరణరూప నిర్మాణమునకును నత్యావశ్యకములు. సంస్కృతమునందలి మూర్ధన్యాక్షరములను దొలఁగించి నను నాభాషకంత నష్టముగలుగదు; తమిళమునుండి వానిని దొలఁగించినచో సాధారణ వ్యవహారము నడచుటగూడ కష్టసాధ్యమగును." అని కాల్డ్వెలుగారు తమ యభిప్రాయమును వివరించిరి.

పై యభిప్రాయమును విమర్శింపకపూర్వము సంస్కృతములందును సాధునికార్యభాషలందును గల మూర్ధన్యాక్షరములఁ గూర్చి యార్యభాష లను విమర్శ దృష్టితోఁ బరిశోధించిన బీమ్సు పండితుని యభిప్రాయమును వివరించుట యావశ్యకము. (చూ॰ A Comparative Grammar of the Modern Aryan Languages of India, PP. 219—248.)

"దంత్యములును మూర్ధన్యములును నొకటే వర్గమునకుఁ జేరిన బల హీనమైనట్టియు, బలవంతమైనట్టియు రెండు శాఖలు. సంస్కారమును బొందిన సంస్కృతము బలహీనశాఖను, వ్యావహారిక భాషలగు ప్రాకృత ములు బలవంతమగు మూర్ధన్యశాఖను నవలంబించినవని చెప్పవచ్చును.

ఈ విషయమై ప్రాకృత లాక్షణికుల యభిప్రాయమిట్లున్నది. వరరుచి సాధారణముగ దంత్యములు మూర్ధన్యములగుటనుగూర్చి ముచ్చటింపలేదు. దంత్యములు మూర్ధన్యములగుటకుఁ గొన్ని యుదాహరణములను మాత్ర మిచ్చియున్నాఁడు: ప్రతిసర = పడిసరో, వేతస = వేడిసో ; పతాక = పడాఅ ; (II. 8). వీనిలో 'ప్రతిసర' యనునది సాధారణముగ ప్రతి = ప్రా. పడి అను మార్పునకుఁ జెందినది. 'వేతస' శబ్ద మార్యభాషలలోనిది. (చూ. ల్యాటిను: విటెక్స్, విటిస్; (Vitex, Vitis) ప్రాచీన జెర్మానిక్కు: వీదా ; (Wida) ఇంగ్లీషు: విల్లో (Willow):—ఇట్లే, ల్యాటిను, సాలిక్స్ (Salix) ఆంగ్లోసాక్సను: సేఅల్ (Seal):— ఇంగ్లీషు: శాలో (Sallow) ఆంగ్లోసాక్సను, వేలిగ్, (Welig); ఇంగ్లీషు: విల్లో (Willow):—ఈ మొదలగు పదములన్నిటిలో 'ల' కారమంతకుఁ బూర్వముండిన మూర్ధన్య 'డ' కారము

నను వికారమని యనుకొనవలెను. ఇందువలన సంస్కృతమందలి 'వేతస' శబ్దముల కంటెఁ బ్రాకృతమందలి 'వేడిసొ' అనుశబ్దము నుచ్చారణమే సరియైనదని యనుకొనవలెను. ఇట్లే సంస్కృత 'పతాక' శబ్దమునకు ధాతువగు 'పత్' అనునది ప్రాకృతమునందు 'పడ్' అనియే యుండును. దీనితో ట్యూటానికు రూపములగు 'ఫల్లెన్ (Fallen)' 'ఫిఅల్లన్ (Feallan)' 'వల్లెన్ (Vallen)' అనుపదములు సంబంధించినవగుటచే, పత్ ధాతువుకంటె 'పడ్' ధాతువే ప్రాచీనమైన దనుకొనవలెను. ఇట్లే దోలా, దణ్డ, దశన శబ్దములకంటెఁ బ్రాకృతమందలి డోలా, డండో, డసణో అను రూపములే ప్రాచీనములు.

సంస్కృతమునందలి 'ద' కారము ప్రాకృతమున 'డ' కారమయిన దనుట తప్పు. రేఫముతోడి పొత్తువలన 'ద' కారము 'డ' కారమయిన దనుటయు సంపూర్ణముగ సత్యముకాదు. దంత్యమూర్ధన్యాక్షరముల విషయమున సంస్కృతప్రాకృతములలో వైవిధ్యమున్నది.

(1) సంస్కృతమున దంత్యమును, ప్రాకృతాధుని కార్యభాషల యందు మూర్ధన్యము నుండవచ్చును, ఉదా. సంస్కృతము, 'పత్'; ప్రాకృతము: పడ, వడ, వల ; హిందీ: పడ్నా ; మరాఠీ: పడణే ; సింధీ: 'పడణు' ; బంగాలీ: 'పడణ' ; ఒటియా: పడిబా మొద.

(2) సంస్కృతమున దంత్యము, ప్రాకృతమున మూర్ధన్యము, ఆధునికార్యభాషలయందు దంత్యమునుండవచ్చును: ఉదా. సంస్కృతము: దహ్ ; ప్రాకృతము: డహ్ ; హిందీ: దాహ్నా ; మరాఠీ: దాహ్ణే ; గుజరాతీ: దహఝువుం ; పంజాబీ: దహ్ణా, ' దహిణా' ; సింధీ: దాహణు, దాహు ; ఒటియా: దాహ్‌బా ; బంగాలీ: దహన్. ఆధునికార్య భాషలలో నిట్టిశబ్దములకు మూర్ధన్యములతోడి రూపాంతరము లున్నను, దంత్యోచ్చారణమే సర్వసాధారణము.

(3) సంస్కృత ప్రాకృతములందు దంత్యము, ఆధునికార్య భాషల యందు మూర్ధన్యము నుండవచ్చును. ఉదా:—సంస్కృతము: దంశ్ ; ప్రాకృతము: దంశ ; హిందీ: డంక్, డాంక్, డంస్నా ; మరాఠీ: డంఖ్ ; డస్ణే, డసాణ్ ; డాంచ్, డాంఛ్ణే ; గుజరాతీ, మరాఠీ యందువలె, డాంస్వాణ్లే ; బంగాలీ: డాంశ్, డాంశా : సింధీ: పంజాబీ : డంగణు ; డంగణీ, డంగు:—కొన్ని యాధునిక భాషలలో దంత్యోచ్చారణ మక్కడక్కడ నున్నను మూర్ధన్యోచ్చారణమే సర్వసాధారణము.

(4) సంస్కృత ప్రాకృతములందు మూర్ధన్యమును, ఆధునికభాషల యందు దంత్యమును నుండవచ్చును: ఉదా. సంస్కృతము: డప్, డమ్ప్,

డిమ్భ్, మొద. ప్రాకృతమల్లే'; హిందీ: దాబ్నా, దబ్నా, దబావ్, దబేల్; మరాఠీ. దాబ్ణే; బంగాలీ: దాబన్; ఒటియా: దాబిబా; గుజరాతీ: దాబవు; పంజాబీ: దబ్బణా; సింధీ: దపణు; మొద. కొన్నియెడల నాధునికభాష లలో మూర్ధన్యోచ్చారణము వినఁబడినను దంత్యోచ్చారణమే సర్వసాధారణము.

ఈరీతిగా నెంతేని వైవిధ్యము గలదు. పై విచారమువలనఁ దెలిసికొన వలసిన విషయము లేమన: (1) సంస్కృతమునకు సంబంధించిన భారతీయేతర భాషలయందు మూర్ధన్యోచ్చారణము లేకపోలేదు. భారతవర్షమునందు వలె నామూర్ధన్యోచ్చారణ మంతస్పష్టమైనది కాకపోయినను, దంత్యోచ్చారణముకంటె నది మూర్ధన్యోచ్చారణమునకు దగ్గఱగ నుండును. మూర్ధన్యోచ్చారణము లేకుండినచో సంస్కృతమందలి 'ద' కారము భారతీయేత రార్యభాషలందు లకారముగఁ గానఁబడుటకుఁ గారణము లేదు. (2) సంస్కృత మందలి దంత్యములు ప్రాచీనమైనవనియు, ప్రాకృతాధునిక భారతవర్షీయ భాషలయందలి మూర్ధన్యము లర్వాచీనములనియు, ననుకొనఁగూడదు.

హార్నెర్నెల్ పండితుఁడు ద్రావిడభాషాసంపర్కమువలన సంస్కృతమునందు మూర్ధన్యములు చేరినవను వాదము నాదరింపక, యార్యభాషలందే కొన్ని తేలికయగు దంత్యోచ్చారణమును, కొన్ని పరుషమగు మూర్ధన్యోచ్చారణమును గలిగియున్నవని యనేకోదాహరణముల నిచ్చి సాధించియున్నాఁడు. ద్రావిడభాషల ప్రాబల్యమే కారణమైనచో సింధీ మొదలగు భాషలయందు తమిళమునంగువలె, - ఇంక నెక్కువగనే-మూర్ధన్యోచ్చారణముండుటకును, ద్రావిడభాషలకు సమీపమందుండు ఒటియా మొదలగువానియం దంతయెక్కువగ లేకుండుటకును, గారణము కానరాదు.

పై దానివలన కాల్డువెల్లుచూపిన కారణములలో (2), (3), (4) లు పూర్వపక్షములయినవి. ఇఁక (1), (5) లు అనఁగా ధాతువులందు దంత్య, మూర్ధన్యాక్షరములు ప్రధానాంగములగుటచే నొకదానికి బదులుగ నింకొకటి చేర్చినచో నర్థభేదముగలుగునను వాదమును విమర్శింపవలసియున్నది. దీనికి రెండు విధములుగ సమాధానమును చెప్పవచ్చును:—

(1) సంస్కృతమునఁ గూడ దంత్యమునకు బదులుగు మూర్ధన్యమును జేర్చినచోఁ జాలనర్థభేదము గలుగును. దీనికి నూర్లకొలఁది నుదాహరణముల నీయవచ్చును. కొన్నిమాత్రమిచట పొందుపఱుపఁ బడినవి:—

అట్ = తిరుగుట
అత్ = సంపాదించుట
అడ్ = ప్రయత్నించుట
అద్ = తినుట
అణ్ = ఊపిరితీయుట
అన్ = సంచరించుట
అశ్ = తినుట
అస్ = ఉండుట, త్రోయుట
అష్ = కదలుట, ప్రకాశించుట.
ఆట్ = బెకబెక లాడుట
ఆత్ = తరువాత (వేదములో దీనికిఁ బ్రత్యేక ప్రయోగముగలదు).
ఇట్ = పోవుట
ఇత్ = ఒక యనుబంధకావ్యము
ఇడ్ = ప్రవాహము
ఇద్ = తప్పక (అవ్యయము.)
ఇన్ = బాధవలనఁ గలుగుధ్వని
ఇష్ = కోరుట.
ఏణ = జింక [ము
ఏన=ఒక సర్వనామపు ప్రాతిపదిక
కట = తుంగచాప
కత = ఒక చెట్టు
కటక = కడియము, వలయము
కతక = చిల్లగింజ, ఇండుపకాయ.
కటి = నడుము
కతి = ఎన్ని
కడక = సముద్రలవణము
కదక = అగడ్త
కణ్డ్ = సంతోషించుట
కన్ద్ = ఏడ్చుట, మొదలయినవి.
అటల = కదలని, స్థిరమైన
అతల = అడుగుభాగములేని.
అణు = అణువు

అను=ఒకఅవ్యయము; ఒకఅనార్యుఁ [డు]
అణుక = చక్కని, తెలివిగల
అనుక = పరాధీనమైన
ఆట = కదలుట
ఆత = ద్వారబంధము
ఆడి = ఒకజలపక్షి
ఆది = ఆరంభము
ఆణక = చిన్న
ఆనక = యుద్ధదుందుభి భేదము
ఆణవ = అణుసంబంధమైన
ఆనవ = దయగల, కరుణగల
అండ = గ్రుడ్డు
అంద = సంకెళ్లుచేయువాఁడు
ఇడా = ఒకఅగ్ని; ఒకనాడి.
ఇదా = ఇప్పుడు
ఉట = ఆకులు, గడ్డి, మొదలగునవి
ఉత = కుట్టఁబడిన, నేయఁబడిన; ఒక అవ్యయము
కఠ్ = దుఃఖముతో జీవించు
కథ్ = పలుకు, భాషించు.
కడ్=శోకహర్షములచే మనస్సునొ [చ్చు]
కద్ = తప్పయినది; ప్రశ్నార్థక [ప్రాతిపదికము.]
కడ = మూఁగ, తెలివితక్కువ
కణ్ = చిన్నదగు, అఱచు, పోవు
కన్ = తృప్తిచెందు, ఒప్పుకొను.
కణ = కణము
కన = చిన్న (చూ. కనీయస్)
కంట = ముల్లు
కంత = సంతోషముగల
కంఠ = మెడ

కంథా = బొంత
కండర = కండరము, మాంసగ్రంథి
కందర = గుహ
కండుక = ఒకమంగలి
కందుక = బంతి
కండు = దురద
కందు = వంటపాత్రము [బంటె]
కండోల = గంప ఉగ్రాణపు కొట్టు,
కందోల (-ట) = నీలిసరోజము
కిట్=పోవు, సమీపించు,భయపెట్టు
కిత్ = చూచు, లక్షించు
కుట్=చుట్టుకొను, వంగు, పగులు
కుత్ = పఱచు, వ్యాపింపఁజేయు.
మొదలగున వెన్నియైన నుదాహరింప వచ్చును.

(2) (అ) తెనుఁగుపదములందే యర్థభేదము లేక దంత్యములను మూర్ధన్యములుగ మార్చవచ్చును.

i. పదాదిని :

ట, త ; టంగు, తంగు ; టక్కరి, తక్కరి ; టెక్కు, తెక్కు, టక్కు, తక్కు ; టాటోటు, తాటోటు, టెంకి, తెంకి ; మొద.

డ, ద : డంగు, దంగు ; డంచు, దంచు, డక్కు, దక్కు ; డగర, దగర ; డగ్గఱ, దగ్గఱ ; డగ్గు, దగ్గు; డప్పి, దప్పి ; డాఁగు, దాఁగు ; డాపల, దాపల ; డించు, దించు ; డుయ్యు, దుయ్యు ; మొద.

ii. పద మధ్యమందు : డ, ద : అడఁగు, చూ. అదుము ; అడలు, చూ. అదరు ; కడఁగు, చూ. కదియు మొద.

iii. పదాంతమున = అలసత, అలసట మొద ;

[చూ. ఎద్దు—బహువచనము—ఎడ్లు.]

(ఆ) వేర్వేఱుద్రావిడభాషలయందేకార్థమున నొకరూపము దంత్యముతోడను, నొకటి మూర్ధన్యముతోడను నుండుట:—

ఈ మార్పును కాల్డువెల్లుకూడఁ గుఱుతించియున్నాఁడు:—

కన్నడము	తెనుఁగు
ట	త
అట	అంత
అట్టు	అత్తు
అణ్ణ	అన్న
బెణ్ణె	వెన్న
కణ్ణు	కన్ను
మణ్ణు	మన్ను

కన్నడము	తెనుఁగు
విణ్ణు	విన్ను-మొద.
త	ట
అత్తలు, ఇత్తలు, ఎత్తలు	అట, ఇట, ఎట
అంతు, ఇంతు, ఎంతు	అటు, ఇటు, ఎటు
అంథా, ఇంథా, ఎంథా	అట్టి, ఇట్టి, ఎట్టి
మాతు	మాట మొదలయినవి.

పై చర్చవలన ద్రావిడభాషలనుండి సంస్కృతము మూర్ధన్యాక్షరముల నెరవు తెచ్చుకొనెనన్న కాల్డువెల్లు వాదము బలహీన మగుచున్నది.

ఴ కా ర ము.

తక్కిన ద్రావిడభాషలలోనుండు 'ఴ' కారము తెనుఁగునందును నుండెనా యను విషయమును యుద్ధమల్లుని బెజవాడశాసనమునుగూర్చి విచారించునప్పుడు విద్వాంసులు చర్చించియుండిరి. ఴ, ఱ యను రెండు ప్రత్యేకాక్షరములగు నక్షరము లాశాసనమునందు గానవచ్చుటచేఁ దక్కిన ద్రావిడభాషల యందువలెఁ దెనుఁగునను నాయక్షరముండెనని వారు స్థిరపఱిచిరి. అంతకు మించి తెనుఁగునందలి యీ ధ్వనినిగూర్చి యెక్కువ విచారము కాలేదు.

'ఴ' యనునక్షరము బెజవాడ యుద్ధమల్లునిశాసన మాత్రేకాక యింకను జాల శాసనములందు గానవచ్చుచున్నది. యుద్ధమల్లుని బెజవాడ శాసనమున 'అఴిపుట, ఴిస్సి' మొదలగు రూపములున్నవి. 'ఴచ్చువాన్ణు' (1920 సం. శాసనావళి, నంబరు, 364); తాఴుగుమ్మిసీమ (ఎపిగ్రాఫియా ఇండికా V. 31); పఴుమటికట్ట (ఎపి. ఇం. VI. 34); ఴుల్లసీమ (ఎపి. ఇం. VI. 34); చోఴమహారాజు (ఎపి. ఇం. IX. 345); ఏఴువేల (ఎపి. ఇం. IX. 345); కఴపత్తి (ఎపి. ఇం. VI. 347); తాంకఴపాలము (ఎపి. ఇం. VI. 347); కొఴ్చుంకొన్ణు (ఎపి. ఇం. IX. 98); మాఴ (ద. ఇం. శా. IV. 1083);— మొద.

'ఴ' కారము కేవల ద్రావిడధ్వనియనియు, ద్రావిడ భాషలకును నార్యభాషలకును సంబంధములేదనుట కిదియొక నిదర్శనమనియుఁ గొందఱందురు. ఉత్తర హిందూస్థానార్య భాషలలో నీధ్వని లేకపోలేదు. పహాఴీ, మార్వాఴీ, ఒఴియా, ఓర్మాఴీ, యను నార్యభాషల పేళ్లలోనే యీధ్వని వినఁబడుచున్నది. రాజపుత్ర స్థానప్రాంతమందలి యుప్పుగుట్టల వరుసగల ప్రదేశమందలి 'లహాండా' భాషలోను (లిం. స. ఇం. . భాగ. 1. VIII పుట.

; మరాఠీభాషకు సంబంధించిన బేరారు, మధ్య పరగణాలలోని కొన్ని ండలిక భాషలందును (లిం. స. ఇ. VII. 22), ఛింద్వార, ఛటీస్ఘడ ంతములందలి మాహారీ భాషయందును, పడుమటి పహాఱీ భాషలోను, ధీ భాషయందును, ఏరేనియను భాషయగు ‘ఓర్మాఱీ’ భాషయందును, జస్థాని, గుజరాతీ భాషలందును, మాఱ్వాఱీ భాషయందును, ప్రామా హిందీ భాషయందును ‘ఱ’ యనుధ్వని చాల ప్రచారములో నిప్పటికి న్నదని లింగ్విస్టిక్ సర్వే ఆఫ్ ఇండియా సంపుటములనుండి తెలిసికొన చ్చును. ఈధ్వని యాభాషలలో ‘డ’ కారము రెండచ్చులకు నడుమ చ్చునప్పుడు వినఁబడుచున్నది. పదాదినిగూడ ‘ఱ’ యను ధ్వనివినఁబడుటకు థాలీ భాషనుండి యా సంపుటములలో నుదాహరణము లీయఁబడియున్నవి.

ఆయా యార్య భాషలందు ‘ఱ’ యనుధ్వని ద్రావిడభాషా సంప ర్కమువలనఁ గలిగియుండఁగూడదాయని యనవచ్చును. ఇండియాదేశమం యు నెప్పుడో ద్రావిడజనాక్రాంతమైయున్నప్పు డట్టిసంపర్కముగలిగిన ని చెప్పవచ్చునుగాని, ద్రావిడులు భారతవర్షమంతటను వ్యాపించి యుండి రనియు, ‘ఱ’ కారముగల ద్రావిడశబ్దములకు సంస్కృతమున మూలములు లేవనియుఁ జెప్పుటకుఁ బ్రమాణము చిక్కువఱకు నీప్రశ్నకాధారము లేదనియే చెప్పవలయును. విమర్శదృష్టితోఁ జూచినయెడల ఱకారము భారతీయభాషలయందు సర్వసాధారణముగఁ గాన్పించుచున్నదనియు, నది భారతీయేతరార్య భాషలందు సహజమైనది కాకున్నను, భారతీయభాషలయందు స్వతంత్రముగ నుద్భవించినదనియుఁ జెప్పవలెనుగాని, ద్రావిడభాషల సొత్తగు దాని నితర భాషలు స్వీకరించెనని చెప్పుట సరికాదనితోఁచుచున్నది.

సంస్కృతశబ్దములందలి ట, ఠ, త, ర, ళ, లనుండి కన్నడమున ‘ఱ’ కారము పుట్టినదనుటకు* శబ్దమణిదర్పణకారుఁ డుదాహరణముల నిచ్చి యున్నాఁడు:—

ట:—ఘటికా (కన్న. గఱిగె ; తె. గడియ); ఘోటిక (కన్న. గోఱిగె ; తె. గోడిగ) ; ధాటీ (కన్న. దాఱి ; తె, దాడి) ; లాటమ్ (కన్న. లాఱం) ; లాటభాషా (కన్న. లాఱబాసె) ; ఘోటాయూథమ్ (కన్న. గోఱాయిలమ్) ; కుక్కుటః (కన్న. కోఱి).

ఠ:—మఠికా (కన్న. మఱిగె) ; పేఠికా (కన్న. పేఱిగె).

త:—ప్రతిహస్త (కన్న. పఱిహత్తమ్) ; ప్రతీహారిన్ (కన్న. పఱిహారి ; తె. పడిహారి, పణిహారి); ప్రతిపాదక (కన్న. పఱివాపుగె).

ర:—క్రూర (కన్న. కూఱు ; తె. కూళ ; ఝల్లరి (కన్న. ఝల్లఱి).

ళ (ఴళ):—తాళ (కన్న. తాఱు ; తె. తాడి) ; పులిన. (కన్న. పుఱిల్) ; కళమమ్ (కన్న. కఱువె) ; అర్గళమ్ (కన్న. అగుఱి) ; మన్యాళి (కన్న. మన్నఱి) ; అళికాబద్ధమ్ (కన్న. అఱిగెవద్దమ్) ; మొద.

ఇట్లే పళికం, పేళిగె, పీళిగె, గుళిగె, వరాళం, రగళె, పుళం, లంబళం, హాళిగె, అనుతద్భవము లందును ; ఇళివళియం, ఏళిదం, సూకుళి, ఓకుళి, కళఱు, పెళఱు, మఱుకుళి, అళియం, మాళిగె, జాళిగె, తళిగెయొళిర్, బళసు, బళసిగం, మొళె, తాళం, ఆళిసివం, పేళిసిదం, కేళం, జూదాళి, అళిలె, తళవళం, మేళం; మాళం; తాళిగె, ఈళిగె. ఇఱుకుళి, - యీ మొదలగు శబ్దము లందునుగల కుళ ళకారములకు బదులుగ ‘ఱ’ కారమువచ్చును.

తెనుఁగునను గన్నడమునను గూడ ‘ఱ’ కారధ్వని నేఁడు పోయినది. అది యనేకవిధములుగ మాఱినదో, లేక యనేక విధములగు వర్ణములు పూర్వకాలమున ‘ఱ’ కారముగనుచ్చరింపఁ బడుచుండెనో నిర్ణయించుటకు సాధనసామగ్రి చాలదు. ఇతర ద్రావిడభాషలలోఁ దమిళ మళయాళము లందు నాఁడును నేఁడును, కన్నడ భాషయందు ప్రాచీనకాలమందును ‘ఱ’ కారము విన బడుచోట పదునొకొండవ శతాబ్దము నుండియు ‘గ, ట, డ, ద, న, మ; య, ర, ఱ, ల, స, ళ’ యనుధ్వనులు తెనుఁగున వినఁబడుచున్నవి. అంతకుఁ బూర్వ మెట్లుండెనో చెప్పుటకు తగినన్ని ప్రయోగములు కానరావు.

ఈ క్రింది పట్టికలో నితర ద్రావిడభాషలయందు ‘ఱ’ యనుధ్వని వినఁబడు సందర్భమునఁ దెనుఁగున గలుగుధ్వనుల కుదాహరణములుచూపఁ బడినవి. అందువలన ‘ఱ’ కారము తెనుఁగున నాయాధ్వనులుగ మాఱినదని యనుకొనఁగూడదు.

ఱ = గ.

పగులు (మళ. పఱుక్క, పగుక్క).

ఱ = ట.

ఏటిక, ఏట = గొఱ్ఱె, పొటేలు (తమి. ఏఱుగమ్); కూటువ; కూటము (తమి. కుఱు); గుంటఁడు (తమి. కుఱన్దై) ; గొట్టము (తమి. మళ. కుఱల్); చటీలున (కన్న. చఱిలెనె); చుట్టు (తమి. చుఱలు, సూఱు; మళ. చూఱు) చేటు (తమి. మళ. కేట్) ; తట్ట (పండు) (కన్న. తఱల్) ; నెటిక (కన్న. నిఱి) ; పెటుకు (కన్న. పెఱకు) ; మట్ట (కొబ్బరి, తాటి మొద). (మళ. తమి. కన్న. తుళు. పాఱి) ; (మూల) ముట్టు (తమి. మళ. ముఱు).

ట = డ.

అడ_త్త, అగడిత (కన్న. అగటి, అగట్, అగటిత, అగటితె, అగట్: అగత్తె); అడఁగు (కన్న. అట్; తమి. అటంగు); తమి. అటి = నశించు; అడపు (కన్న. అటిపు, అటవు); అడలు (కన్న. తమి. మళ. అటల్; తుళు. అరతె); అడియు (తమి. మళ. కన్న. అటియు); అడుగు (తమి అటిన్దు); ఆడి (కోలు) (కన్న. ఆటి); ఆడు = పలుకు కన్న. ఏటు); ఇడిజారు (కన్న. ఇటి); ఈడు, ఈడుచు ఈడ్చు, (కన్న. ఈట్, ఇట్; తమి. ఈర్, ఇటి, ఇటు; మళ. ఇటి, ఈటుక్క_గ); ఉడుగు (కన్న. తమి. మళ. ఉటు); ఉడుచు, ఊడుపు, ఊడ్పు (కన్న. ఉట్; తమి. ఉటు, మళ. ఉటు; తుళు. ఉర); (మట్రి) ఊడ (తమి. విటుదు, విట్ కన్న. బిటిల్, బిటెల్, బీటిల్, బీటెల్); ఊడిగము (తమి. ఉటవన్; ఊటియమ్. మళ. ఊట్, ఊటియల్; కన్న. తుళు. ఊటి, ఊటిగ); ఊడు (తమి. ఊట్); ఏడి కోల (మళ. ఈటక్కోల్); ఏడు = 7 తమి. మళ. ఏటు; కన్న. ఏట్, ఏటు, ఓటు; దక్షిణమహారాష్ట్రము: యోటు; ఏడ్చు (తమి. మళ. కన్న. తుళు. అటుగు); ఒడ (యఁడు) (మళ. తమి. ఉటి= రాజాస్థానము; ఉటై_యన్); ఒడికము (తమి. ఒటుక్క_మ్); ఒడుకుదుడుకు (తమి. ఒటుక్కు_); ఓడు(నీరు)(తమి. ఒటుగు, మళ. ఓటు); కడచు (తమి.మళ. కన్న. కటి); కడవాయను (మళ. కటివాయి); కడు (త. కటి, కటు); కడుగు (తమి. కటువు ;) మళ కటుగు; కడుగునీరు (తమి. కటునీర్); కడ్డి, - డ్డీ (తమి. కటి); కాడు = అడవి (కన్న. కాట్); కీడు (తమి. మళ. కీట్); కుండ (తమి. కుటికై); కుడుక (కన్న. కుటి); కూడిక (తమి. కుటు); కూడు. క్రి. (కన్న. కూట్, కూటు; తమి. మళ. తుళు. కూరు); కూడు = తిండి (తమి. కూట్); కొడి, కొండె (తమి. కుటిల్); (దీపపు) కొడి (తమి. కొటున్దు); కొడుకు, కోడె (తమి. కుటివు; కుటిక్క_ట్టు; కుటిమగన్); కోడి (తమి. మళ. కన్న. కోటి); కోడు (తమి. మళ. తుళు. కోటు); కోడు. క్రి. (తమి. కొటి); గడ (వెదురు. మొద); తమి. కటై; మళ. కటె; కన్న. గటె; గడగడ (కన్న. గటగటనె); గడియ (కన్న. గటియ); గడ్డ = ప్రవాహము (మళ. కటమ్); గడ్డ = దుంప (తమి. మళ. కిటఙ్గు; తుళు. కెరంగు; కన్న. గడ్డె); గడ్డ (కట్టు), (తమి. కాట్); డ్డి (తమి. కటిప్పుల్); గాడిద (తమి. కటుదై; మళ. కటుదె; కన్న. కత్తె); గిడస (తమి. మళ. కిటిమ); గుడి (తమి. కుటి); గుడుగుడు (కన్న. గుటు గుటు); గొడ్డ (తమి. మళ. కుటివి); చాడి (మళ. చాటి); చిముడు (కిముట్); తడఁబడు (కన్న. తటు, తటుక్క_); తడి (డ) క (కన్న. తటి); తాడి (- టి) (కన్న. తాట్); తొడకు, తొక్కు_, తొక్కు_ (కన్న.

తుటి ; మళ. తొటి) ; తొడరు (కన్న. తొటల్) ; తొడిదొడి (కన్న. తుటిల్) ; తోడు (తమి. తోట్మై) ; దడదడ (కన్న. దటదుట) ; దడ (- శ) ము (కన్న. దట); నాడు=దేశము (తమి. మళ. కన్న. నాట్) ; నిడుపు, నిలుపు, నిలుచు, నీలుగు (కన్న. నీట) ; నీడ (తమి. నిటల్. నీటల్, నెటల్, కన్న. నెటల్ ; మళ. నిటల్) ; నుడి, నుడువు (తమి. మళ. మొళి ; తుళు. కన్న. నుడి) ; నెగడు, నిగుడు (తమి. నిగళ్ ; కన్న నెగళ్); పండు (తమి. పఴు) ; పడక = పతాక (కన్న. పటయి) (- వి; గె) ; పడి = నింద (మాట పడు (తమి. పఴి) ; పడుక (కన్న. పట్కె) ; పడుకు (కన్న. పఱుంకు) ; పడుగు (కన్న. పఴి); పాడి, వాడి (తమి. పాఴి) ; పాడు = గ్రామము (తమి. మళ. కన్న. పఱువమ్, పఱు) ; పాడు=చెడినది = (తమి. మళ. కన్న. తుళు (పాట్); పిడత (తమి. పిటా); పిడుక (తమి పిఱుక్కై; మళ.కన్న. పిఱుక్క;); పిడుచు (తమి. మళ. కన్న. పిఴి; మహారా. పిళనేం); పూడు (మళ. పూఱు; కన్న. పూట్); పొగడు (తమి. మళ. పుగళ్; కన్న. పొగళ్; తుళు. పుగర్); పొగడిక (కన్న. పొగట్కె) పొగడ్త (కన్న. పొగత్తె); పొడ (కన్న. పొటపు); పొడి (తమి. పూఴి; మళ. పుఱుది; కన్న. పుఴిల్, తుళు. - పొను) ; బడబడ (కన్న. పటపట); బడలిక (తమి. వటలిక్కె);బడలు (తమి. వఴిక్కై; మళ. వఱుక్క; కన్న. బటల్) ; బడి, (తమి. మళ. వఴి; కన్న. బఴి) ; బాడిగ (కన్న. బాఴ్గె) ; బూడిద (తమి పూఴి) ; బోడడు (కన్న. బోట). బోడసరము (కన్న. బోటతర) ; బోడి (మళ. పొటిన్; కన్న. తుళు. బోళ, తమి. బోఴి); మడుగు (కన్న. మఴ్గిసు); మడతి (తమి. మఴి=చిన్న); మడుగు (తమి. మఱుంగు) మాడ, శాసనములు, మాట (తమి. మాట్రై;కన్న; మాఱు; మిడి (గ్రుడ్డు) (తమి. మిఴి, ముఴి); ముడి=కంటు (తమి. మళ. ముఴి, ముట. ముటమ్) ; కన్న. మొట; మళ. ముఴి, ముట్టె; ముడుగు (కన్న. ముఱుగు; తమి. మూట్గు; మూకుఱ; తుళు. మళ. ముఱుక్క; ముఙ్ఙు); మేడి (కోల) (తమి. మళ. మేఴి) ; మోడి = మాట (తమి. మొఴి) ; మోండు మ్రోడు (తమి. మోండై): వడవడ, బడబడ (తమి. వటవట, వఴువఴు) ; వడలు (తమి. వఴలు); వడి (తమి-వఴి); వడియు (తమి. వఴి); వాడుక (తమి. మళ.పటక్క, పటక్క; కన్న. పటక-బటికె; తమి. వటక్కమ్, వటక్క) ; విడుచు (కన్న. ఇటి; బిత్, బీత్; విఱు, వీత్; మళ. వీఱు, విఱుక్క. వీఱ్క్కగ); వెడలు (మళ. తమి. తుళు. ఉటలు); వేడు (తమి. వేణ్డు, కన్న. బేట్; తుళు. బేడు) ; సుడి (కన్న. సుఴి; తమి. చుడి, చురి, చుటల్, చూర్; తుళు. తుళి, సుళి) ; సుడియు (తమి-చుఴలు.)

ఱ = ద.

కదలు (మళ. కఱెక్క, తమి. కఱల్; కన్న. కఱలు); కదల్చు (కన్న. కఱల్చు); ఎదురునిలుచు (మళ. ఎఱునీల్క); ఎదుగు (మళ. తమి. కన్న. ఎఱు; తుళు. ఎర); అదటు (తమి-మళ. అఱట్టు; కన్న. అఱటు); అదలుచు (కన్న - అఱల్చు); ఒదుగు (కన్న. ఒఱు); కదుపు (తమి - కఱుము, కఱువు); గదుము (తమి - కఱుము); క్రిందికి (తమి-కీఱక్క); గదరు, గద్దించు (తమి-కఱఱు); గెనసు (కన్న. గెఱసు, గెణసు); పిదపిదన (తమి-విఱవిఱన); మెదపు (తమి-మెఱుగు); మెదుగు (తమి. మళ. మెఱుగు); వదులు (తమి-వఱలు):

ఱ=న

ఉన్న (కన్న. ఉఱ); దునుకు (కన్న. తుఱిల్; తమి. తుఱి; మళ. తుని); పునుఁగు (తమి. మళ. కన్న. పుఱుగు); మునుఁగు, ముణుఁగు, మునుక, బుడుక (కన్న. ముఱ్గు. ముఱగు; తమి. ముఱుగు, మూఱ్గు; మళ. అమిఱగ; తుళు. మురుంగు); మైనము (తమి. మళ. మెఱు; కన్న. తుళు. మేణ, కన్న. మయణ);

ఱ=మ.

ఉమియు (మళ. ఉఱియుగ); ఉమ్మ, ఉమ్మి (కన్న. ఉగఱు); చిముకు (తమి. చీఱ్); చీఁకు (తమి. చీ, చీఱ్); దుముకు (తమి. తుఱి; కన్న. తుఱిల్; మళ. తుని).

ఱ=య.

పోయు (తమి. మళ. పోఱి); ఉయ్యాల, ఊయల (తమి. ఊఞ్జల్; మళ. ఉఱిఞ్జల్); గోయి (తమి. మళ. కన్న. కుఱి); గీయు (తమి. కిఱి).

ఱ=ర.

ఉరిడె (తమి ఉఱు, ఉఱువాన్); ఊరు (మళ. ఉఱమ్); ఒరయు(మళ. ఉఱియు); ఒరలు (మళ. ఉఱెక్క); కారము (తమి. కాఱ్); చేరిక (తమి. కెఱుదుగై); తూరి (మళ. చుఱ్ఱు; కన్న. సూఱ్, సూఱు); నేరెడు, నేరేడు (కన్న. నెఱల్; నేఱల్); పురుగు (తమి. మళ. పుఱు; కన్న. పుఱ, పుఱు); పూరేడు (తమి. పూఱ్); పెరడు (తమి. పిఱక్కడై); పేరు=పెద్ద (తమి. పేఱ్) మూర (తమి. ముఱమ్; కన్న. మఱ); హారువు (మళ. అఱగు).

ఱ = ఱ.

అఱచు, అర్చు, ఏడ్చు (కన్న. అఱ్, తమి, ఆఱ్; మళ. అఱు); అఱు = నశించు (తమి. మళ. కన్న. అఱ్); అఱుగు (కన్న. అఱుగు);

ఒఱఁగు (మళ. ఉఱుక్కు) ; కట్టు (తమి. మళ. కోఱు, కాఱు) ; కాఱు. క్రి. (కన్న. కాఱ్) ; కాఱు = నలుపు (తమి. కాఱగమ్) ; కుఱు కుఱు (తమి. కుఱుక్కుఱుక్కు) ; కూర్పు (తమి. కఱిప్పు) ; కొట్టు, గొట్టు (తమి. కోఱు, కఱు) ; చిఱుగు (తమి. కిఱి, కీఱ్) ; నఱకు (తమి. నఱుక్కు) ; నూర్చు, నూర్పు (తమి. నూఱిల్) ; మఱుఁగు (కన్న. మఱు) ; ముఱికటించు (తమి. మళ. ముఱుక్కు) ; మూఱ (తమి. మళ. ముఱమ్, ముఱ ; కన్న. మొఱ ; మళ. ముఱి, ముఱె) ; మెఱుఁగు (మళ. మెఱు) ; మొఱఁగు (మళ. మూఱుక్కు) ; వట్టు (కన్న. పోఱె, మఱ్గిసు).

కొన్ని శబ్దములలో ఱకారము శకటరేఫముగమాఱి, వెనుకనున్న హల్లుతోఁ జేరును; ఆ క్రావడి ఒకప్పుడు లోపించును:—.

క్రమ్ము (తమి. కఱుము) ; క్రి, క్రీ, కి, కీ, క్రింద, కింద (కన్న. తమి. మళ. కిఱ్, కీఱ్) ; క్రుంగు, కుంగు (కన్న. కుఱ్గు) ; క్రుక్కు (మళ. కుఱుక్కు) ; క్రుమ్ము (తమి. కుఱుంబు) ; క్రుళ్లు (తమి. కుఱై ; మళ. కుఱె ; కన్న. కొఱె) ; క్రొవ్వు (తమి. కొఱు, కొఱుప్పు) ; క్రోవి (కన్న. కొఱవి) ; క్రోవి (కన్న. కోఱ్) ; గ్రచ్చు, గచ్చు (మళ. కఱిచ్చి) ; గ్రొచ్చు (తమి. కుఱప్పు) ; ప్రక్క, పక్క (కన్న. పఱ్క ; తమి. పఱు) ; ప్రత్తి, పత్తి (తమి. పఱుత్తి ; కన్న. పఱ్తి) ; ప్రా, ప్రాఁత (మళ. తమి. కన్న. పఱ) ; ప్రుచ్చు, పుచ్చు (తమి. పుఱుచ్చు ; కన్న. పుఱి) ; ప్రొద్దు (తమి. పొఱుదు ; మళ. పొఱుదు ; పొఱ్దు; కన్న. పొఱ్తడె, పొఱ్తఱ్, పొఱ్తఱె) ; ప్రోలు (కన్న. పొఱల్ ; తమి. పొఱిల్) ; బ్రుంగు (మళ. పుఱగ్గు) మ్రింగు (తమి మిఱుంగు, ముఱుగ్గు) ; మొఱఁగు, మ్రోఁగు (తమి. మళ. కన్న. ముఱజ్జు ; తమి, ముఱక్కమ్) ; మ్రుగ్గు (తమి. మళ. ముఱుక్కు) ; స్రుక్కు (తమి. చఱుజ్గు).

ఱ = ల

అగలు (అగలుచు) (తమి. అగఱ్, అగఱి, అగిళ్ ; మళ. అగిఱ్, అగిళ్, అగిల్ ; కన్న. అగఱ్ ; తుళు. అగఱ్. అగళ్) ; అలఁదు (తమి. మళ. ఎఱుదు) ; అలుగు, అలుక (తమి. మళ. కన్న. అఱల్) ; అడలు (తమి. మళ. కన్న. అఱల్ ; అలవు (మళ. అఱగు) ; ఉలిమిరి (మళ. ఉఱిజ్జి) ; ఊలమాలగుడుచు (కన్న. ఊఱల్ ; తమి. మళ. ఉఱలు) ; ఎల (కాయ) (మళ. ఈఱత్తెంగు) ; ఏలాడు, వ్రేలాడు (కన్న. ఎఱల్), ఒలుకు (తమి. మళ. కన్న. ఒఱియు, ఒఱ్కు ; కలఁగు (మళ. కఱగ్గు, కఱెక్కు) ; కలి (కన్న. కఱి) ; కలియు (తమి. కఱుము, కఱువు) ; కీలుగంటు (తమి మళ. కన్న. కీఱ్) ; కూలు (మళ. కొఱియు) ; కొల్ల (తమి. మళ. కోఱ) ;

గుల్ల (మళ. కుఱి, కొఱి) ; గోల, గోలు, గోడు (కన్న. గోఱ్) ; చంక, చంకిలి, చక్కిలి (సం. కక్ష; తమి. చంకై ; కైక్కుఱి ; కన్న. కంకఱ్ కంకుఱ్ ; తుళు. కంకుళ) ; చీలు (తమి. కిఱి, కీఱ్) ; చెలువు (తమి. మళ. చెఱు) ; జల్లి (మళ. చాఱి ; కన్న. జఱివె, జల్లె) ; తాల్మి (తమి తాఴ్మై) ; తేలు = వృశ్చికము (కన్న. చేఱ్, తేఱ్) ; నులిపురుగు (మళ. నూఱు, నుఱియు, నుఱు ; తమి. నుఴై ; కన్న. నొఱె, నుగుళ్) ; పలుకఁబాఱు (మళ. పఱుక్కు) ; పలుకుఁగాయ (మళ. పఱుక్కాయ్, కన్న. పఱ్గి) ; పులగము (తమి. పుఱగు ; మళ. పుఱగు, పుఱిక్కు, పుఱుఙ్ఙు ; కన్న. పుఱ్గి, పుఱ్గె ; తుళు. పుర్గు) ; ప్రేలు, పేలు (తమి. మళ. కన్న. పేఱ్ ; తమి - పేను) ; (ప్రాల్) మాలు (తమి. మళ. మాఱ్ఱు) ; లేచు (తమి. మళ. ఎఱు ; కన్న. ఎఱ్, ఏఱు) ; లేపు (తమి. ఎఱుప్పు) ; లోఁగు (తమి. మళ. అఱు. ; కన్న. అఱ్) ; లోఁతు (మళ. తమి. కన్న. ఆఱ ; తుళు. ఆళి) ; ప్రీలు (తమి. విఱు, వీఱ్ ; మళ. వీఱు, విఱుక్కు ; కన్న. బిఱ్, బీఱ్) ; సులువు (తమి. చూఱ్ఱు).

ఱ = స.

కసరు (తమి. కఱిఱు) ; నుసుము (తమి. నుఱుమ్బు) ; పసపు (తమి. పఱుప్పు) ; మసకు, మసక (మళ. మఱుక్కు ; కన్న. తుళు. మసకు).

ఱ = ళ.

అళాకు (తమి. కన్న. ఆఱాక్కు ; తమి. ఉఱక్కు) ; ఆళ్వారు (తమి. ఆఱ్వార్ ; మళ. ఆఱువార్ ; కన్న. ఆఱ్వార్) ; ఇళిజారు (తమి. ఇఱి ; మళ. కన్న. ఇఱి) ; కళ్లె (కన్న. కొఱె) ; కూళ, కూళుఁడు (సం. క్రూర ; కన్న. కూఱ్) ; కొళవి, కొళాయి (కన్న. కొఱాయి; తమి. కుఱాయ్); కొళంబు (తమి. కుఱమ్బు) ; తళతళ (తఱ తఱ) ; తావళము (తమి. తాఱ్వడమ్) ; తాళము (తమి. తాఱ్, తాళ్ ; మళ. తాఱ్, తాళ్, తాఱ్పు, తాక్కుఱి, తఱుదు ; కన్న. తాఱ్) ; తాళి (తమి. తాఱి) ; తాళు (తమి. మళ. తాఱు ; కన్న. మళ. తాఱ్, తాఱు) ; దళము = సేన (కన్న. దఱ) ; దళవాయి (కన్న. దఱవాయి) ; నాళము, నాళి (కన్న. నాఱ, నాఱి) ; పాళి = వరుస (కన్న. పాఱి ; సం. పాటీ. పాలి).

కొన్ని యెడల 'ఱ' కారము దానివెనుకనుండు హల్లులో నేకమయినది (Assimilation) ; కొన్ని యెడల లోపించినది ; కొన్ని యెడల ననుస్వారముగ మాఱినది:—

అంగు, హంగు (తమి. అఱగు) ; అక్కజము (తమి. అఱుక్కాఱు ; కన్న. అఱ్కజ) ; అక్కఱ (కన్న. అఱ్కఱ్, అఱ్కఱు) ; అక్కిలి, అంకిలి

(తమి. మళ. కన్న. అఱుగు) ; ఇంకు (కన్న. ఇఱుకు) ; ఇగ్గు (తమి. ఇఱి. ఇఱు ; కన్న. ఇఱ్ ; మళ. ఇఱుక్క) ; ఉద్దులు (తమి. ఉఱున్దు ; మళ. ఉఱుఞ్ఞు ; కన్న. తుళు. ఉద్దు) ; ఎక్కు (తమి. మళ. కన్న. ఎఱు) ; ఎచ్చఱిక, హెచ్చఱిక (కన్న. ఎచ్చఱ్) ; ఎత్తరము (కన్న. ఎత్తర్) ; ఎత్తు (కన్న. ఎత్తర, ఎత్తరవు; తమి. మళ. ఎఱు, ఎఱుమ) ; ఏతెంచు (కన్న. ఎత్తర్). ఒగ్గు (కన్న. ఒఱ్గు) ; కాలు = దగ్ధమగు (మళ. కఱల్) ; కుత్తుకఁ (తమి. - మళ. కఱుత్తు ; కన్న. కత్తు) ; కొత్తు = గ్రొచ్చు (తమి. కొఱుదు) ; గాబు (తమి. కఱమ్బు) ; గుగ్గిళ్లు (కన్న. పుగ్గె, హుగ్గి) ; చిక్కు (మళ. కుఱుక్కు) ; తగ్గు (కన్న. తగ్గు); తొత్తు (తమి. తొఱువర్) ; దద్దడి (కన్న. దట్టఱి) ; దద్దురు (మళ. తఱదత్తం) ; నిగ్గు, నీఁగు (కన్న. నెగ్గు, నెగఱ్; తమి. నిగుఱ్) ; నూక (తమి. నూఱై) ; పగులు (మళ. పఱుక్క. పగుక్క) ; పీఁకు, వీఁకు (మళ. పిఱు) ; పొంగు (తమి. మళ. పుఱుఞ్గు) ; పొక్కు (తమి. పొఱుక్కు ; మళ. పుఱుక్కు ; కన్న. పుగ్గు ; తుళు. పొర్గు) ; బుగ్గి (తమి. పుఱుది) ; బ్రదుకు (కన్న. బద్దుంకు, బాళ్కె) ; మాగిరి (కన్న. మగ్గు) ; మిరియము (తమి. ముఱగు ; కన్న. మెఱసు) ; మెత్తు (తమి. మళ. మెఱుగు) ; మొగ్గ (తమి. మూఱ్).

శకట రేఫము

'ఱ' యనునక్షరము ద్రావిడభాషలన్నిటియందును నాదికాలము నుండియుఁగలదు. తెనుఁగు కన్నడములలో నది యిప్పుడు ద్విత్వ రేఫము నందును, ద్విత్వరేఫమునం దొక రేఫము లోపింపఁగా మిగిలిన చోటను దప్ప నితరస్థలములందు గానరాకున్నది. ఇప్పటి తమిళమళయాళములలో నది యిప్పుడు ననేకస్థలములందు గానవచ్చుచున్నది. తమిళ మళయాళములలోఁ గూడఁ గొన్ని శబ్దములందు రేఫశకటరేఫములను నిర్ణయించుటకు సాధ్యము కాకున్నది. ప్రాచీ నాంధ్రకర్ణాటములందలి శబ్దములలోని శకటరేఫమును నిర్ణయించుట మఱియుఁ గష్టమైన పని. శ్రీనాథ పోతనల కాలమునాఁటికే శకటరేఫజ్ఞానము కొందఱుపండితుల గ్రంథములయందును గవుల గ్రంథములయందును మాత్రము కొలఁదిగ నిలచినది. వ్యవహారమునందు ద్విత్వశకటరేఫములందుతప్పఁ దక్కినస్థలములందు పదునాఱవశతాబ్దమునకు శకటరేఫ ముచ్చారణమందును వ్రాఁతయందును గూడ లోపించినదని చెప్ప వచ్చును. ఏదిరేఫమో, యేది. శకటరేఫమో యను విషయమై లాక్షణికులలో తగవులేర్పడినవి. అప్పకవి కొన్ని రేఫముల నుభయములుగఁ జెప్పిన

వలసినవాఁడయ్యెను. అనఁగా నాతనికిఁ గావ్యములం దొక్కటే శబ్దము నందు రేఫమొకచోటను, శకటరేఫ మింకొకచోటను గనఁబడె నన్నమాట.

శకటరేఫ నిర్ణయము చేయుటకుఁ బూర్వకావ్యములం దది యతిప్రాసములందు సునిబద్ధమయిన స్థలముల నేర్చికొనవలయును. పూర్వశాసనములందు శకటరేఫములతో వ్రాయఁబడిన శబ్దములను క్రోడీకరించుకొనవలెను. ఇతర ద్రావిడభాషలలోఁ శకట రేఫములుగల తెనుఁగుశబ్దములకు సంబంధించిన పదములను వెదకికొనవలయును. ఇతర ద్రావిడభాషలలో నొకపదము శకటరేఫయుక్తముగఁ గానఁబడుచున్నను దెనుఁగునఁ గూడ నది శకటరేఫముతోడనే యుండవలెనను నియమము లేదు. కావున, యతిప్రాసములందు సునిబద్ధములైన శకటరేఫయుతపదములే మనకు శకటరేఫ నిర్ణయమున సహాయకారులు కాఁగలవు. రేఫశకటరేఫములఁ గూర్చి పూర్వకవుల గ్రంథములందు మతభేదము కలిగినప్పుడు పూర్వకవుల ప్రయోగములుత్తరకవుల ప్రయోగములకంటెఁ బ్రమాణములుగ నంగీకరింపవలెను. కవులయినను నావశ్యకతనుబట్టి శకటరేఫమును యతిప్రాసములందు వాడిరి కావున నెన్నియో శకటరేఫయుక్తపదములకు సరియగు ప్రమాణములు గానరాకున్నవి. అట్టి పదములందలి రేఫశకటరేఫముల నిప్పటి కనిర్ధారితములుగ విడువవలసియున్నది.

ఈ క్రింద శకటరేఫములుగల తెనుఁగుపదములపట్టిక యీఁబడినది. ఆపట్టికయందు మొదల నక్షత్రసంజ్ఞ (*) గల పదముల నప్పకవికూడ తెలిపినాఁడనియు, § అను సంజ్ఞగల పదములు శబ్దరత్నాకరమున లేవనియు; నప్పకవీయమునందు మాత్రమున్నవనియు, + అను సంజ్ఞ మొదలఁ గల పదములు శబ్దరత్నాకరమునఁ గాని, యప్పకవీయమునఁ గాని లేవనియు, వాఙ్మయమున నాయా గ్రంథములందు గలవనియు, + అను సంజ్ఞ మొదలఁగల పదములు శాసనములందు గలవనియు, ‡ యను సంజ్ఞగల పదము లితరభాషా పదములఁ బట్టి యేర్పఱించిన వనియు గ్రంథాశ్వాసపద్యసంఖ్యల తరువాత నక్షత్రచిహ్న మున్నచో నాప్రయోగము యతిప్రాస స్థానములలోనిది కాదనియు, ఆసంఖ్య తరువాత నానక్షత్ర చిహ్నము లేకుండిన నది యతి స్థానమునందో ప్రాసస్థానమునందో కానవచ్చుచున్నదనియు, ప్రత్యేకముగ నొసఁగఁబడిన యంకెలవలన నాయా శాలివాహన శకసంవత్సరముల శిలాశాసనములం దాపదములు గానవచ్చుచున్న వనియు, గ్రంథ సంకేతము లేని రోమను అంకె తరువాతి సంఖ్య "దక్షిణహిందూదేశ శాసనావళి"

(South Indian Inscriptions) ఆయా సంపుటములలోని శాసనసంఖ్య యనియుఁ దెలియవలెను.

శకటరేఫముగల పదముల పట్టిక

అంకకాఱు - 1115, 1130, 1131, 1132, 1138, 1163 ; IV. 717.

*అందఱు-పూ. II. 67; పూ III. 202 : తి ; - 1263 (కన్న. అనిబర్ ; తమి. అనైవర్ ; చూ. కన్న అనితు; తమి. అనైత్తు ; మళ. అత్రయుం).

అందోఱు - ఆ. V. 168.

అంపఱ-ఆ IV. 20 ; ఉ. I. 170.

§ అంపఱు = ఓపు.

అక్కఱ - అర. VII. 343,367; ఉ VIII. 6; (కన్న. అక్కఱ (-ఱు,-ఱె.)

† అడఱు- 1132.

§ అద్దిఱ.

√ అఱ = గది. రూ. అఱ్ఱ

అఱ (లేక)- ఉ. VII. 183 ; బ. 57,100 ; ప. 77, 216.

† అఱ (కొనక)- కు II. 441.

* అఱ (చేయి, మొద.)- పూ.IX. 128 ; తి ; ప. 132; 237, 253 : బ 160, 200; అఱ = నగము - ఆ. III. 12 ; అర. II. 135 ; ఉ. VII. 87.

† అఱగంభం IV. 797.

† అఱదీపము - 1135.

అఱపోఱడు - అర. II.

† అఱమానిక - 1155.

§ అఱ మూఁతయిల్లు.

అఱక - ఉ. IV. *

* అఱకడ - ఆ. VI. 114, 160 ; పూ. VII. 105 ; తి.

అఱకడము - జై. I.

* అఱకము. రూ. అఱుకువ, ఉ. IV. రూ. అఱ్ఱియము. రూ. అఱ్ఱెము.

§ అఱకమ్మెట.

అఱగొండెతనము - భల్లా V. *

అఱగొడ్డియము,రూ.అఱగొడ్డెము.

* అఱగోఱ - ప. 260 ; భీ. II.

అఱచు-అర. II. III ; అర III. 153 ; తి; రామా. II (అను ప్రాసము) (కన్న. అఱఁ(ఱి)చు).

అఱజాతి = దుష్టుఁడు - పూ. V. 242 ; కు. I. 880.

§ అఱంటులు.

§ అఱటులు.

అఱడా - భాను. IV. * ; (రూ. అఱడు.)

అఱప - బ. 220.

అఱపు.

§ అఱపుకొనుట = దక్కించుకొనుట.

అఱమర. - తి. నిర్వ. IX; విక్ర. III.

అఱమరిక.

§ అఱమఱ

§ అఱము.

అ (నఱి) ఱవ - తి. విరా. I. * ; అను. V. * (రూ. నఱవ, అఱ్ఱ.

అఱవడు = ఒక సస్యము - కాశీ. III.

అఱవత - కాశీ. III. *

× అఱవపాటులు - బ. 202.

√ అఱవము.

అఱవఱసేయు - ఉ. VI. *

* అఱవఱలు - ఆర. VI. 350; తి. భీష్మ. II.

* అఱవలు.

× అఱితిప్పూసలు - ప. 163.

× అఱిమి - బ. 68.

౯ - నృ. IV. 43; కు. I. 171; తి. విరా. III భీష్మ II; బ 84, 171; ప. 73, 406.

* అఱిముఱిపడు.

√ అఱిమెనకుండలు.

√ అఱిసియ.

* అఱిసె.

* అఱు = తుంచు. (చూ. ఉక్కఱు, ఏపఱు, క్రచ్చఱు, పెంపఱు, పెల్లఱు, పొలుపఱు, చిట్టఱు, రూపఱు, సిగ్గఱు, మొద.) (కన్న. అఱు, ఆఱు.)

అఱు = అట్టు - కాశీ. III. *

అఱుఁదెవులు - తి. అను. III; * నిర్వ. IV. *

అఱుకువ - ఉ. IV. రూ. అఱకము.

అఱుక్రమ్ము=కవియు - రా. సుం.

* అఱుగు = జీర్ణించు; రూ. అఱువు.

§ అఱుగు = తిన్నె (శ. ర. ఆరుగు)

√ అఱుగుఁదెవులు,

√ అఱువుఁ దెవులు.

అఱుగుల్లు. జై. VII * రూ. అఱువుల్లు-తి. విరా. V* ; లక్ష్మి. I.

√ అఱుగుడు.

* అఱువుడు. నృ. I. 4.

అఱుగువడు=తుంచు. పూ. V.

అఱుత(న్). ప. 104 ; హర. V. *

† అఱుతెంగూరు.

√ అఱుపు.

† అఱుమనగల్లు-1346.

అఱుము-ఉ. VIII. 6 ; తి. ఉద్యో. III; భీష్మ. II.

* అఱువది-ఆర. VII. 36 ; ఉ. VIII. 269 ; తి ; (కన్న. అఱ-ఆఱు; తమి. మళ. ఆఱు.)

√ అఱువండ్రు.

√ అఱ్ఱ. రూ. అఱవ, నఱవ, నఱ్ఱ.

√ అఱ్ఱము = ముండ్లు మొదలగువానిమోఁపు.

అఱ్ఱాఁక-కాశీ. III *; కళా. I; కాశీ. VII. *

అఱ్ఱాఁకలి-భో. VI. *

అఱ్ఱాడు-మార్క. V ; * ప్రభా. I. 6. *

√ అలవఱుచు.

§ అసుఱుసుఱును.

√ ఆకుఱాయి.

† ఆడ్లపట్టుపుఱితి VI. 585.

√ ఆనుకఱ్ఱ.

ఆఱడి-జై. VII. *

ఆఱడిపడు-రా. బాల.

* ఆఱడిపోవు-తి. ఉద్యో. III; నిర్వ. II.*

× ఆఱాల-బ. 83.

§ ఆఱికెపంట.

* ఆఱు = ఉపశమిల్లు. నశించు.

—ఆఱు (నిండారు, సొంపాఱు, మొద. వానిలో శకట రేఫముండవలె నేమో. కన్న. ఆఱు ; తమి. ఏఱ్.)

* ఆఱు = 6-ఆ IV 18 ; కు. I. 580;771;-1135;1364. (తమి. మళ. కన్న. ఆఱు.)

√ ఆఱుగురు.

√ ఆఱుచు = ఉపశమింపఁజేయు, నశింపఁజేయు.

√ ఆఱుపు = ఆఱుచు.

* ఆఱుపు = కూఁత, య. II. *

† ఆఱువంగ్గల - IV. 1072.

√ ఆఱువాళ్లు. బ. కొంచెమెంచుట.

ఆఱువ్రుస. 1187.

ఆఱువేలు. VI. 628.

ఆఱుస - ఆం. భా. ద్వి. వై.

† ఆఱ్లపట్టు - VI. 584.

† ఇంతాఱచింగన - 1359.

* ఇందఱు - ఆ. VI. 153; కు. I. 161; (కన్న. ఇనిబర్ ; తమి. ఇన్నైవర్. చూ. కన్న. ఇనితు; తమి. ఇన్నైత్తు; తె. ఇంత.)

* ఇద్దఱు - నృ. I. 91; తి; -1020, 1084, 1150, 1154, 1201, 1212, 1281, 1291, 1408.

× ఇఱవత్తుఁడు - బ. 46.

√ ఇఱి - ; (కన్న. ఇఱి.)

§ ఇఱిచను.

√ ఇఱికి = ఒకబాలక్రీడ.

† ఇఱియక - VI. 200.

* ఇఱియు = నలఁగు.

* ఇఱుకటము - నై. IV.

√ ఇఱుకాటము.

ఇఱుకు - ఆ. II. 67; కు. I. 204; అచ్చ. సుం. కాం; పంచ. నా. I. ; తి. నిర్వ. VII.*

√ ఇఱుక్రమాను.

ఇఱుము=మఱుఁగు-భాగ. VIII.*

ఇఱుముకొను - రా-యు. కాం.

√ ఇఱులు = చీకటులు.

ఇఱులువడు - పూ. V. 242.

§ ఇఱుసు.

† ఇఱ్ఱిలూగు - IV. 926.

† ఇఱ్ఱిలూఱు - 928. 1135.

ఇఱ్ఱి - ఆ. V. *

ఇఱ్ఱింకులు - భీ. II ; నై. VII ; ఆము. IV.

ఇఱ్ఱిగోఱజము - మను. IV.

√ ఇఱ్ఱియలు=ప్రక్కలు, పార్శ్వములు.

† ఇఱ్లకాను = ఇఱ్లకయును - VI. 584.

ఇలకఱచు - ఆము. V * ; రా. యు. కాం. * (రూ. ఈలకఱచు).

ఈఱతాఱలు = వక్రము - అశ్వ. I.

ఈఱమి I జొంపము - కళా. *

ఈఱము = తఱచు, సాంద్రము:- విక్ర. VI షో. VIII. *

ఈలకఱచు = ప్రాణము బిగఁబట్టు - తి. కర్ణ II.

రూ. ఇలకఱచు.

* ఉక్కఱు - నృ. III. 52 ; విరా. V.

* ఉక్కెఱ.

ఉప్పుఱట్లు. VI. 635.

§ ఉఱవి = తెగువ.

ఉఱవు = ఔచిత్యము ; - ఆర. IV 295 ; తి. ఉద్యో. III; రా. యు. కాం.

= దృఢము, స్థిరము:— చంద్ర. *

ఉఱియ = దిట్ట - అచ్చ. ఆర.కాం.

* ఉఱియు = కురియు.

√ ఉఱుపు.

* ఉఱు = శ్లేష్మమగు. (కన్న. ఉఱు.)

* ఉఱు = లక్ష్యపెట్టు ; - ఆ. VI. 194, 160 ; స. II. 305 ; ఆర. IV. 68 ; ఆర. VI. 320, 350 ; ఆర. VII. 36; తి. ఉద్యో. IV ; నృ. III. 52 ; నృ. IV. 135 ; & పూ. III. 102 ; పూ. V. 209 ; ఉ. I. 170 ; ఉ. VI. *180 ; ఉ. VIII. 269 ; కు. I. 235. I. ఉఱుఁద్రాళ్లు - వి. పు. VII * (రూ. ఉఱ్ఱుఁద్రాళ్లు.)

§ ఉఱుకఱు.

* ఉఱుకు - ఆర, VI. III ; నృ. IV. 41 ; పూ. VI. 89, 101, పూ. VII. 105; తి. ద్రోణ I ; సౌ. I ; బ. 189, 222. (శ. ర. " ఇది యచ్చ తెనుఁగు రామాయణమునందు లఘు రేఫయు క్రమముగాఁ బ్రయోగింపఁబడి యున్నది. అదిపొరపాటు. "

* ఉఱుత.

§ ఉఱుది.

* ఉఱుము - ఆ. VIII. 269 ; ఆర. IV 68 ; ఆర. VII. 123 ; కు. I. 235 ; ప. 237 ; తి. ద్రోణ. I. కాశీ. II ; ఉ. IV (అనుప్రాసము.)

† ఉఱువునేల - V. 1084.

* ఉఱువు = ఉఱుకొట్టుట (రూ. ఉఱ్ఱు), అర. VII. 367 ; అచ్చ. యు. కాం. II* ఉఱువు (కన్న. ఉఱువు = గొప్ప తనము, శ. ర. ఉరువు.)

× ఉఱువుళ్లు - తి.

ఉఱ్ఱుటలూఁగు - పంచ. వేం. IV.

ఉఱ్ఱుట్లూఁగు - ఉ. హరి. IV ; కాశీ. II.

√ఉఱ్ఱు.

√ ఉఱ్ఱుఁద్రాళ్లు.

† ఉఱ్ఱం (గొలిచితిమేని) = ఇతరులను - IV. 1270.

ఊఱట - ఉ. VII. 203 ; కు. I. 580 ; తి. విరా. II.

√ ఊఱడిల్లు.

* ఊఱడు. ఆ. IV. 18 ; ప. 145.

ఊఱించు - ప. 371.

† ఊఱు = గ్రామము - IV. 926.

* ఊఱు = నరిపోలు - పంచ. నా. III.

ఊఱు = స్రవించు. (కన్న. ఊఱు; ఒఱె ; తమి. ఊఱు ; మళ. ఉఱె.

తుళు. ఉయిలు, ఊజు, ఊను.)

* ఊటుంగాయ.

* ఎందటు - తి ; (కన్న. ఎని బర్ ; తమి. ఎన్నైనర్ ; చూ. కన్న ఎనితు ; తమి. ఎన్నైత్తు ; తె. ఎంత.)

√ ఎగ్గుటుతు.

ఎచ్చిటు - జై. VIII ; పంచ నా. I.

√ ఎడతెఱపి.

√ ఎడతెర్పి. తి. విరా. V.

† ఎడటువ II 63.

ఎఱ = వానపాము, ఆను. II. *

† ఎఱక - IV. 677 ; 1151, 1243 ; ఎఱగ IV. 1034 ; - 1151, 1261 ; ఎఱకమ IV 731 ; - 1163 ; ఎఱమండండు IV. 677 ; ఎఱవరడి 1270 ; ఎఱపోతినాయండు 1267 ; ఎఱసుందరి 1390 ; ఎఱని 928 ; ఎఱియ 928, 1051, 1111, 1118, 1127, 1128, 1139, 1142, 1148, 1151, 1202 ; IV. 677 ఎఱియమ నాయకుండు 1139, 1164 ; ఎఱియమ సెట్టి 1151 ; ఎఱిని 1163 ; ఎఱియె ముత్తరాజులు 1203 ; ఎఱియన 1153 ; ఎఱియ బోయుండు 1233 ; ఎఱి యాంబ 1149 ; ఎఱియాంబికా 1163 ; ఎఱుసుందరి 1390 ; ఎట్టక 1151 ; IV. 717 ; ఎట్టకార్యగుంట 1262 ; ఎట్టబోయుండు 1233 ; ఎట్టమసెట్టి 1213, 1238 ; ఎట్టమసేండు 1261 ; ఎట్టంకెటువు 1164 ; ఎట్టంగొంబనా యుండు 1241 ; ఎట్టమాచెన 1149 ; ఎట్టమోజు IV. 677 ; ఎట్టాబోండు 1257 ; ఎట్టిపోతు 1140 ; ఎట్టాభి ధాన 1139 ; ఎఱ్య 1258.

(కన్న. ఎఱె = రాజు ; తమి. ఇఱైవ ; మళ. ఇఱా.)

* ఎఱుగు - కు. I. 30; బ. 71 ; (కన్న. ఎఱగు; తమి. ఇఱంగు, ఇఱైంజు; మళ. ఇరజ్ఞు; తుళు. ఎరగు.)

√ ఎఱ (గందు)

× ఎఱ చూపు - ఉ II. 142

† ఎఱదీపము - 1286.

× ఎఱపంది. బ. 55

× ఎఱమంట - పూ. II. 67 ; పూ. V. 150 ; ఉ. II. 142 ;

× ఎఱసంజ. ఉ IX. 244 ; ఉ. X. 184 ; రామా. V.

* ఎఱక - నృ. I. 54 ; కు. II 738 ; తి. - (కన్న. ఎఱకె ; తమి. ఇఱగు, ఇఱై, చిఱగు ; మళ. ఇఱగు. ఎగిఱు.)

ఎఱకల, ఉ. VIII. 48, 197.

ఎఱగొను = కోపగించు.

ఎఱచి. ఆ. V. 57 ; ఆర. IV. 295, తి. బ. 80.

ఎఱచిదిండి-అచ్చ. యు. కాం. *

ఎఱచి పిడుక.

ఎఱపతికము.

ఎఱబతికము. ఉ. రా. VI.

ఎఱవు.

ఎఱుంగు-ఆ. IV. 67,70 ; ఆ.IV. 64 ; ఆ. VI. 102 ; ఆ. VIII. 115, 314 ; ఆ. ర. III. 46, 153, 179 ;

ఆర. V. 134 ; ఆర. VI. 320; ఆర. VII. 319, 343 ; నృ. III. 52 ; నృ. V. 77; పూ. I. 174; పూ. III. 202; పూ. VII. 234; ఉ. VII. 110 ; ఉ. X. 252 ; కు. I. 26, 161, 164, 171, 235, 667, 880; కు. II. 63; తి; బ. 48, 55, 160. (కన్న. తమి. మళ. అఱి.)

* ఎఱుక-ఆ. III. 12, 202 ; కు. I. 164.

§ ఎఱికె-

ఎఱుకలు. నృ. IV. 135 ; నృ. V. 77.

ఎఱుకత - వీర. II. *

ఎఱుకసాని - వీర. II. *

* ఎఱుకు = కిరాతుఁడు. ఆ. V. 57; ఆర. I, 326 ఆర. V. 134; ఉ. VI. 180.

ఎఱుకువ - ఆర. II. 135.

* ఎఱుపు.

ఎఱ్ఱ, ఆర. III. రా. సుం. ; యు. కాం.

ఎఱ్ఱంగుట్టలు, VI. 229.

ఎఱ్ఱగొల్ల.

ఎఱ్ఱన - రా. యు. కాం.

ఎఱ్ఱపోతమ్మ.

ఎఱ్ఱవాఱు-నై. VIII; ఆము. V.

* ఏడ్తెఱ - పూ. V. 120; పూ. VIII. 46; ఉ. I. 170; ఉ. VI. 64; ఉ. VIII 269; కు. II. 169; తి.

ఏనూఱు 1109.

ఏమఱిపాటు.

ఏమఱిల్లు - కళా. I. *

* ఏమఱించు. నై. VI. *

ఏమఱు. ఆ. VI. 154; 194; ఆ. VIII. 314; ఆర. VI. 327 ; ఉ. VII. 110; తి.

ఏమఱుచు.

ఏమఱుపాటు - పర. IV. *; భో. V. *

* ఏఱు = ఎత్తు - తి, అశ్వ. IV.

* ఏఱు = నది. - కు. I. 651; బ. 180,—1131. 1168, 1326 (ఆలేఱు, ఈలేఱు 1172; కొండేఱు 1172; గౌతమేఱు 1135, దొంగేఱు VI. 103; నంగ్గేఱు1168; రొంగేఱు. 1131. (తమి. ఆఱ్;కన్న. ఏఱు.)

ఏఱుచు - బ. 180; ప, 352.

ఏఱువసీమ - 1018.

ఏఱూరి - 1150.

ఒక్కెఱ. ఆ. V. 260.

* ఒఱ. కు. I. 225. 235 (కన్న. ఒఱె. తమి. ఉఱై. మళ. ఉఱ; తుళు. ఒరె.)

* ఒఱకటము - ద్వి. భాగ. I. స్కం.

* రూ. ఒఱకాటము, ఒఱగడ్డము, వఱగొడ్డము, వఱగొడ్డెము.

ఒఱకము - కాశీ. VII. * సురా.

ఒఱంగావిల్లి - 1172.

ఒఱగాలు.

ఒఱగు - పూ. III. 202; కు. I. 26; తి. ఉద్యో. III; కళా. VIII. హరిశ్చ. IV.(కన్న. ఉఱుగు, ఒఱుగు.)

ఒఱవు.

ఒఱగుబిళ్ల.

ఒఱగుబిళ్లవంక.

ఒఱటు - పూ. IX.

ఒఱపరి - జై. III.

ఒఱపిఁడి - విక్ర. III.

* ఒఱపు = సౌందర్యము ఆర. II. 135; తి. (శ. ర. ఒరపు).

ఒఱపు = ఒఱపిఁడి, బ. 105, 46.

ఒఱపులాఁడి.

ఒఱవెంకు.

ఒఱయు - ప. 66.

* ఒఱలు-నృ, IV. 28. తి.ద్రోణ. III; పా.V. (కన్న, ఒఱలు,)II*ఒఱవ-ఆర. II. 135. తి. విరా. IV. *

ఒఱవు = ప. 131.

ఒఱవంబడు. జై; VI. *

ఒఱుబీజము.

ఒఱు రేశ్వరుండు.

ఒఱ్ఱి - పాండు. IV,

ఒఱ్ఱికసింద.

ఒఱ్ఱిన.

ఒఱ్ఱియ - చూ. అఱ్ఱి; రూ. ఒఱ్ఱె ఒఱ్ఱి.

ఓఱపట్టెలు (కన్న. ఓఱె.)

కంచెఱ్ఱి. IV. 953.

కక్కుఱితి (కన్న.కక్కుల (-లి)తె)

కఱైదుఱు.

కడపఱబోయుండు - 1286.

కడుఁదుఱు, రూ. కణుఁదుఱు (కన్న. కడన్దురు; మళ. కడ (-దు) న్నత.)

కనున్నఱ్ఱి 1149.

కనుపఱితి 1137.

కన్నఱ-రామా. II. *

కన్నఱి-ఉ. హరి. VI. *

కంమ్మఱ-1518.

కఱ-నలుపు-పూ. V (కన్న. కఱ, కఱె; మళ. కఱె; తమి. కఱై).

కఱకంఠుఁడు-ఆర. I. 326; కుమా. II. 884; తి; బ. 43, 221, 287. ప. 134.

కఱకరి-మను. IV. *

కఱకఱ (న్).

కఱకఱి-ఆము. V.

కఱకు-ఆ. VII. 224; ఉ. VII. 15; బ. 81, 217.

కఱకుట్లు.

కఱ్ఱికుట్లు.

కఱగళము, కు. I. 235.

కఱచు = అభ్యసించు ఆ. III. 12,202; V. 168; ఆర. IV. 163; కు. I. 203, 673; తి.

కఱచు=నోటితోపట్టు-ఆ. I. 146; ఆ. VIII. 273; నృ. IV. 43; తి; బ. 159, 238.

* కఱటి-ఆ. IV. 70; పూ. IX. 224.

కఱత-నృ. IV. 135.

కఱతలాఁడు-పూ. V.

కఱద-అచ్చ. అ.కాం.(రూ. కఱదు-ఉ. X. ఈ రూపము తప్పేమో).

కఱదూపము-భీ. II.*

కఱనూనె.

కఱపు = బోధించు-ఆ. III. 32;

స. II. 265 ; ఆర. VI. 320 ; ఆర. VII. 319.

కఱవ = ఒకమూలిక.

కఱవాడు = ఒకచేఁప.

కఱవు-తి. శాం. IV.

కఱి = పశుయోని.

కఱియ = కృష్ణవర్ణము - పాండు. V. *

కఱివేము.

కఱుకు = రాచు ; రాచినపొడి;- మను. IV.

కఱుకుట్లు-చంద్ర.

కఱుక్కు-ఉ. రా. VIII.*

కఱుగోల.

(గంగ) కఱుత - 1135, 1413, 1288;-IV. 1089.

కఱుదులు-ఉ. X. 252.

కఱుసేడు-1153.

(గంగ) కఱ్ఱ-1163, 1165, 1168; IV. 1314.

కఱ్ఱి=కొయ్య-1112 ; IV. 1288.

కఱ్ఱి = నలుపు-పూ. V.

కఱ్ఱిపని-1084.

కఱ్ఱిమడ = పెల్లగించు పనిముట్టు;- పంచ. నా. I.

కఱ్ఱి = అర్జునుఁడు, నల్లనివాఁడు;- పూ. IX.

కఱ్ఱినారాయణ=ఒకదైవము,-VI. 205.

కఱ్ఱియముదు-1172.

కఱ్యముదు-1238.

కఱ్ఱు. చూ. కుదురు(కన్న. కాఱు; (తమి. కాఱు).

కఱ్ఱుగుద్దలి-కళా. IV.

కలిగఱ-1132.

కలింగఱ (మాదిరాజుం గారు) - 1380.

కల్చివిఱురుఱ్ఱు-VI. 584.

‡ కసకుఱితి - 1275.

‡ కారపఱితి - 1278.

‡ కాఱకాడ - 1115.

* కాఱడవి - ఆ. IV. 18.

† కాఱి - పూ. IV. 143.

* కాఱియ = యాతన ; - ఉ. I. 163 ; ఉ. VI. 128.

* కాఱు = స్రవించు, రాలు ; - నృ. V. 95 ; బ. 83 ; ప. 145.

కాఱు - (వడ్లు, మొద.) చూ. కాడు = అడవి ; (కన్న. కాఱు, గాఱు, కాడు.)

√ కాఱుకొను.

√ కాఱుచు.

కాఱునలుపు.

§ కాఱుపోతు.

కాఱొడ్డెము - ఆం. భా. ప్ర. వాక్య.

√

§ కిఱవు.

√ కిఱుఁజెప్పు.

కిఱ్ఱుఁజెప్పు - నై. VIII.

కిఱుకు = త్రిప్పు ; - నృ. IV. 28 ; జై. VI ; భాగ. X. పూ.

√ కిఱుదు.

కిఱ్ఱు - పూ. V. 255 (కన్న. కిఱ్ఱు.)

‡ కుంతఱు = కూఁతురు - 1055.

THE KUPPUSWAMI SASTRI

‡ కుంతులు = కూఁతురు - 1052 1390.

‡ కుమలుపుండి - 1120.

‡ కుమ్మల - IV. 677.

కుఱఁగలి - జై. I.

* కుఱకుఱ - రామా. VII.

√ కుఱినువ్వులు.

కుఱు - ; (కన్న. తమి. మళ. కుఱు.)

§ కుఱు = కంటు.

* కుఱుకు = ప్రోవు, రాశి ; - తి. స్రో. IV.

§ కుఱుగడ.

§ కుఱుగోను.

‡ కుఱుంగ్గలు, 1143, 1165.

‡ కుఱుంగంటి, 1165, 1256.

* కుఱుచ - ఉ. X. 252 ; తి ప. 45 ; - (కన్న. కుఱుచు.)

* కుఱుపు.

√ కుఱుబ = ఒకజాతి ; (కన్న. కుఱ (ఱు) బ, కుఱుంబ.)

కుఱుమట్టము -, భాగ. VIII.

‡ కుఱుమఱజముండు - 1130, 1134 ; - IV. 98 ; IV. 717 ; IV. 1232.

√ కుఱుమాడు = ఇంటిమూల కప్పు.

§ కుఱుమాపు (చీర.).

† కుఱుకులు - తి.

§ కుఱులు = వెండ్రుకలు (శ. ర. కురులు.)

కుఱువు = తోడ ; - కు. I. 694 ; పాండు. V.

§ కుఱువలి.

కుఱ్ఱ - అచ్చ. బాలకాం. భాగ. VIII.

కుఱ్ఱఁడు - పర. I. *

కుఱ్ఱి - ఆర. VII. *

√ కుఱ్ఱు = కాయు.

‡ కూంతులు - 938 ; 10. ; 1074, 1084, 1132, 1138, 1149, 1150, 1151, 1154, 1155, 1157, 1166, 1249 ; IV. 1072.

‡ కూంత్తులు - 10. 1082, 1153, 1167.

‡ కూన్తులు - 1151.

‡ కొండపత్తి - 1262.

* కొందఱు - తి ;

‡ కొర్లి మెఱవి. IV. 1281.

* కొఱ - ఆర. II. 135 ; కు. I. 161, 235 ; బ. 143 ; (కన్న. కొఱె ; తమి. కుఱై ; మళ. కుఱె ; తుళు. కొరె.)

† కొఱగామి - నృ. V. 142 ; పూ. V. 240 ; తి ; ఉ. హరి. V.

† కొఱమాలిన - పూ. VII. 234.

√ కొఱఁకు (ఏకవచనమునఁ బ్రయోగము మృగ్యము.)

* కొఱఁత - నృ. IV. 52 ; పూ. I. 174 ; తి ;

కొఱకచ్చు - రామా. II. (కన్న. కొఱ.)

కొఱకు (న్) - కళా. II ; 1344, 1393.

* కొఱకొఱ - అచ్చ. బాలకాం.

† కొఱటన - ప. 108.

√ కొఱడ.

* కొఱడు = ఒకఆయుధము ; కు. I. 880 ; కళా. VIII ; వా. II.

√ —పాఱు.

¶ కొఱత (కన్న. కొఱతె ; కొఱన్తె.)

కొఱను, - చూ. కొఱఁకు పారిశ్చ. I. భా.

√ కొఱపము. రూ. గొఱపము.

† కొఱప్రాణము. ఆము. III.

√ కొఱముట్టు.

‡ (వెండయ) కొఱ (యములు) = ఒకపేరు - IV. 1048.

* కొఱలు = ఉండు - తి. స్త్రీ. II ; య. III.

√—= ప్రకాశించు.

√—= పొందు.

√ కొఱవ = ఒకజాతి; (కన్న. కొఱవ.)

¶ కొఱవంజి (కన్న. కొఱవఁజి ; తమి. కుఱవంజి ; కుఱత్తి.)

√ కొఱవత.

* కొఱవి - ఆర. VI. 226 ; తి ; ఆ. VI.

√ కొఱవిచీమ.

కొఱవిదయ్యము - నై. II. *

† కొఱవ్రొవు - తి. అశ్వ. II. *

కొఱసంది=ఆయము, జీవస్థానము ; తి. నిర్వ. X.

కొఱు. విజ్ఞా. ప్రా. కాం. (రూ. కొఱ్ఱు.)

* కొఱుకు = కఱచు ; ఆ. VI. 201. (కన్న. కుఱుకు (- ంకు) ; తమి. మళ. కొఱి.)

√ కొకుఱు = మేహరోగము.

× కొఱుపడము - బ. 240.

‡ కొఱ్ఱుపుపాటి - 1267.

√ కొఱ్ఱ = ఒకచేఁప.

కొఱు = మేకు, శూలము, ఆ. IV. 269.

‡ కోనరాజు పఱెనికొడ్కు--1135.

* కోఱ = దంష్ట్ర - నృ. V. 95 ; పూ. IV. 143. (కన్న. కోఱె.)

కోఱడము = అపహాస్యము ; కు. I. 702.

‡ కోఱను - 1262.

¶ కోఱాడు (గొబ్బిళ్లు) - (కన్న. గూఱాడు ; తుళు. గోర్ ; మళ. కోట్టు.)

¶ కోఱిక (కన్న. కోఱికె.)

¶ కోఱు = కోయు (కన్న. కొఱె ; తమి. కొఱి ; మళ. కుఱె తుళు. కురె, కొరె.)

¶ కోఱు = భాగము (సం. గోఱు, మొద.) (కన్న. కోఱు ; మళ. గోఱు.)

క్రచ్చుఱ (న్) - ఆర. VII. 367 ; నృ. IV. 135 ; తి.

క్రమ్మఱు - ఆర. VI. 327 ; కు. II. 491 ; బ. 143.

* క్రమ్మఱ (న్).

క్రిక్కిఱించు. తి - విరా. III.

‡ ఖాఱ్ఱెనినేల - IV. 1288,

§ గడిదేఱు,

‡ గండరాదిత్య. 1021.

గద్దఱి - ఉ. రా. VII. *

* గద్దఱికాఁడు (అచ్చ. సుం. కాం. *)

† గఱ - పూ. V. 120.

√ గఱవఱ - పూ. V. 120. (కన్న. గఱగు.)

¶ గఱగు (నేల) - (కన్న. గఱగు.)

√ గఱగొఱ (కన్న. గఱగు.)

* గఱి - కు. II. 692. (కన్న. గఱి; తమి. మళ. చిఱై, చిఱగు. తుళు. కెది.)

¶ గఱిక (కన్న. గఱికె.)

† గఱిగంటి - బ. 70

√ గఱిచిప్ప.

† గఱిడియలు, కు. I. 235.

√ గఱిబద్ద.

§ గఱిసె.

గఱుకు - నరసింహశతకము.

* గఱుగు = ఒకచెట్టు.

§ గఱుపాఱు.

గఱువ = పెద్ద. - స. II; ప్రభా. III. *

† గఱ్ఱి - పూ. V. 255.

గఱ్ఱు-కాశీ. IV. (కన్న. గఱ్ఱనె.)

√ గఱ్ఱె = చేపలుపట్టునొక సాధనము.

√ గిఱక = గిటక, పొట్టె.

¶ గిఱగిఱ (కన్న. గిఱ్ఱనె, గిఱ; మహారా. గిరగిరనేం.).

* గిఱి.

* గిఱిగొను - ఉ. VI. 176.

¶ గిఱిగిట (శ. ర. గిరిగిట) ప. 166; 239.

* గిఱిగొను - తి. ఉద్యో. IV.

* గిఱిగొలుపు - తి.

× గిఱిడియలు - కు. I. 235.

√ గిఱిపిల్లాఁడి.

§ గిఱుక.

¶ గిఱుకు = వంకరగా గీయు(కన్న. కిఱుకు; తమి. మళ. కిఱుక్కు.)

గిఱుక్కు. చంద్రాం. II.

గిఱుపు = త్రిప్పు, కదలించు; ఆ. V. 164; నృ. I. 54; ఉ. II. 142; తి. నిర్వ. VII.

§ గిఱుమెట్లు.

గిఱ్ఱు. ద్విపదరా. అర. కాం. ద్విపదభాగ. X. (కన్న. గిఱ్ఱు.)

√ గివుఱు, రూ. గీఱు.

√ గీఱ.

గీఱు - నృ. I. 95; కు. II. 348; ప. 352; లక్ష్మీ. I. (రూ. గివుఱు; కన్న. తమి. మళ. కీఱు. తుళు. కీరు.)

√ గీఱుగాజులు.

√ గీఱుడు.

గీఱునామము - నీలా. III.

√ గుజాఱి.

± గుంటకఱ్ఱ - 1147.

† గుండము కత్తి - 1121.

గుఱక. (కన్న. కుఱుకె. గుఱకె, గు (గొ) ఱుకు; గొఱికె; తమి. కుఱట్టై) కొఱుక్కై; మళ. కుఱుక్కు, కూర్క్కు.

§ గుఱుక.

* గుఱగుఱ.

§ గుఱపెట్టు.

* గుఱి. ఉ. II. 184. కు. II. 7 ; తి ; ప. 27. (కన్న. గుఱి.)

గుఱించు. కవిక. VI ; రామా.II.

√ గుఱికట్టు.

√ గుఱికాఁడు.

√ గుఱికొండి.

§ గుఱుకొండి.

గుఱికొను - రసి. IV.

గుఱిచి = చతుర్థీవిభక్తి ప్రత్యయము - పూ. II. *

గుఱుకొను - ఆ. V. 182 ; ఆ. VI. 102 : ఆ. VIII. 269, 314 ; నృ. V. 77.

గుఱుగుట్టు - నై. VIII. (కన్న. గుఱు.)

× గుఱుజంగలి - బ. 160.

గుఱుతు - కు. I. 26 ; మార్క. IV. (కన్న. కుఱుపు, గుఱు (-ఱు-) తు, గుత్తు, గొత్తు, తమి, కుఱుప్పు.)

గుఱుపొడుచు-రా. యు. కాం. *

గుఱుపెట్టు - అచ్చ. యు. కాం. *

గుఱుములు.

గుఱువల - ప. 347.

గుఱ్ఱము - పాండు. II ; - 1240.

గుఱ్ఱు. వాసి. I.

గెఱ. భాగ. I ; చూ. గిఱ, గీఱ.

‡ గొట్టిపఱ్ఱి - 1200.

§ గొఱక.

× గొఱకతేని - ప. 94.

√ గొఱకు.

× గొఱకుఁబడచు - నృ. VI. 86 ; లక్ష్మీ. IV.

√ గొఱపము. చూ. కొఱపము.

§ గొఱవంక.

* గొఱుగు (కన్న. గొఱుకు ; కొఱె.)

‡ గొఱిపఱ్ఱి - 1165.

గొఱియ - అర. IV, 295 ; తి ; బ. 58; 143 ; - 928; 1038, 1132, 1133, 1135, 1139, 1140, 1141, 1147, 1148, 1150, 1151, 1152, 1155, 1160, 1165, 1168, 1173, 11 ... ;—IV. 675, 677, 812, 916, 926.

‡ గొఱె-1182,1292; పాంచా. II.

‡ గొఱ్ఱె - 1243, 1269, 1275.

‡ గొఱ్ఱ్య - 1225.

√ గొఱ్ఱియ.

√ గొఱ్ఱు. చూ. కొఱ్ఱు.

గోఱజము - మను. IV.

† గోఱు (కన్న. గోఱు = బరుకు; ఉగిర్).

చిచ్చఱ - తి. విరా. V.

చిచ్చుఱ - తి. విరా. IV.

√ చిఱచిఱ.

* చిఱి - రూ. చిఱ్ఱి.

§ చిఱిమి.

* చిఱు-(గాలి, గూబ. మొద.)- ఆ. V. 260 ; అర. VII. 343 ; కు. II. 7 ; తి ; బ. 96, 160 ; ప. 119 (రూ. కిఱి, చిఱి, చిడి (పి) ; కన్న. కిఱి, చిఱు ; తమి. చిఱు ; మళ. చి (చె) ఱు ; తుళు. కిరి, కిధు, కిన్ని).

* చిఱుత = చిన్న. ఆ. IV. 269; న. II. 228 ; ఉ. VIII. 15 ; కు. I. 667 ; తి ; బ. 81.

√ చిఱుత = చిన్నపులి.

√ చిఱుత = సాముకోల.

× చిఱుతనగోడు = ఒకబాలక్రీడ. చమ. III.

× చిఱుబంతి పనపు - భీ. II. * నై. II. *

‡ చిఱుమామిండి - 1132.

‡ చిత్తామిండి - 1167.

చిఱుము - హరిశ్చ. I. భాగ., రా. అర. కాం. II.

√ చిట్ర. = కోపము ; చింపిరి.

చిట్రచిట్ర - వి. పు. VII. * ; చూ. చెఱచెఱలాడు.

√ చిట్రి = ఒక కూరాకు.

√ చిట్రిపట్టె = ఒకబాలక్రీడ.

√ చిట్రు - చూ. చిట్ర.

చిఱుముట్టాడు తి. - విరా. II. భో. V ; ఉ. హరి. IV ; రా. యు. కాం.

√ చిఱుముట్టాడు = భేదించు.

* చీఱు = పిలుచు ; కన్న. చీఱు అర్చు.

† చీఱు, చూ. గీఱు ; కన్న. చీరు.

చీఱుచు - ప. 352.

† చెదఱు (-రు?) ; కన్న. చెదఱు; తమి. చిదఱు.

చెఱ - ఉ. VIII. 48 ; కు. II. 491 ; తి. శాంతి. II. (కన్న. సెఱె ; తమి. చిఱై.)

§ చెఱక.

చెఱఁగు - తి. విరా. IV * ; రామా. VII.* ; నై. VII. (కన్న. సెఱగు ; తమి. చిఱగు.)

చెఱకడము = బెల్లము - ఆము. II. *

చెఱకు = ఇక్షువు - ఉ. VI. 64 ; కు. I. 30 ; ఉ. హరి. VI ; - 1123 ; రూ. § చెఱుకు.

‡ చెఱకుంబల్లి - 1132.

‡ చెఱకుతి - VI. 207.

‡ చెఱకువాడ - 1124.

‡ చెఱకూరి - VI. 205.

* చెఱచు - వ్రా. II. 225 ; ఉ. VI. 225 ; తి ; రూ. చెఱుచు - ఆ. V. 189.

√ చెఱచెఱలాడు.

చెఱపనఁజేట - జై. IV.

√ చెఱపు, రూ. చెఱుపు.

చెఱమ - మను. IV.

§ చెఱలాడు.

§ చెఱసాల.

* చెఱి - స. I. * రూ. చెఱు.

‡ చెఱుకుల (మల్లిరెడ్డి) - 1230.

§ చెఱుగు.

‡ చెఱుచు - IV. 812. (చెఱ్చు- 1165 ; - IV. 684.)

× చెఱుప - నృ. IV. 86.

* చెఱుము. రూ. చరుము, చమురు.

* చెఱువు - తి. శాం. III ; బ. 181 ; - 1074, 1084, 1131, 1135, 1137, 1147, 1275, 1332, 1344 1518 ; - VI. 406 ; VI. 584

(కన్న. కెఱె ; మళ. చిఱె ; తమి. చిఱై.) గుండ్లచెఱువు 1248 ; చింతల చెఱువు 1172, 1248 ; చెంజెఱువు 1150 ; మొగడ్ల చెఱువు, చెఱ్వు- 1121, 1146, 1248;-IV. 1179.

× చేకుఱు-ఉ. హరి. V.

× చేకూఱు - ప. 352 (శ. ర. చేకూరు).

§ చేఱ.

* చేఱు = సరము. రూ. చేరు.

చేఱుకోల-తి. ద్రో. III ; ఉ.I.*

√ చేఱుబొందు.

√ చేఱులకోల.

* చఱచు - ఆ. II. 67 ; స. I. 209 ; పూ. VI. 89 ; పూ. VII. 125 ; పూ. IX. 128 ; కు. I. 850 (కన్న. తమి. మళ. అఱె).

‡ చఱకూరి-VI. 652.

చఱపు - కళా. VII. *

* చఱి-పూ. VII. 105 ; తి ; (రూ. చఱియ.)

‡ చఱుచు-1518.

‡ చఱువు-IV. 1281.

చాఁగఱ-హరిశ్చ. II. భా. *

* చాఱ=రేఖ (కన్న. చాఱ).

√ చాఱ=ఒక చేఁప.

* చాఱ=ఒక చెట్టు-మను. IV.

√ చాఱిక=రేఖ. చూ. చాఱ.

† చాఱు (రుసి)-కన్న. చాఱు ; తమి. మళ. చాఱు, చేఱు.

చుఱచుఱ-పూ. II. 67, ఉ. VIII 68; కు. II, 509; తి. కల్యా; ఉ. హరి. IV; ప. 182.

× చుఱపుచ్చు-ఉ. II. 142.

√ చుఱుకరి.

* చుఱుకు-నీలా. I; జై. IV, VI; రుక్మి. II; మను. III; రసి. V (కన్న. చుఱు, చుఱుకు ; తమి. మళ. చుఱుక్కు.)

చుఱుక్కు. ఆము. I.

చుఱుపుచ్చు-ఉ. II.

చుఱు-వి-పు. VII.

§ చూపఱ.

× చూపఱు. తి. కర్ణ. III.

* చూఱ-నృ.II. 67;తి. అను.IV.

‡ (నరేంద్ర) చూఱ (పండియు)- 1213;-IV. 78.

‡ చూఱకాఱ - 1130, 1134, 1163, 1215; - VI 98.

‡ చూఱవల్లి (రాజు) - 1151.

‡ చూఱెకాఱ - VI. 197.

† చెఱగు (చేటతో) - కన్న. కేఱు; మళ. చేఱు.

చొఱ = చేఁపు; రా. యు. కాం. (కన్న. చొఱ; తమి. చుఱా ; మళ. ఇఱావు, చిఱాగు, చిఱావు, తుఱావు, స్రావు.)

చోఱ = బాలుఁడు. రా. సుం. కాం.

చోఱచోఱ - ఉ. IX. 184; ఉ. IX; భాగ. X. పూ.

చోఱిగాఱు = వ్యాధులు. - ఉ. హరి. IV. (ఏకవచనమున దీనికిఁ బ్రయోగము ?)

* చోఱ = ఒక చేఁప - ఉ. రా. V. చూ. చొఱ, చాఱ.

× చోఱబుడుత - చంద్ర. *

చోఱవాఁడు - ఉ. రా. VI. *

‡ చోఱామిత్తి - 1172.

‡ జంతుఱునాండు - 1410.

§ జఱుఁగు.

జిఱ - జై. V; రా. యు. కాం.
(రూ. జిట్ట - తి. కర్ణ. I.)

× జిఱకొట్టు - హరిశ్చ. I. భా.

§ జిఱజిఱ.

జిఱ్ఱత్రాడు - హరిశ్చ. ద్వి. I. భా.

జిఱు - పంచ. వేం. IV. * (
ఱ·)

జిఱ్ఱున - భీ. VI.

✓ జిలకఱ్ఱ; రూ. జీలకఱ్ఱ, జిలకఱ,
జీలకఱ.

× జీఱికకల్లు. కు. I. 702.
- కన్న.

✓ జేగుఱించు.

× జేవుఱించు - మను. V *

జేగుఱు. విష్ణు - పు. III.. (రూ.
జేవుఱు.)

✓ జేవుఱుగండ్లు.

* జఱజఱ - అచ్చ. కిష్కింధా. కాం.

§ జఱువు.

జఱభి - కు. I. 637 ; బ. 237 ;
తి. విరా. III ; షో. IV.

✓ జఱ్ఱున (కన్న. జఱ్ఱనె).

§ జాజఱి.

§ జాఱు - (కళా. VII. * ; ఉ.
హరి. VI. (కన్న. జాఱు ; శ. ర.
"ఆధునికులుగొందఱు దీనిని లఘురేఫ
యుక్తముగ వ్రాసియున్నారు. అది

ఆదరణీయము కాదు.)

× జాఱుచు - ప. 150,352, 371.

* జుంజుఱు - హరిశ్చ. II.

× జుఱుకు - ఆము. III.

§ జొఱజొఱ.

✓ జొఱ్ఱీఁగ.

✓ జోఱు. (హిం. ఘోర్.)

✓ టిఱ్ఱి.

* డగ్గఱు. తి. భీష్మ. II.

✓ డుఱ్ఱుచ్చి.

తంబుఱ. ఉ. రా. VI. *

‡ తంటి = తండ్రి - 1286.

తత్తఱ - రుక్మాం. V.

తన్ఱి = తండ్రి - 1340.

తఱుఁగు - అర. VII. 158 (కన్న.
తఱగు; తమి. చరుగు (-వు).

తఱక - భో. IV.

× తఱకు. క్రి. నృ. I. 91, కు.
II. 296.

తఱచు - స. II 305 ; అర. VII
223. (తి. రూ. తఱుచు).

తఱటు (శ. ర. నన్నయభట్టీయ
చ్ఛందస్సు; తి. అర. I).

✓ తఱతఱ - చూ. తత్తఱ.

పు. IV. 10 ; పాండు.
IV; కాశీ. I. (రూ. తఱువు.)

✓ తఱపియాను.

తఱము - కు. I. 235; బ. 41.

* తఱలు - రా. యు. కాం; వా.
II; హరిశ్చ. II. భా.

తఱలుచు - కళా I. *.

† తఱి = కొయ్య (కన్న. తమి.
మళ. తఱి.)

* తఱి = సమయము - ఆ. VI. 114; ఆర. III. 153; ఆర. VII. 158; పూ. II. 225; కు. I. 235 తి. (కన్న. తఱుణ; తమి. తరుణ.)

× తఱి = సమీపము - అచ్చ. బాలకాం.

* తఱిఁ దఱి - ప. 119, 367; బ. 40, 208.

* తఱిగొను = యత్నించు - ఆర. VII. 36.

§ తఱిగొలుపు.

√ తఱిమెన.

* తఱియు = సమీపించు; ఆర. VII. 111; ఉ. VII. 81; తి; విరా. V; బ. 238; మార్క. IV. (కన్న. తఱి, తఱు; తమి. తఱ్ఱె; మళ. తఱె.)

√ తఱివీడు = ఒత్తుడుపడు.

§ తఱుగఱి.

* తఱుఁగు = తగ్గు. తి. నిర్వ. V; ఆర. VII. (కన్న. తఱి; తమి. మళ. తఱి, తఱి.) (రూ. తఱువు).

§ తఱుగు = కప్పము, పన్ను. (కన్న. తెఱగె.)

√ తఱుగాకు = కోయుగూర.

తఱుగు=ఖండించు. ఆర. II.

* తఱుచు-ఉ. I. 170.

* తఱుము-పూ. VI. 165; తి. ఉద్యో. IV; విరా. I; ద్రో. I; అను. I.

తఱులమెకము-అచ్చ. యు. కాం.

తఱుల మోర మెకము - అచ్చ. యు. కాం.

తఱుచంటి-కు. I. 880; బ. 68.

తఱుసంటి-స. II. 228.

× తఱుసలి.

‡ తఱ్ఱుత్ర. 1142.

√ తట్టు. (రూ. తట్టు - దాశరథీ శతకము.)

† తాఱు=మసలు - (కన్న. తమి. మళ. తాఱు.)

* తాఱు=అడఁగు, మఱుఁగుపడు- ఉ. VII. 203; ప. 352; ఉ. హరి. III; యు. V. (కన్న. తాఱ్; తమి. చామ్పు; మళ. తఱు, తాఱు.)

√ తాఱుమాఱు.

‡ తాలాఖ్యగొంకృ - 110.

‡ తి రి న ఱ యూర్నాండు. IV. 1239.

§ తిఱి = పెనచుట.

√ తిఱికి = ఒక చేఁప.

§ తిఱుగ = మఱల.

† తిఱు (-రు-?) గు (కన్న. తిఱ్ఱి, తమి. మళ. తెఱి).

తిఱుగలి - (కన్న. తిఱుకల్.)

√ తిఱ్ఱి = చేఁపలబుట్ట.

√ తిఱ్ఱిగొట్టు = తిరిపగొట్టు.

√ తీఱిక.

* తీఱు = నశించు - ఆ. IV. 18; కు. I. 771; తి. ఉద్యో. III; తి. ఉద్యో. IV; (కన్న. తిఱ్, తెఱు.)

* తీఱు = అవకాశపడు.

* తీఱుగడ తి. భీష్మ. II.

√ తీఱుచు = నశింపఁజేయు.

తీఱుదల ఉ. రా. VI.

* తీఱుపడు - పంచ. వేం. I.

√ తీఱుపాటు, తీఱుబడి.

√ తీఱుపు.

§ తుజాతి = ధనముగలవాఁడు.

× తుత్తుఱుగొను - కు. I. 171.

* తుఱఁగలి - ప్రా. VI. 180; ఉ. III. 74; తి. విరా. I. (కన్న. తుఱుంగల్, తమి. తూఱు.)

తుఱఁగలించు - తి. భీష్మ. II; విజ. III.

× తుఱుంగలించు - కు. I. 520.

‡ తుఱుకరాజులు - 1485.

తుఱుగు = కుక్కు. మార్క. II. (కన్న. తుఱుగు (-కు); తుఱగు, (- కు) ; తమి. తుఱు; మళ. తుఱు, తుఱుత్తు).

తుఱుతు - నీలా. I.

* తుఱుము. క్రి. తి. విరా. I; మను. III. (కన్న. తుఱ (- రు.) కు (- గు) ; తుఱుబు (- మ్బు) ; తమి. తుఱు; మళ. తుఱు, తుఱుత్తు).

√ తుఱుము = కొప్పు.

√ తుట్టు=వేగిరపాటు.

† తూఱ = చిన్నచినుకులు (కన్న. తూఱలు).

× తూఱఁబడు - తి. నిర్వ. IV.

తూఱు = చొచ్చు. ప్రా. IV. 143; ఉ. I. 163; కు. II. 348; ప. 352; తి. భీష్మ. II.

† తూఱు = తోఁచు, ఉదయించు - (కన్న. తూఱు).

† తూఱుపెత్తు (కన్న. తూఱు; తమి. మళ. తూఱు).

‡ తూఱ్పు - 1211.

× తెప్పఱు - కు. II. 382.

× తెప్పిఱు - తి - ద్రో. III

‡ తెబెఙ్కాణ-1147.

తెఱ (గంటి-మొద) ఉ. రా IV ; నీలా. II ; (రూ. తెఱ్ఱ ; కన్న. తెఱ, తెఱె ; తఱవు ; తమి. తిఱ, తిఱన్, తిఱవు ; మళ. తిఱ, తిఱవు).

‡ తెఱఇలి-1153.

* తెఱఁగు - అర. III. 46; అర. VII. 158 ; పూ. II. 225 ; పూ. VI. 178 ; కు. II. 95 ; తి; ప. 151; అచ్చ. యు. కాం.

* తెఱఁకువ=వివేకము - భాగ. I. స్కం.

√ తెఱకొను = తెఱలు.

§ తెఱకొలుపు.

* తెఱచు - ఉ. VIII. 6 ; తి. అను. IV ; (కన్న. తెఱెను ; తమి. తిఱ ; మళ. తుఱ).

√ తెఱప = తెఱచుట, ఉపళమనము.

* తెఱపి - అర. VI. 350 ; ఉ. VIII. 269 ; కు. I. 518 ; తి. (కన్న. తెఱపు - వృ. - వా. - వి.)

√ తెఱపు మఱపు.

* తెఱలు-బ. 41 ; ప. 134 ('తెరలు' తప్పేమో.)

* తెఱవ-అర. IV. 295 ; అర. VII. 319 ; ఉ. VII. 81,110.

× తెఱుచు-తి.

+ తెఱవు-అచ్చ. యు. కాం.రూ. తెఱఁగు.

‡ తెఱుపు-1518.

-భల్లా. VI.

√ తేఱి = కాచి తేఱిన నెయ్యి.

* తేఱికొను.

* తేఱిచూపు-భాగ. X స్కం. ఉ.

తేఱు = తేటపడు, తెప్పిఱు, ఉ. IV) ఉ. VII. 203) కు. I. 771. రా. యు. కాం. ఉ. VII; అచ్చ. అర. కాం.

√ తేఱుకొను; తేఱుగడ.

తేఱుచు-ఉ. IV.

తొప్పఱు—తి. నిర్వ. V. (రూ. √ తొప్పఱిల్లు.)

తొఱ-భో. IV (రూ. తొఱ్ఱ; కన్న. తొఱె, తొఱలు.)

తొఱట (రూ. తొఱ, తొఱ్ఱ) - జై. VII.

* తొఱఁగు - పూ. VI. 89; తి; ఉ. హరి. IV; కళా VII (రూ. తొఱవు;-కన్న. తొఱె; ఒఱె; తమి. తుఱు; పొఱ; మళ. ఉఱె; తుళు, ఉయిలు, ఊజు; ఊను.)

తొఱఁగుచొచ్చు-విజ్ఞా. ప్రా. కాం.

√ తొఱ తేనె.

§ తొఱలు = కలయు.

తొఱ్ఱి- ఆము. VI.

తొఱ్ఱు - VI. 635; (కన్న. మళ. తుఱు; తమి. తొఱు.)

తొఱ్ఱుపట్టు - ఆ VIII.

‡ తోంట్టపఱ్ఱు - 1158.

‡ తోట్టకాఱ - IV. 1114.

‡ దగ్గిఱ - 1330.

* దబ్బఱ - బ. 189; అచ్చ. బాల. కాం; రా. యు. కాం; కవిజ.

√ దబ్బఱి.

√ దుఱ (-ర ?) ద - (కన్న. తుఱి, తుఱికె; తుఱ (-ఱు; -ఱి-)చి, తుఱుచె; చుఱ (ఱు) చి; తమి. చొఱి; మళ. చొఱి.)

* దూఱు = నిందించు - (కన్న. దూఱు; తమి. మళ. తూఱు.)

†. దూఱు (రు ?) = ప్రవేశించు (కన్న. తూఱు).

†. దూఱు = ఉదయించు-(కన్న. తోఱ్; తమి. తోన్ఱు, తోఱ్ఱు; మళ. తోన్ను; తుళు. తోజ్.)

√ దూఱు దుంకెన = ఒక బాల క్రీడ.

× దైవాఱు - నృ. V. 95; లక్ష్మి. V.

× దొఱకు - కు. I. 164.

దొఱయు - పూ. VI. (రూ. దొరయు. తి. కర్ణ. I; అను. IV; విక్ర. I.)

దొఱువు - కు. II. 491 (కన్న. తొఱె; తమి. తుఱై).

‡ (క్రోమల) దోఱిఱి - 1128.

† దోఱు - కన్న. దోఱు.

‡ నందిమొఱవుండు - 1289.

√ నక్కఱు = ఒక చెట్టు.

‡ నన్నూఱు - 1172, 1211.

‡ నర్బఱేమ - 1235.

‡ నఱకించు. 1518.

నఱకు - అర. VI. 350; తి. ద్రోణ. I; బ. 58, 222; 171; జై. VIII. (రూ. * నఱుకు.)

× నఱము. తి.

నఱవ - తి. విరా. I. (రూ. నఱ్ఱ.)

నఱుక్కు. చంద్రాం. III.

* నఱుజు - అచ్చ. కిష్కిం. కాం. (కన్న. నఱుజు, నోఱుజు.)

నఱుము - కు. II. 700; తి. భీష్మ. II; ద్రోణ. III. (రూ. నుఱుము.)

నఱ్ఱి - భాగ. X. పూ.

‡ నాయంకఱము - 1269.

‡ నాయ(ం)కు ఱాలు - 1020, 1049, 1063, 1064, 1075, 1109, 1291.

‡ నాఱాసాని. 1184.

* నాఱు.

‡నింగిమిఱ్ఱు - 1213.

√ నిఱు - = మిక్కిలి.

§ నిఱుఁ బేద.

√ నిఱ్ఱ నీలుగు.

√ నివ్వఱు - రూ. నీఱు.

నివ్వెఱ - తి. విరా. IV; భీష్మ. I; అను. IV; నిర్వ. VIII; మను. V; కళా. V.

నివ్వెఱఁగు - తి. భీష్మ II; విష్ణు. పూ. III.

* నీఱు - ఉ. VI. 129; తి. శాం. I; (కన్న. తమి. నీఱు; మళ. నీఱు, నూఱు.)

నుఱిచియాడు - రాఘ. IV.

× నుఱిపె. పూ. VI. 10.

నుఱిపిడి - తి. ద్రో. III. (రూ. √ నూఱిపిడి, నూఱుపు.)

నుఱుచు - రామా. VI.

* నుఱుపు - తి; పూ. VI. (రూ. నూఱుపు - ష. 352.)

* నుఱుము - ఆ. VI. 160; తి. కర్ణ. II; రా. యు. కాం.

* నూఱు = 100; పూ. IV. 143; ఉ. VI. 128; పూ. IV. 1076, 1147, 1470.

‡ నూఱువురు - IV. 1281.

* నూఱు = వాడిచేయు, ముద్ద చేయు, మొద. (కన్న. నీఱు; తమి. నీఱు, నీఱ్ఱు; మళ. నీఱు.)

నెత్తఱులు = పెద్దయలలు-నృ. I. 4; లక్ష్మి. II.

* నెఱ -, ఉ. VI. 176. (రూ. నెఱా, నేఱా; కన్న. నిఱె, నెఱె, నెఱ.)

√ నెఱఁకు - ఆ. IV. 201; (కన్న. నెఱ, నెఱు; తమి. నెఱె.)

* నెఱఁకులు - ఆర VII. 123; నృ. IV. 41; ఉ. IV. 155; ఉ. X 184; కు. I. 518; తి.

× నెఱను - ప. I. 1972 పంక్తి.

‡ నెఱగద్యలు IV. 1222.

‡ నెఱగద్యానములు 1122, 1132, 1229.

‡ నెఱదీపము - 1283.

నెఱపు - మార్క. VIII; శశాం. III; (కన్న. నెఱపు.)

* నెఱయు - ఆర VII. 36; 348; నృ. I. 4; నృ. V. 142; పూ. I. 175, పూ. V. 120; పూ. IX. 116; ఉ. VII. 110; ఉ. VIII. 41; ఉ. X. 252; కు. I. 30, 161, 565, 694, 850; తి; బ. 84, 200, 217, 220; ప. 66, 104, 131, 258; రా.

బాలకాం. (కన్న. నెఱె, నెఱవు ; తమి. నిఱవు, నిఱై ; మళ. నిఱె.)

× నెఱవట్టు - బ. 56.

× నెఱవణి - బ. 124.

నెఱవాది - నృ. IV. 75 ; బ. 170.

✓ నెఱవిద్దె.

× నెఱవిరి. తి ;

× నెఱసందురుఁడు - తి.

నెఱవు = పూర్తి - రా. యు. కాం ; మను. IV ; ఉ. హరి. IV.

§ నెఱవు = పొడవు.

✓ నెఱవేఱు.

నెఱసరి - పూ. VII. 105.

* నెఱి = అందము - ఆ. IV. 201 ; ఆ. VI. 154 ; ఆ. VII. 73 ; ఆర, I. 326 ; నృ. I. 36 ; పూ. V. 120 ; పూ. VI, 180 ; కు. I. 235, 520 ; కు. II. 7 ; తి. ఉద్యో. I. ద్రో. II ; అను. III ; బ. 87, 240 ; ప. 27, 69, 87, 131, 240 ; కళా. IV ; పాంచా. II. (కన్న. నిఱి, నెఱి, నిఱు ; మళ. ఞాఱి ; మహారా. నిరీ).

§ నెఱి = తలవెండ్రుక.

నెఱికె. నై VI ; సురా.

§ నెఱిక = కాసె.

నెఱిపడు - తి. శాం. III.

‡ నెఱియు. VI. 947. (రూ. నెఱె. నెఱ్ఱియ ; నెఱ్ఱె.)

✓ నెఱియు = మిగులు.

‡ నెఱువ మండలిక - 1286.

‡ నెఱ్ఱిమ - 1165.

‡ నేపుఱి - 1038.

† నేఱే (-రేఁ-)ను. (కన్న. నెఱలు, నేఱ (-ఱి-) ల్).

పక్కెఱ.

§ పగఱ.

* పడమఱ.

‡ పడిమాఱను - 1391.

‡ పడుమఱ - 1021 ; 1155 IV. 811.

§ పదఱు.

‡ పదాఱు 1152.

‡ పన్నిద్దు - VI. 585.

‡ పన్నిద్దఱు - 1155.

‡ పరినుఱ - 1390.

‡ పరిమాఱ - 1383, 1388, 1406.

✓ పఱ = బయలు.

పఱ = మిక్కిలి - తి. విరా. IV ; బ. 87. (శ. ర. లో 'పొఱ' - తప్పు) ; భో. V ; రుక్మా. V. (రూ. పఱ్ఱి)

పఱగు - ఉ. VII ; - 1172. రూ. పరగు.

× పఱకట - ప. 94.

పఱగడ - ఉ. IV ; వి. పు. VII.

* పఱచు = వాఱు - ఆ. II. 67 ; ప. 57, 168 ; ఆర. II. III ; ఆర. VI. 327 ; పూ. I. 124 ; పూ. VI. 89 ; పూ. IX. 128, 224 ; ఉ. IX. 244 ; కు. I. 203, 206 ; తి. ఉద్యో. I ; కళా. VII. (కన్న. పఱి ; తమి. మళ. పఱ.)

‡ (అనువు) పఱచు - 1531.

× పఱవు - తి.

√ పఱత, పఱద, పఱవ = ప్రవాహము.

* పఱపఱ (కన్న. మళ. పఱపఱ).

* పఱతెంచు - ఆ. V. 260 ; ఆ. VI. కు. II. 382 ; బ. 143 (రూ. పాఱుతెంచు).

× పఱతేరు - బ. 143 ; ప. 132, 406.

× పఱపు - ఆ. VII. 224 ; బ. 96 ; 222 ; ప. 216 ; తి. ద్రో. I, భీష్మ. III ; నిర్వ. VI.

పఱి = విధము - తి ; ఆము. IV.

× పఱిసేయు - తి ; (కన్న. పఱి).

‡ పఱిఘు - IV. 962.

× పఱిచుంచు - కు. I. 694.

√ పఱిక = ఒకతాయి.

× పఱికి - బ. 81.

§ పఱికె.

√ పఱిగ=రాలినమొన్న; ఒకపక్షి; ఒకచేప (శ. ర. లో. లేదు.)

§ పఱిగొను. తి. ద్రో. II.

- నృ. IV. 43 ; ఉ. VIII. 6, 48 ; తి.

§ పఱిపఱియలుసేయు - (కన్న. తమి. మళ.

§ పఱిమార్చు.

* పఱియ - తి. విరా. I ; శల్య. II ; ప. 237 ; రా. యు. కాం. (రూ. √ పట్టియ, పట్టె.)

* పఱివ్రాపు - పూ. IX. 128 ; ఉ. హరి. III ; తి. మా. I.

పఱుచు = పడఁజేయు - భాగ. VI.

× పఱుదులు - కు, I. 694.

‡ పఱుతిగడ - IV - 971.

× పఱుప - నృ. II. 80.

పఱువు - అర. V. 184.

§ పఱువు = విచ్చినది.

§ పఱుసదనము.

‡ (కడువ) పఱె (ఘోషణ) 1112.

‡ పఱెండు =12; 1289.

‡ పట్టి=ఒక ధాన్యపుకొలత-1172.

‡ పట్వె (పుర) 1157.

* పలుమఱు - తి. భీష్మ. III.

‡ పల్లిఅఱ - 1153.

‡ పల్లియఱ - IV. 1092.

‡ పల్లికుఱ్వె - 1142.

‡ పాయుందొంఱ్వె - 1137.

√ పాఱ.

పాఱవైచు - మను. II.

* పాఱు = పఱుగెత్తు, ప్రవహించు, వ్యాపించు - అర. VI. 375; నృ. II. 67 ; కు. I. 651, 702, 771 ; భాగ. VII ; ఉ. హరి. III. (కన్న. పఱి, పాఱు ; తమి. మళ. పఱ, పాఱు ; తుళు. పారి.) 1131, 1172.

* పాఱుఁడు. రూ. √ పాఱువాఁడు.

√ పాఱుఁబోతు.

పాఱుటాకులు - య. I.

√ పాఱు పోఁగు; √ పాఱుఁజేఁట.

‡ పాఱ్కొలను = పాల్కొలను - VI. 1199.

‡ పాలప ఱి - IV. 758.

‡ పాలుపఱితి - 1233.

‡ పిడువఱాదిత్య - IV. 971.

* పిఱికి - అర. VI. 84 ; కు. I; 206 ; తి. ఉద్యో. III ; (కన్న. పిఱికి ;

తమి. పిఱిక్క ; పఱుప్పు, పిఱుప్పు ; చూ. వెఱుచు, వెఱఁగు.)

× - కాశీ. II.

× పిఱేఁది - నృ. II. 80.

* పిఱివ్రాఁపు - పూ. VI. 165.

§ పిఱిసను.

పిఱు -, అర. VI. 327.

× పిఱుతివియు - శేష. V; య. III.

× పిఱుదీయు - మను. III.

× పిఱుసను - బ. 70, 171.

* పిఱుఁదు - ఆ. VI; నృ. II. 75, కు. II. 95; తి; రా. అర. కాం. II; ఉ. హరి. III. (రూ. పిఱ్ఱ - కన్న. పిఱె; తమి. పుఱ; మళ. పూనల్, పూఱ (- ఱు); మహారా. పురా.) ద. ఇం. శా. 591.

పిఱుము - ఉ. హరి. II; హరిశ్చ. IV

§ పీఱు = చినుఁగు (కన్న. పీఱ్; తమి. పీఱు).

* పుఱియ - ఉ. హరి. II. (రూ. ✓ పుఱ్ఱియ, ✓ పుఱ్ఱె.)

† పుఱుడు, (రూ. పూఱేడు - కన్న. పుఱులె.)

‡ పుఱ్ఱాయుధం - 928.

† పుఱ్ఱ = ఎడమ (కన్న. పూఱు; తమి. పుఱ = వెనుక).

✓ పుఱ్ఱు - కన్న. పుఱ్.

‡ పులుకఱ్ఱి - 1223.

‡ పెంజెఱువు - 1316.

‡ పెండ్లితఱ = ఒకగ్రామము - 1285.

§ పెడమఱులు.

‡ పెనుంబఱ్ఱి - IV. 1032.

* పెఱ. వై. అన్యము - ఆ. II. 67; ఆ. VIII. 115: కు. I. 518. బ. 221. (కన్న. పెఱ; తమి. మళ. పిఱ;- శ. ర. "ఇట్లు పెఱ, చెఱ, ఇత్యాద్యనేక శబ్దంబులందు శకటరేఫము కనఁబడుచుండఁగా చిన్నయసూరిగారు 'శకటరేఫము తత్సమ తద్భవంబులందు లేదు' అని చెప్పుటకు అభిప్రాయమేమో తెలిసినది కాదు.)

× పెఱగాయు = కుత్సితుఁడు - శశాం. III.

× పెఱమగఁడు - చంద్ర.

+ పెఱలివాయుందొఱ్ఱు-VI. 635.

పెఱిక - తి. అశ్వ. III.

§

పెఱికిసెట్లు - బ. 43 ; వ. 406.

✓ పెఱికాటము.

× పెఱికి - పూ V. 209; కు.II.727.

పెఱుక - 1151, 1269.

* పెఱుకు = పీఁకు - తి; సభా. I. చంద్రాం. II; రా. బాలకాం.

× పెఱుకుఁడు - బ. 222.

* పెఱుగు = ఎదుగు; ఆ. VI; * తి. కర్ణ. I; = కవియు. (కన్న. పెఱె; తమి. పిఱంగు, పిఱై, మళ. పిఱె) - VI. 584.

§ పిఱుసనిపోవు.

‡ పెఱ్ఱ-(సాంటిపెఱ్ఱ, పసపుంబెఱ్ఱ, ఉల్లిపెఱ్ఱ, బెల్లపుంబెఱ్ఱ- VI. 638; పోంకపెఱ్ఱ - 1147).

పెలుకులు - తి. స. I. *.

† పేఱు = గడ్డకట్టు - (కన్న. పెఱ్, పెఱు; తమి. ఉఱై; మళ.పిరి).

‡ పేఱు = హారము, మాల (ద. ఇం. శా. V. 1228).

× పేఱుచు - ప. 352 (శ. ర. లో 'పేరుచు' క్రిందనిచ్చిన ప్రయోగములు ప్రాసేతరస్థలములందలివి.-కన్న. పేఱు).

√ పైజాఱు - (హిం. పైజార్.)

‡ పొదఱువాడ - 1199.

‡ పొదఱే = ఒకపేరు - IV. 67.

పొఱడు = గూను; అర. II; పండి.V.

పొఱయు - నృ. V. 77; లక్ష్మి. V; కన్న. తమి. మళ. పొఱ్. (రూ. పొరయు - భీ. VI; తి. శాం. III.)

√ పొఱిపుచ్చు-తి.ద్రో. II*(-'ర' అని ప్రాసస్థానములందున్నది).

√ పొఱివ్రాపు.

పోఱఁడు. రూ. √ పోఱిగాఁడు.

√ పోఱి.

‡ ప్రాంబఱ్ఱి - 1150.

‡ ప్రేంపఱ్ఱి - 1151.

§ ప్రేఱేచు.

బజాఱు (హిం. బజార్).

బఱటు = గోఁకు; భో. VI *; తి. ఉద్యో. III*

† బఱడు. కన్న. పఱె.

* బఱబఱ.

† బఱి - (కన్న. బఱు).

√ బఱ్ఱ

× బిట్టఱు - నృ. I. 91; కు. II. 509; తి.

† బిఱ(ర)డ - కన్న. బిఱ(ర) డె.

బిఱబిఱ - చంద్ర.

§ బిఱను.

√ బిఱాన.

బిఱీన - చంద్రా.

బిఱీలున - చంద్ర.

† బిఱుగాలి - చూ. బిఱ్ఱు.

బిఱుబిఱ్ఱు - ఆము. VI.

బిఱును - కళా. VIII.

√ బిఱ్ఱ.

బిఱ్ఱబిగియు - కాశీ. VII.

బిఱ్ఱు - భో. IV. (కన్న. బిఱి, బిఱు; తమి. విఱ, విఱి, విఱై; మళ. విఱె.)

√ బీఱ = ఒకతీఁగ.

√ బీఱు = వ్యర్థము.

× బీఱువడు - ఉ. II. *.

× బీఱువాఱు - తి. అశ్వ. I.

* బీఱువ్రాపు-తి. విరా.III (కన్న. బీఱ్, బీఱు; తమి. వీఱు.)

బుఱటకొమ్మ - చంద్ర.

బుఱ్ఱటకొమ్మ - వైజ.

§ బుఱుజులు (హిం. బుర్జ్)

బుఱ్ఱ. తి. భీష్మ.II. (కన్న. బుఱడె, బుఱుడి, బుఱుడు.)

× బుఱ్ఱముక్కు - భల్లా. IV.

√ బుఱ్ఱి = తఱుపావు.

బుఱ్ఱు-హరిశ్చ. I. భా. (కన్న.బుఱ్.)

‡ బైఱెడి = ఒకపేరు - 1241.

బొఱియ - చూ. బుఱ్ఱ; ఆము. I; అచ్చ. కిష్కిం. కాం. అచ్చ. యు. కాం. (రూ. బొఱ్ఱె.)

బొఱ్ఱ = బొజ్జకడుపు. చూ. బుఱ్ఱ, నీలా. II.

‡ మదిచాంగలమఱ్ఱి, 1518.

‡ మద్దిచెల్లి - 1248.

‡ మనవితికాఋ - 1119.

‡ మన్నత్తాలు - ద. ఇం. శా. V. 1091, 1265.

× మఱ - బ. 81.

* మఱఁగు - బ. 105.

మఱఁదలు - ఆ. V.

మఱఁది-ఆ. V. *; భల్లా.V.భాను IV. *; దశా.VIII. *;-1132, 1241, 1531.

మఱక - పంచ. నా. V.

మఱకువ - అర. I. 326.

§ మఱగాలు.

* మఱచు - ఆ. III. 202; ఆ. IV. 67; 70; ఆ. V. 57; ఆ. VI. 102; ఆ. VIII. 314; స. II. 265, అర. IV. 163; అర. VII. 319; పూ. I. 175; కు. I. 171; కు. II. 63; తి; బ. 238; పా. IV. (కన్న. మఱ; తమి. మళ. మఱ.)

మఱపు - భాగ. IX; ఉ. హరి. V; మను. IV.

మఱలు - రా. యు. •కాం; (రూ మరలు-తి. ఉద్యో. IV; రాఘు. III.)

‡ మఱాడ్డిప్రోలిరెడ్డి - 1271.

* మఱి - ఆ. IV. 70: ఆ. VI. 182: ఆ. VIII. 269; ఉ. IV. 155; ఉ. VI. 176; తి: బ. 40, 80, 84 71, 202, 217, 70, 124, 127, 143, 170; ప. 260, 286;-1147, 1148, 1173, 1270, 1376;-VI. 585, 628. రూ. మరి - తి. అశ్వ. I; రా. అర. కాం. I.

‡ మఱిప్రోలెబోండు - 1292.

√ మఱిగ.

‡ మఱిపూండి - 1172.

√ మఱు - (కన్న. తమి. మఱు;- రూ. మలు).

* మఱునాఁడు.

* మఱుఁగు = చాటుగు-ఆ. III.*; ప. 347, 367; కళా. IV*. (కన్న. మఱగు, మఱుగు.)

మఱుకువ = సంతాపము-అర. VI.*

§ మఱుగు (కన్న. మఱు).

√ మఱుగుజ్జు.

‡ మఱుతు - 1276; మఱుతురు - 1241; మఱుతులు - 1164; మఱ్తురు. 1165.

§ మఱుపడు-తి. విరా. IV*.

* మఱువ = కుండ.

మఱువు = కవచము - పూ. VII. 234; తి. ఆశ్వ. I; మార్క. VIII.

మఱువు = చాటుప్రదేశము; బ. 70. (కన్న. మఱవు, మఱహు.)

√ మఱున ? = ఆవలిది. (ఇది 'మఱునలి'యై యుండవలెను. 'మఱున' రూపము తప్పు.)

× మఱునటి - జై. VIII.

‡ మఱ్ఱిపూండి - V. 43.

‡ మఱ్ఱిబోయుండు - VI. 228.

√ మఱ్ఱి.

‡ మఱ్ఱిచెఋ - 1130.

‡ మఱ్ఱిపూండి - 1172.

‡ మఱ్ఱులపాటి - 1241.

‡ మలిపతితి కాంపులు - 1077.

√ మాఱకము.

‡ (పరమండల) మాఱకాఱ- IV 717.

మాఱట - తి. ఆశ్ర. II. *; ఉ. హరి. V. *

‡ మాఱంది - 1153.

‡ మాఱండు = ఒకపేరు. 1113.

మాఱాకు - భాగ. VIII.

మాఱాట - తి. ఆశ్ర. I.

మాఱాటము - భాగ. VIII. *

మాఱాడు - తి. విరా. I.

§ మాఱిమసఁగు.

√ మాఱు = నశించు.

* మాఱు = తడవ.

* మాఱు = వేఱురూపమగు - ఆర. VI. 375; నృ. I. 95; ఉ. I. 163; ఉ. VI. 128; కు. II. 707 (కన్న. తమి. మళ. మాఱు).

√ మాఱు = ఎదురు.

* మాఱు = అన్యము. నై. VII.

× మాఱుకొను - ఉ. VII. 203.

† మాఱుచు - కన్న. మాఱిసు.

√ మాఱుతఁడు = శత్రువు. (ఏకవచనమున 'మార్తు' అనిప్రయోగమున్నది. 'మార్తుఁడు' అనవచ్చునా?)

× మాఱోడ్డు - తి. శాం. II.

‡ మాలకాఱ - VI. 1207.

‡ మిఱకోల - 1437.

§ మిఱిచూపు.

మిఱు = ప్రకాశించునట్టి - భాగ. VIII; IX. (కన్న. మిఱు, మిఱుగు.)

మిఱు మిట్లు-కు. I. 36; పూ. I.

× మిఱుమిండ - బ. 127; 140.

§ మిఱులూరు - 1185.

మిట్టు = మిట్ట, తి. ఉద్యో. III.

‡ మిల్లిపోతె = ఒకపేరు - 1251.

* మీఱు - నృ. I. 95, కు. I. 702; బ. 25, 215; ప. 150. (కన్న. మళ. మీఱు; తమి. మీఱు, వీఱు; - శ. ర. "దీనిని గొందఱు లఘురేఫముగా వాడియున్నారు."

‡ మీసఱగండ - 1343.

* ముండఱ - తి.

‡ ముందఱు - 1132.

§ ముచ్చిఱితనము.

§ ముత్తఱులు.

‡ మున్నూఱు - IV. 1303.

‡ మున్నూఱ్వురు - 1177.

‡ మున్నెఱువ = ఒకపేరు - 1132.

‡ ముప్పఱ్ఱు = ముప్పదిమంది - 1291.

‡ ముప్పైఱయఱువుట్లు-1391.

√ ముఱకటము.

ముఱకము - భీ. III. *

ముఱముఱ - హరిశ్చ. I. భాగ.

√ ముఱికి.

ముఱికినాడు - విజ్ఞా. ప్రా. కాం.

* ముఱిముఱి - తి. విరా. III.

ముఱియు - అచ్చ. కిష్కిం. కాం.

√ ముఱు - రూ. ముట్టు.

ముఱుగు = క్రుళ్లు. మార్క. II.

మెఱచు - కు. I. 235; ఉ. హరి. III; - 1132.

మెఱపు-ఆ. VII. 159; రసి. I. (అనుప్రాసము.) - రూ. మెఱుపు.

మెఱము, లక్ష్మీ. IV * ; రా. యు. కాం. జై. III. *

మెఱమెచ్చు. పా. I. *

మెఱయు - ఆ. V. 168 ; ఆ. VI. 160, 201 ; ఆర. VI. 226 ; నృ. II. 75 ; నృ. IV. 41 ; పూ. VI. 101, 178 ; ఉ. VI. 225 ; ఉ. VII. 183 ; కు. I. 235, 565 ; తి ; భాను. III. (కన్న. మెఱె.)

మెఱనపి - విక్ర. VI ; శేష. IV ; భాగ, ద్వి. V. స్కం.

మెఱవణ - బ. 140.

√ మెఱికలు - కన్న. మెఱె.

√ మెఱియ.

√ మెఱియుఁడు.

మెఱియుత - కాశీ. III. *

* మెఱుఁగు - ఆర. III. 179 ; పూ. V. 150 ; ఉ. III. 74 ; ఉ. VII. 87 ; కు. I. 36 ; 235, 518 ; తి. కర్ణ. II.

× మెఱుఁగుడుఁ బుర్వు, భల్లా. I.

మెఱుకు = వెఱుకు - కాశీ. III. *

* మెఱుము - ఆ. VIII. *

* మొఱ - రా. బాలకాం. కాశీ. IV. * (రూ. మొఱ్ఱ, కన్న. మొఱె.)

* మొఱఁగు = పొంచు. భాగ. VIII.

* మొఱక.

మొఱకడము. పూ. IX. *

* మొఱకు. హరిశ్చ. II. భా. (రూ. మోఱకు.)

మొఱకుఁడు - భో. VI * (రూ. మోఱకుఁడు.)

* మొఱట - ప. 108.

‡ మొఱమపూణ్డి - 1155.

* మొఱమొఱ.

§ మొఱయు (శ. ర. మొరయు ; కన్న. మొఱె ; తమి. ముఱై).

మొఱన = మొనమడఁగినది. కాశీ. VI.

మొఱసడము. మను. IV. *

మొఱి. రూ. √ మొఱ్ఱి, √ మొఱికి.

మొఱుఁగు. అధ్యా. అ. కాం.

‡ మొఱ్క పూణ్డి - 1160.

† మోఱ (-ర?) - కన్న. మోఱె; మళ. ముగలు, మోర్.

మోఱకము - లక్ష్మీ. I ; వా. IV.

‡ యఱకానాని - 1255.

‡ యఱసాని - 1518.

‡ యఱు నెలలు - 1038.

‡ యఱ్ఱందిరుమలరాజు - 1558.

‡ యఱ్ఱమ - 1263.

‡ యఱ్ఱమాంబ - 1424.

‡ యిక్కటి - 1135.

± యిఱియన - 1133.

‡ యెఱి - 1135.

‡ యెఱియ - 1155;-IV. 1176; IV. 1219.

‡ యెఱియండు-1165;-IV. 1050.

‡ యెఱ్ఱన - 1152.

‡ యెఱ్ఱబోయుండు - 1255.

‡ రామూఱు - 1166.

‡ రాపఱితి - 1134.

రూపఱు - పూ. II.67; తి. కల్యా. I*; వి. పు. VII*.

‡ రేచెఱ్ల - 1232, 1546,

* అంకు - తి. శాం. II*.

అంకె-పూ. VIII. 441; మార్క. VIII; రుక్మ. I.

అంతు = రతి. భీ. IV; వసు. II*. (రూ. రంతు; అంపు.)

* అంపము. బ. 110.

* అంపిల్లు - అచ్చ. సుం. కాం.

✓ అంపు.

✓ అంపె.

అక్కు. రాజ. II*.

* అట్టు - ఉ. హరి. V. (రూ. రట్టు; చంద్ర.)

అపటితి - 1289.

✓ అప్ప.

§ అవ = వజ్రము.

* అవఅవ - అచ్చ. సుం. కాం. (రూ. రవరవ - విజ. I.)

§ అవళి.

అవిక - నై. VII. (శ. ర. "ఆధునికులు దీనిని లఘురేఫముగఁ బ్రయోగించి యున్నారు" రూ. త్రైక.)

అవ్వ. భో. III*.

✓ ఆ. రూ.*. ఆయి (రూ. రాయి.)

‡ ఆంపబోలు - IV. 1039.

‡ ఆఁగ. సా. II*; అచ్చ. బాలకాం*.

✓ ఆఁగతుంగ.

‡ ఆకోట - IV. 1380.

‡ ఆగుడి - 1292; VI. 82.

* ఆచు. బ. 110; ద్వి. రా. అ. కాం. (రూ. రాచు - ఉ. హరి. VII; ఆము. I; మను. III.)

‡ ఆపటితి - 121.

‡ ఆపత్తి - 1263, 1413.

* ఆపు. పూ. VIII. 44. (రూ. రాపు - ఉ. హరి. V.)

ఇంగు. పా. V. (రూ. రింగు - చము; సా. II.

—ఇకము - తి; బ. 148.

‡ ఇకుదాను నాయుండు - 1398.

* ఇక్క. భాగ. ద్వి. III. *

ఇక్కించు. నై. II.

ఇచ్చ - తి.

× ఇచ్చపడు. తి. భీష్మ. I; పర. III.

* ఇప్ప. అచ్చ. అర. కాం. (రూ. ఇవ్వ - వసు. IV. * రూ. ✓ ఉప్ప. భాను. II. *; * ఉవ్వ - ఆము. II; ఊపు - ఆము. VI. *

‡ ఎండు = రాజు - 1128, 1377.

ఎక్క. నృ. I. 36; తి. భీష్మ. II. (రూ. ✓ రెక్క.)

‡ ఎడు - 1248.

* ఎప్ప - తి. ఉద్యో. IV. (రూ. రెప్ప - కళా. VII.)

ఎమ్మ.

* ఎల్లు.

* కేఁగు.

✓ ఏఁచు = ఒక కుక్క.

* ఏఁడు - య. II ? - ('రేఁడు' అనియే యుండవచ్చును. అప్పుడు 'ఏకు' 'రేకు' కావలెను.)

‡ ఏకు - 1244. (రూ. రేకు - రా. అర. కాం. I.)

ఏకు మడచు - పాంచా. III.

ఏప - 1378; ఏపటి - 1137,

1185, 1258, 1404, 1415; జేపంటి 1388.

జేవు - భీ. II; - 1379, 1390. (రూ. రేవు. ఆర. VII.)

√ జేయు - రూ. రేయు.

* జేల = ఒక చెట్టు - య. IV.

§ ‡ జేవు, (ద. ఇం. శా. VI. 622), § జేసి, § జేసు.

‡ ఱొంపఖోలు - 1138.

ఱొంపి. బ. 48.

ఱొచ్చు - తి. అశ్వ. II.

√ ఱొడ్డ = ఎడము.

√ ఱొడ్డు = అధికము.

§ ‡ ఱొమ్ము - 1485.

§ ఱోత; § ఱోయు.

ఱోలు-తి. సౌ. I. (రూ ఒఱలు.)

వఱ = పర్యంతము (వఱకు, ఈ వఱలో, ఈవఱదనుక; మొద.) శశాం V. (కన్న. వఱు.)

వఱగొడ్డము - భల్లా. IV*.

√ వఱగొడ్డెము

* వఱకు - బహువచనమున - వఱఖలు - స. II. *, తి.

§ వఱత. రూ. వఱద.

* వఱద - ఆర. VI. 343; ఆర. VII; బ. 97; జై. V; భాగ. X.పూ. (కన్న. ఒఱతె.)

√ వఱదగుడి.

వఱపు - పంచ. నా. II.

√ వఱల = వృద్ధతపస్వి.

§ వఱలు-ఆ. VI. 114; ఆ. VII. 159; ఆ. VIII. 269: ఆర. III.153; నృ. I. 4; కు. I. 235; తి. ద్రో. IV; ప. 66, 163; పాండు. III.

§ వఱుగు.

వఱువట్లు. శశా. II*.

వఱువాత (ల) - ప్ర. V. 242; రామా. VIII.

వఱువుల్లు - తి.

వఱ్ఱు - తి. అను. V. (రూ. వఱద.)

√ వఱ్ఱె = బీటిక.

వఱ్ఱొడ్డు - తి. విరా. II.

* వాచఱచు - కు. II. 700.

* వాతెఱ-ఆ VII. 73; (శ. ర. "కొందఱు 'వాతెర' యని ప్రయోగించి యున్నారు")

√ వాఱంటువిల్లు.

√ వాఱు.

వాఱెన - ఉ. హరి. III. *

‡ వాస్యకంఱు = కాండ్ర-1378.

‡ విడ్వల్లి = గ్రామము - 1236.

‡ విత్పఱ్ఱె = ,, VI. 585.

‡ విన్నెమకాఱు - 1115.

‡ విప్పఱుత - 1266.

‡ (..) ఱ్ఱె విషయే - IV. 1239

‡ విప్పఱ్ఱె - 1088.

‡ విప్పఱు - 1266.

‡ విప్పఱుతె - 1074.

§ విఱి గాలి.

విఱిగి = పగిలిననేల - నృ. IV. 75.

విఱిచికట్టు - సా. IV.

విఱివి. మార్క. IV. (రూ. పిరివి.)

§ విఱి విడి.

§ విఱి వ్రేవు.

విఱుగఁబడు - ఆము. VI. * ; కవిక. II. *

విఱుగడ - వా. II. *

* విఱుగు - కు. II. 7 ; తి. విరా. V. ప్రభా. V ; - 1485.

విఱుచు. స. I. 209 ; పూ. IX. 116.

‡ విఱ్ఱు = కొను. 11 ... ;

విఱ్ఱవీగు - భల్లా. III.

§ వీఱిడి.

√ వీటిఁడి. (రూ. వేటిఁడి.)

± వెంగిమగాఱు - 1269.

§ వెజఱు.

‡ వెన్నెఱ్ఱగుణ - 1213.

‡ వెయిన్నియినూఱు - IV. 784.

వెఱ - కు. II. 95 ; తి. శాం. III.

* వెఱఁగు - ఆర. VII. 158 ; తి ; ఉ. హరి. V ; (కన్న. బెఱగు ; తమి. మళ. వెఱి).

వెఱక = వెంద్రుక. చూ. ఎఱక. ఆము. VI. *

* వెఱచఱచు - ఆ. V. 260 ; స. I. 209; స. II. 305 ; ఉ. VIII. 41 ; 197 ; తి.

* వెఱచు - ఆ. I. 146 ; ఆ. IV. 201; ఆ. VIII. 273; పూ. I. 124 ; పూ. VII. 234 ; పూ. VIII 46 ; కు. I. 204 ; తి ; బ. 41, 71, 84, 208 ; ప. 37, 406; ఉ. హరి. VI.

× వెఱపు - తి.

* వెఱబొమ్మ - విక్ర. II.

వెఱవెఱపాటు. రా. అ. కాం.

× వెఱవేకి - బ. 189.

వెఱ్ఱి - తి. శాం. III ; ద్రో. IV ; రామా. VI.

వేము (- ఱు ?) ఉ. రా. IV.

* వేమాఱు-నృ. I. 95 ; ప. 352.

వేఱసము - భో. VI. * (రూ. √.

× వేటిఁడి - తి. ఉద్యో. III. ఉ. హరి. IV.

* వేఱు = భేదము - ఉ. I. 163 ; బ. 25; తి. విరా. I (కన్న. ఏఱ్; బేఱ్, బేఱు · తమి. వీఱు, వేఱు, వేఱ్ఱు ; మళ. వేఱ్, వేఱు).

† వేసటిక-కన్న. బేసఱ్, బేసఱు, వేసఱ (-టి-;) కె ; తమి. వేచాఱు.

‡ వైరి బంగాఱు - 1132.

‡ శ్రీరండూఱు - 1261.

‡ సంకట్టాజు - 1275.

‡ సఱాడ్లపూర్ణి - 1137.

సఱు + చంద్రా. II.

‡ సిఱేరుయాండి 13 ... ;

‡ సుంకఱు - 1145 ; - VI. 638

* సుఱుసుఱు - తి. నిర్వ. VII.

‡ సూఱుకాఱు - 1131.

§ సాన్నాటి.

√ సాఱు = ఒకతీఁగ. రూ. సాఱ్ఱు

సాఱ్ఱు - పంచ. వేం. I.

‡ సాంఘుటేవు - VI. 635.

§ హజాఱును.

§ హరాంతకాటి.

శకటరేఫము రేఫభేదమే కావున కొందఱు దానిని ప్రత్యేక వర్ణముగఁ బరిగణింప నక్కఱలే దనుచున్నారు. కాని, రేఫ శకటరేఫముల కవి పుట్టుస్థానము నందును, వానినుచ్చరించుటకు వలయుఁ బ్రయత్నము నందును, భేదము గలదు. రేఫము దంతమూలీయము ; నాలుకచివర దంతమూలముల నంటియు నంటనట్లున్నప్పుడు, చిన్నయదరుతో శ్వాసమును విడుచుటవలన నేర్పడుచున్నది. శకటరేఫము వెనుకకుమడచిన నాలుకచివరను మూర్ధతాలు ప్రదేశముల నడుమభాగమున, మూర్ధమునకు దగ్గఱగఁ దగిలియుఁ దగుల నట్లుంచి యెక్కువ యదరుతో శ్వాసమును విడుచుటవలన నేర్పడుచున్నది. ఈ రెండు విధములగు నుచ్చారణమును బాటించియే కావలయుఁ బూర్వ లాక్షణికులు యతిప్రాసములందు రేఫశకటరేఫములకు నిత్యముగ వైధర్మ్యము గల్పించినారు.

శకటరేఫములుగల పదములనుగూర్చి విచారించుచు నప్పకవి యిట్లు చెప్పినాఁడు.

(1) ఇఱ్ఱి, వెఱ్ఱి యనని యిట్లు క్రిందను జడ్డలుండెడు లిపులెల్ల బండి ఱాలు.

(2) వీని ద్విత్వము లొకవేళఁ బోయినఁ బోవు. జెఱి పోతు, కఱిమేక, గొఱియ.

(3) చేకూఱెననుటకుఁ జేకుఱెనని యిట్లుపొడుగులెల్లను హ్రస్వములుగఁ జేసి పలికెడువేళ రేఫములును ఱాలును మునుపటియట్లనే తనరుచుండు.

(4) వెల్లంకితాతన బొల్లెను బండిఱా నిడుదపైఁగలుగదు నిక్కమనుచు.

(5) చనిరి, కాంచితిరి, చేకొనియెదరు, మొదలగు క్రియాపదముల తుదఁగల రేఫములు శకటరేఫములు కావు.

(6) సంస్కృతపదములందును దద్భవములయందును ఱకారములు లేవు.

(7) క్రచ్చఱ, బ్రతుకుట, క్రాలుట, మొదలగు క్రాగముల్ రేఫవర్ణములె యగును.

(8) కుఱుచల మీఁదను నిడుదల మీఁదను గూడ నేకపదమున రేఫఱకారములు రెండును నగును.

పై యభిప్రాయములలో మొదటి యైదింటిని గూర్చియు నెట్టి వివాదమును లేదు. (6) సంస్కృతమున శకటరేఫమునకుఁ బ్రత్యేక చిహ్నము లేకున్నను, విడిగనున్న రేఫము కోమలమైనదనియు, నితరాక్షరముతో సంయోగము నొందిన రేఫము పరుషోచ్చారణము గలదనియుఁ, గావున రౌద్రాది రసములను వర్ణించునప్పుడు రేఫ సంయోగము గలిగిన సంయుక్తా

క్షరముల నుపయోగింపవలెననియు నొక యాలంకారిక మతము గలదు. తద్భవములందును శకటరేఫము లుండవచ్చునని శబ్దరత్నాకరకారుని మతము. శబ్దరత్నాకరమున వైకృతములని నిరూపింపఁబడిన యీ క్రింది పదములలో శకటరేఫము కాన్పించుచున్నది.

అందఱు, అఱ, అఱవము, అఱపలు, ఉక్కఱ, ఉఱవు, ఎందఱు, ఎఱుపు, ఎఱ్ఱ, ఎఱ్ఱన, కఱకంఠుఁడు, కఱకరి, కఱకు, కఱత, కెఱతలాఁడు, కఱద; కఱ ధూపము, కఱి = పశుయోని, కఱియ = నల్ల, కఱ్ఱ = నలుపు, కఱ్ఱి, కాఱియ, కొందఱు, కొ (గొ) ఱపము, కోఱ, గఱి, గఱువ, గుఱ్ఱము, గొఱకు, గొఱియ, గోఱజము, చిచ్చఱ, చిఱు, చిఱుత, చిఱ్ఱి, చెఱ, చెఱఁగు, చాఱ, చూఱ, తుఱుతు, తుఱ్ఱు, పిఱికి, పుఱియ, పెఱ, మొఱకు, మొఱకుఁడు, మోఱమొఱ, మూఱకము, ఱాఁగ, వఱువాతి మొద.

(7) సంయుక్తాక్షరములందును శకటరేఫ మొక యంగముగ శాసనములందు గాన్పించుచున్నది. ఇట్లు సంయుక్తాక్షరములందు శకటరేఫమును వ్రాయు నాచారమప్పకవి కాలమునకు మూఁడు శతాబ్దములకు ముందే యంతరించినది. శాసనములనుండి కొన్ని యుదాహరణములు:—

చేంబ్రోలు (యుద్ధమల్లుని బెజవాడ శా.) ఱచ్చువాన్ఱు (Ep. coll. 364 of 1920); కఱపఱ్ఱి (Ep. Ind. VI. 347); కోఱ్చుఱకొన్ఱు (Ep. Ind IX. 98); గోత్రున్ఱు (Ep. Ind. XI. 345); ఇఱ్ఱికె (S. I. I, VI. 584), ఉఱ్ఱ్వం గొలిచితిమేని (S. I. I. IV. 1270); కంచెఱ్ఱు (S. I. I. IV. 958); కనున్పఱ్ఱి (S. I. I. శాలి. శక 1149); (గంగ) కఱ్ఱ (S. I. I, IV. 1314; శాలి. శక 1163, 1165, 1168); కఱ్ఱ్యముదు (S. I. I. శాలి. శక 1238); కల్చివిఱుఱ్ఱ (S. I. I, VI. 584); కొండపఱ్ఱి (S.. I. I. శాలి. శక 1262), గొఱ్ఱుపుపాటి (S. I. I. శాలి. శక 1267); గుంటికఱ్ఱ. (S. I. I. శాలి. శ 1147); గుండముకఱ్ఱి (S. I. I. శాలి. శక 1121); గొట్టిపఱ్ఱి (S. I. I. శాలి. శక 1200); గొఱిపఱ్ఱి (S. I. I. శాలి. శక. 1165); గొఱ్ఱె (S. I. I. శాలి. శక 1225); చిఱ్ఱావిండ (S. I. I. శాలి. శక 1167); చోఱామిఱ్ఱి S. I. I. శాలి. శక 1172); తన్ఱి (S. I. I. శాలి. శక 1340); తాఁగాఱ్ఱ్య గొంకఱ (S. I. I. శాలి. శక 11...); తూఱ్ఱు (S. I. I. శాలి. శ 1211); తెబెఱ్ఱఁ (S. I. I. శాలి. శక 1147); పన్దిఱ్ఱు (S. I. I. VI. 585); పల్లికుఱ్వ (S. I. I. శాలి. శక 1142); పాయుందొఱ్ఱ్వ (S. I. I. శాలి. శక 1137); పాఱ్కలను (S. I. I. VI. 1199); పాలపఱ్ఱి (S. I. I. IV. 758); పుఱ్పాయుధం (S. I. I. శాలి. శక 928); పెనుంబఱ్ఱి (S. I. I. IV. 1032); పెఱ్క (S. I. I. VI. 638; శాలి. శక 1147);

ప్రాంబఱ్ఱి (S. I. I. శాలి. శక 1150); ప్రేంపఱ్ఱి (S. I. I. శాలి. శక 1151), మద్దిచెఱ్ల (S. I. I. శాలి. శక 1248); మఱ్ఱురు (S. I. I. శాలి. శక 1165); మిఱ్లిపోతె (S. I. I. శాలి. శక 1251); మున్నూఱ్వురు (S. I. I. శాలి. శక 1177); మొఱ్ఱిపూణ్డి (S. I. I. శాలి. శక 1160); మొఱ్యన (S. I. I. శాలి. శక. 1152); రేచెఱ్ల (S. I. I. శాలి. శక 1232, 1546); ఊపఱ్ఱి (S. I. I. శాలి. శక 1263, 1413), వాస్యకంఱ్ర=కాండ్ర (S. I. I. శాలి. శక 1378); విడ్పఱ్ల (S. I. I. శాలి. శక 1236); విత్పఱ్ఱి (S. I. I. VI. 585); ... ఱ్ఱి విషయే (S. I. I. IV. 1239); విప్పఱ్ఱి (S. I. I. శాలి. శక 1088); విఱ్చు = కోను (S. I. I. శాలి. శక 11 ...); వెన్నెఱ్వగుఱ (S. I. I శాలి. శక 1213). ఇట్లే, మ్రొంతికుఱ్ఱి, వంగుఱ్ఱి, కలపఱ్ఱి, మూఱ్ను, మగఱ్ను మొదలగు శబ్దము లితర శాసనములందును గానవచ్చుచున్నవి. శబ్దముల మొదల రేఫసంయుక్తాక్షరము లందు శకటరేఫములు వ్రాయఁబడినట్లు తెలియదు.

(8) అప్పకవి కొన్ని పదములందు రేఫద్వయ మతము నంగీకరించి కొన్ని యుదాహరణముల నిచ్చియున్నాఁడు.

(i) అఱుగు - పోవు "మఱునాఁడయగుట లెస్సగ, నరిగెనినుండపుడు వేఁడి యడరిన దీప్తుల్, తుఱఁగలి గొని పశ్చిమగిరి, చఱికినఁతి దూరుఁడై విశదుఁడై తోఁచెన్" (మౌసలపర్వము, 169.) ఈ పద్యమున 'లెస్సగ, నెఱిఁగె నినుండపుడు వేఁడి యొడలిన దీప్తుల్' అను పాఠాంతరము గలదు. ప్రకరణమును బట్టి యీ పాఠాంతరమే సరియైనది. 'అరుగు'లో శకట రేఫము లేదు.

(ii) తొఱఁగు—ప్రస్రవము, "తొఱఁగి నెత్తావియందున-నెఱయ నొప్పె"—నృసింహపురాణము; I. 54. పాఠాంతరమునఁ బై పాదములో "తొరఁగు .. నెరయ" అనియె యున్నది. నృసింహపురాణము నుండియే యప్పకవి యుదాహరించిన "నెరయఁ బంకజసంభవాలయమును నిండారె"— III. 141 - నను పాఠమున లఘురేఫమే యున్నది. తొరఁగు, నెరయులలో శకటరేఫములు లేవు.

(iii) ఆఱు, ఆరు - శాంతి. I. 13 లో "శ్రమ, మారున్నావశము గాక యాతని బుద్ధిన్" అని లఘు రేఫమును, ఆది. IV. 18 - లో "శ్రమం బాఱంగా నెదఁదాపము, దీఱఁగ" నని యలఘు రేఫమును నున్నవి. ఈ రెండును నేకధాతు రూపములు గావు. శాంతి. లోని 'శ్రమ' మనుటకు 'శమ' మని పాఠాంతరము; 'ఆరున్' అనఁగా 'నిండుకొను' నని యర్థము.

ఆది. లోని యుదాహరణమందలి 'ఆఱు' నకు 'పోవును, క్షయించును.' అని యర్థము.

(iv) వెరుఁగు—దీనికి 'వెఱుగు' రూపాంతరమని యప్పకవి యభిప్రాయము. కాని యుదాహరణ మివ్వలేదు. వెరుఁగు = వర్ధిల్లు, నను నర్థమున లఘురేఫమే యుండవలెనని తోఁచుచున్నది. వెఱుఁగునకు 'కవియు, పరాక్రమించు'నని యర్థమగును.

(v) పరిచను డెంచు, పరిమెయి, ననువానిలో నలఘురేఫ మున్నందుకుఁ గాని, క్రమ్మఱ, మఱఁదలు, కాఱులు, తీఱు, తేఱు, నీఱు, మాఱి, వేమాఱు, నను శబ్దములందు లఘురేఫ మున్నందుకుఁగాని యప్పకవి యుదాహరణముల నివ్వలేదు.

ఏకశబ్దమునందు లఘ్వలఘురేఫములలో నేదియైన నుండవచ్చుననుట మధ్యకవుల కాలమునుండియు వచ్చినది. తరువాతికాలమున యతిప్రాసస్థలములందు లఘ్వ లఘురేఫములకు మైత్రి లేదను నూహతోఁ గొందఱు రేఫద్వయవాదము నూఁతగాఁ గొని తమ యిష్టమువచ్చినట్లు ప్రయోగింపఁ జొచ్చిరి.

శకటరేఫమును గూర్చిన రెండు ద్రావిడ సంప్రదాయములు తెనుఁగునను గాన్పించుచున్నవి. (i) శకట రేఫమునకు ద్విత్వము గలుగునప్పుడు తమిళమున ట్ర, త్ర, లకు నడుమగ నుండు నొక యుచ్చారణము గలుగును. అది తెనుఁగున 'ఱ్ఱ'గ నిలుచుటయో, లేక తమిళమునందలి యుచ్చారణమున కీషద్భిన్నముగఁ గేవల మూర్ధన్యమై, ట్ర, ట్ట, ట, లుగ మాఱుటయో గలిగినది. అదియే కన్నడమున దంత్యోచ్చారణమున 'త' గ మాఱినది.

ముయ్యాలికుట్రు (=కుఱ్ఱు) - రాజరాజు నందంపూడి శాసనము; ఇట్లే ఊఁతపదములలో నేఁటివ్యవహారమున 'పుఱుగు (తమి. పుఱ్ఱు) పుట్ర; కఱ్ఱ గట్ర, మాట (తమి. మాఱ్ఱు) మట్ర;' మొదలగు వానిలో నీసంప్రదాయము గోచరించుచున్నది. ఈ సంప్రదాయము ననుసరించియే కావలయు తెనుఁగునఁ గొన్నిశబ్దములకు రూపాంతరము లేర్పడినవి: అలఁదురు, చూ. తె. అఱ్(చు); కన్న. అళ్; తమి. అఱ్ఱు; ఎదురు, తమి. కన్న. మళ. ఏఱ్, ఏఱ్ఱు; కుదురు, తె. కూఱు, తమి. కూఱ్ఱు, మళ. కూఱు; పదరు, తె. పాఱు; (తప్పు) పట్టు; పోదుఱు, చూ. తె. పుట్టు; కన్న. పూట్రు; బెదరు, తె. వెఱ; మదురు, మాఱు, మాఱ్కొను; ముదురు, తమి. ముఱ్ఱు, మళ. ముఱు; విదురు, చూ. తె. విఱు(ఁగు); మొద. వీనిలో 'ఱ్ఱ' 'దురు, దరు'లుగా విడినది; తొడరు

కొట్టు, తమి. తోట్టు-ఇందు 'ట్ట' 'ట్ర,' గను, 'డర' గను మాఱినది. ఇట్లే నిట్టనీలుగు, నిట్టకనిలుచు, నిట్రాడు మొదలగు వానియందును దెలిసికొన వచ్చును. ఈ సంప్రదాయము ననుసరించియే కాఁబోలు 'ఱు' వర్ణాంతధాతువులనుండి 'టు, ట' లంతమందుగల కృదంతము లేర్పడినవి. ఊఱు, ఊట; గీఱు గీటు; తూఱు, తూటు; తేఱు, తేట, తేటు; మాఱు, మాటు మొద. ఇట్లే 'టు' వర్ణాంతములగు కృదంతరూపములుగల 'రు' వర్ణాంతధాతువులు 'ఱు' వర్ణాంతములై యుండవలెనేమో: చూ. అలమరు (-ట); ఉదురు (టు) ; తివురు (-ట) ; తిమ్మరు (-ట) ; పీరు (బీట); పేరు = హారము; చేఱు, పేట; పోరు (-టు); వేసరు (-ట); వసరు (-ట) మొద.

(ii) తమిళమున 'న్ఱ' అను సంయుక్తాక్షరమునకు 'న్ద్ర'యను నుచ్చారణము గలుగును, ఈ యుచ్చారణము తెనుఁగునందును బూర్వకాలమున నుండుటచేతనే కొన్నిశబ్దములకు రూపాంతరము లేర్పడియుండును. 'న్ద్ర' అను సంయుక్తాక్షరమునకుఁ దెనుఁగున విశ్లేషణము గలుగుటయో, రేఫము లోపించుటయో ఒకప్పుడు సంభవించెను:-ఒనరు, ఒందు; చెదరు, చిందర, చిందు; పొనరు, పొందు; వనరు, వందురు, వందు మొద.

శకటరేఫము ద్రావిడభాషలయందు ప్రత్యేకచిహ్నముతో ననాదినుండియుఁ గాన్పించుచున్నది. ద్రావిడభాషలు ప్రాకృతభాషావికారములైనచో నీ శకటరేఫ మార్యభాషలయందలి శబ్దములతో సంబంధము గలిగియుండవలెను. అట్టిసంబంధములు కొన్ని కాన్పించుచున్నవి.

(1) శ, ష, లంతమందుగల ధాతువులును, వానినుండి పుట్టిన విశేషణములును గొన్ని శకటరేఫయుక్తశబ్దములకు మూలములై యుండవచ్చును:—

కష్ట (కాఱియ); కృష్ణ (కఱ, కట్టె); కృష్ట. (కట్టు); కాష్ఠ (కట్ట);ఘుష్ (గుట్టు); చూష్ (జుట్టు); పృష్ఠ (పిట్ట), గోష్ఠ (కుట్టు, గొట్టు), ప్రష్ఠ (పట్టు); ప్రుష్ (ఉఱియు).

(2) ధాతువునందలి 'ఋ'కారమొకొప్పుడు శకటరేఫముగ మాఱవచ్చును. కృత్ [కొఱుఁకు] గొఱు(గు); కృత (కొఱలు); ఘృ (కఱఁగు); జ్వా(విఱుఁగు); వృధ్ (వెఱుఁగు); విస్మృ (ఏమఱు); సృ (జఱుగు), మొద.

(4) ఒకప్పుడు మూలనుందలి రేఫమువలన శకటరేఫము పుట్టవచ్చును: ర్వత్. = వేగముగపాఱునట్టి, ఋగ్వేదము VI. 54. 14; అథర్వవేదము IV. 2. (తె. ఏఱు); అరట (అఱడము); అరటి (అరడి); అరుహ్ (కన్న. తమి. శ. ఏఱ్ = ఎక్కు); అర్ధ (అఱ); విరస (బిఱుసు); పఱ (బహిః); రిశ్ (ఱియు) మొద.

(5) రేఫయుక్తములగు కొన్నియక్షరములు దానును రేఫములుగ మాఱుటవలన ద్విత్వరేఫములయి శకటరేఫోచ్చారణముసందును.—సం. ఉస్ర=ఉయ్ర=ఉఱ్ఱ. చూ. తె. ఉఱ్ఱుద్రాళ్లు; సం. యుక్త=* ఉద్ద=* ఉద్ర= *ఉఱ్ఱ=తె. ఊఱు = సరిపోలు; సం. కుమార (-రీ)=కన్న. కువర (-రి)=*కువ్ర (-వ్రి)=తె. కుఱ్ఱ, కుఱ్ఱి;—ఇట్లే తెనుఁగు శబ్దములందును మార్పులుగలిగి శకటరేఫము లేర్పడును:-ఇవురు=ఇవ్రు = ఇఱ్ఱు, చూ. ఇఱ్ఱింకులు; ఉసురు= తమి. ఉయిరు=ఉయ్రు = ఉఱ్ఱు; ఒదరు = * అతిశయించు, ఒద్రు = ఒఱ్ఱు = గొప్పది; కదురు=కద్రు = కఱ్ఱు; కుదురు=కుద్రు = *కుఱ్ఱు (చూ - కూఱు, చేకూఱు, సమకూఱు మొద.); నివురు = నివ్రు=నీఱు.

తెనుఁగు శబ్దములందలి ధ్వనులమార్పులు.

తెనుఁగునందలి తద్భవదేశ్యశబ్దములు వ్యవహారవశమున ననేకవిధములుగ మాఱుచువచ్చినవి. ఈ మార్పుల కా పదగతములగు ధ్వనులయందలి మార్పులే కారణము. అట్లు మాఱిన శబ్దరూపములు కొన్ని గ్రంథములందు కవులచే వాడఁబడినవి. కొన్ని గ్రామ్యసంజ్ఞనొంది పరిహరింపఁబడుచున్నవి. గ్రామ్యసంజ్ఞచే నిరసింపఁబడిన శబ్దములును నావశ్యకతనుబట్టియు, నపరిహార్యము లగుటను నెప్పుడో గ్రంథస్థములు కాకపోవు. ఈ క్రిందఁజూపిన మార్పులు గ్రంథములందు సుస్థిరములై నిఘంటుకారులచేతను వైయాకరణులచేతను నంగీకృతము లైనవి.

I. (అ) అచ్చులు.

అ—ఆ: పదాదిని: కద, కాద, కదా, కాదా, కదె, కాదె; జగా, జాగా; తను, తాను; నరాజ, నారాజ; పరి, పారి; బసవ, బాసవ; మదము, మాదము; బ(బా) జాఱు; హ (హా) జారము.

పదమధ్యమున: కక(కా)వికలు, కిక(కా) కిక; కొట్ట(ట్టా)ము; కుట(టా)ము, కేళ(ళా) కుళి, గాల(లా)ము, గుడ్డ(డ్డా)ము, గూట(టా)ము, గోణ(ణా)ము, గోత(తా)ము, గోన(నా)సము, చెల్ల(ల్లా)చెదరు, జాజ(జా)ము, జోత(తా)ము, జోహ(హా)రువు, డింక(ంకా)వేయు, తల్ల(లా)పి, తగ(గా)ణము, దిక్క(క్కా)మొగము, దోణ(ణా)ము, నిగ(గా)దము, పక(కా)పక, పలుమ(మా)ఱు, పూజ(జా)రి, పెండ(ండా)రము, పెండ్ల(ండ్లా)ము, పొన్న(న్నా)రి, బంగ(ంగా)రు(-వు, రము), బంద(ందా)ము, బట్ట(టా)బయలు, బాద(దా)ము, బేహ(హా)రము, బేహ(హా)రి, బొండ(ండ్ల) (ండా, ండ్లా)ము, మమ్మ(మ్మా)రె, మల్ల(ల్లా)ట, మాద(దా)వళము, మండ(ండా)ము, ముక్క (క్కా)

పీఁట, మున్న(న్నా)డి, ముంగ(ంగా)మురము, మోఁక(ఁకా)రించు, మొగస(సా)ల, మోస(సా)ల, రంగ(ంగా)రి, రమ(మా)రమి, రవ (వా)ళించు, రవ(వా)ళి, లాత(తా)ము, వంక(ంకా)ము, వక(కా)వకలు, వక్క(క్కా)ణ, వాచ(చా)రము, వి(వీ)టత(తా)టము, వీణ(ణా)ము, వాల(లా)యించు, వేమ(మా)రు(-ఱు), వేస(సా)రు.

పదాంతమున: అక్కట(టా), కట(ట్ట) (-టా,-ట్టా), కర(రా), కాగడ(డా), చందువ (వా), జగ(గా), తంట(ంటా), తంబుఱ(ఱా), నెఱ(ఱా), నేజ(జా), పాగ (గా), బార(రా), బుక్క(క్కా), మజ(జా), మజ్జ(జ్జా), వసల(లా), వసార(రా), విత(తా)విత(తా), సాట (టా).

అ—ఇ: పదాదిని: ట (టి)ంగణా, ద(ది)బ్బడము.

పదమధ్యమున: కావలి, కావిరి; తడ(డి)క, నడ(డి)త(తి), నర(రి)యు, మెల(లి)యు, లోఁగ(ఁగి)లి, ఉద్వవ(వి)ది.

పదాంతమున: చిన్న(న్ని), చుల్ల(ల్లి), నడ(డి)త(తి), పోలిక(కి), వంచ(ంచి), హండ(ండి).

అ—ఉ: పదాదిని: బ(బు)రుమా.

పదమధ్యమున: మిక్క (క్కు) టము, జక్క (క్కు) వ, గ్రక్క (క్కు) ., నడ (డు) చు, నడ (డు) వడి, నడ (డు) పు, చద (దు) ను, గ్రమ్మ(మ్ము) న, తొర (రు) గు, చల (లు) వ, నల (లు) గు, నల (లు) గుడు, .ఱ (ఱు) చు, కట్ట (ట్టు) కుట్లు, అద (దు) రు, వెద (త, న, దు, తు, ను) ., వెర (రు) వు, జర (రు) పు (-గు), అర (రు, ఱు,) త, అర (రు) గు, చెఱ (ఱు) చు, తెఱ (ఱు) వు, పఱ (ఱు) చు.

పదాంతమున: పండుగ(గు), దండుగ(గు), కూటువ(వు).

అ—ఎ: పదాదిని: క (కె) రడు, గ (గె) డ, గ (గె) డ్డ, గ (గె) ం ఱులు, చ(చె)ట్టిప, న(నె)మ్మి, న(నె)మిలి, మ(మె)ట్టె, మ(మె)యివడి, మ(మె)యిమ(మె)యి, మ(మె)యిమఱపు, మ(మె)యికోను (-కోలు), ర(రె)డ్డి, .(రె)క్కొను, వ(వె)లిపము, స(సె)నగ.

పదమధ్యమున: నాఁగలి, నాఁగెలు; గొజ్జ (జ్జె)ఁగ, చిట్ట(ట్టె)ము, పెండా(ండే)రము, వడ్డ(డ్డె)న ; సంప(పె)గ, మురిప(పె)ము, బోయ(యె)త, పయ్యా(య్యె)ద, గోర(రె)ంక, పేర(రె)ము, దీవ(వె)న.

అ—ఒ: పదాదిని: మ(మొ)లాము, స(సొ)వ.

ఆ—ఏ: పదాదిని: సా(సే)లు

పదమధ్యమున: గుబా(బే)లు.

ఆ— ఈ: పదమధ్యమున మిండగా (గీ)ఁడు ; గుబా(బీ)లు.

ఇ—ఈ: పదాదిని: కి(కీ)లారి, జి(జీ)గురు, జి(జీ)లకఱ(ఱ్ఱ), ది(దీ)వియ, ని(నీ)లుగు, వి(వీ)టతాట(న)ము.

పదమధ్యమున: కరణి(ణీ)కము, చెంచి(ంచీ)త, తూని(నీ)ఁగ, బళి(ళీ)రె, వళి(ళీ)రుఁడు.

పదాంతమున: కడ్డి(డ్డీ), కాని(నీ), గరిడి(డీ), గాడి(డీ), గుజ(జ్జ)రి(రీ), చూరి(రీ), జరి(రీ), తగటి(టీ), తరిటి(టీ) తాళి(ళీ), తివాసి(సీ), తేజి(జీ), దట్టి(ట్టీ), దివ(వ్వా)టి(టీ), దుప్పటి(టీ), నారాజి(జీ), పాకి(కీ), పాళి(ళీ), ఫిరంగి(ంగీ), పేటి(టీ), పోఁచి(చీ), బరిచి(చీ), కుర్చి(ర్చీ), బోయి(యీ), మండి(ండీ), లంబి(ంబీ), లకోరి(రీ), లాచి(చీ), లాటి(టీ), లాహిరి(రీ), తోడి(డీ), సంచి(ంచీ), సన్ని(న్నీ), సరిపణి(ణీ), సిరాజి(జీ), సరఁటి(ఁటీ), హుసుముంజి(ంజీ).

ఇ—ఉ: పదాదిని: ఇ(ఉ)సుక, ఇ(ఉ)సుళ్లు, గి(గు)జురు, పి(పు) ల్లు.

పదమధ్యమున: అరిది(అరుదు) ; అలికిడి(అలుకుడు) ; కాని (ను)క, కు త్తి (త్తు) క, గవి(వు)సెన, చిరి(లు)క, నాలి(లు)క, పిచ్చి(చ్చు)క; బుడిగి, (బుడుగు), మొగి(గు)లు, మొయి(యు)లు, వేఁడి(ఁడు)కోను (-కోలు).

పదాంతమున: అరిది(అరుదు) ; అలికిడి(అలుకుడు) ; కట్టుపకాసి(సు), జవ్వాది(దు), తెల్లసి(ము), తెంపి(ంపు), నొవ్వి(వ్వు), నోవి(వు), పాది(దు), బుడిగి(బుడుగు), రద్ది(ద్దు), వేరమి(ము).

ఇయ—ఎ: పదాదిని మాఱదు. 'నియమము' 'నేమము' అగును.

పదమధ్యమున: టెక్కియము, టెక్కెము ; పొచ్చియము, పొచ్చెము ; మొద.

పదాంతమున: లంకియ, లంకె ; తీఁగియ(తీఁగె) ; మంచియ (మంచె) ; మొద.

ఇ—ఎ: పదాదిని: నిగ్గు, నెగ్గు.

పదమధ్యమున: నెంచి(ంచె) త, నురి(రె)యాళు.

పదాంతమున: సంపఁగి(ఁగె), కొండి(ండె), గోని(నె), బురి(రె).

ఈ—ఏ: పదాదిని: వీరిడి, వేరిడి.

ఉ—ఇ: పదమధ్యమున: గాను(ని)గ.

ఉ—ఊ: పదాదిని: కు(కూ)యి, గు(గూ)మరము, గు(గూ)
ఛాకము, చు(చూ)రి, చు(చూ)రకత్తి, తు(తూ)వరము, దు(దూ)యుముడి,
ను(నూ)ఱుచు, ను(నూ)ఱిపిడి.

పదమధ్యమున: కప్పు(ప్పూ)రము, చేకు(కూ)ఱు, బందు(ందూ)ర(ము).

ఎ—ఏ: పదాదిని: కె(కే)ళకుళి; చె(చే)యి, నె(నే)ఱా, నె(నే)వము,
బె(బే)డిదము, బె(బే)హారి(-రము), మె(మే)దించు, రె(రే)యి, వె(వే)యి,
సె(సే)బాసు.

పదమధ్యమున: కుందె(ందే)లు, కోనె(నే)రు, గన్నె(న్నే)రు, జిల్లె(ల్లే)డు,
ంగె(ంగే)డు, తండె(ండే)లు, తక్కె(క్కే)డ(-ల); తోడె(డే)లు, దునె(నే)
హారి, దేవె(వే)రి, నల్లె(ల్లే)రు, నాఁగె(ఁగే)లు, నెరె(రే)ఁకు, పన్నె(న్నే)రు), పల్లె
ల్లే)రు, పూరె(రే)డు, పెండె(ండే)రము, మానె(నే)రు, మారె(రే)డు, మోఁచె
చే)యి.

ఒ—ఓ: పదాదిని: తొ(తో)డికొను, - తెచ్చు; తొ(తో)పారము
పొ(పో)కారు(చు), పొ(పో)కాలు, మొ(మో)టిక, మొ(మో)ర, మొ(మో)
ఱగు, మొ(మో)వు, మొ(మో)హరి.

పదమధ్యమున: సంతొ(ంతో)సము.

I. (అ) అజ్లోపము (పదమధ్యమున).

అ: ఉంగరము(ఉంగ్రము); ఇట్లే—బొంగరము, కట్టనము, పట్టనము,
ట్టనము, రాటనము, నటువాలు, నాటనము, నిట్టరాడు, కంటలము, ఇంట
ము, ఉంటరము, బొండలము, ఎడఁద, పొడము, కొడది, కడుపు, అడుగు,
తరలాడు (పాత్రలాడు), మంతరసాని, తరాను. నడుమంతరము, సీదరము,
రుచు, సందరము, అదరుచు, చప్పరము, కొప్పరము, సెబ్బర, సంబరము,
బ్బరము, చరలాడు, తొరలించు, మొరము, వాఁగరత, కరననము, చర
టు, కేరజము, దిరదిరదొరలు, పొరలు, తారకాణము, తరలు, అరలు,
ఁగు, మరలు, చెఱపు, మెలఁత, మెలఁతుక, మెలపు, చెలగు, మొలచు,
లక, వలపు, వలచు, వెలనాఁడు, వెలవెల, కొలఁది, కొలను, చలవ, నులక;
కరి, పలపల, పలవరించు, పాలకడలి, పిలక, పులపొడుచు, పులగము, తల
తలఁగు, పొలఁతి, పొలఁతుక, తలఁచు, బలగము, తలఁపు, ఇలకఱచు,
ంచు, మసటు, నొసట, మాసటీఁడు, పొత్తరము.

ఇ: పొగడిత (పొగడ్త), తొట్టిల, కాటిఱేఁడు, పుట్టినిల్లు, విడియము,
చూడికి, నడితి, తోడితెచ్చు, బుడిపి, బూడిద, మాడికి; పెండిలి,

ము_త్తియము, క_త్తిరించు, మూదిరి, చెందిరిక, చెయిదము, చెయిది, ఎయిదు, నూజిపిడి, దద్దిరిల్లు(దద్దిర్లు), కూరిచి, కూరిమి, కోరికి, గిరిగిటలు, పేరిమి ములికి, వలిపము, వెలిమిడి, వెలితి, వెలిచె, కలిక, చెలిక, చలిది, చలిమిరి, చెలిది, పులిపిరి, పోలికి, బలిమి, వలిపము, బవిరి, రావిరేక, వినికి; కానిక, తనివి, పూనికి, పెనిమిటి, మునికి, దిమిదిమి.

ఉ: టు - పోటులాడు (పోట్లాడు), పెటులు, గట్టురాచూలి, కోట్టు లాడు, రాటుపడు.

డు - తోడుపాటు (తోడ్పాటు), మడుగు, తుడుచు, పూడుచు, పిడుగు, తోడుపడు, తోడుతోడ, తోడుతో, నిగుడుచు, నడుము, చాడుపు, చిము డుచు, గాడుపు, కోడుకు, కడుగు, వేడుక, విడుపు, వీడునడు, విడుచు, తోడుగు, లడ్డువము, మోడునడు, మోడుచు, మొగుడుచు, మూడుచు, వేఱుపడు, వీడుకొను.

తు - నెత్తురు (నెత్రు),

దు - పదునాలుగు (పద్నాలుగు), చందురకావి, చందురము, చిదుగు పలు, విదురుచు.

ను- మనుమఁడు (మన్మఁడు); చనుకట్టు, ననుపుకాఁడు, ననుఁబ్రాయి, నినుపు (నింపు), త్రేనుచు, తనుకు, తనుపు, పనుపు (పంపు), ఘూనుచు, కను పట్టు, వినువలను, వినుకలి, మునుపు, మునుము, మునుఁగు, మునుకొను, మినుకు, మిన్నువాక, మునుచు (ముంచు), మ్రానుద్రిమ్మరి, మ్రానుపడు, వెనుఁ బాటు, వెనుఁబడు, పెనుక, కానుక, పూనుచు, పెనుచు, పొడగానుపు, పొను పడు, పొనుపు, ప్రామినుకులు, మనుచు, నునుదిండి, మానుచు, పీనుఁగు.

పు - చప్పుడు (చప్డు), అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడు, కప్పురము.

ము - పముజు (పంజు) ; కముఁజు (కంజు, కాఁజు).

యు: కాయువు (కాయ్వు), చెయువు.

రు: నీరువామి (నీర్వామి), సమకూరుచు, చేరుపు, చేరువ, చెమరుచు, గగురుపు, గోరుపడము, గోరుగొండి, తేరుచు, కూరుచుండు, కూరుపరి, కూరుపు, కూరుకు, గోరువంక, హురుముంజి, హురుమత్తు, వేరుపడు, తలిరుపు, వేలారుచు, విదురుపు, వగరుచు, తిరుగు, చేరుచుక్క, తనరుచు, జీరుకు, జూరుచు, మూరుతము, వారుపు, వారువము, బోరుకాడించు, పేరుకొను, పేరుపు, పేదటిమి, పేరుచు, పెరుఁగు, పెరువు, తీరుచు, పరువు, వీరుచు, పాలచేరులు, తలిరుచు, తరుచు, తనరుపు, పురువు, తూరుపెత్తు, తూరుపు, తూరుకొను, నిట్టూరుపు, నారుచు, దోరుచు, నేరుపు, నెమరుచు.

ఱు : గుఱువెట్టు (గుర్వెట్టు), మాఱుపు, మిఱుమిట్లు, విఱుగు, మాఱుమాట, మఱునాఁడు, పెఱుకు, పాఱుతెంచు, తెగటాఱుచు.

లు : మరలుచు (మరల్చు), బేలుపడు, బలువిడి, బలుపుకొను, బలుపు, బయలుపడు, బడలుపడు, ప్రేలుచు, వేలుపు, ప్రాలుమాలు, పలుకు, పోలుచు, పొలుపారు, పొరిమాలుచు, విలుతుఁడు, పెలుకుఱు, పెలుచ, పెకలుచు, పులుగరి, పీలుచు, పిలుచు, పాలుపడు, పిలుకుమారు, పలుగాకి, పాలుగొను, విదులుచు, విలుచు, వాలుచు, వలువ, నాలుక, విలుకాఁడు, తూలుచు, పోలుచు, చులుక, తగులుచు, మాలుచు, మిగులుచు, మాలుగు, కోలుపడు, ములుచ, మూలుగు, మేలుకొను, తొరలుచు, విదులుపు, విలుదాలుపు, చెలువ, కూలుచు, గువ్వకోలుకొను, నేలుచు, వాలుగంట, వెలువడము, వెలుకబాఱు, వెలుచ, వెలుపల, వెలుతురు, వెలుచు, వెలుఁగు, వెడలుచు, వెలువరించు, పొలుపు, పలువురు, పలుకరింత, పలుమరు, తఱలుచు, తవులుచు, నీలుగు, నాలుగు, నలువురు, పలుకన, నెలపులుఁగు, నూలుకొను, తెమలుచు, క్రోలుచు, తెలుచు, తెలుపు, తేలుచు, వ్రేలుమిడి, మలుకు, మలుచు, వలుద.

వు : తెవులుగొంటు (తెవ్లుగొంటు).

ళు : సాళువము (సాళ్వము), జాళువా.

I (ఇ) అచ్చుప్లుతి

పదాద్యచ్చులు తనకుఁ దరువాత నుండు హల్లులపైకిఁ బ్లుతినొందుచుండును. అట్టియెడ నొకప్పుడవి మాఱుటయుఁ గలదు.

అరయు(రోయు), ఎఱక(ఱెక్క), ఎవఁడు (వేఁడు), ఒఱలు (ఱోలు), ఒరపిడి (రాపిడి).

II హల్లులు

(అ) ఆది హల్లోపము.

కొన్ని పదముల యాదిహల్లు వైకల్పికముగ లోపించును :—

చ : చి(ఇ)గురు, చి(ఇ)వురు, చు(ఉ)లక.

త : తూ(ఊ)టి.

న : న(అ)ఱ్ఱి ; న(అ)ఱువ, న(అ)ర్మిలి, నా(ఆ)లి, నీ(ఈ)వు, నీ(ఈ)లుగు, నీ(ఈ)రెలుఁగు, ను(ఉ)లి, ను(ఉ)సి, ని(ఇ)ట్టలము, నె(ఎ)గయు, నె(ఎ)గవు.

ప: ప(అ)సరు, పు(ఉ)లుము, పూ(ఊ)ను, పొ(ఒ)ందు, పొ(ఒ)చ్చెము, పొ(ఒ)దలు, పొ(ఒ)దరు, పొ(ఒ)దవు, పొ(ఒ)డము, పొ(ఒ)నరు, పొ(ఒ)లయు, పొ(ఒ)సఁగు, పో(ఓ)రపాటు.

మ: మూ(ఊ)రుకోను, మూ(ఊ)పురము.

ర (ఆది సంయుక్త రేఫము మాత్రము; తక్కిన యాదిరేఫములు లోపింపవు.)

క: క్రే (కే) డించు, క్రొంకి, క్రాగుడు, క్రొంచ, క్రించు, క్రుళ్లిపోతు, క్రుళ్లు, క్రుక్క, క్రక్కెర, క్రోతి, క్రాచు.

గ: గ్రుడ్డు, గ్రుడ్డి, గ్రుద్దు, గ్రచ్చు, గ్రద్ద.

త: త్రిక్క, త్రాచు, త్రుట్టియ, త్రెంచు, త్రిక్క, త్రాడు, త్రాగు, త్రొక్కట (పడు).

ద: ద్రుడ్డు, ద్రిండు, ద్రోణ (ణా) ము.

ప: ప్రెగడ, ప్రేగు, ప్రేము, ప్రేలలు, ప్రేలు, ప్రొత్రము, ప్రొయ్యి, ప్రోజు, ప్రోగు, ప్రంగ, ప్రక్క, ప్రక్కి, ప్రక్కె, ప్రగ్గము, ప్రత్తి, ప్రచురించు, ప్రాచి, ప్రాకెన (న్న), ప్రుచ్చు, ప్రుప్పి, ప్రాలు, ప్రాలుమాలు (-లిక), ప్రాసఁగు, ప్రాకుడు, ప్రాంత, ప్రాము, ప్రాచితము, ప్రాంతగిల్లు. ప్రక్కి (పక్కె).

బ: బ్రాతి, బ్రక్క.

మ: మ్రాఁకు, మ్రాను, మ్రుగ్గు, మ్రుచ్చు, మ్రోగు, మ్రొక్కఁబడి, మ్రోడు, మ్రక్క, మ్రంగ, మ్రబ్బు, మ్రోడు.

వ: వ్రేకటి, వ్రేగు, వ్రేత, వ్రేపు, వ్రేటు, వ్రేలు (చు), వ్రేపుడు, వ్రేచు, వ్రాలుచు, వ్రాకుడు, వ్రంత, వ్రాలు.

స: స్రగ్గు.

హ: హా (అ)వడి, హమేషా, హింగువ, హింగుది, హురుముంజి, హేరాళము, హెచ్చరి (కి)ంచు, హెచ్చరిక, హెచ్చు.

II (ఆ) మధ్యహల్లోపము.

డ: తోడ్తెచ్చు (తోతెచ్చు); తోడుకోను(తోకోను); వీడుజోడు (విజ్జోడు).

య: కయి(కై) కట్టు, కయి(కై) జా, కయిముడి, కయివడిముస్తై, కయిక, కయిపు, కయి, కయిజీతము, కయిలాటము, కయివు, కయిపదము, కయిచాపులు, కయికోలు, కయిలాటకాఁడు, కయిదుప్పు, కయికోల, కయి

దండ, కయిలాగు, కయిరవడి, కయికొలుపు, కయిరదు, కయిజు, కయికొను, కయిజారు, కయిమోడుపు, కయివారము, కయిత, తయిరు, పయిడి, పయికము, పయికొను, పయిజాఱు, పయిద, పయిదలి, పయనము, పయర, పయిరు, పయఁట, పాయపోను, బయిసుక, బయిసణ, బయి(య)లు, బయిలగు, బయిరి, బయిరాగి, మయి, మయికొను, మయివడి, మయిలతుత్తము, మయిలారు, మయిమఱువు, మయిమఱుపు, మయిల, మయికోలు, మయి జారు, మయితాలుపు, మయిద, మయిదు, మయినము, మయిమయి, ముంగయి మురారి, రయితు.

ర : మొరిఁటె (మొంటె); గరిఁటె(గంటె) ; అరఁటి (అంటి), పేరంట్రము, పేరఁటము.

ఱ : చెఱఁగు(చెంగు).

ల : మాలకరి (మాకరి).

వ : లవుడి (లౌడి); లవుఁశి (లౌఁశి), పవులు (పౌలు), రవుతు (రౌతు); తవు (తౌ), తవులు (తౌలు) కొను, తవు (తౌ)లువడు, తవు(తౌ)లఁబడు, దవు (దౌ)రు, దవ్వు (దౌవు), దవు(దౌ), నవు(నౌ)కు, నవు(నౌ)రు, నవు(నౌ), నవు (నౌ)డుకొట్టు, రవు(రౌ)లు(చు).

II (ఇ) హల్లుల ద్విత్వవికల్పము.

(I) పదమధ్యమున క: అక్క(క)టా, కక్క(క)పాల, కిక్కురించు, చిక్కటారి, తటుక్కున, పిక్కిలి, పుక్కిలింత, మొక్కరము, ముక్కుటము, ముక్కుదూలము (-ఁగ్రోళ్లు. ఁజెఱను, ఁద్రాడు, మినుకు మినుక్కునను.)

గ : గగ్గురు, డగ్గర, డిగ్గియ, దిగ్గనాడు, దిగ్గుడు, ప్రెగ్గడ, బెగ్గడు, ముగ్గురు, మొగ్గరము.

చ : కచ్చేరి (కచేరి).

జ : కజ్జాయము, గిజ్జిగాడు.

ట : కట్టిక (కటిక), నెట్టిక, పుట్టిక, పొట్టేలు, మట్టిక, మెట్టిక, మొట్టిక, లొట్టిపిట్ట, వట్టివేరు.

త : కుత్తి(త్తు)క, కొత్తిమిరి, మత్తల్లిక, మత్తాబు, ముత్తరాచ.

ద : కెద్దుము, నిద్దుర, ముద్దియ, ముద్దుటుంగరము, సోద్దెము.

న : ఎనమ (తొమ్మ)న్నూఱు, చనుఁగప్పు, చెన్నఁగి, చెన్నటి, పన్నుపడు, పున్నెము, విన్నుచూలి, వెన్నుదన్ను.

ప : సుప్పాణి, కప్పురము, నాగపసాని.

బ : కబ్బాయి, నిబ్బద్ది.

మ : గుమ్మితి, గుమ్మడు, చెమ్మట, చెమ్మరించు, డమ్మారము, తమ్మటము తమ్ములము, తిమ్మిరి, తుమ్మికి, నెమ్మిలి, బొమ్మముడి, బొమ్మికము.

య : గయ్యాళి, గయ్యాళము, పయ్యట(ంట), పయ్యర, వయ్యాళి.

ఱ : కిఱ్ఱుకట్లు, కిఱ్ఱుచెప్పు, గొఱ్ఱియ, జెఱ్ఱిపోతు, నెఱ్ఱియ, పుఱ్ఱియ, బుఱ్ఱటకొమ్ము, బొఱ్ఱియ.

ల : దొరగల్లువడు, తెల్లనాకు, తెల్లవాఱు, తల్లక్రిందు, తల్లకెడవు, పుల్లిరుసు, పొల్లువడు, మల్లారము, ముల్లుచింత, మొల్లాము, మోకతిల్లంబడు, వల్లెవాటు, వెల్లివిరియు, కొల్లారము, చెల్లియలు, చల్లాడము.

వ : కువ్వాడము, చివ్వంగి, జవ్వాది (జి), తవ్విద, త్రువ్వకోల, దివ్వటీ, నివ్వాళి(క), నివ్వరి, పవ్వడి(ళి)ంచు, పువ్వుంబోడి, సవ్వడి, సివ్వంగి, సువ్వాల,

స : కస్సెము, దిస్సమొల.

ళ : కుళ్ళాయి, వాగళ్లము.

II (ఈ) II. పదాంతహల్లు ద్విత్వవికల్పము.

క : గిటుక్కు, చిటుక్కు, పొటుక్కు, బుటుక్కు, నుక్కు, పాలిక్కి,

గ : దిగ్గు, బిగ్గ.

ట : కట్టా, చికట్టి, చిట్టి, నిట్టు, పొట్టి, లొట్ట, లొట్టపిట్ట.

డ : బిడ్డ, రెడ్డి, రడ్డి.

త : తాయెత్తు, రావుత్తు.

ద : పెద్ద.

న : కన్ను, కొన్ని, చిన్న, చిన్ని, దున్ను, పాకెన్న, పిన్న, పొన్న, బసవన్న, మున్ను, విన్ను, వెన్ను, సన్నె.

మ : కుమ్మి, కొమ్మ, చుమ్మ(మి), దుమ్ము, దోదుమ్మి, బొమ్మి.

య : నుయ్యి, నెయ్యి, పొయ్యి, రొయ్యి, లోచెయ్యి.

ఱ : కొఱ్ఱు, గొఱ్ఱె, చిఱ్ఱి, జిఱ్ఱు, జెఱ్ఱి, తొఱ్ఱి, తొడుగఱ్ఱ, నెఱ్ఱె, పొట్ట కఱ్ఱ, ముఱ్ఱు, మొఱ్ఱి.

ల : '-ల్లు' అంతమందుగల ధాతువులు:—చిప్పిల్లు, జొత్తిల్లు, దూపిల్లు మొదలైనవి. నల్ల, నాగవల్లి, తల్లి, పల్లు, పుల్ల, విల్లు, కల్లు, తొల్లి, జాబిల్లి.

వ : కువ్వ, త్రువ్వ, దివ్వె, దువ్వ, నువ్వ, పువ్వు, నువ్వ.

స : దినన్సు.

శ : కుళ్లా.

ఒకప్పుడు పదమందలి యనేక వర్ణములు లోపించుటయుఁ గలదు: విజయంచేయు (విచ్చేయు).

ఈ క్రింది శబ్దములలో నాయూహల్లు లాగమముగా వచ్చినవి. ఆ యాగమత్వము తెనుఁగున నాయా శబ్దములకుఁ గల రూపాంతరములను బట్టియు నితర ద్రావిడ భాషలలో వానికి సంబంధించిన శబ్దములను బట్టియు నిర్ణయింపఁ బడినది. కుండలీకరించిన శబ్దములు రూపాంతరములు.

III. (i) హలాగమము పదాదిని.

క: కోదండము (తుళు. ఓదండం) ; కుఱు (ఉఱు) ; కూడు, కూరు (తమిళము. ఊట్టు, తెనుఁగు. ఉట్టు, ఊరు); కురియు (ఉరియు) ; క(అ) అవు, కప్పము (తమిళము. అప్పం) ; కెడవు (తమిళము. ఎళవు) ; క(అ)దలు, క(అ) సివాఱు (ఎవ్వాని, కసివాఱుగా నేగునట్టి బయలు - మనుచ ; లక్ష్మీనారాయణీయములో ఈపదము 'కసివాఱు' అనియు, శ. ర. లో వాఱు' అనియు నున్నది).

చ: చ(అ)ందము ; చల్లడము (కన్నడము. అళ్ల) ; చెట్టు (తమిళము. చెడి, ఎడి); చు (ఉ) లకన ; చూడు(తమిళము. ఊఱు, కోయభాష. ఊడు) ; చి(ఇ)వురు ; చెరువు (ఏరు) ; చెఱకు (తమిళము. ఎరు + ఇక్కు) ; చీమ (తమిళము. ఎఱుంబు).

త: తనుక (కన్నడము. ఆనుక) ; తాఁబేలు (తమిళము. ఆమెయ్) . తోగు(తెలుఁగు. ఉమగు, తమిళము. తోయ్) ; తీసికొను (కన్నడము; ఈసికొళ్లు) ; తే, తీ (కన్న.° ఈ) ; తు (ఉ) లుకు ; తరి (తమిళము. అరి) ; తూ (ఊ)టు ; తన్ను (అన్ను, ఆను) ; తఱు (గు) (అఱు) ; తెలి (ఎఱి, తమిళము. అఱి) ; తూ (ఊ)ఁగు ; తడికి(అడ్డు) ; తెగులు (ఎగులు, ఎగ్గు) ; తొడవు (కన్న. ఒడవు) ; తూ (దూ) ఁటు (ఊఁటు) ; తోడేలు (తమిళము. ఓడేల్) ; తోసాయి (తమి. ఓనాయి).

న: నీ (ఈ) రెండ ; నీ(ఈ)రు; నీ (ఈ) రుల్లి ; న (అ) ర్మిలి ; నె(అ) ఱ ; ని (ఇ) ట్టలము ; నె (ఎ) గయు ; నెగులు (ఎగులు, ఎగ్గు) ; నేరు (తమి. ఎఱు) ; న (ఉ) చ్చు ; నాణె (ఁడె) ము (కన్న. ఆణె) ; న (అ) లుగుడు ; నా (ఆ)లి ; నీ (ఈ) ల్గు, ను (ఉ) లి ; ను (ఉ) సి ; నుడి (ఉలియు).

ప: పొ (ఒ) ందు ; పొ (ఒ) త్తు (తమి. ఒట్టి) ; పాఱ (కన్న. ఆరె) ; పి (ఇ) త్తడి ; ప (అ, హా) దను ; పొ (ఒ) ప్పెము ; పొ (దొ) ర్లు

(ఊరులు) ; పు (ఉ) లుము ; పె (ఎ) నయు = నేయు ; పె (ఎ) ఢఁబాసి ; ప (అ) గలు ; ప (అ) నరు, పొ (ఒ) లయు = నలచు (సంప్రసారణము) ; పె (ఎ) డ.

మ: మచ్చిక, చూ. అచ్చిక (కన్న. అచ్చరి) ; మ (అ) డఁతి ; మొనగు (అనుకు) ; మొరట (కన్న. ఉరుట, ఒరట) ; మడుగు (తమి. అటుక్కు) ; మాటి మాటికి (తమి. అడిక్కడి); మడమ(అడుగు); మూ(ఊ)పురము; మూ(ఊ)రుకొను ; మ(అ)డఁగు ; మ(అ)డుఁగు ; మ(అ)కులు; మూ(ఊ)రుకొను ; మో(ఓ)రపాక.

ల: లొట్టి (ఒంటె).

వ: వానకాళ్లు (కన్న. ఆనెకల్) ; వింగడ (కన్న. ఇంగడ) ; వ (అ) రిగెలు ; వ్రేలాడు (కన్న. ఏలాడు) ; వంగు (కన్న. ఒంగు) ; వంతు (కన్న. ఒంతు) ; వదరు (కన్న. ఒదరు) ; వాడ (కన్న. ఓడ) ; వండు (కన్న. అడు) ; వరి (తమి. *అరిసి) ; వంటిల్లు (తమి. అటిల్) ; వే(ఏ)ర్పడు.

స: నేగి (ఎగ్గు).

పైఁ జూపిన శబ్దములలోఁ గొన్ని హల్లోపమున కుదాహరణములుగఁ గూడ వ్రాయఁబడినవి. అట్టి వానిలో హల్లోప హలాగమములలో నేది కలి గెనో యింకను విచారింప వలసి యున్నది.

III. ii. హలాగమము, పదమధ్యమున:

క: నడి (కి) రేయి, పితలాట (క) ము, బటా (క) బయలు, చిటి (కెన) వ్రేలు.

గ: నూ (గు) దోస ; పదు (గు) ంద్రు ; నా (గ) పసాని ; తొప్ప (గ) దోగు ; దడియ (గ) బడు ; పోను (గు) పడు ; రవాలు (రవగాలు) ; వడ్ర(ంగ)ము ; వే(గు)ఁబోక.

ట: పిన్న (ట) నాఁడు.

డ: ములు (ండ్ల) పంది ; మొగు (డు) చు ; వె (డ) లుపు ; పదు గురు (ండ్రు); పలుగురు (ండ్రు) ;

ద: వే(ద)డము.

న: దివ్వె (న) కోల ; త్రే (ను) చు ; జుత్తు (న)*వ్రేలు ; విట లాట (న) ము. గంగ (న) మ్మ.

ప: వాచరము (వాచారపము) ; చిదుర (ప) లు.

మ: దీ (మ)ము ; పెడ (మో) ము ; జొాట (మ) న వ్రేలు ; చెలి(మి) క త్తె.

య: దూ (యు) ముడి.

ర: ప్రే (రే) చు ; కుములు (కుమారిలు) ; చంద (ందుర) మామ ; గంగె (ంగిరె) ద్దు.

ల: ఫౌజు (లు) తీరు ; ముద్దు(ల) గుమ్మ ; మొక్క(లు)పోవు ; వె (ల) లుచు ; చతుకు (కిల) పడు, నిబద్ది (ద్దలి) ంచు ; తటా (లు) న ; గరుటా (ల) మంతుఁడు, చేరు (ల) కోల.

వ: నెల (వు) కొను ; నిక్క (క్కువ) ము ; నిల (లువ)ఁబడు ; మాద (వ) శము ; వట్రు (ట్రువ) సుడి ; కా(వు)త ; వార (రువ) ము.

స: పెడ (సర) కట్టె ; పొల (సు) దిండి ; సెల(సు)విల్లు.

III. iii. హలాగమము: పదాంతమున.

క: నడవడి(క) ; దూది (క) ; దప్పి (క) ; బరాబరి (క) బుట్టి (క); కుత్తు (క) ; చిరి (క).

గ: బుడ్డి (గ).

జ: నరగ (జము).

డ: ప్రోడ (ఁడు) ; వరవు (డు) ; గెలివి (డి).

త: లే (త) ; తుట్టు (తుఱుతు).

న: తా (ను) ; కుంద (కుందెన).

ప: పెరరే (పు).

మ: తరకసా (సము) ; నవరణ (ము).

య: నెలఱా (యి) ; నడిరే (యి) ; దురా (యి) ; తురా (యి) ; దండచే (యి) ; మూలఝా (యి) ; మొసలివా (యి) ; రో (యి); హుమా (యి) ; కుల్లా (యి) ; కూ (యి).

ర: తుత్తి (రి) ; బలా (ర) ; బాపు (రే) ; వంక (ర) ; గీవు (రు) ; చత్త (రి).

ల: ప్రబ్బ (లి) ; చంక (ంకిలి).

వ: కొద (వ).

వు: తెట్టు(వు), కన్నడ(వు), సీతు(వు),కందు(వు), బంగరు(వు), అత్తరు(వు),చిత్తరు(వు), కొటారు (కొట్టరువు), సాలు(వు), రుమాలు(వు),బాతు(వు).

ము-అము: క: వరాటిక (-టకము); తూకు(-కము); బొమిడిక(ము); నమ్మిక (నమ్మకము).

గ: సెగ్గు(-గ్గము); లడ్డిగ(ము); పడిగ(ము).

చ: పటాపంచ(ము); వంచ(ము); మడిపంచ(ము).

ట: చరలాట(ము); సయ్యాట(ము); లంపట(ము); మొగమోట(ము). మరాట(ము); పేట(ము); పోరాట(ము); పెనగులాట(ము); పుయిలోట(ము). పల్లట(ము); త్రొక్కట(ము); నీరాట(ము); తొక్కట(ము).

డ: కరడు(డము); మోమోడు(-టము); తుండె(ము).

ణ: దోరణ(ము); పేరణి(-ణము); తారకాణ(ము).

త: గత్త(ము).

ద: నిద్దా(-ద్దము).

న: నెట్టన(ము); మోదెన(ము); జతను(-నము).

ప: తప్పు(-ప్పిదము); లెప్ప(ము).

బ: గాబ(ము); గారాబు(-బము).

య: మటుమాయ(ము); విడియ(ము); తాయి(-యము).

ర: వింజామర(ము); నిట్ర(ము); వీసర(ము); గంబుర(ము); బన్నసర(ము); పసారు(-రము).

వ: వల్వ(ము); చట్టివ(ము); చరవ(ము); తట్టువ(ము).

స: మందస(ము).

శ: మాదావళి(-శము); పాళా(-శము); దువాళి(-శము).

ఱ: తత్తఱ(ము).

III. IV. హల్లుల పరివర్తనము.

గ-య: పదమధ్యమున: మొగు(యు)లు; మొగి(యి)లు; ఊడిగ(య)ము; కాగి(యి)దము; ఓగి(యి)రము; వాగి(యి)ంచు; వేగి(యి)ంచు.

పదాంతమున: తళిగ(య).

గ-వ: పదమధ్యమున: చిరుగ(వ)డము; చగు(వు)డు; చిగు(వు)రు; జగి(వి)లి; జేగు(వు)రు; జేగు(వు)ఱించు; జిగు(వు)రు; తగు(వు)లు(చు); తిగు(వు)చు; తిగి (వి) యు; తెగి (వి) యు; తగ (వ) రను; తెగ (వ) డు; తొగ (వ) ర; తొగ(వ)రి; తొగ(వ)రు; తెగు(వు)లు; త్రాగు(వు)డు; నెగ(వ)డు; నెగ(వ)యు; నగ(వ)రు; నిగు(వు)డు; నలుగు(వు)రు; నాగు(వు)రు; నిగు(వు)ఱు; పరుగి(వి)డు;

పరుగె(వె)త్తు; పన్నిరుగు(వు)రు; పాగ(వ)గా(వా)లు; పొగ(వ)డ; పొగ(వ)డు; పొగ(వ)యు; పగు(వు)లు; ప్రగ(వ)డ; పగి(వి)ది; పగ(వ)తుఁడు; పగ(వ)డము; బుజ్జగ(వ)ము; బగి(వి)ని; బందుగు(వు)డు; ఇరుగు(వు)రు; ము(మూ)గు(వు)రు; ఏగు(వు)రు; ఆర్గు(ర్వు)రు; ఏడ్గు(డ్వు)రు; పలుగు(వు)రు; బిగి(వి)యు; మేళగి(వి)ంచు; మొగు(వు)డు; మిగు(వు)లు, మీఁగ(వ)డ; ముగ్గు(వ్వు)రు; రేగ(వ)డి; రగు(వు)లు; వేగు(వు)రు; త్రేగు(వు)డు; సగ(వ)ము.

పదాంతమున: కడుగు, కరుగు, కలుగు, చిరుగు, చెలగు, జిలుగు, తీగ, తొగ, తెగ, తగు, తొడుగు, తొఱఁగు, తలగు, త్రాగు, దుగ, దొసగు, దండుగు, దిగు, నిసుగు, నుడుగు, నూగు, నుడుగు, నురుగు, నాలుగు, పరుగు, పురుగు, పుట్టుగు, పెరుగు, పేగు, పొసగు, పొగ, పేౘగు, ప్రోగు, పదుగు, పండుగ(వ), పండుగు(వు); బొండుగ, బొట్టుగు, బూరుగు, బడుగు; మూఁగ, ముదుగు, మెదుగు, మెసగు, మేగు, మునుఁగు, మ్రేగు, మ్రోగు, మోదుగు, మొఱుఁగు, మనుగు, రాగి, లోగు, వాలుగ, విసుగు, వేసఁగి, సలుగు, సెలగు.

జ-స : పదాంతమున : తరాజు (త్రాసు).

జ - ద : పదాదిని : జ(ద)ల్లు, జి(ది)న్న ; జు(దు)ట్టువు ; జే(దే)ంద్ర.
పదమధ్యమున : వెరో(జ)దనము, బారి(జ)దము.
పదాంతమున : బూజు(దు), పిడుజు(దు), కైజు(దు).

జ - వ : విరజా(వా)ది.

డ - ణ : పదమధ్యమున: గొడ(ణ)గు, కొడు(ణు)గురు, కంకడా(ణా)యి, కడు(ణు)దురు, కడ(ణ)ఁక, తగడ(ణ)ము, వెడ(ణ)ఁద, జోడ(ణ)ఁగి, వెడ(ణ)క, పొడ(ణ)క, పోఁడి(ణి)మి, పురడి(ణి)ంచు,పుడి(ణి)కిళ్లు, కడ(ణ)ఁగు,నాతె(ణె)ము, పుడి(ణి)కిరించు, బెడ(ణ)కు, మిడు(ణు)కు, మిడు(ణు)ఁగురు, ముట్టడ(ణ)ము, వడ(ణ)ఁకు, మడు(ణు)ఁగు, పడ(ణ)కు, జుడు(ణు)ఁగు, కొడి(ణి)దిలి.

పదాంతమున : పిల్లాడి(ణి), పోఁడి(ణి) తాగాడి(ణి).

డ - న : పదమధ్యమున : దాడి(ని)మ్మ.

డ - ల : పదమధ్యమున : పొడు(లు)వ, పొడు(లు)చు, బందడ(ల)ము, వడి(లి)మము, చడి(లి)కి, గబ్బిడా(లా)యి, వేడ(ల)ము, వెడ(ల)లుఁ(చు).

పదాంతమున : ముంగడ(ల).

డ - ళ : పదమధ్యమున : బొందడ(ళ)ము, లాడ(ళ)ము, గొండ్లె(ళ్లె)ము, ...ండ్లి(ళ్లి), వంచాడి(ళి)ంచు, చెడ(ళ)ఁగు, సంబడ(ళ)ము, క్రొత్తడ(ళ)ము, వడ(ళ)ము, జాడి(ళి)ంచు, దద్దడ(ళ)ము, దడ(ళ)ము. కంకడా(ళా)యి.

పదాంతమున : పుత్తడి(ళి), మంజాడి(ళి), నాయకవాడి(ళి), పోవడి(ళి).

ణ - డ : పదాంతమున : పిల్లాణి(డి).

ణ - న : పదాంతమున : దుగ్గాణి(ని).

త - ట : పదాదిని : త(ట)ంగు, త(ట)క్కులాడి, త(ట)ంగువాలు, త(ట)క్కు, తె(టె)ంకాయ, తె(టె)ంకి, తో(టో)పి.

పదమధ్యమున : జుత్త(ట్ట)నవ్రేలు.

పదాంతమున : లొత్త(ట్ట), గుంతి(ంట).

ద - గ : పదాదిని : ది(గి)రిసెన.

ద - జ : పదమధ్యమున : జూద(జ)కాఁడు.

పదాంతమున : గాదె (జె), విరవాడి (విరజాజి), జాది(జి), జాదు(జు).

ద - డ : పదాదిని: డిగనాడు, డయ్యు, డిగ్గియ, డాయు, డీకు, డీ, డీకొను(కోలు), డీలు, డీలుపడు, డగర(ము), డగ్గఱ, డబ్బాటు, డా, డెందము, డొంకెన, డొంగు, డొప్ప, డిగఁద్రావు, డిబ్బికుట్టు, డాగుడుమూఁతలు, డప్పి, డగ్గు, డుయ్యు, డాపు, డాగసమ్రుచ్చులు, డాగు, డేకు, డాగిలిమ్రుచ్చులు, డెప్ప, డెప్పరము, డిగు, డాపురము, డొంగు, డంచు, డక్కు, డక్కొను, డిగఁబడు, డాగురించు, డూయు, డంగు, డబ్బర, డాయి, డిగువ, డొంగ, డగ్గఱు, డాపల, డొల్లు, డాచు, డోకు, డిమ్మరి, డించు, డాకలి, డాకొను, డిగ్గుడు, డించు.

పదాంతమున : గిద్దు (గిడ్డు).

న - ర : పదమధ్యమున : చినురు(రు)గు, పన(ర)ఁటి.

న - ల : పదమధ్యమున : మును(లు)ఁగు.

ప—మ : పదమధ్యమున : సంపె(మ్మె)ట.

పదాంతమున : ఇంపు(మ్ము) ; కప్పు(మ్ము).

ప—వ : పదాంతమున : చప్ప(వ్వ).

బ—మ : పదాదిని : బు

పదమధ్యమున : గుబి(మి)లి, గుబు(ము)రు, ఉబ్బ(మ్మ)లి.

పదాంతమున : గులిబి(మి), రెబ్బ(మ్మ).

ఁబ, ంబ—మ : పదమధ్యమున : తాఁబే(మే)లు, తంబ(మ్మ)ళి (ళి), గుంబ(మ్మ)ము, తొంబ(మ్మ)న్నాలు, సంబా(మ్మా)ళిగలు, సాంబ్రా(మ్రా)ణి, దంబి(మ్మి)డి, గుంబ(మ్మ)టము.

పదాంతమున : రింబ(మ్మ), రెంబ(మ్మ), పంబు(మ్ము).

మ—వ : పదమధ్యమున : రమ(వ)ణ. తటమ(వ)ట, చలిమి(వి)డి, నెమి(వి)లి, తమి(విఁ) దలు.

య—వ : పదమధ్యమున : పయిఁడి(పమిడి), కోయి(వి)ల, బయి(వి)సి, అయి(వి)క, బయి(వి)రిడేగ.

పదాంతమున : లోయ(వ).

ర—ల : పదమధ్యమున : చిరి(లు)క, వడ్రు(డ్లు)ంగి, తర(ల)ము, పోరి మారు(లు)చు, రంగరి(లి)ంచు.

పదాంతమున : పందిరి(లి), పోరి(లి), పిలుకమారు(లు)నుతరా(లా)ం, జరత (జలతారు).

ర—అ : పదాదిని : ర(అ)ంతిల్లు, రో (ఓ)మ్ము, రే (ఏ)కు, రే(ఏ)కు మడఁచు, రె(ఎ)క్క, రె(ఎ)ప్ప, రే(ఏ)పు.

పదమధ్యమున : మారా(ఆ)టము, పరి(ఇ)ము, కారు(ఉ)చు.

పదాంతమున : నివ్వెర(అ), చేరు(ఉ), పలుమరు(ఉ).

ర—ళ : పదమధ్యమున : నేహరము (నేవళము).

అ—**ల** : పదాదిని : ఓ (లో)డ్డు, ఓ (లో)డ్డ.

ల—న : పదమధ్యమున : తెలు(ను)ఁగు; పిలు(ను)ఁగు, గొలు(ను)ఁగు ములు(ని)కోల.

పదాంతమున : తోల(స).

ల—ణ : వెలు(ణు)తురు.

ల—ర : పదమధ్యమున : పాల(ర)డ, కావలి (- విరి) బొట్టు.

ల—ళ : పదమధ్యమున : బల(ళ)కరము, ఎలు(ళు)కు, సులు(ళు)వు, సకలా(ళా)తు, జనులి(ళి)క, తలు(ళు)కు.

పదాంతమున : రవలి(ళి), ఒలా(ళా).

వ—బ ; పదాదిని : వి(బి)ద్దె(ము). వ(బ)దనిక, వీ(బీ)రము.

వ—మ : పదాదిని.

పదమధ్యమున : మావి(మి)డి, నావి(మి)ంట, తివు(ము)రు, సేవ(మ)ంతి.

వ—ప : పదాంతమున : చవ్వ(ప్ప).

వ—య : పదమధ్యమున : కవి(యి)త, అవు (చూ. అయి), పోవు (చూ. పోయి).

స—చే: పదాదిని: సా(చా)తాని, సె(చె)లయు, స(చ)ంవు, స(చ)చ్చు, స(చ)లువు, సా(చా)గు. సా(చా)వు. సీ(చీ)ల, సీ(చీ)లమంద, సొ(చొ)ట్ట, సొ(చొ)లచు, సొ(చొ)లయు, సేవంతి (చేమంతి).

స—జ: పదాదిని: సో(జో)నంగి.

పదమధ్యాంతముల: గసిబిసి (గజిబిజి).

స—య: పదమధ్యమున: దోసి(యి)లి(ంచు).

హ—య: హి(యి) తవు, బహిర్వాసము (బయిరివాసము).

పై వివరించిన హల్లుల పరివర్తనము దేహ ల్లేహల్లుగ మాఱినదో తెలిసికొనుటకు వానివ్యుత్పత్తులను విచారింపవలెను. 'క్వచిద్గకారో వః' అను నాంధ్రశబ్ద చింతామణి సూత్రమునకుఁ గొన్నియెడల గకారము వకారమగుననియే కాక, వకారమును గకారమగునని యర్థము చెప్పవలెను. 'వేసఁగి (వైశాఖ)' మొదలగు శబ్దములలో గకారము వకారమగుచున్నది. పవడము (ప్రవాళ) ఇరువురు, మువ్వురు, నలువురు, ఏవురు, మొదలగు వానిలో వకారము గకారమగుచున్నది. ఇట్లే కొన్నియెడల యకారము గకారముగను గొన్ని యెడల యకారము గకారము నగుచున్నది. ఇతర హల్లుల విషయమునఁ గూడ నిట్లే గ్రహింపవలయును.

IV. తెనుఁగు ధ్వనులకుఁ గలుగు మఱికొన్ని మార్పులు.

(i) సంప్రసారణము.

కొన్ని తెనుఁగు పదముల మొదటనుండు 'ఒ' కారము 'వ' కారమగును.

ఒ(వ)ద్ద, ఒ(వ)డుచు, ఒ(వ)య్యారి, ఒ(వ)ఱలు, ఒ(వ)అగడ్డము, ఒ(వ)దువు, ఒ(వ)గరు, ఒ(వ)ంటు, ఒ(వ)ద్దిక, ఒ(వ)ల్లెవాటు, ఒ(వ)సులు, ఉ(వ)స్తాదు, ఓ(వా)ర, ఓ(వా)మనగుంటలు, ఓమము(వాము), ఒ(వ)డ్డాసి, ఒ(వ)డ్డాణము, ఒ(వ)జ్ఝ(లు), ఒ(వ)ండ.

కొన్ని తెనుఁగు పదములతొలి 'వ' కారము 'ఒ' కారమగును: వ(ఒ)ర వడి(ఒడి), వంకి (ఒరికెము), ఒంజిలి (ధాతువు, వందు).

(ii) అక్షరలోపము, పూర్వాచ్చునకు దీర్ఘము, (Compensatory lengthening).

క: రక్కసి (రాకాసి), కున్న(కూన), కుంకటి(కూఁకటి), కుప్ప(కూప) నము, కొట్టి (కోటి)కాఁడు, కొట్టి(కోటి).

గ: ముంగయి(ంగా) మురారి, గిచ్చు(గీచు), గివ్వు(గీ)రు.

చ: చిబు(వు)(చీ)కు, చిట్ట (చీట)కము.

జ : ముంజెయి (ముంజే), జొగ్గు(జోగు),జొత్తిగ (జోతిగ).

డ : పడవా(డా)లు, కడవ(డా)సము.

త : తిన్ని(తీని)య, తియ్య(తీయ), తువ(తూ)ర, తెమ్మ(తేమ), తొప్పి (తోపి), తుంటి(తూఁటి)కూర, తొయ్య(తోయ)లి.

ద : తెందెప్ప(ందెప)లు, దను(దా)క, దుయ్యు(దూయు), దువా (దో)రము.

న : నివుఱు (నీఱు), నివ్వ(నీవ)రి, నుయ్యి(నూయి), నెయ్యి (నేయి), నెయ్య(నేయ)ము, నొవ్వు(నోవు).

ప : పల్ల(పాల)కీ, పించ(పీఁచ)ము, పికి(పీ)లి, పుంట (పూఁట), పురట, (పూఁట), పెంద(పేఁడ), పెంట(పేఁట), పొంజు(పోఁజు), పియ్యి(పీయి), పిగులు (పీలు).

బ : బొంకి(బోఁకి), బొడ్డ(బోడ)సరము.

మ : మండె(మాడె)ము, మంగు(మాఁగు), మింగ(మీఁగ)డ, ముడ్డి (మూడి), ముగ్గు(మూగు)రు, మెయి(మే)తాలుపు, మొవ్వ(మోవు), మొల (మో)క, మొగు(మో)దుచు, మొగ(మో)ము, మొగ(మో)సాల.

ర : రుదురక్క (రుదురాక), కరవ(రా)టము, రమ (రా)ణ, రెంటె (రేఁటె)ము.

ల : తలయాంపి (తలాఁపి), తలగ(లా)డ, పెందలక (లా)డ, కలయంపి (కలాపి) ; లొంగు (లోఁగు).

వ : వయ్య(వాయ)ము.

శ : కశవ(శా)సము.

ఱ : ఱువ్వు(ఱూవు).

(iii) స్థితి పరివృత్తి (Metathesis).

కొన్నియెడలఁ బదమందలి ధ్వనులు తమస్థానములను మార్చుకొనుచుండును. కుతకుత (తుకతుక), జోనడ (జోడన), చమురు (చరుము), నవ్వులాట (నవ్వుటాల), పిచ్చిలు (చిప్పిల్లు), పులికించు (పుక్కిలించు), వారువము (వావురము), తవర (వతర).

(iv) పరుషములు సరళములగుట (voicing), సరళములు పరుషములగుట (unvoicing).

క: పదాదిని; క(గ)డప ; క్రు(గ్రు)చ్చు, క్ర(గ్ర)ంత, కో(గో)న కోను, కు(గు)న్న.

పదమధ్యమున : కంక(ంగ)టి, తటా(డా)క(గ)ము, సకి(గి)న, సకి(గి)లించు, మొక్క(గ్గ)లము, దాక(గ)లి, మొక(గ)ము, మెక(గ)ము.

పదాంతమున: నమ్మిక(గ), మచ్చిక(గ), వక్కు(గ్గు), సిక(గ), సెక(గ).

చ : పదాదిని : చ(జ)ట్టిప.

పదాంతమున : కొంచు(ంజు), లొచ్చు(జ్జు), కచ్చె(జ్జె).

ట : పదమధ్యమున : గుటు(డు)క్కు, తటు(డు)కున, కోట(డ)రికము, కోటర(డంట్ర)ము, తూట(డ)రి.

పదాంతమున : మనటు(డు).

త : పదమధ్యమున : బ్రతు(దు)కు, నుతు(దు)క, మెతు(దు)కు, వెతు(దు)కు, చితు(దు)కు, గతు(దు)కు, చతి(ది)కిలు.

పదాంతమున : మొత్తు(మోదు), మెత్తు (మేదు). పఱత(ద).

(v) సమాసమున మొదటిపదము తుదియక్షరములును, రెండవపదము మొదటియక్షరములును నొక్కటిగనున్నయెడల నా రెంటిలో నొకటి లోపించును (Haplology).

ఆఁక + కట్టు (ఆఁకట్టు) ; చొప్పు + పఱచు (చొప్పఱచు) ; చూపు + పెట్టు (చూపెట్టు) మోపు + పెట్టు (మోపెట్టు) ; నిలుపు + పోవు (నిలుపోవు) ; అలవు + పడు(అలవడు) ; ఉరువు + పడు(ఉరువడు) ; చొప్పు + పడు (చొప్పడు) ; తనుపు + పడు (తనువడు) ; ఉరువు + పడు (ఉరువడు) ; చొప్పు + పడు (చొప్పడు) ; తనువు + పడు (తనువడు) ; త్రోపు + పడు(త్రోపడు) ; పెనుపు + పడు(పెనుపడు) ; పోపు + పడు (పోపడు) ; ప్రోపు+పడు(ప్రోపడు) ; విడుపు + పడు(విడువడు).

పైవానిలోఁ గొన్నిట 'పడు' ధాతువు 'ప' కారమునకు 'వ' కారాదేశము.

(vi) పదమధ్యహల్లులమీఁది యచ్చులులోపింప, దగ్గఱపడిన హల్లులు సంయుక్తాక్షరములై, యందలి యొకవర్ణము రెండవవర్ణముగామాఱి ద్విత్వాక్షర మేర్పడును: (Assimilation.)

కురుఁజు(గుజ్జు), కొలఁది (కొద్ది), చలిది (చద్ది), చిరిమిడి (చిమ్మిలి), నఱుజు (నజ్జు), నెలకొను (నెక్కొను), పెరిమె (పెమ్మె), పదుక (పక్క),

పితరులు (పితాళ్లు), చెరచెర (చెచ్చెర), పింపిళులు (ళ్లు), పింపిసలు (పింపిళ్లు), ఖిడుచు (విచ్చు), వెడలు (వెళ్లు), మరలు (మళ్లు), మరపు (మప్పు), నగవు (నవ్వు), మునిమనుమ (-డు)-రాలు) (ముమ్మనుమఁడు)-రాలు ; సడలు(సళ్లు),

(vii) సంయుక్తాక్షరములనడుమ నొకయచ్చుచేరుట. దీనికే విప్రకర్షము, లేక వికర్షమని పేరు (Anaptyxis).

ద్వా(దువా)రము, ప్రా వు(పరవు), ప్రువ్వు(పురువు), మాస్టీ(సటీ)ఁడు. ఆత్రము(ఆతరము), ఆళ్వా(ళువా)రు, స్రా వి(సురవి).

ఔ = అవు అగుట విప్రకర్షము వలననే కావచ్చును: తౌ(తవు)సు, ఔ(అవు), కౌ(కవు)ఁగిలి, కౌ(కవు)జు, గౌ(గవు)ండ్లవాఁడు, గౌ(గవు)ను, గౌ(గవు)ద, గౌ(గవు)సెన, చౌ(చవు)లు, చౌ(చవు)రు, చౌ(చవు)తు, చౌ(చవు)తి, చౌ(చవు)తా, చౌ(ఛవు)సాల, చౌ(చవు)సీతి, చౌ(చవు)డోలు, చౌ(చవు)దంతి, జౌజౌవ్వు (జవుజవు), జౌ(జవు)కు, జౌ(జవు)గు.

పైయుదాహరణములలో 'అవు' 'ఔ' గాకూడ మాఱియుండవచ్చును.

(viii) తాలవ్యీకరణము ; కంఠ్యములు తాలవ్యములుగ మాఱుట (Palatalization).

కి(చి)లుకు, గీ(చీ,జీ)ఱు, కంక(ంచ) రగాడిద.

(ix) ఆమ్రేడితము.

అల్లాడు (అల్లల్లాడు, అల్లలనాడు), అల్లిబిల్లి (అల్లికబిల్లిక)

(x) అనునాసికీకరణము. (Nasalization.)

చుకారాంత ధాతువులును, -ల్లు, అంతమందుగల ధాతువులును నొకప్పుడు 'ంచు' అంతములుగ మాఱుచుండును:

చొప్పరచు (రించు), సవరుచు(రించు), తత్తడిల్లు(ంచు), వర్తిల్లు(ంచు); మొదలైనవి.

(xi) పదమధ్యానుస్వారలోపము (Denasalization), పైహల్లునకు ద్విత్వము (Doubling).

క : డంకా(క్క) ; బొంక(క్క)ణము, చంకి(క్కి)లి, ముంగ(క్క)ర, వెంగ(క్క)లి.

గ : ప్రంగ(గ్గ).

చ : కొరకంచు(చ్చు), కంచ(చ్చ)ర(డ)ము.

డ : రొండు(డ్డు)ఁడు ; గుండ(డ్డ).

ద : ఒంది(ద్ది)క.

(xii) ద్విత్వీకరణము (Doubling).

ఒకప్పుడు కారణములేకయే హల్లులకు ద్విత్వము వచ్చును :

వజీరుఁడు (వజ్జీరుఁడు) ; గుజరీ (గుజ్జరీ).

ఊఁత.

ప్రతిభాషయందును పదములలోను వాక్యములలోను ఊఁతయనున దుండును. ఇది యాయాభాషలయం దొక్కొక్క రీతిగ వ్యక్తమగుచుండును, వేదభాషయందు ఉదాత్తానుదాత్తస్వరిత ప్రగ్రహ భేదములతో స్వరము మాఱుచుండును. ఈ వైదికస్వర మొకరీతి యూఁతయే. అది గానమునకు సంబంధించిన యూఁత (Musical accent) యని కొందఱ యభిప్రాయము. ఆస్వరమునందలి భేదము ననుసరించి యర్థభేదమును వ్యాకరణసంబంధములందలి భేదమును గలుగుచుండును. ఛందోబద్ధములగు మంత్రములందట్టి స్వరము లేర్పడినను వైదికవ్యావహారిక భాషయందు వేఱొకరీతి యూఁత యుండియుండును. పూర్వకాలపు ఇండోయూరోపియను భాషలన్నియు స్వరప్రధానములని చెప్పుదురు. కాని, వ్యవహారమున నిట్టి స్వరముండెనని చెప్పవీలులేదు.

ఇట్లే భారతీయార్యభాషలయందు ఛందోబద్ధమగుభాషయందు గానము ప్రధానముగను, సాధారణ వ్యావహారిక భాషాపదములయందును, వాక్యములందును గొన్ని యక్షరములమీఁదను పదములమీఁదనుగల యూఁత ప్రధానముగను నుండుటను గమనింపవచ్చును.

ఆంగ్ల భాషయందున్న యూఁతవంటిది భారతీయభాషలయందు లేదని కొందఱందురుగాని యా యభిప్రాయము సరికాదు. ఆ యూఁతయందలి మార్పుల ననుసరించియే యర్థభేదములును, శబ్దరూపములందలి మార్పులును గలుగుచుండును.

ద్రావిడ భాషలలోఁ గూడ పదములపై నొకవిధమైన యూఁత గలదు. తెనుఁగునందుగల యీయూఁతనుగూర్చి యిచటఁ గొంతవిచారింప వలసియున్నది. ద్రావిడ భాషలలో పదముల తొలియక్షరముపై నెప్పుడును నూఁతయుండునని కాల్డువెల్లు నభిప్రాయము. ఊఁతయున్న యక్షరము స్వరూపము సాధారణముగ మాఱదు; ఊఁత లేనిధ్వను లనేకపరివర్తనము లకు లోనై యొకప్పుడు లోపించుచుండును. అవి లోపించునప్పుడు సాధారణ

ముగ పూర్వాచ్చునకు దీర్ఘము వచ్చుచుండును. ఇంతకుముందు వివరించిన యాంధ్రధ్వనులయందలి మార్పుల కీయూఁత యుండుటయుఁ బోవుటయు నే ప్రధానకారణముగనున్నది. ఒక్కయుదాహరణము చాలును.

'ముఖమ్' అను సంస్కృత పదములో 'ఖ'పై నూఁతయున్నది. మొదటి యక్షరముపై లేదు. కావున దేశభాషలందు 'ము'లో 'ఉ'త్వము 'ఒ' త్వముగా మాఱినది. కాని, యీలోఁగా నూఁత మొదటి యక్షరము మీఁదికి వచ్చినది; అప్పుడు 'ఖ' మీఁది యూఁత తొలఁగుటచే 'ఖ' కారము 'హ' కారముగా మాఱుటయో, వకారమగుటయో, లేక లోపించుటయోకలిగినది. అందుచేత 'మొహమ్, మొవమ్, మొఅమ్' అనురూపము లేర్పడినవి. తెనుఁగున నేఁటివ్యవహారమునందు 'మొహం', 'మొవం' అను నుచ్చారణము వినఁబడుచున్నది. ప్రాకృతమునందును బూర్వకాలపు ఆంధ్రమునందును 'మొఅం' అను నుచ్చారణముండెను. 'అ' కారము కూడ లోపింపఁగాఁ బూర్వాచ్చునకు దీర్ఘముగలిగి 'మోము' అనురూపమేర్పడినది. 'వలవదు, వలాదు, వలదు, వద్దు' అను రూపము లీయూఁత స్థానమునందలి మార్పుల వలన నే కలిగినవి. 'నేవస్తా' 'ఒచ్చును' 'అందాఁకా' 'మొక్క' మొదలయిన రూపము లీయూఁతకు భ్రంశము కలుగుటవలన నే యేర్పడినవి.

రెండుపదములు ప్రత్యేకముగా నున్నప్పుడు వాని తొలియక్షరములపై నూఁతయున్నను, నవి సమసించినప్పుడు మొదటి పదము మొదటి యక్షరముపై నూఁత ప్రధానమును, రెండవపదము మొదటి యక్షరముపై నూఁత యప్రధానము నగుచుండును. కావుననే ద్వంద్వసమాసమునందు పరుషములకు గ స డ ద వా దేశము కలుగుట సంభవించెను.

పద్యములలో శ్లేషకల్పనముఁ జేయవలసి వచ్చినపుడును నర్థవైచిత్రిని జూపనెంచినప్పుడును కవు లీయూఁత ప్రాధాన్యమును బాగుగ గ్రహించి యున్నారు. ఈ క్రింది పద్యములో [1]అనునది ప్రధానమైన ఊఁతకును, [2]అనునది అప్రధానమైన ఊఁతకును, [0]అనునది యూఁత లేనందుకును గుఱుతులుగానుంచి రామాయణ భారతార్థములను తెలియఁజేయ వచ్చును.

రామాయణార్థము.

[1]ఎందు [1]వేఁట [2]రారె [1]యితరు [1]లోమన ను[2] తో
దార [2]సంగమంబుఁ [1]దప్పఁ [2]ద్రోచి
[1]తకట పాండు [2]రాజ[2]యశ [1]మెన్నవై [1]తతి
[2]క్రూర [1]దశరథేశ [1]కులము [2]రోయ.

భారతార్థము.

[1]ఎందు [1]వేఁట [2]రారె[1] యితరు [1]లేమనసుంతో
[1]దార [2]సంగమంబుఁ [1]దప్పఁ [2]ద్రోచి
[1]తకట [1]పాండు [2]రాజ [1]యశ [2]మెన్నవై [1]తతి.
[2]క్రూర దంశర [1]ఖేశ [2]కులము [1]రోయ.

అర్థచిత్రము నీ యూఁతమూలముగాఁ గలిగించిన వారిలోఁ జేమకూర వేంకటకవి ముఖ్యుఁడు. పై గుఱుతులనుంచి యీ క్రింది విజయవిలాసములోని పద్యము నర్థమును స్పష్టము చేయవచ్చును.

[1]అర [2]చందమామం నేలిన
[1]దార [2]గా [1]నొన్నుదురు [2]నె[1]న్నుదురు [1]బిత్తరికిన్.
[1]బరువంపు [2]మొల్ల మొగ్గల
[1]దారగాఁ [1]బలుకుదురు [2]బలు [1]కుదురు [2]జవ్వనికిన్.

ఇట్లే 'రెండెడ్లబండ్లు తీసుకరా' అనువాక్యమును [1]రెండెడ్ల [1]బండ్లు [1]తీసుక[2]రా అని పలికినప్పుడు ఒంటెద్దు బండ్లను తీసుకొని రమ్మనుట యుద్దేశము కాదనియు, [2]రెం[1]డెడ్ల [2]బండ్లను [1]తీసుకరా అన్నప్పుడు మహిషములు పూన్చిన బండ్లను దీసికొని రమ్మనుట యుద్దేశము కాదనియు స్పష్టపడును.

పదములలోని యక్షరములమీఁది యూఁత యర్థగ్రహణమున నెట్లు ముఖ్యమో, వాక్యములలోని పదములమీఁది యూఁతయు నంతముఖ్యమైనదే. [1]దానిమాటకేమి, [1]దీనిమాట చెప్పు; [1]మగవాళ్లమాటకేమి, [1]ఆడవాళ్లమాట చూడండి; [1]దీనివల్ల[2] ప్రయోజనము లేదు, [1]ముప్పు కూడాను; [1]అక్క[2]డ దయిందా? [1]ఇక్కడచూడు. ఈ రీతిగా నెన్నెన్నొ యుదాహరణముల నూహించుకొనవచ్చును.

పద్యముల నడక యూఁతను బాటించుటవలన శ్రుతిసుభగత్వమును లాలిత్యమును నెట్లుకలుగునో తెలిసికొనుటకు "తెలుఁగు" పత్రికలో, గిడుగు సీతాపతిగారు మొదటి సంపుటము 5, 6 సంచికలలో (1920 సం॥ రము జనవరి ఫిబ్రవరి నెలలు) వ్రాసిన "ఛందోరహస్యదర్పణము" అను వ్యాసమును జదువలెను.

స్వరము.

మన ముచ్చరించు ధ్వనులన్నియు నెగుడుదిగుడులులేక యెన్నఁడు నొక్కటే తీరున నుండవు. అవి యొకదానితరువాత నొకటిగఁ జైకిపోవుచుఁ

గ్రిందికి దిగుచు, నొక్కవరుస నడచుచు నలలయాకారము నొందియుండును. ఈ యెగుడు దిగుడులలోని భేదమువలననే భాష శ్రుతి కింపుగానుండును. రోఁకటిపాటవలె నొక్కటే విధమునఁ జదువుటవలనను మాట్లాడుటవలనను శీఘ్రముగ విను వారికి విసుగు గలుగును. ఉచ్చరితములైన ధ్వనులలోని యీ యెగుడు దిగుడులకే యుదాత్తానుదాత్త స్వరిత సంజ్ఞలను సంస్కృత వైయాకరణులు పెట్టియుండిరి. "ఉచ్చైరుదాత్తః", "నీచైరనుదాత్తః", "సమాహారః స్వరితః", "తస్యాదిత ఉదాత్త మర్ధహ్రస్వమ్" అని పాణిని వీనిని నిర్వచించినాఁడు.

ఈ స్వర మన్నిభాషలయందును నర్థభేదమును గల్గించుటయందు చాల ప్రాముఖ్యమును వహించి యుండును. కాని, దానిని సరిగబోధపడునట్లు వ్రాఁతలో నిరూపించుటకు సాధనసామగ్రి లేకపోవుటచేతఁ గాఁబోలు వ్యాకరణములలో నీవిషయమును గూర్చి యంతగా ముచ్చటించుటకు వీలులేక పోయినది.

తెనుఁగువ్యవహారమున నీ స్వరభేదముచే నెన్నియేని నర్థభేదములు కలుగుచున్నవి. వ్యవహారమునఁ జాలభాగ మచ్చుల నుదాత్తానుదాత్త స్వరిత భేదములతోడను, అనునాసికానను నాసిక భేదములతోడను నుచ్చరించుట చేతనే జరగి పోవుచుండును. స్వరభేదముచే నర్థభేదము గలుగుటకుఁ గొన్ని యుదాహరణముల నిచ్చినఁ జాలును.

ఆఁ = సరే

ఆఁ = ఆలాగా?

ఆఁ = ఏమిచెప్పినావు?

ఆఁ = నీవుచెప్పినది నమ్మదగినదిగాలేదు.

ఆఁ = భద్రము! జాగ్రత్త!

ఆఁ = ఆయాసమును తెలుపును.

ఆఁ = చాలులే, చాలాచెప్ప వచ్చినావు.

ఆఁ = అట్లాగేమి?

ఆఁ = వింటున్నాను, చెప్పు.

ఈ రీతిగా నెన్నోవికారములను బొంది యచ్చులన్నియుఁ గావలసిన యర్థములను దెలుపు చుండును.

ప్రశ్న, ఆశ్చర్య, సందేహ, సంతాపాది విషయములన్నియు భాషయందు స్వరభేదముచేతనే కలుగునుగాని వ్యాకరణములందీభేదములను నిరూ

పించుటకు సాధ్యము కాకపోయినది. శిక్షాగ్రంథములందు సంస్కృతము నందలి యీ భేదమును బూర్వులు గొంతవఱకు నిరూపించియుండిరి. నవీన పాశ్చాత్యభాషలనుగూర్చి యీ విషయమున విద్వాంసులు నేఁడెక్కువగఁ గృషిచేయుచున్నారు.

ఆంధ్రధ్వనులు - వాని యుచ్చారణము.

1. తత్సమధ్వనులు.

*తత్సమ, తద్భవ, దేశ్యసంజ్ఞలచే వ్యవహరింపఁబడు శబ్దజాలమంతటిని గలిగియుండుటచే నాంధ్రభాషయం దాయా వర్గములందుగల ధ్వనులన్నియు నున్నవని చెప్పవలెను. ఆంధ్రధ్వనుల యుచ్చారణము సంస్కృతధ్వనుల యుచ్చారణమునే పోలియుండుననునూహచే, నాంధ్రధ్వనుల స్వరూపమును వర్ణించునప్పుడు సంస్కృత పరిభాషనే వైయాకరణము లుపయోగించు చున్నారు. కాని, సంస్కృతధ్వనులకు సంస్కృత వైయాకరణులుచేసిన స్థాన ప్రయత్నాది వివేకము నాంధ్రవైయాకరణు లాంధ్రధ్వనుల కింతవఱకును వివరించి యుండలేదు. సిద్ధాంతకౌముదియం దాయా సంస్కృత ధ్వనుల యుచ్చారణ మీక్రింది విధముగ వివరింపఁ బడియున్నది.

1. అచ్చులు, తద్భేదములు.

అ, ఇ, ఉ, ఋ, ఌ, ఏ, ఐ, ఓ, ఔ అనున వచ్చులు. వీనిలో అ, ఇ, ఉ, ఋ, అను నొక్కొక్కటియు హ్రస్వ, దీర్ఘ, ప్లుతభేదములచే మూఁడువిధములు గను, ఈ యొక్కొక్కభేదము ఉదాత్త, అనుదాత్త, స్వరితభేదములచే మూఁడువిధము లగుటచే, (3×3) తొమ్మిదిభేదములుగను, ఈ యుపభేదములు మఱల అనునాసిక, అననునాసిక భేదములచే (9×2) పదునెనిమిది భేదములు గను వివరింపఁబడినవి. ఌ-కారమునకు దీర్ఘము లేకుండుటచే నది హ్రస్వ, ప్లుత (2) × ఉదాత్త, అనుదాత్త, స్వరిత (3) × అనునాసిక, అననునాసిక (2) భేదములచే పండ్రెండువిధము లగుచున్నది. ఏ, ఐ, ఓ, ఔ, లకు హ్రస్వరూపము లేకుండుటచే నవియు (2×3×2) పండ్రెండు భేదములుగ నుండును. పై భేదముల నిట్లు ప్రస్తారముచేసి చూపవచ్చును.

అ, ఇ, ఉ, ఋ.

1.	హ్రస్వ,	ఉదాత్త,	అనునాసిక	ఈ యాఱుభేదములును ఏ, ఐ, ఓ, ఔ, లకు లేవు.
2.	హ్రస్వ,	అనుదాత్త,	అనునాసిక	
3.	హ్రస్వ,	స్వరిత,	అనునాసిక	
4.	హ్రస్వ,	ఉదాత్త,	అననునాసిక	
5.	హ్రస్వ,	అనుదాత్త,	అననునాసిక	
6.	హ్రస్వ,	స్వరిత,	అననునాసిక	
7.	దీర్ఘ,	ఉదాత్త,	అనునాసిక	ఈ యాఱుభేదములును ఌ-కారమునకు లేవు.
8.	దీర్ఘ,	అనుదాత్త,	అనునాసిక	
9.	దీర్ఘ,	స్వరిత,	అనునాసిక	
10.	దీర్ఘ,	ఉదాత్త,	అననునాసిక	
11.	దీర్ఘ,	అనుదాత్త,	అననునాసిక	
12.	దీర్ఘ,	స్వరిత,	అననునాసిక	
13.	ప్లుత,	ఉదాత్త,	అనునాసిక	
14.	ప్లుత,	అనుదాత్త,	అనునాసిక	
15.	ప్లుత,	స్వరిత	అనునాసిక	
16.	ప్లుత,	ఉదాత్త,	అననునాసిక	
17.	ప్లుత,	అనుదాత్త,	అననునాసిక	
18.	ప్లుత,	స్వరిత,	అననునాసిక	

'పై వానిలో హ్రస్వమనఁగా నొక్కమాత్రాకాలమున నుచ్చరింపఁబడు ధ్వని. మాత్రయనఁగా కంటి ఱెప్పపాటుకాలము; దీర్ఘమనఁగా రెండు మాత్రలకాలము; ప్లుతమనఁగా మూఁడుమాత్రలకాలము' అని లాక్షణికులు చెప్పుదురు. లక్షణము ప్రకార మావర్ణనము సరియైనను, వ్యవహారమున దీర్ఘమునకు రెండుమాత్రలకంటె నెక్కువకాలమును, ప్లుతమునకు మూఁడుమాత్రలకంటె నెక్కువకాలమును పట్టును. దూరాహ్వాన శంకాశ్చర్యాదులయందు ప్లుతము వినఁబడుచుండును. ఆహ్వానమున దూరమును బట్టియు, శంకాశ్చర్యాదులయం దాభావముల యతిశయమును బట్టియు ప్లుతధ్వనికాలము మాఱుచుండును. కాని ఌ-కారమునకు దీర్ఘమే లేనప్పుడు ప్లుతమెట్లు కలుగునో తెలియరాదు.

ఉదాత్తానుదాత్త స్వరితము లననేమో సరిగ నిర్ణయించి చెప్పుట కష్టము. "ఉచ్చైరుదాత్తః"-బిగ్గరగా పలుకఁబడున దుదాత్తమని యీ సూత్రము నర్థము. అయినను నాగోజీభట్టు దీనికి వివరణముగ "తాల్వాదిషు

స్థానే షూర్ధ్వభాగే నిష్పన్నోఽచ్ ఉదాత్త సంజ్ఞ స్స్యాత్''-అనఁగా తాల్వాదిస్థానములందు పై భాగములందు కలుగు అచ్చు ఉదాత్తమను సంజ్ఞ కలిగియుండును— అని చెప్పినాఁడు. ''తాల్వాదిషు'' అనుదానికి ''కంఠాదిషు'' అని కొందఱు తాత్పర్యమును వ్రాసినారు. కాని, కష్ట మీవిషయమున లేదు; ఆయాస్థానముల యూర్ధ్వభాగము లననేమో యర్థము నిర్ణయించుటలో కష్టము కలుగును. ఇట్లే ''నీచై రనుదాత్తః'' అనుదానికి తగ్గులో పలుకఁబడునదనుదాత్తమని యర్థము చెప్పవలసి యున్నను నాగోజీభట్టు నభిప్రాయము చొప్పున ''తాల్వాదిషు స్థానేష్వధోభాగే నిష్పన్నోఽచ్ అనుదాత్త సంజ్ఞ స్స్యాత్'' అని యర్థము చెప్పవలెను. ''సమాహార స్స్వరితః'' అనుసూత్రమునకు ''ఉదాత్తా నుదాత్తత్వే వర్ణధర్మౌ సమాహ్రియేతే యస్మిన్ సోఽచ్ స్వరిత సంజ్ఞ స్స్యాత్'' అని నాగోజీభట్టు అర్థము చెప్పినాఁడు. ఏధ్వనియందుదాత్తానుదాత్తములను వర్ణధర్మములు రెండును గలసియుండునో అది స్వరితసంజ్ఞ కలదియగునని దీనియర్థము. ఈ ధ్వనిలో ఎంతభాగ ముదాత్తము, ఎంతభాగ మనుదాత్త మను విషయమును నిర్ణయించుటకు ''తస్యాదిత ఉదాత్తమర్ధహ్రస్వమ్'' అను సూత్ర మేర్పడినది. అనఁగా స్వరితసంజ్ఞ గల హ్రస్వాచ్చునందు మొదటి యర్ధమాత్ర ఉదాత్తమును, తక్కిన యర్ధమాత్ర అనుదాత్తమును ; దీర్ఘాచ్చునందు మొదటి యర్ధమాత్ర ఉదాత్తమును, తక్కిన ఒకటిన్నర మాత్రలును అనుదాత్తమును ; ప్లుతాచ్చునందు మొదటి యర్ధమాత్ర ఉదాత్తము, మిగిలిన రెండున్నర మాత్రలును అనుదాత్తమును అని యీ సూత్రము నభిప్రాయము. ఉదాత్తానుదాత్తస్వరిత సంజ్ఞలను గూర్చిన యష్టాధ్యాయీసూత్రములకు నాగోజీభట్టు చేసిన వ్యాఖ్యానము సరికాదని తోఁచుచున్నది. అకారాద్యచ్చుల కుదాత్తాది స్వరములు కలుగునప్పుడు తాల్వాది స్థానములం దూర్ధ్వ నీచభాగముల వలన స్థానభేదము కలుగునని చెప్ప వీలులేదు. ఉచ్చనీచలు ధ్వనికి సంబంధించినవే కాని, స్థానమునకు సంబంధించినవి కావని చెప్పవలెను. కాని, ఈ ఉదాత్తానుదాత్తత్వముల వలనఁ గలిగిన యుచ్చ నీచధ్వనులకును, సాధారణముగ వినఁబడు నుచ్చ నీచధ్వనులకును నేదో భేదమున్నదనియే తోఁచుచున్నది. కాని, యది యెట్టి భేదమో నిర్ణయింప వీలులేదు. ఇంగ్లీషున వైదిక స్వరములకు acute, grave, circumflex అని అందురు. ఈ పదముల యర్థముకూడ స్పష్టము కాదు. ఉదాత్తానుదాత్తస్వరిత సంజ్ఞలు వైదికధ్వనులకు సంబంధించినవియు, ఉచ్చ, నీచ, సంజ్ఞలు సాధారణ వ్యవహార ధ్వనులకు సంబంధించినవియునై యున్నవి. వేదమునకు సంబంధించిన స్వరములు సంస్కృతమునందే లోపించినవని చెప్పుదురు. ప్రాచీన ప్రాకృతములందును నాధునిక ప్రాకృతము

లందును నవి లేకుండుట వింతకాదు. కావున నవి ద్రావిడభాషలయందును లేవు. వీనియందు దాయా యచ్చులు ఉచ్చ, నీచ, సమానధ్వని భేదములచే (high, low, level) లేక ascending, descending, level మూఁడు విధములుగా నుండును.

అచ్చులన్నిటికిని అనునాసికానునాసిక భేదములు వేదమునందు గలవని అష్టాధ్యాయివలనఁ దెలియుచున్నది. కాని, యీ భేదమువలనఁ గలుగు ప్రయోజనమును గూర్చి యెచ్చటను వివరింపఁబడలేదు; ఆ విషయమై పరిశోధనములును జరిగియుండలేదు.

ఉదాత్తమున కక్షరము తలపై నిలువు గీతను, అనుదాత్తమున కక్షరము క్రింద అడ్డుగీతను, స్వరితమున కట్టి గుఱుతును లేకుండఁగను, ప్లుతమున కక్షరము ప్రక్క 3 అంకెనుంచియు, అనునాసికోచ్చారణమున కక్షరము తలపై ँ అను గుఱుతు నుంచియు ప్రస్తరించిన యెడల నీ క్రింది వివిధోచ్చారణములు గల యచ్చు లేర్పడును

1. అ, అ, అ; అ, అ, అ; ఆ, ఆ, ఆ; ఆ, ఆ, ఆ; ఆ 3, ఆ 3, ఆ 3; ఆ3, ఆ3, ఆ3.

2. ఇ, ఇ, ఇ; ఇ, ఇ, ఇ; ఈ, ఈ, ఈ; ఈ, ఈ, ఈ, ఈ3, ఈ3, ఈ3; ఈ3, ఈ3, ఈ3.

3. ఉ, ఉ, ఉ; ఉ, ఉ, ఉ; ఊ, ఊ, ఊ; ఊ, ఊ, ఊ; ఊ3, ఊ3, ఊ3; ఊ3, ఊ3, ఊ3.

4. ఋ, ఋ, ఋ; ఋ, ఋ, ఋ; ౠ, ౠ, ౠ; ౠ, ౠ, ౠ; ౠ3, ౠ3, ౠ3; ౠ3, ౠ3, ౠ3.

5. ఌ, ఌ, ఌ; ఌ, ఌ, ఌ; ౡ3, ౡ3, ౡ3; ౡ3, ౡ3, ౡ3.

6. ఏ, ఏ, ఏ; ఏ, ఏ, ఏ; ఏ3, ఏ3, ఏ3; ఏ3, ఏ3, ఏ3.

7. ఐ, ఐ, ఐ; ఐ, ఐ, ఐ, ఐ3, ఐ3, ఐ3; ఐ3, ఐ3, ఐ3.

8. ఓ, ఓ, ఓ; ఓ, ఓ, ఓ; ఓ3, ఓ3, ఓ3; ఓ3, ఓ3, ఓ3.

9. ఔ, ఔ, ఔ; ఔ, ఔ, ఔ; ఔ3, ఔ3, ఔ3; ఔ3, ఔ3, ఔ3.

ఇట్లు ప్రస్తరితమైన 132 ఉచ్చారణములకును వేదములం దుదాహరణములు కానవచ్చునేమో వేదములోని ధ్వనులను గూర్చి పరిశోధనము చేయువారు తెలుపవలసియున్నది. సంస్కృతమునందు మాత్ర మీ భేదములన్నియు లేవనియే చెప్పవచ్చును. అందు హ్రస్వ దీర్ఘ ప్లుత భేదములు గల అ, ఇ, ఉ, ఋ లును, దీర్ఘ ప్లుతభేదములు గల ఏ, ఐ, ఓ, ఔ లును గానవచ్చును. ఌ-కారమొక్క 'క్లప్' ధాతువునందు తప్ప నితరములందు గానరాదు. దానికి దీర్ఘ ప్లుతోచ్చారణములు లేవు. ఈ యచ్చులన్నిటికిని ఉదాత్తానుదాత్త స్వరితోచ్చారణములు లేవు గాని, ఉచ్చ, నీచ, సమాన స్వరములు గలవు. ప్రయోగములందు, అ, ఉ, లకు మాత్రము అఁ, ఆఁ, ఉఁ, ఊఁ అను ననునాసికోచ్చారణము కానవచ్చును; ఆ యుచ్చారణమైనను అంగీకారాద్యర్థకములగు నేకాక్షర, ద్వ్యక్షరావ్యయములం గొన్నిటియందు మాత్రము, అందును నా యచ్చులు పదాంతగతములైనప్పుడు మాత్రము వినఁబడును.

ప్రాకృతములందు శబ్దముల తుదిని అ, ఇ, ఉ, ల కనునాసిక ధ్వని గలదు. ముఖ్యముగ నిది నపుంసకలింగ బహువచన రూపములందు వినఁబడుచున్నది. ఉదా. వనా ఇఁ = వనాని, మొదలైన ధ్వనులకు ఉచ్చ నీచ సమాన భేదములు ప్రాకృతములందును గలవు. సంస్కృత ప్రాకృత ధ్వనులను గూర్చి తెలిసికొనుటకు మనకుఁ గేవలము గ్రంథములే యాధారము లగుచున్నవి. వ్యవహారమున నింక నెట్టి భేదములుండెనో తెలియదు. ఆధునిక ప్రాకృతములని చెప్పఁబడు హిందూదేశభాషలయందు వ్యవహారమున నచ్చుల యుచ్చారణమున వైవిధ్యమున్నది. గాని, యా భేదములన్నియు వ్రాఁతయందు గానరావు.

ఆంధ్రమునను గ్రాంథికభాషయం దుచ్చారణమునఁగల వివిధభేదములు గుర్తింపఁబడి యుండలేదు. కాని, వ్యవహారమున హ్రస్వ, దీర్ఘ, ప్లుత; ఉచ్చ, నీచ, సమాన; అనునాసికాననునాసికముల భేదములన్నియు వినఁబడును. ఈ భేదముల వలన నర్థభేదమును గలుగుచుండును. అనునాసికాననునాసికోచ్చారణములందు కాలక్రమమున మార్పులు గలిగినవి. ఆ మార్పులు అర్ధానుస్వార ప్రకరణమునఁ గొంతవఱకు వివరింపఁబడి యున్నవి.

హల్లులు.

అచ్చులకు వలె హల్లులకు హ్రస్వ, దీర్ఘ, ప్లుతభేదములను, భారతీయ వైయాకరణులు వివరింపలేదు. ఆధునికైరోపీయలాక్షణికులు హల్లులకును దీర్ఘత్వమును గల్పించియున్నారు. ద్విత్వహల్లులను వారు దీర్ఘ హల్లులుగ భావింతురు. ఈ యభిప్రాయముచొప్పున అక్క, అప్ప, మొదలగు పదము

లందలి కకార పకారాదులు దీర్ఘహల్లులని చెప్పవలయును. అవి దీర్ఘములు గావుననే యాద్విత్వము లోపించునపుడు వాని వెనుకటియచ్చు దీర్ఘమగు చుండును. కేవలహల్లు అర్ధమాత్రాకము. హల్లులకు ప్లుతముండుట యసంభవము. ఉదాత్తాది స్వరసంజ్ఞలును హల్లులకుచెల్లవు. అనునాసిక, అననునాసికభేదము య, ల, వ లకుమాత్రము గలదని సంస్కృత వైయాకరణులు తెలిపినారు. వేదభాషయందును, సంస్కృతమునందును గాకున్నను, ప్రాకృతములందు దక్కిన హల్లులకుఁగూడ ననునాసికత్వ ముండెనేమోయని యూహింపవలసియున్నది. సంస్కృతమందలి ద్విత్వాక్షరములును, సంస్కృతమునుండి సామీప్యాకరణము (assimilation) వలన ప్రాకృతమున నేర్పడిన ద్విత్వాక్షరములందును మొదటిహల్లు కొన్నియెడల ననుస్వారముగ మారుట గలదు. ఉదా. సం. వక్ర=ప్రా. * వక్క, వంక; సం. నగ్న=ప్రా. * నగ్గ, నంగ; మొదలైనవి.

అజ్ఝల్లుల యుత్పత్తి స్థానములు.

సంస్కృత మందలి యాయా ధ్వనుల యుత్పత్తిస్థానములు సిద్ధాంత కౌముదియం దిట్లు వివరింపఁబడి యున్నవి.—

అ, క, ఖ, గ, ఘ, ఙ, హ, ః—కంఠము.

ఇ, చ, ఛ, జ, ఝ, ఞ, య, శ—తాలువు.

ఋ, ట, ఠ, డ, ఢ, ణ, ర, ష—మూర్ధము.

ఌ, త, థ, ద, ధ, న, ల, స—దంతములు.

ఉ, ప, ఫ, బ, భ, మ, ≍ప (ఉపధ్మానీయము) ఓష్ఠములు.

ఞ, మ, ఙ, ణ, న—నాసికకూడ

ఏ, ఐ—కంఠము, తాలువు.

ఓ, ఔ—కంఠము, ఓష్ఠము.

వ—దంతములు, ఓష్ఠము.

≍క (జిహ్వామూలీయము)—జిహ్వామూలము

అనుస్వారము—నాసిక.

పై స్థానవివరణము సంపూర్ణముగ స్వరశాస్త్రము ననుసరించిలేదు. అందుస్థానములతోఁబాటు కొన్నిటియందు కరణములును చేరియున్నవి. ఉపూపధ్మానీయములకు రెండు పెదవులును స్థానములనుట సరికాదు[1]. వానికి పై

---

* రేఫమునకును అనునాసికత్వము కలదు "అనుస్వారయమానాంచ నాసికా స్థానముచ్యతే" అని పాణినీయ శిక్ష.

1. "ఉపోపోపధ్మానోష్ఠే" - అథర్వప్రాతిశాఖ్య. "సిద్ధమేకః సస్థానత్వాత్" అని వార్తికము.

పెదవి స్థానము, క్రింది పెదవి కరణమునగుచున్నవి. ఏ, ఐ, ఓ, ఔ, లకు కంఠముగూడ స్థానమని చెప్పుట యుక్తము కానట్టు తోఁచుచున్నది[1]. ఏ ధ్వని యైనను కంఠద్వారముననే శ్వాసము బయటికి వచ్చుటవలన నేర్పడుటచే, నన్ని ధ్వనులకును కంఠము స్థానమగుచునే యున్నది. వకారమునకు పై దంతములు స్థానము, క్రింది పెదవి కరణము నగుచున్నవి[2]. జిహ్వామూలీయమునకు జిహ్వామూలము కరణము మాత్రమగుచున్నది; దానికి కకారముతోఁబాటు కంఠమే స్థానము. కాని, ప్రాతిశాఖ్యలో "ఋక్కా-జిహ్వామూలే" అని జిహ్వామూలీయమువలెను కవర్గీయ హల్లులకును జిహ్వామూలమే స్థానమని చెప్పఁబడినది.

సిద్ధాంత కౌముదిలో కరణమును గూర్చిన ప్రశంసలేదు. కరణ ప్రకరణము ప్రాతిశాఖ్యలలోను పాణినీయ శిక్షలోను చేర్పఁబడియున్నది. స్థానముతోఁ గరణమునుగూడఁ దెలుపనిచో ధ్వనులయుత్పత్తి బోధపడదు. పైని వివరించిన స్థానములను గూర్చి సాధారణముగ తెనుఁగు వ్యాకరణములందు సరియగు జ్ఞానము లభింపకున్నది. అందు తాలువు, మూర్ధము, అను శబ్దముల యర్థము నెవ్వరును సరిగ గమనించినట్లు తోఁపదు. తాలువనఁగా దౌడయని యర్థముఁ జెప్పుచుందురు. దౌడయనునది నోటికి ప్రక్కగోడ. అది ధ్వనికి స్థానము కాదు. ఈ విషయమును గ్రహించియే యొకరు తాలుశబ్దమున కర్థముఁ జెప్పఁబోయి, యది మూర్ధమనిరి. * తాలువన మూర్ధమైనచో, మూర్ధమేమి కావలెనో! ఈ స్థానములను గూర్చి తెలిసికొనుట కీక్రిందిపటము సహాయకారి కాఁగలదు.



1. ఏకారమునకు తాలువే స్థానము "ఇచశేయాస్తాలౌ" అని ప్రాతిశాఖ్య; ఓకారమున కోష్ఠమే స్థానము "ఉపోపోపధ్మా ఓష్ఠే" అని ప్రాతిశాఖ్య.

2 "వోదంతాగ్రైః" అని ప్రాతిశాఖ్య కరణప్రకరణము. శిక్షలో "దంతోష్ఠ్యోవః" అనియున్నను, దానికి "దంతసన్నికృష్టేఓష్ఠేభవః" అని యర్థము చెప్పుకొన్నన్నారు.

* బ్రహ్మశ్రీ వజ్ఝల చినసీతారామస్వామి శాస్త్రిగారు. "వ్యాససంగ్రహము" అను రావుసాహేబు గిడుగు వేంకటరామమూర్తి పంతులుగారి సప్తతితమ జన్మదినోత్సవ సందర్భమున ప్రకటింపఁబడిన సంచిక. (ప్రకాశకులు: తెలికిచెర్ల వేంకటరత్నము ఎమ్. ఏ., గుంటూరు. వెల. రు 7-8-0.) చూ. "తాలువన దౌడకాదు" అను వ్యాసము.

ఇందు కంఠబిలము, మృదుతాలువు, మూర్ధము, తాలువు, దంతమూలము, మీఁదిదంతము, మీఁది పెదవి, అనునవి స్థానములు. శాస్త్రదృష్టినాలోచించినచో కంఠమునుండి యారంభించిన నోటిపైకప్పు లోపలి తలమంతయు ధ్వనియుత్పత్తికి స్థానమే యగును. కాని, యొకొక్కభాషయందలి ధ్వను లొకొక్క ప్రదేశమునుండి వెలువడుచుండుటచే నాయాభాషలయందలి ధ్వనులలో నీషద్భేదములు గలుగుచుండును. ఒక్కభాషయందే వేర్వేఱు కాలములందు భ్రంశమూలమున స్థానము మాఱుచుండుటచే ధ్వనులును మాఱుచుండును. నాలుకయు, క్రిందిపెదవియు కరణములు. కంఠమునుండి వెలువడు శ్వాసమును వివిధవికారములను బొందిన నాలుక యాయాస్థానములందు సంపూర్ణముగ నిరోధించి వదలుట వలనను, ఆయాస్థానములందు తగిలియుఁ దగులనట్లుండి యొరపిడితో జారనిచ్చుట వలనను, నోటి పైకప్పును స్పృశింపక దానికి వెవ్వేఱు దూరములందు నిలిచి వదలుచుండుటవలనను నాయాధ్వను లుత్పన్నము లగుచుండును. కావున, ధ్వనియుత్పత్తి విషయమున స్థానవివేక మెంతముఖ్యమో, కరణవివేకమును నంతముఖ్యమైనదే.

స్థాన, కరణముల మూలమున నుత్పత్తియగు నాయాధ్వనులను వివరింపకపూర్వము సంస్కృత వైయాకరణులు వివరించిన ప్రయత్నమును గూర్చి కొంత తెలిసికొనవలసియున్నది. సిద్ధాంతకౌముదిప్రకారము ప్రయత్నము ఆభ్యంతరము, బాహ్యము, నని రెండు విధములు. అందాభ్యంతరము మరల (1) స్పృష్ట (2) ఈషత్స్పృష్ట (3) వివృత (4) సంవృత - భేదములచే నాలుగు విధములు ఈ యాభ్యంతర ప్రయత్న భేదముల యర్థమెచ్చటను వివరింపఁబడలేదు. నానికిట్లర్థముఁ జెప్పికొనవలెనేమో. స్పృష్టమనఁగా కరణము స్థానమును సంపూర్ణముగ స్పృశించుట. కాది-మాంత పంచవర్గీయహల్లు లిట్టివి. ఈషత్స్పృష్టము లనఁగాఁ గరణము స్థానముతో స్పృశించియు స్పృశింపనట్లుండుట. అంతస్థములును (య, ర, ల, వ) ఊష్మములు (శ, ష, స, హ) నిట్టివి. కాని, వీనిలో నంతస్థములను మాత్రమే యీషత్స్పృష్టములుగ సిద్ధాంతకౌముది పేర్కొనుచున్నది. శ, ష, స, హ, లను గొంద ఱర్ధస్పృష్టములనుచున్నారు. వీని నుచ్చరించునపుడు గలుగుస్పర్శము సరిగ సగమనిచెప్ప వీలులేకున్నను, య, ర, ల, లకంటె. వీనిస్పర్శ మెక్కువయనియే చెప్పవచ్చును. య, ర, ల, వ, లలోఁగూడ య, ర, ల, లస్పర్శముకంటె, వ-కారస్పర్శ మెక్కువగనే యుండును. కావున, వ - కారమును స్పర్శవిషయమున య, ర, ల, లతోఁ గాక, శ, ష, స, హ, లతోఁ జేర్పవలసియుండును.

ఆభ్యంతర ప్రయత్నమందు వివృత, సంవృత భేదములును గలవని సిద్ధాంతకౌముది తెలుపుచున్నది. ఈ రెండిటికిని స్థానకరణముల స్పర్శముతో నెట్టి సంబంధము నున్నట్లు కానరాదు. 'వివార' మనఁగా 'వెడల్పు'; 'సంవార' మనఁగా 'ఇఱుకు' వీనికే ఇంగ్లీషున Open, close, అనికాని, Broad, narrow అని కాని చెప్పుదురు. శ్వాసము బయటికి వచ్చు కంఠాది మార్గమును వెడల్పు చేయుట 'వివృత' ప్రయత్నమును దానిని ఇఱుకుచేయుట 'సంవృత' ప్రయత్నమును నని చెప్పవలెను. ఈ యర్థము సరియైనదైనచో ఊష్మముల కును స్వరములకును వివృతప్రయత్నమని చెప్పుట సరిపోదు. ఊష్మముల నుచ్చరించునప్పుడు మార్గ మిఱుకుగ నుండుటచే వానికిఁగల ప్రయత్నము సంవృత మనియే చెప్పవలెను. స్వరములలో 'అ' కారమునకు ప్రక్రియాదశయందు వివృతప్రయత్నమనియు, ప్రయోగమునందు సంవృతప్రయత్నమనియు సిద్ధాంతకౌముది తెలుపుచున్నది.

ఈ విషయమున వ్యాఖ్యాత యేమేనితబ్బిబ్బు పడినాఁడో, లేక వైదిక స్వరముల యాభ్యంతర ప్రయత్నము నట్లే నిరూపింపవలెనో నిశ్చయింపలేము. బాహ్యప్రయత్నము (1) వివార (2) సంవార (3) శ్వాస (4) నాద (5) ఘోష (6) అఘోష (7) అల్పప్రాణ (8) మహాప్రాణ (9) ఉదాత్త (10) అనుదాత్త (11) స్వరిత— భేదములచే పదునొకండు విధములుగునట్లు తెలుపఁబడినది. ఆయాహల్లుల బాహ్యప్రయత్నముల నీక్రిందిశ్లోకము వివరించుచున్నది.

"ఖయాంయమః, ఖయః, ౙక, ౙపౌ, విసర్గః, శర, (ఏవచ)
ఏతే "శ్వాసాను ప్రదానా," "అఘోషా" శ్చ, "వివృణ్వతే"
కంఠ; మన్యేతు "ఘోషా," స్స్యుః, "సంవృతా," "నాదభాగినః"
అయుగ్మా, వర్గయమగా, యణ, "శ్చాల్పాసవ" స్సతౄతాః"

దీనియర్థము—" 'ఖయ్యు'ల 'యమ్ము'లు, 'ఖయ్యు'లు, జిహ్వామూలీయ, ఉపధ్మానీయములు, విసర్గము, 'శర్రు'లు—వీనికి శ్వాస. అఘోష, వివారప్రయత్నములు, తక్కిన వానికి ఘోష, సంవార, నాదప్రయత్నములు, వర్గములలో ప్రథమ, తృతీయ, పంచమవర్ణములు; ఆవర్గములలోనివే ప్రథమ, తృతీయ వర్ణముల 'యమ్ము'లు, 'యణ్ణు'లు - ఇవిఅల్పప్రాణములు; మిగిలినవి మహాప్రాణములని బోధ్యము."

'ఖయ్యు' లనఁగా పంచవర్గములలోని ప్రథమ, ద్వితీయవర్ణములు:— క, ఖ; చ, ఛ; ట. ఠ; త, థ; ప, ఫ—అనునవి ప్రాతిశాఖ్యయందు "ప్రతివర్గములోని మొదటి నాలుగు వర్ణములకంటెను, ఆ వర్గపు అనునాసికము పరమయినయెడల, ఆయావర్ణములు ద్విత్వములగును: ఉదా. పలిక్క్నీః;

చక్ఖ్నుతః ; అగ్గ్నిః ; ఘ్ఘ్నంతి ; మొదలైనవి. ఇట్లాగమముగా వచ్చిన వర్ణములకు "యమ్ము లనిపేరు" అని ప్రసిద్ధిగలదు. 'శర్రు' లనఁగా 'శ, ష, స' వర్ణములు. "యణ్ణు" లనఁగా 'య, ర, ల, వ' లు.

ఉదాత్తానుదాత్తస్వరితములను బాహ్యప్రయత్నములు సిద్ధాంతకౌముదిలో అచ్చుల విషయమున మాత్రము వివరింపఁబడినవి. ఇవి ప్రయత్నములయినప్పుడు హ్రస్వ, దీర్ఘ, ప్లుతములను, అనునాసికాననునాసికములను గూడ నేల ప్రయత్నములుగఁ బరిగణింపఁగూడదో తెలిదు.

పై వివరణమును బట్టి యాయావర్ణములకుఁగల స్థానప్రయత్నము లీక్రింది పట్టికలో సంగ్రహముగఁ దెలుపఁబడినది. ఇట్టి పట్టికయే "ఆంధ్ర విజ్ఞాన సర్వస్వము, సంపుటము ౧ - 1916 సం॥ ప్రచురణము - 404 - వ పుట" లో ఉన్నది. దానికిని దీనికిని గలభేదములు నక్షత్రచిహ్నములు (*) గలచోట్ల గమనింపఁదగును.

సిద్ధాంతకౌముది యందు వివరింపఁబడిన బాహ్యప్రయత్నములలో శ్వాసము, నాదము ; ఘోషము, అఘోషము ; అల్పప్రాణము, మహాప్రాణము—అను సంజ్ఞలను వివరింపవలసి యున్నది. శ్వాసమున కింగ్లీషులో Surd అనియు, నాదమునకు Sonant అనియుఁ జెప్పవచ్చునేమో. క, ఖ, చ, ఛ ; ట, ఠ ; త, థ ; ప, ఫ ;—ఇవి శ్వాసముగలవి. వీని నుచ్చరించునపుడు రెండు చెవులను మూసికొన్నచో ఝూంకారము వినఁబడదు. గ, ఘ ; జ, ఝ ; డ, ఢ ; ద, ధ ; బ, భ లు పై వానికి వరుసగ నాదముగల ధ్వనులు. వీని నుచ్చరించుచుఁ జెవులను మూసికొన్నచో ఝూంకారము వినఁబడును. ఈ ఝూంకారమే నాదము. ఙ, ఞ, ణ, న, మ, అను ననునాసికధ్వనులను, అనుస్వారమును, అంతస్థములగు అనునాసికాననునాసిక య, ర, ల, వ, లను, అచ్చులను, ఉచ్చరించునపుడుఁ గూడ నీ ఝూంకారము కలుగును గావున, నివియు నాదముగల వగుచున్నవి. కాని, సిద్ధాంతకౌముదియందచ్చులకు నాదము చెప్పఁబడలేదు. య, ర, ల, వ, లు నాదముగల వైనను వానికి సరిపోవు శ్వాసధ్వనులులేవు. ఇట్లే నాదయుతములగు నచ్చులకు సరిపోవు శ్వాసముగల యచ్చులునులేవు. వానికి శ్వాసమును గల్పించినచో నవి యేకాంతాచ్చు (Whispered vowels) లగును. ᳵక, శ, ష, స, ᳶప - లు శ్వాసముగలధ్వనులు. వీనిలో ᳵక, ᳶప లకు సరిపోవు నాదధ్వనులు సంభవములే మైనను లేవు. శ, ష, స, లకును సంస్కృతమున నాదధ్వనులు లేవు. ష (sh) కారమున కింగ్లీషున 'ʒ' అను నాదధ్వనిగలదు ; అట్లే 'స' (s) కారమునకు 'Z' అను నాదధ్వని గలదు. 'శ' - వర్ణ మింగ్లీషున లేదు గావున దానికి సరిపోవు నాదధ్వనియు నందులేదు.

స్థానము	కరణము	ప్రయత్నము											ఆభ్యంతర ప్రయత్నము
		స్పృష్ట					ఈషత్ స్పృష్ట (అంతస్థ)		వివృత			సంవృత (అచ్చులు)	
									అర్ధస్పృష్ట (ఊష్మ)		అస్పృష్ట (అచ్చులు)		
		వివార శ్వాస అఘోష		సంవార నాద ఘోష			సంవార నాద ఘోష		వివార శ్వాస అఘోష	సంవార నాద ఘోష	ఉదాత్త అనుదాత్త స్వరిత	ఉదాత్త అనుదాత్త స్వరిత	బాహ్యప్రయత్నము
		అల్ప ప్రాణ	మహా ప్రాణ	అల్ప ప్రాణ	మహా ప్రాణ	అల్ప ప్రాణ	అల్ప ప్రాణ		మహా ప్రాణ	మహా ప్రాణ			
						అనునాసిక						అనునాసిక అననునాసి	నాసికవలనఁ గలిగిన భేదము
											హ్రస్వ, దీర్ఘ, ప్లుత	హ్రస్వ	కాలమువలన భేదము.
కంఠము	జిహ్వామూలము	క	ఖ	గ	ఘ	ఙ		ఁ	ꣳక	హ	అ ఆ	అ ఎ	
తాలువు	* జిహ్వాగ్రము	చ	ఛ	జ	ఝ	ఞ	య	ఁయ	శ	.	ఇ ఈ		
మూర్ధము	* వెనుకకుమడచిన జిహ్వాగ్రము	ట	ఠ	డ	ఢ	ణ	ర	ఁర *	ష		ఋ ౠ		
* ఊర్ధ్వదంతము	జిహ్వాగ్రము	త	థ	ద	ధ	న	ల	ఁల	స	...	ఌ ౡ		
* ఊర్ధ్వోష్ఠము	* క్రింది ఓష్ఠము	ప	ఫ	బ	భ	మ	...	...	ꣳప		ఉ ఊ		
* ఊర్ధ్వదంతము	* క్రింది ఓష్ఠము	...	..	.	.	...	వ	ఁవ *		..			
* తాలువు		...	...	...	.	...	..	...		.	ఏ ౧౨ ఐ ౧౨ వీనియందుగూడ జిహ్వా కరణముగాఁ బనిచేయుచున్నది.		
* ఓష్ఠములు		...	...	...	..	...	...	..	...	...	ఓ ౧౨ ఔ ౧౨		
నాసిక						అనుస్వార							

ఘోషము, అఘోషము, అను పదముల కర్థమేమో స్పష్టముకాకున్నది. ఇంగ్లీషులోని Aspirate అనుదానికి ఘోషమనియు, Unaspirate అనుదాని కఘోషమనియు నర్థము చెప్పినచో ఒత్తక్షరములు ఘోషములును సాధు అక్షరములు అఘోషములునని చెప్పవలసియుండును. అప్పుడు ఖ, ఛ, ఠ, థ; ఫ, ఘ, ఝ, ఢ, ధ, భ - లు ఘోషములును, క, చ, ట, త, ప; గ, జ, డ, ద, బ - లు వానికి సరిపోవు అఘోషములును అగును. కాని, శ్వాసముగల ధ్వనులన్నియు నఘోషములనియు, నాదముగలవన్నియు ఘోషములనియు సిద్ధాంతకౌముది తెలుపుచున్నది. ఇదిగాక క, చ, ట, త, ప; గ, జ, డ, ద, బ, లు అల్పప్రాణములనియు, ఖ, ఛ, ఠ, థ, ఫ; ఘ, ఝ, ఢ, ధ, భ, లు మహాప్రాణములనియు నాగ్రంథమే తెలుపుచున్నది. కావున నల్పప్రాణ, మహాప్రాణములకు వరుసగ unaspirate, aspirate, అని యింగ్లీషునఁ జెప్పినయెడల ఘోషామహాప్రాణములకును అఘోషాల్పప్రాణములకును భేదములేకపోవును. కావున నిపుడు తేలవలసినది శ్వాసాఘోషములకును, నాదఘోషములకునుగల యర్థభేదము. ఈ భేదమేమో నిర్ణయించుట కష్టమే. ఈ జంటలలోని రెండు పదములు నేకార్థకములైన యెడల, వానిని వేర్వేఱ నుగ్గడించుట యనావశ్యకము. నాదమను నది ప్రయత్నము, ఘోషము దానిఫలము ; శ్వాసము ప్రయత్నము, అఘోషము దాని ఫలము ; - అని చెప్పినచో ఘోషాఘోషములను బ్రయత్నములలోఁ జేర్చుట తగదు.

ఁక, ఁప, హ, లను మహాప్రాణములని యనఁగూడినను, శ, ష, స, లు గూడ మహాప్రాణములనుట తగునేమో విచారణీయము. కాని, అల్పప్రాణముల నుచ్చరించు నప్పటికంటె శ, ష, స, ల నుచ్చరించునపు డెక్కువ ప్రాణము నుపయోగింపవలయుననుట స్పష్టము.

II. ఆచ్ఛికధ్వనులు.

ఆంధ్రధ్వనుల స్థాన, కరణ, ప్రయత్నములు తత్సమ శబ్దములందు సంస్కృత ధ్వనులకువలె నుండునుగాని, తద్భవ దేశ్యములందు కొన్నివర్ణముల విషయమునఁ గొంత భేదముండును. ఎ, ఒ, చే, జే, ఱ, అను వర్ణముల విషయమున నీ భేదము కానవచ్చును. సంస్కృతమున ఎ, ఒ, లు దీర్ఘములేకాని హ్రస్వములుకావు. ప్రాకృతభాషల యవస్థనుండియు హ్రస్వ ఎ, ఒ కారములు ప్రచారములోనికి వచ్చినవి. ప్రాకృతమున ద్విత్వహల్లులకు పూర్వమందే హ్రస్వ ఎ, ఒ లుండు నని కొందఱందురుగాని, ప్రత్యేకముగ నున్నప్పుడును నవి హ్రస్వముగ వినఁబడుట కలదనుటకు నిదర్శనములు గలవు. చే, జే, లు దంత్యములగు ప్రత్యేకవర్ణములని వైయాకరణులందురు. కాని, యవిత-కార స-కార సంయోగమువలనను, దకార జ- కార సంయోగము

వలనను గలిగిన సంయుక్తాక్షరములు. 'క్ష'కారము క-కార, ష-కార సంయోగమువలనఁ గలిగినదైనను, ఉచ్చారణమున నా రెండు వర్ణములును ప్రత్యేకముగ వినఁబడక యేకవర్ణముగ వినఁబడునట్లే 'త్స' 'ద్జ' వర్ణములేక వర్ణములగుచే, జే లుగ వినఁబడుచున్నవి. ద-కార జ-కారములకు సంయోగము గలిగినప్పుడు, ద-కారసంపర్కమువలన స-కారమునకునాదము గలిగి యింగ్లీషులోని 'Z' వంటిధ్వనిగ మాఱినది. ఇట్లే చే, జే లకు మాతృకలు మఱికొన్నియుఁ గలవు. ఇతరములైన యాచ్ఛిక ధ్వనులను గూర్చిన విచార మీ యధ్యాయమున వేఱొకచోటఁ జేయఁబడినది.

నాలుగవ ప్రకరణము.

సంధి

సంస్కృత సంధి.

నాలుగవ ప్రకరణము

స ం ధి

సంస్కృత సంధి

తెనుఁగునకుఁ గావలసిన సంస్కృత సంధిసూత్రములు

తెనుఁగున సంస్కృత సమాసములు గ్రంథములందు విరివిగఁ జేరినవి. కొన్ని సమాసములు వ్యవహారము నందును వినవచ్చుచున్నవి. సంస్కృతపదములు సమసించునప్పుడు గలుగు సంధివిధానము తెనుఁగునకుఁ గావలసినంత మట్టుకు తెలిసికొనవలసియున్నది. అట్టి సంధులీక్రింద వివరింపఁ బడినవి:—

అచ్సంధి.

(1) ఇ, ఉ, ఋ, ఌ, అనునచ్చుల కసవర్ణాచ్చులు పరమైనప్పుడు వానికి వరుసగా య, వ, ర, ల, అను హల్లు లాదేశములగును: 1

అతి + ఆశ్చర్యము = అత్యాశ్చర్యము; గురు + ఆజ్ఞ = గుర్వాజ్ఞ; పితృ + ఆదేశము = పిత్రాదేశము (ఌ + ఆకృతి = లాకృతి).

(2) క్షయ్య, జయ్య, శబ్దములు శక్యార్థకములు:2 క్షయింప శక్యమైనది క్షయ్యము; జయింప శక్యమైనది జయ్యము. శక్యార్థముకాక యోగ్యార్థము గలిగినప్పుడు క్షేయము, జేయము, అనురూపములు గలుగును.

(3) 'క్రయ్యమనఁగా కొనువారు కొందురనుబుద్ధి నంగడియందుంచఁ బడినది. 'క్రేయ' మనఁగా విక్రయించుట కర్హమైనది.3

(4) అవర్ణమున కిసవర్ణాచ్చు పరమైనయెడల నారెండచ్చుల స్థానమున పరమందున్న యచ్చునకు సంబంధించిన గుణమాదేశమగును: 4 ఇ, ఉ, ఋ, ఌ, లకు వరుసగా ఏ, ఓ, అర్, అల్, అనునవి గుణములగును :

ఉప + ఇంద్రుఁడు = ఉపేంద్రుఁడు, గంగా + ఉదకము = గంగోదకము; మహా + ఋషి = మహర్షి.

(5) అవర్ణమునకు ఏ, ఐ, ఓ, ఔ, లు పరమైనయెడల వానికి వృద్ధియేకాదేశమగును. 5 ఇ, ఉ, ఋ, ఌ, లకు వరుసగా ఐ, ఔ, ఆర్, ఆల్, అనునవి వృద్ధులగును :

---

1. ఇకో యణచి. 2 క్షయ్యజయ్యౌ శక్యార్థే 3. క్రయ్యస్తదర్థే 4. ఆద్గుణః 5. వృద్ధిరేచి.

కృష్ణ + ఏకత్వము = కృష్ణైకత్వము; గంగా + ఓఘము-గంగౌఘము; దేవ + ఐశ్వర్యము = దేవైశ్వర్యము; కృష్ణ + ఔత్కంఠ్యము=కృష్ణౌత్కంఠ్యము.

(6) అక్ష శబ్దమునకు ఊహినీశబ్దము పరమగునప్పుడు 'ఊ' వర్ణమునకు వృద్ధియగును: [1] అక్షౌహిణి.

(7) అ, ఇ, ఉ, ఋ, ౡ, అనునచ్చులకు సవర్ణాచ్చులు పరమైనచో వానికి దీర్ఘముగలుగును: [2].

దైత్య + అరి = దైత్యారి; శ్రీ + ఈశుఁడు = శ్రీశుఁడు; విష్ణు + ఉదయము = విష్ణూదయము; పితృ + ఋణము = పితౄణము.

హల్సంధి.

(1) స, త, థ, ద, ధ, న అనుహల్లులకు శ, చ, ఛ, జ, ఝ, ఞ, అను హల్లులు చేరినయెడల స, త, థ, ద, ధ, న, లు వరుసగా శ, చ, ఛ, జ, ఝ, ఞ, లుగా మారును :[3]

శిరస్ + చుంబి = శిరశ్చుంబి; మరుత్ + చంచలము = మరుచ్చంచలము; బృహత్ + జాతకము = బృహజ్జాతకము; సరిత్ + ఝరి = సరిజ్ఝరి మొదలైనవి.

(2) స, త, థ, ద, ధ, న, అనుహల్లులకు ష, ట, ఠ, డ, ఢ, ణ, లు చేరినయెడల స, త, థ, ద, ధ, న, లు వరుసగా ష, ట, ఠ, డ, ఢ, ణ, లు గామారును:[4]

ధనుస్ + టంకారము=ధనుష్టంకారము; తద్ + డమరుకము=తడ్డమరుకము; ఘుష్యత్ + ఢంక = ఘుష్యడ్ఢంక మొదలైనవి.

(3) పదాంతములైన ట, ఠ, డ, ఢ, ణ, లకు పరముగానుండు స, త, థ, ద, ధ, నలు ష, ట, ఠ, డ, ఢ, ణ లుగా మాఱవు :[5]

షట్ + సమయములు = షట్సమయములు; షట్ + దానములు = షడ్దానములు; షట్ + న్యాయములు = షడ్న్యాయములు, మొదలైనవి.

కాని ట, ఠ, డ, ఢ, ణ లకు నవతి, నగరి, అనుపదములు పరమైనచో నాపదముల యాదినున్న నకారమునకు ణకారమాదేశమగును:[6]

షట్+నవతి=షణ్ణవతి; షట్ + నగరులు = షణ్ణగరులు.

1. అక్షాదూహి న్యుపసంఖ్యానమ్. 2. అక స్సవర్ణే దీర్ఘః.

3. స్తోశ్చునాశ్చుః. 4. ష్టోష్టునాష్టుః. 5. నపదాంతా ట్టో రనామ్.

6. అనామ్నగరినవతీనామితివాచ్యమ్.

తవర్గీయ హల్లులకు షకారము పరమైనయెడల ష, ట, ఠ, డ, ఢ, ణ, లు ఆదేశములు కావు:[1]

తద్ + షణ్ముఖుఁడు = తద్షణ్ముఖుఁడు; మొదలైనవి.

(4) క, చ, ట, త, ప; గ, జ, డ, ద, బ, ఖ ఛ, ఠ, థ, ఫ ఘ, ఝ, ఢ, ధ, భ; శ, ష, స, హ:-లు పదాంతమున వచ్చినయెడల వానికి యథాక్రమముగా గ, జ, డ, ద, బ, లు ఆదేశములగును:[2]

వాక్ + ఈశుఁడు=వాగ్ + ఈశుఁడు=వాగీశుఁడు; చిత్ + రూపము= చిద్ + రూపము = చిద్రూపము మొదలైనవి.

(5) హకారముతప్ప తక్కిన పదాంతములైన హల్లులకు అనునాసికాక్షరములు పరములైనయెడల అనునాసికాక్షరము వైకల్పికముగా నాదేశమగును:[3]

ఏతద్ + మురారి = ఏతద్మురారి; ఏతన్మురారి.

కాని, పరముగానున్న యనునాసికాక్షరము ప్రత్యయస్థమైనయెడల పూర్వహల్లు నిత్యముగా ననునాసికమగును:[4]

తద్ + మాత్రము = తన్మాత్రము, చిత్ + మయము=చిన్మయము.

(6) త, థ, ద, ధ, న, లకు లకారము పరమైన యెడల నవి లకారముగా మాఱును:[5]

తద్ + లీనము; తల్లీనము; తద్ + లయము = తల్లయము.

(7) 'ఉద్' అను నుపదముపై 'స్థా' 'స్తంభ' అనుపదములు చేరునప్పుడు పూర్వసవర్ణమాదేశ మగును:[6]

ఉద్ + స్థాపనము = ఉత్థాపనము; ఉద్ + స్తంభనము = ఉత్తంభనము.

(8) క, ఖ, గ, ఘ; చ, ఛ, జ, ఝ; ట, ఠ, డ, ఢ; త, థ, ద, ధ; ప, ఫ, బ, భ-లకు హకారము పరమైనయెడల పూర్వసవర్ణము వైకల్పికముగ నాదేశమగును:[7]

వాక్ + హరి = వాగ్ఘరి; వాగ్హరి.

(9) పైవర్ణములు పదాంతములై, వానికచ్చులును, హ, య, వ, ర, లును కూడిన శవర్ణము పరమైనయెడల శవర్ణము ఛవర్ణముగామాఱును:[8]

---

1. తోఃషి. 2 ఝలాంజశోఽన్తే. 3. యరోఽనునాసికేఽనునాసికోవా. 4. ప్రత్యయే భాషాయాం నిత్యమ్. 5. తోర్లి. 6. ఉదః స్థా స్తంభోః పూర్వస్య. 7. ఝయో హోఽన్యతరస్యామ్. 8. శశ్ఛోఽటి.

తద్ + శివుఁడు (పై (1) నియమముచే తజ్ + శివుఁడు, అని నిలువఁగా,—)

అనునాసికాక్షరములుతప్ప తక్కిన వర్గీయ హల్లులకును శ, ష, స, లకును, వర్గప్రథమ, ద్వితీయాక్షరములును, శ, ష, స లును పరమైనయెడల వానికి యథాక్రమముగా క, చ, ట, త, ప, శ, ష, స లు ఆదేశములగును:[1]

తజ్ + శివుఁడు = తచ్ + శివుఁడు = తచ్ఛివుఁడు, తచ్శివుఁడు.

అనునాసికవర్ణములుతప్పఁ దక్కిన వర్గీయ హల్లులకు అచ్చులును, య, ర, ల, వ, హ. ఙ, ఞ, ణ, న, మ, లును శవర్ణమునకు పరమైనను 'ఛ' కారమాదేశమగును:[2]

తద్ + శ్లోకము = తచ్ఛ్లోకము.

(10) రేఫమునకు క, చ, ట, త, ప; ఖ, ఛ, ఠ, థ, ఫ; శ, ష, స లు పరమైనయెడల రేఫమునకు విసర్గమాదేశము గావచ్చును:[3]

విసర్గమునకు వర్గప్రథమ ద్వితీయాక్షరములును శ, ష, స, లును పరమైన యెడల 'స' కారమాదేశమగును; శ, ష, స, లు పరమైనప్పుడు 'స' కారాదేశము వైకల్పికముగా నగును:[4]

పునర్ + తాడనము = పునః + తాడనము = పునస్తాడనము; అయస్+ పిండము = అయః పిండము; తపస్ + ఫలము = తపః ఫలము.

(11) సమ్, పుమ్, శబ్దములతోఁ గూడిన కకారమునకుఁ బూర్వము 'స' కారమాగమముగా వచ్చును:[5]

సమ్ + కర్త = సంస్కర్త; పుమ్ + కోకిల = పుంస్కోకిల.

(12) కవర్గ, పవర్గీయాక్షరములు పరమైనచో విసర్గమునకు వరుసగా జిహ్వామూలీయ, ఉపధ్మానీయము లాదేశములగును:[6]

తపః ఫలము; ప్రాతఃకాలము మొదలైనవి.

(13) హ్రస్వాచ్చునకు ఛకారము పరమైనయెడల పూర్వపదము తుదను 'త్' అనున దాగమముగా వచ్చును:[7]

స్వ + ఛాయ = స్వ + త్ + ఛాయ = స్వచ్ఛాయ; శివ + త్ + ఛాయ = శివచ్ఛాయ.

1. ఖరి చ. 2. ఛత్వ మమీతి వాచ్యమ్. 3. ఖరవసానయో ర్విసర్జనీయః. 4. విసర్జనీయస్య సః. 5. సంపుంకానాం సో వక్తవ్యః 6. కుప్వోః ౘకౘపౌ చ. 7. ఛే చ.

'ఆ'కు పరముగా 'చ' కారమువచ్చినను 'త్' ఆగమముగావచ్చును:[1]

ఆ + ఛాదనము = ఆ + త్ + ఛాదనము = ఆచ్ఛాదనము.

దీర్ఘాంతమైన పదముపై 'ఛ' కారము వచ్చినచో 'త్' అనునది వైకల్పికముగా ఆగమమగును:[2]

లక్ష్మీ + ఛాయ = లక్ష్మీఛాయ; లక్ష్మీచ్ఛాయ.

విసర్గసంధి.

(1) విసర్గమునకు సకారమాదేశమగును:[3]

పయః + సముద్రము = పయస్సముద్రము.

(2) విసర్గమునకు వర్గప్రథమ ద్వితీయాక్షరముల మీఁదను శ, ష, స, ల మీఁదను గల శ, ష, స లు పరమైనచో విసర్గము నిలుచును:[4]

మనః + క్షోభము = మనః క్షోభము మొదలైనవి.

(3) విసర్గమునకు శ, ష, స, లు పరమైనచో విసర్గము వైకల్పికముగానగును:[5]

పయః + శీతలము = పయశ్శీతలము, పయః శీతలము.

పాశ, కల్పక, క, కామ్య, శబ్దములు విసర్గమునకుఁ బరమైనచో 'స' కారము తప్పక యాదేశమగును:[6]

పయస్పాశము, యశస్కల్పము, యశస్కము, యశస్కామ్యము - పై శబ్దములు అవ్యయగతమగు విసర్గముపై వచ్చినచో 'స' కారమాదేశము కాదు:[7]

ప్రాతః కల్పము.

ఇ, ఉ, ఋ, ౠ, ఏ, ఓ, ఔ, హ, య, ర, ల, వ, లపైఁ గల విసర్గము మీఁద పై శబ్దములు పరమైనచో 'ష' కార మాదేశముగావచ్చును:[8]

సర్పిష్ + పాశము = సర్పిష్పాశము, సర్పిష్కల్పము, సర్పిష్కము, సర్పిష్కామ్యము—'ముహుర్, అనునవ్యయముపై నీ కార్యమురాదు:[9]

ముహుఃకాముఁడు—'నమస్, పురస్' అను గతిసంజ్ఞగల శబ్దములపై విసర్గమునకు సకారము వచ్చును:[10]

నమస్కారము, పురస్కారము.

---

1. ఆఙ్మాఙోశ్చ. 2. దీర్ఘాత్; పదాంతాద్వా. 3. విసర్జనీయస్యసః. 4. శర్పరే విసర్జనీయః 5. వా శరి. 6. పాశ, కల్ప, క, కామ్యేష్వితి వాచ్యమ్. 7. అనవ్యయస్యేతి వాచ్యమ్. 8. ఇణః షః. 9. ముహుసః కర్ణేష్వనవ్యయస్య, ప్రతిషేధః. 10. నమస్పురసోర్గత్యోః.

(4) తిరస్, అను నవ్యయముపై క, ప, వర్గీయాక్షరములు పరమైనచో 'స' కారాదేశము వైకల్పికముగానగును:[1]

తిరస్కారము, తిరస్కర్త; తిరఃకారము, తిరఃకర్త.

(5) సమాసమునందుత్తరపదమునందు లేని ఇస్, ఉస్, అంతములు గల శబ్దముల విసర్గమునకు 'ష' కారము నిత్యముగా నాదేశమగును:[2]

సర్పిస్ + కుండిక = సర్పిష్కుండిక; ధనుస్ + కపాలము = ధనుష్కపాలము; ధనుస్ + కోటి = ధనుష్కోటి.

(6) అకారమునకుఁ బరముగానుండు అవ్యయముకానట్టి శబ్దముతుది విసర్గమునకు కృ, కమ్, కంస, కుంభ, పాత్ర, కుశ, కర్ణి శబ్దములు పరమైన యెడల నిత్యముగా సకారమాదేశమగును:[3]

అయస్కారుఁడు, అయస్కాముఁడు, అయస్కంసము, అయస్కుంభము, అయస్పాత్రము, అయస్కుశ, అయస్కర్ణి.

(7) 'అధస్', 'శిరస్' శబ్దములపై సమాసమందు 'పద' శబ్దము పరమైన యెడల నిత్యముగా సకారమాదేశమగును:[4]

అధస్పదము, శిరస్పదము.

స్వాది సంధి.

(1) 'అహన్' మొదలగు శబ్దములపై 'పతి' మొదలగు శబ్దములు పరమైన యెడల వైకల్పికముగా రేఫమాదేశమగును:[5]

అహర్పతి, గీర్పతి, ధూర్పతి.

(2) 'అహన్' శబ్దము నకారమునకు సమాసమందు రేఫమాదేశమగును:[6] అహరహము; అహర్గణము.

(3) రేఫమునకు రేఫము పరమైనచో మొదటి రేఫమునకు లోపము కలుగును.[7]

రేఫలోపము కలుగునప్పుడు దానికి పూర్వమందున్న అ, ఇ, ఉ, లకు దీర్ఘమగును:[8]

పునర్ + రమణము = పునారమణము: మొదలైనవి—తుల్యబలవిరోధము కలిగినప్పుడు విసర్గము ఉకారముగామాఱి, అ + ఉ=ఓ, అగును:[9]

---

1. తిరసోఽన్యతరస్యామ్. 2. ఇసుసోస్సామర్థ్యే. 3. అతః కృ, కమి, కంస, కుంభ, పాత్ర, కుశా, కర్ణీష్వనవ్యయస్య. 4. అధశ్శిరసీపదే. 5. అహరాదీనాం పత్యాదిషు వా రేఫః. 6. రో సుపి. 7. రో రి. 8. ఢ్రలోపేపూర్వస్యదీర్ఘోఽణః. 9. విప్రతిషేధే పరం కార్యమ్.

మనస్ + రథము=మనః + రథము = మన + ఉ + రథము=మనోరథము.

ప్రాకృతమున సంధి.

సంస్కృతమందలి హలంతశబ్దములన్నియుఁ బ్రాకృతమున నజంతము లయినవి. కావున ప్రాకృతమున నచ్సంధి మాత్రమే సిద్ధించుచున్నది. ఈ యచ్సంధియైనను నన్ని విషయములందును సంస్కృతమార్గము ననుసరించి యుండలేదు. ప్రాకృతసంధివిషయమున హేమచంద్రుని వ్యాకరణమునుండి యీ క్రింది సూత్రము లుద్ధరింపఁబడినవి. వాని కాతఁడిచ్చిన యుదాహరణములతోఁబాటు ప్రాకృత వాఙ్మయమునుండియుఁ గొన్ని యుదాహరణములు చూపఁబడుచున్నవి.

1. పదయోః సంధి ర్వా.

సంస్కృతమునకుఁ జెప్పఁబడిన సంధియంతయుఁ బ్రాకృతమున వైకల్పికముగ నగును: సం. వ్యాస+ఋషిః=వ్యాసర్షిః ; ప్రా. వాస + ఇసీ = వాసేసీ, వాసఇసీ ; ఇత్లే, విసమాయవ్రో, విసమ ఆయవ్రో ; దహిసరో, దహిఈసరో ; సాఊ అయం, సాఉ ఉఅయం ;

2. న యువర్ణ స్యాస్వే.

ఇ, ఉ, ల కసవర్ణాచ్చులు పరమైన యెడల సంధి కలుగదు: న వేరివగ్గే వి అవయాసో ; వందామి అజ్జ ; వఇరం.

"దణుఇంద-రుహిర-లిత్తో। సహఇ ఉఇందో నహప్పహావలి అరుణో।
సంఝా-వహు-అవఊఢో। ణవ-వారిహరో వ్వ విజ్జులా పడిభిన్నో.

3. ఏదోతోః స్వరే.

ఏ, ఓ, లకు స్వరము పరమైనచో సంధి కలుగదు:
"వహు ఆఇ నహుల్లిహణే। ఆబంధంతీఎ కంచుఅం అంగే।
మయరద్ధయ-సర-ధోరణి। ధారాఛేఅవ్వ దీసంతి॥"
"అవమానుఅ పజ్జత్తే। భ-కళభ-దంతావహాసమూరుజుఅం।
తం చేవ మలిఅ బిస-దం। డ-విరసమాలక్ఖిమో ఏణ్హిం॥'
అహో అచ్ఛరిఅం.

4. స్వరస్యోద్వృత్తే.

వ్యంజనముతోఁ గూడిన స్వర మావ్యంజనము లోపింపఁగా మిగులును. అట్లు మిగిలిన యచ్చునకు ఉద్వృత్తాచ్చని పేరు. అట్టి యుద్వృత్తాచ్చునకు స్వరము పరమైనచో సంధి కలుగదు :

గంధ ఉడి ; కఉల ; ణారీఓ ; నిసా-అరో ; నిసి-అరో ; రజణీ-అరో ; మణు అత్తం;—ప్రాకృతమున సర్వకార్యములును బహుళము గనుక, ఒకప్పుడు సంధివైకల్పికముగా కావచ్చును.

కుంభఆరో, కుంభారో ; సు-ఉరిసో, సూరిసో.

ఒకప్పుడు సంధి నిత్యముగానగును : సాలాహణో, చక్కాఓ.

5. త్యాదేః.

తిప్పులపై అనఁగా ప్రథమపురుష క్రియలు, మొదలగువానిపై సంధి రాదు : భవతి ఇహ ; హోఇ ఇహ.

6. లుక్.

స్వరముకంటె స్వరము పరమగునపుడు పూర్వస్వరము బహుళముగా లోపించును : తిఅస+ఈసో = తిఅసీసో ; నీసాస+ఊసాస = నీసాసూసాసా.

పై దానిని బట్టి సంస్కృత శబ్దములకుఁ గలుగు సంధు లన్నియుఁ బ్రాకృతశబ్దములకుఁ గలుగవని తెలియఁగలదు. సంస్కృతము ననుసరించిన సంధులయినను నియతముగఁ గలుగవు. ప్రాకృతమున మిగిలిన సంస్కృత సంధులను, సంస్కృతసంధి కలుగనప్పుడేర్పడు ప్రాకృతసంధిస్వరూపములు ఈక్రింద ప్రదర్శింపఁబడుచున్నవి.

1. సవర్ణ దీర్ఘసంధి.

(అ) సంధియందు దీర్ఘము కలుగుట కుదాహరణములు :

పల్లవ శాసనము : మహారాజాధిరాజో = మహారాజాధిరాజః ; ఆరఖాధికతే = ఆరక్షాధికృతాన్ : సహస్సాతిరేక = సహస్రాతిరేక ; వసుధాదిపతయే=-తీన్ ; నరాధమో = నరాధమః.

మహారాష్ట్రీ : కఆవరాహ = కృతాపరాధ ; అర్ధమాగధి : కాలా కాల ; జైనమహారాష్ట్రి : ఇంగియాకార ; జైనశౌరసేని : సురాసుర ; శౌరసేని : కిలేశానల = క్లేశానల ; మాగధి : యూదిఅలావమాణ = ద్యూతకరావమాన ; అపభ్రంశము : సాసాణల = శ్వాసానల ; మహారాష్ట్రి : పుహవీస = పృథివీశ ; అపభ్రంశము : అంసూసాసహి = అశ్రూచ్ఛ్వాసైః ; మహారాష్ట్రి : ఈసి+ఈస (-సి=) ఈసీస (-సి).

(ఆ)-దీర్ఘమురానందు కుదాహరణములు :—

మహారాష్ట్రీ : ఉద్ధచ్ఛ = ఊర్ధ్వాక్ష ; కఇంద = కవీంద్ర ; జైనశౌరసేని ; అదిందియత్త = అతీంద్రియత్వ ; అర్ధమాగధి : గుణట్ఠి = గుణార్థిన్ ; జైన మహారాష్ట్రి : రత్తచ్ఛ=రక్తాక్ష ; శౌరసేని ; జమ్మంతరే=జన్మాన్తరే : శౌరసేని : అణ్ణగ్గామంతల = అన్యగ్రామాంతర ; పల్లవశాసనము : అగ్గిట్ఠోమ వాజ

పేయస్సమేధయాజీ = అగ్నిష్టోమవాజపేయాశ్వమేధ యాజీ; అర్ధమాగధి: రాయమచ్చ = రాజామాత్య.

(ఇ) సంధి కాకుండ స్వరములు ప్రత్యేకముగా నిలుచుట కుదాహరణములు:

అర్ధమాగధి: సమణ-మాహణ - అఇహి = శ్రమణబ్రాహ్మణాతిథి; పువ్వవిదేహ-అవరవిదేహ = పూర్వవిదేహాపరవిదేహ; సఅంగ = స్వాంగ; సఅర్థ = సార్థ; ఖరవరుస అసిణిద్ధదిత్తఅ ణిట్ఠ అసుభ అప్పియ అకంతవగ్గూహియ = ఖర-పరు-షాస్నిగ్ధ-దీప్త - నిష్ఠా-శు-భాప్రియ - కాంతవగ్నుభిశ్చ; పుఢవీ-దగ-అగణి = పృథివ్యుదకాగ్ని; ఇందణీల-అయసి-కుసుమ = ఇంద్రనీ-లాతసీ-కుసుమ; మణఅ గుత్తి, కాయఅ గుత్తి = మనోగుప్తి, కాయాగుప్తి; అర్ధమాగధి: సుర అసురా = సురాసురాః; సుర-అసుర-మణుయ-మహియా = సురాసుర మనుజమహితాః; జైనమహారాష్ట్రి: ఎగఅక్ఖర = ఏకాక్షర; అఇరేగ అట్ఠవాస = అతిరేకాష్టవర్ష.

సయల-అత్థమియ - జీవ-లోఅ = సక-లాస్తమిత - జీవ-లోక; జైన శౌరసేని: సవ్వ-అత్థేసు = సర్వార్థేషు; వందణ అత్థం = వందనార్థమ్;

అకిరియఆయ = అక్రియాత్మనః; సేలగ-జక్ఖ-ఆరుహణ = శైలక యక్షారోహణ.

అర్ధమాగధి: మహాఅడవీ (జైనమహారాష్ట్రి: మహాడవీ); జైనమహారాష్ట్రి: ధమ్మ - కహా - అవసాణ = ధర్మకథావసాన; మహా-అక్కంద = మహాక్రంద.

అర్ధమా. మఈ-ఇద్ధి-గారవ = మత్య-బుద్ధి-గారవ.

అర్ధమా. బహు-ఉజ్ఝియ-ధమ్మియ = బహూజ్ఝితధార్మిక; బహు - ఉదగ = బహూదక; బహు-ఉప్పల = బహూత్పల; దేవకురు - ఉత్తరకురు = దేవకు రూత్తరకురు; పవాళ-అంకురఅ = ప్రవాళాంకురక; పిఅ-అధర = ప్రియాధర; ధవల-అంసుఅ = ధవళాంశుక.

2. గుణసంధి.

(అ) సంధి కలుగుట కుదాహరణములు:

దిసేభ = దిసా+ఇభ = దిగ్+ఇభ; సంద త్తేభమోత్తిఅ = సందష్టేభ మౌక్తిక; పంచేసు = పంచేషు = పంచ+ఇషు; కిసోఅరీ = కృశోదరీ; సామోఅఅ = శ్యామోదక: గిరిలులిఓఅహి = గిరిలులితోదధి; అర్ధమా. శౌర. మహేసి = మహా+ఇసి = మహర్షి; మహా. శౌర. రాఏసి = రాఅ+ఇసి=రాజర్షి; సవ్వోఉయ = సవ్వ+ఉఉయ = సర్వ+ఋతుక=సర్వర్తుక; ణిచ్చోఉగ=ణిచ్చ+ఉఉగ = నిత్యఋతుక = నిత్యర్తుక; అణోఉయ = అనృతుక.

(అ) సంధి కలుగనందు కుదాహరణములు :

సవ్వ ఊవరిల్ల, సవ్వఉప్పరిల్ల=సర్వోత్పతిత ; పఢమ-సమయ-ఉవసంత= ప్రథమ సమయోపశాంత ; కక్కోల-ఉసీర ; ఆయరియ-ఊవజ్ఝాయ=ఆచార్యోపాధ్యాయ ; హేట్ఠిమ-ఊవరిమ ; వాయ-ఘణ - ఊదహి = వాతఘనోదధి ; కంఠసుత్త-ఊరత్థ = కంఠసూత్రోరస్థ ; అప్ప-ఉదయ = అల్పోదక ; దీవ-దిసా ఉదహీణమ్ = ద్వీప-ది-గుదధీనామ్ ; మహా-ఉదగ = మహోదక ; ఈ ఈమిగ-ఉసభ = ఈహామృగర్షభ ; ఖగ్గ-ఊసభ = ఖడ్గర్షభ ; జైనమహా. పవయణ-ఉవఘాయగ = ప్రవచనోప ఘాతక; సంజమ-ఉవఘాయ = సంయమోపఘాత; శౌర. వసంత-ఉస్సవ - ఉవాఅణ = వసంతోత్స వోపాయన ; విసజ్జిఅ-ఇసి-దారఅ = విసర్జితర్షి దారక.

(ఇ) సంధియందు పరస్వరము నిలుచుట కుదాహరణములు :

మహా. అప. గఇంద = గజేంద్ర ; అప. గఇందఅ ; శౌర. అప. ణరింద. మాగ. ణలింద = నరేంద్ర; అర్ధమా. శౌర. మాగ. మహింద = మహేంద్ర. అర్ధమా ; జై. శౌర. దేవింద = దేవేంద్ర. అర్ధమా ; జై. మహా ; జై ; శౌర. జిణింద = జినేంద్ర ; అర్ధ. జోయ్సింద = జ్యోతిషేంద్ర ; శౌర; మఇంద = మృగేంద్ర ; జై. మహా. మఇందజాల = మాయేంద్రజాల, అర్ధమా. ఎగిందియ = ఏకేంద్రియ ; అర్ధమా. సోఇందియ, ఘాణిందియ; జుబ్భిందియ, ఫాసిందియ = శ్రోత్రేంద్రియ, ఘ్రాణేంద్రియ, జిహ్వేంద్రియ, స్పర్శేంద్రియ; అప. జిభిందిఅ = జిహ్వేంద్రియ ; మహా. తద్దిఅసిందు = తద్దివసేందు ; తిఅసీస = త్రిదశేశ ; జై. మహా. రాఈసర = రాజేశ్వర ; శౌర. పవ్వదీసర = పర్వతేశ్వర ; మహా. కణ్ణుప్పల = కర్ణోత్పల ; అర్ధమా ; జై. మహా. నీలుప్పల = నీలోత్పల ; శౌర. ణీలుప్పల ; మాగ. ణహుప్పల = నఖోత్పల ; మహా. ఖందుక్ఖేవ = స్కంధోత్క్షేప ; తామ్రశాసనము : పాతుక్ఖేవ = పాదోత్క్షేప ; అర్ధమా. గంధుద్ధుయ ; అప. గంధుద్ధుఅ = గంధోద్ధుత ; జై. మహా. రయణుజ్జల = రత్నోజ్జ్వల ; శౌర. మందమారుదువ్వేల్లిద = మందమారుతోద్వేలిత ; పవ్వదుమ్మీలిద = పర్వతోన్మీలిత ; మాగ. శవ్వుయ్యాణ = సర్వోద్యాన ; మహా. కఊసాస = కృతోచ్ఛ్వాస ; లీఢూస = లీఢోష ; గమణూసుఅ = గమనోత్సుక ; అర్ధమా. ఏగూణ = ఏకోన ; పంచూణ = పంచోన ; దేసూణ ; భాగూణ ; కోసూణ ; మహా. గామూసవ = గ్రామోత్సవ ; మహా ; జై. మహా ; శౌర. మహూసవ = మహోత్సవ ; శౌర. వసంతూసవ = వసంతోత్సవ ; అర్ధమా. ఉత్తమిడ్ఢి = ఉత్తమ + ఇడ్ఢి = ఉత్తమ + ఋద్ధి = ఉత్తమర్ద్ధి ; దేవిడ్ఢి ; మహిడ్ఢి ; మహి

ఢ్ఢియ ; జై. మహా. విశేసువఓగో = విశేషోపయోగ ; ఆవంతీ : అద్ధుఇఅ = అర్ధోదిత.

3. వృద్ధి సంధి.

ప్రాకృతమున వృద్ధిసంధి కానేకాదు, పరరూపసంధియే యగును.

ఉదాహరణములు :

(అ) గామేణి = గ్రామ + ఏణీ ; మహా. ణవేలా = నవ + ఏలా ; ఫుల్లేలా = ఫుల్ల + ఏలా ; ఉక్ఖండి ఎక్కపాస = ఉత్ఖండితైకపార్శ్వ ; శౌర. అవలంబిదేరావణహత్థ = అవలంబితైరావణహస్త ; శిలాదలెక్కదేస = శిలాతలైకదేశ ; కరుణెక్కమణ = కరుణైకమనస్ ; మహా. కుసుమొత్థఅ = కుసుమావస్తృత ; పఢమోసరిఅ = పఢమ + ఓసరిఅ = ప్రథమాపసృత ; బాహో మట్ఠ = బాహ + ఓమట్ఠ = బాష్పావమృష్ట ; జలోలి = జల + ఓలి = జలావలి ; వణోలి = వణ + ఓలి = వనావలి ; పహోలి = పహా + ఓలి = ప్రభావలి ; అర్ధమా ; జై. మహా. ఉదఓల్ల = ఉదఅ + ఒల్ల = ఉదక + ఒల్ల = * ఉద్ర ; అర్ధమా. ఉదఉల్ల = ఉదఅ + ఉల్ల = ఉదక + ఉల్ల ; అర్ధమా. వాసేణోల్ల = వాసేణ + ఒల్ల = వర్షేణ + ఒల్ల ; అర్ధమా. మాలోహడ = మాలా + ఓహడ = మాలా + అవహృత ; మట్టిఓలిత్త = మట్టిఆ + ఓలిత్త = మృత్తికా + అవలిప్త ; జై. మహా. జలోహ = జల + ఓహ = జలౌఘ ; సంఠాణోసప్పిణి = సంఠాన + ఓసప్పిణి = సంస్థాన + అవసర్పిణి ; శౌర. గుడోదన = గుడౌదన ; వసంతోదార = వసంత + ఓదార = వసంతావతార ; కరరుహోరంప = కరరుహ + ఓరంప.

(ఆ) పరరూప సంధి కానప్పుడు రెండచ్చులును ప్రత్యేకముగ నిలుచును. ఉదాహరణములు : మహా. వాఅందోలణ - ఓణవిఆ = వాతాందోలనావనమిత ; అర్ధమా. ఖుడ్డగ - ఏగావలి = క్షుద్రైకావలి ; విప్పహాఇయ - ఓలంబ = విప్రహాజితావలంబ ; జై. మహా. సభా - ఓవాస = సభావకాశ.

4. యణాదేశ సంధి.

ప్రాకృతమున యణాదేశసంధి రాదు. సంస్కృతములోనే సంధి గలిగి ప్రాకృతమున మాఱిన రూపములు వివిధ వికారములతోఁ గనఁబడును. ఉదాహరణములు :

(అ) అచ్చులు ప్రత్యేకముగా నిలుచుటకు :

మహా. ణహప్పహావలి అరుణ = నఖప్రభావల్యరుణ ; రత్తిఅంధఅ = రాత్ర్యంధక ; సంఝా - వహూ - అవఊఢ = సంధ్యావధ్వవగూఢ ; అర్ధమా

'కావర' శబ్దమునకు రూపాంతరము. ఇదియు దేశ్యము కాదు. కావలము = పాపము, అని శ. ర. కారుఁడు వ్రాయుటయు సరికాదు.

"దేవపూజలఁ బొలిపోని - కావలంబు, బ్రాహ్మణోపాస్తిఁ బొలిపోని పాపచయము, నచ్యుతానంత గోవింద - హరిమురారి, యని తలంచిన యప్పుడ యడఁగిపోవు" విష్ణుపురాణము. 3-ఆ.

ఇందు 'కావల' శబ్దమునకు భీరుత్వమనియే యర్థము చెప్పవలెను.

సం. రాజన్ = ప్రా. రాజ = రాఅ = రాయ(చ) = హిందీ. రావ్, రాయ్; తెనుఁగు: రావు, రాయ.

సం. సూచికా = ప్రా. సూజిగా (సూదిఅ) = సూఇఅ = సూయిఅ = హిందీ: సూయిా, సూవీ; తెనుఁగు: సూది.

సం. భేద = ప్రా. భేఅ = ప్రాచీన హిందీ. భేవ. చూ. తెనుఁగు: బెవడు, బెగడు, బెంగ మొదలైనవి.

తెనుఁగున 'పమిడి, పవిఁడి, పయిఁడి; పోవు, గ్రామ్యా. పోయి; అవు, గ్రామ్యా. అయి; బావి, వ్యవహారము 'బాయి'; ఆవిరి, వ్యవహారమున 'ఆయిరి'; మొదలగువానియందు వకారము యకారముగాఁ గాని, యకారము వకారముగాఁ గాని మారుటవలన నేర్పడలేదు. ఉద్వృత్తాచ్చుల మధ్య వచ్చిన య, వల మూలమున నా భేదములు గలిగినవి.

(2) ఉద్వృత్తాచ్చులు రెండును గలిసి "ద్విత్వాంగు" లగుట (dipthongs): ఇట్టి మార్పు అశోకుని శాసనములందు కానఁబడుచున్నది; స్థవిర = థఇర = థైర; త్రయోదశ = త్రఇదస = త్రైదస; మయూర = మఊర = మఉర = మౌర = మోర; త్రయోదశ = తఏదస = తేదస; ఉజ్జయినీ = ఉజ్జేనీ. ఇట్టి మార్పుల మూలముననే సంస్కృతమందలి ఐ, అయ, లు ఏ గను, ఔ, అవ, లు ఓ గను మాఱినవి. ప్రాకృతభాషాపరిణామమునఁగూడ నిట్టి మార్పులు కలిగెను:

సం. కదల = * కదిల = * కఇల = * కైల = కేల = హిందీ: కేలా; తెనుఁగు: చక్కరకేళి (అరఁటిపండు.)

సం. చతుర్ = ప్రా. చఉ = చౌ = చో; సం. స్థవిర = ప్రా. థవిర = థఇర = థైర = థేర; సం. బదర = బదుర = బఉర = బౌర = బోర; బంగాళి; బోర్ మొదలైనవి.

(3) ఉద్వృత్తాచ్చులకు సంధి కలుగుట: ఉదాహరణములు:

సం. కుంభకార = ప్రా. కుంభ ఆర = కుంభార = కుంభర = కుమ్మర.

సం. ఆర్యవాట = ప్రా. అజ్జ ఆడ = తెనుఁగు: అజ్జాడ.

సం. ఉపాధ్యాయ = ప్రా. ఉఅజ్ఝాఅ = ఓఝ = తెనుఁగు : ఒజ్జ ; ఇంటిపేరు : వజ్ఝల.

సం. మల్లవాటి = ప్రా. మల్లఆడి (-డి) = తెనుఁగు . మల్లాడి ; ఇట్లే ఒడ్డాది, మండాది మొదలైనవి.

ఉద్వృత్తాచ్చు లొకటి కొకటి పరమైనప్పు డిట్టి మార్పులు కలుగుట చేతనే, తొంటి రూపములు నేటి యార్యభాషలయందు మఱుఁగుపడియున్నవి. అదేరీతిగ ద్రావిడభాషలయందును జరిగినది. ఈ మార్పులను గుఱియుం దుంచికొని తెనుఁగు పదముల వ్యుత్పత్తుల నాలోచించినచో నూటికి డెబ్బది వంతునన్నై నను శబ్దరత్నాకరమున దేశ్యములుగ గుర్తింపఁబడిన పదములు వైకృతములే యని నిర్ణయింపవచ్చును.

నేఁటి యుత్తరహిందూస్థాన భాషలయందు సంధి.

నేఁటి యుత్తర హిందూస్థాన భాషలలో ననేకములందు సంస్కృత ప్రాకృత శబ్దముల యంతమందు గల యచ్చులు లోపించుటచే నవి సాధారణ ముగ హలంతములుగ నిలిచినవి. అ, ఇ, ఉ, అను నచ్చులు కొన్నియెడలఁ బదాంతములందు వినవచ్చినను నవి యతిబలహీనములై తొలఁగిపోవుచుం డును. వానికచ్చుపరమైనయెడల పూర్వాచ్చుపోయి, పరమందున్న యచ్చు మాత్రము నిలిచి, పరరూపసంధి కలుగుచుండును. సింధీ, లహండా భాషలు మాత్రమింకను నజంతములుగ నిలిచి యున్నను, వీని యందును బరరూప సంధియే కానవచ్చుచున్నది. నేఁటి యార్యభాషలయం దెల్ల నిట్టిసంధియే కలదు. సంస్కృతమందలి హల్సంధియు నేఁటి యార్యభాషలయందు లేదు.

ద్రావిడ భాషలలో సంధి.

పై రీతిగా సంస్కృతమం దనేకవిధములుగాఁ గనఁబడు చుండిన సంధి విధానమంతయు ప్రాకృతములందే (1) అచ్చులు ప్రత్యేకముగా నిలిచి వాని మధ్యమున నొక యాగమాక్షరము చేరుట (2) పరరూపసంధి గలుగుట, అను రెండు విధానములు మాత్రమే నిలిచినవి. నేఁటి యార్యభాషల యందును నదే విధాన మనుసరింపఁబడుచున్నది. ద్రావిడభాషలలోని సంధి కూడ నార్యభాషా సంప్రదాయానురోధియే కాని వేఱుగాదు.

ప్రకృతిభావనివారణమను శీర్షికక్రింద నీ విషయమై యింతకుముం దీ గ్రంథమున వివరింపఁబడియున్నది. ప్రకృతిభావమును నివారించుటకు ద్రావిడభాషలందు ఇండోయూరోపియను భాషలలోని సంప్రదాయమే యనుసరింపఁబడుచున్నదని కాల్డువెల్లు వ్రాయుచు నాయా పోలికలను వివ

రించి యున్నాఁడు. ఆతని కీ విషయమున సిథియను భాషాసంప్రదాయము కనఁబడ లేదు.

కాల్డువెల్లి సంధి విషయమునసైనను ఇండో-యూరోపియను భాషల తోడి పోలికలను గుర్తించుట యాతని తత్త్వ దృష్టిని వెల్లడించుచున్నది. కాని, ఆతనివలె నీపోలికలకొఱకు జెండు, గ్రీకు, లాటిను భాషలవంకకు మనము పరుగిడనక్కఱ లేదు. అంతకంటె సమీపమున నేయున్న ప్రాకృత భాషలయందును ప్రకృతిభావనివారణమునకు 'వ,య,'లు చేరుచుండుటను మనము గమనించితిమి. 'వ'అనునది 'మ'గను, 'మ'అనునది 'న'గను మాఱుట ద్రావిడభాషలయందు సహజమే. కావున, వ, మ, న, లొకవంకను యకార మొకవంకను ప్రకృతిభావనివారణమున ద్రావిడ భాషలయం దుపయోగపడు చున్నది. మళయాళములో ఇకారముతో పదములు కనఁబడుచుండుటచేత నకారము ఇకారముగాను, ఇకారము యకారముగాను మాఱినవని కాల్డువె ల్లభిప్రాయపడినాఁడు. కొన్ని సందర్భములలో నకారమునకు బదులుగ ఇకారము మళయాళమునఁ గనఁబడుచున్నను, ఇకార మెన్నడైనఁ బ్రకృతి భావనివారణమున నుపయోగపడినట్లు మనకుఁ దెలియదు. కావున ఇకా రము యకారముగ మాఱినదనియు, మ, న, వ, ఇ, య, లన్నియు నేక వర్ణపు వికారములే యనియుఁ జెప్పుట సరికానట్లుతోఁచుచున్నది.

తమిళమున సంధి.

తమిళమున సంధికి 'పుణర్చ్చి' అని పేరు. అది నాలుగువిధములుగా నుండును :—

1. హలంత శబ్దము తుదిహల్లునకుఁ బరమందున్న యచ్చు చేరును. ఇట్టి సంధికి 'ఇయల్పు ప్పుణర్చ్చి' యని పేరు. ఇదిసంస్కృతములోని 'ఫలమ్+ అత్ర = ఫలమత్ర' అను దానిలోని సంధి వంటిది. ఉదా. నిలమ్+ఇరుక్కి- ఆదు = నిలమిరుక్కిఆదు మొదలైనవి.

2. రెండు పదములు సంధియందు గలియునప్పుడు పూర్వవర్ణమునకుఁ గాని, పరవర్ణమునకుఁగాని వికారములు కలుగ వచ్చును. దీనికి 'వికారప్పు ణర్చ్చి' అని పేరు. ఈ వికారము మూఁడు విధములుగా నుండవచ్చును: (i) 'తోన్ఱల్' లేక ఆగమాక్షరములు చేరుట (ఆగమసంధి) ; (ii) 'తిరిదల్' లేక ఒక వర్ణమునకు మఱియొకవర్ణ మాదేశ మగుట (ఆదేశసంధి); (iii) 'కెడుదల్' ఒక వర్ణముగాని, వర్ణములుగాని లోపించుట (లోపసంధి).

ఈ మూఁడు విధములఁ గాక మఱి యొక విధముగఁ గూడ సంధి కావచ్చును. (బహుళ సంధి.)

I. ఆగమ సంధి.

ఈ సందర్భమున రెండు విషయములను జ్ఞప్తియం దుంచుకొనవలెను. (i) రెండచ్చులు చేరియున్నప్పుడు వానికిఁ బ్రకృతిభావము కలుగదు. (ii) షష్ఠీతత్పురుష సమాసమునఁ బూర్వపదము తుది యచ్చునకుఁ బరమందుండు క, చ, త, ప లకు ద్విత్వము కలుగును. పూర్వ పరపదములకుఁ గేవల విశేషణ విశేష్య సంబంధమున్నను, పూర్వపదమున వర్ణలోపము గలిగినను నీద్విత్వము కలుగదు.

కొన్నియాగమ సంధి సూత్రములు.

(1) ఏకాజ్విశిష్ట హలంతపదమందలి యచ్చు హ్రస్వమై దానికి మఱి యొక పదము తొలియచ్చు పరమైనచో పూర్వపదాంత్యహల్లునకు ద్విత్వము కలుగును. ఈ సంధి సంస్కృతములోని 'సన్నచ్యుతః' మొదలగు వానిని పోలి నది. ఇట్లే తెలుఁగున 'దివ్యశక్తిన్నరుదుగ, రెండున్నర, అన్నిష్టసఖ' మొద లగు సంధి రూపము లేర్పడుచుండును.

ఉదా. మణ్+అరిదు = మణ్ణరిదు ; పొన్+అరుమై = పొన్నరుమై ; మొదలైనవి.

(2) పూర్వపదాంత్యాచ్చునకు మఱియొకపదము తొలియచ్చు పర మగునప్పుడు ప్రకృతి భావమును నివారించుటకు 'య'గాని 'వ'గాని యాగ మముగా వచ్చును. ద్రావిడభాషలయందెల్ల నీ 'య,వ' వర్ణము లాగమాక్ష రములుగ నున్నవి. కొన్ని ద్రావిడ భాషలలో నితర వర్ణములును నాగమ ములుగ రావచ్చును. సంస్కృతమునందలి యణాదేశ సంధికిఁ బ్రాకృతమున గలిగిన పరిణామ మీసందర్భమున స్మరింపఁ దగినది.

(అ) ఇ, ఈ, ఐ,లకచ్చు పరమగుచో యడాగమ మగును : ఉదా. ఇని+ ఉణ్డు = ఇనియుణ్డు. తీ+ఎరియుమ్ = తీయెరియుమ్ ; కై+ఐ = కైయై మొద లైనవి.

(ఆ) ఎ, ఏ, ల కచ్చు పరమగుచో 'య'గాని 'వ'గాని యాగమముగ రావచ్చును : ఉదా. అరశనే+అవన్ = అరశనేయవన్.

(ఇ) తక్కిన యచ్చుల కచ్చు పరమగు నప్పుడు 'వ'కారము మాత్ర మాగమ మగును : ఉదా. అదు+ఏ = అదువే; వర+ఇల్లై = వరవిల్లై, మొద లైనవి.

(3) నిర్దిష్టార్థక విశేషణములగు అ, ఇ, ఉ, లకుఁ గాని ప్రశ్నార్థక మగు 'ఎ'కారమునకుఁగాని హల్లుపరమైనచో నాహల్లునకు ద్విత్వము కలుగును. ఉదా. అ+మనిదన్ = అమ్మనిదన్ ; ఇ+వీడు = ఇవ్వీడు ; ఎ+వగై = ఎవ్వగై, మొదలైనవి.

పై వానికచ్చు పరమగునపు డాగమముగావచ్చిన యకారమునకో వకారమునకో ద్విత్వము కలుగును. ఉదా. అ+ఇరుమ్బు = అయ్యిరుమ్బు; ఇ+ఊర్ = ఇవ్వూర్ మొదలైనవి.

అ, ఇ, ఉ,ల రూపముతో నిర్దిష్టార్థక విశేషణములును, 'ఎ' అను రూపముతో ప్రశ్నార్థక విశేషణమును సంస్కృత ప్రాకృతములందు లేకుండుటచే నిట్టి సంధి కాభాషలలోఁ బ్రసక్తి లేదు. కాని, సంస్కృతమున 'అ+ఛలమ్= అచ్ఛలమ్' మొదలగు సంధి రూపము లీసందర్భమున స్మర్తవ్యములు.

తెనుఁగున 'త్రికంబు మీఁది యసంయుక్త హల్లునకు ద్విత్వము బహుళంబుగానగు; ద్విరుక్తంబగుహల్లు పరంబగునపు డాచ్ఛికంబగు దీర్ఘంబునకు హ్రస్వంబగు ' ననుసూత్రములందు పై విషయమే వివరింపఁబడి యున్నది.

(4) అచ్చుపకుఁ బరమందున్న క, చ, త, ప, లకు ద్విత్వముగలుగును. ఉదా. మట్ట + కారియమ్ = మట్టక్కారియమ్; ఇన్ద + శత్తమ్ = ఇన్దచ్చత్తమ్, మొదలైనవి. ఈ సూత్రము సర్వత్ర వర్తింపదు:

I. ప్రశ్నార్థ కావధారణార్థక శబ్దములపై ద్విత్వముకలుగదు: ఉదా. అవనా కొడుత్తాన్; అవనే కొడుత్తాన్.

II. సంబోధన ప్రథమారూపముపై ద్విత్వము కలుగదు: ఉదా.అణ్ణా! కొడుమ్.

III. సంపూర్ణ క్రియా పదముమీఁదను ద్విత్వము కలుగదు: ఉదా. శెన్ద్రై తమ్బి!

IV. సంబంధార్థక క్రియాజన్య విశేషణముపై ద్విత్వముకలుగదు: ఉదా. ఓడినకుదిరై.

V. విశేషణముగ వాడఁబడు ధాతురూపముపై ద్విత్వము కలుగదు: ఉదా. ఆడు కాల్.

VI. సర్వనామముపై ద్విత్వముకలుగదు: ఉదా. అదు పెరిదు.

VII. విశేష్యముల విభక్తి రూపములపై ద్విత్వము కలుగదు: ఉదా. అవనోడు పో; ఎనదు తలై -ఈ విషయమున సాధారణముగ ద్విత్వీకరణ మొక మార్గము ననుసరించిలేదు. అందును బూర్వపరపదములలో నొకటిగాని రెండుగాని సంస్కృత శబ్దములగుచో ననేకవిధములుగ నీ సంధికార్యము కలుగుచుండును. కాని, పూర్వపదము పరపదమునకు సంబంధార్థమున వచ్చినపుడు పూర్వపదాంత్యవర్ణమునకు లోపము కలిగినపుడును బరమందుండు క, చ, ప, త లు ద్విత్వము నందుచుండునని సామాన్యముగఁ జెప్పవచ్చును.

(5) య, ర, ఴ, లకు పరమగు క, చ, త, ప, లు సాధారణముగ ద్విత్వము నందుచుండును: ఉదా. పొయ్ + చెల్వమ్=పొయ్చ్చెల్వమ్; నీర్ + కుమిఱి = నీర్క్కుమిఱి మొదలైనవి.

(6) ఏకాజ్విశిష్టపదముల తుదినుండు య, ఐ, లకు పరముగవచ్చు ఞ, మ, న, లకు తఱచుగ ద్విత్వముకలుగును: ఉదా. మెయ్ + ఞానమ్ = మెయ్ఞ్ఞానమ్. తెనుఁగున నిట్టి ద్విత్వముకలుగదు. సరళాదిపదము పరమైనచో నొకప్పుడు సరళవర్ణమునకుఁ బరుషవర్ణ మాదేశమగుచుండును.

II. ఆదేశ సంధి.

(1) పదాంత మందలి మకారమునకు క, చ, త, లు పరమగుచో మకారమునకు ఙ, ఞ, న, లు వరుసగా నాదేశమగును: ఉదా. ఎమ్+కళ్ = ఎఙ్గళ్; పావమ్ + శెయ్దేన్ = పావఞ్జెయ్దేన్; పణమ్ + తన్దాన్ = పణన్దన్దాన్ మొదలైనవి.

తెనుఁగున నిట్టిమార్పు ద్రుతమునకుఁ గలుగుచుండును. ద్రుతము పూర్ణబిందువుగా మాఱునప్పు డాబిందువునకుఁ బరమందుండు వర్గీయహల్లునకు సంబంధించిన యనునాసికధ్వని కలుగుచుండును. తళుకుంగజ్జెలు, వెంజెఱువు, బెళుకుండెక్కులు, చేయందోడరు, ఇహముంబరమున్ - మొదలగు నుదాహరణములఁ బూర్ణబిందువు ననునాసికధ్వనులను గమనింప వచ్చును.

(2) తమిళమున ణ, ళ, కారములకు క, చ, త, ప, లు పరమగుచో ణ, ళ, లకు 'ట' కార మాదేశమగును: ఉదా. ఉళ్ + పిరవేశిత్తాన్ = ఉట్పిరవేశిత్తాన్; నాళ్ + తోఱుమ్ = నాడోఱుమ్ (ఇచట 'త' కారమునకు లోపము కూడఁ గలిగినది.)

(3) నకార లకారములకు క, చ, త, ప లుపరమగుచో న, ల, ల స్థానమున 'ఱ' కారమువచ్చును: ఉదా. పొన్ + శాడి = పొఱ్శాడి; పొన్ + తగడు = పొఱ్ఱగడు (ఇచట తకారముగూడ వికారము నొందినది); కల్ + కూడమ్ = కఱ్గూడమ్; కడల్ + తిరై = కడఱ్ఱిరై (ఇచట తకారము శకటరేఫముగ మాఱినది. ద్విత్వ శకటరేఫమునకు 'ట్ర' లేక 'త్ర' అనునుచ్చారణము కలుగును.)

ప్రాచీన తమిళ వాఙ్మయమున నిట్టియెడల ఆయ్దమ్ (ஃ) కూడ చేరుచుండును. కొన్నియెడల ఆయ్దము శకటరేఫ స్థానమునఁ జేరును.

(4) ల, ళ, లకు నకార మకారములు పరమగుచో నవి వరుసగ న, ణ లుగ మాఱును. 'ళ' కు 'ణ' ఆదేశమగునపుడు న, మ లుగూడ ణకారములగును. లేదా, నకారము లోపించును. మకారము లోపింపదు:—ఉదా.

నల్ + నూల్ = నన్నూల్; అరుళ్ + నాదన్ = అరుణాదన్; కల్ + మలై = కన్మలై; ముళ్ + ముడి = ముణ్ముడి, మొద.

(5) ణ కుఁ బరమందు వచ్చిన నకారము ణకారముగ మాఱును. నకారమునకుఁ బరమగుచో వల్లే నిలుచును. ఉదా. కణ్ + నీర్ = కణ్ణీర్. తన్ + నలమ్ = తన్నలమ్. ఒకప్పుడు ద్విత్వహల్లున నొకహల్లు లోపించును;

III. లోపసంధి.

(1) మొదటి యచ్చు హ్రస్వమగు ద్వివర్ణయుతపదములందుతప్ప తక్కిన పదముల తుదినుండు ఉకారమునకు 'కుత్రియలుగర', మనిపేరు. దీనిపై నచ్చు పరమగునపు డాయుకారము లోపించును. ఉదా. మాడు + ఉణ్ణు = మాడుణ్ణు. కాని, పశు + ఉణ్ణు = పశువుణ్ణు ('పశుణ్ణు' అనికాదు). కొన్ని యెడల ద్వివర్ణాత్మకములై తొలుత హ్రస్వముగల యుకారాంతపదములపై నచ్చుపరమగుచో నొకప్పు డా తుది యుకారమునకు లోపము కలుగవచ్చును. ఉదా. ఇదు + ఎన్న = ఇదెన్న.

తెనుఁగున నుత్వసంధి నిత్యము. తమిళమున నాగమముగావచ్చు 'వ' కారము తెనుఁగున శబ్దగతమై విభక్తి ప్రత్యయ మగుచున్నది. తమి. పశు; తెనుఁగు: పశువు మొద.

(2) మకారమునకు మకార నకారములు పరమగుచో పూర్వ మకారమునకు సాధారణముగ లోపము కలుగును. ఉదా. కాలమ్ + మాఱుమ్ = కాలమాఱుమ్; నామమ్ + నల్లదు = నామనల్లదు (ఇట్టిలోపము కావ్యములందు మాత్రము కాన్పించును).

తెనుఁగున పడ్వాదులు పరమగునపుడు మువర్ణకమునకు లోప పూర్ణ బిందువులు విభాషనగును. పడ్వాదులనుటచే నన్నియెడలను నీలోపము కలుగదు. భయపడు, భయపెట్టు, అని యగునుకాని 'భయచెందు' అని కాదు. అట్లే కర్తృవాచి మువర్ణకమునకుఁ దెనుగున లోపముకలుగదు. 'గజము వడియె' అని యగును కాని, 'గజపడియె' అని కాదు.

IV. ప్రకీర్ణక సంధి, లేక బహుళసంధి.

తమిళమున సంధివశమునఁ గలుగు మార్పులనన్నిటి నిచట వివరింప వీలులేదు. రెండు విషయములను మాత్రము తెలిపి తృప్తిపడవలసి యున్నది.

(1) సమాసమునందు సూత్రీకరింపవీలులేని కొన్ని మార్పులు కలుగును. పనై + కాడు = పనంగాడు. ఇచట ఐత్వమున కనునాసికవర్ణ మాదేశముగ వచ్చినది.

(2) కొన్నియెడల పదగత వర్ణములు లోపించును. ఉదా. తిరువుళ్లమ్, తిరువుళమ్ ; ఇల్లాదవన్, ఇల్లాన్, ఇలాన్ (ఇట్టి లోపము కావ్యభాషయందు తఱచుగఁ గాన్పించును).

మళయాళమున సంధి.

మళయాళమున సంధి, స్వరసంధి యనియు వ్యంజనసంధి యనియు, రెండువిధములు. స్వరసంధి ఆగమసంధి లోపసంధియని రెండువిధములు. ఆగమ సంధియందు సాధారణముగ య, వ అను వ్యంజనములు చేరుచుండును.

వకారాగమమున కుదాహరణములు: పల + అణ్డుం=పలవాణ్డుం ; అ + ఇడం = అవిడం; చెయ్దు+ఆరై = చెయ్దువారై.

యకారాగమమున కుదాహరణములు: అల్ల + ఓ=అల్లయో ; వన్న+ ఆళ్ = వన్నయాళ్ మొదలైనవి.

అకార లోపమునకు: ఇల్ల + ఏదుం = ఇల్లేదుం ; వెణ్ణకట్ట + ఉణ్ణి=వెణ్ణ కట్టుణ్ణి మొదలైనవి.

యకారాగమము తాలవ్యాచ్చులపై స్వరము పరమగునపుడు కలుగును: వటి + అరికె = వటియరికె ; తీ + ఇతు=తీయితు ; తల + ఓడు=తలయోడు; కై + ఉట్టు = కైయుట్టు మొదలైనవి.

వకారాగమ మోష్ఠ్యస్వరములపై స్వరముపరమగునపుడు కలుగును: తెరు + ఉం = తెరువుం ; పోగున్ను + ఓ = పోగున్నువో ; పూ + ఆడ = పూవాడ ; కో +ఇల్=కోవిల్ మొదలైనవి. కాని, ఉండో + ఎన్ను=ఉండో యెన్ను మొదలైనవి.

ఆకారముపై వకారా మాగమమగును: వా + ఎన్ను = వావెన్ను ; వృథా + ఆక్కి = వృథావాక్కి; ఈకాలమున నిట్టి సందర్భములందు యకా రముగూడ నాగమముగా వచ్చును: ఒల్లా + ఇతు = ఒల్లాయితు ; భక్త్యా + అవన్ = భక్త్యాయవన్ మొదలైనవి.

సంధియందు నిత్యముగ లోపించు స్వరమున 'కర యుకార' మని పేరు. ఎనిక్కు + అల్ల = ఎనిక్కల్ల ; కణ్ణు + ఎడుత్తు = కణ్ణెడుత్తు మొదలైనవి. కాని, 'అతు' అనునది 'అతువుం' అగును. ఈ రెండురూపము లును సాధువులె.

వ్యంజన సంధి.

వ్యంజన సంధియందు లోప, ఆదేశ, ద్విత్వములు కలుగుచుండును.

లోపము: వశం + ఆక్కుక = వశాక్కుక ; భిన్నం + భిన్నమాయ్ = భిన్నభిన్నమాయ్ ; చెయ్య + వేణం = చెయ్యేణం ; అజ్జు + నిన్న = అజ్జున్న ; చెయ్యాదె + కణ్ణు = చెయ్యాడ్డు ; కీలు + పెట్టు = కీలొట్టు మొదలైనవి.

ఆదేశము:—ఒకవ్యంజనమునకు మఱియొక వ్యంజనము పరమగునపుడు వ్యంజనాదేశము కలుగును. ఈ యాదేశము సాధారణముగ ననునాసికాక్షరములపైఁ గలుగుచుండును. ఉదా మణ్ + చిర = మంజిర ; అలిన్ + కీలు = ఆలింగీలు ; ఎన్ + పోట్టి = ఎంబోట్టి ; వరుమ్ + తోరుమ్ = వరున్దోరుమ్ ; చాగుమ్ + నేరం = చాగున్నేరమ్ ; పెరుం + కోవిల్ = పెరుంగోవిల్ మొదలైనవి. అనునాసికేతరాక్షరముల కాదేశము క్వాచిత్కముగాఁ గనఁబడుచున్నది. ఉదా. ఎణ్ + దిశ = ఎణ్డిశ ; విణ్ + తలమ్ = విణ్డలమ్ ; మున్ + కాట్చి = ముల్కాట్చి ; పిన్ + పాడు = పిల్పాడు ; నెల్ + మణి = నెన్మణి ; ఉళ్ + మోహామ్ = ఉన్మోహమ్.

ద్విత్వము: తాల్వ్యహ్రస్వములకును, దీర్ఘస్వరములకును పదములతుది ఉకారములకును, నొక యక్షరము పరమగునప్పుడు ద్విత్వము తఱచుగనగును: తీ + పత్తి = తీప్పత్తి ; పిలా + కీలు = పిలాక్కీలు ; పుల్లి + పులి + తోల్ = పుల్లిప్పులిత్తోళ్ ; పుదు + చోల్ = పుదుచ్చోల్ ; పోర్ + కళం = పోర్క్కళం ; పట + జనం = పటజ్జనం : వత్తి + శరం = వత్తిశ్శరం.

ఏకస్వర యుక్తమగు హలంత శబ్దముపై స్వరము పరమగుచో ద్విత్వమగును: ఉదా. కణ్ + ఇల్ల = కణ్ణిల్ల ; మొదలైనవి.

ద్విత్వమునకు లోపముగలిగి సమాసములందు ప్రయోగింపఁబడును: ఉదా. మణల్ + తీట్ట = మణత్తిట, మణత్తిట్ట ; కడల్ + పురం + కడల్ పురం, కడప్పురం ; మక్కళ్ + తాయం = మక్కళ్తాయం, మక్కత్తాయం.

కన్నడమున సంధి.

1. స్వరసంధి.

(1) అ, ఇ, ఉ, ఎ, లకు స్వరము పరమగునపుడు సంధితఱచుగ నగును: ఉదా. అచ్చ + ఆనె = అచ్చానె ; దాటి + ఇట్టం = దాటిట్టం ; సుత్తు + ఓవె = సుత్తోవె ; సేసె + ఇక్కిదం = సేసిక్కిదం.

నామరూఢిచెడుచో నట్లు స్వరసంధి చేయఁగూడదు: పటు + ఏక వాక్యం = పటువేకవాక్యం ('పటేకవాక్యం' అనికాదు.) ; విధు + ఇదు = విధువిదు ('విధిదు' అనికాదు.) ; కుడు + ఇల్ల = కుడువిల్ల ('కుడిల్ల' అనికాదు).

(2) ఆ, ఇ, ఈ, ఎ, ఏ, ఐ, ఓ లకు స్వరము పరమగునపుడును షష్ఠీవిభక్తియందు వచ్చు అకారముపై అవధారణార్థక ఎకారము పరమగు

నపుడును యడాగమమగును: ఉదా. అ + ఇర్ద = అయిర్ద; కవి + అర్ = కవియార్ ; స్త్రీ + ఎంబ = స్త్రీయెంబ ; పసె ఇర్దం = పసెయిర్దం ; ఉషే+ఎందు=ఉషేయెందు ; జో + ఎందు=జోయెందు ; అతన + ఎ = అతనయె ; మొదలైనవి.

(3) పదమునకు ఇకార మాదియందుగల ప్రత్యయము పరమగు నపుడును అకారాంత ధ్వన్యనుకరణశబ్దముల కిచ్చుపరమగునపుడును యడాగమమగును: ఉదా. శుద్ధ + ఇసిదం = శుద్ధయిసిదం ; నిర్ణ + ఇసిదం = నిర్ణయిసిదం ; ఒర + ఇసిదం = ఒరయిసిదం ; మేళ + ఇసిదం = మేళయిసిదం ; పటపట + ఎందు = పటపటయెందు, మొదలైనవి.

(4) ఉ, ఊ, ఋ, ౠ, ఓ, ఔ, ల కచ్చుపరమగుచో నారెండచ్చులకును నడుమ వకార మాగమముగా వచ్చును. కన్నడపదముల కిట్టిసందర్భములందు వచ్చు నాగమవర్ణము వకారముగాక యకారముగూడ కావచ్చును ; కాని,పైయచ్చు లంతమందుగల సంస్కృత పదములపై 'వ'కారము మాత్ర మాగమముగా వచ్చును: ఉదా. విభు+ఇళెయొళ్ = విభువిళెయొళ్ ; కర్తృ+ఆద=కర్తృవాద ; ౠ+ఇత్తం = ౠవిత్తం ; గో + అం = గోవం ; గ్లౌ + అం = గ్లౌవం మొదలైనవి.

ఇ, ఈ లకు ఇ, ఈ లుపరమగు నప్పుడును వ - కారమాగమము కావచ్చును: ఉదా. ఈ + ఇదు = ఈవిదు ; ఈ + ఇవు = ఈవివు ; (ఇ + ఇదు = 'ఇవిదు' కూడఁ గావచ్చును.)

కన్నడపదములపై నాగమ యు, వ లకు బహుళముగ లోపము కలుగును: ఒత్తె + ఇట్టం = ఒత్తిట్టం ; ఒత్తెయిట్టం ; మాతు + ఎల్లం = మాతెల్లం, మాతువెల్లం ; సొవడు + ఒందు = సొవడొందు, సొవడువొందు మొదలైనవి.

(5) ప్లుతోచ్చారణమునందును ఎ, ఏ, ఒ, ఓ, లు నిపాతములగు నప్పుడును, అవధారణ, విశంకార్థము లందును, ఎ, ఏ, ఒ, ఓ, ల కచ్చు పరమగునపు డెట్టివర్ణములు నాగమములు కావు. పూర్వపరాచ్చులు ప్రకృతి భావముననిలుచును: ఉదా. నిపాతము: ఎలె + ఇదల్తె = ఎలెఇదల్తె. - అవధారణము: నుడిదనో + అదు=నుడిదనో అదు; అతనె + అంబుజోదరం=అతనె అంబుజోదరం. - విశంక: ఆనెయొ + అద్రియొ=ఆనెయొ అద్రియొ. - ప్లుతోచ్చారణము: కు, కూ, కూ, కి, ఎందు కోటి కూగితాగళ్ ; మొదలైనవి.

(6) శ్లాఘాత్క్షేపార్థములందువచ్చు 'ఓ'కారము మీఁదను, అంగీకారార్థకమగు 'ఎమ'శబ్దము మీఁదను, ఆశ్చర్యార్థకమగు 'ఆ'కారము మీఁదను;

ఖేదార్థకావ్యయములమీఁదను నచ్చు పరమగునపు డాగమవర్ణములు చేరవు, అచ్చులు ప్రకృతిభావమున నిలుచును:

ఉదా. శ్లాఘ: ఎంతెంతో అః కబ్బమొళ్లిత్తాయ్తు.-ఆక్షేపము: ము_త్తిదనో ఇందె కోంటె ఘూళిపటం.-'ఎమ'శబ్దమునకు: నిమగక్కేమ అబ్జగర్భనాయుం శ్రీయుం; అంగీకారార్థ కాకారమునకు: పాలా అమర్దా ఇనిమగడా ఆనా ఇమ్మడియా ఎరటుక్కదిరెయా ఇర్బర్రైక్కుదువా! ఖేదమునకు: అయ్యో, అక్కటా, ఇంద్రంగె కేడాయ్తె ?-మొదలైనవి.

(7) పొఱ, ఒళ, పొస, పటి, ఎళ, అనుపదములపై నచ్చుపరమగుచో సంధికాక పూర్వపరాచ్చులు ప్రకృతిభావమున నిలుచును: ఉదా. పొఱ అడి; ఒళఆట్టం; పొసఅడకె, పటిఅలగు, ఎళ అంచె.

(8) కరె + అల్; ఇర + అదె: అనువాని సంధివిషయమునను, పద్యార్థ వాక్యావసానములందును, సంస్కృతవాక్యముల కనుకరణమందును, ధ్వన్యనుకరణ శబ్దములమీఁదను, పూర్వాచ్చునకు ఋకారము పరమగునప్పుడును ప్రకృతిభావము వైకల్పికముగ నగును: కరె అల్, కరెయల్; ఇరఅదె, ఇరదె.-వాక్యావసానమున: కః? కేనార్థి? కోదరిద్ర ఎనితుమనితుమం ధర్మజం సూఱెగొట్టం ; - అనుకరణ విసంధి: " కవక్కవ ఎలెఎలె ఉఊ పుగల్ పుగలెందు. అనుకరణ సంధి: ఛంమెంబ. ఘటఘటెంబ ; - ఋకార విసంధి: ఎసెగుం ఋజ్వాగతం కణ్గొళిసుగు మళవట్టిర్ద ఋజ్వాగతం ; ఋకారసంధి : సరసమృజు వీరనెందు.

(9) వర్ణములకు సంధిని గూర్చునపు డశ్లీలార్థము స్ఫురింపకుండఁగను, సంధివైకల్పికముగిదాయని ప్రసిద్ధమగు సంధిచేపకుండఁగను జూచికొనవలెను. సంధియందు రెండురేఫములను గాని, శ్రుతికటువులగు వర్ణములను గాని చేర్పఁగూడదు: బందర్రామర్, విద్వత్త్ర్సయపు, ఇట్టి సంధులను బరిహరింపవలెను.

(10) అవధారణార్థక 'ఎ' కారము తన నియతార్థమునఁగాక యితరార్థమునఁ బ్రయోగింపఁబడినప్పుడును, 'అరె'అను పదము సగమను నర్థమునఁగాక యల్పార్థమునఁ బ్రయోగింపఁబడినప్పుడును సంధిచేయవలెను: ఉదా. అనియతావధారణము; మామరనల్లదిల్ల, తనిగంపిన మల్లిగె 'యల్లదిల్ల'. - అల్పార్థకమగు 'అరె' కు: కురుపతియం విష్ణు బేడిదం ధరెయరెయం.

హల్సంధి.

(1) సంధియందు పరపదము నాదియందుండు క, త, ప, లు బహుళముగ గ, ద, బ, లు గామాఱును: ఉదా. పటి + కన్నడ = పటిగన్నడ ;

కణ్ + తెఱవు = కణ్దెఱవు ; కణ్ + పని = కణ్బని. - బహుళమనుటచే 'తలెకట్టు, బెసెకోల్, ఒళకయ్, ఏడుపండి' మొదలగు వానియందు క, త, ప, లకు గ, ద, బా దేశము లేదు. చ, ట, లకు జ, డ, లెన్నడును రావు: ఉదా. కడుచాగి, కణ్బల్లం, కడుటుక్కు, మాణికటిక్కె, మొదలైనవి.

(2) ఒఱ్, ఇఱ్, పదములమీఁదను, శకటరేఫస్థానముల వచ్చిన రేఫముమీఁదను, డకారస్థానమున వచ్చిన ఱకారముమీఁదను, క, త, ప, లకు గ, ద, బ, లు రావు: ఉదా. ఒక్కైఁ, ఒత్తుఁత్తు, ఒప్పిఁడి ; ఇక్కోఁడి, ఇత్తఁలె, ఇప్పఁత్తు, మాఱ్ + కోరల్ = మాక్కోఁరల్ ; మాఱ్ + తలె = మాత్తఁలె ; బేఱ్+పట్టం = బేప్పఁట్టం ; కాడు + కిచ్చు = కాట్కిచ్చు ; కాడు + తుఱు = కాట్తుఱు ; కాడు + పురం = కాట్పురం మొదలైనవి.

'కెళగణ' శబ్దమున ళాదేశముగ వచ్చు 'కిట్' అనుదాని టకారమునకుఁ బరమగు క, త, ప, లకును గ, ద, బ, లు రావు: కిట్కాఱె.

(3) అచ్చులకును, పొల్లులగు హల్లులకును బరమగు ప, బ, మ, లకు బహుళముగ వకారమాదేశమగును: ఉదా. అచ్చులకు (i) పకారము పరమైనందుకు: ఎళ + పెఱె = ఎళవెఱె ; బెళె + పొల = బెళెవొల. - (ii) బకారము పరమైనందుకు: కడు + బెళ్పు = కడువెళ్పు. - (iii) మకారము పరమైనందుకు: మర + మణిగం = మరవణిగం మొదలైనవి. - పొల్లగు హల్లునకు : (i) నీర్ + పొనల్ = నీర్వొనల్ (ii) మెయ్ + బసవు = మెయ్ వసవు ; (iii) మెల్ + మాతు = మెల్వాతు మొదలైనవి - ఆదేశవ్యంజనమునకు వత్వము రాదు: ఇఱ్ + బాళ్ = ఇర్బాళ్ ('ఇర్వాళ్' అనికాదు) ; ఇఱ్ + పడి = ఇర్పడి ('ఇర్వడి' అనికాదు.) ; ఇఱ్ + పొడె = ఇర్పొడె ('ఇర్వొడె' అనికాదు)

వకారాదేశము బహుళమనుటచే 'కణ్బేటం, కణ్బేసు, కర్బేడరె ; సుడుబాడు ; బాళ్పనె ; పాట్పనె ; కత్తురి మిగం ; కయ్పుటె ; పూపుణుంబు ; పల్పటె' మొదలగు వానిలో వకారాదేశము కలుగలేదు.

(4) య, ల లకుఁ దప్ప తక్కిన వ్యంజనములకుఁ బరమగు సకారము బహుళముగ, స, చ, ఛ, లుగ మాఱును. (i) నుణ్ + సర = నుణ్చర. (ii) పొన్ + సురిగె = పొంజురిగె ; మున్ + సూర్ = ముంజూర్ ; మున్ + సెఱంగు = ముంజెఱంగు. (iii) పదినెణ్ + సాసిరం = పదినెణ్ఛాసిరం ; ఇర్ + సాసిరం = ఇర్ఛాసిరం ; నూఱ్ + సాసిరం = నూఱ్ఛాసిరం మొదలైనవి.

బహుళగ్రహణముచే 'కణ్సోలం, మేణ్సుర, బెళ్సరి, కళ్సవి, బాయ్సవి, మెయ్సవి, బల్సొనె, కల్సెరె, మెల్సరం మొదలగువానియందు సకారమునకు మార్పు కలుగదు.

(5) న్, ణ్, ల్, య్, ళ్, అనుహల్లు లంతమందుగల యేకాజ్విశిష్టనామప్రాతిపదికములలోని యచ్చు హ్రస్వమగుచో వాని కచ్చు పరమగునపుడు పదముతుదిహల్లునకు ద్విత్వము కలుగును: ఉదా. వెన్ + అప్పళిసె = వెన్నప్పళిసె ; వెణ్ + అంతెవ్రుల్ = వెణ్ణంతెవ్రుల్ ; కల్ + ఎల్లం = కల్లెల్లం ; మెయ్ + అ = మెయ్య; ముళ్ + ఆగి=ముళ్ళాగి.

(6) న్, ణ్, ల్, య్, ళ్ అంత మందుగల యేకాజ్విశిష్ట క్రియాపద ప్రాతిపదికములకు 'అల్' అనునది చేరునప్పుడు ద్విత్వము కలుగదు ; కొన్ని యకారాంతములగు నేకాజ్విశిష్టక్రియాప్రాతిపదికములకును, ద్విస్వరవిశిష్టమగు 'ఆరయ్' అనుదానికిని ద్విత్వము వైకల్పికముగనగును ; ఉయ్, నెయ్, సుయ్, బయ్, అనువానికి స్వరము పరమగుచో వ్యతిరేకార్థక రూపములమీఁదను ద్విత్వము తప్పకనచ్చును ; 'ఆరయ్' అనుదానికిఁ దప్పఁ దక్కినవానికి 'ఎ' అను ప్రత్యయము చేరునప్పుడు ద్విత్వము కలుగదు: ఉదా. (i) ఎన్ + అల్ = ఎనల్ ; ఉణ్ + అల్ = ఉణల్ ; కొల్ + అల్ = కొలల్. (ii) పొయ్ + అల్ = పొయల్ ; పొయ్యల్ ; కొయ్ + అల్ = కొయల్, కొయ్యల్ ; ఆరయ్ + అల్ = ఆరయల్, ఆరయ్యల్ ; (iii) ఉయ్యం, నెయ్యర్, సుయ్యయ్, బయ్యవు. (iv) ఎనె, కొలె, ఉణె ; మొదలైనవి.

(7) 'కళ్' అనుదానియందు తప్ప న్, ణ్, ల్, య్, ళ్, అంత మందుగల యేకాజ్విశిష్టధాతువులకు వ్యతిరేకార్థక ప్రత్యయము పరమగునప్పు డాహల్లులకు ద్విత్వము తప్పకకలుగును: ఉదా. (I) ఎన్నం ఎన్నర్ ; ఉణ్ణం, ఉణ్ణర్ ; మెల్లయ్, మెల్లర్ , బయ్యెన్, బయ్యెవు ; కొళ్లెన్ , కొళ్లెవు ; (ii) ఎన్నదె, తిన్నదె, ఉణ్ణదె, ఒల్లదె, బయ్యదె, కొళ్ళదె. (iii) కళల్‌పాదం, కళల్‌బందం, కళదె బందం మొదలైనవి.

తెనుఁగున సంధి.

"పూర్వ పరస్వరంబులకుఁ బరస్వరం బేకాదేశంబగుట సంధి నాఁబడు" అని చిన్నయసూరి నిర్వచించినాఁడు. ఇందువలనఁ దెనుఁగున సంధియన నచ్సంధి మాత్రమనియు, నందును, బరరూపసంధి మాత్రమే యనియు నాతని యభిప్రాయమని స్పష్టపడుచున్నది కాని, ద్రుతముపై బరుషములకు సరళాదేశము, గసడదవాదేశము, లోపసంశ్లేషవిధులు, ఆమ్రేడితసంధి, క్రొత్తాదులు, ప్రాతాదులు మొదలగువాని కేర్పఱిచిన విధులు, వీనినన్నిటి నాలోచించినచో నాతని నిర్వచనము సమగ్రము కాదని తోఁపకపోదు.

సంధినిర్వచనమున కేవలస్వరమునే ప్రధానముగఁ దలంచుట సరికాదు. ఆంధ్రమున నన్నికాలములందును నన్నిపదములును సజాతీయములుగానే యుండెనని చెప్పవీలులేదు. తమిళ కన్నడములందువలె ప్రాచీనాంధ్ర శబ్దములలోఁ గొన్ని హలంతములుగఁ గూడనుండెను. కావున, తెనుఁగున హల్సంధికూడ నున్నదని గ్రహింపవలసి యుండును.

'వ్యవహారమునఁ గొన్నియెడలఁ బూర్వరూపసంధియుఁ బ్రకృతిభావమును గూడ గాన్పించుచుండును: ఉదా. చేప్పేఅంత సులభముకాదు చేయడము ; మాఅమ్మ. 'చెప్పేటంత' అను రూపము సాధారణముగఁ గాన్పించుచున్నను, లోకములో 'చెప్పేఅంత' అనికూడ వినఁబడుచున్నవి. అట్లే, 'మాయమ్మ' అను నుచ్చారణము వినఁబడుచున్నను అది పామరజనోచ్చారణమయినట్లును, 'మాఅమ్మ' అనునది యుత్తమజాతులవారి యుచ్చారణమయినట్లును గొందఱందురు.

ఇట్లే సంస్కృతమునందలి 'మౌక్తికమ్' మొదలగు పదములు ప్రాకృతమున 'మోత్తిఅమ్' మొదలగు రూపములఁ దాల్చి తెనుఁగున 'ముత్తిఅమ్' ఐ, పదమధ్యమందున్న ఉద్వృత్తాకారము పూర్వస్వరమగు ఇకారముతోఁ గలిసి, యణాదేశ సంధి గలిగి 'ముత్యము' అను మొదలగు రూపము లేర్పడుచున్నవి.

ఇట్లు ప్రాకృతమునందుఁ గొన్నియెడల సంస్కృతసంధులు కొన్ని కానవచ్చుచున్నను, తెనుఁగు గ్రంథములలో సాధారణముగ బరరూపసంధియు, సంధిరాహిత్యము యాగమమును, ద్రుతప్రకృతిక శబ్దములపై నకారముతోడి స్వరము కూడికయును మాత్రము కాన్పించుచున్నవి.

అచ్సంధి

తెనుఁగున తత్సమ శబ్దములు గాని, ఆచ్ఛికశబ్దములుగాని ప్రథమా విభక్తియందు సాధారణముగ అ, ఇ, ఉ, అను హ్రస్వాచ్చులలో నంతమగుచుండును. ఏకాక్షరములును దీర్ఘములునగు సంస్కృతశబ్దములు తెనుఁగున తత్సమములు లగునప్పుడు వానిదీర్ఘము నిలుచుటచే నట్టి దీర్ఘస్వరాంత పదములును గొన్నికలవు: ఉదా. క్ష్మా, శ్రీ మొదలైనవి ఇట్టి దీర్ఘాంతైకాక్షర శబ్దములన్నియుఁ దెనుఁగునఁ దత్సమములు కావు: ఉదా. మా, ధీ మొదలైనవి. సంస్కృతమునందలి ఊకారాంతైకాక్షర శబ్దములన్నియుఁ దెనుఁగునఁ దత్సమములు కాలేదు: ఊ = శివుఁడు ; కూ = కురూపియగుస్త్రీ ; గూ = మాలిన్యము ; జూ = వేగము, సరస్వతి ; ద్రూ = బంగారము ; ధూ =

కంపము. భూ, భూ లకు ప్రథమైక వచనమునఁ బ్రత్యేకరూపములు గలిగినవని చెప్పదుడుగాని యవి ప్రథమారూపములగునో కావో చెప్పవీలులేదు. ఆచ్ఛికములగు ఆకారాంత, ఈకారాంత శబ్దములును గొన్నికలవు: నవలా, లకోరీ, మొదలైనవి. ఇయాంతములగు నాచ్ఛిక శబ్దములు హ్రస్వ ఎకారాంతములు నగును: వన్నియ, వన్నె మొదలైనవి. క్రియారూపములన్నియు అ, ఇ,ఉ, లతో నంతమగును. చెప్పక, చేసి, కొట్టుదురు మొదలైనవి. ఒకప్పుడీ యంతములు ద్రుతముతోఁ గూడియుండును: చేయన్, వింటిన్, చేయుదున్, మొదలైనవి. ఎకారాంతములగు కొన్ని సంపూర్ణక్రియారూపములు ద్రుతప్రకృతికములగును. చెప్పెన్, మొదలైనవి. కొన్నికావు: వచ్చితివె? మొదలైనవి. అ, ఆ, ఎ, ఏ, ఒ, ఓ, లంతమందుగల యవ్యయములును గొన్ని కలవు: అక్కట, ఆహా, బాపురె, బాపురే, ఓహో, ఓహో మొదలైనవి.

పైని వివరించినట్టియు నితరములయినట్టియు నజంతశబ్దముల తుది స్వరమునకు మఱియొక స్వరము పరమైనయెడల నారెండుస్వరముల స్థానమునఁ బరస్వరముమాత్రము నిలుచుటకుఁ దెనుఁగున సంధియను నామమును వైయాకరణులు విధించియున్నారు. సంధికలుగనిచోట నారెండు స్వరములకును మధ్యమున 'య్' అనునది యాగమముగావచ్చి వాని ప్రత్యేకత్వమును నిలుపుచుండును. గ్రాంధికభాషయందు యడాగమము కాన్పించుచున్నను, పూర్వస్వరమునకు ఉ, ఊ, ఒ, ఓ, లు పరమగునపుడు వ్యవహారమున 'వ' కారముగూడ నాగమముగ వచ్చుట వినఁబడుచున్నది: ఆ వూరు, ఈవుండ,ఏవొడ, మఱివొకటి మొదలైనవి. దీర్ఘాచ్చులపై నచ్చులు వచ్చునప్పు డొకచో నెట్టియాగమమును రాకుండుట వ్యవహారమున గమనింపవచ్చును: మా ఊరు, మీ అమ్మ, నీ అక్క, మొదలైనవి.

తెనుఁగున నచ్ సంధి నీక్రింది వర్గములుగా నేర్పఱుపవచ్చును: ఉత్వసంధి, ఇత్వసంధి, అత్వసంధి, ఇతరసంధి - అని.

(1) ఉత్వసంధి.

1. " ఉత్తున కచ్చు పరంబగునపుడు సంధియగు. "

రాముఁడు + అతఁడు = రాముఁడతఁడు ; మేము + ఉంటిమి = మేముంటిమి ; వాఁడు + ఇచ్చెను = వాఁడిచ్చెను ; భీముఁడు + ఈతఁడు = భీముఁడీతఁడు ; కాముఁడు + ఆతఁడు = కాముఁడాతఁడు ; వాఁడు + ఊరకొనెను = వాఁడూరకొనెను, మొదలైనవి.

(2) "ప్రథమేతరవిభక్తి శత్రర్థచువర్ణములందున్న యుకారమునకు సంధివైకల్పికముగా నగును."

నన్నున్ + అడిగె = నన్నడిగె; నన్నునడిగె;-నాకొఱకున్ + ఇచ్చె = నాకొఱకిచ్చె, నాకొఱకునిచ్చె; నాకున్+ఆదరువు=నాకాదరువు; నాకునాదరువు: నాయందు+ఆశ = నాయందాశ, నాయందునాశ.

అని చిన్నయసూరి నిర్వచించి యుదాహరణముల నిచ్చెనుగాని, యా యుదాహరణములలో నన్నున్ అనుదాని రూపాంతరమగు 'ననున్' పై నచ్చు చేరినప్పుడు సంధియై 'ననడిగె' అను రూపము సిద్ధింపదు. ఇట్లే మమున్ నినున్, మిమున్, తనున్, తమున్ అనురూపముల మీఁదను స్వరము పరమగునపుడు సంధికలిగి, మమడిగె, నినడిగె, మిమడిగె, అనురూపములు సిద్ధింపవు. ఇట్లే 'రామున్ + అడిగె' అనునవి కలిసి 'రామడిగె' అను సంధిరూపము సిద్ధింపదు. *

'అందు' అనునది కళయగు విభక్తిప్రతిరూపకావ్యయమగుకళ కావున, దాని నీసూత్రముక్రింద నుదాహరింపఁగూడదని తోఁచుచున్నది. 'నాయందు నాశ' యను నుదాహరణమున 'ఉన్' అనునది సముచ్చయార్థకము. 'అందు' అనువిభక్తి ప్రత్యయముపై స్వరముపరమైనప్పుడు సంధి వైకల్పికమన్నచో 'నాయందు యాశ' అనురూపము సాధువు కావలసివచ్చును.

ప్రథమేతరవిభక్తిప్రత్యయాంతశబ్దములు ద్రుతాంతము లయినప్పుడే చిన్నయసూరి సూత్రము వర్తించును. శత్రర్థక చువర్ణాంతములును ద్రుతప్రకృతికములే కావున ముందు చెప్పఁబోవు "ఇకాదులకుఁదప్ప ద్రుత ప్రకృతికములకు సంధిలేదు" అను సూత్రమునకుఁ బైసూత్ర మపవాదముగాఁ జెప్పఁబడినదని గ్రహింపవలెను. అనఁగాఁ జిన్నయసూరి మతమున ద్రుతప్రకృతికములం దికాదులకును, ప్రథమేతర విభక్తులలో ఉకారాంత ద్రుతప్రకృతికములైన వానికిని, శత్రర్థక చువర్ణమునకును సంధి వైకల్పికమని చిన్నయసూరి యభిప్రాయము. "డుమంతంబునకు ద్వితీయాద్యేకవచనంబు పరంబగునపుడు నిగాగమంబు సర్వత్ర విభాషనగు"; "ఇకారంబు మీఁది కు, ను, వు, క్రియావిభక్తుల యుత్వంబున కిత్వంబగు" అను సూత్రముల ప్రకారము కు-విభక్తి కాదేశముగా వచ్చిన 'కి' వర్ణమునకును పై "ప్రథమేతర విభక్తి సూత్రము వర్తించునని తెలిసికొనవలెను: రామునికిచ్చె, రామునికినిచ్చె; హరికిచ్చె; హరికినిచ్చె. కాని, చిన్నయసూరి 'క' వర్ణకమును ప్రత్యేకించి యేమ్యాదులలోఁ జేర్చినాఁడు-అట్లతఁడు చేర్చుట సరికానట్లు తోఁచుచున్నది. ఈ విషయ మా సూత్రముక్రింద చర్చింపఁబడును.

* ఈ విషయమునుగూర్చిన చర్చ ద్రుతమునుగూర్చి విచారించినపుడు విపులముగాఁ జేయఁబడినవి.

(3) "కుఱు, చిఱు, కడు, నడు; నిడు శబ్దముల ఱ, డ, ల కచ్చుపరంబగు నపుడు ద్విరుక్తటకారంబగు" నని చిన్నయసూరి వ్రాసెను. ద్విత్వ శకటరేఫము నుచ్చారణము 'ట్ర' గా ద్రావిడభాషలందుండుననియు, తెనుఁగున ట్ర = ట్ట యగుననియు శకటరేఫవిచారసందర్భమునఁ దెలుపఁబడెను. హల్లుపై నచ్చు పరమగునపు డాహల్లునకు ద్విత్వము కలుగుననియు మఱియొక సందర్భమునఁ దెలుపఁబడెను. చిఱ్ + ఎలుక = చిఱ్ఱెలుక = * చిట్రెలుక = చిట్టెలుక, యని శబ్దశాస్త్రముప్రకారము చెప్పవలెను. ఇట్లే, కుఱ్ + ఉసురు = * కుఱ్ఱుసురు = * కుట్రుసురు = కుట్టుసురు అయినది. నిడు శబ్దమునకుఁ బూర్వరూపము 'నిఱ్' అనునది. నిఱ్ + ఊరుపు = * నిఱ్ఱూరుపు = * నిట్రూరుపు = నిట్టూరుపు అయినది. ఇందును నిట్రుపాసెము (భీమ. II. 100) అనురూపమే నిదర్శనము. కడు, నడు, శబ్దములఁగూర్చి మఱియొక విధముగఁ జెప్పవలసియున్నది. సరళవర్ణాంతములగుపదములు విశేషణములుగ వాడఁబడినప్పుడు ద్రావిడ భాషలయందు వాని వాని ద్విత్వ పరుషాక్షరములగును. ఈ సూత్రము ననుసరించియే కడు, నిడు, శబ్దములపై నచ్చు పరమగు నపుడు ద్విరుక్త టకారమగుట.

ఉదా. నట్టడవులు (శకుం. పరి. II పు. 36); కట్టాఫులు (హరవి. III. 158);

'కడు' అను పదముపై నచ్చుపరమగునపుడు ద్విరుక్త టకారమొక్కప్పుడు రాకుండుటయుఁ గలదు. "కడునొడ యొక్కనాతఁడు, నుడుగిక యచ్చను నడిచి యుగ్రాటవిలో" (భార. ఆర. ౨.) "కడు నధికుండైనఁ దొడరినఁ బొడిచిన నొడిచినను బురుషు పురుషగుణాంకే, ర్పఁగాక" (భార. సభా. 1 అ) ఇది వ్యస్తపదములకుఁ గలిగిన సంధిరూపములనియు ద్విరుక్తటకారము సమాసమునందు వచ్చుననియు సమాధానముఁ జెప్పుదురుగాని, చిన్నయసూరి యీసంధి సమాసములందు గలుగునని చెప్పలేదు. ప్రౌఢవ్యాకరణకారుఁడు "చిట్టడవిచిట్టి" అని సూత్రించి 'చిట్టెలుక, చిట్టడవి, చిట్టాముదము, చిట్టుడుకు, మొదలగువానియందలి మొదటిపదము 'చిట్టి' గాని 'చిఱు' కాదని యూహించెను. ఆ పక్షమున నిత్యసంధి నంగీకరింపవలసియుండును. 'చిట్టి' శబ్దములోని యొక టకారము వైకల్పికముగా లోపించును:

ఉదా. చిటి పోటి మాటలు, చిటిచాప, మొదలైనవి.

(4) "ఉదంత నామంబున కనుకరణంబునందు వుగాగమంబగు" అని చిన్నయసూరి.

ఉదా. ఇయం ధేనుః + అనె = ఇయం ధేనువనె. ఇట్టిసందర్భములందు శైవకవులు రేఫాగమముతో సంస్కృతమునందువలెఁ బ్రయోగములఁ జేసి

యున్నారు. వారి ప్రయోగముల ప్రకారము 'ఇయంధేనురనె' అనునదియు సాధువగును.

(5) సంస్కృత సుబంత ప్రత్యయములగు 'ఇస్', భిస్, ఓస్ లపై వచ్చిన పదాద్యచ్చు పరమగునప్పుడు కవులు ఏకారమునకు రేఫ దేశము చెప్పి యున్నారు.

ఉదా. జాతులు మాత్రానుసంధాన గణవినీతులుగాన 'యనియత గణైః' రనియును (పండితా).

(6) ఉదంత సంస్కృత క్రియాపదముపై 'అను' ధాతువు ప్రయుక్తమైనచో తెనుగునందు వలెనే నిత్యసంధియగును.

ఉదా. సుఖయహూర్త్తించు (ప్రభా. V. 34.)

(7) ఉదంత తెనుగు శబ్దములను సంస్కృత శబ్దములతోఁ జేర్చి తెనుఁగు వైయాకరణులు సంస్కృతమునందువలె సమాసములఁ గల్పించి యున్నారు.

ఉదా. చంద్వనగాగమనంబులు, పేర్వాదులు, పర్వాదులు, మొదలైనవి.

(8) కొన్నిచోటుల నుత్వముపై సంధిరాయకయుఁ గొందలు కవులు ప్రయోగించి యున్నారు.

ఉదా. "ఎవ్వరు ఎవ్వరైన నరకు-నన్నుఁ గనుంగొని"—(సానం. 43.)

ఇత్వసంధి.

(1) "ఏమ్యాదుల యిత్తునకు సంధి వైకల్పికముగా నగు. ఏమి, మఱి, కిషష్ఠి, అది, అవి, ఇది, ఇవి, ఏది, ఏవి ఇవి యాకృతిగణంబు. ఉదా. ఏమి+ అంటివి = ఏమంటివి, ఏమియంటివి, మఱి + ఏమి = మఱేమి, మఱియేమి; హరికిన్ + ఇచ్చె = హరికిచ్చె, హరికినిచ్చె"—చిన్నయసూరి.

ఉత్వసంధిని వివరించు సందర్భమున ప్రథమేతరవిభక్తి... (య)ందున్న యుకారంబునకు సంధి వైకల్పికంబుగా నగు నను సూత్రమున షష్ఠీవిభక్తిక 'కు' వర్ణకమునకు వైకల్పికసంధి ప్రాప్తించినది. దాని స్థానమున వచ్చిన 'కి' వర్ణకమునకును వైకల్పికసంధి యాసూత్రమువలననే ప్రాప్తించుచున్నది. షష్ఠియందు 'కి' వర్ణకమును చిన్నయసూరి ప్రత్యేకముగాఁ జెప్పలేదు.

ఏమి, మఱి, అది, అవి, ఇది, ఇవి, ఏది, ఏవి, అనువానిపై నచ్చుపరమైనపుడు నన్నయభారతమున సంధిలేకుండుటయే కాన్పించుచున్నది. కావున, 'తద్వత్తదాదిజస్య' అను చింతామణిసూత్రము నన్నయప్రయోగములకు

విరుద్ధముగా నుండకపోయినను, తదాదులకు సంధియగుటకు నన్నయభారత భాగమున నుదాహరణములు గానరావు.

(2) "మధ్యమపురుషక్రియలయం దిత్తునకు సంధియగును.

ఉదా. ఏలితివి + అపుడు = ఏలితివపుడు; ఏలితి + ఇపుడు=ఏలితిపుడు; ఏలితిరి+ఇపుడు = ఏలితిరిపుడు" అని చిన్నయసూరి. ఆంధ్రశబ్దచింతామణి— "నిత్యమనుత్తమపురుషక్రియాస్వితః" అని ఉత్తమపురుష వ్యతిరిక్తములైన, అనఁగా మధ్యమ, ప్రథమపురుషక్రియలయందిత్తునకు సంధి నిత్యముగా నగు నని చెప్పుచున్నది. కాని, నన్నయభారతమున "అంతఁ గొంద అధికహాస్యంబు సేసిరి, యడవినేమి రోసెదనిరి గొంద, ఱు" "క్రమము వడసియొక్క సమ యంబు సేసిరి, ఒనరదాని తెఱఁగు వినుము తల్లి" యనియు, శ్రీనాథుని నైషధమున "కూర్చుండిరి యొండొరుం గదిసి"యనియు, నింక నిట్లే యితర కవుల గ్రంథములందును బ్రథమపురుషక్రియలయం దిత్తునకు సంధి లేకుండఁ బ్రయోగములు గాన్పించుచున్నవి. శ్రీనాథుని పై ప్రయోగము నాక్షేపిం చుచు నాతఁడటు 'కానక, చేసె'ననియుఁ, 'బరపురుషక్రియలఁ బ్రకృతిభావము గలదే"? యనియు నప్పకవి వ్రాసియున్నాఁడు. ఈ యాక్షేపణకు సమాధాన ముగా నహోబలపండితుఁడథర్వణుని "ప్రథమే చోత్తమేచైవ క్రియేతో వా భవేచ్చ్యుతిః, నిత్యమన్యస్య వికృతౌ" అనుకారిక నుదాహరించి ప్రథమ పురుషక్రియలయందలి యిత్తునకును సంధివైకల్పికమేయని సమర్థించినాఁడు. ఉత్తమ పురుషక్రియలయందలి యిత్తునకు సూత్రముప్రకారను సంధి వైకల్పికమగుటచేత 'చేసితి నచ్యుతార్చనము, చేసితచ్యుతార్చనము; కొలిచితి నబ్జిజన్, కొలిచితబ్జిజన్' అను సంధిరూపములును నహోబలపండితునికి సమ్మ తము లయ్యెను.

ప్రథమపురుషక్రియలయం దిత్తునకు సంధివైకల్పికముగా కనఁబడు చుండుటచేతనే యథర్వణుఁడు "ప్రథమేచోత్తమేచైవ" అని చింతామణి సూత్రమును సవరింపవలసినవాఁడయ్యెను. కొంద ఱట్లు చేయక 'అనుత్తమ పురుష' అనుచోట పురుషశబ్దమునకుఁ బ్రథమపురుషమని యర్థముఁ జెప్పి కొనియుఁ *, గొందఱు 'వాక్యాంతమందును పాదాంతమందును సంధిలేమి దోషము కా'దని మనస్సునకుఁ దృప్తికలిగించికొనియు, నెట్లెట్లో సమాధాన ములఁ జెప్పియున్నారు. మొదటిసమాధాన మథర్వణుని సవరణను, రెండవ సమాధానము చింతామణిసూత్రమును స్థిరపఱుచుచున్నవి. చింతామణి సూత్రము సమాపకక్రియలకు వర్తించునదిగావున వానితో నెప్పుడును వాక్యములంత మగుచునే యుండును; ఆ తరువాతఁ గొన్ని యితరశబ్దములు

* సుప్రార్థ ప్రకాశిక. పు. 34.

చేరినను వాక్యమును సమాప్తము చేయునది సమాపకక్రియయేకదా. ఎన్ని సమాధానములు చెప్పుకొన్నను తుదకు ఫలితమొక్కటే యగుచున్నది. ప్రథమపురుష క్రియలయందలి యిత్తునకు సంధివైకల్పికమనియే తేలుచున్నది. ప్రయోగములను బట్టి మఱియొకరీతిగఁ జెప్పవీలులేదు.

ఇత్వ మంతమునందుగల సమాపకక్రియలు భూతార్థమును దెలుపును. అవి ఉత్తమ,మధ్యమ పురుషైక బహువచనములందును, ప్రథమా బహువచనమునందును నుండును.

ఉదా. చెప్పితిని, చెప్పితిమి; చెప్పితివి, చెప్పితిరి; చెప్పిరి. వీనిలో నుత్తమపురుషైక వచనక్రియపై సంధిలేకుండఁగనే ప్రయోగములు కాన్పించుచున్నవి. సూత్రముప్రకారము కొలిచితినబ్ధిజన్, కొలిచితబ్ధిజన్ అను రెండురూపములును సాధువు లగుచున్నవి. అవి సాధువులని తలంచియే యహోబలుఁ డట్లుదాహరించి యున్నాఁడు. 'కొలిచితబ్ధిజన్' అనురూపము ప్రయోగానుసారి కాకున్న చింతామణిసూత్రమునకు కతివ్యాప్తిదోషము పట్టును. "ఇకారాదులకుఁ దప్ప ద్రుతప్రకృతికములకు సంధిలే"దను నర్థమును సూచించు సూత్రము చింతామణియందు లేకపోవుటచేతను, నుత్తమపురుషైక క్రియాపదముల యిత్తునకు సంధిగల ప్రయోగములు లేకుండుటచేతను నీదోష మనివార్యమే యగుచున్నది. ఈ దోషమును వారించుటకే బ్ర. శ్రీ. వజ్ఝల చిన సీతారామస్వామి శాస్త్రులుగారు పూర్వవైయాకరణు లెవ్వరును నూహించియుండని యొక క్రొత్తపక్ష మవలంబించి యున్నారు. వారి వాద సారమిది: "చేసితిని, చేయుదును, చేయును, చేసెడిని, చేసెదును మొదలగు క్రియలతుదినుండు ని, ను, లు ప్రత్యయనిష్ఠములు. ఇవి ద్రుతప్రకృతికములు. అనఁగా ద్రుతముతోఁ గూడినప్పుడు వానిరూపములు చేసితినిన్, చేసితినినును, చేయుదునున్, చేయుదునును, చేయునున్, చేయునును, చేసెడినిన్, చేసెడినిని, చేసెదునున్, చేసెదునును" అనురీతిగ నుండును. వీనిలో నుత్తమపురుషైకారాంత క్రియారూపముల విషయమిచట విచార్యము. చింతామణిసూత్రము ప్రకార మిట్టియిత్తులకు సంధి వైకల్పికము. సంధియగు నప్పటిరూపము 'చేసితి నిప్పుడు' అనునట్టిది; సంధికానిరూపము 'చేసితినినిప్పుడు' అనునట్టిది" అని. 'చేసితిని నిప్పుడు' వంటిరూపము 'అంటిని నిందఱకు' (ఆది. IV. 108) అనునది నన్నయభారతమున నొక్కటిమాత్ర మున్నది. అదియే శాస్త్రులవారి వాదమంతటికి నాధారము. ఈ ప్రయోగమున 'అంటినిన్' అను దానిలోని నకారము సముచ్చయార్థకమన్నచో వీరివాదమునకు మఱి యాధారము లేకుండును. ప్రకరణమును బట్టి యది సముచ్చయార్థబోధకముగనే తోఁచుచున్నది.

"ఏను నీయింతియునుగాని - యెఱుఁగ రన్య, లర్థిఁ గణ్వమహాముని యాశ్రమంబునందు గాంధర్వవిధి వివా-హమునఁ గరము, నెమ్మిఁ జేసితి దీని పా-ణిగ్రహణము. అన్యులెఱుఁగమిఁ జేసి లోకాపవాద, భీతి నెఱిఁగియు నిత్తన్విఁ - బ్రీతిదప్పి యెఱుఁగనంటిని నిందఱ - కిప్పుడెఱుఁగఁ, జెప్పెనాకాశ వాణి యచ్చెరువు గాఁగ." 'దీనిపాణిగ్రహణము చేసితిని; ఈతన్వి నెఱుఁగ నంటిని కూడాను,' అని 'అంటినిక్' అను క్రియ కర్థము. ఈవ్యాఖ్యానము శ్రీ శాస్త్రులవారు మఱియొక సందర్భమునఁ జేసిన వ్యాఖ్యానమున కనుగుణము గానే యున్నది. * కావున నుత్తమపురుషైక వచనస్థ ఇత్తునకు 'ని'వర్ణము ప్రత్యయ నిష్ఠముకాని ద్రుతము కాదన్నచో సంధినిత్యమనియు, దానికి ద్రుతత్వము నాపాదించినచో సంధిరాదనియు నిర్ణయింపవలసియున్నది. పూర్వ వైయాకరణులందఱును 'ని'వర్ణమును ద్రుతముగనే పరిగణించిరి.

'ఐతిమి యిందఱుమున్ (ఆది. VIII. 91); ఉండితిమి యొరులెఱుఁగ కుండ (ఆది. VI. 239), అపహరించితిమని (అర. II. 67) అను నన్నయ ప్రయోగములు చింతామణి సూత్రానుసారులై యున్నవి. ప్రథమా బహు వచన క్రియలందలి యిత్వమునకు సంధివైకల్పికమని యింతకుముందు నిరూపింపఁబడినది. కావున నింకను మిగిలిన మధ్యమ పురుషక్రియలయం దిత్తునకు సంధి నిత్యమని తేలుచున్నది. ప్రయోగములును నీసూత్రము ననుసరించియే యున్నవి.

(3) "క్త్వార్థంబయిన యిత్తునకు సంధిలేదు" అని చిన్నయసూరి.

క్త్వార్థకేకారమునకు సంధిలేదని లాక్షణికు లనుటయేకాని, యాసంధి వైకల్పికమనుటకు పదుమూఁడవ శతాబ్దమునుండియు కావ్యములందు ప్రయోగములు గలవు. తొలుత 'ఇ' త్వము శుద్ధమగు నచ్చుకాదు; దానికి 'ఇయ్'. అను నుచ్చారణముండెను. కావుననే సంధియందు 'య' కారము స్పష్టపడు చుండెను. కాని కొంతకాలమున కది శుద్ధ ఇకారముగా మాఱెను. అప్పుడు క్త్వార్థకేకారమునకే కాక యన్ని యికారములకును సంధికలుగుచుండెను. 'ఇయ్' అను నుచ్చారణము మిగిలినచోట్ల సంధియందు 'య' కార మిప్పటి కిని వినఁబడుచున్నది. ఇట్లే నన్నయభట్టుకాలమున నేమ్యాదులయందలి యిత్తును, ప్రథమ, ఉత్తమ క్రియాపదములందలి యిత్తును శుద్ధాచ్చు కాక 'ఇయ్' అను నుచ్చారణమునే కలిగి యుండెను. రానురాను గొన్నియెడల నది శుద్ధాచ్చయి సంధి కూడఁ గలుగుచు వచ్చినది.

క్త్వార్థకేకారసంధి కుదాహరణములు:

---

* చింతామణి విషయ పరిశోధనము, పేరా 133.

మ. వెఱచిట్లంబుధి నాథనందనులు (తిక్క. నిర్వ.) గీపినొకను, వెఱ నిట్లంబుధి నాథనందనులు " అని దిద్దినారు.

పాల్కురికిసోమన బసవపురాణము: ఏవేళ వెఱచుఁగుము (పు. 31); ఊచవ్రాయున్న భావమున (పు. 105); ఎలుఁగు వినే తెంచి (పు. 153); ఏతెంచారగించె, కలిగున్నదనుచు (పు. 160); కట్టెగసల్లంత; పులుగఱ చుమియుచు, ఏటుఁనడీల్లడే (పు. 202); కలిగుండువాఁడు (పు. 185); అంజలి ఘుంచెత్తు నమ్మాత్రలోన (పు. 215); మొదలైనవి.

గీ. పతికిఁ గైదువులందిచ్చు రతి విధమున. (ఆము II. 22)

క. చాపము నాకందిమ్ము (భార. విరా. II.)

సీ. చీరఁజించిచ్చువారి దీవించువారు (ఆము. VI. 85.)

క. నీతోఁ, గదిసిపుడు జూదమున గెలి, చెదను, (ఉ. నై. 19.)

క. వానిం, గాలునికందిచ్చె రౌద్రఘనవాయుగతిన్ (ఉ.హరి. I.143.

ఉ. వాతెర తేనియజాలు జిహ్వ కందిచ్చి (కృష్ణలీ. 29.)

మ. అదివీక్షించర్జునుం డాహరిం, దూలించెన్ (చిత్రభా. VIII. 24.)

క. సుందరులు పసిఁడిగోరల, నందీ నందందయాని (పద్మ. II. 19.)

క. కేలివన వసుమతినుం, డేతెంచెన్ సరఘాసంఘాతము (పాండు. (V. 252.)

శా. అభ్రచరద్విమానగుఁడనై యుండుఁడి (పాండు. IV. 300.)

క. శిబి తన, కాయము కోసిచ్చెనన జగంబులవినమే.

క. ఎఱిఁగెఱిఁగి బ్రహ్మహత్యా, దురితంబున నీమనంబు దూఁకొనె (భాగ. *. II. 930)

క. ఇతనికి నెల్లపనులు నెఱుఁగించిపుడే (ఉద్యో. I. 38).

క. చాపము నాకందిమ్మనుడు (విరా. IV. 112.)

ఉ. ఇచ్చునెడం బదార్థమడిగిచ్చునో (విజ. I. 59); అనవలసాటిఁగా కెఱుఁగవా యొకనూటనె మర్మకర్మముల్ (విజ. 161); రాజులచిత్తము తెలియరావెటు వ్రాయెటు వచ్చునోకదా (నారం. II.).

చ. లెక్కవ్రాసిచూ, పదయతఁ గోలుకాఁడగుచు ... చూ, చది యును గాక (హంస. IV. 30).

అంటాడు = అంటి + ఆడు (చెన్నమల్లుశ. 25); కాఁగిలందిమ్మను నేమొ (శుకచ. పు. 9); అందీక (కాశీ. V. 161); అడిగితిననో (నా.

పంచ. VI. పు. 124); అలసాడు (రాధికా. III. 110); ఉడిగింటికి (రాధికా. III. 35); ఒసరిం చెదురేఁగుదెంచినన్ (జైమి. V. 71.); కూడాడు (పాండు. II. 95); చూచిటురమ్ము (హంస); చూచనలను (చిత్రభా. VI. 29); చెప్పంపిన మాట (విష్ణుపు. VI. 210); చెప్పంపఁడే (ప్రభా.); చేసలరు (రాధికా. III. 116); తూలాడు (శకుం. పరి. II. పు. 25); తొడిగేసి (చిత్రభా. VII. 26); తోలాడు (శకుం. పరి. II. పు. 23); నమ్మంటి (ప్రభులిం. పు. 59); సానువులనుండే తెంచు (విష్ణుపు. II. 323); పట్టీడ్వకు (రాధికా. II. 113); వెనగాడి (నిర్వ. III. 25); పోంచుండి (నీలాసుం. పు. 7); పోయిటతెత్తున్ (విష్ణుపు. VI. 82); త్రవ్వె లుక (విష్ణుపు. VI. 110); ఆడాడి (విష్ణుపు. IV. 97); ఎఱిఁగెఱిఁగి (రాజశే), మొద లయినవి.

మఱికొన్ని యిత్వ సంధుల కుదాహరణములు.

గీ. వెనుక ట్టుల నిలిపి తక్కినవి రెండుఁ బదియుమూఁడవు తావునఁ గుసురుపఱిచి (అప్ప. II. 302).

సీ. పల్లవపుటా ర్చిడగరాదు (వసుచ.).

క. బలు లేమిచేత వేసరు, చెలికిం జిపిటంబులీయఁజేకొని కృపఁతో గలిమిచ్చినావు (అప్ప. IV. 411).

చ. వదలక యాతనింట శని - వారమునం బరదేశివైష్ణవుల్ (ఆము. I. 82).

గీ. వలిపెయొంటాల్లతో (ఆము. II. 52); నిట్టతాడువం టతివ (ఆము. V. 53).

గీ. పాలకడ లల్లుఁడును బక్కడాలుఱేఁడు (ఆంధ్ర. దేవ. 7.)

క. ఇట్టందురు మట్టందురు, వెట్టులు, నీలోని నలుపు విషరాశినుమీ (కవిజనమనో. పుట 57).

శా. కపటేర్ష్యాది క్రియాదోషముల్, మాతండ్రాన సహింపరాదు (కాళ. శత. 52).

క. రయంబునఁ గోల్కొని వా, నరదము దునిమెన్. (జైమిని. VII. 19)

సీ. శుద్ధ పార్ష్ణులుగాన చూచె దీనంఘ్రులు గరియూధపతి యానగరిమఁ గెలిచె (నైష. III. 202).

గీ. కంటవ త్తిడుకొని సైరిక ప్రభుండు.

గీ. కాఁపుఁగోడలు గంచంత కాఁపురంబుఁ, బాలవంటికులంబుఁ గాడ్పఱచి యుఱికె (పాండు. III. 81.)

సీ. కృపణస్వభావుండనైనట్టి యేనెడ, నిఖిలావనీశ్వరైన యిందిరా దేవికి నెనయంగ నిత్యనివాసుడై యొప్పు నవ్వాసుదేవుఁడేడ (భాగ. X. ఉ. 1016).

ఆ. వె. సత్త్వంబుమెఱసి రాతిరెల్ల నుఱక పవనతనయుఁ డరిగె (ఆది. VI. 160).

గీ. పరగ నేనాజ్ఞ నింద్రియప్రతతి నడచు నట్టి భీమేశ్వరుఁడు మాకు నభయ మొసఁగు. (భీమ. IV. 83.)

అతనంత (ప్రభులిం. I. పు. 23); అనఁటాకు (పాండు. III. 76); అమ్మాజమ్మ (పాండు. I. 68); అఱువదేను (భార. కర్ణ. II.); అరఁటాకు (యయా. పు. 4); అలవె (రాధికా. I. 25); ఆనతిమ్ము (భార. విరా. I.); ఆనతిచ్చు (వరాహ. I. 66; పాండు. III. 45); ఇంటాతని (నా. పంచ. I. పు. 43); ఇట్టితండు (భార. విరా. II.) ఎంగిలటన్న (రాధికా. III. 122); కబ్బము లెన్నోయుండఁగా (రాధికా. I. 7); ఎప్పటట్ల (చెన్నబ. పు. 15); ఎలమంచిలాదిగా (కేయూర. I. 26); పత్తి రీగొడ్డునందు (బసవ. పు. 61).

ఏటావలి గిలిగింతలు (సారం. II. పు. 28); ఏఁడాదిచటన్ (ఉ. రా. పు. 148); కం చేడువాడలు (బసవ. పు, 33) కనుదో యొలయన్ (భార. శల్య. I.); బాలిక నెఱికురుల్ బారెడేసయ్య (ప్రభులిం. పు. 76); కాళింద్రైన (రామరా. పు. 64); కిందాకు = కింది + ఆకు (కుచేలో. I. 80); కెమ్మోవాన (రాధికా. II. 112); కోనేటమ్మ (రామరా. పు. 271); గిండనంగ (కృష్ణరా. IV. 105); (తెలివ్రా గెలివ్రా (రాధికా. I. 19); గ్రుడ్డవ్వ (హరవి. II. 87); చెక్కులేమని (ఉ. రా. I. పు. 11), చోఱొక్క (భోజరా. VI. 77); చెలిమిఁకఁజాలు (రాధికా IV. 68); చెల్మింతులు(రాధికా. I. 132); చెత్తమ్మడలి(విక్ర. I. 73); డెబ్బదేను (భార. ద్రోణ IV.) తల్లేఁటికిఁ దండ్రియేల(రాధామా. II. 28), తాటాకుల చప్పుళ్లు (వరాహ. III 55); తాటాకులలోన వ్రాసిరి (తారాశ.); తిత్తోల్చి (కాశీ. VI 184); తెలనాకులు (పాండు. I, 29); దుప్పటొకింత (రాధికా. II. 107); పందికొలు (మను. IV. 110; రామాభ్యు. II. 28); పదార్వన్నెపసిండి (విజయ.) పనేమి (చెన్నబ. పు. 54); పడఁ తర్ఘ్యపణ్యముల్ (బసవ. పు. 116); పయిఁడంచు (సారం. I. పు. 15); పిడికిలా = లి + ఆ (రాధికా. II. 40); పెండ్లరుగుఁ

(రాధికా. I. 76 ; యయా. పు. 4) ; పెండ్లాడె (పాండు. III. 80); పెండ్లైన నాఁటనుండి (వరాహ. III. 30) ; పెండ్లాడి (వరాహ. IX. 128) ; పెద వెత్తి (కువల. III. పు. 48) ; పైఁడంచెలు (రాజశే. I.) ; పోలసాడు (విక్ర. I. 95) ; మనవెట్లు దెల్పెదో (రాధికా. IV. 39) ; మనవెంత (రామరా. పు. 202) ; మట్టాకు (జైమి. భా. VIII. 140, 147) ; మాయలాడని = డి + అ(మను. III. 109); మీఁదాకు (కుచే. I. 80) ముక్కంటగు (రామరా. పు. 63) ; మేధావైన (రామరా. పు. 100) ; మోవదర (రాధికా. IV. 68) ; మోవ్రెక్కంత (రాధికా. I. 108) ; రీతిట్టి (రామరా. పు. 261) ; ఎటువంటి రూప నేదిక్కునకేఁగె (పద్మపు. III. 149) ; వాకిలరికట్టిన (రాధికా. IV. 6) ; వెండుంగరము (హంస. IV) ; వెట్టాటలు (విష్ణు. పు. III. 276); సరా=రి+అ (రాధికా. III. 14) ; సాటగు (-టి + అ) ; వానరదము ; దీనంఘ్రులు ; ఎవ్వనింట ; సకలశుభములుశౌరిచ్చు ; అతనాలు మొదలైనవి.

అనుకరణమున సంస్కృత క్రియాపదముల తుదియికారమునకు సంధి కావచ్చును. " నాదత్తముపతిష్ఠ " తని (వరాహ. XII. 67).

చెవి + ఆకు = చెవ్వాకు (మను. IV. 110) - ఇచట నిత్యసంధియు వకారమునకు ద్విత్వమును గలిగినవి.

ఇత్తుపై నవర్ణము చేరునప్పుడు గొన్ని యెడల ఱ్ఱ (ఱ) వర్ణము వచ్చును; తాటాకులలోన వ్రాసిరి (తారాశ.) నీకరయన్ వాసము లేక యీ చిలిపిమఱాకేమి ప్రాపయ్యెడున్ (జై. ర.) కొన్నియెడల అవర్ణము వచ్చును. కొబ్బరాకు, మామిడాకు మొదలైనవి.

ఆది+అన్న = ఆదెన్న (శకుం-పరి. I. పు. 6.) ఇచట 'ఱ్ఱ' (ఱ) కు మాఱుగ 'ఎ' వ్రాసి 'ఎ' తోడనే యతి స్థానమున మైత్రిని గవి కల్పించి నాఁడు. కాని దీని యుచ్చారణము ఱ్ఱవర్ణముతోఁ గూడినదే. ఇట్లే, చిట్టి + అయ్య, బుల్లి+అన్న ; జానకి + అమ్మ మొదలైనవి. కొన్నియెడల నిట్టిచోట్ల సంధియం దకారమే వినఁబడుచున్నది. గౌరమ్మ, లక్ష్మమ్మ, భారతమ్మ (బుచ్చయ్యలో చవర్ణము తాలవ్యము).కవిత్రయము వారి గ్రంధములం దిట్టి ప్రయోగములు క్వాచిత్కముగఁ గనఁబడుచున్నవి. 'తెలివ్రెందు' అను తిక్కన ప్రయోగము నికార సంధి కుదాహరణముగఁ జూపుదురుగాని యచట శబ్దము 'తెలివు' గాని 'తెలివి' కాదు. అట్లే శ్రీనాథాదులు ప్రయోగించిన 'మగనాలు' అనునది కిన్న. (తెనుఁగు?) మగన + ఆలు అను పదములు కలియుట వలన నేర్పడిన దనవలెను. 'ఇది యొకటేల,' 'ప్రొయ్యెడుదు' అను తిక్కన ప్రయోగములు తప్పుపాఠములు. వీనికి 'ఇది యొకఁడేల,' 'పోవిడుదు' అను

నవి సరియైన పాఠములు. ఇట్లే, రావాకు, మఱ్ఱాకు మొదలగు వానియందు అ (ఆ) కారమును, మామిడాకు, కొబ్బరాకు మొదలగు వానియందు 'ఆ' కారమును వినఁబడుచున్నవి.

అత్వ సంధి.

(1) "అత్తునకు సంధి బహుళముగానగు" అని చిన్నయసూరి; 'వాతః' అత్తునకు సంధి వైకల్పికమని ఆంధ్రశబ్దచింతామణి. బహుళ మనఁగా కొన్ని యెడల నిత్యముగానగుట; కొన్ని యెడలఁ గాకుండుట, కొన్ని యెడల వైకల్పికముగా నగుట; కొన్నియెడల నీ విధములలో నెట్లును గాక మఱియొక తీరుననగుట; అని యర్థము. వైకల్పిక మనఁగా ఒక వ్యాకరణ కార్యము పర్యాయమున వచ్చుటయు రాకుండుటయునని యర్థము 'వా' యను సంజ్ఞకు బహుళమని యర్థము చెప్పుకొన్నఁ దప్ప చింతామణి సూత్రమునకవ్యాప్తి దోషము కలుగును. ఆ సంజ్ఞకు వైకల్పికమని యర్థము చెప్పుటయే వైయాకరణ మతమయినట్లు తోఁచుచున్నది. తెనుఁగున నత్తునకు సంధి బహుళమే కాని వైకల్పికము కాదు.

i. నిత్య సంధి:—(అ)మానవ సంజ్ఞావాచక కాదంతశబ్దములపై 'అప్ప, అమ్మ, అక్క, అన్న, అయ్య మొదలగునవి చేరునప్పుడు సంధి నిత్యము: సీతక్క, అప్పయ్య, మొదలైనవి. 'రామన్న' అన్నప్పుడు 'అన్న' భ్రాతృవాచకము కాదు. 'రామన' అను ప్రాతిపదికముపై 'అ'కారము చేరినది. అట్లే, 'రామయ్య' లోని 'అయ్య' పితృవాచకము కాదు. 'అ' పై యశ్రుతి గలిగి 'రామయ్' అయి, 'రామయ' రామాయ, రామయ్య అను రూపములు గలిగినవి. రామప్ప, కొండమ్మ.

(ఆ) కొన్ని విశేష్యములపై: తామర+ఆకు = తామరాకు ('తామర యాకు' అని కాదు).

ii. సంధ్యభావము: (అ) సంబోధనాంతములపై సంధిరాదు: రాముఁడ+ఇదిగో=రాముఁడ యిదిగో; కాని, శివకవులు సంబోధనాంతములపై సంధి చేసియున్నారు. ఉదా. ఎఱుఁగర జైనులారెన్నఁడు మీరు, ఒడులా రేటికి (బసవ పు. 154, 215.) మొదలైనవి. (ఆ) అనవధారణార్థకాకారముపై సంధి రాదు; వాఁడ యేఁగెను.

(ఇ) ఇతరస్థలములందు వెలయాలు, మొదలైనవి.

iii. వైకల్పిక సంధి:

(అ) స్త్రీవాచక, తత్సమార్థ శబ్దములపై నచ్చుపరమగు నప్పుడు సంధి వైకల్పికము: వచ్చెఁ బటయియుఁ నాప్రాణవల్లభనుచు (ప్రభా. 11. 19);

తిచ్చె (ఆము.) ; గింగనుకాసె (ఆము. II. 9) ; శ్రీరంగభర్తంచు (ఆము. VI. 108) ; అట్టు ప్రీతియి తిరుగు నయ్యావని దేవుఁడు (పద్మ పు. IV. 8); వెలి ప్రపంచము మిథ్యని తెలిసి (రామ స్త. 8.) గింగావలి నుండి (రామరా. పు. 302) ; వార్తని (రామరా. పు. 419) ; పరమాత్మందురు (వరాహ. XI. 3) ; ఎంచిన నలుపు (రాధికా. IV. 22) ; సీతఁదన దారని ; వీరమాతట (జైమిని) ; పరమాత్మందురు (వరాహ.) దూతని (కవిక.) ; చేష్టుడిగె (ఆము.) పెత్తని ; మిథ్యని (పద్మపు.)-ఇట్లి వ్యవహారమున, 'ధరెక్కువైనది, శ్రమెం దుకు, వేళయింది,' మొదలగు సంధిరూపములు కాన్పించు చున్నవి.

(ఆ) విశేషణమైనట్టియు, షష్ఠీవిభక్త్యాత్మకమైనట్టియు నకారాంత శబ్దము మీఁదను, నకారాంతములగు గొన్ని యకారాంత క్రియారూపముల మీఁదను, కొన్నియవ్యయముల కచ్చు పరమగు నప్పుడు సంధి వైకల్పికము:- ఉదాహరణములు :

విశేషణములు : పిన్నాఁడలు (భోజరా. VI. 329) ; వేఁటమ్ములు (మను. IV. 103) ; వింతందము (రాధామా. III. 42) ; పెద్ద పిన్నంతరవుల సంప్రీతినుంచి (శకుం. పు. 83) ; కనినాదగ (రాధామా. II. పు. 28); పౌండ రీకమన్నది (పాండు. II. 166) , కిన్నంతి, విన్నంతి (రామరా. పు. 24) ; కట్టి నాతఁడు (రామరా. పు. 447) ; పుట్టినిల్లు, మెట్టినిల్లు (రామరా. పు. 456) ; ఒకప్పుడు (రామాభ్యు ; VII. 190) ; ఒక్కోకరణంబు (మను. IV. 58) ; మేనత్త; మేనల్లుఁడు ; చిన్నన్న; పెద్దన్న, ఎఱ్ఱావు, దొడ్డమ్మ, మొదలైనవి.

షష్ఠ్యర్థక రూపములు : రాజులొద్ద (ఆది. I. 5); తల్లి దండ్రులొద్ద (భార. ఆది. VI) ; తిన్నాళ్ల తిప్పలు (వరాహ. III. 65) ; తామరస నేత్రులింట్ల (మను. II. 73) ; చందమామల్లుఁడు (నారసిం. I. పు. 5, 55) ; చింతాకు (పాండు. V. 39); జొన్నటుకులు (పద్మపు. X. 240) ; మామన్న (రామరా. పు. 360) ; ఈనెలంతి లలాటంబు లేనెలంత. విజయ.) ; సురారులమ్మ (భాగ వ.) ; సత్యమాహేశ్వరులింట్ల (బసవ. పు. 116) ; గణింపనులిండ్ల (బసవ. పు. 155) ; ఇతరులింట్లైన (బసవ. పు. 171), వేల్పులొసఁగిన, సద్భక్తులిండ్ల(బస వ. పు. 240) : మాభక్తులొద్ద బహుగు రాగిరు (బసవ పు. 10?) ; పురోహితు లనుమతము (బసవ.) అన్యాయములు , నీ, కన్నాగతి లేకునూకు-గను కీ మగు వన్ (శశి. పు. 29.) ; ఇంతెందుకు మొదలైనవి.

క్రియా రూపములపై : "అసమాపక క్రియలు : కాకేమి ? చెప్పకుం డెను ; పాలు వ్రాకుండె (హర. VI. 225).

(2) సమాపక క్రియలు: ఇందువిదా. (ఉ హరి I 63); నిలగగ రోయి (ఉ. రా. పు 79); తనుకోరి (హర III. 53), ఎవ్వఁడవుగోరి (హరి. III. 571); ఎవ్వఁడుగోరి (ఉ. హరి. III. 43).

కొన్ని విశేష్యములపై: మేడెక్కెను, నెతెరు, చింతాకు

పై యుదాహరణములలో సంధి లేనందు కుదాహరణములను యడాగమము చేసి యేర్పఱుచుకొన వచ్చును.

వైకల్పికసంధిరూపములలోఁ గొన్నిట సంధిగల రూపముల కొక యర్థమును, సంధిలేని రూపముల కర్థభేదమును గలిగియుండును. దొడ్డమ్మ యనఁగా తల్లియక్క; దొడ్డయమ్మ యనఁగా నుదారబుద్ధి గలస్త్రీ; పెద్దమ్మ యనఁగా జ్యేష్ఠాదేవియను నర్థమును గలదు, దొడ్డమ్మయను నర్థమును దానికి నాడుక గలదు; పెద్దయమ్మ = పెత్తనము వహించినస్త్రీ; చిన్నల్లుఁడనఁగా నల్లుండ్రలో చిన్నవాఁడు; చిన్నయల్లుఁడనఁగాఁ జిన్న వయస్సు గల యల్లుఁడు; వయస్సెక్కువ యైనను కనిష్ఠయైన కూఁతురుమగఁడు చిన్నల్లుఁడే యగును; మోటెద్దనఁగా మోటలాగెడి యెద్దు; మోట యెద్దనఁగా పనికి లొంగని యెద్దు;-ఇట్లే యర్థభేదములను బ్రయోగములను బట్టియు, వ్యవహారమును బట్టియుఁ దెలిసికొనవలెను. అర్థభేదము కలుగని చోట్ల సంధ్యభావరూపములు వ్యవహారమున లోపించినవి: ఉదా. చింతయాకు, మీఁదయుత్త, మన యల్లుఁడు, తెల్లయావు మొదలైనవి.

IV. సంధి నుండియాకరీతిగా నగుట.

(అ) మానవ సంజ్ఞావాచకాకారాంత శబ్దములపై సంస్కృత పదాది నుండు నవర్ణము చేరునప్పుడు సవర్ణదీర్ఘసంధి కలుగును: ఉదా నన్నయార్యుఁడు, నన్నపార్యుఁడు, మాందమ్మాంబ (కళా I. 29); గౌరమాంబ (కళా. I. 39); కొండమాంబ (కళా I 83); కొండమాంబిక (కళా. I. 102); ఇట్లే, లప్పలాచార్యులు మొదలైనవి.

(ఆ) కొన్ని విశేష్యములపై: తామర+ఆకు = తామరాకు

ఇతర సంధి.

I. దీర్ఘాచ్చులపై సంధి

(1) ఆ, ఈ, ఊ, ఏ, ఓ లపై నచ్చు పరమైనచో గ్రంథములందు సంధి కలుగకపోవుటయేకాక యడాగమము గూడ వచ్చును: వాఁడా యూ పోవువాఁడు; నేనే యనెను; జబ్బాకుచూ యుఁటున్నాఁడు, వాఁడే యేడ్చెను; నీవు రావో యేమో, మొదలైనవి.

వ్యవహారమునఁ గొన్ని యెడల నీయచ్చులపై సంధి కలుగక యచ్చులు ప్రత్యేకముగా నిలుచును. యడాగమము రాదు. 'మా అమ్మ, మీ ఆవు' కాని 'మాయిల్లు, మీయావు ; వాడు వస్తేయేమి, రాకపోతేయేమి'. (ఇచ్చట నగాగమము కూడ వచ్చును ; వస్తేనేమి, చస్తేనేమి.)

(2) హ్రస్వ ఎకారముపై నొకొక్కప్పుడు వ్యవహారమున సంధి కలుగును: ఆ పెట్టె+ఇక్కడికి తీసుకురా = ఆ పెట్టిక్కడికి తీసుకురా. గ్రంథములం దిట్టి సంధి కానరాదు.

(3) ఏయచ్చుతో నైనను బరమందున్న ఋకారము కలియదు. యడాగమమును రాదు : ఆ ఋషి పుత్రుఁడు (అది. II) ; నన్ఋషులు (పాండు. II. 207)-ఇది 'నన్నృషులు' అని కాదు.

(4) ఓకారముపై ననుధాతువు పరమైనప్పుడొకానొకచో ఓత్వమునకు హ్రస్వమును, ద్విత్వ మకారాగమమును గలుగును : వీఁడుగో+అని = వీఁడు గొమ్మని.

(5) "అది, అవి శబ్దంబుల యత్తునకు వృత్తినిలోపంబు బహుళంబు గనగు"- ఉదాహరణములు : నా+అది = నాది, నాయది; నా+అవి = నావి, నాయవి ; ఇట్లే, నీది, నీయది, మీది, మీయవి, తనది, తన యది మొదలైనవి.

'కాఁపు+అది' అన్నప్పుడు 'కాఁపుది' అని గ్రంథములందు సిద్ధించును గాని, వ్యవహారమునందువలె 'కాఁపది' అని సంధి కలుగవచ్చును ; చూ. ఆఁడది ("అది యాఁడది యని చూడకుము మిగుల డాయఁగ వచ్చెన్" (యయాతి) నా, మా శబ్దములపై అన్న, అమ్మలు కలిసి వాని యత్వమునకు లోపము కలుగు నపు డర్థభేదము గలుగును. నాన్న = తండ్రి ; మామ్మ = తండ్రితల్లి; 'నా'శబ్దముమీఁద 'అన' చేరి సంధి కలుగకున్నను నర్థభేదము కలుగును. నాయన = తండ్రి. 'కాఁపునది' అను ననిష్టరూపమును గలుగదు.

నాది, మాది అనుచోట్ల బూర్వరూపసంధి కలిగినదని యైనఁ జెప్పవచ్చును.

(6) "అంద్వవగాగమంబులం దప్ప నపదాది స్వరంబు పరంబగునపుడచ్చునకు సంధి యగు.—ఉదా. మూర+ఎడు = మూరెడు ; వీసె+ఎడు = వీసెడు ; అర్థ+ఇంచు = అర్థించు ; నిర్జి+ఇంచు = నిర్జించు - అంద్వవగాగమంబులు పరంబు లగునపుడు యథాసంభవముగా గ్రహించునది. రాములందు, రాములయందు ; ఎనిమిదవది, ఎనిమిదియవది- ఇచట వైకల్పికము ; హరి+అందు = హరియందు-ఇచ్చట సంధిలేదు ; మొదలైనవి.

మువర్ణాంత శబ్దములపై అందువర్ణకము పరమైనచో నొకప్పుడు నవర్ణ మాగమముగా వచ్చును: ఉరమునయందు గన్నులు (భార. అర. VI.); అనిమిషనాయకత్వమునయం దభిషిక్తుఁడవై (భార. అర. V.); విదర్భ దేశమునయందు (నైష. III.); దైవంబునయందు (మార్క. III.); పిండదానసమయంబునయందు (హరి. పూ. II.); తనువునయందు (భార. అర. III.); చెనటి దేహంబునయందు (మార్క. III.); పటమ్మునయందు (పాండు. V.); కాశీఖండమున "నిండు జవ్వనంబునయందు; గోలోకమునయందు; కాశీపురాంగణంబునయందు; మహాశ్మశానమునయందు; ఉడుపథంబునయందు; కటిభాగమునయందు; తన్మధ్యమునయందు; త్రేతాయుగంబునయందు; యదువంశమునయందు" మొదలగునవి.

పరిమాణార్థకమైన 'ఎడు' వర్ణకము పరమైనప్పు డన్నియచ్చులకును సంధి నిత్యముగా వచ్చును, గాని యది చేరునప్పుడు కొన్నిశబ్దముల తుదివర్ణము లోపించు చుండును: ఉదా. దోసిలి+ఎడు=దోసెడు; పిడికిలి+ఎడు = పిడికెడు; గుప్పిలి+ఎడు = గుప్పెడు; సందిలి+ఎడు=సందెడు; పట్టిలి+ఎడు=పట్టెడు; కొణిదిలి + ఎడు = కొణిదెడు. ఈ లోపము 'ఇలి' అంత మందుగల శబ్దములందు మాత్రము గలుగునేమో, కంచము+ఎడు=కంచెడు; విస్తరి+ఎడు= విస్తెడు; అని సంధి కాదు.

కొన్నిశబ్దములపై 'ఎడు' వర్ణకము చేరకయే పరిమిత్యర్థము కలుగును: పదలము చక్కెర; ఆమడ దూరము; గజముగుడ్డ మొదలైనవి.

ఆమ్రేడిత సంధి.

(1) "అచ్చున కామ్రేడితంబు పరంబగునపుడు సంధి తఱుచుగనగు-ద్విరుక్తముయొక్క పరరూప మామ్రేడితమనంబడు. తఱుచుగననుటచే నొకానొకచోట వైకల్పిక సంధియుం గలదని తాత్పర్యము-ఔర + ఔర=ఔరౌర; ఆహా + ఆహా = ఆహాహా; ఎట్టూ + ఎట్టూ = ఎట్టెట్టూ; ఓహో+ఓహో = ఓహోహో; ఏమి + ఏమి = ఏమేమి, ఏమియేమి (ఏమ్యాదుల అను సూత్రముచే వైకల్పికసంధి.)-ఏఁగియేఁగి అనుచోట క్త్వార్థకేకారసంధి.

(2) ఆమ్రేడితంబు పరంబగునపుడు కడాదులం దొలియచ్చు మీఁది వర్ణంబులకెల్ల నదంతంబగు ద్విరుక్త టకారంబగు. ఉదా: కడ + కడ = కట్టకడ; ఎదురు + ఎదురు = ఎట్టయెదురు; - కడ, కొన, ఎదురు, చివర, తుద, తెన్ను, తెరువు, నడుము, పగలు, పిదుగు, బయలు, మొదలు ఇత్యాదులు కడాదులు. వీనికి మిట్టు, మధ్యాహ్నము, అడుగు, మీఁను, చీఁకటి,

తిన్నె, తేట, నిలువు, దా(తో)రువు, చుమ్మ అను వానినిగూడఁ జేర్చికొన వలెను. వీనిలో సంధియందు ద్విరుక్త టకారము భృశార్థమున వచ్చును.

వీనియందెల్ల సంధిరూపమున ప్రధమావయవముగ నున్న పదములు సంధివశమున వచ్చినవి కాక, ప్రత్యేకపదములనియే చెప్పవలసి యుండును. ఆ పదములు కొన్నియెడలఁ దెనుఁగునందును గొన్నియెడల నితర ద్రావిడ భాషలయందును గాన్పించుచుండును. వానిలోఁగొన్ని యితర ద్రావిడభాషల యందు వ్యస్తప్రయోగముఁ గలిగినవైనను దెనుఁగున నిట్టి సమాసరూప ములందే కనఁబడుచున్నవి.

తెనుఁగు. కట్ట (కడ); కన్న. కట్ట = కడ (కట్టుత్తర = తుదిప్రత్యుత్త రము; కట్టపంజర = తుదినున్నపంజరము); - తెనుఁగు: కొట్ట (కొన); కన్న. కొట్ట = తుది; - తెనుఁగు: చిట్ట (చివర), చివర=* చివ్ర=* చిఱ్ఱ=* చిట్ర=* చిట్ట; - తెనుఁగు: తుట్ట (తుద); కన్న. తుట్ట = కడకొన; తెనుఁగు: తుట్ట మర (=బొత్తిగా) = తుట్ట + అమరక్ = తుదచేరువఱకు. తెట్ట (తెన్ను = తెరువు); చూ. తమి. తెట్టత్తెళియ = విస్పష్టముగా; తెట్టత్తెఃశిక్క = మధ్యపు విరియు; - తెనుఁగు: నట్ట (నడుము); కన్న. నట్ట = మధ్యముననున్న; నట్ట గొంబు = మధ్యనున్నకొమ్మ; తమి. నట్టమ్ = నిట్ట - నిలువు; - తెనుఁగు: పట్ట (పగలు); తమి. పట్టప్పగల్ (ఇాదు 'పట్ట' కుతగిన యుదాహరణము దొరకలేదు; తమిళములో 'పఱ్ఱు' అను తుమున్నర్థక రూపమున్నది; దానికి తెగిన, పగిలిన, అనునర్థముగలదు. పఱ్ఱ = పట్ర = పట్ట, అను రీతి మార్పు గలిగియుండనచ్చును.) - తెనుఁగు: పిట్ట (పిడుగు); కన్న. పెట్టు = పిడుగు; - తెనుఁగు: బట్ట (బయలు); కన్న. బట్ట = శూన్యము, బయలు;- తెనుఁగు: మొట్ట (మొదలు); కన్న. మొట్ట=సరిగానున్నది; కన్నడమున 'మొట్ట'కు రూ పాంతరము 'మట్ట', చూ. తెనుఁగు: 'మట్ట' (మధ్యాహ్నము); 'మిట్టు' కు తెనుఁగుననే 'మిట్ట' యను రూపాంతరమున్నది. అట్లే 'మిట్ట' (మిాను) లోఁ 'మిట్ట' యనున దొకవిధమగు చేపకుపేరు. అట్లే, తిన్నెకు 'తిట్ట' యను రూపాంతరము 'పోగ్గు' గు అనునర్థమునఁ దెనుఁగుననే కలదు. తెనుఁగు: తెట్ట (తేట)దీనికి ద్రావిడభాషల యందు 'తేఱు' అనునది ధాతువు; దీనినుండి 'తెఱ్ఱ' కలిగి* 'తెట్ర' = 'తెట్ట' యనురూపము పుట్టినది.- తెనుఁగు: నిట్ట (నిలువు) * తెనుఁగుననే నిలువునకు 'నిట్ట' యనురూపాంతరము గలదు. - తెనుఁగు: తొట్ట (దారువు) ; 'దారువు' తొలుతపరుషాది; దానికి కన్నడమున 'తొఱె' 'తొట్టె' అను రూపాంతరములు గలవు. కన్న. తొట్టె = తెనుఁగు: తొట్ట;- తెనుఁగు; చుట్ట (చుమ్మ) తెనుఁగున చుట్ట యన్నను చుమ్మయన్నను నర్థ

మొక్కటే; తెనుఁగు; అట్ట (యడుగు); కన్న. అడు, క్రియాజన్య విశేషణము: అట్ట; తెనుఁగు: చిట్ట (చీఁకటి); కన్న. చిట్టు, చిట్టిసు, తెనుఁగు: చిట్లించు=కన్నులు మూయు మొదలైనవి.

పై దానినిబట్టి యామ్రేడితసంధిరూపములని చెప్పఁబడు పై సమాసములోఁ పూర్వపదములు సంధి వశమున వచ్చినవి కావనియుఁ బ్రత్యేకములయినను బరపదములకు రూపాంతరము లనియు, ఇచ్చట నామ్రేడిత ప్రసక్తిలేదనియుఁ దేలుచున్నది. ఇదిగాక, యిట్టిచోట్ల ద్విరుక్త టకారరూపములేకాక, భృశార్థమునందే పరపదముతోఁ సమానార్థములుగల యితరపదములును రావచ్చును: బట్టబయలు, బటాబయలు, బటాకబయలు, బటారుబయలు; నిట్టనిలువు, నిటాకనిలువు, నిటారునిలువు; చిట్టచీఁకటి, చిటాకచీకటి, చిటారుచీఁకటి, చిమ్మచీఁకటి, మొదలైనవి. ఇట్టి రూపములనన్నిటిని "అందదుకు ప్రభృతులు యథాప్రయోగంబుగ గ్రాహ్యంబులు" అనిచెప్పి చిన్నయసూరి "అంపదుగు, ఇట్రింకులు, ఇల్లిగ్గులు, చెల్లచెదరు, చెల్లాచెదరు, తుత్తుమురు; తుత్తునియలు, మిఱుమిట్లు, ఇత్యాదు లెఱుఁగునది" అని చెప్పెనాఁడు. వీనియందును నామ్రేడిత ప్రసక్తిలేదు. పై సమాసములందలి పూర్వపదములు ప్రత్యేకములుగాని, సంధివశమున వానికారూపములు గలుగలేదు. ఆ పదములు తెనుఁగునఁ గాకున్నను నితరద్రావిడభాషలయందుండి, అవి ద్రావిడభాషలకు సామాన్యములనుటను దెలుపుచున్నవి. కన్న. అందు = అదుకు; తెనుఁగు: ఇవురు = ఇవ్రు =* ఇట్రు = ఇంకు; తెనుఁగు: ఇవులు = ఇవ్లు = ఇల్లు = ఇగ్గు; సంస్కృతము: ఛిద్ర = * ఛిదర్, చెదల్, చెదర్ = చెదరు; చెదల్ = చెదల =* చెద్ల = చెల్ల; - కన్న. తుత్తు = తుమురు = తునియ= తునుక = ముక్క;- కన్న. తమి. మిఱ్ఱు = తెనుఁగు: మిట్టు = ప్రకాశించు; మొదలైనవి. ఇట్లే తుందుడుకు, తుందునుకలు.

భృశార్థంబునఁ గాక యితరార్థములందును నామ్రేడితము వచ్చును. అట్టియెడ సంధియం దనేకవిధములగు నాగమాతురములు వచ్చుచుండును: ఉదా. కోటానకోటులు, కోటానంగోటులు, లక్షలకులక్షలు, లక్షలు లక్షలు; వేలకువేలు, వేలువేలు; వందలకు (నూర్లకు) వందలు (నూర్లు); చెరచెర, చెచ్చెర.

(3) "ఆమ్రేడితంబు పరంబగునపుడు విభక్తి లోపంబు బహుళంబుగానగు".

ఉదా. అప్పటికిన్ + అప్పటికిన్=అప్పటప్పటికిన్, అప్పటి కప్పటికిన్; అక్కడన్ + అక్కడన్ = అక్కడక్కడన్, అక్కడనక్కడన్ ; ఇంటన్ +

ఇంటన్ = ఇంటింటన్, ఇంటనింటన్; ఊరన్ + ఊరన్ = ఊరూరన్, ఊరనూరన్, మొదలయినవి.

ఇంచుక, నాఁడు, ఇత్యాది శబ్దముల కామ్రేడితము పరమైనచో వాని యంతిమాక్షరము వైకల్పికముగా లోపించును: ఇంచుక + ఇంచుక = ఇంచించుక, ఇంచుకించుక; నాఁడు + నాఁడు = నానాఁడు, నాఁడునాఁడు; - కాని, నేఁడు + నేఁడు = నేనేఁడు; తేపు + తేపు = తేతేపు మొదలగు రూపములు కలుగవు.

(4) "ఆమ్రేడితంబు పరంబగునపుడు మధ్యమ ముడుజ్ఞులకు లోపంబు విభాషనగు.

ఉదా: ఉండుము + ఉండుము = ఉండుండుము, ఉండుముండుము·
కొట్టుఁడు + కొట్టుఁడు + కొట్టుకొట్టుఁడు, కొట్టుఁడుకొట్టుఁడు.

ఆమ్రేడితంబు పరంబగునపుడు కృతహ్రస్వంబునకు దీర్ఘంబగును.

ఉదా: లెమ్ము + లెమ్ము = లెమ్ములెమ్ము, లేలెమ్ము; పొమ్ము + పొమ్ము= పొమ్ముపొమ్ము, పోపొమ్ము; తెమ్ము + తెమ్ము = తెమ్ముతెమ్ము, తేతెమ్ము; రమ్ము + రమ్ము=రమ్మురమ్ము, రారమ్ము, కమ్ము + కమ్ము = కమ్ముకమ్ము, కాకమ్ము; కొమ్ము+ కొమ్ము = కొమ్ముకొమ్ము, కోకొమ్ము - ఇట్లే. రారండు, పోపొండు మొదలయినవి.

'ఇమ్ము' నకామ్రేడితము పరమగునపుడు కృతహ్రస్వమునకు దీర్ఘము రాదు. ఇమ్మిమ్ము ('ఈయిమ్ము' అని కాదు. అట్లే 'ఈయిండు' అనియుఁ గాదు).

సమాససంధి.

(1) "సమాసంబునందు ద్రుతంబునకు లోపంబగు" - చిన్నయసూరి. "ద్రుతస్య సర్వత్రలుక్ సమాసేషు" అను చింతామణి సూత్రమున కిది తెనుఁగు. తెనుఁగున సమాసముల నహోబలపండితుఁడు తత్సమసమాసములు, మిశ్రసమాసములు, సమాసకములు, నని మూఁడువిధములుగ నేర్పాటుచేసెను. కేవల తత్సమపదముల సమాసము తత్సమసమాసము; తత్సమాచ్ఛికపదముల సమాసము మిశ్రము; సమాసమునఁ బదములన్నియు నాచ్ఛికములైనచో నది సమాసకము. వీనికుదాహరములుగ రాముని గుణములు, ఆతని యాకృతి, సీతారాముల ప్రాపు, వారిపెంపు, వీరిసొంపు, - మొదలగునవి తెలుపఁబడినవి. వీనియందు ద్రుత ప్రసక్తి లేకపోయినను, రాముని, ఆతని, సీతారాముల, వారి, వీరి అనుశబ్దములు షష్ఠీస్థానమున నిలిచిన ద్వితీయా రూపము లనుకొని, ద్వితీయయందు ద్రుతరూపమున వచ్చు నువర్ణము నాశంకించికొని, ఆ నువర్ణమునకు

లోపము కలుగునని యహోబలుఁడు సమర్థించినాఁడు. ఈ సమర్థనము సరికాదనియు, నువర్ణము ద్వితీయా వైభక్తిక ప్రత్యయ నువర్ణమనియు, నది ద్రుతప్రకృతికము కావున ద్రుతము లోపింపఁగా మిగిలిన రూపము లతో రామును గుణములు, సీతారాములను ప్రాపు, వారిని పెంపు, వీరిని సొంపు, ఇట్టి రూపములు సాధువులు కావలసివచ్చుననియు శంకించి యొక రీయుదాహరణములు సరియైనవి కావని చెప్పుచున్నారు. - ఈ పక్షమున నాంధ్రశబ్దచింతామణి చెప్పిన నహోబలుఁ డిచ్చిన పై సమాసరూపము లకు గతిలేకపోవును. కాని, యాలోచించినచో నహోబలుని సమర్థనము సరియైనది కానట్లే తోఁచుచున్నది. అతఁడిచ్చిన షష్ఠీరూపములందు ద్రుత ప్రసక్తియే గోచరింపదు; కావున తల్లోపప్రసక్తియు గలుగదు. లేని ద్రుతము నూహించుకొని, దానికి లోపమును గల్పించుట సూత్రార్థమును సమర్థించు నుత్సాహము వలనఁ గలిగినదికాని మఱియొకటి కాదు. పై సూత్రమున కుదాహరణము లహోబలుఁ డిచ్చిన "మాటనేర్పు = మాటన్ నేర్పు; పడగదాల్పు = పడగన్ దాల్పు" అను రీతి నున్నవానినే చింతామణి సూత్ర ముద్దేశించినట్లు తోఁచుచున్నది ఇట్టి యుద్దేశముతో డనే కావలయుఁ జిన్నయసూరి 'ఎల్లయర్థములు, ఎల్లకలుషములు' అని యుదాహరించి యూరకొన్నాఁడు. మాటనేర్పు, పడగదాల్పు వంటి రూపము లనుగూడ నాతఁ డుదాహరింపకుండుట విచార్యము. ఉదాహరించినను ద్రుతమునకు సమాసమున నిత్యలోపము నవి సాధింపఁజాలవు. 'నేర్పు' అనున దుత్తరపదమగుటచే స్థిరవర్ణము పరమగుటచేత ద్రుతమునకు మాఱుగ నచట బిందువు నిలుచుట కవకాశము లేకపోయినది. 'పడగదాల్పు' అనునది సరియగు రూపమో 'పడగఁదాల్పు' అనునది సరియగు రూపమో నిర్ణయించుట కాధారములగు ప్రయోగములు కానరావు "సర్వ పర్యాయంబయిన యెల్ల శబ్దంబు ద్రుతాంతంబయిన యవ్యయంబు" గావున సమాసమందు దాని ద్రుతమునకు లోపము గలిగినది. ఈ యెల్ల శబ్దమున "కసమాసంబున విశేష్యమునకు ముందు ప్రయోగంబులే" దని చిన్నయసూరి యభిప్రాయము కాని, శ్రీనాథుఁడు 'ఎల్లన్ శిష్యులఁగొంచు వత్తునో' (భీమ. II.) అని ప్రయోగించియున్నాఁడు. ఈ ప్రయోగముపై లక్ష్యముంచియే ప్రౌఢవ్యాకరణ కారుఁడు "సర్వ పర్యాయంబగు నెల్ల శబ్దమునకు సప్తమియు, విశేష్యంబులకుముందు ప్రయోగంబును జూపబడెడు" నని సూత్రించియున్నాఁడు. సూత్రము రెండవభాగమును బట్టి 'ఎల్లయందు' అను ప్రయోగము గ్రహింపఁ బడుచుండుటచే 'ఎల్ల' శబ్దమవ్యయము కాకపోవుచున్నది. అయినను పైసూత్రవిచారమున ఎల్ల శబ్దము

నవ్యయత్వముతో మనకుఁ బనిలేదు. ఎల్ల శబ్దము వంటిదియు నెల్లవిధముల నవ్యయమైనట్టియు 'కడున్' అను ద్రుతాంతావ్యయమునకును సమాసమున ద్రుతము వైకల్పికముగనే లోపించును గాని సూత్రమందు విధింపఁబడి నట్లు నిత్యముగ లోపింపదు. కడుఁగొప్ప, కడుంగొప్ప, అనురెండు రూపములును సాధువులే. ఇందు మొదటిది సమాసమునకును రెండవది, యసమాసమునకును నుదాహరణము లనరాదు. 'ఎల్లశిష్యుల' వలెనే 'కడుంగొప్ప' యు సమాసమే. కావున, సూత్రోద్దిష్టమగు సమాసములు నిత్యలోప విషయకములుగావు. కాని,

(2) "సమాసంబులందు ద్రుతంబునకు స్వత్వంబులేదు." అనఁగా 'ఎల్లనుశిష్యులు' కడునుగొప్ప, చిగురును గయిదువు, తలను బ్రాలు మున్నగు రూపము లుండవు.

(3) "తలఁ బ్రాలు మొదలగు సమాసంబుల ద్రుతమునకు లోపములేదు" అని చిన్నయసూరి "సమాసంబుల ద్రుతంబునకు లోపంబగు" ననఁగా నిత్యముగా నగునని యూహించి ప్రత్యేకసూత్రమును జేసినాఁడు. "తలఁబ్రాలు, ఒడిఁ బ్రాలు, సేసఁబ్రాలు, ఊరఁబంది, ఊరఁబిచ్చుక" అను సప్తమీతత్పురుషసమాసములందు ద్రుతము సంపూర్ణముగ లోపింపలేదు; అదిబిందువుగ మాఱియున్నది. పూర్ణబిందువుతో "తలంబ్రాలు, ఒడింబ్రాలు, సేసంబ్రాలు" అనురూపము లుండవచ్చునుగాని "ఊరంబంది, ఊరంబిచ్చుక" అను రూపములుండవచ్చునో కూడదో తెలియదు; ప్రయోగములు మృగ్యములు. తోడఁ బుట్టువు, తోడంబుట్టువు, తోఁబుట్టువు, అనునవి తృతీయాతత్పురుష సమాసము లనవచ్చును. "ఒల్లఁబాటు, ఒడఁబాటు" అనువానిలోని "ఒల్లన్, ఒడన్" అనునవి "ఒల్లు; * ఒడు" అనుధాతువుల తమున్నర్థక రూపములు, ద్రుతాంతములు. ఇట్టి సమాసములలో "పిల్లఁ గ్రోవి (హరి. పూ. VII. పు. 181); పిల్లనఁ గ్రోవి; కోటానంగోటులు (కళా. II. 141); బొడ్డునంబంటి, ఱొమ్మునంబంటి, మొదలగు వానిని గూడఁ జేర్పవలెను. కోటానకోటులు, బొడ్డనబావులు (ప్రభా. IV. 55); బొడ్డునబంటి, ఱొమ్మునబంటి మొదలగు ద్రుతలోపముగల సమాసములును గలవు.

(4) ఇట్లు సమాసములందు ద్రుతమునకుఁ జాలప్రాముఖ్యముండుట చేతనే సహజముగ ద్రుతప్రకృతికములుకాని పదములు పూర్వపదములై యుత్తరపదముతో సమసించునప్పుడు ద్రుతప్రాయమగు నుగాగమమును విధింప వలసి వచ్చెను.

i. "సమాసంబుల నుదంతంబులగు స్త్రీసమంబులకుం బుంపులకుం బరుష సరళంబులు పరంబులగు నపుడు నుగాగమంబగు: ఉదా. చిగురు + కయిదువు = చిగురును గయిదువు. తళుకు+గజ్జెలు = తళుకునుగజ్జెలు సింగపు + కోదమ = సింగపును గోదమ ; ఉన్నతంపు + గొడుగు = ఉన్నతంపును గొడుగు. సమాసమున ద్రుతమునకు స్వత్వము లేదుగావున నీరూపము లుండవు" లోపసంశ్లేష బిందువులు సందర్భమునుబట్టి వచ్చును: చిగురుంగయిదువు, చిగురుఁగయిదువు, చిగురుఙ్గయిదువు ; తళుకుగజ్జెలు, తళుకుం గజ్జెలు తళుకుఙ్గజ్జెలు; సింగపుంగోదమ, సింగపుఁగోదమ, సింగపుఙ్గోదమ; ఉన్నతంపుగొడుగు, ఉన్నతంపుంగొడుగు, ఉన్నతంపుఙ్గొడుగు.

ఈ సూత్రములోని 'పుంపు'లు "కర్మధారయంబునందు ము వర్ణకంబునకుం బుంపులగు" నను సూత్రముచేఁ గలుగుచున్నవి: ఉదా. సరసము + మాట = సరసపుమాట, సరసంపు మాట ; విరసము + వచనము = విరసపు వచనము, విరసంపు వచనము మొదలైనవి. వీనికి "సరసపుమ్మాట, సరసంపుమ్మాట ; విరసపువ్వచనము, విరసంపువ్వచనము" అని రూపాంతరములుకూడ నగును.

ము వర్ణమునకుఁ బుంపులు కర్మధారయేతరసమాసములందును వచ్చును. గుజ్జుపుజీను, కన్నపుదొంగ, ఆకాలపు వాడు, కయ్యపు వెఱపు మొదలైనవి. ఇట్టి ప్రయోగములు భారతేతరగ్రంథములందే కాన్పించుచున్నవి. ము వర్ణకేతర వర్ణములమీఁదను పుంపు లాదేశాగమాత్మకముగఁ జేరును-తామరపాకు మోదుపాకు, మొదలయినవి.

ii. ఉదంతమగు తద్ధర్మార్థక విశేషణమున కచ్చుపరంబగునపుడు నుగాగమంబగు" - చేయు + అతఁడు = చేయునతఁడు : చేసెడు + అతఁడు = చేసెడునతఁడు (ఈ సూత్రమును గూర్చిన విచారము అచ్సంధి విషయమునఁ జేయఁబడినది.)

iii. "షష్ఠీసమాసమునం దుకార ఋకారంబులకచ్చు పరంబగు నపుడు నుగాగమంబగు" నని చిన్నయసూరి. ఉదా. రాజు + ఆజ్ఞ = రాజునాజ్ఞ ; విధాతృ + ఆనతి = విధాతృనానతి. ఈ నుగాగమమునకు లోపము గలుగునని ప్రౌఢవ్యాకరణకారుని సవరణము. ఈ సవరణమునకు మఱికొన్ని యుదాహరణములు:

కట్టఱుత (మను. IV. 6) ; ఏటలవి (మను. IV. 44) ; పట్టంబరములు (ఉ. రా. V. పు. 97) ; ఱేకంచము (అహ. సం. పు. 2) ; గెలుపాస (వరాహ. XI. 109) ; ఏనుఁగఱుత (పద్మపు. VI. 87) ; చోటందము (రాధికా. III. 113) ; మోమందము (రాధికా. III. 137) ; పట్టమేనుఁగు

(పాండు. I. 77); - ఇక్లే గోకులమిల్లలు (హరి. పు. V.); నిర్జరోత్తమ బింబంబొప్పు (ఉ. హరి. VI); మొగమందము (రుక్మి. V.); బచ్చింట (పాండురం. III.); శిరసందము (కళా. VII.); నిషధరాజంతవాని (నైష.) గట్టురాజల్లుఁడు (రామాభ్యు.) వెన్నునియన్న + అన్న = వెన్నుని యన్నన్న (విజయ. I.) దీనిని బట్టి షష్ఠీసమాసమున నుత్తున కచ్చు పరంబగునపుడు నుగాగమ మర్వాచీనకావ్యములందు బహుళముగ బరిణమించెనని తెలిసికొనవచ్చును. ఋకారమున కచ్చుపరమగుచో నుగాగమము నిత్యముగనే కాన్పించుచున్నది.

iv. "ఉదంత స్త్రీ సమంబులకును బుంపులకు నదంత గుణవాచకంబులకును 'తనంబు' పరంబగు నపుడు నుగాగమంబగు"—పై (i) లో ఉదంతములకును స్త్రీ సమంబులకును బరుషములు పరమగుచో నుగాగమము గలుగునని చెప్పఁబడియుండఁగా పరుషాదియగు 'తనము' పరమగునప్పుడు మఱల నుగాగమమును విధించుట పునరుక్తిగఁ గాన్పింపవచ్చును. కాని, (i) లో సమాసవిషయమున నుగాగమము విధింపఁబడినది. ఇచట 'తనము' ప్రత్యయ మను భావముతోఁ జిన్నయసూరి యీ సూత్రమును చెప్పవలసి వచ్చెను. కాని, 'తనము' అనునది తెనుఁగునఁ గేవల ప్రత్యయమా యను విషయమున సందేహము కలుగకమానదు. చేతఁగాని తనము, అత్తగారి తనము, ఒకరిని చూచియోర్వలేక యసహ్యించుకొను తనము—ఇట్టివానియందు 'తనము' భావమను నర్థమున వాడఁబడిన ప్రత్యేకపదముగనే గోచరించుచున్నది. కావున, 'తనము' పరమైయున్నను నది సమాసవిషయమే కాని పదప్రత్యయసంయోజనవిషయము కాదు. అందుచే నొక రీతిగఁ బై సూత్రము పునరుక్తమే యనుకొనవచ్చును. పూర్వోక్తసూత్రములం దుకారాంత ఋకారాంత పదములపై సమాసమున నుగాగమము విధింపఁబడుచుండఁగా నీ సూత్రమున నదంతగుణవాచకముల మీఁదను, 'తనము' పరంబగునపు డాయాగమమే విధింపఁబడుట విశేషము. ఉదాహరణములు: సొగసుందనము. సొగసుఁ దనము, సొగసున్దనము; సరసపుందనము, సరపుఁదనము, తెల్లందనము, తెల్లఁదనము, తెల్లన్దనము. "ఎఱ్ఱంజెలువు" (ద. హిం. శా. IV. 704) మొదలగు ప్రయోగములను బట్టి 'తనము' పరమగు నప్పుడే కాక యితరపదములు పరమైయున్నను నుగాగమము కలుగవచ్చును.

"నానాదేసిం పెక్కండ్రు" (ద. హిం. శా. IV. 939): మొదలగు ప్రయోగములను బట్టి పై కార్యము లికారాంత పదములపైఁ గూడఁ గలుగ వచ్చునని గ్రహింపవలెను.

"తెల్లందనము" మొదలగు వానిలో నాగము నువర్ణమునకుఁ బూర్ణబిందువు రావచ్చును గాని యర్ధబిందువును వచ్చుటకుఁ బ్రయోగములు గానరాలేదు. ఇట్లే 'పెనుంగొండ' అను దానికి, 'పెనుఁగొండ,' యనురూపాంతరము కానరాదు. కొన్ని యెడల (తమ్ముఁ గుబ్బులు,అల్లుఁ గుబ్బలు) మొదలగు వానియం దర్ధానుస్వారము కాన్పించుచున్నను నవి దుర్వర్ణవిషయకములు గావున నఱసున్నలు కాన్పించుచున్నవేమో.

అదంతవిశేషణములవైఁ బ్రయోగములందు పరుషములకు గసడదవాదేశము కాన్పించుచున్నది గాని సరళాదేశము కాన్పించలేదు: పెద్ద + కాలము = పెద్దగాలము మొదలైనవి. అట్లే 'ఎఱ్ఱ+తనము = ఎఱ్ఱదనము' అగునుగాని 'ఎఱ్ఱందనము' అని కాదని తోఁచుచున్నది. కాని, "ఎఱ్ఱ+చెఱువు" అనునప్పుడు పూర్ణబిందువు వచ్చి 'ఎఱ్ఱంజెఱువు' అని శాసనములందు గానవచ్చుచున్నది పూర్ణబిందువు రానప్పుడు 'ఎఱ్ఱసెఱువు' అని కావలసి యుండును; నేఁటి వ్యవహారమున గసడదవాదేశమే వినఁబడుచున్నది.

(3) "కర్మధారయంబులం దుత్తున కచ్చుపరంబగు నపుడు టుగాగమంబగు" నని చిన్నయసూరి చెప్పుచు, కఱకు + అమ్ము = కఱకుటమ్ము; నిగ్గు+అద్దము = నిగ్గుటద్దము; సరసపు + ఉలుక = సరసపుటులుక అను నుదాహరణముల నిచ్చెను మదపుటేనుఁగు, ముద్దుటుంగరము, పోతుటీఁగ, పెంకుటిల్లు మొదలగునవియు నుదాహరణము లగును.

ప్రౌఢవ్యాకరణకారుఁ డీ సూత్రమును సవరించుచుఁ గర్మధారయేతర సమాసములందును, పదవ్యతిరిక్తస్థలములందును నీ టుగాగమము వచ్చునని చెప్పి కొన్ని యుదాహరణముల నిచ్చియున్నాఁడు. ఈ యాగమము నిత్యముకాక బహుళమనియు, టుగాగమమేకాక యితరాగమమును వచ్చునని, టుగాగమ ముకారాంతవ్యతిరిక్తస్థలములందును, కర్మధారయేతర సమాసములందును వచ్చుననియు సవరింపవలసి యున్నది. ఉదాహరణములు:

i. కర్మధారయేతరసమాసములందు: వేల్పుటావు, ముద్దుటుంగరము, పోతుటీగ, పెంకుటిల్లు.

ii. బహుళమనుటకు: తప్పడుగు (హరి. పూ. VIII పు. 186); పట్టపేనుఁగు (ఉ రా. V. పు. 97): పట్టమేనుఁగు (పాండు. I. 77); పొదరిల్లు, పొదరుటిల్లు; చిగురాకు, చిగురుటాకు మొదలయినవి.

iii ఉకారాంత వ్యతిరేకశబ్దములవై: మిద్దెటిల్లు, పల్లెటూరు, దుక్కిటెద్దు, తేనెటీగ, పక్కటెముక ; పడకిండ్లు (రాధికా II. 12) ; మొదలయినవి.

వీనిని పేర్వాదులలోఁ జేర్చుకొనవలయునన్న సరిపోవచ్చును; కాని, ఉకారాంత పదములనే పేర్వాదులలోఁ జేర్చుకొనవలయునని చిన్నయసూరి యభిప్రాయమైనట్లు కనఁబడుచున్నవి. పేర్వాదులకును కర్మధారయమున టుగాగమము బహుళమే కాని, వైకల్పికముకాదు: చిగురు + అడుగులు = 'చిగురుటడుగు' (పాండు. III. 179), లగునుగాని, చిగురడుగులను ప్రయోగము కానరాదు.

వాలు + అమ్ము = వాలురమ్ము (హరి. పూ. IX. పు. 204); పాము + అమ్ము = పాపరమ్ము (యయా.) అనుచోట్ల రేఫాగమము గలిగినది.

"పేదాది శబ్దంబుల కాలుశబ్దము పరంబగునపుడు కర్మధారయము నందు రుగాగమంబగు. పేద+ఆలు = పేదరాలు ; బీద+ఆలు=బీదరాలు; - పేద, బీద, ముద్ద, బాలెంత, కొమ, జన, అయిదువ, మనుమ, గొడ్డు, ఇవి పేదాదులు. ఇందు జవ్వని శబ్దంబునకు జవాదేశంబని యెఱుంగునది. ఏకాంతమునందు నున్న జవరాండ్రని ప్రయోగము," - చిన్నయసూరి.

ఆలుశబ్దమునకు 'స్త్రీ' యనిమాత్ర మర్థము; 'ఒకఁడు చేపట్టిన ఆలు' అను నర్థములుగల సమాసములందు మాత్రము దానికి భార్యయను నర్థము కలుగును. నా యాలు, నీయాలు, అతని యాలు, విష్ణువునాలు మొదలయినవి.

పై పేదాది శబ్దముల కాలుశబ్దము పరమగునప్పుడు 'ర(ఱ)' అనునది రెండువిధములుగ ద్రావిడభాషలయందు రావచ్చును: (1) బహువచన రువర్ణకముపై షష్ఠీవిభక్తియందు; కన్నడము: అవర్, అవర, ధీమంతర్, ధీమంతర; (2) షష్ఠ్యేకవచనముపై -కన్నడము: అదు, అదఱ మొదలయినవి. ఇట్టి యత్వ విశిష్టరేఫము సంబంధార్థమున వచ్చును. పేదర + ఆలు: బీదర+ఆలు అని తెనుఁగునను నట్టి రాగమము వచ్చినదన్నచో దానికి 'పేదలకు (బీదలకు) సంబంధించిన స్త్రీయని యర్థము చెప్పఁకొనవచ్చును. అప్పుడవి షష్ఠీతత్పురుష సమాసములగును. కాని, తక్కిన ముద్ద మొదలగు పదములపై నాలు పదముచేరిన సమాసముల కిట్టియర్థము జెప్ప వీలులేదు. కాఁబట్టి పేదరాలు, బీదరాలు అనువానికి పేదయైనస్త్రీ, బీదయైనస్త్రీ అనియే యర్థము చెప్పుట యుక్తము.

పేదాదులలో పేద, బీద అనునవి ప్రత్యేకపదములు; విశేషణము లయినను విశేష్యములుగఁగూడ వానిని వాడవచ్చును; కాని, యవి విశేష్యములగునపుడు మహన్మహత్వర్థములు రెంటియందును వాడఁబడును: వాఁడు పేద, ఆమెపేద. కాని, ప్రత్యేకముగ 'స్త్రీ' యనునర్థమున వాడవలసినప్పుడు 'ఆలు' పదమును వానిపై చేరును. మహదర్థమును స్పష్టము చేయవలసిన

మొదల 'వాఁడు' అను పదముచేరును. వేదవాఁడు. బాలెంత, కోమ, అయిదువ అనుపదములు స్వయముగా స్త్రీ వాచకములయినను మరల వానిపై 'ఆలు' పదము చేరుచున్నది. ఇట్లు చేరుట యనావశ్యకమయినను వ్యవహారమున నాలుశబ్దము కూడిన సమాసరూపములును నేర్పడి గ్రంథముల కెక్కినవి. 'ముద్ద' పదము 'ముగ్ధా' శబ్దభవము; అయినను దాని కాయర్థమునఁ దెనుఁగునఁ బ్రత్యేకముగ వాడుక లేదు. 'ముద్ద' యనఁగా పిండమను నర్థముండుటచే నా రెండర్థములను వేఱుపఱుచుట కాలు శబ్దమును జేర్చుట యావశ్యకమై యుండవచ్చును. గొడ్డుఁదనము మగవానికిఁ గాక స్త్రీకే యుండవచ్చును గావున 'గొడ్డు' పైఁగూడ 'నాలు' పదము చేరుట యనావశ్యక మయినను వ్యవహారమునను దనూ్మలమున గ్రంథములందును దానిపై నాలుశబ్దము చేరినది. 'యువ' శబ్దభవము ప్రాకృతమున 'జువ=జుఅ'; ఇది పుంలింగశబ్దము. సంస్కృతమున దీనికి స్త్రీలింగమున 'యువతిః, యువతీ' అనురూపములు గలుగును. దీనినుండి ప్రాకృతమున 'జువఇ, జువఈ; జువది, జువదీ; జుఅది; జుఅదీ, జోది' యనురూపములు గలుగును. ప్రా. "జోది"నుండి తెనుఁగున 'జోటి'యను పదము కలిగినది. తెనుఁగున 'జవ్వని' యనుపదము గలదు. దీనికిఁ బ్రాకృతమున 'జవ్వణి, జొవ్వణి, యనురూపములు గలవు; ఈ ప్రాకృత రూపములకు సంస్కృతమున 'యౌవనీ' యనురూపముండవలెను; కాని, లేదు. 'యౌవన' యను విశేషణమునుండి ప్రాకృతభాషల మాట్లాడువారు 'యౌవనీ' యను స్త్రీలింగరూపము నేర్పఱుచుకొని యుందురు. 'జవ్వని' శబ్దమునకుఁ దెనుఁగున 'జవ' యనున దాదేశముగ వచ్చినదని చిన్నయసూరి చెప్పెను. కాని, 'జవ' అనునది ప్రాకృతమందలి 'జొవ్వ' (సం * యౌవ) అను రూపమునుండి పుట్టియుండును. అవి మహన్మహాత్యర్థముల సామాన్యరూపమున నుండియుండును. 'జవ' అనుపదము 'ముద్ద'యను పదమువలెనే తెనుఁగున వ్యస్తముగఁ బ్రయోగింపఁబడక 'ఆలు'శబ్దముతోఁ గూడియే వ్యవహారమునఁ జేరినది. 'అయిదువ' పదము సంస్కృతమందలి 'అవిధవా' శబ్దము; ప్రాకృతమున దానికి 'అఇదువా' అనిరూపము.

(4) "కర్మధారయంబునం దత్సమంబుల కాలుశబ్దము పరంబగునపు డత్వంబున కుత్వంబును రుగాగమంబునగు. ఉదా: ధీర + ఆలు = ధీరురాలు; గుణవంత + ఆలు = గుణవంతురాలు మొదలయినవి." చిన్నయసూరి.

ధీర, సమర్థ, ప్రియ మొదలగు పదము లెట్టిశబ్దమును జేరకయే మహతీ వాచకము లగుచున్నను దెనుఁగు వ్యవహారమునఁ బునరుక్తముగ నాలు శబ్దము చేరుచున్నది. లేదా. తెనుఁగున 'మూర్ఖు, వృద్ధు' మొదలగు రూప

ములవలె 'ధీరు, సమర్థు, ప్రియు' మొదలగునవియు మహాత్మ్యార్థములకు సామాన్యముగఁ బ్రథమైకవచనమున నేర్పడియుండవచ్చును. అప్పుడత్వమును బ్రత్యేకముగ విధింపనక్కఱలేదు. అట్లే 'గుణవంతు, బుద్ధిమంతు' మొదలగునవియు నొకప్పుడు ప్రథమైకవచనరూపములుగ నుండి యుండును. మనుష్యసంజ్ఞావాచకముగ నేఁటి వ్యవహారమున 'హనుమంతు' అనురూపము వినఁబడుచున్నది. ప్రాకృతమునను కన్నడమునను 'వత్' ప్రత్యయముకంటె 'మత్' ప్రత్యయమే యెక్కువ ప్రచారమందున్నది. 'గుణమంతి' అను రూప మాభాషలయందు సాధువు, తెనుఁగు వ్యవహారమునను 'గుణమంతుఁడు, గుణమంతురాలు' మొదలగు రూపములు గలవు.

అత్వమున కుత్వమైనదని చెప్పకొనవలసినయెడల నాకార్యము తత్సమముల మీఁదనేకాక, యాచ్ఛికపదములమీఁదను గలుగునని చెప్పవలెను: ఉదా. నేస్తము (ము-లోపము)+ఆలు=నేస్తురాలు. ఉకారాంత పదములమీఁదను రుగాగమము వచ్చును: ఉదా. గేస్తు+ఆలు=గేస్తురాలు. ఒకప్పుడు మువర్ణాంత శబ్దములపై 'నాలు'పదము చేరునపుడు ము వర్ణమునకు పు వర్ణమాదేశముగ వచ్చి రుగాగమమగును; వీయము + ఆలు = వీయపురాలు. ఇకారాంత పదములపై నాలు శబ్దము చేరదు.

(5) "ఉదంతమగు తద్ధర్మార్థక విశేషణమున కచ్చు పరమగునపుడు నుగాగమంబగు"నని చిన్నయసూరి. ఉదా. చేయు + అతఁడు = చేయునతఁడు; చేసెడు + అతఁడు = చేసెడునతఁడు"—ఈ సూత్రమునకు విపర్ధముగానున్న, "అమరులకడ వినోదముచూపు సమయమాంత్రికు నోర వెడలగ్ని (వెడలు + అగ్ని) దీప్తులనఁగ" (హంస. V.) అను నుదాహరణమును గుప్తార్థ ప్రకాశికారుఁ డుదాహరించెను. కాని, యిట్టివి కకుప్కార్తి ప్రయోగము లనుటకు సందేహము లేదు. అవి వ్యవహారవిదూరములు. పూర్వకవి సమ్మతములు గావు. వ్యవహారమున 'చేసే, చేసేటి' మున్నగురీతి నీ రూపములు కాన్పించుచున్నవి.

పై చిన్నయసూరి సూత్రి మాంధ్రశబ్ద చింతామణిలోని "నస్యాత్ తద్ధర్మోతః" అనుదానిక తెనుఁగు. ఈ సూత్రము తప్పనియు "సస్యాత్ తద్ధర్మోతః" అనియే చింతామణికర్త హృదయమనియు బ్ర. శ్రీ. వజ్ఝల చిన సీతారామస్వామిశాస్త్రులవారనుచున్నారు. అనఁగా తద్ధర్మోకారమునకు సంధిరాదని చింతామణిసూత్రము చెప్పచున్నదని వారి యభిప్రాయము. తద్ధర్మోకారమనుటచే తద్ధర్మార్థక ధాతుజ విశేషణముల యొక్కయేకాక, తద్ధర్మార్థక సమాపక క్రియారూపముల యుత్వమునకును నీవిధి చెల్లుననియు శ్రీ శాస్త్రులవారి యభిప్రాయము. తద్ధర్మార్థక సమాపకక్రియారూపముల యంత్యాచ్చుల

విషయమున నగు సంధికార్యములు చింతామణిలోని యిరెసూత్రములచే సిద్ధించుచునే యుండఁగా నసూత్రమందు పునరుక్తిగా నా విషయమునే చింతామణి యుగ్గడించెననుట సరికాదు. ఈ పునరుక్తిదోషము శంకించియే కావలయుఁ బై చింతామణిసూత్రమును వ్యాఖ్యానించిన వారందఱును "నఃస్యాత్" అను పాఠమునే యంగీకరించిరి. 'నస్యాత్' = సంధిరాదు, అను పక్షమున 'చేయు + అతఁడు' అన్నప్పుడు తద్ధర్మార్థక విశేషణములు కళలు కావున 'చేయుయతఁడు' అను యాగమము వచ్చి యనిష్టరూప మేర్పడవలసి యుండును. ఈ యనిష్టమును నివారించుటకు "తిఙ్స్మృత్యశేషషష్ఠీ" తి సూత్రము చేతను "అన్యేద్రుత ప్రకృతయః" అను సూత్రముచేతను తద్ధర్మార్థక ధాతుజ విశేషణములు ద్రుతప్రకృతికములని శ్రీశాస్త్రులవారు చెప్పఁజేసవలసి వచ్చినది. "తిఙ్స్మృత్య" తిసూత్రమునందలి ధాతుజ విశేషణములను స్మరింప నంతమాత్రముచేత నవి ద్రుతప్రకృతికములని చింతామణికర్త తలంచెననుట సరి కాదు. వీనిస్మరణలేనట్లే సందేహ, ప్రశ్నచిహ్నములగు ఎ, ఏ, ఒ, ఓ, ల స్మరణయు నాసూత్రమునందు లేదు. అవి 'ఆద్యాః' అనుపదముచే నిరూపింపఁబడిన వందురేని తద్ధర్మార్థక విశేషణములును 'ఆద్య'ములలోనేల చేరఁగూడదో తెలియదు. "ద్రుతస్య సర్వత్రలుక్సమాసేషు" అను సూత్రము చొప్పున 'చేయున్ (విశేషణము) + అతఁడు' అన్నప్పుడు 'చేయు + అతఁడు' అని నిలిచి 'చేయతఁడు' అని సంధికావలెను గదా. ఇట్టి యనిష్టరూపమును వారించుటకే "నఃస్యాత్" అనుసూత్రము చింతామణియందు చేరినదనియు, ఆ పారమునే యాగ్రంథమునకు వ్యాఖ్యానములను వ్రాసినవారందఱు ననుసరించిరనియు గ్రహింపవలెను. ప్రకరణమును బట్టి నిషేధసూత్రమే యచట సమంజసమని వాదించుటయు సరికాదు. ఒకయనిష్టరూపము కలుగుచుండఁగా వెంటనే దానిని వారించుటకు "నఃస్యాత్" అని సూత్రించుట యసందర్భము కాదు. చింతామణిఫక్కి నాలోచించినచో మఱియొక ప్రకరణమునఁ జెప్పవలసిన సూత్రము లంతకుముందు చెప్పవలసినకార్యముల కనుకూలించినచో ముందుగనే ప్రకరణమును తప్పించిచెప్పుట తద్గ్రంథకర్త యవలంబించిన పద్ధతియే. ఆ గ్రంథమున హలంతిపరిచ్ఛేదమున క్రియాపరిచ్ఛేదప్రక్రియ చాల వఱకు దొరలినదే కదా. శాస్త్రులవారివాదము నొప్పుకొన్నను చిన్నయసూరి సూత్రము నొప్పుకొన్నను కలుగునట్టి కార్యమేమో ఒక్కటే.

(6) "అంద్వాదుల కలిగాగమంబు సమాసంబునందగు"-అని చిన్నయసూరి. ఉదా. నాయందున్ + కరుణ = నాయందలికరుణ; ఇందున్ + జనులు= ఇందలిజనులు; ఎందున్ + వారు = ఎందలివారు.-ఎందుశబ్దమున కలిగాగమంబు కొందఱు లేదందు"రని చిన్నయసూరి చెప్పెను. పై సూత్రమాంధ్రశబ్ద

చింతామణిలోని 'జేరలిచ' అనుదానికి తెనుఁగుచేత భారతమున 'ఉల' అను నాగమము కాన్పించుచున్నది గాని 'ఉలి' అని కాన్పించలేదు. 'అలి'గాగమమునకు యతిప్రాసస్థానములందు ముద్రితప్రతులం దయినను ప్రయోగములు దొరకలేదు. 'అందులో' అను వ్యవహారరూపము 'అందుల' నుండి యేర్పడి యుండవచ్చును. 'ఉల' అనునది కన్నడమందలి 'ఉళ్ళ' = ఉన్న, కలిగిన, అనురూపమునకు వికారము. 'అందుల' అనఁగా 'అందున్న' అని యర్థము. 'అలి' కూడ 'అల్లి'కి రూపాంతరమనియు నది ప్రదేశార్థకమనియుఁ జెప్పవచ్చును. కాని, దానికి విశేషణముగఁ గన్నడమందును ప్రయోగములేదు. కావున, 'ఉల' గాఁగమమే సరియైన దనవలెను. 'అందలి' అను రూపము వ్యవహారమునలేదు; 'అందుల' అనికూడ వ్యవహారమున లేదుగాని, దానివికారమగు 'అందులో' అనురూపము కాన్పించుచున్నది. 'అందలి, ఇందలి, ఎందలి' అనునవి యెన్నడైన గ్రంథములందుగాని, వ్యవహారమునగాని యున్నవా యను విషయము సందేహాస్పదమే. 'ఎందు' పైఁగూడ 'ఉల' గాగమము గ్రంథములందు భారతకాలము నుండియు నున్నది. చూ. 'పదునొకండవశతాబ్దమునాఁటి తెనుఁగుభాష' యను నధ్యాయమున సంధి ప్రకరణము.

చిన్నయసూరి 'ఎందు' పై నలిగాగమము కొందఱు లేదంద్రని చెప్పుటచే దానికి వైకల్పికత్వమును గల్పించి 'ఎందువారు' అను రూపముగూడ నుండునని కొందఱందురని గుప్తార్థప్రకాశికాకారుఁడు వక్కాణించుట పొరపాటు.

(7) సమాసములందు హలాదిపదము పరమగు నప్పుడు పూర్వపదము తుదిహల్లుకంటె వివిధములగు నాగమములు వచ్చుచుండును.

ఉదా. అద్దమరేయి (పాంచు. III. 71); నడు + రేయి = నడికిరేయి (మను. I. 56); పిన్నటనాఁడు; క్రిందటింజాయ (కళా. I. 166) మొదలగు వానిని యథాప్రయోగంబుగ గ్రహింపవలెను. అద్దమపగలు, తిన్నటతెరువు మున్నగు రూపములు లేవు.

లోపసంధి.

(1) ద్రుతమునకు సరళస్థిరములు పరమైనచో నొకప్పుడు దానికి లోపముగూడఁ గలుగును.

ఉదా. వచ్చెను + గోవులు = వచ్చెగోవులు; మెఱసెను + ఖడ్గము = మెఱసెఖడ్గము.

(2) "అవసానంబున ద్రుతస్వరంబునకేని ద్రుతంబునకేని లోపంబు బహుళంబుగా నగును."

ఉదా. వాఁడువచ్చెన్, హాఁడువచ్చె.

(3) "హలవసానంబులు పరంబులగునపు డేమి శబ్దముయొక్క యికారంబునకు లోపంబు వైకల్పికంబు". - ప్రౌఢవ్యాకరణకారుఁడు. "వాఁడు వచ్చెనే?" అనుచో 'వచ్చెనేమి?' అనియర్థమని యాతని యభిప్రాయము.

(4) "హలవసానంబులు పరంబు లగునప్పుడు లు, రు, వర్ణకంబుల యుత్వంబునకు లోపము వైకల్పికముగానగు" ప్రౌఢవ్యాకరణము. వానికచ్చు పరమైనచో నుత్వలోపము గలుగును గావున, నీ సూత్రము హల్లుపరమైనను నాలోపమును విధించుచున్నది. అవసానమున ననఁగా గుర్వంతపద్యముల యవసానమున ననియర్థము.

(5) హలవసానములు పరములు కాకున్నను పదాంత లు, రు వర్ణముల తుది యుత్తునకు లోపము గలుగును: నేలఁబడి పొరల్ కూయిడు ; గుడిసొచ్చు గుడివెడల్ (పండితా.)

(5) "అను, కొను, చను లోనగు ధాతుజవిశేషణముల యంత్యోకారమునకు హల్లు పరంబగునపుడు లోపంబు వైకల్పికంబు" - ప్రౌఢవ్యాకరణము.

ఉదా. అన్నిష్టసఖి, అన్నసుర. కొన్నొక్కరుక్కలు, చన్తొల్లి మొదలయినవి విప్రసతికి నాలుగువేఁడజన్ వరములు (నన్నయ. సభా) ఎదురుకొన్వెడ్క (బసవ. పు. 28) ; భాషాప్రణీత మన్నడు బల్లగోల (బసవ. పు. 169).

(6) కొన్నియెడల నితరపదముల తుదిస్వరములకును లోపముగలుగును:

ఉదా. వెల్విరియ (బసవ. పు. 12); నేఁ డ్వింతనాఁ డొకఁడు (బసవ. పు. 101) : త్రాడ్పేన (బసవ. పు. 169); ఇట్లే పాల్కురికి సోమనాదులు: వసివాళ్వాడు; కడివ్రాయిన వాళ్ ముడువంగ, గ్రుక్కిళ్ళింగు.

(7) పాల్కురికి సోమనాదులు కుర్వ్య (=కురియు), తివ్య (=తివియు) ; నుస్లు (=నుసులు) అనురీతిగ పదమధ్యగతాచ్చులకు లోపమును గల్పించియున్నారు.

(8) "కొన్నిచోట్ల షష్ఠీ సమాసమునందు దుకారమున కచ్చు పరంబగునపుడు నుగాగమంబునకు లోపంబునగు" ప్రౌఢవ్యాకరణము.

ఉదా. గోకులమిల్లులు, బచ్చింట మొదలయినవి.

(9) "ప్రాఁతాదుల తొలియచ్చుమీఁది వర్ణంబులకెల్ల లోపంబు బహుళంబు గానగు:"

చింతామణిలోని 'జేరలిచ' అనుదానికి తెనుఁగుచేత భారతమున 'ఉల' అను నాగమము కాన్పించుచున్నది గాని 'ఉలి' అని కాన్పించలేదు. 'అలి'గాగమమునకు యతిప్రాసస్థానములందు ముద్రితప్రతులం దయినను ప్రయోగములు దొరకలేదు. 'అందులో' అను వ్యవహారరూపము 'అందుల' నుండి యేర్పడి యుండవచ్చును. 'ఉల' అనునది కన్నడమందలి 'ఉళ్ల' = ఉన్న, కలిగిన, అనురూపమునకు వికారము. 'అందుల' అనఁగా 'అందున్న' అని యర్థము. 'అలి' కూడ 'అల్లి'కి రూపాంతరమనియు నది ప్రదేశార్థకమనియుఁ జెప్పవచ్చును. కాని, దానికి విశేషణముగఁ గన్నడమందుచు ప్రయోగము లేదు. కావున, 'ఉల' గాఁగమము సరియైన దనవలెను. 'అందలి' అను రూపము వ్యవహారమునలేదు; 'అందుల' అనికూడ వ్యవహారమున లేదుగాని, దానివికారమగు 'అందులో' అనురూపము కాన్పించుచున్నది. 'అందలి, ఇందలి, ఎందలి' అనునవి యెన్నడైన గ్రంథములందుగాని, వ్యవహారమునగాని యున్నవా యను విషయము సందేహాస్పదమే. 'ఎందు' పైఁగూడ 'ఉల' గాగమము గ్రంథములందు భారతకాలము నుండియు నున్నది. చూ. 'పదునేకండవశతాబ్దమునాఁటి తెనుఁగుభాష' యను నధ్యాయమున సంధి ప్రకరణము.

చిన్నయసూరి 'ఎందు' పై నలిగాగమము కొందఱు లేదం్రని చెప్పుటచే దానికి వైకల్పికత్వమును గల్పించి 'ఎందువారు' అను రూపముగూడ నుండునని కొందఱందురని సూత్రార్థ ప్రకాశికా కారుఁడు వక్కాణించుట పొరపాటు.

(7) సమాసములందు హలాదిపదము పరమగు నప్పుడు పూర్వపదము తుదిహల్లుకంటె వివిధములగు నాగమములు వచ్చుచుండును.

ఉదా. అద్దమరేయి (పాంచు. III. 71); నడు + రేయి = నడికిరేయి (మను. I. 56); పిన్నటనాఁడు; క్రిందటింజాయ (కళా. I. 166) మొదలగు వానిని యథాప్రయోగంబుగ గ్రహింపవలెను. అద్దమపగలు, తిన్నటతెరువు మున్నగు రూపములు లేవు.

లోపసంధి.

(1) ద్రుతమునకు సరళస్థిరములు పరమైనచో నొకప్పుడు దానికి లోపముగూడఁ గలుగును.

ఉదా. వచ్చెను + గోవులు = వచ్చెగోవులు; మెఱసెను + ఖడ్గము = మెఱసెఖడ్గము.

(2) "అవసానంబున ద్రుతస్వరంబునకేని ద్రుతంబునకేని లోపంబు బహుళంబుగా నగును."

ఉదా. వాఁడువచ్చెన్, వాఁడువచ్చె.

(3) "హలవసానంబులు పరంబులగునపు డేమి శబ్దముయొక్క యికారంబునకు లోపంబు వైకల్పికంబు". - ప్రౌఢవ్యాకరణకారుఁడు. "వాఁడు వచ్చెనే?" అనుచో 'వచ్చెనేమి?' అనియర్థమని యాతని యభిప్రాయము.

(4) "హలవసానంబులు పరంబు లగునప్పుడు లు, రు, వర్ణకంబుల యుత్వంబునకు లోపము వైకల్పికముగానగు" ప్రౌఢవ్యాకరణము. వానికచ్చు పరమైనచో నుత్వలోపము గలుగును గావున, నీ సూత్రము హల్లుపరమైనను నాలోపమును విధించుచున్నది. అవసానమున ననఁగా గుర్వంతపద్యముల యవసానమున ననియర్థము.

(5) హలవసానములు పరములు కాకున్నను పదాంత లు, రు వర్ణముల తుది యుత్తునకు లోపము గలుగును: నేలఁబడి పొరల్ కూయిడు ; గుడిసొచ్చు గుడివెడల్ (పండితా.)

(5) "అను, కొను, చను లోపగు ధాతుజవిశేషణముల యంత్యోకారమునకు హల్లు పరంబగునపుడు లోపంబు వైకల్పికంబు" - ప్రౌఢ వ్యాకరణము.

ఉదా. అన్నిష్టసఖి, అన్నసుర. కొన్కొర్కులు, చన్శోభ మొదలయినవి విప్రసతికి నాఱువేడఁజన్ వరములు (నన్నయ. సభా) ఎదురుకొన్వేడ్క (బసవ. పు 28); భాషాప్రణేత మన్నడు బల్లగోల (బసవ. పు. 169).

(6) కొన్నియెడల నితరపదముల తుదిస్వరములకును లోపముగలుగును:

ఉదా. వెల్విరియ (బసవ పు. 12); నేఁడ్వింతనాఁ డొకఁడు (బసవ. పు. 101) : త్రావ్వేన (బసవ. పు. 169); ఇట్లే పాల్కురికి సోమనాదులు: వసివాళ్వాడు; కడివ్రోయిన వాళ్ ముడునంగ, గ్రుక్కిళ్ళింగు.

(7) పాల్కురికి సోమనాదులు కుర్య (=కురియు), తివ్య (=తివియు) ; నుస్లు (=నుసులు) అనురీతిగ పదమధ్యగతాచ్చులకు లోపమును గల్పించియున్నారు.

(8) "కొన్నిచోట్ల షష్ఠీ సమాసమునం దకారమున కచ్చు పరంబగునపుడు నుగాగమంబునకు లోపంబునగు" ప్రౌఢవ్యాకరణము.

ఉదా. గోకులమిల్లులు, బచ్చింట మొదలయినవి.

(9) "ప్రాఁతాదుల తొలియచ్చుమీఁది వర్ణంబులకెల్ల లోపంబు బహుళంబు గానగు:"

ఉదా. ప్రాఁత+ఇల్లు = ప్రాయిల్లు, ప్రాఁతయిల్లు; లేఁత+దూడ = లేదూడ, లేఁతదూడ; పూవు + రెమ్మ = పూరెమ్మ, పూవురెమ్మ - ఈ యుదాహరణములలో లోపప్రసక్తియున్నట్లు తోఁచదు. 'ప్రాఁత'కు 'ప్రా' అనునది పూర్వరూపము; తమి. 'పఴ', 'పాఴ్' = తెనుఁగు: ప్రా. అట్లే 'లే' అనునది 'ఎలప' రూపాంతరము, 'పూవు'నకు 'పూ' రూపాంతరము. తక్కిన ద్రావిడభాషలలో 'పూ' అనియే రూపము. కర్మధారయ షష్ఠీసమాసములందు వలెనే యీపదములపై సంధియందు నుగాగమము వచ్చును. నుగాగమము వచ్చుట కుదాహరణములు: ప్రాఁగెంపు; లేఁగొమ్మ; పూఁదోఁట; మీఁగడ; కెందామర; చెందొవ మొదలగునవి. మీ, కెమ్, చెమ్ అనున వితర ద్రావిడభాషలలో ప్రత్యేకపదములు సమాసమందు తత్సమము పరమగునపుడును నిల్లేయగును: ముంగోపము, విఁజామరము (ముక్, విల్ అనునవి ప్రత్యేకపదములు) కెంధూళులు, కెంజడలు మొదలయినవి.

క్రొత్త, శబ్దమునఁ దొలియచ్చుమీఁది 'త్త' కు 'ప్రాఁత' యందు వలె లోపము బహుళముగా నగునని చిన్నయసూరి చెప్పెను. 'క్రొత్త'కు పూర్వరూప మితర ద్రావిడభాషలలో 'కొఴు', 'కోఴ్' అనునవి. అవి తెనుఁగున 'క్రొ' అనురూపము నొందును. క్రొత్త, ప్రాఁత. లకు వ్యుత్పత్తి "క్రొత్త గొఴుగొఴు, ప్రాఁతబఴుబఴు" అనుసామెత యందున్న 'కొఴు' 'పఴు', లను బట్టి యూహింపవచ్చును. ద్రావిడమున 'ఴ' కారము 'ఱ' గామారును. కావున, సమాసమున క్రొత్త శబ్దమునందు లోపము కలుగునని శబ్దశాస్త్రము ప్రకారము చెప్పఁగూడదు. కొఴ్ + చాయ అను పదములకు సంధి కలుగునప్పుడు ఴకార చకారములకు సంశ్లేషమును చకారమునకు సవర్ణాదేశమును, ఴ, జల చేరికవలన ద్విత్వ జకారమును (Assimilation) అందొక జకారము స్థానమున ననునాసికమును గలిగి 'క్రొంజాయ' యను రూపమేర్పడును. అట్లే కొఴ్+కాయ = కొఴ్క్కాయ = క్రొక్కాయ; క్రొంజెమట, క్రొఁబసిఁడి, క్రొత్తావి, క్రొగ్గండి, క్రొన్నన, క్రొమ్మావి మొదలయినవి. ఇట్టి మార్పు లన్నిచోట్లను గలుగవు: క్రొత్తాత, క్రొక్కుండలు మొదలగు సంధిరూపములు లేవు.

క్రిందు + కడుపు, కాలు, తొడ = క్రిఁగడుపు, క్రిఁగాలు, క్రిఁదొడ అని లాక్షణికులు చెప్పుదురు. కాని, యిచట పూర్వపదము 'క్రి' అనునదియే; 'క్రి' అనుపదము తమిళము నందలి 'కీఴ్' అనుపదమునకు వికారము: 'కీఴ్' + కడుపు = కీఴడుపు, కీఴ్గడుపు, * క్రిగ్గడుపు, * క్రింగడుపు, క్రిఁగడుపు - అని ధ్వనిపరిణామము గలిగినది. క్రిఁబెదవి మొదలగు సంధిరూపములు కలుగవచ్చునో, కూడదో, నిర్ణయించుట కష్టము.

(11) "పఙ్త్యాదులుపరంబులగునపుడు మువర్ణకంబునకు లోపపూర్ణబిందువులు విభాషనగు" - ఈ సూత్రవిచారము హల్సంధి ప్రకరణమునఁ జేయఁబడినది.

(12) "మధ్యమపురుష మువర్ణకంబునకు హలవసానంబులు పరంబులగునపుడు లోపము విభాషనగు. ఉదా: చూడుము + నన్ను = చూడు నన్ను, చూడుము నన్ను ; ఇటుఁ + చూడుము=ఇటుచూడు, ఇటుచూడుము-" చిన్నయసూరి.

"మధ్యమపురుష మువర్ణంబున కచ్చుపరంబగునపుడును గొన్నియెడల లోపంబు చూపట్టెడి : ఉదా. ఆడుము + ఇదె = ఆడిదె ; చెప్పుము + అనినన్ = చెప్పనినన్" - ప్రౌఢవ్యాకరణము.

"వ్యతిరేక మధ్యమ మువర్ణకంబున కెల్లయెడల లోపంబు విభాషనగు. ఉదా : నమ్మకుము + ఇట = నమ్మకిట, నమ్మకుమిట "-చిన్నయసూరి.

"ఆమ్రేడితంబు పరంబగునపుడు మధ్యమ కుదుబ్జులకు లోపంబు విభాషనగు. ఉదా : ఉండుము + ఉండుము=ఉండుముండుము, ఉండుముండుము ; కొట్టుఁడు + కొట్టుఁడు = కొట్టు కొట్టుఁడు, కొట్టుఁడు కొట్టుఁడు.

(13) 'ము' విభక్త్యంత శబ్దములపైఁ గొన్ని హల్లులు పరము లగునపుడు మువర్ణములోని యుత్వము లోపించుటయు, మకారమొకప్పు డనుస్వారముగ మాఱుటయు గలుగును. కొన్నియెడల నీ యనుస్వారము లోపించును. కొన్నిశబ్దములపై నీ యనుస్వారము వ్యవహారమున వినఁబడినను గావ్యములందు గానరాదు. కొన్నియెడలఁ గావ్యములందును వ్యవహారము నందును గూడ నీ యనుస్వారము లోపింపదు. కష్టపఱుచు (నిర్వ. II. 86) ; తోరణకట్టు (కళా. III. 8); త్వరితపడు (హరవి. III. 189) ; పరిభవపడు (కుమా. భా. II. 931) ; వేగపడు (నిర్వ. VII. 29) ; వేగిరపడు (హరి. పూ. VIII. పు. 192) ; విజయంచేయు (నిర్వ. VII. 135 ; కాశీ. V. 117); విజయంచేయు = వేంచేయు (పాండు. II. 19.)

పైవానిలో విజయంచేయు, వేంచేయు, లకు విజయచేయు, వేచేయు అనురూపములు గ్రంథములలోను వ్యవహారమునను గూడ లేవు ; విజయంచేయు, వేంచేయు, ల వంటివే 'భోజనంచేయు', భోంచేయు అనునవి. ఇవి వ్యవహారమునమాత్ర మున్నవి. గ్రంథములలో లేవు. మువర్ణకలోపము కర్తృవాచిశబ్దములందు గలుగదు : గజమువడియె.

(12) కర్మధారయమునందే కాక యితర సమాసములందును మువర్ణకంబునకుఁ బుంపులగును:—కాలఘు హరాంతకాఁడు (మను. III. 59) ;

మోక్షంపుఁ దెరువు (పద్మ పు. V. 13) ; నాల్కడపుంబేసము (హరవి. IV 46) ; కల్పవృక్షపుంగొమ్మ (పాండు. I. 60) ; నాయఁకరపుంబట్టము (పాండు. IV 145) ; నారికేడంపు బొండాలు (హరవి. VI. 55) ; చకోరంపుఁ బిల్లలు (శకుం. పరి. II. పు. 29) ; సింగపుంబోది (శకుం. పరి. I. పు. 17) ; త్రిప్పటంపుంబల్లలు (వరాహ. V. 38) ; పవనంపుఁ గొదములు (కళా. I. 186).

షష్ఠీసమాసమునందు ము వర్ణకమునకుఁ బుంపులురాకుండుట పూర్వకవి సంప్రదాయము. ఈ సంప్రదాయమునుగూడ కావలసినపు డర్వాచీన కవులనుసరించిరి. ఒకప్పుడు 'గారాము' శబ్దములోని ము వర్ణకమునకుఁ గర్మధారయమున 'బు' కూడవచ్చును : గారాబుఁబట్టి (కళా. I. 84.)

(13) "సమాసంబుల నుదంతంబులగు స్త్రీ సమంబులకుం బుంపులకుం బహుపరళంబులు పరంబులగునపుడు నుగాగమంబగు" ననియు, విధాన సామర్థ్యంబున దీనికి లోపము లేదనియుఁ జిన్నయసూరి చెప్పెను. కాని, యీ క్రింది యుదాహరణములం దాగమ నువర్ణమునకు లోపము కాన్పించుచున్నది. బొడ్డుబంటిగా (వరాహ. X. 58) ; నడుదెసన్ (వరాహ. X. 135) ; తేజుకూన (పాండు. III. 6); -వీనిని నలుగడాదులలోఁ జేర్చికొనవలెనేమో. "తామర పూఁ జెఱసాల" (శకుం. పరి. II. పు. 32) యిట్టి యూదాద్యంత శబ్దములందును నుగాగమము వచ్చును.

అనుకరణసంధి

(అ) సంస్కృత ప్రథమైకవచన రూపములపై.

(1) "విసర్గంబున కనుకరణంబున లోపంబగు. ఉదా. వర్ధతాం శ్రీః + అనియె = వర్ధతాం శ్రీయనియె-" చిన్నయసూరి. రక్షతుహరిః + అనియె = రక్షతుహరి యనియె ; గచ్ఛతు రామః + అనియె = గచ్ఛతురామ యనియె. "ఉందతనామంబున కనుకరణంబునందు వుగాగమంబగు" ఉదా. ఇయం ధేనుః + అనె = ఇయం ధేనువనె "- చిన్నయసూరి.

"సా కద్రూః + అనె ; ఇయంగౌః + అనె" అనుచోట్ల సంధి యెట్లగునో తెలియదు. సాకద్రువనియె, ఇయంగోవనియె, అని యగునేమో.

వీరశైవకావ్యములందు ఇ, ఈ, ఉ, ఊ, ఔ లతో నంతమగు శబ్దముల ప్రథమైకవచనమున వచ్చు విసర్గ మనుకరణమున రేఫముగా మాఱుటఁ గాననగును: రక్షతు హరిరనియె, వర్ధతాం శ్రీరనియె, ఇయంధేనురనియె, సా కద్రూరనియె, ఇయంగోరనియె మొదలగునవియు పాల్కురికి సోమనాథుని ప్రయోగముల ననుసరించి సాధువులగును. ఇదుదంత నపుంసకలింగ సంస్కృత శబ్దములకుఁ బ్రథమైక వచనమున విసర్గముండదు గావున

ననుకరణంబున వీనిపై రేఫాగమము గలుగదు: ఇదంవారి + అనియె = ఇందవారి యనియె; ఏతన్మధు + అనియె = ఏతన్మధువనియె. ఒకప్పు డుదంత సంస్కృత నపుంసకలింగమువై నచ్చు పరమగునప్పు డాయచ్చు ప్రత్యేకముగ నిలుచును: దూషితశ్చాపిపాదాంబు అన,

రేఫాంత, సకారాంత శబ్దములకుఁ బ్రథమైకవచనమున వచ్చు విసర్గమునకును పై కార్యములు గలుగును: ఇదంమనస్ + అనియె = ఇదం మన యనియె; ఇయంపూర్ +అనియె = ఇయంపూాయనియె, ఇయంపూరనియె.

సకారాంత శబ్దమునందలి తుది సకారమున కనుకరణమున లోపము రాకున్నను రాకపోవచ్చును: ఇదం మమ ధనుస్ + అనియె = ఇదం మమ ధనుస్సనియె.

“ అనుకృతిని నమశ్శబ్దము తుదియత్వమున కోత్వంబు విభాషనగు: ఉదా. తుభ్యంనమః + అనె = తుభ్యంనమయనె, తుభ్యనమోయనె. ఈ కార్యము లాతిచోసహితము గనంబడియెడి: ఉదా. గతానుగతికోలోకో యటంచుర్ ” చిన్నయసూరి.

(2) “అనుకరణంబునం దుదిహల్లునకు ద్విర్వచనంబగు. ఉదా: కిం తత్ + అనియె = కింతత్తనియె; కస్త్వమ్ + అనియె = కస్త్వమ్మనియె-” చిన్నయసూరి. “జ్ఞాతిశ్చేదనలేన కిమ్మనెడి వాచారూఢి సత్యమ్ముగన్” (వసు. III.); “ఆత్మార్థం పృథివీం త్యజేత్తనెడు వాక్యం బశ్రుతంబే నృపా” (కాశీ. IV.)

“అనుకరణంబునం దహమాదుల మకారంబునకు ద్విరుక్తి విభాషనగు. ఉదా. దాసోహమ్ + అనె = దాసోహమ్మనె, దాసోహమనె; తత్కర్తవ్యమ్ + అనె = తత్కర్తవ్యమ్మనె, తత్కర్తవ్యమనె-” చిన్నయసూరి.

ఆకారపూర్వమగు ప్రథమైకవచనమున వచ్చు శబ్దములతుది నకారమునకు మీఁదవివరించినకార్యములు గలుగవు: ఉదా. ఆగచ్ఛతుభవాన్ + అనియె = ఆగచ్ఛతుభవాననియె; స విద్వాన్ + అనియె = స విద్వాననియె, మొదలైనవి.

(ఆ) ప్రథమా, ద్వితీయా, ద్వివచన రూపములపై.

(1) ప్రథమా ద్వితీయా ద్వివచనమునను, ఇకారాంతోకారాంత సప్తమ్యేక వచనమునను 'ఔ'వచ్చినయెడల దానిపై అనుధాతువు చేరునప్పుడు సంధి యెట్లుకలుగునో చెప్ప వీలులేదు: తౌ రామలక్ష్మణౌ + అని; ఇచట అనుధాతువులోని అత్వ మట్లే నిలువవచ్చును: రామలక్ష్మణౌ అని- లేదా,

వకారమాగమముగ రావచ్చును; రామలక్ష్మణౌవని; ఔత్వమున కత్వము కలిగి వకారమునకు ద్విత్వము కలుగవచ్చును: రామలక్ష్మణవ్వని; లేదా, ఔత్వమునకు వృద్ధిరావచ్చునేమో! రామలక్ష్మణావని; హరౌ అని, హరావని, మొదలైనవి.

ద్వివచనమున ఈకారము వచ్చినచో యడాగమము గలుగును: హరీయని; ఊకారము వచ్చినచో అకారము ప్రత్యేకముగా నిలుచును; లేదా, వకారమో, యకారమో ఆగమముగా వచ్చునేమో! తౌతరూ అని (-వని, యని).

(2) ప్రథమా ద్వితీయా బహువచనమున దీర్ఘపూర్వమగు విసర్గమున కనుకరణమున విసర్గము లోపించి యడాగమ మగునేమో; ఏతే రామాః + అని = ఏతే రామాయని (?); హరతుబాధాః + అని = హరతుబాధా యని.

అకార పూర్వక విసర్గాంత ప్రథమా ద్వితీయా బహువచనరూపముల మీఁదను, షష్ఠ్యేకవచనరూపములమీఁదను 'భ్యస్' అను ప్రత్యయము మీఁదను అనుకరణమున విసర్గమునకు లోపము గలుగును. విసర్గమున కోత్వమాగమముగాని కావచ్చును: ఉపవిశంతు భవంతయని; వీజంతు మరుతయని, వీజంతు మరుతోయని; ప్రవహంతి నద్యయని, ప్రవహంతి నద్యోయని; సాహచర్యమ్‌విదుషః + అని=సాహచర్యమ్ విదుషయని (-షోయని); నమోహరిభ్యయని, (-భ్యోయని) మొదలైనవి.

(3) తృతీయైకవచన 'ఇన, నా, ఆ' ప్రత్యయములమీఁదను, షష్ఠ్యేకవచన 'స్య' ప్రత్యయముమీఁదను యడాగమము గలుగును: రామేణ-, హరిణా-, మరుతా-, రామస్య-, యని.

(4) తృతీయా బహువచన 'ఐస్, భిస్' ప్రత్యయములమీఁదను, షష్ఠీ సప్తమీ ద్వివచన ప్రత్యయమగు 'ఓస్' మీఁదను ననుకరణమున రేఫాగమము గలుగును: రామైరని, హరిభిరని, ఆవయోరని. "భిస్' పై విసర్గలోపమును యడాగమమును గలుగునేమో!- హరిభియని.

(5) సప్తమీ బహువచన 'సు' ప్రత్యయముపై ననుకరణమునఁ బరరూపసంధియైనను, యణాగమ సంధియైనను గావచ్చును: హరిషని, హరిష్వని; లేదా, ఉత్వముమీఁదనే యడాగమము కావచ్చును. యద్విప్ర సంధ్యాదిషు కర్మసు యనఁగ (పండితా. దీక్షా.)

(6) ద్వితీయావిభక్తి ప్రత్యయమగు 'అమ్' మీఁదను, తృతీయా, చతుర్థీ, పంచమీ విభక్తి ద్వివచన ప్రత్యయమగు 'భ్యామ్' మీఁదను, 'తుభ్యమ్' అను యుష్మచ్ఛబ్ద చతుర్థ్యేకవచనముమీఁదను అను ధాతువు చేరునపుడు మకారమునకు ద్విత్వము బహుళముగా నగును: ఉదా వందే

రామమ్ + అని = వందేరామమని, వందేరామమ్మని; వందేత్వామని, వందేత్వామ్మని; నమస్యేతారామాభ్యామని, నమస్యేతారామాభ్యామ్మని; నమస్తుభ్యమని, నమస్తుభ్యమ్మని; మొదలైనవి.

(ఇ) తక్కిన సంస్కృత శబ్దములపై.

పైని వివరించిన సంస్కృత శబ్దములపైఁగాక యితరములమీఁద నను ధాతువు చేరునప్పుడు సాధారణముగ నాయాయంతములుగల విభక్తిరూపములకు వలెనె సంధిగలుగును. కిమ్మనకుండ, రక్షోమ్మని, ఆవర్తంతేయని, రక్షతని (రక్షత్వని ?) మొదలైనవి.

[ఈ క్రింది యుదాహరణములు పండితారాధ్యచరిత్రము దీక్షాప్రకరణము నుండి యెత్తి వ్రాయఁబడినవి: అనియతగణైరనియు; ప్రాసోవాక్షునియు; యుతిర్వాయనియు; భూాత్యైన ప్రమదితవ్యమనియు; అగ్నిస్సముత్థయాయనియు; త్రిపుండ్రస్య చ ధారణంబ(మ్మ)నియు; నైవ ప్రమదితవ్యమనియు; విమృజ్యాంగాని సంస్పృశేత్తినఁగ; దేవానాం త్రయాయుషమ్మనఁగ; న చ పునరావర్తతి యన ('ఆవర్తతేయన'; అనవచ్చునా ?) విరజా విపాప్మాయనంగ; తత్ఫలం కోటి గుణితంబనంగ; న సంశయో యన; మంత్రితం భస్మ ధారయేత్తనఁగ; స ఏవ భస్మ జ్యోతియ (-ర) నఁగ; జ్యోతిర్భవత్యేవయనఁగ; మాత్వాహవామహే యనఁగ ('హవామహా యనఁగ' అనవచ్చునా?) భస్మచ్ఛన్నయనఁగ; భస్మోద్ధూళితంబన; వైశ్యదేవేశ్వరార్చనేయన ('అర్చనఁయన' అనవచ్చునా?); ధృతత్రిపుండ్రయనఁగ; త్రిపుండ్రం బ్రాహ్మణోయనంగ; విద్వాననంగ; మనసాపి నలంఘయేత్తనఁగ; శ్రుత్యావిధీయతే యనఁగ ('విధీయత యనఁగ' అనియు ననవచ్చును); యస్మాత్తనంగ; తత్త్యాగీయనంగ; పతితోభవేత్తన; సురవిప్రాణామనంగ; వర్తులం నృపవైశ్యయోరనఁగ; అర్ధచంద్రంతువాయనంగ; శూద్రాణామనంగ; అర్ధచంద్రాకృతి రనఁగ; అన్యేషామనంగ; ఊర్ధ్వపుండ్రకంబన; అగ్నిదగ్ధేన భస్మనాయనఁగ; త్రిపుండ్రాంకం ప్రశస్యతేయన; ససర్జన లలాటంహి తిర్యక్కనంగ; అధీతం శ్రుతం తేనయన; యేన విప్రేణ శిరసియన; అభావేనా తథా విప్రయనఁగ; భస్మనైవ ప్రకుర్వీతయన; నకుర్యాన్మృత్తికాగి భిరన; ఏతదన్యత్ర రమతే యనఁగ; మయావక్తుం నశక్యతేయనఁగ; మునీంద్రా బ్రహ్మవాదినోయన; భస్మ సంత్యజ్య కుర్వన్ననంగ; అన్యత్సమాహితా యనఁగ, భస్మదత్తం మయాపురాయనఁగ; ఊర్ధ్వపుండ్రం ద్విజాః కుర్యురనఁగ; భిద్యతే యమకింకరైరనఁగ; మనుష్యాః పాపకర్మిణో యనఁగ; కీర్తితం చాంకుశాదిభిరనఁగ; పాషండోపహత నా (విసర్గలోపము); నధార్యం వైదికైర్జనైరనఁగ; నచహే త్కామకారత యనఁగ (విసర్గలోపము); నాధికుర్వంతి దగ్ధాంగనా (దగ్ధాంగమ్ + నా; మకారలోపము); నాంకయేద్విప్రోయనంగ; దేవతాయుధలాంఛనైరనఁగ; పతత్యేవ నసంశయో యనఁగ; నాంగం దహేత్తిన; దేవతాయుధ లాంఛనై రనఁగ; నకుర్యాదంకనం నగో యనఁగ; కుర్యాచ్చ చక్రాద్యైరనంగ; నసంభాష్యా ద్విజాదిభిరనఁగ; నదహే చ్చక్రపూర్వకైరిన; ప్రవాసయేత్తిన; కస్యచి ల్లాంఛితో మర్త్యయన; నాధికారీ న లాంఛినో యనఁగ; అస్పృశ్యాయనంగ (విసర్గలోపము); నదర్శ

నీయాయన (విసర్గలోపము); ఏతాని రుద్రాక్షాణియనఁగ; రుద్రాక్ష ధరశ్శుచి యనంగ; వైశ్వదేవే సురార్చనే యనంగ; యద్విప్ర సంధ్యాదిషు చ కర్మసు యనంగ; శ్చాపి వా మ్రియతే యనంగ; కింపునర్స్నానవాదయో యని; రుద్రాక్షవలయా యనంగ; రుద్రాక్షభూషణా యనఁగ; జటామండలధారిణీ యనఁగ; త్రిపుండ్రావలి యుక్తాంగి యనఁగ (యుక్తాంగీ - దీర్ఘమునకు హ్రస్వము); రుద్రాక్షమండనైరనఁగ; శుద్ధాత్మాయనఁగ; త్రిపుండ్రకో దివ్యైరనఁగ; శుశుభే సతతో విష్ణురనగ; అధర్వ శిరశ్శిఖేయను; అక్షమాలా విభూషితాయనఁగ (విభూషితాః + అనఁగ); సర్వే తపస్వినోయన; గంధ పుష్పాక్షతాదిభిరను; పాదోదకం పురభిద (=దే. యనఁగ, పపుః కామంగణేశ్వరా (= రాః) యనఁగ, భూమిభాగాశ్చ యే శుభా (= శుభాః) యనఁగ; దూషిత శ్చాపిపాదాంబు అన; సుయజా యజామహే యనఁగ; లంఘ యామ్యహమాత్మనో యనఁగ; విన్యస్తముకుటేష్వనంగ; భవేయురనఁగ; కించిదనఁగ; సభూమిం విశ్వతో వృత్వాయనఁగ; పద్భ్యాంభూమిరన; వ్యర్థానిస్యురనఁగ; - మొదలయినవి. వీని నాయా సూత్రముల కడ నను సంధించుకొనవలయును.

II. తెనుఁగు పదములపై ననుకరణము

(1) సాధారణముగఁ దెనుఁగు పదములపై 'అను' ధాతువుచేరునప్పుడు తెనుఁగున నచ్సంధియందు గలుగు విధానమే యనుసరింపఁబడును: వచ్చెనని, చేరువయని, చెప్పుమాయని, చెప్పవేయని మొదలయినవి.

(2) ఆశ్చర్య, సంతాపాద్యర్థకావ్యయములపై సాధారణముగ యడాగమము కలుగును: ఉదా. ఊయని, ఓయని, కోయని, చేయునొక్కొ (-కో) యని, ఇదిగో (-గో) యని, బళి (-ళీ, - ళిరె, - ళీరె - ళారె) యని, ఓహో యని మొదలయినవి.

ఉకారాంతాశ్చర్యాద్యర్థ కావ్యయములపై సంధియగును: ఉష్షూ+ అని = ఉష్షని; మొదలయివి.

(3) హలంత ధ్వన్యనుకరణశబ్దముల తుదిహల్లునకు ద్విత్వము కలుగును. ఉదా. జుమ్మని, గ్రక్కని, చట్టని, జడ్డని, జల్లని, డిగ్గని, మొదలైనవి.

(4) (అ) తక్కిన ధ్వన్యనుకరణశబ్దములలో నకారాంతములపై ననుకరణమున యడాగమముగాని, మగాగమముగాని కలుగును. ఉదా. బగబగయ (-మ) ని; బుగబుగయ (-మ) ని; కటకటయ (-మ)ని; తెకతెకయ (-మ) ని; దొడదొడయ (-మ)ని; గోణగోణయ(-మ) ని; కుతకుతయ(-మ) ని; కనకనయ (-మ) ని; తపతపయ (-మ) ని, బగబగయ (-మ) ని; గబగబయ (-మ) ని ; గుమగుమయ (-మ) ని; సరసరయ (-మ) ని; బఱబఱయ (-మ) ని; కలకలయ (-మ); బుసబుసయ (-మ) ని; వెళవెళయ (-మ) ని; తహతహయ (-మ) ని.

(ఆ) ఉకారాంత ధ్వన్యనుకరణశబ్దములపై ననుకరణమున సంధియైన నగును, లేదా, మగాగమ మైన వచ్చును: ఉదా. చంగని, చంగుమని; బగ్గని,

బగ్గుమని; గొబ్బని, గొబ్బుమని; బోరని, బోరుమని; జల్లని, జల్లుమని; హోరని, హోరుమని; కతిల్లని, కతిల్లుమని; ఫుటుక్కని, ఫుటుక్కుమని; తటాలని, తటాలుమని: మొదలయినవి.

(४) ఇ, ఈ, ఊ, ఏ, ఓ లంతమందుగల ధ్వన్యనుకరణ శబ్దములపై ననుకరణమున యడాగమము మాత్రము వచ్చును. ఉదా. చికిచికియని; దుడిదుడియని; నెళినెళియని; జిలిబిలియని, కసిమసియని; గసిబిసియని; హాళాహాళియని; హారీయని; బేయని (వ్యవహారమున 'బేమని'), పురేయని, కొక్కొరొకోయని; ఉహూఁయని మొదలైనవి. 'హారీమను' అను ప్రయోగము 'చచ్చు' అనునర్థమున వ్యవహారమునఁ గలదు.

(5) ఒక్కొకచో ననుకరణమున రుగాగమమును గలుగును. ఉదా. దిగ్గురని; చిటుకురని మొదలయినవి.

తెనుఁగున హల్సంధి.

తెనుఁగున నొకరీతి హల్సంధి కానవచ్చుచున్నది. ఇది సంస్కృతమందలి హల్సంధివంటిది కాదు. తెనుఁగునఁ బూర్వకాలమునఁ దక్కిన ద్రావిడ భాషలయందువలెనే కొన్ని శబ్దములు హలంతములుగా నుండెను. అట్టివానిపై హల్లు పరమగునపు డాహల్లులకు సంయోగము గలుగుచుండెను. అట్లు కలిసిన రెండుహల్లులును నొక్కటేయైనయెడల నా హల్లునకు ద్విత్వమును, సాధారణముగ నాద్విత్వాక్షరమున నొకహల్లునకు లోపమును గలుగుచుండెను. రానురానీమా ర్వజంతములపై హల్లుచేరునప్పుడును సంభవించెను, అప్పుడు పదాంతమందలి యచ్చునకు లోపముగలిగి, పిదప ముందటివలెనే హల్సంధియగుచుండెను. ఈవిధమగుమార్పు గలుగుచుండెనని యంగీకరించిన యెడల బహుళవిధి క్రిందికివచ్చు ననేక సంధులకొక త్రోవయేర్పడును. ఇట్టి సంధులు కావ్యములం దనేకముగ 'గాన్పించుచున్నవి. కాని, కొన్ని వ్యవహారమున మాత్రము నిలిచినవి.

ఉదాహరణములు.

(1) అచ్చుమాత్రము లోపించుట: పేర్వడ్డ (మను. I. 43); పెను+బైలు=పెన్బైలు (వరాహ. X. 135); వారు + వారల = వార్వారల (రాధామా. III. పు. 42); నగళ్ల + లోనికిన్ = నగళ్లోనికిన్ (రాధామా. III. పు. 42); దొడ్డ + రా = దొడ్రా; గిడ్డి + రా = గిడ్రా (వైజ. I. 23); బొడ్డు + రత్నంబు = బొడ్రత్నంబు (వైజ. I. 23); ఎటు + రా=ఎట్రా చుట్టి+రా(న్) = చుట్రా (వ్యవహారమున: చుటూరా) గట్టు+రాచూలి = గట్రాచూలి (జైమి.భా.VII. 9); మొగ్గల+చేపట్టు=మొగ్గల్చేపట్టు (పాండు.

IV. 168), పోరు+నుహిషుకా=పోర్కహిషుకా (పాండు. V. 25); అంట + అట్రా (కవిక. IV. 152); గుక్కిళ్లు + మ్రింగు=గుక్కిళ్ మ్రింగు (కాశీ. III. 206; IV. 123); రాజాము + కోట = రాజాంకోట; ఈ లోపము క్రియాపదములందలి తుదిరేఫము మీఁదను గలుగును: చూచెదర్ (కాశీ. III. 202); ఎఱుఁగుదుర్ (హరి. పూ. VIII. పు. 194) పొందర్ (పాండు. IV. 277.) ఇట్లే కన్నీళ్లు మొదలయినవి.

పదములతుది రు, లు, వర్ణము లందలి యుత్వము వైకల్పికముగా లోపించుచుండును: పలువుర్, పలుకుల్, మొదలయినవి.

(2) అచ్చుతోఁడి హల్లోపము: చాపు + పరువు = * చాప్పరువు = చాపరువు (మను. IV. 45); కూయి + పెట్టు = * కూయ్పెట్టు = కూపెట్టు (వరాహ. II. 98); చేయి + చాపంగ = * చేయ్చాపంగ = చేచాపంగ (వరాహ. II.); రావి + రేక=రావ్రేక=రారేక (వరాహ. VI. 6), చూపు+ చాయ = * చుప్చాయ = చూచాయ (మను. V. 27); నెలవు + కోను = నెలవ్కోను = నెలకోను = * నెల్కోను = నెక్కోను (పాండు. III. 184); కెంపు + ధూళి=కెంధూళి (మను. I. 38); కెంధరణి, అని యనవచ్చునేమో; కాని యట్టిరూపములు గావ్యములందుగాని వ్యవహారమునఁగాని కానరావు. కొంత + దాఁక = కొందాఁక (వరాహ. VI. 27). ఇట్లే, వెలక్కాయ,ముల క్కాఁడ మొదలగునవి వ్యవహారమున నున్నవి.

(3) అచ్చుతోఁ గూడిన హల్లున కదేహల్లు పరమైనప్పు డచ్చులోపించి. ద్విత్వము కలిగి, ద్విత్వమున నొకహల్లునకు లోపమును :

కొన్ని + నాళ్లు = కొన్నాళ్లు (మను. III. 43); చూపు + పట్టు = చూపట్టు (శకుం. పరి. II. పు. 21); త్రోపు + పడు = త్రోపడు (మను. III. 22, 23); చూపు + పెట్టు = చూపెట్టు (మను. IV. 37); మోపు + పెట్టు = మోపెట్టు (తిక్కన); కన్ను + నీరు = కన్నీరు (పాండు. II. 4); చూపు + పట్టు = చూపట్టు (పాండు. I. 64); దాఁక + కొన్న = దాఁకొన్న (ఉ. హరి. II. 122); క్రొత్త + తావి = క్రొత్తావి (నిర్వ. VIII. 25); కాని, " క్రొత్తలిరులు, క్రొత్తాత " అనునిట్టి రూపములు గావ్యములందు గాని, వ్యవహారమునందుగాని కానరావు; చొప్పు + పడు = చొప్పడు (నిర్వ. V. 16); కాని, 'వెచ్చ + చమురు = వెచ్చమురు అని కావ్యము లందు కానరాదు, వ్యవహారమున వినఁబడుచున్నది.

(4) వైరితి నజ్ఝల్లోపములు గలుగునప్పుడు సంధియందు మఱికొన్ని మార్పులును గలుగుచుండును :—

i. 'న' కారమనుస్వారమగుట: కొని + పోయి = కొంపోయి (ఉ. రా. పు. 114); కాని, తింపోయి, చంపోయి, అనురూపములు గలుగవు.

ii. 'న' కారముపై ద్రుతము మీఁదవలెఁ బరుషములకు సరళాదేశము గలుగును: కొన్ని + కినిసి = కొన్గినిసి (పాండు. IV. 147); చవిగొను + పిమ్మట = చవిగొన్బిమ్మట (కాశీ. III. 206); మను + పెంటి = మన్బెంటి, చను + కట్టు = చన్గట్టు, చన్దోవ, చన్గవ, చన్బాలు, మొదలగు సంధులు కానవచ్చుచున్నవిగాని, యీమార్పు సార్వత్రికముకాదు; అన్బిమ్మట, కొన్గోమటి మొదలగు రూపములు గావ్యములందును వ్యవహారమునందును గూడఁ గానరావు. క్రిందు + తొడిమ = క్రిందొడిమ (పాండు. IV. 3); మ్రాను + కన్ను = మ్రాన్గన్ను (శకుం. పరి. III. పు. 48); "కాన్దీఁగ" యగునేమో తెలియదు.

iii. కొన్నియెడల 'న' కారమర్ధానుస్వారమై, మీఁది పరుషములు సరళములగును: మ్రాను + కన్ను = మ్రాఁగన్ను (కాశీ. II.); - కాని, "కాఁదీఁగ" అని యగునేమో తెలియదు; కాను + చుమయ్య = కాఁజుమయ్య (మను. V. 4).

iv. తక్కినచోట్లఁ గొన్నియెడల గ స డ ద వాదేశము వచ్చును: క్రాలు + కన్నులు = క్రాల్గన్నులు (పాండు. II. 89).

v. కొన్నియెడల పదమునందలి సిద్ధార్ధానుస్వారముపైనున్న హల్లు లోపింపఁగా నర్ధానుస్వారముపైఁ బరుషములకు సరళాదేశము గలుగును; స్థిరాక్షరము పరమైనయెడల నర్ధానుస్వారము కూడ లోపించును: లేఁత + కరువలి = లేఁగరువలి (కళా. I. 140); లేఁత + తీఁగ = లేఁదీఁగ (కుమా. భా. II. 9); లేఁత + పగలు = లేఁబగలు; ఈ మార్పు 'లేఁత' యను శబ్దము మీఁదనే కలుగును గాఁబోలును. వ్రాఁత + చదువు = వ్రాఁజదువు అని కాదు.

vi. కొన్నియెడల హల్లోపముకలిగి పూర్ణానుస్వారమాగమముగా వచ్చును: క్రొత్త + పెరుగు = క్రొంబెరుగు (శకుం. పరి. I. పు 20); క్రొత్త + పండ్లు = క్రొంబండ్లు (పాండు. I. 118); క్రొత్త + పంట = క్రొంబంట (పాండు. II. 111); క్రొత్త + పుట్టము = క్రొంబుట్టము (పాండు. III. 74); క్రొత్త + తలిరు = క్రొందలిరు (నిర్వ. VIII. 25); కాని, 'క్రొందాత' అను రూపము కనఁబడదు, వినఁబడదు కూడను. ఈ మార్పొక్క 'క్రొత్త' శబ్దము మీఁదనే కలుగునట్లు తోఁచుచున్నది. మెత్త + పఱుపు = మెంబఱుపు, అని కాదు. క్రొత్త శబ్దముపై 'మ' కారము వచ్చిన

యెడల 'త్త' కు లోపమును, మ కారమునకు ద్విత్వమును గలుగును. క్రొమ్మంటలు (విష్ణుపు. II. 49); ఇట్లే, క్రొమ్మావి, క్రొమ్మెఱుఁగు మొదలయినవి.

vii. కొన్నియెడల హల్లోపము గలిగి యర్ధానుస్వారమాగమముగా వచ్చును : క్రేవ + కన్ను = క్రేఁగన్ను (నిర్వ. I. 55; కుమా. భా. II. 101).

(viii) 'క్రిందు' శబ్దముపై హల్లుపరమగునపుడు గొన్నియెడలఁ బైమార్పులు గలిగి, 'క్రి' లోని యిత్తునకు దీర్ఘము గలుగును : క్రీఁగడ్పు (శకుం. పరి. II. పు. 36); క్రీనీడ, మొదలయినవి.

(ix) ఒకప్పుడు పదము తుదియచ్చు లోపింపఁగా మిగిలినహల్లు పరమందున్న హల్లుగానో, పరమందున్నహల్లు పూర్వహల్లుగనో మాఱును. పదాదిని దీర్ఘాచ్చున్నయెడల నది హ్రస్వమగును : మూల + మూల = ముమ్మూల (ఉ. హరి. II, 122); ఇది కడాదులలోఁ జేరదు. చూ. కడాదుల సూత్రము పెఁ జర్చ.

(x) కొన్నియెడల పూర్వవర్ణముపైనుండు స్వరములోపించి పూర్వహల్లు పరహల్లుగను, ఒకప్పుడు ణకారము నకారముగను మాఱును : వేఁడి + నీళ్లు = వేన్నీళ్లు ; చలి + నీటన్ = చన్నీటన్ ; పేఁడ + నీళ్లు = పేణ్ణీళ్లు ; రెండు + నెలలు = (రెణ్ణెలలు) రెన్నెలలు ; రెండు + నాళ్లు = (రెణ్ణాళ్లు) రెన్నాళ్లు మొదలయినవి.

(ix) 'క్రొవ్వెద' (కుమా. భా. II. 332; మను. III. 84) అనురూపమెట్లు గలిగినదో తెలియదు.

(5) ఒకప్పుడు పూర్వపదము తుదిహల్లునకు లోపము గలుగక, యుత్తర పదము నాదిహల్లే లోపించును.

ప్రొద్దు + పుచ్చి = ప్రొద్దుచ్చి (రంగారా. III. 251); కన్నము + వేయు = కన్నమేయు; గంతులేయు (చెన్న బ 88); కోపము + పుట్టఁగా = కోపముట్టఁగా (రంగారా. II. 104); ప్రోవు + వెట్టు = ప్రోవెట్టు (కుమా. భా. II. 353); తలఁబ్రాలు + పోయు = తలఁబ్రాలోయు (దశావ. పు. 322); ఇట్లే వ్యవహారమున - బొట్టెట్టుకొను మొదలైనవి.

పెట్టు (ఎట్టు); పెంట (ఎంట); పోసికొను (ఓసుకొను); వేయు (ఏయు); వచ్చు (ఒచ్చు) మొదలగు రూపములు వ్యవహారమున నున్నవి. ఇవి కావ్యములలోఁ గూడ గాన్పించుచున్నవి.

సీ. కలువక్రొవ్విరిడాలు - బెళుకుబేడిసమీలు, మెఱుఁగెట్టి కనుదోయి మఱచెనొక్కొ- (నిర్వ. వి. రా).

చ. కెరలక క్రమ్మరింప నడుగెంటనె నిల్చునొకింత నూఁకినన్ (పాండు. I. 114).

ద్వి. శ్రీరామరాను యీచెడుబుద్ధిచెప్పి యోరామ యెవరు నీ యును రోసికొనిరో (మృత్యు. పుట. 23).

సీ. విలపించి పాదముల్ విదలించుకొనువారు నిండ్లలోపల గంతు లేయువారు. (శశి. పుట 60.)

క. పెండ్లికొచ్చిన, రాకొమరుల బ్రతుకుచూడు రాక్షసనాథా. (శశి. పుట. 74.)

(ఇందు సంప్రసారణము గలిగినది.)

(6) సంధియందు పదముల యాద్యక్షరము శేషించుటయు నుత్తర పదము నాద్యక్షరమునకు లోపద్విత్వాది కార్యములు గలుగుటయు ప్రాఁతాదులవిషయమునను క్రొత్తశబ్దము విషయమునను గాక యితర శబ్దములకును గలుగును.

పది + తొమ్మిది = పందొమ్మిది; తొమ్మిది + పది = తొంబది; వంక + చెఱఁగు = వంజెఱఁగు; సగము + కోరు = సంగోరు; నిండు + వెఱ = నివ్వెఱ; నిండు + వెఱఁగు = నివ్వెఱఁగు; నెఱ + తఱి = నెత్తఱి; నెఱ + నడుము = నెన్నడుము; నెఱ + మది = నెమ్మది; నెఱ + వడి = నెవ్వడి మొదలైనవి.

పై వానిలో 'పదికి' 'పన్', 'తొమ్మిదికి' 'తొమ్' అనునవి ప్రాతిపదికములు. వానిపై ద్రుతముమీఁదవలె సరళాదేశము కలిగినది. 'వంక' కు 'వజ్' ప్రాతిపదికము; అందు 'జ్' ద్రుతతుల్యము. 'నిండు' శబ్దమునకు ప్రాతిపదికము 'నిళ్' దీనిపై 'వెఱ' 'వెఱఁగు' లుచేరి, సామ్యమువలన 'ఱ'కారము మీఁది హల్లుగామాఱి, నివ్వెఱ, నివ్వెఱఁగు అను సంధిరూపము లేర్పడినవి. "నెన్నడాదుల నెఱియగు" నని ప్రౌఢవ్యాకరణకారుఁ డనెనుగాని 'నెఱ' కు ప్రాతిదికము 'నెళ్' అనునది. అది 'నిళ్' అనుదానికి రూపాంతరము. "నెళ్ + తఱి, నడుము, మది, వడి" మున్నగుపదములుచేరి సామ్యాకర్షణము గలిగి నెత్తఱి, నెన్నడుము, నెమ్మది, నెవ్వడి, మొదలగు సంధిరూపము లేర్పడినవని చెప్పవలెను.

ద్రుతసంధి.

(1) "ఇఁకాదులకుఁ దప్ప ద్రుతప్రకృతికములకు సంధిలేదు. ఇఁక, ఇఁగ, ఎట్టకేని, ఎట్టకేలకు ఇవియిఁకాదులు"—అనిచిన్నయసూరి.

ఉదా. వచ్చున్ + ఇపుడు=వచ్చునిపుడు ; చూడన్ + అయితి=చూడనయితి ; ఉండెడిన్ + అతఁడు = ఉండెడినతఁడు.

'ఇఁగ' అనునది ప్రయోగములందు గానరాదు ; వ్యవహారమున నది 'ఇగ' 'ఇహ' అనురూపములనున్నది. 'ఎట్టకేలకు' అనుదానిలోని 'కు' వర్ణము షష్ఠీప్రత్యయసదృశమగుటచేఁ బ్రథమేతరవిభక్తులందు చేరును. 'ఎట్టకేని' యను దానియందు, 'ఏని' అను అప్యర్థకపదము ద్రుతప్రకృతికము. 'అపి శబ్దార్థస్యైతః' అను సూత్రము చొప్పున 'ఏన్' అను రూపమును సిద్ధించుచున్నది. 'ఏన్' లోని నకారపుహల్లును ద్రుతమే యగుచున్నది. కావున 'ఏనిన్' 'ఏని' 'ఏన్' 'ఏ' అనునవి నాలుగును అప్యర్థకములే. కాఁగా, 'ఆతఁడేని సీతఁడేని వచ్చును; ఆతఁడేని రాముఁడేని వచ్చును; ఆతఁడే సీతఁడే నగును; ఆతఁడే హరియే వచ్చు; ఆతఁడేఁ గృష్ణుఁడేఁ దప్పకవచ్చును; అనునిట్టి సంధికార్యములు గలుగును. 'ఏని' శబ్దముపై నచ్చు పరమగునపుడు ద్రుతమునకు లోపమురాదు. కావున 'ఏని'శబ్ద మిఁకాదులలోఁ జేరుటకు వీలు లేదు. తుదకు ఇఁకాదులలో 'ఇఁక' ఒక్కటిమాత్రము మిగిలినది. గణమునకుఁ దావు లేకపోయినది. కాని, ఇఁకాదిగణమును నిలుపుటకు 'ముందట' అనుపదము 'నిఁక' తోఁజేర్పవచ్చును. దీనిపై ద్రుతమునకు సంధివైకల్పికము: "ఇట్టిదైన మనకు - నిందుండగానేల, యరిగి ముందటున్నయంద యుండి యెఱిఁగి, దీనితోన - యిప్పరోచను గాల్చి, పోదమనిన ధర్మ - పుత్త్రుఁడనియె'—ఆది. VI. 153. "ధర్మతనయ మీరాక ముం-దటనెఱుఁగు, జామదగ్న్యుఁడు నిర్మల-జ్ఞానదృష్టి" (ఆర. III. 128) "ముంద అరదముడిగుమేను విదపడిగియెద" (భార. శల్య. I.)

ప్రథమేతరవిభక్తి శత్రర్థక చువర్ణములందున్న యుకారముమీఁది ద్రుతమునకును, ఇఁకమీఁది ద్రుతమునకును దప్పఁ దక్కిన ద్రుతప్రకృతికములకు సంధిలేదని చెప్పవలెను.

(2) "అవసానంబునందు ద్రుతస్వరంబునకేని ద్రుతంబునకేని లోపంబు బహుళంబుగానగు"—చిన్నయసూరి. ఉదా. వాఁడువచ్చెను, వాఁడువచ్చెన్, వాఁడువచ్చె.

దీనివలన 'ను'వర్ణము ద్రుతమునకు స్వస్వరూపమని తేలుచున్నది. ద్రుతము 'ను'స్వరూపము కాదనియు నకారపు హల్లేయనియు నొకయభిప్రాయము గలదు. "ద్రుతాఖ్యోనః" అను చింతామణి సూత్రము చొప్పున అత్వవిశిష్టమగు నకారము ద్రుతమయినట్లు తత్కర్త్రభిప్రాయము కనఁబడుచున్నది. ను స్థానమున వచ్చిన 'ని'వర్ణమును ద్రుతసంజ్ఞను బొందవచ్చునని

కూడ ననుకొనవచ్చును. దీనిని గూర్చిన చర్చ ద్రుతస్వరూప విచారసమయ మునఁ జేయఁబడినది.

గుర్వంతపద్యముల, అనఁగా, కందము, ఉత్పలమాల, చంపకమాల, మత్తేభవిక్రీడితము, శార్దూలవిక్రీడితము, ఉత్సాహము, మాలిని, స్రగ్ధర, మహాస్రగ్ధర, మున్నగు వానియంతమున ద్రుతముండెనేని నది నకారపు పొల్లు గానే యుండునుగాని 'ను' అనికాని 'ని' అని కాని యుండదు.

(3) "కొన్నియెడల ద్రుతంబుమీఁద నకారంబును గానంబడియెడి."- చిన్నయసూరి. ఉదా: అదియునున్గాక, దివంబునున్బోలె మొదలైనవి. ఇచట 'అదియును, దివంబును' అనువానిలోని 'ను'వర్ణము సముచ్చయార్థకమనియు, అది ద్రుతాంతము గావున 'అదియునున్, అదియునును' 'దివంబునున్, దివంబునును' అనునవియే ద్రుతసహిత రూపములనియు బ్ర. శ్రీ. సీతారామ శాస్త్రులవారివాదము. ఈ ద్రుతముపై మరల నకారము కన్పించినయెడల 'అదియునునున్, అదియునునును; దివంబునునున్, దివంబునునును;' అను రూపము లేర్పడవలసి యుండును. ద్రుతద్విత్వమునకుఁ బ్రయోగములు గాన్పించుచుండుటచే 'వాడు న్నున్నున్నున్ను, వీడు న్నున్నున్నున్ను, రాము న్నిన్నిన్నిన్ని, భీమున్నిన్నిన్నిన్ని, కొట్టవలె న్నన్నన్నని యనుకొన్నారు' అను నిట్టి ప్రయోగము సాధువు కావలసి యుండును.

(4) ద్రుతప్రకృతికము మీఁది పరుషముల కనఁగా క, చ, ట, త, ప, లకు సరళములగు, అనఁగా పరుసగా గ, జ, డ, ద, బ లాదేశము లగును: ఉదా:

పూచెను + కలువలు = పూచెను గలువలు; తోఁచెను + చుక్కలు = తోఁచెను జుక్కలు; చేసెను + టక్కులు = చేసెను డక్కులు; నెగడెను + తమములు = నెగడెను దమములు; మొగిడెను + పద్మములు = మొగిడెను బద్మములు.

(5) పై రీతిగ పరుషముల కాదేశముగా వచ్చిన సరళములకు ముందున్న ద్రుతమునకు మాఱుగ బిందువు (పూర్ణబిందువుగాని, అర్ధబిందువుగాని) వచ్చును. లేదా, యా సరళవర్ణము ద్రుతముతో సంశ్లేషము నొందును. ఇచట ద్రుతమనఁగా నకారపు పొల్లనియే గ్రహింపవలెను. అట్లుగాక, స్వత్వరూప మగు 'ను'వర్ణమునే గ్రహించినచో 'పూచెన్గులువలు' అని కావలసి వచ్చును. కావున నిచట సంశ్లేషము కలుగుననుటకంటె స్వత్వరూపమగు 'ను'వర్ణము మీఁది ఉత్వము లోపించుననుట యుక్తము. ఉదా: పూచెను గలువలు, పూచెంగలువలు, పూచెఁ గలువలు, పూచెన్గలువలు; తోఁచెనుజుక్కలు, తోఁచెంజుక్కలు, తోఁచెఁజుక్కలు, తోఁచెన్జుక్కలు: చేసెను డక్కులు, చేసెండక్కులు, చేసెఁడక్కులు, చేసెన్డక్కులు; నెగడెను దమములు, నెగడెం

దమములు, నెగడెఁదమనులు, నెగడెన్దమములు; మొగిడెను బద్నములు, మొఁడెం బద్నములు, మొగిడెఁబద్నములు మొగిడెన్బద్నములు — ఈ యుదాహరణములలో సంశ్లేషరూపము వ్రాఁతవిషయమున రూపాంతరముగాని యుచ్చారణవిషయమున దానికిని పూర్ణబిందువు తోఁడిరూపమునకును భేదములేదు చేసెన్దక్కులు, మొగిడెన్బద్నములు, అనుచోట్ల నకారమునకుఁ బరమందున్న హల్లువర్గమునకుఁ జెందిన యనునాసికాక్షర ముచ్చారణమున నుండును: చేసెణ్డక్కులు, మొగిడెమ్బద్నములు; వ్రాఁతయందును నీ వర్ణక్రమము కాన్పించుచున్నది.

(6) ద్రుతమునకుఁబరమైనపరుషములకాదేశములుగావచ్చినసరళములు గాక, యితరములైన గ, జ, డ, ద, బ లును స్థిరవర్ణములును పరమైనయెడల నాద్రుతమునకు లోపముగాని, సంశ్లేషము (నువర్ణములోని ఉత్వమునకు లోపము) గాని కలుగును. స్వత్వరూపముగూడ నుండును. ఉదా: వచ్చెను గోవులు, వచ్చెగోవులు, వచ్చెన్గోవులు; మెఱసెను ఖడ్గము, మెఱసెఖడ్గము, మెఱసెన్ఖడ్గము.

దీనినిబట్టి ఆదేశ సరళములుకాని గ, జ, డ, ద, బ లు పరమగునపుడు ద్రుతమునకు బిందువు గలుగదు. ఇట్లే ఖ, ఛ, ఠ, థ, ఫ లకు ఘ, ఝ, ఢ, ధ, భ, య, ర, ఱ, ల, వ, శ, ష, స, హ, ళ, లకు పూర్వమందున్న ద్రుతస్థానమున బిందువును గలుగదు.

(7) వర్గయుక్కులును (అనఁగా ప్రతివర్గములోను రెండవ, నాల్గవ, యక్షరములు-ఖ, ఘ, ఛ, ఝ, ఠ, ఢ, థ, ధ, ఫ, భ, లు), ఆదేశములుగా వచ్చినవికానట్టి. గ, జ, డ, ద, బ లును ద్రుతమునకుఁ బరమైనచో నొకప్పుడు ద్రుతమునకు మాఱుగఁ బూర్ణబిందువును గలుగును. ఉదా: వచ్చెను ధాత్రీపతి, వచ్చెన్ధాత్రీపతి, వచ్చెంధాత్రీపతి, వచ్చెధాత్రీపతి; పాడెను గంధర్వుఁడు, పాడెన్గంధర్వుఁడు, పాడెంగంధర్వుఁడు, పాడెగంధర్వుఁడు.

కన్ + దోయి = కన్దోయి, కందోయి, కన్నుదోయి, కనుదోయి -కన్ను మొదలగు శబ్దములలోని తుదినువర్ణము ద్రుతమని చిన్నయసూరి తలంచినట్లు కనఁబడుచున్నది. చెందొవ, కెందామర, కెందమ్మి, మొదలగునవి 'కందోయి' వంటివే.

(8) అఁట, ఇఁక, చుఁడు, శబ్దంబులందప్పనుడి తొలిహ్రస్వంబుమీఁద ఖండబిందువును ద్రుతంబునకు లోపంబును లేవు: ముంగొంగు, క్రొంబసిఁడి, కందోయి, అనునవి తొలి హ్రస్వము కలిగి యా హ్రస్వముపై ద్రుతమునకాదేశముగా వచ్చినపూర్ణబిందవును కలిగి యున్నవి. అవి యట్లే యుండును

గాని, ముఁగొంగు, క్రొఁబసిఁడి,కఁదోయి, అనురూపములు కలుగవని యర్థము. సిద్ధమైన ఖండ బిందువులు నుడి తొలిహ్రస్వములపై అఁట, ఇఁక, చుఁడు, అనుశబ్దములలో మాత్రమున్నవి. వీనిలో'అఁట'అనునది 'అనుట' కును, ఇఁక (*ఇనుక=కన్న. ఇన్ను) కును, చుఁడు 'చుండు' అనుమధ్యమ పురుషబహువచన క్రియకును సంశ్లేషరూపములు. ఇందలియఁ అనున్నలు లోపించినహల్లు స్థానమున వచ్చినవి.ఇఁక సాధ్యములైన యర్ధానుస్వారములు నుడితొలిహ్రస్వముల మీఁద నుండవు.

(9) తాను, నేను, పదంబుల ద్రుతంబునకు సంశ్లేషంబు లేదని చిన్నయసూరి చెప్పెను. ఇట్లుచెప్పుట "గసడదవాన్స్యుః ప్రథమా మాత్రాదాత్మా స్మదోర్విన్నై వైతే" అను చింతామణి సూత్రము ననుసరించియున్నది. కాని, తాను, నేను, పదములు ద్రుతప్రకృతికము లగునా కావాయను విషయమున లాక్షణికులం దభిప్రాయభేదముగలదు. అవి ద్రుతప్రకృతికములనుటకుఁ దగిన ప్రయోగములు నన్నయకృత భారతభాగమునఁ గానరావు. 'నేను' నకు మాఱుగ 'ఏను' పదమునే నన్నయ ప్రయోగించియున్నాఁడు. "తాను బ్రబోధించె నేక - తమ ననుఁ బ్రీతిన్" (ఆది VI. 151); "శ్వేతకి ! నీ తపమునకేఁ, బ్రీతాత్ముఁడ నయితి (ఆది VIII. 244); "జనయిత్రీ ! యేఁగృతార్థ - జన్ముఁడ నైతిన్" (ఆర I. 359); "మాయాశ్రమ మిందులకున్, న్యాయనిధీ, మూఁడుయోజ - నంబులుగల దేఁ, బోయెద" (ఆర III. 99); అని ముద్రిత ప్రతులందు సరళాదేశముతోడను, నర్ధానుస్వారముతోడను బ్రయోగములు గాన్పించుచున్నవి. కాని, యీ పాఠము లాపదములద్రుతప్రకృతికత్వమును నిర్ణయింపఁజాలవు. "తాను ప్రబోధించె; ఏప్రీతాత్ముఁడ; ఏ గృతార్థుఁడ ; ఏపోయెద; అనియున్నను నీప్రయోగములకు బాధ లేదు. "ఏలతామమ్ము నెఱిఁగెడు" (ఆది. VII. 231) అనుప్రయోగమున స్థిరవర్ణము పరముకాఁగా 'తాను' పదములోని 'ను'వర్ణము లోపించియున్నది. కావున, ఏను (నేను), తానుపదములపై పరుషములు పరమైనప్పు డందలి నువర్ణము లోపింపవచ్చుననియు,లుప్త శేషము సంపూర్ణ పదమువలెనే ప్రథమా విభక్తియం దుండుననియుఁ, గావున గసడదవాదేశ మేవచ్చునుగాని సరళాదేశమును తత్సంబంధములగు వ్యాకరణకార్యములును గలుగవనియుఁ జెప్పవలెను. తిక్కనప్రయోగము లీయూహనే బలపఱుచుచున్నవి.

"నీచెప్పిన పెద్దలు ద్రోణాచార్యులు మొదలుగాఁగ - ననిఁ గొల్లనివా
రై చన్న వారలం గాని, యేచక్కఁ బెట్టువాఁడ - నేపాండవులన్"

[ఉద్యో. II. 250.]

ఈ పద్యమున రెండవపాదమునకు 'రై' చేరనివారింగొని, "యేచక్కం బెట్టువాఁడనేఁ బాండవులక్" అని పాఠాంతరమున్నది. భారతకవుల గ్రంథము లందు ప్రథమపైఁ బరుషములకు గ స డ ద వాదేశము నిత్యము; బహుళము కాదు. కాఁబట్టి నాల్గవపాదమున మొదటి 'ఏ' అనునది 'ఏను' శబ్దపర్యాయముగాదు. ఐనచో 'ఏనక్కంబెట్టువాఁడనే' అని యుండవలెను. 'ఏను శబ్దము ద్రుతప్రకృతిక మనుకొన్నచో 'ఏఁజక్కంబెట్టువాడను" అని యుండవలెను. రెండు పక్షములందును ప్రాసము కుదురదు. కావున 'కొనియే' అన దానిలోని తుది ఏకారమవధారణార్థకముగాని, ప్రశ్నార్థకముగాని కావలెను 'చక్కంబెట్టు వాఁడనేఁ బాండవులక్' అనుచోట 'ఏ' కారము 'ఏను' శబ్ద పర్యాయము కావలెను. 'ఏను' శబ్దము ద్రుతప్రకతికమైనచో నీ ప్రయోగము సాధువేయగును. కాని, ఆ పదము ద్రుతప్రకృతికత్వము నీప్రయోగము నిర్ణయింపఁ జాలదు. 'ఏవాండవులక్' అన్నను పద్యమునర్థమునకు హానిలేదు. ఇఁక 'తాను, నేను (ఏను)' పదముల ద్రుతప్రకృతికత్వమును నిర్ణయింపఁగల భారత ప్రయోగమొక్కటి మాత్రమున్నది. అది—

"కవదొనలును గాండీవము, నవలనిడంబనుపు, ముంద-అరదముడిగు, మే
ను విదపడిగియెద శుభకర, మవు నివ్విధమిట్లు సేయు-మనుఁడునతండుక్"

[శల్య. II.]

అనునది. ఇందు, ఏను విదప డిగియెద, అనుచోట 'ప' కు 'వ' ఆదేశముగ వచ్చుటచే 'ఏను' ద్రుత ప్రకృతికము కానట్లు తెలియుచున్నది. ఇది యాంధ్రశబ్దచింతామణి సూత్రమునకు విరుద్ధముగ నుండుటచే పండితు లనేకవిధముల నీపాఠమును సవరింపఁదొడఁగినారు. 'ఏనుబిదప' అని సంళా దేశము చేసి ప్రాసస్థానమందును 'వబయోరభేదః' అనుదానిని పట్టించి కొందఱు సమాధానపడుదురు. కాని, వ, బ, ప్రాసమున కుదాహరణములు భారతమున మృగ్యములు. గుప్తార్థప్రకాశికాకారుఁడు 'ఏన విదప డిగియెద' అని ఏనుశబ్దముపై నవధారణార్థక 'అ' కారమును చేర్చి చదువుకొనుమనిరి; కాని, అవధారణార్థక చిహ్నముపైఁ గాని ప్రశ్నార్థక చిహ్నముపైఁ గాని గ స డ ద వా దేశము రాదుగావున నీసవరణయు సరిగలేదు. ఇట్టి సందేహ ముండియే కాఁబోలు 'ఏనువెనుకడిగియెద' నని వ్రాఁతప్రతులం దున్న దనియు నాతఁడు వ్రాసియున్నాఁడు. ఆిక్కన కాలార్థమున 'వెనుక' అనుదాని నుపయోగింపలేదు. కావున, వ్రాఁతప్రతులయం దిట్టిపాఠమున్నను నది గ్రహింపఁదగినది కాదు.

పై విచారమునకు ఫలితమేమనఁగా: తాను, నేను పదములు ద్రుత ప్రకృతికములు కావు. ప్రథమావిభక్తియందు వాని నువర్ణము వైకల్పిక

ముగ లోపించును. కన్ను, చెన్ను, మొదలగు శబ్దములమీఁదనెట్లో యట్లే వీనిమీఁదను గసడదవాదేశమగును, గాని సరళాదేశము రాదు. ఈ గ స డ ద వాదేశము పూర్వకవులయందు కనఁబడుచున్నను, దరువాతికవు లొకప్పుడు వానిని ద్రుతప్రకృతికములుగఁ దలంచి సరళాదేశముచేయ మొదలిడిరి. ఆంధ్రశబ్దచింతామణి యట్లు సరళాదేశమును గవులుచేయుచుండిన కాలము నాఁటిది. కావుననే తాను, నేను పదములపై గ స డ ద వాదేశమును నిషేధించుచున్నది.

(10) "కొన్నియెడలఁ బ్రామాణికప్రయోగంబులం ద్రుతంబున కచ్చు పరంబగుచో ద్విత్వంబు నాపట్టెడి" ఉదా. ఆతనిధైర్యశక్తికి న్నగుదుగ (భార. అర. I.); సర్వమున్నతని దివ్యకళామయమంచు (భాగ. స్క. VII.), సర్వాంగుని న్ననుభూత (ఉ. హరి. VI.); పయ్యెదకు న్ననువైన చేతులకు (మను. III.); క్షోభమునొందె, న్నివ్విధమున (ఉ. హరి. VI.); తారకాన్న కోట్లంబలె, న్నురుశోభా విభవాకరంబులగుచున్ (కళా. VII.); తుదియందు న్నిదినాకుఁ జెప్పుము (పద్మ. ఉ. ఖ. 1. 157); పిట్టవలెం బొరలి పొరలి పిలుచు న్నిఁక నేనెట్టు భరియింతు (ఉ. నై. పు. 25); శ్రీయుతుఁడై యన్యులకు, న్నెయెడఁ గీడాచరించు (కుచే. III. 55); ఇట్టి ప్రయోగముల నెన్నిటినైన నీయనచ్చును. వ్యవహారమున 'రెండున్నర' మొదలగురూపము లిట్లు కలిగినవే.

(11) "తెలుచుగఁ గర్మధారయ సమాసంబునం బెన్వాదుల కడపల్లున కచ్చుపరంబగు నపుడు ద్విత్వంబు కానంబడియెడి". ఉదా. పెను+అరదము= పెన్నరదము, మొదలైనవి.

(12) "ప్రాసంబున మకారంబు పరంబగుచో మకారాదేశంబగు" - ప్రౌఢవ్యాకరణము. ఉదా. కమ్మని లతాంతములకు మ్మొనసి (భార. ఆది. VII) : మొదలయినవి.

(13) 'వచ్చుచున్నవాఁడను' వంటిక్రియారూపములోని తుది నువర్ణముకాని, 'వచ్చుచున్నవాఁడన్' లోని నకారపు పొల్లుగాని ద్రుతమగును. దానిపైఁ బరుషములు పరమైనచో సరళాదేశమును బిందు సంశ్లేషములును అవసానము పరమగునపుడు లోపమును గలుగును 'వచ్చుచున్నాను' వంటి క్రియారూపములలోఁ గూడ 'ను' వర్ణము ద్రుతమే కావలయును. దానిపై పరుషములను నవసానమును బరమైనప్పుడును గ్రాంధికభాషలో సరళాదేశబిందు సంశ్లేషములును, లోపమును కానంబడవు. కాని, వ్యవహారమున నా కార్యములు కలుగుచున్నవి. "ఇదుగో వస్తున్నా; వస్తున్నాఁగదూ; 'వస్తున్నాం

గదూ' అనునట్టి రూపములలో నర్ధానుస్వారోచ్చారణము కొన్ని మండలముల వాడుకలో వినఁబడును. కొన్నిట వినఁబడదు.

గసడదవాదేశము.

గసడదవాదేశమునుగూర్చి లాక్షణికు లనేకమతములను వెల్లడించినారు. "ఆత్మాన్మచ్ఛబ్దములఁ దప్పఁ గేవల ప్రథమా విభక్తిపైఁ గచటతపలకు గసడదవ లగును. వికృతి శబ్దమునకుఁ బరమందుండు సంస్కృతపరుషములకు గసడదవలు రావు; ద్వంద్వ సమాసమునందు పదముకంటెఁ బరమయిన పరుషములకు గ స డ ద వలు వచ్చును—ఆంధ్రచింతామణి. "ప్రథమాంతముమీఁదను, కాకువు, సంబోధనము, అవ్యయములందును, గర్మధారయమునందును, అచేతనార్థక శబ్దములమీఁదను వచ్చుపరుషములకు గ స డ ద వలు వైకల్పికముగా నగును."—అథర్వణుఁడు. "సంస్కృతసమశబ్దాది పకారమునకు ప్రథముపై వకారము గలుగును; ప్రాసయందు గలుగదు; యతియందు వికల్పము"-అనికొందఱు. యతిప్రాసముల రెంటి యందును 'ప' కారమునకు వకారము వికల్పముగా వచ్చును, అనికొందఱు "యతియందు తప్పకవచ్చు" నని కొందఱు; "అంతటను తప్పకవచ్చు" నని మఱికొందఱు. "ద్వంద్వసమాసమందు తప్పఁ దక్కిన సమాసములందు పరుషములు గ స డ ద వలు కావు; ప్రథముకంటెఁ బరములగు పరుషములు వికల్పముగా గ స డ ద వలు కావు"-హరికవి. "ద్వంద్వసమాసములందు పదముకంటెఁ బరమయిన పరుషములకు ద్రావిడభాషలయం దన్నియెడల గ స డ ద వా దేశమగును, తత్పురుష సమాసములందు కాదు" - కాల్డువెల్లు.

రెండచ్చులకు మధ్యమునఁ బడిన పరుషము సరళమగుట ద్రావిడ భాషా సంప్రదాయము కావున ద్వంద్వ సమాసమునఁ బరుషములు సహజముగ గసడదవ లగుననియుఁ, దత్పురుష సమాసమునందు మొదటి పదము సర్థము రెండవ పదములోనికి సంక్రమించు చున్నది గావునఁ దమిళమునఁ బరుషమునకు ద్విత్వము కలుగుటయు, నితర ద్రావిడ భాషలయందు కేవల పరుషము నిలుచుటయు సంభవించుచున్నదనియు కాల్డువెల్లు నభిప్రాయము.

పై యభిప్రాయములను విమర్శింపక పూర్వ మీవిషయమునఁ బ్రామాణికులగు నన్నయ, తిక్కన, యెఱ్ఱాప్రెగడల గ్రంథములందు పద్యముల ప్రాసస్థానములలో గసడద వాదేశమునకు సంబంధించిన విషయము లీక్రిందఁ బొందుపఱుపఁ బడినవి.

(1) ప్రథమమీఁది గసడదవాదేశము.

ఆది. VI. 204. చేసమరికొనుచు; విరా. IV; 30. నే, ర్పుగలదె; ఉద్యో. I. 143. శ్రీవాలింపంగ; II. 243. వేపోసిన; 310. కల్పకంబుగరము;

III. 24. మా, టకారము; 203 షా, సగిలుక, భీష్మ II 241. ఉద్భవించె, III. 318. చి, క్కునటం, ద్రోణ V. 27 శ, త్రిగుదయ. - 381 మి, రుగడుక; కర్ణ. I 84. ప, పుదలిర్చు; II. 190. డు, బ్బదలిర్చు, III 204. బలంబుదలిర్చు; 208. గి, తిగిరి. 219. చా, యదలిర్చె; 224, నై్నిక; శల్య. II. 217 బ, ప్పాలిర్చు. 333 ప, నుపిరప, సౌప్తి, II. ఉపాయం బుదలుపు; 89 తా, లిన్గిదా, శాంతి II. 57 భరి, బుదొలంగి, III 212. చే, తగిలి; 251 కేసరి, IV. 109. మా, దలాను; VI 104 జడ, తిగలిగి; అను. II. 128 శ్రీవృత్త, అశ్వ I 84 బాధితుం, పుగి, ఆశ్రీ. I. 151. కి, ఘూలాను, నిర్వ I 25. నలయు, బుదరు. IV 26 శ్రీవెంపారుట, 28, పుగనుట, V 134 మి, సగినిన; మం. పుగనుచు, VI. 16 పంశాఖము, డుగరుబు, 130 తా, నుదొలంగి; VII. 67 తి, ప్పదలుపు; VIII 112. బ్రాహ్మణాంకి గిఱలుకొన్న.

(II) సంఖ్యావాచకముల ప్రథమాయూనకములపై :

విరా. I 130 బంధుగిరి. కర్ణ III. 293 బంధుగిరి, నిర్వ IV. 30. బం, డుడలంపులు,

(III) కొన్ని యవ్యయములపై

విరా. I 130 బం, టి దిపుగుదాని V 234. బం, టిసనుట; ద్రోణ. IV. 35 బెట్టుమునిమె శాంతి. VI. 79. నిర్వ. IV. 7 అ, ట్లుగి, నిర్వ. V. 8. ఇ, ట్లుదపంబు.

(IV) కొన్ని క్రియలపై

శాంతి III. 212 లే, దుడలుపు; నిర్వ VI లే, దుగిదా.

గసడదవాదేశము రానిచోట్లు.

(I) క్త్వార్థకములపై

అర. VII. 274 మగ్గి, బై పోయెడు, విరా III. 202. పెల్చినా, ర్చి తనుధంబు విరా. IV 131 చా, తిపడెయె, ఉద్యో. II 69 పరిణతి, 237. పకడచన్నది; 250 పచేని; III 80 చ్చితిగి, IV. 39. పెన రార; భీష్మ. II. 95 ను, క్కపోలుపు, 138. పడిని. ద్రోణ. I. 164 తోడ్డ తన; III. 264 పమ్మెచెడ; V. 128 పరిచిన, 166 పపృథవీ స్ణ I. 626. పచనుదెంచె; II. 108. పతిసుమంగి; 239. పతోచిన; III 31 చె సి తనుపు; స్త్రీ II 147 జగియు. పలిచె, శాంతి II. 32 పతేలెం, 253. వారంగని, పెలంగి ; V. 518, 574 పతోచు , అను I 279 పతెగి ; IV. 291 కో, రితన ; V. 62 పచవి ; అశ్వ I. 180. కుడి, చిత్త

నకు; 221. ఐతెలివి; అశ్వ. III. 113. చే, సితగ; ఆశ్ర. II. 134. పం, చిపురజనంబు; నిర్వ. III. 77. ఐతగు; V. 35 ఎ, క్కికడుక్; VI. 23. ఐ చేసెద; VIII. 24. కానరా, కపగిది; 84. ఐ పాలించెను; సౌప్తి. II. 113. సృజియించుట, కైతోయము; శాంతి. V. 519. శరీరంబున, కైతొఱఁగునె.

(ii) సంబోధనములపై.

అర. VII. 284. ఓకర్ణ! కర్ణ. II. 327. నికృష్టాతునిమెద; శాంతి. V. 559. మహా, త్మాతెలివ్రింద; అను. I. 210. త, ల్లీకృపసేఁత; II. 147. ఓకా శ్యపి; III. 180. అధి, పాకలిగిన, IV. 23. పు, త్రాతెచ్చు అశ్వ. I. 115. నృ పాతెలియఁగ; మౌస. 215. మునినా, ధాచేటును.

(iii) అవధారణార్థకముపై.

ఆది. I. 58. పర్వ, ంబకడుక్; ఉద్యో. I. 321. ఇంతేపో; III. 45. అ, ల్లపోనిత్తురు; భీష్మ. II. 7. ఒకం, డతటికి; ద్రోణ. V. 93 ఒక్కపె, ట్టప రగి; కర్ణ. III. 292. ఖాండవం, బేతెలివ్రింది; నిర్వ. VI. 122 అహ్వా, టతనకు.

(iv) కొన్నిశబ్దములపై.

చేకొను: ఆది II. 51: ఆది. IV. 129; ఆది V. 144; సభా. II. 67; భీష్మ. III. 296; సౌప్తి. I. 103; శాంతి. IV. 333; శాంతి. IV. 596.

కైకొను: అర. VI. 169; శల్య. II. 249; అశ్వ. I. 87 నిర్వ I. 80; V. 84; IX. 92.

చేకుఱు: అర VI. 169; భీష్మ III 396.

తోకొను: అర. III. 220.

పోపడు: అర. VI. 190; శాంతి. III. 249.

తోతెంచు: నిర్వ. VI. 44.

పాలుపడిన: శాంతి. V. 493.

(v) కొన్ని అవ్యయములపై.

విరా. II. 89. వేచని; ఉద్యో. I. 358. కా, నతగక్; III. 25. వే, గతెగం; IV. 387. వేపోయి; కర్ణ. I. 88. వేతూలును; III. 128. వేతునిమిన; శల్య. I. 241. వేగతొలఁగ; సౌప్తి. I. 163. వేకదియక్. శాంతి. II. 66. ఏ, లతొడంగె; అశ్వ. I. 107. వేతెత్తుక్; నిర్వ. VI. 114. వేతురగంబు లన్ IX. I. వేకొని. భీష్మ. II. 316. వేతటియంగ;

VI ప్రశ్నార్థకములపై.

విరా. I. 327. ఆట్టిద, యేచెప్పు; విరా III 52 తే, దేశిలపోయంగి; ఉద్యో. III. 171. కీ, డేహురువంశ, ద్రోణ ; III. 188 ఏ, లాపొరినొందు.

(VII) ఆశ్చర్యాద్యర్థకములపై.

ఆది II. 230. ఓ, హా తతుక; అర V. 327. ఓచెల్ల; నిర్వ. IX. 92. ఓ, హాకృపమాలి.

(VIII) ఆ, ఈ, ఏలపై.

అర. I. 143. ఈ పురుషోత్తముంను; అర, VII 319. ఈ పద్మ, విరా. I. 207 ఏతెఱంగున; ఉద్యో II 225. ఆతెలివి, 235 ఏకాలంబ, ఈ కూడిన; 250 ఏచక్కన్; శాంతి V. 587 ఏతెలివుగ.

(IX) ప్రార్థనార్థకములపై

విరా. II. 89. రమ్మాసూతము, ద్రోణ V 128 డగ్గఱు, మాతలంకక; కర్ణ III. 102 అప్పుడు, చూతెగియెక, శాంతి VI 190 ఐనం, మాతగువాక్య; అశ్వ. I. 173. చూ, వేతము; II. 97. ప్రసాదింప, వేకరుణాకర; నిర్వ. IX. 92. పాఱవైచితిం, బోకొఱగామి.

(X) విశేషణములపై.

సౌప్తి. I. 98. పిన్నతునియలు

(XI) షష్ఠీకర్మధారయ సమాసములపై.

అర. VII. 277 మాకన్నులు, అర. VII 292. అ, ట్టితెఱంగు ; విరా. I 98 ముద్దుసే, యుకొనుకు ; విరా. III. 147 శ్రీకల్మి, ఉద్యో I. 73. నానాటి ; ఉద్యో I .366 మాతండ్రి ; II. 235. నాకొడుకులు ; 250. నీచెప్పెడ ; III. 72 అ, ట్టితలంపు ; ద్రోణ. II. 302. చేతాండు, శల్య II. 114. సాహసం, బుతిఱియె సౌప్తి I. 131. చేయుతలంపు, స్త్రీ I. 161 నిచెప్పిన ; శాంతి. 131 నీ, చెప్పిన, V. 133. గో, ష్ఠితెరువు, 185. చూ, చుతెఱంగు; VI. 351. శ్రీకానలి; 423. శ్రీపొలుపు ; అను. I 72. త్రో, చుతలంపు ; II. 183. పోవుతలంపు ; అశ్వ. I. 179 ఇ, ట్టితెఱంగు, స్వర్గ 25. సంతసం, బుకిలిమి ; నిర్వ. V. 57 మి, టిమి ; VI. 60. పో, వుతలంపు; VIII. 81. శ్రీపెంపు.

శాసనములందును గసడదవాదేశవిధాన మిట్లే కనంబడుచున్నది పదునేనవ శతాబ్దమునిఱుదను నిట్లవాడుకయందును గ్రంథములందును నాదేశము

వచ్చుటయు రాకుండుటయుఁ గలుగుచుండె ననవచ్చును. గసడదవాదేశమునకు శాసనములనుండి కొన్ని యుదాహరణములు:—

ద. ఇం శా 281, 688 తల్లిదండ్రులు ; 666 శ్రీగోలుఁగొండవడాలు కాటనిక, కమలదళాక్షి వెన్నుడు ప్రకాశను గాంగ్గ, 667, 677. నెయి వ్రాయఁగలవాండు ; మానెనెపు వ్రాయంగలవాండు ; 672, అంత్తగాలము, అందు ప్రసిద్ధిగ, దేవులు దివ్యమైయుండంగ; 675 నాయకుండ్డు ఏ, త్స్నతుండు, జగజ్జిగీషుండు వేమ్మినఁడు ; విద్యాలలనుండు గంటండు ; మహామతిగంటని ; 677. అభ్రితాంశుండు పయఃపయోధి ; 715 బోయుండుదన ; 737 తీఱు వెట్ట, 784 ధనము వెట్టలేక ; 799. ఇరువ్వటి (= ట్టి) ; విత్తినాలువారే పాలముంను; 929 అంత్తగాలము ; 974. మూండువ్వట్లు ; 1108 అంబుజాస్య గోమలి ; 1114 దేవభణ్డారువు సొచ్చి ; 1115. వెయి వ్రాంక మాత్రకులు, 1169. పరమపవిత్రుణ్డువాత్రుణ్డు ; 1190, రెణ్డుగట్టిన ; 1226 దయసేసెరి, V. 151 మూండువ్వట్లుసేను, 167 నుప్పాంద్దుముసేను ; 192 ఎంగువరగిన ; 1105. ఏనుమాడలువెట్టి ; 1148 ధారాపూర్వ్వకముసేసె, 1202 ఎంత్తగాలము ; 1204. ఇంత్తవట్ట = ట్ట, VI 217 బోయుణ్డుగను, మొదలైనవి. భారతేతరకవులలో నిక్రింది సందర్భములందుఁ గూడ గసడదవాదేశము రాకుండఁ బ్రాపస్థానములందు ప్రయోగములు కాన్పించుచున్నవి

(1) కొన్ని శబ్దములపై.

ఆము. IV. 204. కూపెట్టిన ; V 131. మేకొని, ఇాంగు I 177. మేకొని ; ఉ. హరి. I 99. చేపట్టక ; III 153 ; కళా. III. 137 చేపడఁ బట్టి ; కళా. IV. 110. పైకొన్న VIII 206 పైపై ; కాచ్య హా II 38. చూపట్టును ; కువల V. 73 కేయూర. III. 87. తోకొని, గౌరన. హరి. I. 1840. మైకొనక ; గౌరనహరి. II. 653. చెపడ్డ ; నిరంకు, II. 53. తనయుని, పైకరుణ ; విలాస III. 97. పైకొని ; నృసిం. I 32. పైపడి ; పండితా. పుట. 124, పైచని; పుట. 142. వాచఋచుచు ; పైపడి ; 366 పు. పైపడ ; పరమ. I. 36. దాకొని ; II. 137. చెపట్టుటు ; చూపట్టుము పాండు. I. 308. పైకొలుపు; IV. 27 పైపై, బసవ. పుట 34 చానుక్కలారా! పుట. 51. తూపోడ్వఁ గూడునే ; పుట. 73. పైచను ; భాగ IX. 38. పైపై; X. (I) 309. వాపోవఁగ, 722, 1136. పైకడి ; భాస్క. రామా. బాల. 202. వేకడ ; యుద్ధ. 200. పోగ, దుపడుంగావున, వసు. II 90 తే, టపడం గాంచెద ; వాసిష్ఠరా. III. 70. చేతప్పి ; V. 77 తూకొని ; విజ్ఞా. వ్యాస. 36. వాకొను.

(ii) సముచ్చయ దీర్ఘములపై.

ఉ. హరి IV. 235, 236, ప, మీఁబోఁడగానవే ; నిరంకు. II 22. బా, రాపది దచ్చి . .

(iii) మఱికొన్ని క్రియలపై

కళా. III. 131 వే, రుకదా.

(IV) విభక్తికము వర్ణము లోపింపఁగాఁ బైవచ్చిన సంధులు

కళా III 259. ప్రయా, సరసు.

(v) మఱికొన్ని షష్ఠీ కర్మధారయ సమాసములు

ఇందు. IV. 25, రాకొముహము, కళా. 107. రాకొటఁబము : కుచేల IV. 19. వేఁబుపు,రాకూరిమి

గసడదవాదేశమును గూర్చిన విధులు ప్రాఁ స్థానములందు చిక్కులఁ గల్గింపఁగా వర్వాచీనకవు లాయాదేశము వైకల్పికమనియు, బహుళ మనియు ననుకొన్నచో నాచిక్కులు తొలఁగునను నుద్దేశముతోఁ జక్కఁగఁ గొన్నిచోట్ల బాటింపరైరో, ఆయా పాఠములు ప్రక్షిప్తములో. కేవల వానికిఁ బాఠాంతరము లున్నవో నిర్ణయించుటకు వీలు లేదుగాని, యాయా ప్రయోగములను జూచి కావలయుఁ గొందఱు లాక్షణికులు గసడదవాదేశము బాహుళిక మనియే లక్షణము నేర్పఱచిరి ఈ క్రింది ప్రయోగములు ప్రమాద జనితము లని తోఁచుచున్నది:—

ఇందు VI 95. మ. కాపున్నక జ్యోవనం, బు చతుర్దిక్కులునిండె

నరస. III 21. క. ...మహామహులని మనం బుననిజ్యోతిరంబున

రంగము III. 65 క ...ఆ, హాగట్టినది

పాండు III. 87 సీ . కాంచినగున నెయ్య - నెచాంచఁజాగినంత

భాస్క. రామా యుద్ధ. 323.

చ. వికృతముఖులైన మర్కటుల వేషము లక్కట నీవునూచి భీతుఁడవై చి వచ్చి నోరికొలఁదుల్ నచరించెదు ..

భాస్క. రామా. యుద్ధ 2166

మ. అకటా యెవ్వఁడు మున్నెఱుంగని మదీయంబైన మర్మంబు వీఁడు కృతఘ్నుండయి చెప్పె ...

మనుచ. II. 16. మ ... కా, శికురుక్షేత్ర ... ('కాశిః' అను నికారాంతపదము గూడ నున్నది. చూ. ఉణాది IV. 119.)

రసికజనమనోభిరామము : పుట. 63. ఆశ్వా. IV.

క. అపుడంగు .. నా,డి పరీక్షసేసి. ('నాడిః' అను నికారాంత శబ్దము గూడ కలదు. చూ. కాదంబరి ; బాలరామాయణము. లేదా, 'నాడిపరీక్ష' షష్ఠీసమాసమని చెప్పికొనవచ్చును.)

వరాహపు. VIII. 12. క .. తత్పర, మైసలిపి ..

కై, చే, తో, చూ, శబ్దములపై వచ్చుపరుషాదిగల పదములతో ధాతుపల్లవము కలిగినయెడల గ స డ దవాదేశము రాదు ; కై, చే, లు ప్రథమలుగా నున్నచో నాదేశము వచ్చును

కైసేయు, చేసేత, చేసమరు, చేపట్టు, చేపట్టు, కైకొను, తోకొను, చూపట్టు మొదలగునవి.

ద్వంద్వసమాసమందు గసడదవాదేశము వచ్చునుగాని, పూర్వపదము తుదివర్ణములోపించి సమాస మేర్పడు నప్పుడును, తుదివర్ణము దీర్ఘమగునప్పుడును నాదేశమురాదు : అందచందములు, అప్పచెల్లెండ్రు

వ్యవహారమునందు ద్వంద్వ సమాసములలో క, తల కాదేశము నేడును గానవచ్చుచున్నది : తల్లిదండ్రులు, కూరగాయలు—

పామరజనుల మాటలందు 'చ' కు 'స' దేశము కానవచ్చుచున్నది. ఈ యాదేశ మన్నియెడలను నందు గానవచ్చును : అప్పసెల్లెలు, వాడునాలో సెప్పినాడు, ఏమనిసెప్పినాడు, రెండు సెంపకాయలు మొదలయినవి

శాసనములందు 'తల్లితండ్రుల'ను రూపమును గానవచ్చుచున్నది. వ్యవహారమందు నేడును గొందఱట్లే యుచ్చరింతురు.

గ స డ దవాదేశము పూర్వకాలమునఁ జాల తఱచుగ జనుల యుచ్చారణమున నుండియుండెను. కొన్ని మండలములం దాదేశముగా వచ్చిన గ స డ ద వలె పదాది వర్ణములను భ్రమగలుగుటచేఁ గొన్ని పదములకు మాండలిక భేదము లేర్పడెను —

క—గ : కడప, గడప ; క్రుచ్చు, గ్రుచ్చు ; క్ర(గ్ర)క్కంఠ ;) (గు)న్న ; మొదలయినవి.

చ—స : చేమంతి, సేవంతి, చ(సం)క, చ(స)లువు, చ(స)ను, చా(సా)ఁగు మొదలయినవి.

త—ద : తిద్దు, దిద్దు, తిన్నె, దిన్నె, తూ(దూ)ఁటు మొదలైనవి.

ప—వ : పంచు (చూ. వంతు); ప(వ)దరు; పఱిత, వఱిద; (ఫ్రో)పల, వల(ను); పగ్గము, వాగె; పా(వా)టు; పన్ను, వాను; పాయ, వాయ; పిక్క (టిల్లు), విక్క, వీకు, తమి; పిన్, తె. వెను(క); పెల్లు, వెల్లి (విరియు); ప్ర (వ్ర)య్యు ; పెట్టు, చూ. వ్రేటు మొదలయినవి.

గ, స, డ, ద, వాదేశమా ? పరుషాదేశమా ?

తెనుఁగునఁ బరుషములకు గ, స, డ, ద, వాదేశము గలుగు సందర్భములు పైని వివరింపఁబడినవి. కాని, కొన్నియెడల పరుషములకు గ, స, డ, ద, వాదేశము కలిగినదా, లేక గ, స, డ, ద, వ,లకు ద్రావిడభాషా సంప్రదాయానుసారముగఁ బదాదియందుఁ గ్రమముగ, క, చ, ట, త,పలు వచ్చి, మరలనా క, చ, ట, త, ప లు రెండు స్వరములమధ్యఁ బడఁగా వానికిఁ బూర్వమందుండిన గ, స, డ, ద, వ లను నుచ్చారణము కలిగినదా యను సందేహము కలుగుచుండును. క, ట, త,ల విషయమున సరళాదేశమునకును గ, డ, దాదేశమునకును (ద్రుతమునకు బిందు, లోప, సంశ్లేషములు కలుగుట యందు తప్ప) భేదను కానరాదు. బిందు, లోప, సంశ్లేష కార్యములు ద్రుత విషయకములు గావున గ, డ,ద ల యాదేశమును బాధింపవు. కొన్ని పదములు పరుషాదులా, సరళాదులా, యను విషయమున సందేహము లుండనే యున్నవి. వ్యుత్పత్తిని బట్టి యాలోచించినచోఁ బరుషాదులని మన మనుకొను కొన్ని పదములు సరళాదులనియే చెప్పవలసియుండును. అట్లే, చ, పలు స, వలుగ మాఱునని వైయాకరణులు చెప్పు విషయమునఁ గూడ నూహింపవలయు నేమో ! కొన్ని యుదాహరణములను మాత్రమిచ్చి యీ ప్రకరణమును ముగింప వలసియున్నది.

ఈ క్రింది పదముల వ్యుత్పత్తిని బట్టి యవి తొలుత సకార మాదియందు గలిగినవనియే చెప్పవలసియుండును :

చన్ను, సం. స్తన ; చచ్చు, సం. శవ్, కన్న. సాయు ; చక్కెర, సం. శర్కర; చట్టము, సం. శాస్త్రమ్ ; చదువు, చప్పుడు, సం. శబ్ద : చాఁగు, రూ. సాఁగు, కన్న. సాగు; చాతాని, రూ. సాతాని; చాటించు, రూ. సాటించు; కన్న. సాఱు, తమి. శాట్రు; చారు, సం. సార; చావు, సం. శవ; చుప్పనాక, సం. శూర్పణఖా; చూఁడి, సం. సూతికా; చూఁకురు, సం. శోక ; చూఱు, కన్న. సూఱ్; చొక్కు, సం. శుష్క, కన్న. సొక్కు; చొట్ట, రూ. సొట్ట, కన్న. సొట్ట; చోడు, రూ. సోడు; చటులు(పడు),చూ.సడలు, సం. శిథిల,కన్న. సడులు; చెత్త (చెద్దారము), కన్న. సదె; చప్పన (రుచి), కన్న. సప్పన్న; చంబ (కాయ), కన్న. సంబె; చయ్యన, కన్న. సయ్=తిన్నన; చెల్లు, కన్న. సల్; చమరు, కన్న. సవరు; చవి=రుచి, కన్న; సవి; చవుడు, చౌడు, కన్న. సవళు, సవుళు, సౌళు; చలి, కన్న.

సళి; (నాఁగేటి) చాలు, కన్న. సాలు; చిక్కు, కన్న. సిక్కు, సిలుకు; చిక్కటి, కన్న. సిక్కటి; చిట్టు, కన్న. సిట్టు, చిడి (లి)పి, కన్న. సిడి; చేరు, కన్న. సారు, సేరు; చీమిడి, కన్న. సిమ్బళ; చిప్ప, మరాఠీ. శిమ్పా, కన్న. సిమ్పు; చిమ్ము, కన్న. సిమ్పిసు; (బట్ట) చుమ్ము, కన్న. సింబి, సివిడి; చిక్కు, కన్న. సిక్కు; చీఁదు, కన్న. సీన్; చీకు=చప్పరించు, పీల్చు, కన్న. సీపు, చీర (పేను), కన్న. సీర్, చీఁదరించు, కన్న. సీవరిసు; చీలు, కన్న. సీళు; చుట్టు, కన్న. సుట్టు, సుత్తు; చూడు=కాలు, కన్న. సుడు; చూఱు, కన్న. సూఱె; చెక్కు=చెరువు, కన్న. సెక్కు; చెఱఁగు, కన్న. సెఱఁగు; చెఱ, కన్న. సెఱె; చెలఁది, కన్న. సెలది; సెలన్ది; (నీరు) చేదు=తోడు, కన్న. సేదు, సేన్దు; చొట్ట, రూ. సొట్ట, కన్న. సొట్ట;(గడ్డి) చొప్ప, కన్న. సొప్పె; మొదలయినవి.

ప, వ,ల విషయమున నింత కంఠోక్తిగఁ జెప్ప వీలు లేదు. అయినను నీక్రింది యుదాహరణములను గమనించినచోఁ గొన్ని తెనుఁగు శబ్దములు తొలుత వకారాదిగ నుండి, తరువాత పకారాదు లయ్యెనని యూహింప వచ్చును.

పక్కు, రూ. వక్కు; పనవు, చూ. వనరు; పరుస, చూ. వరుస; పఱత, చూ. వఱత, వఱద; పసను = ఎఱుపు మించిన పసపువన్నె; చూ. వసంతము; పిదుకు, సం. విధ్, వేధ్; పీలు, చూ. వ్రీలు; పట్టు, పెట్టు, సం. వృత్, వర్త్; పెడలు, ప్రిదులు, చూ. వెడలు; పెన్న (నది)సం. వేణికా; ప్రాకృతము, వేణ్ణా చూ. వేనలి; పెఱుగు, పెక్కు, చూ. వెక్కసము; పెల్లు, చూ. వెల్లువ; మొదలయినవి.

ద్రావిడభాషల సరళాదేశ, గ, స, డ, ద, వాదేశ విషయమున గుర్తింప వలసిన కొన్నివిషయములు గలవు. తమిళమునఁ బదాదిని టకారముండదు కావున నాదేశవిషయమున క, చ, త, ప, లు మాత్రము సంధియందు గ్రహింపఁబడినవి. కన్నడమున పదాదిని టకారను కనఁబడుచున్నను దానికి డకార మాదేశముకాదు; చకారమునకును జకారముగాని సకారముగాని యాదేశముగరాదు; సకారమునకు చ, ఛ, జ, లాదేశము లగును. కావునఁ గన్నడమున నాదేశమునకు గుఱియైన హల్లులు క, త, ప, లుమాత్రమే. తమిళమునను పదాదిచకార ముచ్చారణమున చ, శ, లకు మధ్యముగ వినఁబడుచు సవర్ణసదృశమగు శవర్ణమును బోలియుండుటచే చవర్ణమునకు విధింపఁబడిన సంధికార్యములు శ (స) వర్ణమునకే యనిగ్రహింప వచ్చును. కావున, తమిళము నందును క, చ, ట, త, ప, లలో క, త, ప, లకు మాత్రమే వికారము కలుగుచుండును. తెనుఁగునను క, త, ప, ల విషయమున మాత్రమే యాదేశమును రూఢిగ (బహుళమనియైనను) చెప్పవలసి యున్నది.

తమిళమున మకారముపై వచ్చు క, చ, త, ప లకు మాత్రము గ, జ, ద, బలు విధింపఁ బడియున్నవి. అచ్చునకుఁ బరమగు క, చ, త, ప, లకు గ, జ (స), ద, బ (వ), లాదేశములుగారాక, వానికి ద్విత్వము కలుగుచున్నది. ద్విత్వము గలుగని సందర్భములం దవి యెట్టివికారము నొందక నిలుచుచున్నవి. కావున నీ విషయమున తెనుఁగుకన్నడము లొకమార్గమును, తమిళము వేఱుమార్గమును బట్టినవని చెప్పవలయును.

తమిళమున రెండచ్చుల నడుమఁబడిన పకారము వకారమగుచుండును. తెనుఁగు కన్నడము లందును కొన్నిసందర్భములందుమాత్ర మట్లగును. వకారమునకు పకారమాదేశ మగుటమాత్ర మే ద్రావిడభాషయందును గాన్పింపదు. పాదులగు ద్రావిడ శబ్దముల కితరభాషలలో మూలములు వ-కారాదులై యున్నను, ద్రావిడభాషలలో నవి ప-కారాదులుగనే స్థిరపడి తక్కిన పా-ది పదములందువలెనే సంధియందు మఱల వ-కారాదేశము నొందుచున్నవి. అట్టి సందర్భములందు మూలమందలి వ-కారము మఱలఁ గాన్పించుచున్నదని యైన ననుకొనవచ్చును. స-కారవిషయమున నట్లు చెప్పుటకు వీలులేదు. ఏక ద్రావిడభాషయందే యేకపదము చా-దిగఁగాని సా-దిగఁగాని యుండవచ్చును. అట్టియెడల నాపదము చ-కారాదియో, స-కారాదియో యని వ్యుత్పత్తిని బట్టి తప్ప నిర్ణయింప వీలుండదు. కన్నడమున స-కారాదులగు శబ్దములకు మూలమందు సకారమే యుండుటచేతను, అట్టి సకారాది పదములు గొన్ని తెనుఁగున చా-దులుగ వినఁబడుచుండుటచేతను, తెనుఁగున స-కారమునకు చకారాదేశము కలుగుచున్నదనియుఁ జెప్పవచ్చును. మూలమందు సకారాదులైన శబ్దములు తెనుఁగున చా-దులగునపు డవి దంత్య చకారాదులగును. ఇట్టి దంత్య చకారమునకు తెనుఁగు వ్యవహారమున (పామరజన వ్యవహారమే యనుకొనవచ్చును) సకార మిప్పటికిని వినఁబడుచున్నది. ఇందు చేతనే కావలయు "తెనుఁగులమీఁది సాంస్కృతిక ... ములకు గ స డ ద వ లురావు" అను సూత్ర మేర్పడినది. కాని, ఈసూత్రము సర్వత్ర వర్తింపదు, మీఁరల్గోపించిన, వెంపు వరీక్షింపమొ, ముల్లోక విభుండు సక్రి, మొదలగు చోట్ల సాంస్కృతిక క, ప, చ లకు గ, వ, స లాదేశములుగఁ గాన్పించుచున్నవి. ఇందువలన దంత్య చకారాదుల కయినను తాలవ్య చకారాదుల కయినను తెనుఁగున నాదేశము తెనుఁగుల మీఁదనేకాక సాంస్కృతిక శబ్దములమీఁదను వినఁబడుచున్నది. తెనుఁగున దంత్యచకారమునకు నాదేశము నిత్యమనియు, తాలవ్య చకారమున వైకల్పికమనియుఁ జెప్పవలయు నేమో!

క, చ, ట, త, ప లకు గసడదవ లాదేశములగుట ద్రావిడ భాషల యందేకాక ప్రాకృతమునందును నేఁటి యుత్తరహిందూస్థాన భాషలయందును గానవచ్చుచునే యున్నది. ప్రాకృతమునందు రెండచ్చుల నడుమఁ బడిన క, ట, త, ప, లు గ, డ, ద, బ, లుగ మాఱుట సుప్రసిద్ధము. ఉదా: సం. కోకిల, ప్రా. కోగిల; సం. కీట, ప్రా. కీడో; సం, శకటిక, ప్రా. సగడిఅ; సం. కటుక, ప్రా. కడుఅ; సం. ఆగత, ప్రా. ఆగదో; సం. మతి, ప్రా. మది; సం. పిపాసా, ప్రా. పివాసా; సం. ప్రాపయతి, ప్రా. పావేది మొదలయినవి.

రెండచ్చులమధ్యఁబడిన క, ట, త, ప, లు గడదవలుగ మాఱుట నేఁటి యార్యభాషలయందును గాన్పించుచున్నది. కాని, యనేక శబ్దములలో నీ గడదవ లింకను బలహీనములయి తుదకు లోపించినవి: ఉదా. సం. కుంభకార, ప్రా. కుంభగార, కుంభఆర, మరాఠీ. కుంభార్; సం. ఘట, ప్రా. ఘడ; హిం. ఘడా; మరాఠీ. ఘడా; సింహళీ, ఘటో; సం. కీటక, ప్రా. కీడఅ, మరాఠీ. కిడా, గుజరాతీ కీడో, హిం. కీడా; సం. కర్పట, ప్రా. కప్పడో, హిం. కప్డా, మరాఠీ, గుజరాతీ: కాపడ్; సం. శీతల, ప్రా. సీదళ, సీఅళ, మరాఠీ, సిళా, గుజరాతీ, సిళొ; సం. దీపః, ప్రా. దీవ్రొ, మరాఠీ, దివా; సింహళి, దివ; సం. కూపః, ప్రా. కూవ్రొ; సం. తాపయ, మరాఠీ, తావ్నే; కాశ్మీరీ తావున్ మొదలయినవి.

సంస్కృతమందలి చకారము చేకారమగుటను గూర్చి చే, జే ల దంత్యత్వమును గూర్చి విచారించునప్పుడు ముచ్చటించి యుంటిమి. ఈ దంత్య చేవర్ణమింకను బలహీనమయినది, అనఁగా స్పృష్టమైన దంత్య చేవర్ణము ఈ షత్స్పృష్టమైన దంత్య సవర్ణముగ మాఱినది. ఈ మార్పు ద్రావిడభాషలయందేకాక యాధుని కార్యభాషలయందును గలిగినది. ఈ విషయమును వరరుచి మార్కండేయులు తమ ప్రాకృతవ్యాకరణములందు తెలిపియే యున్నారు. భారతవర్షము నుత్తరమందును నీశాన్యమందును సంస్కృత తాలవ్య చ, జ, లు తాలవ్య చ, జ, లుగనే నిలిచినవి. కాని, దక్షిణమున మరాఠీయందును, పడుమట సింధియందును నవి దంత్య చే, జే, లైనవి. సింధీ, మరాఠీ భాషలు ప్రచారమందున్న ప్రదేశములకు మధ్యముగ వ్యాపించియున్న రాజస్థానీ,

గుజరాతీ భాషలయందవి స, జ్జ (Z) లుగా మాఱినవి. అట్లే, సింహళీ భాష యందును మార్పుకలిగినది. ఉదా: సం. చోర; హిం. చోర్; మరాఠీ; చోర్; సం. చక్రీ; ప్రా. చక్కీ; మాల్యాలీ. సక్కీ మొదలయినవి. ఈ మార్పు పద మధ్యమందును, అనఁగా పరుషములు రెండచ్చుల మధ్యమున పడినప్పుడును గలిగినదికాని, అచటి గ, స, డ, ద, వ, లు సాధారణముగ లోపించి, వాని స్థానమున నచ్చులుమాత్రము నేఁటి యార్యభాషలయందు నిలిచినవి.

ఈ మార్పు, అనఁగా పరుషములకు గ, స, డ, ద, వ, లు గలుగుట సంధి యందును గలుగును. సంధియందు పరపదాది హల్లు రెండచ్చులనడుమఁ బడుటచే ప్రత్యేకపదములందు గలిగిన మార్పులే వానికిని గలిగినవి.

అయిదవ ప్రకరణము.

ఆంధ్రశబ్దజాలము

ఇంతవఱకును ఆంధ్రమందలి ప్రత్యేక ధ్వనులనుగూర్చియు, నాధ్వనులు దగ్గఱగఁ జేరునప్పుడు గలుగు వికారములను గూర్చియు వివరించియుంటిమి. కాని, కేవలధ్వనులసముదాయము భాషకాఁజాలదు. కా, కీ, గూ, సే, అని యీ రీతిగా ధ్వనుల నుచ్చరించుట వలన నెట్టి యభిప్రాయమును తెనుఁగున స్ఫురింపదు. ఏకధ్వనిగాని, అట్టిధ్వనుల సముదాయముగాని యర్థవంతమయినప్పుడే యది భాషాసంజ్ఞ నొందుచున్నది. భాష మనోగతాభిప్రాయములకు గుఱుతు. మనయభిప్రాయముల నితరులకుఁ దెలుపుటకుఁగాని, యొకరి యభిప్రాయములను మనము గ్రహించుటకుఁగాని భాషతోడ్పడును. మానసికముగ నభిప్రాయ మెప్పుడును సంపూర్ణముగనే యుండును; దానిని ధ్వనిరూపముగ సంపూర్ణముగ బహిర్గతము చేయునది వాక్యము. కావున భాషయందు వాక్యమే ప్రధానాంశము. అభిప్రాయమును సంపూర్ణముచేయని ధ్వనులుగాని, పదములుగాని యెన్నియున్నను వాక్యము కానేరదు. అభిప్రాయమును సంపూర్ణముచేయు నొక్క పదమైనను వాక్యమగును. ప్రతి సంపూర్ణవాక్యమునందును కర్త, కర్మ, క్రియ అనున వన్నియు వ్యక్తము కానక్కఱలేదు. 'పో' అనున దొక్కటేక్రియాపద మైనను, ఏకాక్షర యుక్తమైనను నదివాక్యమే. ఇది యకర్మకక్రియ గావున కర్మను తెలుపుటకు వీలులేదు. కాని ఆ క్రియయందే 'నీవు' అను కర్తృపదము లీనమై యవ్యక్తముగనున్నది. దానిని వ్యక్తముచేసినను అభిప్రాయమున నెట్టి భేదమును గలుగదు. అట్లే, 'తే' అనునప్పుడు 'తెచ్చు' ధాతువు సకర్మకమగుటచే కర్తృకర్మ వాచక పదములు రెండును నవ్యక్తములుగ క్రియాపదము నందులీనము లై యున్నవి. ఆ రెండింటిని తెలిపినను నభిప్రాయమున భేదము కలుగదు. కాని, కర్మనుగూడ తెలిపినయెడల నభిప్రాయ మొకప్పుడు మఱింత స్పష్టము కావచ్చును. 'తే' అని చెప్పునప్పుడు తత్పూర్వము తేవలసినవస్తువు స్పష్టపడి యుండినయెడల నాకర్మ పదమును స్పష్టముచేసినను చేయకున్నను నొక్కటే. కర్తృపదము తెనుఁగున సాధారణముగ ఉత్తమ, మధ్యమపురుష క్రియల యందే లీనమై యుండుటచేత నట్టిక్రియల కర్తలను స్పష్టముచేసినను చేయకున్నను నొక్కటే; కాని, యర్థము చక్కగ విస్పష్టము కానప్పుడు కర్తృపదమును స్పష్టముచేయవలసివచ్చును. ఇద్దఱెదురుగా నున్నప్పుడు 'పో' అన్నచో నాయిద్దఱిలో నెవరు పోవలయునో తేలదు; 'ఎవరు పోవలెను?' అను

ప్రశ్న పుట్టును. అప్పుడు 'నీవు' (అని నిర్దేశించి) పో, అని యభిప్రాయము నుస్పష్టము చేయఁబడును. ప్రథమపురుషమునందు కొన్నియెడల కర్తృపదముకాని, దాని వచనలింగములుగాని స్పష్టముకావు; కావున కర్తృపదమును స్పష్టము చేయవలసియుండును. 'వచ్చెను; వచ్చును' అనునప్పుడు 'వాఁడు, అది, అవి, ఆమె' అనువానిలోనేది కర్తృపదమో స్పష్టముకాదు కావున కర్తృపదమును స్పష్టము చేయవలెను. ఒకప్పుడొక్క కర్తృపదమే సంపూర్ణ వాక్యార్థమును తెలుపఁగలదు; అప్పుడది దానిని వాక్యమనియే చెప్పవలెను. 'ఎవరు వచ్చినారు?' అను ప్రశ్నకు 'నేను' అను ప్రత్యుత్తరమునఁ గర్తృ పదమొక్కటియే యున్నను నది వాక్యమే యగుచున్నది. అట్లే కర్మపదమొక్కటికూడ వాక్యము కాఁగలదు. రాముఁడెవరిని చంపెను? రావణుని. ఇచట 'రావణుని' అనునది వాక్యమే. అవ్యయములును నిట్లే ప్రత్యేకముగ సంపూర్ణ వాక్యార్థములను దెలుపఁగలవు. 'చదువు' అని ఆజ్ఞాపించినప్పుడు చదివినది వినఁబడకుండినచో 'గట్టిగా' అనియందుము. అప్పుడది, (నీవు) గట్టిగా (చదువుము) అనుసంపూర్ణ వాక్యార్థమును గలిగి వాక్యమే యగుచున్నది.

కర్తృ, కర్మ, క్రియాపదములలో నన్నియుఁగాని, కొన్నిగాని స్పష్టపడి యభిప్రాయము సంపూర్ణమును స్పష్టము నైనచో వాక్యమనుసంజ్ఞను బొందుచున్నది. "పరస్పరసంబంధముగల పదముల సముదాయము వాక్యము" అని నిర్వచించుట తప్పు "నేను నిన్న నీలో రహస్యముగా చెప్పినమాట" అనునప్పుడందలి పదములన్నియుఁ బరస్పరసంబంధము కలిగియేయున్నవి, కాని ఆపదసముదాయము వాక్యము కానేరదు. అట్టిపదము లెన్నికూడినను నభిప్రాయము సంపూర్ణము కాకపోవుటచే వానికి వాక్యత్వము సిద్ధింపదు. "కర్త్రాదులతోఁ గూడిన క్రియాపదము వాక్య" మనుటయు సరికాదు. కర్త్రాదులు లేకున్నను క్రియాపదమునకు వాక్యత్వము సిద్ధించుననియు, క్రియాపదము లేకున్నను కర్త్రాదులకే వాక్యత్వము కలుగుననియు ఇంతకుముందు స్పష్టము చేయఁబడినది. ఆయాపదములు లోపించినను,వ్యక్తవాక్యమందవి యంతర్భూతములై యుండుటచే వాని నధ్యాహారము చేసికొనవలయునని యనవచ్చును. కాని, యా పదములు వ్యక్తములు కాకపోవుటచే నవి వాక్యమున నంతర్భాగములుగ గణింపఁబనిలేదు. అవి వ్యక్తము కానంతవఱకును వాక్యనిర్వచనమున వానితో మనకుఁ బనిలేదు.

వాక్యములు సంపూర్ణవాక్యము లనియు నసంపూర్ణవాక్యము లనియుఁ గొందఱు భేదమును గల్పించుచుందురు. ఇది సరికాదు. అభిప్రాయము సంపూర్ణమైననే వాక్యమగుచున్నది. కావున సంపూర్ణవాక్యమనుట పునరుక్తి

యగును; అసంపూర్ణమైనది వాక్యమనుట యసంబద్ధమగును. ఇట్లే, తెనుఁగున వాక్యములు సామాన్యవాక్యములు, సంశ్లిష్టవాక్యములు, మహావాక్యములు నని మూఁడుభేదములను గల్పించుటయు సరికాదు. వాక్యమునందు సంపూర్ణ క్రియాభావ మెక్కటేయుండును. సామాన్యాది మూఁడుభేదములును నింగ్లీషు మర్యాద ననుసరించినను నీవిషయమున నాంధ్రమునకును దానికిని సామ్యము లేదు. ఇంగ్లీషున 'క్లాజ్' (clause) అనుదానిలో నర్థమసమగ్రముగా నున్నను నందొకకర్తయు సంపూర్ణక్రియయుఁ దప్పకయుండును. తెనుఁగున నట్టి సంశ్లిష్ట (complex) వాక్యము లుండవు. ఇంగ్లీషునందలి 'కాంపౌండ్ సెంటెన్సు' ననుసరించి తెనుఁగున మహావాక్యమును దుండునని చెప్పఁగూడదు. ఇంగ్లీషున ఒక సముచ్చయముచేఁ గలుపఁబడిన ప్రత్యేకవాక్యములకు కాంపౌండ్ సెంటె న్సనిపేరు. తెనుఁగున 'మఱియు' మొదలగు సముచ్చయార్థకావ్యయములచే రెండు ప్రత్యేకవాక్యములను గలుపుట సంప్రదాయముకాదు. ఇంగ్లీషునఁ గూడ సామాన్య, సంశ్లిష్ట, మహావాక్యము లను విభాగము వైయాకరణ కృతముగాని, సహజముకాదు. వాక్యమే భాషకు మూలాంశము. అట్టి వాక్యమును భాషాభాగములుగ విభజించుట గూడ వైయాకరణులు చేయు నట్టిపనియే. వారి విభజనము సరికావచ్చును; కాకపోవచ్చును. కాని, యట్లు చేయుట యస్వాభావికము; కృత్రిమము. జనులు తమవ్యవహారమున నెన్నడు నట్లు చేయరు. అట్టివిభజనముతో వారికి పనిలేదు. వస్తువుల లేక భావముల పరస్పరసంబంధము, వానికి మనుష్యులతోఁ గల సంబంధము, ఇవియే భాషకు ముఖ్యములు. ఇట్టి సంబంధములతోడనే యభిప్రాయములును వానిని బహి రంగముచేయు ధ్వనిరూపకవాక్యములును వ్యక్తమగుచుండును. అట్టిసంబంధ ములను విడిచి పదములును బ్రత్యయములును బ్రత్యేకముగ నిలువఁజాలవు.

కాని, వైయాకరణులు శాస్త్రసౌకర్యముకొఱకు వాక్యములను కొన్ని యంశములుగ విభజింతురు. ఆ యంశములు నామపదములనియు, విశేషణము లనియు, క్రియాపదములనియు, అవ్యయములనియు నాలుగువర్గములుగ విభ జింపఁబడును. ఈ వర్గములలోని శబ్దములన్నియు ప్రాతిపదిక ప్రత్యయములుగ విభజింపఁబడును. నిఘంటువులలో నామపదముల ప్రథమైకవచనరూపము లును, క్రియాపదముల ధాతురూపములును, అవ్యయములును, విశేషణముల రూపములును జేరును. ఆయాపదముల సంబంధములు వ్యాకరణములలో వివరింపఁబడును. ఆయాభాషాభాగములన్నియు ధాతువులనుండి యేర్పడునని వైయాకరణులమతము. ఈ మతము ప్రకారము ప్రతిభాషకును దొలుతఁ గొన్ని మూలధాతువు లుండెను. ఆధాతువులకుఁ బ్రత్యయములు చేరుచు శబ్దములయ్యెను. ఆశబ్దములకూడికవలన వాక్యము లేర్పడెను. ఇట్లు చెప్పుటయే

యనాదివైయాకరణ సంప్రదాయమగుటచే నావిధానమునే యనుసరించి, ధాతువులనుండి శబ్దములు కలిగినవనియు, ధాతువులకును శబ్దములకును ప్రత్యేకస్థితి గలదనియు నంగీకరించి, నిఘంటువులలోనికెక్కిన పదజాలమును గూర్చి విచారింతము.

తెనుఁగునందలి పదముల సంఖ్యను నిర్ణయించునందర్భమునఁ గొన్ని ముఖ్యాంశములను గమనింపవలసియున్నది. (1) ఒకధాతువునుండి యుద్భవిల్లిన పదములన్నిటి నొక్కపదముగ గ్రహింపవలెనా? లేక వానిని ప్రత్యేకపదములుగ గ్రహింపవలెనా? ఉదాహరణమునకు కృష్ధాతువునుండి పుట్టిన కృషి, కృషికుఁడు, కర్షకుఁడు, కర్షణము, మొదలగు పదములను ప్రత్యేకపదములుగఁ బరిగణింపవలెనా? కూడదా?

(2) ఒకధాతువునకు రూపాంతరము లున్నప్పుడు అట్టి రూపాంతరములను ప్రత్యేకపదములుగఁ బరిగణింపవలెనా? కూడదా? ఉదా. అగు, అవు, తగు, తవు; మొదలయినవి.

(3) పదములకు రూపాంతరము లున్నప్పుడు అట్టి రూపాంతరములు ప్రత్యేకపదములగునా, కావా? ఉదా. ఏతము, ఏతాము; ఇనుకు, ఇంకు; ఉతుకు, ఉదుకు; ఏను, నేను మొదలయినవి.

(4) ధాతువులనుండి యుత్పత్తియగు క్రియారూపములు ప్రత్యేకపదములగునా, కావా? ఉదా. అగు, అగుఁగాక, అగుఁబొమ్ము, కావుత, కాక, కాని మొదలయినవి.

(5) నామపదముల ప్రథమైకవచనేతర విభక్తిరూపములు ప్రత్యేకపదము లగునా? నేను, మేము, నన్ను, మమ్ము, నాతో, మాతో, మొదలైనవి.

(6) రెండు ప్రత్యేకపదములు చేరి సమాసముగా నేర్పడిన పదమును ప్రత్యేకపదముగఁ బరిగణింపవలెనా? ఉదా. అంకపొంకములు, అంకనన్నె, ఆఁడుపడుచు, పడకటిల్లు మొదలయినవి.

(7) ఒక్క పదమునకే యనేకార్థము లున్నప్పుడు వాని నొక్కొక్కయర్థమునఁ ప్రత్యేకపదముగఁ బరిగణింపవలెనా, యక్కఱలేదా? కాని, మాటు, పాట, కోట మొదలయినవి.

(8) సంస్కృతమునందును తెనుఁగునందును పదమొక్కటియై యర్థములు వేఱయినప్పుడు దానిని ప్రత్యేకపదములుగఁ బరిగణింపవలెనా, కూడదా? శబ్దరత్నాకరమున నుభయములుగ నిరూపింపఁబడిన పదములన్నియు నిట్టివి.

(9) ధాతువుల సకర్మకాకర్మక రూపములును, స్వార్థక ప్రేరణ కర్మణ్యర్థక రూపములును ప్రత్యేకము లగునా, కావా? ఉదా. అగు, కావించు; పడు, పఱుచు; ఓడు, ఓడించు; కలియు, కలుపు మొదలయినవి.

(10) ధాతువుతోఁ గాని, నామముతోఁ గాని సహాయకక్రియ చేరి యేర్పడిన ధాతువులు ప్రత్యేకములా, కావా? ఉదా. కొనియాడు, అడిచిపడు, తిట్టుకొను, అనువుపడు మొదలయినవి.

ఇట్టి ప్రశ్నలకు వివిధములగు సమాధానము లీయవచ్చును. కాని; సంస్కృతమునందును నితర దేశభాషలయందును గల నిఘంటువులలో నీ విషయమున నొకసామాన్యవిధాన మనుసరింపఁబడియుండలేదు. కావున నా యా భాషలయందలి పదములసంఖ్య యించుమించుగ నింతయై యుండవచ్చునని నిర్ణయించుటకు వీలులేకున్నది.

ఒకభాషయందలి పదముల సంఖ్యను నిర్ణయించుటలో మఱికొన్ని చిక్కులున్నవి. ఆ భాషకు సంబంధించిన నిఘంటువు లెంత పెద్దవయినను నందా భాషయందలి శబ్దములన్నియు నున్నవని చెప్పవీలులేదు. సాధారణముగ గ్రంథస్థములైనపదములే నిఘంటువులందు చేరుచుండును. కేవలవ్యవహారగతములైన కొన్నిపదములును నందు చేరవచ్చును. కాని, యన్ని గ్రంథములందలి యన్నిపదములును, వ్యవహారమునందలి యన్నిపదములును నిఘంటువులందు చేరవు. మాండలికభేదములనుబట్టియు, వృత్తులభేదమునుబట్టియు సంఘమునందు నెలకొనియున్న శబ్దజాలము చాలకొంచెమే నిఘంటువుల కెక్కును. కావున నిఘంటువులందున్న పదజాలముకంటె సుమారుపదింతలయినను నాభాషయందలి పదసంఖ్య యుండుననుకొనుట యత్యుక్తి కానేరదు. కాని, సంఘమునందు జీర్ణింపని యనేకపదములుగూడ నిఘంటువుల కెక్కుట గలదు. అట్టిపదములు సాధారణముగ శాస్త్రములకును కళలకును సంబంధించినవై యుండును. అవి దేశ్యపదములైనచో సరియే; లేకున్న, వాని నాంధ్రపదములుగఁ బరిగణించుట చింత్యము. తెనుఁగునఁ జేరిన తత్సమపదములలో ననేకము లిట్టివి. ఇవిగాక గ్రంథకర్తలచ్చతెనుఁగులను పేర క్రొత్తగ సృష్టిచేసిన కృతకశబ్దము లనేకములు నిఘంటువులలోఁ జేరుచుండును. ఇట్టివి దేశభాషాప్రవాహమునఁ బడినచో సరియే; లేకున్న, వానిని భాషాపదసంఖ్యయందు చేర్పవచ్చునా యనువిషయము విచారణీయము. ఇవిగాక, ఒకానొక కాలమందు భాషయందుండి వానికి సంబంధించిన వస్తువులు లోపించుటచే తాములోపించినట్టి పదము లనేకములు నిఘంటువులందు నిలుచును. ఆ పదములొకప్పుడు క్రొత్తయర్థములనుగాని విశేషార్థములనుగాని సంపాదించుకొని నిత్యవ్యవహారమున నిలిచియుండును. అట్లుగాక ప్రాచీన వ్యవహార

మున మాత్రమే నిలిచిపోయినట్టి పదములను నిఘంటువులందు చేర్పదగునా యను విషయమును గూడ విచారింపదగును.

శబ్దజాలము రెండువిధములుగ నుండును. ఒకటివ్యక్తులకును, సంఘము నందలి చిన్నచిన్నగుంపులకును సంబంధించినది ; రెండవది సంఘమున కంతటికిని సంబంధించినది. వ్యక్తికి సంబంధించిన శబ్దజాలము ఇతరవ్యక్తుల శబ్దజాలముకంటెఁ గొన్నివిషయములలో భిన్నముగనుండును ; సంఘమంతటికిని సంబంధించినదానికంటె నది యింకను భిన్నముగ నుండును. కాని, వ్యక్తి సంఘమునం దొకయంశముగ నుండి యొకవిధముగ సంఘమునకుఁ బ్రతినిధిగ నుండుటచేత ననేకవిషయములం దాతనికిని సంఘమునకును శబ్దజాలము సామాన్యముగనే యుండును. కాని, కొందఱ కొకరీతిశబ్దజాలము పట్టుపడును; మఱికొందఱికి మఱియొక రీతి శబ్దములు పట్టుపడును. ఈ భేద మాయా వ్యక్తులు చిన్నప్పటినుండియుఁ దిరుగుచుండిన సంఘముభాష ననుసరించియుండును. గ్రంథకర్తల విషయమున వా రుపయోగించు శబ్దజాలము చాలవఱకుఁ దమకు సహజమైనదైనను గొంతవఱకు వారి సంస్కారమును బట్టియు, రుచిని బట్టియు నేర్పడుచుండును. ఒక గ్రంథమును సూక్ష్మముగఁ జదివి యా గ్రంథకర్త యే ప్రదేశపువాఁడో, యేకాలపువాఁడో కూడఁ గొంచె మెచ్చుతక్కువగఁ జెప్పఁగలుగుదుము.

శిశువు తనచుట్టుపట్ల నుండు వారిమాటలలోఁ గొంతభాగమునే తా నవ్యక్తముగఁ బల్కుటకుఁ బ్రయత్నించును. అందు కొన్నిటి నాతఁ డుచ్చరింప నేర్చికొనును. కొన్నియతని మెదడునందు మాత్రము ముద్రితములై యకస్మాత్తుగ నాతని జీవితమున నెప్పుడో ధ్వనిరూపమున వ్యక్తము కావచ్చును. శిశువు పెరిఁగిన కొలఁదియు నింక నెక్కుడు పదముల సేకరించుచుండును. ఈ పదజాల మతనియనుభవములోనికి వచ్చినవస్తువులకు సంబంధించినదియు, తనతో మాట్లాడు వారిమాటల ననుకరించునట్టిదియునై యుండును. ఇట్లాతఁడు నిత్యమును నెక్కుడు పదములను సేకరించుచునేయుండి, వానిలోఁగొన్నిటిఁ దన నిత్యవ్యవహారమున నుపయోగించియు, దానుపయోగింపని వానిలోఁగొన్నిటి నితరులుమాట్లాడు నప్పుడును బుస్తకములందును బోల్చికొనుచును నుండును. తన చిన్నయావరణమును విడిచి తన చిన్న సంఘముకంటె విశాలమగు సంఘముతోఁ గలిసి, తన మిత్రవర్గమును, శత్రువర్గమును, పరిచితవర్గము నెక్కువ చేసికొనుచు నాతఁడు తనశబ్దజాలము నెక్కువచేసికొనుచునే యుండును. ఇది యిట్లుండ నాతఁడు చిన్నతనమున నేర్చికొనినమాటలు కొన్ని సంఘమునుబట్టి మఱింతస్పష్టము లగుచుండును. కొన్నిజాఱిపోవుచుండును. తుదకువానిలోఁ గొన్నిటి నాతఁడు మఱచిపోవుటయు సంభవించును. అందుచేత ప్రతిమను

జని పదజాలమును స్థిరముకాక వృద్ధిక్షయములఁ బొందుచు మార్పుఁజెందుచునేయుండును. వ్యక్తివిషయముననెట్లో పదముల వృద్ధిక్షయము లాతని జాతివిషయమునను నట్లేకలుగును. భాషనిత్యమయినది; దానికి వృద్ధిక్షయములు లేవు, అనువాదమును గలదు. కాని, యానిత్యత్వము ప్రవాహరూపత్వమున సిద్ధించినది కాని భాష మొదటినుండియు నిలుకడగ నట్లే నిలిచియుండుటచేతఁ గలిగినది కాదు.

భాషలోని పదములకు ధాతువులు మూలము లనువాదము సరియైనది కాదనియు, * ధాతువులనునవి వైయాకరణకల్పితములనియును, ఒకభాషలోని పదములకు ధాతువులను వివరించుపట్ల వైయాకరణు లితరభాషా పరిజ్ఞానము లేకపోవుటచే నా ధాతువుల యథార్థస్వరూపమును నిరూపించుటకు తబ్బిబ్బులు పడుచుందురనియు, అట్లుధాతువుల నేర్పఱుచుటకు తామవలంబించిన మూలసిద్ధాంతము దోషస్పృష్టమైనచో నా భాషయొక్కయు దానితోసంబంధించిన భాషలయొక్కయు సంబంధములు మఱుఁగుపడుననియు, ద్రావిడ ధాతువులను నిర్ణయించుటయందు కాల్డువెల్లును నతని యనుయాయులును ననుసరించినమార్గ మట్టిదోషమునకు లోనగుటచేత ద్రావిడభాషల తత్త్వమునుగూర్చి దురభిప్రాయములు గలుగుటకుఁ దావేర్పడెననియు మఱియొకచోట వివరింపఁబడినది. ధాతువులు భాషకుమూల మనువారిలో కొందఱు ప్రతిభాషకును ఆదియందే కొన్ని ధాతువు లుండెననియు, వానినిమించి క్రొత్త ధాతువులు సృష్టింపఁబడవనియు, క్రొత్తపదముల సృష్టియనఁగా ఆదియందుండిన మూలధాతువులనుండి ప్రత్యయాదుల సంయోజనమువలనఁ గలుగు సృష్టియే యనియుఁజెప్పుదురు. సాధారణముగ క్రొత్తదేశ్యపదము లీరీతిగనే కలుగుచుండుననుటలోఁ జాలసత్యము కలదు. కాని, యొకప్పుడు భాషలోనుండు ధాతువులకు సంబంధించిన పదములును బుట్టుచుండుట గలదు. ఇట్టిపదములు సాధారణముగఁ జిన్నపిల్లల భాషలో ననేకములుగ నుప్ప

---

* విట్నీ 'ధాతువులనుండి భాష లుత్పన్నములైనవి' అను వాదమునకుఁ జూపినయుపపత్తులను గూర్చి, యెస్పర్సను ఇట్లు చెప్పుచున్నాఁడు. "Even granted that these three arguments given at different times, each of them in turn as the sole argument, must be taken as supplementing each other, the three - legged stool on which the root theory is thus made to sit is a very shaky one, for none of the three legs is very solid, as we shall soon have occasion to see." Jesperson : Language, its development, nature and origin, p. 368.

తెల్లుచుండును. ఈ సృష్టిబాలబాలికల మూఁడవయేఁటనుండి పండ్రెండవయేఁటి వఱకును గలుగుచుండును. మూఁడేండ్లనుండి సుమా రాఱేండ్లవఱకు వయస్సు గల పిల్లలు ఆటలయందును, తా మేకాంతముగ నున్నప్పుడును నిట్టిమాటలను గల్పించుచుందురు. కోపమువచ్చినప్పుడును నత్యుల్లాసముగ నున్నప్పుడును సాధారణముగ నిట్టి క్రొత్తపదములు వారినోటినుండి వెలువడుచుండును. ఈ సృష్టికి అనుప్రాసప్రియత్వము, బాలునియభిప్రాయమున నర్థము ననుసరించిన ధ్వని, మాటలలోని వర్ణములను తారుమారుచేయుట, అనునవి ముఖ్యకారణములుగ నుండును. ఒకప్పుడు పూర్వమందున్న పదములకు కొంతమార్పు కలిగి క్రొత్తయర్థములు కలుగుచుండును. ఉదాహరణముగ నా పిల్లలు తమలో దాము క్రొత్తగఁ గల్పించుకొనిన కొన్ని పదములను పొందుపఱుచుచున్నాను.

కృ—ఆడుపిల్ల; ఆమె తక్కిన పిల్లలవలెఁగాక వయస్సునకు తగినంత పొడవరి కాదు. వయస్సు అయిదేండ్లు. ఆమెకును ఆమె యక్కకును (వయస్సు ఎనిమిదేండ్లు) పోట్లాటపడి, అక్క కృ-ని "పొట్టిదానా!" అనునర్థమున "టింపి" అనిపిలిచినది. ఈ మాట తెనుఁగున లేదు. ఆ పిల్ల దానినెట్లు కల్పింపఁగలిగినది? "పొట్టి" అనుమాటను తిరుగ వేసినచో? అట్లయినచో "పొట్టి" అనుపదము 'టిపొ' అని కాని, 'టిప్పొ' అని కాని కావలెను. తెనుఁగుపలుకుబడిలో 'ఒ'కారాంతపదములు లేవు కావున అది 'టిప్ప' అగును; ఆ పదము 'వక్ర, వక్క, వంక; బుగ్గ, బుంగ' మొదలగు పదములయందలి మార్పువలె 'టింప' అయినది; స్త్రీవాచకము, నిందార్థము, అను కారణములవలన ఇ అను తద్ధితప్రత్యయముచేరి 'టింపి' అయినది. లేదా, బాలికయభిప్రాయము చొప్పున ధ్వనియర్థము ననుసరించి యుండవలెను. ఈ పేర తన్ను పిలిచినప్పుడు కృ—ఉడుకుకొనుట చేత నామె నేడ్పింపఁదలఁచినప్పుడింటివారందఱు నామె నట్లే పిలుచుచు వచ్చిరి. కృ—ఊరకొనలేదు. తనతమ్ముఁడు తన్నట్లు పిలిచినప్పుడు వానికి 'టింపడు' అనుపేరు కల్పించినది. "టింపి" అనుపదమునకుఁ దనవిషయమున "పొట్టిబాలిక" అనునర్థము మా కుటుంబమున రూఢమైనది. కావున తాను నాయర్థము నంగీకరించి కృ—దానినుండి మహద్వాచకమును కల్పించినది. పదసృష్టి యింతటితో నిలువలేదు. తనయన్న తన్ను 'టింపి' యన్నప్పుడు వానిని 'లిప్పి' అని పిలిచినది. ఈపేరు పెట్టవలెనని యామె కెట్లు తోఁచినది? ఆమె 'అప్పి, లిప్పి, కొప్పి, సిప్పి' అని మఱియొకసారి యనుచున్నప్పుడా పదము వ్యుత్పత్తి గోచరించినది. ఆమె యన్నను మేము 'తండ్రి' యను వాత్సల్యార్థమున 'అప్ప' యని పిలుచుచుంటిమి. వానికి నామకరణమునాఁడు పెట్టినపేరు మఱుఁగుపడి 'అప్ప' అను పేరే కుదురుకొన్నది. మాకుటుంబమువారికే కాక మా పరిచితులకందఱకు వాఁడు 'అప్ప' అయినాఁడు. కృ—కు కూడ వాఁడు

'అప్ప' కాని, యిప్పుడు తన్ను 'టింపి' యనుటచేత—ఇప్రత్యయము వానిపేరికిని తగులుకొని 'అప్పి' అయినాఁడు. అర్థములేని యనుప్రాసము కలిగి 'అప్పి, లిప్పి, కొప్పి, సిప్పి' అను క్రొత్తపదములు సృష్టియైనవి. వీనిలో 'లిప్పి' యనుపదమునకు మావాఁడు గుఱియైనాఁడు. వానిమీఁద తక్కినపిల్లలకు కోపము వచ్చినయెడల వాఁడు 'లిప్పి'యేకాక, 'లిప్పిగాడు' కూడనగును. 'లిప్పి' అనుపదము స్త్రీవాచకమను నభిప్రాయముచేతఁ గాఁబోలు మహత్త్వబోధకమగు - కాడు ప్రత్యయము చేరినది. ఆ పదమున కర్థమేమోయింతవఱకును నిర్ణయముకాలేదు. 'పిల్లలనేడ్పించువాడు, మొద్దువాఁడు, దుండగీఁడు' అనువానిలో నేదోయొక యవ్యక్తార్థమున నది మాకుటుంబమున నుపయోగింపఁబడుచున్నది. - ఇప్రత్యయము స్త్రీప్రత్యయముగ నీ నిందార్థముననే 'లొడికి' 'గొలికి' యనుమాకుటుంబమున నేర్పడిన మఱిరెండు పదములలో వెలసినది. 'లొడికి' యనఁగా లొడలొడ మని యెడతెగకుండ మాట్లాడు స్వభావము గలస్త్రీయానియు, 'గొలికి' యనఁగా తన కోరిక చెల్లువఱకును విడవకుండ నడుగుచుండు స్వభావముగల స్త్రీయనియు నర్థము లీపదములకుఁ గుదురుకొన్నవి. వీనిలో 'లొడికి' అను క్రొత్త పదము తెనుఁగులో నెలకొని శబ్దరత్నాకరమున కెక్కిన 'లొటలొట, లొడలొడ' అను ధ్వన్యనుకరణ శబ్దములకు సంబంధించినది. 'గొలికి' పదఃబు శబ్దరత్నాకరమున కెక్కకున్నను వ్యవహారమున సర్వత్రయున్న మిక్కిలి యుపయోగకరమగు 'గొలుకు' ధాతువునుండియేర్పడినది. ఈపదము లాబాలబాలికలకు వ్యాకరణ జ్ఞానముండి యిదిధాతువు, ఇదిప్రత్యయము, అని తెలిసి యుండుటవలన నేర్పడినవి కావు; సహజముగ వారినుండి యుత్పత్తిల్లినవి. ఇట్టిపదసృష్టి ప్రతి కుటుంబమునందును పిల్లలభాషలో గుఱుతుంచి వినినయెడల కలుగుచునే యున్నదని గోచరింపకపోదు. ఈసృష్టి పిల్లలు మాత్రము గుత్తగొనినది కాదు. అన్ని వయస్సులకుఁ జెందిన వారును అందు ముఖ్యముగ స్త్రీలును, ప్రతిభావంతులగు కవులును నిట్టి క్రొత్తపదములను గల్పించుచునేయున్నారు. కాని, యిట్టిపదములలో నెన్ని భాషయందు నిలుచునను విషయమును నిర్ణయించుట కష్టము. భాషలో స్థిరముగ నెలకొన్న యనేకపదము లీపద్ధతుల ననుసరించి యేర్పడినవే. ఆంధ్రసంఘమున కల్పితములైన యనేకపదము లచిరకాలముననే యంతరించి యుండును. కాని, యట్టివానిలోఁ గొన్నియైనను సంఘము వాడుకయందు వ్యాపించుటకు సందేహములేదు-మాపిల్లలు పరస్పరము కల్పించికొనిన పై పదములలో టింపి. గొలికి, లొడికి, యనుపదములు మాబంధువుల యిండ్లయందంతటనేకాక, మాకుంటుంబముతో దగ్గఱ పరిచయముగల కొన్ని యితరకుటుంబములందును వ్యాపించినవి. అవియింకను గొంతవఱకు వ్యా

పించి యేకవికైనను నచ్చినయెడల మున్ముందు ప్రకటింపఁబోవు నొక బృహన్నిఘంటువులోని కెక్కఁగపోవు.

కాని, క్రొత్తశబ్దములసృష్టి సాధారణముగ పూర్వము భాషయందున్న పదములకు సమాసములను గల్పించుటవలనను నేర్పడుచున్నది. అట్టిసమాసములు బహువ్రీహులయినప్పుడు క్రొత్తయర్థములను బొందుచు, క్రొత్తవస్తువులకును, క్రొత్తభావములకును గుఱుతులగుచుండును. కొంతకాలమున కా సమాసములందు వర్ణలోపాదులు గలిగి వాని సమాసత్వము మఱుఁగుపడుటయుఁ గలుగును. అ ట్లేర్పడినపదములు మఱలసమసించి మఱికొన్ని క్రొత్త శబ్దములకు మాతృకలగుచుండును. ఇట్లు మార్పుచెందినపదములకుఁ గొన్ని శతాబ్దములు గతించినపిదప వ్యుత్పత్తులను కనుగొనుట కష్టతరమే యగును.

ఈ రీతిగ పదములు కల్పితము లగుచున్నను వానిని సంఘమంగీకరించినఁ దప్ప నవిభాషయందు నిలువవు. సంఘము నిత్యవ్యవహారమున నవినెలకొనినఁ దప్ప నవి దేశ్యపదములు కాఁజాలవు. అట్లు ప్రవాహమునఁ బడిన పదములు (1) ఆభాష తనమాతృకనుండి విడఁబడిన నాఁటనుండియు వచ్చుచున్నపదములు (2) ఆ తరువాతికాలమున తనతో సంబంధించి నట్టికాని, సంబంధించ నట్టికాని యితరభాషలనుండిచేరి దేశభాషా సంప్రదాయానుసారముగఁ గొంతవఱకు మాత్రము, అనఁగా మాతృకా జ్ఞానము నింకను దలఁపింపఁ జేయునంత వఱకు, మార్పు చెందినపదములు (3) క్రొత్తగా భాషయందు చేరి సర్వజన వ్యవహారమునఁబడక, దేశ్యప్రత్యయములను మాత్రము గ్రహించి, మాతృకాస్వరూపమును గోల్పోవని పదములు, అని మూఁడు విధములుగనుండును. వీనిలో మొదటివర్గపు పదములకు దేశ్యములనియు, రెండవ వర్గము వానికిఁ దద్భవములనియు, మూఁడవ వర్గమువానికిఁ దత్సమములనియు వైయాకరణులు పేర్లనిచ్చియున్నారు. ఆంధ్రవ్యాకరణ సంప్రదాయము ననుసరించి తత్సమ శబ్దములు తెనుఁగున నేర్పడిన విధానమునుగూర్చి తొలుత విచారింతము.

తత్సమ ప్రకరణము.

తత్సమములనఁగా సంస్కృత సమములును ప్రాకృత సమములునని చెప్పుచుందురు. సంస్కృత శబ్దములును ప్రాకృతశబ్దములును నెట్టివికారము నొందక తెనుఁగు ప్రత్యయములను జేర్చికొని తెనుఁగువారి నిత్యవ్యవహారము నందును గావ్యరచయందును జొచ్చి తత్సమసంజ్ఞ నందుచున్నవి. ఈ విషయమునఁ గేవల సంస్కృత ప్రాకృత శబ్దములను మాత్ర మేల గ్రహింపవలెనో తెలియరాకున్నది. కేవలముఁ దెనుఁగులు కాని శబ్దము లితరభాషలనుండి

తెనుఁగునఁ జేరినవన్నియుఁ దత్సమములని చెప్పుటయే యుక్తమగును. అప్పు డన్యదేశ్యములును వికారమును బొందక తెనుఁగునఁ జేరునప్పుడు తత్సమములే యగును. వికారమును బొందినచోఁ దద్భవములగును. కాని, యాంధ్ర వైయాకరణసంప్రదాయము ననుసరించి సంస్కృత ప్రాకృత సమములనే తత్సమములని యీ ప్రకరణమున వ్యవహరింతము.

సంస్కృత సమములు.

సంస్కృతములోని యన్ని భాషాభాగములనుండియు శబ్దములు తెనుఁగునఁ జేరినవి. వానిని విశేష్యములు,విశేషణములు,సర్వనామములు, క్రియలు, అవ్యయములు నని వర్గీకరింపవచ్చును. వీనిలో సంస్కృతవిశేష్య విశేషణములు తెనుఁగునఁ జేరునప్పుడు కలుగు ప్రత్యయములును, నా ప్రత్యయములు చేరక పూర్వ మేర్పడు ప్రాతిపదికరూపములును మాత్రము తత్సమ ప్రకరణమున సాధారణముగ వర్ణింపఁ బడుచున్నవి. ఆ సంప్రదాయము ననుసరించి యిచట సంస్కృతవిశేష్య, విశేషణములు తెనుఁగునఁ జేరునపుడు కలుగు మార్పులుమాత్ర మీ ప్రకరణమున వివరింపఁ బడును. తక్కిన సంస్కృత పదములకు, దత్సమ రూపములను గూర్చి యాయాసందర్భములందు చర్చింపఁ బడును.

సంస్కృత శబ్దముల లింగమునుగూర్చి నుఱియొకచోట వివరింపఁబడి యున్నది. కాని, యా లింగపరిభాష యంతయుఁ దెనుఁగున తత్సమములకు వర్తింపదు. సంస్కృతమున లింగము చాలమట్టుకు శబ్దగతము; తెనుఁగుననది యర్థగతము. తెనుఁగుననది యర్థగత మెట్లయినదియు లింగప్రకరణమున వివరింపఁ బడినది. తెనుఁగున మానవులందలి పురుషులను దెలియఁజేయు శబ్దములన్నిటికిని మహత్తులను సంజ్ఞ యేర్పాటు చేయఁబడినది. సాధారణముగఁ దెనుఁగునందలి తత్సమ మహద్వాచకముల మూలములన్నియు సంస్కృతమున పుంలింగములై యుండును. కాని, సంస్కృత పుంలింగ శబ్దములన్నియు మహద్వాచకములు కావు. సంస్కృత పుంల్లింగ శబ్దములలో మహద్వాచకములు (రామ, హరి, విష్ణు, భాతృ,మొదలైన,వేకాక), స్త్రీ(దార), తిర్యక్ (సింహ, బిడాల వ్యాఘ్ర, సర్ప, కీట, మొదలయినవి), జడ (వృక్ష, ఘట, గిరి, మొదలయినవి) వాచకములును గలవు. మహద్వాచకములు కానివి యమహద్వాచకములు. వీనిలో స్త్రీ, తిర్య, గ్జడ వాచకశబ్దములు చేరియున్నవి. స్త్రీవాచకములమహద్వాచకములే యైనను వానికి మహతీవాచకములను ప్రత్యేకసంజ్ఞ గలదు. దార, కలత్ర, శబ్దములుతప్ప సంస్కృతమున, స్త్రీవాచక శబ్దములన్నియు స్త్రీలింగమునందే యుండును. కాని, స్త్రీలింగశబ్దములన్నియు స్త్రీ

వాచకములు కానేరవు. శాఖా, నిందా, మొదలగునవి స్త్రీలింగములయినను స్త్రీవాచకములు కావు. తిర్యగ్వాచకములకుఁగూడ మానవులకుఁగల స్త్రీపురుష భేదము వలెనే భేదమును గల్పింపవచ్చును. అప్పుడు మగతిర్యక్కులపేళ్లన్నియు పుంలింగములుగను, ఆఁడువాని పేళ్లన్నియు స్త్రీలింగములుగను నేర్పడును.

ఉదా: సింహః, సింహీ; వ్యాఘ్రః, వ్యాఘ్రీ; క్రోష్ట్రః, క్రోష్ట్రీ; వ్యాలః, వ్యాలీ; చక్రవాకః, చక్రవాకీః, అజః, అజా; మొదలయినవి. - కాని సాధారణముగ స్త్రీత్వవివక్ష లేనప్పుడు ఆఁడు, మగ, తిర్యక్కులన్నియు పుంలింగమునందే వాడఁబడుచుండును. జడవాచక శబ్దములకు మాత్ర మిట్టిలింగ మని చెప్పవీలులేదు. అవి యేలింగమునందైన నుండవచ్చును. ఉదా:అశ్మా (పుం.) శిలా, (స్త్రీ) దృషద్ (నపుం.) ; ఆహవః (పుం.) ఆజిః, (స్త్రీ), రణమ్ (నపుం.); వృక్షః (పుం.) శాఖా (స్త్రీ); ఫలమ్ (నపుం.) - మొదలయినవి. ఈ విషయము లింగప్రకరణమున విపులముగఁ జర్చింపఁ బడియున్నది.

సంస్కృతమున విశేషణములు విశేష్యముల లింగ, వచన, విభక్తులను బొందుచుండును. తెనుఁగున నవి తత్సమము లగునపుడు తత్సమ విశేష్యముల లింగ, వచనములను మాత్రము పొందును. ఇదియు బహుళముగనే కలుగును గాని, కలుగవలెనను నియమము లేదు.

I. (1) అకారాంత పుంలింగ శబ్దములు.

(అ) మహద్వాచకములు.

(1) అకారాంత పుంలింగశబ్దములు మహద్వాచకములుగూడ నైనచో వాని తుదియత్వమున కుత్వము గలిగి, ఆ యుత్వముపై డుజ్వ* ర్ణకము చేరుచుండును. ఉదా: రామః, రాముఁడు, రాముండు ; బాలః, బాలుఁడు, బాలుండు మొదలయినవి.

(2) కొన్నియెడల నుత్వము మాత్రము చేరును. డుజ్వర్ణకము చేరక పోవచ్చును. ఉదా: మూర్ఖః, మూర్ఖుఁడు, మూర్ఖు; దుష్టః, దుష్టుఁడు; దుష్టు; భ్రష్టః, భ్రష్టుఁడు, భ్రష్టు; నీచః, నీచుఁడు, నీచు ; గృహస్థః, గృహస్థుఁడు, గృహస్థు ; చార్వాకః చార్వాకుఁడు, చార్వాకు మొదలయినవి.-నన్నయభట్టః, నన్నయభట్టు; భట్టః, భట్టు - మొదలగువానిపై డుజ్వర్ణకము రాదనియే తోఁచుచున్నది. వ్యవహారమునఁగేవల ముత్వముచేరిన రూపములు సాధారణముగసంజ్ఞావాచకములందు వినఁబడుచున్నవి. ఉదా: రామదాసు,హనుమంతు,

---

* 'డుజ్' అనఁగా బిందుపూర్వక డువర్ణమని నిన్నయసూర్యాదులు సంకేతించిరి. ఈ సంకేతము ప్రకారము ఙ-కారమిత్తుగాఁ గలవర్ణముల పూర్వమందు బిందువు చేరునని తెలియవలెను.

శ్రీనివాసు మొదలయినవి. నేఁటి సంజ్ఞావాచకపదములందు డుజ్వర్ణకము సాధారణముగ వినఁబడకున్నది. నేఁటి పురుషులను రామదాసుఁడు, హనుమంతుఁడు మొదలగురీతిగఁ బిలుచుటలేదు. అట్లుపిలుచుట గౌరవలోపముగ నొకప్పుడు తలంపఁబడుటయుఁ గలదు. కొంద అతివినయసూచకముగ డుజ్వర్ణకముతోఁ దమ్ముఁ బిలుచుకొనుచుండుట క్రొత్తగ బయలుదేరినది. ఇతరులు తమ్మట్లు పిలువఁ జూచినచో నా వినయపరు లేమనుకొందురో తెలియదు. పూర్వకాలమునందు మహద్వాచకములగు సంజ్ఞాపదములపై డుజ్వర్ణకము చేరుట యరుదనియే చెప్పవలెను. ఆపదములు తత్సమము లగునపుడు ఆర్య, ఆచార్య, దీక్షితాది పదములఁ జేర్చియు, నాచ్ఛికములగునపుడు అప్ప, అయ్య అన్న, మొదలగు పదములఁ జేర్చియు వాడుచుండిరి. పూర్వకాలమున డుజ్వర్ణకము చేర్చినను గౌరవహీనమను నూహమాత్రము లేదనియే చెప్పవచ్చును.

[అకారాంత పుంలింగ శబ్దములపై నుత్వముచేరి ప్రథమైకవచనరూపమగుట ప్రాకృత సంప్రదాయము. అపభ్రంశాది ప్రాకృతములందును, నేఁటి కొన్ని యార్యభాషలందును నట్లే ప్రథమైకవచనరూపము కలుగును. ఉదా: రామః, మహారాష్ట్రీ, రామో; అపభ్రంశము-రాము - మొదలైనవి. ఈ ఉకారాంత రూపములే తొలుతఁ గొన్ని మండలములందు ప్రథమైకవచన రూపములుగ నుండియుండును. అన్నంతరూపముల సామ్యమునుబట్టి (అనఁగా 'అశ్వత్థామన్' మున్నగు శబ్దముల సామ్యమునుబట్టి) రామన్, భీమన్, మున్నగు రూపములు కొన్ని మండలములం దేర్పడి రామండు, భీమండు, మున్నగు తత్సమశబ్దము లేర్పడియుండును. ఈ విషయము విభక్తి ప్రకరణమున మఱలఁ జర్చింపఁబడును.]

(3) కొన్నియెడల నకారాంత పుంలింగ శబ్దములపై నుత్వము రాదు; డుజ్ఞు మాత్రము వచ్చును. ఉదా: దేవండు, సోమండు, గరుడండు, ఆర్యండు, మాధవండు, ఉపాధ్యాయండు, నాథండు, మొదలైనవి. చూ. 'పదునొకండవ శతాబ్దమునాఁటి తెనుఁగుభాష' అను శీర్షికక్రింద విభక్తిప్రకరణము.—వ్యవహారమున నిప్పటికి నిట్టివాడుక వినఁబడుచున్నది. ఉదా: నరసింహఁడు, మొదలైనవి.—ఒకప్పుడు వ్యవహారమున నిట్టిచోట్ల పదగత వర్ణలోపమును వినఁబడును. ఉదా: నారాయఁడు మొదలైనవి. ఇట్టివి క్రిష్టఁడు మొదలగు వానివలెఁ దద్భవము లనుకొనవచ్చును.

(4) ఒకప్పు డుత్వ డుజ్ఞులలో నొక్కటియుఁ జేరదు. ఉదా: తాతః, తాత; - వ్యవహారమునను నిట్లే యొకప్పుడు వినఁబడును. ఉదా: అతనిపేరు సత్యనారాయణ; మా నారాయణ అనంతపురములో ఉన్నాడు.

(5) వ్యవహారమున సాధారణముగ మహద్వాచకములగు సంజ్ఞాపదముల కుత్వ డుజ్ఞులు చేరవు; అప్ప, అయ్య, అన్న, అను పదములు పదాంతాకారముమీఁదనే చేరును. అట్టియెడల సత్వసంధి నిత్యముగా నగును. ఉదా: రామప్ప, రామయ్య, రామన్న మొదలైనవి. కొన్ని సంజ్ఞావాచక పదములపై 'అన్న' అనునది చేరదు: నారాయణన్న, జగన్నాథన్న మొదలగు పేళ్లు వ్యవహారమున లేవు. రావు, రాజు మొదలగు పదములును సంజ్ఞావాచక పదములపై వ్యవహారమున వినఁబడుచున్నవి. ఉదా: నారాయణరావు, జగన్నాథరాజు మొదలైనవి. -రావు,-రెడ్డి,-శాస్త్రి మొదలగు పదములు సంజ్ఞావాచక పదములకుఁ జేరునప్పుడు పదాంతాకారమున కొకప్పుడు దీర్ఘము కలుగును. ఉదా: రామారావు, వీరభద్రారెడ్డి, భీమాశాస్త్రి మొదలైనవి.

(6) ఒకప్పుడు వ్యవహారమున సంజ్ఞావాచక పదములపై నిత్వము మాత్రము చేరును: నారాయణి మొదలైనవి.

(7) ఒకప్పుడు మహద్వాచకము లమహద్రూపములఁ దాల్చును. ఉదా: లక్ష్మీకాంతము, వెంకటరత్నము మొదలైనవి.

(8) రెడ్డి, సెట్టి మొదలగు పదము లకారాంత పుంలింగ మహద్వాచక శబ్దములపైఁ జేరునప్పుడును నిత్వము కలుగును. ఉదా: రామిరెడ్డి, భీమిసెట్టి మొదలైనవి.-'గాఁడు' ప్రత్యయము చేరునప్పుడు నిత్లే యగును. ఉదా: రామిగాఁడు మొదలైనవి.

(9) దూతాదుల కుత్వడుజ్ఞులు వైకల్పికముగఁ జేరును. ఉదా: దూత, దూతుఁడు; అసుర, అసురుఁడు; యోధ, యోధుఁడు; శుంఠ, శుంఠుఁడు మొదలైనవి. పై శబ్దము లమహద్వాచకములకు విశేషణము లగునపుడు వాని కుత్వడుజ్ఞులు రావు. ఉదా: "సింగంబుదూతయగు జంబుకము" మొదలైనవి. 'అసుర'యను తత్సమ రూపమునకు 'అసురలు' అను బహువచన రూపము కలుగదు; 'అసురుఁడు' అను పదము బహువచనరూపమగు 'అసురులు' అనునదియే నిలుచును. సుర శబ్దమునకు బహువచనమునందు మాత్రము తెనుఁగునఁ బ్రయోగము కలదు. అప్పుడది స్త్రీసమముగ నుండును. ఉదా: సురలు, సురలను, సురలకు మొదలైనవి. సమాసమున దాని కుత్వడుజ్ఞులు కలుగును. ఉదా: భూసురుఁడు, భూసురులు, మొదలైనవి.

(ఆ) మహతీవాచకములు.

'దార' శబ్దము తప్ప అకారాంత మహతీవాచక పుంలింగ శబ్దములు సంస్కృతమున లేవు. 'దార' శబ్దము తత్సమమగునపుడు ప్రథమైకవచనమున 'దార' యని నిలుచును. సంస్కృతమున దానికి బహువచనమున

మాత్రము ప్రయోగము కలదు: దారాః, దారాన్, మొదలైనవి. తెనుఁగున దారశబ్దమున కంతగఁ బ్రచారము లేదు.

(ఇ) మహతీతరామహద్వాచకములు.

అకారాంత పుంలింగములగు మహతీతరామహద్వాచక శబ్దములకు అకారాంత నపుంసకలింగ మహతీతరామహద్వాచకములకు వలెనే ప్రథమైకవచన రూపములు గలుగును. అనఁగా నవి పుంలింగశబ్దములైనను నపుంసకలింగశబ్దములుగనే పరిగణింపఁబడును.

(1) ఒకప్పుడు వానిపై ము వర్ణము మాత్రము చేరును. ఉదా. దర్పః, దర్పము; మోహః, మోహము; క్రోధః, క్రోధము; గర్వః, గర్వము; వృక్షః, వృక్షము; సింహః, సింహము; కీటః, కీటము; శరః, శరము; అంసః: అంసము; మొదలైనవి.

(2) ఒకప్పుడు కొన్ని యకారాంత పుంలింగ మహతీతరామహద్వాచక శబ్దములు ప్రథమైకవచనమున స్త్రీ సమములు మాత్రమగును. ఉదా: దర్భః, దర్భ; కుశః, కుశ; పనసః, పనస; కుండః, కుండ మొదలైనవి - 'కుశ' శబ్దమునకు 'నీరు' అర్థమగునపుడు 'కుశము' అను రూపము కలుగును. 'పనస' శబ్దము వైకృతము కావచ్చును.

అకారాంత పుంలింగములగు సంవత్సరముల పేళ్లన్నియుఁ దత్సమము లగునపుడు స్త్రీ సమములగును. ఉదా: ప్రభవ, విభవ, శుక్ల, ప్రమోదూత, ఆంగీరస, శ్రీముఖ, భావ, ఈశ్వర, బహుధాన్య, విక్రమ, తారణ, పార్థివ, వ్యయ, ఖర, నందన, విజయ, జయ, మన్మథ, ప్లవ, పరాభవ, ప్లవంగ, కీలక, సౌమ్య, సాధారణ, ప్రమాదీచ, ఆనంద, రాక్షస, నళ, పింగళ, క్రోధన, అక్షయ.

(3) ఒకప్పు డిట్టి శబ్దములకు ము - వర్ణముగాని, స్త్రీ సమత్వముగాని వైకల్పికముగఁ గలుగవచ్చును. ఉదా: అంశః, అంశ, అంశము; అలకః, అలక, అలకము; అక్షతః, అక్షత(లు), అక్షతము(లు); అపోహః, అపోహ, అపోహము; అపకర్షః, అపకర్ష, అపకర్షము; అవగ్రాహః, అవగ్రాహ, అవగ్రాహము; ఆభాసః, ఆభాస, ఆభాసము; రసాభాసః, రసాభాస, రసాభాసము; అర్థః, అర్థ, అర్థము; ఆదర్శః, ఆదర్శ, ఆదర్శము; కలహంసః, కలహంస, కలహంసము; కరుణః, కరుణ, కరుణము; కాసః, కాస, కాసము; కర్మధారయః, కర్మధారయ, కర్మధారయము; క్షోభః, క్షోభ, క్షోభము; గద్యః, గద్య, గద్యము; ఘాతః, ఘాత, ఘాతము; ఘోషః, ఘోష, ఘోషము; తత్పురుషః, తత్పురుష, తత్పురుషము; తరంగః, తరంగ, తరంగము; దిగ్భ్రమః, దిగ్భ్రమ,

దిగ్భ్రమము; నిష్కర్షః, నిష్కర్ష, నిష్కర్షము; పరామర్శః, పరామర్శ, పరామర్శము; పరిశ్రమః, పరిశ్రమ, పరిశ్రమము; పురుషః (ప్రథమాది -), పురుష, పురుషము; భ్రమః, భ్రమ, భ్రమము; ప్రశ్నః, ప్రశ్న, ప్రశ్నము; ప్రయాగః, ప్రయాగ, ప్రయాగము; ప్రాసః (ఛందస్సున), ప్రాస, ప్రాసము; అనుప్రాసః, అనుప్రాస, అనుప్రాసము; బోధః, బోధ, బోధము; సర్గః, సర్గ, సర్గము; ఉపసర్గః, ఉపసర్గ, ఉపసర్గము; విసర్గః, విసర్గ, విసర్గము; విమర్శః, విమర్శ, విమర్శము; మధ్యః, మధ్య, మధ్యము, వధః, వధ, వధము ; వేగః, వేగ, వేగము; మాంజిష్ఠః, మాంజిష్ఠ, మాంజిష్ఠము; శ్వాసః, శ్వాస, శ్వాసము; హంసః, హంస, హంసము; యమధారః, యమధార, యమధారము; శోషః, శోష, శోషము.

(4) ఒకప్పుడు పదాంతాకారమున కుత్వముకూడఁ గలుగును. ఉదా: వర్గః, వర్గ, వర్గు, వర్గము; భీభత్సః, భీభత్స, భీభత్సు, భీభత్సము; మొదలైనవి. 'వర్గు'పై వువర్ణముచేరి 'వర్గువు' అనికూడ నగును.

(5) ఒకప్పుడు ము వర్ణమును, ఉత్వమునుమాత్రము వైకల్పికముగ నగును. ఉదా : రూపః, రూపు, రూపము; మొదలైనవి.

(6) కొన్నియెడల నుత్వ వువర్ణములును, మువర్ణమును వైకల్పికముగ నగును. ఉదా : ధర్మః, ధర్మము, ధర్మువు; వర్గః, వర్గము, వర్గువు; భండారః, భండారము, భండారువు (భండారు అను రూపమును గలదు).

(7) కొన్నియెడల నుత్వ, వువర్ణములుమాత్రము వచ్చును : అపష్టః, అపష్టువు = కాలము ; ప్రతికూలము.

I (2) అకారాంత నపుంసకలింగశబ్దములు.

(అ) మహద్వాచకములు.

కొన్ని యకారాంత నపుంసకలింగశబ్దములకు మహద్విషయందమహద్వాచకములకు వలె మువర్ణమును, అకారాంత పుంలింగ మహద్వాచక శబ్దములకు వలె నుత్వడుజ్ఞులును గూడఁ గలుగును. ఉదా : మిత్రమ్, మిత్రము, మిత్రుఁడు; ప్రధానమ్, ప్రధానము, ప్రధానుఁడు; శరణమ్, శరణము, శరణుఁడు; పాత్రమ్, పాత్రము, పాత్రుఁడు; ఆస్పదమ్, ఆస్పదము, ఆస్పదుఁడు మొదలైనవి.-ప్రధాన శబ్దమునకు 'ప్రధాని' యనియు మహదర్థమున రూపము గలదు. అట్లే 'శరణ' శబ్దమునకు 'శరణు' అనియు రూపము గలుగును.

(ఆ) మహతీవాచకములు.

కలత్రశబ్దము తప్ప సంస్కృతమున మహత్యర్థ కాకారాంత నపుంసక లింగశబ్దములు లేవు. తక్కిన యమహద్వాచకములకు వలె 'కలత్ర' శబ్దమునకును ప్రథమైకవచనమున మువర్ణము చేరి 'కలత్రము' అను రూపమేర్పడును.

(ఇ) మహతీతరామహద్వాచకములు.

తెనుఁగు వైయాకరణులు స్త్రీ, తిర్య, గ్జడవాచకములకు మాత్రము మహత్సంజ్ఞను చెప్పియున్నారు. కాని, భావ, గుణ, కర్మాది వాచకపదములును నమహద్వాచకములనియే చెప్పవలెను. ఉదా : బహుత్వము, జ్ఞానము, కిల్బిషము, కల్మషము, హసనము, గీతము, ఔచిత్యము, కులము, స్థలము, శతము, సహస్రము మొదలయినవి.

(1) అకారాంత మహతీతరామహద్వాచక పదములు పుంలింగములైనను, నపుంసక లింగములైనను, తెనుఁగు వ్యవహారమున నపుంసకలింగములుగనే పరిగణింపఁ బడును. పుంలింగములు నమహద్వాచకము లయిన శబ్దములను గూర్చి పైని తెలుపఁబడినది.

(2) అకారాంత నపుంసక లింగములగు మహద్వాచకశబ్దములపై సాధారణముగ * ము-వర్ణము చేరును. ఉదా : జ్ఞానము, సహనము, పుష్పము, ఫలము, మూలము మొదలయినవి.

(3) కొన్నియెడల నపుంసకలింగాకారాంత మహతీతరామహద్వాచకములపై ముర్ణము వైకల్పికముగ లోపించును. ఉదా : అంతఃకరణ(ము); ఆకర్షణ(ము); అన్నప్రాశన(ము); అభిలాష(ము) (సమ్) అర్పణ(ము) ; ముద్రణ(ము) ; ఆవాహన(ము) ; విసర్జన(ము) ; అవలంబన(ము) ; ఆచ్ఛాదన(ము); ఆలంబన(ము); అవకర్షణ(ము); అవగాహన(ము) ; ఆవగణన(ము); అవధీరణ(ము) ; ఆదరణ(ము) ; ఆరోహణ(ము) ; అవరోహణ(ము) ; ఆరాధన(ము); ఆరోపణ(ము); ఆర్జన(ము); ఆలాపన(ము) ఆలోడన(ము) ; ఆవేదన(ము) ; ఆస్ఫోటన(ము) ; ఆస్వాదన(ము) ; ఇషణ(ము) ; ఉజ్ఝన(ము) ; నిరీక్షణ(ము) ; ఉడుప(ము) ; ఉచ్చాటన(ము); ఉత్పాదన(ము); ఉత్సారణ

* ము-వర్ణ మమహత్తులకుఁ బ్రథమైక వచనమునఁ జేరు ప్రత్యయమని తెనుఁగు వైయాకరణులందురు ; కాని, యది సంస్కృత ప్రత్యయమగు మకార మనుకొనుటయే సమంజసమని తోఁచుచున్నది. మకారముపై నుత్వమును జేర్చుట మకారస్థిరీకరణార్థము. వ్యవహారమున నీ యుత్వము తేలిపోయి పొల్లమకారముమాత్రము వినఁబడు చుండును. ఉదా: ఫలమ్, వనమ్. మొదలయినవి.

(ము) ; ఉద్ధ(ద్ధా)రణ(ము) ; సంబోధన(ము) ; ఉద్బోధన(ము) ; (ఉద్ ; ప్ర) వర్తన(ము) ; ఉద్వీక్షణ(ము); సమీక్షణ(ము) ; నిరీక్షణ(ము); ఉప గూహన(ము) ; ఉత్సాహ(ము) = ఒక పద్యము ; ఉద్దీపన(ము) , ఉద్వాస న(ము) ; ఉద్వేజన(ము) ; ఉద్వేష్టన(ము) ; ఉన్మీలన(ము) ; ఉపగూహన(ము); (ఆ, ఉప, ప్రతి, సం,) పాదన(ము) ; ఉపబృంహణ(ము) ; ఉపసర్పణ(ము); ఉప సర్జన(ము) ; ఉల్లంఘన(ము) ; ఔపాసన(ము) ; కుంకుమ(ము) (కుంకుము, అనియునగును) ; గర్జన(ము) ; ఖేలన(ము) ; ఏషణ(ము) ; చోదన(ము) ; చరిత(ము) ; చరిత్ర(ము) , చిహ్న(ము) ; తర్జన(ము) ; దూషణ(ము) ; నిర సన(ము) ; నిరాకరణ(ము) ; నిరూపణ(ము) ; నిర్ధారణ(ము) ; నివారణ(ము) ; పారాయణ(ము) ; ప్రచ్ఛాదన(ము); బోధన(ము) ; భర్జన(ము); రక్షణ(ము) వర్ణన(ము) ; వాదన(ము) ; స్థాపన(ము) ; విజృంభణ(ము) ; స్ఫురణ(ము) ; స్మరణ(ము), మొదలైనవి.

(4) కొన్నియెడల పదాంతాకారముపై నుత్వము వైకల్పికముగఁ జేరును. ఉదా: శరణము, శరణు మొదలయినవి.

(5) కొన్నియెడల నీ యుత్వముపై వువర్ణము బహుళముగ నగును. ఉదా : అంతరము, అంతరువు మొదలయినవి.

(6) కొన్ని శబ్దముల తుది మువర్ణమునకు లోపము గలిగి స్త్రీ వద్భా వము రాదు. ఉదా: ఉన్మమనము, ఉన్మంధనము, ఉపనయనము, ఉపాకరణము, ఉపాయనము, మొదలయినవి.

II ఆకారాంత స్త్రీలింగ శబ్దములు.

ఆకారాంత శబ్దములన్నియు సాధారణముగ సంస్కృతమున స్త్రీలింగ ములు. అవి తత్సమము లగునపుడు వాని తుది దీర్ఘమునకు హ్రస్వము కలు గును. ఉదా: రమా, రమ; శాఖా, శాఖ; విద్యా, విద్య; మొదలయినవి.

(అ) మహద్వాచకములు.

సంస్కృతమున నాకారాంత మహద్వాచక శబ్దములు లేవు.

(ఆ) మహతీవాచకములు.

ఆకారాంత మహతీవాచకముల తుది దీర్ఘమునకు హ్రస్వము కలు గును. ఉదా : రమా, రమ; ఉమా, ఉమ; భామా, భామ మొ.

(ఇ) మహతీతరామహద్వాచకములు.

(1) మహతీతరామహద్వాచకాకారాంత స్త్రీలింగ శబ్దముల తుది దీర్ఘమునకు సాధారణముగ హ్రస్వము కలుగును. ఉదా: శాలా, శాల; విద్యా, విద్య; క్షమా, క్షమ; శాఖా, శాఖ మొదలైనవి.

(2) కంధరా, విధా, నాసికా, భిక్షా, దంష్ట్రా, గ్రీవా, పాదుకా, ఉల్కా,అన్వేషణా, అర్చనా, అర్థనా, అర్దనా,గర్జా, నిస్పృహా, పతాకా,విచారణా, మొదలగు శబ్దము లాకారాంత స్త్రీలింగము లయినను వాని తుది దీర్ఘమునకు హ్రస్వము కలిగి కంధర, విధ, నాసిక, భిక్ష, దంష్ట్ర, గ్రీవ, పాదుక, ఉల్క, అన్వేషణ, అర్చన, అర్థన, అర్దన, గర్జ, నిస్పృహ, పతాక, విచారణ, అను రూపములనే కాక యకారాంతామహద్వాచకములవలె మువర్ణముతోడిరూపములను గూడఁబొందును: కంధరము, విధము, నాసికము, భిక్షము, దంష్ట్రము, గ్రీవము, పాదుకము, ఉల్కము, అన్వేషణము, అర్చనము, అర్థనము, అర్దనము, గర్జము, నిస్పృహము, పతాకము, విచారణము, మొదలైనవి.

కంధరా, విధా, శబ్దములు కంధరః, విధః, అనురూపములతోఁబుంలింగ శబ్దములుగఁ గూడనున్నవి. అప్పుడు వానికి ముపర్ణముతోడి రూపములు కలుగుటకు సందేహములేదు. స్త్రీలింగమగు కంధరాశబ్దమునకు 'మెడ' యనిమాత్రమర్థము. పుంలింగమగు 'కంధర' శబ్దమునకు మెడయనునర్థమేకాక, మేఘము, ఒకవిధమగుగడ్డి, ఒకవిధమగు కూర, అనునర్థములు గూడఁగలవు. మెడయనునర్థము లేనప్పు డాశబ్దమునకు 'కంధరము' అనియే తత్సమరూపము గలుగును. అట్లే, స్త్రీలింగ 'విధా' శబ్దమునకు ప్రకారము, రకము, సంపద, అభివృద్ధి, ఏనుఁగు మొదలగు వానియాహారము, లోనికిచొచ్చుట, కూలి, పని అనునర్థములుగలవు. పుంలింగమగు 'విధ' శబ్దమునకు పైయర్థములన్నియుఁ గలవు గాని కూలి, పని, యనునర్థములులేవు. కావున నాయర్థములందు 'విధ' అను తత్సమరూపమునుమాత్రము వాడవలెనని తోఁచుచున్నది. కాని, తెనుఁగున నట ్టి తత్సమ రూపము ప్రయోగమునందుగాని వ్యవహారమునఁ గాని కానరాదు.

'విద్వత్తా' శబ్దము 'విద్వత్త' యగును. వ్యవహారమున దానిపై నుత్వము చేరి 'విద్వత్తు' అను తత్సమ రూప మేర్పడును.

మీననేత్రి, పద్మనేత్రి, మున్నగుసమాసరూపములు వ్యాకరణవిరుద్ధములని కొందఱందురు. కాని, యట్టివి గ్రంథములందును. వ్యవహారము నందును గాన్పించుచున్నవి. పాణినీయవ్యాకరణమున వానికి గతిలేకున్నను సారస్వత వ్యాకరణము ప్రకారమవి సాధువులగుచున్నవి.

కొన్ని చెట్లపేళ్లు స్త్రీలింగములయినను నవి తత్సమములగునపుడు పర్యాయమున స్త్రీవద్భావమును, నమహద్భావమును బొందును. ఉదా: అజగంధిక (ము), అజమోద (ము), అజినపత్ర (ము), ఇక్షుగంధ (ము) మొదలైనవి.

ఇట్లేకొన్ని భక్ష్యముల పేళ్లకును గలుగును. ఉదా: అడ్డరిక (ము) మొదలైనవి.

ఇట్లే నక్షత్రనామమగు 'శ్రవణా' శబ్దమునకు 'శ్రవణ, శ్రవణము' అను రెండు తత్సమ రూపములును గలవు.

III. ఇకారాంత శబ్దములు.

సంస్కృతమున నికారాంత శబ్దములు పుం, స్త్రీ, నపుంసక లింగములు మూఁడింటను నుండును. పుంలింగములు: హరి, కవి, అలి, కిరి మొదలయినవి. - స్త్రీలింగములు: భూమి, మొదలయినవి. - నపుంసక లింగములు: వారి, దధి, మొదలయినవి.

ఇకారాంత మహద్వాచక శబ్దములన్నియు పుంలింగమునందే యుండును. మహతీవాచక ఇకారాంత శబ్దములు స్త్రీలింగములుగానే యుండును.

ఇకారాంత శబ్దము లేలింగమును గలిగి యున్నను, మహదమహద్వాచకములలో నెవ్వియైన యున్నను వానిపైఁ బ్రథమైకవచనమున నెట్టి విభక్తి ప్రత్యయముగాని, ఆగమ వర్ణముగాని చేరదు.

IV. ఈకారాంత శబ్దములు.

సంస్కృతమున నీకారాంత శబ్దములన్నియు స్త్రీలింగములై యుండును. వానితుది దీర్ఘమునకుఁ బ్రథమైకవచనమున హ్రస్వము గలుగును: గౌరీ, గౌరి; నదీ, నది; వల్లీ, వల్లి మొదలయినవి. ఈకారాంత శబ్దము లెన్నడును మహద్వాచకములు గావు.

V. ఉకారాంత శబ్దములు.

(1) అకారాంత సంస్కృత శబ్దముల వలెనే ఉకారాంత శబ్దములును మూఁడు లింగములందు నుండును. ఉదా: పుంలింగశబ్దములు: విష్ణుః, శంభుః, మనుః, ప్రభుః, ఇక్షుః, క్రతుః మొదలయినవి. స్త్రీలింగ శబ్దములు: ధేనుః, రజ్జుః, తనుః, రేణుః, ప్రియంగుః మొదలయినవి. - నపుంసకలింగ శబ్దములు: శ్మశ్రు, జాను, వసు = ధనము ; స్వాదు, అశ్రు, జతు, త్రపు, తాలు, కసేరు, దారు, వస్తు మొదలైనవి.

(2) ఉకారాంతములగు సంవత్సరముల పేళ్లపై వు వర్ణము చేరక యవి యట్లేనిలుచును. ఉదా: ధాతు, విషు, చిత్రభాను, స్వభాను, విశ్వావసు.

(1) ఉకారాంత పుంలింగ శబ్దములు.

మహద్వాచకములు.

(1) ఉకారాంత మహద్వాచక పుంలింగ శబ్దములపై డుజ్వర్ణకము వైకల్పికముగ చేరును. ఉదా : ఇక్ష్వాకుఁడు, విష్ణుఁడు, శంభుఁడు, ప్రభుఁడు, దయాలుఁడు, అమృతాంశుఁడు మొదలైనవి.

(2) డుజ్వర్ణకము చేరనప్పుడు వాని తుదియుత్వము తేలికయైనదగుటచే దానిని నిలుపుటకు వు వర్ణ మాగమముగాఁ జేరును. ఉదా ; ఇక్ష్వాకువు, విష్ణువు, శంభువు, ప్రభువు, దయాళువు, అమృతాంశువు మొదలైనవి.

(3) ఒకప్పుడు కొన్నిశబ్దములపై డుజ్వర్ణకము చేరక కేవల వువర్ణము మాత్రము చేరును. ఉదా : మనువు ; కురువు (రాజు) ; రాహువు ; ఆరురుక్షువు మొదలైనవి - మనుఁడు, కురుఁడు, రాహుఁడు, ఆరురుక్షుఁడు, అను రూపములు కలుగవు.

(2) అమహద్వాచకములు, మూఁడులింగములు.

అమహద్వాచక ఉకారాంత పుం, స్త్రీ, నపుంసకలింగశబ్దములపై వు వర్ణము చేరును. ఉదా : స్త్రీలింగములు: ధేనువు, రజ్జువు, తనువు, రేణువు మొదలైనవి - నపుంసకలింగములు : శ్మశ్రువు, జానువు, స్వాదువు, వసువు, అశ్రువు, జతువు, తాలువు, కసేరువు, దారువు, వస్తువు, మొదలైనవి.

రాహు, బాహు, శబ్దములు పుంలిగములు. 'రాహుఁడు' అనురూపము కలుగునోలేదో తెలియదు కాని, రాహువు, బాహువు, అనురూపములు సుప్రసిద్ధములు. వు వర్ణము చేరక రాహు, బాహు, అనురూపములను ప్రథమైక వచనమునఁ గవులు ప్రయోగించిరి. ఉదా: పర్వము లేకయును రాహు భానునిఁ బట్టెన్ ; బాహప్పళించి మొదలైనవి.

VI. ఊకారాంతశబ్దములు.

(1) ఊకారాంత శబ్దములు సాధారణముగ స్త్రీలింగములు మాత్రమగును. అవి మహ దమహద్వాచకములలో నేవియైనను, తత్సమము లగునపుడు వాని తుదిదీర్ఘమునకు హ్రస్వమును, అట్టి హ్రస్వ ఉకారముపై ప్రథమైక వచనమున వు వర్ణాగమమును గలుగును. ఉదా: అధిభూః = అధిభువు ; ఆగూః, ఆగువు; అ (ఆ) లాబూః, అ(ఆ)లాబువు ; కండూః, కండువు కచ్ఛూః, కచ్ఛువు ; కర్కంధూః, కర్కంధువు ; కుహూః, కుహువు ; ఖర్జూః ఖర్జువు ; ఖలపూః, ఖలపువు ; జుహూః, జుహువు ; దిధిషూః, దిధిషువు ; పితృ

ప్రసూః, పితృప్రసువు ; పునర్భూః, పునర్భువు ; ప్రసూః, ప్రసువు ; వర్షాభూః, వర్షాభువు; వధూః, వధువు ; శ్వశ్రూః, శ్వశ్రువు మొదలైనవి.

(2) అగ్నిభూ, ఆత్మభూ, స్వభూ, స్వయంభూ, శబ్దములు పుంలింగము లైనను వానికి అగ్నిభువు, ఆత్మభువు, స్వభువు, స్వయంభువు, అనియే తత్సమ రూపములు: కర్కంధూ, ఖలపూ, శబ్దములు పుంలింగములై కర్కంధుః, ఖలపుః అనియగును. వానికిఁగూడ కర్కంధువు, ఖలపువు, అనియే తత్సమ రూపములు.

(3) 'కద్రూ' (=నాగమాత) శబ్దమునకు కద్రువు, కద్రువ, అనురెండు తత్సమ రూపములును గలుగును ; వానిలో 'కద్రువు' అనురూపమే ప్రాచీనమైనట్లు తోఁచుచున్నది.

(4) "పృథ్వీవాచి భూ శబ్దమునకు భువియగు: భువి, భువులు, భువిని; భువులను." - అని చిన్నయసూరి. 'భువి' శబ్దము భూ శబ్దమునకు సప్తమ్యేక వచన రూపము. ఇట్లే, సరసి, హృది మొదలగు సప్తమ్యేకవచన రూపములు విభక్తి ప్రత్యయములు చేరుటకు ప్రాతిపదికము లగుచున్నవి. ఈ రూపములు తొలుత ప్రథమైక వచనమునఁ బ్రయోగింపఁబడకపోయినను దరువాతి కాలమున ప్రథమా విభక్తియందును వాడఁబడుచువచ్చినవి.

VII. (1) ఋకారాంత శబ్దములు.

ఋకారాంత శబ్దములు మూఁడువిధములుగఁ గాన్పించుచున్నవి: (1) మనుష్యుల సంసారసంబంధములను దెలుపునవి. ఇవి మహద్వాచకములును, మహతీ వాచకములు నని రెండు వర్గములుగనున్నవి. మహద్వాచకములు: పితృ, భ్రాతృ, భర్తృ, జామాతృ, జనయితృ, దేవృ,నప్తృ.—మహతీ వాచకములు: ఉపమాతృ, దుహితృ, ననాంద్రృ, మాతృ, యాతృ, స్వసృ. (2) 'చేయునట్టి' అను నర్థముగల తృ ప్రత్యయము చేరినశబ్దములు. ఉదా: అనుష్ఠాతృ, అనుగంతృ, అనుమంతృ, అపహర్తృ, అభియోక్తృ, అలంకర్తృ, ఉపదేష్టృ, ఉపద్రష్టృ, ఉపభర్తృ, కర్తృ, కామయితృ, కారయితృ, క్రేతృ, క్షత్తృ, గంతృ, గ్రహీతృ, ఛేత్తృ, జాగరితృ, జేతృ, త్వష్టృ, దాతృ, దోగ్ధృ, ద్రష్టృ, ద్వేష్టృ, ధ్యాతృ, ధాతృ, నియంతృ, నియోక్తృ, నిర్మాతృ, నిహంతృ, నేతృ, పరివేష్టృ, పోతృ, ప్రణేతృ, ప్రతిగ్రహీతృ, ప్రయోక్తృ, ప్రష్టృ, భవితృ, భోక్తృ, యంతృ, యోద్ధృ, రక్షితృ, రంతృ, వక్తృ, విక్రేతృ, విమాతృ, వేధృ, శాస్తృ, సవ్యేష్టృ, సంస్థాతృ, సవితృ, స్తంభయితృ, స్మర్తృ, స్రష్టృ, స్వీకర్తృ, హంతృ, హర్తృ, హోతృ మొదలైనవి. (3) - తృ ప్రత్యయాంతములు కాని శబ్దములు. ఉదా: నృ.

పై వానిలో మొదటి వర్గములోని పితృ, భ్రాతృ, జామాతృ, దేవృ, శబ్దములు పుంలింగములు, మహద్వాచకములు; వీనికి మహతీవాచకము లగు స్త్రీలింగరూపములు లేవు - అనఁగా వానికి 'పిత్రీ, భ్రాత్రీ, జామాత్రీ, దేవ్రీ' అనురూపములు గలుగవు. జనయితృ శబ్దమునకు 'జనయిత్రీ' అను స్త్రీలింగరూపము గలదు. దేవృశబ్దము తెనుఁగున తత్సమము కాదు - అనఁగా 'దేవ' అను తత్సమ రూపము గలుగదు. 'దేవరుఁడు' అను రూప మకారాంత పుంలింగమగు దేవరశబ్దమునుండి కలుగుచున్నది. 'దేవృఁడు' అనురూపము శబ్దరత్నాకరమున నున్నది. ప్రయోగము లేదు. నప్తృ శబ్దము స్త్రీలింగ మహతీవాచకముగఁగూడ వాడఁబడును; దానికి 'నప్త్రీ' అను స్త్రీలింగ రూపమును గలదు. ఋకారాంత స్త్రీలింగమహతీవాచక శబ్దములకు పుంలింగరూపములు లేవు. రెండవవర్గములోని శబ్దములనన్నిటిని నపుంసకలింగ శబ్దములుగ సంస్కృతమున వాడవచ్చును. వానికి స్త్రీలింగమున అనుష్ఠాత్రీ, అనుగంత్రీ, మొదలగు రూపములు గలుగును.

మూఁడవ వర్గమందలి 'నృ' శబ్దము తెనుఁగునఁ దత్సమమై 'న' అని కాదు; 'నరుఁడు' అనురూపము 'నర' శబ్దమునుండి కలుగును. లేదా 'నరుఁడు అనురూపము సంస్కృత ద్వితీయైక వచన రూపమునుండి కలిగినదని యైన నన వచ్చును. 'త్రీ' అంతమందు గల స్త్రీలింగశబ్దము లన్నియుఁ దెనుఁగునఁ దక్కిన యీకారాంత శబ్దములకు వలె దీర్ఘమునకు హ్రస్వము గలుగుట వలనఁ దత్సమములగును. ఉదా: జనయిత్రి, నప్త్రి, అనుష్ఠాత్రి మొదలైనవి.

(1) ఋకారాంత శబ్దములతుది ఋ - కారస్థానమున అత్వము నిలుచుట వలనఁ దెనుఁగునఁ దత్సమము లేర్పడును: అనఁగా నాయా శబ్దముల సంస్కృతము నందలి దీర్ఘాంతములగు ప్రథమైక వచనరూపములతుది దీర్ఘమునకు హ్రస్వము కలుగుటవలనఁ దెనుఁగున నవి తత్సమములగును. ఆ శబ్దము లేలింగమునందున్నను వాని తత్సమరూపము లిట్లే కలుగును: వానిపై మఱి యెట్టి విభక్తి ప్రత్యయములును జేరవు. ఉదా. పితృ. పుం. సం. ప్ర. ఏ. పితా, తత్సమము: 'పిత'; దుహితృ (స్త్రీ.); సం. ప్ర. ఏ. దుహితా. తత్సమము 'దుహిత'; నప్తృ (పుం. స్త్రీ). సం. ప్ర. ఏ. నప్తా; తత్సమము: 'నప్త'; కర్తృ (పుం. న.), సం. ప్ర. ఏ. కర్తా; తత్సమము: 'కర్త' మొదలైనవి. ఈక్రింది తత్సమ రూపము లిట్లే కలిగినవి—

భ్రాత, భర్త, జామాత, జనయిత; ఉపమాత, ననాంద (ననంద), మాత, యాత, స్వస; అనుష్ఠాత, అనుగంత, అనుమంత, అపహర్త, అభియోక్త, అలంకర్త, ఉపదేష్ట, ఉపద్రష్ట, ఉపభర్త, కర్త, కామయిత, కార

యిత, క్రేత, క్షుత్త, గంత, గ్రహీత, ఛేత్త, జాగరిత, జేత, త్వష్ట, దాత, దోగ్ధ, ద్రష్ట, ద్వేష్ట, ధాత, ధ్యాత, నియంత, నియోక్త, నిర్మాత, నిహంత, నేత, పరివేష్ట, పోత, ప్రణేత, ప్రతిగ్రహీత, ప్రయోక్త, ప్రష్ట, భవిత, భోక్త, యంత, యోద్ధ, రక్షిత, రంత, వక్త, విక్రేత, విమాత, వోఢ, శాస్త, సవ్యేష్ట, సంస్థాత, సవిత, స్తంభయిత, స్మర్త, స్రష్ట, స్వీకర్త, హంత, హర్త, హోత మొదలైనవి.

(2) "విధాతృ, ధాతృ, దాతృ, సవితృ, నేతృ, శబ్దంబులకు మహత్తుల కత్వస్త్రీన ద్భావంబులు విభాషనగు: విధాత, విధాతృఁడు. ధాత, ధాతృఁడు; దాత, దాతృఁడు; సవిత, సవితృఁడు; నేత, నేతృఁడు" - అనిచిన్నయసూరి చెప్పెను. వీనిలో 'ధాతృఁడు, దాతృఁడు, నేతృఁడు అను రూపములు శబ్దరత్నాకరమున సంగ్రహింపఁ బడలేదు; కాని, ప్రౌఢవ్యాకరణమున వానిని గూర్చిన ప్రశంస లేకుండుటచే నారూపములు శబ్దరత్నాకర కారుఁడగు ప్రౌఢ వ్యాకరణ కారునికి సమ్మతములనియే తలంపవలసి యున్నది 'విధాతృ, సవితృ' శబ్దములకుఁ దప్పఁ దక్కినవానికి డుజ్జుతోడి ప్రథమైకవచన రూపములు గలుగు ననుటకుఁ బ్రయోగములు మృగ్యములు; వ్యవహారమున నట్టి శబ్దములు వినఁబడవు.

(3) 'పితృ' శబ్దమునకు 'పితరుఁడు' అను ప్రథమైకవచన తత్సమ రూపము గలదు. కాని, యది శబ్దరత్నాకరమున వైకృతముగ నిరూపింపఁబడి యున్నది. అది వైకృత మనుటకంటే సంస్కృత ద్వితీయైకవచనమునుండి పుట్టిన తత్సమరూపముగాఁ బరిగణించుట యుక్తము. నరుఁడు, దేవరుఁడు అను పదములు నిట్టివే యనవచ్చును గాని, యవి యకారాంత పుంలింగశబ్దములగు నర, దేవర, శబ్దములకుఁ దత్సమరూపములనియుఁ జెప్పికొనవచ్చును.

VIII. ఇతరాచ్చు లంతమందుగల శబ్దములు.

ఐకారాంత రై శబ్దమునకు 'రో' యను తత్సమరూపముగలుగునని చిన్నయసూరి చెప్పెనుగాని, యది శబ్దరత్నాకరకారుని యభిప్రాయముచొప్పున వైకృత మనుకొనుటయే యొప్పును; అట్లయినచో రోయివి, రోవెలఁది మున్నగువానికి మిశ్ర సమాసత్వము తప్పును. 'రో' తత్సమమైనచో 'రోయి' కూడ తత్సమము కావలయును. 'రై' అను రూపమునుగూడ చిన్నయసూరి తత్సమముగఁ బరిగ్రహించెను గాని దానికిఁ బ్రయోగములు మృగ్యములురి

ఓకారాంత గో శబ్దమునకు 'గోవు' అనునది తత్సమరూపము.

ఔకారాంత నౌశబ్దమునకుఁ దత్సమముగ 'నావ' అను రూపము గలుగును. గ్లౌ శబ్దమునకు గ్లా, గ్లో అను తత్సమరూపములను చిన్నయసూరి,

నిరూపించెను గాని, వానికిఁ బ్రయోగములు గానరావు. 'గ్లో' అను రూపము శబ్దరత్నాకరమున లేదు.

హలంత శబ్దములు.

సంస్కృతమున హలంత శబ్దములు 'చ్, జ్, త్, ద్, ధ్, న్, భ్, వ్, శ్, ష్, స్, హ్' అను హల్లు లంతమునఁ గలవిగా నుండును. వీనిలోఁ గొన్ని పుంలింగములు, కొన్ని స్త్రీలింగములు, కొన్ని నపుంసక లింగములుగా నుండును. హలంత శబ్దములు కొన్ని మహద్వాచకములుఁ గొన్ని మహతీత రామహద్వాచకములు నగునుగాని మహతీ వాచకములు హలంత శబ్దము లందు లేవు.

(1) హలంత శబ్దములు పుం 'స్త్రీ' నపుంసక లింగములలో నెవ్వియై నను, మహద్వాచకములు, మహతీత రామహద్వాచకములలో నెవ్వియైనను, ఏహల్లు అంతమందు గలవైనను, తత్సమములగునపుడు సంస్కృతమునందలి వాని ప్రథమైక వచనరూపములు ప్రాతిపదికములగును. ఉదా.

చకారాంతములు: అన్వాక్, ఋక్, గుడత్వాక్, తిర్యక్, త్వాక్, దేవ ద్ర్యక్, మృదుత్వాక్, రుక్, లుక్, వాక్, శుక్, స్ఫిక్, స్రుక్.

జకారాంతములు: అశ్వయుక్, అస్రుక్, అహిభుక్, ఋత్విక్, తృష్ణక్, పరివ్రాట్, బలిభుక్, భిషక్, భూభుక్, భృతిభుక్, యక్షరాట్, యమరాట్, రాట్, రుక్, వణిక్, విభ్రాట్, విరాట్, విశ్వసృక్, సమ్రాట్, స్ఫిక్, స్రక్, స్వప్నక్, స్వరాట్, స్వారాట్, శతభిషక్, హుతభుక్.

తకారాంతములు: (1) అంభుభృత్, అగ్నిచిత్, అభిజిత్, ఆవృత్, ఉదశ్విత్, ఉపభృత్, కపాలభృత్, క్షుత్, క్ష్మాభృత్, గరుత్, చిత్రకృత్, జగత్, జతుకృత్, జరత్, తారకజిత్, జాగ్రత్, తనూనపాత్, త్రింశత్, నపాత్, పరభృత్, పాదు (దూ) కృత్, పిత్సత్, పృషత్, బృహత్, భూ భృత్, మరుత్, మహత్, మారజిత్, యకృత్, యోషిత్, విపశ్చిత్, వియత్, విరోధికృత్, విషువత్, వేహత్, విద్యుత్, శకృత్, శుభకృత్, శోభకృత్, శ్వేతగరుత్, సంయత్, సమిత్, సర్వజిత్, హరిత్.

(2) మతుబంతములు: ఉదన్వత్ (నపుం.), ఉదన్వాన్ (పుం.); ఉరస్వత్ (నపుం.) ఉరస్వాన్ (పుం.); కకుద్మత్ (నపుం.); కకుద్మాన్ (పుం.); క్రియావత్ (నపుం); క్రియావాన్ (పుం.); గోమత్ (నపుం); గోమాన్ (పుం.); చక్రీవత్ (నపుం.); చక్రీవాన్ (పుం.); మఘవత్ (నపుం.); మఘవాన్ (పుం.); మరుత్వత్ (నపుం.); మరుత్వాన్ (పుం.); మాల్యవత్ (నపుం.); మాల్యవాన్ (నపుం.) విద్యావత్ (నపుం.) విద్యా

వాన్ (పుం.) ; శిఖావత్ (నపుం.) ; శిఖావాన్ (పుం.) ; శ్రీమత్ (నపుం.); శ్రీమాన్ (పుం.) ; వివస్వత్ (నపుం.) ; వివస్వాన్ (పుం.) ; శుక్తిమత్ (నపుం.) శుక్తిమాన్ (పుం.) ; సానుమత్ (నపుం.) సానుమాన్ (పుం.) హనుమత్ (నపుం.) ; హనుమాన్ (పుం.) ; హిమవత్ (నపుం.) హిమవాన్ (పుం)- మొదలయినవి.

దకారాంతములు: ఆపత్, ఉపనిషత్, కకుత్, గూఢపాత్, త్రికకుత్, దృషత్, ద్విషత్, పరిషత్, ముత్, మృత్, విపత్, శరత్, సంముత్, సంవిత్, సంపత్, హృత్.

ధకారాంతములు: క్షుత్, వీరుత్, సమిత్, శ్వావిధ్.

నకారాంతములు; (1) అన్-అంతములు:

(అ) పుంలింగములు: అకృష్ణకర్మా, అగ్రజన్మా, అర్యమా, అర్వా, అశ్మా, అధ్వా, ఆత్మా, ఊష్మా, ఇక్షుధన్వా, ఉక్షా, కదధ్వా, కృష్ణకర్మా, కృష్ణవర్త్మా, గ్రావా, జీవాత్మా, ద్వాదశాత్మా, దిజన్మా, ధూంత్మా, పరమాత్మా, పాప్మా, పృథురోమా, ప్రేమా, బ్రహ్మా, భూతాత్మా, మనుష్యధర్మా, యక్ష్మా, యజ్వా, యువా, రాజా, రాజయక్ష్మా, విశ్వకర్మా, వేమా, శర్మా, శ్లేష్మా, సుత్రామన్, సుధర్మా, సుపర్వా, స్వాదుధన్వా, హిమదామా.

(ఆ) నపుంసక లింగములు: అర్మ, అష్టాదశ, అహ, ఉపాకర్మ, ఊరు, పర్వ, కర్మ, క్లోమ, చర్మ, ఛద్మ, జన్మ, తర్మ, ద్విజన్మ, ధామ, నర్మ, నామ, నృపలక్ష్మ, పర్వ, ప్రేమ, బలిసద్మ, బ్రహ్మ, భస్మ, భూతాత్మ, మర్మ, కర్మాశ్మ, రోమ, లక్ష్మ, లూమ, లోమ, వర్మ, వర్త్మ, వర్ష్మ, వేశ్మ, వేమ, వ్యోమ, శర్మ, శూష్మ, సధర్మ, సామ, స్థామ, స్థేమ, హేమ.

(2) ఇమనిజంతములు: అణిమా, గంభీరిమా, గభీరిమా, గరిమా, చారిమా, తనిమా, నీలిమా, పటిమా, పాండిమా, ప్రథిమా, మధురిమా, మహిమా, మ్రదిమా, శోణిమా.

(3) ఇన్-అంతములు: అనుజీవీ, అపకారీ, అధికారీ మొదలయినవి. అశ్వినా.

భకారాంతములు: కకుప్, అనుష్టుప్, త్రిష్టుప్.

వకారాంతములు : దివ్.

శకారాంతములు : అదృక్, త్రిద్యుస్పృక్, దృక్, భూమిస్పృక్, మర్మస్పృక్, విట్, స్పృక్.

షకారాంతములు: అహిద్విట్, కాష్ఠతట్, గోవిట్, తృట్, త్విట్, ప్రావృట్, రుట్, విట్, విప్రుట్, ద్విట్, వాహద్విట్, విద్విట్.

సకారాంతములు: (1) అస్ - అంతములు: అంధస్, అంభస్, అంహస్, అగౌకస్, అనస్, అనేహస్, అప్సరస్, అమృతాంధస్, అయస్, అర్నస్, అవాసస్, ఆగస్, ఉచ్చైశ్శ్రవస్, ఉత్తరవాసస్, ఉన్మనస్, ఉరస్, ఉషస్, ఊర్ధ్వరేతస్, ఏనస్, ఓజస్, ఓకస్, కర్ణజలౌకస్, ఖురణస్, చక్షుశ్శ్రవస్, చక్షుస్, చటకాశిరస్, చేతస్, ఛందస్, జగచ్చక్షుస్, జ్యాయస్, తమస్, తరస్, తేజస్, దశనవాసస్, దృష్టరజస్, నగౌకస్, నభస్, పాధస్, ప్రత్యూషస్, ప్రచేతస్, భూయస్, మేదస్, మనస్, మహస్, మృగశిరస్, యశస్, యాదస్, రజస్, రంహస్, రహస్, రోదస్, రోధస్, వచస్, వయస్, వర్చస్, వాసస్, విమనస్, విహాయస్, శ్రేయస్, సుమనస్.

(2) ఇస్ - అంతములు: అర్చిస్, ఉదర్చిస్, ఛదిస్, జ్యోతిస్, రోచిస్, హవిస్.

(3) ఈయస్ - అంతములు: అల్పీయస్, కణీయస్, బలీయస్, గరీయస్, సాధీయస్, కనీయస్, యవీయస్, వరీయస్.

(4) ఈస్ - అంతములు: ఆశీస్.

(5) ఉస్ - అంతములు: అరుస్, ఆయుస్, జటాయుస్, జరాయుస్, దీర్ఘాయుస్, ధనుస్; యజుస్.

హకారాంతములు: అనడ్వాన్, ఉపానట్, గోధుక్, గోలిట్, తురాషాట్, ప్రష్ఠవాట్, మధులిట్, స్నుక్.

సంస్కృత హలంతశబ్దములు తెనుఁగున తత్సమములగు విధము.

(1) సాధారణముగ నకారాంతములు కాని సంస్కృత హలంత శబ్దముల ప్రథమైకవచనరూపములే తెనుఁగునఁ బ్రథమా విభక్త్యేకవచన ప్రాతిపదికములగును. అప్పుడు తుదిహల్లునకు ద్విత్వమును, ద్విత్వముపై నుత్వమును జేరును. ఉదా. చ - అన్వక్కు, ఋక్కు, గుడత్వక్కు; జ - అశ్వయుక్కు, అసృక్కు, విరాట్టు; త - అంబుభృత్తు, అగ్నిచిత్తు, మహత్తు, సమిత్తు, హరిత్తు; ద - ఉపనిషత్తు, పరిషత్తు, శరత్తు; ధ - క్షుత్తు, వీరుత్తు, సమిత్తు; భ - కకుప్పు, అనుష్టుప్పు, త్రిష్టుప్పు; శ - దృక్కు, విట్టు, స్పృక్కు; ష - గోవిట్టు, తృట్టు, తృట్టు, త్విట్టు; స - అంగస్సు, అంభస్సు; ఆశీస్సు, ఆయుస్సు, ధనుస్సు, మహస్సు, యజుస్సు; హ - స్నుక్కు మొదలైనవి.

(2) దీర్ఘము మీఁది ద్విత్వహల్లులలో నొకటి కొన్నిశబ్దములందు లోపించును. ఉదా. వాక్కు, వాకు (విరాటు, రాటు, స్వరాటు, ప్రష్ఠవాటు; అనురూపములు కలుగునేమో తెలియదు).

(3) కొన్ని యెడల కొన్ని సంస్కృత హలంతశబ్దముల ద్వితీయైకవచన రూపముగూడ తెనుఁగునఁ బ్రథమైకవచన ప్రాతిపదికమగును. శబ్ద మనుమహద్వాచకమగునపు డాసంస్కృత ద్వితీయైకవచన రూపమునై నుత్వముచేరి తెనుఁగునఁ బ్రథమైకవచన రూపమగును. మహద్వాచకమైనచో సంస్కృత ద్వితీయైకవచన ప్రత్యయమందలి మకారములోపింపఁగా శేషించిన యత్వమున కుత్వమై, డుజ్ - ప్రత్యయముచేరి తెనుఁగున ప్రథమైకవచన రూపము గలుగును. ఉదా. చ-త్వక్కు, త్వచము; జ - హుతభూక్కు, హుతభుజుఁడు; ద - కకుత్తు, కకుదము; ధ - వీరుత్తు, వీరుధము;

(4) కొన్నిశబ్దములకు సంస్కృత ద్వితీయైకవచనరూపముమాత్రము ప్రాతిపదికమగును. ప్రథమైకవచన రూపము ప్రాతిపదికమై ద్విత్వమును, ఉత్వమును గలుగవు. ఉదా. జ - భూభుజుఁడు (భూభుక్కు అనికాదు); భృతిభుజుఁడు (భృతిభుక్కు అనికాదు); విశ్వసృజుఁడు (విశ్వసృక్కు అనికాదు); స్రజము (స్రక్కు అనికాదు); త-పిత్సంతము (పిత్సత్తుకాదు); ద - ముదము (ముత్తు అనికాదు); సమ్ముదము (సమ్ముత్తు అనికాదు); శ - భూమిస్పృశుఁడు (భూమి స్పృక్కు అనికాదు); విశుఁడు (విట్టు అనికాదు); స - అగౌకసము (అగౌకస్సు కాదు); అమృతాంధసుఁడు (అమృతాంధస్సు కాదు); విహాయసము (విహాయస్సు కాదు); అవాససుఁడు (అవాసస్సుకాదు); ఉరసుఁడు (ఉరస్సు అని మహద్వాచక రూపములేదు); ఊర్ధ్వరేతసుఁడు (ఊర్ధ్వరేతస్సు అను మహద్వాచక రూపములేదు). ఖురణసుఁడు (ఖురణస్సు అను మహద్వాచక రూపములేదు.); ష - అహిద్విషము (అహిద్విట్టుకాదు); అట్లే, అహిద్విషుఁడు; విప్రుషము (విప్రుట్టు అనికాదు); వాహద్విషము (వాహద్విట్టు అనికాదు); కాష్ఠతక్షుఁడు (కాష్ఠతట్టు అనికాదు); హ - తురాషాహుఁడు (తురాషాట్టు అనికాదు); ప్రష్ఠవాహము (ప్రష్ఠవాట్టు అనికాదు); మధులిహము (మధులిట్టు అనికాదు); గోలిహము (గోలిట్టు అనికాదు).

మతుప్ప్రత్యయాంత శబ్దములన్నియుఁ జైఘూత్రము ననుసరించి తత్సమము లగుచున్నవి: ధీమాన్ (ప్ర. ఏ.), ధీమంతమ్ (ద్వి. ఏ.), * ధీమంత (తె. ప్రా.), ధీమంతుఁడు; ఇట్లే, ధనవంతుఁడు, మొదలయినవి. హనుమచ్ఛబ్దమునకు హనుమంతుఁడు, హనుమానుఁడు, హనుమ యను మూఁడు తత్సమరూపములును గలవు. 'గరుత్మ' చ్ఛబ్దమునకుఁ గొన్ని ప్రాంతములందు 'గరుత్మానుఁడు' అను తత్సమరూపము వ్యవహారమున వినఁబడుచున్నది. విద్వచ్ఛబ్దమునకు నేఁటి యాంధ్ర, మద్రాసు విశ్వవిద్యాలయముల మూలమున 'విద్వాను' అను తత్సమరూప మేర్పడినది. దీనికిని 'విద్వాంసుఁడు' అను తత్సమపదమునకును నర్థభేదముకూడ నేర్పడినది. 'విద్వాన్' అను విశ్వవిద్యా

లయ పరీక్షయం దుత్తీర్ణుఁడైనవాఁడు 'విద్వాను'; బాగుగ చదువుకొని జ్ఞానము సంపాదించినవాఁడు 'విద్వాంసుఁడు'.

(5) కొన్ని సంస్కృత హలంతముల తుదిహల్లులోపింపఁగా మిగిలిన రూపముగూడ తెనుఁగునఁ బ్రథమైకవచన ప్రాతిపదికమగును. అట్టి ప్రాతిపదిక మకారాంతమైనచో మహద్వాచకమగునపు డుత్వడుజ్జులును, నమహద్వాచకమగునపుడు మువర్ణమునుజేరి తెనుఁగునఁ బ్రథమైకవచన తత్సమ రూపము లేర్పడును. ఉదా. త - జగత్తు, జగము ; స - అర్శస్సు, అర్శము ; ఉత్తరవాసస్సు, ఉత్తరవాసము ; ఛందస్సు (ఛందము అనురూపము శ. ర. లో లేదు. లాక్షణికులు వాడినారు); నభము (నభస్సు శ. ర. లో లేదు. ప్రయోగ మున్నదేమో) ; తేజస్సు, తేజము ; మనస్సు, మనము ; యశస్సు - యశము; రేతస్సు, రేతము ; శ్రవస్సు, శ్రవము ; వాసస్సు, వాసము ; సదస్సు, సదము ; రజస్సు, రజము. ఇంద్రజిత్ అను మహద్వాచకమునకు 'ఇంద్రజిత్తు', 'ఇంద్రజి' యను రెండును దత్సమరూపములగును.

(6) కొన్నిటికి ద్విత్వరూపము రాక, తుదిహల్లు లోపింపఁగా శేషించిన యకారముపై నుత్వడుజ్జులుగాని, మువర్ణముగాని మాత్రము గలుగును. ఉదా: అల్పీయము, ఆగము, ఉచ్చైశ్శ్రవము, ఉన్మనుఁడు ; ప్రత్యూషము, బలీయము, మహామహుఁడు, విమనుడు, సర్పశిరము, స్థవీయము ; ఉపానహము, గోధుహుఁడు.

(7) కొన్నిటికి ద్విత్వరూపము రాక, ద్వితీయైకవచనము ప్రాతిపదికముగాఁ గలరూపములును, తుదిహల్లులోపింపఁగా శేషించినది ప్రాతిపదికముఁగాఁ గలరూపములును, గలుగును. ఉదా: ఊర్ధ్వరేతసుఁడు, ఊర్ధ్వరేతుఁడు ; ప్రచేతసుఁడు, ప్రచేతుఁడు.

(8) నకారాంత శబ్దములలో అన్ - అంతముల తుది నకారము లోపింపఁగా, మిగిలిన తుది అకారముపై మహద్వాచకమైనచో నుత్వడుజ్జులును నమహద్వాచకమైనచో ము - వర్ణమును చేరును. ఉదా: మహద్వాచకములు : అకృష్ణకర్ముఁడు, అర్యముఁడు, కృష్ణకర్ముఁడు, ద్వాదశాత్ముఁడు. ద్విజన్ముఁడు, భూతాత్ముఁడు, మనుష్యధర్ముఁడు, సధర్ముఁడు, సుత్రాముఁడు, సుత్వుఁడు, సుపర్వుఁడు, స్వాదుధన్వుఁడు, ఇక్షుధన్వుఁడు, హిమధాముఁడు.

అమహద్వాచకములు: అర్మము, అర్వము, అశ్మము, అష్టాదశము, అహాము, అధ్వము, కదధ్వము, ఊరుపర్వము, ఊష్మము, అగ్రజన్ముఁడు, అగ్రజన్మము, క్లోమము, గ్రామము, చర్మము, తర్మము, ద్విజన్మము, ధామము, ధూంక్ష్మము, నర్మము, నామము, నృపలక్ష్మము, పర్వము, పాప్మము,

పృథురోమము, బలిసద్మము, భస్మము, రక్తాశ్మము, రోమము, లక్ష్మము, లూమము, లోమము, వర్త్మము, వర్మము, వర్ష్మము, వేశ్మము, వేమము, వ్యోమము, శర్మము, శుష్మము, శ్లేష్మము, సధర్మము, సామము, స్థామము, స్థేమము, హేమము.

(9) కొన్ని అన్నంతశబ్దముల తుది నకారము లోపించి స్త్రీవద్భావము వైకల్పికముగఁ గలుగును. ఉదా: అమహద్వాచకములు: ఉపాకర్మ, ఉపాకర్మము; కర్మ, కర్మము; ఆత్మ, ఆత్మము; పరమాత్మ, పరమాత్మము; ప్రేమ, ప్రేమము; భూతాత్మ, భూతాత్మము; రాజయక్ష్మ, రాజయక్ష్మము.

మహద్వాచకములు: కృష్ణవర్త్మ, కృష్ణవర్త్ముఁడు; జీవాత్మ, జీవాత్ముఁడు; ఆత్మ, ఆత్ముఁడు; పరమాత్మ, పరమాత్ముఁడు; భూతాత్మ, భూతాత్ముఁడు, విశ్వకర్మ, విశ్వకర్ముఁడు.

(10) కొన్ని అన్నంతశబ్దముల తుది నకారము లోపించి స్త్రీవద్భావము మాత్రము కలుగును: ఉదా. సామ, యజ్వ, యువ.

(11) బ్రహ్మన్ శబ్దము మహద్వాచకమయిన యెడల బ్రహ్మ అనియు, అమహద్వాచకమగుచో బ్రహ్మమనియుఁ దత్సమరూపములఁ బొందును.

రాజన్ శబ్దమునకు రాజే అనునది తత్సమరూపము; రాజు శబ్దమున జకారము దంత్యోచ్చారణము గలది.

శ్వన్ శబ్దమునకు సప్తమ్యేకవచనరూపమగు 'శుని' అనునది తెనుఁగునఁ బ్రథమైకవచనమునఁ దత్సమరూపము.

శర్మ, వర్మ శబ్దములు పుంలింగములు, మహద్వాచకములు నగుచోఁ దెనుఁగునఁ బ్రథమైకవచనమున శర్మ, వర్మ యనురూపములఁ బొందును. నపుంసకలింగములు నమహద్వాచకము లగుచో శర్మము, వర్మము, అను తత్సమరూపములఁ బొందును.

సుధర్మన్ శబ్దము సభకు పేరగుచో దానికి సుధర్మయను తత్సమరూపమేర్పడును.

(12) ఇన్నంతముల తుది నకారము లోపింపఁగా మిగిలిన ఇకారాంతరూపమే తెనుఁగునఁ బ్రథమైకవచనమున నిలుచును. లేదా, సంస్కృతమందలి హాని ప్రథమైక వచనరూపముల తుది ఈకారమునకుఁ దెనుఁగున హ్రస్వము కలుగునని యైనఁ జెప్పవచ్చును. ఉదా: అనుజీవి, ఉపకారి, అధికారి, మాని, జీవి, హస్తి మొదలయినవి.

(13) ఇమనిజంతముల తుది సకారము లోపించును. అట్లు లోపింపఁగా నిలిచిన రూపమైనను, దానిపై మువర్ణము చేరిన రూపమైనను దెనుఁగునఁ బ్రథమైకవచనమునఁ దత్సమమగును. ఇమనిజంతశబ్దములకుఁ గలుగు మువర్ణముతోడి రూపములు కొన్ని శబ్దరత్నాకరమున నిరూపింపఁ బడలేదు. అట్లే స్త్రీవద్భావరూపములును గొన్ని చూపఁబడలేదు. వానికారూపములు కలుగునో కలుగవో చెప్పవీలులేదు. ఉదా: అణిమ (అణిమము - శ. ర. లో లేదు); గంభీరిమ (గంభీరిమము - శ. ర. లో లేదు); గభీరిమ (గభీరిమము - శ. ర. లో లేదు); గరిమ, గరిమము; (చారిమ,-శ. ర. లో లేదు), చారిమము; తనిమ (శ. ర. లో లేదు), తనిమము; నీలిమ, నీలిమము; పటిమ (పటిమము-శ. ర. లో లేదు), పాండిమ, పాండిమము; ప్రథిమ, ప్రథిమము; మధురిమ, మధురిమము; మహిమ, మహిమము; (మ్రదిమ, - శ. ర. లో లేదు), మ్రదిమము; శోణిమ, శోణిమము.

(14) ఇస్ అంతమందుగల శబ్దముల తుది సకారము వైకల్పికముగా లోపించును; లోపింపనపుడు సకారమునకు ద్విత్వమును ఉత్వమును గలుగును. ఉదా: అర్చిస్సు, (అర్చి. శ. ర లో లేదు. "పల్లవపుటార్చిడఁగరాదు" అని వసుచరిత్ర ప్రయోగము); (ఉదర్చిస్సు - శ. ర. లో లేదు), ఉదర్చి; (ఛదిస్సు-శ. ర. లో లేదు), ఛది (జ్యోతిస్సు - శ. ర. లో లేదు), జ్యోతి; రోచిస్సు, (రోచి - శ. ర. లో లేదు); హవిస్సు, హవి.

(15) ఉస్ అంతమందుగల శబ్దముల తుది సకారము వైకల్పికముగ లోపించును. లోపము పొందఁగా నిలిచిన రూపముపై వు వర్ణము చేరును; లోపము కలుగనప్పుడు ద్విత్వమును ఉత్వమును గలుగును. కొన్నియెడల నీ రెండురూపములలో నొకటిమాత్రము కలుగును. ఉదా: అరుస్సు (అరువు అని కాదు); ఆయుస్సు, ఆయువు; జటాయువు (జటాయుస్సు అనికాదు); దీర్ఘాయువు (దీర్ఘాయుస్సు అని వ్యవహారమునఁ గలదు); ధనుస్సు, ధనువు; యజుస్సు (యజువు అని కాదు.) - ఆయుషమ్ మొదలగు సంస్కృతరూపములను బట్టి కావలయు "ఆయుష్షు" అని వ్యవహారమున వినఁబడుచున్నది.

(16) 'మృగశిరస్' అను సకారాంతశబ్దమునకు మృగశిర యనునది తత్సమరూపము; మృగశిరము అనురూపమును గలుగునేమో తెలియదు. మృగశిరస్సు, మృగశిరసు, అనురూపములు మాత్రము గలుగవు. వేధశ్శబ్దమునకు వేధయనియు, పురోధశ్శబ్దమునకు పురోధ, పురోధసుఁడు, అనియును దత్సమరూపములు; అనఁగా వేధుఁడు, వేధసుఁడు, పురోధుఁడు, అనురూపములు కలుగవు.

'శతభిషక్' అను జకారాంతశబ్దమునకు శతభిష, శతభిషము అను రెండు తత్సమరూపములును గలుగును. శతభిషక్కు అనురూపము కలుగదు.

'మహత్' అను తకారాంతశబ్దమునకు మహదర్థమునఁ దెనుఁగున రూపము లేదు. 'మహంతు' అనునది యన్యదేశ్యము.

'సమిధ్' అను ధకారాంతశబ్దమునకు సమిధ యని తత్సమరూపము కలుగును.

'దోస్' అను సకారాంతశబ్దమునకు 'దో' యని తత్సమరూపము గలుగును.

"ఉ. తదీయదంతములు దోల నమర్చినఁ జూడనొప్పి రా
చెంగటఁ గాలదండములు చేకొనియున్న యమద్వయం బనన్"

(వి. పు. VII.)

నస్ శబ్దము 'నస'యగును. నాసిక యని యర్థము.

హకారాంతమగు అనడుహ్ శబ్దమునకు సంస్కృతమున ప్రథమైకవచనమున 'అనడ్వాన్' అనియు, ద్వితీయైకవచనమున 'అనడుహమ్' అనియు రూపములు. తెనుఁగున దాని తత్సమరూపమగు 'అనడ్వాహము' అనునది యా రెండింటియందును దేనినుండియుఁ గలుగలేదు.

ద-కారాంతమగు హృద్ శబ్దమునకును, వ-కారాంతమగు దివ్ శబ్దమునకును వాని సంస్కృతమందలి సప్తమ్యేకవచనరూపములు తెనుఁగునఁ బ్రథమైవచన తత్సమరూపము లగును: హృది, దివి.

(17) దకారాంత 'ఆపద్' శబ్దమునకు 'ఆపద, ఆపత్తి' అను తత్సమరూపములు గలుగును. 'ఆపత్తు' అని వ్యవహారమునఁ గలదుగాని ప్రయోగము లెందు లేదు. విపచ్ఛబ్దమునకు 'విపద' అను తత్సమరూపము గలుగదు; 'విపత్తు, విపత్తి' అనురూపములు గలవు. ఇట్లే 'ప్రతిపద్' శబ్దమునకు 'ప్రతిపద' అను తత్సమరూపము లేదు; 'ప్రతిపత్తు' 'ప్రతిపత్తి' అను రూపము లున్నవి. సంపచ్ఛబ్దమునకు సంపద, సంపత్తు, సంపత్తి, అను మూఁడు తత్సమరూపములును గలవు.

(18) సమాసము లందు హలంతశబ్దములకుఁ దత్సమరూపములు యథాప్రయోగముగ గ్రహింపవలెను: భూభుజుఁడు ('భూభుక్కు' కాదు); ఫణిభుక్కు ('ఫణిభుజము' కాదు). ఇట్లే యితరములును గ్రహింప వలెను.

(19) సంస్కృతావ్యయములు కొన్ని తెనుఁగునఁ దత్సమము లయినవి: ఉచ్చైస్, నీచైస్, నమస్ అనుపదములు సంస్కృతమున నవ్యయములు. వీనిలో మొదటి రెంటికిని ఉచ్చ, ఉచ్చము; నీచ, నీచము (గ్రహము ఉచ్చలోనున్నది;

నీచలోనున్నది; ఉచ్చము, నీచములేనివాఁడు) అనురూపములు గలుగును. నమశ్శబ్దమునకు నమస్సు అని తత్సమరూపము గలుగును. ఇట్లే యింకను రూపములను దెలిసికొనవలెను. అందుకొన్ని వ్యవహారమున మాత్రమే ప్రచారమందున్నవి.

ఉపాంశు: "గంజాహాల లుపాంశున భుజించు నధముల" ఆము. ౪.

ఈషత్, ఈషత్తు; బహిస్ - బహి (బహినడు - "బహివడ్డ ద్విజున కల్పపుఁ బాచితంబిడి, పసిఁడిక్కై తావాని బంతిఁగుడిచి" - (ఆము. VI; బహిపెట్టు - "బహిపెట్టినతనియన్నమును ... అభోజ్యమంద్రు" - భార. శాం. I.) స్వయమ్, స్వయము; సమమ్, సమము; భూయస్, భూయస్సు (శ. ర); సద్యస్, సద్యా (- ద్యహ), సాక్షాత్, సాక్షాత్తు (గా); అవశ్యమ్, అవశ్యము; అనిశమ్, అనిశము; నిత్యమ్, నిత్యము; అజస్రమ్, అజస్రము; సంతతమ్, సంతతము; చిరమ్, చిరము; యావత్, యావత్తు (వ్యవహారమున అర్థభేదము; అంతయు నని యర్థము); అతి, అతి (వ్యవహారము; అతిగా తినకూడదు. అతీప్రతీలేకుండా పోయినాడు); ప్రతి, ప్రతి "ఎవ్వారు నీప్రతిలే రీభువన త్రయంబున" హరి. ఉ. X; "ఏను నీప్రతిగ నర్చనచేసెదఁగాక శాంభవిన్" జై. VIII; "ప్రతిరఘువీరుఁ డొకఁడు" విజయవి. మొదలయినవి); పరి, పరి (ఒకపరి; వ్యవహారము; ఒకసారి); లవణమ్, లవణము; ఉష్ణమ్, ఉష్ణము; శీతమ్, శీతము; ఆర్ద్రమ్, ఆర్ద్రము ఇట్లే.

(20) తెనుఁగు వ్యవహారమున ననేక సంస్కృతావ్యయములు చేరినవి: అద్యాऽపి, జన్మతః, జన్మనా, వినా, ప్రాయః, ప్రాయశః, సదా, సుష్ఠు, యుగపత్తు (గా), యావత్తు (అంతయు' ననునర్థభేదము కలిగినది), ఉపరి (ఉభయకుశలోపరి), తదుపరి, అన్యత్ర, ఏకత్ర, ఉభయత్ర, యత్రకుత్రాపి, కుత్రాపి, తత్రాపి,-వత్ = -వత్తు (గా); అన్యథా, ఏకైకశః, అల్పశః, నహి; 'సహ' కు తత్సమరూపము 'సహా'; బహుధా, అన్యథా, తథా, సహస్రధా, శిరసా (-స్సా), మనసా (స్సా), వాచా (మాటయిచ్చినాఁడు); బహుశః, అనేకశః, (ఈ) రూపేణ, (అదికేవలము) వృథా; వృథాగాఖర్చయినది, వృథా శపింతురే; సర్వదా, సర్వత్ర, యద్యపి, ఏవంచ, కశ్చన (గాఁడు), యఃకశ్చన (గాఁడు), పదేపదే, అకస్మాత్తుగా, ద్వారా, అథవా, నమోనమః, క్వచిత్తు, కించిత్తు, కదాచిత్, క్వచిత్తు, కించిత్తు, కించ(పడు), కదాచిత్తు, యద్వా, క్రమేపి, క్రమేణ, అక్షరశః, సుతరాం(లాం), తత్త్వతః, స్వతః, తు, చతప్పకుండా; అహోరాత్రము (అహోరాత్రస్య, -శః, కాఁబోలును), సర్వాత్మనా, అతఃపరము, అన్యోన్యము, అంతరము, అకాండముగా, ఏతావతా మొదలయినవి.

(21) "భవచ్ఛాత్రాదుల కిందు ప్రయోగంబు లేదు" అని చిన్నయసూరి యాంధ్రశబ్ద చింతామణి ననుసరించి చెప్పెను - 'భవిష్యత్' అను శత్రంత రూపమునకు మాత్రము 'భవిష్యత్తు' అను తత్సమరూపము * శబ్దరత్నాకరమునఁ జేర్పఁబడినది. ఈరూపము వ్యవహారము నందును గలదు. నేఁటి గ్రంథకర్తయొకరు 'పూజ్యురాలా!' యను నర్థమున 'భవతీ' యని సంబోధించినారు. ఇది తప్పు. "నపదాన్యవ్యయసుప్తిఙ్క్త్వాతుమునామ్, అనుకృతేఽస్తి వాక్యంతు", అను నాంధ్రశబ్దచింతామణి సూత్రముల ప్రకారము సంస్కృతమందలి పదములు కానియవ్యయములును, సుప్తిఙ్ ప్రత్యయాంతములును క్త్వా, తుము, నంత ధాతురూపములును దెనుఁగునఁ దత్సమములు కావనియు, కాని వాని ననుకరణమునఁ బ్రయోగింప వచ్చుననియుఁ దేలుచున్నది. ఈ సూత్రమునకు విరుద్ధముగా "కర్తు మకర్తు మన్యథా, కర్తు ముదాంశక్తివి" రామాభ్యుదయము. "సర్వత్ర నిలింపకామినులవాడకుఁ గాఁపులు ప్రోదురు"; "ఆ బాలగోపాల మఖిలసద్వ్రజమును నానందముననుక్క నతిశయిల్లె"; "జయ శీతాంశుకులావతంస నిషధస్వామీ" అని కవులు చేసిన ప్రయోగముల నహోబలుఁ డుదాహరించియున్నాఁడు.

మతుబంత శబ్దములు

సంస్కృతమున 'కలిగిన' అను నర్థమును గలిగిన ప్రత్యయములలో మత్ అనునదొకటి. దానికి 'వత్' అనియు రూపాంతరము గలదు. సంస్కృతమున మత్ - ప్రత్యయము కొన్ని సందర్భములందును వత్ ప్రత్యయము వేఱు సందర్భములందును వచ్చుచుండును.

(i) ఇది ఇతనికి (దీనికి) లేక ఇతనియందు (దీనియందు) కలదు అను నర్థమున మతుప్ప్రత్యయము వచ్చును.[1] ఉదా: గోమాన్ దేవదత్తః; వృక్షవాన్ పర్వతః, ఇట్లే - యవమాన్, ప్లక్షవాన్ మొదలయినవి. మతుబర్థక ప్రత్యయములు కొన్ని యర్థములందు మాత్రము వచ్చును. (1) భూమార్థమున: రెండు మూఁడు యవగింజలను గలవాఁడు 'యవమాన్' కాఁడు. అట్లే, ఎక్కువ గోవులను గలవాఁడే 'గోమాన్'.

(2) నిందార్థమున. ఉదా: కకుదావర్తీ, సంఖాదకీ మొదలయినవి. (3) ప్రశంసార్థమున. ఉదా. రూపవతీ కన్యా. (4) నిత్యయోగార్థమున, అనఁగా

---

* 'భవిష్యత్' అనునది వర్తమానార్థకము కాదు గావున శత్రంతము కాదని కొందఱి మతము; కాని, చిన్నయసూరియు, గుప్తార్థ ప్రకాశికాకారుఁడును దానిని శత్రంతముగానే తలంచి యుదాహరించిరి.

1. తదస్యాస్త్యస్మిన్నితి మతుప్.

నిత్యగుణములను దెల్పునప్పుడు, ఉదా. క్షీరిణీ వృక్షః. (5) అతిశాయనార్థమున. ఉదా: ఉదరిణీ కన్యా; (6) సంసర్గార్థమున, అనఁగా ఒకదానితో కూడియున్న అనునర్థమున. ఉదా: దండీ, ఛత్రీ. (7) అస్త్యర్థమున. ఉదా: అస్తిమాన్.

(ii) రస, రూప, వర్ణ, గంధ, స్పర్శ, శబ్ద, స్నేహ, భావముల గుణవాచకములపై మతుప్పు వచ్చును.[1] అట్లే, ఏకాచ్చులుగల శబ్దములమీఁదను మతుప్పువచ్చును. ఉదా. రసవాన్, రూపవాన్, వర్ణవాన్, గంధవాన్, స్పర్శవాన్, శబ్దవాన్; స్వవాన్.

(iii) మకార మంతమందుగాని యుపధావర్ణముగాఁగాని కల శబ్దముల మీఁదను, అ, ఆ, లు అంతమందుగాని, యుపధాస్థానమునఁగాని కలశబ్దముల మీఁదను 'మత్' కు మాఱుగ 'వత్' వచ్చును. యవాదులపై 'వత్ రాదు' మత్ వచ్చును.[2] యవ, దల్మి, ఊర్మి, భూమి, కృమి, కుంచా, వశా, ద్రాక్షా, ధ్రాక్షా శబ్దములు యవాదులు. ఉదా: అంత్యమకారమునకు: కింవాన్; ఉపధామకారమునకు: లక్ష్మీవాన్; అంత్య అకారమునకు: జ్ఞానవాన్; అంత్య ఆకారమునకు: విద్యావాన్; అకార ముపధగాఁగల శబ్దములకు: యశస్వాన్; ఆకారమునకు: భాస్వాన్. - యవాదులపై: యవమాన్, మొదలయినవి.

(iv) అనునాసికములుతప్ప తక్కిన వర్గీయహల్లు లంతమందుగల శబ్దములపై వత్ ప్రత్యయము చేరును.[3] ఉదా: విద్యుత్వాన్.

(v) మతుప్ప్రత్యయము చేరుటవలన సంజ్ఞావాచక మేర్పడునపుడు వత్ ప్రత్యయము చేరును[4]. ఉదా: అహీవతీ, మునీవతీ మొదలైనవి.

(vi) సంజ్ఞావాచకము లగునపుడు ఆసందీవాన్, అష్ఠీవాన్, చక్రీవాన్, కక్షీవాన్, రుమణ్వాన్, చర్మణ్వతీ అనురూపము లేర్పడును.[5] సంజ్ఞావాచకములు కానప్పుడు వానికి ఆసన్నవాన్, అస్థిమాన్, చక్రవాన్, కక్ష్యావాన్, లవణవాన్, చర్మవతీ, అనురూపములు గలుగును.

(vii) ఉదన్వాన్ శబ్దము సముద్రమునకును, ఒకఋషి పేరుగను చెల్లును.[6]

(viii) మంచిరాజుపరిపాలనముగల దేశము 'రాజన్వతీ'. మంచిపరిపాలన ముద్దేశింపఁబడనప్పుడు 'రాజవాన్' అగును.[7]

ప్రాకృతమున మతుప్ప్రత్యయము.

సంస్కృతమున నీరీతిగాఁ గొన్నివిధుల ననుసరించుచున్న మత్, వత్, ప్రత్యయముల ప్రయోగసువిషయమై ప్రాకృతమున వ్యత్యాసము కలిగి

1. రసాదిభ్యశ్చ. 2. మాదుపధాయాశ్చ మతోర్వోఽయవాదిభ్యః. 3. ఝయః. 4. సంజ్ఞాయామ్. 5. ఆసందీవదష్ఠీవచ్చక్రీవత్కక్షీవ ద్రుమణ్వచ్చర్మణ్వతీ. 6. ఉదన్వానుదధౌచ. 7. రాజన్వాన్ సౌరాజ్యే

నది. మత్ వాడవలసిన చోట్ల వత్ ప్రత్యయమును, వత్ వాడవలసినచోట్ల మత్ ప్రత్యయమును ప్రాకృతభాషలయందు వాడఁజొచ్చిరి. ఉదా: అర్ధమాగధి: ఆయారమంత (దసవేయాళియ సుత్త, 633, 33), సం. ఆచారవత్; అర్ధమాగధి: చిత్తమంత (ఆయారంగసుత్త 2, 1, 5, 2; పుట 133, 33; 136, 3), సం. చిత్తవాన్; అర్ధమాగధి: వణ్ణమంత, గంధమంత, గంధమంత, రసమంత, ఫాసమంత, సం.వర్ణవాన్, గంధవాన్, రసవాన్, స్పర్శవాన్, (అయారంగసుత్త 2, 4, 1, 4; సూయగడంగసుత్త 565; జీవాభిగమసుత్త 26; పణ్ణవణా. 379; వివాహపణ్ణత్తి 144); అర్ధమాగధి: విజ్జామంత = సం విద్యావాన్ (ఉత్తరజ్ఝయణసుత్త 620; శీలమంత, గుణమంత, వఇమంత = సం. శీలవాన్, గుణవాన్, వాగ్వాన్ (ఆయారంగ సుత్త 2, 1, 9, 1); పుప్ఫమంత = సం పుష్పవాన్; బీయమంత = సం. బీజవాన్; మూలమంత = సం. మూలవాన్; సాలమంత = సం. శాలావాన్ (ఓవవఇయ సుత్త.); అపభ్రంశము: గుణమంత (ప్రాకృత పింగళ సూత్రాణి 1, 132, 2, 118); = సం. గుణవాన్; ధణమంత (ప్రాకృత పింగళసూత్రాణి 2, 45, 118) ధనవాన్; పుణమంత (ప్రా. పిం. సూ. 2, 94) = పుణ్యావాన్; పుణ్ణమంత (చండుని ప్రాకృతలక్షణము; హేమచంద్రవ్యాకరణము) = సం. పుణ్యావాన్; అర్ధమాగధి: పన్నాణమంత = సం. ప్రజ్ఞానవాన్ (ఆయారంగసుత్త 1, 4, 4, 3; 1, 6, 4, 1); పత్తమంత = సం. పత్త్రవాన్; హరియమంత = హారితవాన్ (ఓవవఇయ సుత్త); ధణమణ = సం. ధనవాన్ (చండుని ప్రాకృతలక్షణము 2, 20; పుట 45; హేమచంద్రవ్యాకరణము ', 159); భత్తివంత = భక్తిమాన్ (హేమచంద్ర వ్యాకరణము 2, 159).

తెనుఁగు వ్యవహారమునఁ బ్రాకృత సంప్రదాయము ననుసరించి 'మత్,' 'వత్' ప్రత్యయముల వాడుకయందు వ్యత్యాసము గలిగినది. కావున, 'బుద్ధివంతుఁడు, గుణమంతుఁడు' మొదలగు రూపములు తద్భవములని చెప్పవలసి యుండును.

ఆచ్ఛిక వ్యాకరణము.

సంస్కృత సమేతరమయిన యాంధ్రభాష నాచ్ఛికమని వైయాకరణులు పిలుచుచున్నారు. తెనుఁగునందలి పదములు సంస్కృతసమములు, ప్రాకృతసమములు, సంస్కృత భవములు, ప్రాకృతభవములు, దేశ్యములు, అన్యదేశ్యములు అను వర్గములుగ విభజింపఁబడుచున్నవి. శబ్దరత్నాకరమునఁగల 35,055 పదములలోను 14,814 పదములు సంస్కృత సమములు; అనఁగా నూటికి 42 వంతున సంస్కృతశబ్దములు తెనుఁగు విభక్తి ప్రత్యయములు మాత్రము చేరినవి యా నిఘంటువున కెక్కినవి. 'ప్రా' అను సంజ్ఞతోనందు 'ఇంగలము' అనునొక్కపదముమాత్ర మున్నది. అది ప్రాకృతసమమని కాంబోలు శ. ర. కారుని యభిప్రాయము. వానిలో 3891 పదములకు వై. అనఁగా వైకృతము లనుసంజ్ఞ నాతఁడుంచినాఁడు. ప్రాకృత సమములు, సంస్కృతభవములు, ప్రాకృతభవములు ననుమూఁడువర్గములును నీ వర్గములోనికి చేరినవి. అన్యదేశ్యములను గుర్తించుటలో నాతఁడు కొన్నిటికి 'అన్యదే.' యనియు, కొన్నిటికి హిం. (హిందూస్థానీ) అనియు, కొన్నిటికి 'ఆం.' (ఇంగ్లీషు) అనియు గుఱుతులుంచినాఁడు. ఇట్టిపదములు సుమారు 1800 కలవు. మిగిలిన వానిలో మిశ్రములు, అనఁగా సంస్కృతశబ్దములును దేశ్యములును కలిసిన శబ్దపల్లవములు, ధాతుపల్లవములు 170 ఉన్నవి; గ్రామ్యము లని యాతఁడు చెప్పిన 57 పదములునిట్టివే. ద్వయములు, అనఁగా వైకృతములును దేశ్యములును గలిసి శబ్దపల్లవములుగను ధాతుపల్లవములుగను నేర్పడిన పదములు 3227 కలవు. ఈ రీతిగ సుమారు 24000 పదములు సంస్కృతమునకును ప్రాకృతమునకును నన్యదేశ్యములకును సంబంధించినవి. మిగిలిన 11000 పదములలో 252 యుగళములు, అనఁగా నొకయర్థమున సంస్కృతమును వేఱొకయర్థమున దేశ్యమునయిన పదములు; 302 ఉభయములు, అనఁగా నొకయర్థమున వైకృతములు వేఱొకయర్థమున దేశ్యములునైన పదములు. యుగళములను ఉభయములను తత్సమ, తద్భవ పదములుగ నిరూపింపఁ గలిగినచో నింక 10500 పదములు దేశ్యములుగ నిలుచుచున్నవి. వీనిలో 4046 పదములు దేశ్యములని శబ్దరత్నాకరకారుఁడు నిరూపించిన ధాతువులనుండి యేర్పడినవి. ఈ దేశ్యధాతువుల యథార్థస్వరూపమును గూర్చి రెండవ ప్రకరణమున వివరింపఁబడియున్నది. ఇఁక మిగిలిన సుమారు 6000 దేశ్యశబ్దములకును గతియేమి? వానికి తెనుఁగున ధాతువులు కానరావు. వానిలోఁ గొన్నిటి కితరద్రావిడభాషలయందు మాతృ

కలను బోల్చికొనవచ్చును; అయినను అట్టి వానిసంఖ్య యెక్కువగానుండదు. కావున వానిలో గొన్ని యన్యదేశ్యములును దక్కినవి సిద్ధసమములు నయి యుండవలెను. కొన్నిటికి వ్యుత్పత్తిని నిర్ణయించుటయే కష్టము కావచ్చును. అట్టి వ్యుత్పత్తి నిర్ణయము చేయవీలులేని పదములను దేశ్యముల క్రింద పరిగణించుట ప్రాకృత వైయాకరణ సంప్రదాయమే కాక యాధునిక కావ్యభాషలని పిలువఁబడు భాషలకు వ్యాకరణములను నిఘంటువులను వ్రాసినవా రనుసరించిన సంప్రదాయము కూడనై యున్నది. పండిత హరిగోవిందదాస శ్రేష్ఠ విరచిత 'పాఇఅ సద్దమహణ్ణవో' (ప్రాకృతశబ్ద మహార్ణవము) అనుబృహన్నిఘంటువున 38190 పదములు చేరినవి. వీనిలో సుమారు 8000 పదములు కేవల రూపాంతరములు. మిగిలిన 30000 పదములలోను హేమచంద్రవిరచిత ప్రాకృతదేశీనామమాలలోని 5518 దేశ్యపదములును చేరినవి. అనఁగా నూటి కించుమించిరువదిపదములు దేశ్యములు. కాని, హేమచంద్రుఁ డిచ్చిన పదములన్నియు దేశ్యములగునా యని భాషాశాస్త్రజ్ఞులు సందేహించుచున్నారు. ఇటీవల జరిగిన పరిశోధనలవలన వీనిలో ననేకములు దేశ్యములు కావని నిరూపింపఁబడినవి. ప్రాకృతముకంటె తెనుఁగు నేఁటి కింకను, సుమారు పదునేను శతాబ్దములయినను తర్వాతిది కావున నది ప్రాకృత భాషావికారమే యైనచో తొల్లిటి ప్రాకృతావస్థనుండి యెంతో పరిభ్రష్టమై వికారము నొందియుండవలెను. తెనుఁగు వైయాకరణులందఱును నాంధ్రభాష సంస్కృతప్రాకృతముల వికృతియని యంగీకరించియున్నారు. ప్రాచీనాధునిక ప్రాకృతములు సంస్కృతాది ఇండోయూరోపియను భాషలతో సంబంధము గలవని యంగీకరించిన విషయమే. వానిలో మూలముతో సంబంధము లేదని తమకుఁ దోఁచిన యనేకపదములుండుటచే వాని ప్రాకృతత్వసిద్ధికి భంగము కలుగనేరదు. దేశ్యశబ్దములకుఁ బ్రాకృతాది భాషలతోఁ గల సంబంధమును గూర్చి విపులముగ పరిశోధనము జరిగియుండలేదు. ప్రాచీనాధునికాంధ్ర వైయాకరణులందఱును నాంధ్రభాష సంస్కృతప్రాకృతముల వికృతియని చెప్పి, కొన్ని యుదాహరణములను మాత్ర మిచ్చుటతో తృప్తినొందిరి. ఈ మధ్య బయలువెడలిన కాల్డువెల్లువ్యాకరణ మింగ్లీషులో నుండుటచే నది మన పండితుల కందుబాటులో లేకపోయినది. దానిని గొంతవఱకు నవగాహన చేసికొనిన యొకరిద్దఱు పండితులు మాత్రము పూర్వాంధ్రవ్యాకరణ సంప్రదాయమును విసర్జించి, ఆ సంప్రదాయముయొక్క తత్త్వమును లోతుగ నాలోచింపక యొక్కసారిగ కాల్డువెల్లు నభిప్రాయములను ప్రచారములోనికిఁ దెచ్చుటకుఁ బూనినారు. కాల్డువెల్లు నభిప్రాయమును తప్పక యాలోచింప వలసినదే; కాని, యంతటితో నూరకుండరాదు. ఆంధ్ర

పదములకును వ్యాకరణమునకును బ్రాకృతభాషలతోడి సంబంధము కుదుర నప్పుడు పూర్వాంధ్రవ్యాకరణసంప్రదాయమును తప్పక విడిచిపెట్టవచ్చును. కాని, యాంధ్రమునకుఁ బ్రాకృతముతోడి సంబంధమునుగూర్చి యెట్టి పరిశోధనములు నింతవఱకును జరుగలేదు. అసలు ప్రాకృతభాషాభ్యాసమే యాంధ్రదేశమునఁ దక్కువ. ప్రాకృతమనఁగా షడ్భాషాచంద్రిక, ప్రాకృత ప్రకాశికలలో వివరింపఁబడిన ప్రాకృతమని మన పండితుల యభిప్రాయము. నాటకములను మనవారు చదువుదురుగాని, దానిలోని ప్రాకృతమును గూర్చిన జ్ఞానమును సంపాదింపరు. ఆ ప్రాకృతవాక్యముల ఛాయను మాత్రము చదివి తృప్తిపడుదురు. ఆంధ్రభాషాతత్త్వ విచారము చేయఁబూను పండితు లీవిషయమై యెక్కువశ్రద్ధ తీసికొనవలసియున్నది. ఇంగ్లీషుబడులు బయలు దేరక పూర్వమువఱకును నాంధ్రదేశమునఁ బ్రాకృతభాషాభ్యాసము జరుగు చునేయుండెను. ఇటీవల నది లోపించినది. ద్రావిడేతర దేశములలో మాత్ర మిప్పుడును బ్రాకృతభాషలను గూర్చిన కృషి బాగుగ జరుగుచున్నది. ప్రాచీన ప్రాకృత గ్రంథములు ఇంతకుఁబూర్వము ప్రకటితములుగాని వెన్నియో బయటికి వచ్చుచున్నవి. అర్ధమాగధి, పాలి, అపభ్రంశాది ప్రాకృత గ్రంథము లెన్నియో నవీనముగ ముద్రింపఁబడినవి. విశ్వవిద్యాలయములలోఁ బ్రాకృత మైచ్ఛికముగఁ బఠింపఁదగు భాషగ నేర్పరుపఁబడినది. ఆంధ్రదేశ మునఁగూడ నట్టి కృషి, అంతకంటె నెక్కువకృషి జరుగవలసియున్నది. అట్టిది జరుగునంతవఱకును నాంధ్రభాషయొక్కయు, నితరద్రావిడభాషల యొక్కయు తత్త్వము నిర్ధారితము కానేరదు.

ఈసందర్భమున నొక్కమాట మాత్రము చెప్పవలసి యున్నది. తక్కినద్రావిడభాషలతోఁబాటు ఆంధ్రభాషలోని పదములన్నియు సంస్కృత ప్రాకృతిజన్యములే యగునా యని యెవరైనఁ బ్రశ్నింప వచ్చును. పదము లన్నియు సంస్కృతప్రాకృతజన్యము లని యెవ్వరు ననఁజాలరు. సంస్కృతీ యేతరభాషలనుండియు ననేకపదము లుత్తరహిందూస్థానభాషలలోనికివలె ద్రావిడ భాషలయందు చేరియుండవచ్చును. అట్టిపదములు మిక్కిలి యెక్కు వగ నున్నను ద్రావిడభాషల ప్రాకృతత్వమునకు భంగము వాటిల్లదు. పద ములయందు గలుగు మార్పులు ప్రాకృత సంప్రదాయానుసారముగ నున్న వాయని విచారించుట మాత్రము ముఖ్యమైనది. ఆంధ్రశబ్దచింతామణి కారుఁడుగూడ 'ఏపాతయోర్భవేద్వికృతిః' అనిచెప్పి వెంటనే యాంధ్రభాషవాని "నుపసర్పించు" చున్నదని తెలిపియున్నాఁడు. ఉపసర్పించుచున్న దనఁగా పదాదులయందు గలుగు వికారములందును, పలుకుబడియందును నాంధ్ర భాష ప్రాకృతమార్గముననుసరించుచున్నదని యాతని యభిప్రాయము.

ఆంధ్రభాష ప్రాకృత జన్యమైనయెడల నే ప్రాకృతభాషనుండి జన్యము అని మఱియొక ప్రశ్న పుట్టుచుండును. ఒక భాష మరియొక భాషనుండి జనించిన దనుట స్థూల నిర్వచనము మాత్రమగును. భాష ప్రవాహిని. అది శాఖలుగ చీలినప్పుడు తల్లిప్రవాహము శాఖకు కొంతవఱకుఁ దోడ్పడును. శాఖ తనజాడను తా నేర్పఱచుకొనును; తనలో నితరమార్గములఁ బ్రవహించుచుండిన యితర ప్రవాహినులు చేరి యొక్కపుడు శాఖ తొల్లిటి తల్లికంటె మహత్తరము కావచ్చును. అప్పుడు దానిలక్షణము తల్లిలక్షణము కంటెఁ గొంత వేఱగును. బంగాళిభాషమాగధినుండి జనించినదనినచో స్థూలముగనాభాషాలక్షణమును గలిగియున్నదని మాత్ర మభిప్రాయమగును. అట్లే,యాంధ్రభాష యేప్రాకృతభాషయొక్క స్థూలలక్షణము గలిగియున్నదను ప్రశ్నకు వెంటనే సమాధానము చెప్పుట యిప్పటి ప్రాకృతభాషా పరిశోధనమునుబట్టి కష్టమయినను బూర్వలాక్షణికసంప్రదాయము ననుసరించియుఁ, జారిత్రకసంప్రదాయము ననుసరించియు నది పైశాచీభాషాలక్షణమును గలిగియున్నదేమో పరిశోధించి చూడవలసినదని చెప్పుట యుక్తము.

ఒకభాష మఱియొకభాషయొక్క శాఖయని చెప్పునప్పు డొక ప్రధాన విషయమును గమనింపవలసియున్నది. పెద్దప్రవాహమునుండి యొక శాఖ విడఁబడినప్పుడు తల్లినీటినుండి కొంతభాగము మాత్రము పాయలోనికి పోవును. భాషాప్రవాహము శాఖలైనప్పు డట్లుకాదు. తొల్లిటి భాషయంతయును దత్తద్వికారములతోఁ బ్రత్యేకభాష యగుచున్నది. తరువాత నందుండి నాగరికతాపరిస్థితుల ననుసరించి కొంతలోపించియుఁ గొంత క్రొత్తగఁ జేరియు, నింకను రూపపరివర్తనము నొందుచున్నది.

భాషాజన్యత్వమును నిరూపించుట యందు గొప్పకష్టమొకటి గలదు. పూర్వకాలపు భాషల సంపూర్ణస్వరూపనిదర్శనములు మనకు లేవు. గ్రంథములలోనికిని శాసనములలోనికిని నెక్కిన పదజాలముమాత్రము మనకిప్పుడు లభించుచున్నది. ఆగ్రంథములలో నా భాషను మాట్లాడుచుండిన జనుల సంపూర్ణజీవనమునకు సంబంధించిన పదజాలమంతయు లభింపదు. అందుచే ననేక పదములకు జన్యత్వము నిదమిత్థమని నిరూపించుట కష్టమే యగును. కాని, యవి మాతృభాషలోనివి కావనియుఁ బ్రత్యేకములనియుఁ జెప్పుటలో గొంత జాగరూకతఁ గలిగియుండవలెను.

ఇఁక నాచ్ఛికశబ్దములను గూర్చి విచారింపవలసియున్నది. ఆచ్ఛికములలోని ప్రాకృతసమ, సంస్కృతభవ, ప్రాకృత భవములనుగూర్చి విచారించుట యావశ్యకమే యైనను నేపదము సంస్కృతభవమో, యేది ప్రాకృతభవమో, అందును నాయాపదము లేప్రాకృతభాషాపదములకు

సమయములో, భవముల నిర్ణయించుస్థితిలో లేము. పాలిభాషకుం దప్ప తక్కిన ప్రాకృతభాషలకు ప్రత్యేకనిఘంటువులు బయలుదేరలేదు. అట్టివి బయలు దేరువఱకును వానివైకృతత్త్వము నంగీకరించి కేవల దేశ్యములుగా నిరూపింపం బడిన పదముల తత్త్వమును గూర్చి విచారింతము. ఇట్లు చేయుటకు బూర్వము తెనుంగునం గవులు కల్పించి భాషయందు చేర్చిన కొన్ని కృతకశబ్దములను శబ్ద జాలము నుండి పరిహరింపవలసియున్నది.

కృతకశబ్దములు.

శబ్దముల పుట్టుక యనేకవిధములుగానుండును. ప్రపంచమున నాయా జాతుల నాగరికత ననుసరించి మూలధాతువులనుండి కొన్ని సాధారణశబ్దము లేర్పడుచుండును. కొన్ని కేవల ధ్వనులననుసరించియుండును. కొన్ని యితర జాతుల సంపర్కమునలనం జేరిన యితరభాషాపదములై యుండును. మనుష్యుని యూహాప్రపంచము విరివియైనకొలందియు క్రొత్తశబ్దము లేర్పడుచుండును. ఇవి యాయావస్తువుల లక్షణములం బట్టియు, వానిచేష్టలంబట్టియు, వాని కితరవస్తువులతోడంగల సంబంధమునుబట్టియు, నితరవస్తువులతోడి పోలికలను బట్టియు, నీరీతిగం గ్రొత్తసమాసములతో చరాచరప్రపంచ మందలి వస్తువులకుం బేళ్లుగలుగుచుండును. ఈ సమాసము లందలియొక యవయవ ముపసర్గముగానో, ప్రత్యయముగానో మాఱి, క్రొత్త వ్యస్తపద ముల యాకారమును దాల్చుచుండును.

ఈరీతిగ ననేకవిధముల నేర్పడిన శబ్దములలోం గొన్ని కవులు గూర్చినవి యుండును. వారి గ్రంథములు జనసామాన్యమున కాదరణపాత్రములయి, వ్యాపనమునొందినచో నట్టికొన్నిశబ్దములు భాషయందుస్థిరముగ నిలువవచ్చును. కాని, సామాన్యజనాదరణముం గాంచని శబ్దములు గ్రంథములందును, నిఘంటువులందును మాత్రము నిలిచి, యా గ్రంథములనుజదివి వానిని బోధపఱుచు కొనువా రున్నంతకాలము మాత్రము మితప్రచారము గలిగియుండును. అట్టిశబ్దములు దెనుంగునం జాలం గలవు. వానిలో శబ్దరత్నాకరమునం జేరిన వీక్రింద చూపంబడినవి.

1. పురాణములకు సంబంధించినవి.

(అ) i. విష్ణువుపేళ్లు.

ఉడ్డకేలు వేలుపు, కటివేలుపు, గట్టుతాలుపు, గరుడిరవుతు, చుట్టుఘాలుదారి, నలమేనిదొర, పక్కిడాల్వేలుపు, పచ్చవలువదారి, పాలమున్నీటి యల్లుఁడు, మామమామ, రక్కసులగొంగ, లచ్చిమగఁడు, వలమురితాలుపు, తమ్మికంటి.

ii. విష్ణువు నవతారములు, వానికి సంబంధించిన పేళ్లు.

వెన్నదొంగ=కృష్ణుఁడు; తొలుపంది=ఆదివరాహము; మానిసిసింగము= **నరసింహుఁడు, ఒంటిపోగు,** కలపతాలుపు, తాటిపడగవాఁడు, దుక్కివాలు **దాలుపు,** నల్లవలువతాలుపు,నాఁగటిజోదు = బలరాముఁడు; నీటియిక్క, నీరు **పుట్టువ**=కౌస్తుభము; గుడుసుఁ గయిదువు, చుట్టలుగు, చుట్టుఁ గయిదువు. చుట్టు **వాలు,బటువుఁ**గైదువు, బిల్లవాలు, కంటివాలు, వేయంచులవాలు, సుడివాలు= చక్రాయుధము ; **చిలువదిండి,** పక్కిరాయఁడు, పాఁపమేఁపరి, పాఁపమేఁపుడు, **పులుఁగుఱేఁడు,**వెందిరువడి, పులుఁగుబొల్లఁడు,=గరుత్మంతుఁడు, కూఁతకైదువు= **శంఖము.**

చిలువఱేఁడు, తడవులనిడుపఁడు, పాఁపఱేఁడు, పుడమితాలుపు, వేచుంచు (- ంగు)లపాగ = శేషుఁడు, అనంతుఁడు.

(అ) i. లక్ష్మి పేళ్లు.

కడలికూఁతురు, కలిమిచెలి, జగముతల్లి, తమ్మియింటిగరిత, తల్లితల్లి. పాలమున్నీటి కూఁతురు, మున్నీటిచూలి, వైఁడి నెలఁత.

ii. సీత.

చాలుపేరింటిపూఁబోఁడి ; నాఁగటిచాలిపేరియాతివ ; నేలచూలి ; పుడమిపట్టి.

(ఇ) i. మన్మథుని పేళ్లు.

ఇంచువిలుతుఁడు, ఇంచువిలుకాఁడు, కన్నులవిలుకాఁడు, కమ్మవిలు కాఁడు, చిగురువిలుకాఁడు, చిగురాకువిలుకాఁడు, చిగురువిలుతుఁడు, చిలుక రవుతు, చెఱకువిలుకాఁడు, చక్కనయ్య, చక్కెరవిలుకాఁడు, తలఁపుచూలి, తలిరువిలుతుఁడు, తామరతూపరి, తావివిలుకాఁడు, తియ్యవిలుకాఁడు, తీఁగ విలుకాఁడు, తుంటవిలుతుఁడు, ననవిలుకాఁడు, ననవిలుతుఁడు, పచ్చవిలు తుఁడు, పువ్విలుకాఁడు, పువ్విలుతుఁడు, పూవింటికాఁడు, పూవిలుతుఁడు, బేసి కైదువుజోదు, వలదొర, వలఱేఁడు, వలపురాయఁడు, వలరాజు, వాలుగడాలు, విరివిలుకాఁడు, వెడవింటి, వెడవిలుకాఁడు, సిరిచూలి.

ii. మన్మథునికి సంబంధించిన పేళ్లు.

మరుతేజి = చిలుక; చందమామగ్రుక్కిళ్లు = అధరామృతము; చందురకూనలు, చందురవంకలు, నెలకూన, నెలవంక = నఖక్షతములు; చలి పని, వలిపని = శైత్యోపచారము ; చలియిసుక = కర్పూరము; లోఁగ్రుక్క,

వెలిగ్రుక్క, పావురపుఁబలుకు = మణితము; వలకాఁక, వలవంత = మన్మథతాపము; మరుపని, వలరాచపని = మైథునము, సింగారపుఁదోఁట = శృంగారవనము; మరునిల్లు = యోని ; పలుకెంపు = దంతక్షతము; చిట్టంటులు = నఖ, దంతాదిక్షతములు.

(ఈ) i. శివునిపేళ్లు.

అంగమొలవేల్పు, అగ్గికంటి, ఆఁబోతురాతు, ఐదుమోములవేల్పు, ఏనుఁగురాకాసిగొంగ, కాటితేఁడు, కొండయల్లుఁడు, కోడెరాతు, గట్టుతాలుపు (-విలుకాఁడు,-విలుతుఁడు), గట్టు (గుబ్బలి) విలుకాఁడు (-విలుతుఁడు,) గిబ్బరాతు, చిచ్చుఁటకంటి, చిలువతాలుపు, జడముడిజంగము, జాబిలితాలుపు, జింకతాలుపరి, జింకతాలుపు, జడముడిజంగము, జన్నపుదొంగ, జాబిలితాలుపు, తిగకంటి, తెల్లనిదొర, తోలుదాలుపు, దిసమొలవేల్పు, దిస్సమొలవేల్పు, నింగిసిగ, నెలతాలుపు, పునుకతాలుపు, బూచులతేఁడు, బేసికంటి, మిక్కిలికంటివేల్పు, మిత్తిగొంగ, మిత్తివేఁటకాడు, మినుసిగవేలుపు, మిన్నువాఁకతాలుపు, ముక్కంటి, ముమ్మొనవాలుదాలుపు, వాఁకతాలుపు, వాఁకసిగదేవర, వేఁడికంటి, సెకకంటి.

ii. పార్వతిపేళ్లు.

కొండచూలి, గట్టురాచూలి, గట్రాచూలి, చలి(వలి) మలకూఁతురు, జగముతల్లి.

iii. విఘ్నేశ్వరునిపేళ్లు.

ఏనుఁగుమోముసామి, ఒంటికొమ్మువేలుపు, కొక్కురాతు, గుజ్జువేలుపు, వెనకయ్య, పాపజన్నిగట్టు.

iv. కుమారస్వామిపేళ్లు.

అగ్గిచూలి, ఆఱుమోములవేలుపు, కందుఁడు, జుట్టుపిట్టతాలుపు, నెమ్మితేఁడు, నెమ్మిరవుతు, పుంజుతాలుపు, తెల్లుచూలి, వేలుపుగమికాఁడు, సత్తితాలుపు.

v. శివునికి సంబంధించినపేళ్లు.

పొడుగుమడుగు,చదలేఱు,ముత్రోవద్రిమ్మరి,మిన్నుకొలఁకు,మిన్నువాఁక మిన్నేఱు, విడువాఁక,వేలుపుటేఱు = ఆకాశగంగ; ఎఱగన్ను, మిక్కిలి కన్ను, పొగకన్ను = ఫాలనేత్రము ; ముక్కోటిక = త్రిపురములు, దిస్స (స) మొలవేల్పు = కాలభైరవుఁడు ; ముమ్మొనవాలు = త్రిశూలము ;

(ఉ) i. బ్రహ్మపేళ్లు.

ఉడ్డమోమువేలుపు, చదువులముదుకఁడు, చదువుల వేలుపు, తమ్మిచూలి, తమ్మిపుట్టు, తొలువేలుపు, పెద్దవేలుపు, పొక్కిలిచూలి, బొడ్డుచూలి, మొదటివేల్పు, వేలుపుఁబెద్ద.

ii. సరస్వ

చదువులపడతి, పలుకుఁజెలి, మినుకుఁజేడియ.

iii. వేదము.

తొలుచదువులు, తొలుబలుకులు, తొలుమినుకులు, పెనుమినుకులు, ప్రాఁగబ్బము, ప్రాఁజదువులు, ప్రాఁబలుకులు, ప్రామినుకులు = వేదము; ముచ్చిచ్చు = త్రేతాగ్ని.

II. స్వర్గసంబంధమైన పేళ్లు.

ఇంద్రధనుస్సు: రతనపువిల్లు.
ఐరావతము: తెల్ల (వెల్ల) యేనుఁగు ; వెలిగారు.
అప్సరస: వేలుపుగాణ, వేలుపుబానిస.
అమృతము: వేలుపుబోనము.
దేవత: జన్నపుఁదిండి, చదలుకాఁపు, తెఱగంటి, మింటితెరువరి.
దేవర్షి: వేలుపుజడదారి.
స్వర్గము: జేజేపట్టు, వినుప్రోలు, వేలుపుటెంకి, వేలుపుఁదెరువు.
నాగలోకము = పాఁపజగము.

కల్పవృక్షము: ఈవులమ్రాను, ఈగిమ్రాను, పుడుకుమ్రాను, పెట్టుఁజెట్టు, మెచ్చులచెట్టు, వినుమ్రాను, వెలిమ్రాను, వేలుపుఁజెట్టు.

చింతామణి: ఈవులరతనము, చాగరతనము, తలఁపుమిన్న, తలఁపుఱాయి, పుడుకుఁగల్లు, వేలుపుమానికము, తలఁపుమిన్న.

కామధేనువు: ఈవులమొదవు, తెలిమొదవు, పుడుకుఁ దోడుకు, వెలిగిడ్డి, వేలుపుగిడ్డి.

ఉచ్చైశ్శ్రవము: తలఁపుమిన్న, నిక్కువీనులజక్కి, వెలిమావు.

వజ్రాయుధము: నూఱంచులకైదువు, పిడుగుఁగైదువు; మగమానికపువాలు,-ఱాతివాలు.

కింపురుషుఁడు: గుఱ్ఱపుమోమువేలుపు, జక్కిమోరవేలుపు, మావుమోమువాఁడు.

కిన్నరుఁడు: పక్కిమొడలివాఁడు, మావుమోమువాఁడు.

ఖచరుఁడు: వినుద్రిమ్మరి; గంధర్వుఁడు = వేలుపుగాణ.

III. రాక్షసాదులు.

రాక్షసుఁడు: ఎఱచిఁదిండి, నంజుడుఁదిండి, నల్లఁద్రావుడు, నెత్తురుఁద్రావుడు, పొలదిండి, పొలసుఁదిండి, ప్రావేలుపు, మానిసిఁదిండి, తోలువేలుపు, రేఁద్రిమ్మరి, రేఁద్రిమ్మరీఁడు.

బ్రహ్మరాక్షసుఁడు: పాఱుటసుర.

పిశాచము: పీనుఁగుఁదిండి, పిశాచరాజు, మరులుతేఁడు.

IV. భారత రామాయణములు.

కర్ణుఁడు: ప్రొద్దుఁగొడుకు.

కార్తవీర్యుఁడు: వేయిచేతులయెకిమీఁడు.

పరశురాముఁడు: గండగొడ్డలితాలుపు.

పింగళాక్షుఁడు: పచ్చకన్నులవేల్పుసూడు.

భీముఁడు: గాడుపు (గాలి) (చూలి, పట్టి); తోఁడేటికడుపుమేటి, వడముడి, వలిమొలక,

శూర్పణఖ: చేటగోళ్లబోటి.

సుగ్రీవుఁడు: ప్రొద్దుఁగొడుకు

సువర్చల: నింగిమిరి.

V. ఆకాశమునకు సంబంధించిన గ్రహనక్షత్రాదులు.

ఆకాశము: వేలుపుఁదెరువు, జేజేవీధి; చుక్కలతెరువు, వినుసలను.

సూర్యుఁడు: ఇరులుగొంగ, ఇవముమేపరి, ఇవముసూడు, ఎండదొర, కలువలదాయ, కాఁకవెలుఁగు, గాములతేఁడు, చీఁకటిగొంగ, చదలుమానికము, చాయమగఁడు, జక్కవలతేఁడు, జగముకన్ను, జగముచుట్టము, జమునయ్య, తమ్మిదొర, తమ్ములవిందు, తామరచెలి, తొగసూడు, పగటివేలుపు, పగలింటిదొర, పచ్చవారువపుజోదు, మింటితెరువరి, మినుకులబరణి, (-యిక్క-) మినుమానికము, రేకంటు, వినుకెంపు, వెలుఁగుతేఁడు, వేఁడివెలుఁగు, వేఁడివేలుపు, వేవెలుఁగు, సెకవెలుఁగు.

చంద్రుఁడు: కడలివెన్న, కలువరాయఁడు (-విందు), చందురమామ, చలివెలుఁగు, చలువజోతి, జింకతాలుపరి, -తాలుపు; తమ్మిపగతుఁడు, తొగచెలికాఁడు, తొగతేఁడు, తొగవిందు, చలువఁతేఁడు, చుక్కలతేఁడు, జింకతాలు

పరి, జింకతాలుపు, తమ్మిపగతుఁడు, జక్కవగొంగ, నిసివెలుగు, పాలకడలి వెన్న, పైరులమొకిమీఁడు, రేదొర, రేద్రిమ్మరి (-రీఁడు), రేఱేఁడు, వలి వెలుఁగు, వెన్నెలగుత్తి, వెన్నెలఱేఁడు.

చంద్రకళ: నెలపాలు, నెలవీసము, నెలకూన

వెన్నెల: నెలవెలుఁగు, రేయెండ, రేవెలుఁగు.

అనూరుఁడు: పిచ్చు (క) కుంటు.

గంగ: తెలియేఱు; ముయ్యేఱు.

నక్షత్రములు.

నక్షత్రము: రిక్క

అశ్విని: తొలురిక్క, గుఱ్ఱపుఁజుక్క

భరణి: బరణిచుక్క

కృత్తిక: మంగలకత్తి రూపుచుక్క.

రోహిణి: బండిరిక్క

మృగశిర: జింకతలచుక్క, జాబిలిరిక్క

ఆర్ద్ర: పగడపురిక్క

పునర్వసు: పొదరిండ్లచుక్క

పుష్యమి: తొండరూపురిక్క, పొట్లపూరిక్క

ఆశ్లేష: అసిలేరు, సప్పుఁజుక్క

మఖ: జన్నపుఁజుక్క, పాలకీబొంగుచుక్క, పితరులచుక్క

పూర్వఫలుని: పుబ్బరిక్క, సాముకంటిరిక్క

ఉత్తరఫల్గుని: ప్రొద్దురిక్క, సాముకంటిచుక్క

హస్త: కైసాటిరిక్క

చిత్త: ముత్తెపుసవతుచుక్క

స్వాతి: కరువలిరిక్క, కెంపుసవతురిక్క

విశాఖ: కుమ్మరసారెచుక్క, చేటరిక్క, కవలువేల్పులరిక్క, చేఁటరిక్క.

అనూరాధ: దోరణపునాటిరిక్క, చెలిమిచుక్క.

జ్యేష్ఠ: తాటిరిక్క.

మూల: సోఁకుఁజుక్క; అంకుసంబుమాదిరిక్క.

పూర్వాషాఢ: తొలునీటిరిక్క, నీటిరిక్క.

ఉత్తరాషాఢ: ఏచకంటిరిక్క.

శ్రవణ: కఱివేల్పురిక్క, తూఁపురిక్క.

ధనిష్ఠ: మద్దెలరూపురిక్క.

శతభిష: నీటిజేనిరిక్క.
పూర్వాభాద్ర: ఎనిమిదికాళ్లచుక్క.
ఉత్తరాభాద్ర: ముక్కంటిచుక్క.
రేవతి: కడచుక్క, కొనరిక్క, మీనురూపురిక్క, ముప్పదిరెంటిగుంపు.
అభిజిత్తు: కానరానిచుక్క, బొమ్మచుక్క.

గ్రహములు.

అంగారకుఁడు: కెంపుగాము, నేలపట్టి, పుడమిపట్టి, (-పుట్టు.)
కేతువు: టెక్కెపుగాము, మిత్తిచూలు.
బుధుఁడు: నెలపట్టి, నెలచూలి
భూమి: పంటవెలఁతి, పైఁడిచూలాలు.
రాహువు: చీఁకటిగాము, జాబిలిమేఁపరి, తలగాము, నెలమేఁపరి,
శని: కప్పుమేనిగాము, కుంటిగాము, చాయపట్టి, పొద్దుచూలి,
శుక్రుఁడు: ఒంటికంటిగాము, తెలిగాము, వాలుచుక్క, సోకుటొజ్జ.
బృహస్పతి: నుడుగుతేఁడు, వేల్పుటొజ్జ.
చంద్రుఁడు: చూ. చంద్రుఁడు.

రాసులు.

మేషము: మేఁకరాసి
వృషభము: ఎద్దురాసి
మిథునము: జంటరాసి
కర్కటము: ఎండ్రికరాసి
సింహము: సింగపురాసి
కన్య: పడుచురాసి
తుల: తక్కెడరాసి
వృశ్చికము: తేలురాసి
ధనుస్సు: వింటిరాసి
మకరము: మొసలిరాసి
కుంభము: కడవరాసి
మీనము: చేఁపరాసి

VI. దిక్పాలకులు:

ఇంద్రుఁడు: ఒడలిచూపొడయఁడు, కొండపగతుఁడు, గట్టులదాయ, తూరుపుతేఁడు, తెఱగంటితేఁడు, బాసవాల్దొర, మబ్బురవుతు, మలగొండ, వేగంటి, వేలుపుఁబెద్ద, వేలుపుగమికాఁడు, వేలుపుతేఁడు.

అగ్ని: ఎఱ్ఱనివేలుపు, కప్పుఁదెరువరి, కరువలివిందు, గాడుపుసంగడీఁడు, గాలినెచ్చెలి, జంటమోమువేలుపు, చౌగంటి, దంటమోముదేవర, తగరుకాతు, దుగమొగములవేల్పు, నాల్గుకన్నులవేల్పు, నీటికానుపు, నీటిచూలి, నీరుపాప సతన్కాలజేజే, సెగతేఁడు.

యముఁడు: గుదియతాలుపు, జమునతోఁబుట్టువు, దక్కినంపురాయఁడు, దుంతరాతు, పితరదొర, ప్రొద్దుఁగొడుకు, ప్రొద్దుచూలి.

వరుణుఁడు, కడలిఱేఁడు, త్రాడుదాలుపు, నీటిరాయఁడు, నీటిఱేఁడు, పడుమటిదొర, వల్లెతాలుపు.

కుబేరుఁడు: కాయకంటి, జక్కినీఁడు, జక్కులఱేఁడు, వైఁడిఱేఁడు, మానిసిరౌతు, రొక్కపుదొర.

నైఋతి: కోనరేఁడు, సోఁకులరేఁడు.

వాయువు: జింకరౌతు, తావిమోఁపరి, నింగిచూలి, నీటితాత, మబ్బు మేఁపరి, మినుచూలు, వలపుమోఁపరి, వినుచూలి, వీవలి, సోఁకుదయ్యము, ఒ

ఈశానుఁడు: చూ. శివుఁడు.

VII. కొందఱు ఋషులు.

పరఁటిపుట్టువు = అగస్త్యుఁడు; ఆరివేరపుఁదపసి, కయ్యపుఁదిండి, పోరుఁదిండి = నారదుఁడు; వేలుపుటొజ్జ, నుడుగుఱేఁడు = బృహస్పతి, పుట్టఁబుట్టువు, బొఱియచూలి = వాల్మీకి; వెట్టచెవులతపసి = ఉగ్రశ్రవసుఁడు.

VIII. కాలము.

i. ఋతువులు.

మండుతఱి = వసంతర్తువు: నీరామని, వానతఱి=వర్షర్తువు; మంచుతఱి= హేమంతర్తువు; చలినెల = శిశిరర్తువు.

ii. నెలలు.

చైత్రము: ముత్తెపురిక్కనెల; వైశాఖము: చేఁటరిక్కనెల; జ్యేష్ఠము: పెద్దనెల ; తాటిరిక్కనెల ; ఆషాఢము: నీటిరిక్కనెల ; శ్రావణము: తూపురిక్కనెల ; భాద్రపదము: ఎనిమిదికాళ్లరిక్కనెల ; ఆశ్వయుజము: తొలురిక్కనెల ; కార్తికము: మంగలికత్తిచుక్కనెల ; మార్గశిరము: పొంగటినెల ; జింకతలచుక్కనెల ; పుష్యము: పొట్లపూరిక్కనెల; మాఘము: జన్నపురిక్కనెల ; ఫాల్గునము: ప్రొద్దురిక్కనెల.

iii. పక్షములు.

తొలుపక్కము = శుక్లపక్షము ; మలుపక్కము = కృష్ణపక్షము.

iv. వారములు.

పెద్దవారము = బుధవారము.

v. ఇతరములు.

లేఁబగలు = పూర్వాహ్ణము.

IX. దేశము.

i. కొండలు.

కొండ: నేలతాలుపు; కృతకాద్రి=చేతగట్టు; కైలాసము: వెలితిప్ప; గంధమాదనము: గందపుఁగొండ; ద్రోణము: మందుమల; చక్రవాళము: చుట్టుఁగొండ, సుడిగట్టు; మేరువు: వేజేగట్టు, పొంగట్టు; వేలుపుమల; రజతాద్రి: వెండిగుండు, వెండికొండ; వింధ్యము: వింజము; హిమవంతము: కొండఱేఁడు, గట్టులరాయఁడు, గట్టులఱేఁడు, చలువగట్టు, చలికొండ, వడఁకుఁగొండ, వలిమల; శ్రీశైలము: సిరిగిట్టు; ఉదయాద్రి: తూరుపుఁగొండ, తొలుగట్టు, పుట్టుగుట్ట, పొడుపుఁగొండ; అస్తాద్రి: క్రుంకుమల, క్రుంకుడుగట్టు; మలయము: తావిగట్టు; మంథరము: కవ్వపుఁగొండ; అంజనపర్వతము: కప్పుమల, కాటుకకొండ.

ii సముద్రములు.

ప్రళయార్ణవము: పెనువెల్లి.
ఇక్షుసముద్రము: ఇంచుపాలకడలి.
లవణసముద్రము: ఉప్పుఁగడలి.

క్షీరసాగరము: పాలమున్నీరు, జిడ్డుకడలి. జిడ్కడలి, పాలవెల్లి, పాలేఱు, పాలకడలి, పాలకుప్ప.

సముద్రము: కడలిఱేఁడు, నీరుకుప్ప, నీటికుప్ప, నీరుతిట్ట, నీటిఱేఁడు, నీరుహామి, జక్కరరాయఁడు, ప్రాయేఱు, మున్నీరు, రతనపుగని, ఏటిఱేఁడు.

బడబానలము: నీరుచిచ్చు, వార్వపుటగ్గి.

iii. ద్వీపములు.

కుశద్వీపము: బండిదీవి, తెల్లుదీవి; ప్లక్షద్వీపము: జువ్విదీవి; శాకద్వీపము: టేఁకుదీవి; శాల్మలద్వీపము: టేకుదీవి, బూరుగుదీవి; జంబూద్వీపము: నేరేటిదీవి; తొలుదీవి; పుష్కరద్వీపము = తమ్మిదీవి.

iv. పురములు.

పెనుమసనము = కాశి.

X. i. ఉద్భిజ్జములు.

చెఱకు = కన్నులమ్రాను; సంపెఁగ = తుమ్మెదకంటు; తామర = నీటిపుట్టుగు, అసలుఁబుట్టువు.

ii. కీటకములు.

తేనెటీఁగ: జంటముక్కాలి, జమలిముక్కాలి, తేనియతిండి, తేనెతిండి.
చీమ=సన్నగాఁడు.

iii. సరీసృపములు:

పాము: కనువినికి, గాడుపుమేఁపరి, గాలిమేఁపరి, గ్రుడ్డుకానుపు, లాఁగ డాఁగుడు, వినుకలికంటి, విసదారి, వీనులకంటి, నిడుదవెన్ను, బోరప్రాఁకుడు.

iv. జలచరములు.

తాఁబేలు: నల్లదాసరిగాఁడు.

v. పక్షులు.

గురుడపక్షి: చిలువఁదిండి, పక్కి-రాయఁడు, పాఁపమేఁపరి, పాఁపమేఁపుడు, పులుఁగుఱేఁడు, వెందిరువడి.

కోడి: అజ్జవాలు, మెట్టవాలుపిట్ట.

నెమలి: కప్పుఁగుత్తుకపులుఁగు, జుట్టుఁబులుఁగు.

కోకిల: చిగురాకుఁదండి, తలిరుదిండి, కెంపుకంటి.

హంస: తూఁడుదిండి, తొలకరిసూగు, వానజాలిపులుఁగు, మినుపపోక,
కాకి = గుమికాఁడు, వానకోయిల, వానవెచ్చెలి.

చకోరము: చందమామపులుఁగు, జాబిలిమేపరి, నెలత్రావడము, నెల పులుఁగు, నెలమేఁపరి, వెన్నెలపులుఁగు.

చిలుక: చక్కెరతిండి, చదువులపులుఁగు, పలుకుఁదత్తడి; మరుతేజి, రామతమ్మ.

చక్రవాకము: చుట్టుఁబులుఁగు, గుండుపులుఁగు.

శకునపక్షి: సకినంపుఁబులుఁగు.

పక్షి: ఇరుపుట్టువు, గూడుకానుపు, గ్రుడ్డుకానుపు.

గండభేరుండము: దుగమొగముల పులుఁగు.

vi. చతుష్పాదజంతువులు.

కోఁతి: అడవితిరుగుడు, అడవినట్టు, కొండత్రిమ్మరి, కొమ్మత్రిమ్మరి, కొమ్మమెకము, కోనత్రిమ్మరి, కోనమనికి, గిట్టుఁద్రిమ్మరి, చెట్టుఁద్రిమ్మరి, చెట్టువట్టు, తఱులమెకము, తఱులమోరమెకము, మలమనికి, మానుమనికి, మ్రానుద్రిమ్మరి.

ఏనుఁగు: ఎక్కుడుమెకము, పలుగొమ్ముల మెకము, బలుహజ్జమెకము, గబ్బుచెంకమెకము, చేగలమెకము, రెంటత్రాగుడు మెగము.

సింహము: ఏనికతిండి, ఏనుఁగుగొంగ, జడలమెకము, తెఱనోటి మెకము, తెల్లడాలు మెకము, పచ్చకన్నుల మెకము, బాకినోటి మెకము, బొబ్బమెకము, మెకములఱేఁడు, రెంట బ్రావుకుదిండి, వెడఁద మోముమెకము.

జింక: పిఱికిమెకము.

పంది: ముట్టెమెకము, కొమ్ముకాఁడు.

ఎలుఁగు: పుట్టకూడుదిండి, బొల్లిమోరమెకము, వెనుకచూపులమెకము, పుట్టకాఁపు.

సివంగి: మెకములతిండి.

దుప్పి: కారుకొమ్ముమెకము.

శరభము: చౌగంటి, మీఁగండ్లమెకము.

పులి: పసిదిండి, చాఱలమెకము.

మనుఁబోతు: ముక్కొమ్ము మెకము.

మహిషము: జమునెక్కిరింత.

కుందేలు: కుందెలు.

చమరి: కుచ్చులమెకము.

XI. మనుష్యులు.

బ్రాహ్మణుఁడు: ఇరుపుట్టువు, జన్నిగట్టు, నేలవేలుపు, పాఱువాఁడు, పుడమివేలుపు.

బ్రహ్మచారి: గోఁచికట్టు, గోఁచిబాఁపఁడు, తసుపుఁదాలుపు.

వేదములు: ప్రాఁజదువులు, ప్రాఁబలుకులు, ప్రామినుకులు ('ప్రా' కు మాఱుగ 'తొలి' యనియుఁ గలదు).

క్షత్త్రియుఁడు: బుజముపుట్టువు, రాచపుట్టువు.

రాజు: నేలఱేఁడు, మన్నుఱేఁడు, మానిసి ఱేఁడు, పుడమి తాలుపు (- ఱేఁడు.)

సింహాసనము: సింగపుఁబీఁట.

వైశ్యుఁడు: తొడపుట్టువు.

శూద్రుఁడు: అడుపుఁబుట్టువు, కలపతాలుపు; తేరుపూన్పరి = సారథి, పడుచులతిండి = శిశుఘాతిని ; కుండగోఁకరి = వంటవాఁడు ; కబ్బపుఁగూరుపరి= కవి ; కావితాలుపు = సన్యాసి ; జన్నపుటొజ్జ = ఋత్విజుఁడు ; పెద్దదిన్నపము వాఁడు = చెవిటివాఁడు ; లేడికంటి = మృగాక్షి ; అప్పులకాఁపు = అధమర్ణుఁడు ; బాసవాల్దొర = ఋషీశ్వరుఁడు ; మెయి (మే, - మేను, మై -)

తాలుపు = ప్రాణి ; మేపుఁబువు = కూఁతురు, కొడుకు ; సంజెపులినుపు = దొంగ ; పడపుఁగొమ్మ, మానికదారి, వెలయాలు = భోగకాంత ; అట్టి వెలఁది వెచ్చకాఁడు = విటుఁడు ; ఇలుజేఁను = గృహస్థు

XII. యుద్ధము.

కొంచమొగ్గరము = క్రౌంచవ్యూహము ; పగనమొగ్గరము = గరుడ వ్యూహము ; అడ్డవాతియమ్ము ; కత్తివాతియమ్ము ; విడిచివాటుఁబడియ, విడి వాటుబడియ = ప్రాసము, కుంతము మొదలగు నాయుధములు, వెడఁద వాతియమ్ము = వెడల్పు మొనగలబాణము ; నెలసంకోల = అర్ధచంద్ర బాణము ; పాఁపతూఁపు, పాపరమ్ము = నాగాస్త్రము ; పాఁఅమ్ము, పాఁవాతి యమ్ము; బండిమొగ్గరము = శకటవ్యూహము, గన్నెరాకమ్ము = ఒకబాణము మెయిమఱుపు = కవచము, పడవలము = సేనాముఖము,

XIII. శాస్త్రము.

సంగీతము: అంబోతుసారము=ఋషభము, రి, ఏనుఁగుపాఁకు = నిషా దము, - ని; గుఱ్ఱపుసారము=ధైవతము, - ధ, మేఁకపాఁకు, గాంధారము - గ;

XIV. ఇతరములు.

మగమానికము, మగతాయి = వజ్రము : చందురాతాయి, జాబిలితాయి, నెలతాయి = చంద్రకాంతము ; పులుఁగుతాయి = పచ్చ, పులుదిండితాయి, కప్పుతాయి = ఇంద్రనీలమణి, ప్రొద్దుఁగల్లు = సూర్యకాంతము, పిల్లికన్ను తనము = వైడూర్యము ; తమ్మికెంపు = పద్మరాగము.

కూఁతకైదుపు, వెలిగుల్ల, నీటిపుట్టువ = శంఖము ; కొండ్రకైదుపు = నాఁగలి. నీరుతాలుపు, నీరుమోఁపరి = కుండ, మేఘము ; నీరుద్రిమ్మరి = జలచరము; పలువలువ, పలుకప్పు, పలుదెఱ, వాతెఱ = పెదవి; జింక పొక్కిలి = కస్తూరి, నీళ్లవరుగు = ఉప్పు ; ఒలుకులమిట్ట = స్మశానము ; వెనుకటిపని = అపరకర్మ ; వెనుకమేను = వీఁపు, గింజము = బృందము; పాలిండ్లు= స్తనములు; అడిత్రాపుడు = కలపు, నెపను = ముఖ్య, మించుఁ గాలు = దక్షిణపాదము; కన్నునీరు = కన్నీరు, గిరుగుడుగాలు = నాఁగలి; వానతాయి = వడగల్లు; మొసలివాపోఁగులు = మొసలికన్నీరులు; పెద్దవిన్నపము= చెవుడు ; పెంట్రోన = ముక్తి.

అబ్బెసము - (కాశీ. VI 212) - వ్యవహారము 'అభ్యాస' మున్నది. 'అబ్బేసము' గ్రామ్యమయిన 'అబ్బెసము' ఇంకను గ్రామ్యము ; ఆపో సానము (భీమ II. 136) ; ఎక్కసబడి (పాండు, II 103) ; పొడ్మ పొడము (హర వి. VI. 62 ; నిర్వ. VII. 36; కవిక. VI. 110) ; చెడ్డ

చెడక (ఉ. హరి. VI. 143); ఎద్రిచు (ఉ. హరి. IV. 109); - దీనిలో మధ్యహల్లోప మస్వాభావికము - ఒడ్డాది = నడ్డాది (భీమ. I. 62); డిగించు = దించు (హరి. పూ. VIII. పు. *203*); *తలాడ* (*కళా. II. 148*); వలాని (*శకుం. పరి. II. పు. 43*); ఈ రూపములు సాధ్యములయినను భాషయందెన్నడైన నుండెనాయని విచారింపవలసియున్నది. తవ్వెందలు (భీమ. III. 57) - ఇది భాషలో 'తవిదలు' గానున్నది. వకారమున కనునాసికోచ్చారణమును వారించుట కిట్టిరూపము కల్పింపఁబడినవి; తొంచ్చెము = తుచ్ఛము (పాండు. II. 150); ఇదిగాని, ఇట్టివేయగు గొంచ్చెము = గుచ్ఛము; పొంచ్చెము = పుచ్ఛము ననురూపములుగాని భాషలోఁ జేరలేదు; దౌ (దిగుచు) = దవ్వు(రామాభ్యు. V. 163); ఇక్లే, నౌ, త్రౌ, అనురూపములును లేవు. - నిచ్చెలము (కళా. III. 199) - తాలవ్య చకారముతో లోకమున నీ మాటవినఁబడుచున్నది; - నిటాలము (దీర్ఘము కల్పితము) - (సమీ. I. 80); నెల = చోటు (పాండు. I. 153); బంగరువు (పాండు. II. 7); బతము = వ్రతము (కళా. II. 15); బొజుఁగు (కుమా. భా. II. 159); మంచుక - కప్రత్యయము కల్పితము (నిర్వ. III. 26); మసనము = శ్మశానము (కాశీ. VI. 124); వయ్యాళి (ఉ. రా. పు. 143); సంతోసము (నిర్వ. VII.); సరసికిఁ జనుచుఁ (ఉ. రా. పు. 107) - లోకములో వినఁబడదు; ఎన్నడును వ్యవహారముననున్నట్లు గానరాదు. ఇది సాధువయిన 'మనసి, శిరసి, వయసి, పయసి' మున్నగు రూపములును సాధువులు గావలెను. - రాయంచపతిమలు (కళా. II. 16); ప్రాణంబురక్షించుకోలు (హరి. పూ. VII. పు. 171) - 'కోలు' అన్ని ధాతువుల మీఁదను జేరదు.

అర్వాచీన తద్భవములు : తద్భవములయ్యు దేశ్యములుగ నిరూపింపఁబడిన పదములు.

ప్రాచీన ప్రాకృతభాషలయందువలె తెనుఁగునను దొలుత 'ఊఁత (accent) పదముతొలియక్షరముపై నుండెను. కావున, ప్రకృతియైన పదమునందుండిన యితరవర్ణములన్నియు మార్పులనందుచువచ్చెను. పదమధ్యమునందుద్వృత్తాచ్చు లేర్పడెను. ఈ యచ్చులు ప్రాకృతభాషలయందు ప్రత్యేకముగ నిలిచినను రానురాను అవి యొండొంటితోఁ గలియుచు దూరముగ మిగిలియున్న హల్లులను దగ్గఱగఁ జేర్చుచుండెను. ఇందుమూలమున తెనుఁగు పదములు సాధారణముగ రెండువర్ణములు గలవియయ్యెను. కొన్నియెడల మూఁడువర్ణములుగల తెనుఁగు పదములును నేర్పడెను. మూఁడువర్ణములుగల పదములలోఁ దుదివర్ణము ప్రథమావిభక్తి ప్రత్యయముగనుండెను. నాలుగు

వర్ణములు గలిగిన తెనుఁగుపదములు చాలస్వల్పమయ్యెను. ఎట్లయినను నీ పదములం దూఁత తొలివర్ణముమీఁదనుండుటచే ద్వితీయ, తృతీయవర్ణములు దీర్ఘములుగాక హ్రస్వములయ్యెను. ఇట్టి పరిణామముమూలమున నేర్పడినవి ప్రాచీనతద్భవ పదములు. ఆంధ్రభాషాచరిత్రమునఁ దరువాతి కాలమున రానురాను భారతవర్షమునందలి యితరార్యభాషలనుండియుఁ బదములు తెనుఁగునఁ జేరినవి. ఆ యాధునికార్యభాషలలోఁ గొన్నిటియందు ఊఁత చాలమట్టుకు తొలివర్ణముమీఁదగాక ద్వితీయ, తృతీయవర్ణములపై కి జరిగెను. అందుచేత వానిలో ద్వితీయ, తృతీయ వర్ణములు దీర్ఘములయిన యనేకపదము లేర్పడెను. అట్టిపదము లనేకములుచేరుటచే తెనుఁగునఁ గ్రొత్తతద్భవములు చేరుచువచ్చెను. ఇట్లు ద్వితీయ, తృతీయవర్ణములును, అంత్యవర్ణములును దీర్ఘములయినపదములు భారతీయాధునికార్యభాషలనుండియే కాక, భారతీయేతరభాషలనుండియుఁ దెనుఁగునఁ జేరినవి. సాధారణముగ నిట్టి పదములు దేశ్యములు కావనియే చెప్పవచ్చును. అవి యేభాషలనుండి తెనుఁగునఁ జేరినదియుఁ దెలిసికొనుటకుఁ బరిశోధనము జరుగవలెను. చాల మట్టుకవి యేభాషనుండి తెలుఁగునఁ జేరినవో తెలియుచునే యుండును. అట్టిపదముల పట్టిక లీక్రింద వ్రాయఁబడినవి. వానిని శబ్దరత్నాకరకారుఁడు దేశ్యములన్నాఁడు. కాని, వానితత్త్వము నాలోచించినచో నవి దేశ్యములు గావనియుఁ దద్భవములే యనియుఁ దెలిసికొనవచ్చును. వానిని (1) దీర్ఘాంతములయిన పదములు (2) తృతీయవర్ణము దీర్ఘమయిన పదములు (3) ద్వితీయవర్ణము దీర్ఘములయిన పదములు (4) ద్వితీయాదిస్థలములందు వైకల్పికదీర్ఘముగల పదములు, అని నాలుగు వర్గములుగ విభజింపవచ్చును.

(1) దీర్ఘాంతములై శబ్దరత్నాకరమున దేశ్యములుగ నిరూపింపఁబడిన పదములు:—

అంగీ, అండీ, అంతరపల్లటీ, అడిసాటా, అడ్డీ, అఱశా, ఉడ్డా, ఉజ్జీ, ఎకరా = ఏనుఁగునుగట్టు మొగసాల; కండువా, కరకణీ, కాగడా, కావా = అశ్వమండలగతి; కాసా, కిటికీ, కీచడీ, కుప్పి (లు), కురిచీ, కురిడీ, కురుజీ, కూకీ, కైజా, కైజాఱు, కొజ్జా, కొణజా, కోడి, కోరా, కోరా (బంగారు), గస్తీ (లు), గుండా, చీటీ, చెడ్డీ, చెంబా, చౌకీ = భోజనపాత్రము; చాడీ, జిరా, జీరా, జెంజా, జంటీ, జోడా, జాడీ, జారీ, జాలీ, జాఘునా, జాళ్వా, జుమికీ (లు), జోడా (లు), టికా, టూకీ, ఠంగణా, డబ్బా, డబ్బీ, డా, డాబా, డింకీ (లు), డీ, డేరా, డోకడా, తంటా, తంబు (-ంబూ) తా, తటకా (-పము;-పాటు); తరకసా, తాపితా, తాపీ, తాళీ, తురా, తేగా (కత్తి), తేజీ, తోడా, దట్టా, దసిలీ, దా, దాళా, దాళుహా, దుమా, దురా, దోరువా,

నామకా, నాముకా, నిముకళా, నేగా, నేజా, నేటా, పంజాయీ, పండా, పంపిణీ, పట్టీ, పన్నా, పరికిణీ, పల్లటీ, పక, పాగా, పాటీ (లు), పాపటీ (లు), పావడా, పాళీ, పిపిణీ, పిరంగి, పేటీ, పోళీ. బతినీ, బావిలీ, బిబ్బీ, బిరడా, బిరికీ, బీరువా, బుక్కా, బురుడా, బురుచూ, బురుసా, బోయీ, మండీ, మజా! మజ్జా! మమ్మా! ముకాసా, మెల్లా, మొహదా, మొహరీ, రద్దీ, లంకిణీ, లంపతా, లంబీ, లకోరి, లడ, లవాజుమా, లాంచీ, లాటీ, లూటీ, విళంగీ (లు), సంచీ, సన్నీ, సపెడి సరింబి సాటి, సార్లా, హలుమా.

(2) తృతీయవర్ణము దీర్ఘమై దేశ్యములుగ నిరూపింపఁబడిన పదములు:—

ఇంగిలాము, ఇలుప (వా) సము, ఇపతాళించు (-ంపు), ఉపతాయి. కలంకారి, కాణయూచి, తెరవాణి, తెరవాయి, తూపరాణ, తూపరాణి, దుముదారు, నవగోజే, నిమటాయి, పరిఘూణించు, పసినారి, బొమ్మి (మి) డీకము, మురిడీ (గొలుసు), మొసనాబు, సకిళాతు, సురకాని, సురమాయి, సురమాలి,

(3) ద్వితీయవర్ణము దీర్ఘమై దేశ్యములుగ నిరూపింపఁబడిన పదములు:-

అంజాయించు, అంబారము, అంబారి, అంబారు, అంబేద, అగాదు, అగావు, అచ్చారము, అచ్చాళు, అజారము, అనాస, అబ్బాటు, అబ్బాలాడు, అమాంతము, అమాని, అమారు, అవాయి, ఆగాడ, ఆచూకి, ఆరాటము, ఆరాటించు, ఆళ్వారు, ఇంజేట. ఆసాది, ఇలాయి, ఇలారము, ఉగాది, ఉజ్జాయించు, ఉటంకించు, ఉతాణి, ఉల్లాస, ఉల్లాసఁజేప, ఉల్లాము, ఉల్లారు, ఉవ్వాయి, ఎడాటము, ఎడారి. ఎడారె, ఎల్లాఁపి (క_త్తియ), ఏకోను, ఏగాని, ఏనాదము, ఏనాది, ఏఁడాది, ఏరాది, ఏరాలు. ఐరేని, ఒడ్డారించు, ఒడ్డారము, ఒయారము, ఒయ్యారము, ఒయా (-య్యా)రి,ఓదారుచు, ఓయారము, ఓయారి, కంగాణము, కంగారు, కంగోరు, కందారి, కడాని, కడ్డాయము, కనారిలు, కన్నాత, కబాడము, కబాయి, కరాళించు, కలాపన, కలాపి, కలాపము, కసాయి,కళాయి,కళాసించు, కాంతాళము, కాంతాళము, కాంబోది, కాఁదారి, కాఁదారి మాఁదారి, కాణాచి, కాతాళము, కారాకూరము, కారాట, కావేషము, కిలాతము, కలారము, కీలారి, కిల్లాకు, కీలారము, కీలారి, కుటాక, కుమారిలు, కురాళము, కురాసాని, కైకోల, కైలాటము, కైలాటకాఁడు, కైవారము, కోటారము, కోటారి, కోటారు, కోలాదికము, కోలారము, కోలారు, కోలారుబండి, కొల్లారము, కొల్లాపు, కొల్లాబడి, కొల్లాయ (పంచె), గండారు, గసీబు, గిన్నేగు, గమాయించు, గయా (-య్యా) ళము, గయా (-య్యా) ళి, గయా (య్యా) ళించు, గమాళు, గాజాపసుకు, గాలాము, గుజాటి, గుడ్డాము,

గుబాలించు, గుబాలు, గుజేలు, గోడారి, గోహారు, గోణాము, చిందోటి, చిన్నారి (పొన్నారి), చిల్లోటి, చిరాకు, చీకాకు, చా (నా) తాని, చునాయించు, జమాయించు, జిరాయతి, జెంజోటము, జజాయి, జోహాము, జోలారి, జోవాహిరి, జుమాయించు, జోతాము, జోనంగి, జోహారు, జోహారువు, టపాకాయ, టలాయించు, టాటోటు (కాడు), టలాటాలితనము, డాకారము (సొచ్చు), తలాన, తటాయించు, తనాబి, తపారము, తపారు, తమాయించు, తరాజు, తరాను, తలాంపి, తలాటము, తలాష, తలాంచాను, తవాయి, తాంబేలు, తాగాడి, తాగాణి, తాటి దూటము, తామేలు, తుకాటము, తుటాయించు, తుటారము, తుటారి, తుటారించు, తుటారిక త్తిము (-కాడు), తుపాకి, తుపాను, తుపాసి, తురాయి, తోడేలు, దాళిపంటు, దుమారము, దుమాలు, దురాయి, దువాళము, దువాళి, దువాళించు, దూబూచి, దేరిజె, దో (గ్రో) ంము, నకీబు, నరాజి, నవాతు, నారాజు, నేరాజు, నేరేడు, పంజాయీ, పగాణి, పన్నాగము, పన్నారు, పరాకు, పలాములు (సేయుట), పల్లేరు, పస్తాయించు, పాంజేబులు, పారాణి, పారాడించు, పింగాణి, పెంజారి, పిసాళము, పిసాళి, పిసాళించు, పిల్లారి, పునాది, పూరేషు, పొంజారము, పైజాలు, పైజాలుమట్టు, పోకాకు (-చు), పోకాలు, పొన్నాడ పొన్నారి, బంజారు (పసుపు), బందాసు, బకాను, బటాని, బత్తాయి, బరాబరి, బరాబరిక, బవంతము, బసంతి, బారాపి, బిగాది, బిగారము, బిటారి, బిడారము, బిడాయ, బీరాడు, బుక్కాము, బూర్నీసు, బెలంచి, బొబ్బాటము, మండాము, మండాటము, మంజ్జాటము, మజ్జారె! మతాబు, మత్తాబు, మనాయించు, మస్తాయి, మరాటము, మలా (ల్లా) రము, మల్లామడ, మసీదు, మహంతు, మాందాళి, మాగాణి, మాగాని, మాస్టీడు, మిటారము, మిటారి, మిటారించు, ముకాసా, ముక్తాయింపు, ముటాలు, మురాళము, మురాళించు, ముస్తీదు, మేజోడు, మొలా (ల్లా) ము, రంగాయించు, రజాయి, రవాయి, రుమాలు, రువాణము, లకోరి (రీ), లవాజుమా, లాతాము, లోటారము, వజీ (జ్జీ) రుడు, వటారము, వటారి, వటారు, వరాతి, వరారము, విస్తుంది, వసార, వళావళి, వాయింట, వాలాయము, వాలాయించు, వాలాకి, వాలూరు, వితాకు, వితాకుడు, విలాతి, వీణాను, సన్నాయి, సపాట, సరంగు, సరంబీ, సరాగము, సరాతి, సవాయి, సస్కాని, సాటాకోటి, సాతాను, సాపాటు, సారంగి, సిరాజి, సిరాణము, సుకారి, సుమాళము, సుమాళి, సుమాళించు, సురాళము, సురాళించు, సువా (వ్వా) ల, సాసాయించు, సోనంగి, సోరంగి, హా (హా) జారము, హసాదు, హళాహళి, హెజాము, హాడీ హాటకి, హుమాయి, హుషక్క, హేజిబు, హేరామి, హేరావళి, హోరింగు, హొరాట, హొరాణిరి.

(4) ద్వితీయాది స్థలములందు దీర్ఘము వికల్పమగుటచే హ్రస్వ కలుగునట్టి పదములు:—

అంగి, అంగ, అనా(రా) [illegible], [illegible], ఉట్టి, ఉద్ది, గాలపు, గుద్దము, గోతము, చాడి, [illegible], చెడ్డి, జంగి, జాడను, జాంబ, జోతము, టూంకి, [illegible] తంట, తంబుర, తణగిను, తాపి, తాపి, తేజ, దో(ద్రో)ణము, [illegible] నేజా, నేరెడు, పచ్చడి, పల్లేరు, పాగ, పాగి, పానడ, పరంగి, పరారెడు, పస రము, పెండెరము, పేటి, పోంచి, బాడి, బీసువ, బుక్క, బొండ(ల్ల)ము, బోయి, మండము, మండి, లంచి, లకోరి, లడి, లాచి, లాటి, లాతను, లూటి, వీణము, సంచి, సన్ని, సాట.

ఇవిగాక యీక్రిందివర్గములందు చూపఁబడిన పదములును శబ్దరత్నాకరమున దేశ్యములుగ నిరూపింపఁబడినను తద్భవములేయగును :—

(1) ఒత్తక్షరములుగల పదములు :—అవఘళము, అవఘళించు, అవఘళ్యము; ఉతాణి, జటిభి, పంగరంగు, గవళిక, గవళించు, కవణిల్లు, కవళి, కవళి, కవళికాఁడు, కవిణ, కుంగణా, కీవి, కేవ, గోలా, పరిఘూణించు, పరిఘవము, పరిఘవించు, పరిఘవిల్లు; వకర, వకారి.

(2) జే, బ, స, అను నక్షరము లంతమందుగల పదములు :—అణుజు, అమిజి, అరుజే, ఆబ, ఉండ్రస, ఉణుజే, ఉబుసు, ఉరుజే, ఉసిసుంజి, ఉబ, ఊబి, ఊసు, ఎబ్బ, ఔజు, ఔసు, కంగస, కణాజే, కను(ణు)జే, కలుజే, కల్లరుజే, కాజి, కురుఁజే, కుసుజే, కక్కస, కక్కస, కేస, కైజే, కొసుజే, పిడుజే, కొరవంజి, గిస, గిలుబు, గుబుసు, గొంబు, గంబు, తినాబి, తిబ్బ, దరుజే, దినుసు(న్సు), దిమ్మి(మ్మె)స, దుసుసు, దేంజే, సిరజే, బసుజే, బాంజే, వాజే, హజ్జ.

(3) జే, బ, అను వర్ణములు పదమధ్యమందుగల పదములు :—ఉబ్బ లాటము, ఉబుకు, ఉబ్బు, ఉబుసు, ఉబ్బరి, ఉబ్బలి, ఎబ్బెరి, ఎబ్బెట్టిసము, ఒబ్బట్లు, ఒబ్బిడి, చిబుకు, చుబ్బనచూలు, జబుకు, తాబందు, తుజుగు, వాజేము మొదలైనవి.

(4) హకార, ణకార, ళకారములుగల పదములు :—ఆణి, ఉణుజు, ఉక్కణము, ఉక్కళము, ఉరళించు, ఊళ, ఓహాటము, ఓహాటిల్లు, క్రేణి, క్రేణించు, క్రేణిసేయు, గోహారు, గోహారి, జేంజేడ, జేజాయి, జేబురుజేంగి, జో (జో)హారు (వు); తబుకు, తహతహా, నేహారము, మహంతు, మొహాళము, మొహరి, మోహరీ, మోహరము, మోహరించు, రహి, రహించు, లాహిరి, లాహిరిమాదము, సాహిణము, సాహిణి, హజారము, హజురు, హజ్జ, హత్తు,

హార్వ్యా, హారబ్బి, హారి[illegible], హావపు, హల్లకల్లోలము, హావణించు, హావణిక, హావణింపు, హావణిల్లు, హావలు, హాసదు, హాసాదు, హాళాహాళి, హాజారము, హిజారు, హుటాహుటి, హుమా, హుమాయు, హురుముత్తు, హురుముంజి, హుర్మత్తు, హుర్మంజి, హుళికి(క్కి), హెచ్చరించు (-రిక, - రికించు, - రిల్లు), హెచ్చిల్లు, హెచ్చు, హేజీబు, హోరు, హాసు.

(5) ద్విత్వాక్షరములుకాని సంయుక్తాక్షరములుగల పదములు:—

ఆస్తి, ఇస్తువు, కట్లంక, కుస్తరించు, కొర్నవగండు, గస్తీలు, గస్తు, జాప్యము, తిరస్తు, త్రస్తరి, త్రస్తరించు, దవంత్రి, దుస్తు, నిప్పస్తు, పస్తాయించు, పుస్తె, పుస్తు, బిస్త, బెస్త, మస్తు, మస్తరించు, మస్తు, మాస్టీడు, ముస్తాయింపు, ముస్తీదు, ముస్తె, మోస్తరు, రస్తు, విగ్వరించు, విస్తు, సస్కాని.

(6) తుదిని ఖండబిందువుగామాఱని పూర్ణబిందువులు పూర్వమందు గల యక్షరములతోడి పదములు:—ఆడంగి, ఉటంకము, ఉటంకి, ఉటంకు, కట్లంక, దనువంది, మహంతు మొదలైనవి.

తెనుఁగుధాతువులు: అందుండి గలిగిన యితరరూపములు.

ఈ క్రింది పట్టికలలో విశేష్యాదులపై నుపధాతువులుగఁ జేరి క్రొత్త ధాతువులుగ నేర్పడినవానిని చేర్పలేదు.

(1) అగలు, అగలుచు, అగులు, అవులు, ఔలు. (2) అగు, అగు, గదే, అగుఁగాక. అగుబొమ్ము, అగుదెంచు, అగుర, ఆయలే, అయ్యా, అవు, ఐన, ఐపోవు; ఔ, ఔఁగదే, ఔఁగాక, ఔలెమ్ము, ఔలే, కద, కదరె, కదా, కా, కాఁబట్టి, కాఁబట్టు, కాఁబడు, కాఁబోలు, కాక, కాకున్నె, కాకేమిఁ కాద, కాదా, కాదె, కాన, కాని, కానీ, కావలయు, కావించు, కావుట; కావుత, కావున. (3) అచ్చు, అచ్చుకొను, అచ్చుదల. ఐవచ్చు. (4) అడ(ణ)ఁగు, అడ(ణ)ఁకువ, అడ(ణ)ఁగారు, అడ(ణ)ఁచు, అడఁకము, అడఁగు, అడుచు, అడుపు. (5) అడరు, అడరించు, అడరుచు. అడరుదెంచు, అడలు, అడలుకొను, అదరు, అదలు, అదలుచు, అదలుపు, అదిరిపడు, అదిరిపాటు, అదురు, అదురుఁగ్రోవి, అదురుఁద్రిక్క, అదురుగడ, అదురుగుండియ, అదురుచు, అదురువేటు; ఉదరు. ఉదరిపాటు, ఉదరిపడు, ఉదిరిగొను, ఉదల, ఉదిలకొను. (6) అడుగు, అడుగుకొను, అడుగుకోలు, అడువు, అడ్గు. (7) అడ(ణ)కించు. (8) అత్తు. (10) అతు(దు)కు. (11) అదుము, అదుముడు. (12) అద్దు, అద్దకము. (13) అనఁగు, (14) అను, (15) అనుచు, అనుపు. (15) అమరు, అమరిక, అమరుచు. (16) అమ్ము, అమ్ముడు, అమ్ముడువోవు. (17)

రిల్లు, హెచ్చిల్లు, హెచ్చు, (78) ఎత్తు, ఎతు(త్తు) బరికాఁడు, ఎత్తనగోల
(- లు), ఎత్తరము (- వు), ఎత్తికొను (- కోలు, - పోడుచు), ఎత్తిలి,
ఎత్తివేయు, ఎత్తుగడ (- గడ్డలు, - గున్న, - డెంచు, - పెట్టు, - భారము,-
వడు, - వేయు, - త్రొవ్వు), ఎత్తెల; ఏచు, ఏడుగడ, ఏడ్గడ, ఎయిదు, ఎద్దు,
(79) ఎదురు, ఎదిరి, ఎదిరించు, ఎదురాడు, ఎదురుకట్టుల (-కుత్తుక,-
కొను, - కోలు, - గడ), ఎదురుచు, ఎదురుచుక్క (- చూచు, - పడు,-
పాటు, - మ్రోయు, - ఱొమ్ము), ఎదురేఁగు, ఎదురొత్తు, (80) ఎర (అ)ఁగు
(- డు), (81) ఎరియు, ఏర్చు, ఏర్పు, ఏఁచు, (82) ఎఱుఁగు, ఎఱుక, ఎఱుకత,
ఎఱుకచేయు (- పడు, - సాని), ఎఱుకున (83) ఎలయు, ఎలరు (- చు-వు),
ఎలరారు, లేచు, (84) ఎసగు, ఎస, ఎసకము, ఎసకొను, ఎసరు, ఎసరేఁగు,
ఎసలారు, ఎసవు, ఎసపెట్టు, ఏచు, ఏవు, ఏపారు, (85) ఏఁక (కా)రు, (86)
ఏకు(డు). (87) ఏఁగు (- డెంచు, - పెండ్లి), ఏతెంచు, (88) ఏదు (డు), (89)
ఏమఱు, ఏమఱిల్లు, ఏమఱుచు, ఏమఱుపాటు, (90) ఏయు, వేయు, వైచు.
(91) ఏరుగు (92) ఏఱు (93) ఏలు, ఏలిక (-సాని, - వాఁడు, - కొను, -
కోటి,-బడి (94) ఒంటు, ఒంటింపు, ఒంటుకొను, (95) ఒందు, ఒందిక, ఒద్దిక,
ఒట్టు, పొందు, పొంతకత్తె, పొంతనము, పొందిక, పొందుకాఁడు (-కొను, -
పడు, - పాటు), పొర(అ)యు, పొనుపు, పొంపిరిత్రొవ్వు, పొంపు, పొంపెసలారు,
పొత్తు (కత్తె, - కాడు. - గుడుపు, - సేయు), పొన, పొనరు (చు, - వడు),
పొనరారు, (96) ఒగ్గు, ఒగ్గుబల్ల (97) ఒడియు, ఒడిసియు, ఒడిసె-(ల), ఒడి
సెలకాఁడు, (98) ఒడుచు, ఓడించు, ఓడు, ఓటము, ఓటు, ఓటమి, ఓట(రా)ఱు,
ఓటిల్లు (చిందఱు), ఓటు(-పడు. పాటు, - త్రొవ్వు, - సేయు), ఓడిక, ఓడిగిల్లు,
ఓడుబిల్ల, ఒడుదొడుకు, ఒడ్డగ, ఒడ్డగిల్లు, ఒడ్డగెడవు, ఒడ్డాఱకము, (99)
ఒత్తు, ఒత్తగిల్లు, ఒత్తడము, ఒత్తడి, ఒత్తరము, ఒత్తియాడు, ఒత్తిలి,
ఒత్తిల్లు, ఒత్తుకమ్మి (-కాఁడు, - కొను,-డు,-వడు), ఒత్తొరవు (100) ఒదరు,
ఒదలు, ఒదుగు (వు), ఒద్దియు, ఒద్దె, ఒదుగుబడి (101) ఒదుఁగు, ఒదుఁగిలు,
ఒదిగిల్లు, ఒదుఁగఁబాఱు, ఒదుగువడు (-పాటు), (102) ఒనరు, ఒనరిక, ఒన
రించు, ఒనరుచు, ఒనర్చు, ఒనరుపడు, ఒనపెట్టుకొను, పొనరు, పొనరారు,
పొనరుచు, పొనరువడు, పొనుపు, పొన్నరి, పొన్నారి, (103) ఒప్పు, ఒప్పఁ
దము, ఒప్పమి, ఒప్పారు, ఒప్పిదము, ఒప్పుకొను (-కోలు,-లాఁడి), ఒమ్ము,
ఒవ్వ, (104) ఒరగు, ఒఱవ, ఒరిగ, ఒఱగు, ఒఱకము, ఒఱకాటము, ఒఱగం
బడు, ఒఱగడ్డము, ఒఱగుబిల్ల, ఒఱగుత్రొవ్వు, ఒఱగొడ్డెము, ఓర, ఓరగచ్చు,
ఓరగిల్లు, (105) ఒరయు, ఒరగొను, ఒరపిడి, ఒరపెట్టు, ఒరయిక, ఒరసికొని
పోవు (-త్రొవ్వు), రాయు, రాచు, రాపడు, రాపాడు, రాపిడి, రాపు, రాపుడు,

రాపుడు రాయి, రాపాడి, రాయు, రాయిడి, రాయిడించు, రాయిడికత్తె (-కాఁడు), రావడి, (106) ఒఱలు, ఒఱేలు, ఒఱ్లు (107) ఒలయు, పొలయు, పొలయిక, పొలసాడు (108) ఒలుక (109) ఒలుచు, ఒలి, ఒలియు, ఒలివము, ఒలుపు (110) ఒల్లఁబోలు (-ఁబోక, -ఁబోవు, - గిల్లు), ఒల్లమి, (111) ఒసగు (-వు, (112) ఓపు, ఓపిక, ఓరిమి, ఓరుచు, ఓరుపరి, ఓరుపు, (113) కంను, (114) కను, కంట, కందెఱ, కనుఁగొను (-ఁబాటు, -ఁబ్రాము), కనిపట్టు, కనిపించు, కనుక, కనుకట్టు, కనుకలి, కనుకని, కనుకట్టు (విద్యము), కనుకూలి (-చీఁకటి, - పట్టు, - పాప, - పెట్టు, - బొట్టెలు, - బంటి, - బడి, - మూయు, - మూసిగంతలు, - మొఱఁగు, - వినికె, - వచ్చు), కన్కని, కన్గవ, కన్గొను, కన్నడ, కన్నఱ, కన్నఱ, కన్నఱపు, కన్నవిచ్చి, కన్నాస, కన్నాతి, కన్నీరు, కన్ను (నీరు, మొఱఁగు, - లమ్రాను, - లపిలుకొఁపు), కన్నోము, కన్పట్టు, కన్నెఱఁగు, కాంచు, కాంచఁబడు, కానివాఁడు, కానరానిముక్క, కానిక, కానిపించు, కానుక, కానుపు, కాన్క, కాన్పించు, గంటి, గంటు, గంటువెట్టు, గండి, (115) కాఁగు, కాఁక, కాఁకవెలుఁగు, కాఁగుడు, కాఁచు, కాఁపు, కాఁపుడు, (116) కాచు, కాయు, కాపు, (117) కందు, కందువాఱు, (118) కచ్చు, కచ్చించు, కచ్చుకొను, (119) కట్టు, కట్ట, కట్టడ (-చేయు), కట్టనము, కట్టిఁడి, కట్టుఁగంబము, (-ఁగొంగు, -ఁగొమ్మ, -ఁగొయ్య, -ఁగోక), కట్టుక, కట్టుగడ (-గొట్టు, - దొన, - పకాసి, - పకాసు, - పడు, - పాటు, - బండి, - బడి, - మట్టు, - మామిడి, - మ్రాను), కట్టువ, కట్టెడ, కట్నము, కట్లగుదియ (-జెట్టి, - దండ, - పురుగు, - బల్ల, - మారి, - సంచి), (120) కడ(ణ)ఁగు, కడ(ణ)ఁక, (121) కడచు, కడ, కడకొఱవి, కడఁబడు, కడకుఁబోవు, కడకొఱవి, కడగండ్లమారి, కడగొల్లు, కడగట్టు, కడగన్ను, కడగొట్టు, కడచను, కడచుక్క, కడతెగు (-తేఱు), కడప, కడపల, కడపు, కడపుఁజేయు, కడమ (-పడు, - ముట్టు, - యెత్తు), కడవఁబడు, కడవాఁడు, కడవెళ్లు, (122) కడుగు, కడ్గు, (123) కదలు, కదలాడు, కదలిక, కదలుచు, కదలుడు, (124) కదియు, కదించు, కదియఁబడు, కదియించు, కదుకొను, కదుపు, కదురు, కద్దుము, (125) కనలు, కనారిలు, కనరు (-చు), కమలు, కాలు(చు), (126) కనియు, (127) కప్పు, కప్పడము (వై). కప్పడు, కప్పుదెంచు, కప్పుబల్ల, కబాడము, (128) కమి(వి)యు, కముచు, కమ్మిరించు, క్రమ్ము, క్రమ్మఁబడు, క్రమ్మఱిల్లు, క్రమ్మఱు(చు), క్రమ్మదల (-డెంచు), (129) కఱచు (-పు), కాటు (-లాడు), క్రచ్చు (కొను), క్రచ్చఱ, (130) కఱుకు, కఱుక్కు, (131) కలఁగు, కలఁక, కలఁకబాఱు (- పాటు), కలఁకువ, కలఁగఁబడు (-ఁబాఱు), కలఁచియాడు, కలఁచు (-ఁత), కలఁతపడు, కలగలపు, కలగుండు

(- గొను, - పడు, - పెట్టు), కలగూర, కలగొను, కలపడము, కలపనగంప, కలపనఁబండి, కలపము, కలపు, కలయ (ు), కలయంపి, కలయఁబడు, కలయిక, కలయు, కలవంటకము, కలవడు, కలవరపడు (- పోవు), కల (ళ) వరము, కలవరి(ళ)ంచు (-ంత), కళవళపడు (- పాటు), కలియు, కలుపు (-ఁగోలు), కలుపుఁగోలుతనము, క్రయ్య, (132) కలుగు, కలిమి (-చెలి, - దండుగ), కలువు (133) కవియు, కవియించు, కవించు, కవిచేయు, కవియుడెంచు, (134) కవ్వు, (135) కసరు, కసి (-మసఁగు, - మసి), (136) కాచు, కాయు, కాపు, కాపరి, కాపాడు, (137) కాయు, కాయ (-కంటి,- కన్ను, - పెండలము), కాయువు, కాయ్వు, (138) కాలు (చు), (139) కిట్టు, కివ్వు, (140) కిదుకు (141) కినియు, కినుక (కాఁడు), కినుపు, కినువడు, కిన్క, కిన్వడు, (142) కుంటు, కుంటి (గాము), కుంటిగించు (- పడు, - పిచ్చుక, - వాలు), (143) కుందు, కుందికాళ్లు, కునుకు, కునికిపడు (- పాటు), గునియు, గునినాడు, గునుకు, గునుపు, కులుకు (లాఁడి), గులకరించు, (144) క్రుక్క (డు), కుక్క (పడు), క్రుంగు(డు), క్రుంకుడుగిట్టు, క్రుంకుమల, క్రుంగు, క్రుంగఁబడు, క్రుంగిలు, కొంకు, కొంకర (లువోవు), కొంకి, కొంకుపాటు (- వోవు), కొంగోడుపడు (- వోవు), కొంచించు, కొంజు, క్రొంకి, గ్రుక్క (గొను), గ్రుక్కలు మ్రింగు, గ్రుక్కిళ్లు మ్రింగు, గ్రుక్కిలి, గ్రుక్క మిక్కను, గ్రుక్కు మిక్కుమను, గ్రుచ్చు, గ్రొచ్చు, గ్రొయ్య, (145) కుట్టు (కాఁడు,-దారు -డు, పోగులు, పోయు), (146) కుడుచు, కుడితి, కుడితి నీరు, కుడుపరి, కుడుపు, కుడుము, కుడ్చు, కూడు, (147) కుదియు, కుది (యి) ంచు, కుదికిలఁబడు, కుదికిలు, కుదులు, కుదిలిక, కుదుచు, కుదుపు, గోలుగోలు, గోలురించు, కొతుకు (పడు), కొదుకు, కొదుపు, గొడ (ణ)ఁగు, గొడవ, గొణగొణ (లాడు), గోడగించు, గోడు, (148) కుదురు, కుదిరిక, కుదురుకొను, కుదురుచు, కుదురుపడు (-పాటు) (149) కుములు, కుమారించు, (148) కుమ్ము, (150) కూడు, కూటకము, కూటమి, కూట (-టా) ము, కూటిముత్యము, కూటు (వ), కూటవమూక, కూటువు, కూడ (ఁబడు, - ఁబెట్టు, - ముట్టు, - దల), కూడలి (ఖాయి), కూడిక, కూరు, కూరిమి, కూరుచు, కూరుచుండు, కూరుపరి, కూరుపు, కూర్చుండఁబడు, (151) కూయు, కూ, కూఁక (రించు), కూఁత (కైదువు, - నేల, - పట్టు, వేఁటు), (152) కుములు, కూలు (చు), కూలఁబడు (153) కెడపు, కెడయిక, కెడయు, కెడవు, (154) కెరలు, కెరలియాడు, కెరలుచు, కెరలువొడుచు, కెలయు, కెలఁకు, కెల్లగించు, కేరు, కేరించు, కేరడము, కేరడించు, కేరుపు, (155), కొందు, కొందలము, కొందలపడు (-పాటు), కొందలించు, కొల్ల (కత్తె, - కాఁడు, - కొట్టు, - గొను,-పెట్టు, -

లాడు, - వ్రాఁవు), కొల్లాఁడు, కోఁడు, (156) కొఁట్టు, కొఁట్టికాఁడు, కొఁట్టువడు (-లాడు, - లాట), కొఁట్నము, కొఁట్లమారి, కొఁట్లాట, (157) కొఁను, కొఁంట, కొఁంపోవు, కొఁనిపోవు, (-యాట, - యాడు, - వచ్చు), కొఁనుగోలు (-బడి, - మొదలు), కొఁలుపు, కోఁలు, కోఁలుకొను (158) కొఁబలు, క్రాఁలు, (159) కొఁలుచు, కొఁలగాఁడు, కొఁలగారము, కొఁలతి, కొఁలాటకము, కొఁలారము, కొఁలారు, కొఁలా (ల్లా) రుబడి, కొఁలిపించు, కొఁలువడి, (160) కొఁలుచు, కొఁలువు (కాఁడు, - కూటము, - కొను, - డుకాఁడు), (161) కొఁసరు (162) కోఁడు (163) కోఁయు, కోఁత (పట్టు, - పడు) (164) కోఁరు, కోఁరిక (-కి), (165) క్రక్కు (166) క్రాఁలు (గంటి), (167) క్రుస్సు (పోటు), క్రుళ్లగించు (- ంత) (168) క్రోఁలు (కసవు), క్రోఁలించు, (169) గఁబు, గఁటి, గఁటు వెట్టు, గంటి (వై.). (170) గఁసె (డు) కు (171) గడుము (కొను), గద్దించు, గద్దఱి (కాఁడు) (172) గిఱుసు, గిలుసు, (173) గిఱుపు, గిలుపు, గిల్లకన్ను (- చూపు), (174) గిల్లు (డు), (175) గీఱులు, గీఱు, గీఁకె, గోఁకుఁడు పాఱి, గీఁటు, గీఁత (కట్టియ), గీఁఱు, గీఁఱునఁబుచ్చు, గీట్లబిద్ద, గుంచగింజలు, గీయు, గీఱ, గీఱుడు, గీఱునామము, గెఱ, చీరి, చీరి (లి) క, చీరుక, చీరుడు, చీఱు (డు), చీలు (చు), (176) గుంజు, గుంజాటన, గుంజిలిపెట్టు, గుంజిళ్లు, గుంజనుసుఁగు, గుంజులాడు (177) గుప్పు, గుప్పిలి, గుప్పించు, గుప్పున, గుమ్ము, గుమ్మెట (-తి). గుమ్మెతకాఁడు, (178) గెంటు, గెంటించు, గెంటువడు, (179) గెనయు, గెనసు (180) గెలుచు, గెలిపి (డి), గెలుపు (కాఁడు, కొను), గెలువము, (181) గోఁజు, గోఁజాడు, గోఁజాట, (182) గ్రుద్దు (లాట, - లాడు), (183) చించు, చిందఱ, (గొను, రేఁగు, - వందఱ, - వందఱచేయు, - వ్రాఁవు, - చేయు), చింగాడు, చిందియ, చిందిలి, (పడు, - పాటు). చిందలు, చిందు, (వడు, - వందుచేయు), చింపి(ఱి), చింపు, చిదక, చిదగొర, చిదియు, చిదుకు, (- గు, - పు, - ము), చిదురలు, చిదురుపలు, చిద్రుపలు, చిన, చిని, చినుఁగు, చిరుఁగుఁడు. చినుకు (ఁబూస), చిన్న (టనాఁడు - ది, - నాఁడు - రిపోన్నరి - ఱికము - వాఁడు - పోవు) చిన్నారి (పొన్నారి), చిన్ని (దము, - పువు, - పూఁజేకు), చిఱుఁగాలి, గూబ, - త, - తనగోడు, - తనబిల్లలు, తుక, తేఁకు, దిండి, దోఁడ, నవ్వు, నాలుక, పాల, పులి, - బంతిపనుపు (వై.), - బొద్ది, వడ్లు, వాలు, వేరు, సెనగలు), చిలుకు, చిలికించు, చిలిపి, చిలుకు(డు), చిలుప, చిలువాలు, చిలువాయనము, చిల్లర (కాఁడు), చదుకు, చదుపు(-ము), చిల్లు (పొల్లు), చిల్లి, చిల్లులువ్రాఁవు, చివుకు, చివ్వు, చీఁదఱ (గొను, రేఁగు,-లు వ్రాఁవు, చెండు, చెండాడు, చెండుబెండాడు, చెడు, చెట్ట (వై.), చెడగరము, చెడనాడు, చెడిప, చెదుగఁడు, చెదుగు, చెడ్డ

(వై.), కీడు (వై.) చెదగు, కీడుపడు (- పాటు), కీడ్పడు, కీడ్పాటు, చెఱచు, చెఱపనచేటు, చెఱపు, చెఱుచు (- పు), చెఱుపరి, చెలగు, చెల్లు, చెల్ల(ల్లా) చెదరు, చేటు, చేట్లగొఱవి, చేడ్పడు, చేడ్పాడు, చదియు, చదియ, (184) చిప్పిలు (- ల్లు), చిమ్ము, చిమ్మ, చిమ్మనఁగ్రోవి, చిమ్మనము, చిమ్మిరేఁగు, చిమ్ముడు, చిమ్ముబిల్లలు, (లాట, - లాడు), చిఱుము, (185) చిబుకు, (186) చిముడు, చిమిడిక, చిముడుచు, (187) చీఁకు, (188) చెంగు, (189) చెందు, (190) చెక్కు, చెక్కడము, (191) చెనకు (- యు) (192) చెప్పు, చెప్పుడు మాట, (193) చెరుగు, చేట, (194) చెరువు, (195) చెలఁగు, చెలయు, చెలరేఁగు, (196) చెల్లు, చెలువ (ము, వు), చెలువుఁడు, చెల్ల, చెల్లఁబో, చెల్లరె, చెల్లుబడి, (197) చేరు, చేరిక, చేరుగడ (- గొండి, - చు, - చుక్క, - డులు, - పు, - బడి, - ప, - వకాఁడు), చేర్వ, చేర్పుక్క, (198) చదువు, చదువరి, చదువుల పడఁతి (- పులుఁగు, - ముదుకఁడు, వేలుపు), చదువులయ్య, (199) చను, చనవరి, చనవు, చనవురాలు, చనుదెంచు, (200) చచ్చు(డు), చాపరువు, చావఁజూచు, చావు, చాఁగఱ(గొట్టు, - గొను, - లాడు), (261) చమురు, చరుము, (202) చఱచు (- పు), చఱపుఁబిడుక, (203) చలువు, (204) చాఁగు, చాఁగిలింత, చాఁగిల్లు, చాఁగురె, చాఁచు, చాఁప (కట్టు, కట్టువడు, ఱాయి), చాఁపట్టు, చాఁపలు, చాఁపు, (205) చాగు (బడిక), (206) చాటు, చాటించు. చాటువ, చాడి (- డీ), (207) చాతు, (208) చాలు, చాలమి, చాలించు, చాలిక, చాలుబడి (- మానిసి, - వాఁడు), (209) చుండు, చూఁడు, చూఁడుఁగొడువు, (210) చుట్టు, చుట్ట, చుట్టము, చుట్టఱికము, చుట్టలుఁగు, చుట్టిల్లు, చుట్టివచ్చు, చుట్టుఁగైదువు (- గొండ, - ఁబట్టు, - ఁబులుఁగు, - కొను, - కొల్లారము, - కొల్లారు, - గల్ల, - దల, - మాలియ, - వాఱు, - వాలు, - వాలుదారి, - వేఁడము), సుడిఁబడు, గట్టు, గాలి, గొట్టు, గొను, గొఱు, యు, వడు, వాలు, వ్రావు), చూఱు, (211) (212) చొక్కు (నీరు, - పెట్టు, - పొడి, - మందు, చొరుగు (వు), చొ(సొ)లయు, (213) చొచ్చు, చొచ్చిల్లు, చొత్తెంచు, చొనుపు, చొన్పు, చొర (ఁబడు, - ఁబాఱు), చొరవ, (కత్తియ, - కాఁడు), (212) జడియు, జడిపించు, జడుపు, (214) జరగు, జరపు, జరుపు(డు), జరుగు (ఁబాటు, - డు, - పాట, - బడి, (215) జుడు(ఱు)ఁగు, (216) డ(ద)ంగు (- ంచు), దంపు(డు), దంపుటిల్లు, (217) డంగురము, డ(ద)బ్బు, దబ్బఱ (కత్తియ, - కాఁడు), దబ్బఱి, (218) డ (ద)య్యు, (219) డా (దా)ఁగు, డా (దా)ఁకొను, డా (దా)ఁగుడు(రు) మూఁతలు, డా (దా)ఁగురించు (- ంత), డా (దా)ఁచు, డా (దా)ఁపు, దాఁగిలి మూఁతలు (- ముచ్చులు), డా(దా)ఁచు, దాఁపన, దాఁపరము, దాఁపరించు,

డాఁపరీఁడు, దాఁపటికము, దాఁపుడు, దాఁపురము, డొ (దొ)గు (- ంగ), దొంగపని, దొంగటికము, దొంగిలించు, దొంగిలు, దోఁగురు, దోఁచు, దోఁపు (డు)కాఁడు, దోఁపిడి(కాఁడు) (220) డి (ది)గు, డి (ది)గ(ఁజను. - నాడు, - నుఱుకు), డి (ది)గ్గు, డి (ది)గు(గ్గు)డు, డి (ది)గువ, డి (ది)గ్గ. (ఁద్రావు, దాటు, నాడు, నుఱుకు), డిగ్గువడు, (221) డుక్కు, (222) డు (దు)య్య, డూ (దూ)యు, (తీఁగ, - ముడి), (223) డు (దు)లుచు, డు (దు)ల్లు, దొల్లు, దొరలు, దొర్లు, తొర(గు)ఁగు, తొరలుఁచు, తొరుపు, తొర్లించు, దొ (డొ) లుచు, డొల్ల, దొలుపు, దులుపు, (224) డొ (దొ)ంకు, (225) డో (దో)ఁగు. డో (దో)ఁగాడు, డో (దో)ఁగియాడు, (226) తక్కు (డు, లాఁడి, లాఁడు, - వపడు, - వపాటు, (227) తగు(వు). తగవు(గోరి), తప్పు, తప్పిదము, (228) తగు(వు)లు, తగు(వు)లఁబడు (- ఁగట్టు, - ఁబెట్టు -), తగులము, తగులాట కత్తె, తగులాటము, తగు(వు)లుకొను (- కోలు, -గొండి, - గు, - డు, - దల, - బడి, - వడు, - వాటు), తొలు(చు), తొలఁబడు, తొలుకొను, (-వడు,) (229) తగ్గు(దల), తఱుఁగు, తఱుగరి, తఱుగాడు, (230 తట్టు(వడు), తట్టాడు, తట్టు ముట్టాడు, (231) తడయు. తడఁబడు (- ఁబాటు, - కట్టు, - పెట్టు), తడవ, (231) తడవుఁడు, తడవాడు, తడవుల నిలుపఁడు, తడుము (232) తడియు, తడి (యొత్తు), తడుపు (దాలుపు) (233) తనియు, (వి, - వు, - వ్రావు, - సను, -వు, - పారు, - వడు) (234) తనుకు, తాఁకు (డు, - డువేఁకి, - దల), తన్ను, తాఁచు, తాఁపు, తన్నుఁగోల (జల్ల, - బిల్ల, - లాడు), దనుకు, దనుక, (235) తరపు (236) తర(ఱ)లు, తెర్లు, తఱలుచు, తళ్లు, (237) తఱుగు, (238) తఱుము, (239) తలఁకు (ఁగు), తలవు, తల్లు, తలఁకించు, తలఁగుడు, తొలఁగు (ఁకు), తొల కాడు, తొలఁగిఁబాటు, తొలఁగుడు, తొలఁగుబాన, తలరు, తొర (ఉ) ఁగు (చొచ్చు. - పోవు), తొలకు, తొనుకు, (240) తలఁచు (- ఁపు), తల పుచేయు (- మాలి, - మిన్న, - ఊయి, - సాకిరి), తల్చు, (241) తాటు (మాటు. - మాటువడు) (242) తాలుచు (-పు) తాలిమి (కత్తె, - కాఁడు), తాళు, తాళిక, తాళుకొను (243) తిను, తింట, తిండి, (కత్తియ, - కాఁడు, - పోతు), (244) తిగు (వు) చు, తిగి (వి) యు, తీయు, (345) తిట్టు (వడు, - వాటు), - తిట్టాడ (- ట), (246) తినుకు, (247) తిము(వు)రు (- కొను). (248) తిమ్ము, (249) తిరుగు. తిర్గు, తిరి, తిరిక, తిరిగివచ్చు, తిరితీపులాడు, తిరిగాఁడు (- గొట్టు). తిరిపము, తిరిపరి, తిరియు, తిరివడు (- వెట్టు), తిరుగఁబడు (- ఁబాతి, - ఁబోయు), తురుగడ (-లి), తిరుగాడు, తిరుగుఁబాటు, తిరుగుడు, (చీల,-త్రాడు,-నొక్కు,- పడు, - పాటు-, బిల్ల), తిరుగుడల (- మొగము - వాలు), తిరుచు తిరుపగూడ,

తిరుపు, తిరుపులుగట్టు, త్రిప్పట, (-రి), త్రిప్పికొను, (యాడు), త్రిప్పుడుత్రాడు, త్రిప్పుత్రాడు, త్రిమ్మట (-కాఁడు), త్రిమ్మరి (-రీఁడు), త్రిమ్మరు, (250) తీడు, తీండ్ర (-ము), తీండ్రించు, (251) తీరు, తీరిక, తీఱు, తీఱిక, తీరుచు, తీరుపరి, తీరుపు, తీరువ, తీర్చు, తీఱమి, తీఱుగడ, తీఱుచు, తీఱుదల, (-పడు, -పాటు, -పు, -బడి), (252) తుడుచు (-పు), తుడ్చు, తొడయు, (253) తునుఁగు, తునియు, తునుక, తునునూఁడు, తునుము, త్రుంగు(ంచు), త్రుంగుడు (వడు), త్రుంపుఁడు, త్రుక్కు, తుంట (విలుతుఁడు), తుండు (వై.), తుందునుకలు, తుఱుము (పేఁట) (254) తుమ్ము (255) తూఁగు, తూఁగాడు, తూఁగుటుయ్యాల (-పలక, -మంచము), తూఁచు, తూనిక, (-కోల, -వేయు), (256) తూపు, తూర, తూరుపాఱఁబట్టు, తూరుపు (ఁగొండ, ఱేఁడు), తూరుపెత్తు, తూర్పిడి. తూర్పెత్తు, (257) తూఱు, తూఱఁబడు, తూఱుచు, (258) తూలు (చు), తూలాడు, (259) తెగు, త్రెగు, త్రె (త్రె)ంచు, తె(త్రె)గఁ గొట్టు (-ఁగూఁచు, -ఁబడు, ఁబాటు, -బాఱు, -చు, -టాఱు, -టాఱుచు, -టు, -వేయు), తెగించి, తెగు (-దల, -దారి, -దెంపు, -బడి), తెగు(వు)లు (గొంటు, -గొను), తెగువ, తెగువడు, త్రెక్కొట్టు, త్రెక్కొను త్రెక్కోలు (కొను), త్రెయ్యి, త్రెవ్వు (260) తెమలు (చు) తెమడ, (261) తెరలు (చుఁడు) తెర్లు, తెఱలు, తెరలిక, తెరలఁబాఱు, త్రెళ్లు, (262) తెఱచు, తెఱ(ఁగు, -గవడు, -కువ, -కొను), -గంటి, (-ఱేఁడు, -నోటిమొకము, -ప, పి), తెఱపుమఱపు, తెఱవ, తెఱ్ఱ, తేఱు, తేటి చూపు, తేఱుకొను (-గడ, -చు), తేట, (263) తెలియు, తెలచు, తెలివి (కత్తె, -కాఁడు,-డి), తెలుచు (-పు, -పుడు, -పుడుసేయు,) తెల్లమి (వై), తెల్లము (వై) (264) తెగ(వ)డు, (265) తెడ్డు, తేఁడు, (266) తేలు, తేలగిలఁబడు, తేలగిల్లు (-వేయు), తేలాడు, తేలిక, తేలిపోవు, తేలుచు, తేలువాఱు, (267) తొంగు, తొంగలి (ంచు, -గొను, -పాట్లు), తొంగిళ్లు (268) తొ(త్రొ)క్కు(డు), త్రొక్కట (-పడు, -పాటు), త్రొక్కుడుఁగిమ్మ (పట్టె, పలక, -బల్ల, -వడు), త్రొక్కువడు (269) తొట్టు (కొను), తొట్టగిల్లు, తొట్రిలఁబడు, తొట్రిల్లు, తొట్రు (కొను, -పడు, పాటు), (270) తొడరు తొడరిక, తొడరుపు. (271) తొడు (గు;వు), తొడవు, తొడ్డు, (227) తొడరు, తొడి, తొడిఁబడు, తొడికిలు, తొ(త్రో)డితెచ్చు. తొ(త్రో)డుకొను, తొడుగఱ (త్రు) (273) తొలుచు, తొలి(క), (274) తోఁగు (275) తోఁచు, తోతెంచు, తోఁపిక, (276) తోము(డు), తోమకము, (277) త్రచ్చు, త్రవ్వు, త్రవు (వ్వు) (కోల), త్రవ్వటము, త్రవ్వటించు, త్రవ్వితండము, (278) త్రాగు (వు)ఁడు, (279) త్రుళ్లు, త్రుళ్లగించు (-ంత), త్రుళ్లింత, త్రుళ్లియాడు,

త్రుళ్లుఁబోతు (పిండి, - మిండ), (279) త్రేఁచు (-పు), త్రేనుచు (న్చు), త్రేనుపు (-న్పు) (280) త్రొక్కు, (281) త్రోఁచు, త్రోద్రోపు (లాడు), త్రోపడు, త్రోపనఁగొఱవి, త్రోపరి, త్రోపాటు, త్రోపాడు, త్రోపు(డు), త్రోపుడుపెట్టు, త్రోపువడు (-సేయు), త్రోయు, (282) దగ్గు (283) ద (జ) డియు (284) దాఁటు (కట్టు, - కొను), దాటడుగుపరువడి (-మొప), (285) దిద్దు (గడ, -పాటు, -బడి), దిద్దుడు, (286) దీటు (కట్టు, -కొను), (287) డీ (దీ)లు (పడు) (288) దును (-న్ను), దున్న (పోతు) (289) దుముకు (లాడు), దుముక్కు, దూఁకు (డు), దూఁకొను (290) దూఁటు (కొను); (291) దూఱు (దుంకెన, -పడు), (292) దెప్పు (డు) (293) దేఁకు (294) దొరఁకుసన్న్యాసి, దొరఁకొను, దొరకు, దొరకొను, దొరకువడు, దొరకోలు (సన్న్యాసి), దొరయు, (295) దోఁకు(డు-కుబాఱి,-గుబార) (296) దోరు(చు) (297) నంకు (298) నంగు, నంగి, (299) నంజు(డు), నంజుడుదిండి, నంజువాఱు, (300) నక్కు (301)నగు(ఁబాటు), నగవు, నవ్వు (ఁబాటు,-బాల. ఁబండి, లాట), (302) నచ్చు (కాఁడు, -కుప్ప, -గొట్టు, పెట్టు), నమ్మి, నమ్మిక (గ), నమ్మకము, (303) నడ(డు)చు, నడ[క, -గఁడు, -గొట్టు, -జోడు, త(తి),-తెంచు, -దివియ, -పు, -బావి, -యాడు, -వ, -వడి(క)], నడుపు, నడుపడి, (304) నడుఁకు (305) నత్తు, నత్తి (వాఁడు), (306) నఱకు, నఱకుడు (-పడు), నఱుకు(డు, -పరువడి, -బియ్యము, -లాడు), నరుజు, నఱుము, నఱుమాడు, నుఱుము (చేయు), నుఱుమాడు, (307) నరయు (-పు), (308) నలఁగు (-ఁక, -ఁకువ), నలఁగుడు (పడు, - పెట్టు), నలఁచు, నలియు, నలుఁగు (డు, -కువ, -చు, -పు), నలి, నలికము, నలికిరి, నలికండ్లపాము, నలికీచు (-గులి, -గొట్టు, -తిండి, -యు), నుగు (లువాఱు) (309) నవయు (ఁత), (310) నాఁచు, నాఁచికోలు (311) నాకు (312) నాటు (కొను, -పురము), నాట్నము, నాఁడు (313) నాను (చు), నానఁబ్రాలు (-బియ్యము), నానుడు (-పు), నానుడువాన, నానుబోర, నాన్తెల (314) నించు, నింట, నిండఁబడు, నిండారు, నిండు (కొను), నినుచు (పు), నినుపారు, (315) నిక్కు, నిక్కచ్చి, నిక్కము, నిక్కవొడుచు, నిక్కాక, నిక్కుఁబోతు (-డు-వడు. సీనులజక్కి), నిగు(వు)డు, నిగిడారు, నిగు(వు)డువు (-దెంచు) నిగ్గు, నెక్కొను, నెక్కోలు, నెగ(వ)డు (-పు, -యు), నెగయుదెంచు, నెగవు, నెగ్గు, నిలుచు, నిలఁబడు, నిలకడ, నిలుచు (ండు), నిలుచుకొను, నిలుపు, నిలుపోపు, నిలువ (ల్వ), నిలువఁబడు, నిలువ(ల్వ)రము (ల్వరించు), నిలువు, నిలువుఁగొలువు (-గాళ్లు, -జీతము, -వ్రాపు), నిల్కడ, నెలఁత (-ఁతుక), నెలకట్టు (కువ, కొను, చూలి), నెల(ళ)వరి, నెల (ళ)వు (-కొను), నేల (ఁగలుపు, -కడిమి, -కలిగొట్టు, -కుఁగోలకుఁ

డెచ్చు, -గుమ్మడి, -గుమ్ముడు, -గొలిమిడి, -చూలు, చూలి, -జమ్మి, -తంగెడు, -తాడు, -తాకుడు, -తాలుపు, -తొళసి, -నమిలి, నేరెడు, -పట్టి, -పల్లటీ, -పొన్న, -మాలె, -ములక, -యుసిరిక, -రేను, -ఱేఁడు, -వేము, వేలుపు, సంపెగ), (316) ని(నీ)లుగు (వు), (317) నుచ్చు, నులియు, నులుచు, నులి, నులించు, నులిగొను, నులిపురుగులు, నులివు, నులినెట్టు, నులుపు, నులుము, (318) ను(నొ)డుగు (-వు), ను(నొ)డి (కారము), ను(నొ)డుగుఱేఁడు, నుడువరి (319) ను(నూ)ఱుచు(వు), నూర్చు, ను(నూ)ఱిపిడి(ర్పిడి), (320) నుసలు (321) నుసుఁగు (322) నుసుము (323) నుసులు (324) నూకు(డు) (325) నెట్టు (కొను), (326) నెమకు (డు), నెత (-ద-న) కు(డు), (327) నెర (ఱ)యు (-వు), నెరయిక, నెర(ఱ)వు, నెఱ, నెఱా, నెఱవాది (-విద్దె, -వేఱు, -సరి), నెఱి (పడు), (328) నేయు (ఁత), నేఁతకాఁడు (-పలక, - పురుగు), నేఁతరి (329) నేరుచు, నేరఁబోతు, నేరమి, నేరము, నేరిమి, నేరుపరి, నేరుపు (కాఁడు, -లాఁడు) (330) నొంచు, నొక్కు;(-డు), నొగులు(చు), నొచ్చు (కొను, -కోలు), నొప్పి (గుంటి), నొవ్వి, నొవ్వు, (331) నోఁచు, నోఁత, నోము, (332) పంచు, పంపు(నడు),-వెట్టు, (పని (గొను,-ముట్టు, -వంచు,-వడు, -వాఁడు, -విను), పనుచు, పనుపడు (-పరి, -పు), పన్ను (పడు, -గడ, -పడు), పన్పు, (333) పగు(వు)లు, పౌలు, పగ(వ)లు (వత్తి), పగ(వై) (వాఁడు, ఁబట్టు, -గొను, -చాటు, -తుఁడు, -తురాలు, -దారి, -ఱు); పగటి వేలుపు, పగలింటిదొర, పగులఁగొట్టు (ఁబాఱు, -చు), పగుళ్లువాఱు, పిగు(వు)లు, పీలు, పీరు, పికపికలు, పెక(గ)లుచు, పెరక, పెల్ల (గిల్లు,-గించు), పెల్లకంబము (-దిన్నె, -మారి), పెటపెట (-మను, -లాడు), పెటి(ఱు)లు, పెట్లు, పెటుకు, పెల్లాఁగు, పెల్లుఁ గ్రోవి, పెల్లుప్పు, పెఠిల్లు. ప్రిదులు, ప్రీలు (పడు), పాలు (గొను, - పుచ్చు, పోవు, - బాన, - వెట్లు, - ల్గొను, -ల్పడు), (334) పట్టు, పట్టించు (-ంపు), పట్టుఁగొమ్మ (-కొను, -కోలు, డు-దల-,బడి, -వడు, -డు), (335) పడచు(-యు) (336) పద(దు)రు (చు), వదరు (వై.), (337) పరియు (-య), (338) పరవ్రు, పర్యు, (339) పఱుఁగు (వై.), పఱచు (-త-తెంచు, -ద, పు, -వ), ప్రబ్బ, ప్రబ్బు, ప్రబ్బలి; ప్రబ్బికోలు, ప్రాఁకు(డు,-డెంచు, లాడు), ప్రాఁకొను, ప్రాఁచి(వై.) పఱచు (-పు), పానుపు, పరుండు;పరు(వ) పార్తెంచు, పాఱు (-ఁబోతు-డు) తెంచు; (340) పలుకు,పలుకరించు (-ంత, -ంపు), పలుకు)-జెలి,-ఁదత్తడి,-ఁదోడు-బడి)(341) పాచు,పాయు,పాపు,పాయ, (గిల్లు-బాఱు,-గొమ్మ, -నడు, వాఱు), (342) పాఁతు, పాఁతఱ, (343) పిండు, (344) పిక్కు. పింగలి, పింగటించు, (పిఱికి. వై.) (345) పిత్తు (346) పినుకు (347) పెఱుకు, పెరుగు, పీకు (లాట, లాడు), పీఁకుపీఁకాడు, పీఁగియాడు, పీఁగు

మెఱుకు, మెఱుము; వెను, వెన్ను, వెనుఁబడు(-ఁబాటు;) వెనుక (చిక్కు, -చూపులమెకము, -టిపని, -టివాఁడు, -దీయు, -ద్రొక్కు, -పడు, పాటు, -మేను, మ్రాను, -ల, -వేయు, -కొను, -చఱచు, -తవులు, - దన్ను, -నీయు, -వెంట), వెన్క, వెన్కొను, వెన్తవులు, వెన్నంటు, వెన్నడి (ంచు, -కొను), వెన్నాడు, వెన్నిచ్చు, వెన్నుకట్టె (గాఁడి, - దన్ను, -పట్టె, పాము, పూస, -బద్ద, -మ్రాను), వెన్బడు, వెన్బాఁటు; (348) పుచ్చు (కొను, - కోలు), (349) పుట్టు (క, -కల్లరి, -గట్టు, -గు, -గొడ్డు, -గ్రుడ్డి, -చెయువు, -పాప, -బడి, మచ్చ, -మూఁగ, వడుగు, -వు, - వెట్టి), పుట్టినిల్లు, పుట్నిల్లు (350) పుడు (ఁగు) కు, పుడి (ఁసి) కిరించు (- ంత), పుడి (ఁసి) కిళ్లు, పుడుకుఁగల్లు (ఁ-దొడుకు, మ్రాను), (351) పులియు, పులి (కడుగు, - కూడు, - గంజి, - చించలము, - చింత, - చెంచలి, - చెవులాకు, - త్రేఁపు, - నీరు, - కిరి (కాయ), - పులి (కాయ), పులియఁబాఱు, పులియోర (- వసుగు), పుల్ల (కంద, - గూర, - దానిమ్మ, - న, - నీళ్లు, - ప్రత్తి, - ప్రబ్బ, - బచ్చలి, - మామిడి, - యుసిరిక, - వావిలి, - వెలగ, (452) పు(ఉ)లుము, ప్రాము (డు), (353) పూయు (ఁత) (354) పూడు, పూఁటను, పూడిక, పూడుఁబాము, పూడుచు (-వు), (355) పెంచు, పెనుచు, పెనుపడు (-పరి, - పారు), పెనుపు, పెను (ఁగొమ్మ, ఁబాము, - మసనము, - మినుకులు, మ్రాను, - వెల్లి, -ద్రోలు), పెన్నడపులుఁగు, పెంచుకొను, పెంపగు, పెంపారు, పెంపు (మీఱు), పెంపుడు, (356) పెట్టు, (ఁజెట్టు, - కొను, - కోలు, - డు, - బడి, - మందు, - వడు) (357) పెనఁగు, పెన, పెనఁకువ, పెనఁకువలుగొను, పెనఁగఁబడు, పెనఁగాడు, పెనఁగులాట (-లాడు), పెనఁగువడు, పెనఁగొను, పెనచు, పెనపరి, పెనపు, పెనయు, పెనవెట్టు (-వేయు), (358) పెరు (ఱు) ఁగు (వు) (డు), పెలుచ (న), పెల్చ (న), పెల్లిదము, పెల్లు (వై.) పెల్లుకొను, పేరుచు, పేర్చు, పేరాముదపుఁ జెట్టు, పేరాముదము, పేరాముదాలు, పేరిమి (కాఁడు), పేర్మి, (359) పేఁడు, పేను, (360) పేరు (డు) (361) పేరుచు, పేరుపు (362) పే (ప్రే) లు, పేలపిండి, పేలలు, పేలుచు, ప్రేలుడు, (363) పొంగు, పొంగారు, పొంగునీళ్లు(-ప్రాలు), (364) పొంచు, పొంచిక (365) పొనలు, పొనుఁగువడు (366) పొరఁటు (367) పొరలు (చు), పొరలఁబడు, పొరలాట (లాడు), పొరలిక, పొరలుదండము (-వెట్టు), పొర్లుకట్ట, (368) పొలియు, పొలి (కలను, మేర, - యిక, - పుచ్చు,- వెట్టు, - వ్రాను) (369) పొలుచు (-వు), పొలుపారు, (370) పొగు (వు) లు, పొగ (వ) (యు) (371) పోవు, పొమ్మను, పో, పోఁగొట్టు, పోక (డ), పోకడ వెట్టు, పోకలాఁడి (-లాఁడు), పోకాడు, పోకారుచు, పోకాలు, పోకు,పోనాడు పో పడు, పోఁబడి (-ఁబెట్టు, - రాని - రామి - వడి), పోవు దెంచు (372) పోయు,

పోఁత, (373) పోలు (చు), పోలిక (-కి), పోలుపొందు, పోలె, పోల్కి (374) పుృ (పు) చ్చు, పుృ (పు) ప్పి, (375) ప్రో (ప్రో)ఁజు, పోఁగు (376) బడలు బడలిక, బడలుపడు, (377) బిగియు, బిగ, బిగి (ంచు, - తము, బద్ధ), బిగుచు (-తు, - వు), బిగువుకొను (378) బిజుగు (379) బులియు, బులుపు, (380) బెడ (ఱ)ఁకు, బెడియు, (381) బెడ (ఱ) ళంగు, (382) బెదరు, బెదరించు(-ంపు) బెదరుపడు (-పోతు), (383) బెరయు, వెరసి, బెలయు, (384) బెనుకు (385) బొంకు, బొంకించు, బొంకు (లాఁడి - లాఁడు), (386) బొక్కు (ఱాడు),(387) బ్రతు (దు) కు, బ్రదికు, (388) బృుంగు (ఁడు) బృుంగుడుపడు (-వాటు), బ్రుంగుపడు, బ్రుంచు, బ్రుయ్యు (389) మంగు (డు), మాఁగు (పడు,- వాటు), మాఁగుడు (వాటు), (390) మండు, మంట (-కము, - చమురు, - మారి), మండునెల, మండ్రాడు, మాఁడు (చు), (391) మందలించు (-ంపు), (392) మక్కు, మ్రొక్కు (393) మగుడు, మగుడఁబడు, మగుడుచు, మరలు, మరలఁబడు (-ఁబోవు -చు), మరి, మఱలు, మళ్లు, మఱి, మఱిమఱి, మఱియొ కటి, మఱు (నాఁడు, - మాట, - మ్రోఁత,-స,-సంజ), మలుసంజ, మారు, మార్పు, మార్పక, మాప్పు, మార్పెట్టు, మార్మాట, మాఱుకము, మాఱట, మాఱాట, మాఱాటము మాఱాడు, మాఱు, మార్కొను, మారు, (ఁదల్లి,- కొను, - చు, - దల, - నీళ్లు, - పడు, - ట్లు, - పు, - పెట్టు, మగఁడు, - మనువు, ది - మాట, మూల, - మొగము (పడు),- మ్రోఁత), మాఱొడ్డు, మడవు (394) ఁరగు, మక్కువ. మఱపు (395) మఱచు, మఱపువ, మఱపు (396) మఱుఁగు (దొడ్డి, - పడు, - పెరడు), మఱపువ, మఱువు (397) మలఁగు మలఁక (మెఱుపు), మలఁచు (-ఁపు),మలఁపుగొను, మలగొను (398) మలయు (-పు), మలయిక (399) మలుగు(-చు, - పు), (400) మసఁగు, మస (కము- కొను) (401) మసలు, మసలిక, మసలుకొను (402) మస (ఱ) ఁగు (-చు, త), మాటు (మఱఁగు, - పడు), (403) మానుఁచు, -పు), (404) మాయు, (-పు) (405) మాలు (చు) (406) మించు (ఁగాలు, - దల), మీఱు, మిక్కుటు, మిక్కిలి (వాఁడు, - కంటివేల్పు, - కన్ను), మిక్కుటము, మిగు (వు) లు(చు), మిగత, మిట్టు, మిట్ట, (మిఱ్ఱు, - పడు, - పాటు), మిట్టాడు, మిట్టించు, మిడి, (గ్రుడ్లు, -గ్రుడ్లవాఁడు, -నాగు. -పండ్లవాఁడు, -మేలము, -యు, వ్రాలు, -సిపడు, -సిపాటు), మిడుకు (-త), మిఱ్ఱు, మెట్ట (జీలుగు, -తమ్మి, పంట, వాలుపిట్ట (407) మినుకు, మిను(ఱు)ఁగుఱు, మినమిన (లాడు), మిను(న్ను), మినుకు (ఁజేడియ, -మినుకుమను, -లబరిణి, -లయిక్కు), మినుక్కురను, మినుచూలు, మినుమినుకను మిన్నుకొలఁకు (-మన్ను, -వాఁక (ఁతాలుపు), మిన్నేఱు, మిన్వాక, మిర్మిట్లు, మిఱు (మిట్లు, మిట్లుగొను), మిలమిల (న,

-లాఁడు), మెలఁత (-తుక), మెలఁకు, మెఱచు (-పు), మెఱపుఁదీఁగె, మెఱయు, మెఱవడి, మెఱుఁగు (ఁబోఁడి, -టుఁబురువు, -జెట్టి, -టునానె, -వల్లులు, -రెక్క), మెఱుము, వెలుఁగు(ఱేఁడు), వెలుఁగొంటు, వెలుక (ఁబాఱు), వెలఁది, వెలఁదుక, వెలచు(వై.), వెలయు(వై), వెలరారు(వై', వెలరు (-వై), వెలరువాఱు (వై.), వెలవెల (ఁబాఱు, ఁబోవు, -న, -నగు, -నవ్రావు,-చాటు), వెలవెల్లనగు, వెలి (గారము, గిడ్డి(వై), -గుల్ల(వై.), గారు, తిప్ప. -తుమ్మ, పము, -మావు, -మిడి, -మ్రాను, -యు), వెలుపలు, వెల్కఁబాఱు, వెల్మిడి, వెల్ల (ఁబాటు, -బాఱు, -చఱపు, -న, -నగు), వెల్వెల(ఁబుక,) ఁబాఱు, వెల్వెల్ల, వలిపము (-మల, -వెలుఁగు) (408) మీఁటు, మీఁటి (409) ముంచు (కొను), ముంపు (గొను), మునుఁగు (-క) (410) ముట్టు, ముట్టఁబడు (-డము,-డి, -డించు,-ణము), ముట్టుకొను (-కోలు; గొను, పట్టు, పఱచు, -త, -నీళ్లు, -పడు, పాటు), (411) ముడుచు, ముడి (కాఁడు, కాళ్ల వాఁడు, -గొను,-బట్ట,-బొమ, -పడు,-వాటు,) పెట్టు, ముడియ (కొని, ముడు (ఱు) గు. వై. మూట. వై.), ముడుత, ముడుపరి, మ్రాలు (చు), ముడుపు, ముఱుగు, మ్రుంగు, మ్రాఁగు, (412) ముడియు, ముదిఁ గారము (-మి), ముదుక (ఁడు), ముదుసలి (413) ముదురు (414) మురియు, మురి, మురి కాఁడు, మురిప (-పె)ము, మురియఁబడు, మురువు (415) ము(మూ)లుగు (416) మూఁక (విప్పు), మూఁకుడు, మూఁగఁబాఱు (-తీట), మూఁగు, మూఁత (బల్ల), మూయు (417) మూఁడు (చు) (418) మెచ్చు (-ప్పు), మెచ్చులచెట్టు (-లాడి, -లాఁడు), (419) మట్టు, మట్టాడు, మట్టుకొను (చేయు) -పడు, -పెట్టు, -మిగులు, -మీఱుఁ, మెట్టు, మెట్టినిల్లు, మెట్టుఁ బ్రాలు (420) మెదుగు, మెతు(దు)క. (వై.), మెతు(గు)కు, మెత్త.వైఁబడు, ఁబాటు, ఁబాఱు, - గిల్లు, - న), మెత్తడము, మొత్తినగోడ, మె(మే)దించు (వై.) మెదక (వై.) (గొను), మెదుగుడు, మెదుచు (వై.) మెదు(ను)పు, మెదువు (వై.), మేఁగు, మ్రేఁగు(వు) (421) మెదలు (చు) (422) మెలయు (-పు), మెలుచు, మిలమిల (లాడు, -న (423) మెసఁగు (వు-ఁ) మేయు (ఁత), మేఁతరి, మేఁతాడు, మేపు, మేపరి (424) మొ(మ్రొ)క్కు (బడి), మ్రొక్కుడు, మ్రొగ్గఁబడు, మ్రొగ్గతిల్లఁబడు, మ్రొగ్గతిల్లు, మ్రొగ్గు, మొఱఁగు, మోఁకటించు, మోఁకటిల్లఁబడు, మోఁకటిల్లు, మోఁకా రించు (425) మొట్టు, మొట్టికాయ, మోఁదు, మొత్తు (లాడు, - పడు, (426) మొనయు, మొన (కట్టు, -కాఁడు, -కొను, - గాలు - దప్పు) మును (కొను, -కోలు, -గట్టు, -పడు, -ము, - మునుకొను), మున్నొక్కను, మున్నడి, మున్నరక, మున్నాడి, మున్నీటిచూలి, మున్నీరు, మున్ను,

ముందర (-ఱ), ముందఱిమ్రాను, ముందల, ముంచు(-పడు) మూఁదల (427)
మొఱుఁగు, మ్రోఁగు, మొఱుఁగుడు, మొఱువు, మొఱ (-ట్టి), మ్రోఁగుడు,
మ్రోఁత, మ్రోయు (-వు) (428) మోయు (-చు, ఁత,-పు),మోపరి,మోపి,
(క, -డు), మోపుకాఁడు(డల), మోపెట్టు (429) రాఁజు, (430) రు(ఱు)వ్వు,
ఱూవు (431) రెమ్మ, ఱెమ్మ (432) రోఁజు(డు), రొంజుడు, (433) రోయు(ఁత),
రోఁతగించు (434) అక్కు (435) లాఁచు (ఁపు), కాని, లాఁగు (వై). లాఁతు,
(436) లాగు, లాగించు, లాగుకొను, లాగులాడు (437) వండు, వంట (కట్టె
యలు, -కత్తె, -కము, - చెఱకు, -చమురు, -యిల్లు, -యుప్పు, -రాయి,
-రి, -లక్క, -వాఁడు, -సరకు, -సాల), (438) వసరు, వంత, వందు (రు),
వనట (439) వగచు, వగ (కత్తె, -కాఁడు, -దెంచు, -దెగు, -పు, -లాఁడి,
-లాఁడు). (440) వచ్చు (బడి, -రాములు), రాఁబట్టు, రాక (డ), (రాకొట్టు.)
రావించు, (441) వట్టు, వట్టి (మాట), ఉత్త, (442) వడియు, వడ (ఁబోయు,
-పప్పు, - పిండెలు), వడిగట్టు (ఁబెట్టు), వడియఁగట్టు (-ఁబోఁత, - ఁబోయు),
వడుచు (-పు), ఓడు, ఓడ్చు, ఓడిగిల్లు, (443) వడఁకు, వడఁకాఁడు, వడకు
(గొండ). (444) వడలు, ఎడలు, బడలు, వదరు, వాడు(చు), వాడుదల,
(దెంచు, - పడు, పాఱు). విదులు (చు, - పు), వఱలు, (445) వలచు,
వలపు (కత్తె, -కాఁడు, -కీలు, -మోపరి, -రాయఁడు), వలయు, (446)
వలియు (447) వాను (448) వాము (449) వారు (చు, - పు), (450) విను,
వింట, వినికి(డి) వినుకలి (ఁకంటి), వినుచు, విన్కలి, (451) విరియు, విరి
(ఁబోఁడి, -దట్టు, -పోటు, -పోటుసేయు), విరియఁబడు (-ఁబాఱు, -ఁబోయు),
విరివాయు, విరివి (డి), విరివిలుకాఁడు, విఱిగి, విఱిచికట్టు, విఱివి, విఱుగఁబడు
(-ఁబాటు), విఱుగడ, విఱుగు(డు), విఱుచు (-పు), విడనాడు, విడి, విడిగోలు,
విడిచివాటుగుడియ, విడిదల, విడిది, విడిపట్టు (-మట్టు), విడివడు (-వాటుగు
డియ, -వేఁట, -వ్రాపు), విడు (గడ, -గర, -గు, -చు, -త, -దల, -పరి, -వు,
-మర, -వడు), విడ్చు, విడ్వు, విప్పు, వీడు (కొను, -కొలుపు, -కోలు, -చు,
-జోడాడు, -జోడు, -పట్టు, -పడు, -పాటు, -వడు), వీడ్కొను, వీడ్కోలు,
వీడ్కొలుపు, వీడ్పాటు, వీడ్వడు, (452) విత్తు, విత్తనము, (453)
విలుచు, విలువ (కాఁడు) (454) వీచు, వీచోపులు, వీతెంచు, వీవన, వీవలి,
(455) వీలు(పడు) (456) వెచ్చు, వెచ్చ (న), వేఁగు, వేఁడ్రము, వేఁక
రము, వేఁకి, వేఁచు, వేఁడి(మి), వేఁడికంటి (-వెలుఁగు, వేలుపు), వెట్ట
(కారు, -చెవులతపసి, -ము), వెమ్మ. (457) వెఱచు, వెఱ (ఁ-గు), వెఱఁగు
పడు (పాటు), వెఱఁగొందు, వెఱచఱచు, వెఱపరి, వెఱపిఁడి, వెఱపు,
వెఱబొమ్మ, వెఱవెఱపాటు. (458) వేగు(వు) (ఁజుక్క, ఁబోఁక, జాము,

-రుఁజుక్క). (459) వేడు (క), వేడుకకత్తె (-కాఁడు, -జూనము, -పడు, -సేయు), వేడ్క. (460) వే(వ్రే)లు, వ్రేలఁబడు, వ్రేలాడు, వ్రేలుకాడు, వ్రేలుచు, వ్రేలుడు. (461) వేలుచు, వేలుపు (ఁజెట్టు, -ఁదెరువు, ఁబెద్ద, -గమికాఁడు, -గాఁడ, -గిడ్డి, -జడదారి, -టేఁకు, -టొజ్జ, -దాయ, -బానిస, -బాస, -బోనము, -మల, -మానికము, -ఱేఁడు, -నాని), వేల్పుడు. (462) వ్రాయు, వ్రాఁత (కాఁడు, -చావడి, -పని, -బల్ల, -నాకిరి), వ్రాయసకాఁడు, వ్రాయసము, వ్రాయి. (463) సడపు. (464) సురుఁగు, సొసుగు, స(స్ర)(గ్గ) స్రుక్క. (465) సోలు, సోలము, సోలింత.

పైని వివరించిన 465 వర్గములలోను 4046 పదములు చేరియున్నవి. ఈ 465 వర్గములను నిజముగ 320 వర్గములుగ సంక్షేపించవచ్చును (చూ. పుటలు 95-100) ఇవి యెట్లిన్ని పదములుగ విస్తరిల్లినవో రెండవప్రకరణమున వివరింపఁబడియున్నది. ఈ పదములకు మూలములైన ధాతువుల వైకృతత్వమును గూర్చియు నా ప్రకరణమునందే వివరింపబడినది.

ఉభయములు.

శబ్దరత్నాకరకారుఁడు కొన్ని యర్థములయందు అచ్చతెనుఁగును కొన్నియర్థములయందు సంస్కృతములునైన పదములుగాఁ దనకుఁ గనఁబడిన వాని కుభయములను పేరిడి యుదాహరించియున్నాఁడు. ఆతఁ డుభయములని నిరూపించి దేశ్యసంజ్ఞ నిచ్చినపదములు, దద్భవములగు నేమో విచారింపవలసి యున్నది. ఆతఁ డుభయములని నిరూపించినవానిని (i) సంస్కృతమందలి యర్థములో ఛాయాభేదము గాన్పించుటచే దేశ్యములని యుదాహరించినవి. (ii) సంస్కృతమున గల యర్థము కేవలమును లేకుండుటచే దేశ్యములని యుదాహరించినవి (iii) వైకృతములని పోల్చికొనఁ జాలకపోవుటచే దేశ్యములని యుదాహరించినవి - అని మూఁడువిధములుగ విభాగింపవచ్చును. ఉభయములని శబ్దరత్నాకరకారుఁ డుదాహరించి దేశ్యములుగఁ జూపెట్టినవి (i) అర్థభేదముగల తత్సమములు (ii) తద్భవములు (iii) అచ్చదేశ్యములునను మూఁడు విభాగములుగ విడదీయవచ్చునేమో యనునూహతో యీ క్రింది విచారము చేయఁబడుచున్నది.

(i) సంస్కృతమందలి యర్థములో ఛాయాభేదము.

(1) **అంకము:** "దే. ఆక్షేపము, సం. 9. యుద్ధము." ఉదా పొంకపుఁ గావ్యలక్షణము పోకడెఱుంగక దిట్టకూళలై, కొంకక వంకరర్థములు గూర్చి సభాస్థలిఁ బ్రౌఢులట్లుని, శ్శంకఁ జరించుచు న్సుకవి సంఘము పల్కులమెచ్చ కూరకే, యంకము సేయవచ్చునఁ యయ్యల మున్నుగఁ బ్రస్తుతించెదన్."

౧.—మై.

పై పద్యమున 'అంకము' అనుటకు ఆక్షేపమని యర్థముఁ జెప్పనక్కఱ లేదు. యుద్ధము, జగడము, అని చెప్పికొనవచ్చును. అప్పు డాపదము సంస్కృతమే యగును.

(2) **అత్త:** మగనితల్లి, భార్యతల్లి; - సంస్కృతమున తల్లియనిమాత్ర మర్థము. తెనుఁగుననర్థములో ఛాయాభేదము కలిగినది.

(3) **అంకించు:** శ. ర. దే. అ. క్రి. ఉల్లసిల్లు. "వ. పంకజభవాండ మండపంబు సంకుసేసిన పొంకంబున నంకించుచు"—వసు. ర. ఆ" స. క్రి. I. ఆడించు, జళిపించు; ఎ. గీ. "ఖడ్గమంకింప వైష్ణవి కరముఁబట్టి, వాంఛితం బెద్ది వేఁడుము వరములనిన" - జై. ౮. ఆ. 2. త్రిప్పు. "నెమ్మొగమడ్డమంకించి" నిర్వ. ౮. ఆ. "ఘనగదాదండ మంకించి"—జై. ౨. ఆ. 3. అపహరించు. "క, సంకెలలఁబడ్డవారే, యంకింతురు నీదురాజ్య మర్థము వసువుల్"- కృష్ణా. ౨. ఆ.- ఈయర్థములన్నియు సంస్కృతమగు 'అంక' శబ్దము(=గురుతు) న కర్థ పరిణామములుగాని వేఱుగావు. 'అంకించు' అనఁగా 'గుఱుతించు. 'పంకజ భవాండ మండపంబు నంకించి' యనఁగా 'ముద్రించి' అని యర్థము చెప్పికొనవచ్చును. 'ఖడ్గమంకింపన్' అనఁగా 'ఖడ్గమునుబట్టి గుఱుతించి చూపఁగా' ననియర్థము. 'నెమ్మొగమడ్డమంకించి' యనఁగా 'అడ్డమునానుంచి గుఱుతుపడునట్లుచేసి' యని యర్థము; అట్లే 'గదాదండమునంకిం' చుటయును 'అంకింతురు నీదురాజ్యము' అనఁగా 'నీ రాజ్యముపై తమ గుఱుతు నుంతురు' అనఁగా నాక్రమింతురు' అని యర్థము.

(4) **కూటము:** ఇది 'కూట' శబ్దమే యగును; అర్థము కొంచెము సంకుచితమై తెనుఁగునఁ గాన్పించుచున్నది, లేదా, 'కోష్ఠ' శబ్దభవమైనను గావచ్చును; ప్రా. కోష్ట = * కోట్ఠ = * కూట (ము).

(5) **కేక:** సంస్కృతమున 'కేకా' శబ్దము నెమలికూఁతకు పేరు. ఎట్టి పెద్దకూఁతయైనను దెనుఁగున 'కేక' యని పిలువఁబడుచున్నది.

(6) **కోటి:** శ. ర. దే. = వేగు: సంస్కృతార్థము 'చివర' అనుదాని యర్థమునకు వ్యాప్తికలిగినది. చెడవిఱిగి యడవిఁబడి యెడ; నెడగట్టుల తుద లఁగోటియిడి లోఁగడకున్, దడుకు వ్రేడిపించి యాకుల; గుడిసెల వసియించె మంత్రి గురుభట యుతుఁడై" ఆము. ౭. ఇచట 'కోటియిడి' యనఁగా 'శత్రువులరాకనుఁ గొనుటకు ఎత్తైన స్థలములందు కావలివారినుంచి' అని యర్థము.

(7) **కోదండము:** శ. ర. దే. "బాలురను దండించుటకై పట్టుకొని వ్రేలాడునట్లు మీఁదఁగట్టెడు త్రాడు." సంస్కృతమున నీ శబ్దమునకు 'విల్లు'

అని యర్థము. ఈ యర్థము తొలుత వింటితాటికిని, పిమ్మట బాలురను శిక్షిం**చుట కేర్పడిన తాటికిని** సంక్రమించినది.

(8) **గమనిక:** శ. ర. దే. = విధము. సంస్కృతశబ్దమగు 'గమనిక' **కు అర్థభేదము** కలిగినది.

(9) **గాత్రము:** శ. ర. దే. = స్థూలము. సం. గాత్రము = దేహము అనునర్థమునకు పరిణామము కలిగినది. "అతఁడు మంచి 'ఒళ్లుగా ఉన్నాఁడు' అనఁగా స్థూలముగా నున్నాఁడని వ్యవహారమున నర్థము గలదు.

(10) గురువు: శ. ర. "దే. = వేగపు పరుగు." ఇది 'గురు' శబ్దభవము; ఎక్కువయని యర్థము; ఎక్కువమైన పరుగని ప్రత్యేకార్థము కలిగినది.

(11) **తరము:** శ. ర. దే. సంస్కృత ప్రాకృతములందలి యేకరూపములును వివిధార్థములునుగల 'తర' శబ్దము తెనుఁగున ననేకార్థములను సంపాదించుకొన్నది. తర, తమ, అను సంస్కృతావ్యయములు తెనుఁగునను నట్లే తెనుఁగు శబ్దములతోఁ గలసి ప్రయోగింపఁబడుచున్నవి. ఉదా. "బాలముద్దుందెలి చూపులంగజుని తూపులలోపల మేల్తరంబులు" విజ. ౧ ఆ.–సంస్కృతమున 'తర' అనునది విశేషణములపైఁ జేరునవ్యయమైనను దెనుఁగునఁ బ్రత్యేకముగ నాధిక్యార్థమున వాడుకలోనికి వచ్చినది. ఉదా. "నీయెఱుఁగని యవియు లేవు నిక్కపుఁదరముల్." భార. ఉద్యో. ర. ఆ. "నరపుంగవులుగాని నరపుంగవులుగారు, తరమెన్న వరధర్మ ధర్మభృతుల" వసు. ౧. ౭. "అత్తైర వేఁటకాండ్రు యమునాంబుతరంగ పరంపరాకృతిన్, ముత్తరమైన సూకర సముత్కరముంగని = మూఁడింతలధికమైన" మను. ర. ఆ.

శక్యార్థమున తెనుఁగున 'తర' శబ్దము ప్రాకృతసమము; ప్రాకృతము: తర = సమర్థమగుట, శక్యమగుట (హేమచంద్రుని వ్యాకరణము ర. ౮౬; 'ఓఘనిర్యుక్తి' అను ప్రాకృతగ్రంథము); ఉదా. "మీగు మధ్యనభుజ శక్తికిం దరముగారు" ఉ. హరి. ర. ఆ. "నాతరమా భవసాగరమీఁదఁగ" రామదాసు చరిత్రము. ఇది చేయడానికి నా తరముకాదు.

'పురుషాంతరము' అనునర్థమున 'తరము' నకుఁ బ్రకృతి ప్రాకృతమున 'తడ' అనునది. ఇది సంస్కృత 'తక్' ధాతువునుండి పుట్టినది. 'తడ' అనఁగాఁ బ్రాకృతమున విస్తారముచేయుట యని యర్థము సంతాన మనినను నిదియే యర్థము.

(12) **తరుణము:** శ. ర. "దే. సమయము" ప్రాకృతము: తరుణగ, **తరుణయ = నవీనము.** క్రొత్త; తెనుఁగున 'అప్పటికాలము; నవీనకాలము' **అను నర్థ**విశేషము గలిగినది.

(13) తలము: శ. ర. దే. = శక్యము. ఇది 'తరము' నకు రూపాంతరము. చూ. తరము.

(14) తాత. శ.ర. ప్రకారము 'తండ్రికిఁ దండ్రి' యను నర్థమున దేశ్యము-కాని, యిది యర్థవిశేషము నొందిన సంస్కృతమందలి 'తాత' శబ్దమే. 'తండ్రి' యనునది జనకునికి రూఢికాఁగా, తాత శబ్దము తండ్రితండ్రి; లేక తల్లితండ్రికి రూఢియైనది. లేదా; పూజ్యుఁడు అనునర్థమున నిది పితామహునికిని, మాతామహునికిని రూఢిన్యైన దనవచ్చును.

(15) దండము : శ. ర. " దే. నమస్కారము." చూ. 'సాష్టాంగ దండప్రణామములు.' అష్టాంగములును దండమువలె పడియుండునట్లు ప్రణామము చేయుట. ప్రణామార్థమున 'దండము'న కర్థవిశేషము గలిగినది.

(16) ద్రోణము : " మల్లసాధన విశేషము ; మ్రానును సుకరముగా చీలుటకై యక్కడక్కడ చెక్కినమేకులను దిగఁగొట్టెడి యుపకరణవిశేషము". - ఈ రెండును ద్రోణాకారమున నుండుటచే వాని కాయర్థవిశేషము కలిగియుండును.

(17) మాత్ర : సం. కొంచెము, కొలఁది. 'చిన్న మందు గుటిక' అను నర్థవిశేషము గలిగినది. ప్రా. మత్తా.

(18) ముదిత : శ. ర దే. - సంస్కృత శబ్దమునకే తెనుఁగున నర్థభేదము కలిగినదనవచ్చును. లేదా, సం. ముగ్ధికా + స్త్రీ = ప్రా.ముద్ధిఆ + ఇత్థీ = * మద్ధిత్థీ. ముద్ధితా = తెనుఁగు : ముదిత, అనియైనను జెప్పవచ్చును.

(19) మేళము . శ. ర. దే. కాని, సంస్కృతపదమగు మేళ = గుంపు, కూడిక, అనుదానికే అర్థభేదముకలిగి మంగలమేళము, భోగముమేళము మొదలగు నర్థములుగూడఁ గలిగినవి.

(20) రంగము : శ. ర. దే. పోడె. - సం. రంగము = నాటకరంగము ; నాటకరంగములో అనేక పాత్రములు నటించుచు ధ్వనిచేయునట్లు చేయుట యను నర్థవిశేషము గలిగినది.

(21) లంక : శ. ర. దే. దీవి. - ఇది 'లంకా' ద్వీపమను సంజ్ఞావాచక దేశనామమై, రామాయణ కథాప్రాబల్యమున ఎట్టి దీవికైనను బేరుగాఁ బరిణమించినది.

(22) వరట : శ. ర. దే. పేఁడమెండిన చెక్క ; ప్రా. వరహాడ ; వరహాడి అ = బయట వదలఁబడినది = పేఁడ.

(23) **వసంతము :** వసంతోత్సవమున వాడఁబడు పసుపును సున్నమును గలుపగా నెఱుపైన నీరు. తొలుత ఋతుర్థము గలిగిన యీ పదమున కర్థపరిణామము గలిగినది.

(24) **వసతి :** శ. ర. దే. సౌఖ్యము, సౌఖ్యకరము. సం వాసస్థానము. 'వాసయోగ్యమ'ని తెనుఁగున నర్థపరిణామము కలిగినది 'నీళ్ల వసతి,' 'తృణాకాష్ఠములకు వసతి' మొదలగు వానియందును నిట్టి యర్థపరిణామమే కలిగినది.

(25) **సీమ :** శ. ర. దే. దేశము; ప్రదేశము, రాజ్యము; - సం. ఎల్ల. సంస్కృత శబ్దమున కర్థపరిణామము గలిగినది.

ఒకయర్థమునఁ దద్భవము, ఒక యర్థమునఁ దత్సమమయి,

తద్భవము దేశ్యముగా నిరూపింపఁబడినవి.

(1) **అరి :** ఇది 'హృత' శబ్దభవము, ప్రాకృతమున 'హరి; హరిఅ' అని దీని రూపములు; పదాది హకారము లోపించి 'అరి' అయినది; 'హరింప బడినది, పన్ను, కప్పము', అను నర్థములఁ దెనుఁగున రూఢియైనది. అట్లే 'లాగఁబడినది = వింటినారి' అను నర్థముగూడ దానికిఁ గలిగినది. అరిఁ బోయు, అరికట్టు, అను పదములందును 'హృ' ధాతువు గోచరించుచున్నవి.

(2) **అలము :** ఇది 'లంబ్' ధాతుభవము; అర్థము: To be attached to, stick to, hold on to, to rest on అని ఆప్టే నిఘంటువు. ద్రావిడ భాషా సంప్రదాయానుసారముగ పదాది లకారమున కాధారముగఁ దత్పూర్వమున నకారము చేరినది; 'ంబ్' 'మ్మ్' = 'మ్ము' = ము అయినది. కించిదర్థభేదము కలిగినది.

(3) **ఆణి :** దీనికి 'దే. ముత్యపు గుండ్రదనము; మర్మము' అని శ. ర. కారుఁడు వ్రాయుట పొరపాటు. ఇది 'ఆద్మాత' శబ్దభవము; ప్రాకృతమున దీనికి 'ఆఢిఅ; ఆణిఅ' అని రూపములు; 'మేలైన, మాననీయమైన' అని యర్థము. ఆణికాఁడు, ఆణిపూస, ఆణిముత్యము మొదలగు పదములందీయర్థమే వర్తించును.

(4) **ఇందువు :** శ. ర. చిల్లచెట్టు, చిల్లగింజ; ఈ శబ్దము 'ఇంగుదీ' శబ్దభవమేమో. 'ఇంగుదీ' అనఁగా 'గారచెట్టు' అని శ. ర. కాని, చెట్ల పేర్లు తెనుఁగుదేశములో మండలములనుబట్టి మాఱుచుండుట గలదు.

(5) **ఉత్తరించు :** శ. ర. దే. = ఖండించు; ఇది, 'ఉద్ + దృ' అను నుపసర్గ సహిత ధాతువునుండి పుట్టినది.

(6) **అంగద** : ఇది 'అహంకృత' శబ్దభవము. శ. ర. లో దేశ్యమని యర్థము లీఁబడినవి. 1. ఆఁకలి. - "అఱుగునె యుక్కుగుండు కడునంగద మ్రింగిన". - రా. అర. కాం. అహంకృతితో నని యర్థము చెప్పనొప్పును. 2. ఆపద. - "ద్వి. అంగదు యావరాజ్యమునందు నునిచి, య్యంగదలేని సౌఖ్యమునొందు మీరు" - రా. కిష్కిం. కాం. అహంకారములేని యని యర్థము చెప్పికొనవచ్చును. 3. ఉత్సాహము. "అంగదఁ దత్స్వయంవర మహామహావైభవకేళి వాటికిన్, గ్రంగన గంటపైఁ గొడుపు వ్రాలుట యెన్నడు నాఁటనుండియున్, సంగరముం గరంబు గమనంబున భావన సేయ రైరి యా, మంగళ కార్యనిష్ఠులయి మధ్యమలోకమునన్ మహీపతుల్." నై. 3. ఆ. - ఇచ్చటను 'అంగదన్' అనఁగా అహంకారముతో నని యర్థము చెప్పికొనవచ్చును. 4. ఉపద్రవము - "ఆకుఁదోఁటలు నుగ్గాడి యనఁటి తోఁట లెల్ల మల్లడిగొనఁ ద్రొక్కి, యుల్లి కంద పసుపుఁదోఁటలు జాగిలి కసవుబీళ్లు, చెఱకుఁదోఁటలు పండినచేలు దీర్చె; ఓ రాయఁడ! యీ యంగద కోరువలే కిటకు వచ్చె నూళ్లన్నియు". - నీలా. ౨. ఆ. ఇచట అంగద యనఁగా నహంకృతియనియే యర్థము. 5. కోపము. 'అ' య్యనిమిషనాథుఁ బట్టికొని యంగద వృత్రుఁడు మ్రింగె.' ఉద్యో. ౧. ఆ. సంస్కృతమున 'కోప సమన్వితః' అని యుండుటచే శ. ర. కారుఁడు కోపమని యర్థము వ్రాసెను. సంస్కృతమునుబట్టి తెనుఁగర్థములను నిర్ణయించుటకుఁ బూని యాతఁడు చాల పొరపాట్లఁ బడియున్నాడు. ఇచట 'అహంకారముతో' నని యర్థము చెప్పుటయే యొప్పును. 6. దుఃఖము. - "పొలకవణంబు చేని నిఁకఁ బూనఁగఁ జాలనటంచు నేలతో, య్యాలి కటివేల్పు హజ్జఁబడి యంగదతోఁ దన చందమంతయున్, బాలుపున విన్నవించుకొనఁ బోయెనొకో యన మబ్బు త్రోవకున్ బలువుగఁ గ్రమ్మి దుమ్మెసి పాతె వడిన్ నురగాడ్పు పెంపునన్." అచ్చ. కిష్కి. కాం. ఇచట 'అంగదతోన్' అనఁగా 'అహంకారముతో' అనియే చెప్పవచ్చును; కొంచె మర్థపరిణామమును నిచటఁ గలిగినది.

(7) **అంగము** - అందము. ప్రా. అంగ = సం. చంగ = సుందరము, మనోహరము.

(8) **అందువు**: శ. ర. దే. అందుగు (చెట్టు) = సల్లకీవృక్షము. ఇది 'అంధక' శబ్దభవము కావచ్చును.

(9) **అనయము** - ఇది ప్రాకృతభవము ; ప్రాకృతమున దీనికి మూలము 'అణ్ణయా' అనునది అది 'అన్యదా' శబ్దభవము. 'కోఈసమయమ్మే' అని 'పాఇఅసద్దమహణ్ణవో'లో నర్థము. తెనుఁగున నర్థభేదము గలిగి, ఎల్లప్పుడును అను నర్థము కలిగినది. శ. ర. లో దేశ్యమని యిచ్చిన యర్థముల కుదా

హారణము లన్నిటియందును 'అనయము' అనుపదమునకు 'ఎల్లప్పుడును' అను నర్థము సరిపోవును. 1. "అనిన విని యనుచితంబున కనయము శంకించి యును" - భార. విరా. ౨. కాని, శ. ర. లో అత్యంతము అను నర్థము కలదు. అట్లే "మనమునఁ గలిగిన వివేకమహిమకు ననయంబు మెచ్చి" - పర. ౪ ఆ. లోకూడ. 2. "కనకపుఁ గుప్పలున్ మణినికాయములున్ ఘన ధాన్యరాసులున్, వినుత గజాశ్వ సంఘములు విశ్రుత గో మహిషాదికంబులున్, దన కధికంబుగాఁ గలిగి దాతయు భోక్తయునైనవాఁడు నా, కన యము భర్తగావలయు నంచొకభామిని కోరె నేడుకన్" - భో. ౧. ఆ. శ. ర. లో 'అవశ్యము' అను నర్థము కలదు. 3. "అది యేమి యెఱిఁగింపు మని యాలతాంగి త, న్ననయంబు నడుగ నిట్లనియె నతఁడు" - శ. ర. లో 'మఱిమఱి' అని యర్థమున్నది. 'ఎల్లప్పుడు' నను నర్థమునకుఁ గొంచెము అర్థ పరిణామము గలిగినది. 4 "ననయమ్ము వానిఁ గన్న నయమ్ము గలయింతి నన యమ్ముఁ దాల్చువా నన్నఁ జెనకి" - కా. ౪. ఆ. శ. ర. లో "సతతము" అను నర్థము సరిగనున్నది.

(10) అసి : శ. ర. దే. అల్పార్థకము; అసికోఁత, అసిగాయము మొద లైనవి. ఈ యర్థమున 'అసి' శబ్దము 'ఈషత్' శబ్దభవము కావచ్చును; లేదా, ప్రాకృతమందలి 'అసఇ = అస్వత్వ = అభావము, అవిద్యమానత' అను శబ్దమునకు వికారము కావచ్చును. 'అసియాడు' అను పదమునందు ఈషత్ = కొంచెము చలించు అని యర్థము గలదు.

అసిఁబోవు. " దే. తప్పిపోవు. 'అసిఁబోవుటెట్లు నా యసిఁబోవు మెక ములఁ జించు నాచేయమ్ము చిలుకుటమ్ము' రామా. ౨. ఆ. " అని శ. ర. వ్యవహారమున అసిఁబోవుట యనఁగా 'తగియుండుట, ఒంటుట' అని యర్థము గలదు. ఉదా. వానికది అసిపోదు; - వాడిట్లుచేస్తే అసి పోతుందా ? = ప్రతీ కారము కలుగదా అని గౌణార్థము. కొంచెముతో తీరునా ? అని యాథ్య ర్థము.

'అసి' అని ఇత్యర్థకమున నొక పదమున్నది. 'అని' అని యర్థము.

ఉదా. అసియఱచేత నాతఁడటు లా పొసనంబును బట్టుకొన్న న
య్యసుకటె చేటలంజెరిగి యింపగు బియ్యముచేసి వేడ్కతో
నెసరులువ్రాసి వండి వెరవేర్పడ నయ్యశనంబు భూదివౌ
కసులకుఁ బెట్టెఁ గన్దనిసి గ్రక్కున నాఁకలిదీఱునట్లుగన్.

భో. ౬. ఆ..'అసి' అనున దీ ప్రయోగమునఁ గ్త్వార్థకము; 'సవి=అని (క్త్వా.)' వంటిది. క్త్వార్థకమగు 'అసి' శబ్దము 'అస్' ధాతుజన్యము. 'ఉషిత్వా' శబ్దభవము. ప్రాకృతమున 'అసిఅ' ఉండి అని యర్థము.

(11) అలము: క్రియ. 'ఆలంబ్' అను సంస్కృత ధాతుభవము. శ. ర. లో దే. అని చూపఁబడినది. ఆప్తే నిఘంటువులో "ఆలంబ్. 1. To rest on, lean upon, support oneself on; 'శాఖామాలంబ్య; 2. To lay hold of, seize, take, 'అథాలంబ్య ధనూరామః 3. To support, hold on, take up, 'ఆధోరణాలంబితమ్'; 4. To win, conquer, over come, 'తస్య కవితా మచ్చిత్త మాలంబతే'; 5. To resort to, have recowrs to, take, assume, 'అమునే వార్థమాలంబ్య'; 'స్వాతంత్ర్యమాలంబ్య'; 'యశః శరీరం నవ మాలలంబే'; 6. To hang from, to be suspended, 'ముఖాలంబిత హేమసూత్రమ్', 7. To depend upon, 'తమాలంబ్య రసోద్గమాత్'; 8. To stretch forth; 9. To strike up (a tune or note) అని యున్నది. పై యర్థముల నీ క్రింది ప్రయోగములలో ననుసంధించుకొనవచ్చును.

"సులభమొ దుర్లభంబొ యని చూడనెఱుఁగవు కన్నదానిపై, నలముదు కామమా" భార. శాం. ౪. ఆ. (చూ. పై 2 అర్థము.)

"రక్కసులును గుంతఖడ్గ, కార్ముక ప్రముఖాయుధకలితభుజులు, కవచధారులు నయి కోటఁ గలయనలమ" - రా. యు. కాం. (చూ. పై. 2. అర్థము.)

"అతివ యత్యంత వివశయై యలమఁ గ్రోవి, తేఁటతేనియ తెలినీటఁ దెలివి తెచ్చు" - హ. న. 3. ఆ. (చూ. పై. 7. అర్థము.)

"అతఁడు మనుమని నందంద ప్రీతియడర, నలమి యాలింగనము నేసి," మార్క. ౮. ఆ. (చూ. పై. 7. అర్థము.)

విశేష్యము: "అలమునఁ దున్మువైవుఁడు" భార. అ. ౫ ఆ. = అలమికొని, (చూ. పై. 4. అర్థము.)

అలము. "శ. ర. శాకవిశేషము; 'అలములు దుంపలు నములుచు' అచ్చ. సుం. కాం. - 'అలము' అనఁగా 'ఆకు' అని యర్థము. 'ఆకు, అలము' ఏకార్థకములు. కన్నడము, 'ఎలె' = ఆకు.

(12) ఆలము: శ. ర. దే. ఉపేక్ష; వై. యుద్ధము; "ఆలమునేసి నా తగుల మాఱడి పుచ్చఁగనేల బేల" - భార. విరా. ౨. ఇచట వైకృతార్థమునే చెప్పికొనవచ్చును; 'అల్లరి, జగడము చేసి' అని యర్థము.

(13) ఆవలి: శ. ర. దే. ఉపద్రవము; రూ. ఆవడి, హావళి; ఇది 'ఆపత్తి' శబ్దభవము. ఇది ప్రాకృత సంప్రదాయమున 'ఆవల్లి' యగును.

(14) **ఈడ :** శ. ర. దే. ఈచోటు ఇది - 'అత్ర' శబ్దభవము. ప్రా. ఇత్థ, ఏత్థ.

(15) **కంకణము :** శ. ర. దే. జలపక్షి విశేషము. సం. కంక=a heron (ఆప్తే నిఘంటువు) ; ప్రా. కంక.

(16) **కందు :** "శ. ర. దే. బిడ్డ," ఇది మనుష్యుల బిడ్డలకే కాక పశు పక్షిజాతుల పసిపిల్లలకును వర్తించును సం. 'కంద' శబ్దభవము కానోపును. వంశమునకు క్రొత్త, మూలమని యర్థవిశేషము గలిగినది. 'కందల' మనఁగా క్రొత్తమొలక. మానవ పశు పక్షిజాతుల వంశములకుఁ గ్రొత్తమొలక యను నర్థమున దీని నుపయోగింపవచ్చును.

(17) **కరము:** శ. ర. దే. అత్యంతము. కరవాఁడిచూపులు, కరవాఁడి నఖములు మొదలగు వానిలో 'కర' అనునది 'ఖర, శబ్దభవము; 'తీక్ష్ణ' మని యర్థము; అత్యంతార్థమున నదేయర్థము గల మఱియొక పదమును జేర్చుట భాషా సంప్రదాయము. కరము = అత్యంతము అని యవ్యయముగాఁ బ్రయోగింపఁ బడునపుడును నిది 'ఖర' శబ్దభవమే కావచ్చును. అర్థవిశేషము కలిగినది.

(18) **కరి:** "శ. ర. దే. నిదర్శనము; మేర; సాక్షి" ఈ పదము 'కర్ష' శబ్దభవము; ప్రా. కరిస, కరియు, కరిఅ; కరిఅ = తె. కరి = ఖించావ్, రేఖా కరణ్, అని 'పాఇఅ - సద్ద-మహణ్ణవో' లో హిందీ అర్థములు. గీతగీయుట; మేరపెట్టుట అని వానికిఁ దెనుఁగున నర్థము. ఈయర్థ మీక్రింది ప్రయోగములలో సరిపోవును: "తదీయతత్పలతకు హ్రస్వమాయె కరి" - ఆము. ౪. అ; "భాండీరవంబుకరిగా" - హరి. పూ. ౭. ఆ. - "దినకరపవనాగ్నితుహినదీప్తులు కరిగాఁ" - భార. ఆది. ౨ ఆ.

(19) **కల:** శ. ర. దే. స్వప్నము. ఇది 'కలుష' శబ్దభవము కానోపును. నిద్రకలుషితమయిన యవస్థయే కల. ప్రాకృతమున 'కలుష' శబ్దము 'కలయ' అగును. 'కలఁచు, కలఁత' అను పదములకుఁ గూడ నిట్లేవ్యుత్పత్తిఁ జెప్పవలెను.

(20) **కలి:** శ. ర. దే. పులియఁబెట్టిన కడుగునీరు. సం. కల్యా, ప్రా. కల్లా = మద్యము, కల్లు.

(21) **కస్తూరి:** శ. ర. దే. ఒక కుక్కపేరు. సంజ్ఞావాచక మగుటచే దీనిని గూర్చి విచారింప నక్కఱలేదు.

(22) **కళ:** శ. ర. దే. మూర్ఛ, కాని, 'కలఁత' యనియర్థము చెప్పవలెను. 'కళవళము' మొదలగు పదమునందును నిట్లే: 'కలుష' శబ్దభవము. ఉదా. "ధరము నీ మీఁదనిడి వార్ధిఁ దరుచునపుడు, హరునిమెడ కందె హరి

యురం బరదేఁ గెంపు, నమర సంఘము కళనొందె నహహా తెలిసె, ఘనజగ త్కుక్షివగుటకా కమఠవర్య." - చంద్రా. ౧.

(23) కాపేయము: ఇది 'కృపణతా' శబ్దభవము. లోకములో 'కాపీనము' అని యీయర్థమందే యొకపదము వినఁబడుచున్నది. 'కాపీనము' అను పదము 'కృపణ' శబ్దమునకుఁ బ్రాకృత రూపము.

(24) కైవారము: శ. ర. లో ఈపదమునకు 'గనిమయంచు' అనియున్న యర్థము విచార్యము. అందు ప్రయోగము కానరాదు. "దీనికైవారమెంత" అని వ్యవహారమున వినఁబడుచున్నది. చదరము, ఘనము, విరివి, విస్తీర్ణము అనునర్థములందు వాడఁబడుచున్నది. 'కతివారమ్' = ఎన్నింతలు, అనుపదముల నుండి కలిగియుండును. ప్రాకృతమున కతి = కఇ, కయి.

(25) కోటరము: శ. ర. దే. కోడంట్రము. ఇది 'కుమార (రీ)' శబ్ద భవము. సం. కుమార = కన్నడము: కువర = * కువ్ర = కుఱ్ఱ = కుట్ర = * కోట్ర = కోటర (ము).

(26) కోల: శ. ర. "దే = కండము, బాణము; వంటవట్టె, మగగుఱి" ప్రాకృతము: కోల్ల = కట్టెముక్క; ఖోడ = సీమను నిర్ధరించు కాష్టము; 'అని యంక భీమకోల' మొదలయినవి.

(27) కోలము: శ. ర. దే. 'వేషము' ఈ యర్థము తప్పు. వస్త్రము, [illegible] అని యర్థము చెప్పవలెను. ప్రాకృతము: [illegible]ల = వస్త్రవిశేషము. "[illegible] రంగస్థలంబున మిగులఁ బ్రౌఢి, మమునఁ గాళిక నీలికోలము [illegible] మొగంబున రాలునిప్పుక లనంగ, గుప్పులైరాలె మహి నిర్గ[illegible]" - ఆను. ర. నీలికోలమనఁగా నీలిచీరయని యర్థము.

(28) గడము: శ. ర. "దే. కుండలో నగువాని మూఁత" ఇది 'ఘటక' శబ్దభవము.

(29) గోణి: శ. ర. "దే. ఎద్దు" ప్రాకృతము: గోణం గోణా = ఆవు, ఎద్దు.

(30) చీరి: శ. ర. "దే. లక్ష్యము" ఈయర్థము తప్పు. ఈపదము 'ఛిద్' ధాతువునుండి పుట్టినది. చీరిక; చీలిక అనుపదములు దీనికి సంబంధించినవే. ఇవియు 'ఛిద్' ధాతువునుండి పుట్టినవి. 'చీరి' అనఁగా చిన్న భాగము; అంశము; అనియర్థము. 'చీరికింగొనఁడు' అనఁగా కొంచెపుభాగమునకు; కొంచెమని యయినను దలంపఁడని యర్థము.

(31) తరి: శ. ర. "దే. సమయము" - ప్రాకృతము; తత్తియా = సం. తావత్.

(32) **తమి:** శ. ర. "దే. త్వర, కుతూహలము, అపేక్ష; వలపు" - ఇది **తమిస్రా** శబ్దభవము = ప్రా. తమిస; తమియ; సం. తమశ్శబ్దముతో సంబంధముగలది. తద్భవత్వమున నర్థవిశేషము గలిగినది.

(33) **తారకం:** శ. దే. ర. "నాలుగు కాసులనాణెము" 'చత్వార' శబ్దభవము కావచ్చును (?) ప్రా. చత్తార.

(34) **తాళము:** శ. ర. "దే. మల్ల బాధవిశేషము." సం. స్థాతమ్; ప్రా. థాడమ్ = తెనుఁగు: తాళము. స్థిరముగా నిలుచుండి మల్లునితోఁ బోరుట.

(35) **తాళి:** శ. ర. "దే. పతకము; హారము." ఇది స్థాలీ శబ్దభవము; ఫలకమని యర్థము.

(36) **దండి:** ఇది 'తృప్తి' శబ్దభవము కావచ్చును ప్రాకృతము: తత్తి=* తంతి = దండి.

(37) **దళము:** రూ. దడము, దట్టము; సం. దృఢ; ప్రా. దఢ, దడ్ఢ; దట్ట.

(38) **దాయము:** శ ర. "దే. పాచికలు, గవ్వలు మొదలగువాని యందలి పందెము" ఇది 'ద్వయ' శబ్దభవము. 'రెండు' అని యర్థము. పాచికలు పడినప్పుడు రెండు తిరుగఁబడుటవలన గెలుపు కలుగు ఆట; ద్వ్యర్థమున నీ పదము రూఢిమైనది.

(39) **దుస్తూరము:** శ. ర. "దే. = కపటము" ఇది 'ధూర్త' శబ్దభవము.

(40) **నయము:** ఇది 'నవ,' 'నత' అను రెండు సంస్కృత శబ్దములనుండియుఁ గలిగినది. సం. నవ = ప్రా. ణఅ = తెనుఁగు: నయ = క్రొత్త; (కావున ప్రియము; వెలగలది) సం. నత = ప్రా. ణయ = తెనుఁగు: నయము; వంచఁబడినది; మలఁచఁబడినది; నునుపుచేయఁబడినది - ఈ [illegible]ర్థవిశేషములు గలిగినవి.

(41) **నవకము:** శ. ర. "దే మృదుత్వము". నవత్వము (=క్రొత్తదనము; లేఁతదనము;) అను సంస్కృత శబ్దముతో సంబంధించినది. ప్రాకృతము: ణవఖ = నవ (హేమచంద్ర వ్యాకరణము ౮. ౮-౨ ౧).

(42) **నస :** సం. నాశ ; ప్రా. ణస; ణస్స ; తెనుఁగు: ఉపద్రవము అని అర్థవిశేషము.

(43) **నాడిక :** శ ర. "దే దేశము, సం. నట్ : ప్రా. నడ; తెనుఁగు విశేష్యము: నాఁడు=సంచారయోగ్యమైన ప్రదేశము, స్వార్థమున 'ఇక' ప్రత్యయము.

(44) **ణామము** : ప్రా. ణామ = ప్రణామము ; భక్తులకును బూజ్యుల కును నమస్కరించుటకు చిహ్నముగా ధరించిన గుఱుతను నర్థవిశేషమును బొందినది. అంతకంతకును అట్టి చిహ్నమునకే రూఢియైనది.

(45) **ణికటము** : శ. ర. "దే. నిర్బంధము." దీనితో ప్రాకృతమందలి 'ణిక్కట్ఠ = నిష్కృష్ట = కృశము, దుర్బలము, క్షీణము' అను పదమును, 'ణిక్కడ = కఠినము' అను పదమును పోల్పవచ్చును.

(46) **ణికరము** : శ. ర. "దే. త్రోపుడు పోఁగా మిగిలినది." దీనికి 'అన్నిటిని ఎంచగా మిగిలినట్లు నిశ్చయింపఁబడినది' అని యర్థము చెప్పవలెను. 'ప్రాకృతము : ణికరణ = నిర్ణయము, నిశ్చయము; ణికరియ=సం. నికరిత=సారీకృతము; సర్వథా సంశోధితము' అను పదముల నీ పదముతోఁ బోల్పవలెను.

(47) **పట్టము** : శ. ర. 'దే. బిగుదు.' ప్రయోగము చూపఁబడలేదు. దీనితోఁ బ్రాకృతము : 'పట్ఠ = కుశలము, నిపుణము, ప్రధానము' అను పదమును బోల్పవలెను.

(48) **పట్టి** : శ. ర. దే. పంచమీ విభక్తి ప్రత్యయము; సంస్కృతమందలి 'స్పృష్ట్వా' అనునది ప్రాకృతమున 'పట్ఠి' అని యగును. తెనుఁగున నది 'పట్టి'యనుక్త్వార్థక రూపమగును. ఆ రూపమునే వైయాకరణులు పంచమీ విభక్తి ప్రత్యయమనిరి.

పుత్త్రుఁడు, పుత్త్రిక. అను నర్థమున నది 'వత్స' శబ్దభవము కావచ్చును. చూ. హిం. బేటా, బేటీ.

(49) **పణము** : శ. ర. "దే మల్లబాధ విశేషము." ఇది సంస్కృత శబ్దములగు 'పాటన; పాతన' మొదలగు వానిలో దేనికైనను ప్రాకృతమున గలిగిన 'పాడణ. పాఅణ' మొదలగు రూపములనుండ పుట్టియుండును.

(50) **పత్తి** : శ. ర. దే. ప్రత్తి. ఇది 'పత్రికా' నుండికాని, 'పత్త్రికా' నుండికాని పుట్టియుండును. పత్రికా = ప్రా. పత్తిఆ = తెనుఁగు : పత్తి; 'పతత్త్రికా = పయత్తిఆ; పఅత్తి = పత్తి.

(51) **పర** : శ. ర. దే. పొడ. చూ. ప్రా. పయర = ప్రదర = విచారణము ; పర, లేక పొర, చీల్పఁగా వచ్చినది

(52) **పరము** : శ. ర. దే. కట్టె బండిమీఁది పఱుపుమ్రాను. సం. ప్రస్థాపితా = ప్రా. పట్ఠావిఆ = * పట్టాఇఆ = తె. పట్టె(ము); గ్రామములందు దీనిని పట్టెమనియే యందురు.

(53) **పరువు** : శ. ర. దే. ధావనము ; క్రోసుదూరము. సం. ప్రధావ్ = ప్రా. పధావ = తెనుఁగు = పరువు. ఇది శకటరేఫయుక్తము కావలె నేమో. చూ. పఱచు.

(54) **పానకము** : శ. ర. దే. ప్రాకృతము : పాణగ = పేయద్రవ్య విశేషము. అది చక్కెరపానకము, బెల్లపుపానకము, మొదలయినది మాత్రమే కానక్కఱలేదు. ఫలరసమును పానకమేయగును.

(55) **పరి** : శ. ర. దే తద్భ. సం. 'పరి' ఉపసర్గ ; తెనుఁగున వ్యస్త ప్రయోగము. ప్రాకృతము : పరి = తిరిగి, మరల ; సం. పర్యాయ = ప్రా. పరియాల. పరిఆల = తెనుఁగు : పరి.

(56) **పిండు** : శ. ర. దే. క్రి. పాలుపిండుట ; ప్రా. పిడ్డి = సం, పీడయ్ = తెనుఁగు : పిండు ; లేదా సం. విద్ధ = ప్రా, విడ్ఢ * పిడ్ఢ ; పిండ్ఢ=. తెనుఁగు : పిండు.

(57) **పుత్తళి**: శ ర. దే. హూ. పుత్తడి = అపరంజి ; అపరంజి ; చూ' పిత్తడి, పిత్తళి, = ప్రా పిత్తల, సం. పిత్తల, ఇత్తడి. వై, అనఁగా పీతలోహము, అక్లీ, ప్రా. పుత్తళి = పచ్చని లోహము.

(58) **పేట**: శ. ర. దే. హారములో నొకసరము. సం పృథక్ = ప్రా. పేర = వేఱైనది. హారములలో వరుగానుండుసరము. చూ. పేరెత్తు, పేడెత్తు, పేడు, మొదలయినవి = వేఱగు, వేఱుగా లేచినవి.

(59) **పేటి**: శ. ర. దే. నడికట్టు; రూ. పేటీ; చూ. పట్టీ, పట్టి; పట్టిక; సం. పట్టికా; హిం. పేటీ.

(60) **పైకము**: శ. ర. దే. రెండుకాసుల నాణెము. సం. పాదికా, ప్రా. పాఇక్క; ఏదోయొక నాణెములో నాలుగవ భాగమును దెలుపునాణెము. ఆనాణెమునకిప్పుడు వ్యవహారము లేదు. ఈ పదము 'పావులా' వంటిది. ఈనాణెమును బట్టి యీ పదమునకును 'ధనము' అనునర్థ విశేషము గలిగినది.

(61) **పిఱియ**: శ. ర. దే. 'పిర' కు రూపాంతరము; పిర. దే = కానిలో నాలవ భాగము.

(62) **బుసి**: శ. ర. దే. నిగుఱు; ప్రయోగము లేదు. 'నుసి' యని యర్థము చెప్పవలెను; మెత్తనిపొడియైనదని యభిప్రాయము. సం. బుసికా, ప్రా. బుసిఆ.

(63) **మందము**: శ. ర. దే. దట్టము, స్థూలము. చూ. సం. బంధ, ప్రా. మంధ.

(64) **మందారము**: శ. ర. దే మేఘావరణము, ప్రయోగము లేదు. 'మందాహార' శబ్దమునకుఁ దద్భవము కావచ్చును. మేఘావరణముచే వెలుతురు మందము = కొంచెముగా నుండుటను వ్యవహారమున మందారమను పేరుకలిగి యుండవచ్చును.

(65) **మనువు:** శ. ర. దే. జీవనము; వర్తనము; మగనివరించుట; మగఁడు. ప్రా. మణుఅ = సం. మనుజ = మనుష్యసంబంధమైన (జీవితము, వర్తనము, మొదలయినవి.)

(66) **మా:** శ. ర. దే. "మామయిచ్చెను మాయని మహినుతింప = శ. ర. బళి. - మహచ్ఛబ్దమునకు 'మా' యను తద్భవరూపముగలదు. ఆయర్థ మునే యీ యాశ్చర్యార్థకపదము సూచించుచున్నది.

(67) **ముండ:** శ. ర. దే. విధవ. వేశ్య. సం. ముండితా=ప్రా. ముండిఆ; ముండ = విధవ; దీక్షితుఁడు; పరివ్రాజకుఁడు.

(68) **ముకుటము:** సం. ముఖ్యపట - ప్రా. ముక్ఖవట = ముక్ఖాట= తెనుఁగు: ముక్కుటము = ముకుటము లేదా; సం. ముక్తపట=ప్రా. ముక్క వట = ముక్కాట = తెనుఁగు: ముక్కుటము - ముకుటము.

(69) మేన: చూ. మేనమామ; మేనబావ; మేనత్త. మేనమఱఁదలు. ఇది 'మైథున' శబ్దభవము. మహారాష్ట్రి: మేఉణ; మేణ.

(70) రతి: శ. ర. దే. పచ్చలతూనికయం దొకయెత్తు; మఱుఁగునఁదిప వద్దైదవభాగము. - ఈపదము తెనుఁగున పదునేడవ శతాబ్దమునకుఁబూర్వము కానరాదు. అప్పటికి ఐరోపీయులీదేశముతో వర్తకవ్యాపారములు సలుపు చుండెడివారు. కావున నీపదము ఇంగ్లీషుఁ 'రేటు' (rate) తో సంబంధించి యుండునని తోఁచుచున్నది.

(71) రసికి: శ. ర. దే. = రసి = పుంటిచీము; రసప్రాయమైనది. అర్థ విశేషముగలిగినది.

(72) **వండ:** i. బురద. ప్రా. పండవిఅ = జలార్ద్రము, నీటిచే తడిసి పంకిలమైనది.

ii. ఆపద. ప్రా. వండఇఅ = పీడితము; ప్రా. వంధ = బంధము.

(73) వండ: శ. ర. దే. 1. వండె = తృణలతి విశేషము. ii. **నూఱు:** శతము; - సం. వృంద; ప్రా. వంద. - శత; సహస్ర; శబ్దముల వ్యుత్పత్తి నాలోచించినచో నవియు తొలుత సమూహార్థకశబ్దములై సంఖ్యార్థమున సంకే తింపఁబడినవనియుఁ దెలిసికొనవచ్చును. అట్లే 'వృంద' శబ్దభవమగు 'వంద' యనునదియు నూటికిఁ బర్యాయపదముగఁ దెనుఁగున సంకేతింపఁ బడియుం డును. అట్లేసమూహార్థకమగు 'వంద' తెనుఁగునఁ దృణసమూహమునకు సంకే తముగ నిలిచినది.

(74) **నరటు:** శ. ర. దే. పేడమెండిననెక్క. ప్రా. నరహు; నరహా డిల = బయటికి వదలఁబడినది = పేడ

(75) **వాటము:** శ. ర. దే జాఱుపుగానుండునది; 'పాటపుఁజెక్కిలి,' ii. అనుకూలమైనది. 'ఇచ్చోటు వేఁటకు వాటంబు'. iii. నక్కముఖుండు; 'నెయ్యంబు మనమున వాటమయినది iv. పొందికయునది. 'నవలిన త్రిదశ దాంటిగతి వాటముగా బిగియించి' v. ఓర. 'నిజకుటీరద్వారంబుల కటకటంబు వాటంబుగా సేసి'.

'వాటము' అనునది సం. 'పాత' శబ్దభవమగును. ప్రా. పాడ, వాడ అర్థవిశేషములు గలిగినవి.

(76) **వారకము:** శ. ర. దే. 'లేనివాలకుండు వృథావ్యాపారులోనియు మోగార్థమొకని కిచ్చి కిలిగిన కాలమునందు మరల బుచ్చుకొను ధనాదికము' అనునర్థము కిట్టింపుటర్థము ఈ పదము 'పరకీయ' శబ్దభవము ప్రాకృతము. పారక్కేర; పారక్క. "వారణఘోటకఖాండా, గాంబులు మొదలుగాఁగల ధనములతో, సూరినుతయండజము నీ, వారకములుగాఁగ మశ్ము వగవుము బుద్ధిన్" భార. ఆది. 3. ఇచట వారకములనఁగా సొంతములుగాక యితరుల నుండి తనకుఁజేరినవని యర్థము. అట్లే "పలుకుల చెలువంబు కలికి కేరములను వారకమిచ్చితే వనగంధి" విక్ర. 2. ఇందును 'పరకీయములుగాఁ జేసితివా' యనియర్థము.

(77) **వారము:** రూపాంతరము 'వారువము; వార్వము; వావురము'= గుఱ్ఱము. ఇది 'బడబా' శబ్దభవము. ప్రాకృతము: వడవా: వాడవ = ఆఁడు గుఱ్ఱము.

(78) **వాలకము:** శ. ర. దే. 1. మోసము: 'వానివాలక మొక వీరవా నర లలామము గన్గొని' - రామా. 2. 2. వేషము. ప్రాకృతము: వాల; వాలగ = దుష్టమృగము. అమ్మవారిపండుగలు పీర్లపండుగలు మొదలగు సందర్భములందు వ్యాఘ్రాదుల వేషములను ధరించుట సుప్రసిద్ధము. మొదట నట్టివేషములకును బిదప వికారములగు నితరవేషములకును, అట్టివేషముల వలన నితరులు మోసపోవుచుండుటచే 'మోసము' నకును వాలకమను పదము చెల్లుచు వచ్చినది.

(79) **వాలిక:** శ. ర. దే. = దీర్ఘము; - కాని; చూ. శ. ర. వాలు. వై. దైర్ఘ్యము.

(80) **వాసి:** దీని శ్రేష్ఠతరము అను నర్థమును దత్సంబంధములగు నర్థములును గలవు. ఇది 'వరీయసీ' శబ్దభవము కానోపును. ప్రా. వఈయసీ; వాయేసీ.

(81) **విరళము** : రూపాంతరము 'విరాళము' శ. ర. కారుఁడు 'విరాళము' యుగళమన్నాఁడు. ప్రాకృతమున 'అల' అను ప్రత్యయము సంబంధార్థమున వచ్చును. 'విరాళ' శబ్దమునకు *. 'వీరాల' = వీరులకు సంబంధించిన అనియర్థము. వీరులకర్పించు నుపాయనము 'విరాళ' మగును. విరాళము దానికి రూపాంతము.

(82) **విలాసము** : శ. ర. చిరునామా. ఇది యన్యదేశ్యమని శ. ర. కారుఁడే వ్రాసియున్నాఁడు ; అయినను విచార్యము.

(83) **వీటి** : శ. ర. దే. కొల్ల. ప్రత్యేకముగా ప్రయోగములేదు. వీటిఁబుచ్చు; వీటిఁబోవు అను క్రియల కుదాహరణములు గలవు. వాని యన్నియందును 'వృథా, వ్యర్థము' అను నర్థము పొందును. 'వీటి' పదము 'వ్యర్థ' శబ్దభవము. ప్రాకృతము : వెత్థిఆ = వ్యర్థికా ; వెట్టిఆ. విట్టిఆ = తెనుఁగు : వీటి. "వెట్టి" యను పదము దీనితో సంబంధించినదే.

(84) **సంబరి**: శ. ర. దే. తొలఁగుము.-'సంబళి, సంజరి, సెంబళి, శంబరి' అను పదములు 'చర్మకార' శబ్దభవములు. ప్రాకృతము: చమ్మార; హిందీ: చమార్; తెనుఁగు: చెమ్మర, సంబరి, సంబర(-రి); మాదిగవారు గ్రామములోనికి వచ్చునపుడు 'మాదిగోఁడనమ్మో!' అని కేకవేయుచుఁ దనరాకను గ్రామజనులకుఁ దెలియఁజేయవలెనను నాచారము నేఁటికిని గలదు. అప్పు డుత్తమజాతులవారు వారిమార్గమునుండి తొలఁగిపోవుదురు.

(85) **సత్తు**: శ. ర. దే. సీసము. సీసమనునర్థము సరికాదు. సత్తు వేఱు; సీసము వేఱు. 'సత్తు' అన్యదేశ్యమయి యుండవచ్చును. చూ. తుత్తు(నాగము) 'తుత్తు' చీనాదేశపుమాటయని యొక నిఘంటుకారుఁ డన్నాఁడు.

(86) **సన్నము**: శ. ర. దే. సూక్ష్మత్వము; సం. అల్పము; కృశించినది. ఇది 'శ్లక్ష్ణ' శబ్దభవము; ప్రాకృతము; సణ్హ. దేశ్యార్థమునకును సంస్కృతార్థమునకును శ. ర. కారుఁడు భేదమును గల్పించుట యనావశ్యకము.

(87) **సీసకము**: శ. ర. దే. కిరీటము; ఇది 'శీర్షక' శబ్దభవము. ప్రాకృతము: సీసక, సీసగ. మల్లబంధవిశేషమను నర్థముగను నీ పదము 'శీర్షక' శబ్దభవమే; 'తలపట్టు' అని యర్థము.

(88) **సీసము**: శ. ర. దే. మల్లబంధవిశేషము. ఇదియును 'శీర్షక' శబ్దభవమే. ప్రాకృతము; సీసఓ. 'తలపట్టు' అని యర్థము.

(89) **సుత**: శ. ర. దే. ప్రభృత్యర్థకము; వ్యవహారమున 'కూడా' అని యర్థము. ఇది 'సార్థ' శబ్దభవము. ప్రాకృతము: సత్థ, సుత్థ.

(90) సేన: 'చాలా' అని వ్యవహారార్థము. 'చాలా'కు రూపాంతరము; 'సకల' శబ్దభవము, ప్రాకృతము: సఅల.

(91) సుక్కు: శుష్కించు —'శుష్క' శబ్దభవము

(92) హాళాహాళి: దీనికి శ. ర. కారుఁడు 'హాళహాళి' అను పదమును రూపాంతరముగానిచ్చి దానిని సంస్కృతశబ్దముగా నిరూపించియే యున్నాఁడు.

(iii) అన్యదేశ్యములు తెనుఁగునఁ జేరి సంస్కృతపదముల పోలిక నొందినవి.

(1) అలక, (అలకన); హిం. హల్కా = సూక్ష్మము; సం. కురులు.

(2) ఆర్: శ. ర. లో దీనికి 'గుత్తి' యని యర్థమున్నది. దీని గ్రంథము లందు దేశ్యముగా ప్రయోగములున్నట్లు కానరాదు వ్యవహారమున 'మేర' అనునర్థము గలదు. హిం 'హద్'తో దీని పోల్పవచ్చును 'ఆర్'కిని 'హద్దు' కును అర్థభేదము లేదు.

(3) చిల్లము: శ. ర. "దే. పొగాకు నిప్పువేసుకొనెడు పాత్రము" చూ. చిలుము గొట్టము; హిం. చిలుమ్.

(4) నాగవాసము: ఇందు 'నాగ' శబ్దము 'లగ్న'శబ్దభవము. లగ్న = ప్రా. లగ్గ = *నగ్గ = తెనుఁగు, నాగ, 'తగిలించిన' అని యర్థము.

(5) నాళము: రూపాంతరము 'లాడము' ఈ యర్థమున 'నాళము' హిందూస్థానీపదము.

(6) బాదరము: రూ. బాదరు. దే. జానకిత్రాడుంచెడు కర్ణాటకపు తుపాకి చెవి. హిం. బాదర్.

యుగళములు.

శబ్దరత్నాకరమున 'కొన్నియర్థములందు దేశ్యములు కొన్నియర్థములయందు వైకృతములు వైకృతములుగఁ' గన్పట్టిన శబ్దములకు యుగళము లను సంజ్ఞ యివ్వఁబడినది. ఈ శబ్దముల దేశ్యార్థము వైకృతపదముల యర్థము ననుసరించి యున్నదో లేదో యీ క్రింద విచారింపఁబడును.

(1) అంచు: సం. ఆజ్ఞా = ప్రా. అణ్ణా: సం. అత్యంచ్, ప్రా. అఇంచ.

(2) అచ్చు: సం. అర్ప్; ప్రా. అప్ప; అప్పేఇ. (3) అజ్జ: రూ. హజ్జ= ప్రా. పజ్జ = సం. పద్యా. (4) అడ్డె: దే. గుంటకలోనగువానిదిండు, అనఁగా అడ్డుఁగట్టు; పాలి: అడ్డేతి. (5) అఱ: దే. గది; పెట్టెలోనగువానిలోపలి అఱ.- ప్రా. అర = పెట్టెలోనగువానియందలి అడ్డుబల్ల. ఇట్టిబల్ల పెట్టెను వేర్వేఱు

భాగములుగ విభజించును; కావున 'అఱ' అను పదము అట్టి భాగములకుఁ దెనుఁగున రూఢిమైనది. (6) ఆరె: దే. ధాతకీవృక్షము; ఆరెదేశమునుండి వచ్చినది గావున నీచెట్టునకాపేరు కలిగియుండును. దేశనామముగ 'ఆరె' వైకృతముగ నిరూపింపఁబడినది. (7) **ఊరుచు** = **ఊరుపు**: పైకి ఊడదీయు; ఊడు - హిం. ఉఖ్, సం. ఉద్ధా, ప్రా. ఉద్ధాఇఅ. పాలి: ఉద్ధాపేతి. (8) **కడిమి**: కడ్మి, సం. గరిమన్. (9) కద: సం. కృతి; ప్రా. కత, కద. (10) **ఎడ**: సం. అత్ర; ప్రా. ఏత్థ; (11) **ఒంట్లు**: పురుషుల కర్ణభూషణము—ఉండలుగా ఉండునట్టిభూషణము. శ. ర. 'ఉండ' దేశ్యముగాఁ జూపఁబడినది. 'ఒంటు' అను పదము 'ఉండ'తో సంబంధించినది. ఈ రెండును 'గుండ్ర'కు రూపాంతరములు. 'గుండ్ర' శ. ర. లో వైకృతముగానే చూపఁబడినది. (12) **ఒడ్డు**: సం. అవపాత; అపవృత్త, ప్రా. ఓఅత్త. (13) ఓజ: సం. ఓజస్ (14) **ఓలి**: ప్రా. ఓలీ = కులాచారము, కులపరిపాటి; కులాచారము ప్రకారము వరుఁడు వధువున కివ్వవలసినసొమ్ము. (15) **కచ్చించు, కిచ్చు**: సం. కర్ష్. (16) **కచ్చడము**: చిన్నబండి; సం. కాశకటమ్. ప్రా. కాసఅడం. (17) కడప = గడప, ద్వారము; చూ. ప్రా. కడఇల్ల = దౌవారికుఁడు, ప్రతీహారి, ద్వారమునొద్ద కావలికాచువాఁడు. (18) **కరువు**: రూ. కరుగు: సం*కృ. ప్రా. కర = చేయునది. చేయఁబడినది; మఱియొకవస్తువును జేయుట కుపయోగించునది. అచ్చు. అని యర్థపరిణామము. (19) **కట్టె**; సం. కాష్ఠ (20) కాఁడు = అడవి (కాఁడు. వై.); ఋతువు, ముదిమి = సం. కాల; చౌడు = సం. క్షార. (21) **కాసె** = తాయిదోలుచుపని; ఈ పనిని ఖాసీపర్వతప్రాంతపు జనులకు వృత్తి; ఆ ప్రాంతములనుండి వచ్చినవాఁడు 'ఖాసి; ఘాసి' వాడు; వాడుచేయుపని 'కాసె' పని; (22) **కొట్టము** = నృత్యవిశేషము; ప్రా. కడ్డ = కుతూహలము, కౌతుకము; విలాసము. (23) **కొట్టు**: సం. కుట్; ప్రా. కుట్ట, = కొట్ట. ఖుడ, ఖుట్ట, కొట్టుట, తాడనము చేయుట. (24) **కొరడా**: సం. క్షురిత; ప్రా. * ఖరిడ = జాఱిపోయినది; ధనురాకారము తొలఁగినది. (25) **గచ్చు** = కాంతి; సం. కమ్; చూ. కాల్వు, కాల్వుగంటి; 2. 'గారపుపూఁత' అను నర్థమున నన్యదేశ్యము; హిం. గచ్ఛ్. (26) **గరువు**: సం. గల్ల; ప్రా. గిల్ల = గండస్థలము. (27) **గరుసు**: ఎల్ల, మేర; చూ. కడ (వై.) = దిక్కు, అంతము; (28) **గసి** = మేకు; సం. గ్రస్; ప్రా. గసిఅ = పట్టుకొన్నది; 'మేకు' చేయుపని యిదియే. (29) **గుజ్జు**: సం. కుశ్, క్రుంచ్, కుంచ్; ప్రా. గుజ్జ, గొజ్జ; = నలుగఁ గొట్టఁబడినది. (30) **గుడి**: చూ. గుండ్ర(న,-ము,) వైకృతములు. (31) **గొప్పలు**: చూ. కొప్పు, కోపు, కుప్ప మొదలయినవి; గొడుగువలె ఉబ్బెత్తుగా నుండునది; ప్రా. కుభా, గుంఫా, మొద.

(32) చిందఱ: చీఁదఱగొను). సం. ఛిద్ర; ఛిద్, ఛింద్; ప్రా. ఛింద, ఛిందణ. (33) చిల్ల: ప్రా. చిల్ల, (34) చెందిరిక, చెంద్రిక: చంద్రాకారముగ నుండునది: సం. చంద్రికా. (35) చేరు : సం.* స్రు. (36) చేక్కటి, ప్రా. చక్కడిఅ = జీవితవ్యము, జీవనము. (37) చేట్ట, ప్రా. జత్తు. జట్ట = సం. జత్రు; అర్థభేదము కలిగినది. (38) చోమ, సం. శ్యామాక. (39) చోరు = పోరకతో కళ్లమునూడ్చు; సం. చాలయ్. (40) చోఱ = రేఖ; చూ. జోడ; ప్రా. చార = గతి, గమనము; త్రోవ; చోఱ, జోడ, అను పదములు ఒకగీతగాని, మఱియేదిగాని పోయిన మార్గమును దెలుపును. తుదకు ఆ గీతకే యర్థము రూఢిమైనది; (41) చొక్కు: రూ. సోఁకు = తగులు, గ్రహాదులుసోఁకు; పరవశమగు; సం. స్పృశ్ ? (42) జడి: ఇది 'వాన' అను నర్థమున వైకృతమనియు, 'బాధ' అను నర్థమున దేశ్యమనియు శ. ర. కారుఁడు; శ. ర. లో 'బాధ' యను నర్థమున నున్న ప్రయోగము: "వృథాలాప ప్రబంధంబులం జడివెట్టంబనిలేదు" కాని. యిచ్చటఁగూడ 'వృథాలాపప్రబంధములను గురియింప నక్కఱలే' దని యర్థము చెప్పవచ్చును - 'బాధ' యను నర్థము గౌణము. (43) జల్లు: ఇది 'వాన' యనునర్థమున వైకృతము. ఉమిసినప్పుడు రాలు తుంపరలను నర్థమున దేశ్యమట. ఇట్లుభేదము కల్పించు టనావశ్యకము. (44) జొన్న: ఇది సస్యవిశేష, ధాన్యవిశేష వాచకమగునపుడు వైకృతము (45) జోడు = కవచము; సమానము; సం. యుక్త, యోజిత; ప్రా. జోడ; కవచమను నర్థమున శరీరముపై తగిలించుకొనినది అని విశేషార్థము. (46) డాలు: కాంతియను నర్థమున నిది యన్యదేశ్యము. చూ. హిం. డౌలు; ఒక్కేము, అనునర్థమున దీనికి, 'డాలువాలు' అనియీఁబడి వైకృతమని నిరూపింపఁ బడియు దేశ్యమని చెప్పఁబడినది. (47) తక్కు: దీనికి 'తప్పు' అని యర్థము వ్రాయఁబడినది. 'తప్పు' వైకృతముగాఁ జూపఁబడినది. (48) తుంట = తునుక. చూ. సం. * త్రుట్. (49) తుఱుము: ఇదియును సం. త్రుట్ - ధాతువుతో సంబంధించినదే. (50) తుఁట; చూ. తుంట. (51) తెలుపు: క్రి. తెలియఁజేయు; ధావళ్యమనునర్థమున నిది వైకృతము - తెల్లము అనుపదము 'ధవళ' మను శబ్దమునుండి కలిగినది. తెలియు, తెలుపు, అను క్రియలును దీనితో సంబంధించినవే. (52) దండ = సమీపము; ఇది 'దాపు, దాపించు, దాపలించు' మొదలగు పదములతో సంబంధించినది. ఇవియన్నియు శ. ర. లో దేశ్యములుగఁ దెలుపఁబడినవి. కాని, వీనిలో 'దాపరించు' అనుధాతువునందలి 'దా-' అనునది 'దక్షిణ' శబ్దముతో సంబంధించినది. డా (దా) కడయనఁగా దక్షిణ పార్శ్వము. ఇతరాధునిక భారతీ యార్య

భాషలలో దక్షిణ శబ్దము దాహ్, డాహ్, దాహిన్ మొదలగు రూపముల నొందినది. (53) దట్టించు ; ఇది 'ధృష్' ధాతువునుండిపుట్టినది. సం. ధృష్ట. ప్రా. ధట్ట. (54) దడ : ఇదియును 'ధృష్' ధాతువునుండి పుట్టినదే. (55) దడము = దట్టము : సం. దృఢ ; ప్రా. దఢ. (56) దళవరి = ధాన్యవిశేషము ; చూ. దాళువా (పంట). (57) దాళా : దీనికి శ. ర. లో దేశ్యార్థమున 'పడియొక్క హెచ్చు తక్కువ' యనియు, వైకృతార్థమున (నెయ్యి, నూనె, మొదలగునవి తీయు పాత్రములను గాని, యవియుంచియున్న పాత్రములనుగాని) సరిమెత్తుటాలను దడతట్టనుంచి తూఁచుట, యనియు తెలుపఁబడినది. దేశ్యవైకృతార్థములకు భేదమేమియు లేదు. (58) దుడ్డు = డబ్బు, ధనము ; ఇది 'ద్వ్యర్థ' శబ్దభవము ; ప్రా. దుఅడ్డ ; రెండున్నరయని మూలార్థము ; రెండున్నరకాసులో ఏర్పైనానెముల వెలగల నాణెమని యర్థవిశేషము కలిగినది. ఆ నాణెము మూలమున ధనమను సామాన్యార్థముగూడఁ గలిగినది. (59) దోని : శ. ర. " దే. అల్పము. చూ. దోనమ్ము " 'దోనమ్ము, అనునది 'ద్రోణాంబక' శబ్దభవము. 'దోని + అమ్ము' అని విభాగము చేయుట తప్పు. (60) నట్టు. రూ. నాడు. ఇది 'నట్' అనుధాతువునుండి కలిగినది. జనులుసంచరించు (ప్రదేశము) అని యర్థము. (61) నలువు : సం. * నమ్; (62) నెమ్మి : సం. * నర్మ ; ప్రా. ణమ్మ. (63) పట్టించు : సం. ప్రస్థాయ్ . లేదా, స్పృష్ట = ప్రా. పట్ఠ. (64) పక్కియ = ఒకచెట్టు ; సం. ప్లక్ష, ప్రా. పక్ఖ. (65) పట్టు : సం. ప్రవృత్త ; ప్రా. పఉత్త ; (66) పడవ = యుద్ధము, ప్రలయము ; సం ప్రలయక , ప్రా. పడఅవ ; (67) పదురు = త్వరపడు ; సం. ప్ర + ద్రు. (68) పట : రూ. పట్టు ; సం. ప్రస్థా ; (69) పల్లటిల్లు : సం. పర్యస్తిత ; ప్రా. పల్లట్ట , పల్లత్థ (70) పసరు: సం. ప్రసర ; ప్రా. పసర ; (71) పసి : సం. పశు + ఇక = పశ్వక = ప్రా. పస్సిఅ ; పశుసంబంధమైన జాడ ; మాంసము మొదలైనవి. చూ. పసిపట్టు, పసిగొను, పసిదిండి మొదలైనవి. (72) పాగ,పాగా : ఇవి యన్యదేశ్యములు. చూ. హిం. పగ్రీ, పగిడీ, మొదలైనవి. (73) పాట=1. సంగీతము ; సం. * పత్ 2. విధము: సం. పథ ; వర్త్మ. (74) పాపట : సం. ప్ర + అపాస్త ; ప్రా. * పాపట్ఠ. (75) పాలు = క్రి. తెల్లనగు ; చూ. సం. పలిత ; 2. భాగము, వంతు ; సం. * భజ్, భక్త, ప్రా. భత్త, * పఇల్ల. (76) పాళీ = కలము పాళీ ; ఇది యన్యదేశ్యము ; (77) పిచ్చ ; 'హీనము' అనునర్థమున నిదిదేశ్యమనియు, 'పిచ్చి' అనునర్థమున వైకృతమనియు శ. ర; హీనార్థమున నుదాహరణము:

" బ్రహ్మసంతతివాఁడవై పట్టణంబు, లంకగానుండి కేలఁగైలాసమెత్తి,
ప్రబలితివి నీకులస్థాన గౌరవముల, కొచ్చెముగ నేల చొచ్చితి పిచ్చపనికి.

ఇచట 'పిచ్చపని' యనఁగా 'పిచ్చిపని' యనియే యర్థము చెప్పఁకొనవచ్చును. 'పిచ్చి' పిత్త, లేక, వైత్యశబ్దభవము. ప్రా. పేచ్చ. (78) పిచ్చు=చింతరిత్తు; ఇది 'బీజ' శబ్దభవము; (79) పుత్తడి: బంగారము; ప్రా. పుత్తల; ప్రా. పిత్తల, ద్రా. పిత్తళి = ఇత్తడి; ప్రా. వృత్తల; తెనుఁగు: పుత్తడి = బంగారము. (80) పెంట: సం. పిండ; ప్రా. పేండ; తెనుఁగు: పేఁడ. (81) పేరణి = అంగీ; ఇది యన్యదేశ్యము. (82) పొడము=పుట్టు; సం. స్ఫుట; ప్రా. ఫుట, ఫుట్టణ, ఫుడ, ఫుడణ, ఫుడా, ఫుడిఅ, ఫుడిఆ, ఫుడ్డ మొదలైనవి (83) పొన్ను=దృగ్గోచరమైనది; సం. స్ఫుటన; ప్రా. ఫుడణ (84) ప్రోవ: అనుకూలము, యుక్తము; సం. ప్రాప్త; ప్రా. పావ; (85) బండ = ఱాయి; సం. పాషాణ; ప్రా. పాహణ్ణ, పాఅణ్ణ; ద్రా. పాఅణ్ణ; తెనుఁగు: బండ. (86) బండారు: చూ. (87) బండ. (88) బటువు: చూ. సం. వర్తుల; (89) బార: రెండుబాహువులు చాచిన కొలత; సం. బాహా. (90) బెత్తు = వెచ్చు; సం. * భిద్; * భిత్త = భిన్న; (91) బొంత = పెద్ద. చూ. బొంతరఁటి; సం. వృద్ధ = పెరిగిన = ప్రా. వుడ్ఢ = తెనుఁగు: బొంత (92) బొక్క: శ. ర. "నోరుమించిన పోడియగు తినుబండము (వాఁడు అడుకులు రెండుబొక్కలుబొక్కి పోయినాఁడు." సం. భక్ష్; ప్రా. భుక్క; తెనుఁగు: బొక్క. (93) బొమ్మ = కనుబొమ; సం. పక్ష్మ; ప్రా. పమ్హ; పోమ్హ; (94) మంతు = ప్రసిద్ధి, చూ. మాట; కన్న, మాతు; హిం. బాత్; సం. వద్, వాద. (95) మట్టు = త్రొక్కు, మర్దించు; సం. మృద్; ప్రా. మడ్డ; (96) ముక్కు = చెడు; రూ. మ్రుక్కు, ముగ్గు, మ్రుగ్గు; వీనిలో 'మ్రుగ్గు' అనుపదము వైకృతముగాఁ జూపఁబడినది. (97) మూఁగ = దోమ; ప్రా. ముఇంగ = కీటవిశేషము, దోమ; (98) మూవ: రూ మువ్వ; ప్రా. ముఅ = సం. మోదయ్; సంతోషము నిచ్చునది. (99) మెలయు: సం. * మిల్; కలియుటకై కదలు; (100) మొల్లము = తఱచు; సాంద్రత; సం. ముహుర్ = ప్రా. ముఉల్ల; మోల్ల; (101) మోట = కపిలె; హిం. మోఁట్; (102) రేక: ప్రా. రేహా. ఆ = విడిపత్రము; (103) వంజే: గొడుగుకామను వంచునట్టిది; ప్రా. వంజ = సం. ఉన్నమయ్; (104) వట్రము = వక్రాకుతిత్తి; గుండ్రముగా నుండుటచే నిట్టిసంచికీపేరు వచ్చినది; సం. వర్తుల; ప్రా. వట్టల; (105) వడి = వేగము; ఇది కన్న. ఒడు = పరుగెత్తు, ధాతువునకు సంబంధించినది. పదాది 'ఒ'కారమునకు వకారోచ్చారణము సుప్రసిద్ధము. (106) వడువు= విధము; సం. * వృత్; వృత్త = ప్రా. వట్ట, * వడ్డ = మార్గము, విధము; (107) వాఁక = వంక; సం. వక్ర; ప్రా. వంక; (108) వాఱు = ఆకులు మొదలగువానిని చీల్చు; సం. భ్రశ్; వ్రశ్చ్; (109) విరాళము = పన్ను; ప్రా. వీరాల = వీరులకు సంబంధించినది; వీరుల కిచ్చుధనము; (110) వీణియ:

కస్తూరియుండు సంచి; సం. వీటికా; ప్రా. వీడిఆ, వీణిఆ; (111) వెలి: సం. బహిస్; (112) వెలుతురు=కాంతి; సం. విలాసిత; (113) వెల్లి: ప్రవాహము; సం. వివాహిత; ప్రా. * విఆఏల్ల; (114) సంగడము; జెట్టులు సాధనచేయు ఇనుపగుండు; హిం. సాంగ్ డా; (115) సంపు = చంపు; చూ. సం. శవ; (116) సీదరము; సీద్రము = దారిద్ర్యము; సం. ఛిద్రమ్; (117) సుంకు: సం. శుల్క; ప్రా. సం. శుష్క. ప్రా. సుక్ఖ, సుంఖ; (118) సేకరించు: సం. శేఖరించు; అర్థవిశేషము గలిగినది.

ధ్వన్యనుకరణ శబ్దములు.

ఇంక మిగిలిన శబ్దములను గూర్చి విచారింతము. వానిలో ననేకములు ధ్వన్యనుకరణశబ్దములు. ఇవి యేభాషయం దయినను నుండవచ్చును. ఆయా ధ్వను లాయాభాషలను మాట్లాడువారు తమ శ్రవణేంద్రియమునకు గోచరించినట్లు గ్రహించుచుందురు. కొంచె మెక్కువ తక్కువగ ధ్వని సర్వ మానవులకును నొక్కతీరుగనే గోచరించును. అవి ధ్వన్యనుకరణములుగ నున్నంతకాలమును వానితో మనకుఁ బనిలేదు. కాని, వానికి విశేషార్థములు గలిగి యందుండి యితరశబ్దములు బయలువెడలి వస్తువులకును భావములకును గుఱుతులుగ నేర్పడినప్పు డవి దేశ్యము లగుచున్నవి. కేవల మనుధాతువుతో మాత్రము ప్రయోగింపఁదగిన పదములు తెనుఁగున ననేకములున్నవి. శబ్దరత్నాకరమునున్న యట్టి ధ్వన్యనుకరణశబ్దము లీక్రింది వర్గములుగ నేర్పఱుపఁ బడుచున్నవి.

i. ఆశ్చర్య, సంతాప, ఆహ్వానాద్యర్థకములు:

ఊఁ, ఓ, కో, ఒకో, ఒక్కో, గా, గో, దుఱ్ఱుచ్చి, డీ; ధే; బాపు, ఓయి, క్రేయో; ఆహోరె, ఉచ్చిచ్చిరె, ఓహోరే, చాఁగురె, పురె, పురే, బళారె, బళిరె, బళీరె, మాయురె, బళిర, బళిరయ్య, ఇసిరో, ఇస్సిరో; ఓచెల, ఓచెల్ల, ఒచ్చెల, ఏఁజెల్ల, బలా, బలే; ఇసీ, ఇస్సీ; అహాహా, ఆహా, అహా, ఇహిహీ, ఈహీ, హిహీ, హూ, ఉహూహూ, ఒహో, హో, ఓహో, ఉహ్హూ, కోహో, బళా, బళి, బళీ.

ii. కేవల ధ్వన్యనుకరణములు:

కొక్కరొకో, క్రంగు, చంగు, బగ్గు, చుచ్చు, తూ, గుప్పు, తుప్పు, గుబ్బు, దుమా, బే, అంబే, చుంయి, గుంయి, ఆవురు, ఉసూరు, జివ్వురు, ఉస్సురు, గూండ్రు, గోండ్రు, కాండ్రు, గుబ్బురు, గొబ్బు, నెటుకురు, బోరు, గింగురు, ఉఱ్ఱు, కిఱ్ఱు, గిఱ్ఱు, గుఱ్ఱు, చుఱ్ఱు, బుఱ్ఱు, జిఱి, జిఱ్ఱ, జిఱ్ఱు, గెల్లు, గొల్లు, చిల్లు, జిల్లు, బల్లు, బ్రిల్లు, కావు, కోవు, క్రేవు, చివ్వు, జివ్వు, బుస,

ఉస్సు, దిస్సు, బిస్సు, బుస్సు, జరీ, జరీలు, బిరీ, జల్లు, జుఱ్ఱు, జుం, జివ్వు, ఝువ్వు, జోరు, జోఱు, జౌజవ్వు, ఛేవు, డమ్, రింగు, ఱింగు, ఱిక్కు, ఱిప్పు, ఱివ్వు, సఱ్ఱు, సువ్వి, హోరు, గిలుకు, బుగులు, గ్రుద్, గ్రుమ్, గ్రుక్కు, చట్, చయ్, జడ్, జల్, డిగ్.

iii. మధ్యవర్ణము గురువయిన ధ్వన్యనుకరణములు:

ఉచుక్కు, కచిక్కు, కటుక్కు, కతుక్కు, కఱుక్కు, కలుక్కు, గతుక్కు, గుబక్కు, తళుక్కు, తుటుక్కు, తటుక్కు, తుపుక్కు, దుబుక్కు, దుముక్కు, నఱుక్కు, పటుక్కు, పుటుక్కు, పొటుక్కు, బుటుక్కు, లటుక్కు, గిఱుక్కు, గుటుక్కు, గుడుక్కు, గుబుక్కు, చిటుక్కు, చిపుక్కు, చుఱుక్కు, జుఱుక్కు, బొళుక్కు.

కఱిల్లు, తటాలు, దుమాలు, పకీలు, పెఱిల్లు, గుబుల్లు, బగీలు, గబీలు, గుబాలు, గుబేలు, గుభీలు, చిటాలు, చివాలు, చటాలు, చటీలు, గణిల్లు.

iv. ఆమ్రేడిత ధ్వన్యనుకరణములు: ఆమ్రేడితమున మార్పునొందనివి:

కికకిక, కికాకిక, చికిచికి, తకతక, తుకతుక, తెకతెక, తొకతొక, నకనక, పకపక, పకాపక, పులుకుపులుకు, బొళుకుబొళుకు, చకచక, లుకలుక, వకవక, వికవిక, వికావిక.

బగబగ, బుగబుగ, దగదగ, దిగదిగ, నిగనిగ, పచ్చపచ, చిచ్చి, చిచ్చీ, గుజగుజ, కిచకిచ, కీచుకీచు, గిజగిజ, గుజగుజ, కటకట, తటతట, తొటతొట, పటపట, పుటపుట, పెటపెట, పొటపొట, మటమట, మిటమిట, దొడదొడ, బడబడ, బుడబుడ, బొడబొడ.

గుడిగుడి, ముడిముడి, నమనమ, కిటకిట, గడగడ, గణగణ, గిటగిట, గుటగుట, గుడుగుడు, గొటగొట, గొణగొణ, చిటచిట, చొటచొట, చొడచొడ, జొటజొట, లొటలొట, లొడలొడ, వడవడ, వెడవెడ, సొటసొట.

పుతపుత, కనకన, కుతకుత, గనగన, గుదగుద, గునగున, గొదగొద, నదనద, కితకిత, పిదపిద.

తపతప, దొప్పదొప్ప, దబదబ, దుమదుమ, దిందిం, దిమిదిమి, గమగమ, గుబగుబ, గబగబ, గుమగుమ, చిమచిమ, డబడబ, రెపరెప.

కరకర, దిరదిర, దిర్దిర, దురదుర, పురపుర, హోరాహోరి, గరగర, గిరగిర, గురగుర, గొరగొర, చెరచెర, చెచ్చెర, చరచర, విరవిర, సరసర.

కఱకఱ, తఱతఱ, పఱపఱ, బఱబఱ, బిఱుబిఱ్ఱు, కిఱకిఱ, కుఱకుఱ, కొఱకొఱ, గఱగఱ, గుఱగుఱ, గుఱుగుఱ్ఱు, చుఱముఱ, చొఱచొఱ, వెఱవెఱ, సుఱసుఱ, చిఱచిఱ, చిఱ్ఱచిఱ్ఱ.

కలకల, దులదుల, పలపల, పల్పల, పిలపిల, పొలపొల, మలమల, గిలిగిలి, బుగులుబుగులు, కవకవ, కిలకిల, కిసకిస, కొలకొల, గలగల, గులగుల, గొలగొల, గోలుగోలు, చిలచిల, చిల్లుచిల్లు, చివచివ, చలచల, జలజల, జవజవ, దులదుల, రవరవ, ఱవఱవ, లవలవ, లివలివ, వలవల, విలవిల, వెలవెల, సలసల.

పసపస, బుసబుస, బొసబొస, ముసముస, తహతహ, తళతళ, పళపళ, వెళవెళ, నెళినెళి, గుసగుస, విసవిస, గళగళ.

v. ఆమ్రేడితధ్వన్యనుకరణములు: ఆమ్రేడితమునందు రూపము మాఱినవి:—

చికమక, తికమక, ఖంగుకింగు, గ్రుక్కుమిక్కు, చిటుకుపొటుకు, ఠంగుఠింగు, గజిబిజి.

కటపెట, గాసటబీసట, తటమట. తటవట, గడబడ, గడిబిడి, చిటపొట, చిటపట, హుటాహుటి.

దడబడ, చిదగొద, సదమద, డబ్బుదుబ్బు, ఉసురసురు, ఉస్సురస్సురు, గిరిగిట, ఉల్లల, జులిబిలి, గలిబిలి, కసమస, కసిమసి, కిసమస, గసిబిసి, కళపెళ, హళాహళి.

ఇట్లు శబ్దరత్నాకమున కెక్కినవి మాత్రము 374 ధ్వన్యనుకరణ శబ్దములు తెనుఁగున నున్నవి.

చెట్లు, తీఁగలు, ధాన్యములు, మొదలయినవి.

వృక్షజాతులు పెరుగుట కవకాశముగల యీదేశమునం దెన్నియో రీతుల చెట్లు, తీఁగలు, ధాన్యములు, తుప్పలు, తృణములు, ఓషధులు మొదలగువానిపేళ్లు తెనుఁగున నుండుట యాశ్చర్యముగాదు. శబ్దరత్నాకరమున నిట్టి పేళ్లించుమించు నాలుగునూర్లు చేర్పఁబడినవి. ఈపేళ్లు నాఁటికినేఁటికి నొక్కతీరున చిన్నమార్పులతో నిలిచియున్నవి. కాని, వీనిలోఁగొన్నిటిపేళ్లు మాఱినవో, యాయాజాతులు నశించినవో, లేదో, యవి యాయామండలములందు మాత్ర మింకను మిగిలియున్నవో తెలియరాదు. అట్టి కొన్ని పేళ్లు నాకుఁ దెలియనివి కొన్నిటి నిం దుదాహరించుచున్నాను.

చెట్లు: ఆవడ, ఇసుకమ్రాను, ఉట్లబొద్ది, ఉలిమ్రాను, ఊటబుడ్డి చెక్క, ఎనుపమోఁకాలు, ఎఱచిపిడుక, కింపురుమ్మ. కారుజేనము, కుమ్మరపోలికచెట్టు, నులితడ, నెరవంజి, పానారము మొదలయినవి.

కూరాకులు: ఇసుకదాసరి, తరిగొట్టి, మొదలయినవి.

ఓషధులు: ఊకవబొడ్డు మొదలయినవి.

పొదలు, చిన్నచెట్లు: ఒడిదామర, ఒలిదామర, చలిదిమూట.

తృణములు: కుమ్మరపోనిక, కోయిలుకసవు, నాలికచేఱు.

ధాన్యములు: ఇప్పపూరాజనములు, ఊటకల్లు, ఏనుఁగుకొమ్ములు, ఒడివిరిబాయిలు, కారడుగులు, గోళ్లగొండి, చేమపూరాజనములు, తిరువరంగములు, నక్కతోఁకబియ్యము, నాగకేసరులు, పునుఁగురాజనాలు, లత్తుకబొత్తులు, వన్నెపూలు, సన్నమండిగెలు మొదలయినవి.

తీఁగలు: ఇసకబేలు, దూయుతీఁగ.

వేళ్లు: గావురోడి, నక్కనరము మొదలయినవి.

పురుగులు, పాములు మొదలయినవి.

మనదేశమున పురుగులు, పాములు మొదలగునవియు ననేకజాతులవి గలవు. వీనికిఁ బూర్వకాలమున పేళ్లు వేఱెయుండెనో యేమో తెలియదు. ఈక్రిందిపేళ్లు కల్పితములేమో :

చెవిచొరుపాము, పాదొట్టు పురుగు, నైజాతితొండ, సన్నపిల్లి మొదలయినవి.

జలజంతువులును బక్షులును నీదేశమున ననేకములు గలవు. కాని, వీనిపేళ్లు గ్రంథములలో నెన్నోయెక్కలేదు. పూర్వకాల మందలి యాయాజాతుల జలజంతువులును బక్షులును నేఁ డాపేళ్లతోడనే వ్యవహరింపఁ బడుచున్నవో యేమో తెలియదు.

జంతువులు.

జంతువుల జాతులును నీదేశమున నెన్నియో యుండుట కవకాశము గలదు. కాని, వానిపేళ్లునాఁటికి నేఁటికి నొక్కతీరుననే యున్నవో లేవో చెప్ప వీలులేదు. 11, 12, 13 శతాబ్దపు శాసనములలో 'ఎడ్లు' శబ్దము పశుసామాన్యముగ వాడఁబడినది. 'ఇనుపయెడ్లు' అనుపదమందు కానవచ్చుచున్నది. దీనికి 'ఎనుములు, గేఁదెలు' అనునర్థముఁ జెప్పవలెనేమో. ప్రబంధకర్తలు కొన్నిపేళ్ల కల్పించినట్లు కూడఁగానవచ్చుచున్నది.

ఆఁబసి, ఆలతేఁడు, కన్నెలేడి, కొరనాసిగండు, జల్లిమొకము, పొడలమొకము, ముడిగిబ్బ.

'ఉమపకుక్క' లిప్పు డున్నవో లేదో తెలియదు.

నాగరికత.

తెనుఁగువారి నాగరికత మాఱినకొలఁదిఁ బూర్వకాలపు క్రీడలు, మల్లబంధములు, అలంకారములు, వస్త్రములు, భోజనములు, నింక నెన్నియోవిషయములకు సంబంధించిన పేళ్లు భాషనుండి లోపించినవి. వీనిలోఁ గొన్నినూఱు మూల లందు నిలిచియున్నవేమో చెప్పవీలులేదు.

బాలక్రీడలు.

ఈ క్రిందిబాల బాలికల క్రీడలు కేవలగ్రంథస్థములుగ నున్నవి. వాని స్వరూపము గూడ తెలియరాకున్నది.

ఆలంకిగుడి, ఈనెగాజులు, ఉడ్డపల్లంచి, ఉప్పుగుండము, ఉవ్వలపోటి, ఏలపాటలు, ఓటిల్లిచిందఱ, కుందికాళ్లు, గంజనగాలు, గట్టినబోది, గుంజనునుగు, గుంటచాళ్లు, గూవనాలు, గోడిపట్టెలు, చిందుపరువు, చిక్కనాబిల్లలు, చిమ్ముబిల్లలు, చిఱుతనగోడు, చిఱుతనబిల్లలు, చిట్టిపట్టె, జాబిళ్లు, తన్నుబిల్ల, తూరనతుక్కము, తూరనఁగోలలు, తూరనతుఁకములు, దూఱుదుంకెన, పిల్లగిఱులు, పిల్లదీపు, బొట్టనఁగోలలు, సిరిసింగణావత్తి మొదలయినవి.

అలంకారములు.

పూర్వకాలమున స్త్రీ పురుషులు ధరించుచుండిన యలంకారము లెన్నియో (ఇంచుమించన్నియు ననవచ్చును) వానిపేళ్లు, స్వరూపములతోఁ గూడ మాఱిపోయినవి.

కనుపులగుండ్లు, కుండపోగులు, కోలాటకమ్ములు, గిఱుగాజులు, గొడసరము, చిన్నిపూఱేకులు, చిలుకతాళి, జిలిబిలిజల్లి, జల్లిపెండెము, తరగతిగుండ్లు, తిరుకాపు, దండచేరు, దోఁటిముక్కర, నానుక్రోవి, పంజులకమ్ములు, పల్లేరుఁబూవులు. పాలపూసలు, బబ్బిలికాయలు. ముంగమురము, మెడనూలు, రావిరేక, విచ్చుటాకు, సూలచేకట్లు మున్నగునవి.

ఈ క్రింది విప్పుడిప్పుడే వాడుకనుండి తొలఁగిపోవుచున్నవి:— చెంపసరులు, నాగపడగలదండ, నాగపడగలు, పాపటచేఱులు, పాపటబిందీలు, కొప్పుగొలుసులు, పాపటబొట్టు, పుఱుకబావిలీలు మొదలయినవి.

నష్టశబ్దములు

కవులు కల్పించిన శబ్దములుగాక తక్కిన తెనుఁగు దేశ్యశబ్దజాలమున తెనుఁగువారి వ్యవహారమునుండి లోపించిన యనేకపదములు నిఘంటువులలో మాత్రము నిలిచియున్నవి. ఆయా వస్తువులు లోపించుటవలన నాపదములును లోపించినవి; కొన్నిటికర్థభేదము కలిగినది; కొన్ని వికారములఁ బొంది తమ రూపమును మార్చుకొన్నవి. నిఘంటువులలో నిలిచిన నష్టపదములలోఁ గొన్ని నేఁడు తెనుఁగుదేశమున నేప్రాంతమునందయిన వాడుకలో నున్నవేమో తెలియదు. గ్రంథములలోని తక్కిన కొన్నిపదములు గ్రాంథిక సంప్రదాయానుసారముగఁ గవులువాడినవి కొన్నియు, మాండలిక వ్యవహారమున మాత్రముండునవి కొన్నియునై యుండును. మాండలిక వ్యవహారమున నాయాపదములు గొన్ని నేఁడును నేమూలనో, యే చిన్న సంఘములోనో, నిలిచియుండుట యసంభవముకాదు. విశాలాంధ్ర ప్రపంచమున వెదకినచో నెక్కడనయిన వీనిలోఁ గొన్నియైనను నిలిచియుండవచ్చును. చేమకూర వెంకట కవి తన విజయవిలాసములో "కంగుల్ దీర్చిన పైఁడిబోణి అవిక" అని 'కంగు' పదమును బ్రయోగింపఁగా దాని కప్రయుక్తత్వ దోషము పట్టినదని యెవరో యాక్షేపించిరఁట. దానిపై నాతఁడు దాని ప్రయుక్తత్వమును సాధించుటకు దేశమునఁదిరుగుచు నొకగొల్లకుటుంబము పంచఁజేరెనఁట. అచట అత్త కోడలిని "బిడ్డకు కంగోస్తివా?" అని యడుగఁగా విని వేంకటకవి పరమానంద భరితుఁడై 'కంగు' అనఁగా నేమని ప్రశ్నించెనఁట. దానికి "ఉగ్గు" అని యా యత్త అర్థము చెప్పెనఁట, ఆ యర్థము నాకవి తనపద్యమున కనుసంధించి "ఉగ్గుల్ దీర్చిన పైఁడిబోణిఅవిక" అనఁగా ముమతలు పడకుండ నున్నఅవిక యని యర్థమును సమర్థించెనఁట. "బిడ్డలకుపోయు ఉగ్గు" అనునర్థముగల 'కంగు' పదమును 'ముడుత' అనునర్థమున సమర్థించుట సరికాకపోయినను, నాయా పదము లెక్కడనో వాడుకయందుండునను టకీకథ నిదర్శనముగా నున్నది. ఆంధ్రదేశమందంతటను జనపదవ్యవహారమున నాకు శ్రుతిగోచరముకాక, నిఘంటువులందును బూర్వకాలపు గ్రంథములందును మాత్రము గానవచ్చుచున్న కొన్నిశబ్దములను వేర్వేఱువర్గములుగ నిక్రింద పొందుపఱుచుచున్నాను.

ధాతువులు

అంచు = ఆజ్ఞాపించు; అంజు = భయపడు; అగలు(చు) = పగులు(చు); 'అగు' ధాతువు వాడుకలోలేదు, 'అవు' నకే యెక్కువ ప్రచారము. అగు ధాతువులోని 'గు' వర్ణము 'వు'గ మాఱి, అవును, అవుర మొదలగు రూపములను, 'యు'గ మాఱి 'అయి, అయిన, అయితిని (-మి, -వి, -రి),

అయ్యెను, అయిరి, అయినది (-వి)' అను రూపములును, అవర్ణముదీర్ఘమయి 'ఆయెను, ఆయెలే' మొదలగు రూపములును, అవర్ణములోపించి 'గు' వర్ణమునకు 'కా' ఆదేశమయి 'కాక, కాని, కావించు' మొదలగు రూపములును కలిగినవి. 'అగుదెంచు, అగుర, అగుఁగదే, అగుఁబొమ్ము' మొదలగు రూపములు వ్యవహారమునుండి లోపించినవి.—అడరు, అడరుదెంచు = అతిశయించు; అడరుచు, అడరించు = అతిశయింపఁజేయు; అత్తు = కలుగు (ఇది 'కూడు' అనునర్థమున వ్యవహారమున నున్నది); అరయు = రక్షించు, చూచు; అరుగు=పోవు; అరు (గు) దెంచు = అభిముఖముగ వచ్చు; అఱు = తీఱించు; అఱుపు = దక్కించు; అఱుము = ఆక్రమించు, ప్రతీక్షించు; అలఁగు = వెనుదీయు, సంకోచించు, శోకించు, శ్రమపడఁజేయు; అలఁదురు = దుఃఖించు, అలరు = సంతోషించు, అలరుచు = సంతోషింపఁజేయు, అలుకు = భయపడు, అవియు = చెడు, ఇంచు = ఇంపగు, కోరు; ఇడు = ఇచ్చు (ఈ ధాతువు పామరజనవ్యవహారమున 'ఉంచు' అనునర్థమునున్నది, 'ఆడనిడు' = అక్కడ ఉంచు), ఇ (ఈ) లుగు = చచ్చు, ఈఁకు = ఇంకు, ఈఁగు = చొచ్చు, ప్రవేశించు, తొలఁగించు, ఈగు = ఇగ్గు (ఈగు = ఓడు అనునర్థమున వ్యవహారమునఁగలదు. అది 'వీఁగు' ధాతువునకు వికారము. వీఁగుధాతువు గ్రామ్యమని యుత్తమవర్ణముల వా రనుకొందురు. వాఁడు వీఁగిపోయినాఁడు), ఈడు = చాఁగు, జాఱు, పిదుకు (ఈడు ధాతువునకుఁ బ్రేరణరూపముగు 'ఈడ్చు' వాడుకయందున్నది), ఉంకు = ఎగుకు, ఉడుగు = విరమించు (ఇది 'ఉంకి ఉడిగి' అను మాటయందు నిలిచినది), ఉడుపు = ఉడిగించు, ఉదరు = అదరు, చలించు, ఉమియు = ఉమ్ము (రాయలసీమలో నీధాతువు 'మూయు' గా మాఱినది, అక్కడ మూయకు (= ఉమ్మకు), ఇక్కడ మూసినాఁడు = ఉమ్మినాఁడు; రైలుబండ్లలో 'క్రింద మూయకూడదు' అని వ్రాసియున్నారు); ఉరియు = మండు (వ్యవహారమున 'పుండు ఉరుస్తున్నాది' అందురు); ఉరుపు = పరిహరించు, ఉఱు = కూడు, తగు, ఉలియు = ధ్వనించు; ఊఁకు, ఊఁకించు = ఉంకించు, ఉత్సహించు; ఊను = పూను, ఎగచు = పైకిత్రోయు, ఎగ (వ)యు = పైకెగురు, ఎగు (వు)చు, ఏఁచు = తఱుము, ఎడయు = విడివడు, ఎడపు = విడివడఁజేయు, ఎడరు = భగ్నమగు, ఎడలు = విడుచు, ఎనయు = పొందు, ఎనియు = కలిసికొను, ఎయిదు = వెంబడించు, అనుగమించు; ఎరఁగు = సాష్టాంగపడు, ఎరియు = మండు, ఎఱఁగు = దిగు, ఎలయు = చేరు, ప్రవేశించు, కలుగు, పొందు; ఎలరు = ఉత్సహించు, ఎలరుచు = ఉత్సహింపఁజేయు, ఎసగు = వృద్ధియగు, ఎసరు = మీఱు, ఏఁగు = పోవు, ఏఁగుదెంచు = అభిముఖముగవచ్చు, ఏచు = అతిశయించు, ఏదు = నశించు,

ఒందు = పొందు, ఒట్టు = కలుగు, ఉంచు, రగుల్చు, ఒడుచు = ఓడించు (వ్యవహారమున ఒడుచుకొను = అకస్మాత్తుగ బలవంతముగ లాగికొనిపోవు, అను నర్థమున నున్నది), ఒరుసు = కలయు, ఒఱలు, ఱోలు = విలపించు, ఒలయు = వ్యాపించు, ప్రవేశించు, కలుగు, కలయు, చేరు, చుట్టుకొను, ఒలియు = పెచ్చుఊడు, తోలురేఁగు, ఒసగు = ఇచ్చు (ఈ ధాతువు 'ఒసగులు' = కట్నములు, అనఁగా వధూవరుల కివ్వఁబడిన వస్తువులు అను నర్థమున వ్యవహారమందు గలదు), ఓము = కాచు, రక్షించు, కదురు = అతిశయించు, కనలు, కనారిలు = కోపగించు, కవుయు = కవియు, కముచు = గ్రహించు, మ్రింగు; కసరు = చలించు, కసుగు = నలఁగు, నలఁచు; పులుము, బాధించు; కట్టు = సమీపించు, కివ్వు = చచ్చు, కెడపు = పడఁజేయు, త్రోయు, చంపు; కెడయు = చచ్చు, కొంచించు = సంకోచించు, కొందు = నజ్జుగనఱుకు, కొదరు = అతిశయించు, చెదరు, రేఁగు; కొఱలు = ఉండు, ప్రకాశించు, పొందు; కొలుపు = ప్రేరేపించు (పురికొలుపు మొదలగు శబ్దపల్లవ ధాతువులందిది సహాయక్రియగా వ్యవహారమునఁగలదు), కొసరు = విజృంభించు, క్రాలు = కదలు, ప్రకాశించు; క్రోయు = విషమముగాచాఁచు, క్రోలు = ఆస్వాదించు, త్రాగు; గీలు = స్రవించు, గెనయు = పుష్టియగు, గెబ్బు = గ్రహించు, చూతు = ధరించు, చిదియు = నలఁగు, చెలయు = విజృంభించు, జౌరు = కొట్టు, డిందు = అడఁగు, డొంకు = ఇంకు, ఎండు; తక్కు = తప్పు, విడుచు (ఈ ధాతువు 'తక్కువ, తక్కిన' అను రూపములందు నిలిచియున్నది), తనుకు = కలుగు, జ్వలించు, ప్రకాశించు, తపించు; తలఁకు, తలఁకించు = చలించు; తలఁగు = తొలఁగు, తలరు = చలించు, చింతించు, కలఁగు, సంభ్రమించు, ఒప్పు; తలిరుచు = చిగుర్చు, తాలుచు = తిరికలుచేయు, దారములోనగు వానిని పేను; తిగి (వి) యు = తీయు, ఆకర్షించు; తిగు(వు)చు = తీయు, ఆకర్షించు; తిలకించు = ప్రకాశించు, ప్రసన్నతనొందు, చూచు; తివురు = కోరు, కుతూహలపడు, త్వరపడు, యత్నించు, మ్రాఁగు, కోపపడు; తెండు, తెనమఱు, తేఁడు = శయనించు, తెలుచు = మ్రొక్కు, తేయు = అఱుగు, తొడయు = తుడుచు, కడుగు, తొడరు = కలుగు, యత్నించు, సక్తముగు, తొట్రుపడు, అనుసరించు, ఎదిరించు, తొడికిలు = ఒడియు, తొడుకు = పట్టు, ఒడియు, గ్రహించు; తొరఁగు = స్రవించు, ప్రవహించు, పడు, వ్రాలు; తొరలు = కలుగు, తొఱఁగు = విడుచు, దనియు = కూడు, దొరయు = అంటు, సమానమగు, కలుగు, పోలు; దొఱయు = పొందు, దోరు = చచ్చు, నంకు = నేలను కోరాడు, నడఁకు = కంపించు, ననయు = పూచు, నాఁచు = అపహరించు,

నినుచు, నినుపు = నించు (-ంపు), నీఁగు = నివర్తించు, నుడుగు, నోడుగు; నులుగు = చెప్పు, నుసుఁగు = తిరస్కరించు, నుసుము = ఆకర్షించు; నెగ(వ)డు = అధికమగు, వర్ధిల్లు; నెగ(వ)యు = ఎగయు, నెమకు = వెదకు, నెరయు = నిండు, వ్యాపించు; నెఱ(ర)వు = నించు, నెఱయు = నిండు, నోగులు = ఎడలు, వికలమగు, నోగులుచు = ఎడలుచు, వికలముచేయు, నోడుచు = తప్పులుపట్టు, నోయు = నోచ్చు, నౌ = నవ్వు, పంబు; పమ్ము = అతిశయించు, పడచు; పడియు = పొందు, పద(దు)రు = త్వరపడు, పనవు; వై. = ప్రలాపించు, పనుకు = ఆగ్రహించు, పంగు. వై. = ప్రయుక్తమగు, ప్రవర్తిల్లు, ప్రసరించు, సిద్ధమగు, ప్రయాణమగు, ప్రవహించు, విహరించు; పరియు = తప్పు, చెడు, విఱుగు, పఱగు. వై. = ప్రసరించు, పఱుచు = పడఁజేయు (వ్యవహారమున నిది సహాయకక్రియఁగా మాత్రమున్నది, భంగపఱుచు మొద.) పసఁగు, పాచు=తొలఁగించు, పొరిఁటు=నీళ్లిగురునట్లు కూరాకును వండు, ప్రబ్బు=వ్యాపించు, పొ(పో)కారు=నాశమగు, పొకాలు=వెడలు, పోవు; పొగులు=పరితపించు, కుములు; పొదలు=పెరుగు, వర్ధిల్లు, పొసరు=ఒనరు, కలుగు; పొనలు = మండు, పొర(ఱ)యు = కలుగు, పొందు, పొలయు=ఒప్పు, పొలియు = చచ్చు, పొలుచు = ప్రత్యక్షమగు, కనఁబడు; బడియు = దిగఁదుడుచు, బలయు = పరివేష్టించు, బెరయు = కలుగు, చేరు, వ్యాపించు (ఇది యిప్పుడు 'వెరసి' = మొత్తము అను నర్థమున వ్యవహారమున నున్నది); బెలయు = వ్యాపించు, మడియు = చచ్చు, మసఁగు = విజృంభించు, మాడు = మెలయు, మార్చు = వర్ధించు, ముఱాళించు = దిగఁదుడుచు, మూరు = అతిశయించు, మ్రంగు = క్రుంగు, వ్రాలు, క్రుందు = చచ్చు, నోచ్చు, మ్రాలు= సోలు, మొనరు = ఒప్పు, మ్రేఁగు (-వు) = ప్రేఁయు, రుత్తు = కొట్టు, రేయు = విజృంభించు, ఱేయు = అతిశయించు, లసుకు = నాశముచేయు, లాఁచు = కవియు, లాయు = ఉద్రేకించు, వందురు = క్లేశపడు, వఱలు = ప్రకాశించు, వాఁచు = ఊఁదు, వాయించు, వాను = కుండలుచేయు, విజ్జు = వ్యాపించు, వీఁగు = ఉత్సహించు, వెమ్ము = తప్తమగు, వెంఁజు = జొరు కొను, వెలలు = వెడలు, సడపు = అపహరించు, సరుగు = పెరుగు, వర్ధిల్లు, సొగటు = వాడు మొదలయినవి.

శబ్దపల్లవధాతువులు.

అంకించు = ఉల్లసిల్లు, ఆడించు, త్రిప్పు, అంగవించు = ఉత్సహించు, అతిక్రమించు, అందంబు గూడుకొను = కలసికొను, అక్కిలిపడు = కలఁత పడు, అగ్గపడు = అగపడు, ఎదుటపడు; అచ్చలించు = ఆగ్రహించు, అడలు కొను = అడలు, శోకించు, అరవాయిగొను = అధైర్యపడు, సంకోచించు,

అరిగొను = అడ్డపడు, అరిపడు = అఱుక్రమ్ము = కవియు, అల్త్రాడు = చేరువ చుట్టి చుట్టి తిరుగు (ఇపుడిది 'అల్లాడు' అనురూపమున నున్నది); అవఘళించు = ప్రవర్తిల్లు, వ్యాపించు; అసలారు = అతిశయిల్లు, ఆగుబ్బతిలు = అతిశయించు, ఆగుబ్బగొను = అతిశయించు, ఆడటిపోవు = తనియు, ఆలిగొను = అపహసించు, ఇగురొత్తు = చిగిరించు, అనురక్తమగు, ఇమ్ముకొను = వసించు, ఇరులుకొను = చీకటిపడు, ఇఱుముకొను = మఱుఁగుపడు, ఇసిఱింతలువాఱు = చలించు. ఈకొను = అంగీకరించు, ఈటువోవు = వ్యర్థమగు, శూన్యమగు, ఈడఁబోవు = వెనుదీయు, అపక్రమించు; ఈడాడు = మార్కొను, ఉక్కడఁగు, ఉక్కఱు, ఉక్కుమడఁగు = బలహీనమగు, ఉక్కుగుడుచు = ఊపిరి త్రిప్పలేక బాధపడు, తకమకలాడు, ఉత్తలపడు = త్వరపడు, ఉత్తలపెట్టు = త్వరపెట్టు, ఉడ్డాడు = కలఁగు, ఉదరిపడు = అదరిపడు, ఉదియగొను = యత్నించు, ఉదరిగొను = వడఁకు, తపించు, ఉదిలకొను = పరితపించు, ఉప్పతించు = ఓర్వలేకతిట్టు, ఉప్పరించు = మల్లయుద్ధముచేయు, ఉమ్మలించు, ఉమ్మలికించు = తపించు, శోకించు, ఉర(వ)డించు = వేగిరపడు, ఉరలు, ఉరలఁబడు = దొర్లు, ఉరలఁబాఱు = చలించు, ఉరలుకొను = వీడు, ఉరువడు = నెఱవేరు, ఉలవరించు = తడిచేత నేలయుబుకు, ఉలివాఱు = చలించు, ఊఁకువగు = ఉంకించు, పొందుపడు; ఊపనిఁబాడు = తొలఁగు, పాఱు; ఊరార్చు = ఓదార్చు, ఊర్పోవు = ఊపిరివెడలు, ఊలమాలగుడుచు = తహతహపడు, ఊసరిల్లు = చిక్కు, కృశించు; ఎకద్రొట్టు = అతిశయించు, ఎక్కాడు = పురికొలుపు, ఎగ్గించు = అనాదరించు, ఎచరించు; ఎచ్చరికించు = హెచ్చరించు, ఎచ్చిరిలు = వర్ధిల్లు, ఎడత్రెచ్చు = ఎడతెగు, ఎత్తుదెంచు = దండెత్తివచ్చు, ఎత్తుపెట్టు = పురికొలుపు, ఎత్తుపోవు = చెడు, ఎరగొను = పరవశమగు, ఎఱగొను = కోపించు, ఎలరారు = అతిశయించు, ఎలుఁగించు? = ఆర్చు; ఎసకొను = వర్ధిల్లు, ఎసరేఁగు = విజృంభించు, ఎసలారు = అతిశయించు, ఎసపెట్టు = పురికొలుపు, ఏతెంచు = ఎదురుగావచ్చు, ఏపటించు = దుఃఖ[illegible], ఏపారు = అతిశయించు, ఒ(అ)డగొలుగొను = అపహరించు, ఒప్పారు = ఒప్పు, ఒల్లగిల్లు = ఆదరింపఁబడనిదగు, ఒల్లఁబోవు=మూర్ఛిల్లు, ఓట(-టా)ఱు = నిస్సత్త్వమగు; ఓటిల్లు = సంకోచించు, ఓటుపడు (-వోవు) = ఓడు, ఓటుసేయు = భంగపఱుచు, ఓలగించు = కొలుచు, సేవించు, ఓలమాసగొను = మఱుఁగుపడు, ఓలాకుపడు = అలయు, ఓహటిల్లు = వెనుదీయు, కడలుకొను = అతిశయించు, కడలొత్తు = వ్యాపించు, కడిపోవు = చెడు, కదుకొను = అతిశయించు, కన్నడించు = ఉపేక్షించు, కప్పరపడు = సంభ్రమపడు, కసిమసఁగు=విజృంభించు, ఖండించు, చంపు, కికు (-క్కు) రించు, కికురుపెట్టు (-వైడుచు) = వంచించు, కినువడు =

కోపించు, కుతిలపడు = బాధపడు, -పెట్టు=బాధపెట్టు, కెరలుపొడుచు = వర్ధిల్లు, కై సేయు = అలంకరించు, పూజించు, కొందలించు=కలతఁపడు, కొంగోడువడు (-వోవు) = ఒడ్డగిల్లు, ఒఱగు, క్రేడి (-ణి) సేయు = పరిహసించు, క్రేతొట్టు= గట్టారయు, గండరించు = పుట్టు, గండాడు = రమించు, గిలుబుకొను = అపహరించు, గీటడఁగు = చచ్చు, గీటునఁబుచ్చు = అనాదరించు, గుఱుకొను = యత్నించు, గులకరించు = రమ్యమగు = గువ్వకరి (-కోలు) గొను = చుట్టుకొను, గెంటువడు = తప్పు, గొదకొను = అతిశయించు, గొనకొను = యత్నించు; గోరుపులాడు; గోర్పిళ్లాడు = ఎగురవేయు, పుట్టచెండ్లాడు; గ్రక్కతిల్లు = బెదరు, గ్రక్కదలు = మిక్కిలికదలు, చటులువడు=మొక్కవోవు, చిట్టాడు = సంచరించు, చిట్టలువొడుచు = సంభ్రమించు, చుఱువుచ్చు, చుట్టుకొను = కాల్చు, చెంగలించు = అతిశయించు, చెవిచ్చు = నమస్కరించు, చౌకళించు = నాలుగుకాళ్లు పైకెత్తి దాఁటు, జువ్వరించు = విజృంభించు, జవణించు = ప్రవర్తిల్లఁజేయు, కావించు, జవణిల్లు = ప్రవర్తిల్లు, ఒప్పు, డిందుపడు = అడఁగు, శమించు, సమాధానపడు, డొంకాణము సొచ్చు = అంతరాళముఁ జేరు, తక్కొను = పూనుకొను, తనివోవు (-సను) = తృప్తిపడు, తుఱఁగలించు, తుఱఁగలిగొను = ప్రకాశించు, అతిశయించు, తూలపోవు = చిన్నపోవు, తొఱఁగు = విడుచు, తొఱఁగు సొచ్చు (-వోవు) = తప్పించుకొనిపోవు, తోఁతెంచు = కనఁబడు, ఉదయించు, ప్రత్యక్షమగు, వచ్చు, దువాళించు = పరుగెత్తు, దెప్పరిల్లు = ఆపదపడు, దైవాఱు = అతిశయించు, దొందడించు = సందడిపడు, దొరఁకొను = యత్నించు, మొదలుకొను, దొరకువడు = చిక్కుకొను, దొరకొను = లభించు, ననుపువడు = పొందుచేయు, నింగివడు = అస్తమించు, నినుపారు = నిండు, నూలుకొను, నూల్కొను = ఒప్పుకొను, కుదురుకొను, చక్కఁబడు, పురికొను, నెక్కొను, నెలకొను = పాదుకొను, నెప్పరించు = మూదలించు, నెప్పుకొను = పాదుకొను, నెఱపడు = సిద్ధించు, నేటించు, నేటుకొను = దృఢపడు, నేటుసేయు = నిశ్చయపఱుచు, నేలకుఁ గోలకుఁదెచ్చు = క్రిందుమీఁదు చేయు, నెండుకొట్టు = మిణకరించు, పనివిను= ఆజ్ఞావశవర్తియగు, పనుగొను = గట్టిపడు, పరిగొను = బాఁపుతీరు, పరిభవించు = ప్రవర్తిల్లఁజేయు, నడపు, అతిక్రమించు, ధరించు; పరిఢవిల్లు (-ంచు)=ప్రవర్తిల్లు, నడచు, అతిశయిల్లు, పఱిగొను = అపహరించు, పఱివోవు = కొల్లవోవు, నశించు, పలాములుచేయు = పాడుచేయు, పసగరగొను = పీడించు, పిరువీఁకులాడు = వెనఁగులాడు, పిరువీఁకుసేయు = పీఁకులాడు, బాధించు, పిఱుఁదుకొను, పిఱుతివియు (-చు), పిఱుదీయు, పిఱువడు (-వెట్టు, -వోవు, -సను)= వెనుకకుపోవు, పిలుకుమారు (-లు) = చచ్చు, పిలుకుమార్చు (-ల్చు) = చంపు,

పిసాళించు = ప్రకాశించు, వ్యాపించు, పరిమళించు, పరిహాసముచేయు, దొంగయెత్తువేయు; పుల్లగిల్లు = భయపడు, పుల్లనడు = స్తంభించు, పుల్లసిల్లు = వివర్ణమగు, పూఱగించు, నై. = నెఱవేర్చు, పెట్రకొలికిక్కట్టు = పెడతెక్కలు విఱిచికట్టు, పెడఁబాయు = ఎడఁబాయు, పెలుకుఱు = విహ్వలించు, పొంపిరివోవు = అతిశయించు, వర్ధిల్లు, పుట్టు, సంతోషించు, విజృంభించు, ప్రసిద్ధికెక్కు, పొంపెసలాడు = ఒప్పగు, పొడవెట్టు = సూచించు పొనరారు = ఒప్పు, పొనుపడు = నిర్లేజమగు, పొరిగొను = చంపు, పొరిమారు (-లు)చు, పొరివుచ్చు=చంపు, పొరిమాలు; పొరివోవు = చచ్చు, పొఱుకుపోవు = గాసిపడు; పొటివుచ్చు = కలఁచు, పొటివోవు = కలఁగు, పొ(పో)కాడు = నాశమగు; పొ (పో) కారుచు = నాశముచేయు,పొ (పో) కాలు = పోవు, వెడలు; పొ (పో) కాలుచు = వెడలించు, పోకాడు = పోవు, నశించు; బగళంబుసేయు= తొలఁగించు, బడిద్రిప్పు = దిగఁగుడుచు, బీఱునడు (-వాఱు, - పోవు) = వ్యర్థమగు, బుడినడు = తొట్రుపడు, మనికితపడు = దుఃఖించు; మపగొను = సంభోగేచ్ఛగొను, మచ్చిరు = శోకించు; మదలకించు = మారొత్తు, ముదలించు = అడుగు, ముసళించు = తిరస్కరించు, మురికొను = ఖండించు, మురించు = త్రిప్పు, ముఱకటించు = త్రిప్పు, ముసించు = చెడు, మూదలించు = తాఱ్కాణించు, నిరూపించు; మూరిఁబోవు = అతిశయించు, మెయికొను, మేకొను = సమ్మతించు, కలుగు, అనుకూలించు, అంగీకరించు; మేండ్రించు = భేదించు; మేడముపొడుచు = యుద్ధముచేయు; మేడుప(-డ్ప)డు = అజ్ఞతఁబొందు; ర (రె) క్కొను = వర్ధిల్లు; రజ్జలాడు = పరుషోక్తులాడు రహించు = ఒప్పు, వర్ధిల్లు; రాకించు = మోదు; రోటుపోవు = ఈఁచపోవు; ఱెకుమడఁచు = అణఁగఁద్రొక్కు; లాఁతసేయు = ఉద్రేకించు, వంచాడించు = బెదరు, వలకట్టు = అనుకూలపఱుచు, వలచుట్టు, వలగొను = ప్రదక్షిణించు, వాక్రుచ్చు = చెప్పు, వాచఱచు = మొఱపెట్టు, వాచాడు = పరిదేవనముచేయు, విగుర్వించు = చక్కఁగా వికుర్చు, విచ్చోటుసేయు = భేదించు, విఱిపాయు = పాయవడు, వీటఁబోవు = వ్యర్థమగు, వీడుఁబడాడు = మాఱుపాటునొందు, వీసరవోవు (-పడు) = కొఱంతపడు, వెలితిపడు; వెగడువడు = తల్లడిల్లు, సడించు = దంచు, సదమదమగు = నలఁగు, సమకొను = లభించు, సళించు = దుఃఖించు, సెగ్గించు = రోఁతపడు మొదలయినవి.

మహద్వాచక పదములు

అంకకాఁడు = చలముపట్టువాఁడు, అంగజాల = అంతఃపురపు కావలివాఁడు, అ (న) ంటుకాఁడు = స్నేహితుఁడు, ప్రియుఁడు; అంపకాఁడు = విలుకాఁడు, అక్కఱగండఁడు = శ్రద్ధగలవాఁడు, అచ్చుకుప్ప = ధనవంతుఁడు,

అడపకాఁడు = తాంబూలపుతిత్తి మోయువాఁడు. అతగుఁడు = దుర్బలుఁడు, అన్నగళి = నపుంసకుఁడు, అన = అన్న, అప = అప్ప, అరిగాపు = కట్టు కావలి, అనఘుళుఁడు = వ్యాపకుఁడు, అళుకరి=భయశీలుఁడు, ఆణికాఁడు = మర్మజ్ఞుఁడు, ఈబరి (గొట్టు) = నిష్ప్రయోజకుఁడు, ఈవరి = ఈవికాఁడు, ఉక్కరి = బలవంతుఁడు, ఉక్కివుఁడు, ఉక్కీఁడు = కపటి, = ఉటంకి (-ంకు) = చొరవకలవాఁడు, ఉత్తి = ప్రతినిధి, ఉటియ=దిట్టతనము కలవాఁడు, ఉలుపి, ఉలుపఁడు=శోఫరోగి, ఊబ=పేడి, నపుంసకుఁడు; ఎకిమీఁడు = రాజు, ఎడపకాఁడు = తార్పువాఁడు, ఎత్తుబరికాఁడు = దొర, ఎలమికాఁడు = స్నేహితుఁడు, ఎల్లాపి = దోఁపిడిదొంగ, ఏతరి = దుర్నయపరుఁడు, ఒజ్జ = ఉపాధ్యాయుఁడు (ఈ మాట 'ఒజ్జబంతి' లో నిలిచియున్నది); ఒడయ (-యు)ఁడు = ప్రభువు, ఒఱటు = దుశ్శీలుఁడు, ఒఱపిఁడి = అయోగ్యుఁడు, ఒళవరి = మర్మజ్ఞుఁడు, ఔజు = పనివాఁడు, కట్టిఁడి=క్రూరుఁడు, కట్టుపకాసి (-సు) శూరుఁడు, అచలుఁడు; కన్నడీఁడు = ఉపేక్షించువాఁడు, కన్నఱి = దుఃఖితుఁడు, కఱకరి= కఠినుఁడు, కఱటి = వంచకుఁడు, కిగ్గాడి. వై. = అంగేద, కుదుపు = కుంటి (ఈ మాట 'కుదుపూఁకుంటి' అను జంటపదములో వాడుకయందున్నది), కేడ = ధూర్తుఁడు, కోఁచ = పిఱికి, గమికాఁడు = అధిపతి, గాలిగ్రుడ్డు = పేద, గిరస = పంద, పాఱుఁబోతు, పిఱికి; గొంగ = శత్రువు, గొనబుకాఁడు = అందగాఁడు, గోడచేర్పు = జముఁడు, గోవాళ్లు = యువ, చల్లచప్పుడు = జడుఁడు, చల్లజంపు = భయంకరుఁడు, చెలువుఁడు; = ప్రియుఁడు, చేబోఁడి = నిర్ధనుఁడు, చొడిగాఁడు = బోయ, వ్యాధుఁడు; చోఱవాఁడు = బాలుఁడు, జగిలెఁడు = తోఁడియల్లుఁడు, జావడి = చాకలవాఁడు, టంపు = నాగరికతకలవాఁడు, ఠంగణా = బాలుఁడు, తుజుకు = త్వరపడువాఁడు, త్రోపన-గొఱవి = ఉభయభ్రష్టుఁడు, దరిబేసి = దీనుఁడు, దుడ్డె = బాలకుఁడు, ధూర్తుఁడు; దొంబులిగొట్టు = పిఱికి, దొడ్డకాఁడు = కొల్లపెట్టువాఁడు, దొరకు (-కోలు) సన్నాసి = దొంగసన్యాసి, నంటు = స్నేహితుఁడు, ననుపుకాఁడు = ప్రియుఁడు, నుడువరి= కూటకారి, నెప్పరి = ఉపాయశాలి, నెఱకాఁడు = పూర్ణుఁడు, నెఱసరి = శూరుఁడు, నొడికాఁడు = మాటనేర్పరి, నోరుమెంగ = మూఁగ, పరవాది = ఆత్రగొట్టు; పల్లాయనంబువాఁడు = ఆప్తుఁడు. పాఱుఁడు = బ్రాహ్మణుఁడు, పులుగరి = జాడమెఱిఁగినవాఁడు; పులసరి=గర్విష్ఠుఁడు, పెచ్చారి = మూర్ఖుఁడు, పెనపరి = వివాదశీలుఁడు, పైద = బాలుఁడు, పొడుప (ఁడు) = దుర్జను(డు) పొదడు, పొదిటి = పొట్టివాఁడు, పొలపరి = జాడతెలిసినవాఁడు, పొలమరి = పొలముకాఁపు, పొడున, పొకుప = దుర్జనుఁడు, పోఱఁడు = పడుచువాఁడు (పిల్లలకథలలోని 'పోలిగాఁడు' వీఁడే), ప్రేవుఁడు = అధికుఁడు, బళాయి =

బలవంతుఁడు; బిగాది = ధూర్తుఁడు, బోగుబడి = దూఁబఱదిండి; మడియఁడు = మూర్ఖుఁడు; మతకరి = మాయావి; మల్లామడి = పీడితుఁడు; మిసిమింతుఁడు = అలసినవాఁడు; ముచ్చిరి = శోకముగలవాఁడు; మురికాఁడు = గర్వి; ములుచ = మూర్ఖుఁడు; మెణకరి = బ్రహ్మచారి; మెఱియఁడు = చలింపనివాఁడు; మేవడికాఁడు = నమ్రుఁడు; మొండరి = జడుఁడు, మొక్కలుఁడు, బలిసినవాఁడు; మ్రుచ్చుగోద = పెద్దదొంగ; రజ్జులాఁడు = రజ్జులుపలుకువాఁడు; రుల్చల = జగడాలమారి; వటగ = నేర్పరి; వఱల = వృద్ధతపస్వి; వలఁతి = నేర్పరి; వాసిఁడు = కుబేరుఁడు, వితాకుఁడు = నిశ్చేష్టితుఁడు; వీటిఁడి, వేటిఁడి = అవివేకి, వెట్టను = శత్రువు, వేసరి = బాధకుఁడు; సిబ్బితికాఁడు = సిగ్గరి; సూనరి = చంపువాఁడు మొదలయినవి.

మహతీవాచక పదములు.

అ (న) ంటుకత్తియ = ప్రియురాలు, అడపకత్తె = తాంబూలపు తిత్తి మోయుఆఁడుది; అలరుఁబోఁడి = పువ్వువలె మృదువైనస్త్రీ; ఇంచుఁబోఁడి = చెఱకువలె మధురమైనస్త్రీ; ఉగ్మలి = స్త్రీ; ఎడపకత్తె = తాప్పకత్తె; ఎలనాఁగ = లేఁతవయసుగల యమాయకురాలు; ఎల్లాపికత్తియ = దోపిడిదొంగ (ఆఁడుది), ఒజ్జసాని = ఉపాధ్యాయురాలు, ఒడయురాలు = ప్రభ్వి, కలికి=చక్కనిస్త్రీ; కొమ; కొమ్మ=స్త్రీ; కొమరాలు=యువతి, క్రాలుగంటి = ప్రకాశముగల కన్నులుగలస్త్రీ; గట్టివ (-వా) = గట్టిగా మాట్లాడు స్త్రీ; గరిత. వై. = గృహస్థ; గొంజ = గొడ్రాలు, చెలువ = సుందరి; జఱభి = అసతి; దొడ్డకత్తి = కొల్లపెట్టుస్త్రీ; ననఁబోఁడి = పువ్వువంటిస్త్రీ, ననుపుకత్తె= ప్రియురాలు; నవల = ఆఁడుది; నసగూఁటి = కామోద్రేకముగల ఆఁడుది; నెలఁత (-తుక) = స్త్రీ; పడఁతి (-తుక)=యువతి; పైదలి = బిడ్డ, పొలఁతి (-తుక) = స్త్రీ; పోటి = పడుచుది (పిల్లలకథలలోని 'పోలి' ఇదే); ప్రోయాలు = ఇల్లాలు; బోటి = ఆఁడుది; మడఁతి (-తుక) = స్త్రీ; మిసిమింతురాలు = అలసినస్త్రీ; మెఱియత = చలింపనిస్త్రీ; మెలఁతి (-తుక) = మృదువైనస్త్రీ; రజ్జులాఁడి=రజ్జులుపలుకుస్త్రీ; వలఁతి = స్త్రీ; వెలఁది (-దుక) = స్త్రీ; వెల్లాటకత్తె= జారిణి; సిబ్బితికత్తె = లజ్జావతి మొదలయినవి.

మహతీత రామహద్వాచకములు

భావ, గుణవాచకపదములు.

అంకము = ఆక్షేపము, అంకిలి రూ. అక్కిలి = కలత, అంజిక = భయము, అంజె = పాదము, అడ్డగింత, ఆపద; అంగద = ఆఁకలి; అంగము = అందము, అక్కటిక (ము) = కరుణ; అగ్గపాటు = ఎదురుపడుట; అచ్చెలము = ఆగ్రహము, అచ్చిక = కొఱఁత, అడియొత్తు = అడికట్టు;

అనరు = సంకటము; అన్నువ = అలఁతి, అల్పము, అరగలి = సందేహము, అరయిక = రక్షణము; అరితి = కూరిమి; అరిది = అశక్యము, అ(న)ర్మిలి = ప్రేమ, అఱిముఱి = సంభ్రమము ; అఱ్ఱేము = అజీర్తి; అలుకువ = కోపము; అరవాయి. వై. = అధైర్యము; సంకోచము, అవఘశము = వ్యాపనము; అసము=చేనవు, దర్పము, వై. యశము; అళుకు = భయము; ఆగుబ్బ = అతిశయము, ఆరడము = పూనిక, ఉత్సాహము; ఆదట = ప్రేమము, ఆ(హా)వడి (ళి) = ఉపద్రవము; ఇట్టలము = అగ్గలము, అధికము, ఇసిఱింతలు = చలనము; ఈటు = వ్యర్థము; శూన్యము; ఈలువు = పాతివ్రత్యము; ఉక్కివము = కపటము; ఉక్కు = బలము; ఉ (ఊ) డిగ (య)ము = దాస్యము; ఉడుకువ = విరతి; ఉత్తలము, ఉత్తలపాటు = త్వర, సంతాపము, ఉత్తి = ఈషు, ఉదరిపాటు = అదరిపాటు, ఉదిల = పరితాపము, ఉదుటు = ఉద్ధతి, ఉనుకువ = ఉనికి, ఉప (ప్ప) వడము = మేలుకొనుట, ఉప్పత = ఓర్వలేనితనముచేత ఆడిపోసికొనుట; ఉమ్మలము, ఉమ్మలిక= సంతాపము; ఉరవడి = అతివేగము; ఉఱవు. వై = ఔచిత్యము; ఉఱిది = దార్ఢ్యము; ఉలగ(వ)రము=తడిచేత నేలయుబుకుట; ఉలివు = మ్రోఁత; ఉవ్వ=పూనిక; ఊఁక = ఊఁగులాట; ఊఁకువ, = ఊనిక, పూనిక; ఊర్పోక= ఉబుసుపోక; ఎగవు=గర్వము; ఎగవు = ఎగురుట; ఎడమడుగు=వ్యత్యాసము; ఎడయిక = ఎడఁబాటు; ఎడరు = భంగము, ఎడ్డమి(-ము) = అడ్డంకి, విరోధము; ఎత్తికోలు = ప్రయత్నము, ఎనిక = ఎన్నిక, ఎఱచి = మాంసము, ఎరఁగుడు = సాష్టాంగపడుట, ఎఱబఱికము = రోఁత, ఎఱుకువ = జ్ఞానము, ఎలగోలు = కలకలము, ముందునడచుట, ఎలమి = సంతోషము, ఎలరుపు= సంతోషము, ఎస = ఆధిక్యము, ఎసకము = వృద్ధి, ఏత్తెఱ = అతిశయము, ఏతు = ఉద్ధతి, ఏదుడు = విడుపు (అని ఒకరు, ఇంకను విచారింపఁ దగినది. శ. ర.); ఏస = విజృంభణము, ఒంజి (- ంది)లి = దుఃఖము, ఒంటరము = విరోధము, ఒక్కెఱ. వై. ఉగ్రభావము, ఒ(పొ)చ్చెము = న్యూనత, అవమానము; ఒడికారము = ఉద్రేకము, ఒల్లమి = అంగీకరింపకుండుట, ఓట, ఓటమి = భయము, ఓటము, ఓటు, ఓటుపాటు = అపజయము, ఒలచెంగనాలు = భయము; ఓలాకు = అలయిక, ఓహటము = వెనుదీయుట, కంపు = వాసన, మంచివాసన; కడఁక = ధైర్యము, కడిఁది=ఆపద, కడిమి=అతిశయము, కనుకలి = సంభ్రమము, చూపు; కన్నడ, కన్నళవు = ఉపేక్ష, కన్నఱ = దుఃఖము, కప్పరము = తొట్రుపాటు, కరణి = విధము, కఱకఱి = బాధ, కలఁకువ = కలఁత, కలఁగుండు = కలఁత, క్షోభము; కసిఁడి = అల్పము (శూద్రులలో 'కసిన్ని'; వ్యవహారమున 'కాస్త'); కసిమసి = తొట్రుపాటు, కళ =

మూర్ఛ, రెమ్మ; కాంతాళము = ఈర్ష్య, తాలిమిలేమి; కాయువు, కాయ్వు= రక్షించుట, కాఱొడ్డెము = పరుషోక్తి, కావలము = పాపము, కక్కస = మిక్కిలి కదియిక, కిముడు = అల్పము, కుతిల, కుతిలపాటు = బాధ; కెడయిక, కెడవు = చచ్చుట, కెలవు = అనురాగము, కేరడము = ఉపేక్ష, తిరస్కారము; కైసేఁత = అలంకరణము, కొండలము = కలఁత, కొడిమె=అపదూఱు, పాపము; కొద = కొదవ, కొమరుఁదనము (ఁబాయము) = యౌవనము, కోలుతల = ఎదుటనిలిచి యుద్ధముచేయుట, క్రేడి (-ణి) = ఉన్నతపదము, పరిహాసము; గచ్చు = కాంతి, గరుసు=మర్యాద, మేర (నేఁటివ్యవహారమున గరుసు=బెట్టు); గిటగిటన = అల్పము, గిలుబు = అపహరణము, గెగ్గలు = గేలి, పరిహాసము, గెలువము = గెలుపు, గొద = ఆఁకలి, గొదగొద = విరోధము, గొనబు = అందము, గోహారు = ఉపద్రవము, గోహరి = పరాక్రమము, గౌలు = దుర్గంధము, గంధము; చిచ్చుఱ=అగ్నిమయము, విణ. చిట్టంటుచేఁతలు = విలాసము, చిదగొద=భేదము, చిలువాయనము=చిల్లర, క్షుద్రము. చూడికి, చూడ్కి = చూపు, చేడ్పాటు = నాశము, చేయలఁతి = సమీపము, చేవలఁతి = అధీనము, జద్దు=కఠినహృదయత్వము, జోదురజోదురంబు = మిక్కిలి చాతుర్యము, జోదురము=అపౌరుషము, జోఁక=తత్తఱపాటు, డిందుపాటు=అడఁగుట, శమించుట, సమాధానపడుట; తనకలి=చిక్కులుపెట్టుట, తనుపు=తాపము, తనివు=తృప్తి, తమి=త్వర, తలిరుపు = చిగుర్చుట, తాపి=మర్మము, జోడ; తివుట = కోరిక, తీఁపురము=ఆగడము, తుఱంగలి = ప్రకాశము, తొడరిక=పూనుట, తొడుకు= ఆవు, దొంగమేఁత; దగర, దగరము = మోసము, దనివు=కూడిక, దువాళము, దువాళి=గుఱ్ఱపుపరుగు, దెప్పరము=ఆపద, దెప్పటికము=దుస్సహము, దొందడి= సందడి, దొరకోలు=లభించుట, దోయిడి=శూన్యము, రిత్త; నంటు=స్నేహము, ననుపు=స్నేహము, నయ=అందము, నలువు=ఒప్పిదము, ననగూఁడు = కామోద్రేకము, నాఁచికోలు=అపహరించుట, నిక్కము, నిక్కువము=నిజము, సత్యము; నిక్కల=నిజము, నిగ్గడి=కఠినము, నీరుపంది=ఆలస్యము, నుడుగు(వు) = మాట, నులుసు=న్యూనత, నూలుకోలు=ఒప్పుకొనుట, ఎంజలి=మనోవ్యథ, నెక్కొలు= పాదుకొనుట, నెగపు(వు) = ఎగురుట, నెగు(-వు)లు=బాధ, నెట్టె=ఉద్ది, నెనరు= ప్రేమ, నెప్పరము = వేగము, నెమకుడు=వెదకుట, నెమ్మి(క) = ప్రేమను, నెర(ఱ)వు = పూర్తి, వ్యాపనము; నెరి = వక్రత, నెఱి = అందము, నెవ్వ = దారిద్ర్యము, నేటు = నిశ్చయము, నేరమి = తెలియకపోవుట, నేరిమి=నేర్పు, తెలియుట, నొడలదొంతి = సందేహము (ఇది కృత్రిమపదమేమో), పంతు = మేలిమి, పగిది = విధము, పటవణి = వ్యాపారము; పదటము, పదటు=ఆత్రము, పదడు=బూడిద, భస్మము; పరువడి=పర్యాయము, పరువము. వై. = ప్రాయము;

పఱ=సమూహము, పఱి=విధము, పఱిపఱి=పీడితము, పలపలన = వైరళ్యము, కార్శ్యము; పల్లాయనము, వై.=ఆప్తత, పొనలు = సందేహము, పిఱుము = పరుషభానము, పెలుచే(న) = అతిశయము, పెల్లిదము = పెల్లు, పొంతము = పొందు, స్నేహము, పొనుపు = పరాక్రమము, పొరిచూపు = ఉగ్రదృష్టి. పొలపము = వ్యాపనము, పోకు = నడువడి, ప్రావ = పద్ధతి, బగళము=తొలంగుట, బలకరము = కావలి, బలువిడి = విధము, బవిరి = గుండ్రము, బారాది= అధికము, బిమ్మిటి = వివశత, బుడిబుడి = తొట్రుపాటు, బెరికి = కొఱంత, న్యూనత, బెరుకు = భేదము, బైజే = అజ్ఞానము, బైసుక = నియమనము, ప్రతిజ్ఞ; బోగు = పూనికి, బ్రాంతి = ప్రేమ, అధికము, దుర్లభము; మండాటము = సంతాపము, మతకము = మాయ, మనికితము, మనికితపాటు = దుఃఖము; మల్లగుల్లము = వాదులాట, మల్లడి = పరితాపము, మల్లామడి = పీడితము, మస = విలాసము, మసకము = సంభోగేచ్ఛ, సంభోగము; మసరు= ఆవేశము, మాడికి (-డ్కి)=విధము, మీసరము=శ్రేష్ఠము (?), ముదల=ఆజ్ఞ, ముప్పు = వార్ధకము, ముప్పొత్తులు = అశ్రద్ధ, మురి=గర్వము, ముఱకటము= త్రిప్పట, ముఱకము=నిక్కు, ఉద్ధతి; ముఱి=అల్పము, ముసి=బొంకు, మూదల, మూదలిక=తార్కాణము, నిరూపణము; మెడిదము=ధ్వని, మేగలి = పూనిక, మేముపు, మెయికోలు, మేకోలు=సమ్మతి, మేమెయి=అనాయాసము, మేవడి= నమ్రత, మేడము. వై. = కూడిక, మైదు. వై. మాయ, మైపోక = తేలిక, మొగి. వై = పూనిక, మొఱక = న్యూనత, మొఱకడము = దౌష్ట్యము, మోపాది = అపాయము, రజేన = గడన, సంపాదన; రజ్జన=ఆత్మస్తుతి; రజ్జులు= పరుషోక్తులు, రావడి = ఉపద్రవము, రహి = సంతోషము, రుత్త = నాశము, రెంట = రెండగుట, ద్వైధము; రెప్పము = పూర్ణము; రొంజుడు, రొండుడు, రొడ్డుడు, రొల్లుడు = ప్రలాపము, రొక్కారొక్కములు = బహువిధములు, ఉచ్చావచము; రోటు = ఈఁచ, ఱోచ్చు = తిరస్కారము, లత్తు = దెబ్బ, ఆపద; లలి = క్రమము, ప్రేమ, లవణి = బిగువు, లాఁత = ఉద్రేకము, లాఁతు = అధికము, లివ = లాఘవము, లులి = తక్కువ, లెప్ప = గుఱి, లక్ష్యము, లొగ్గడి = కలగుండు, క్షోభము; లొజ్జు = తక్కువ, లొల్లి=తఱచు, ఘనము, వండ = ఆపద, వటారి = సమర్థము, వయ్యము = వ్యర్థము; వరఁకు, వరసు = చిక్కు, వరబడి = కఱవు, వలదు = ఆధిక్యము, వళావళి = కుతూహలము, వాజే=రోఁత, వాని = వాఁడి, వాలాయము = నిర్బంధము, నిరంతరము (వాలాయించు = చెప్పినమాట వినిపించుకొనక తప్పుపనిచేయు అనునర్థమున వ్యవహారము కలదు); విడి=అరుణకాంతి; ప్రతాపము, క్రోధము; విడిగోలు= మూఱుపు; వితా = వ్యర్థము; విరిపోటు=భేదము; వీఁక = ఉత్సాహము; వీసర=

కొఱంత, వెలితి; వెంటము = వేడుక, కుతూహలము; వెంపర, వెంబర = పీడనము; భేదనము; వెగడు = తల్లడము; వెడ్డు = కపటము; వెతాఁకు = దుఃఖము; వెరవేకి = విరహతాపము; వేఁడుకు = ఉన్మాదము; వేదు = వికట గంధము, గంధము; వేలిమి = హోమము; సంచే = జోడ, అందము, సజ్జకము = మనోజ్ఞము; సదమదము, సదసద = నలఁగుట; సదాటు = దృఢము; సముకోలు = లభించుట; సిబ్బితి = సిగ్గు; సెగ్గము, సెగ్గింపు, సెగ్గు = రోఁత; సైకము = సూక్ష్మము; సొరపు = కృశము; హాళి = ఆసక్తి; హొరంగు = విలాసము మొదలయినవి.

మల్లబంధములు.

నాఁటి వ్యాయామ పద్ధతి, మల్లుపోరు, యుద్ధసరణి మొదలయిన వన్నియు నేఁడు మాఱిపోయినవి. ఈ క్రింది మల్లబంధము లెట్టివో నేఁడు తెలియదు:—

ఉత్తరఢొక్కరము, ఎడమడుపు పరువడి, ఒంటియడుగు కత్తెర, కన్నాత; కాసెనిల్కడ, కుడియడుగుపరువడి, తడకాలు, దాఁటడుగుపరువడి, దాఁట డుగు మొన, దివిదారికొమ్ము, నఱుకుపరువడి, పరిచాళిక, పిల్లమెఱుము, పిల్లేరు గంతు; పెట్లాగు; మొనగాలు; రొండిస్రేటు; లోబిత్తరి; లోమొన; విసరు మొన; వెలిబిత్తరి; సందుసీసము; సరిబిత్తరము మున్నగునవి.

భక్ష్యవిశేషములు.

ఈ క్రింది పూర్వకాలపు భక్ష్యము లెట్టివో తెలియదు:—ఇంచు మంచి; ఇడికుడక; ఉట్రవడియము; ఏలకికాయ; కడియపుట్టు; కలవంట కను; చక్కెరబుగడ; చల్లకడి; చాఁపట్టు (నేఁటి 'చప్పాటీ' లేమో); తేనెతొల; నాన్తెల; నీగొట్టు; పాలకన్ను; పిండివంట; పూసకజ్జెము; పోక పేరు; బరిడెగవ్వ; వామనఁగాయ; వామనఁగొమ్ము; వెన్నపడిదము; వెన్నమెఱుఁగు; సారెసత్తులు మొదలగునవి.

ఇతరములు.

అంక = ప్రక్క, పార్శ్వము; అంకెము = ఎద్దు మొదలగు వానిపై నొక పార్శ్వపుభారము (ఇప్పుడది 'గోనెసంచి' అను నర్థమున 'గోనె అంకెము' అని వ్యవహారమున నున్నది), అంకెవన్నియ (-న్నె) = గుఱ్ఱము నెక్కుట కిరు ప్రక్కల నమర్చిన యినుపమెట్టు; అంగడి = అగసాలె పనిచేయుచోటు, కొలువు కూటము, సభ, న్యాయసభ (ఇప్పుడిది 'సరకులమ్మెడుచోటు' అను నర్థమున మాత్రమున్నది), అంగమచ్చము = అడియాలము = గుఱుతు, అంచల = ప్రక్క,

అండ=ప్రక్క, అండియ(-ండె)=వసంతము లాడెడి క్రోవి; అండియ (-ండె)ము=అంకియము అకరు=తామరలోనగు వానిమద్దు; అక్కలి=అల, తరంగము; అజ్జ=అడుగు,పాదము; అట్టియ=గుంపు, సమూహము; అడ్డసాళులు=పాచికలు; అన=ఆనకట్ట; అన్న, అనరు=మర్మము, జీవస్థానము; అనుసు=గదికు వేయు ఇనుపకడియము; అమ్ము వేటునేల = అమ్ముల యుపయోగము తగ్గిన యీకాలమున నీ పదమున కంతగా ప్రచారములేదు. అ(న)ఱవ=గొడ్డావు; అఱుఁదెవులు = క్షయరోగము; అఱుతి=సమీపము, అఱ్ఱు=మెడ (ఇది 'అందని పండ్లకు అఱ్ఱులుచాఁచుట' అను నానుడియందు మిగిలి యున్నది), అలవరి = అలంగము; వప్రము; •అవడు = బలహీనమైన (ఈ పదము తెనుఁగున నుండెనో లేదో విచార్యము. 'ఱొమ్మునం దవడు పాములమోవను' అని నన్నయభారతమున గరుడోపాఖ్యానమున ముద్రితప్రతులలోఁ గాన్పించుచున్నది. వ్రాఁతప్రతులలో 'ఱొమ్మునం దెపుడుఁ బాములమోవను' అని యున్నది) అసివాఱు = వాహ్యాళి (ఇది పెర్షియనుపదము; ఒకప్పుడు భాషలోనికి వచ్చి జాఱిపోయినది); ఆమని = వసంతర్తువు, ఋతువు; ఆవిలి = మాంత్రికుఁ డుపయోగించు కాచపాత్రవిశేషము; ఆళువరి చూ. అలువరి = అలంగము, వప్రము; ఇక్కము=ఇరుకటము; ఇక్కువ = ఉనికి; ఇరులు = చీఁకటి; ఇఱుము = మఱుఁగు; ఇఱ్ఱి = జింక; ఇఱ్ఱిగోరజము = మృగనాభి; ఇఱ్ఱియలు = ప్రక్క, పార్శ్వము; ఇలి = అర్థమేమో తెలియదు—పాముకు బలి ఈఁగకు ఇలి చిక్కదు, అని నానుడి; ఇల్లము = రెండు పలములు; ఇల్లి = ఉపవాసము; ఈకువ = తడి, ఆర్ద్రము; ఈగడ=జాడ; ఈమిరి = తడి; ఈరువారు. చూ. అసివాఱు; ఈఱతాఱులు = వక్రము, పరుషము; ఈఱమి(-ము) = చెట్లు, పొదలసమూహము; ఉంకువ=కానుక, ఉక్కణ(-ళ)ము = కావలి, రక్షణము; ఉగము = ఆయువు; ఉగ్గడు = మేర, మర్యాద; ఉజ్జువకల్లు = అగ్నిపర్వతమునుండి వెడలినఱాయి; ఉట్రవడియము = ఒకవడ్డియము; ఉడివ్రొవు = తొలఁగు; ఉదియ = యత్నము; ఉదిరి = అపరంజి; ఉప్పలవాయి = బొట్టస జట్టన వ్రేళ్లనడుము; ఉప్పలి = కీడు, ఆపద; ఉ(హు)రుముంజి = ఒక దేశము (Ormuz); ఉల్లము = హృదయము; ఉల్లఱము = మనస్సునకు సహింపగూడనివి; ఊఁపురము = మూఁపురము; ఊశప = అడవిలోని చెట్లగుంపు; ఎకి(-క్కి) రింత = వాహనము; ఎట్టపోగు = దండు; ఎడ=స్థానము, హృదయము (ఎల్లెడల) అను సమాసమున స్థానార్థమున 'ఎడ' వాడుకయందున్నది), ఎడఁద, ఎడ్డ = హృదయము; ఎడ్డెన = భోజనపాత్రము లుంచుకొని భోజనముచేయు ఎత్తుపీఁట; ఎత్తనఁగోల = గోనెలెత్తి యెద్దులమీఁదవేయు సాధనమైనకఱ్ఱ. ఎత్తనఁగోలు = మొదలు, ప్రారంభము; ఎన = సమానము, సామ్యము; ఎల్లి = గొడుగు, ఱేపు; ఏగుపెండ్లి = పెండ్లిఊరేగింపు; ఏదడి =

ఒకదినుసు ఎలుగుగొడ్డు; ఏరాది = ఒక గుఱ్ఱపుజాతి; ఒంటెపులి=ఒకమృగము; **ఒగిదిగ** = జడబిల్ల; ఒడపి = గండి; రంధ్రము; ఒడమి = ధనము; ఒడిపిలి = **ఆహారవిశేషము**; ఒరిగ = నమస్కారము; ఒఱవ = వంకర; ఒఱ్ఱు = గొప్పది; పెద్దది; ఓగి(యి)రము=ఆహారము (ఇది ఆఁడువారి పాటలలో మిగిలియున్నది); **ఓమటి** = అన్నము; ఓరవలి = వన్నె; ఓలగందము; = పూఁతపసపు; ఓలగము = కొలువు; ఓలము, ఓలిమి = వృక్షాదులచే మఱుఁగైనచోటు; దేహము; ఔజు = కాలువ; కంపె, కుంపె = తాంబూలపాత్ర, కచ్చు = జేవ; గర్వము; సిగబంతి, పెద్దవాసాము; కటుమరలు = చెక్కిళ్లమీఁది భాగములు, హనువు; కడలి = సముద్రము; కడలు = అల; కడవతీటు = వాద్యవిశేషము; క(ళ) వసము, కడా(ళా)సము = తోలు; కడాని = బంగారము; కడిమిడి = పచ్చికగల నేల; కణఁకు = ఇంగలము; కర = తీరము; కరడు = అల; కరి = మేర, సాక్షి; కరిది, కవడ = చర్మవాద్యవిశేషము; కలము = ఓడ; కిలిమము = మాంసము, కలు=ఱాయి (ఇట్లు ద్విత్వలకారము లేకుండఁ బ్రత్యేకముగ లేదు; సన్నెకలు; రోఁకలి; వడగలి; మొదలగువానియం దున్నది); కవడె, ఉరుమ = తప్పెట; వాద్యవిశేషము; కవఱలు = పాచికలు; కాఁచారి; కాఁదారి మాదారి = అర్ధరాత్రము; కాపంతము = కుక్కనుగట్టెడుకొయ్య; కిరుసు = కత్తి; కిలాతము = గుఱ్ఱము; కురుజు = జున్ను; బాణపుసంచుభేదము; కుఱుకు = ప్రోవు, రాశి; కూచము = గూటము; స్తంభము; కెడ = పార్శ్వము; కెలను = ప్రక్క; కెళవు = దూరము; కొట్టె, కోటి = వేగు; కొణత = కుక్కనుగట్టెడు కొయ్య; కొణిఁగె = దిబ్బ; కుప్ప; కొమ = శాఖ (మకారద్విత్వము లేకుండ వ్యవహారములేదు); కొరి = తెప్పనడిమివెండ్రుక; కోపు = నమస్కారము, నాట్యముతీర్పు, నిమిత్తము, విధము, సమయము; కోలము = వేషము (ఇప్పుడిది ‘వేళాకోళము’న మిగిలియున్నది); కౌను = నడుము; క్రేవ = ప్రక్క; క్రేవు= సింహనాదమునందగు ధ్వన్యనుకరణము; క్రేళ్లు; బ. = ఉన్నతి; గండరువు = ఉన్నతి; గండారు = చెఱసాల; గద్దువ = గడ్డము; గనయము = పోఁకముడి; గమి = సమూహము; గరగడ = ఒకవిధమగుపాత్రము; గరువు = చెంప; గాతి. వై. తిండి; గిడియ = ఒక పటహము; గిడ్డి. వై. ఆవు; గీము. వై. ఇల్లు; గునామొలనూలు = బిడ్డలమొలనూలు; గుమికాఁడు = కాకి; గుబ్బలి = కొండ; గుమ్మెట(-త) = ఒక వాద్యము; గురు = ఒక జంతువు, గవయము; గురుసు, గుటికొండి = జీవస్థానము; గెంటసము = పరుషవచనము; గెడ = జత; సమీపము; ఒక వేఁటసాధనము; గౌరు, ఏనుఁగు; తమ్మటము = పెద్దకాళె; చక్కటి= కార్యము; దిక్కు; స్థానము; చట్టువ = తెక్క; చేదలు = ఆకాశము; చేదుకు= బురద; చేనుప = బిడారు; చౌనపి = కలయంపి; చింధము = శంఖము; చిందిలి=

చలించినది, చిట్టంటులు = నఖదంతక్షతాదులు; చోదుగు = చెమ్మ, తడి; చోదుము = ఎండిన అరఁటిపట్ట; చౌకళింత = గుఱ్ఱము నాలుగుకాళ్లమీఁదను పరుగెత్తుట; జంగియ, జంగె = ఒకవిధమగు గజ్జె; జంగిలి = గోసమూహము; జరబు = పేలపిండి; జల్లి = సవరము, చామరము, కుచ్చు, జాలరు, కొప్పువల; జానము = గుఱ్ఱముమీఁది మెత్త; జావళము = గుఱ్ఱపుతట్టు, జాళియ; జాళె, జాళెము, జాళియము = అశ్వగతివిశేషము; జోడఁగి = వేఁటకుక్క; జోడన, జోనక = అశ్వగతివిశేషము; జోబిళ్లు = నమస్కారము; జోవ = జోలపాట; టెక్కి = దాసరికుళ్లాయి; డగర = పిశాచము; డగరము = కీడు; డాబ=జందెము వలె వేసికొనుతోలుపట్టె; డింగిళ్లు=నమస్కారము; డెందము = హృదయము, ఉల్లము; డెప్ప = కొండనెత్తము; డోకారము = అంతరాళము; తముకు = చర్మవాద్యము; తఱటు = కొరడా; తలము = ఏతము; తలిరు = చిగురు; తాజు = కుళ్లాయి; తాలిక = మెలిక; తీరుకు = ఒకనాట్యగతి; తేఁటి=తుమ్మెద; తోవ = కోణిగ, వలభి; దాళు = వర్ణలేశము, దోమటి=అన్నము; దెబ్బాటు = బలిష్ఠమైనవాన; దొద్ద = కొల్ల; దోర = రాశి; నటవాలు; నట్వాలు=అశ్వగతి విశేషము; నడగఁడు = గుఱ్ఱము (కృతకమా?) నన = పువ్వు; ననకారు = వసంతర్తువు; ననసీరు = పూనీరు; నన్న = కుఱుచ; నరగ = వాద్యవిశేషము; నరియఁడు = నక్క; నఱుజు = అణువు; నల్ల = నెత్తురు; నల్లె = ? (శ. ర. కారునికిని దీనియర్థము బోధపడలేదు. "అంటసిల్లు" అనుపదము క్రింద నాతఁడీపద్యము నిచ్చియున్నాఁడు. "క. నేలకు నల్లెఁడు పొడవునఁ, గ్రాలుచుమును మెఱయుగురుని రథచక్రముల, క్కాలంబున సమరజయ శ్రీలోపము దెలియ నంటసిలఁబడియె నృపా.") నామరులు = పాచికలు; నింగి = ఆకాశము; నింట = జలపూరము; నిట్ట = ప్రవాహము; నిట్టు = ఉపవాసము, క్షామము; నీఱు = భస్మము; నుజ్జు = క్షతినొందినది, నుడి = మాట; నుసము = కసరు; నెడిమె = ద్వీపము; నెత్తకమ్మ = పాచికల పందెము; నెత్తఱులు = పెద్దయలలు; నెత్తురుఁబ్రొద్దు = సంధ్యాకాలము; నెనడు = ఎముకలలోని క్రొవ్వు; నెప్పు= స్థానము, స్థైర్యము, ఉపాయము, గుచ్ఛము మొద. ; నెఱఁకు, నెఱను = మర్మము, జీవస్థానము; నెలగ = ధనము; నెలకట్టు = ఱాతి కట్టడపు నేల; నెలకువ = స్థానము; నెలవత్తి = పచ్చకర్పూరపు పలుకు; నేవళము, నేహారము = మణులుగ్రుచ్చిన హారము; నొడి = మాట; నొకు = మొత్తి; పంగిడి, పంగెన = ఓదము, అవపాతము; పంచేకము = గుఱ్ఱపు వెనుకభాగము; పంచకరపాట్లు = అత్యధిక దుఃఖములు; పంజాల కమ్మెలు = ఒకనగ, పడఁకు=సందు; పడఁత = హనువు; పడలు = రాసులు; పడివాగె = గుఱ్ఱపు ఒక అలంకారము; పదచాళి = ఒక నాట్యము; పర = కంటిపొర; పరిక = వ్రుగ్గు, పరఁగీలాగి =

ఒక కెంపు; పఱఁట = ఏఱుఁబిడుక, పఱ(న)ఁటి = వంటకుండ, పఱచి = ఎఱపు, యాచితకము; పఱిసెనము = పక్షిగంతు, పఱగడ = ఇతరస్థలము, పార్శ్వము, పిఱ = కానిలో నాలుగవ భాగము, పుస్తు = దుర్గంధము, పూనె = బరణి, పొంగిలి = వత్తుల యాహారము, పొక్కి = గుఱుతు, పొదక = పెద్దధ్వని, పొన్న = దృగ్గోచరమైనది, పొన్నట్టు = అబక, చట్టువము; పొరచి = చేబదులు, ధనము; పొఱడు = గూను, పోరచి = కానుక; పోసనము = పాలు, వైపూఁత; ప్రవ్వ = కుండ, ప్రేపు = వేకువజాము, బంపు = పండ్లపాఁచి, పాఁకుడు; బగ్గి = బూడిద, బజ్జడి = ఒక నాట్యము, బడిలి = రంధ్రము, బదుగు = శవము; బదరికము = పెట్టె, బరువడి = గజ్జె, కింకిణి; బవిర = ఒక కర్ణాభరణము, బుజ = కుండలీకరణము, బూద = పాలకుండ, బేరజము = కుత్సితపు నడక మొదలైనవి. మడ = ప్రవాహమార్గము, మడ్డు = ఇనుపగుండు, మల్లరము = మదించినది, మిడియ = వేదవాక్యము, మిమ్మటము = మిక్కుటము, ముంగ(-ంగా, -ంగయి, -ంగై) ముర(-రా) ము(-రారి) = ఒక విధమగు చేతి కడియము, ముబ్బె = నితంబపార్శ్వము, మురాళము = దిగఁదుడుపు, మువ్వంచ = మూఁడుపంచలు, మువ్వంటులు = నెలకులోపలి మూఁడు పురుడులు, మెణత = మెల్లె = చివక, మెయిపాలు = సమభాగము, మెఱియ = గుండ్రాయి, మేదావి = ఔపాసనాగ్ని, మసి, మొక(క్క)రము = స్తంభము, మ్రుందిలి = నొచ్చినది, రాయిడిగిడిగిడి = ఒకవాద్యము, రేపకడ, రేపాడి = ప్రాతఃకాలము, లట్టు = పడియ, గాఁడి; లపక = ధనము, లాలు = ఎఱుపు, లెంట = పటికము, లేవ = గుఱ్ఱపు తలాటము, లొంక = కోన, లొండు = జలాశయవిశేషము, లొంప = అల్పగృహము, లొటారము = బొక్క (ఇది నేటి వ్యవహారమున 'లోపల లొటారము, బయట బటారము' అను నానుడి యందు నిలిచినది.) లొద్ద = ప్రోగు, రాశి, లొద్ది = లోయ, వంటెను = ఒకని క్రింది రాజ్యమునందు కొంతభాగము; వటారము, వటారు=నగరు; వయ్యంది=కుంపటి; వఱువాతన్=ప్రాతఃకాలమున; వలతి = స్థానము; వలి = శైత్యము; వాడ = తావి; వారువము, వారము = గుఱ్ఱము; విడిముడి = ధనము; విరి = పువ్వు; వెంచ = మడుగు, హ్రదము; వెంట = కార్యము, విషయము మొదలయినవి. వెడ = అల్పము, వెన్నమడుగు = వస్త్రవిశేషము; వెన్నెలకోలు = నమస్కారము; వెఱక = వెండ్రుక; వెలుచ = పాము; వేనలి. వై.=జడ; వేలిమికట్టె = సమిధ; వేవిలి = పొలము; సంబళిక, సంబెళ = వక్కాకులతిత్తి; సగ్గిసముగ్గిసలు = ఉడ్డుగుడుపు, సజ్జనకోల = బెత్తము, సడికియ (-కె)=కుక్కమెడత్రాడు; సబ్బండు = అనేకభేదములుగలది, ఉచ్చావచము; సరబడి = ద్వారము, సవ, సావ = జాడ, సావి=కాలము, సీవిరి = వింజామరము, సుద =

తుద, సూడిగములు = గాజులు, సూరెలు = పార్శ్వము, పెర = నేత్రము నందలి రేఖ మొదలయినవి.

పూర్వకాలపు యుద్ధమునకు సంబంధించిన పేళ్లు.

అంపకోల = బాణము; అని, ఎసలు, పడవ=యుద్ధము; అరిగ, దడిగ = కేడెము; ఉండసురియ, ఒడ్డగ, కొఱడు (కోల), దగరు, దోదుమి (మ్మి), నబిడీ సామంతరాగోల = ఆయుధవిశేషములు. కత్తళము, జీరా, జోడు, = కవచము; కత్తళీఁడు = కవచి; కాలరి = కాలుబంటు, కోవురము = శత్రువులను పట్టుటకు పొంచుట; క్రందుకయ్యము = దొమ్మియుద్ధము; గాజాపరుజా = ఒకవిధమగు ఖడ్గము; చదలము=సైన్యము; టక్కయము, టక్కెము, పడగ = ధ్వజము; తవిణ, డవిణ = డంకా; డా (దా) వరడంగి = ఫిరంగి, డొంకెన = ఒకఈఁటె; దం (దెం) చనము = పెద్దఫిరంగి; దెప్పము = బాణాదులకెదుట నుంచిన కృత్రిమలక్ష్యము; దోఁటమ్ము = వంకరబాణము; న (నా) రాజి, నేజ (జా) = ఒకకత్తి; నఱుకుపరువడి=శస్త్రవిద్యావిశేషము; పడవాలు, పడాలు= సేనాధిపతి (ఇదియిప్పు డింటిపేరుగమాత్రమున్నది); పడిగల్లు=తుపాకిగుండు; పోలికలను = యుద్ధభూమి; బత్తడి (ళి) క = అమ్ములపొది; బ్రద్దపరి = ప్రేము తోనల్లినకేడెము; లకోరి (-రీ) బాణము మొదలయినవి.

మల్లుపోరికిసంబంధించినపదములు

అంజమెడపట్టు, ఉప్పరింత, ఎడమముడుగుపరువడి, ఒంటియడుగుకత్తెర, కన్నాత, చాంగణ, కంఠణము, తిణింగి, కల్లము, కళవరము, కిర్లి, చేబ, దాఁటడుగుపరువడి (-మొన); పరిచాళిక, రింజ, లోమొన, లోలొంకి, వెలిబిత్తరి, సరిబిత్తరము మొదలగు మల్లబంధ విశేషములు; కవణకాఁడు = మల్లగమనమును దెలిసినవాఁడు, హొంతకాఁడు (-కారి) = జెట్టి; హొంత = మల్లపరిశ్రమము, నెట్టెయము = జెట్టులపాగ (ఈ మాట యిప్పుడు ఇంటిపేరుగానున్నది; నెట్యము రామమూర్తినాయుడు, బరంపురము); కొణత, దో (ద్రో) ణ (ణా) ము, ఇవి మల్లసాధన విశేషములు మొదలయినవి.

పూర్వకాలపు వస్త్రములు.

జీనపటము, జీబు, జేబు = ఆఁడుదానికట్టుఁగోక, పోరువ = సెల్లా; లుంగ=వస్త్రభారము; వెన్నమడుగు, వెన్నెలమడుగు= తెల్లనివస్త్రము; నుగ్గడితము = చక్కని నేఁతగలవస్త్రము మొదలయినవి.

బాలబాలికల యాటలు.

అంజి, అక్కిబిక్కి దండ, ఇతికి, ఉడ్లపల్లంచి, ఓటిల్లు చిండటి, కుందికాళ్లు, గట్టినబోది, గూవనాలు, చిందుపరువు, చిక్కనాబిల్లలు, చిమ్ముబిల్లలు,

సెట్లు, చిఱుతనబిల్లలు, చిక్కిణి, జాబిళ్లు, పిల్లగిఱులు, పిల్లమెఱుగులు, పిల్లేరు గంతు, బొట్టనఁగోలలు, బొమ్మరాలు, వ్రేలుబొట్టు, సిరిసింగణావత్తి, సిరిసింగన్నవత్తి మొదలయినవి.

కొన్ని అవ్యయములు.

అంతవట్టు (ఇప్పుడు - మట్టు), అందంద = మఱిమఱి; అం (ఇం, ఎం) దనుక; అందు, ఇందు, ఎందు (ఈ మూఁడును నేఁడు - కు, - కొఱకు - తో, - లో, లతో కలిసి మాత్రమున్నవి); అం (ఇం, ఎం)దులకు; అచ (చో, చ్చో), చ్చు, చ్చో) టు; ఇట్లే ఇచటు, ఎచటు అనునవియు; అట = అక్కడ, అటు = అట్టి; అటులు, అట్టువలె, అటె, అట్టె = అంట, అనయము; అప్పటి=మరల (ఇప్పుడు 'ఆ కాలపు' అను నర్థము మాత్రము మిగిలినది); అరముడి = మాటి మాటికి; అవారి, అవ్వారి, ఇంచుక; ఉద్ద = మిక్కిలి; ఊరక = ఊరక; ఉరువిడి; ఎట్టకునేని, ఎట్టకేని; ఎత్తిలి = గట్టిగా, ఎల్లి=ఱేపు, ఒండె, ఒండేని, ఒండొండ; ఒగి, మొగి, నలి; ఒయ్యన, ఓయన; ఓరంత ప్రొద్దు = దినమంతయు, ఓహరి నాహరి; కడు = ఎక్కువ; కరము = అత్యంతము; క్రచ్చఱ; గనప = పెద్ద; గ్రద్దన, తద్ద; తొరితొరి = లెస్సగా; నెట్టన, నెఱా, పదంపడి; పోల = అల్ల, ఆ; పోని = పోలిన, ప్రబ్బొత్తి = నిశ్చయముగా; బిట్టుబిళ్లు = తటాలున, మయిమయి, మెయిమెయి, మైమై, మెయివడి, మైవడి; వసి- = మిక్కిలి; సవి = అని, చెప్పి మొదలయినవి.

అక(-క్క)ట (-టా)! అజ్జారె! ఆకట! ఇసిరో! ఏఁజెల్ల! ఒకో(-క్కో, -క్కొ, - క్కో)! ఒచ్చెల! ఓచెల(-ల్ల)! కట(-టా,-ట్ట,-ట్టా)! కటకట (-టా)! కెయ్యో! నల్లవు! నేఁజెల్ల! పురె(-రే)! మజ(-జా,-జ్జ,-జ్జా) (రె); మమ్మారె! మాయురె! సంబళి! మొదలయినవి.

విభక్తిప్రత్యయములు:—ప్రథమా బహువచనమున '-ండ్రు' తోడి రూపములు: అల్లుండ్రు, ఇరువుండ్రు మొద. ద్వితీయ: కుఱిచి, తృతీయ: మెయి, మై; చతుర్థి: పొంటె; పంచమి: కొలె, కోలె; సప్తమి: అందు, న (ఈ రెండిటికి మాఱుగ 'లో,' 'లోపల,' అనునవియే నేఁడు వాడుకయం దున్నవి; వనమందు, వనమునన్ వంటిరూపములు నేఁడు లేవు). సంబోధన: రో, రో (అమ్మరో, అక్కరో, మొదలగు రూపములు నేటివ్యవహారమున లేవు; నేఁడీ 'రో' ప్రత్యయము కొన్ని యవ్యయములమీఁదను, సర్వనామములమీఁదను, క్రియారూపములమీఁదను గానవచ్చుచున్నది: ఏమిరో, ఎవరురో మొద. ఇది 'అరో' కూడ నయినది: రారో, పోరో, ఏమరో మొద.); పూర్వకాలమున 'రో' ప్రత్యయము మహదమహద్వాచకముల వివక్షలేకుండ

ప్రయోగింపఁబడుచుండెను; నేఁడది మహద్వాచకములమీఁద మాత్రము సాధారణముగ వినవచ్చుచున్నది: 'ఏమిరో' అని పురుషులను మాత్రము సంబోధింతుము); ఇట్లే క్రియారూపములు కొన్ని లోపించియు, నర్థవిశేషములను బొందియు మార్పుచెందినవి: 'రావే యీశ్వర, కావవే వరద' అనుచోట్ల మహదమహద్వివక్ష లేక యుపయోగింపఁబడుచుండిన 'ఏ' ప్రత్యయము నేఁడు మహతీవాచకములతోడనే ప్రయోగింపఁబడుచున్నది.

ఈ రీతిగ వ్యాకరణవిషయమున నేఁటి వ్యవహారమున లోపించియు, మాఱియు, నర్థపరిణామముఁ బొందియు నున్నరూపము లాయా ప్రకరణములందు వివరింపఁబడును.

ఆచ్ఛిక శబ్దజాలము.

ఇఁకఁ దెనుఁగునఁ గల యాచ్ఛిక శబ్దజాలమును గూర్చి విచారింపవలసియున్నది. ఇందు శబ్దరత్నాకరకారుని మతము ననుసరించియే దేశ్యములను వైకృతములను విడదీసి యా పిదప నాయా దేశ్యపదముల దేశ్యత్వమునుగూర్చి విచారింతము. అట్లాయాపదముల నేర్పరించుటలో వివిధవర్గముల క్రింద పదములను విడదీయుచు వానిని వాని యంతాక్షరముల ప్రకారము వ్రాయుచున్నాను. ఆ యంతములు ఁక, ంక, క, క్క, ఁకి, ంకి, కి, క్కి; ఁకు, ంకు, కు, క్కు అని యీరీతిగా అంతమునవచ్చు హల్లులపైఁ గల యచ్చుల ననుసరించి వ్రాయఁబడును.

భావ, గుణవాచకములు.

దేశ్యములు.

కలఁక, అంజిక, అందిక, అక్కటిక, అగ్గలిక, అచ్చిక, అరయిక, అలక, కినుక, కోదుక, కోరిక, చిదక, పుట్టుక, మఱక, రాక, వాడుక, వేడుక, వేడ్క, ఉక్క, గ్రుక్క, తిక్క, త్రిక్క; అనికి, కటికి, కోరికి (-ర్కి), బెరికి, దుక్కి, పొక్కి, మక్కి, వక్కి, హుళికి (-క్కి); తూఁకు, వరఁకు, వీఁకు; బొంకు, ఒడుదొడుకు, కళుకు, కిటుకు, గఱుకు, చీకాకు, చీకు, జీరుకు, (జీర్కు), తలు(-ళు)కు, దీ(డీ)కు, నిరుకు, నొకు, పిలుకు, బెళుకు, వలు(-ళు)కు, కిఱుకు, క్రిక్కు, తుక్కు (త్రుక్కు), వక్కు; ఒరిగ, వగ; గెగ్గ(లు); ఈగి, బిగి, సేగి; గొగ్గి; నూఁగు, మెఱుఁగు, వెర(-ఱ)ఁగు, వ్రేఁగు; పుట్టుగు, పొనుగు, బెడ(-శ)గు, మదుగు, సేగు; ఎగ్గు, జగ్గు, లగ్గు, వగ్గు, సిగ్గు, సెగ్గు; ఈచ, ఏచ, కుఱుచ, పలుచ, తులుచ, పెలుచ(-ల్చ), నిప్పచ్చ, పిచ్చ, ఱిచ్చ, వెచ్చ; మంచి; కూచి, పేచి, పోరచి; నిక్కచ్చి, పచ్చి, బుచ్చి; సంచు; తఱ(ఱు)చు; గచ్చు, ఱొచ్చు, లొచ్చు, వెచ్చు, హె(ఎ)చ్చు; బైజ, వాజ; ఉజ్జి; జజ్జు, నజ్జు, నుజ్జు, రజ్జు, లొజ్జు; తాఁట, అంట, కంట, తింట, పంట, వింట, వెంట; పాట

(అక్కఱపాట మొద.), అటనుట, ఆదట, నుక్కట, నేట, పోట, బాసట, మల్ల(-ల్లా)ట, మాఱట, లంపట; చిట్ట, తొట్ట, బెట్ట, వెట్ట, చెనఁటి; గంటి; చక్కటి, చిటి, చీకటి, పాటి, పొదిటి, బిమ్మటి, వీటి, సాటి, సూటి: గట్టి, చిట్టి, వట్టి; అంటు, కంటు, గంటు, నంటు, అదటు, అబ్బాటు, అలవాటు, ఈటు, ఉదుటు, ఓటు, కాటు, చేటు, నీటు, పగచాటు, అగచాట్లు, పదటు, పాటు (అదిరిపాటు మొద.), పోటు, మసటు, రోటు, లోటు, సొగటు; గుఱి కట్టు, గొట్టు, నిట్టు, పడికట్టు, పెట్టు, బెట్టు, ర(ఱ)ట్టు, ఎండ, వండ, అడ, ఇల్లడ, కట్టడ, తడ, పొడ, వడ, వెడ, గిడ్డ, జిడ్డ, దొడ్డ; వాఁడి (వాలి), పోఁడి, వేఁడి; దండి; -పడి (అందుబడి మొద.), జ(ద)డి (అలజడి మొద.), ఆఱడి, ఆలుడి, ఆ(హా)వడి, ఉమ్మడి, ఎద్దడి, కసిడి, జడి, తొడ, దండడి, దొందడి, పొడి, మిడి, మోడి, రట్టడి, లేమిడి, లొగ్గడి, వడి, వల్లడి, వారడి, సడి, సందడి; బెండు; అగడు, అల్లుడు, అవడు, గాడు, గోడు, తెరలుడు, తొమ్మాడు, తోడు, దిద్దుడు, నల(-లు)ఁగుడు, నసగూఁడు, నెరడు, పురుడు, పొఱడు, మసడు, మాపుడు, వెగడు; దొడ్డు, ఱొడ్డు, లొడ్డు, లెడ్డు, సొడ్డు; క్రొణి; హావణు; అలఁత, ఈఁత; కొఱఁత, కోఁత, తలపోఁత, నవఁత, నేఁత, నోఁత, పూఁత, పోఁత, మేఁత, లాఁత, లేఁత; ఇసిరింత(లు), బొంత, సుంత, హొంత; ఉప్పత, కొలత, నడత, పూత, పొగడ్త, బిస్త, మిగత, విడుత; ఉత్త, క్రొత్త, రుత్త, లాఁతి, అలఁతి; అరితి, ఐతి, కస్తి, కక్కుఱితి, నడితి (నడ్తి), బా(బ్రా)తి, వెలితి, సిబ్బితి; ఉత్తి; లాఁతు, లోఁతు; దిసంతు, పంతు, మంతు, వంతు; నిప్పుస్తు, పుస్తు, బిగుతు; -ఒత్తు (అడకొత్తు మొద.), పొత్తు, బెత్తు; అంగద, ఆద, ఊద, కొద, గొద, చోద, నిడుద, బెడద, వలుద (వల్ద); దొద్ద; కడిఁది కొలఁది (కొల్ది); ఇబ్బంది; అరిది, ముది; కొద్ది, ముద్ది; కందు; అరుదు, అ(హ)సాదు, వలదు; జద్దు; అలకన, ఉలకన, ఎన, కలాపన, గిటగిటన, చిన, చులుకన(-ల్కన), తచ్చన, తిన్నన, తిమ్మన, తులుచన, దట్టన, పలపలన, పలుచన, పాటన, పాన(లు), పిన, పుటపుటన, వెలుచన (-ల్చన), బసవన, మెల్లన, మొదుకన, ప్రన్నన; వలవలన, వెచ్చన, సన్నన; చిన్న, తిన్న, నన్న, నున్న, పిన్న, పున్న, ప్రన్న; చిని, జీని, పని; చిన్ని; చదును, జాను, వరను, అన్ను, చెన్ను, కుదుప, గనప, తేప, దూప, బడప; గొప్ప, చప్ప, డొ(దొ)ప్ప; తంపి; చిడిపి, చిలిపి, తీపి; చప్పి, డ(ద)ప్పి, నొప్పి; తలఁపు, లాఁపు, వేఁపు; ఇంపు, ఒంట్రింపు, కంపు, గిట్టింపు, జంపు, డి(ది)ంపు, తెంపు, నింపు, పంపు, పెంపు, పొంపు, మంపు, మూఁపు, లంపు, సొంపు; అడుపు, అల్లారుపు, అదలుపు, అలపు, ఇడుపు, ఈడుపు, ఉఱుపు, ఊదుపు, ఎగపు, ఎలరుపు, ఏడుపు, ఏపు, ఏర్పు, ఐపు, ఒఱపు, ఒలుపు, ఓరుపు, కఱపు, కానుపు, కాపు,

కినుపు, కూరుపు(-ర్పు), కేరుపు, గగురుపు, గగురుపొడుపు, గునుపు, గెలుపు,
చఱపు, చాడుపు(-డ్పు), చెఱ(-ఱు)పు, జడుపు, జాఱుపు, తలిరుపు, తారుపు
తిరుపు, తీపు, తీరుపు, తుడుపు, త్రోపు, నడుపు, ననుపు, నరపు, నరుపు, నిడుపు,
నినుపు, నునుపు, నూఱుపు(-ర్పు), నెగపు, నోరుపు, పడపు, పనుపు, పూపు,
పూడుపు, పెనుపు, పేరుపు, పొడగానుపు, పొడుపు, పొదుపు, పొనుపు,
పొరపు, పొలుపు, బులుపు, మఱపు, మాఱుపు, మోడుపు, రాపు, రాలుపు,
ఱాపు, వగపు. వడుపు, వనపు, వఱపు, వలపు, వారుపు, వాలుపు, విడుపు,
ఫిదురు(-లు)పు, విఱుపు, వెడలుపు, వెఱపు, వెలుపు, సళుపు, సొరపు, సొలపు;
కప్పు, చొప్పు, ముప్పు, మెప్పు, రిప్పు, విప్పు, వెప్పు; బంబ, రింబ; ఇంబు;
గిలుబు; ఆగుబ్బు, గబ్బు, జబ్బు, తిబ్బిబ్బు, ప్రబ్బు; కడమ, చోడుమ;
చుమ్ము, జిమ్ము, తిమ్ము, రిమ్ము; తమి, పేదర్మి; -ము (అంకము, మొదలైనవి),
అనుము, ఇఱుము, కద్దుము, గినుము, ఆలము, ఈఱము, కలుము, గోము,
నుసము, నేరము, పిఱుము, బోము, వలము; ఒ(హో)మ్ము; గెలువము;
చదియ, నయ, లయ, తియ్య, ఉవ్వాయి, ప్రాయి, మాయి; అక్కర, అర
(అ)మర, ఒర, కుట్ర, కొంకర, తీండ్ర, తేర, డ(ద)బ్బర, నిట్ర, నివ్వెర,
వీసర, వెంపర; ఆఱుమురి, అల్లరి, చిన్నారి, చీరి, తూరి, త్రస్తరి, నునుపరి,
నెరి, పొన్నారి, మారి, మురి, సారి; అనరు, కనరు, కికు(-క్కు)రు, కిసరు,
క్రూరు, గదురు, గొవరు, చొరు, డొగరు, తపారు, తొట్రు, దేవురు,
దోఁగురు, నిట్రు, నీరు, నెనరు, నొరు, పదురు, పొగ(వ)రు, మసరు, మాని
(-నే)రు, పగరు, వటారు, వాలారు, విసరు, సొరు; కన్నఱ, కొఱ, చాఁగఱ,
చిందఱ, చీఁదఱ, తక్కెఱ, తత్తఱ, నింకెఱ, నివ్వెఱ, వెఱ; నె(నే)ఱా;
ఒట్టు, చిట్టు, తెట్టు, బిట్టు; గిటి, గుటి, నెటి; కుఱు కాఱు, జుంజుఱు (దుందుఱు),
బీఱు; ఒట్టు, చిట్టు; అంచల, అలుగుల, ఉదిల, ఎడసాల. విణ. ఎల, విణ, కల;
కుతిల, కొల, నవ్వుటాల, ముదల, వెల; కొల్ల; అంకి(క్కి)లి, అరగలి,
ఆఁకలి, ఆలి, ఆ(హా)వలి, ఉప్పలి, ఏలి. విణ. ఒదిగిళ్లు (ఏక. ఒదిగిలి) ఒలి,
గిలి, చక్కిలిగిలి, జాలి, తనకలి, తుఱుఁగలి, తొంగలి, పొలి, లలి, లులి,
వండలి, వలి, వినుకలి, సలి; ఇల్లి, బెల్లి, లొల్లి; కోలు (అందుకోలు),
అరులు, ఇరులు, ఉనులు, కడగండ్లు (ఏక. కడగలి ?) కోలు, గాలు, తీలు,
దిగులు, నెగు(వు)లు, బేలు, బోలు, మరులు, మేలు, మొదలు, వద(-దు,
-సు)లు, వీలు, హొయలు; అడువ, అదువ, అన్నువ, ఊకువ, ఎన్నువ, ఏవ,
ఒఱవ, కొదవ, గొడవ, గోవ, చలువ, తెఱకువ, తేఁకువ, పండువ, ప్రోవ;
లివ, లేవ, విలువ; చవ్వు, అవ్వు; ఆవి, తనివి, తావి, తెలివి, వావి; అనువు,
అన్నువు, అరువు, అలవు, ఆవునువు, ఈలువు, కఱవు, కాయువు, (-య్వు),

గిరవు(గీవు), గుఱువు, చెఱువు, చెలువు, జానువు, తనివు, తఱువు, తావ్వు,
తోఁడరువు, దనివు, దోసవు, నలువు, నిలువు,నులివు;నొవ్వు, నౌ(నవ్వు), పఱువు,
పొడువు, బటువు, బిగువు, ముఱువు, లావు, వెర(-రు)వు, సచువు, సళువు,
హరువు; ఉవ్వు; ఎస, ఏస, కిక్కెస, కేకిస (లు), గిడస, తుంపెస (లు),
పస, పిస, మస, మిస, వరుస;లెస్స;ఉసి,కసి, గాసి, బిసి;బోసి, వాసి,నసి; తుస్సి;
ఉబుసు(ఊసు), జో(హో)సు, కసు. విణ, గడుసు, గరుసు, గుబుసు, గుసుసు,
తోఁడుసు, నులుసు, నెరసు, పరుసు, బిసు(ఱు)సు, ఆ(హా)వళి, ఎగతాళి,
దువాళి, బాళి, హాళి, క్రేళ్లు(ఏక?), డింగిళ్లు (ఏక. డింగిలి?), పోకిళ్లు (ఏక.
పోకిలి?).

వైకృతములు.

ఇవక, జోక; డాక, చక్క, లెక్క; జంకు, ఆంకు; దుడుకు, దునుకు,
కఱకు; లంగ; దగ, నాగ. విణ. పగ, మొగ, వేగ, సైగ; జిలుగు, జోగు,
దండుగు, బాగు, సరగు, సొబగు; కలుచ; ఇచ్చ, కచ్చ, వచ్చ; గచ్చు; పూజ;
పజ్జ; తేజు; గజ్జు, జజ్జు; -ట (ఓకరించుట మొదలైనవి): చప్పట, పల్లట,
దిట, బూరట, సట; చెట్ట, దిట్ట, సొట్ట; కుంకటి (కూఁకటి); సొంటు, కసటు,
పాటు, రహాటు, రాటు, వెగటు; గుట్టు; అసడ్డ, చెడ్డ, జడ్డ, సడ్డ, అడి-;
ప్రేముడి, రూడి, వెల్లడి, వడ్డి; గండు, బండు; కీడు, కాడు, చెవుడు, తప్పుడు,
నిక్కవుడు, వాఁగుడు, సైఁపుడు; దారణ, పచరణ, పోహణ, ప్రేరేపణ,
త్రాణ, రమ(-వ)ణ, (రాణ), వక్క(-క్కా)ణ, సైరణ; చేఁత, వాఁత;
అప్పళింత, కొప్పరింత, కౌఁగిలింత, గోరగింత, చిటికరింత, పలవరింత, వెక్కి-
రింత, వ్రక్కలింత, చెంత, పొంత; కైత, కఱత, కత, జత, వెత; రిత్త, సత్త,
మత్తా, ఆనతి, కీరితి, గణుతి, ముగితి, వసతి, సుతి; ఆసత్తి, పత్తి, బత్తి,
బుత్తి, మత్తి, సత్తి; రంతు; తుఱుతు, పస్తు, బీతు, సవతు, జిత్తు; కఱద, బాద,
మరియాద, సేద; నిద్దా; బంది; ప్రోది; బుద్ధి, సుద్ది; అసదు, కఱుదు, మైదు,
వాదు, వావాదు; దుద్దు; అప్పన, అల్లన, ఆన, ఉప్పెన, ఒల్లన, గడన, గడ
సాదన, గుండ్రన, గుంపెన, గోసన, చిక్కన, చక్కన, జంకెన, జతన, జవ
రన, త్రచ్చన, దండన, నాన, పరుసన, క్రితిన, బోదన, మన్నన, రజన,
వంచేన, వట్రన, విన్నన, సాదన, సోదన; సున్న; గని, తని, దోని, వాహిని,
మన్ని, జడను, జతను; వాఁపు, సైఁపు; కౌఁగిలింపు, జోడింపు, తరకటింపు,
పచరింపు, మన్నింపు, వంపు, వాయింపు; చూపు, చోపు, తనరుపు, ప్రాపు,
ప్రోపు, బలుపు, రూపు, వాపు, సొగపు; డంబు, లంబు, జాదుర జాదు
రంబు, గొంబు; గబ్బ; ఉపమ, ఒరిమ, పెరిమ, సరిమ, సా(సో)మ; ఉమ్మి;
తెమ్మి, సొమ్మి; తెల్లమి, నెయ్యమి, బలిమి, వేరమి;- అకము,- అగము,

-అటము,- ఆటము,- అడము,-ఆడము,-అణము,- అనము,-అము,- అరము, -ఆరము,- అలము,- ఇకము,- ఇగము,- ఇతము,- ఉరము,-కరము,-కారము, -తనము,- ము,- ఱికము, మొదలగు ప్రత్యయములతో నంతమగు పదములు; దురము, వేరము; వమ్ము; ఈయ, చాయ; ఇయ్య; అబందర, ఊఁకర, దగర, జవర, జాతర, తందర, తొందర, తొర, దర, దార, నిదుర, నిద్దుర, బమ్మెర, నంకర, వట్ర, వడ్ర (-డ్ల), సెబ్బర (బ్ర); కరా. విణ., తరి, బారి; కొమరు, చదురు, చూకురు; ఒక్కఱి, చిందఱవందఱి, చిచ్చ (-చ్చు) ఱ, చెఱి, చుబ్బనచూఱి, చూఱి, పెఱి. విణ.; చిఱు. విణ.; తుట్టు; మకిల(మైల); గుల్ల, పొల్ల; కాఁగిలి, గేలి, చలి, జోలి, తెక్కలి, దూఁకలి, వెలి; చౌలు; పెల్లు, పొల్లు; అగ్గువ, శేవ, దండువ, నిస్సత్తువ, రవ, వట్రువ, సత్తువ; రవ్వ; చవి, శీవి. పదవి, బలివి; అచ్చరువు, ఆదరువు, ఉత్తరువు, ఉఱవు, గుర్వు, చిత్తరువు, చెయువు (-య్యు), దండువు. దిటవు, బరువు, బలువు, లగువు, విన్ననువు, సులు (-ళు)వు, హితవు; దవ్వు, రువ్వు; ఆంతు, ఆస, క్రక్కస, తట్టస, వలస, వెస; కరకసా; బగి(వి)సి, బైసి, మాసి; ఈసు, ఎరుసు, గోసు, బరుసు, బెరసు, లేసు, సొగసు; తుస్సు; రహి;వయా (-య్యా)ళి; విరళి, విరాళి.

దేహావయవములు, దేహమునకుసంబంధించిన పదార్థములు.

దేశ్యములు.

చెంక; ఎముక; కుతి (-తు; -త్తి. -త్తు)క; గొంతుక; తోలుక; నెఱక; నాలి(లు)క; నాలుక; పునుక; వావిక; వెండ్రుక; డొక్క; డొక్క; కొ(క్రొ)ంకి; ప్రక్క; నెఱఁకు(-ను); అక్కు; బొందుగ; బుగ్గ; జానుగు; పే(ప్రే)గు; పాదుగు; మొ(మో)లుగు; ముచ్చు; ఎఱచి; చాచి; చుంచు; కాచు; బొచ్చు; అంజ; అజ్జ, గజ్జ, బొజ్జ, హజ్జ; చెమ(-మ్మ)ట; పాపట;అట్ట, గిట్ట, చట్ట, పొట్ట, రెట్ట; తుంటి; లవిటి; తొడ, దాడ, పూడ, మెడ; బుడ్డ; కొండి, గుఱికొండి, రొండి; ఒడి; నడ్డి; సాఁడు; చో(సో)డు, నెనదు; బడ్డు, బొడ్డు; కడ(ణ)ఁత; పడ(ణ)త; మూతి; నెత్తి; గొంతు; గవుద, గౌద; బొంది; పిఱుఁదు; జెన; సొన; కను, కాను, గూను, నెఱను, మేను, వీను; కన్ను; చెరఁప; చెంప, లెంప; చెట్టుప, చట్టుప, పూప; రె(ఱె)ప్ప; మూఁపు, వీఁపు; ఆబ, గూబ; దుబ్బ; ఉబ్బ; కామ, చెర(ఱ)మ; బొమ్మ, దొమ్మ, బొమ్మ; ఊ(మూ)ఁపురము, కడ(ళ)వసము, కడా(ళా)సము, కుప(ప్ప - బు)సము, కూసము, చొబలము, నడుము, నడ్ము, నరము, పాచితము, ముడుము, సోణము; ఎమ్ము, కోలెమ్ము; తమ్మె; బుయ్య; పీయి, పియ్య; కీసర, నర, మొర, మోర; ఊపిరి; కొరి, పురి; గగు(-గ్గు)రు, గరు, గోరు, నుదురు, నెత్తురు,

నెత్రు, నోరు; పిఱ్ఱి, బుఱ్ఱి, బొఱ్ఱి; పుఱ్ఱు; తల, మొల; ముల్ల, నల్ల, బుల్ల; అంగిలి; చుల్లి; ఒడలు, కటుమరలు, చూలు, నొసలు; దవ, పెదవి, మావి, మోవి; పే(ప్రే)వు, కుఱువు, గరువు(-సు); క్రొవ్వు; పుసి, ముడుసు, గసుసు; అంకిళ్లు, ఒళ్లు.

వైకృతములు.

చంక; జంగ; ఉచ్చ; గొరిజ(-సె); చప్పట; వట్ట; కుంకటి (కూఁకటి); కండ; ఎడ్డ; ఔడు; ఎడఁద, ఎద; కడుపు (కడ్పు), పొత్తికడుపు; అంగుటము, టికము, మీసము, రొ(ఱొ)మ్ము, చె(చే)యి (చెయ్యి); కోల; వంకి (క్కి)లి; చెవి, సెలవి; కరువు.

జంతువులు

దేశ్యములు

జింక; ఎలుక; జక్కి; కొక్కు; తేఁగ, ఆళుగ; చి(సి)వ(వ్వ)ఁ(ం)గి, జోడ(ణ)ఁ(ం)గి; ముంగి, సో(పో)వంగి; ఎలుగు; ఈఁచు; చుచ్చు; కడుఁజు; వేఁట; పేటి (ఇది ఔపవిభక్తికరూపము; శ. ర. లో ప్రథమగా చూపఁబడినది); దూడ; తత్తడి; మొక్కడి, లేడి; వఱుదు; గోణి; దుంత; ఉడు(-ఱు)త; గిత్త; కడ (ఁడి-ణ, -ణి)ఁతి, ఁతి, క్రోఁతి, పోతు; గోద; ఇబ్బంది, పంది; లేదు; ఎద్దు; దున్న; మలప; వేఁపి; తఱపి, దుప్పి; క్రేపు; గిబ్బ; చింబు; ఉడుము, కిలాతము, జాగిలము, మొఱసడము, సింగిలీకము; పేయ, పెయ్య; గురు, గౌరు; న(అ)ఱ్ఱి; ఏదఱి; ఇఱ్ఱి, టిఱ్ఱి; తోఱ్ఱు; చీలి, పులి; కుందె(-ందే)లు; తోఁడె(-డే)లు; పొటే(-ట్టె, -ట్టే)లు; అ(న)ఱవ, వెంట్రువ; ఆవు, ఎలువు, మావు, మొదవు, నాసి.

వైకృతములు.

గొరక, కుక్క, నక్క, తురికి, కొండెంగ, గోడిగ, వేఁగి, ఏనుఁగు, సలుగు(-వు), పడ్డ, పరికాడు, సాంబ్రా(-ప్రా)ణి, హొత్తి, గాడిద, గున్న, కత్తలాని, ఎనుము, కటకరము, ఖాణము, గుఱ్ఱము, తెగరము, పసర(-ల)ము, వాలము, సింగము, కుదిర, కేసరి, సగ్గారి, తగరు, పిల్ల, తట్టువ, దువ్వి, మస్తీ.

కూరాకుచెట్లు.

దేశ్యములు

గురుగు, గురుజ, తురుజ, వాయి(వి)ంట, ఊడి, బొద్ది, చెంచలి; నెల్లి, తగిరిస.

వైకృతములు.

తుమ్మి, కూర (తోఁటకూర), కొతి(- త్తి)మిరి, చిఱి(- ఱ్ఱి), గోళి.

పొదలు, చిన్నవృక్షములు.

దేశ్యములు.

బెండ, జిల్లె(- ల్లే)డు, తంగె(- ంగే)డు, వాలుడు, ఉచి(- చ్చి)ఁత, అంట్రింత, పత్తి, ప్రత్తి, కలబంద, మైద; ఉత్తరేను, ప్రబ్బ(లి), ఓమము, తగరము, దుత్తూరము, గగ్గెర, ఆకుపత్రి, గలిజె(- జే)రు, పల్లె(- ల్లే)రు, ఈల, వెంపలి, బలుసు.

వైకృతములు.

వంగ, గోరఁట, వా (వ్రా)ఁకుడు, ఉమ్మెత(- త్త), చేమంతి. గోను, సదాప, ఆసుదము, దవనము, నేపాళము; గంజాయి, కాఁచర, గొరవి, తొళసి.

ఉద్భిజ్జములకు సంబంధించిన పేళ్లు.

దేశ్యములు.

తొంబక, గూక, పుడుక, పొరక, బొసిక, కంకి, పోకి, లేకి, మా(మ్రా)ఁకు, ఆకు, ఱెకు, దుంగ, ముంగ, చేగ(- వ), పఱిగ, బొండిగ, సురిగ, నాఁగు, నూఁగు, చిదుగు, చొరుగు(- వు), మోలుగు, వెలుగు, గగ్గు(లు); నీయంచ, ఊచ, పీచు, గింజ, గుంజు, తాఁట, దూఁట, గంట, తొంట, పంట, కవట, జవట, రాట, రివట (రివ్వ, రెమ్మ), వేట; పొట్ట, మట్ట; చెట్టు, పొట్టు; మండ; ఊడ, వారడ; కురిడి; గడ్డి; తూఁడు; బెండు; గడు, పేడు, మొరడు (మ్రోడు, మోడు), రాడు; ప(ప్ర)త్తి; బొంతు; పొద; దూది; దుద్దు; ఈన; నన; మ్రాను, వెన్ను; క(క్ర)ంప; దుంప; కలప; పూప; చొప్ప, తప్ప, తుప్ప, రెంబ(- బ్బ, - మ్మ); దబ్బ, కొమ(- మ్మ), కోమ, తొడిమ; నొడుము, సవసము, ఫలసాయము, బియ్యము, బూసము, బొండ (- ండా, - ండల, - ండ్ల, - ండ్లా)ము, ముంగాము, ముక్కుటము, కాయ; టె(తె)ంకాయ; తప్పకాయ; కొబ్బెర, తంకర, నార, బూగర; విరి, అకరు, కారు, గి(గు)జురు, చిగు(వు)రు, తలిరు, పసరు, పైరు, పొదరు, వేరు; తొఱ(- ఱ్ఱ), బుఱ్ఱ; గె(గొ)ల, తొల, బూల; తోలు, దిగ్గోలు, ములు; దవ, పలవ; చివ్వ, దవ్వ; ఎండువు(గు)లు; మొ(మో)వు (మొవ్వ), పాళ; పిసికిళ్లు.

వైకృతములు.

గుడక; మొక్క; తీఁగ; పట్ట; దంటు; కాఁడ; మొగడ; బరడు; పూ; దుబ్బు; పుప్పము; సస్సెము, సేద్యము; జబర, బొబ్బర, పత్తిరి (పత్రి), తీవ; పువు(- వ్వు), పూవు.

పుష్పములు.

దేశ్యములు.

తొగ; మాదెన; అల్లి; తొప

వైకృతములు.

తమ్మి, తామర, కలువ(కల్వ).

ఉద్భిజ్జములు.

1. తృణములు.

దేశ్యములు.

పచ్చిక, ఎరక, పూచిక, పొఱక; వెఱకు, పోకు; ఓంగ, పోనుగు, పూచి; తుంటు; బరసట: అంత్రిఱక, ఎక, బొద, గాబ(షు), దుబ్బు(-మ్ము); గాదము, మోదయము, కాండ్ర, దూసరి, ఫూరి, అగ్గ(వ్రు-)గు: తెల్లు; అంటెస, కిక్కస.

వైకృతములు

పర్యాటకము; ఊదర, వెదురు.

తీగలు.

దేశ్యములు.

జిబిలిక; పెంకి, పుచ్చ; చిక్కుడు, రేగుడు; కోరింద; తంబ, కరభుజము దూసర, నల్లె(-ల్లే)రు; బీఱ, సొఱ(-జ్జ); ప్రబ్బలి, బచ్చలి; దోస.

వైకృతములు.

ఏలకి; జాజి (జాది); దొండ; సోమి(మె)ద; కాకర, కట్ల, పొట్ల.

సస్యములు.

దేశ్యములు.

తఱక; వంకె; ఆరుగ, చెన(-న్న)గి. సనగి, నూగు (-వు) ప్రా. (పా) సంగు, బరపట, చోడి; అఱవము; తమి(-వి,-వ్వి) ద; కంది, కాంబోది, జొన్న, కంబు, కుసుమ, చామ, జలమ, బుడమ, కుసుమము, జన (-ను)ము, నాము, మినుము, వెల (లు) వడము, నక్కెర, పెసర, పరి, దినసరి, దూసరి, (వరి, కొఱ (-ఱ్ఱ) ఆవ, ఉలవ, - నూంపు (-గు), సంబావు, పునాస, అక్కుళ్లు ఆళ్లు.

వైకృతములు.

వరగ, సనగ, సజ్జ, గోగుమ. రాజనము, బొబ్బర, తొగి (-వ)రి, నివ (-వ్వ)రి (నీవరి), వరి, ధనియాలు. యవ(లు), సాసువు(లు).

మూలములు.

దేశ్యములు.

వెల్లఁకి, ఇంజేటి, ఈఁజేటి, గొట్టి, చేమ, పెండలము, గాఁజర, పీచర, పెన్నేరు, ఉల్లి, కలువ, నువు, నూవు, నువ్వు, గబ్బిస, గెనసు.

వైకృతములు.

చెంగల్వకోష్టు, శొంఠి, సదాముస్తె, పసుపు, వసనాభి, అల్లము, కచోరము, అతివస, వస.

చెట్లు.

దేశ్యములు.

ఉసిరిక, ఓక, కరక, నూఁక, పేచిక, ములక, తుమి(-మ్మి) కి, వెలికి, వెలఁగ, మంగ, మ్రంగ, మొగలింగ, చిందుగ, తేగ, ముగ్గ, చెన్నఁగి (-ంగి), ఉల్లంగి, మోళంగి, విరిగి, నురిగి, గోఁగు (గోను), రేఁగు (రేను, రేవు), అందుగు; ఇందుగు, ఊడుగు, కానుగు, గలుగు, గోణ (-లు) గు, చిలుగు, చందుగు, జలుగు, జీలుగు, బూరుగు, మోదుగు, గ (గ్ర) చ్చ, మాచి, గ్రాఁజ, నీరిజ, కాజి, కుప్పెంట, అంటి, అర (-స)ఁటి, ఎరువంటి, ఆయిటి, ఊటి, మోరటి, కలిగొట్టు, మిండ, ఇబ్బెడ, బందెడ, బొడ్డ, తాఁడి, జీడి, మేడి, ఇరుగు (వు)డు, ఉరుముడు, కుంకుడు, నేరె (-రే)డు, పులుగుడు, నురుగుడు, జిడ్డు, చొక్కణ, అత్తి, తుత్తి, అబ్బెంద, ఉలింద, ఏద, కొడిది, కొద్ది, ఒద్ద, అంకెన, గి (ది)ంటెన, గుంపెన, మంకెన, మామెన, మోదన, విన్న, జిన్న జెన్న, తొన్న, దిన్న, ఇప్ప, ఇప్పి, పుప్పి, జు (దు) ట్టుపు, దబ్బ, గొబ్బి, కునుమ, బుడమ, తుమ్మ, నిమ్మ, కొమ్మి, తమ్మి, దాసనము, పేము, బరగడము, బోడత (-స) రము, మోడము, వేము, సేళము, సోమిదము, టె (తె) ంకాయ, ఉండ్ర, ఉడుసర, కొబ్బెర, గార, చండ్ర, తాండ్ర, నెక్కర, పాపర, పేపర, మండ్ర, ఆవిరి, కందారి, తుత్తిరి, పులిసరి, పులుగరి, పుల్లరి, జౌరు, గన్నె (-న్నే)రు, బీఱ, పలుమేరు, ఈల, చిల్ల, కత్తలి, చుక్కలి, పూలి, వెక్కలి, బొబ్బలి, మొగలి, అల్లి, కొల్లి, ఓడాలు, ఉవ్వ, రావి (-గి); జువ్వి, మోదువు, బూరువు, ఇదువు, అందువు, ఆకలివె, ఉండ్రస, ఎంగెస, కొక్కెస, బగిస; వేఁగిస, సెలను, మాదావళి, బిళ్లు.

వైకృతములు

గొజ్జ (-జ్జె)ఁగ, చాఁగ, గేదఁగి, బొరంగి, బొట్టుగు, లొద్దుగు, మెంచ, కాఁచి, గురిజ, నారింజ, పొగ (వ)డ, ఈదాడు, కోఁదాడు, గుము (-మ్మ) డు, చె (జె) ముడు, తాడు, మా (రె) రేడు, చింత, ఇల్లింద, కసింద, కడప,

జామ, అంబాళము, అడ్డసరము, కంపిల్లము, కజ్జూరము, కాంచనము, గుగ్గిలము, తినాసము, ది(గి)రిసె(న)ము, బా(వా)రి(డి)జ(ం)ము, నారికడము, చనుపకము, గజ్జరము, పేృంకడ (న) ము, జమ్మి, కాసర, గంబు (-ంబూ)ర(-రా); కవిరి, ఉంబరు, బందారు, వెలు(-లు) తుదు, చాఱ, కారుకొట్రి (-ల్లి), కట్ల, కంగేలి, తక్కలి, ఇంగువ, లట్టువ (లట్వ), కోవి, బొట్టువు, అవిశ, పనస.

పక్షులు.

దేశ్యములు.

కరక, కుటాక, పిచ్చి(-చ్చు)క, ఉల్లంకి, లకుముకి, వలికి, డేగ, పోలుగ, గున్నంగి, పొన్నంగి, గుండగి, బెలంచి, పరజ, పుంజు, అడుజు, పెడుజు, కురుజు, కైజు, జిట్ట, పెట్ట, కనుబంటి, గోరటి, గొరబకి, కరకు, పురె(-రే)డు, లగుడు, ఏటిరి(ట్రి)ంత, నేలాంపు, డాబ, కంకణము, జున్ను, నమ్మి, నెమ్మి, ఉల్లాము, ఓరణము, కడపరము, గిబ్బలము, చెంచడము, వాజము వేసడ(ర)ము, (వేట్స్రము), సాళువ(-ళ్వ)ము, కంసణాయి, గబ్బిడా(-లా)యి, జినువాయి, వెన్నడాయి, ఎబ్బెర, చీపర, పారి, బైరి, వైల, నమిలి, నెమలి, నెమ్మిలి, నెవిలి, చిలవ, జీనువ, బెళవ, బోరువ, గువ్వ

వైకృతములు:

గోరంక, చిలుక, లావుక, కాకి, కొంగ, అంచ, కొ(క్రొ)ంచ, కముజు (కాంజు, కంజు), కోరడు, గిడ్డు, చీద, చింద, గ(గ్ర)ద్ద, గద్దు, గూబ, కేరజము, పరితము, పారువ(-ర్వ)ము (పావురము), సారణము, కొక్కెరాయి, పావురాయి, కక్కెర, కొక్కెర, గోర, వె(బె)గ్గురు, కోగ(-వె, -వి, -యి, -యె)ల, ఆడె(-డే)లు, జక్క(-క్కు)వ, తీతువు.

జలచరములు.

i. చేపలు

దేశ్యములు

బల్లెంక, తిటికి, పోలుగ, వాలుగ(-వ), ముచ్చంగి, సొరంగి, మలుగు, వంజు, ఉరుజ, ఉణుజు, పుల్లరుజు, మెత్తడి, కఱవాడు, కొరద, చేప, రామ, వంజరము, వజ్జిరము; బొమ్మిడాయ, రొయ్య, చిత్తర, తువ(-వ్వ)ర, తూవర, తూర, కొఱ(ఱ్ఱ), చాఱ, చోఱ, తూల, జెల్ల, ఇల్లవ, పోలువ, మడవ, కాగిస, పొలస, బేడిస, మిసి, మట్టగిడుసు.

వైకృతములు.

ఉలుచ, చాఱ.

THE KUPPUSWAMI SASTRI
RESEARCH INSTITUTE,
MADRAS-4.

(ii) ఇతరములు.

దేశ్యములు.

నత్త, కప్ప, గోదురు, మొసలి, తాఁబే(-మే)లు.

వైకృతములు.

జలగ, ఎండ్రి, పీతి, ఎండ్రకాయ.

కీటకములు.

దేశ్యములు.

మూఁగ, ఈగ, మిడు(ఱు)ఁగు, నచ్చు, అడు(-ఱు)జు, కడు(-ఱు)జు, కొణ(-ఱు)జు పిడుజు, పముజు, చిమ(-మ్మ)ట, తేఁటి చీడ, మిడుత, తుమ్మెద, చెలఁది, పిడుదు, ఈపి, ఎన్నెమ, గామ, చీమ, దోమ, నుసుమ, బూగర, ఈరు, మిణుఁగురు, నల్లి, బూసి, ఇ(ఉ)సుళ్లు.

వైకృతములు.

వడ్లచిలుక, చెలగము, కడు(ఱు), దురు(కందురు), చెదలుఁ పురుగు(-వు) (పుర్వు, ప్రువ్వు).

సరీసృపములు.

దేశ్యములు.

ఎమిడిక, నల్లిక, వెలుచ(వెల్చు), నలికించు, త్రాఁచు, పెరజు, తొండ, నలికిరి, జెజె(-జ్రీ), ఊసరవెల్లి, చిలువ, గౌళి(గవుళి).

వైకృతములు

సప్పము; నాగు(-వు)రు(లు), బల్లి.

ఆహారము.

దేశ్యములు.

గటక, మెతుక, కూకు, పుడు(-ఱు)కు(లు), ఓ (హో)ళిగ, పొఁగు, అప్పచి(చ్చి), నంజ, బజ్జి, ఓమటి, దోమటి, నిప్పటి, సంకటి, తోడంటు, అట్టు, ఒబ్బట్టు, నిప్పట్టు, ద్రబ్బెడ, కాడి, పాడి, తిండి; ఇడి, కడి, పచ్చడి, కూడు, నంజుడు, బెడద, మెడుద, ఇడ్డెన, కాను, జున్ను, తోఁప, పులుప, పప్పు, తోఁపు, కుడుపు, పప్పు, అంబళిము, కుడుము, తొంగళిము, పానకము, పొంగ రము, బెల్లము, మండ-(డా)ము, వంటకము, సైఁదము, కొట్రు, గోదారి, చేమిరి, అత్తెసరు, తైరు, తేట, పేలు(లు), చల్ల, అంబలి, పొంగలి, బువ్వ, చోవి, పులుసు, గుగ్గిళ్లు.

వైకృతములు.

మండెఁగ, మజ్జిగ, పాగు, లడ్డు, దాణ, ఆమెత, గాతి, పాకీన (ప్రాకెన, ప్రాకెన్న), అప్పడ(-ళ)ము, అప్పము, ఆపో(పో) స(సా)నము, ఆరోగిణము, ఓగి(-యి)రము, ఓరెము, కజ్జా(-జ్జా)యము, కవణము, కాణము, గాసము, చక్కిలము, తిమ్మనము, పండేరము, పణ్యారము, పులగము, (పుల్గము), పూర్ణము, బోనము, మోదకము, లడ్డువము (లడ్వము), సాదము, పాయి, సిగర(-రి), చక్కెర, పంచదార, చారు, ఉక్కెఱ, జావ, వెలవ, బానసము = వంట, వంటసాల, బానసము = వంటపాత్ర.

వస్త్రములు.

దేశ్యములు.

నెఱిక, అవిక (త్రైక). చింకి(-ంపి), టెక్కి, గుడిగి, గోంగు, చెఱఁగు, చెంగు, గోఁచి, నేరాజు, పట్టు, తగటి, తరిటి, గోఁటు, తగటు, రెట్టు, పావడ, గుండ (గుడ్డ), గొంగడి, మడి, మడత, విత్త, దొవతి, తొప్పి, చాఁపు, జీ(జే)బు, కందళము, కుప(-ప్ప,-బు)సము, కూసము, గింటెము, చెకము, చలా(-ల్ల,-ల్లా)డము, జానము, తో(త్రో)పారము, పేరణి, -ణము, పక్కెర, పొట్టము, బొట్టము,పీణ(-ణా)ము, సుగ్గడితము; ఉల్లారు, కంగోరు, పీలి, పోరున, వలువ (వల్వ), ముసువు, వలువు, రేసు(గుడ్డ), మూఁదాళి.

వైకృతములు.

అంగరేకు, అంగి (-ంగీ), జిను (-లు)ఁగు (-వు), కచ్చ, పంజ, పయ(-య్యా)ట (పైట), దుప్పటి, ఉల్లడ, నుంజడి, పాఁత, గంత, పయ్యె(-య్యె)ద, చన్నుగప్పు, జనుకాణము, కచ్చడము, దుప్ప(వ్వ)టము. పచ్చడము, పడము, పుట్టము, చీర, తెర, కుచ్చెల(-ళ్లు), సేల, సే(సా)లు, వేష్టువు, తివాసి, కంబళి.

ఆభరణములు

దేశ్యములు

కొలికి, ఆకు, వరకు, తీఁగ, ఒగిదిగ, పోగు, లు(లో)డుగు, ఒంజ, బురజ, ఒంటు(లు), తమ్మంటు, చుట్టు, పట్టెడ, బుగడ, బొగడ, తగడు, తాయెత్తు, బొద్దు, జంపు(లు), కమ్మ, కంకణము, నేవడ(ళ)ము, నేహారము, పెండ(ండా,ండే)రము, సూసకము, ఒవిర, ముంగర, పేరు, ముక్కఱ, బిల్ల, తాలి, మావలి, జవ, లేవ, తొడవు, లొబ్బెస తాళి.

వైకృతములు.

సరిగ, దండ, సరడు, అందె, జుబ్బ, డాబు, ఒడ్డాణము, కలువడము, పతకము, పాడగము, పాయవట్టము, సవరము, అందియ, కంటసరి.

మల్లబంధములు, మల్లసాధనములు.

దేశ్యములు.

లోలొంక, చడి(-లి)కి, పట్టు, చాంగణ, కొణత, చేబ, కందణము, కల్లము, కళివరము, గాయమానము = ఒకశస్త్రవిద్య, తాళము, పణము, రెడ్డిగము, కిర్ల, కొక్కిన, తొక్కిన.

వైకృతములు.

డోకా(-క్క)రము.

వాద్యవిశేషములు, తత్సంబంధములగు పదములు

దేశ్యములు.

డుబుడక్క, చుయ్యంకి, తీగ, నరగ, చెఱంగు, చెంగు, గంట, గుమ్మెట(-త), కైముడి, బైసణ, కరిడి, ఉరుమ, తుడుము, వీర(-రా)ణము, తారమారి, అగురు, ఒళవు.

వైకృతములు.

వాయిదము = వాద్యము, ఉడుక(-క్క), బూరగి, తప్పెట, పంబ, నాగసరము, నిస్సానము, కిన్నెర, బూర, మద్దెల

ఆటలు

దేశ్యములు.

ఇఱికి, ఉంజి, నట్ట, పగడ, గుడ్డి, చక్కిణి, నొంచి, కత్తి, జిల్ల, ఉల్లి.

వైకృతములు.

చదరంగము, జూజ(-ద)ము, బొంగరము.

నాట్యము.

దేశ్యములు.

తీరుకు, బజ్జడి, సారు.

వైకృతములు.

పేరణి, జంత్రము, నాటకము, పె(ప్రె)క్కణము, పేంకణము, సేరణము, కట్టరము.

అశ్వగతులు.

దేశ్యములు.

ఉలుక్కు, పుటము, దువాళము.

వైకృతములు.

చౌపుటము, నిబ్బరము.

సంగీతము.

దేశ్యములు.

జతి, సువ్వాల, సువ్వాలాల, జంపెలు.

వైకృతములు.

ఆలతి, సోదాన, కాయసు, తందనను, గవళిసు(లు), సరము, రాయి, జోల (-వ), దరువు.

స్థలవాచకములు.

దేశ్యములు.

లంక; అటి (-ట్టి)క; ఇక్క; ఒలికి; కెలంకు (-ను), కోలంకు (-ను), గవంకు (-ను); బంకు; పడకు; విటిగి; పరుగు (-వు); కాణయాచి (కాణాచి); అచ్చి; అంచు; గంజ, నంజ; ఉజ్జ, వరుజు; ముందట, మేట; కట్ట, పుట్ట, మిట్ట, మెట్ట; లొట్ట (-ట); గుంటి; కోటు; తెట్టు, తొట్టు, నట్టు; అండ; ఎడ, ఎదురు గడ, కెడ, చేరుగడ, జాడ, పట్టడ, మడ, మేడ; అంగడి, కొట్టడి, గడి, పుల్లుడి; చౌకు, గాడు, వెరడు, పోడు, బీడు వీడు; పుంత; జగతి, వలతి; మంద; తుద, సుద; ఒ (వ) ద్ద, బిద్ద; గొంది; గది, బొంది, వది, విడిది; లొద్ది; మీందు, క్రిందు; అన, మొన; సూతిని; లోను, వెను (-న్ను), తెన్ను, మిన్ను, విన్ను, వెన్ను; కొంప, లొంప; అరప; డెప్ప; తెలపి, చేసుపు (-ర్పు), డా (దా) పు, తూరుపు, వైపు; నెప్పు; ఎడమ కనుము, గనిమ, సీమ; అలంగము, అళము, ఉప్పళము, ఎడము, ఆణియము, ఏసాదము, ఓలము, కందకము, కంపరము, కుప్పము, కురాళము, కయి (కై) వారము, కొలా (ల్లా) రము (కొలారు), క్రొత్తడ (-ళ) ము, గుడ్డ (-డ్డా) ము, డా (దా) పురము, తావలము, దద్దడము, నెత్తము, పల్లము, పాటకము, పోలము, బిడారము, బియ్యారము, బొక్కసము, సాహిణము; లోయ; కయ్య; పై; ఓర, కర, కొండ్ర, పడమర, మట్ర, ఆడు (-ళు) వరి, ఉద్దరి, ఎడారి: గండారు, నగ (వ) రు, బిడారు, మోరు; ద (డ) గ్గఱ, పఱ, పాతఱ, వఱ, పట్టు, పుట్టు; అట్టు, మిట్టు; కోవెల, మసెల, మూల, మోసల; ఎల్ల; కుఱంగలి, గుబ్బలి, చెంగలి,

డా (దా) కలి, నలి; చదలు, నల్లిండ్లు, పలు, పెడలు; - ఇల్లు; అట్టువ, ఎగువ, ఏఱువ, కందువ, కురుప, క్రేవ, తో (త్రో) వ, నరవ, పడువ, పారువ, బడువ, బాడువ, లోవ, సడవ, స (సొ) వ; దా, గవి; ఇరవు, ఇరువు, ఎడవు, తావు, తెరువు (ర్వు), దావు, నెలవు; పొరువు, బిడువు, రేవు, కోన, సరన, చవు (చా) కళి, వాళి.

వైకృతములు.

కలఁకు; ఉప్పరిగ, జగ; బగి; మాఁకుగు; కో(క్రో)ంచ, పంచ; రచ్చ; కంచి; కోట, పేట, బాట, గుట్ట; గట్టు; కొండ; కడ, పఱగడ; గడ్డ, గుడి; పల్లుడు; గుంత, సంత; అగడిత; వాఁగరత; అంతస్తు; ఒడ్డాది, వీది; సందు; ఉజ్జని; తిప్ప; గొబ; గుబ్బ, దిబ్బ; దిమ్మ; పుడమి; అంకణము, అంతిపురము, ఎగ్గతము, ఏలము, కళ్లము, కొట్ట (-ట్టా)ము, కొండము, గాతము, గీము, గుండము, గు(గూ)డారము (గుడారు, గూడారు), గొల్లము, చదుకము, చౌపదము, జగము, తానకము, దక్కినము, దివాణము, దీము, దువారము, దేవళము, దోరము, పచా (-సా)రము, పట్నము, బందిగము, మసనము, మళయాళము, లాయము, వాగళ (-ళ్ల)ము, సజ్జారము, సారంగము, ఇమ్ము; వాయ, మేర; అంతిపురి, ఓవరి, దరి, దారి; చూరు, పసారు; కడపల, కొంచమల, మల, సాల; సోలు, బయలు, బైలు, పల్లు; కరువ, నడవ, మండువా; దీవి; తావు, మాడువు, సత్తరువు; దవ్వు.

పృథ్వీ తత్త్వమునకు సంబంధించిన పేళ్లు.

దేశ్యములు.

పడుసు, పఱకు, బండ; రేగ (వ) డ (డి); చగు (-వు)డు (చౌడు); చలుప; ఱప్ప; ఇసుము, దుమారము, దుము, మొరను (-ర్ము); దుమ్ము; రా (ఱా)యి; ఎక్కిలి; కల్లు.

వైకృతములు.

గులక; గొడిగ; మట్టి; సుద్ద; మన్ను; గరుము, లప్పము; కంకర; తొగరి; గరువు(-స).

నీటికి సంబంధించిన పదములు.

దేశ్యములు.

కరక, పుక్కి; చదుకు; బుడగ; నురుఁగు; చొదుగు; వెంచ; మాచు; ఱొచ్చు; కలుఁజు, నింట; ఊట, నిట్ట; ఊఁటు; దొరుగండి; తడి, నుడి; లొండు; కరడు, వరఁత, వ్రంత; పఱక; పఱద, బురద, వఱద, పంకెన, వాన, సోన; కొలను (-ల్ను); చిలుప; రొంపి; త్రొంపు; ఊబి, మ(మ్రు)బ్బు, చెలఱు

చెమ్మ; ఒప్పరము, కరడము, వసంతము; నెమ్ము, క(క్ర)య్య; ను(నూ)యి (నుయ్యి); జక్కర, తుట్ర, జవేరి; కోనె (నే)ఱు, జంబేఱు; వఱ్ఱు, ఏఱు, వాల్లు; అక్కలి, ఉబ్బలి, కడలి, వండలి, వెల్లి; ఆగడపలు, కడలు, దొరగడలు, మొగులు; కాలువ, ఈఱువ, పఱువ, వరవ, వెల్లువ, దొరవి, దొరువు, నుఱువు; తళ్లు, తుంపిళ్లు, వంగుళ్లు

వైకృతములు.

వాఁక; పంకి; కొలఁకు (-ను,-కువు); తరఁగి, వాఁగు, కుంట, గుంట, జడి; ఉప్పెన, జమున; పెన్న, తేమ; అంపాచారము, ఇగ (వ)ము, ఈము, కంకణము, సందర (-ంద్ర)ము, దమ్ము; తుంప (= ప్ప)ర (-రు), సీకు, జెల, సెల; జాలు (వు); జ(ద)ల్లు, బావి, కె (కే)ళ (ళా) కు (కూ)ళి.

వాయువునకు సంబంధించిన పదములు.

దేశ్యములు.

ఈద; గాడుపు; మమ్ము, ఈదర, తెమ్మెర, పయ (-య్య)ర (పైర), సుర; గాలి; వీవలి, కరువ (ర్వ)లి.

వైకృతములు.

సరము, ఉసుఱు.

తేజోవాచకములు.

దేశ్యములు.

కణఁకు; పొగ (-వ); నీడ; కొరడు, త్రాడు, పదడు, మిను, సొబను; మిన్ను, విన్ను; మెఱుపు; నిప్పు; రోయి (-య్యి); ఊదర; ఆవిరి, కప్పిరి; దూగఱ; నిగు (వు)ఱు (నీఱు); వెన్నెల; ఎరగ (-వ)లి; వైరవులు (వైరాలు), కొఱవి; బుసి, గుడుసు, పిసాళి.

వైకృతములు.

సెక (-గ,-వ); చుక్క, రిక్క; -గ్గి చిచ్చు, చిత్త, బూతి, కిత్తి (-త్తు), బూడిద (-డ్డ), పరిది, బూది, అగిని, సని, ఉబ్బ, ఫుబ్బ, ఆసము, ఇంగ (-ంగా,-ంగి) లము, ఉప్పరము, గాము, దయ్యము, దూపము, నీటిదయ్యము, పాటము, బనుమము.

గృహోపకరణములు, వృత్తిసాధనములు మొదలయినవి.

దేశ్యములు.

అదక, అబక, ఉతక, నులక(-ల్క), గిరక, గిలక, గుంటక, చిత్రిక, తేటిక, దాక, పొరక, బత్తళిక, అలంకి, బొంకి; పక్క; లిక్కి, చిలుకు; అడ్డి

గ(లు), గానుగ, గొడ(-ఱ)గ, నొగ, బొరిగ, సలగ(-వ), హ(అ)రిగ; అలుగు, కరుగు, గిడుగు, గొడుగు; మ్రుగ్గు; పుచ్చు, గొణిజ(-ద); సజ్జ; కురుఁజు; పంజు; పరఁటు; వెంటు; చేటు, సమ్మెటు; అట్టు, గిట్టు, తెట్టు, అరఁటి, దోఁటి సురఁటి; వెంటి; కుంపటి, చింగోటి, చిల్లోటి, తక్కుటి, పల్లటి, పొరకటి, బరిటె; ఉట్టి, చట్టి, తట్టి, తొట్టి, లొట్టి; కీటు, కూటు, బొండ, అట్టెడ, గూడ, అరడ, గెడ, జల్లెడ; పట్టెడ, పాలడ, పాఁడ, బత్తెడ; గాఁడి; బండి, కొరడి, తిక్కడి, దూఁబిడి, నెగడి, పిడి, ముప్పిడి, సరవడి; సిడి; దడ్డి, బుడ్డి; గూఁడు; చెండు, ది(ద్రి)ండు; కొఱడు, కోడు, చరుగుడు, తాఁడు, దబ్బుడు, మొగడు, సురడు, ఱరిణ, వారిణ; పక్కణి; కరకణే; ఊడిగ, పణాత, బడిత, మోణాత; దుత్త, మొత్త; బవంతి, పుల్లతి; చేఁద; ప్రమి(-మ్మి)ద, బూద; కుంది, సయ్యంది; పాది, పొది; వారధి, ఎడ్డెన, కందెన, గూన, డొంకెన దసెన, మరసాన, వంతెన, వాఱెన, వీవన, దువ్వెన; ఐరేని, జీను; చాఁప; దుంప అగప, క(గ) డప, గొనప(-మ), తడప, తాప, తేప, దొప్ప; కలాఁపి, తల్లఁపి; కలయంపి, త్రంపి; చానపి; కొడుపు, కోపు, దూర్పు, తెలుపు, తాగుపు, పలుపు, పానుపు, వాసనకొడుపు; కొప్పు, చెప్పు; డాబ, సిబ్బి; కొడమ, బొటిమ, బొడిమ; లిమ్మ; కొలిమి; కాపంతము, కమ(మ్మ)టము, కలువ(ల్వ)ము, కవ్వము, కూచము, కోదండము, గంటము, గనయము, గునపము, గుంబ(-మ్మ)ము, గొట్టము, గొండె(-oడ్లె)ము, చట్టువము. చిల్లము, చీరణ(-ర్ణ)ము, జుంజ (-oజా)ము, తండసము, దబ్బనము, ద(ది)బ్బడము, దుందుము, దురాడము, డెంచనము, డో(ద్రో)ణ(ణా)ము, పడవలము, పాపటము, పెనము, బదరి కము, బలపము, బీగము, భోషాణము, మాద (-దా)నళము, ముగ్గము, మల కడము, ముటము, మొక(-క్క)రము, అంపము, సేసము, హడపము, సంగ డము, పొరణము, స్రావణము; కొమ్మ; కొయ్య, డా(దా)యి, పొ(ప్రొ) యి(-య్యి) (ప్రొయి); తత్తెర, దాఁగర, పంట్ర, పొగర; ఉరి, జింజిరి, నారి, పరి, పిరి, ఏరు, ఓరు, కదురు, చీఁపురు, తేరు, దగరు, పన్నారు, పాలేరు, అఱ, పాఱ, వాగఱ; అఱ్ఱ; కొఱు, కఱ్ఱు, కొఱ్ఱు, గొఱ్ఱు; తిఱ్ఱి, ఎత్తెల, ఒడి సెల, కోల, చీల, తొట్టె(ట్టె)ల, (తొట్ల), పల, వసల, సల, సీల; గల్ల, జల్ల; లొల్ల, ఉలి, కొడవలి, తిరుగలి, దాక(-గ)లి, పొక్కలి, మరవలి, లాలి, విడ వలి; జల్లి; కోఁతిపుల్లలు, అంతికలు, ఉద్దాలు, కొమరులు, గుండ్రలు, చాఁపలు, జతిగెలు, పాలెలు, పావటీలు, పూజెగులు, మగఁలు, ఱోలు, లాళలు, లూడుపులు; దాకల్లు; అలవ, కట్టువ, కత్తువ, కో(క్రో)వ, సిలువ; జువ్వ; గండరువు, మేరువు, సంబాగువు; దోఁకిస, బిస, వాస(ము); తరకసా;

ఉత్తరాసి, కుసి, పిసి; ఇరుసు; బొలుసు, నెరసు, బొరుసు; కాసె; ఎత్తళి, మిళ్లి; పిళ్లు, సిళ్లు.

వైకృతములు.

గోరక, పలక, గుబక; సంజోక, సోక, వంకి; గొడగ, పడగ; బండగు; కమ్మచ్చు; గుంజ, పింజ; సంపెట, పీట; బుట్ట, వట్ట, కంక(-ంగ)టి, త్రికట్టి, దివ (-వ్వ)టీ; సగటు, ఓడ, గడ, గోడ, జల్లెడ, తక్కె(-క్కే)డ, అట్టడి, గుండు, జోడు, సరుడు, తె(త్రె)డ్డు, ద్రుడ్డు, దోరణ, బరణి, వంకిణి, అగస్త, గొణత, బాడిత, తంతి, కత్తి, వత్తి, కుంద, సూది, దామెన, నిచ్చెన, దోన, సాన, గుబ్బ; ఉమి(మ్మి), అంకుసము, అందలము, అడ్డనము, అత్తెము, అద్దము, అరదము, ఆవము, ఉగ్గము, ఏత(-తా)ము, కంచరము, కంబము, కక్కసము, కగ్గము, కణజము, కరగసము, కరవటము, కరాటము, కల్లియ (-ల్లై,-ళ్య)ము, కొలపము, గాల(-లా)ము, గూట(-టా)ము, గొలపము, గోరోజనము, గోర జము, చిక్కము, తమగము, తొండము, దూలము, నిబ్బరము, పంజళము, పంజరము, పగ్గము, పదరము, పలకము, పొత్తరము, ప్రగ్గము, బంద(-ందా)ము, రాటన (-ట్న)ము, వంక (కా)ము, వడము, క(క్ర)క్కెర, కత్తెర, కటారి, కరాచురి, చు(చూ)రి(-రీ), ప్రహరి, బారి(-రీ), చేరు(-లు), కట్టి, జాల, కట్లి, కప్పలి, గుద్దలి, గొడ్డలి, నాగలి, రోకలి, కీలు, నాగె(-గే)లు, పావలు, సంబవులు, సంబా(-మ్మా)ళిగలు, కటువు, బాడిస, మందస.

యుద్ధమునకు సంబంధించిన పేళ్లు.

దేశ్యములు.

కోటి, కొట్టి, జిద్దు, అని, కలను, తూపు, తొడుపు, అడిదము, అత్తలము, కత్తళము, కయ్యము, చదలము, చిల్లాడము, జగడము, తరకసము, దెప్పము, బొందళము, బొమిడి(డీ)కము, మొగ(-గ్గ)రము, మోహరము, రంజకము, సబళము, సిడము, సిరాణము, కంగారు, బాదరు, అంపలు, ఒలు, అంప-కోల, ఎసలు, విలు(-ల్లు), పడవ, కైదువు, మలువు, కంగిస, బరిస, కిరుసు.

వైకృతములు.

లగ్గ, జముదాడి. సింగా(-ంగి)ణి, లగ్గదింపు, అంబు, గొనయము, జముదళము, నారసము, సూయాణము, కత్తివాతియమ్ము, జోడమ్ము, తరవరి, టారు, కరవాలు, వాలు.

వ్రాతకు సంబంధించిన పదములు.

దేశ్యములు.

ఆడి, వ్రాత, కలము, సంతకము, వ్రాయి, గీలు, గెలు, కవలు, వ్రాలు, వహి.

వైకృతములు.

లేక, పోరట, పడి, అక్కరము, అజ్జము, అట్టము, కడితము, కబ్బము, పన్నము, పొత్తము, ప్రాగబ్బము, బడితపారము, పనస.

విఱుగుట, నలఁగుట, మొదలగు భావములకు సంబంధించిన పేళ్లు.

దేశ్యములు.

చీలిక, తునుక, బీటిక, ముక్క, మొఱికి. కఱుకు, కళుకు, నగ్గు, నుగ్గు, నూచ, నఱుజు, బీట, తూఁటు, పే(బే)టు, నసిగొట్టు, దొండి, బగ్గండి, పొడి, ఎదులుడి, త్రుంపుడు, బ్రుంగుడు, వంగుడు, విఱుగుడు, బొత్త, బొంద, బద్ద, బడపి, త్రుంపు, దుంకము, పొడుము, బెజ్జము; సురుము, పాయ, బదగ, బ్రిద్దర, తిరి, తుమురు, వందఱ, చిల్లి, చిదురలు, చిదురు (-ద్రు)పలు, పాలు, దువ్వ, నుసి, నలుసు.

వైకృతములు.

చెక్క, వ్రక్క; చక్కు; గుండ; పిండి; తుండము; బద్ద, వ్రప్పు; తుండము, బెలము, నున్నము; వ్రయ్య; చిందఱ; గండరులు.

సమూహ వాచకములు.

దేశ్యములు.

కుఱుకు; తెగ(వ), తొగ(వ); త్రోఁట, అంట, తిట్ట; దండు; కీతి, దొంతి; మోద; గుది; లొద్ద; కోన, పన; చేను, ఊప; కప్ప, కుప్ప, తెప్ప, లప్ప; గుంపు, పదుపు(-వు); చిమ్మ; గమి, గుమి, వామి; అట్టము, ఈనము, కభాడము, కి(కీ)లారము, జొంపము తుటుము, మూవటము, సుడుసు; ఉమ్ము; తంపర, దొంతర, దోర; కొడు, గుబు(-యి)గు, జుజులు; దాలి, పడలు; కవ(- వ్వ, - ప్ప), తోట్టువ; తెట్టువు, ఒడుపు.

వైకృతములు.

ప్రోక; తిగ(-వ); పో(ప్రో)గు(-వు); జంట, జమట, పెంపు, కాదు, పత్తి; మంద; కాన; కేనుపు; తమ్మి, పోతము, బల్గము, బణ్ణము, బృందము, మొత్తము; బారు; జమ(-మి)లి; అడవి, వరుస, ఒసి, రాసి

ధ్వనికి సంబంధించిన పదములు.

దేశ్యములు.

కేక, నసుకు, పుసుకు, పొటుకు; నంగి; మాట, ముచ్చట; ను(నో)డి, నవ(వ్వ)డి; చప్పుడు; కూఁత, నత్తి; అంతు; బూతు; ఒద్దు; దీవ(-వె)న, వెలుచన; గోరప; అంపు; అఱపు, ఉఱుపు, పిలుపు; బొబ్బ; తిడిమ్మి; అలబలము

కంటసము, క్రొక్కాగము, ను(నో)శికారము, బేరజము; కుయి (-య్యి), కూయి; ఒండ్రు, బద్దుర; చెనుపరి; నెగ్గుకు, పదుకు; డ(ద)బ్బఱ; పట్టు; విళంగిలు, సడుగులు, ఉలివు, హారువు, తోన్న, త్రస్సు; త్రుస్సు; ఊళ; ర (త) వళి; పేళ్లు.

వైకృతములు.

గీఁక; తెనుఁగు; గ్రుచ్చు; సామెత, రొద; నాదు; సద్దు; ఉంబ; అఱవము, ఇచ్చకము. కన్నడము, పలము, పలవరము, రోదాళము, సకినము, సారము; బాస; కరుసు: రవళి(-లి), రవాళ.

రుచులు.

దేశ్యములు.

చేఁదు, వేదు; ఉప్పన, కమ్మన, చప్పన. తియ్యన, తీయన, పుల్లన; పుల్ల.

వైకృతములు.

కారము; తొగ(-వ)ర; ఒగరు.

రంగులు

దేశ్యములు.

వెలుక, జొత్తు, కందు, పండక, పల్పులవ, పసను, కెంపు, తెలుపు, కప్పు, దోర, కత్తరి, కావిరి, కారు, జేగు (వు)రు, తొగ(-వ)రు, పసరు, పుల, పుల్ల, నీలి, వెలి, బొల్లి, లాలు, చెవ్వ, డాళు.

వైకృతములు.

పలుక, మసక; రంగు; పచ్చ; జాజు(-దు); మంజటి; రంగుపాణి; ఎఱ్ఱన, గవరన, చామన, తెల్లన, నల్లన. పచ్చన, పలుక (-ల్క)న, పచ్చన బచ్చెన, మసకన, వెలవెలన, వెల్ల; విన్న; ఎఱుపు, తెలుపు, నలుపు, పసుపు; కుసుమ, చామ, కసీసము, కుంకుము, కుసుమము, చామనము; పయ్య; వెలకు; కఱ; ఎఱ్ఱ, కఱ్ఱ; కవిల, తెల, నల; తెల్ల, పల్ల, వెల్ల; తెలి; మసి.

రోగములు.

దేశ్యములు.

వేఁకి, అక్కి; డ(ద)గ్గు; తీఁట; బొట్ట; తెమడ, దడ; ఉంగడి, నరిడి, నీరుడి, లాడి; చుండు, పుండు, రొంపు(-డ్డు); చిరుగుడు, పొరుడు, పు(ప్రు)ంగుడు, పొక్కుడు, మంగుడు; మోఁద, గా(గ్రా)ద, దురద, మాద; బేగి; లిద్ది; రొంప; కులుప, చొడిప; పుప్పి, కుఱుపు, వగరుపు; త్రుప్పు, పుప్పు; కుసుమ; ఉలుము, కదుము, కురము, చిడుము, చీము, పడిసెము, ఐర, దామర, పత,

పొర; ఆవిరి, మారి; కిసరు, తొండరు, వగరు; జిల, దూల, బల్లి; నలి, నాలి, నులి; అఱుదెవులు, తెగు(-వు)లు; కోవ, నవ; చెవ్వ, జవ్వ; గన, నస; క(గ)ళ్ల.

వైకృతములు.

రసిక; మక్క, జడ్డు; కంతి; కడి(-ణి)తి; చలిది(-ద్దు); దద్దు, సోబ; జలుబు; ఉబ్బసము, దొందము, పాచ(-స)నము, పోటకము, సిబ్బెము, దిమ్మ; ఓకర; దద్దురు; కామాల; వె(ఎ)క్కిలి; రసి.

కొలతలు.

దేశ్యములు.

పరక; పుట్టి; చిట్టి, పడికట్టు; ఆమడ, పడి; ముంత; జుత్తి; రతి; గిద్ద; జేన, పదును; అడిగము, ఇల్లము, ఎళ్లము, కలము, చవలము, చిన్నము, ధడియము, పణము, మరకము, వీసము; చేర, బార, మూర, వార; కుచ్చెల, కొల, కాలు, తవ్వ.

వైకృతములు.

ప్రక్క, మణుఁగు, అడ్డ, మాన, పంపు, ఏబులము (ఏబదలము), కుంచము, తులము, తూము, పదలము, పలము, పుంజము, మాసము, సేరు, సోల, జెత్తలి, బారువ, కోను, వీసె.

కాలవాచకములు.

దేశ్యములు.

పూఁట, పుంట, ఏట, పురట, ఏఁడు, నాఁడు, నిరుడు, తరి, కంతు, ఏఁడాది, ఉగాది, తవన, ఆమని, అ(హ, ప)దను, మున్ను, రే(తే)పు, సేపు, తరుణము, కాఁదారి (మాఁదారి), పారి, చిత్తడి, తఱి, నెల, పగ(-వ)లు, సావి, గసువు.

వైకృతములు.

వేసఁగి(-వి), సంజ, గంట, చౌతి, సీతు(వు), తేద, పొ(ప్రొ)ద్దు, సరిప్రొద్దు, ప్రేపు, పున్నమ, పాడ్యమి, అతివాసము, గడియారము, జాము, నిముసము, పక్కము, మూర్తము, లగనము, లగ్గము, తదియ, విదియ, రే(తే)యి, రెయి(రే), రాతిరి, అపరాత్రి, కారు, అమవ(-మా)స, నిసి.

పాత్రలు.

దేశ్యములు.

అటిక, పన(-ర)ఁటి, అరిమెనకుండ(లు) సగ్గిడ, గిండి, మూఁకుడు, పిడుత, కొడుము, గంగాళము, గడము, తాంబాళము, దబ్బడము, బందడ(-ల)ము, తపెల, వెసల, పక్కాలి, బాణలి, అంట్లు, ప్రవ్వ, లోవి.

వైకృతములు.

అలికి, గరగ, తళిగ, పడిగ, లడ్డిగ, పొట, గట్టు, కుండ, బాన, చిప్ప, చెంబు, అరివాణము, ఆలాయము, కంచము, గోలెము, చెరవము, కప్పెర, కొప్పర, మల్ల, కడవ, బాండువ.

నాణెములు, ధనము, ధనసంబంధములగు పదములు.

దేశ్యములు.

చివుక, నిరుకు, పోరచి, వెచ్చు, శేడ, మాడ, రవణి, చుంగుడు, రుద్దు, క్రొంత, అరిత్థ, టీపు, ముడుపు, అప్పు, నేబు, ఒడమి, కట్నము, తారసము, దమ్మము, దరణము, నాతము, పైకము, మొలాము, మోలము, హంగకము, సచ్చము, ఏదుర, పిర, కోరు, ఓలి, కూలి, ఉంకువ, కుదువ, ఎరవు.

వైకృతములు.

పరక, ముచ్చోక, బాశిగ, బొట్టు, దమ్మిడి, వడ్డి, అణా, గుత్త, సొత్తు, ఏగాని, కాని, ఉలుప, డబ్బు, అరణము, జీతము, టంకము, పసదనము, బత్తెము, లంచము, సంబడ(-ళ)ము, సొమ్ము, రూపాయి, రో(యి), దినారి, సిరి, మొహరీ; బండారు, సావలా, రువ్వ, ఉద్దరువు, సంచకరువు, కాసు.

పన్నులు మొదలయినవి.

దేశ్యములు.

కానుక, పంజి, పన్ను, కప్పము, దాణము, పలచము, విర(-రా)ళము, అరి, ఇల్లరి, పుల్లరి, ఉంబళి.

వైకృతములు.

పంగము, సిద్దాయము, సుంకము.

లోహములు మొదలయినవి.

దేశ్యములు.

తెంట, శేగడ, శేడ, మాడ, పైడి, [illegible], ప్రత్తడి(-ళి), సత్తు, కడాని, కెంపు, కుళుపు, గోతుపు, తరాపు, ఇందుప్పు, ఇనుము; కుందనము, తుతి (-త్తి) నాగము, మడికాసు.

పైకృతములు.

రాగి, పలుగు, పచ్చ, కంచు, సుహా(-హ్వా)ణి, మిన్న, అ(హా)రిదళము, ఇంగిలి(-లీ)కము, చెందిర (-ంద్ర)ము, తగ(వ)రము, నవాపారము, పగ(-వ) డము, పటికము, పాదరసము, బంగ(-ంగా)రము, బండవలము, బండారము, బోళము, మానికము, మైలుతుత్తము, ఇతనము, సంచము, సిందు(-ందూ) రము, సొన్నము, కయ్యూర, ఉదిరి, బంగారు(వు), సోరు.

గంధము.

దేశ్యములు.

వాడ, గత్తు, గొత్తు, వేదు.

ఎరువు.

దేశ్యములు.

పరచి, పేడ, గత్త, చెత్త, కసను, కలుపు, గాబు, దిబ్బ, గవతము, గొబ్బరము, చెదారము, కొప్పెర, ఎరువు.

వైకృతము.

కసవు.

చెట్లు, సస్యములు, వ్యవసాయము, మొదలగువానికి సంబంధించిన పదములు.

దేశ్యములు.

చింక (లు), కొంక, డొంక, బంక, ఈడిక, ఈరిక, ఉముక, గఱిక, గొలక, చివక, చువక, మెఱిక (లు) నుంకు, ఆకు, చీకాకు, తడుకు, ప్రాకు, ముక్క (లు), సెలగ, ఎండుగు (లు), కద్దు, సాగు, కొలుచు, నెచ్చు, పిచ్చు, గుంజు, గుజ్జు, తొఅట, పరట, జిట్ట, కట్టుగడ, సడ, క్రేడి; ఒగుడు, జాడు, తవు (తొ) డు, నూఁగుడు, సాంబ్రాణి, కుడితి, వెద, గోఁదు, తొస, పుల్లెన. దొంపు, క (గ) నుపు, చీపు, పోపు, అత్తము, అనుము, ఆనుగము, ఏలారము, కనుము, గుఱుము (లు) జాజ (-జా) ము, తుకము, పావడము, మునుము, వళాగ్రము, వి త్తనము, సేవ్యము, తొట్ర, పోతరి, కనురు, గుఱురు, జి(జీ)గు(వు)రు, పిసరు. తొట్టి, నాఱు, మొల్ల, పావలి, గొప్పలు, చాలు, చేరుడులు (చేరుళ్లు), పులు, పెసలు, పేలలు, ప్రాలు, బొరుగు (వు) లు, పిల్లు, పుల్లు, ముల్లు, మొదవ, చువ్వ, తసి, మోను.

వైకృతములు.

పెడక, పోక; తొక్క, వక్క, తప్పెట, పాపట, గొంటు, సద, పాదు, బొదన, చికిని, ఆరబము, కడిలము, గండివనము, చికినము, దుండిగము, భాగము(లు), బీరిజము, బేసము, అమడలు, అక్షింతలు, తెట్టువ.

తెనుఁగునందలి యాదృచ్ఛిక శబ్దజాలమును బై విధముగ వేర్వేఱు వర్గములుగ పదముల యంతముల ప్రకార మేర్పఱిచితిమి. ఏవర్గములోనికిని జేర్చుటకు వీలులేక నిలిచిపోయిన పదములు సుమారిన్నూఱు మిగిలినవి. కొలఁదిగ జాఱిపోయియు నుండును.

వై పదములలో దేశ్యములు వైకృతములు నను విభాగము చేయఁబడినది. దేశ్యపదముల యంతములే వైకృతపదములకును నవే యర్థములలో వచ్చియుండుటను చదువరులు గమనించియుందురు. ఇదిగాక కొన్నిపదములు వైకృతములుగను, ఆ పదముల వికారరూపములే దేశ్యములుగను నిరూపింపఁబడుటను గూడ గమనింపవచ్చును. దేశ్యములుగ శబ్దరత్నాకరకారుఁడు నిరూపించిన యనేకపదములు స్పష్టముగ వైకృతము లయియున్నవి. గొంచె మోపికతోఁ బ్రాకృత వర్ణపరిణామమును మనసునందుంచుకొని యాలోచించినచో నింకననేకములను వైకృతములని నిరూపింప వీలగును. కొన్ని యన్యదేశ్యములని 'యన్యదేశ్య పదజాలమను శీర్షిక క్రిందఁ నిరూపింపఁబడినవి దేశ్యములని శబ్దరత్నాకరకారుఁ డుదాహరించిన యనేక పదముల వైకృతత్వమును కొలఁది కాలములోఁ బ్రచురింపఁ బోవుచున్న నిఘంటువున నిరూపింపఁ బోవుచున్నాను.

పైశాచీభాష

ప్రాకృత వైయాకరణులను ప్రాచ్యులు, ప్రతీచ్యులు నని రెండు శాఖలవారిగ విభజింపవచ్చును. వీరిలో వరరుచి మార్గానుయాయులు ప్రాచ్యులు; వాల్మీకి మార్గానుయాయులు ప్రతీచ్యులు. వరరుచి ప్రాకృత ప్రకాశికను వ్రాసెను. దీనికి భామహుఁడు వ్యాఖ్యను రచించెను. భామహుఁడు కాశ్మీరదేశస్థుఁ డగుటచే ప్రాచ్యులును బ్రతీచ్యులు నాతని ననుసరించుచుందురు. వరరుచి మార్గము ననుసరించినవారు రామశర్మ తర్కవాగీశుఁడు, మార్కండేయుఁడు ననువారు. రామశర్మ ప్రాకృతకల్పతరువును వ్రాసెను. మార్కండేయుఁడు ప్రాకృతసర్వస్వమును వ్రాసెను. మార్కండేయుఁడు అపభ్రంశమునుగూర్చి వ్రాయునప్పుడు ప్రాకృతకల్పతరువు నుండి శ్లోకముల నుదాహరించియుండుటచే రామశర్మకంటె తిరువాతి వాఁడనుట స్పష్టము. ఇతఁడు ఓఢ్రదేశవాసి. రామశర్మ తన వ్యాకరణమున కాధారములుగ లంకేశ్వరుఁడు, రావణుఁడు, అనువారి గ్రంథములఁ బేర్కొని యున్నాఁడు. ఇతఁడు 'ప్రాకృత కామధేను'వను గ్రంథమును వ్రాసినాఁడఁట. ఆతఁడే రావణుఁడను పేర నీ ప్రాకృతకామధేనువునకు 'ప్రాకృత లంకేశ్వర'మను వ్యాఖ్యను వ్రాసెనఁట. మార్కండేయుఁడు తనకుఁ బ్రమాణ గ్రంథములుగ శాకల్య. భరత, కోహల, వరరుచి, భామహ, వసంతరాజాదులను బేర్కొనియున్నాఁడు. వీరిలో శాకల్య, కోహలులను గూర్చి ప్రాకృతసర్వస్వమున నుదాహరింపఁ బడిన శ్లోకములవలనఁదప్ప మఱేమియుఁ దెలియదు. భరతుఁడు సుప్రసిద్ధుఁడు. వసంతరాజు ప్రాకృతప్రకాశికకు 'ప్రాకృత సంజీవని' యను వ్యాఖ్యను రచించెను. మార్కండేయుఁడే కాక కర్పూర

మంజరీ వ్యాఖ్యాకారుఁడగు వాసుదేవుఁడును నీతని గ్రంథములనుండి యుదాహరించి యున్నాఁడు.

ప్రతీచీ సంప్రదాయము ప్రకారము వాల్మీకి ననుసరించినవారిలో ముఖ్యులు త్రివిక్రమ, లక్ష్మీధర, సింహరాజ, హేమచంద్రులు. త్రివిక్రముఁడు ప్రాకృతవ్యాకరణమును, లక్ష్మీధరుఁడు షడ్భాషాచంద్రికను, సింహరాజు ప్రాకృత రూపావతారమును, హేమచంద్రుఁడు ప్రాకృతవ్యాకరణమును రచించిరి.

ఈ రెండు శాఖలవారి గ్రంథములకును జాలభేదములు గలవు. చిన్న విషయముల నటుంచినను, వారేర్పఱిచిన గణములలో నొకదాని కొకటి పొందదు; ముఖ్యముగఁ బైశాచీ ప్రాకృత విషయమున నీ రెండుశాఖలవారి గ్రంథములును బరస్పర విరుద్ధములుగ నున్నవి. వాల్మీకి చెప్పిన పైశాచి వరరుచి నిరూపించిన పైశాచి కానే కాదు. వాల్మీకి ఒక్క 'ద' కారము మాత్రము 'త'కారమగునని చెప్పెను. వరరుచి సంప్రదాయమువారు వర్గ తృతీయ, చతుర్థాక్షరము లన్నియు వర్గ ప్రథమ, ద్వితీయాక్షరము లగుననిరి. వాల్మీకి సంప్రదాయమువారు వరరుచిపైశాచిని వర్ణించిరి కాని, దానికి చూలికాపైశాచియను పేరిడి, మూఁడు సూత్రములను మాత్రము చెప్పి, దానిని పైశాచిలోని యొకచిన్న యవాంతరభేదముగ గణించిరి. వరరుచి సంప్రదాయమువారు పైశాచియం దేశభేదములను నిరూపించిరి. వీనిలో నేదియు ప్రతీచీసంప్రదాయమువారి పైశాచితో సరిపోదు.

హేమచంద్రుఁడు వాల్మీకి పైశాచిని వివరించుచు ననేకోదాహరణముల నిచ్చెను; కాని యా యుదాహరణముల నేగ్రంథములనుండి సంగ్రహించెనో తెలుపలేదు. అవి గుణాఢ్యుని బృహత్కథనుండి యుదాహృతములని కొందఱుపండితులు తలంతురు.

పైని వివరించిన రెండు సంప్రదాయములవారును ప్రాకృతము వ్యవహారభ్రష్టమయిన కాలమున తమ వ్యాకరణములను వ్రాసిరి. కావున వారికి ప్రాకృత కావ్యములే యాధారము లయ్యెను. ఆ గ్రంథముల నుపయోగించుటయందు ప్రాచ్యు లెక్కుడునైపుణ్యమును జూపిరి. వారు తాము చేకొన్న గ్రంథముల నామములను దెలుపుచు వచ్చిరి. ప్రతీచ్యులు తమ యుదాహరణముల నెందుండి చేకొనిరో తెలిపియుండలేదు. కావున వారి వ్రాఁతల కాధారము లెవ్వియో తెలియదు. ప్రాచ్యుల వ్యాకరణము లెక్కుడుప్రమాణములుగా నున్నవి.

షడ్భాషలని చెప్పఁబడు ప్రాకృతములు గ్రాంథికములు. వానిలో నొకొక్కదానికిని ననేక వ్యావహారికరూపము లుండెను. వీనినిగూర్చి మనకం

తగాఁ దెలియదు. గ్రాంధిక ప్రాకృతములలోఁ గూడ పైశాచిని గూర్చి మనకుఁ దెలియునది చాలఁ గొంచెమే. పైశాచి యనునది కేకయదేశ ప్రాకృతమని కొందఱి యభిప్రాయము. కొందఱు చూలికాపైశాచి యను మఱియొక భేదమును దెలిపిరి. మార్కండేయుఁడు కేకయ, శౌరసేన, పాంచాల భేదములచే పైశాచి మూఁడు విధములనెను. ఆతఁడు 'కాంచీదేశీయ, పాండ్య, పాంచాల, గౌడ, మాగధ, వ్రాచడ, దాక్షిణాత్య, శౌరసేన, కైకయ, శాబర, ద్రావిడములని పైశాచి పదునొకండు విధములని కొందఱందురనియు, అందు తాను చెప్పిన మూఁడే గ్రాంధిక ప్రాకృతములనియుఁ జెప్పెను. లక్ష్మీధరుఁడు పైశాచిని (1) నియత పైశాచి, అనఁగా నాయా పిశాచజను లితర దేశములందు చేర్చి ఉుగ వాడునది (2) పిశాచదేశజ పైశాచి, అనఁగా పిశాచజనులు తమ దేశమునందు వాడుకొనునది అని రెండువిధములుగ నుదాహరించెను. పాండ్య, కేకయ, బాహ్లిక, సింహ(సహ్య), నేపాల, కుంతల, సుధేష్ణ భోజ, గాంధార, హైవ, కన్నోజన (కాన్యకుబ్జ) దేశములు పిశాచదేశములని యాతని యభిప్రాయము. వీనిలో హైవ యనునది తుళువదేశమని లాసెను గారెకుఁ డభిప్రాయపడెను. భోజ యనుటకు భోట యనునది రూపాంతరము. భోట యనునది నేఁటి టిబెట్టు. సుధేష్ణదేశ మెద్దియో తెలియదు. తక్కినవి సుప్రసిద్ధములు.

రామశర్మ తర్కవాగీశుఁడు పైశాచిలో (1) కేకయ (2) శూరసేన (3) పాంచాల (4) గౌడ (5) మాగధ (6) వ్రాచడ (7) సూక్ష్మభేద (8) భాషా విశుద్ధ (9) అర్ధశుద్ధ (10) చతుష్పాద విశుద్ధ (11) అశుద్ధ అను పదునొకండు భేదములను దెలిపెను. వీనిలో మొదటి యేడును శుద్ధములు; తక్కినవి సంకీర్ణములు. సంకీర్ణములలో 55 భేదములుండవచ్చునని రామశర్మ యభిప్రాయము.

పైశాచీ భాష లనునవి పాలిభాషకు స్థానిక వికారములని సర్ జార్జ్ ఎ. గ్రియర్సన్ గా రభిప్రాయపడుచున్నారు అట్లనుకొనినచో దప్పు ప్రతీచ్య సంప్రదాయము ననుసరించిన ప్రాకృతలాక్ష[illegible] తెలిపిన పైశాచీ భేదములలో భారతవర్షమున కుత్తరమున నున్న భోటభాషయు, దక్షిణమున నున్న పాండ్య, ద్రావిడ భాషలను జేరుటకు వీలులేదని యాతఁడు తెలిపియున్నాఁడు. * పాలిభాష మాగధీ ప్రాకృతము ప్రకృతిగాఁ గలది. అది యనేక ఇండో ఆర్యభాషలతో మిశ్రమ మైనది కొన్ని విషయములందిందు పైశాచీ భాషల సంపర్కము కలిగినది. ఇదిగాక పాలిభాషకు జన్మస్థాన మయిన తక్షశిలా

* The Home of literary Pali : Sir R. G. Bhandarcar's Commemoration Volume.

ప్రాంతము కేకయ దేశములోనిది. కేకయ పైశాచికము ప్రామాణిక పైశాచీ భాష యని లాక్షణికులందఱును నంగీకరించియున్నారు.

ఆంధ్రమునకు పైశాచీభాష మూలమని యొకయభిప్రాయము గలదు. గుణాఢ్యుఁడు తన బృహత్కథను శాలివాహనుఁడను నాంధ్రరాజునాస్థానమున పైశాచీభాషలో రచించెనని గాథగలదు. ఆంధ్రరాజుల శాసనములకును పాలిభాషకును దగ్గఱ సంబంధమున్నది. ఆనాఁటి యాంధ్రభాషయే యభివృద్ధిఁగొందుచు నితరభాషలతోడి సంపర్కమువలన నేఁటియాంధ్రభాషగాఁ బరిణమించియుండినయెడల నేఁటి యాంధ్రభాషకును పైశాచికిని సంబంధమును దెలిసికొనఁ బ్రయత్నించుట యుపయోగకారి కాకపోదు. కాని, ప్రాచీన పైశాచి కుదాహరణముగ బృహత్కథలోని వని తలంచి లాక్షణికు లుదాహరించిన రెండుమూఁడుపదములు తప్ప మఱేమియు మిగిలియుండలేదు. కావున, ప్రాచీనపైశాచీభాషలకుఁ బ్రతినిధులని సర్ జార్జి గ్రియర్సనుగారు నిర్ధారణ చేసిన నేఁటి దర్దిక(Dardic)భాషలనుగూర్చి తెలిసికొనుట యుక్తమగుచున్నది.

ఆర్యభాషాకుటుంబము ఇండో-యూరోపియను భాషలకు సంబంధించిన దనుట సుప్రసిద్ధము. ఆర్యభాషాకుటుంబము (1) ఐరేనియను లేక ఏరేనియను లేక ఏరోనో - ఆర్యభాషలు (2) ఇండో - ఆర్య, లేక సంస్కృతీయ ఇండో - ఆర్యభాషలు, అను రెండుశాఖలుగ విభజింపఁబడుచున్నది. వీనిలో ఐరేని యను భాషలు (i) పెర్షియను (ii) పెర్షియనుతప్ప తక్కినవి అనువర్గములుగ నేర్పడును. పైశాచీభాషలు పెర్షియనుకాని ఐరేనియనుభాషలకు సంబంధించి యున్నవి. ఇవి (1) ఆఫ్ఘనిస్థానములోని లఘ్మాను (Laghman) ప్రదేశమున మాట్లాడఁబడు పాషాయీభాష (2) కొన్ని కాఫిరుభాషలు - వీనిలో బాష్గలీ (Bashgali), వయి (Wai), కలాషా భాషలు ముఖ్యములు. (3) చిత్రాలు దేశపు భాషయగు ఖోవారు (Khowar) (4) దానికి సమీపమున నున్న గిల్గిత్ దేశమునందు వాడుకలోనున్న షినా (Shina) అనునవి. ఈ షినాభాష పైశాచీభాషలలో దర్దు (Dard) వర్గమునకుఁ జేరినట్టియు, నన్నిటికంటె దక్షిణమున నున్నట్టియు కాశ్మీరభాషకును, నేఁడు పష్టో (Pashto) భాష కమితముగ లోఁబడుచున్న సింధునదీప్రాంతమండలియు, స్వాత్ - కోహిస్థానమండలియు మిశ్రభాషలకును మూలముగ నున్నది. ఖోవారు భాష స్వతంత్రభాషగ నున్నది. కాఫిరుభాష లయిదయినను గలవు; వీనిలో వీనికి భాషాస్వరూపమునఁ జాలభేదము గలదు. మిక్కిలియుఁ బశ్చిమమున నున్న వసిన్ వెరి(Wasin-Veri) భాష శుద్ధ - ఐరేనియను భాషయగు మంజానిభాషతో స్వరసంప్రదాయమున కొన్నిపోలికలను గలిగియున్నది. ఈ పైశాచీభాషలన్నియు నేఁడు


పైశాచీ భాషలు
వ్యాపించిన మార్గమును
చూపు
పటము.
పాంచాల
సుదేష్ణ
సంస్కృతభాష
యేర్పడిన
ప్రదేశము
వ్రాచడ
శౌరసేన
నేపాల
మగధ
వింధ్యపర్వతము
ఐతరేయ
బ్రాహ్మణనాటి
ఆంధ్రులు
కుంతల
దాక్షిణాత్య
పాండ్య
సింహళ

బ్రిటిష్ఇండియాకు వాయవ్యదిశను హిందూకుష్పర్వతములచే మూఁడు దిక్కుల చుట్టుకొనఁబడిన ప్రదేశము నాక్రమించి యున్నవి.

పైశాచీభాషల యీ యాదిమప్రదేశము ప్రాకృతలాక్షణికుల యభిప్రాయమున కనుగుణముగనే యున్నది. మార్కండేయుఁడు (17-వ శతాబ్దము) కాంచీదేశీయ, పాండ్య, పాంచాల, గౌడ, మగధ, వ్రాచడ, దాక్షిణాత్య, శౌరసేన, కేకయ (కైకయ), శబర, ద్రావిడ, దేశములందు పైశాచీభాషలు మాట్లాడఁబడుచుండెనని తెలుపుచు నందు కైకేయ, శౌరసేన, పాంచాలదేశములందలి పైశాచీభాషలు నాగరములని, అనఁగా ప్రామాణికము లని చెప్పియున్నాఁడు. రామతర్కవాగీశుఁడు (17-వ శతాబ్దము) పైశాచీభాష కైకయ, ఛస్క (?) భేదములచే రెండువిధములుగ నున్నదనియు, మాగధ్యాది ప్రధానప్రాకృతముల యుచ్చారణము మాఱుటవలన అశుద్ధపైశాచికభాష లేర్పడుననియుఁ దెలిపియున్నాఁడు. లక్ష్మీధరుఁడు పైశాచీభాషలకు పాండ్య, కేకయ, బాహ్లిక, సింహ(ళ?), నేపాళ, కుంతల, సుధేష్ణ, భోట, గాంధార, హైవ, కన్నోజన దేశములు స్థానములుగఁ జెప్పియున్నాఁడు.

పై పిశాచదేశములపట్టికలను బట్టి యొకపటము నేర్పాటుచేసికొనినచో వారు భారతవర్షమున వ్యాపించిన మార్గము తేటపడఁగలదు. అట్టిపటము వలన పిశాచజనులు రెండుమార్గములనుబట్టి యీదేశమున వ్యాపించిరని తెలిసికొనఁగలము. సౌకర్యముకొఱకు కేకయ, బాహ్లికులు ప్రధాన పిశాచజను లగుటచే నొకటి కేకయ మార్గమనియు, నొకటి బాహ్లికమార్గమనియు నందము. కేకయులు హిమవత్పర్వతపాదభూముల ననుసరించి సుధేష్ణ, హైమ, నేపాలమార్గమున భోటదేశమువఱకు వ్యాపించిరి. అచ్చట గొప్పపర్వతము లడ్డురాఁగా దక్షిణమునకు దిగి మగధదేశము నాక్రమించుకొనిరి. అచ్చటనుండి యొకశాఖ గౌడదేశమునకుఁ బోయెను. మఱియొకశాఖవారు పశ్చిమమునకు దాటితీసి వింధ్యపర్వతములను జేరికొనిరి. ఈ వింధ్యపర్వత పరిసరప్రదేశము లే మైత్రేయబ్రాహ్మణకాలమునాఁటి యాంధ్రాది పిశాచజనుల కాటపట్టయి యుండెను. ఈ యాంధ్రశాఖ పశ్చిమమున నాసికవఱకును దక్షిణమునఁ గుంతలమువఱకును వ్యాపించెను. ఇట్లుండఁగా బాహ్లికులును బశ్చిమతీరమున దక్షిణమార్గ మనుసరించి ఛస్క, వ్రాచడ, శౌరసేనమార్గమున నాసికవఱకును వ్యాపించిరి. ఇచట కేకయ శాఖయగు నాంధ్రులకును బాహ్లికశాఖకును సంబంధము మఱలఁ గలిగెను. ఇచ్చటనుండి యీ పిశాచజనులు దక్షిణముగ నన్నిదిక్కులకును వ్యాపించిరి. అందు గొందఱు కన్నోజనమార్గమునఁ గుంతల దేశము నాక్రమించిరి. కొందఱు తూర్పుతీరమువఱకు వ్యాపించి కాంచీదేశము నుండి దక్షిణముగ తూర్పుసముద్రతీరము ననుసరించి వ్యాపించిరి. వీరే కాంచీ,

551-వ పుట కెదురుగ.


పైశాచీ భాషలు
వ్యాపించిన మార్గమును
చూపు
పటము.
పాంచాల
సంస్కృతభాష
ఏర్పడిన
ప్రదేశము
నేపాల
శౌరసేన
వింధ్యపర్వతము
మగధ
కళింగము
కుంతల
దాక్షిణాత్య
పాండ్య
సింహళ

బ్రిటిష్ఇండియాకు వాయవ్యదిశను హిందూకుష్పర్వతములచే మూఁడు దిక్కుల చుట్టుకొనఁబడిన ప్రదేశము నాక్రమించి యున్నవి.

పైశాచీభాషల యీ యాదిమప్రదేశము ప్రాకృతలాక్షణికుల యభిప్రాయమున కనుగుణముగనే యున్నది. మార్కండేయుఁడు (17-వ శతాబ్దము) కాంచీదేశీయ, పాండ్య, పాంచాల, గౌడ, మగధ, వ్రాచడ, దాక్షిణాత్య, శౌరసేన, కేకయ (కైకయ), శబర, ద్రావిడ, దేశములందు పైశాచీభాషలు మాట్లాడఁబడుచుండెనని తెలుపుచు నందు కైకేయ, శౌరసేన, పాంచాలదేశములందలి పైశాచీభాషలు నాగరములని యనఁగా ప్రామాణికము లని చెప్పియున్నాఁడు. రామతర్కవాగీశుఁడు (17-వ శతాబ్దము) పైశాచీభాష కైకయ, ఛస్క (?) భేదములచే రెండువిధములుగ నున్నదనియు, మాగధ్యాది ప్రధానప్రాకృతముల యుచ్చారణము నాటుటవలన అశుద్ధపైశాచికభాష లేర్పడుననియుఁ దెలిపియున్నాఁడు. లక్ష్మీధరుఁడు పైశాచీభాషలకు పాండ్య, కేకయ, బాహ్లిక, సింహ(శ?), నేపాళ, కుంతల, సుధేష్ణ, బోట, గాంధార, హైవ, కనోజనదేశములు స్థానములుగఁ జెప్పియున్నాఁడు.

పై పిశాచదేశములపట్టికలను బట్టి యొకపటము నేర్పాటుచేసికొనినచో వారు భారతవర్షమున వ్యాపించిన మార్గము తేటపడఁగలదు. అట్టిపటము వలన పిశాచజనులు రెండుమార్గములనుబట్టి యీ దేశమున వ్యాపించిరని తెలిసికొనఁగలము. సౌకర్యముకొఱకు కేకయ, బాహ్లికులు ప్రధాన పిశాచ జను లగుటచే నొకటి కేకయ మార్గమనియు, నొకటి బాహ్లికమార్గమనియు నందము. కేకయులు హిమవత్పర్వతపాదభూముల ననుసరించి సుధేష్ణ, హైమ, నేపాలమార్గమున బోటదేశమువఱకు వ్యాపించిరి. అచ్చట గొప్పపర్వతము లడ్డురాఁగా దక్షిణమునకు దిగి మగధదేశము నాక్రమించుకొనిరి. అచ్చటనుండి యొకశాఖ గౌడదేశమునకుఁ బోయెను. మఱియొకశాఖవారు పశ్చిమమునకు దారితీసి వింధ్యపర్వతములను జేరికొనిరి. ఈ వింధ్యపర్వత పరిసరప్రదేశములే యైతరేయబ్రాహ్మణకాలమునాఁటి యాంధ్రాది పిశాచజనుల కాటపట్టయి యుండెను. ఈ యాంధ్రశాఖ పశ్చిమమున నాసికవఱకును దక్షిణమునఁ గుంతలమువఱకును వ్యాపించెను. ఇట్లుండఁగా బాహ్లికులును బశ్చిమతీరమున దక్షిణమార్గ మనుసరించి ఛస్క, వ్రాచడ, శౌరసేనమార్గమున నాసికవఱకును వ్యాపించిరి. ఇచట కేకయ శాఖయగు నాంధ్రులకును బాహ్లికశాఖకును సంబంధము మఱలఁ గలిగెను. ఇచ్చటనుండి యీ పిశాచజనులు దక్షిణముగ నన్నిదిక్కులకును వ్యాపించిరి. అందు గొందఱు కనోజనమార్గమునఁ గుంతల దేశము నాక్రమించిరి. కొందఱు తూర్పుతీరమువఱకు వ్యాపించి కాంచీదేశము నుండి దక్షిణముగ తూర్పుసముద్రతీరము ననుసరించి వ్యాపించిరి. వీరే కాంచీ,

దాక్షిణాత్య, పాండ్య, సింహళశాఖలవారు ఈ శాఖలవారు మఱలఁ బశ్చిమమునకు వ్యాపించి తొల్లిటి బాహ్లీకశాఖవారితోఁ గలిసికొనిరి. కొందఱు సింహళమునకు దారితీసిరి. ఈరీతిగా వింధ్యపర్వతములకు దక్షిణప్రదేశమంతయుఁ బిశాచాక్రాంతమయ్యెను. వింధ్యపర్వతముల కుత్తరమున వారు హిమవత్పర్వతపాదభూములందును, మగధదేశమునందును సింధునదీమార్గమునఁ బశ్చిమప్రదేశములందును మాత్రము నిబిడముగ నెలకొనిరి.

ఇదియంతయును నార్యులకును నైరేనియనులకును మతవిషయములందు భేదాభిప్రాయములు గలిగి, కలహములు జనించుటకు ముందుగనే జరిగినది. ఆర్య - ఐరేనియనుల చీలికకు పూర్వమే, అనఁగా ఐరేనియనుభాషప్రత్యేకవ్యక్తిత్వమును బొందక పూర్వమే యీపిశాచజనులిండియాయందు ప్రవేశించిరని గ్రియర్సను పండితుఁ డభిప్రాయపడుచున్నాఁడు. కావున పైశాచీభాషలు వైదికభాషకనంతరమును, ఐరేనియనుభాషకు పూర్వమునను గల ఆర్య - ఐరేనియనుభాషావస్థను దెలుపుచున్నవని యాతనితలంపు. కాని, యీ పిశాచజనులందఱు నేకకాలమున భారతవర్షములోనికి రాలేదు. వారు వివిధకాలములందు వేర్వేఱుగుంపులుగా నీదేశములోనికి వచ్చియుండిరి. ఆర్యులకును బిశాచజనులకును దమమాతృదేశమందే కలహము లేర్పడెను. కావునఁ దరువాతికాలమున నార్యులు భరతవర్షమును బ్రవేశించినప్పుడు వారికి తమతొల్లింటి శత్రువులతోడనే యుద్ధములు కలుగఁజొచ్చెను. కాశ్మీరము లోనికిని దక్షిణదేశముల లోనికిని నీ పిశాచజనులు ప్రవేశించుట యిండియాలోనికిఁ బ్రవేశించుటకుఁ దరువాతనే జరిగియుండవలెను.

ఆర్యులకును ఐరేనియనులకునుగల యీ శత్రుత్వము ననుసరించియే మనువు పుండ్రక, ఓడ్ర, ద్రావిడ, కాంభోజ, యవన, శక, పారద, పల్లవ, చీన, కిరాత, దరద, ఖాస, జాతులవారిని వృషలులుగఁ బరిగణించియున్నాఁడు; వృషలశబ్దమునకు 'వ్రాత్య' అనునది పర్యాయపదముగ నున్నది. వృషలులును వ్రాత్యులును ననార్యులుగ మనువు వ్యవహరించియుండలేదు. ఆర్యమతమునుండి పరిభ్రష్టులయినవారే వృషలులని యాతని యభిప్రాయము. మనువు వివరించిన పై జాతులవారిలో యవన, శక, పారద, పల్లవ, చీన, దరదులు నేఁటి వాయవ్యపుపరగణాల కావలనున్న ప్రదేశములందలి వారనియు, వారిసంతతులవారు నేఁటికిని నాప్రాంతము లందున్నారనియు మనకుఁ దెలియును. ఐతరేయబ్రాహ్మణమున నాంధ్ర, పుండ్ర, శబర, పుళిందులు వ్రాత్యులుగను, విశ్వామిత్రసంతతివారుగను వర్ణింపఁబడుట యార్య, ఐరేనియనుల వైరము ననుసరించియే యైయున్నది. ఎట్లయినను నీ జాతులవారందఱికిని నార్యులకును గల సంబంధము నెవ్వరును నిరాకరింప

లేదు. విస్మరింపనులేదు. ఆర్యజాతులవారు వీరినందఱను పిశాచజనులని నిందార్థమున వ్యవహరించుట తమకుఁగల శత్రుత్వము వలననే యని మన మెఱుఁగఁ గలము.

ఆర్యులకును, ఐరేనియనులకును మతవిషయములను గూర్చియు నాచారములను గూర్చియు వివాదములు సంభవించెను. ఐరేనియనుభాషలో అసుర శబ్దమునకు సర్వశక్తుఁడగు నీశ్వరుఁడనియు, దేవశబ్దమునకు దుష్టభూతమనియు నర్థములు గలవు. ఆర్యభాషలం దీయర్థములు తారుమారైనవి. అందసురుఁడనఁగా దుష్టభూతము; దైవమనఁగా పరమేశ్వరుఁడు. పిశాచశబ్దమునకు నిట్లే యార్య, ఐరేనియను భాషలయందు, పరస్పర విరుద్ధములగు నర్థములు గలవు. ఐరేనియనుభాషలో పిశాచమనఁగా ప్రకాశించువాఁడు. ప్రకాశించునది, ప్రకాశము ననునర్థములు గలవు. సంస్కృత భాషయందు దీనికి దుష్టభూత మను నర్థము గలదు. పిశాచ శబ్దము ప్రాకృతమునందు 'పిసాళిఓ' అగును. తెనుఁగున పిసాళి, పిసాళించు, పిసాళము, మొదలగు పదములు ప్రకాశార్థమున నుండుటను గమనింప వచ్చును. ఆంధ్రులు పిశాచజాతివారనుటకు వారారాధించు అసిరమ్మ అను దేవతావాచక శబ్దమును, వారు దుష్టభూతమను నర్థమున నుపయోగించు దయ్యము అనుపదమును, ప్రకాశార్థమున వాడునట్టి పిశాచ శబ్దభవమగు పిసాళి యనుపదమును చక్కని నిదర్శనములుగ నున్నవి. వేదములం దసురులు పేర్కొనఁబడి యున్నారు. సురశబ్ద మసురశబ్దమునుండి తరువాతి కాలమున నేర్పడినది. కావుననే యసురులకును రాక్షసులకును పూర్వదేవత లను పేరు గలిగినది. అసురులు తాము పుణ్యజనులనుపేర వ్యవహరించుకొనుటచే పుణ్యజనులను నామ మార్యభాషలం దసురులకు పర్యాయపదముగ వాడఁబడుచు వచ్చినది.

ఆర్యులకును "అహురు" నామమున నైరేనియను భాషలలో నున్న పరమదైవమగు నసురు నారాధించువారికిని జాలకాలమువఱకు నిరంతరముగఁ బోరాటము గలిగెను. అందు గొందఱసురు లార్యులతో సంధిచేసికొని వారికి సామంతులుగ నార్యకుటుంబములోఁ జెలఁగిరి. వరుణుఁడట్టివాఁడు. అతఁడసురుఁడైనను నార్యదేవతలలోఁ జేరినాఁడు. ఇతఁడు తొలుత నింద్రునికి బలవద్విరోధియై, తత్పదము నాక్రమించుటకు కొంతకాలము ప్రయత్నించినట్లు ఋగ్వేదవాక్యములవలనఁ దెలిసికొనవచ్చును. కాని కొలఁదికాలమున కాతడంతరిక్షమున నాధిపత్యము నంగీకరించి యార్యఋతమును, అనఁగా ధర్మమును బరిపాలింప నంగీకరించెను. ఆతఁడు పంజాబు దేశమందలి యార్యుల రాజ్యములకును, హిమాలయ పర్వతములకావలనుండు నైరేనియనుజాతుల వారికిని నడుమనుండు దేశము నాక్రమించి యార్యులకుఁ దమశత్రువుల

నుండి యొత్తిడి కలుగకుండఁ జేయుచుండెను. నేఁటి యాఫ్ఘనిస్థానపు అమీర్ వంటి పదవి నాతఁడా కాలమునఁ గలిగియుండెనని తలంపవచ్చును.

ఇట్లే మరుత్తులుకూడ తొలుత నసురులుగా నుండిరి. తరువాత నార్య దేవతావర్గమున సామంతులైనను ముఖ్యస్థానమును వహించిరి. ఆర్యుల యితర శత్రువులలో "అహి" యనునసురుడు ఐరేనియనులలో "అజిద హాక్" అనుపేర నున్నాఁడు. ఇట్లే "వృత్రుఁడు" ను నొక ఐరేనియను దేవతయే. ఆర్యుల శత్రువులగు "పణు" లను వారే "స్ట్రాబో" (Strabo) యను గ్రీకు వేదాంతి వర్ణించిన పార్నియను (Parmians) లని తలంపఁబడు చున్నారు. వారొకరీతి సంచారశీలురగు నైరేనియను జాతివారనియు, నేఁడు "అమూదర్య" (Amu Darya) యని పిలువఁబడు "ఆక్ససు" (Oxus) నదీ ప్రాంతములం దుండిరనియు నాతఁడు దెలిపియున్నాఁడు. పారావతులు లేక పర్వత జాతులవా రార్యులతోఁ బోరాడిరని వేదములందు తెలుపఁబడిన జాతుల వారు స్ట్రాబో యుదాహరించిన "పరోవ్తై" (Parouetai) అనువారే యని "హిల్లెబ్రాండు" (Hille Brandt) పండితుని యభిప్రాయము.

ఆర్యుల శత్రువులలో "దస్యు" లనువారు ముఖ్యులై వారిని పలువిధముల బాధించినట్లు వేదములవలనఁ దెలియఁగలదు. "దస్యు" అను పదము ప్రాచీన పర్షియనుభాషయందును "ఎకమీనియన్" (Achemenian) శాసనములందును 'దహ్యు' అనురూపమునఁ గానవచ్చుచున్నది. అందా పదమునకు నీచార్థము లేదు. దానికి జనులు అని మాత్ర మర్థము. కాని వేదమున క్రమక్రమముగ దానికి మొదట శత్రువులనియు, తర్వాత దుష్టపిశాచము లనియు నర్థము కలిగినది. దస్యులలోఁ గొందఱు కృష్ణత్వచులు, కొందఱు కారు. బహుశః భారతవర్షమున తొల్లింటి నివాసులై, ఆర్యాక్రమణము నడ్డగించిన జాతులవా రందఱికి నీపదము వాడఁబడియుండును. వా రార్యులకు లోఁబడిన పిదప వర్ణవిభాగమునందు చతుర్థవర్ణముగ 'శూద్రు' లనుపేర నార్యకుటుంబమునఁ జేరియుందురు. ఎట్లయినను 'ఎడ్వర్డు మేయరు' (Edward Meyer) మొదలగు పండితు లీదస్యులే ఐరేనియను జాతులకు సంబంధించి, 'కాస్పియన్' సముద్రమునుండి నేఁడు 'సిర్ దర్యా' (Syr Darya) యని పిలువఁబడు 'యక్సార్టిస్' (Yaxartes) నదివరకు వ్యాపించియున్న, కిర్ఘిజ్ - తుర్క్మన్ (Kirghir-Turkman) అను పచ్చికబయళ్లలో నివసించుచున్న 'దహాయే' (Dahae) అనువారని తలంచుచున్నారు. దస్యులు యుద్ధమునందు 'హేఽలయో' అని యార్చుచుండిరఁట. ఇది 'హేఽరయో' అనుదానికి వికృతి. రేఫమునకు లకారాదేశము చూలికాపైశాచియందు కలుగునని ప్రాకృత లాక్షణికులు తెలిపియున్నారు. ఈ సందర్భమున బ్రాహుయీ జాతివారిని

గూర్చి విచారింప వలసియున్నది, బ్రాహుయీభాష ద్రావిడభాషలకు సంబంధించినదని భాషాశాస్త్రజ్ఞులు తలంచుచున్నారు. కాని వీరిజాతిని గూర్చి వివిధాభిప్రాయము లున్నవి. ద్రావిడులు, సిథియనులు, పర్వతీయులగు తార్తారులు, అరబ్బులు, ఇరేనియులును, ఈ జాతులవా రంసజోండను పండితులు బ్రాహుయీలకు సంబంధముఁ గల్పించుచున్నారు కొందఱు బ్రాహూయీ పదము 'బ - రోహి' (పర్వతములకు సంబంధించిన) అను పర్షియను పదమునకు వికృతి యనుచున్నారు. ఇతరులు బ్రాహీంలేక బ్రాహిమ్ అను నామాంతరములు గల 'ఇబ్రహిమ్'అను నొకపురుషుని సంతతివారే బ్రాహూయీ లని చెప్పుచున్నారు. కొందఱు వీరికిని 'జాగ్గల్, జాంగ్డల్' అను పేరుగల నేఁటి 'జాటు' లకును సంబంధమును గల్పించుచున్నారు జాగ్గ లనువారు 'మెంగలులు (Mengals), బిజంగోలు (Bizangos), జెహ్రీలు (Zehris) అను మూఁడు తెగలుగ నున్నారు. వీరిలో 'మెంగలు' తెగలోనివారగు 'జఘర మెంగల్' (Zaghar Mengal) అనువారు మధ్య ఆసియాలోని 'సమర్కండ్' ప్రాంతమందలి 'జుగ్దు' (Zughd) జిల్లానుండి వచ్చితిమని చెప్పుకొనుచుందురు. మెంగల్ పదములోని 'గళ్' ప్రత్యయము లేకుండ 'మెన్' అనుపదము 'బెహిస్తున్' (Behistun) శాసనములలో 'డేరయస్' చక్రవర్తి తనరాజ్యము నుండి తరిమివైచిన యొకజాతివారికి పేరుగాఁ గానవచ్చుచున్నది. 'సజ్దీ' (Sajdi), 'సగి' అనువారు బ్రాహూయీలలోని రెండు తెగలవారు. వీరు ప్రాచీన గ్రీకుచరిత్రకారులు వర్ణించిన 'సగటే' (Sagatae), 'సాకీ' (Saki) జాతుల వారుగ పండితులు తలంచుచున్నారు. బ్రాహుయీలు తమపూర్వులు 'అలెప్పో' ప్రాంతమునుండి వచ్చిరని చెప్పుదురుగాని దీని కాధారములేదు. ఆధునికసిద్ధాంతముప్రకారము వీరు ద్రావిడజాతికి సంబంధించినవారనియు, తమబంధువులకు దూరముగ నైరేనియను భాషలమాట్లాడు జనుల మధ్యమున నిలిచిపోయి చాలవరకు అరబ్బులభాషను, నాచారములను, నవలంబించుచున్నారనియుఁ దెలియుచున్నది. వీరికిని వీరితోఁ గలిసియుండు 'బెలూచీలు' 'ఫరాను' లకును దేహనిర్మాణమునఁ జాలభేదము గలదు.

ఇట్లు, బ్రాహుయీలను గూర్చిన వివిధాభిప్రాయములలో 'ఆపెర్ట్' పండితుఁడు (Dr. Gustav Oppert) తెలిపిన యభిప్రాయము గమనింపఁదగియున్నది. బ్రాహుయీ యను పదము పరత, పరద, అను పదములతో సంబంధించినదని యాతని యభిప్రాయము పరదశబ్దములోని తొలి'ప' కారము 'బ'కారమై దానిమీఁది యత్వము లోపించుటచే 'బ్ర'గమారి 'బ్రాహుయీ' అను పద మేర్పడినదనియు, ఈ పరతులకును పరవరులకును మహారాష్ట్రదేశమందలి పరవారీలకును, పలమాన్ ప్రాంతమందలి పరహేయులకును, సంబంధ

ముగలదని యాతని యభిప్రాయము. పరదులకును బ్రాహూయీలకును గల యీ సంబంధము నిశ్చయమైనచో నీ పరదుచరిత్రము ఋగ్వేదకాలము వఱకును బ్రాకుచున్నది. పరతశబ్దము భరతశబ్దభవమగును. పైశాచీభాషయందు వర్గీయాక్షరములలోని, మొదటి నాలుగు వర్ణములకును తత్తద్వర్గ ప్రథమాక్షరము నిలుచును. కావున భరత అనుపదము పైశాచీ భాషయందు పరత యగుచున్నది.

భరతులు ఋగ్వేదమునఁ బేర్కొనఁబడియున్నారు. సుదాసుఁడు త్రిత్సులకు నాయకుఁడు. ఇతని కెదురుగఁ బదిజాతులవారు కలిసి యుద్ధముచేసిరి. వారిలో భరతులు చాలముఖ్యులు. విశ్వామిత్రుఁడు తొలుత సుదాసునకుఁ బురోహితుఁడుగ నుండెనుగాని, యాతనితోఁ గలహించి భరతులకు ముఖ్యపురోహితుఁడుగఁ జేరెను. ఇదిగాక విశ్వామిత్రుని జాతివారగు కుశికులు భరతజాతికి దగ్గఱసంబంధముగలవారై యుండిరి. భరతులు విశ్వామిత్రునితో విపాశ, శుతద్రు, నదులయొద్దకుఁ జేరిరి. ఆ నదులప్పుడు పెద్దవఱదలలోనుండెనుగాని విశ్వామిత్రుని ప్రార్థనలవలన నవి భరతులకు దారియిచ్చెను. అయినను విశ్వామిత్రునికిఁ బ్రతిస్పర్ధియు, సుదాసునికిఁ బురోహితుఁడుగఁ జేరినవాఁడును నగు వసిష్ఠునిమంత్రసాహాయ్యమున త్రిత్సులకే జయము కలిగెను. ఈ యాఖ్యానము మనకుఁ జాలముఖ్యమైనది. విశ్వామిత్రుఁడెప్పుడును నార్యులకుఁ బ్రతిస్పర్ధిగనే వేదములందును బురాణములందును గాన్పించుచున్నాఁడు. విశ్వమున కమిత్రుఁడను నర్థముగల విశ్వామిత్రనామ మతని కందువలననే కలిగియుండవచ్చును. విశ్వామిత్రవంశమువారని తెలుపఁబడిన జాతులవారందఱును వ్రాత్యులు, అనఁగా నార్యధర్మమునుండి భ్రష్టులయినవారు అనిపిలువఁబడుటకు నిదియే కారణమయియుండును.

పురాణకాలము నాఁటికి భరతజాతివారు తమకంటె బలవంతులగు కురుజాతులలో లీనమైపోయిరి. మహాభారతమునఁ గురుసంతతికి మూలపురుషుఁడగు భరతుఁడు స్మరింపఁబడినాఁడు. కాని, భారతు లనుజాతి ప్రత్యేకముగఁ గానరాదు. ఒకప్పుడు ప్రత్యేకముగ నుండి పరస్పరవైరము గల కురులును భరతులును భరతుని సంతతివారనియే మహాభారతము తెలుపుచున్నది. కురువంశీయులు గూడ భారతవంశవర్ధనులుగనే యందు పిలువఁబడినారు. భరతుని తల్లియగు శకుంతల విశ్వామిత్రునికిని మేనకకును జనించి, కణ్వాశ్రమమున నార్యధర్మమునఁ బరివర్ధితయై, యార్యధర్మానుసారి యగు దుష్యంతునిఁ జేపట్టినట్టును, శకుంతలాదుష్యంతులకు భరతుఁడు పుట్టఁగా నాతనినుండి కురువంశము సాగినట్లును భారతమునఁ గల యైతిహ్యాను తొల్లిఁటి వైరేనియను జాతులవారు తిరిగి భరతవర్షమున నైక్యమందినదియుఁ జాటు

చున్నదనుటకు సందియములేదు. ప్రాచీన భరత, పరత, పరద జాతివారు బ్రాహూఈలు, 'పరవర్', పారేయులు మొదలగు జాతులుగ నేఁడును న్నారని యూహించుట కవకాశమున్నది

భరతులొకానొక కాలమున నత్యుచ్చనాగరకదశయం దుండిరనుటకు నేఁడు సింధుదేశమున హరప్పా, మోహింజో - దరో యను ప్రదేశము లందు బయల్పడుచున్న ప్రాచీనపట్టణముల శిథిలములవలనఁ దెలియుచున్నది. అచ్చట బయల్పడుచున్న శిథిలములవలనఁ దెలియవచ్చు నాగరకత యార్యనాగరకత కాదనియు, నేఁటి బ్రాహుయీలకుఁ బురాతనపూర్వుల నాగరకతయనియుఁ బండితులు తలంచుచున్నారు. ఇచ్చట బయటఁ బడుచున్న కొన్ని నాణెములమీఁదను, తోళ్లమీఁదను, చెట్లపట్టలమీఁదను గొన్ని లేఖనములు గాన్పించుచున్నవి. వానిని జదువఁ బండితులు ప్రయత్నించుచున్నారు. వానియందలి విషయములు బయలుపడువఱకును ని విషయమై యిదమిత్థమని చెప్పవీలులేదు.

ప్రాచీనపిశాచజనుల చరిత్రమునుగూర్చి విశేషములు పైని సంగ్రహముగ వివరింపఁబడినవి. ఆజనులు భరతవర్షమున నెట్లువ్యాపించినదియు నిరూపింపఁ బడినది. ప్రాకృత లాక్షణికులు భారతవర్షమునఁ బైశాచభాషలు మాట్లాడఁబడునవని చెప్పిన యాప్రదేశములందలి యాధునికభాష లింకను గొంతవఱకుఁ బైశాచీ ప్రాకృతలక్షణములు గలిగియుండుట గమనింపఁదగి యున్నది. ఆదేశముల నేఁటిభాషలకును ద్రావిడభాషలకును నింకగొన్ని పోలికలు నిలిచియున్నవి. వానిని వివరింపకపూర్వ మార్యులకుఁ బూర్వమే ఈ దేశమునందు నెలకొనియుండిన పైశాచీ భాషలయం దార్యులు వచ్చిన తరువాత నెట్టిమార్పులు గలిగినదియుఁ గొంత చెప్పవలసియున్నది.

పిశాచజాతులవారగు నైరేనియను లీ దేశమున స్థిరనివాసముల నేర్పఱుచుకొని యంతకుఁబూర్వ మిచటనుండిన జాతులవారితో సఖ్యము నెఱపి వారిని తమలోఁ గలుపుకొనుచుండినకాలమున నార్యులును బ్రవేశింపఁజొచ్చిరి. ఇదియే వేదమంత్రముల నిర్మాణకాలము. ఇప్పటికే ఐరేనియనుభాషకును నీ యార్యులభాషకును భేద మేర్పడియుండెను. వారి మతాచారవిషయము లందు గొప్పయంతర మేర్పడెను. మతవిషయము లందలి భేదములచే నేఁడును నెట్టి వైషమ్యములు గలుగుచున్నవో చూచినయెడల నానాఁడవి యెంతటి శత్రుత్వమునకుఁ గారణములై యుండెనో యూహించుకొన వచ్చును. అందును నొకరి దేవుఁడు మఱియొకరికి దయ్యము, ఒకరి దయ్యము మఱియొకరికి దేవుఁడు నయిన సందర్భములం దాశత్రుత్వ మతితీవ్రమనుటకు సందేహముండదు. ఆర్యులకును అసురులు, పణులు, దస్యులు మొదలగు

వేళ్లతో నుండిన పిశాచజనులకును ఘోరయుద్ధములు జరిగెను. స్థానబలముచేఁ బిశాచజనులు తొలుత జయము నొందునట్లు గాన్పించినను, తుదకోడిపోయిరి. అందు గొందఱు ఆర్యులతో సంధి చేసికొనిరి. కొందఱు వేఱుస్థలములందు స్వతంత్రులుగ నిలిచిరి. పిశాచజను లార్యావర్తమున వ్యాపించినట్లు సూచింపఁబడిన రెండుమార్గములకును నీ పోరాటముగూడ కారణమై యుండును. ఆర్యులు గంగా - సింధు మైదానము నాక్రమించికొని, యచ్చట నుండి గంగానదీ తీరము ననుసరించి మగధదేశమువఱకును వ్యాపించిరి. ఈ ప్రదేశమునందే వేదభాషకుఁ గొంత విలక్షణమగు సంస్కృతభాష యేర్పడినది. అప్పటికే మగధదేశము పిశాచజనాక్రాంతమై యుండెను. పైశాచీభాషాసంపర్కమువలన సంస్కృతభాష పాలిభాషగా మాఱినదని కొందఱు పండితు లూహించుచున్నారు. ఈ పాలిభాష కేకయదేశమునందే, అనఁగా నేఁటి పశ్చిమోత్తరపరగణాల కావలి ప్రాంతమునందే, యేర్పడినదని మఱికొందఱు పండితుల యభిప్రాయము. బుద్ధుఁడును, పాణినియు విద్యనభ్యసించిన తక్షశిలావిద్యాపీఠ మీప్రదేశమునందుండుటయే యీయూహకాధారము. పాలిభాష తక్షశిలాప్రాంతమున నేర్పడినను, మగధదేశమున నేర్పడినను దానికి పైశాచీభాషయే కారణమనుట యం దభిప్రాయభేదములు లేవు. సంస్కృతమునకుఁ బైశాచీసంపర్క మెక్కువ కాక దానితో దగ్గఱి పోలికగల భాష పాలిభాష, పైశాచీసంపర్క మెక్కువ యగుటచే నేర్పడినది మాగధీ ప్రాకృతము.

ఇట్లుండగా సింధునదీమార్గము ననుసరించిన పిశాచజనుల యందలి బాహ్లీకశాఖవారు దక్షిణముగ సాగిరి. గుజరాతు ప్రాంతమునకు వచ్చునప్పటికును పైశాచీభాషలు నెలకొనెను. కాని గుజరాతునందు వీరి భాషకును పిదప వాత వచ్చిన సంస్కృతభాషకును సంపర్క మేర్పడి తన్మూలమున సంస్కృతలక్షణ మెక్కువగాఁగల శౌరసేని ప్రాకృత మేర్పడెను, పైశాచీ భాగ మెక్కువయైనభాష శౌరసేనీపైశాచిక మయ్యెను. ఈ లోఁగా మధ్యదేశము నార్యులాక్రమించికొని వింధ్య పర్వతములవఱకును సాగిరి. ఇచటి పిశాచజనులకును వీరికిని సంఘర్షణము గలిగెను. కొంతకాలమునకు వారు వింధ్యమును దాఁటిరి. వ్యాసుఁడు వింధ్యగర్వము నడంచుటను మనకు నైతిహ్యము తెలుపుచున్నది. ఇచ్చటి పిశాచభాషకును సంస్కృతమునకును గలిగిన సంపర్కమునుబట్టి, ఆంధ్రులకును మహారాష్ట్రులకును సాధారణమగు నొకభాష మహారాష్ట్రి యనుపేర నేర్పడెను.

ఈ రీతిగ ప్రధాన ప్రాకృతములని ప్రాకృతలాక్షణికులు పిలిచిన మహారాష్ట్రి, శౌరసేనీ, మాగధీభాష లేర్పడెను. ఈ మూఁడు భాషలును

గ్రంథములకెక్కిన వగుటచే లాక్షణికులదృష్టి నాకర్షించినవి. వానిమూలమున నాధ్యమయినంతవఱకు సంస్కృతముతోడి దగ్గఱ సంబంధము నిలిచినది. గ్రాంథికములుగాని యితర వ్యావహారికభాషలకన్నిటికిని లాక్షణికులపభ్రంశమును పేరిడిరి. కాని, అపభ్రంశ మొక్క భాషకాదు. ప్రధానప్రాకృతములలో నొక్కొక్కదానికి ననేకాపభ్రంశరూపము లున్నవి. ఈ యపభ్రంశభాషలలోఁ గొన్ని తరువాతికాలమున గ్రాంథికములయినవి. ఇట్లు గ్రంథస్థములయిన వ్యావహారికభాషల నన్నిటిని లాక్షణికు లపభ్రంశమను పేర వ్యవహరించిరి. సంస్కృతమునకుఁ బూర్వమే యీ దేశమున నెలకొనిన పైశాచీభాషలు వ్యవహారమున ననేకములుగ నుండినవి. వీనికిని దత్తత్ప్రాంతములం దుండిన యితర ప్రాకృతములకును గలిగిన సంపర్కమువలన నాధునికయుగమున ననఁగా క్రీ. శ 6-వ శతాబ్దము నుండియుఁ గ్రొత్త దేశభాష లుదయింపఁ జొచ్చినవి.

నేఁటిరూపమును దాల్చి గ్రంథస్థములు కాఁజొచ్చిన దేశభాషలలో మొదటివి ద్రావిడభాషలు. వీనిలో నాంధ్రము, కన్నడము, తమిళము, ముఖ్యములు. వీనియం దించుమించు చేకకాలముననే (ఒకటిరెండు శతాబ్దములకీవల నావల) వాఙ్మయము వెలువడినది. పశ్చిమతీరము ననుసరించి వ్యాపించిన బాహ్లిక పిశాచజనులభాషకును, వింధ్యపాదము నాశ్రయించి వ్యాపించిన పిశాచార్యజనులభాషలకును గలిగిన సంపర్కమువలన పశుమటికనుమలకుఁ గొంచెము త్తరముగనున్న ప్రదేశమున నూతనభాషా సమ్మేళనము జరిగినది. ఈ సమ్మేళనము జరుగకె పూర్వమే పైశాచీ జనులలోని యొకశాఖవారీప్రదేశమునుండి తూర్పునకుఁ దిరిగి తూర్పుసముద్ర తీరమునఁ గాంచీదేశము వెంబడి దక్షిణదేశము నాక్రమించిరి. కొంతకాలమునకు వారు సింహళమును గూడఁ జొచ్చిరి. వీరే తమిళులు. వీరినుండి తరువాతకాలమున నొకశాఖ మఱల దక్షిణమునఁ బడుమరగ వ్యాపింపఁగా మళయాళభాష యేర్పడెను. మహారాష్ట్రాంధ్రకర్ణాటకములకు సామాన్యముగ [illegible]భాష యాంధ్ర సామ్రాజ్యకాలమునాఁటికి, అనఁగా క్రీ. పూ. 3-వ శతాబ్దమునుండి క్రీ శ. 3-వ శతాబ్దము వఱకు నుండుచు, మఱల వ్యవహార రూపమున విడిపోఁజొచ్చెను. ఈవిడిపోవుట కాయాజనులు వ్యాపించిన ప్రదేశములం దంతకుఁబూర్వముండిన భాషలతోడి సంపర్కమే కారణము. ఇట్లు విడిపోయిన భాషలే నేఁడు మరాఠీ, ఆంధ్రము, కన్నడము, అనివ్యవహరింపఁబడుచున్న భాషలు. ఈమూఁడింటిలో నాంధ్ర కర్ణాటకములు తొలుత కలిసి విడిపోఁగా, మరాఠిభాష తన స్థానమునందే నిలిచినది. కొంతకాలమున కాంధ్రకర్ణాటకములును విడిపోయి, తత్తత్ప్రాంతభాషలతోఁ గలిసి ప్రత్యేకత్వము నొందినవి.

పైని వివరించిన భాషావిభాగచరిత్రము భారతవర్ష చరిత్రమును, నాయా పూర్వప్రాకృతభాషల లక్షణమును, నేఁ డాయాప్రాంతములందు నెలకొనియున్న భాషలలక్షణము ననుసరించి యున్నది. భాషాశాస్త్ర విషయముల నింతకంటె నెక్కువ నిశ్చయముగఁ జెప్పవీలులేదు. భాషాశాస్త్రమున దక్కిన భౌతికశాస్త్రములందువలెఁ బ్రత్యక్ష ప్రమాణములు మిక్కిలి కొంచెముగ నుండును. కావున నీ విషయమున ననుమానమే ప్రధానప్రమాణమగుచున్నది. ఆయాభాషాలక్షణములు కాలను గడచినకొలఁదియు జాడలుగ మాత్రము మనకు గోచరించుచుండును. ఆ జాడలనుబట్టి యూహించినచో ద్రావిడభాషలయందు పైశాచీప్రాకృతభాషాలక్షణములు కొన్ని పొడగట్టుచుండును. ఆ పైశాచీలక్షణము లాంధ్రభాషయందు సుస్పష్టముగఁ గాన్పించుచున్నవని మాత్ర మిప్పటికిఁ దెలిసిన పైశాచీభాషా లక్షణమునుబట్టి చెప్పఁగలము. లాక్షణికులు తెలిపిన యా లక్షణములను వివరించి యవి యాంధ్రమున నెంతవఱకుఁ గలవో విచారింతము.

ఆంధ్రభాషయందలి పైశాచీలక్షణములు.

(1) సం. జ్ఞ = పై. ఞ్ఞ; ప్రజ్ఞా = పఞ్ఞా; సంజ్ఞా = సఞ్ఞా; సర్వజ్ఞః = సవ్వఞ్ఞో; జ్ఞానమ్ = ఞ్ఞానం; విజ్ఞానమ్ = విఞ్ఞానం (హేమ. 8. 4. 303, ప్రా. పు. V. 9 = ఞ్జ; ప్రా. సర్వ. పు. 124 కేకయపైశాచిలో వైకల్పికము; ప్రా. క. కైకేయీపైశాచిలో నిత్యము).

తెనుఁగున పై. 'ఞ్ఞ'='ంయ', 'య్య' లుగా మారినవి. సంజ్ఞా=పై. సఞ్ఞా= తె. సంయూ (ట), సయ్యాట. సర్వజ్ఞ = పై. సరసఞ్ఞ = తె. సరవయ్య, సరయ్య (మనుష్య సంజ్ఞావాచకములు) సం. ఆజ్ఞాకార = పై. ఆఞ్ఞాకార= తె. ఆయకాఁడు; పైశాచిలో 'ఞ్జ' కూడ 'ఞ్ఞ' గ మారి యుండవచ్చును. ఉదా. లంజ = * పై లఞ్ఞ = తె. లయ్య; వంధ్యా = ప్రా. వఞ్ఝా = పై. వఞ్ఞ = తె. వయ్య (ము).

(2) సం. రాజ్ఞా, రాజ్ఞః, రాజ్ఞి = పై. రాచిఞా, రఞ్ఞా; రాచిఞో. రఞ్ఞో; రాచిఞి, రఞ్ఞి; (హేమ. 8. 4. 304; ప్రా. పు. X. 12; ప్రా. రూ, XX. 9; ప్రా. సర్వ. పు. 124 కేకయపైశాచి; రన్నా, రన్నో, రన్ని, అను రూపములును గలుగును; ప్రా. క. కైకేయీ పైశాచిలో రాజ్ఞా, రాజ్ఞః, రాజ్ఞి = రాచినా, రాచిన, రాచిని, అని నిత్యముగా నగును.

తెనుఁగున 'గాయ' అను తద్భవము పై. ఞ్ఞ=తె య్య అను మార్గమునఁ గలిగియుండవచ్చును. లేదా, రాజన్. శబ్దమందలి జ=చ=య, అను మార్గమున నైనను గలిగి యుండవచ్చును.

(3) సం. న్య, ణ్య=పై. ఞ్ఞ;— సం. కన్యకా=పై. కఞ్ఞకా; (ప్రా. ప్ర. X. 10=ఞ్ఞా); సం. అభిమన్యుః=పై. అభిమఞ్ఞూ, సం. పుణ్యకర్మన్ = పై. పుఞ్ఞకమ్మో, సం. పుణ్యాహమ్=పై. పుఞ్ఞాహం (హేమ. 8. 4. 305; ప్రా. సర్వ. పు. 124 కేకయ పైశాచిలో వైకల్పికము; ప్రా. క. కైకేయీ పైశాచిలో నిత్యము.)

సం. కౌండిన్య=పై. కోండఞ్ఞ=తె. కొండయ్య (సంజ్ఞావాచకము); సం. మాన్య=పై. మాఞ్ఞ=తె. * మాయ, మా. మాయురే!—'కొండన్న' అను సంజ్ఞాపదము గూడ 'కౌండిన్య' పదభవమే, ఇది 'కోండణ్ణ' అను మహారాష్ట్రీ రూపము ద్వారమునం బైశాచిలో 'ణ' 'న'గ మారుటచేం గలిగినది. కొండయ్య, కొండన్న, పదములలో అయ్య, అన్న, అను పదములున్నవని భ్రమకలుగుటచే నవి సమస్త పదములుగం దరువాతికాలమునం బరిగణింపంబడుచు వచ్చినవి.— సం. పుణ్యమ్=మహా. పుణ్ణఅం=పై. పున్నయమ్ = తె. పున్నియము, పున్నెము.

(4) సం. ణ=పై. న;—గుణగణయుక్తః = పై. గున-గన-యుత్తో; గుణేన=పై. గునేన (హేమ. 8. 4 306, ప్రా. ల. III 42, ప్రా. ప్ర. X. 5; ప్రా. రూ. XX. 2 న, ణ=న; ప్రా. సర్వ. పు. 123 ఇది కేవల కేకయ పైశాచీ లక్షణము, అట్లే ప్రా. క).

తెనుఁగున నీ లక్షణము సంపూర్ణముగా నున్నది. మహారాష్ట్రీ ప్రాకృతమునందును, తమిళ కన్నడములందును 'ణ' యుండు ననేక పదములు తెనుఁగున నకారముతో గాన్పించుచున్నవి. తెనుఁగుపదములం దెప్పుడు ణకారము కాన్పించినను దానికి రూపాంతరముగ నకారముతోడి రూపమును నుండును. - సం. గుణ = తె. గొనము; సం. గుణకమ్ = తె. గొనయము; సం. ఆజ్ఞా = మహా. ఆణా, కన్న. ఆణ = తె. ఆన; కన్న. ఎణె (ఇణ)= తె. ఎని (మిది); కన్న. కణ్ణు, మణ్ణు= తె. కన్ను, మన్ను, తె. అణఁగు. రూ. అనఁగు, తె. ఆణియ = రూ. ఆనియ; మొదట ఒకవచనరూపమున ణకారమున్నను బహువచనమున నది నకారముగ మారుచున్నను: తె ఏ. కాణి, రూ. కాని; బహు. కానులు.

(5) సం. త, ద=పై. త;-సం. భగవతీ = పై. భగవతీ; సం. పార్వతీ= పై. పవ్వతీ; సం. శతమ్ = పై. సతం; సం. మదనపరవశః = పై. మతనపరవసో; స. సదనమ్ = పై. సతనం; సం. దామోదరః = పై తామోతరో, సం. ప్రదేశః = పై. పతేసో; సం. వదనకమ్ = పై వతనకం, సం. భవతు=పై. హోతు; సం. రమతాం = మహా రమదు=పై రమతు (హేమ. 8. 4. 307; ప్రా. రూ. XX. 3).

పదాది దకారము తమిళమునఁ దప్పక తకారమగును; కాని, తెనుఁగు కన్నడములం దీమార్పు సర్వత్ర జరుగలేదు. కొన్ని దకారాది పదములు మాత్ర మందు తకారాదిగఁ గాన్పించు చున్నవి. ఉదా. దోష + * కృ=దునుకు, రూ. తునుకు; ద(త)నుకు, తాఁకు; దద్దటిల్లు, రూ. తత్తటిల్లు:—రాయల సీమలోఁ గొన్నియెడల నుత్తరజిల్లాలందు దకారాదులుగనున్న పదములు తకారాదులుగ నుచ్చరింపఁబడుచున్నవి. ఉదా. దిద్దు, తిద్దు; దొండకాయ, తొండకాయ; మొద. తమిళమునఁ బదమధ్యమందును నంతమందును రెండచ్చుల నడుమఁబడినట్టియు, ననుస్వారమునకుఁ బరముగ నున్నట్టియు తకారము తప్పక దకారముగ మాఱును; కాని, తెనుఁగు కన్నడములం దీమార్పు సర్వత్ర కలుగదు. సాధారణముగ నాస్థానములందు తకార ముచ్చారణ మందు నిలుచును. ఒకవేళ నది దకారముగ మాఱినను తకారముతోడి రూపమే యెక్కువ ప్రచారమందుండును. దకారముతోడి రూపాంతరము లట్టియెడల నర్వాచీనములని చెప్పవచ్చును. తకారముతోడి రూపాంతరములు లేని దకారయుక్త పదములు తరువాతికాలమునఁ దెనుఁగునఁ జేరి యుండును. తకార మొకప్పుడు దకారముగ మాఱకుండనుండుటకు ద్విత్వము నొందుచుండును.

(6) సం. ల=పై. ళ; ఉదా. సం. శీలమ్=పై. శీళం; సం. కులమ్=పై. కుళం; సం. జలమ్ = పై. జళం; సం. సలిలమ్ = పై. సళిళమ్; సం. కమలమ్= పై. కమళం (హేమ. 8. 4. 308).

ఈ మార్పు తమిళ మళయాళములందును గన్నడమునందును నెక్కువగా నున్నను తెనుఁగునఁ గూడ లేక పోలేదు. (i) సంస్కృత లకారము ళకారముగ నుచ్చరింపఁ బడుట: ఉదా. అళి, అళిందము, అళీకము, అళిగర్దము, ఆళి, ఇళ, ఈళిక, ఈళితము, కరాళము, కళ, కళత్రము, కళింగ, కళేబరము, కాళయుక్తి, కాళి, కాళింగము, కాళింగి, కాళింది, కాళిక, కుళుత్థము, కేళి, క్షాళనము, క్షాళితము, క్ష్వేళ, గళంతిక, గళము, గళితము, గళ్య, గిళనము, గుళిక, గుళుచ్ఛము, గోళకుఁడు, గోళము, జోనళము, దంభోళి, దళనము, దళితము, దాళి, ధావళ్యము, ధవళము, నళ, నాళము, నాళి, నాళికేరము, నాళీకము, నీళ, నేపాళము, పింగళ, పింగళుఁడు, పుళిందము, పుళిందుఁడు, పాళి, ప్రవాళము, ప్రళయము, మంగళము, మంగళ, మధూళి, మిళిందము, మిళితము, మురళి, మేళకము, మేళనము, రాళము, వళి, వాహ్యాళి, విళంబి, వేళ, వ్యళీకము, వ్యాళము, సరళ(ము), సాళగము; సాళ్వుఁడు, సురభిళము, హేళనము, హేళి మొదలయినవి.

(ii) వైకృత దేశ్యపదములందు లకార రేఫస్థానములందు ళకారముగల పదములు; అలు(ళు)కు (కరి), అళఁది = హరిద్రా; ఆలు(-ళు)గ(-వ), ఆళు వారు, ఊళ, ఎల(-ళ) నీరు, ఒళవు (-వరి), ఓ(హో)ళిగ, కల(ళ) వర(ళ)ము, కల(ళ)వరిం(ళిం)చు; కళాయి, కళాసము, కళాసించు, కళుకు, కళ్ల, కళ్లము, కళ్లె(ళ్య)ము, కాళంజి, కాళియ, కుళుపు, కుళ్లాయ, కు(క్రు)ళ్లు, కూళ, కూళుఁడు, కేళకుళి, కేళిక = నృత్యము, కోళె = కౌతూహలిక, ఖాళీ (-ళీ), గళకత్తెర, క(గ)ళ్ల, గళ్లెము, గాళకుఁడు, గుళిగ, గోళి, గాళి; చాళియ, చొళ్లియము, జళిపించు, జళుకు, జాళించు, జాళియము, తళతళ, తళుకు, తళిగ(-యు), తాళగించు, తాళము, తాళి, తాళించు, తాళిసత్రి, తాళీకుఁడు, తాళు, తో :, తోళసి, త్రుళ్లు, త్రెళ్లు, దళము, దాళిమ్మ, దాళీకుఁడు, దాళు, దాళువ(-వా), నాళము = లాడము, నెళము(-వరి), నెళినెళి, పళపళ, పళ్లె(రె)ము, పాళి(-ళా), పాళము, పాళెము, పాళి, పాళెగాఁడు, పిళ్లు, పిళ్లారి, పెళపెళ, పళుచు, పెళ్లెము, పోళీ, బళా, బళాయి, బాళి, బెళఁకు(ఁగు), బెళగువ్వ, బెళవ, బెళుకు, బొళుకు, బోళము, బోళా, మళిగ, మళ్లు, మాళిగ, మిళ్లి, మేళము, మేళగించు, మోళంగి, వళాగ్రము, వళావళి, వళుకు, వాళి, విళంగీలు, వాయువిళంగములు, వేళము, వేళాకోళము, వైళము, సళుపు (- పరింత), సళువు, సాళువము, సుళువు, సేళము, సోళాదొప్పి, హాళది, హాళాహళి, హాళి మొదలయినవి.

సంస్కృత లకారస్థానమున వచ్చిన ళకారమునకు క్షుళమనియు, కేవల కన్నడ పదములందుండు సిద్ధళకారమునకు కుళమనియుఁ గర్నాటక వైయాకరణులు తెలిపియున్నారు. తెనుఁగునఁగూడ నీ క్షుళ కుళభేదమును గమనింప వచ్చును. సంస్కృతమందలి యన్ని లకారములును ళకారములుగ మాఱవు. ఉదా. మాలా, శాలా, విలాస, మొదలగుపదములు తెనుఁగున మాళ, సాళ, విళాసము, అను రూపములను బొందవు. అట్లే కొన్ని తెనుఁగు పదములందలి లకారము ళకారముగఁగాని, ళకారము లకారముగఁగాని మాఱవు. ఉదా. 'జల్లు' 'జళ్లు' అనికాని, 'క్రుళ్లు' 'క్రుల్లు' అనికాని రూపాంతరములను పొందవు.

(7) సం. శ, ష=పై. స; ఉదా. సం. శోభతే = పై. సోభతి; సం. శోభనమ్ = పై. సోభనం; సం. శశీ=పై. ససీ, సం. శక్రః = పై. సక్కో; సం. శంఖః = పై. సంఖో; సం. విషమః = పై. విసమో; సం. కృష్ణః = పై. కిసానో (హేమ. 8. 4. 309, ప్రా. రూ. XX. 6; ప్రా. సర్వ. పు 123 ఇది కేకయ పైశాచీ లక్షణము; ఇట్లే ప్రా క.).

మహారాష్ట్రీ ప్రాకృతములోఁగూడ శ ష లు స గ మాఱును. మహారాష్ట్రిలోఁ గలుగు నీ మార్పు పైశాచిలో కలుగదనియు హేమచంద్ర వ్యాక

రణమునందును ప్రాకృత రూపావతారమునను చెప్పఁబడినది. ఆ రెండు వ్యాకరణములలోను నీ మార్పు పైశాచియందు కలుగునని చెప్పుట పొరపాటగునా ?

తెనుఁగున శ, ష, లు సకారముగ మారుట సుప్రసిద్ధమే. ఒకప్పుడట్టి 'స' కారము దంత్య చే జేవర్ణములుగఁ గూడ మారును: (అ) శ = స. పదాదిని:—ఉదా. శంఖః = సంకు ; శంబలమ్ = సంబళము ; శక్తి = సత్తి ; శని = సని ; శబ్దః = సద్దు, చప్పుడు, శమీ = జెమ్మి , శకట = సగటు (చదరంగములో) ; శర్కరా = చెక్కెర ; శాకము = సాగి(కూర) ; శష్కులి - చెక్కిలము, శాస్త్రము = చట్టము ; శిరము = సిరము ; శీతః = సీతు ; శుంఠి - సొంటి ; శోక = సూకుఱు ; శుక్రః = చుక్క ; శూర్పణఖ = చుప్పనాక ; శృంఖలా = సంకెల ; శృంగారః = సింగారము ; శృంగి = సింగి ; శేఖరించు = సేకరించు , శ్యామా = చామ ; శ్యామల = చామన : శ్రద్ధా = సడ్డ ; శ్రీ = సిరి ; శ్రేష్ఠిన్ = సెట్టి ; శౌండికః = సొండి (వాఁడు).

ii. పదమధ్యమున: యశస్ = అసము ; కుశలవీయము = కుసలాయకము మొదలయినవి.

iii. పదాంతమున: ఆశా = ఆస ; క్రోశః = కోసు ; అక్రోశః = అక్కసు మొదలయినవి.

(ఆ) ష = స. ఉదా. సంతోష = సంతోసము ; ఈర్ష్యా = ఈసు ; ఘర్షః=గస(గస), గాసి ; ఘోషా = గోస, గోసు ; ఘోషణ = గోసన మొదలయినవి.

* ష. స. లు శౌరసేనీ పైశాచికలో శవర్ణముగ మారునని ప్రాకృత కల్పతరువునం దున్నది ; ఈ మార్పు తెనుఁగునఁ గలుగదు

(8) 'హృదయ' శబ్దమందలి యకారమునకు పకార మాదేశమగును; పై. హితపకం ; "కింపి కింపి హితపకే అత్థం చింతియమానే" అను ప్రయోగము గుణాఢ్యుని బృహత్కథలోనిదఁట. (హేమ. 8. 4. 310 ; ప్రా. సర్వ. పు. 124. ప్రా. క. కేకయపైశాచి ; ప్రా. ప్ర. X. 13 = హితఅకం ; ప్రా. రూ. XX. 11). ఈ మార్పు తెనుఁగునఁ గలుగలేదు.

(9) టవర్గమునకు తవర్గము వైకల్పికముగా నగును: ఉదా. కుతుంబకం, కుటుంబకం (హేమ. 8. 4. 311.)

ఈ మార్పు తెనుఁగునఁ గానవచ్చుచున్నది. i. పదాదిని:—టంగువాఱు (తంగువాఱు); ట(త)క్కరి; ట(త)క్కు; టా(తా)టోటు; టేకు, తేకు = తేకు ; టోపి = తోపి, తొప్పి మొదలయినవి.

ii. పదమధ్యాంతములం దీమార్పు తెనుఁగు కన్నడములందు కాన్పించు చున్నది. తెనుఁగునఁ టకారముండు చోటఁ గన్నడమున తకారము నిలుచు చున్నది: ఉదా. తె. మాట, కన్న. మాతు ; తెనుఁగు. ఎట, కన్న. ఎత్తు మొదలయినవి

(10) సం. - క్త్వా = పై. తూన ; - ఉదా. గత్వా = గంతూన ; రమిత్వా = రంతూన ; హసిత్వా = హసితూన , పఠిత్వా = పఠితూన ; కథిత్వా = కథితూన (హేమ 8. 4. 312 , ప్రా. ప్ర. X 13 = తూనం ; ప్రా. రూ. XX. 18 = తూనం, ప్రా. సర్వ. పు. 124 తూనం, కేకయ పైశాచి ; ప్రా. క. = తూనం).

తెనుఁగున '-తూ', కన్నడమున 'త, త్త' లు శత్రర్థకములు: ఉదా. తె. చేస్తూ, కన్న. గెయ్యుత, గెయ్యుత్తా ; తె. వస్తూ, కన్న. బరుత (-త్త, -త్తా) మొదలయినవి. తొలుత నివి క్త్వార్థకరూపములుగానుండి, తరువాతి కాలమున 'ఇ' వర్ణము క్త్వార్థకచిహ్నముగ నెలకొనినప్పుడు శత్రర్థకము లుగ రూఢిమై యుండవచ్చును. తెనుఁగున 'తు' వర్ణము 'చు' వర్ణముగ మాఱినది. తువర్ణము మొదటినుండియు వ్యవహారమున నున్నది. చువర్ణ చిహ్నముతోడి శత్రర్థక రూపములు గ్రంథముల కెక్క, వ్యవహారభ్రష్టము లయినవి.—'తూన, తూనం' అను రూపములు '-చున్' అను శత్రర్థక వర్ణము ద్రుతప్రకృతికమగుటను సూచించుచున్నది. లేదా 'తూన,' 'తూనం' లలోని 'తు' వర్ణము కన్నడమందలి క్త్వార్థక చిహ్నములగు 'తు-, దు' లకు మూలములై యుండవచ్చును. ఈ కన్నడమందలి '-తు, -దు' లు తెనుఁ గునఁ గొన్నియెడల ధాతువులలోనికే చేరుకొన్నవి.

(11) సం. - ష్ట్వా = పై. - ద్ధూన, - త్థూన ; ఉదా సం * నష్ట్వా = పై. నద్ధూన, నత్థూన; సం. తష్ట్వా = పై. తద్ధూన, తత్థూన (హేమ. 84. 313 ; ప్రా. రూ. XX. 19 = ట్టూన, - ఠూన)

కన్నడమున -డు, -ఱు లంతమందుగల ధాతువులకుఁ గ్త్వార్థకమున '-ట్టు' అనియగును. కన్న. * బిడు, క్త్వా. బిట్టు మొదలయినవి. ఇట్టి రూప ములను గొన్ని దెనుఁగున ధాతువులుగఁ బరిగణింపఁబడినవి.

(12) సం. - ర్య = పై. రియ , ఉదా. భార్య = పై. భారియా (హేమ. 8. 4. 314 ; ప్రా. ప్ర. X. 8 = రిఅ ; ప్రా. రూ. XX. 13 = రిఅ (క్వచిత్) ; ప్రా. సర్వ. పు. 12? = రిఅ, తత్పూర్వదీర్ఘము హ్రస్వ మగును. భార్యా = పై. భరిఅ; ఇది కేకయ పైశాచీలక్షణము; - ప్రా. క. లోను ఇట్లే; శౌరసేనీ పైశాచికలోను ఇట్లే అని ప్రా. క.)

తెనుఁగు వ్యవహారమున నిత్యముగను, గ్రంథములందు కొన్ని యెడలను నీ మార్పు కలుగును. భార్యా = భారియ (వ్యవ.); కార్య = కాఱియ, చర్య = చెరియ (వ్యవ.); పర్యాయ = పరియాయము (వ్యవ.); హిం. ఫిర్యాదు = ఫిరియాదు; మర్యాద = మరియాద; ఆర్యవర్యా; = ఆరియవరియా; సూర్యుఁడు = సూరియుఁడు, సూరీఁడు (వ్యవ.); సూర్యపటము = * సూరియపుటము = సూరెపుటము.

(ఆ) సం. - స్న = పై. - సిన (వైకల్పికము), ఉదా. స్నాతమ్ = పై. సినాతం (హేమ. 8. 4. 314; ప్రా. ప్ర. X. 8. సన; ప్రా. రూ. XX. 15 = సిన (క్వచిత్); ప్రా. క. = సన, కైకేయీ పైశాచీలో).

తెనుఁగునఁ గైకేయీపైశాచియందువలె వ్యవహారమున స్న = సన; స్నానము = సనానము (వ్యవ).

(ఇ) సం: - ష్ట = పై, సట, ఉదా. కష్టమ్ = పై. కసటం (హేమ. 8. 4. 314; ప్రా. ప్ర. X. 6; ప్రా. క. లో కైకేయి పైశాచియందు; ప్రా. రూ. XX. 13 = సిట (క్వచిత్); ప్రా. సర్వ. పు. 123, - కేకయ పైశాచిలో ష్ట, స్న, లకు వికర్షము నిత్యము, ఇతర సంయుక్తాక్షరములకు వికర్షము కలుగవచ్చును; కలుగక పోవచ్చును; ఉదా. వైకల్పికమునకు - ధర్మపత్నీ = ధరమపతనీ, ధమ్మపత్తీ, చిహామనొ, చిహ్మనో; - కలుగకుండుటకు - డిండిమః = టింటిమో; పండితః = పంటితో మొదలయినవి.—ప్రా. క. లో రత్న = రతన (కేకయ పైశాచిలో).

సం. ష్ట = పై. సట=తె. - సట. - సటు-సడు. ఉదా. కష్ట = కసటు, కష్టభ్రష్ట = గాసటబీసట. - కన్నడమున 'ష్ట'=సట, సటు, సుటు, సుడు, లుగా మాఱుట కెక్కువ యుదాహరణములు గాన్పించును.

'ష్ట' కాక యితర సంయుక్తాక్షరముల వికర్షము తెనుఁగున సుప్రసిద్ధము. అనఁగా అట్టి సంయుక్తాక్షరములు వికర్షమునొంది, మఱియెక్కువ మార్పునొందని రూపములు తెనుఁగున నిలుచును. ఉదా. అగ్ని = అగిని; చంద్రః = చెందురుఁడు; యాత్రా = జాతర; రత్నము = రతనము; దర్శనము = దరిసెనము మొదలయినవి.

(13) క్యప్ ప్రత్యయమునకు 'య్య' వచ్చును: ఉదా. సం. గీయతే, పై. గియ్యతే, దీయతే, పై. దియ్యతే, రమ్యతే, పై. రమియ్యతే; పఠ్యతే, పై. పఠియ్యతే (హేమ. 8. 4. 315).

తెనుఁగున యు - వర్ణాంతధాతువులు కొన్ని సంస్కృతమందలి క్య ప్రత్యయాంత రూపములనుండి యేర్పడినవి. అట్టి ధాతువులు శీర్షప్రార్ష

యకారాంతములయినచో-వానిపై మఱల 'పడుజీ' చేరునప్పుడు దీర్ఘమునకు హ్రస్వమును, యకారమునకు ద్విత్వమును గలుగుచుండును. ఈ మార్పు తెనుఁగున బహుళము; ఉదా. చేయఁబడు చెయ్యఁబడు మొదలయినవి. హ్రస్వస్వరపూర్వక యువర్ణాంతధాతువులం దీమార్పు కలుగదు: కవియు, కవియఁబడు మొదలయినవి. యకారమునకుఁ బూర్వమందున్న స్వరము సంయుక్తాక్షరముతోఁ గలిసియున్నయెడల నీ మార్పుకలుగదు: వ్రాయు, వ్రాయఁబడు మొదలయినవి.

(14) 'కృ' ధాతువుమీఁది కర్మప్రత్యయమునకు 'ఈర' ఆదేశమగును. ఉదా. క్రియతే = కీరతే (హేమ. 8. 4. 316, ప్రా. XX. సూ. 1. 6.) ఇచట కర్మప్రత్యయమునకు 'ఈర' ఆదేశమయిన దనుటకంటె ఋ-కారమునకు వృద్ధిగలిగి కర్మప్రత్యయము లోపించినదనుట యుక్తమగును. క్రియతే, కీర్యతే = పై. కీరతే. తెనుఁగున నీమార్పు కలుగలేదు.

(15) యాదృశాది శబ్దములలో 'దృ' స్థానమున 'తి' వచ్చును: యాతిసో, తాతిసో, కేతిసో, ఏతిసో, భవాతిసో, అఞ్ఞాతిసో, యుష్మాతిసో, అమ్హాతిసో (హేమ. 8. 4 317; ప్రా. రూ XX 10)

పై రూపములలోఁ గొన్ని తెనుఁగున మార్పునొంది చేరినవి. తెనుఁగున 'త' కారము టకారముగ మాఱినది: అట్టి, ఇట్టి, ఎట్టి, మీయట్టి, మాయట్టి మొదలయినవి.

(16) వర్తమాన క్రియా ప్రథమపురుషైకవచనమునవచ్చు 'తి, తే' ప్రత్యయముల స్థానమున 'తి' నిలుచును. ఉదా. వసుఆతి, భోతి, నేతి, తేతి. లపతి, అచ్ఛతి, గచ్ఛతి, రమతి (హేమ. 8, 4, 318-19; ప్రా. రూ. XX; 14.) ప్రాకృతములందు సాధారణముగా నాత్మనేపదప్రత్యయములు లోపించి యన్ని ధాతువులకును బరస్మైపద ప్రత్యయములే చేరుచుండును. ప్రథమపురుషైకవచనమున మహారాష్ట్రియందు 'ది' వచ్చును తెనుఁగున నమహద్వాచకములు కర్తలుగాగల క్రియారూపములు 'ద, దు' లతో నంతమగుట మహారాష్ట్రీ లక్షణము 'తి, తు' లు సాధారణముగాఁ గన్నడమున నీ సందర్భమునఁ గానవచ్చుచున్నవి: ఉదా. బంతు = వచ్చినది (వ్యవహారమునఁ గన్నడమున నీ రూపము మహద్వాచకములతోడను గాన్పించుచున్నది); ఇత్తు = ఉన్నది మొదలయినవి.

(17) సం. భవిష్యతి = పై. హువేయ్య. (హేమ. 8, 4, 320; ప్రా. రూ. XX. 17); ఈ మార్పు తెనుఁగున లేదు.

(18) పంచమ్యేకవచన ప్రత్యయము 'ఆతో' లేక 'ఆతు' అగును: సం. దూరాత్ = పై. తూరాతో, తూరాతు (హేమ. 8. 4. 321; ప్రా. రూ. XX. 5). దీనినిగూర్చి తెనుఁగు విభక్తి ప్రకరణమునఁ దెలుపఁబడును.

(19) తద్, ఇదమ్ శబ్దముల తృతీయైక వచనరూపము పైశాచిలో 'నేన' అనియును, స్త్రీలింగమున 'నాఏ' అనియును నగును (హేమ. 8. 4. 322; ప్రా. రూ. XX. 7, 8.). వీనినుండి కలిగిన రూపములు తెనుఁగున లేవు.

(20) తక్కిన విధులన్నియు శౌరసేనియందువలెనే వర్తించును (హేమ. 8. 4. 322; ప్రా. ప్ర. X. 2; ప్రా. రూ. XX. 1. ప్రా. సర్వ. పు. 124 కేకయ పైశాచికి).

(21) సం. ర=పై. ల (ప్రా. ల. III. 42; ప్రా. సర్వ. పు. 126లో ఇది శౌరసేనీ పైశాచీలక్షణము మాత్రము: ఉదా: సం. రుధిరమ్, పై. లుధిలం).

ఈ మార్పు తెనుఁగున సాధారణముగఁ గలుగుచున్నది. ఉదా. చిరిక, చిలుక; వడ్రంగి, వడ్లంగి; తెరము, తలము; పొరిమారుచు, పొలిమారు (లు)చు; రంగరించు, రంగలించు; పదిరి, పదిలి; పొరి, పొలి, పిలుకుమారు(-లు)చు; సుతరాం, సుతలాం; మొదలయినవి.

(22) సం ఇవ=పై. పివ (ప్రా. ప్ర. X. 4, ప్రా. సర్వ. పు 124 కేకయపైశాచిలో. ప్రా. క. లోనిల్లే. ఈ రూపము తెనుఁగున లేదు.

(23) సం. జ్జ = పై. చ్చ (ప్రా. ప్ర X. II; ప్రా. సర్వ. పు. 123.) ఉదా. సం. కార్య; మహా కజ్జ, పై. కచ్చ— తెనుఁగునఁ గొన్నిపదములందలి 'చ్చ' పన్నమిల్లే కలిగినవి. ఉదా. సం. కార్య, పై కచ్చ, తె. క్రిచ్చ (చూ. కయ్యాలక్రిచ్చ)

(24) 'కృప' ఇత్యాది శబ్దములందలి ఋకారమున కిత్వమగును (ప్రా. రూ. XX. 121 ప్రా. సర్వ; పు. 123. కేకయ పైశాచిలో; ప్రా. క. లోనిల్లే). ఉదా. సం. గృహమ్, పై. కీహం. సం. కృతక, తె. కిటుకు; సం.కృత్తి, తె. కిత్తి; సం-మృతి, తె. మిత్తి; సం. గృహమ్, తె, గీము మొదలయినవి.

(25) సం. యక్ ప్రత్యయము=పై,-య్య. - ప్రా. రూ. XX. 12). ఈ మార్పు చెందిన రూపములే కొన్ని తెనుఁగున ధాతువులయినవి.

(26) కేకయపైశాచిలో సం. క్వచిత్ = పై. కుపచి (ప్రా. సర్వ. పు. 126; ప్రా. `.) - ఉదా. పృథివీ = పుథుణీ; పక్ష్మ = ఖుమ; విస్మయ= పిసుమఅ; ప్రథమ = పృథుమ; సూక్ష్మమ్ = సుఖుమం.

ఈ మార్పులలో విస్మయ=తె. విసుమాలను; అను రూపము మాత్రము తెనుఁగునఁ జేరినది.

(27) కేకయపైశాచిలో యుష్మ దస్మచ్ఛబ్దములకు మాగధియందు వలె రూపములు గలుగును. ఈ రూపములలో భత్వమునకు ఫత్వము రాదని కొందఱందురు. ఉదా. తుమం, తుంభే; హక్కే, అంభే మొదలయినవి. (ప్రా. సర్వ. పు. 125.)—ఈ రూపములు తెనుఁగున లేవు.

(28) (1) శౌరసేన పైశాచికలో సం. స = పై. శ;-ఉదా. మనుష్యః= మానుశే; హసతి = హశతి, పిశునః = పిశునే మొదలయినవి. ఈ మార్పు తెనుఁగున లేదు.

(2) చవర్గీయాక్షరములకు ముందు యకారము చేరును. ఉదా. ఛలమ్=పై. య్ఛలే ఈ యకారము చేరునని చెప్పుట చవర్గీయాక్షరముల దంత్యోచ్చారణసూచకమని బీమ్సు, హార్నెల్ పండితుల యభిప్రాయము. అది నిజమైనచో నీమార్పు తెనుఁగునందును గలదు

(3) కృతాదులకు కడాదులగును: ఉదా. కృత=కడే; మృత=మడే; గత = గడే,-మొదలయినవి. ఈ మార్పు తెనుఁగునను గలదు. సం. కృత = తె. కట్టు, కడచు మొద మృత = మడియు; గత=గ(క)డచు మొదలయినవి.

(4) స్థా ధాతుసంబంధి 'ష్ఠ'కు 'శ్త' యగును: ఉదా తిష్ఠతి=చిశ్తది; మొదలయినవి. ఈ మార్పు తెనుఁగున లేదు. ఇతరస్థలములందలి 'ష్ఠ' వర్ణము మహారాష్ట్రియందువలెనే మాఱును: ఉదా. యష్టిః=లట్ఠి; తెనుఁగు - లాతము; ప్రా. క. లో స్థా ధాతుసంబంధమగు 'ష్ఠ'వర్ణము 'ణ్ఠ'గా మాఱును: ఉదా. తిష్ఠతి = చ్ఛింఠది (శౌరసేనిలో వలె 'చిట్ఠది' అని కాదు); - స్థితమ్ = ఠిఅం, అగును.

(5) త్త, త్థలకు ముందు శకారము చేరును: ఉదా మశ్ త్తే, ఇశ్ త్థీ, మొదలయినవి. తెనుఁగున 'మస్తు,' 'ఇస్త్రీ' నా రూపము లిట్లు గలిగినవే.

(6) సం. ద్ధ = పై. త్థ, ఈ మార్పు క్వచిత్తుగాఁ గలుగునని కొందఱందురు. ఉదా. అర్ధాసనమ్ = అద్ధాసనం = అత్థాశనం; - క్వచిత్తనుటచే పద్ధతి = పట్టతి. పద్ధతి శబ్దము తెనుఁగున 'పట్టు'గాఁ గానవచ్చుచున్నది.

(7) అకారాంతశబ్దముల ప్రథమైకవచనమున 'ఏ' యగును: ఉదా. మనుష్యః = మానుశే; పణః = పనే; - ఈ మార్పు కన్నడమున నెక్కువగా నున్నది; అం దనేకపదములు 'ఏ'కారాంతములుగా నున్నవి. గర్హార్థమునఁ బైశాచిలోఁ బ్రథమైకవచనమున 'ఈ' వచ్చును: ఉదా. శ్యాలః = శిఆలీ;

తక్కినచోట్ల 'ఏ' యగును, అని ప్రా. క.-ఇవర్ణము గర్హార్థమునఁ జేరుట తెనుఁగునను గలదు: రామిగాఁడు మొదలయినవి.

(8) అకారాంతశబ్దముల ద్వితీయా బహువచనమున వైకల్పికముగా 'ఏ' యగును. ఉదా. మానుశే, మానుశం; పనే, పనం; మొదలయినవి.

(9) 'అధునా' మొదలగు నవ్యయములకు 'అహుణి' మొదలగు రూపములగును: అహుణి, హకే, తుమే, మొదలయినవి. (ప్రా. సర్వ. పు. 127.)

(29) పాంచాలీపైశాచిలో 'ర' కు 'ల', 'ల' కు 'ర' యాదేశము లగుచుండును: ఉదా. సం. కేలి = పై. కేరి; సం. మందిరం = పై. మంతిలం మొదలయినవి. (ప్రా. సర్వ. పు. 127; ప్రా. క.) పాంచాల పైశాచికలో నీమార్పు నిత్యమనియు, గాడ పైశాచిలో వైకల్పికమనియు ప్రా. క. తెనుఁగున నిట్టిమార్పు వైకల్పికము: ఉదా. కాతర = తె. కావరము, కావలము మొదలయినవి.

(30) కార్త్తేయ, రాక్షస మొదలగు శబ్దములందు మాగధిలోవలె శౌరశేనీపైశాచికయందు క్షకారము 'స్క' యగునని ప్రా. క; ప్రా. సర్వ. ప్రకారము, 'క్ష' నిత్యముగా 'చ్ఛ' యగును. తెనుఁగున ప్రాకృతసర్వస్వమందలి లక్షణమునను సరించి మార్పు కలుగుచున్నది.

(31) శౌరసేనీ పైశాచికలో పిబతి = పిఅతి యగును; 'పిపతి' అని కాదు. ప్రాకృతవ్యాకరణముల ప్రకారము పైశాచికి సంబంధించిన సూత్రములు పైని సంగ్రహముగ నిరూపింపఁబడి, ఆ సూత్రములు తెనుఁగున కెంతవఱకు ననువర్తించునో తెలుపఁబడినవి. పైశాచికిఁగల ప్రత్యేకలక్షణములను వివరించి హేమచంద్రుఁడు మహారాష్ట్రిలో కలుగు కొన్నిమార్పులు పైశాచిలో కలుగవని చెప్పియున్నాఁడు. ఈ మార్పుల విషయమునఁ దెనుఁగు కొంతవఱకు మహారాష్ట్రిప్రాకృతమును, గొంతవఱకు పైశాచీమార్గమును నవలంబించుచున్నది. ఇందువలనఁ దొలుత పైశాచీలక్షణముఁ గలిగియుండిన యాంధ్రభాష, తరువాత మహారాష్ట్రిప్రాకృత సంపర్కముచే దాని లక్షణములను గూడఁ గొన్నిటిని సంపాదించుకొన్నదని చెప్పవలసియుండును.

ప్రతీచీసంప్రదాయము ననఁగా వాల్మీకిసంప్రదాయము ననుసరించిన లక్ష్మీధరాదులు చూలికాపైశాచి యనుపేరఁ బైశాచికిఁ జిన్న యవాంతరభేదమగు పైశాచిని పేర్కొని కొలఁదిసూత్రములను రచించియున్నారు. అవి తెనుఁగున కెంతవఱకు వర్తించునో చూతము.

చూలికాపైశాచి.

(1) వర్గతృతీయ, చతుర్థవర్ణములకు వరుసగా నాద్య, ద్వితీయవర్ణము లగును. (హేమ. 8, 4, 325: ప్రా. ప్రలో నిది పైశాచీలక్షణముగ నున్నది. X. 3; ప్రా. రూ. XX 1. 2; ప్రా. సర్వ. పు. 123 లో ఇది కేకయ పైశాచీలక్షణము; అట్లే, ప్రా. క. లో కూడను).

తెనుఁగున నీమార్పు ప్రా. ప్ర. ననుసరించి యుండుటయే కాక, వర్గీయానునాసికేతరాక్షరములన్నియు వర్గప్రథమాక్షరము లగుచున్నవి. కొన్నియెడల వర్గతృతీయాక్షరమును నిలుచుచున్నది

(2) సం. ర = చూ. పై. ల (వైకల్పికము) (హేమ. 8. 4. 326; ప్రా. రూ. XX 1; శౌరసేన పైశాచికలో నీమార్పు నిత్యమని ప్రా. క.) తెనుఁగున నీమార్పు వైకల్పికమే

(3) ఇతరాచార్యులమతమునఁ బదాదియందున్న వర్గతృతీయ చతుర్థ వర్ణములకు ప్రథమ ద్వితీయవర్ణములు రావు. 'యుజ్' ధాతువులోని 'జ'కార మునకు చకారము గలుగదు. (హేమ. 8. 4. 327.) తెనుఁగున కీ సూత్రము వర్తింపదు.

(4) తక్కిన విషయములందు చూలికాపైశాచి పైశాచివలెనే యుండును (హేమ. 8. 4. 328; ప్రా. రూ. XXI. 1).

ప్రాకృత ప్రకాశికలో పైశాచికిని చూలికాపైశాచికిని భేదము చెప్పఁబడలేదు.

ప్రాచీన పైశాచీ ప్రాకృతభాషలనుగూర్చి మనకింతకంటె నెక్కుడు విషయములు దెలియరాకున్నవి. కాని, ప్రాచీనపైశాచీ భాషలకు నేఁడు ప్రతినిధులుగా నిలిచిన యాధునిక పైశాచీ భాషలను గూర్చి యిపుడు సర్ జార్జ్ ఎ. గ్రియర్సను గారు ముఖ్యముగా నెక్కుడు కృషిచేయుచున్నారు. వారి వ్రాఁతలనుండి యాంధ్రభాషకు సంబంధించినంతవఱకుఁ గొన్ని విషయములను సంగ్రహింతము.

ఆధునిక పైశాచీభాషలలో కాశ్మీరీ భాషముఖ్యమైనది. ఇది హైందవ ప్రాచీన లాక్షణికులు తెలిపిన షీన, దరద భాషలకు సరిపోవుచున్నది. రెండవది నేటి నేపాళదేశపుభాషయగు ఖాస్ - కురా యనునది. ఇది లాక్షణికుల నేపాళభాషకు వికారము. మూఁడవవి సింధీ, లహండీ భాషలు. ఇవి పూర్వకాలపు వ్రాచడ ప్రాకృతమునకు సంబంధించినవి

కాశ్మీరి.

తక్కిన పిశాచభాషలకంటె కాశ్మీరీ భాషకుఁ బ్రధానలక్షణము కాల్డువెల్లు ద్రావిడభాషలకు ముఖ్యలక్షణమని పేర్కొనిన యచ్చుల పరస్ప

రాకర్షణమును (చూ. పు. 200 - 202) హల్లులయందు కలుగు మార్పులును నయి యున్నది. ఈ భాషయందు అ, ఇ, ఉ, ఊ, అను మాత్రాచ్చులు పర మగునపుడు వానికిఁ బూర్వమందున్న యచ్చులన్నియుఁ దదనుగుణముగ మాఱి తీఱవలెను. ఈ మాత్రాచ్చులు ద్రావిడపదముల తుదియందుండు నస్పష్టాచ్చులను జాలవఱకుఁ బోలియుండును. కాశ్మీరియందు ఘ, ఝ, ఢ, ధ, భ, లు లేవు; వానికి మాఱుగ గ, జ, డ, ద, బ, లే వాడఁబడును. సం. ఘోటకః, కాశ్మీరీ: గుఱు. హిందీయందువలె కాశ్మీరీ భాషయందు మూర్ధ న్యధ్వనుల వాడుక చాలతక్కువ; వానికి మాఱుగ దంత్యధ్వనులే ప్రచార మందున్నవి. కాశ్మీరిలో సంస్కృతమందలి చ, ఛ, జ, లు తెనుఁగునందువలె చే, ఛ, జే, లగును. సం చోరః, కాశ్మీరీ: ఛూర్, సం. చలయతి, కాశ్మీరీ: చేలి, సం. జలమ్, కాశ్మీరీ:జేలం, మొదలయినవి. సంస్కృత శ, ష, లు ఐరేని యను భాషలయందువలె కాశ్మీరియందు 'హ' కారముగ, మాఱును. తెనుఁగు నను నిట్టిమార్పుకలిగి హకారము మఱల గకారముగనో. కకారముగనో మాఱి నది. ఉదా. సం. విలస్ = * విలహ్ = * విలగ్ = తె. వెలుఁగు మొదలయినవి.

కాశ్మీరీ భాషయందు శబ్దగతలింగము లేదు; జాతిలింగము మాత్ర మున్నది. అందు మహద్వాచకము లన్నియుఁ బుంలిగములు; మహతీ వాచక ములన్నియు స్త్రీలింగములు. ద్రావిడ భాషలయందును నిదియే సంప్రదా యము. ద్రావిడ భాషలయందువలె కాశ్మీరిలో షష్ఠియందు 'కు' ప్రత్య యము వచ్చును. క్రియలకు సర్వనామ ప్రత్యయములు చేరి తత్తత్పురుష బోధక ములగును. అందు ద్రావిడభాషలలోవలె వ్యతిరేక క్రియారూపములు గలవు; సంస్కృతమున నర్థమున, ఒక్, ఒ, లచేఁ దెలుపఁబడును. ప్రశ్నార్థమున ఆకా రము క్రియతుదఁ జేరును. ఈ వాడుక ద్రావిడభాషలయందున్నది. సంస్కృత మున లేదు. తత్తత్ప్రత్యయములు కాశ్మీరియందు క్రియల కొకదానితరువాత నొకటిచేరి యర్థవిశేషములను చేకూర్చుచుండును. ఉదా. కరు = చేయఁ బడెను; కరుమ్ = నాచేతఁ జేయఁబడెను; కరు - మ్ - అఖ్ = నీవునాచేఁ జేయఁబడితివి; కరు - మ్ - అఖ్ - ఆ ? = నీవు నాచేఁ జేయఁ బడితివా ? ఇట్ల గుట కేవలము ద్రావిడసంప్రదాయమనుట స్పష్టము. తుమున్నర్థమున కాశ్మీరియందు 'ఉన్' ప్రత్యయము చేరుచుండును. ఇది కన్నడము, తమిళ ములలో 'ఉమ్' ప్రత్యయమునకును, తెనుఁగునందలి 'అన్' ప్రత్యయ మునకును సరిపోవుచున్నది. ణిజర్థమునఁ గాశ్మీరిలోఁ బ్రత్యేకపదము నుప యోగింతురు. సంస్కృతమునందువలెఁ గ్రియారూపమధ్యమున నాగమవర్ణము చేరి ణిజర్థము కలుగదు. ఇది ద్రావిడ సంప్రదాయము ననుసరించియున్నది. ఉదా. కాశ్మీరీ: కరన - యివాన్ - చుహ్ = చేయ - వచ్చు - చున్నది.

ఖాస్-కురా

ఇది నేపాళదేశపు ముఖ్యభాష. ప్రాచీన నేపాలభాషను లాక్షణికులు వైశాచీభాషగఁ జేర్కొనియున్నారు. ఈ భాషయందు క్రియారూపములలో మహన్మహత్త్వార్థక ప్రత్యయములు చేరును. ఇట్టి ప్రత్యయములు సంస్కృతమున లేవు. ఖాస్-కురాలో అఛ్-ధాతుజన్యమగు 'ఛు' అనుపద క్రియలయందు వర్తమానార్థ బోధకముగఁ జేరుచుండును. దీనిని తెనుఁగునందలి -చు (న్న), కన్నడమందలి-ను లతోఁ బోల్పవచ్చును. ద్రావిడ భాషలయందు వలె నీ భాషయందు సంస్కృత దీర్ఘాంతశబ్దములన్నియు హ్రస్వాంతములగును. కాశ్మీరియందువలె నిందును ద్రావిడభాషల పోలికఁ బదమధ్యాజ్లోపము గలుగుచున్నది. ఇందు షష్ఠీప్రత్యయము 'కొ' అనునది. ఇది కన్నడమందలి- 'కె, గె' లకు సరిపోవుచున్నది. ఈ భాషయందు మహద్వాచకముల ప్రథమా బహువచన రూపము 'రు' చేరుటవలన నేర్పడుచున్నది. ఉదా. ఏకవచనము: దేవ, బహువచనము: దేవరు. ఈ రు-ప్రత్యయము ద్రావిడ భాషలయందును నున్నది.

సింధీ, లహాండీ భాషలు.

సింధీభాషయందు పదములన్నియు నజంతములై యుండవలెను. వీని నెంత తేల్చిపలికినను నస్పష్టముగనైనను వినఁబడుచునే యుండును. కాశ్మీరియందువలె నిందును నచ్చుల పరస్పరాకర్షణమును, పదమధ్యాజ్లోపమును గలవు. ప్రాకృతములలో సంస్కృత సంయుక్తాక్షరము లన్నియు ద్విత్వాక్షరము లయినవి. కొన్ని యాధునికార్యభాషలలో నీ ద్విత్వాక్షరములలో నొకటి లోపించి, పూర్వాచ్చునకు దీర్ఘము కలుగుచుండును సింధిలో నట్లు కలుగనక్కఱలేదు. ఈ విషయమున సింధీభాష ద్రావిడభాషలను బోలియున్నది. ఇతర హిందూస్థాన భాషలందువలె పదమధ్య దకారము సింధిలో 'ఱ' కారముగ మాఱినది. ప్రాచీన వ్రాచడాపభ్రంశమందువలెను, ద్రావిడ భాషలయందువలెను, దంత్యమూర్ధన్యాక్షరములందు చాల వ్యత్యాసములు గలిగినవి. ఇదిగాక రేఫసంయోగము గలుగుపట్ల త, ద, లు ట, డ, లుగ సింధియందు మాఱుచుండును. ఉదా. సం. పుత్త్ర, సింధి, పుట్రు, ద్రా. పుట్టు (వు); నామవిభక్తులలో నొక్క షష్ఠీప్రత్యయము మాత్రము మిగిలి, తక్కిన వన్నియు నంతరించినవి. తక్కిన విభక్త్యర్థములు ద్రావిడభాషలయందువలె విభక్తి ప్రతిరూపక పదముల సాహాయ్యమునఁ దెలుపఁబడును. చతుర్థీ, షష్ఠీ ప్రత్యయములగు-'ఖే,-ఖో' లే కి మయినవి ఇవి ద్రావిడభాషలలోని 'కి, కు, కె, గె' లకు సరిపోవును. ఈ ప్రత్యయములు సంస్కృత శబ్దమగు 'కృతే' నుండి కలిగిన మహారాష్ట్రీ 'కఏ', అపభ్రంశము 'కఅహి'ల నుండి కాని, సంస్కృత

మందలి 'కృతాత్' నుండికలిగిన అపభ్రంశమందలి 'కఅవఉ' నుండికాని యేర్పడియుండును.

క్రియారూపములలో ద్రావిడభాషలకును సింధీ, లహండాభాషలకును తుమున్నర్థక, వర్తమాన, భూతక్రియావిశేషణ, క్త్వార్థకరూపములందు సామ్యము కాన్పించుచున్నది. ఉదాహరణము:

	మొదటి వికరణము		రెండవ వికరణము.	
	సింధి	లహండి	సింధి	లహండి
తుమున్నర్థకము	హలను=చేయను	హలణ్ = చేయన్	మారణు=చంపను	మారణ్=చంపన్.
వర్త. క్రి. విశేషణము	హలందో = చేయుచున్న	హల్దా= చేయుచున్న; చేస్తున్న	మరిందో=చంపుచున్న,	మరేందో = చంపుచున్న
		గెయ్యుత్తా	కన్న. కొల్లుత్తా	
భూత. క్రి. ,,	హలిఒ = పోయిన	హలేఆ = పోయిన	మారిఒ = చంపిన	మారేఆ=చంపిన
క్త్వార్థకము	హలీ = పోయి	హలీ = పోయి	మారే= చంపి	మారే=చంపి

తక్కిన పైశాచీభాషలనుగూర్చిన విశేషము లంతగా దెలియరాకున్నవి. బెలూచీ మొదలగు నేటిభాషలలో బహువచనప్రత్యయముగ 'గళ్' కానవచ్చుచున్నది. ఉదా మెర్ -గళ్ = మెర్ -జనులు. కాని యేకవచనరూపమగు 'మెర్' అనునది శాహిబస్తుక్ ఫలక శాసనములందు కానవచ్చుచున్నది.

ఇంతవఱకును ద్రావిడభాషలకును కేవల పైశాచీభాషలకను మాత్రము పోలికలు వివరింపఁబడినవి. ఆపైశాచీ లక్షణములు తక్కిన ద్రావిడభాషల యందుకంటె నాంధ్రమున నెక్కుడుగఁ గలవని తెలుపఁబడినది ఆంధ్రము పైశాచీభవమని యన్నంతమాత్రముచేత నది యన్నివిషయములందును పైశాచీలక్షణములను గలిగియుండవలె ననఁగూడదు. ఇన్ని భాషల చరిత్రము నందువలె నాంధ్రభాషాచరిత్రమునందును నా భాషకెన్నియో యితర భాషల సంపర్కము కలిగినది. ఆయాభాషల లక్షణములు కొన్ని యాంధ్ర భాషకును సోకినవి. కాని, యాంధ్రభాష తనకు సహజమగు మూలపైశాచీ లక్షణమును విడిచిపెట్టలేదనిమాత్రము తెలిపి యీవిషయమును గూర్చిన ప్రస్తావనను ముగింపవలసియున్నది.

తెనుఁగునఁ జేరిన యన్యదేశీయ శబ్దజాలము.

ఇంతవఱకును కేవలదేశ్యములుగఁ బరిగణింపఁ బడుచున్న శబ్దజాలమును గూర్చి విచారించియుంటిమి. ఆ దేశ్యపదములలోఁ గొన్ని యన్యదేశ్యములయినను నాంధ్రధ్వనిసంప్రదాయము ననుసరించి మార్పులఁ జెంది కేవలదేశ్యములుగ వాడఁబడుచుండుటను గనుగొంటిమి కాని. యనేకములగు నన్యదేశ్యము లర్వాచీనకాలమున నాంధ్రభాషాప్రవాహమునఁ బడినను నికను వానికి తెనుఁగువారి నోటిరాపిడియెక్కువగా తగులకపోవుటచేఁ దమ యన్యదేశ్యత్వమును విశదపఱచుచున్నవి. ఆంధ్రుల చరిత్రమునకును నీ పదములకును సంబంధముకలదని వేఱ చెప్పనక్కఱలేదు. అట్టి యన్యదేశ్యములలోఁ జాలమట్టుకు పాలకపాలిత సంబంధమును బట్టియు, వాణిజ్యాది సంబంధమును బట్టియు ముఖ్యముగ హిందూస్థాని యింగ్లీషు భాషలనుండి తెనుఁగునఁ బ్రవేశించినవి. తొలుత నానావిధములైన పదములను గూర్చియు విచారించి, పిమ్మట తక్కిన భాషలనుండి చేరినవానిని గూర్చి విచారింతము.

హిందూస్థానీ.

ఆంధ్రమునకల్గి యన్యదేశ్యశబ్దజాలమున హిందూస్థానీపదములు ప్రాముఖ్యమును వహించియున్నవి. క్రీస్తుశకము నేఁడవ శతాబ్దమునకుఁ బూర్వమునుండియు నరబ్బులును, తుర్కీదేశస్థులును భారతవర్షముతో వాణిజ్యమును జరపుచుండిరి. వీ రోడలను నడపుకొని యానాటికే మనకుఁ దెలిసిన ప్రపంచమంతటితోడను వాణిజ్యమును సాగించుచుండిరి. కళింగాంధ్రదేశమునందు సముద్రతీరవాసులును మొదటినుండియు గొప్ప నావికులుగనుండి యితరదేశములతో వాణిజ్యమును సాగించుచుండినట్లు బౌద్ధ జాతకముల వలనను, నితర బౌద్ధ గ్రంథములవలనను దెలియవచ్చుచున్నది. అరబ్బీల నుండియు, తుర్కీదేశస్థులనుండియుఁ దెనుఁగువా రోడలను నడపుటను నేర్చికొని యుండిరని కొందరు తలంతురు గాని, యాంధ్రులు సహజముగనే నావికవృత్తి కలవాటుపడియుండిరి. కాని, నావిక శబ్దజాలమును జాలవఱకు నీ యరబ్బీ, తుర్కీదేశస్థులదే యవలంబించుచువచ్చిరి నేఁడు నర్సాపురము, కాకినాడ, భీమునిపట్టణము, బందరు మొదలగు రేవులలో నోడలునడపు

నావికులీ యరబ్బీ తుర్కీ పదములనే యెక్కువగ నుపయోగించుచున్నారు. ఈ నావికపదముల పట్టిక వేఱొకచో నీయఁబడినది.

పదుమూఁడవ శతాబ్దమువఱకును జనసామాన్యమునకు అరబ్బీ, ఫారసీ, శబ్దములతో నంతగాఁ బరిచయము గలుగలేదనియే చెప్పవచ్చును. మహమ్మదీయులు అల్లాయుద్దీను దండయాత్రలోఁ బదుమూఁడవ శతాబ్దాంతమున దక్షిణ హిందూదేశమునఁ జొరఁబడిరి. నాఁటనుండియు వారి శబ్దజాలము కొలఁదికొలఁదిగఁ దెనుఁగునఁ బ్రవేశింప మొదలిడినవి. శ్రీనాథుని కాలమునకుఁ గొన్ని యరబ్బీ, తురుష్కపదములు తెనుఁగునఁ జొచ్చినవి. పదునేనవ శతాబ్దమున రెడ్డిరాజులును వారి యాస్థానమునందలివారును నా భాషలను బాగుగ నభ్యసించుచు వచ్చిరి. మొదటి పానిపట్టుయుద్ధము జరుగు నాఁటికిఁ గొన్ని మహమ్మదీయ రాజ్యములు దక్షిణ హిందూదేశమున నెలకొని యుండినవి. మొగలాయిరాజ్యము ఢిల్లీలో సుప్రతిష్ఠితమగుటయు, మొగలాయి చక్రవర్తికి లోఁబడియు, లోఁబడకయుఁ గొందఱు నవాబులు దక్షిణమున రాజ్యముల నేర్పఱుచుకొని హిందూరాజుల కొత్తిడి గలిగించుటయు, నీ యుప్పెన నరికట్టుటకై విజయనగరరాజ్య మెట్లు వర్ధిల్లినదియుఁ, దుదకు విజయనగర సామ్రాజ్యము మహమ్మదీయుల కెట్లు లోఁబడినదియు, నా తరువాతి తురకలరాజ్యము చాలకాలమువఱకుఁ దెనుఁగుదేశమున నెట్లు సాగినదియు, మొదలగు విషయములు చరిత్రైకవేద్యములు. ఢిల్లీలో మొగలాయి చక్రవర్తి తన 'దర్బారు' నుండి 'హుకుము' లను 'జారీ' చేయుచుండ నీ దేశములోని 'జిల్లా' 'పరగిణా', 'సుబా' లలో చిన్న 'నవాబు' లు తమ దర్బారులను సాగించుచుండిరి. వారు తమ 'తీరు' = బాణము, 'కమాను' = విల్లు, లతోడను నితర యుద్ధసామగ్రులతోడను దేశమును స్వాధీనముచేసికొని, తమ 'ఫర్మానా' లను 'ఖతెలు' చేయుచు, 'బురుజు' లుగల 'ఖిల్లా' లలో నుండి తమ 'లష్కరు' లను 'హజారీ' 'పాంచ్‌హజారీ' ల యాజమాన్యమున 'లడాయి'కిఁ బంపుచు విజయముఁ గాంచుచుండిరి. రానురాను హిందూరాజులోడిపోయి కేవలము 'జమీందారు' లై, ఢిల్లీచక్రవర్తికి వశులై యాతనికి 'నవాబ్ - నాజీము' 'దివాను' ల మూలమున 'పేష్కసు' చెల్లించుచు, చక్రవర్తి యనుగ్రహమును సంపాదించుటకు 'నజరానా' లను బంపుచుఁ గాలక్షేపము చేయుచు వచ్చిరి. నేఁ డింగ్లీషు వచ్చినవాఁడు నాగరికుఁడుగఁ బరిగణింపఁబడుచున్నట్లే యానాఁడు ఫారసీ, అరబ్బీ, ఉరుదూ, భాషలను నేర్చినవారు నాగరిక ముద్రపంది, గౌరవపాత్రు లగుచుండిరి. మొగలాయీ ప్రభుత్వమునఁ గొంతవఱకు శాంతిపరిస్థితు లేర్పడినకొలఁదియు, మహమ్మదీయులును హిందువులును. బరస్పరసఖ్యమున మెలఁగుకొలఁదియు, వారి యాచారవ్యవహార

ములయెడ వీరికిని, వీరి యాచారవ్యవహారములయెడ వారికిని నభిమానము కలుగుచువచ్చెను. తెనుఁగువారు మహమ్మదీయుల 'పీర్ల' పండుగలలోను, నితరములగు నుత్సవములలోను బాల్గొనుచుండిరి. వివాహసంబంధములను బట్టియు తెనుఁగునందును హిందూస్థానీ భాషయందును గూడ మార్పులు గలిగినవి. తురకమురాని మహమ్మదీయు లెందరో యాంధ్రదేశమందున్నారు. తెనుఁగువారితోడి సంపర్కమువలన మహమ్మదీయుల భాషయు, మహమ్మదీయులతోడి సంపర్కమువలనఁ దెనుఁగుభాషయుఁ గొంతవఱకు మాఱుచు వచ్చినవి. తెనుఁగుసోఁకున మహమ్మదీయులభాష 'దక్ఖణీ' భాషగాఁ బరిణమించినది. ఈ యన్యోన్య సంబంధ మిప్పటివఱకునుండినఁ దెనుఁగుభాషా స్వరూప మెట్లుండెడిదో చెప్ప వీలులేదు. ఈ లోఁగా నైరోపీయభాషల ప్రభావ మెక్కువయగుటయు, మహమ్మదీయుల ప్రాబల్యము క్షీణించుటయు గారణముగ నాంధ్రభాష నుపకారముగ నిప్పుడిప్పుడు క్రొత్తమార్గమును బట్టుచున్నది. ఆంగ్లభాష నభ్యసించినవారి భాషయందే కాక, సంకేతుల భాషయందును నీ యాంగ్లీకరణ విధానము పొడచూపకపోలేదు.

తెనుఁగునఁ జేరిన మహమ్మదీయులభాషలోఁ దొలుతనుండియుఁ దుర్కీ, అరబ్బీ, ఫారసీ పదములు గలిసియే ప్రవేశించినవి. వానిలో నేవి తుర్కీపదములో, యేవి యరబ్బీపదములో, యేవి ఫారసీపదములో తెలిసికొని జన సామాన్య ముపయోగించి యుండలేదు. వారట్లుచేయుట యనావశ్యకమై యుండెను. తమ చుట్టుపట్లనుండువా రుపయోగించిన పదములనే జనులును వాడుకొనుచువచ్చిరి. వానిలోఁ గొన్ని తుర్కీపదములు:

కూలి (తుర్కీ: కులి); కుర్మా = మాంసపుకూర (కవుర్మా), ఖాను (ఖాన్, కఖన్); చెకుముకి (చక్మకి); చాకు (చకు); చిక్కచాటలు (ఫారసీ: చిఫ్; తుర్కీ: చిఖ్); తుపాకి, తోపు (తుపక్, తోపక్); తాగాడి (తగార్); భక్షీ (పారసి: బఖ్సి; తుర్కీ: బక్సి); బహద్దరు (బహాదుర); బీబీ (బిబి); బేగము (బేగుమ్); ముచ్చలకా (ముచల్కా); మషాల్చి (మశాల్చి); ఖజాంజి (ఖజాన్-చి) మొదలైనవి.

ఈ రీతిగా నాయాభాషలనుండి పదములను విడఁదీసి చెప్పవచ్చును. కాని, యవియన్నియు నొక్కటేవిధముగఁ దెనుఁగు వాగింద్రియములకు లోనై మాఱియుండుటచే నా పదములు తెనుఁగున నేవిధముగ మాఱినవో తెలిసికొని తృప్తిపడవలసి యున్నది.

హిందూస్థానీ, అరబ్బీ, పెర్షియను పదములు తెనుఁగునఁ జేరునప్పుడు కలుగు మార్పులు.

[హి=హిందూస్థానీ; అ=అరబ్బీ; పె=పెర్షియను.]

I. అచ్చులు.

(1) (అ) పదాదిని:—నివార్ (నవారు); దివాలి (డవాలి).

(ఆ) పదమధ్యమందు: దాఖిల్, దాఖిలా (దాఖలా); దఖిల్ (దఖలు);

ఆఖిర్ (ఆఖరు); రాతిబ్ (రాతబు).

(ఇ) పదాంతమున:—కఇద్ (కయిదు).

(2) హల్లోపము, పూర్వాచ్చునకు దీర్ఘము:—

హ్—హి. పహ్‌రా (పారా); తహ్‌బంద్ (తాబందు); బెహ్‌రహ్ (బెహరా); నామహ్ (నామా); పెహ్‌కస్త్ (పేకస్తు); కాఇదహ్ (కాయిదా); కార్‌ఖానహ్ (కార్ఖానా), బాగహ్ (బారా); డేరహ్ (డేరా); కబ్జహ్ (కబ్జా); తర్జుమహ్ (తర్జుమా); గంజీఫహ్ (గంజీఫా), బిమాహ్ (భీమా). హౌదహ్ (హౌదా), తన్ఖ్వాహ్ (తనిఖా); మస్వదహ్ (మసోయిదా); నమూనహ్ (నమూనా); హమేషహ్ (హమేషా); హంగామహ్ (హంగామా).

గ్—ఫారిగ్‌ఖతి = ఫారిక్ఖత్, ఫారీకత్తు.

జ్—హౌజ్ (హౌదా).

ద్—వహీద్ (వహీ).

(3) హల్లోపముగునను గొన్నిచోట్లఁ బూర్వాచ్చునకు దీర్ఘము రాదు:— మహ్‌తాబి (మతాబి).

(4) కొన్నిచోట్ల 'ఉ' దాగమము వచ్చును:—అ. తక్రార్ (తకరారు); హి. కంకర్ (కంకర); మొహ్‌నత్ (మొహనత్తు, హ-లోపమువలన 'మేనత్తు'); మహ్‌జర్ (మహజరు); నక్ల్ (నకలు); మత్‌లబ్ (మతలబు); మొహ్‌ర్ (మొహరు); నజ్‌ర్ (నజరు); నిర్‌ఖ్ (నిరఖు); నక్‌ద్ (నగదు); దఖ్‌ల్ (దఖలు); మిన్‌హా (మినహా); ముజ్రా (ముజరా); మొహ్‌ర్‌బాన్ (మొహర్బానీ); షహ్‌ర్ (షహరు); ఫిక్‌ర్ (ఫికరు); షర్‌త్ (షరతు); భడ్వా (భడవ); అ. తక్రార్ (తకరారు)

(5) కొన్నిశబ్దములలో నాదాగమము వచ్చును:—తగహ్ (తగహా) అ. సలహ్ (సలహా); సాగ్ (సాగా); మజాక్ (మజాకా); మేజ్ (మేజా);

మోజ్ (మోజా); టకోర్ (టకోరా), మాట్ (మాటు, సళ్లు), పర్ద్ (పరదా), ఫర్మాన్ (ఫర్మానా); కాజ్ (కాజా), ఖలాస్ (ఖలాసా)

(6) కొన్నియెడల నిబాగమమగును:—కొత్మిర్ (కొత్తిమిరి), బేసర్ (బేసరి); అ. తురా (తురాయి).

(7) కొన్నియెడల నిదాగమమగును:—మెహర్బాన్ (మెహర్బాని); కిస్త్ (కిస్తీ); మంజల్ (మజిలీ), గోర్ (గోరి); ఋతాక్ (ఋతాకి), తన్ఖీ (తనిఖీ); పైమాయష్ (పైమాయషి).

(8) సాధారణముగా నంతము దుదాగమ మగుచుండును:—గిలాఫ్ (గలేబు); కఇద్ (కయిదు); శిరఫ్ (శరఫు), హుక్మ్(హుకుము), మొహర్ (మొహరు); బురుజ్ (బురుజు); రుస్మ్ (రుసుము), సరాబ్ (సరాబు), రద్ (రద్దు); రఇయత్ (రైతు)

ఉత్తు పదమధ్యమందు చేరుటయుఁ గలదు:—మంద్వా (మండువా); ఖంద్వా (ఖండువా); మొహర్ (మొహురు), బుర్జ్ (బురుజు).

(9) కొన్నిశబ్దములలో నెదాగమమగును:—గోన్ (గోనె).

(10) కొన్ని శబ్దములకు ముప్రత్యయము చేరును:—కాగజ్ (కాగితము, - దము); కుందన్ (కుందనము), గజ్ (గజము), మైదాన్ (మైదానము); ఘడియాల్ (గడియారము), బరాత్ (బరాతము), పొట్లా (పొట్లము); అమానత్ (అమాంతము), ఖందక్ (కందకము); గంగాల్ (గంగాళము), దప్తర్ (దస్తరము); దుకాన్ (దుకాణము); అంబార్ (అంబారము); ఆవా (ఆవము); గుంబద్ (గుమ్మటము); రోక్ (రొక్కము).

(11) కొన్నియెడల నచ్చులోపించి, పూర్వాచ్చు దీర్ఘమగును:—తఆల్లుక్ (తాలూకు, విశే.); తఆల్లుకా (తాలూకా).

(12) కొన్ని శబ్దములలోని యచ్చులు లోపించును:—పె. తరాజ్ (త్రాసు); పె. తైయార్ (తయారు), పె. ముఆఫ్ (మాఫు). హి. హాలూఆ (హల్వా): అ. నక్కాషీ (నక్షి).

(13) కొన్నియెడల నచ్చులకుఁ బ్లుతి గలుగును:—అ. ఉహోదా (హోదా).

(14) అచ్చుల పరివర్తనము:—

అ—ఆ: మషల్ (మసాలా), మమూల్ (మామూలు), కరకూన్ (కార్కూను); షెమ్అ (సెమ్మా), అ బత్ (బాతు), అవర్జా (ఆవర్జా); అ. తలబ్ (తలాబు); అ. ఘజీ (ఘాజీ); అ. దవా (దావా); అ. జుబ్బ (జుబ్బా).

అ, ఆ—ఇ, ఈ: రకాబ్ (రికాబు); సరిష్తా (సిరస్తా); సర్ - నామా (చిరునామా); ఫర్యాద్ (ఫిర్యాదు); ఫర్యాది (ఫిర్యాది); ముచల్కా (ముచ్చిలకా); పై మాయష్ (పై మాయిషీ); జలేబి (జిలేబి); నషా (నిషా); దివట్ (దివిటీ); అ. గ (గి) లాఫ్ (గలీబు); కమ్‌ఖాబ్ (కీన్ఖాబు).

అ, ఆ - ఉ, ఊ: అ. ఖబర్ (కబురు); ఫర్మాఎష్ (పురమాయించు); ఖేవా (కేవు).

అ, ఆ - ఎ, ఏ : అ. గలాఫ్ (గలేబు); తక్యా (టెక్కా); రప్‌రః (రెపరెప).

అ, ఆ - ఒ, ఓ: మఖ్‌మల్ (మొఖమలు).

ఇ, ఈ - అ, ఆ: దఖిల్ (దఖలు); దాఖిల్ (దాఖలు); దాఖిలా (దాఖలా); ఆఖిర్ (ఆఖరు), రాతిబ్ (రాతబు); ఖాతిర (ఖాతరు); హాజిర (హాజరు); హాజిరి (హాజరీ); ముసాఫిర్ (ముసాఫరు); నాజిర్ (నాజరు); నివార్ (నవారు); దివాలి (డవాలీ); సాదిర (సాదరు); పెష్‌రిన్‌త్ (పేరన్తు); ముస్తాజిర్ (ముస్తాజరు); వాకిఫ్ (వాకబు); మహ్‌తాబీ (మతాబా); హి. ఖిచిడీ (శ. ర. కిచ్చడి); హి. మియాన్ (మయాన = మధ్యమున).

ఇ, ఈ - ఉ, ఊ: అంజిర్ (అంజూరు) ; వాసిల్ (వసూలు).

ఇ, ఈ - ఎ, ఏ : ఇకరాం (ఎకరారు) , అ. కమిజ్ (కమేజు); తావిజ్ (తావేజు); హి. దండీ (దండే).

ఉ, ఊ - అ, ఆ: బర్-ఆవుర్ద్ (బరావర్దా), వుకుఫ్ (వాకబు); ముహ్‌మద్ (మహమ్మదు).

ఉ, ఊ - ఇ, ఈ : ఫుతుర్కి (సితుర్కి); హి. జుగ్ని (జగిని).

ఉ, ఊ - ఒ, ఓ : హురాహురి (హోరాహోరి); ముర్చంగ్ (మోర్సింగు); సుహ్‌బత్ (సోబత్తు); ముఅతాద్ (మోంతాదు); ముకర్రర్ (మొకరరు); కర్కున్ (కార్కొను); ములాకిత్ (మొలాకత్తు); ఖుర్‌దస్తా (కోరదా); ముతబర్ (మోతుబరి); అ. మసట (కోసగు), ముకద్‌మహ (మొకద్దమా); నమూద్ (నమోదు); నమూనస్తా (నమోనా); నామూస్ (నామోషీ).

ఎ, ఏ - ఇ, ఈ : కాఎదా (కాయిదా); తాఎనాత్ (తయినాతు); ఫర్మాఎష్ (పురమాయించు); ఫాఏదా (ఫాయిదా); పాఎఖానా (పాయిఖానా), ఇస్తేహార్ (ఇస్తిహారు).

ఒ, ఓ - ఉ, ఊ : మోచి (ముచ్చి).

ఒ - ఔ : హోష్ (హౌసు).

అఇ - ఎ : ఉమ్మఇద్‌వార్ (ఉమేదువారు).

అఉ, అహు-ఓ : పహుంచి (పోఁచీ), పె. రఉగన్ (రోగను=వార్నీసు).

ఇఆ - ఏ : మియానా (మేనా)

ఇఆ - ఈ : సాలియానా (సాలీనా).

ఉఆ - ఆ : ముఆఫ్ (మాఫు).

ఉఅ - ఓ : ముఅతాద్ (మోతాదు).

ఆఈ - ఈ : మిర్జాఈ (మిర్జీ).

(15) దీర్ఘాచ్చులు హ్రస్వములగుట.

ఆ - అ : తాఎనాత్ (తయినాతు); అ. సాఇస్ ('గుఱ్ఱపు' సైను); పె. చాబుక్ (చబుకు); హి. చాలాన్ (చలాను), ఆవార్జా (అవర్జా); ఆవాజా (అవాజా); బాదామ్ (బాదము); బాజార (బజారు); సలాహ్ (సలహా); రాహ్‌దారి (రహదారి); వాహ్‌వాహ్ (వహవ్వా).

ఈ - ఇ : రజాఈ (రజాయి).

(16) అచ్చు లంతస్థము లగుట.

ఆ - యా : బఆనా (బయానా).

ఉ - వ : ఉస్తాద్ (వస్తాదు), ఉసార (వసారా).

ఎ - య : అ. సాఎర్ (సాయరు); పె. నాఎబ్ (నాయబు).

ఒ - వ : చలాఒణి (చలావణి, చలామణి); హి. దేఒడి (దేవిడి); హి. పాఒ (పావు); హి. పాఒలా (పావు (వ)లా).

హల్లులు.

(1) హిందూస్థానీ, అరబ్బీ, పెర్షియను పదములు కొన్ని తెనుఁగునఁ జేరి ద్విత్వము (Doubling) నొందును:—

కొత్‌మీర్ (కొత్తిమిరి); అ (ఇ) తర్ (అత్తరు); అ. కిలా (కిల్లా); అ. కిమద్ (కిమ్మత్తు); పె. కతాన్ (కత్తాను), ఉజాడ్ (ఉజ్జాడు); హి. కమి (కమ్మీ); పె. కుమక్ (కుమ్మక్కు); కబా (కబ్బా), మదద్ (మద్దత్తు); గచ్ (గచ్చు); ముచల్కా (ముచ్చ (చ్చి) లకా); మనా (మన్నా); పె. దబీర్ (డబ్బీరు); హాసిల్ (హాస్సీలు); అక్స్ (అక్కసు); అ. జిలా (జిల్లా); రఫు (రప్పు); నమక్ (నమ్మకము); హద్ (హద్దు); హి. ఉని (ఉన్ని); ఛప్పన్ (ఛప్పన్న); ఆధ్ (అద్ద); పాచ్ (పచ్చ), సాబున్ (సబ్బు); సాగు (సగ్గు); ముకద్‌మహ్ (మొకద్దమా).

(2) అసవర్ణాక్షరములు సంయుక్తము లయినప్పుడు వానిలో నొకటి రెండవదిగా (Assimilation) మారును: - గుంబద్ (గుమ్మటము); ఫర్ద

(పద్దు); అ. కజ్యా (కజ్జా); తక్యా (టెక్కా); అ. ముహతాబా (మత్తు బానా); అ. పన్హా (పన్నా); కచహేరీ (కచ్చేరీ); కులాహ (కుల్లా).

(3) ద్విత్వాక్షరములలో నొకటిలోపించి, పూర్వాచ్చునకు దీర్ఘము కలుగును: మషక్కత్ (మాశాకత్తు); తఅల్లుక్ (తాలూకు).

(4) ద్విత్వాక్షరములలో నొకటి లోపించినను, బూర్వ హ్రస్వాచ్చున కొకప్పుడు దీర్ఘము కలుగదు: సర్రాఫ్ (షరాబు); కర్రార్ (కరారు), అ. తుర్రా (తురా; తురాయి); ముకర్రర్ (మొకరరు); గిల్లావా (గిలాబా); సవ్వాబ్ (సవబు); అవ్వల్ (అవలు); హజ్జామ్ (హజాము); ఉమ్మేద్ వార్ (ఉమేదువారు); నవ్వాబ్ (నవాబు).

(5) వర్గప్రథమ తృతీయవర్ణములకు బదులుగ ద్వితీయ చతుర్థ వర్ణములు వచ్చుట: నిగాహ్ (నిఘా).

(6) వర్గద్వితీయ చతుర్థవర్ణములకు బదులు నగునగ ప్రథమ తృతీయ వర్ణములు వచ్చుట: కఛ్ హేరి (కచేరి); ఛీంట్ (చీటి); మేఖ్ (మేకు); నథ్ (నత్తు); గామ్ఛా (గావంచా); ఛాతి (చాతి); ఛటాక్ (చటాకు); ముఖ్తసర్ (ముక్తసరి); అఖ్రోట్ (అక్రోటు), బిఛానా (బిచానా), హి. ఢాల్ (డాలు); పె. ఖైరాత్ (ఖైరాతీ); పె. ఖూనీ (ఖూనీ); ఝాంప్ (జాంపు), ఝగ్డా (జగడము); ఝుండా (జెండా); ఝారీ (జారీ), ఝాలర్ (జాలరు); పేంఠ్ (పేట), పాఖా (పాక); పంఖా (పంకా).

(7) పరుషములు సరళములగుట: సడక్ (సడుగు), నక్ద్ (నగదు), నకారా (నగారా); అ. తకాజా (తగాదా, తగాయిదా); ఆబ్ఖోరా (ఆబుగోరా); మున్సిఫ్ (మునసబు); జాఫరాన్ (జాబురా, శ. ర.)

(8) సరళములు పరుషములగుట: బచ్ఛాగాని (బచ్చాకాని), ఖానగీ (కానికీ); అదబ్ (అదపు).

(9) పదమధ్యమున గ్రొత్తహల్లులు చేరుట:— కామ్లీ (కంబళి), అ. ముసబ్బర్ (ముసాంబ్రము).

(10) పదములోని హల్లులు లోపించుట:— హమేంద్ దస్తా (హమాం దస్తా); హల్కా (అల్కా); హరావళి (అరావళి), హమేషా (అమేషా), మజ్దూరి (మజూరి); దస్త్-ఖత్ (దస్కతు); హుష్యార్ (హుషారు); దర్ ఖ్-వాస్త్ (దరఖాస్తు); యాద్-దాస్త్ (యాదస్తు); మస్ జీద్ (మసీదు); ముతసద్దీ (ముసద్దీ); రఇయత్ (రైతు).

(11) అనునాసికీకరణము:—ముసబ్బర్ (ముసాంబ్రము); పె. పాయ్‌జేబ్ (పాంజేబు); హుర్ముజ్ (హుముముంజి); గామ్ఛా (గావంచా), మస్నద్ (మందస).

(12) అనునాసికము లోపించుట:—ఛింట్ (చీటి); మంజిల్ (మజిలి).

హల్లుల పరివర్తనము.

క - గ: తకాజా (తగాదా, తగాయిదా); నకారా (నగారా), నక్ద్ (నగదు).

క - ఖ: తన్ఖా (తనిఖీ).

ఖ - హ: మఖ్‌మల్ (మొహమలు, శ[illegible]క).

ఖ - క: ముఖ్తసార్ (ముక్తసరు); అఖ్రోట్ (అక్రోటు); ఖైరాత్ (కైరాతీ); ఖూన్ (కూనీ), చఖా (చాక), ఖంజా (కంజా), ఖేవా (కేవు); మేఖ్ (మేకు).

ఖ - గ: ఖస్‌ఖస్ (గసగసాలు).

ఘ - గ: బఘ్గీ (బగ్గీ); చౌఘరా (చౌగర); ఘాఘరా (గాగర[illegible]); ఘామత్ (గమ్మత్తు); ఘబ్రాహత్ (గాబరా); ఘేరా (గేరా).

ఘ - క: బెచిరాఘ్ (బేచిరాకు)

చ - శ: దేగ్చా (డేగిశా).

ఛ - చ: బఛానా (బచానా); గామ్ఛా (గావంచా), బర్ఛి (బర్చి); ఛాతీ (చాతి); ఛటాక్ (చటాకు).

జ - ద: తకాజా (తగాదా); ఆజుర్దా (ఆదుర్దా), జినిస్ (దినుసు); అ. తావిజ్ (తావేదు, తాబందు); కాగజ్ (కాగిదము); మజూన్ (మాదుము).

జ - గ: పిన్‌జాన్ (పింగాణి).

జే - స: పె. తరాజ్ (త్రాసు).

జే - జ: ఖజేనా (ఖజానా); ఇజేఫా (ఇజాఫా); పె. అల్గోజే (అల్గోజా); పె. జేగీర్ (జాగీరు).

ఝ - జ: తామ్‌ఝామ్ (టామ్‌జాన్); ఝాంట్ (జాటీ), ఝగ్డా (జగడము); ఝుండా (జెండా); ఝారి (జారీ); ఝాలర్ (జాలగు)

ట - త: టట్టు (తట్టు); టోంగా (తోంగా).

ర - ట: పేంఠ్ (పేఁట)

ఢ - ర: ఢకేల్ (రకేల)

త - ట: తామ్ఝామ్ (టామ్జాన్); తక్యా (టెక్కా); పె. తంగ్ (టంగు).

థ - ఠ: థోక్ (ఠోకు).

థ - త: నథ్ (నత్తు).

ద - జ: గిర్దా (గిరజా); బర్ - ఆవుర్ద్ (బరాబర్జు).

ద - ట: గుంబద్ (గుమ్మటము).

ద - డ: దాగ్ (డాగు); దాబ్ (డాబు).

ధ - ఢ: ధోకా (ఢోకా); ధమ్కా (ఢంకా).

ధ - త: హి. ధడాకా (తడాకా).

ధ - ద: హి. ధడ్ధడ్ (దడదడ).

న - ల: నుక్సాన్ (లుక్సాను); నున్నతి (సుల్తి); నీల్, లీలా (నీల, సం. నీల).

న - ణ: ఆనా (అణా); దుకాన్ (దుకాణము).

ఫ - స: ధఫ్తర్ (దస్తరము).

ఫ - ప: రఫు (రప్పు).

ఫ - బ: మున్సిఫ్ (మున్సబు), సంజాఫ్ (సంజాబు); సర్రాఫ్ (సరాబు); ముల్తఫ్ (ముల్తబీ); వుకుఫ్ (నాకబు).

బ - ప: బున్యాద్ (పునాదు), బెతాబీ (బేతాపి); కస్బా (కస్పా).

బ - వ: కబుల్ (కవులు, కౌలు), మేజ్-బానీ (మేజువాణి); నబాత్ (నవాతు).

మ - న: తామ్ఝామ్ (టామ్జాన్).

మ - వ: మాఅమలా (మావలత్తు).

సం. య = జ = జ: అ. కబ్జా (కబ్జా).

య - ఏ: యార్ = మిత్రుడు (ఏర్బాయి); పె. యాకాయక్ (ఏకాయెకీ).

ర - ల: పె. గుజ్రి (గుజిలీ); పె. దార్చిని (దాల్చిని); అ. దరాలి (దలాలీ); జర్తార్ (జలతారు); జుర్మానా (జుల్మానా, శ. ర).

ర - డ: ఉజార్ (ఉజ్జాడు); నారా (నాడా).

ఱ - డ: బటా్వరా (బటా్వడా); పగ్డీ (పగిడీ); హంఱా హాఱి. (అడావడి, శ. ర. అడావుడి).

ల - న: పె. జుల్ఫా (జునపాలు).

ల - ర: అల్లాబల్లా (ఆదరా బాదరా); ఘడియాల్ (గడియారము).

ల - ళ: కులాహ్ (కుళ్లా, కుళ్లాయి).

ల - డ: అ. నాల్ (నాడు, లాడము).

వ - బ: గిల్లావా (గిలాబా); సవ్వాబ్ (సవబు); జవాబ్ (జవాబు).

వ - ప: తస్వీర్ (తస్పీరు).

వ - మ: హవాన్ ద్ - దస్తా (అమాందస్తా).

వ - ఒ: మస్వదహ్ (మసోదా).

వా - ఆ: వారపార (ఆర్ పారు).

ష - స: ఇష్తిహార్ (ఇస్తిహారు); పె. షీషా (సీసా); పె. షికస్తా (సికస్తు); పె. నాష్తా (నాస్తా); హుష్యార్ (హుసారు, శ. ర.); ఖుష్ (ఖుసి, శ. ర.); మాలిష్ (మాలీసు); కుష్తి (కుస్తీ); కిష్మిస్ (కిస్మీసు); కషీదా (కసీదా); షహ్నాఇ (సాన్నాయి); దాష్త్ (దస్తు); షయితాన్ (సైతాను); పె. గుమష్తా (గుమాస్తా); అ. షత్రంజి (సత్రంజి); అ. షుమార్ (సుమారు).

ష - శ: మషక్కత్ (మశాకత్తు); షికస్త్ (శికస్తు), నిషాన్, నిషానీ (నిశానీ); షమ్ - అ (శెమ్మా).

ష - చ: షమ్లా (చమ్లా)

ష - ష: షహ్ర్ (షైరు).

స - ష: అ తాసా (తాషా - మర్ఫా); సర్రాఫ్ (షరాబు); సైర్ (షైరు); అత్ లస్ (అతలషు), పె. సఖ్త్ (షక్తు), పె. ఖేస్ (ఖేషు); పె. నామూస్ (నామోషి; శ. ర. నామూషి).

స - చ: కుర్సి (కుర్చి), సితార్ (చితారు)

హ - ఖ: మనాహత్ (మశాఖత్తు).

హ - గ: తరాహత్ (తరగతి).

హిందుస్థానీ, అరబ్బీ, పెర్షియను పదములు తెనుఁగునఁ జేరునప్పుడు పైని చూపిన రీతిగ ననేకవిధములుగ మార్పుఁ జెందినవి. రూపములందలి యీమార్పు లేకాక, యర్థములందును ననేకవిధములగు మార్పులు గలిగెను. అట్టిమార్పులకుఁ గ్రిందఁ గొన్ని యుదాహరణము లీయఁబడుచున్నవి.

హిం. బట్వారా=జమీనులోని యొక భాగము; వంతు, భాగము. తెనుఁగున 'పంచిపెట్టుట' యను నర్థము కలిగినది. జీతములు బట్వాడా చేసినారు.

అ. బదల్ = ఇచ్చిపుచ్చుకొనుట; తెనుఁగున 'అప్పు', ఋణము, అను నర్థము కూడవచ్చినది. నూఱురూపాయలు బదులు పుచ్చుకొన్నాఁడు.

అ. బద్లా=ఇచ్చి పుచ్చుకొనుట; పరిహారము. తెనుఁగున నిది లేదుగాని 'బదలాయించు' అను క్రియగలదు, 'బద్లీ' అనగా 'మార్పుట' అని యర్థము. 'బదిలీచేయు' అను నర్థమున 'బదలాయించు' ను వాడుచున్నారు.

పె. 'బర్ - తరఫ్' అను పదము విశేషణము. అర్థము, 'వేఱయిన, ప్రక్కనున్న, విడిచి పెట్టిన.' దానిని తెనుఁగువారు విశేష్యముగా 'పని నుండి తొలఁగించుట' యను నర్థమున వాడుచున్నారు.

అ. బుర్కా = కన్నులయొద్ద కన్నములున్న మేలిముసుఁగు. తెనుఁగున వదులుగా నుండు నెట్టి దుస్తునకైనను నీ పదమును వాడుచున్నారు. పరుపులకు కూడా తెనుఁగువారు బురకాలు తొడిగింతురు.

పె. బస్తా = ఒకవస్తువు చుట్టును చుట్టినది; మూట. తెలుఁగున మూఁట మాత్రమే. అదియును నొకానొక పరిమాణము గలమూట; కేవలము ముడి వేసినమూట బస్తాకానేరదు.

అ. బాకీ = మిగిలినది; దీనికి బహువచనము 'బకాయా' తెనుఁగున 'బాకీ' = ఋణము; బకాయి = మిగిలినది. అరబ్బీలో 'బకాఇ' = శాశ్వతత్వము, అమృతత్వము. 'బకాయా' అనున దేకవచనమనియు, 'బకాఇ' కిని 'బకాయి' కిని భేదము లేదనియుఁ దెలుఁగువారి భ్రాంతి.

అ. ఖాస్ = ప్రత్యేకమయిన, విశేషమయిన, సొంత; ఖాసా=మంచి, ఉదారబుద్ధిగల. 'శ. ర.' లో ఖాసా = దాసీపుత్త్రుఁడు: వెలమలు, రాచవారు ఉంచుకొన్న లంపటాలు=దాసీపుత్త్రులు, అనునర్థము సరిపోదు. సొంత నౌకరులు అని యర్థము చెప్పవలెను. అది ఖాసాగా నాదే = నిశ్చయముగా.

అ. ఖాతిర్ = హృదయము, నిశ్చయము, ప్రసాదము. తెనుఁగున దీనిని ఖాతరు = లక్ష్యము అను నర్థమున వాడుచున్నారు. వానికి ఏదీ ఖాతరు లేదు; వాడు నీ మాట ఖాతరు చేయఁడు.

పు. అస్వార్ = విహారము. తెనుఁగు, స్వారీ, సవారీ; గుఱ్ఱముపై పండితులు స్వారీచేయుదురు; ఇతరులు సవారి చేయుదురు. పెర్షియాలో బండ్లలోను, మోటారులలోను, విమానముల మీఁదను గూడ స్వారిచేయ వచ్చును. విహరింప యోగ్యమగు వాహనముగావున పల్లకికి 'సవారీ' అను పేరు వచ్చునది. బండ్లలో సవారీబండ్లు ప్రత్యేకముగఁ గలవు. పల్లకికే తెనుఁగున 'సవారీ' యందురుగాని యితర వాహనముల కనరు.

పె. షికార్ = వేఁట. తెనుఁగువారు చేతికఱ్ఱలు పట్టుకొని నడచుచు యూరి బయటికి షికారు పోవుదురు. ఇటునటు నొక్కచోటనే తిరుగులాడుట కును 'షికారు' చేయుట యని [illegible]

అ. షుమార్ = ఎంచుట, లెక్కపెట్టుట. తెనుఁగున నీ క్రిందివాక్యము లలో నర్థభేదమును గమనింపవచ్చును. సుమారు అయిదుగంటలయినది, నీళ్లువేడిగా ఉన్నవా? సుమారుగా ఉన్నవి; ఆయనకు రోగమెట్లున్నది? కొంచెము సుమారుగా ఉన్నది. సగటు సుమారు నూఱురూపాయలు ఖర్చయి నది, మొదలయినవి.

పె. అస్తర్ = అంచుకట్టుట; సున్నము మొదలయినవి మెత్తుట. తెనుఁగున ఒకబట్ట వెనుక (అంచుకే యను నియమము లేదు) మఱి యొక బట్టను జోడించి కుట్టుట యని యర్థము. తెనుఁగువారు గోడలకు సున్నము అస్తరు వేయరు.

అ. ఇకామత్ = వాసస్థానము, బస; తెనుఁగు 'ఇఖమత్తు' = లాభ కరము, వాటము.

హి. అఖాడా = సభ, గరిడీ. దీనికి తెనుఁగున నీచార్థము కలిగినది; 'తుంటరి జట్టు' అని యర్థము. హిం. లో ఇంద్రసభకు 'ఇంద్రాకా అఖాడా' అనవచ్చును.

హి. ఉస్తాద్ = ఉపాధ్యాయుఁడు. హిందూస్థానీ యర్థము ననుసరించి పండితులును, నేనును ఉస్తాదులమే. కాని యీ పదము తెనుఁగున 'వస్తాదు' గామాఱి, కసరత్తుచేసి దేహమును, దేహబలమును వృద్ధిచేసికొన్న జెట్టి యను నర్థము వచ్చినది.

అ. తాలిమ్‌ఖానా = బడి; తెనుఁగున దేహపరిశ్రమమున కేర్పడిన గృహము.

అ. కితాబ్ = పుస్తకము; తెనుఁగున 'బిరుదు'.

అ. అంబార్ = ఎట్టి తొట్టియైనను; తెనుఁగున అంబారీ = ఏనుఁగు మీఁదనుంచిన తొట్టి.

పె. రవాన్ = పోవుట, పరుగెత్తుట, ప్రవాహము. తెనుఁగు 'రవానా' = పంపుట.

పె. రుమాల్ = చేతిగుడ్డ, తువాలు; రుమాలి = తలపాగా. ఇప్పుడు తలకు తెనుఁగువారు 'రుమాలు' మాత్రము చుట్టుకొందురు.

పె. జబున్ = చెడిన, రోగముచెందిన. తెనుఁగువారి 'జబ్బు' పెర్షియా నుండి దిగినదేమో.

పె. జెర్ = బంగారము; జెరీ = బంగారు సంబంధమైనది. తెనుఁగున వెండిజెరీ, రాగిజెరీ, కూడ ఉన్నవి. పె. జెర్ తార్ = బంగారుతీగ; శ. ర. లో 'జలతారు ద్వి. వి. (జలకము + తారు) వెండిబంగారముల నీరుపూసిన నూలి పోఁగు, సరిగ' అని యర్థమున్నది.

పె. జుల్ ఫ్ - చిన్నకురులు; తెనుఁగు 'జునపాలు' ఒకవిధముగ వంగిన తలవెనుకనుండు కుచులుమాత్రము.

అ. అదబ్=మర్యాద, మంచినడవడి; తెనుఁగు 'అదపు. హిం. గద్దింపు, హెచ్చరిక, భయము' అని శ. ర.

పె. జియాద్ తి=ఎక్కువ; అభివృద్ధి; తెనుఁగు 'జాస్తి=అధికము, శ. ర.

పె. దర్జా = అంతస్తు, గది, పరిమాణము; తెనుఁగు = గౌరవము' ఉద్యోగమునకు తగిన అహంకారము.

పె. దిల్ = హృదయము; దిలాసా = ఓదార్పు, సుఖము. శ. ర. లో "హిం. హెచ్చరిక; ధైర్యము."

అ. దబ్బా = నూనెపోసికొను తోలుసిద్ది. తెనుఁగున, 'తంబరేల్ డబ్బా' కిరసనాయిలు డబ్బా' మొదలయినవి.

పె. దస్త్ = చేయి; దస్తు, దస్తూరి, దస్కతు, దస్తా మొదలగు తెనుఁగునఁ జేరిన శబ్దములలో 'చేయి' యను నర్థము మఱుఁగుపడినది.

హి. దుబారా = రెండింతలు. శ. ర. లో 'దూఁబఱ' అని ఒక యర మున్నను, ఒక శకటరేఫమును జొనిపినారు. దూయు + పఱ, అని పదచ్ఛేదము చేసినారు. 'దూబర' శబ్దము' 'దుర్భర' శబ్దభవమైనను గావచ్చును.

పె. దోస్తి = మైత్రి. తెనుఁగు 'దోస్తీ'; కాని, దోస్త్ = మిత్త్రుఁడు, దోస్తదార్, దోస్తదారి, దోస్తానా, అనునవి తెనుఁగునఁ జేరలేదు.

పె. దివాన్: దీనికి అనేకార్థములున్నవి. తెనుఁగున నొక్క యర్థమునే గలిగి యున్నది.

అ. రఇయత్ = ప్రజ; తెనుఁగు 'రైతు = కర్షకుఁడు'.

అ. రజిల్ = శఠుఁడు, నీచుఁడు. ఈ మాట తెనుఁగున లేదుగాని దీని నుండి వచ్చిన 'రిజాలా' అను విశేషణము వాడుకలో నున్నది. 'రిజాలాగొడ్డు, రిజాలామనిషి.'

అ. రకమ్ = గుఱుతు, చిహ్నము, ఆకారము; తెనుఁగు: తరగతి, వర్గము.

హి. రవా = ఇసుకరేణువు తెనుఁగు: రవంత; గోధుమరవ, 'బియ్యపు రవ' కాదు.

పె. బెష్ = ఎక్కువ, సుందరతరము; తెనుఁగున నర్థవిశేషము. అది భేషుగా ఉన్నది.

పె. పాకి = పరిశుభ్రత, పాతివ్రత్యము; పాకిజ - గి = పాతివ్రత్యము; తెనుఁగున 'పాకీవాఁడు' నీచుఁడయినాఁడు. మన పాయఖానాలు పరిశుభ్రము చేసి, తా నపరిశుభ్రముగ నుండును గనుక.

పె. పసంద్ = కోరిక, అంగీకారము; తెనుఁగు: పసందు = మిక్కిలి బాగు.

హి. పంఖా = పెద్దవిసనకఱ్ఱ; పంఖీ = చిన్నవిసనకఱ్ఱ; మొదటనివి పక్షి యీకలతోఁ జేయఁబడుచుండెను. సం. పక్ష, హిం. పంఖ్ = పక్షి యీక; తెనుఁగుదేశమున 'పంకా' లను కట్టెబల్లకు దళసరిబట్టను చేర్చి, త్రాళ్లతో వ్రేలాడఁగట్టి లాగించుకొందురు.

హి. పొట్లా = పెద్దమూట; బస్తా; దీనికి తెనుఁగున 'పొట్లాలు' అని బహువచన రూపమువచ్చి, 'పొట్లము' అను నేకవచనరూపము కలిగినది. తెనుఁగులో పొట్లమునకుఁ బ్రత్యేకాకారమును బరిమాణమును నేర్పడినవి.

పె. పెచ్ = తగులుకొనుట, మరమేకు, యంత్రము, కుస్తీలో వస్తాదు లొకరినొకరు పడఁద్రోయుట కుపయోగించు నుపాయము; తెనుఁగున ఎదురుమాట, చిక్కు, కుతంత్రము, అను నర్థములు వచ్చినవి.

అ. హాసిల్ = ఫలసాయము, ఫలము, అనుమితి, లాభము, రాజునాయము, రాఁబడి; తెనుఁగున హాసీలు = సుంకము.

అ. హిసాబ్ = లెక్కలు, గణితము; తెనుఁగు: ఇసేబు = అరువు బేరము.

అ. హల్ = న్యాయము, ధర్మము, విధి, సత్యము, దైవము, అధికారము; తెనుఁగున 'హక్కు = ఒకవస్తువుపైఁ గల సొంతఅధికారము మాత్రము.

అ. హవాలా = స్వాధీనము, ఒక విషయమును గూర్చి తెలిసికొనుట; తెనుఁగు: హవాలా (బంట్రోతు) = ఎక్కడకుఁ బోయిన నచ్చట కాచుకొని యుండువాఁడు.

అ. తత్మిమ్ = పూర్తిచేయుట, పూర్తిచేయునది; తెనుఁగు: తతిమ్మా = మిగిలిన.

అ. మెహ్నత్ = శ్రమము, బుద్ధి, వ్యాయామము, కష్టము; తెనుఁగు: మొహానతు = కూలి, బహుమానము.

అ. తన్కిహ్ = శుభ్రపఱుచుట, కలహములను సరిచేయుట; తెనుఁగు: తనిఖీ = పరీక్షించుట.

అ. తౌజి = లెక్కలపట్టీ, లెక్కల వివరము; తెనుఁగు: స్వాధీనములో నున్న మైనరుల కిచ్చు ధనము.

పె. తహ్‌బంద్ = కుచ్చెళ్ళుపోసి మొలకుకట్టుకొను బట్ట; తెనుఁగు: తాబందు = పరికిణీ, పావడ

హి. ఠికానా = బస, ఉండుచోటు; తెనుఁగు: టికానా = ఆశ్రయము.

పె. జవాన్ = పడుచువాఁడు, సేవకుఁడు, నగరరక్షకుఁడు; తెనుఁగు: జమాను = పొడవరియైన బలవంతుఁడు.

పె. ఖుద్ = స్వయము, సొంత; తెనుఁగులో 'ఖుద్దున' అని '-న' చేరినగాని యవ్యయము కాకున్నది.

దె. ఖున్ = నఱుకుట; ఖుని = చంపువాఁడు; తెనుఁగులో 'ఖూనీ' అను పదమునకే 'చంపుట, నఱుకుట' యని యర్థము వచ్చినది.

అ. షమ్లా=పాగా జరీఅంచు; తెనుఁగు=ఒక విధముగాఁ జుట్టిన పాగా.

అ. సందుక్ = ఎటువంటి పెట్టెయైనను; శవమునుంచు పెట్టె; తెనుఁగు: సందుగ = ఒక విధమైన చిన్న పెట్టె.

అ. జాబితహ్ = ప్రభుత్వనిబంధనలు; తెనుఁగు: జాబితా = పట్టీ.

అ. జిలా = భాగము, ప్రాంతము, ప్రక్క; తెనుఁగు: జిల్లా = మండలము; దేశభాగము.

అ. తరఫ్ = ప్రక్క, అంచు; తెనుఁగు: తరఫు = పక్షము; ఇది తెనుఁగున మహన్మహతీవాచకశబ్దములతోడనే వాడఁబడుచున్నది.

అ. అలుఫహ్ = జీతము, దినబత్తెము, విశ్రాంతివేతనము; తెనుఁగు: ఉలుపా = కట్నము, బహుమానము.

అ. ఉహ్‌దా = వృత్తి, పని; తెనుఁగు: హోదా = పెద్దస్థితి.

అ. ఫారిగ్‌ఖతి = విడుదలపత్రము; తెనుఁగు: ఫారిఖత్తు; అరబ్బీ భాషలో 'ఖత్' 'ఖతి' అనున వేర్వార్థకములు కావు.

అ. ఫుతురీ = మోసము, అక్రమము; తెనుఁగు: పితూరీ = ప్రభుత్వముపైఁ దిరుగుఁబాటు.

పె. సర్‌బరాహ్ = వ్యవహారము; సర్‌ఫరాజ్ = గౌరవము; తెనుఁగున 'సరపరా' అని పై రెండుమాటలకును సరియగు నర్థము తెలియక, యింగ్లీషులోని 'సప్లై' అను నర్థమున వాడుచున్నారు.

పె. సర్ - ఆ - సర్ = ఈకొననుండి ఆకొనవఱకు; తెనుఁగు: సరాసరి = ఇంచుమించుగా; పెర్షియనులో 'సరాసరి' = విషయసంగ్రహము.

పె. రవారవీ = షుమార్ = ఎంచుట. తెనుఁగు: రమారమి = ఇంచుమించుగా.

హి. సర్ధా = శ్రద్ధ, విశ్వాసము; తెనుఁగు: సరదా = వేడుక.

అ. షరహ్, షరా = నియమము; తెనుఁగు: షరా = లఘువివరణము.

అ. కిఫాయత్ = చాలినంత, పొదుపు, ధనాధిక్యము. దీనినుండి 'కిఫాయితీ' విశేషణము. తెనుఁగున 'కిఫాయతుగా' = లాభకరముగా; కిఫాయితీ = లాభము.

హి. ఖాతా = పద్దుల పుస్తకము; తెనుఁగు: ఖాతా = వ్యవహారసంబంధము.

హి. ఖట్టీక్ = పిట్టలను, జంతువులను వేఁటాడువాఁడు; తెనుఁగు; కటికవాఁడు = కసాయివాఁడు.

హి. ఘరానా = కుటుంబము, వంశము; తెనుఁగు: ఘరానా = గౌరవము గల.

అ. లాయక్ = శక్తిగల, మర్యాదగల, ఉదారమైన; తెనుఁగు: లాయకు = తగిన, ఒప్పిన.

అ. లగాయత్ = అంతమువఱకు; తెనుఁగు: లగాయతు = మొదలుకొని.

పె. ఫిర్కా = జాతి, గుంపు; తెనుఁగు: ఫిర్కా = ప్రదేశము.

అ. కాయమ్ = నిటాకనిలబడు; తెనుఁగు: ఖాయము = శాశ్వతము; నిశ్చితము.

అ. కదమ్ = పాదము, కాలినడక; తెనుఁగు: కదము = గుఱ్ఱపునడక.

అ. కలాఇ = తగరపుఁబూఁత, వెల్లవేయుట; తెనుఁగు: కళాయి = తగరపుఁబూఁత మాత్రము.

అ. కబా = పొడుగైన అంగీ; తెనుఁగు: కబ్బా = చేతులులేని పొట్టికోటు.

పె. మాలిష్ = తిక్కుట, తోముట. మెఱుఁగు పెట్టుట; తెనుఁగు: మాలీసు = గుఱ్ఱములను తోముట మాత్రము.

ఇట్లే నూర్లకొలఁది హిందుస్థానీ, పెర్షియను, అరబ్బీపదములు రూపభేదములతోను, నర్థభేదములతోను దెనుఁగునఁ జేరినవి. వానిలోఁ గొన్ని

తెనుఁగున జీర్ణించుకొనిపోయి కేవలము దెనుఁగుశబ్దములవలెనే నిఘంటువుల కెక్కినవి. ఇట్టి వనేకములున్నను గొలఁది యుదాహరణములు మాత్ర మిచటఁ జూపఁబడు చున్నవి.

అంగము, అంగు, అంగూరు, అంచించు, అంచియ, అంచె, అంచన, అంచనదారుఁడు, అండా, అండి, అండియ, అండీ, అండె, అంబారి, అంబారము, అంబారు, అకారతుగా, అగాదు, అగావు, అడితి, అడిసాటా, అడుస, అడ్డీ, అత్తరు, అబిసీలు, అమరము, అమరకము, అమాంతము, అజడా, అజదు, అలక, అలకన, అసలు, అసివాలు, ఆదరబాదర, ఆయకట్టు, ఆయకము, ఆరకాటి, ఆస్తి, ఇలాయి, ఇస్తువు, ఉదిరి, ఉరుముంజి, ఉలకన, ఉలుప, ఉల్లాకు, ఉల్లారు, ఉవ్వాయి, కుందనము, కందకము, ఎకరా, తేజి(జీ), పటాణి, బాబా, కదము, స్వారి. బాతు(వు), బాజు, దోరువా, కూకీ, అరుజు, మొహాళము, బొప్పాయిపండు, బాద(దా)ము, బత్తాయి, బటానీ, బకాను, బంగి, పగిడి, నిమటాయి, తేకు, అనాస, డావరడంగి, ఆరె. పట్టా, మాగాణి, పిక్కారు, పాయకారి, నిముకళా, దాళువా, తూపరాణ(ణి), అపరాలు, అగాడి, ఆట్రగడలు, కైలు, కైలుదారి, ముచ్చిలిక, దురాయి, దావ, దావా, అరగండ, ఏలము, ఏలాము, గస్తీ(లు), దేశపాండ్య, మచ్చు(కత్తి), బురుమా, బరమా, బట్టీ, పాకి, పటుసాలె, దిమ్మెస, దరుజు, తోటి, తాపి, తాగాణి, ఆరెబొట్టె, ఎడారె, తాగాఁడి, ఆకు(రాయి), లోహాండి, మెల్లా, ముటాలు, బొక్కెన, బొక్కెస, బాండ్లీ, బస, బంగల, పాత్రము, పేలా, పునాది, పింగాణి, పావంచా, పరంజ, పంజాయీ, తాళీ, తమరె, తబుకు, తనాబి, కటకటాలు, కిటికీ, కొటారము, కొణజా, కోర = గిన్నె, గిసి, చావడి జంజడ, మమ్మాయి, పేణీ, ఫ్రాకి, నవాతు, తగవాణి, సొగటాలు, అసివారు, ఉపతాయి, గరిడి, అబిసీలు, మాఁతు, లాచి(చీ), సంచి, మొకమాలు, ముసనాబు, మాతాబి, బేసరి, బూర్నీసు, బురుసా, బిరికీ, బిందీ, బావిలీ(గొలుసు), బాజెబందు, బరుజు, బతిసీ, పోచీ, పైజోలు, పేరణి, పేరోజేము, పేట, పేటు, పిల్లాడి(ణి), పింపిణీ, పావాలు, పారాణి, పాపోసు, పాగ(గా), పాటీలు, పాణసి, పాణి, పా(ం)జేబులు, పరికిణీ, పరకాళా, పన్నా, పటా, నూలు, దుస్తు, దసిలీ, తోడా, తురా(యి), తాబందు, తాపిత, తాబు, అజదు, అజడా, కందువా, కత్తెరబావిలీ, కబాయి, కమ్మరు (బొందు), కలంకారి, గనీబు, అపరంజి, జంటి(టీ), మ నరు, మన్నె. మండి, బురుడా, అక్కసము, అక్కసు, అసరు, బాజే, బజీతు, పోటి, పారసి, పరారి, న(నా)రాజి, దారు, దురుసు, దురా(యి), దిమ్మెస, తేడా, తెక్కు, తిబిరి, తవాయి, తటకా, తండా, తంట(ంటా), అమిజి, ఆచూకి, ఆరెము, ఆసరా, ఉతాణి, కీత, కైపు, కైవు, కోడిగ, కోడి, ఖద్ది, అడ్డీ, కేవు, కేవరి,

కొలా(ల్లా)రు(బండి), కొల్లాబండి, పోళీ, పాలకీ, తండేలు, అమారు, మండీ, ఖోణీ, బదులు, బజాఱు, పుర్గోణి, పద్దు, పట్టీ, దుకాణము, దినుస్సు, తాకట్టు, తరాసు(జు), అడితి, అసలు, ఆయకము, ఆస్తి, అహాకము, ఇస్తువు, కిల్లాకు, కొరడా, కోపుదారుఁడు, గలబా(-బ), గల్బా, అగావు, అభిని, మస్తు, నుజా, బోళా, బూలి, బరాబరి, బడ, పాళా, పరాయి, నికరము, నామకా, దుత్తాయి, జగా, కిఱుదు, కీస, కోరా, గయాళము, గయ్యాళము, గయాళు, అసాదు, పాదుసా(హి), పడాల, నకీబు, దవంత్రి, అజారము, ములుతారు, మలాక, మణిసిల, బొక్కిసా, బాబు, పొట్లము, పొత్తర, పాళీ, పరంగిలాగి, పట్టసా రాయి, దట్టా, తుపాను, తస్స, గత్తర. గరాజు, గయా(య్యా)ళి, మొహరు, బారా, పుంజీ, పావులా, పావు, దాళా, దమ్మిడి, త్రాసు, తులము, అణా, కంటలము, కంట్లము, గజము, అడ్డగ, బుక్కాము, బుక్క, ఊదువత్తి, తముకు, ఆవజేము, మక్కా, మాగాని, బాజాఱు, బంకోలు, తిరస్తు, మహాంతు, మసీదు, పౌజులు (తీరుచు), పుసలాయించు, పంపిణి, మాస్త్రీఁడు, (తగవు) గోరి, మలక, మరాటము, మందుభాయి, బోయి, బిబ్బీ, బికారి, బికాసి, బాలాజి. బళాయి, బజాటి, పోకిరి, పరంగి, ముక్తాయింపు, బరాబరిక, ఖండువా, గాగర, గాజో పరుఁజు, గాటు, గాణీ, గార, గుండా, గుండీ, గలప, గాలి(మాట), గావు, గెల్లి, గోహారు, గోడా, గోతము, గోలు, చిక(క్క)టారి, చిడుగుడు, చిత్తు, చిముటాలు(కొట్టు), చిరాకు, చిరునామ, చిలుకత్తు, చిల్లర, చీకాకు, చీటి, (చెంప)కల్లి, చెకడా, చెకుముకి, (చెక్క)తాపి, చడ్డి, చేగోడి (చూ-పకోడి); (చే)తముకు, (చే)బదులు, చబుకు, చవిలె, చాకీ, చాడి, చాడీ, జేబు, జట్టి, జేర, జోగా; జాళువా, జాళ్వా, జుమాయించు, జుమికీలు, జులుము, జుల్మాన, జూటు, జూఁటు(ఁదనము), జోలు, జోరావరి, టపాకాయ, టలాయించు, టీకము, టీకా, టీకు, టూంకీ, టూంకించు, టేఁకి, టేఁకు, టోకు, టోపి, రవరవ, ర(డ)విణ, డాకురు, డంకా, డక్క, డక్కి, డబ్బా, డబ్బి, డబ్బుర, డాగు, రంజణ(-ని), రకము, రమ(మా)రమి, రవాయి రవాలు, రవగాలు, రస్తు, రాణువ, రుమాలు, రూపాయ, రొక్కము, రొకు. లండి, లండు, లకోరి(రీ), లగడ, లడి, లత్త, లాహిరి, లాహిరిమోదము, లాడ(-శ)ము, లుంగి, లుంగీ, లూటి, లూటీ, లోట, లోడి, లోడీ, లోడు, లోపాయకారి, (లో)సబురు, వంకీ, వట్టము, వసార, వాఱు, సురతాణి, సురనాయి, సూరెపాను, సెమ్మె, సెల్లా, సేరి, సేరు, సోఁపు, సోళాదొప్పి, హజారము, హాజురు, హద్దు; హోజారము, హిజారు, హుమాయి, హురుమత్తు, హురుముంజి, హుర్మంజి, హేజీబు, హేమాహేమీలు, హేరామి, సకళాతు, సగతు, సబిడీ, సముతు, సరకు, సరాతి, సరాసరి, సరపణి, సరివెణ, సరుదు, సస్కాని; సాయిల, సారంగి,

సారాయి, సారువా, సార్లా, సాలామిశ్రి, సాలు = సం. రము, సహారువు, సిరాజి, సుకారి.

పైఁజూపిన శబ్దములన్నియు శబ్దరత్నాకరమునఁ జాలవఱకు దేశ్యములుగ నిరూపింపఁ బడినవి. కొలఁదిగ వైకృతములుగఁ జూపఁబడినవి. దేశ్యములుగఁ జూపఁబడిన పదములు దెనుఁగున జీర్ణించుకొనిపోవుటచే నట్లానిఘంటుకారునికి గోచరించినవి. వైకృతములని యాతఁడు చూపినవి సంస్కృత ప్రాకృత భవములని నిరూపింప వలనుపడినను నవి హిందూస్థానీ మార్గమునఁ దెనుఁగునఁ జేరినవి కాని, హిందూస్థానీతోఁ దెనుఁగునకు సంబంధము కలుగక పూర్వము నుండియు నాంధ్రమున నుండినవి కావు. శబ్దరత్నాకరమునఁ జూపఁబడిన పదములలోఁ బైనుదాహరించిన పదములనే కాక యింక మఱి కొన్నిటిని గూడ హిందూస్థానీ మార్గమునఁ దెనుఁగునఁ జేరినవిగఁ జూప వచ్చును.

ఈ రీతిగాఁ జేరిన పదముల మూలమునఁ దెనుఁగువారి నాగరికతయం దెట్టిమార్పులు గలిగెనో గ్రహింపవచ్చును. ఏయే విధములుగ నేయే పదములు దెనుఁగునఁ జేరినవో యీక్రింది పట్టికల వలనఁ దెలిసికొన వచ్చును.

(1) జంతువులు, వానికి సంబంధించిన శబ్దములు.

అంబారి, ఎకరా, తేజి(-జీ), తట్టు, పటాణి, బాబా, కదను, కావా, కైజా, కో(ఖో)గిరి, స్వారి, నాలము, గులప, గులా(ల్లా)ము, గోడా, చౌడోలు, చౌతా, జీనము, జీను, టంగు (వాఱు), టాకనా, టంగనా, టి(ం)ంగనా, రవాలు, లగాము, లాడ(ళ)ము, హౌదా, సగతు,

(2) పక్షులు, చేఁపలు మొదలయినవి.

బాతు (వు), బాజు, దోరువా, కూకీ, అరుజు, జిబ్బటీ, జిబ్బడాయి, టేఁకి.

(3) చెట్లు, తీగలు.

మొహాళము, బొప్పాయి (పండు), బాద (దా) ము, బత్తాయి, బటాని, బకాను, బంగి, పోస్త (కాయ), పుదీనా, పగిడి, నిమ్మాయి, దాల్చిని, తే(కే)కు, అనాస, ఆలు (గడ్డ), కిసుమీను, అంగూరు, దావరడంగి, ఆరె, గులాబీ, జాజి, చౌకు, జాబుర, సరువు.

(4) వ్యవసాయమునకు సంబంధించినవి.

పట్టా, మహాసూలు, మాగాణి, బిల్మక్తా, బంజరు, పోరంబోకు, పిక్కారు, పాయకారి, నిముకళా, దుంబాలా, దాఖవా, తూపరాణ (-ణి), తకావి, అంచన, అంచనదారుఁడు, అంబారము, అంభారు, అపరాలు, ఆగాడి, ఆట్ర

గడలు, ఇ (ఈ) నాం, కై (క్రై)లు, కౌలు, క్రైలుదారి, అజ (యి) మాయిషీ, అయకట్టు, జిరాయితి, రైతు, సేరి, సారువా.

(5) కోర్టులు, ప్రభుత్వము మొదలయినవి.

మహజరు, మహజర్నామా, ముసద్దీ, ముద్దాయి, ముచ్చిలిక, బరత(ర)పు, బందిఖానా, దురాయి, అర్కారా, పర్వానా, ఫిర్యాదు, ఫిర్యాది, పేష్కషు, పేష్కరు, పితూరి, పారీఖత్తు, పాతా, పరమానా, నవుకరి, దుబాసి, దివాను, దావా, దావ, దారోగా, దస్తు, దస్తావేజు, దస్తరము, దస్త్రము, దస్ఖతు, దర్యాప్తు, తాబేదారు, తాకీదు, తహశ్శీలు (-దారు), తన (ని)ఖీ, తగాదా, అమీన్, అమలు, అమలుదారు, అనామి, అరదండ, ఇజారా, ఇరసాలు, ఇరసాలునామా, ఇలాకా, ఇస్తిహారు (-నామా), ఉమేదువారు, ఏలము, వేలము, ఏలాముకచే (చ్చే)రి, కిస్తీ (-బంది), కైఫీయతు, కొత్వాలు, గస్తీ, గస్తు, గస్తీలు, అర్జీ, దేశపాండ్యా, పటే (టే)లు, ముకద్దం, బారాబలావతీలు, ఖజానా, ఖైదీ, ఖైదు, గుమాస్తా, చోపుదారుఁడు, జమాదారు, జప్తి, జప్తు, జమాబంది, జామీను, జుల్మాన, టపా(లు), డలాయతు, డవాలీ, రజా, రాజీ (-నామా), రుజువు, లవాజుమా, వకీలు, వర్దీ, వసూలు, వాయిదా, వారసు, హక్కు(-దారు), హర్కారా, హాస్యీలు, హోదా; షరతు, షరాపు, సముద్దారు, సర్కారు, సాయరు, సిబ్బంధి, సిరాస్తాదారు, సిస్తు.

(6) వృత్తులు, వానికి సంబంధించిన పరికరములు మొదలయినవి.

బ(బు)రుమా, బిస్తి, బట్టి, పాకి, పటుసాలె, నగాను, నకాస్, నకాసి, దిమ్మెస, దలారి (-లి), దర్జీ, దరుజు, తోటి, తాపీ, తాపి, తాగాఁడి (-ణి), ఆరెబొల్లు, ఇస్తిరి, ఎడారె, కసాయి, కళాయి, కారుఖానా, ఆకు (రాయి), ములుతారు, (చెక్కు)తాపి, చుక్కాను, డమాను, లంగరు, లాదు, నాదు, సరంగు.

గృహము, గృహోపకరణములు, వంటయిల్లు మొదలయినవి.

మేజా, మెల్లా, ముటీలు, భరంతు, బొక్కెన, బొక్కిస, బావిడీ=బావి, బాండ్లి, బస, బంగాళా, బంగల, పాత్రము, పేలా, తపే(బే)లా, పునాది, పింగాణి, పాప (వ)ంచ, పాయఖానా, పరంజ, వంజాయీ, పంకా, నవారు, దేకిచా, దబరా, తాళి, తాళీ, తమరె, తబుకు, తనాబి, అమానుదస్తా, అవుతుఖానా, అల్మారా, ఆయా, ఆషూర్ఖానా, ఇలాయి, కటకటాలు, కాగడా, కాసా, కిటికీ, కురిచీ, కూజా, కొటారు (-రము), కొటారి, కొణజా, కోర=గిన్నె, ఆపుకోర, గడవ (మ)ంచె, గసి, (క), చప్పరము, చావడి, జేంబడ, లోహండి,

బిచానా, బాలీసు, గార, గచ్చు, గిలాబ, (చే) తముకు, చాకీ, చాపు, డబ్బర, డాబా, రంజణ (-ని), లోట; లోహండి, వసార, సెమ్మె, సప్టా, సరంబీ, సారువ.

తినుబడి వస్తువు.

మాజుం, మసాల, మిటాయి, మమ్రాయి, పేణీ, పూరీ, పులావు, పకోడి, నస్తా, నవాతు, కిచ్చడి, కిచిడీ; తరవాణి, పేడా, గుడుపేప, బర్ఫీ, హల్వా, లడ్డూ, కోవా, పోళీ, చేగోడి, జిలేబి, జిల్లి, జేరబు, రొట్టియ (రొట్టె); లగడ, సోంపు, సోరువా.

ఆటలు, వ్యాయామము మొదలయినవి.

సొగటాలు, అపివారు, ఉపతాయి, కసరతు, గరిడి, అబినీలు, నూంతు, దండ్యాలు, బస్కీలు; తాలీమ్, తాలీమ్ఖానా, వస్తాదు, పైల్వాను, పింకెలు, రింజ, లోడి, షికారు (-రీ).

వస్త్రములు; బట్టలతో కుట్టిన వస్తువులు.

లాచి(చీ), సంచి(చీ); మొకమాలు, సూసనాబు, నూతాని, గుసిలీసు, జుబ్బా, కబా, కబాయి, లాంగీ, షర్వాను, షెరాయి, లాగు, మోజా, దుమాలు, పాగా, చెమ్లా, మూలాబి, జలతారు, బూర్నీసు, బురకా, బురునా, బుటా, బనాతు, బతిసీ, రేశము, పేరణి, పేటు, పరికిణి, గాగర, పరదా, పరకాళా, పన్నా, పటా, పటకా, నూలు, నాడా, నక్కు, గుస్తు, నిషీ, తాయిసు, తాపిత, తాబు, అతలషు, అస్తరు, గుండీ, కి(ఖి)మునా, కింకారి, కిసేవా, కుడతా, కుతినీ, కుళా(ళ్లా)య(యి), గసీబు, గిలీబు, ఇజారు, క(ఖ)ండువా, గోతము, చాందిని, జాలరు, చెడ్డి, చందువా, చొక్కా(య), పోగా, సోలా, చౌతు, జేబు, జరబాజు, జామారు, జాలరు, జాలీ, బు, టోపి, రజాయి, రప్పా, రుమాలు, లంకిణి, లంగోటి, లడీ, లుంగి, లుంగి, లోపు, సెల్లా, సకళాతు, బనాతు.

కొన్ని విశేష్య, విశేషణ వాచకములు.

అల్కా, ఉలక, ఉలకన, మామూలు, మాఫు, మపాతు, మోటా, మోజు, మస్తరు, మన్న (-న్నా), ముస్తాను, ముండి, భర్తీ, బేజారు, బుగురు, బినాతు, అక్కసము, అక్కసు, దవాజా, బిరుదు, బాజు, బలాదూరు, బరావర్దు, బధనామ, బడాయి, బట్వాడా, బజీతు, బందోబస్తు, ఫర్మాయిషీ, ఫర్మా, పురుసత్తు, పోటీ, పైసలా, పుకారు, పరారి, నిషా, నిశాని, నిశాని, (నిజా) యితీ, నిగా, నారాజి, నాము(మూ)షీ, నాగా, ధూము, దారు, దోలు, దురుసు, దురా(యి), దిలాసా, కులాసా, దిమ్మస, దిమాకు, దాఖలా, దర్జా, దర్ఖాస్తు, దఫా, దగా, దఖలు, తేడా, తె(టె)క్కు, తూలు, తిబరి, తాహతు,

తావేలు, తైపారు, తాకత్తు, తవాయి, తసిలీటు, తర్జుమా, తరహా, తరగతి, తర(రి) బియ్యతు, తయినాతి, తమాషా, తబ్దీలు, తప్సీలు, తఖ్వతు, తటకా, తకరారు, తండా, తంటా, అడావుడి, అదపు, ఆమిజి, ఆమూకి, ఆసాను, ఆసరా, ఉతాణి, ఉడ్డ(-డ్డా), ఉల్టా, కోరా (అనాహతము), ఎకరారు, క(ఖ) జ్యా, కా(ఖా)యిదా, కీత, కీస, కుమ్మకు, కుశాలు, కుసి(-షి), కూ(ఖూ)నీ, కైపు(-వు), కోడిగ (కోడీ), ఖద్ది, గప్పాలు, గమ్మతు, గడ్డీ, కేవు, కేవరి, కొలా(ల్లా)రుబండి, కొల్లాబండి,గాడీ. పాలకీ(కి), పల్లకి(కి),నాలికి,తండే(డే)లు, అమారు, ముజరా, బయూవారి, పచారి, నమూనా, కిఫాయతు(తీ), కొరదా, గరుజా, గలబ(బా), గల్బా, కా(ఖం) యిలా, మోతాదు, మస్తు, మజా, భారి, బోళా, బేవారసు, బేలాయఖు, బేపరవా, బేమురమ్మతు, బేడాలు, బేజరూరు, బూలి, బాబతు బహాదరు, బరాబరి, బడ, ఫలానా, ఫక్తు, ఫామేదా, పూరా, పాళా, పసందు, పరాయి, పక్కా, నికరము; నామకా, నాముకా, నాదారు, నాజూకు, దుబారా, దుత్తాయి, దరోబస్తు, దరిమిలా, తాజా, తరఫు, తయారు, తమాము, తత్సమ్మా, జగా, అవ్వల్ , అలాయిదా, ఆఖరు, ఆదుర్దా, ఉజాము, ఎకాయకీ, కంగాళీ, కచ్చా, కిఱుదు, కోరా(బంగారు), గయా(య్యా)శము, గయా(య్యా)ళి, గయాళు, ఆనాదు, అ(హ)మేషా.

మలాక, మణిశిల, బొక్కసా, బాబు, బస్తా, బంగి, పొట్లము, పొత్తర, పాళీ, పరంగీ, పట్టునారాయి, దస్టా, తోపరా, తుపాసు, తస్స, కితాబు, కొరడా, చబుకు, గత్తర, గరీబు, గరాజు, మొహరు, పంపిణి, బజాయి, నాలాయఖు, -నామా (ఒక ప్రత్యయము), నామర్దా, ముక్తాయింపు, బరాబరిక, బజాఱు (మాట), (ము)స్సలహా, పోచి, కమ్మరుబొందు, చకిపీ, మద్దతు, అరకు(ఖు), అభిని, మర్బిణి, పారా, మస్తకి, పిస్తా, ఓకు, మొలా(ల్లా)ము, మజూరి, ఖరా, ఖర్చు, ఖాయము, ఖాముఖా, ఖాయిలా, ఖాలీ(ళీ), ఖాసా, ఖుద్దు (న), ఖులాసా, ఖుల్లను, గాటు, గాబరా, గుండీ గుజస్తా, గుజారితు, గుడారు, గుమగుడు, గుమాను, గాలి (=నింద), గావు, గెల్లి, గొహారు, గోహరి, గోదు (-ందు), గోలీ, గోలు, గో(ఘో)షా, ఘూటు, చాంపీ, చిందువ, చిడుగుడు, చిత్తు, చిముగా, చిరాకు, చిల్లర, చీకాకు, చేడా, చెకుముకి, చోకి. చందా, చంమగు, చక్కి, చక్కి (పంచదార), చాడి(డీ), ముక్కాను, చౌకి, చౌకు, జబరు (దస్తీ), జాగా, జాడీ, జాయా, జారీ (చేయు), జాస్తి, జూటా, జేరు, బందు, జేంజో, జట్టు, జమ(-మా), జరతి, జలతారు, జరూరు, జవాబు (దారీ), జాగా, జాటి, జోరా, జాడి (డీ), జాలు(ఖు)వా, జావళి (ళీ), జాళువా, జాళ్వా, జులుము, జూటు, జ(జో) హారు(ను), జోరావరి, టస్సా, టూటోటు, టీకము, టీకా, టీకు, టూకీ, టోకు, టోలా, తవతవ, తికానా;

డబ్బా, డబ్బీ, డనళి, డల్లి, డాగు, డోలి, డోరములు (డోరాలు, డోరియా), డోలి, ఢక్కాముక్కీ, యకాయకీ, యాదాస్తు, రకము, రద్ది, రద్దు, రమ (మా)రమి, రవాణా(నా), రస్తు, రివాజు, రోకు, లకోటా, లగాయుతు, లత్తు, లద్ది, లాచారు, లాటీ, లాత(తా)ము, లాయఖు, లాయిలాసా, లాలూచి, లాహిరి (-మోదము), లుగ్గాను, లుచ్ఛా, లూటి(టీ), లేవిడి, లేవుడి, లోపాయకారి, (లో, వెలి) సబురు, వగైరా, వజ్జ, వట్టము, వాకబు, వాజిబీ, వాపసు, వార, వాఱు, విలాతి, సురమాయి, నురుమా, నుస్తి, సూరెపాను, సెబాసు, సోబతు, సోళాదొప్పి, హంగామా, హక్కుస్సు, హాజరతు, హద్దు, సరిహద్దు, హమాంబాపతు, హమేషా, హమేశత్తు, హల్కా, హవాలా, హాజరు, హాయి, హాలుసాలు, హిజారు, హిజరి, హుమా(యి), హుసారు, హేమాహేమీ, హేరామి, హైరాను, షురువు, షోకు, సందుకా, సగటును మారు, సగులు, సజావు, సదరు, సదరహి, సబబు, సబురు, సముతు, సరంజాం, సరఫరా, సరాసరి, సరుదు, సరేను, సలహా, సలాము, సలీసు, సవాయి, సవారి, సవాలు, సహారువు, సాఫు, సామాను, సారాసా, సార్లా, సాలామిశ్రి, సాలు, సాహెబ్, సికస్తు, సికా, సిఫారసు, సిలాజిత్తు, సివాయి, సివారు, సీసా, సుమారు.

వ్యాపారము, వర్తకము మొదలయినవి.

బోణి, బేరీజు, బీమా, బరాతిము, బయానా, బదులు, బ(బా)జాఱు, బకాయ, బాకీ, ఫాయిదా, పురోణి, పద్దు, పట్టీ, పచారి, నిరకు, నమూ(మో)దు, నఫా, నగదు, నకలు, ఫరావత్తు, దుకాణము, దివాలా, దినుసు(స్సు), తాకట్టు, తరాను(-జు), త్రాసు, తెనఖా, తయివఱు, తనామతు, అడితి, అడిసాటా, అసలు, ఫాయిదా, ఆదా, ఆయ(హ)కము, ఆస్తి, ఆసిందా, ఛిట్టా, ఆవర్జా, ఇజాఫా, ఇస్తువు, కాటా, కా(ఖా)తా, కిరానా, కిమ్మతు, కిరాయి, కిల్లాకు, కోపుదారుడు, అగావు, గంజు, ఖరీదు, గిరాక, గుజ(జ)రీ(రి), (చే)బదులు, చౌక, జట్టి, రవేను, రసీదు, రాయితి, రుసుము, లావాదేవి, వట్టము, సౌదాగరు, హుండీ, సరకు, సాట(-టా), సాటాకోటి, సాహుకు(కారు).

ఆభరణములు.

నత్తు, బేసరి, బులాకి, బెరిక, బాహువురి, బిరి, బావిలీ, బాజుబందు, బరుజు, పోచీ, పేరోజము, (Feroz diamond), పేట, పల్లాడి(-డి), పాటీలు, పాణసి, పాణి, పా(ం)జేబులు, తోడా, తురా(యి), అందెలు(-డా), కత్తెర శావిలీ, కమ్మరు, అపరంజి, జంటి(టీ), కమ్మగు, గుమ్మటీలు, (చెంప)కిల్లీ, చౌకట్లు, జిగిని, జావాహిరి, జమికీలు, రవ(వజ్రము), రివాయి, రాకి(గి)డీ, వంకీ, సరిపణి(-పెణ).

మైపూతలు, శిరోలంకారము మొదలయినవి.

పింపిణీ, పారాణి, గిర(దా)జా.

వ్రాఁత.

కలము, కాగి(యి)త(ద)ము, సిరా, మేజా, - ఖత్తు, బాలబందు, దస్తూరి, దస్కతు, తాజాకలం, దస్తావేజు, నిసిందా, నిశానుదారు, చిరునామ, చీటి, జాబు, రుక్క, షరా, ఖరాఖత్తు.

కాలితొడుగు.

పైజాలు, పాపోసు, ముచ్చె.

రాజులు, రాచనగరు.

మహలు, బురుజు, ఖిల్లా, దర్వాజా, పాదుసా(హి), షడాల, నజరు, నజరానా, నకీబు, దేవిడీ, దర్బారు, దవంత్రి, కొజ్జా, అ(హ)జారము, తక్తు, తీరస్తు, జాగీరు, జమీ(ను), జమీం(-దారు - దారీ), వజీ(జ్జీ)రు(డు), వజీరుఁడు, సురతాణి, సుల్తాను, హజరతు, హజారము, హుజూరు, హవేలీ, హజారము, హుకుం, హుజూరు, హేజీబు, సరదారు, సికా(యుంగరము), సుబా, సుబేదారు.

నాణెములు, కొలఁతలు, కాలము, దూరము, సంఖ్యావాచకములు మొదలయినవి.

బారా, పుంజ, పావు, పావులా, పల్లా, నవటాకు, దాళా, దమ్మిడి, త్రాసు, తులము, తాఖు, అడ, అడ్డ, సోల, తవ్వ, అణా; కంటలము, కంట్లము, కురుజీ, గజము, గిడ్డగ, రూపాయి(య), జేడ, పాతిక, పరక, సీసము, కాని, ఏగాని, దబ్బు, పీసె, మణుగు, బారువ, సేరు, సవాసేరు, పలము, ఏబులము, ఘడియము, క్రోసు, ఖండి, చవిలె, టోలి, డోకడా, రాస్తా, కొక్కము, రోజు, వరహా, వసా, పస్కాలి, సాలు, సాలీయానా, సురకాని.

భోగద్రవ్యములు.

బుక్కా(ము), ఊదువత్తి, అత్తరు.

వాద్యములు.

బాజా, బజంత్రీ, బాకా, షాన్నాయి, డోలు, నౌబతు, ఢంకా, నగారా, తముకు, అల్గోజా, అంజేసు, డంగురము, డక్క, డక్కి, డమాయి, ఢమారము, డవిణ, డోలు, రుంజ, సన్నాయి, సారంగి.

దేశములు, దేశభాగములు.

మక్కా, మాగాని, బస్తీ, బనారసు, బంకోలు, ఫిర్కా, పరగణా, తాలుకా, జిల్లా, కసుబా, కురాసాని, ఉరుమంజి, మరాటము, ఫా(పా)రసి, ఆరెము, హురుముంజి, హుర్ముంజి, హురుమత్తు, పహారు, సిరాజి.

మతసంబంధమైనవి.

మొహరము, మహంతు, మసీదు, ఫకీరు, పీర్లు, నమాజు, కాజి, గుమ్మటము, సరిగస్తు, సున్నతి.

పురుషులు, స్త్రీలు.

మహాల్చి, మాస్టీడు, మలక, మరాటి, మందుభాయి, బోయీ, బూబు, బుక్కాఫకీరు, బిబ్బి, బికారి, బికాసి, బాలాకి, బాతిని, బాతాఖాని, బాంది, బళాయి, బడాయిఖోరు, బజోటి, బకాలు, బంజారి, పింజారి, పోకిరి, కేచీఖోరు, పరాసుడు, పరంగి, నవుకరు, ధగిడీ, చినాలి, దులాబి, దగల్బాజీ, ఖామందు, గాజీ, గుండా, నాయకు, లమ్డి(-డీ), లాపతా, లబ్బి, లమిడి, సైతాను, సాతాను, హరబ్బి, హకీము, సాయిల, సాహేబు, సిద్ది, సుకారి.

రంగులు.

మసరు, ఊదా, తోపు, జాఫరా, సఫేదు.

యుద్ధము, ఆయుధములు, మొదలయినవి.

ఫౌజు, ఫౌజుదారు, బావుటా, బాణా, నగారా, దేవిడి, దుముదారు, కవాతు, మచ్చు(కత్తి). మొహధా, బాకు, ఉరంగీ (-రిగి), పటుజు, నెజా(-జ), నరాజి, దావరడంగి, జబుసజంగి, దంచన, తోట, తేగా(కత్తి), తుపాకి, తంగువాలు, ఇగావు, ఘోటు(గుండు), కిరాచమారి, కైజాలు, చాకు, ఖంజా, గుమితి, గుమ్మితి, జానకి, గాజోపరుంజు, చిక(క్క)మారి, చిలుకత్తు, జ(జె)ండా, జి(జీ)రా, జేవ్రులుగండ్లు, జజాయి, టెర,టక్కయాసు, టక్కాసు, టక్కయసు, టెక్కెము, వ(డ)విణ, డాలువాలు, డాలు, డేరా, రాణువ, వ(రా)వుతు(త్తు), రౌతు, రావు(హు)తు(త్తు), రాహుత్తుడు, లకోరి, లజ(జా), లడాయి, లష్కరు, హంసాయి, సన్ని(స్నీ), సబిత, సరాతి, సిఫాయి, సుయకోలి.

మందుగుండు వినోదము.

మతాబు, బాణసంచా, పటాకి, టపాకాయ, హవాయి.

హిందుస్థానీ తెనుఁగుభాషలకుఁ గల సంబంధము పై యుదాహరణముల వలన నెంతదగ్గఱయయ్యెనో తెలిసికొనవచ్చును. ఈ సంబంధము ప్రత్యయముల నెరవు దెచ్చికొనుటయందును బ్రతిఫలించినది. ఈ క్రింది హిందూస్థానీ ప్రత్యయములు తెనుఁగుమాటలతోఁ గలిసి వ్యవహారమున కెక్కినవి.

(1) ఖత్తు: జీఁబుగు ఖత్తు.

(2) బాజ్: నవ్వులబాజీ, చెప్పుదెబ్బలబాజీ.

(3) వార్: పేరువారీగా, పిన్నపెద్దలవారీగా; మాసవారీ, నెలవారీ, దినవారీ.

(4) సరి: లగ్గసరి, దినసరి, నెలసరి.

(5) గిరి: అయ్యవారుగిరి, (ఇంగ్లీషుమాటతో) మేస్టరుగిరీ.

(6) దార్: వ్యవసాయదారు.

(7) ఖోర్: కయ్యాలకోరు, నవ్వులకోరు, మాటలకోరు, తగవుగోరి. .

(8) ఆయతీ: నిజాయతీ.

(9) గొట్టు < ఖోర్: చాడీగొట్టు, పిసినిగొట్టు.

(10) నామా: ఇంగ్లీషుమాటతో:- ఫైయిలునామా.

* 'దార్' ప్రత్యయము 'ధృ' ధాతుభవమనుకొని తెనుఁగువారు దానిపై 'ఋజ్'ను జేర్చుచున్నారు:

తహస్సీలుదారుఁడు, కోఁపుదారుఁడు, తహసీలుదారుఁడు, జామీను దారుఁడు. ఇట్లే కొన్ని హిందూస్థానీపదములపై డుజ్ప్రత్యయము చేరుచున్నది: పటేలుఁడు. ఈ పదమును కవులు 'పట్రీఁడు'గఁగూడ మార్చినారు.

కొన్నియెడల హిందూస్థానీ యుపసర్గములు తెనుఁగుపదములతోఁ జేరి వర్తించుచున్నవి: బేమర్యాద.

కొన్నియెడల హిందూస్థానీపదములు సంస్కృతోపసర్గములతోడను, పదములతోడను, ప్రత్యయములతోడను సమసించుచున్నవి: దుస్సలహా, సర్వదుంబాలా, వాసెస్సేవు, మహమ్మదీయులు.

కొన్నియెడల తెనుఁగుపదములతోఁ గూడి హిందూస్థానీపదములు సమాసములగుచున్నవి. చే-తిమురు, చే-జదులు, లో-సబురు, వెలి-సబురు, లో-హూణి, ముఁ-దనము, టాలాటోలితనము.

ఇంద్రుఁడుకూడ బెంకి వేషముతో 'బాబారౌతు' అయినాఁడు.

హిందూస్థానీపదము లీరీతిగా తెనుఁగునఁ గొన్ని జీర్ణించికొనిపోయినవి. కొన్ని సగము జీర్ణించినవి. ఈ మాట విశేష్య, విశేషణ, అవ్యయ, సంఖ్యా వాచకశబ్దముల విషయమునసే కాక క్రియాధాతువులకును వర్తించును. 'ఉంచించు' మొదలగు ధాతువుల యించుకక్క తెనుఁగుధాతువులవలెనేయుండి వానినుండి వేర్పాటుచేయ వీలులేకున్నది. 'తుటారించు' మొదలగువాని

కించుక్కచేరినను వానిని హిందూస్థానీధాతువులుగఁ బోల్చుకొనవచ్చును. కాని, హిందూస్థానీనుండి యేర్పడిన ధాతువులు చాలవఱకు 'ఆయించు' అను నంతము గలిగియుండుటచే వానిని గుర్తింప వీలగుచుండును: ఉదా. అంజాయించు, చెలాయించు, మిలాయించు, టలాయించు, బనాయించు, బిడాయించు, ఫిరాయించు, పుసలాయించు, పస్తాయించు, రంగాయించు మొదలయినవి.

ఇంచుక్క చేరనప్పు డితరాన్యదేశ్యములందువలె 'పడు, పెట్టు, చేయు' మొదలగు సహాయకధాతువులు చేరుచుండును: తంటాలుపడు, తంటాలుపెట్టు, సార్లాచేయు, బదిలీఅగు మొదలయినవి.

తెనుఁగుకవులకు అరబీ, తురుష్క, ఫారసీ, హిందూస్థానీ భాషాపదములను బ్రయోగించుట చాల నిష్టముగా నుండెను. ఆయా పదముల నెక్కువగ నుపయోగించినకొలఁదిని తమకవిత్వమునకు మెఱుఁగులు హెచ్చుచుండినట్లే వారు భావించిరి. గ్రంథములనుండి కొన్నియుదాహరణములను మాత్ర మిచ్చి యీ ప్రకరణమును ముగింపవలసియున్నది.

"మిహిపసిండి పరుజు మొహదా కెలంకుల గావు గుజ్జరినన్నె కేవడంబు" - మను. IV: "రాణనొప్పారు పై రాణంబు సింగిణి తళుకు లకోరీల తరకసంబు" - మను. IV; అంచన (మను. V. 58); అరాబు (పాంచా. పరి. II. పు. 11); అలకన. విణ (పాండు. V. 31); ఆసివారు (మను. I. 11); ఈనాము (వరాహ. IV. 158); ఉలుపా (కళా. VI. 131); ఎకరాలు (మను. I. 40); కటారి (తొండమాన్. పు. 315); కాగిదమ్ములు (కృష్ణగా. II. 111); కడాని (పాంచా. పరి. I. పు. 1), పల్లాయి (శ్రీనా. వీధి; పాంచా. పరి. I. పు. 8); కొజ్జా (భోజరా. IV. 319); ఖజానా (రంగారా. I. 141); ఖజ్జము (శకుం. పరి. II. పు. 43); ఖండా (కృష్ణరా III. 92, పాంచా. పరి. I. పు. 7); ఖరదాబాదా (రంగారా. I. 141); ఖుసి (హరవి. వీఠి. 22); గాగర (మను. VI. 31); గిముకాకరకులు (కవిక. III. 195); ఓసి గులాము (నా. పంచ. I. 19); జమీందారుల్ (రంగారా. I. 141); జెండా (హిం. ఝూండా; జడ - జెడ?); టొప్పి (ఉ. హరి. IV. 166); తాణము (పాండు. I. 109); తసిలీనూలు (కళా. II. 15); తరటు చేసినట (పాండు. I. 163); తివాసి (పాంచా. పరి. I. పు. 1); తుఖారము (మను. IV. 115); తుఖాళంపుతేజి (కళా); తురికీ (పాండు. I. 168); తేజులు (విక్ర. I. 99); దసలీ (కవిక. III. 195); దివాణము (పాండు. I. 109). దివాణానకు (రంగారా. I. 141); దస్తు (రంగారా. I. 141); దినన్ను (కళా. IV, 80); దివాణము (హరవి. IV. 9); నకీబులు (మను. V. 42; దశావ;

IX. 112); పంజులు (మను. V. 44. పాంచా. పరి. II. పు. 13); పటాని (పాంచా. పరి. I. పు. 1; III. పు. 26); పోటి (భీమ. II. 88); పౌఁజు (వరాహ. XI. 102; తొండమాన్. పు. 312. మను. V. 44); బతినీ (కవిక. III. 195); బదుల్ (ఉ.రా. పు. 43); బసలకు (చెన్న.బ. పు. 107); బుక్కాము (మను. V. 100); బురుడా (యయా. పు. 74); బురుసాకుళ్లాయలు (పాంచా. పరి. III. పు. 25); మందువాలు (మను. I. 40); మస్తేనుఁగు (పాంచా. పరి. IV. పు. 44); మాస్టీఁడు (రామాభ్యు. VI. పు. 124. VII. పు. 169); మురాయించెన్ (హరవి. III. 89); రుమాలు (వు) (పాంచా. పరి. I. పు. 7); లాలసరి (మను. IV. 115); లూటి (రామాభ్యు. VII. పు. 132); వజీరు. పాంచా. పరి. III. పు. 25); వేలము (శకుం పరి. II. పు. 45); సకలాతు (కవిక. III. 195); సరకారు (రంగారా. I. 141); సామాన్లు (హరవి. పీఠి. 27); సురకాని (పాండు. IV. 136.); సురధాణ (హరవి. పీఠి 22); సొన్నాటంకము (విక్ర. VI. 101. VIII. 50); స్వారి (ఉ. రా. I. పు. 16); హసాదు ఉ. రా. పు. 33); హురుముంజి (పాంచా. పరి. II. పు. 12) మొదలయినవి.

సీ. జతనంబుతోఁ దేఁటి సంచిణీ హసము భి
స్తీ దుముదారుగా నిగుడి నడువఁ
గలువలదొర చల్లగాలి వజీరులు
పూని రాస్తాను చపాను గొలువఁ
బెంపుమీఱు వసంత పేష్కువాహుజూరును
నుంచి చలావణి హొంచకు దెలుప,
నెమ్మికోవిల నిశానీ డోలగములు క
ర్నాచీడమారముల్ నాడుసేయ
సరణికావాలు రంగు జుల్పొపుటములు
రహిగ నటియించు చిలుక హిరాకి నెక్కి
కెంజిగురు సైపు కేలనంకించు కొనుచు
మదనుపాదుసహా దండువెడలె నపుడు. (దశా. పుట 19.)

క. భాయీ యిదె యొకనుడిలో, మా యనిపించెదను చూడు (ప్రబం. పుట. 49.)

చ. అక్కట యని కుందు వెంగలిని గావుము నీకు సలాము చేసెదన్. (పార్వతీ. పుట. 80.)

ఇంగ్లీషు.

హిందూస్థానీభాష తరువాతఁ దెనుఁగుపై నెక్కువ ప్రభావము గలిగిన యన్యదేశభాష యింగ్లీషు. తెనుఁగునఁ జేరిన యింగ్లీషుపదముల సంఖ్యనుగాని, వాని లక్షణమునుగాని నిర్ణయించుట కింకను సాధ్యముకాదు. క్షణక్షణమును క్రొత్తయింగ్లీషు పదములు తెనుఁగు నడ్డరాని ప్రవాహవేగమునఁ జేరుచున్నవి. ఇంగ్లీషుమాట లనినఁ గంటగించుకొను పండితులుగూడ వాని నుపయోగించి, తీరవలసి వచ్చుచున్నది. ఎంతయిష్టము లేకున్నను వారు, 'రైల్లో' ప్రయాణము చేయవలెను. 'మోటారుబస్సు' లెక్కవలెను, 'స్టేషనుకు'పోయి 'టిక్కట్లు' కొని, 'లగ్గేజి' తూపించి. 'బ్రేకు'లో వేయించి, 'తర్డుక్లాసు' 'కంపార్టుమెంటు'లో 'మెయిలు' లోనో 'ప్యాసెంజరు' లోనో పోవలెను. 'స్కూళ్లు'కుఁ బిల్లలను పంపి 'నోటుబుక్కు'లు, 'పేనా'లు, 'పెన్సిళ్లు', 'రబ్బరు' మొదలగునవి కొనవలెను. కోర్టుకుపోయి లాయర్లకు ఫీజలిచ్చి, సమనుల నందుకొని, [illegible] వాటిని ఎగ్జిక్యూషను చేయించవలెను నేరము చేసినఁ బోలీసువారి యధీనమునుండవలెను. పోస్టాఫీసుకుఁబోయి, స్టాంపులు, కార్డులు, కవర్లుకొని, వానిపై వ్రాసి పోస్టుచేయవలెను. మనియార్డర్లు పుచ్చుకొనుటను [illegible] ఇంగ్లీషుమాట [illegible] తప్పదు. ఇంటిలో లాంపులలో కిరసనాయిలు పోసి, [illegible] గ్రామఫోనులు వినవలెను; సర్కస్సులు చూడవలెను, సినిమాలకు పోవలెను. ఈ రీతిగా నెంతటి పూర్వాచారపరాయణుఁడైనను క్రొత్త వస్తువుల ప్రయోగమునకును, క్రొత్త భావముల యొత్తిడికిని [illegible] లేకున్నది. ఈ యాంగ్లభాషాప్రవాహము తెనుఁగు సీమలో [illegible] నెక్కడ నిలుచునో చెప్ప సాధ్యము కాదు.

ఈ ప్రవాహము నరికట్టుటకును క్రొత్తవస్తువులకు [illegible] మాటల ననుసరించి పేళ్ల నేర్పాటు చేయుటకును ననేక ప్రయత్నములు జరిగినవి, జరుగుచున్నవి. వీనిలోఁ గొన్ని ఫలకారులైనవి; కొన్ని కాలేదు. "[illegible]" 'మండల కరగ్రాహి'యనియు 'మేజిస్ట్రే[illegible]' [illegible] సూపరింటెండెంటునకు పర్యవేక్షకుఁడనియు, [illegible] శకటమనియు, పోస్టాఫీసునకు [illegible] ప్రేషణాలయము మరియు, [illegible] నునకుఁ దూరశ్రీవార్తాప్రేషణాలయమనియు, బైసికిలునకు [illegible] నియు, నిట్లుపేళ్ల నేర్పఱిచిరిగాని [illegible] మాత్రములు గాలేదు. కొన్నిపదములు - పొగబండి, [illegible] టుఁడు, కార్యదర్శి, పత్రికా సంపాదకుఁడు, [illegible] గాలి, ప్రాణవాయువు మొదలగునవి నిలిచినవి. కాని, మనమెంత యడ్డు కట్టినను నింగ్లీషుపదములు తెనుఁగువారి వ్యవహారమున కెక్కినమాటవు. బహు

లలోను, కళాశాలలలోను గొంతవఱకుఁ బండితులును నితరులును నింగ్లీషుపదముల ప్రవేశమును నిరోధింప నెంత ప్రయత్నించినను, నవి భాషయందు ప్రవేశించుట కితరమార్గములు లేకపోలేదు. అవి యాయితరమార్గములఁ బ్రవేశించి స్థిరపడిన పిమ్మట నేదియో గొప్ప విప్లవము ఇంగ్లీషంతటి బలముకలది, కలిగినఁగాని యాప్రవాహమాఁగదు. అప్పుడయినను నాయావస్తువులును భావములును దేశమునందంతరించినఁ దప్ప నాపదములును భాషనుండి తొలఁగవు. ఆంధ్రదినపత్రికను జూచినచో నీయాంగ్లప్రభావ మెంతవఱకు వ్యాపించినదో తెలియఁగలదు. ఈ దినమున (23. 6. 1933) వెలువడిన యాంధ్రపత్రికనుండి యీక్రింది పదము లుద్ధృతములు:—

అంకుకో; అండు కంపెనీ; అండ్ సన్సు; అక్టోబరు, అడిషనలు (జిల్లా) మేజస్ట్రేటు; అడ్వాన్సు; అడ్వకేటు; అపీలు, అప్ కంట్రీను, అయిటములు, ఆరస్టు (చేయఁబడిరి), అసోసియేటెడ్ ప్రెస్, ఆంటీ ఎమాల్గిమేషన్ సొసైటీ, ఆంటి డంపింగుబిల్లు, ఆగస్టు, ఆఫీను, ఆయిల్ క్యాన్, ఆర్డరు(లు), ఆర్డినరి, ఆస్ట్రోహంగేరియను, ఆస్పత్రి, ఇంజను, ఇండియా గవర్నమెంటు, ఇండియన్ ట్రాన్సుకాంటి నెంటల్ - ఏర్వేసు; ఇంపీరియల్-ఏర్వేసు, ఇంపీరియల్ బ్యాంకు(ంకి), ఇన్ఫీరియరు, ఇన్స్యూరెన్సు, ఇర్రిగేషను చీఫ్ఇంజనీరు, ఇమిటేషన్ డైమండ్, ఈస్టుఇండియాకాటన్ అసోసియేషన్, ఈస్టుఇండియా ఫిలింకంపెనీ, ఎండోమెంటుబోర్డు, ఎకరములు, ఎక్సుప్రెసు, ఎగ్జాస్టుపైపు, ఎక్సుపెల్లర్, ఎక్స్ప్రెస్, ఎగ్జిబిషన్, ఎలవెన్సు, ఎలెక్ట్రికల్ కాలేజి, ఎస్టాబ్లిష్మెంటులు, ఎస్టిమేటు, ఎస్టేటు అడ్వైజరీకౌన్సిలు, ఏజంటు, ఏజెంట్లు, ఏజెన్సీ, ఏప్రిల్, ఏప్రియల్, ఏప్రెలు, ఏర్మెయిలు (బళ్ల), ఏర్వేసు, ఎలక్షను, ఏసిలోక్ బాడీసు, ఐరన్, ఐరన్ అండ్ స్టీల్, ఓవర్సీరు, (అర) ఔన్సు, ఔన్సులు, కంట్రాక్టు, కన్ట్రిబ్యూషను, కమిటీ, కమిటీమెంబర్లు, కమిషనరు, (సైమను) కమిషను, కన్వెన్షనులోను, కరెన్సీ, కన్సర్వేటివు - యూనియన్, కన్సర్వేటీవు; కలెక్టరు, కవరు, కాంగ్రెసు, కాన్సోల్సు, కాపీ, కాఫీ, కామన్సు (సభ), కార్పొరేషను రేడియో, కార్డులు, కార్బాలిక్ (ద్రావకము), కాలేజి, కెనాలు, కెమికల్ వర్క్సు, కేటలాగు, కేసులు, కోర్టు, కౌన్సిలు, క్యాంపు, క్యాంపు కాటు, క్యాటలాగు, క్రాసు (పరీక్ష), క్రైస్తవట్రేడ్ - యూనియనులు, క్రైస్తవ మిషనరీ, క్రానుటాకీసు, క్లబ్బు, క్లిప్సు, క్లెయిములు, గనేరియా మిక్స్చర్, గనోరియా, గనోరియాస్పెసిఫిక్, గవర్నమెంటు, గవర్నరు (పేట), గారంటీ, గిల్టుఎడ్జి సెక్యూరిటీలు, గ్యారంటీ, గోలు (హాకీ), గ్రాంటులు, గ్రాఫ్ఫోటో, గ్రేట్ఇండియన్ - (జ్యోతిషాలయము), గ్లాసోను; చర్చి, (విద్యుచ్ఛక్తి) చీఫ్ఇంజనీరు, చీఫ్సూపరింటెండెంటు, చైర్మను, ఛార్జి, (లాటీ)

ఛార్జి, జడ్జి, జడ్జీలు, జనరల్ అస్యూరెన్సు సొసైటీ లిమిటెడ్, జనరల్ (ముత్తయ్యా మొదలివీధి), జనవరి, జపాను, జర్మను, జస్టిస్‌పార్టీ, జామెట్రికల్ డ్రాయింగు, జాయింటు కమిటీ, జాయింటు పార్లమెంటరీ - కమిటీ, జాయింటుస్టాకు ఇన్స్యూరెన్సు కంపెనీ, జూన్, జూలై, జెర్మన్, (అనధికార) జెయిలు విజిటరు, జ్యూయెలరి, టన్ను, (తెలుగు) టాకీ, (తెలుగు) టాకీ (చిత్రము), టాకీ (ప్రదర్శనము), టాకీ (భవనము), టాకీలు, టాకీఫిల్ము, టిక్కెట్టు ఛార్జీలు, టీపార్టీ, టూత్‌పేస్టు, టెంపరరీ, టెలిఫోన్, టేల్లిగ్రాం (సాంకేతికములు), టైము, టోలుగేటు, టౌను, టౌనుహాలు, ట్రస్టీ, ట్రస్టు, ట్రాం, ట్రాన్సు ఇండియన్ ఏర్వెయిలు సర్వీసు, ట్రాన్సుఫరు (చేయుట), ట్రెజరీబాండ్లు, డాక్టరు, డాలర్సు, డిగ్రీలు, డిజైనింగు, డిటో, డిపాజిట్టు, డిపో, డిప్యుటేషను, డిఫర్డు, డిమాండు, డివిజను, డిశంబరు, డిసంబరు, డిస్కౌంటు, డెటిన్యు, డెల్టా, డైరెక్టర్లు, డైరెక్టర్లు, డైవర్లు, డోలరు, డ్రా (మాచి), డ్రైవింగుపుల్లి. థియేటరు, తేక్, తే(యాకు), థియేటర్స్, ది సౌత్ ఇండియన్ కోఆపరేటివ్ - ఇన్స్యూరెన్సు సొసైటీ లిమిటెడ్, నవంబరు, నిల్ (nil), నెంబరు, నేషనల్‌సిటీ బ్యాంకు, నోటరీ, నోటీసు, న్యూ ఇండియా యిన్స్యూరెన్సు, పంపు, పబ్లికువర్క్సు, పబ్లికువర్క్సు ఎస్టాబ్లిషుమెంటు కమిటీ, పబ్లిక్ హెల్తు (శాఖ), పర్మనెంటు సెటిల్‌మెంటు, పవర్ ఆఫ్ అటర్నీ, పవర్సు, పాప్లిను, పార్టీ (లు), పాస్టునరు షిప్‌కోర్టు, పార్లమెంటు, పాలిసీలు, (యావజ్జీవ) పాలిసీలు, పాస్టుప్యాసింజరు, పిన్ను, పిల్గ్రిం ప్రొటెక్షన్ ఎండోమెంటు కమిటీ, పెయింటింగు, పేజీ, పేపరు, పైయోరియా, పొటాసియం సయనైడు, పోస్టు ట్రస్టు, పోలీసులు, పోలీసు సర్వీసు, పోస్టు, పోస్టుకార్డు, పోస్టు (ఖర్చులు), పోస్టుబాక్సు, పోస్టేజి, పౌను, పౌనులు, ప్యాకెట్లు, ప్యాసింజరు, ప్యాను (ఆయిల్), ప్రాంతము (= ప్రాచీనానామములు), (తుంగభద్ర - సంగమేశ్వరం) ప్రాజెక్టులు, ప్రిన్సిపాలు, ప్రిఫరెన్సు, ప్రిఫర్డు, ప్రీమియము, ప్రీరికగ్నైజు (హిందూ) ఎలిమెంటరీ స్కూలు, ప్రెఫర్డు, ప్రెసిడెంటు, ప్రొప్రైటరు, ప్రొఫెసరు, ప్రొక్టరు, ఫండింగులోను, ఫాదరు, ఫాదరు (గుడులు), దరఖాస్తు, ఫారము, (నాలుగవ - మూడవ -) ఫారము, ఫిబ్రవరి, ఫిలుము, ఫిల్ము, ఫీజు, ఫూల్, ఫెడరల్ ఇన్స్పెక్టరు జనరలు, ఫెడరల్ (ప్రభుత్వము), ఫెడరల్ (రాజ్యాంగవిధానము), ఫెడరల్ రిజర్వు బ్యాంకు - రేటు, ఫెడరల్ (విధానము), ఫెడరేషను, ఫోటోగ్రాపు (తీయు), ఫ్రాన్సు, ఫ్రీహేండు అండు మోడెల్ డ్రాయింగు, బడ్జెట్టు, బాండ్లు, బార్ (లాయర్లు), బార్(రు), అసోసియేషన్, బార్కు (= చెట్టుపట్ట), బార్లీ, బిస్కటు, బిషపు, బీట్ (పంచదార), బీరువా, బోనసు, (జిల్లా -, తాలూకా -) బోర్డు,

బోర్డు (మాధ్యమికపాఠశాల), (కేంద్ర) బ్యాంకి, బ్యాంకింగు (వ్యవహారము), బ్యాంకు (= ఒడ్డు), (అంతర్జాతీయ) బ్యాంకు, బ్యాంకులు, (జాతీయ - కేంద్ర) బ్యాంకులు, (సంస్థాపక) బ్యాంకులు, బ్యాటరీ, బ్రిటన్ అండ్ ఇండియా యూనియన్, బ్రిటిషు, బ్రిటిష్ ఇండియన్ అసోసియేషన్, బ్రిటీషు అఫీషియల్ వైరులెసు, బ్రిటిషుసినిమా (పరిశ్రమ), బ్రూస్(పేట), మణిఆర్డరు, మార్కెట్టు, మార్చి, మాస్టరు (బచ్చు), మింటు బార్ గోల్డు, మిడిల్ స్కూలు, మిలియను, మిల్లు (గుడ్డలు), మిల్లు(లు), మిషను (Mission), మిస్ (రాజేశ్వరి), మీటింగు మునిసిపలు (సన్మానము), మునిసిపాలిటీ, మెంబర్లు, మెజారిటీ, మెడికలుహాలు, మెయిలు, మెషిన్ (పప్పు), మెషీనరీ, మే, మేజిస్ట్రేటు, (గౌరవ) మేజిస్ట్రేటు, మేనేజరు, మైనరు ఇర్రిగేషను, మైనారిటీ, మోటారు, మ్యునిసిపలు కౌన్సిలుహాలు, మ్యునిసిపల్ కౌన్సిలు ఎలక్షను, మ్యునిసిపల్ హాలు, యింజక్షను, యిన్ కార్పొరేటు (వేయబడినది), యిన్సూరెన్సు, యూనియను, యూనియన్ జాక్, యెలెక్ట్రిక్, రవుండు, రికార్డు (చేయు), రిజిస్టరు (చేయు), రిజిస్టర్డు (సంఘము), రిటర్న్ టిక్కెట్లు, రిట్రెంచిమెంటు కమిటీ, రిపోర్టు, రిఫరు (చేసిరి), రివరెండు ఫాదరు, రివిన్యూ (పద్ధతి, శాఖ), రిశీవరు, రుష్యా, రెడీ, రెవిన్యూబోర్డు, రెసిడెంటు, రెసిడెన్సీ (బజారు), రేంజర్సు క్లబ్బు (జట్టు), రేట్లు, రేటు, (చౌక) రేట్లు, రేడియో, రేడియో (యంత్రము), రేప్ సీడ్, రైలు, రైల్వేకంపెనీ, రైల్వేలైను, రైల్వేస్టేషను, రైళ్లు, రైసు ఫ్యాక్టరి, (బ్రాడీస్) రోడు, రోడ్డు, రోల్డుగోల్డు, లా ఆర్డరులు, లాంగ్ క్లాతు, లాండు రివిన్యూ (పద్ధతి), లీస్టు, (రెండు) లెంగ్తులు (Horse race), లైటుహావును,సినిమా, లైట్లు, లైసెన్సు, లోయరు అండు హైయర్ గ్రేడ్సు, వరండా, వాటర్ పైపు, వి. పి., వైస్ ప్రెసిడెంటు, వోట్లు, శాంక్షను, శాండల్ వుడ్ సబ్బు, శెక్రటరీ, షెల్లరు, సబ్ మేజిస్ట్రేటు, సబ్ రిజిస్ట్రారు, సబు డివిజను, సబ్బు, సర్కిలు, (ప్రతి) సర్కిలు, సర్క్యులరు, (వైమానికటపా) సర్వీసు, (వైమానిక) సర్వీసు, సర్వీసు, సవరం (Sovereign), సిటీ, సినిమా (నాటకరంగము - భవనము, - రంగము, - సుందరీమణులు), సినిమాస్టూడియో, సిమెంటు, సిల్కు, సివిలు సర్వీసు, సీనరీలు, సీళ్లు, సూపరింటెండెంటు, సెంట్రల్, సెంట్రలు ఈస్ట్రను డివిజను, సెంట్రలు బ్యాంకులు, సెంట్రలు స్టేషను, సెకండు లైన్ బీచ్, సెక్యూరిటీలు, సెక్షను (= మండల భాగము), సెటిల్ మెంటురేట్లు, సెప్టెంబరు), సెల్ఫ్ స్టార్టరు, సెల్సు, సెషన్సు (విచారణ), సైంటిఫిక్ (బంగారుగాజులు), సైలెన్సర్, సోడా బై కార్బొనేటు, సోడియం బై కార్బొనేటు, సోల్ ఏజెంట్లు, సోషలిస్టు, సౌత్ ఇండియన్ లిబరల్ ఫెడరేషను, స్కీము, స్కూలు, స్కూలుకమిటీ, స్కూలుఫైనలు,

స్క్వేయరు (square), స్క్వేరు, స్టర్లింగు, స్టాండర్డు, (అద్దం) స్టాండు, స్టాంపులు, స్టాక్ (సూరకము), స్టీమ్, స్టీమ్ నావిగేషన్, స్టీమరు (వార్తలు), స్టీల్, స్టేటు (కార్యదర్శి), స్టేటుమెంటు, స్టేషనరీ, స్టేషనులు, స్ట్రీటు, హండ్రెడ్ (డ్) వైటు (- వెయిట్), హల్లన్లు, హాకీ (పందెములు, హార్బరు, హార్బరు డెలివరి, హార్సుపవరు, హాలు, హెడ్డాఫీసు, హైఫిడెలిటీ ఫోటోఫోను, హైస్కూల్సు, (ఇతర) హైస్కూల్సు, హోము డిపార్టుమెంటు, హౌసింగు స్కీము. (467.)

ఆంధ్రదినపత్రిక జీవత్ప్రపంచములోని వార్తల నే దినమున కా దినమాంధ్రదేశమున వ్యాపింపఁజేయుట కేర్పడినది. అది విదేశ శబ్దజాలము నడ్డగించు విషయమున మధ్యమార్గము నవలంబించినదని చెప్పవచ్చును. దాని విలేఖరులును, సంపాదకీయవర్గమును నొకకతి పాండిత్యముగలవారును, చదువుకొన్న నాగరికులునుగాని సామాన్యులుకారు. ఇట్టి సందర్భమునఁ బండ్రెండుపుటలు మాత్రముగల యొక్క దినపు పత్రికలో, నికట్టుకొని యింగ్లీషుపదములు దొరలకుండ వ్రాయసంకల్పించిన సంపాదకీయ వ్యాసములు, ప్రహసనములు, ఇతరవ్యాసములుఁ జాలమట్టుకా పత్రికనాక్రమించియుండ, 467 ఇంగ్లీషుపదములందు జొరబడినవని తెలిసికొన్నచోఁ దెనుఁగుపై నాంగ్ల భాషకుఁగలిగిన ప్రభావమును జూచి యాశ్చర్యపడకమానము. ఆంగ్ల పదములు తెనుఁగు సంస్కృతములతో నెట్టి సమాసముల నొందుచున్నవో, యవి యెట్టివికారముల నొందుచున్నవో పై నిరూపించిన పట్టికలవలన బోధ పడఁగలదు.

వర్తకవాణిజ్యములు, వాఙ్మయము, ఆధునిక విజ్ఞానశాస్త్రములు, కళలు, రాజకీయములు, చరిత్రము—ఇవి యవి యననేల, సమస్త విషయములందును నితరప్రపంచముతోడి వ్యవహారమంతయు నింగ్లీషుమూలమున నేఁడు జరుగుచున్నది. పందొమ్మిదవశతాబ్దము నారంభమునుండి, నేఁటి శతాబ్దాంతమువఱకును నింగ్లీషువారితోడి వ్యవహారవశమున నీదేశమునకు వచ్చిన వస్తువులపేళ్లును, శాస్త్రసంబంధమగు కొన్ని పేళ్లును, ప్రభుత్వ సంబంధములగు కొన్ని పేళ్లును దెనుఁగునఁ జేరినవి. ఇంగ్లీషు విద్య యీ దేశమున వ్యాపించి, యింగ్లీషునాగరికత, యింగ్లీషు విజ్ఞానములతో సంబంధ మెక్కువయగుకొలఁది నాంగ్లపదజాలము దెనుఁగున నెక్కువయగుచువచ్చినది. వైజ్ఞానికశబ్దజాలము మాత్ర మంతశీఘ్రముగ జనసామాన్యములోని కెక్కలేదు. జనసామాన్య జీవితముతో సంపర్కముకలిగిన సందర్భములందెల్ల నాంగ్లపదములు తెనుఁగునఁ జేరుచునే యున్నవి. ఈచేరినపదములలోఁ జాలవఱకుఁ దత్సమములుగనే యున్నవి. కాని, భాషలో జీర్ణించికొనిపోయిన తద్భవాంగ్లశబ్దముల సంఖ్యయు, నపరిహార్య వ్యావహారికములగు తత్సమాంగ్ల శబ్దముల సంఖ్యయు నెక్కువగనే

యున్నది. ఇట్టి శబ్దములతోడనే యాంధ్రభాషాచరిత్రమునకుఁ బ్రయోజనము. ఆంగ్ల పదములు తెనుఁగునఁజేరి యెట్టిమార్పులనొందినవో యీ క్రింద వివరింపఁబడినది.

ఇంగ్లీషుభాషా లిపికిని దత్తద్వర్ణోచ్చారణమునకును జాల వ్యత్యాసము లున్నవి. ఆ లిపిలో నొకటే వర్ణమున కొక్కటే యుచ్చారణము, నొక్కటే యుచ్చారణమున కొక్కటే యక్షరమును సాధారణముగ లేవు.

a : father, main, gate, assistant, chairman మొదలయినవి.

e.: me, her మొదలయినవి.

i : bit, bite మొదలయినవి.

o : oppose, not, note మొదలయినవి.

u: but, hut, tune మొదలయినవి.

c : cat, certain ; g : gem, get ; h : hare,heir.

s : see, has.

q, x : ఈ రెండును kw, ks ల యుచ్చారణమును గలిగియున్నవి.

ఇంగ్లీషున పదములలోని యక్షరములనుబట్టి యుచ్చారణము సాధారణముగ నుండదు. పదములోని స్థానము ననుసరించియు, 'స్వరము' ననుసరించియు, వ్యుత్పత్తిజ్ఞానము ననుసరించియు, ననేకవిధముల నుచ్చారణము భేదించుచుండును. పుస్తకములను జదివి యింగ్లీషు నేర్చుకొనువా రక్షరముల ననుసరించి యింగ్లీషు పదముల యుచ్చారణమును నేర్చుకొనుటయు, నింగ్లీషు స్వభాషగఁ గలవారియొద్ద శిక్షణము లేకుండుటయు, నింగ్లీషువారి యొద్దనేర్చికొన్నవారైనను సరిగ నాయా యుచ్చారణభేదములను గమనింపఁ జాలకుండుటయు, గమనించినను దమవాగింద్రియము లాయా యుచ్చారణములకు లొంగక తెనుఁగువాడుక కనుగుణముగ నాయా యింగ్లీషుధ్వనులు మారుచుండుటయు, నీమొదలగు కారణములచే నింగ్లీషుపదముల యుచ్చారణ మింగ్లీషు నభ్యసించిన తెనుఁగువారినోట ననేక వికారముల నొందుచు వచ్చినది. ఇఁక నింగ్లీషు గ్రంథముల పరిచయములేని సామాన్య జనులకుఁ జేరిన యింగ్లీషుపదముల యుచ్చారణము మాటచెప్పనక్కఱలేదు. అది కేవలము తెనుఁగు నుడికారమునకు లొంగిపోయినది. ఇంగ్లీషుధ్వనులను దెనుఁగక్షరములతోఁ దెలుపుటకు సాధ్యముకాదు. కావున సాధ్యమగునంతవఱకు నాయాధ్వనులను వర్ణించి యవి తెనుఁగునఁ బొందిన యుచ్చారణమును నిరూపింపఁ బ్రయత్నింపవలసి యున్నది. ఈ క్రింది గుఱుతులు 'ఇంటర్నేషనల్ ఫొనెటిక్ అసోసియేషన్' (International Phonetic Association) వా రేర్పాటు చేసినవి.

అచ్చులు.

(1) ə - ఇది యస్పష్టమై యొకయచ్చు, a, e లు కొన్నిస్థలములలో నీయుచ్చారణముఁ గలిగి యుండును.

(2) ə : పై యచ్చునకు దీర్ఘము.

(3) ʌ - పై యచ్చులవంటిదే. అంతకంటె నెక్కువస్పష్టమైనది. ɔ, ɔ: లకు ఊఁతకలిగినప్పు డీయుచ్చారణము కలుగును.

(4) a : తెనుఁగు 'ఆ' కు సమానము.

(5) æ - తెనుఁగు చ'ద్ద' న్నము లోని యుచ్చారణము వంటిది.

(6) ae : తెనుఁగు 'తాటాకు' లోని రెండవ 'ఆ'కారోచ్చారణము వంటిది.

(7) ai : తెనుఁగు 'ఐ'కారోచ్చారణము.

(8) au : తెనుఁగు 'ఔ'కారోచ్చారణము, అంతకంటె హ్రస్వము.

(9) i - తెనుఁగు 'ఇ'కారోచ్చారణము.

(10) i : తెనుఁగు 'ఈ'కారోచ్చారణము.

(11) u ,, ఉ ,,

(12) u : ,, ఊ ,,

(13) ɛ : ,, ఏయ్ ,,

(14) ei : ,, ఎయ్ ,,

(15) ɔ : ఓష్ఠ్యమయినను 'ఒ'కారోచ్చారణమందుకంటె నోరు మఱి కొంచెము తెఱచికొనియుండును.

(16) ɔ : పైదానికి దీర్ఘము.

(17) oi : తె. ఓయ్

(18) ou : తె. ఒవ్

హల్లులు.

(1) b (బ్), g (గ్), k (క్); l (ల్), m (మ్), n (న్); f (ఫ్), r (ర్), s (స్), sh (ష్), w (వ్), y (య్) - ఈ ధ్వనులు తెనుఁగునందు వలెనే యించుమించుగ నుండును.

(2) ఈ క్రింది జారుడుధ్వనులు (fricatives) తెనుఁగునలేవు: f, tsh, dz, z, ʒ.

(3) t, d, లు ఇంగ్లీషున నాలుకచివర పండ్లకుదుళ్లను తాకుటవలనఁ గలుగుచున్నవి, తెనుఁగున 'త,ద'లు నాలుకచివర కేవలము పండ్లనే తాకుట వలనఁ గలుగుచున్నవి. తెనుఁగున 'త,ద'లు దంత్యములు. ఇంగ్లీషున దంతమూలీయములు. తెనుఁగున 'ట,డ'లు మూర్ధన్యములు. నాలుకచివర వెనుకకు మడఁగి తాలువు మధ్యభాగమును స్పృశించుటవలన నివి యేర్పడును. తెనుఁగునందలి 'త, ద, ట, డ' లింగ్లీషున లేవు.

(4) v: ఇది తెనుఁగు 'వ' కారముతో సరికాదు. తెనుఁగున వకారము 'ఓష్ఠ్యము'; ఇంగ్లీషున 'v' దంతోష్ఠ్యము; తెనుఁగు 'వ' కారముకంటె నెక్కువ శక్తితో నుచ్చరింపఁబడును.

పై వివరించిన ధ్వనులు తెనుఁగువారి నోటఁబడి యెట్లు వికారము నొందినవో తెలిసికొందము.

ə, ə:—తె. అ - అసిస్టాంటు, అటెండరు, అసెంబ్లీ.

తె. ఆ - అసిస్టాంటు, చైర్మాను.

తె. ఎ - అటెండురు, కంపెనీ.

తె. ఱ - చేర్మాను.

తె. ఇ - రివిన్యూ.

తె. ఏ - సర్క్యులేటు చెయిర్మేను.

ʌ - తె. అ - సర్క్యులేటు, సర్క్యులరు.

a: - తె. ఆ - లా, విత్డ్రా, లాయరు, హెడ్మాస్టరు, కారు.

తె. ఏ - మేస్టరు.

a e, æ - తే. అ - ఆక్టు, స్టాంపు, స్టాండు, హాటు, కంట్రాక్టు.

తె. ఏ - మేస్త్రీటు, మేజిస్ట్రేటు.

తె. యా - మ్యానేజరు, మ్యారేజ, మ్యాజిస్ట్రేటు.

తె. ఱ - కారేజి, మారేజి.

ai, - తె. ఐ - వైసురాయి, ప్రైవేటు, టైటిలు, మైలు. లైను, స్ప్రైను.

తె. అయి - ప్రయివేటు, మయిలు, లయిను.

au. - తె. ఔ - కౌన్సిలు, ఔన్సు, టౌటు, గౌను.

తె. అవు - కవున్సిలు, అవున్సు, టవుటు, గవును.

i. తె - ఇ - క్రిమినలు, సివిలు, కౌన్సిలు.

తె. ఈ - సర్వీసు, లీస్టు, సీసు, మిషనరీ, సెక్రిటరీ, ఇండస్ట్రీ, ఆఫీసు, అసెంబ్లీ, ఛీఫుజస్టీసు, మైనారిటీ, మెజారిటీ, నోటీసు.

తె. ఉయి - వుయిలు.

తె. ఆ్ప - కారేజి. మూరేజి.

తె. ఏ - లగ్గేజి.

తె. అ - మార్కెట్టు.

i - ఆ - మారకాటు,

ఓ - బిస్కోతు.

i : ఈ - ఫీజు; టీచరు.

u - ఉ - ఇన్స్యూరెన్సు, ఇష్యూ.

u : ఊ - యూరోపియను, ఇన్స్యూరు, షెడ్యూలు, యూనియను, బూటు.

ɛə : ఏ - చేర్మాను

ఐ - చైర్మాను.

ఎయి - చెయిర్మాను.

ei : ఐ - రైలు, రైల్వే, చైను.

ఏ - రైల్వే, కేసు, స్టేటుమెంటు, స్లేటు, లేసు, టేబులు.

ఎయి - చెయిను, వెయిటింగురూము, రెయిలు.

ɔ - ఆ - లాకు, షాపు

ఓ - పోలీసు.

ɔ : ఆ - స్మాల్ కాజు, ఆర్డరు, ఫారము,

అ - కలరా.

ఓ - రిపోర్టు, స్కాలర్ షిప్పు.

oi : ఆయి - వైసురాయి, లాపాయింటు, పాయింటు.

ఓయి - బోయిలరు.

ou ఆ - గోడాము.

ఓ - ఫ్లోటు, అపోజు, నో కాన్ఫిడెన్సు.

హల్లులు.

(1) ఇంగ్లీషు పదముల తుదిహల్లులపై సాధారణముగ నుత్తు చేరుచుండును. అట్టియెడల నా హల్లులకుఁ బూర్వమున హ్రస్వాచ్చుండినచో వానికి ద్విత్వము కలుగును; దీర్ఘాచ్చుండినచో ద్విత్వమురాదు.

(2) శబ్దములతుది తాలవ్యహల్లులపై నిత్తు చేరును. ఉదా. బెంచి, విలేజి, మేరేజి, కారేజి జడ్జి, చార్జి మొదలయినవి. ఇట్లు చేరిన యిత్తునకు బహువచనమున దీర్ఘము కలుగును; ఇత్తు ఉత్తుగ మాఱదు: బెంచీలు, విలేజీలు, కాలేజీలు, చార్జీలు.

(3) క, గ, న, ప, బ, మ, య, ర, ల, స, ష - ల యుచ్చారణము సాధారణముగఁ దెనుఁగున మాఱదు.

(4) ఇంగ్లీషున పదాదిని రేఫము స్పష్టోచ్చారణము గలిగియుండును; పదాంతమునం దస్పష్టాచ్చుగ మాఱును. పదమధ్యమందు రెండచ్చుల నడుమనున్నచో వినఁబడును, లేకున్న లోపించును. తెనుఁగున స్థానవివక్ష లేక రేఫ మన్నిచోట్లను స్పష్టముగ నిలుచును.

(5) ఇంగ్లీషునందలి thin వంటి పదములలోని th కారము 'త' గను, then వంటి పదములలోని th కారము 'ద' గను, t - కారము 'ట' గను, 'd' - కారము 'డ' గను, v - కారము 'వ' గను తెనుఁగున మాఱును.

(6) హకారమునకు తెనుఁగునందువలె నంత స్పష్టోచ్చారణము లేదు. అది యొకప్పుడు తెనుఁగున లోపించుటయుఁ గలదు.

(7) ఇంగ్లీషు : f = తె. ఫ, ప
,, z = తె. జ
,, ʒ = తె. జ
,, ts = తె. చ
,, dz = తె. జ్జ

మఱికొన్ని మార్పులు.

(8) పదాదినుండు సంయుక్తాక్షరములకుఁ బూర్వమొకప్పు డచ్చు చేరుచుండును: ఇస్కూలు, ఇస్క్రూ, ఇస్టాపు.

(9) పదమధ్యమందును నట్టి సందర్భములం దచ్చుచేరుట గలదు: బారకాసు, ఎకస్ట్రా, ఎకస్పార్టి. డిపార్టుమెంటు, జోయంటు, పోయింటు.

(10) కొన్నియెడలఁ బదమధ్యాచ్చు లోపించును: డిప్టీ, ప్రాంసరీనోటు.

(11) కొన్నియెడల స్వరభక్తి కలుగును: పెరిసిడెంటు, బురుసు (brush), బరాందీ, దరాము, వితుడ్రా.

(12) కొన్నియెడల హల్లోపము కలుగును; లోపము కలిగినప్పుడు పూర్వ హ్రస్వాచ్చునకు దీర్ఘము కలుగును : చీటీ (Chit).

(13) కొన్నియెడల నచ్చుతోఁగూడిన హల్లులును లోపించును: సూపరెంటు, మేస్త్రీటు, పెరిసెంటు (President).

(14) కొన్నియెడల 'డ' కారము 'ర' కారమగును: జర్జి (judge).

పై వివరించిన మార్పులన్నియు సాధారణముగఁ గొంతవఱకయిన నింగ్లీషు మాట్లాడువారితోడ సంపర్కముగలవారి యుచ్చారణము ననుసరించినవి. ఇంగ్లీషు నాగరికత సోకని స్త్రీలనోటను, పామరుల నోటను బడి యవి యింకను మార్పులనొందినవి. మాయమ్మమ్మ 'ఇన్స్పెక్టరు' అనిపలుకలేక 'ఇనుపటుస్సు' అనుచుండెడిది. ఇదివేళాకోళము కొఱకుకాదు నిశ్చయముగ నామె యాపదము నుచ్చరింపలేకపోయెడిది. ఇట్టిమార్పులను గూర్చి తెలిసికొనుట కష్టసాధ్యము. ఆ మార్పు లాపదముల నుచ్చరించువారి వాగింద్రియసౌష్ఠవమును బట్టియు, వారి తిరుగులాడు సంఘమును బట్టియు నుండును.

తెనుఁగునఁ జేరిన యింగ్లీషు పదముల సంఖ్యను సరిగ నిర్ణయించుటకు సాధ్యముగాదు. ఆ పదప్రవాహము పెద్దయువ్వెత్తువలె నాంధ్రమును ముంచివైచుచున్నది. ఆ పదసముదాయములో నెన్ని స్థిరముగ నిలువఁగలవో, యెన్ని తొలఁగిపోవునో యిప్పుడు చెప్పవీలులేదు. ఇంగ్లీషునాగరికత తెనుఁగువారికి నంటిన కొలఁది నాంగ్లపదము లాంధ్రమున నెక్కువ యగుచుండును. దానిపైఁ గొత్త పుట్టినను నాశబ్దజ్ఞాన మంతరించును. కాని, పండుమాసాది పదములనెట్లు నాంగ్లపదములఁగూర్చి యొక విశేషముగలదు. హిందూస్థాని పదములకుఁ దెనుఁగుఁ బ్రత్యయములుచేరి క్రొత్తధాతుప్రాతిపదికములును, క్రొత్త కృత్తద్ధితములును, గలుగఁగా నింగ్లీషు పదములపై నింతవఱకట్లు గలుగలేదు. అట్టకాయించు, అట్టకాయింపు, మినహాయించు, మినహాయింపు, కుదిసము, పేరోజము మొదలగు రూపములవలె ఎంజాయించు, ఎంజాయింపు, కన్సిడరించు, కన్సిడరింపు మొదలగు రూపములు గలుగలేదు. తెనుఁగునం దాంగ్ల పదముల ప్రవేశము చాలనవీనమని యిందువలనఁ దెలిసికొనఁదగును.

తెనుఁగున నిత్యవ్యవహారమున నాంధ్రులు సామాన్యులు తెనుఁగువలె నుపయోగించు ఇంగ్లీషు శబ్దములపట్టిక పరిశిష్టమునందు బడినవి. ఈ పట్టికలు చాల నసమగ్రములు; అయినా విభాగములును సంపూర్ణములు గావు. ఇంచుమించు మూఁడువేల యాంగ్లపదములైనను దెనుఁగునఁ బ్రవేశించుటకుఁ బ్రయత్నించుచున్నవని రూఢిగఁ జెప్పవచ్చును.

తెనుఁగువారి వ్యవహారమునఁ జేరిన యింగ్లీషు పదములు.

ఉద్యోగములు, ఉద్యోగస్థులు

వైసురాయి, గవర్నరు-జనరలు, గవర్నరు, డిస్ట్రిక్టుమ్యా(మే)జిస్ట్రేటు, (మేస్త్రీటు), కలక్టరు, డిప్టీకలక్టరు, సబ్-మ్యా(మే)జిస్ట్రేటు (మేస్త్రీటు), ఆనరరీమేస్త్రీటు, బెంచిమేస్త్రీటు, విలేజమేస్త్రీటు, సెక్రెటరీ, అసిస్టాంటు సెక్రెటరీ, ప్రైవేటుసెక్రెటరీ, జాయింటుసెక్రెటరీ, హోము, ఫైనాన్సు, రెవిన్యూ, లా, ఎజ్యుకేషను, రెయిల్వే, ఇండస్ట్రీలు, మెంబరు, డిపార్టుమెంటు, ఆఫీసరు, మ్యా(మే)నేజరు, సూపరెంటు, డైరక్టరు, డైరక్టరు-జనరలు, ఇన్స్పెక్టరు, సబిన్స్పెక్టరు, ఇంజినీరింగు, మెడికలు, పోస్టు, టెలిగ్రాఫు, రైల్వే, రెసిడెంటు, రిజస్ట్రారు, అండరుసెక్రెటరీ, కానిస్టేబు(లు), క్లార్కు, ఆఫీసు, ఆర్డర్లీ, క్యాంపు, డిపిటీ, ఆఫీసరు, సూపర్వైజరు

శాసనసభలు

ప్రెసిడెంటు, డిప్టీప్రెసిడెంటు, కౌన్సిలు, స్టేటుకౌన్సిలు, లెజిస్లేటివు-కౌన్సిలు, సెషను, సెక్షను, మెంబరు, ఎసెంబ్లీ, రిజల్యూషను, మోషను, బిల్లు, ఆక్టు, మువ్ (చేయుట), విత్డ్రా చేయుట, ప్రొరోగుచేయుట, సర్కులేటు చేయుట, ఎడ్జోర్నుమెంటు, ఛైరు, సెలెక్టుచేయుట, నామినేటెడు, ఎలెక్టెడు, ఎలెక్షను, ఓటరుఫ్రాంచి, బేలటుపెట్టె (-కాగితము), పోలింగుస్టేషను, నోటీసు, పబ్లికు, ప్రెసుమేను, మీటింగు, స్పెషల్ మీటింగు, కమిటీ, సబు కమిటీ, కోరము, క్యాండిడేటు, పార్టీ, ప్రొపోజిషను, మినిటు, మెజారిటీ.

న్యాయస్థానములు.

హైకోర్టు, డిస్ట్రిక్టు-, సెషన్సు-, జడ్జీ-, కోర్టు, ఛీఫుజస్టీసు, ప్యూనుజడ్జీ, కమీషనరు, ఛీఫు-కమీషనరు, కేసు, హియరింగు, బారిస్టరు, లాయరు, ప్లీడరు, గౌను, ప్లీడింగు, క్రిమినలు, సివిలు, స్మాల్ కాజు, సమ్మను(లు), అప్పీలు, ఛార్జి, ఫీజు, జైలు, జైలరు కన్విక్టు, నజరు, స్టాంపు, అటెంపటు, అట్టర్నీ, అవార్డు, అసెసరు, డిక్రీ, అరెస్టు, ఇష్యూ, ఆబ్జెక్షను, ఎగ్జిక్యూషను, ఎక్సుపార్టి, గార్డియను, మైనరు, మైనారిటీ, మేజరు, జడ్జి, జడ్జిమెంటు, జుడిషలు, జూరిస్డిక్షను, టైటిలు, టాక్సు, ట్రస్టీ, డిక్రీ, నాంసూటు, పిటిషను, ప్రివీకౌన్సిలు, పార్లమెంటు, ప్రాసిక్యూషను, ప్రొసీడింగ్సు, ప్రొసీజరు, లాయాటులు, ప్రోసెసు, బెయిలిఫు, రివ్యూ, రిపోర్టు, రివిజను, రిమాండు, లా, లా రిపోర్ట్సు, వుయిలు, వారంటు, సెంటెన్సు, స్టేటుమెంటు, షెడ్యూలు.

స్థానికస్వపరిపాలనము.

యూనియను, మునిసిపాలిటీ, బోర్డు, నో-కాన్ఫిడెన్సు, కార్పొరేషను, కౌన్సిలరు, చేరుమేను, సెస్సు, టాక్సు, లోకల్ ఫండు.

లు.

సర్జను, డాక్టరు, లెక్చరరు, ప్రఫెసరు, మేస్టరు, హెడ్డుమేస్టరు, ఇంజినీరు, లాయరు, డ్రెస్సరు, ప్రిస్క్రిప్షను, టీచరు, క్లార్కు- మొదలయినవి.

వాహనములు, తత్సంబంధమయినవి.

కేరేజి, రైలు(బండి), మెయిలు, గూడ్సు(బండి), ట్రక్కు, వేగను, ఇంజను, బ్రేకు, డ్రైవరు, గార్డు; స్టీమరు; కారు, బస్సు, మోటారు, ట్రాము, ఎయిరోప్లేను, బెలూను, కండక్టరు, లైసెన్సు, పర్మిట్టు, కంపార్టుమెంటు, కోచి, టిక్కట్టు, పేసెంజరు, బైసికిలు, సైకిలు, మోటారుసైకిలు, పెడలు, చెయిను, బెల్లు, లైటు, జంక్షను, బోటు, స్టీమరుబోటు, లైను, పోర్టరు, స్టేషను-(మాస్టరు); సిగ్నలరు; లైటుహౌసు, సిగ్నలు, లాకు, వెయిటింగ్ రూము, ప్లాటుఫారము, లగ్గేజి.

వ్యాపారము మొదలయినవి.

గోదాము (godown), చెక్కు, టకీఫు, ఛార్జి, డిపాజిటు, డిపో, డిమాండు, డిస్కౌంటు, నోటు, ప్రామిసరీనోటు, ప్రానోటు, బ్యాంకు, బా(బ్యా)ంకి, మార్కెట్టు, రశీదు, షాపు, కంపెనీ, షేరు, స్టోరు, సప్లయి, షాపుకీపరు, ఆర్డరు, అడ్వాన్సు, ఏజెంటు, ఎస్టిమేటు, కంట్రాక్టు, కమిషను, క్యాటలాగు, బాంకు బేలు, బిల్లు, మనియార్డరు.

స్కూళ్లకు, కాలేజీలకు సంబంధించినవి

ప్రిన్సిపాలు, ప్రొఫెసరు, లెక్చరరు, టీచరు, మేస్టరు, డ్రాయింగు, డ్రిల్లు, నోటుబుక్కు, ఎక్సర్సైజుబుక్కు, బౌండుబుక్కు, రిజిస్టరు, అటెండెన్సు, ఫేటు, లీవు, స్కాలరుషిప్పు, ఫ్రీస్కాలరుషిప్పు, ఫీజు, ఫైను, పెన్సిలు, బ్లాకుబోర్డు, స్కూలు, బెంచి, ఛాకుపీసు, క్లాసు, ప్రమోషను, రిజల్టు, ప్యాసు, ఫెయిలు, టైముటేబిలు, గ్రాంటు, డి. యి. ఓ.; మార్కు, బ్లాంకు, మార్కులు, లైబ్రరీ, స్లేటు, సర్టిఫికేటు, యూనివెర్సిటీ సిండికేటు, సెనేటు (తెలుగు)-బోర్డు, ఎకాడెమికుకౌన్సిలు, కాన్వొకేషను, ఛాన్సెలరు, వైసుఛాన్సెలరు, రిజిస్ట్రారు, హై(మిడల్, ప్రైమరీస్కూలు, హాస్టలు.)

వస్త్రములు మొదలయినవి

చీటీ(గుడ్డ) Chintz, ఫ్లానెలు, ఫ్లానెలు, బూట్సు, స్టాకింగులు, మల్లు లాంగ్‌క్లాతు, షర్టు, కోటు, కాలరు, నెక్టయి, బ్రాస్లెటు, ఆఫీసు, ఫ ఆరమ్, టైలరు, గౌను, జాకెట్టు సూటు, ఫ్లానెలు, క్యాలికో, కేంబ్రి, తువాలు.

మతసంబంధమైనవి.

ఈస్టరు, ఏసు, క్రీస్తు, కిరస్తానీ, క్రైస్తవులు, కస్మసు, చెర్చి, పాదరి, ప్రీచరు, ప్రేయరు, బిషపు, బైబిలు, బ్యాప్టిస్టు, మిషను, మిషనరీ, మైకల్మసు, కన్వర్టు మొదలయినవి.

ఆధునిక విజ్ఞానము ననుసరించి తెనుఁగునఁ జేరినవి.

అర్థమెటిక్కు, అస్ట్రానమీ, ఆల్జిబ్రా, ఆక్సిజను, హైడ్రొజను, నైట్రొజను, ఆసిడ్డు, కెమిస్ట్రి, కార్బను, కార్బానిక్ఆసిడుగాసు, గాసు, జామెట్రి, ట్రిగ్నామెట్రి, టెలస్కోపు, టెలిగ్రాపు, టెలిగ్రాము, వైరు, టెలిఫోను, థర్మామీటరు, పాయింటు, డిగ్రీ, బాటరీ, ఎలక్ట్రిసప్లైలు, బల్బు, బెరామిటరు, రేడియో లాగరిదము, సయన్సు, అల్యూమినియము, గ్రామోఫోను, టెలిఫోను, ఫోటొగ్రాపు, హార్మోనియము, ట్యూన్సు, బ్యాండు, ఫిడేలు, ఎనామెలు, గన్సెట్టు (Concert), పియానో.

కొలతలు, మానములు, నాణెములు మొదలయినవి.

సెకెండు, మినిట్టు, టైము, టైమ్-పీసు, రిస్ట్‌వాచి, మైలు, ఫర్లాంగు, డ్రాము, దరాను, ఔన్సు, టన్ను, డజను, డాలరు, పౌను, పౌండు, షిల్లింగు, ఎకరా, తేద.

ఆటలు.

జాకీ, టెన్నిసు, ఫుట్-బాలు, హాకీ, క్రికెట్టు, బ్యాడ్-మింటను, రింగ్-టెన్నిసు, నెట్టు, గోలు, బౌండరీ, రన్ను, బ్యాటు, బాలు, గోల్-కీపరు, ఫార్వార్డు, ఫుల్-బ్యాకు, హాఫ్-బ్యాకు, ఔటు(అగు), అంపైరు, తురుపు, హాలో, స్టిక్కు, వికెట్టు; గ్లోవ్సు, లెగ్గార్డు, పింగ్‌పాంగు, బాస్కెటుబాలు, ఇస్పేటు, కళావరు, ఆఠీను, డైమాను.

ప్రభుత్వము.

ట్రెజరి, పించను, పోలీసు, లాకప్పు, సెంట్రల్ జెయిలు, క్విట్రెంటు, ఇన్‌కమ్‌టాక్సు, ల్యాండుటాక్సు, డిమార్కేషను, డిపార్టుమెంటు, డివిజను, ప్రావిడెంటుఫండు, రికార్డు(-కీపరు), రెవిన్యూ, రెగ్యులేషను, రిమిషను, లౌన్సు, సర్వే, సర్వేయరు, సర్క్యులరు, సర్వీసు, సర్క్యూలు, శాంక్షను, సెటిలుమెంటు, సెటిలు(చేయు),

ఇతరములు.

కలరా, ప్లేగు, కనసు, కాడ్లివరాయిలు, కాఫీ, టీ, కార్డు, కార్కు, క్యాలెండరు, కేటత్రాడు (Cates), కొయినా, కోస్తా, క్లోరడైను, క్లోరఫారము, కెట్టిలు, కెరసనాయిలు, ప్లేటు, గ్లాసు, గిల్టు, బ్రూచి, గైడు, గేటు,

లాంపు, లైటు, చిమ్నీ, టంబ్లరు, టోపు, టౌను, టోలుగేటు, ట్రంకు, టైపురైటింగు, టైపురైటరుమిషను (Machine), డ్రాయరు, టేబిలు, బీరువా, స్టాండు, డైరి, డెల్టా, నటువైదు, బేరింగు, వి. పి., ఇన్స్యూరు, రిజిస్టరుచేయు, పోస్టు, పోస్టాఫీసు, పోస్టుమ్యాను, బుక్కుపోస్టు, ప్యాకెటు, పార్సెలు, నవల, పటాలము, పటాను, సోల్జరు, బారకాసు, పెప్పరుమెంటు, సోడా, లైమ్‌జూసు, లెమనేడు, ఆరెంజి, పైపు, పార్కు, ప్లాను, పళాస్త్రి, ప్యాను, ప్యానుబుక్కు, సేవింగ్సుబ్యాంకు, కోఆపరేటివ్ సొసయిటీ, బీరు, (beer), బ్రాందీ, విస్కీ, బురుసు (brush), బిస్కోతు, బిగిలు, బాంబు, మ్యూజియము, పార్కు, రూము, రీము, రబ్బరు, రోడ్డు, రూలు, రూలు(కఱ్ఱ), రిజిమెంటు, లిస్టు, లాటరి, లాంతరు, లెటరు, లవండరు, వార్నీసు, సర్కసు, సోపు, సిమెంటు, హోటలు, హార్బరు, ఎస్టేటు, కాంగ్రెసు, కాన్ఫరెన్సు, కంటోన్మెంటు, న్యూసుపేపరు, ప్రొప్రయిటరు, టేపు, డిమ్మీ, డోను(-గాడు), రీజన్, రైటరు, సీకు, సైడు, హెడ్డు.

బుడతకీచుభాష.

ఇంగ్లీషుపదముల తరువాతఁ దెనుఁగునఁ జేరినవానిలో పోర్తుగీసు పదములెక్కువగానున్నవి. పోర్తుగీసులను తెనుఁగువారు బుడతకీచు(ను) లనుచుండిరి. వీ రీదేశమునకుఁ బదునాఱవ శతాబ్దారంభమున వర్తకమునకు వచ్చి, దేశముపై నధికారమును గూడ సంపాదింప యత్నించిరిగాని, 1668 సం॥ రమున మయిస్తఖానుఁడు వీరినోడించి, వారి యధికారమును నాశముచేసెను. బుడతకీనులతోడి సంపర్కమువలన నీ క్రింది పదములు తెనుగుఁన జేరినవి: అమారుత్రాడు (అమార్); అనాస, - అనారస - పండు (పోర్తు. అననస్); అల్పీ (పోర్తు. అల్ఫినెతె); చేదర (పోర్తు. చదెయ్ ర. శ. ర. వై. తెప్ప) తువాలు, తువాల (పోర్తు. తోఅల్హ); కాఫీ (పోర్తు. కాఫె); సగ్గు - (రాయలసీమ; సబ్బు -) బియ్యము (పోర్తు. సగు; బంగాలీ: సగు, సబు); బొత్తాము (పోర్తు. బొతాం); కమీజు (పోర్తు. చమీస); పీపా (పోర్తు. పిప); మఱక = మచ్చ (పోర్తు. మార్చ); అల్మారా (పోర్తు. అల్మారిఒ); (తాళము) చెవి (పోర్తు. చావె; హిందూస్థానీ చాబీ); గరండాలు (పోర్తు. గ్రాదె); శాల్చి (పోర్తు. శాల్దె); ఒలాందులు (పోర్తు. హొల్లన్దెజ్); తపేలా (పోర్తు. తాల్హ); జాలపు (గుండ) = విరేచనములు చేయుమందు (పోర్తు. జలాప); వెసల. చూ. విజయవిలాసము - 2 ఆశ్వా. (పోర్తు. వసిల్హ); బొప్పాయి (పోర్తు. పపైఅ); ఇస్త్రీ (బట్టలు) (పోర్తు. ఎస్తిరారు); గోదాము (పోర్తు. గుదాం); కప్తాను (పోర్తు. కపితాఒ); కోబీ = కేబీజి (పోర్తు. కోవె); పాదిరి (దొర) = మిషనరీ (పోర్తు. పాద్రె); గమేళా = ఒకపాత్ర (పోర్తు. గమెల్ల); బిస్కోతు (పోర్తు. బిస్కోయ్తో); సాంత్రానారింజ (పోర్తు. చింత్ర); మేస్త్రీ (పోర్తు. మెస్త్రె);

బోరిగ = గడ్డిత్రవ్వు చిన్నసాధనము (పోర్తు. బొరొగ); కాకాటువ్వా = ఒకరీతిచిలుక (పోర్తు. కకతూ); కటారి (పోర్తు. కాతాన్); కానా = కాలువ (పోర్తు. కనో); తురుపు (పేకాటలో) (పోర్తు. త్రావిఫ్); (పల్లకీ) బొంగు (పోర్తు. బోమ్) మొదలయినవి.

పరాస భాష.

ఫ్రెంచిభాషనుండి తెనుఁగునకు వచ్చినమాటలును గొలఁదిగనున్నవి: కుశిని, పరంగి, పరాను, ఫిరంగి, ఫిరంగీచెక్క, కవాను = సైనికుల ప్రయాణము; నేఁడు సాధారణ ప్రయాణము.

ఒలాందుల భాష.

డచ్చివారి (ఒలాందుల) నుండి యేపదములు వచ్చినవో తెలియదు. ఒలాందు లనుపదము పోర్తుగీసువారిద్వారా తెనుఁగునఁ జేరియుండును. మెక్సికోదేశమందలి, 'గొయ్యా' పండు స్పానిషుభాషద్వారా తెనుఁగునఁ జేరినది.

ప్రాచీన భారతీయేతరభాషలనుండి వచ్చిన పదములు సంస్కృత ప్రాకృతముల మార్గమునఁ దెనుఁగునఁజేరుటచే వానిని తెనుఁగువారే యెరవు తెచ్చికొనిరని చెప్పవీలులేదు.

(1) ప్రాచీన పెర్షియను: పుథీ, పుథి, పూథి; ప్రాకృతము: పోత్థిఅ; ఇరేనియను (పహ్లావి) పోస్త = తోలు, పొర; ఇది 'పుస్త(క)' అని సంస్కృతీకరింపఁ బడినది; తెనుఁగు: పొత్తము.

ప్రాచీన పెర్షియను: పాఇల్ = కాలిబంటు; ప్రాకృతము: పాఇక్క; ఇరేనియను: ౼ ఈక్; చూ. తెనుఁగు, పాయికరావు పేట.

ప్రాచీన పెర్షియను: ముచీ, మోచీ; ప్రాకృతము: మోచిఅ; పహ్లావి: మోచక్; తెనుఁగు: ముచ్చివాఁడు; ఆధునిక పెర్షియను: మోజో, మూజో; తెనుఁగు: మోజా.

(2) గ్రీకుభాషనుండి: దమ్మిడీ; ప్రాకృతము: దమ్మ, ద్రమ్మ; సంస్కృతీకరణము, ద్రమ్య; గ్రీకు: ద్రక్మే.

తెనుఁగు: సేమియా, సేవియా; హిందూస్థానీ: సివఇయా; గ్రీకు: సెమిద లిస్; ప్రాకృతము: * సిమిద.

(3) ల్యాటిను భాషనుండి: దీనారము (శ్రీనా. వీథి. వైజ. I. 92).

'తుత్తినాగము' చీనాభాషలోనిది; 'తే' యాకు చీనాభాషాపదము. ఇంగ్లీషు ద్వారా తెనుఁగునఁ జేరినది; 'బత్తాయి' బటేవియాదేశపుది. 'జవాజి' ఏదేశమునదో తెలియదు (మను. V. 57).

భారతవర్షీయాధునికార్యభాషల నుండియుఁ గొన్ని పదములు తెనుఁగునఁ జేరినవి. 'అగతా' ఓఢ్రపదము. 'జముఖాణము' (మను. V. 40) దక్షిణీపదము. గ్రాది, నవటాకు, బంగాళీ భాషలోనివి. మహారాష్ట్ర భాషనుండి యనేక పదములు వచ్చినవి. కొన్ని యుదాహరణములు.

అఖతివాసి, ఆరెము, ఆరెకాపులు, ఆరెలిపి, ఆరెలెక్కలు, ఆరెభాష, ఉతాణి, కతాయించు, తాకుదు, తోకోజి, తాణము (దంటుతానెంటుసేయు - వరాహ. V. 6) ధాణుకపాలు, ధాణుధోడ, నివాడా, పటేలు, పింగాణి (చూ. పచ్చలపింగాణి. వరాహ. IV. 156); పిండారి, మెంతము, లకోటా. సాహెూ, సురి, హళోళిగ, హుమా, హుమాయి, పురోణి, ఖాణము (తియ్యఖాణము) ఉ. రా. II. పు. 11) మొదలయినవి.

ద్రావిడభాషా పదములు.

ద్రావిడభాషలలోని పదములు చాలవఱకు ననాదినుండియు సంబంధముగలిగియున్న వే. అవి ప్రత్యేకభాషలుగా విడిపోయిన తరువాత రెండేసి భాషలు కలియు ప్రదేశములందు తప్ప నితర ప్రదేశములలో నంతగా నొకదానిలో నొకటి కలియలేదనియే చెప్పవచ్చును. అరవ కన్నడములనుండి మాత్రముకొలఁదిగ గ్రంథములందును వ్యవహారము నందును గొన్నిపదములు తెనుఁగునఁ జొచ్చినవి.

అరవ పదములకు కొన్ని యుదాహరణములు.

అచ్చారము, అడిమె, అడియఁడు, అమంజి, ఆపము, కంగాణము, కప్పలి, కేవుమారి, కొల్లు, గోణము, అయ్యరు, జియ్యగు, తిరు, పితలాటము, మరకాలు, అళాకు, వెళ్లాయి మొదలయినవి.

గ్రంథములనుండి.

చిఱుతొండ నింటికిన్ (హరవి. I. 15); తిరుచుట్టు మాలె (భీమ. III. 81); తిర్వీధులు (పాండు. IV. 184); తిరు (వారాధనము) (పాండు. II. 24); శ్రీసేనముదలియారి (పాండు. I. 1); తిరునామము (శైజ. 1. 29); శైరులు, మోరు (పాంచా. పరి. IV. పు 87); ముదివిళ్లఁడు, అళఘుసింగరి, యుప్పళి యప్పయాళువారు, భట్టరు, పాటరు, వడఘునంబి యప్పగారు (పాంచా, పరి. I. పు; 9); చూడ్కుడుత నాంచారు, తిరునాళ్లు (శ; ర. తిరునాళ్ల) మను. I, 89. తొండరడిప్పొడి యాళువారు (పాంచా. పరి.) I. పు. 2); పిళ్లగిర్లడియనికి („ „ పు. 4); తిరుమణిపొడలు („ „ పు. 9); బంగారు కాయి పూరంగకాయి (పాంచా. పరి. I);

కన్నడ పదములకుఁ గొన్ని యుదాహరణములు.

అంకఁకాడు, అడసట్టా, అరసు, కెలసము, గండపెండేరము, వళవు, ఒళవు, హుళిక్కి, హెగ్గడి' హెగ్గాళె, హొన్ను, హొంబట్టు, హణిగెలు, కోసము, కోసరము మొదలయినవి.

గ్రంథములనుండి.

ఈ బిడారు మృగీమద శ్రీ. బిడారు (విజయ. I.); బిజమాడు దేవర; హాఫుదప్పా పాత్రరాయా (వై జి. I. 88); కమ్మబాగాలు (ఉ. రా. పు. 268); మొదలయినవి.

ద్రావిడభాషలలోఁ దమిళమునుండి వైష్ణవ సంప్రదాయము గల కవుల గ్రంథము లందనేకపదములు చేరినవి. కొన్ని యుదాహరణములు.

క. అడుగులకు మ్రొక్కు జనముల, నడియేన్ దాసోహమనెడి యార్భటు
తెనగన్. (కృష్ణరా. విజ. పుట. 2)

గీ. తాళునే యలమేల్మంగతాయి (ప్రబం. పుట. 252.)

సీ. తుంబురు నారదాదులకుఁ బల్లకి ముందుకు సాని మేళములోన సంబళంబు
(పార్వతీ.)

అయిదవ ప్రకరణమునకు

అనుబంధము I.

నిఘంటువుల కెక్కక, వాఙ్మయమున వాడఁబడక, నిలిచియున్న తెనుఁగు శబ్దము లెన్నియో గలవు. వానిలో వేర్వేఱు వృత్తులకు సంబంధించిన శబ్దములనైన నొకచోటఁ జేర్చుట కింతవఱకుఁ బ్రయత్నములు జరుగలేదు.

ఈ క్రింద నాంధ్రదేశమునందలి నావికు లుపయోగించుపదముల పట్టిక మచ్చున కివ్వఁబడినది. "మాలీమ్‌శాస్త్రము" (The art of navigation) అనుపుస్తకమును నే నాంధ్రీకరించుటకుఁ గొన్నినెలలు మచిలీపట్టణమున నుండవలసివచ్చినది. అప్పుడు తెనుఁగు నావికులతో సముద్రముపై నావికులతో నోడలలో సబురులు పోవుచు వారు మాట్లాడు మాటలను గుర్తించి, వారివలన నే నాయా పదముల కర్థములను దెలిసికొని యొకపట్టికను వ్రాసితిని. ఆంధ్రపదజాలవిస్తారము నిర్ణయించుట కిట్టిప్రయత్నముల నెన్నిటినో యెందఱో చేయవలసియున్నదని తెలుపుటకును, అట్లు సేకరించుటయందుగల కష్టమును నిరూపించుటకును ఈ పట్టిక ననుబంధముగ నిచటఁ బొందుపఱుచుచున్నాను.

మనవా రోడలను నడపుటయం దనాదిగఁ బ్రసిద్ధి నహించియుండిరి. ప్రాచీనకాలపు టాంధ్రనావికశబ్దము లెవ్వియో తెలిసికొనుట కష్టమే. కాని, మనవారి కితరదేశనావికులతోడి సంబంధము కలుగుచురాఁగా, నా యితరదేశభాషాపదములనుగూడ నుపయోగింపసాగిరి. ఈ పట్టికలోనివి కొన్ని అరబ్బీపదములు; కొన్ని యింగ్లీషుపదములు; కొన్ని పోర్తుగీసు, డచ్చి, ఫ్రెంచి భాషలకు సంబంధించినవి. వీనిని బట్టి యాయా పదములు తెనుఁగువారి వ్యవహారమున నెట్లేయేకాలమునఁ బ్రవేశించినదియుఁ దెలిసికొనవచ్చును.

అ

అంతారించుట - To roll up a sail, to furl - తెరచాపను పైకి చుట్టి అది వ్రేలబడియున్న కఱ్ఱకు త్రాటితో కట్టి యుంచుట. చూ. అర్యా చేయుట, అబేస్ చేయుట.

అకరాబు - రెండు ముఖ్యదిశలకు సరిగా మధ్యనుండు దిక్కు.

అంజాం త్రాళ్లు - Jeers, halliards, downhauls, చాపలను, పరమానులను మీఁదికి లేవనెత్తుటకును, దించుటకును ఉపయోగించు త్రాళ్లు.

అజ్జ - Latitude - నిరక్షరేఖకు మీఁదుగాఁగాని, క్రిందుగాఁగాని, ఎన్ని డిగ్రీలుగా ఉన్నదో ఆ కొలత - చూ. అర్జు.

అజైగోసి - రెండుకొయ్యలు, పరమానులు, తెరచాపలు, ఉండి, ఒక కొయ్యమీఁదమాత్రమే గాపులాపులు గల ఓడ.

అడ్డముగావచ్చు - Athwart hawse - ఒక ఓడ ప్రమాదమువలన మరియొక ఓడ అనిమికి ముందుగా వచ్చి ఉన్నప్పటిస్థితి.

అడ్డుగా - athwart; across; "We discovered a fleet steer - ing athwart us." ఒక నావ మార్గమునకు అడ్డుగా దూరములో పోవుట.

అత్తువాలు - palm - కేన్వాసుగుడ్డ కుట్టినప్పుడు ఉపయోగించు ఒక ఉపకరణము.

అందవుచేయుట - Bonnet; చిన్నగాలులలో చిన్నఓడల తెరచాపల అడుగుభాగమునకు కలిపికుట్టు చిన్నగుడ్డ; అట్టిగుడ్డను కలిపికుట్టుట.

అదరగట్టుట - lying to; to heave to; ఎదురుగాలులు వేయుచున్నప్పుడు తెరచాపలను ఒకదానికెదురుగా మరియొకదాని నమర్చి, సాధ్యమయినంతమట్టుకు ఓడ కదలకుండ ఒకేచగ్గర ఉండునట్లు చేయుట.

అదరడము - Shivering - గాలిలో తెరచాప ఇటునటు కొట్టుకొనుట.

అనిమి - The fore part of a ship; నావకు ముందుభాగము.

అనిమి అమరాలుతెగుట - Run; నావవెనుకప్రక్క అనగా అమరమునొద్ద ప్రక్కలురెండును మిక్కిలి సన్నమగుట.

అనిమితట్టు - Poop - అనిమికి దగ్గఱగా నున్నతట్టు ((deck) భాగము. చూ. అమరముతట్టు.

అబేసుచేయుట - 1. To sheet home - చాపనుపఱచి క్రిందికఱ్ఱకు సాధ్యమయినంతదగ్గఱగా అంటి ఉండునట్లు లాగిఉంచుట. 2. To hoist -

2. ఎత్తినకెరటము - "ఓడ రెండు ఓట్లమీఁదను సరాసరిగా నిలిచి, పోతున్నది." "అది రెండుఓట్లమధ్య లోతులోనికి దిగినది."

ఓడఫార్లుట - To moor ; రెండు లంగరులువేసి అమారులు బిగించి ఉండగా, ఓడ ఇట్టటు తూగుచు నీటిమీఁద నిలిచి ఉండుట.

కచ్చం అకరాబు - South-west by the Mariner's Compass - నైఋతిదిశ. చూ. నముకా.

కచ్చం అకరాబు జమ్నాకొవ్నాకు - South-west by west-కచ్చం అకరాబుకు అనఁగా నైఋతిదిశకు ఎడమవైపు 360 డిగ్రీలలో 32-వ వంతు డిగ్రీలు చూపు దిశ. చూ. నముకా.

కచ్చం అకరాబు డావుకొవ్నాకు - South west by south - కచ్చం అకరాబుకు అనఁగా నైఋతిదిశకు కుడివైపు 360 డిగ్రీలలో 32-వ వంతు డిగ్రీలు చూపు దిశ. చూ. నముకా.

కప్పలతాళ్లు - Tackle - కప్పిలలోనుండి దూర్చియుంచిన త్రాళ్ల సమూహము.

కమాను - Quadrant or sextant - క్వాడ్రాంటుకును సెక్స్టాంటుకును సామాన్యవాచకము.

కలిమికొయ్య - The third in order of the masts in a four-masted ship beginning from the stern mast-నాలుగుకొయ్యల ఓడలో అమరము దగ్గరనుండు కొయ్యనుండి లెక్కపెట్టగా, మూఁడవ కొయ్య.

కలిమి పరమాను - Bumkin కలిమికొయ్యతో సంబంధించిన పరమాను, అనగా తెరచాపలుకట్టుటకు ఉపయోగించు అడ్డుమాలము. చూ. సముద్దరిబోము.

* కళాసులు - ఓడమీఁద పనిచేయు కూలీలు.

కాకస్ - The direction on the Compass showing 1/64th part of 360 degrees. కంపస్సులేక నముకామీఁద 360 డిగ్రీలలో 1/64 భాగమును చూపుదిక్కు.

కాకాకస్-The direction on the Compass showing 1/128 th part of 360 degrees. నముకామీఁద 360 డిగ్రీలలో 1/128 డో భాగమును చూపుదిక్కు.

- The hole over which the rudder stands. చుక్కాణి ఉండుబిల్లము.

కాను - The passage by which water on the deck flows out into the sea. తట్టుమీాదచేరిన నీరు మరల పైకిపోవుట కేర్పరచినదారి.

కామ్‌చోడో - Avast ! ఏదైన జరుగుచున్న పని ఆపుచేయవలసినదని చేయు ఆ॥

కామిరీ - Cuddy, Birth, cabin. మాలీము, సరంగులు, పరుండుగది. ఇది అమరము దగ్గర ఉండును. చూ. అల్కాన్, ఛత్రి. రూ. కేమిరీ.

కాలువ - Narrows. రెండుగట్టులమధ్య నుండుదారి.

కిటికీరెక్కలు - Dead lights. తుపానువచ్చునని తెలిసినప్పుడు కేమిరీ గది కిటికీలను గట్టిగా మూసివేయు దళసరి బల్లలు.

కిఫలయి - West by the Mariner' s Compass. పడమర. చూ. సమకా.

కిఫలయి - జమ్నా - కొచ్చాకు - West by south - తూర్పుదిక్కుకు ఎడమవైపు 360 డిగ్రీలలో 32-వ వంతు డిగ్రీలను తెలియజేయు దిక్కు. చూ. సమకా.

కిఫలయి-జమ్నా-తీరు - West - South - West. కిఫలయికిని, కచ్చం అకరాబుకును సరిగా మధ్యనుండుదిక్కు. అనగా పడమరకును నైఋతికిని సరిగా మధ్యనున్నదిక్కు. చూ. సమకా.

కిఫలయి-డావు-కొచ్చాకు - West by North. పడమరకు కుడివైపు 360 డిగ్రీలలో 1/32 వంతు డిగ్రీలను చూపుదిక్కు. చూ. సమకా.

కిఫలయి-డావు-తీరు-West-North-West. ఉత్తరమునకును వాయవ్యమునకును సరిగా మధ్యనుండు దిక్కు. చూ. సమకా.

కుతిలీ - The doorway leading into the inside of the ship companion; ఓడ లోపలిభాగములోనికి అనఁగా తండాలోనికి పోవు ద్వారము. కుతిలీపైని పాలకాయలుండును. పాలకాయలమీాద తరపాలు పఱచుదురు.

కేట్లు - Catheads; ఓడ అనిమి అమరముల యొద్దనున్న రెండు బలమైన దూలములు. లంగరును పైకి ఎత్తివేసి ఈ దూలములకు కట్టివేయుదురు.

కేటుకులాగడము - To fish the anchor. లంగరును అనిమి అమరాలకు మీాదుగా లాగివేసిన తరువాత లంగరు పన్నులను తట్టుకు మీాదుగా ఉండునట్టు చేయుట.

కేటుతండేలు - One of the boat swain - రింగినీ, లంగరు, మొదలైనవాటి పూచీగల నావఅధికారి. చూ. పెద్దతండేలు, చిన్నతండేలు, సాధారణముగా ఓడలో ముగ్గురు తండేల్లుందురు.

కేమిరీ - Cabin. గూ. కామిరీ.

కోచ్చాకులు - 1/32 Part of the Mariner's Compass-కంపస్సులోని 360 డిగ్రీలలోను 32-వ వంతు.

కొండగాలి అకరాబు - South-east ఆగ్నేయదిశ. చూ. సమకా.

కొండగాలి అకరాబు-జమ్నా-కోచ్చాకు - South-East by East - కొండగాలి అకరాబుకు అనగా ఆగ్నేయదిశకు ఎడమవైపు 360 డిగ్రీలలో 32-వ వంతు డిగ్రీలు గలదిక్కు. చూ. సమకా.

కొండగాలి అకరాబు-డావు-కోచ్చాకు - South -East by South - ఆగ్నేయదిశకు కుడివైపు 360 డిగ్రీలలో 32-వ వంతు డిగ్రీలు చూపుదిశ. చూ. సమకా.

కోడి - Leach - కోడులు; Leaches - తెరచాప అంచులు.

కోడి - A standard or flag; కోడికాయు To hoist a flag; కోడీ స్తంభము; a flag staff; కోడిమె = a ship or boat.

కొత్తకొయ్య - Jury mast - విరిగిపోయిన ఒకకొయ్యకు బదులుగా తాత్కాలికముగా ఉపయోగించుటకు ఎత్తిన కొయ్య.

కొయ్యసెల - Aloft - కొయ్యకు మిట్టమీఁది భాగము.

కోడేకొయ్య - Beacon - పల్లపు నీటి జాగాలోను, ఇసుక దిబ్బ మీఁదను, చిన్నగుట్టలమీఁదను, నావలకు అపాయము తెలిపే ఒక కొయ్య లేక స్తంభము. చూ. సైను.

కోతాంబొత్తలు - Limbers or Limber holes - తట్టు మీఁది నీరు పైకిపోవు బొక్కలు (కన్నములు).

క్వాడ్రాంటు - Quadrant - సూర్యుని స్థానమును కనుగొనుట కుప యోగించు ఉపకరణము. చూ. కమాను. రూ. క్వార్టరు.

క్వార్టరు - Quadrant - చూ. క్వాడ్రాంటు.

గందరాపెట్టకు .. Steady ! - గాలి తిన్నగా వీచుచున్నప్పుడు ఓడ ఒక ముజరామీఁద వెళ్లుచుండగా "అదే ముజరామీఁద వెళ్లు, ఆ ముజరా తప్పించకు" అని చుక్కానిదారుని ఆజ్ఞాపించుట.

గందరావెళ్లకు - Nothing off ! గాలి వీచుచున్న మార్గమునుండి ఓడను తప్పించవలదని చుక్కానిదారునికి ఆజ్ఞ.

గావుటావులు - చిన్నచాపలు.

గాయి - North - ఉత్తరదిక్కు. చూ. సమతా.

గాయి-జమ్నా-కొచ్చాకు - North by West. గాయికి అనగా ఉత్తర దిక్కుకు ఎడమవైపు 360 డిగ్రీలలో 1/32 వంతు డిగ్రీలుగా ఉన్న దిక్కు. చూ. సమతా.

గాయి-జమ్నా-తీరు - North-North-West-ఉత్తరమునకును వాయవ్యమునకును సరిగా మధ్యనున్న దిక్కు. చూ. సమతా.

గాయి-డావు-కొచ్చాకు - Noth-by-East - ఉత్తరమునకు కుడివైపు 360 డిగ్రీలలో 1/32 వంతు డిగ్రీలుగా ఉన్నదిక్కు. చూ. సమతా.

గాయి - డావు - తీరు - North-North-East - ఉత్తరమునకును ఈశాన్యమునకును సరిగా మధ్యనున్న దిక్కు. చూ. సమతా.

గాయితాళ్లు - Guy - బరువైన వస్తువు దేనినైన నెత్తునప్పుడుగాని, దించునప్పుడుగాని ఇటునటు కదలకుండ పట్టి ఉంచు త్రాళ్లు.

గుడుగుడా-Hawseholes - అమారుతాళ్లు దూర్చుటకు ఓడకు రెండు ప్రక్కల నేర్పఱిచిన కన్నము. చూ. వట్రపుకాను, వట్రకాను.

గుబ్బాలు - Robands or ropebands - ఇవి జటలవలె అల్లిన పొట్టి తాళ్లు. వీని కొనలకు సూదులకు కన్నమువలె బెజ్జము లుండును. వీనితో చిన్న చదరపు చాపలను వాని వాని కఱ్ఱలకు కట్టుదురు.

గుమారు - Raft port - తండాలో పెట్టుటకు వీలు లేని పొడుగుపాటి దూలములను అమరమునొద్ద పెద్ద బెజ్జము చేసి దానిలో నమర్చి ఉంచుదురు. ఇందువలన ఆ దూలములలో చాలభాగము ఓడకు పైఁగా పోయియుండును. అట్టి బెజ్జమునకు 'గుమారు' అని పేరు.

గోనునరా ! - "ఓడ తిరుగబడి పోతున్నది; గోనునరా ! గోనున వస్తే ఓడ నిలుస్తుంది." గాలి ఓడకు ఒక ప్రక్కమీఁదనే గట్టిగా వీచుచున్నప్పుడు ఓడ ఒరిగి పోవును. అప్పుడు ఓడను మరి ఒక ప్రక్కకు త్రిప్పిన అది నిలుచును.

గోన్ బోడుదో! - About ship ! To luff - అనిమిని గాలి దారిలోనికి త్రిప్పుట. అట్లు త్రిప్పుచు ఓడలో వారు అను మాట.

గోన్‌వెళ్లుట - Ieeway - గాలి తెరచాపలను నింపగా గాలిదారిగా ఓడనడచుట - చూ. డమాన్ వెళ్లుట.

చడాలు ఊడినకొన - Fag end - అతి తగుచుగా వాడుక అగుట చేత త్రాటికొన పురి విడిపోవును. అట్టికొన చడాలు ఊడినకొన. ఆ కొనకు సైన్వను దారము వేసి కట్టుదురు. అట్లు కట్టుటకు చడాలు కట్టడమని పేరు.

చడాలు కట్టుట - పురి విడిపోయిన త్రాడుకొనలు పైప్వనుతో కట్టుట.

చాటలు - Flukes - లంగరులో వాడికొనలు (పన్నులు) మొద్దు అయిపోకుండ వానికి తగిలించిన గిన్నెలు.

చారుకట్లు - Fid 1. క్రింది కొయ్యమీఁద పెలకొయ్య (మీఁదికొయ్య) ఎత్తినప్పుడు ఆమీఁదికొయ్య బరువును ఆపుటకు ఏర్పరచిన కట్టె. ఇది ఒకప్పుడు ఇనుముతో కూడ చేయుదురు. దీని కొనకొనను భుజమువలె ఉండును.

2. కఱ్ఱమేకు - గట్టి కఱ్ఱముక్కను గుండుసూదిలాగు చేసి త్రాళ్లకొనల పురి విప్పుదురు. చూ. పావిడోలు.

చిక్కుతీయుట - To overhaul - చిక్కుపడిన త్రాళ్లను సరి చేయడము.

చిన్న తండేలు - One of the boat-swain - పెద్దతండేలు తరువాత అధికారి. చూ. పెద్దతండేలు, కేటు తండేలు.

చిలికీ - Rudder wheel - చిలికీ అనునది చుక్కానిని త్రిప్పు యంత్రము. చుక్కాని యొద్దనున్న భాగమున కంతటికిని చిలికీ అనియే అందురు.

చీడీ - Gangway - తండాలోను, తట్టు మీఁద కూడ మనుష్యులు వెళ్లుటకును వచ్చుటకును ఉండునట్టి మార్గము.

చుక్కబల్ల - పూర్వకాలమున క్వాడ్రాంటు, సెక్స్టాంటు. మొదలయిన ఉపకరణములు లేనప్పుడు వానికి బదులుగా ఒక బల్లముక్కను ఉపయోగించుచుండిరి. ఈ బల్లమీఁద కొన్ని గీతలుగీసి, ఒకొక్క గీతకు ఒకొక్క స్థలముయొక్క పేరుపెట్టి, బల్లకు అడుగున ఒకదారముకట్టి, దారమును ఆయా గీతలమీఁదికి త్రిప్పుచు అర్జును (లాటిట్యూడు) కనుగొనుచుండిరి. అట్టి బల్లకు చుక్కబల్ల అనిపేరు. ఇప్పటికిని చుక్కబల్లను అక్కడక్కడ ఉపయోగించుచున్నారు.

చుక్కాని - Rudder - ఓడను ఇటునటు త్రిప్పు యంత్రము.

చుట్ట - Life-buoy - ఎవఁడైన నీటిలో పడినప్పుడు ఈ చుట్టను నీటిలోనికి విసరుదురు. సాధారణముగా జీలుగుతోఁగాని కఱ్ఱతోఁగాని చేయుదురు. దీనిమధ్యగా ఒకపొడుగుపాటి కట్టె అమర్చఁబడి ఉండును. ఈ కట్టెకు క్రింది కొనను సీసము బరువు కట్టుదురు. మీఁదికొనకు ఒక బావుటాయును చిన్నగంటయును కట్టుదురు. పగటివేళ బావుటాచూచియు, రాత్రివేళ గంటచప్పుడు వినియు ఓడలోనివారు నీటిలోనివాఁడు ఉన్నస్థలమును పోల్చుకొందురు. ఈ చుట్టమీఁద వాడు కూర్చున్నను మునిగిపోకుండ ఉండునట్టు తేలికగానే దీనిని కట్టుదురు.

చెయినుబోల్తాపడుట - Elbow in the hawse - అమారు తనమీఁద తాను తిరుగఁబడి మెలతలు పడుట.

ఛత్రీ - Awning, cuddy - మిక్కిలి ఎండగానున్నప్పుడు మనుష్యులకు ఎండ తగులకుండ, తట్టు ఎండచేత చెడిపోకుండ గొడుగువలె ఎత్తిన గుడ్డ.

జమ్నా = ఎడమప్రక్క - ఉదా. జమ్నా-బోడిద = ఓడకు ఎడమ ప్రక్క; గాయి-జమ్నా-తీరు = గాయికి ఎడమప్రక్కనున్న తీరు.

జమ్నా-బోడిద - Larboard - ఓడయొక్క ఎడమప్రక్క - ముఖము అనిమివైపు త్రిప్పియుండగా ఎడమవైపు ఉన్నప్రక్క - చూ. డావు - బోడిద.

జాటుకర్ర - Swab - చెడిపోయిన త్రాళ్లనన్నిటిని కుచ్చుగా కట్టి, తట్టు, కేమిరీలను బాగుచేయుటకు ఉపయోగించు చీపురు.

జీబీ - Jib - అనిమివద్దనున్న జీబీ - బోముకు తగిలించినట్టియు, ఓడలో అన్నిటికంటె ముందుగా ఉన్నటువంటియు పెద్ద తెరచాప. ఇట్టివి మూఁడునాలుగు ఉండును.

జీబీబోము - Jibboom - అనిమి వద్దనుంచి పైకి వ్యాపించియున్న ఒక కఱ్ఱ.

జేరు - Lee - గాలి ఏవైపు వీచుచున్నదో ఆ దిక్కు - చూ. మే (బోడిద). The ship is a - lee = నావ జేరు బోడిదగా నడుస్తున్నది. చూ. జేరా.

జేరా - Lee - చూ. జేరు.

జేరుదరి - Leeshore - గాలి ఏ వైపు వీచుచున్నదో ఆదరి.

జేరుబోడిద - Leeside of a ship - గాలి యేవైపుగా నావమీఁద పడుచున్నదో ఆ బోడిద లేక ప్రక్క.

టప్పా - Distance found out by the log - టప్పా - రాట్నమును బట్టి ఓడ నడచినదూరము - ఈ దూరములను లాగ్ పుస్తకములో ఎక్కించుదురు.

టప్పా - రాట్నము - Log - నావ యెంతవడిగా పోవుచున్నదో, అందు మూలముగా ఎంతదూరము నడచినదో తెలిసికొనుట కుపయోగించు ఉపకరణము. ఇది క్వాడ్రాంటు రూపముకలిగిన ఒక బల్లముక్క. దీని గుండ్రని అంచుకు సీసము అమర్చిఉంతురు. అందువలన అది నీటిలో ఇటు

నటు కదలిపోక నిలువుగా ఉండును. దీనికి సుమారు 120 పాదములు పొడవు గల దారము కట్టబడి ఉండును. దీనికే లాగ్ దార మందురు. ఈ దారముమీఁద 'నాట్లు' అనే భాగములు గుర్తింపఁబడి ఉండును. ఈ దారము ఒక చక్రము నకు చుట్టిఉంచి, ఉపయోగించవలసి వచ్చినప్పుడు ఆ చక్రము మీఁదనుండి సులువుగా జారవిడుతురు.

టోకు - Cap - బలమైనట్టియు, దళసరియైనట్టియు ఒకబల్ల. దీనిలో రెండుబెజ్జము లుండును. అందులో ఒకటి చదరముగాను, రెండవది గుండ్రముగాను ఉండును. దీనిలో రెండు కొయ్యలను కలిపి ఉంచుటకు వీలవును.

డమానులు - Laniards - చాపల క్రింది కొనలను బిగువుగా లాగి ఉంచు డమానుతాళ్లు. = a sail. డమాను మాసము = The sailing season.

డమాన్ వెళ్లుట - To make lee-way - చాప లెటువైపు గాలితో నిండిఉన్నదో ఆ వైపు నావ నడచుట - చూ. గోస్ వెళ్లుట.

డావు - The right side - కుడిప్రక్క, - "డావు బోడిద" = ఓడకు కుడిప్రక్క, - "గాయి డావుతీరు" = గాయికి కుడివైపు ఉన్నతీరు.

డావు బోడిద - Starboard - అనిమివైపు మొగము త్రిప్పిఉంచఁగా కుడివైపుఉన్న ఓడప్రక్క.

తక్కువ పదును - Neap-tide - సముద్రము తక్కువగా పొంగిఉండడము. చంద్రుడు రెండు, మూడు పావులలో ఉన్నప్పుడు నీటికి కలుగు పదును లేక పొంగు. చూ. హెచ్చుపదును = Spring tide.

తట్టు - Deck of a ship - నావయొక్క పైభాగము. తట్టువడు = To go aground.

తండా - Aboard or inboard, Hold - ఓడలోపలి ప్రదేశము తండుకోల = An oar = తెడ్డు.

తండేలు - Boatswain - నావమీఁద రింగిసీ, చుక్కాణి, లంగరు, మొదలగు వానిమీఁద అధికారి. అట్టివారు సాధారణముగా ముగ్గు రుందురు. పెద్ద తండేలు, చిన్న తండేలు, కేటు తండేలు అని వారిపేళ్లు.

తయార్! - Ready about! - ఓడ కళాసులందరును ఏదైనా ఒక పనిచేయుటకు సిద్ధముగా ఉండుమని ఆజ్ఞ. చూ. తయార్ జాగా !

తయార్ - We are ready - తండేలు 'తయార్!' అని ఆజ్ఞ యిచ్చినప్పుడు కళాసులు 'తయార్' అందురు. అనఁగా సిద్ధముగా ఉన్నామన్నమాట,

తయార్ జాగా! - **Same as** తయార్! **Ready about!**

తరపాలు - **Tarpawlins** - వెడల్పైన కేన్వాసు గుడ్డలు. వీటికి బాగుగా తారు పూయుదురు-వీనిని కుతిలీమీఁది పాలకాయలమీఁద పఱతురు. అందువలన వర్షము వచ్చినను మరి యేలాగో నీరు హెచ్చుగా నున్నప్పుడది తండాలోనికి వెళ్లకుండ నిలుచును.

తరము - **List** - ప్రక్కకు ఒరగుట - "ఓడ జేరుకు తరముగా ఉన్నది" = జేరుబోడిద వైపు ఒరగిఉన్నది.

తలారికొట్టు - **Cockpit** - జబ్బుగా ఉన్నవారు పడుకొనుటకు ఓడలో ఉండుగది - యుద్ధములో గాయములు తగిలినవానిని పూర్వ మీగదిలో ఉంచుచుండిరి.

తాకి తేలుట - **Afloat** - ఓడ నేలకుతాకి ఉన్నప్పుడు నీరు హెచ్చయి తేలుట.

తాడు ఒత్తులుఅగుట - **Loose** - తాడు వదులగుట.

తాడు బారుచేయుట - **To belay** - తాడు ఒత్తాలుగా నుండిన బిగువుగా లాగుట.

తాడు చెరిసగము చేయుట - **Bight** - రెండు కొనలనుకలిపి తాడు దళముగా ఉన్నట్లు చేయుట.

తాడు ఫ్రెరా వేనుక పోవుట - **Kink** - అమారుగాని, మరి యేతాడు గాని మలతలు పడుట.

తిరగతి ఓడ - **Brig** - రెండు కొయ్యలుకలిగి ఆరెండింటికిని చాపలు, పరమానులు ఉన్నఓడ.

తిరగబడుట - **Capsize** - ఓడ ప్రక్కకు పడిపోవుట.

తిరగతి కొయ్య - అమరము దగ్గఱనున్న కొయ్య.

తీరు - **Crane** - బరువైన వస్తువులను మీఁదికి ఎత్తుయంత్రము.

తీరులు - అకరాబులకును, తూర్పు, పడమర, ఉత్తరము, దక్షిణముల కును సరిగా మధ్యనుండు దిక్కులు. చూ. సమకా.

తీరుకర్రలు - **Chestrees** - ఓడప్రక్కలను అమర్చఁబడిన కట్టెలు. ముఖ్యమైన త్రాళ్లన్నియు ఈ కట్టెలలోని బెజ్జముద్వారా పోవును.

తూర్పు అకరాబు - **North-east** తూర్పునకును ఉత్తరమునకును సరిగా మధ్యనున్న దిక్కు. చూ. సమకా.

తూర్పు అకరాబు - జమ్నా - కొచ్చాకు - North - east by North- తూర్పు అకరాబుకు ఎడమవైపు 360 డిగ్రీలలో 1/32 వంతు డిగ్రీలుగా ఉండు దిక్కు. చూ. సమకా.

తూర్పు అకరాబు - డావు - కొచ్చాకు - North - east by East తూర్పు అకరాబుకు కుడివైపు 360 డిగ్రీలలో 1/32 వంతు డిగ్రీలుగా ఉండు దిక్కు. చూ. సమకా.

*తూలు - 1. Longitude- గ్రినిచ్ నుండి తూర్పుగానో పడమరగానో ఎన్ని డిగ్రీలు ఉన్నదియు తెలుపు కొలత.

2. Departure - ఓడ ఒక స్థలమునుండి తూర్పుగానో పడమరగానో ఎంతదూరము పోయినదియు తెలుపు కొలత.

తెప్ప - Raft - కొన్ని బల్లలను కలిపినట్టి, నదులలో దగ్గరదగ్గర దూరములకు పోవుటకు ఉపయోగించు బల్లకట్టు.

తేలిపోవుట - Adrift - ఓడను ఒక స్థలములో ఉంచుటకు లంగరుకు బలము చాలకపోయిన ఆ ఓడ నీటిచేత నడచిపోవుట - చూ. లంగరు ఊడ్చుకపోవుట.

తొందర - Heave of the sea - హెచ్చుపదునుగా నున్నప్పుడు ఓడ మిక్కిలి వడిగా పోవుట.

తొగాలి - Scraper - చూ. ఇసుకరావు.

దండి = Stock beam or shank of an anchor - లంగరుయొక్క ఇనుపకొయ్య - రూ. దండీ.

దండీ - రూ. దండి.

దబరా - Capstern - త్రాళ్లు మొదలైనవి బరువుగా ఉండి వానిని ఎత్తుటకు మనుష్యులకు సాధ్యముకానప్పుడు ఉపయోగపడు యంత్రము. లంగరునుకూడ ఈ యంత్రముతోనే ఎత్తుదురు - చూ. మిసింబరు.

దబరాత్రిప్పు - To heave - లంగరునుగాని మరి దేనినిగాని దబరాతో మీదికి ఎత్తుట - "దబరా అబేస్ చెయ్యి."

దరచాప - Clue of a sail - చదరపు చాపల క్రింది కొనలు.

దరి - Beach - సముద్రమునంటి ఉన్న నేల.

దరిచూచుట - To make the land - కొయ్య సెలమీదికి వెళ్లి నేల సమీపముగా ఉన్నదియు లేనిదియు చూచుట.

దూద్‌పాలు - బొంబాయిలోని ఒక గొట్టము. బొంబాలోని నీటిని దూద్‌పాలు లాగుకొనఁగా లాడ్‌పాలు పైకి పంపించివేయును.

దూరము - Aloof.

దోనె - కోనచాపగల ఒంటికొయ్య ఓడ. చూ. పడవ.

నత్తరపాడా - Grapnell, kedge - చిన్నలంగరు - దీనికి దండీ ఉండదు. నాలుగైదు పండ్లుమాత్రము ఉండును. చిన్న పడవలను కలిపి ఉంచుటకు దీనిని వాడుదురు. రూ. నత్తరపాడా. **(A kedge has a stock, but not a grapnell)**

నాలుగుకొయ్యల మనవరి - A four-masted man-of-war - నాలుగు కొయ్యలును అన్నిటికిని చాపలు, పరమానులు గల మనవరి.

నిశానికొయ్య - నాలుగుకొయ్యల ఓడలో అనిమి దగ్గర ఉన్నకొయ్య.

నేజాపటాలు - Chain plates - ఓడ ప్రక్కలకు అమర్చబడిఉన్న ఇనుపరేకులు - వీనికి ముత్తాములు తగిలించఁబడి ఉండును.

నేరము - Ballast, kentledge - ఓడ మిక్కిలి తేలిపోయిన, తిరుగఁబడిపోవును. అందుచేత అది కొంతవఱకు నీటిలో దిగి ఉండవలెను. తండాలో సరుకు వేసినచో అట్లు దిగి ఉండును. కావలసినంత సరుకు లేనప్పుడు రాళ్లు, మన్ను, ఇనుపదుక్కలు మొదలయిన బరువును తండా అడుగున పడవేయుదురు. అట్టిదానికి నేంము అని పేరు.

పక్కి - Slip - సత్తారుగా అనగా వాలుగా ఉన్న నేల.

పడవ - కోనచాపగల ఒంటికొయ్య ఓడ - చూ. దోనె.

పచ్చర్లు దిగఁగొట్టుట - Jamming - ఒక వస్తువును మరి రెండు వస్తువుల మధ్యనుపెట్టి కదలకుండ బిగించుట.

పడకచెక్కలు - Dunnage - తండా అడుగున కన్నములుండిన నీరు, వచ్చి సామాను తడిసిపోకుండ వేసిన కఱ్ఱచెక్కలు.

పన్ను - Fluke - లంగరుయొక్క వాడికొన.

పరాన్‌జీబీ - జీబీలలో ఒకభేదము - చూ. నవాబుజీబీ, సైతాన్‌జీబీ, బోముజీబీ.

పరమాను - Yard - కొయ్యలకు అడ్డుగా ఎత్తినకఱ్ఱ - దీనిమీఁద చాపలు పఱచుదురు.

పలాను ఎత్తుట - పాతత్రాళ్లు పురివిప్పివేసి ఒక దగ్గర పడవేయుట.

పల్లమునకు వెళ్లుట - To observe the offing - సముద్రముమీఁద నీరు ఆకాశము కలిసియున్న స్థలమును చూచుట.

పాతఓడ - Hulk-నబురుకు మరి పనికిరాక ఒకమూల పడివేసిన ఓడ.

పాతబడుట - Broken backed - ప్రాఁతదయిగాని, ప్రమాదము వల్లగాని అల్లలాడుచు అనిమి అమరాలు క్రుంగిపోవుట.

పాలకాయలు - Hatches - కుతిలీమీఁద ఉన్న తలుపులు.

పాలకాయ బద్దెలు - Batten - పొడుగుపాటి సన్నని కఱ్ఱబద్ద. వీనిని పాలకాయలమీఁద తాపుదురు.

పాలకాయలకు బద్దెలువేయుట - To batten down the hatches - పాలకాయలమీఁద బద్దెలువేసి బిగించుట.

పావుడాయలు - Marling spike - త్రాళ్ల పురివిప్పుటకు ఇనుముతో గాని కఱ్ఱతోగాని చేసిన గుండుసూది.

పావిడోలు - Fid - చూ. చారుకట్లు.

పిలోతులు - Rullocks, bitts - తెడ్లు వేయుచున్నప్పుడు వానిని ఉంచుటకు ఓడప్రక్కలను ఉండు కన్నములు - చిన్న పిలోతులకు 'ముక్కులు' అని పేరు - చూ. ముక్కులు.

పురాలుకట్టుట, - చుట్టుట, - వేయుట, - Keekling, rounding, serving - త్రాటికిరాపిడి హెచ్చుగా తగులకుండ దానిచుట్టును పైన్వను చుట్టుట.

పూటుతక్కువ ఓడ - Crank - బరువుచాలక నీటిమీఁద ఎక్కువగా తేలిఉన్న ఓడ.

పెద్దకొయ్య - నాలుగుకొయ్యల ఓడలో అమరమునుండి రెండవ కొయ్య - Mainmast.

పెద్ద తండేలు - Chief Commander in a ship - నావమీఁది అందఱిమీఁదను అధికారి.

పేటీలాను - Gasket - చాప ఎత్తినతరువాత కదలకుండ దాని చుట్టును వేసినత్రాడు.

పేటీవేయుట - To furl - చాప ఎత్తి పేటీలాను కట్టుట.

పొడుపు - Fore-and-aft-అనిమి అమరాలప్రక్కగా ఉన్న ఓడకొలత.

పొంతా(లు) - Bend - లంగరుకుగాని, మరిఒక త్రాడుకుగాని కట్టి ఉన్న త్రాడుకొన.

పొంతాలు ముడితీయుట - To bend - పొంతాలువద్దనున్న ముడిని విప్పుట.

పొన్నా - Fore-castle - అనిమివద్ద తట్టుకువైగా ఏర్పరచిన మరి ఒక ఎత్తుతట్టు - ఇచ్చట ఒకగది (birth) ఉండును. దీనిలో కళాసులు నిద్ర పోదురు.

పొర్లుట - To labour - సముద్రము అల్లకల్లోలముగా నున్నప్పుడు ఓడ ఇటునటు, పడుచు కొయ్యలకును, క్రిందిభాగమునకును కూడ అపాయము కలిగు స్థితిలో ఉండుట. చూ. రోలుమోపు అగుట.

పోటు - Flow tide. సముద్రముపొంగి హెచ్చుపదునుగా ఉన్నస్థితి. చూ. హెచ్చు పదును.

ఫిరంగికంతలు - 1. Gratings - తండులోని క్రిందిగదులకు గాలి, వెలుతురువెళ్లుటకు పాలకాయలయొద్ద చిక్కుచాపలవలె ఉన్న కన్నములు - 2. Loop-holes - యుద్ధనావలలో ఫిరంగులు ఉంచుటకు పనికివచ్చు కన్నములు.

ఫిరాయించుట - About - ఓడ ఒకప్రక్కనుండి మఱియొకప్రక్కకు త్రిప్పుట.

బడికొయ్యలు - Bare poles - చూ. ఉత్తకొయ్యలు.

బత్తాయిలు - Lumpers - హార్బరులో ఓడ యున్నప్పుడు సరుకు దింపుటకును లోపలవేయుటకును ఏర్పరచిన కూలీలు.

బత్తికొయ్య - Lighthouse. దీపస్తంభము. దీనిలోని దీపమువలన రాత్రివేళ ఓడ ఏ స్థలములో ఉన్నదియు తెలియును.

బద్దలగుట - Bilge - ఓడపలకలు విడిపోవుట.

బరాసులు - Braces - తెరచాపలను గాలివైపు త్రిప్పుటకు ఉపయోగించు త్రాళ్లు.

బరాసులాగు - To brace to - గాలివైపులేని చాపలను వదలి, గాలికెదురుగా ఉన్నవానిని లాగిఉంచుట.

బాయర్ పరమాను - ఒకవిధమైన పెద్దపరమాను. చూ. పరమాను.

బార - Fathom - ఆరు అడుగుల కొలత.

బారుచేయుట - To belay - వదులుగా ఉన్నదానిని బిగువుగా ఉండునట్టు లాగుట.

బావు - Tiller - చుక్కాణిని త్రిప్పుటకు ఉపయోగించు కఱ్ఱ.

బావుటా - Ensign - జెండా. ఇట్టి బావుటాలు అనేకము లుండును. దూరముగా ఉన్న ఓడలకు రంగులబావుటాలతో సంజ్ఞలు చేయుదురు. ఇదిగాక అన్ని ఓడలకునుఅది యే దేశపుదో తెలియఁజేయు బావుటా ఉండును.

బిగిలు ఊదుట - Call on the bugle - బూరా ఊదుట.

బుడిదీబొక్కలు - Souppers - ఓడతట్టుమీఁదచేరిన నీరు మరల సముద్రములోనికి పోవుటకు ఏర్పఱచిన బొక్కలు - వీనికి సీసపురేకు అమర్చుదురు.

బుడిదీవేయుట - To sound - సీసపుముక్కను నీటిలో వదలి లోతు కనుగొనుట.

బురమాబొత్తా - Apron - ఫిరంగిగంతలద్వారా నీరు తట్టుమీఁదికి రాకుండవేసిన సీసపుముక్క.

బూరా - Bugle - బిగిలు.

బెజ్జము - Leak - కన్నము.

బెజ్జము కోయడము - Scuttling - ఓడను ముంచివేయుటకుఁగాని ఇసుకలో దిగఁబడినప్పుడు దానిలోని సరుకు వేగముగా దింపుటకుఁగాని తండా అడుగునను, ఓడప్రక్కలను, పెద్దకన్నములు చేయుట.

బైసాపడుట - Aback - గాలి ఒత్తిడిచేత చాపలు కొయ్యలకు అంటుకొనిపోవుట.

బైసాపడకపోవుట - To miss stays - గాలిమార్గముగా అనిమి నడవకపోవుట.

బొణియాపోరి - Dog watch - నావమార్గమును కనిపెట్టుచు నేల కనఁబడినను అపాయము రానున్నను తెలియఁజేయువాఁడు. వీఁడు తనస్థానమును వదలకూడదు. అట్లు కనిపెట్టుచుండువారిలో రాత్రి పండ్రెండుగంటలనుండి మధ్యాహ్నము పండ్రెండు గంటలవరకు నుండువాఁడు బొణియాపోరి. చూ. నందపోరి.

బొంబా - Pipe - తండాలోని నీటిని పైకిపంపించు గొట్టము. దీనిలో రెండుగొట్టము లుండును. దూద్‌పాలు అనుగొట్టము నీటిని మీఁదికి లాఁగఁగా, లాడ్‌పాలు పైకి పంపించును.

బొంబాపట్టుట - Bale - తండాలోని నీటిని పైకి తోడివేయుట.

బోడిద - Board - ఓడప్రక్క - జమ్నాబోడిద - ఎడమప్రక్క; డావుబోడిద = కుడిప్రక్క.

బోము - Boom - జీబీలు తగిలించు పెద్దకఱ్ఱ.

బోమ్‌జీబీ; లేక సైతాన్‌జీబీ - జీబీలలో ఒకభేదము.

బోయా - Buoy - ఇది ఒకపెద్దపీపా, లేక, కఱ్ఱదుక్క; దీనిని లంగరుకు కట్టుదురు. దీనిస్థానమునుబట్టి లంగరు నీటిలో ఎక్కడ ఉన్నదో తెలియును.

భూమితాకుట - To get stranded - నేలకు ఓడ తగిలి కదలకపోవుట.

మతలయి - East - తూర్పుదిశ. చూ. సమకా.

మతలయి-జమ్నా-కొచ్చాకు - East by North - మతలయికి ఎడమవైపు 360 డిగ్రీలలో 1/32 వంతు డిగ్రీలుగా ఉన్నదిక్కు. చూ. సమకా.

మతలయి-జమ్నా-తీరు - East-North-East - తూర్పు ఈశాన్యములకు సరిగా మధ్యనున్నదిక్కు. చూ. సమకా.

మతలయి - డావు - కొచ్చాకు - East by South - మతలయికి కుడివైపు 36 డిగ్రీలలో 1/32 వంతు డిగ్రీలుగా ఉన్నదిక్కు. చూ. సమకా.

మతలయి - డావు-తీరు - East-South-East - తూర్పునకును ఆగ్నేయమునకును సరిగా మధ్యనుండుదిక్కు. చూ. సమకా.

మనవరి - Man-of-war - తెరచాపలును, పరమానులును గల మూడు కొయ్యల ఓడ.

మరిమినీరు - Bilge water - ఓడు అడుగుభాగము బల్లపటముగా ఉండుటచేత బొంబాలోనికి వెళ్లకుండ నిలిచిపోయిన నీరు.

మసాలాకట్టుట - Siezing - రెండుత్రాళ్లనుగాని, ఒకటేత్రాటిలోనిభాగములనుగాని దారముతో కలిపి కట్టుట.

మాకు - Stem - అనిమిడగ్గఱ రెండుబోడిదలను కలుపుటకు ఉంచిన గుండ్రనిబల్ల. దీనిక్రిందికొనకు ఏరువా చేర్చఁబడును. మీఁదికొనమీఁద అనిమికొయ్య నిలుచును.

మాతు - Mouse - కొయ్యలను పట్టిఉంచు త్రాళ్లకొనలను ఉండు చిన్నబంతి లేక గుండు. చూ. సవాయి.

మాలీ - Shank painter - లంగరు ఎత్తివేసిన తరువాత దండీని, పన్నులను మీఁదికి ఎత్తిఉంచు చిన్నత్రాడు.

మాలీము - Pilot - ఓడను నడిపించు అధికారి. ఓడ సబురులో ఉన్నంతవఱకు ఓడలోనివ్యాపారందఱు నితనికిలోఁబడి పనిచేయవలెను. ఇతఁడు

లెక్కలుచేసియు, పరీక్షచేసియు, చార్టులుచూచియు, ఓడయొక్క, దిక్కు, తూలు, కాలము, స్థానము, మొదలయినవానిని కనుగొనుచు ఏ ముజరా మీఁద నడిపించవలెనో చెప్పును.

మిసింజరు - Messenger - లంగరు ఎత్తునపుడు దబరానత్తువ అమరారుకు చేరునట్టు చేయు త్రాడు. చూ. యారీ.

ముక్కులు - Davit - లంగరు ఓడప్రక్కలకు తగలకుండ మీఁదికి ఎత్తుటకు ఉపయోగించు పొడుగు కఱ్ఱ.

ముజరా - A point of the compass - కంపస్సులేక సమకా మీఁద చూపఁబడిన ఒక దిక్కు.

ముజరామీఁదికి తెచ్చుకోవడము - To right the helm - జమ్నా బోడిదకో, డావుబోడిదకో, ఓడను త్రిప్పిన తరువాత చుక్కానిని సర్దుకొనుట.

ముతాకోడు-అకరాబు - North-west - వాయవ్య

ముతాకోడు-అకరాబు-జమ్నా-కొచ్చాకు - North-west by West - ముతాకోడు అకరాబుకు ఎడమవైపు 360 డిగ్రీలలో 1/32 వంతు డిగ్రీలుగా ఉండు దిక్కు. చూ. సమకా.

ముతాకోడు-అకరాబు-డావు-కొచ్చాకు - North-west by North - ముతాకోడు అకరాబుకు కుడివైపు 360 డిగ్రీలలో 1/32 వంతు డిగ్రీలుగా ఉండు దిక్కు. చూ. సమకా.

ముత్తాములు - Dead-eyes - చాపలను కట్టు కఱ్ఱలు పోవుటకు మూడేసి బెజ్జములు గల కఱ్ఱ దిమ్మలు.

మేబోడిద - Windward - గాలి వీచువైపుకాక రెండవవైపు ఉన్న ప్రక్క. చూ. జేరుబోడిద.

మొక్కులు - Bitts - చిన్నపిలోతులు. చూ. పిలోతులు.

మోజా - Spray - చూ. ఓటు.

యారీ - Messenger - చూ. మిసింజరు.

రంత్రాలు - Rat-lines-తట్టుదగ్గఱనుండి చాపలకు అడ్డుగా సమాన దూరములలో కొయ్యల కొనలవఱకును పోవుత్రాళ్లు - ఇవి నిచ్చెనవలె ఉపయోగించి కొయ్యల కొనలవఱకు ఎక్కుటకు పనికివచ్చును.

రింగినీ - Rigging - ఓడ కొయ్యలకును, చాపలకును తగిలించి యున్న త్రాళ్ల కన్నిటికిని ఇది పేరు.

రింగినీ చేయుట - To rig - ఓడ త్రాళ్ల నన్నిటిని ఎత్తి ఉంచుట.

రిగ్గింగులేని ఓడ - **Hull** - త్రాళ్లు ఏవియులేకుండు ఓడయొక్క క్రింది భాగమునకు మాత్రము ఇది పేరు.

రింగు - లంగరు దండి కొనకు త్రాడు కట్టుటకు ఉన్న రింగు.

రీవు - **Range of a cable** - అమారు ఎంత దూరమువరకు సాగి పోగలదో ఆ దూరము.

రూమములు - **The eight points of the Compass ; generally all the points of the Compass; Rhumblines** కంపస్సు లేక సముకా మీఁద చూపఁబడిన అష్టదిక్కులకును, ఒకప్పు డన్నిదిక్కులకును ఇది పేరు.

రోదా - **Sheave** - ఒకదిమ్మలో అమర్చఁబడిన త్రాడు జారుటకు ఏర్పరుపఁ బడ్డ చక్రము.

రోలు మోపు అగుట - **To labour** - చూ. పొర్లుట.

లంగరు - **Anchor** - దీనికి త్రాడు కట్టుటకు మీఁద రింగుగల ఇనుప దండీయును, దాని అడుగున వంగియున్న ఇనుపదుక్కయును, దుక్కకు రెండు కొనలను వాడియైన పన్నులును, ఈ పన్నులు మొద్దుకాకుండ వానిమీఁద చేటలును ఉండును. దండీయును, క్రింది ఇనుపదుక్కయును కలియుచోట ఏర్పడిన కోణములకు సంకలు అని పేరు. ఈ లంగరుకు కట్టిన త్రాటికి అమారు త్రాడని పేరు.

లంగరు ఈడ్చుకపోవుట - **A drift** - చూ. తేలిపోవుట.

లబ్బు అద్దములు - **The coloured glasses in the quadrant and the sextant** - క్వాడ్రాంటు, సెక్స్టాంటులలోని రంగుఅద్దములు.

లాగ్ పలక - **Logboard** - ఒకదినమున సమాచారమంతయు అనఁగా ఏయే వేళలకు ఏ లాటిట్యూడు (అజ్జు), ఏ లాంజిట్యూడు (తూలు)లలో ఉన్నదియు, గాలులు, త్రోవలో జరగిన ఇతరవిషయములు మొదలయినవి ఎప్పటికప్పుడు వ్రాసికొనుటకు ఉపయోగించు నల్లబల్ల. ప్రతిమధ్యాహ్నము ఈ విషయముల నన్నిటిని లాగ్ పుస్తకలోనికి ఎక్కింతురు.

లాగ్ పుస్తకము - ఆ యా రోజులలో జరిగిన విషయములను లాగ్ పలక మీఁదనుండి ఎత్తి వ్రాసి ఉంచుకొను పుస్తకము.

లాడ్ పాలు - బొంబాలోని ఒకగొట్టము. తండాలోని నీటిని దూడ్ పాలు మీఁదికి ఎత్తఁగా, లాడ్ పాలు పైకి పంపించును. చూ. బొంబా. దూడ్ పాలు.

లాతాలు - Beams - బలమైన దళసరి కఱ్ఱదుక్కలు. ఇవి ఓడకు అడ్డుగా వేయబడి రెండు ప్రక్కలను కదలకుండ బిగువుగా నుంచును. వీని వలన తట్టుకుకూడ చాలబలము. లాతాలు తట్టుకు పైభాగమున ఉండును. చూ. వారులు.

లానులు - Earings - మీదిలానులు. ఈ చాపలమీఁది కొనలను పర మానులకు లాగి కట్టుత్రాళ్లు. sheets క్రిందిలానులు. క్రిందికొనలను లాగి ఉంచునవి.

లింగీలు - Nippers - లంగరు ఎత్తునప్పుడు మిసిరజుత్రాటిని అమారుని కలిపికట్టుటకు ఉపయోగించు చిన్నత్రాళ్లు.

లోతు - (రెండు ఓట్ల మధ్యనుండునది) - Trough - రెండు పెద్దకెరట ముల మధ్యను ఏర్పడిన లోతు. ఓడ ఈ లోతులో పడిన చాల దెబ్బతినును.

వట్రకాను. రూ. వట్రపుకాను - Hawse holes - చూ. గుడుగుడా.

వట్రపుకాను రూ. వట్రకాను.

వారులు - Beams - చూ. లాతాలు. లాతాలు తట్టుమీఁదుగా ఓడ యొక్క రెండు ప్రక్కలను బిగించును. వారులు లోపలిభాగములో అనఁగా తండాలోనుండి బిగించును.

సంకలు - లంగరు దండీయును క్రిందిదుక్కయును కలియు దగ్గఱ ఏర్పడు కోణములు.

సత్తారు - Sloping - వాలుగా ఉన్న నేలకు 'సత్తారుగా ఉన్న నేల' అందురు. చూ. పక్క.

సందపోరీ - Dog-watch - మధ్యాహ్నము 12 గంటలనుండి రాత్రి పండ్రెండు గంటలవఱకు పారా ఇచ్చువాడు. చూ. బొణియాపోరీ.

సబురు - Voyage, run - ఓడప్రయాణము. "ఓడలు రేవులో లేవు; సబురువెళ్లి ఉన్నవి." "ఏడాదికి ఒక ఓడ నాలుగు సబుర్లకంటె హెచ్చు వెళ్ల లేదు." "సబురుకు మాలీముకు 500 రూపాయలు ఇస్తారు." "తెనుగు ఓడలు ఒకొక్కప్పుడు చీనా, జపాన్, వరకూ సబురు వెళ్లుతవి." "దరివెంబడినే సబురు వెళ్లడము సులభము. నడిసముద్రముమీద కష్టము."

సముకా - The Mariner's Compass - ఇది ఏ స్థలముయొక్క దిశను తెలుపు గుండ్రని అట్ట. దీని సెంటరునుండి సర్కమ్ఫరెన్సు వఱకును గీతలుగీసి దీనిని 32 సమభాగములు చేయుదురు. ఈ గీతలకు రూము గీతలనిపేరు (Rhumblines). ఈ గీతలకొనలకు రూములనిపేరు (Rhumbs). రూములకు పోయంట్లు అని కూడ సంజ్ఞ కలదు. ఒకపోయంటు మరిఒకపోయంటు

కును మధ్యభాగములు అరలుగను (halves) పావులుగను భాగింతురు. సర్కమ్ఫారెన్సు అంతయు 360 డిగ్రీలుగా భాగింపఁబడి ఉండును గనుక రెండురూముల మధ్యను ఏర్పడిన కోణము 11 డిగ్రీల 15 మినిట్లు కొలతకలిగి ఉండును. ముఖ్యదిశలు నాలుగు: ఉత్తరము, దక్షిణము, తూర్పు, పడమర. వీనిలో రెండేసింటికి మధ్యగా మరినాలుగు దిక్కులు ఏర్పడును: ఈశాన్యము, ఆగ్నేయము, నైఋతి, వాయవ్యము. ఈ యెనిమిది దిక్కులే అష్టదిక్కులను పేర వ్యవహరింపఁబడుచున్నవి. ఇంగ్లీషులో పైని చెప్పిన 32 రూములకును పేళ్లున్నవి. తెనుఁగులోఁగూడ ఆ పేళ్లకు సరియైనమాటలు ఉండుటయే కాకుండ, ఇంకను చిన్న భాగములకును పేళ్లు కలవు. ఈ పేళ్లన్నిటిని అరబ్బులనుండి మనవారు ఎరువు తెచ్చుకొన్నట్లు కనిపించును. రెండు ముఖ్యదిక్కులకు సరిగా మధ్యనుండు భాగమునకు 'అకరాబు' అని పేరు. ఒక అకరాబుకును దాని తరువాతి ముఖ్యదిక్కుకును సరిగా మధ్యనున్న దిక్కుకు 'తీరు' అని పేరు. ఒక తీరుకు దాని తరువాతి అకరాబుకుగాని, ముఖ్యదిక్కుకుగాని సరిగా మధ్యనున్న దిక్కుకు 'కొచ్చాకు' అని పేరు. ఇంతటితో 32 భాగములైనవి. తెనుఁగుఓడలలోకూడ ఈ భాగములతోడనే కాలక్షేపము చేయుదురు. కాని యింకను చిన్న భాగములు చేయవలసివచ్చినప్పుడు, కొచ్చాకులో సగమునకు 'కాకన్' అనియు, కాకన్‌లో సగమునకు 'కాకాకన్' అనియు సంజ్ఞలు కలవు. వీనిప్రకారము సమకామీఁద 128 భాగములు ఏర్పడును. అందుచేత 'కాకన్' అనునది అరపోయంటుకును, 'కాకాకన్' అనునది పావుపోయంటుకును సమమవును.

దిక్కులపేళ్లు:—.

1. గాయి - North - ఉత్తరము.
2. గాయిడావుకొచ్చాకు - North by East.
3. గాయిడావుతీరు - North-North-East.
4. తూర్పు అకరాబు జమ్నాకొచ్చాకు - North-East by North.
5. తూర్పు అకరాబు - North-East - ఈశాన్యము.
6. తూర్పు అకరాబు డావుకొచ్చాకు - North-East by East.
7. మతలయి జమ్నాతీరు - East-North-East.
8. మతలయి జమ్నాకొచ్చాకు - East by North.
9. మతలయి - East - తూర్పు.
10. మతలయి డావుకొచ్చాకు - East by South.
11. మతలయి డావుతీరు - East-South-East.

12. కొండగాలి అకరాబు జమ్నాకొచ్చాకు-South-East by East.

13. కొండగాలి అకరాబు - South-East - ఆగ్నేయము.

14. కొండగాలి అకరాబు డావుకొచ్చాకు - South-East by South.

15. సోలీడావుతీరు - South-South-East.

16. సోలీడావుకొచ్చాకు - South by East.

17. సోలీ - South-దక్షిణము.

18. సోలీ-జమ్నాకొచ్చాకు - South by West.

19. సోలీ జమ్నాతీరు - South-South-West.

20. కచ్చం అకరాబు డావుకొచ్చాకు - South-West by South.

21. కచ్చం అకరాబు - South-West - నైఋతి.

22. కచ్చం అకరాబు జమ్నాకొచ్చాకు - South-West by West.

23. కిఫలయి జమ్నాతీరు - West-South-West.

24. కిఫలయి జమ్నాకొచ్చాకు - West by South.

25. కిఫలయి - West-పడమర.

26. కిఫలయి డావుకొచ్చాకు - West by North.

27. కిఫలయి డావుతీరు - West-North-West.

28. ముతాకోడు అకరాబు జమ్నాకొచ్చాకు-North-West by West.

29. ముతాకోడు అకరాబు - North - West-వాయవ్యము.

30. ముతాకోడు అకరాబు డావుకొచ్చాకు - North-West by North.

31. గాయి జమ్నాతీరు - North-North-West.

32. గాయి జమ్నాకొచ్చాకు - North by West.

పై పేళ్లలో 'డావు' అనునది 'కుడిప్రక్క' అనియు, 'జమ్నా' అనియు 'ఎడమప్రక్క' అనియు తెలుసుకొనవలెను. ఇట్లే 'కాకన్'నుకూడ తెలుపవలె ననిన ముఖ్యదిక్కులు, కొచ్చాకులు, తీరులు, అకరాబులు, వీనికి జమ్నా, డావుల భేదమును కల్పించియు, 'కాకాకన్'లను తెలుపుటకు పై వానికి 'కాకన్'లు కలిపి వానికి జమ్నా, డావు భేదములను కల్పించియు పేళ్లు చెప్పవలెను.

సముకాపెట్టె - Binacle - సముకా ఉండు పెట్టె. దీనిలో చిన్నముల్లు ఉండును. ఆ ముల్లుమీఁద అట్ట అటంకములేకుండ తిరుగును.

సమప్రక్కగా పోవుట - Abreast - రెండు ఓడలు ఒకదానిప్రక్కగా ఒకటి వెళ్లుట.

నముద్దరిబోము - Bumkin - చూ. కలిమి పరమాను.

నవద్దరిబోము - Bowsprit - అనిమి వద్దనుండు దూలము.

నరంగు - Commander - ఓడయజమాని. ఇతనికి ఓడ నడిపించుటలో ఏమియు ప్రసక్తిలేదు. ఆ విషయమై ఇతఁడు జోక్యము కలుగజేసికోకూడదు. అది అంతయు మాలీముపని. నరంగుపని హార్బరులో ఉన్నప్పుడు సరుకు వేయించుట, దింపించుట, వ్యవహారము చేయుట మాత్రమే.

నవాయి - Mouse - చూ. మాతు.

నవాయిత్రాళ్లు - Shrouds - కొయ్యలకొనలనుండి ఓడకు రెండు ప్రక్కలకును కట్టిఉన్న పెద్దత్రాళ్లు. ఇవి కొయ్యలు కదలకుండ చేయుటయే కాకుండ, పెద్దచాపలు పరచుటకు కూడ పనికివచ్చును.

నవాయిజీబీ - జీబిలలో ఒకభేదము. చూ. జీబీ.

సాగలా - Fake - అమారుత్రాడుచుట్ట.

సికార్ బరాస్ - అంతకంటె గాలిలోనికి వెళ్లడమునకు అవకాశము లేని స్థితి.

సిందీచెక్క - Gunnel or gunwale - ఓడప్రక్కయొక్క మీఁది అంచు.

సీకువేయుట - To reeve - త్రాటిని కన్నములోనుంచి దూర్చుట.

సుత్తి - Maul - పెద్ద ఇనుపసమ్మెట.

సుబురుకేళీ: కట్టిలు, తిరిగి ఈ అడ్డుగీతలమీఁద పొడవుగా ఒకకట్టినువేసి, క్రింది పొడవుకట్టి నీ మీఁదిదానినే బిగింతురు. మీఁదిపొడవుకట్టికు సుబురు కేళీ అని పేరు.

సురదాని - Caboose - ఓడలోని వంటగది.

సులుపు - చాపలును పరమానులును గల ఒంటికొయ్య ఓడ.

సూరిచెక్క - Gunnel or gunwale - చూ. సిందీచెక్క.

సైతాన్ జీబీ - చూ. బోమ్‌జీబీ.

సైను - Beacon - చూ. కోడీకొయ్య.

సోలీ - South - దక్షిణదిశ. చూ. సమశా.

సోలీ జమ్నాకొచ్చాకు - South by West - సోలీకి ఎడమవైపు 360 డిగ్రీలలో 1/32 వంతు డిగ్రీలుగా ఉన్న దిక్కు.

సోలీ జమ్నాతీరు - South-South-West - దక్షిణమునకును నైఋతికిన్ని సరిగా మధ్యనుండు దిక్కు.

సోలీ డావుకొచ్చాకు - **South by East** - సోలీకి కుడివైపు 11 డిగ్రీల 15 మినిట్లు ఎడములో నుండు కొచ్చాకు.

సోలీ డావుతీరు - **South-South-East** - సోలీకిని ఆగ్నేయమునకును సరిగా మధ్యనుండు దిక్కు.

స్కూనరు - **Schooner** - రెండుకొయ్యలఓడ. ఈ ఓడలో ఒకకొయ్య మీఁదమాత్రమే చాపలు, పరమానులు ఉండును. రెండవకొయ్యమీఁద గాపుటాపులు మాత్రము ఉండును

హెచ్చుపదును - 1. **Spring tide** - చంద్రుఁడు ఒకటి, మూఁడు పోయంట్లలో ఉన్నప్పుడు సముద్రము హెచ్చుగా పొంగును. అప్పుడది హెచ్చుపదునులో ఉన్నదందురు.

2. సముద్రము పోటుగా ఉన్నప్పుడుకూడ హెచ్చుపదునుగా ఉన్నది అను వాడుక కలదు. చూ. పోటు.

అయిదవ ప్రకరణమునకు

అనుబంధము II.

అనంతపురము జిల్లాలోని గ్రామనామధేయములను గుఱించిన

మీమాంస.

ఈ విషయము చాలకష్టమైనదే గాక అనేకులను ఆకర్షింపఁజాలదు. చాలపేర్లు కాలవశమున మారిపోయి వికారరూపమును దాల్చినవి. వాని మొదటిరూపమును నిర్ధరించుటకు చేయు నాలోచన కొంతవినోదము నియ్యవచ్చును. ఇందులో కష్టమేమనగా జనులు చెప్పుకొను అర్థములకును ఉచ్చారణలోనున్న పదజాలమునకుఁ గల శబ్దశాస్త్ర వ్యుత్పత్తికిని వ్యత్యాసము కనఁబడుచునే యుండును. చరిత్రసంబంధమైన నామధేయములు మారి, జనులవాడుకలోని ఐతిహ్యములను గుఱించిన పేరులు నిలిచియుండును. కొన్ని ప్రాచీన గ్రామముల గుర్తించుటయే కష్టము. కొన్ని గ్రామములే అదృశ్యములైనవి. కొన్నింటిపేర్లు పూర్తిగా మారినవి. కొన్ని తమిళ, కన్నడ, మహమ్మదీయ, ఆంగ్లభాషాసంపర్కముచే వికృతములైనవి. పై విషయమును వ్రాయఁదలచుకొనువాఁడు ఈ మార్పుల నన్నింటిని గమనింపవలెను. కావున కొన్ని గ్రామముల పేళ్లయర్థ మిదమిత్థమని తెల్పలేకపోవుటలో నాశ్చర్యములేదు.

ఈ చర్చ అనేకవిధములుగా ఉపయోగకరమైనది. శబ్దోత్పత్తిశాస్త్రమునకు (Philology) ఇది చాల సాహాయ్యకారి. ప్రజల పరదేశగమనమును లేదా వలసల (Migration) ను గుఱించి పరిశోధించువారి కీచర్చ మిక్కిలి తోడగును. వివిధజాతు లెంతవఱకు దేశములో పలుకుబడి సంపాదించినవో ఇందువలన తెలిసికొనవచ్చును. గ్రామములు, పట్టణములు నెలకొల్పఁబడిన నివేశనములబట్టి, పూర్వుల అవసరము లేవో, ఎట్టి ప్రదేశములు వారిదృష్టిలో వాసయోగ్యములో ఊహింపవచ్చును. ఏ రాజవంశీయులు ఏయే ప్రదేశములను చిరకాలము పాలించిరో, ఎవ్వరు దిగ్విజయయాత్రచేమాత్రమే తృప్తిపడిపోయిరో, లేదా ఓడి వెనుదిరిగిపోయిరో కనుగొనవచ్చును. ఘనులైన వ్యక్తులయొక్కయు వంశములయొక్కయు చరిత్రలను కొంతవరకు అన్వేషింపవచ్చును. వివిధమతముల ప్రచారమును, జనుల నాగరకతాసరళిని గ్రహింపవచ్చును. భిన్నజాతుల సంపర్కసహవాసముల నెఱుంగవచ్చును.

మోద = ముద్రా = మొద్దా.

పట్నం = ప్రస్థానం లేక ప్రతిష్ఠానం.

తావళం = తావు - స్థాలం = స్థానస్థాలం.

చాదం = ప్రసాదం.

కదిరి = స్కదిశ ? + ఇకా.

గూళ్యం = గోపాలికం = గోవాలియం = గూఆలియం = గూళ్యం.

కొన్ని గ్రామముల పేర్లు పూర్తిగా సంస్కృత పదములే.

ఉదా:—అగ్రహారం, ఇంద్రావతి, కల్యాణదుర్గం, కోమలి, చందన, ఛత్రం, నరసాంబుధి, (పెన్న) అహోబిలం, మాల్యవంతం, లేపాక్షి, హేమావతి, నగరు (ఊరు), సంగమేశ్వరం, అనంతపురం, అమరాపురం, కృష్ణాపురం, గరుడాపురం, గోవిందపురం, జయపురం, హనుమాపురం, ధర్మపురం, నారాయణపురం, భైరాపురం, మాలా, ముక్తాపురం, రాజాపురం, రామాపురం, వాసుదేవపురం, వీరాపురం, వెంకటాపురం, శ్రీకంఠాపురం, శ్రీరంగాపురం, సీతాపురం మొదలగునవి.

ఈ సంస్కృత నామములతో నున్న గ్రామములు ప్రాచీనమైనవి కావు. నాలుగైదు శతాబ్దముల లోపలగడవి. కాలముఇంకను వానిని మార్చ లేదు. కాని మొదటి పదముయొక్క తుదిఅచ్చు మాత్రము దీర్ఘమయినది. ఉదా:—కృష్ణా (పురము), హనుమా (పురము). ఆ గ్రామములు ఇంకను వేయి సంవత్సరములకాలము నిల్చి, ఇంకొక విధమగు ప్రబలమైన మార్పు కలుగనిమెడల, వానిపేరు లేరీతిగా ముందు మాఱగలవో ఈ దీర్ఘాచ్చు సూచించుచున్నది.

ఇతరనామములు తెలుగుపదములను సూచించునవి, లేక ద్రావిడ పదములను సూచించునవి. ఇవి తెనుగుజిల్లాలలోనే కాక ద్రావిడ దేశమునందును తక్కిన భారతదేశమునందు పలుచోట్లను కనఁబడుచున్నవి. బంగాలీ భాషలోఁ గూడ నీ పోలికలు కాన్పించుచున్నవి.

ఉదా:—కాడి = బం. కాటి, ఖాదివిషయ, ఖాటికా, ఖాడి.

ప్రాచీన బంగాలీ భాషలోని ఖాటా, లేక ఖాడా, అను పదము నూతన బంగాలీలో ఖాడీ అగుచున్నది. అనగా చిన్నయేటిని దాఁటు పడవ అని అర్థము. ఖాడీయే తర్వాత గాడి, హాడి, ఆడి, అడిగా మారినది.

అనంతపురము జిల్లాలోని కాటిగానికాల్వ, కొక్కంటి, కేకాటి, మొదలగునవి; కాడు అను పదమునుండి యైనవని వ్యుత్పత్తిని ఊహింపవచ్చును. కాడు = అడవి. కాష్ఠము నుండియే కాడు వచ్చియుండును.

2. అర్, ఆర్, ఎర్, ఏర్ అను పదములకు ఉత్తర హిందూస్థాన భాషలలో అర్థము 'సంబంధించిన', లేక 'కలిగియున్న' అని. బెంగాలీ: దాగర్ = పెద్ద; పెరిగిన; అస్సామీ: డాంగరీయ = ఎత్తయిన; ద్రావిడములోని ఆర్, ఏర్ అను పదములనుండి పైని సూచించిన అర్, ఆర్, ఎర్, ఏర్ పదములు వచ్చియుండవచ్చును గాని, ఈ గ్రామములున్నచోట కొన్నింటికైన దగ్గరదాపున ఎట్టి యేఱును లేకుండుటవలన, పై ద్రావిడోత్పత్తి వాదము దృఢపడదు.

ఉదా:—పైడేటి, ఆకులేడు, చిర్యోడు, తేకులేడు, దోసలేడు, ములకలేడు, దొడ్డేరి, ఇప్పేరు, కూడేరు, చాదలేరు, పడమటియాలేరు, పూలేడు మొదలయినవి.

3. వాయి: సంస్కృతములోని వాపి (=బావి) పదమునుండియే వాయి వచ్చినది. వాయిగ్రామ, రోళ్లవాయిక అను పేర్లు గుప్తశకములో దామోదరపూరు దానశాసనములలోను, దేవఖడ్గుని ఆష్రాఫ్ పూరు దానశాసనములోను కనఁబడుచున్నవి. ఇవి బంగాళా దేశములోనివి. తెనుగు వాయి (నోరు) పదమునుండియైన వాపి శబ్దము పుట్టియుండవచ్చును-అనంతపురము జిల్లాలోని ఒరువాయి, పాలవాయి, మేళవాయి. వాడ, వాడి, ఆడ, ఆడి, ఆల. సం. వాట; బెంగాలీ-ఒరియా: పాడా, మరాఠీ-గుజరాతీ: వార్; ఉదా. థార్ వార్, మార్ వార్. అనంతపురము జిల్లాలో: నిఘనవాడ, బొందలవాడ.

5. అరి: సం. గృహిక = ఘరియా; బంగాలి: హారి, తక్కిన చోట్ల 'అరి'. ప్రాచీనబంగాలీ: పురాణ వృందికాహరి. అనంతపురం జిల్లాలో, కామారి (పల్లి).

6. కొండ: సిలాకుండ (6-వ శతాబ్దిలోని తూర్పు బంగాలీ తామ్రశాసనములో) యస్. కె. ఛాటర్జీగారు 'కుండ' ను కొండ అని అర్థము చేసిరి. ఆ శాసనముల సంపాదకుఁడు ఆ పదమునకు చెరువు అని అర్థము చెప్పెను. కావచ్చును. అనంతపురములో ఎనిమిది గ్రామముల పేర్లకు 'కొండ' అని చేర్చఁబడినది. అవి కొండలకు సమీపముననే యున్నవి.

7. కుంట, కుంట్లు: సం. కుండ (= సరస్సు) ఈ జిల్లాలో 23 కుంటలు 5 కుంట్లులు ఉన్నవి.

8. క్రీ. శ. 5-వ శతాబ్దపు తూర్పుబంగాలీ తామ్రశాసనములో ధ్రువిలాటి అని ఉన్నది. దానిని ధ్రువబిలవాటి అని ఛాటర్జీగారు చదివిరి. 'వటి' అనగా గృహము, లేక గ్రామము. లేదా తటి (=ఒడ్డు) నుండి ఇది ఏర్పడి యుండవచ్చును. అనంతపురముజిల్లాలో పామిడి, మోపిడి.

9. ముడి : సం. ధాతువు ముట్ = మడచు, చుట్టు, పెనగొను. 7-వ శతాబ్ది లోకనాథుని తిప్పేరదానశాసనములో 'కనామోటిక' అని యున్నది. ప్రాతబంగాలీలో కాణమోడియా. ఇప్పటి బంగాలీలో కాణమురి. అనంతపురములో కల్లుముడి.

10. పోలు: బంగాలీ: ప్రోర, ప్రోల, పోల = పోలము. 10-వ శతాబ్దపు దేవఖడ్గ తామ్రశాసనములో 'ఉగ్రప్రోరక' అని యున్నది.

11. పర్తి = పర్తి, సం. పాటక, వాటక. ఇది 'ప్రస్థ'లో నుండి పుట్టియుండవచ్చును-ఇంద్రప్రస్థ. ఉత్తరదేశములో గోల్‌పారా. అనంతపురములో 'పర్తి'తో ముగియు పేర్లు 8 ఉన్నవి. 'పత్రి'తో ముగియున దొక్కటి.

12. జూల: బంగాలీ - హిందీలో - ఝూల్, ఝాల్ = వంక. లేదా బంగాలీలోని జోడా.

హిందీ: జోడా = కవలు, జత అను పదములనుండి వచ్చియుండవచ్చును.

అనంతపురముజిల్లాలో తబ్జూల, జూలకుంట, జూలకాల్వ.

13. గుడి: 11-వ శతాబ్దములోని అస్సాములో వైద్యదేవుని కమలీదానశాసనములో 'శిలాగుడి' అని యున్నది.

14. కులం, కోలం - వై శాసనములోనే 'కులాచావడీ' (అనగా కొలని చావడి) అని ఉన్నది. ఈ జిల్లాలో శిరేకులం, మైదగోలం అని ఉన్నవి.

15. అలి: 12-వ శతాబ్దమునందు ప్రాగ్జ్యోతిషమండలి ధర్మపాలుని శాసనములో 'ఖగ్గాలి' అని ఉన్నది. అలి అనగా గట్టు అని అర్థము. అనంతపురం జిల్లాలో అగళి.

16. అల; ఆల: సం. వాట. ఆమిదాల, కురుమాల, కొట్టాల, గుండాల, చాబాల, పుప్పాల, మారాల, నంగాల.

17. మంచి: ధర్మపాలుని శాసనములో 'అమంచి' అని ఉన్నది. గచ్చి (=ఒక చెట్టు)లో నుండి ఇది పుట్టినది.

18. పాళ్యం, పాలెం, పాల, 1248 సంవత్సరములోని చిట్టగాంగ్ తామ్రశాసనములు నొరపాల్య, కేతంగపాల అనియున్నవి.

కోనేటినాయనిపాళ్యం; నార్పాల; కేతంగపాలకును కేతగానికాల్వకును పోలిక చూడుడు.

19. గూడు, గూల, గోడు; సం. ఘోష: ఆవులదొడ్డి, ఉదా. గూళి పాళ్యం.

20. పల్లి: ఇది భారతదేశమం దంతట నున్నది. బంగాలీలో భట్టపల్లి.

21. మిట్ట, మెట్ట: కన్నడం: బెట్ట; బంగాలీ: భిట్ట.

22. 12-వ శతాబ్దములోని కేశవసేనుని ఎదిల్‌పూర్ శాసనములో తాలపడా-పాటక అని యున్నది. తాడి-పట్టు (వాడ); తో పోల్చుడు. సత్రకాద్వి (ద్వ = ద్వీప = తె. దువ్వి, జువి, జువ్వి).

తర్వాత వివిధ గ్రామములకు నామధేయము లెట్లు వచ్చెనో కనుగొందము:—

1. చెట్లు, తీగలు, పొదలనుండి కొన్ని గ్రామముల పేర్లు ఏర్పడినవి. ఈ జిల్లాలో గ్రామములకు పేళ్లనిచ్చిన చెట్లివి. అడ్డ, అత్తి, అర్క (జిల్లేడు) ఆముదము, ఇప్ప, ఈత, చింత, చీకటిమాను, కానుగ, కొండకామెర్ల, గోరంట, చిత్ర, జువ్వి, జంబు, తాడి, తుమ్మ, తంగేడు, తొగర, టేకు, దోస, నారింజ, పుచ్చ, మత్తి, మర్రి, ములక, మేడి, మామిడి, రాగి (రావి), రేణి, వెదురు, వెలగ, వేము, సొరకాయ (హంచి = పరక).

2. చెట్లలోని భాగములనుండి కొన్ని నామధేయములు:-ఆకులు, చిగురు, పూలు, మాను, ముండ్లు. తోపు, తోట అని గూడ కొన్నింటికి పేరు గలవు. అమళ్లదిన్న. అమడుగూరు పదములకు ఆముదము గ్రామమని అర్థమైయుండును. కన్నడము: అమండ = ఆముదపు చెట్టు. లేక వానికి కవల (జోడు) గ్రామము లనియైన యర్థము. కొన్ని గ్రామముల పేర్లు ధాన్యనామములనుండి వచ్చినవి. ఉల్లి, కంది, కూరాకులు, కొఱ్ఱ, చామ, జొన్న, సజ్జ, సెనగ. గరిసెలపల్లెకు దానిలోని ధాన్యపుగరిసెనుండి ఆ పేరు వచ్చియుండును.

3. ఆయా నేలతీరునుబట్టి కొన్నింటికి పేర్లు కలిగినవి. కరూరు=నల్లమన్ను గ్రామము; కోడూరు = బురదప్రదేశము; చౌళూరు = చౌటి నేల; నల్లూరు = నల్ల నేల, నీలూరు = నీలిరంగుప్రదేశము, రేగటిపల్లి = రేగడి: ఎఱ్ఱగుడి = ఎఱ్ఱని పల్లప్రదేశము.

4. దిశలను బట్టి కొన్ని పేర్లు: వడుగూరు=ఉత్తరదిశనున్న పల్లి, యాలేరు= ఎల్లగా నున్న గ్రామము, వెలికొండ = బయటికొండ, వెలిదుర్తి = బయటిపల్లి, కొనకొండ్ల = తుదికొండ, లోచెర్ల = చెరువులోనిపల్లె, నడిమిదొడ్డి, తగ్గుపర్తి, దిగువపల్లి, ఎగువపల్లి, మునిమడుగు = మొదటికొలను, తలమర్ల = మొదటి గ్రామము, పిరవలి = కడపటిపల్లె. గ్రామము ఆకారమునుబట్టి కూడ పేర్లు: జుట్టూరు, వంకరకుంట.

5. రాళ్లనుబట్టి పేరులు:—కల్లు, కండ్ల, గుండు, బండ, తుదిగాగల పేర్లన్నియు నిట్టివే.

6. పెద్ద, చిన్న, ప్రాత, క్రొత్త అను విశేషణములనుబట్టి కొన్నింటికి పేర్లు వచ్చినవి.

7. కొండపేరిట వచ్చినవి: ఉదా. కొండ, మల, మెల, గిరి, అంత మందుగలవి.

8. ఊటలవలన కొన్ని:—మరుట్ల, ఎల్లుట్ల, ఊటకల్లు, దొనేకల్లు, జూలాకాల్వ, ఊటకూరు, ఉబచెర్ల పుంబిచెర్ల, వెదురుదొన.—వేడినీట యూటలు, దొనలుడికి, రావులుడికి.

9. కొలనులవలన:—కుంట, కుంట్ల, కులం, కోలం, దొన, మడుగు, వాయి, బెంచి ఈ పేరులు పై వర్గమునకు చేరినవి.

10. కాలువలు:—కాల్వ, జూల, దుళ్ల, కాతి, కాటి అను పేరిటి గ్రామములు కాలువల మూలమున వచ్చినవి.

11. కోటలు, దేవళములు, తిప్పలు వీని మూలమున కొన్ని.

12. నక్షత్రముల పేర్లు:—చుక్కలూరు.

13. పశుపక్ష్యాదులనుండి వచ్చిన పేర్లు:— ఆవు: ఆలూరు; పులి: పులికుంట; పంది: పందికుంట; ఎనుము: పోతులకుంట - ఎనుములదొడ్డి; పాము: ఉరవకొండ, పాముదుర్తి; ఎలుగు: కరడికొండ; కోడి: కోడికొండ; మిడత: మిడుతూరు; ఈగ: ఈగదూరు; నక్క: నక్కలదొడ్డి; ఎద్దు: ఎద్దులపల్లి; కొంగ: కొంగనపల్లి; నెమలి: నెమళ్లపల్లి; తొండ: తొండపాడు; గుఱ్ఱం: గుఱ్ఱంబైలు.

14. శరీరములోని అంగములపేర్లు:—ముష్టూరు; భిక్షముదొరకు స్థలమనియైన కావచ్చును. జంతలూరు=దంతముల గ్రామము, లేదా వేళ్యలుండు ఊరనియైనఁ గావచ్చును. లేదా యంత్రములు తయారగు ఊరుగా నుండవచ్చును, లేదా మున్నిన గ్రామమని అర్థమియ్యవచ్చును; చూ. జంతపట్టు. దంతగ్రామము అని అర్థము వచ్చుపట్ల బౌద్ధగ్రామమా యనుశంక ఉదయించును. జూటూరు = జుట్టూరు లేదా చుట్టూరు=గుండుగ్రామ మనవచ్చును. లేదా జూటూరు అనగా మోసగాండ్లు నివసించు గ్రామము కావచ్చును.

15. కొన్నింటి పేర్లు బంధుత్వ సంబంధములను బట్టి వచ్చినవి. చిన్నయక్కలూరు (అక్కల పూరు), లేక అర్క అనగా జిల్లేడుపల్లె గావచ్చును.

16. ఆహారవస్తువులనుబట్టి, పప్పూరు, చారుపల్లి.

17. జనుల వృత్తులనుబట్టి వచ్చినవి కొన్ని:—గాండ్లదిన్నె, గాండ్లపర్తి, గాండ్లవాండ్లపల్లి, అయ్యవారిపల్లి, ఈడిగవారిపల్లి, ఉప్పరపల్లి, తప్పెట్లవారిపల్లి, తలమర్లవారిపల్లి (మరలు చేయువారిపల్లె), సానిపల్లె, దాదులూరు,

మావటూరు, దండువారిపల్లె, దబురువారిపల్లె, మంగలమడక, కుమ్మరమల, కుంబరమాగెనహాళ్ళి.

18. కొన్ని కుటుంబనామములు :—మద్దివారిగొంద, మడుగువారిగొంద, సలకంచెరువు, గైదంవారిపల్లి, గానివారిపల్లి, చల్లావారిపల్లి. చిల్లవారిపల్లి, దాదుంవారిపల్లి, పెద్దనవారిపల్లి, ముక్కినవారిపల్లి, ముక్కండ్లవారి కోటపల్లి, ముండ్లవారిపల్లి, సానివారిపల్లి. ఈ కుటుంబములవారు చాల ప్రసిద్ధిలో నుండిరి కాఁబోలు, కాని ఇప్పుడు వారిచరిత్ర వినుకిడిలో లేదు. ఇందులో సలకంతిమ్మరాజు మాత్రము కృష్ణదేవరాయలమీఁద తిరుగఁబడిన సేనానులలో నొక్కఁడు.

19. ఈ మండలము నేలిన రాజుల వంశనామములు కొన్ని గ్రామముల కంటినవి.

ఇది తెలిసికొనుటకుముందు మండలచరిత్రమును కొంత ఎఱుఁగుట మంచిది.

పురాణకాలపు స్థలములు.

కల్యాణదుర్గమునకు మూఁడుమైళ్ల దూరములోనున్న ముదిగంటియందును ఆ పట్టణమునకు ఉత్తరముననున్న పెద్దగుట్టయగు దేవూదులబెట్టలోను వందలకొలది రాతికట్టడములతోడి గోరీలున్నవి. అనంతపురము తాలూకాలో మాల్యవంతమునకు ఉత్తరమున బాటప్రక్క అట్టివి నాల్గున్నవి. బుక్కరాయసముద్రమునకు పోవు త్రోవలో ముసలమ్మకట్టవద్దనున్న దిబ్బలో నొక్కటి యున్నది. హిందూపురము తాలూకాలోని కొండాపురం, పూలేరు గ్రామములలో నిట్టివే ఒక్కొక్కటి గలవు.

గుంతకల్లు రైల్వేస్టేషనునకు నైఋతిమూలనున్న మెట్టలో నొక్కటియగు విడపనకంటి కోటలో వేలుపుమడుగు గుట్టలలో, లత్తవరం కరకుముక్కల పడమటి కొండలో, వజ్రకరూరికి పడమటనున్న చిన్నగుట్టలో ఉరవకొండ కొండలో, దానికి తూర్పు గుట్టలో, వెలికొండ కొండలో, ప్రాచీన శిలాయుగమునకు ముందిటి మానవనివాస చిహ్నములు కాన్పించుచున్నవి.

బూదిహాల్ అని పిలువఁబడు బూదికొండలోఁగూడ అట్టి కృతయుగ మానవ నివాసచిహ్నము లున్నవని తెలియుచున్నది. బూది అనగా బూడిద. బూడిద అను పదముతో సంబంధముగల గ్రామము లీ జిల్లాలో మరికొన్ని కలవు. గుత్తి తాలూకాలో బూదిగవి, హిందూపురము తాలూకాలోని బూదిలి, అనంతపురము తాలూకాలో బూదూడు, కదిరి తాలూకాలోని బూదనంపల్లి, కల్యాణదుర్గం తాలూకాలోని బూదిగుమ్మ, పెనుగొండ

తాలూకాలోని బూదచెర్ల. పురాణకాలపు మనుష్యనివాసముల పేర్లకు కొన్ని యుదాహరణములు. పంచానన మిత్రగారు 'పురాణభారత' మను తమ గ్రంథములో బళ్ళారిజిల్లాలోని యీ బూడిదదిబ్బలనుగుఱించి వ్రాయుచు, కప్పగల్లు విషయమై యిట్లు వ్రాసిరి. "ప్రాచీన నాగరకతగల దక్షిణ దేశీయులకును, ఔత్తరాహులకును సంఘర్షణము కలిగినప్పుడు జరిగిన దహనములను, లేదా పెద్దవిడిదలలను ఈ బూడిదరాసులు సూచించును."

బళ్ళారినుండి ధార్వాడ శిలలకుపోవు బాటలో 50 అడుగులు ఎత్తును నాలుగువందల అడుగుల చుట్టుకొలతయుఁగల పెద్ద భస్మరాశి ఆశ్చర్యమును గొల్పుచు నిప్పటికి నున్నది.

అశోకుని శాసనములు.

రాయదుర్గం తాలూకా సరిహద్దులలో ఇప్పుడు మైసూరికిఁ జెందిన అనంతపురము జిల్లా సరిహద్దు ప్రదేశములో కనఁబడిన అశోకుని శాసనములు ఈ ప్రాంతమున బౌద్ధమతము వ్యాపించియుండె ననుటకు నిదర్శనము. గుత్తికి ఏడుమైళ్ళ దూరములో ఎఱ్ఱగుడివద్ద నాచే బహిరంగపఱుపఁబడిన అశోకుని శాసనములవలనఁ గూడ ఈ మండలము చారిత్రకప్రసిద్ధమైనదని తెలియుచున్నది.

అశోకుని కాలమునుండి క్రీస్తుశకము 7-వ శతాబ్దమున నలరాజులు పాలించినంతవఱకుఁగల ఈ మండల చారిత్రము మృగ్యమైనది.

గ్రామముల నామకరణములో నలవంశమువారు చేసినపని యేమియో నిశ్చయించుటకు వీలులేదు. అట్టి వంశ మొక్కటి యుండెననునదియు సందేహమే. ఈ వంశముయొక్క రాజులపేర్లు చారిత్రకులకు తెలియదు. అశోకుని తర్వాత ఈ మండలము నేలినరాజులలో నోలంబులు మాత్రమే చరిత్రకు తెలియవచ్చినవారు. వారు గుత్తివఱకు పాలించిరి. వారిపేరిట ఎట్టి గ్రామ నామములును లేవు.

గంగవంశమువారి పాలనము తర్వాత రాజవంశనామములు గ్రామములకు వచ్చియుండుటను కనుగొననగును. నోలంబులైన వెనుక గంగవంశము వారే ఈ మండలమునకు రాజులు.

గంగలకుంట, గంగంపల్లి. గంగాదేవిపల్లి, గంగినేపల్లి, ఇవి గాంగులచే నుంపబడిన గ్రామనామములని ఊహింపవచ్చును. మరూరు, ముగుట్ల అను పేర్లు గాంగ వంశికుడైన మారసింహుని పేరిట వచ్చియుండును. రాజాపురము పేరు ఆ వంశికుడైన రాజరాజనువాని పేరిట నుంచబడియుండును. కాని ఈ గ్రామ మెక్కడనున్నదో ఇప్పుడు స్పష్టము కాదు.

తర్వాత నీమండలమును చోళులు పాలించిరి. చోళసముద్రం, చోళేమర్రి, అనుపేరులు చోళరాజులనుండి వచ్చినవి. చౌళూరు గూడ అట్టిదే అయియుండును. కాని ఆపేరికి వ్యుత్పత్తి వేరు విధముగా ఈ వ్యాసమునందే ఇంకొకచోట సూచింపఁబడినది.

తర్వాత, పడమటి చాళుక్యు లీమండలము నాక్రమించుకొనిరి. గుత్తి కోటలో 1076 నుండి 1126 వరకు నేలిన 6-వ విక్రమాదిత్యుని శాసనమున్నది. త్రిభువనమల్ల విక్రమాదిత్యుఁడని ఆతనిపేరు. మల్లాపురము, మల్లాగుండ్ల మల్లాకాల్వ, మల్లాపల్లి, మల్లేనిపల్లి, మల్లేపల్లి ఈ గ్రామము లాతని పేరిటనై యుండును.

తర్వాత 12-వ శతాబ్దములో హొయిసలులు వచ్చిరి. గుత్తిని జయించిన వీరబల్లాళుఁడు (1191-1213) వీరాపురమునకు తనపే రుంచియుండును.

తర్వాతిరాజులు యాదవులు. యాదవరాజు శింగన్న (1210-1247) శింగనమల, శింగనరము, యెట్టి శింగేపల్లి, యను వీనికి తనపేరు నుంచెను.

తర్వాతముహమ్మదీయులు ఈ ప్రాంతమునఁ జొరఁబడిరి. కాని ఆ కాలమున వారిపేరిట ఏ గ్రామములును నిలువలేదు. అప్పుడు ఓరుగంటి కాకతీయుల ఏలుబడిలో నీ మండల ముండినది. రుద్రాంబరాణిపేరిట రుద్రాంపేట పేరు వచ్చియుండును. ఓరంగల్లు ముహమ్మదీయుల వశమైనతర్వాత విజయనగర హిందూసామ్రాజ్యము వన్నెకెక్కెను.

విజయనగరచరిత్రయే అనంతపురమండల చరిత్రమనికూడ చెప్ప వచ్చును. ఈ రాజుల పాలనమున ఈ మండలములో త్రవ్వఁబడిన చెఱువుల పేర్లన్నియు, విజయనగర రాజులయు రాణులయుసరదారులయు పేర్లనుబట్టివచ్చినవే రాయలసీమ అని పిలువఁబడుటకు అనంతపురమండలమే మిక్కిలి అర్హమైనది. సామ్రాజ్యముఖ్యపట్టణము బళ్ళారిమండలములో నుండినను కూడ అనంతపుర మండలములోని గ్రామములకును చెఱువులకును ఆ రాజవంశీయుల పేర్లు నిలిచినట్లు బళ్ళారిమండలములో నిలువలేదు.

విజయనగరరాజులలో మొదటివాఁడు బుక్కరాజు; అతనిపేరిట బుక్కపట్టణము, బుక్కాపురము, బుక్కచెర్ల, బుక్కరాయ సముద్రము అనున వున్నవి. అతనిమంత్రి అనంతరసు. అనంతపురనామ మీమంత్రినిబట్టియే వచ్చినది. ఇట్టి పేరులు మూఁడీమండలమున నున్నవి. ఒక్కటి మండల ముఖ్యపట్టణమగు అనంతపురము. రెండవది మడకశిరా తాలూకాలోను, మూడవది గుత్తి తాలూకాలోను నున్నవి కల్యాణదుర్గం తాలూకాలోని రాళ్ళ అనంతపురము గూడ ఈ మంత్రిపేరిట వచ్చినదేయై యుండును. హండే అనంతపురము చరి

త్రలో అనంతసాగరము బుక్కరాయసముద్రము చెఱువులను బుక్కరాజు సామంతుఁడగు చిక్కప్ప ఒడయరు అను నతఁడు నిర్మించె నని యున్నది. కాని బుక్కరాయసముద్రములోని ఒకశాసన మీ మంత్రిపేరు అనంతరసు అని చెప్పుచున్నది.

బుక్కరాజునకు అనంతమ్మ యను భార్య ఉన్నట్లు కనఁబడదు. గంగాదేవి కంపరాయచరిత్రలో నామెపేరు దేపాయిఅనియు, కొన్ని తామ్రశాసనములలో దేమాంబ యనియు నున్నది. అనంతసాగరమను పేరు నేఁడు అనంతపురముగా మాఱినది. వీర విరుపణ్ణ బుక్కరాజు కొడుకనియు, అతఁడు పెనుగొండలో సామంతప్రభువుగా నుండెననియు చెప్పఁబడినది. విరుపాపురము అనుపేరు అతనివలన వచ్చినదేమో! విజయనగరరాజు లిచ్చిన కొన్ని దానశాసనములలో ప్రాచీనగ్రామనామములు మాఱ్చి క్రొత్తపేరులు పెట్టఁబడినవిగాని జనులు ప్రాతపేరులను విడువలేదు. వేములపాడుగ్రామమునకు ప్రౌఢదేవరాయపురమనియు, కల్లూరుగ్రామమునకు దేవరాయపురమనియు నామకరణము చేయఁబడెను. కాని ఈ క్రొత్తపేరులు జనులవాడుకలో లేవు. ప్రౌఢదేవరాయని పేరిట నొక్క దేవరాయపురముమాత్ర మున్నది.

కృష్ణదేవరాయనికి ముందట ప్రభువగు నరసనాయకునిపేర నరసాపురమను గ్రామములు అనంతపురముతాలూకాలోను, హిందూపురముతాలూకాలోను, కల్యాణదుర్గము తాలూకాలోను, తాడిపత్రి తాలూకాలోను కలవు. మడకశిరా తాలూకాలోను నరసాంబుధి యనుగ్రామ మున్నది.

అనంతపురము తాలూకాలోని కృష్ణాపురము, పెనుగొండ తాలూకాలోని కృష్ణాపురము, గుత్తితాలూకాలోని క్రిష్టిపాడు - ఇవి కృష్ణదేవరాయని పేరిట నుదయించిన గ్రామములు గావచ్చును. ఆయన నామధేయము పెట్టిన ఇతరగ్రామములకు క్రొత్తపేరులు నిలువలేదు. కృష్ణరాయని కాలమునాఁటి బంగారు - తిమ్మరాజు పేరిట నాలుగు తిమ్మాపురములును, ఒక్క నీళ్ళులేని తిమ్మాపురమును గలవు. ఎఱ్ఱతిమ్మరాజుచెరువు గూడ ఈ కాలఁపునాఁటి యే ప్రముఖుని పేరనో నిర్మింపఁబడియుండును.

సదాశివరాయని పేరిట ఎట్టి గ్రామములును కనఁబడవుగాని, ఆతని ప్రతినిధియగు రామరాజు పేరిట రామగిరి, రామరాజుపల్లి, మూఁడు రాంపురములును గలవు. తిరుమలదేవరాయపురము తిరుమలదేవరాయని పేర నున్నది. వెంకటాంపల్లి, వెంగలమ్మచెఱువు, నాగసముద్రము, ఈ గ్రామములు ఆరవీటి వంశములోని రాణుల పేరిటివి: ఆరవీడుగ్రామమే ఇప్పుడు తాడిపత్రి తాలూకాలో నొక కుగ్రామముగా మాఱినది. శ్రీరంగరాజు పేరిట శ్రీరంగా

పురమున్నది. గ్రామపు లెక్కలలో శింగనమలచెఱువు శ్రీరంగరాయల చెఱువు అని పిలువఁబడుచున్నది. వెంకటరాయునిపల్లి, వెంకటాపురము గ్రామములు వెంకటపతిరాయల పేరిటివై యుండును. ఈ కాలమున కొందఱు సేనాధిపతులును, ఇతర ప్రసిద్ధపురుషులుగూడ తమ పేరులతో గ్రామ నామకరణము చేయించిరి. దానాయనిచెఱువు, నాగినాయనిచెఱువు, జగరాజుపల్లి, మల్లారెడ్డిపల్లి, కోనేటినాయనిపాళ్యం, తిమ్మానాయనిపాళ్యం, మద్దినాయనిపాళ్యం ఇట్టివే. వీరిలో కోనేటినాయుఁడు కొంత ప్రసిద్ధుఁడు.

అతడు 1652 సం॥ ప్రాంతమున నివసించిన పాళెయగాఁడు. పెనుగొండకోటను బీజాపూరు సుల్తానులకు ఒప్పఁజెప్పినందుకు లంచముగా నీతనికి కుందుర్పి కోట యియ్యఁబడెను. కోనేటినాయునిచరిత్రకు సంబంధించిన మెకాంజీ లిఖితమంతయు ఇండియా ఆఫీసునకుఁ గొంపోఁబడినది. దాని నింతవఱకు నెవ్వరును జదువలేదు.

ఆరవీటి వంశపతనము పిమ్మట ఈ జిల్లా మహారాష్ట్రులయు, మహమ్మదీయులయు దండయాత్రలకు గుఱియయ్యెను. కొన్ని మహారాష్ట్ర నామములు గ్రామములకు కలిగినవి. మురారీరావు తండ్రి సిద్ధోజీకి హిందూరావని కూడ పేరుండెను. హిందూపురమును అతఁడే నిర్మించెనఁట. కాని విజయనగరరాజుల బిరుదావళులలో నంతకుముందే 'హిందూరాయ సురత్రాణ' అను పదము కనఁబడుచున్నది. తన పేరిట గ్రామనామకరణము చేయుటకు మురారిరాయఁడు సంకల్పించుకొనలేదు. వానికి శత్రువులతో పోరాడు పనియే ఆజన్మమునుండినది. ఇంక గ్రామనిర్మాణమున కతని కవకాశ మెక్కడిది? అక్కాబమ్మ పేరిటనున్న అక్కాజంపల్లి, అప్పాజీపేట, లోకోజీపల్లి, వితాపల్లి, ఇవి మహారాష్ట్రుల ఏలుబడికి గుర్తులు. పామిడిలోను, రొద్దంలోను, కొందఱు రంగారీ లుండుటతప్ప మహారాష్ట్రుల రాచఱికపు ఫల మీ మండలమున విశేషముగా కాన్పించదు.

మహమ్మదీయు లీమండలమును పూర్తిగా జయించిరి. వారు మండలమునం దంతటను వ్యాపించిరి. మహమ్మదీయ జనసంఖ్యలేని ముఖ్యగ్రామ మొక్కటియులేదు. ఈ మండలమునందలి ఒట్టు 894 గ్రామములలో 86 గ్రామములలో మాత్రమే మహమ్మదీయులులేరు. బ్రాహ్మణేతరులయు, నిమ్నజాతులయు సంఖ్యతరువాత మహమ్మదీయులసంఖ్య గొప్పది. ఆర్థికముగా వారి స్థితి ఇప్పు డంత మేలుగ లేకున్నను, వారి పలుకుబడి వృద్ధియగుటకు తగిన పరిస్థితు లేర్పడినవి. మహమ్మదీయుల పేరిట పదునొకండు గ్రామములు గలవు అమీరాపల్లి, అల్లాపల్లి; ఖైరేవు, ఖోజ్జేపల్లి, ఖాదరుపేట, తురకపల్లి, ఫకీర్

పల్లి, షేక్‌సానిపల్లి, సత్తార్లపల్లి, సైదాపురము, హుసేన్‌పురము, హుస్సేన్ పురము. అలంపురము, బీజాపురము, సుల్తాను పేరిటివి. కరీంరెడ్డిపల్లి మహమ్మదీయుల మతవ్యాప్తిని సూచించును.

ఏ రాజులు వచ్చినను పోయినను, వాస్తవమునకు మండలమును పాలించుచుండినది పాళెయగారులే కావున వారినిగుఱించి తెలిసికొన్నఁగాని యీ వ్యాసము సమగ్రము కానేరదు. బ్రిటీషువారీమండలమును ఆక్రమించినప్పుడు ఇక్కడ ఎనుబదిమంది పాళెయగాండ్రుండిరి. అందులో నలుగురుమాత్రమే ప్రసిద్ధులు. అనంతపురము పాలియగారు, నడిమిదొడ్డి పాళెయగారు,' వజ్రకరూరియొద్ద కమ్మలదొడ్డి పాళెయగారు, తరిమెల పాళెయగారు వీరే ప్రసిద్ధులు. ఈ నలుగురును తుదకు జయింపఁబడిరి. అనంతపురము ఉదిరిపికొండ పాళెయగార్ల చరిత్రము మాత్రమే మనకు మిగిలియున్నది.

అనంతపురము పాళెయగారుని వంశము హండేహనుమప్పనాయునితో ప్రారంభమైనది. జయపురమని పిలువఁబడు హన్మాపురము బహుశః అతని పేరిటిదై యుండును. ఇతఁడు రామరాజు కాలమునాఁటివాఁడు. ఇమ్మడిహంపానాయుఁడు అతని కొడుకు. ఇతఁడు తల్లికోటయుద్ధములో తనువు త్యజించినమలకప్పనాయుని కొడుకు. కదిరితాలూకాలోని మలకవేముల ఇతని పేరిటదేమో? వానికొడుకుహంపానాయుఁడు. హంపాపురము వాని పేరిటనో వానితాత పేరిటనో వచ్చినది. సిద్ధప్పనాయుఁడు, పవడప్పనాయుఁడు పైవాని కొడుకును మనుమడును. సిద్ధప్ప అను చిన్నకొమారుని విడిచి పవడప్ప మరణించెను. అతని భార్య రామక్క పాళెమును పాలించుకొనుచుండెను. ప్రసన్నప్ప, పవడప్ప, అని సిద్ధప్ప కిద్దఱు కుమారులు. ప్రసన్నప్పకు ఉంపుడుకత్తెయగు వసంతమ్మ వలన నలుగురు కొడుకులు గలిగిరి కాని స్వభార్యకు సంతానము లేదు. వసంతమ్మ తన ప్రియుని ఖూనీచేసినది. వానితమ్ముఁడు పవడప్ప పాళెయగారయ్యెను. పవడప్ప కొడుకు సిద్ధప్ప పోకిరీ వసంతమ్మకొడుకు రామప్ప తిరుగఁబడి మురారిరాయుని తనకు సాహాయ్యము కోరెను రామప్ప పాళెయగారయ్యెను. వాని కొడుకు సిద్ధప్ప. సిద్ధప్పకు వాని బావమఱఁది బసప్ప సాహాయ్యముండినది. ఈ బసప్ప నైజామునుండి సిద్ధరాంపురమును జాగీరుగా సంపాదించెను. టిప్పూసుల్తాన్ సిద్ధప్పనాయుని చెఱఁబెట్టెనుగాని అతఁడు విడిపించుకొనెను. మఱల మఱల వీరిని జయించుట యేమని టిప్పూసుల్తాన్ ఈ వంశములోని మగవారినందఱిని ఉరి వేసెను. పైఁజెప్పిన పేళ్లుగాక ఈ పాళెయగార్లవలన వచ్చిన గ్రామనామములు సిద్ధాపురము, సిద్ధరాంపురము, సిద్ధరాశ్చెర్ల, ప్రసన్నేపల్లి, బసాపురము అనునవి.

జోగినాయుఁడు ఉదిరిపికొండకు మొదటి పాళెయగారు. అతని కొడుకు తిమ్మానాయుఁడు. ఇతని పేరు తిమ్మనచర్లకు వచ్చినది. వానికొడుకు నరసానాయుఁడు.

నరసాపురము ఇతని పేరిటవచ్చినది. వానికొడుకు వేములనాయుడు. వేముల పాడు ఇతని పేరిటనైనది. ఇతని కొడుకు ముసలప్పకు ఇద్దఱు కుమారులు, పెద్ద వేమలనాయుడు, చిన్ననాయుడు అనువారు. రాయదుర్గ పాళెయగారు ముసలి కోనేటినాయుడు. ఇతఁడు పెద్దవేమనను ఓడించి పాళ్యమును తన దాయాది తిమ్మానాయుని కిచ్చెను.

బ్రిటిష్‌వారు ఏ గ్రామమునకును తమపేరు నుంచలేదు. జనరంజకులైన కొందరు ఉద్యోగులపేర కొన్ని వీధులకును, ఇండ్లకును నామకరణము చేయఁబడి నది. అనంతపురములో జార్జిపేట, రీడ్‌వీధి, గుత్తిలో మన్రోసత్రము ఇట్టివి.

దేశచరిత్ర పాలకుల జీవితములను బట్టియే రచింపఁబడుచుండుట యాచారమైనది. కాని గ్రామ నామధేయములను బట్టి చూచినచో పాల కులుగాకుండ జనులలో పేరుపెంపులు గలిగియుండిన మహనీయులెందఱో యుండిరనియు పాలకుల పేరులవలె అట్టివారి నామములుగూడ గ్రామముల పేరిట నిలిచిపోయినవనియు తెలియఁగలదు. పురుషులకేకాక స్త్రీలకుఁగూడ ఆ కీర్తి యబ్బినది. ఉదాహరణము:—

మలయనూరు, వంగనూరు, యెల్లనూరు, అప్పరాజుచెరువు, కేతగాని చెరువు, పంతులచెరువు, సోమనదొడ్డి, చెన్నరాయపట్నం, ఎల్లారెడ్డిపల్లి, కని సెట్టిపల్లి, కరిగానపల్లి, కొడపగానిపల్లి, గణపతిపల్లి, గొందిరెడ్డిపల్లి, గోవింద పల్లి, గౌకానపల్లి, చండిరెడ్డిపల్లి, చినగానిపల్లి, చిన్నరామన్నగారిపల్లి, చెన్న రాయనిపల్లి, చెన్నేకొత్తపల్లి, తిప్పాభట్లపల్లి, తిప్పేపల్లి, దేమకేతపల్లి, నర సంభట్లపల్లి, నాగిరెడ్డిపల్లి, నారెపల్లి, నారేమడ్డిపల్లి, బపినేపల్లి, బీచగానిపల్లి, బీరేపల్లి, బుడ్డారెడ్డిపల్లి, బుడ్డేపల్లి, బుశ్యాగారిపల్లి, బూగానపల్లి, బేతపల్లి, పోతులనాగేపల్లి, పోలేపల్లి, మారెడ్డిపల్లి, మలిరెడ్డిపల్లి, ముద్దిరెడ్డిపల్లి, యజ్ఞ శెట్టిపల్లి, లింగారెడ్డిపల్లి, వీరవాహానపల్లి, ఓబుళంపల్లి, వైరాబుళరెడ్డిపల్లి, సంకే పల్లి, ఆనందరావుపేట, చిత్రాయపేట, జోగన్నపేట, సుబ్రావుపేట.

స్త్రీలపేరిట వచ్చిన నామములు:—అంకంపల్లి, ఆజంపల్లి, కోనంపల్లి, గంగంపల్లి, గంగాదేవిపల్లి, గోసేపల్లి, నరసంపల్లి, చెన్నంపల్లి, రాఘవంపల్లి, రామంపల్లి, లక్ష్మంపల్లి, వంగంపల్లి, వెంకటంపల్లి, సోమందేపల్లి, అంకంపేట, పాపంపేట, సిద్ధంపేట.

మతముల పలుకుబడితో నేర్పడిన గ్రామనామములనుగుఱించి కొంత పరిశీలింతము. ఈ జిల్లాలో వ్యాపించిన మొదటిమతము బౌద్ధమతము. బుడ్డా రెడ్డిపల్లి, బుడ్డేపల్లి, బొజ్జిరెడ్డిపల్లి, ఇవి బుద్ధునిపేరు బెట్టుకొన్నవారినుండి కలిగి నవి. బుద్ధ అను పదమునకు వికృతులే 'బొజ్జ, బొజ్జి,అనునవి. ఈ గ్రామముల

నామకరణ సమయమున బౌద్ధమత మిచట నుండినదని కాదు; దేశములో నా మతమెంతవఱకు నాటుకొన్నదో ఇది తెలియుపఱుచును. ఇప్పటికిని బుద్ధునిపేరిట, బుడ్డన్న, బొజ్జన్న, బొజ్జయ్య, అను నామకరణములు సాధారణముగా నున్నవి. కుప్ప, కొప్ప, గుప్ప, గుబ్బ, గుమ్మ, దిన్నె, దిమ్మ, తిప్ప, గుడి, గవి, తోపు పదములుగల గ్రామములు పూర్వము బౌద్ధుల స్థలములని నా విశ్వాసము. ఇచ్చట త్రవ్వకముచేసినచో ఇన్నాళ్లుగా లుప్తమయిన ఈ దేశచరిత్రమును వచించుట కాధారములు దొరకవచ్చును. బౌద్ధభిక్షువులు గవులలో నివసించెడువారు. గవి, కుప్ప, కొప్ప, గుబ్బ, గుమ్మ, ఇవన్నియు సంస్కృతపదమగు గుహనుండి వచ్చిన వికృతులే. బౌద్ధుల చైత్యములు, స్థూపములు, తిప్పలరూపమున నుండినవి. దిన్నె, దిమ్మ, తిప్ప, వీనికన్నింటికిని ఒకటే యర్థము. ఈ దిన్నెలు పురాతనమైనవి. ఈ స్థూపములు గుండ్రముగా నుండును. గుడి అనఁగా గుండ్రము అని అర్థము.

ఎఱ్ఱగుడియొద్ద అశోకుని శాసనములు లభించుటయు పై యూహను స్థిరపఱుచును. 'స్థూప'మునుండియే తోపువచ్చినది. ఉదా:—ఉత్తర దేశములోని 'సాంచితోప్'..

అనంతపురం జిల్లాలోని ఈ క్రిందిగ్రామములు బౌద్ధస్థలములు గావచ్చును:—బూదగవి, కొప్పలకొండ, దిమ్మగుడి, ఎఱ్ఱగుడి, బెళుగుప్ప, మద్దిగుబ్బ, బూదిగుమ్మ, భైరవునితిప్ప, అత్తికాలదిన్నె, అమళ్లదిన్నె, కంబాలదిన్నె, గాండ్లదిన్నె, గొర్లదిన్నె, జంబులదిన్నె, జంకర్లేడుదిన్నె, బొందలదిన్నె, మర్రికొమ్మదిన్నె, సజ్జలదిన్నె, బుడ్డేపల్లి.

తర్వాత ఈ మండలమును ఆక్రమించినది జైనమతము. 1931 సెన్ససులెక్కలమేరకు ఇప్పటికిని ఈ జిల్లాలో 1034 జైనులున్నారు. వీరు కొలదిమందియేయైనను జిల్లాయందంతట నున్నారు. కాకిగ్రామములో 288 మందియు, అమరాపురం గ్రామములో 125 మందియు నున్నారు. ఇంత మంది మరియితర గ్రామములలో నెక్కడను లేరు. వారు 20 గ్రామములలో నున్నారు. గుత్తి, ధర్మవరం తాలూకాలలో మాత్రము లేరు.

జిల్లాలో పలుచోట్ల జైనమత చిహ్నములు గలవు. అమరాపురం, తమ్మం దేహాల్లి, గుత్తి, కంబదూరు, అగళి, కొనకొండ్ల, పెనుగొండ, రత్నగిరులలో ఈ మతవ్యాప్తికి సాక్ష్యములు కలవు. కంబదూరు గొప్పజైనస్థలము. దానికి తర్వాతిది కొనకొండ్ల. కంబదూరులో జైనదేవాలయమున్నది, కాని ఇప్పుడచ్చోట జైన విగ్రహములు పూజింపఁబడుచుండలేదు. పెనుగొండలోని రెండుదేవాలయములలో నిప్పుడును జైన మతాచారము ప్రకారము పూజలు జరుగుచున్నవి.

జక్క (యక్ష), కంబ (స్తంభ), గాండ్ల పదములుగల గ్రామములో నొకప్పుడు జైనమత ముండినదని యూహింపవచ్చును. ప్రతితీర్థంకరునికిని రక్షకులుగా ఒక యక్షుడు ఒక యక్షిణియుండిరి. ప్రాచీన జైన దేవాలయములలో పెద్ద స్తంభములో కవిశేషము. గాండ్లవారు చాలకాలను జైనులుగా నుండిరి.

తర్వాత సంస్కరణము పొందిన బ్రాహ్మణమతము ఈ మండలమున వ్యాపించినది. బౌద్ధ జైన మతములకు ప్రతిగా నది వ్యాపించి ఆ రెంటిని పారద్రోలెను గాని ఆ మతములోని ముఖ్య సిద్ధాంతములను మాత్రము అవలంబింపక తప్పినదిగాదు. బ్రాహ్మణుఁడు తన ఎదుట సర్వమును జయించి దిగ్విజయము చేయుచు అన్ని మతములవారిని తన మతమున కలుపుకొనెను. కాని బ్రాహ్మణులు మాత్రము పలుకుబడియు సంపదభివృద్ధియు కలిగి మనలేదు. వారి సంఖ్యయు అల్పము. రాజులచే కొందఱు బ్రాహ్మణు లగ్రహారములు కొన్నమాట వాస్తవమే కాని వానిలో కొన్ని మాత్రమే ఇప్పుడు వారి స్వాధీనములో నున్నవి.

ఈ మండలములోని మొత్తము 894 గ్రామములలో 267 గ్రామములలో బ్రాహ్మణులు లేరు. 334 గ్రామములలో వారి సంఖ్య పదికంటె హెచ్చుగా లేదు, ఈ జిల్లాలో అన్నికులములవారి కంటె బ్రాహ్మణకులము వారిసంఖ్య తక్కువ. మహమ్మదీయులు కూడ బ్రాహ్మణ సంఖ్యకంటె ఆఱింతలు అదనముగా నున్నారు. జిల్లా మొత్తము జనసంఖ్య 10,50,411. అందులో బ్రాహ్మణులు 18,640 మందిమాత్ర మున్నారు. అనగా నూటికి (1.8) ఇద్దఱి కంటే తక్కువ; వేయింటికి 18 మంది. బ్రాహ్మణపదముతో చేరిన గ్రామము లీజిల్లాలో 6 గలవు. బ్రాహ్మణయాలేరు, బ్రాహ్మణపల్లి, అనంతపురం తాలూకాలో నున్నవి. ధర్మవరం గుత్తితాలూకాలలో ఒక్కొక్క బ్రాహ్మణపల్లియు, పెనుగొండ తాలూకాలో రెండును అట్టిపేరిటివి గలవు. ఇందులో మూఁడు గ్రామములలో బ్రాహ్మణులే లేరు. ఒక్కదానిలో 5 మంది మాత్రమే కలరు. 5-వ గ్రామములో 6 మంది బ్రాహ్మణులును 6-వ గ్రామములో ఒక్క బ్రాహ్మణుఁడు మాత్రమే యున్నారు. ఈ జిల్లాలో బ్రాహ్మణ సంఖ్య క్షీణించి పోవుచున్నది.

గ్రామ నామములను బట్టి తెలియ వచ్చుచున్న హిందూదేవతల పేర్లివి. అహోబలనరసింహ (ఓబలసింగ అని మారినది), కృష్ణ, కేశవ (కాస, కేశా అనిమార్పు), గోవింద, నారాయణ, సీతారామ, సిద్ధరామ, వెంకట, తిరుమల, శ్రీరంగ, వాసుదేవ, హరి, హనుమాన్ లేక తిమ్మ, శ్రీ.

శైవ నామధేయములు గూడ కొన్ని గలవు. రొద్దం (రౌద్రం), భైరాపురం, భైరవునితిప్ప, భైరసముద్రం, విరుపాపురం, శ్రీకంఠాపురం. గంగాదేవి పేరిట గంగవరం ఉన్నది. బ్రహ్మకు పూజ లేకున్నను నతఁడు బ్రహ్మదేవిమర్రి; బ్రహ్మసముద్రం, బొమ్మిపర్తి గ్రామనామధేయములలో వ్యక్తమైనాఁడు.

బసవమతప్రాబల్యమున నేర్పడిన గ్రామముల పేర్లివి:—బసినేపల్లి, బసాపురం, బసవనహాళ్ళి. వీరశైవులు, బౌద్ధులతోను, జైనులతోను, బ్రాహ్మణులతోను పోరాడిరిగాని బ్రాహ్మణమతము దానిని గూడ లోఁగొనుచున్నది.

క్రిస్టియను మతమున కీజిల్లాలో విశేషవ్యాప్తి కలుగలేదు. వారిసంఖ్య 6546. 184 గ్రామములలో వారున్నారు. కాని 101 గ్రామములలో వారి సంఖ్య పదికి మించలేదు. వారు హిందువులతో కలియక ప్రత్యేకముగా నున్నారు. వారి మతముపేరిట ఎట్టిగ్రామమును లేదు. క్రిష్టిపాడు క్రైస్తవ శబ్దమునుంచి వచ్చిన దనవచ్చును గాని దానిని కృష్ణపాడు అనుటయే సరి. ఆయూర 5 గురుమాత్రమే క్రిస్టియను లున్నారు.

కన్నడుల పలుకుబడి ఈ జిల్లాలో చాల కొంచెము. కన్నడపు గ్రామనామములు గూడ కొంచెమే. గడేహొతూరు, బేవినహాళ్ళి, జనవనహాళ్ళి, బొమ్మనకొండహాళ్ళి, గూళిమోర్బాగలు, తమ్మడేహాళ్ళి, హాలికెర దేవరహాళ్ళి పిల్లనహాళ్ళి, సుగ్గమ్మనహాళ్ళి, తిరుమలదేవరహాళ్ళి, ఉప్పరహాళ్ళి, వీరబొమ్మనహాళ్ళి, దొడఘట్ట. పోలేపల్లినంటి పేళ్లు పోలెయఁపల్లి అను కన్నడ పదముగా సమర్థించవచ్చునుగాని 'ఎ' అనునది మధ్యమునవచ్చు గ్రామములు(ఉదా):— మోండెకుఱ్ఱు. ఆంధ్రదేశమధ్యమునఁగూడఁ గలవు. కొన్ని ఇటీవల మాఱినను గూడ అవి తెనుఁగుపేరులనుట స్పష్టము. బందార్లహళ్లి, కోటగారిహళ్లి మొ. వానిలోని బహువచనము గుర్తు లగు 'ల' "గారి" అనునవి తెనుఁగును పట్టి యిచ్చుచున్నవి. ఇవి కన్నడ దేశపు అంచున నుండుటవలన కన్నడు లీమండలమున పూర్తిగా జొరఁబడలేదనియు సరిహద్దున మాత్రమే యుండిరనియు స్పష్టమగుచున్నది. కాని పంపఁడు చెప్పినట్లు తన తండ్రి కిచ్చిన ధర్మవరము ఇప్పటి తాలూకా పట్టణము ధర్మవర మగునేని పై వాదము నిలువఁజాలదు. అట్లయినప్పుడు కన్నడులు క్రమముగా నీ మండలమును వదలిపోయిరనికాని కాలక్రమేణ తెనుఁగుభాష నవలంబించిరనికాని చెప్ప వలసివచ్చును. పూర్వమున తెనుఁగు-కన్నడముల ఉచ్చారణ సంప్రదాయ మొక్కటే యగుటచేత స్థలనామములు మార్పులేక అట్లే నిలిచియుండ వచ్చును. ఇప్పుడును కన్నడులు రెండు తాలూకాలలో మాత్రమే యున్నారు.

మడకశిర తాలూకా అంచులలో నూటికి 73 మందియు, కల్యాణదుర్గం తాలూకాలో 20·7 మందియు కలరు. మడకశిర తాలూకాలోని మొత్తము 62 గ్రామములలో 16 గ్రామములలో మాత్రమే కన్నడులు సగము మందికి పైగా నున్నారు. అట్లే కల్యాణదుర్గం తాలూకాలో 75 గ్రామము లలో 9 లో మాత్రమే సగము భాగమును, అంతకు పైఁబడియు కలరు. ఆ ప్రదేశములోని గ్రామనామములకే కన్నడపు వాసన గలదు. మధ్యదేశ మున నెక్కడనైన కన్నడము పేరి గ్రామమున్నయెడల తర్వాత జనులు అక్కడకు వెళ్ళిచేరిరని తలంపవలెను.

ఇప్పుడు కనఁబడుచున్న గ్రామనామముల స్వరూపమునుబట్టి యీచర్చ చేయఁబడినది. కాని, వాఙ్మయములోను శాసనములలోను నీ పేరులను కని పెట్టినచో లాభకరముగా నుండును. కాని, యీ వ్యాసములో దాని కంతటికిని చోటు చాలదు. అది వేఱుగ ప్రత్యేకమగు పరిశోధన కాఁగలదు. దానికి తగి నన్ని ఆధారము లింకను లేవు. కావున ఉన్న అల్ప స్వల్పపు ఆధారములనే ఆశ్రయింప వలసియున్నది.

వాఙ్మయమునుండి తెలియునవి.

1. ఆరవీడు (తాడిపత్రి తాలుకా) : తాత పిన్నమ కొడుకు సోమదేవుఁడు ఈ గ్రామమును పాలించుచుండినట్లు "రామరాజీయము" నుడువుచున్నది.

కుమార ధూర్జటి "కృష్ణరాయవిజయము"లో ఆర్వీటిబుక్కరాజు కృష్ణ రాయని తూర్పుదండయాత్రకు సాహాయ్యకుఁడుగా వెళ్లిన ట్లున్నది.

2. ఆకులేడు (అనంతపురం తాలూకా): "రామరాజవిజయము" లో సోమదేవుని గురించిన 'ఆకులపాటి ... ...విజయలక్ష్మీ సమక్షీకరణ లక్షిత' అను సమాసములోని 'ఆకులపాడే' యీ ఆకులేడు గావచ్చును.

3. ముదిగల్లు (కల్యాణదుర్గం తాలూకా) : ఈ కోటను పాలించినవారు విజయనగరరాజులను పలుమాఱు శ్రమపెట్టిరి. వారు దీనిని పలుమాఱు జయించిరి.

పై సోమదేవునికే 'ముదిగంటి ... ...విజయలక్ష్మీ సమక్షీకరణ లక్షిత' (రామరాజీయము) అనియు, 'ముదిగంటి వీరక్షేత్ర భారతీమల్ల' (కృష్ణరాయ విజయము) అనియు, బిరుదులు గలవు.

'ముదిగంటి దుర్గాధినాయకుఁ'డను బిరుదు రామరాజునకుఁ గలదు.

4. బుక్కరాయసముద్రం (అనంతపురం తాలూకా) : నంద్యాల తాలూకాలో దేవరకొండయొద్ద చెఱువునకు తూర్పుభాగమున నీయూరుండి న

దనియు రామరాజు తిరుమలరాజు ఎదుటికి నైజాంషాహాను ఓడించి పట్టి తెచ్చినందుకు హండే హనుమప్పనాయునికి గ్రామములతోఁబాటు ఇయ్యఁబడిన దనియు హండే అనంతపురము చరిత్రలోఁ గలదు.

అనంతపురము (అనంతపురం తా.) : బుక్కరాజు మంత్రి అనంతరసు త్రవ్వించిన చెఱువు అనంతసాగరమును బట్టి యీ పేరు వచ్చినది. దీని మొదటి పేరు అనంతసాగరమే. కాని అది బుక్కరాయసముద్రము చెఱువులో చేరి పోయినది. అనంతసాగరము అనంతపురముగా నెప్పుడు మారెనో తెలియదు. ప్రకృతమున్న అనంతపురము కొంతకాలముక్రిందట చాల దక్షిణమునకు జరిగినదని తెలియవచ్చుచున్నది.

6. పెనుగొండ : పిల్లలమర్రి పినవీరభద్రుని "జైమినీభారతము"లో సాళువ నరసింహరాజునకు 'పెనుగొండాద్యఖిలైక దుర్గహరణ ప్రేంఖత్ప్రతాపోదయా' 'పెనుగొండ దుర్గహరణ' అను సంబోధనమువలన విశేషణమున్నట్లు తెలియుచున్నది.

'పెనుగొండ సాధినాహి... ...విశ్వహితకారి తిమ్మయ యీశ్వరుండు' అని వరాహపురాణమునందు పెనుగొండ ప్రశంస కలదు. 'పెనుగొండ దుర్గసాధకు'డను బిరుదు రామరాయనికిని గలదు. వసుచరిత్రలో నిది గిరీశ శబ్దముచే శ్లేషింపఁబడినది.

7. గుత్తి : తూర్పునకు గుత్తిమార్గముగా రాజు సైన్యముల నడిపించె నని "రాయవాచకము" నందు గలదు. 'గుత్తిదుర్గనిర్భేదన' అని రామ రాయనికి బిరుదమున్నది. కృష్ణదేవరాయని అనంతరము గుత్తి దుర్గపాలకుఁడు తిరుగుబాటు చేసెనని దీనివలన ఊహింపవచ్చును.

8. బూదికొండ : దీనికి బూదిహాల్ అని మరియొక నామమని అనంత పురంజిల్లా గెజటీయరు తెల్పుచున్నది. ఈ రెండు పేర్లునుగల గ్రామ మేదియు జిల్లాలో నిప్పుడు కనఁబడదు. 'బూద', 'బూది' తో ప్రారంభమగు నామధే యములు కొన్ని ఉన్నవి. తూర్పు దండయాత్రలో కృష్ణరాయనికి ఈ బూది హాలుప్రభువు సాహాయ్యముచేసినట్లు "కృష్ణరాయవిజయము" నందు న్నది.

9. దొరెగల్లు (కదిరి తాలూకా) : "కృష్ణరాయ విజయములో"నిది 'తొరగల్లు' అని యున్నది. కృష్ణదేవరాయనికి దండయాత్రలలో తొరగంటి వారు సాహాయ్యముచేసిరని "రాయవాచకము"లో నున్నది. భట్టుమూర్తిపోష కుఁడగు అహోబల నరసింహుఁడు లేక ఓబళ నరసింహుఁడు 'తొరగంటి దుర్గరాజ్యస్థిర సింహాసన నివాసదీక్షానిధి' అని "నరసభూపాలీయము" లో పేర్కొనఁబడెను.

10. కొంకల్లు (మడకశిరా తాలూకా) : హండే హనుమప్పనాయునికి రామరాయలు తిరుమలరాయలు ఇచ్చిన గ్రామములలో నొక్కటగు కణికల్లు ఇదే కావచ్చును. శాసనములోని కణెయకల్లు ఇదే యగునేమో.

11. ధర్మవరము : కన్నడభారతములో పంపని తండ్రికి ఒక ధర్మవరము అగ్రహారముగా నిచ్చినట్లున్నది. బచ్చెసాసిరములో నిదియున్నట్లు చెప్పఁబడినది. ఇతర అగ్రహారములగు వసంత, కొట్టూరు, నిడుగుంది, విక్రమపురము, గుర్తింపఁబడెనచో నిది నిజమగును.

12. జూటూరు (తాడిపత్రి తాలూకా) :'జూటూరు సమరనిర్వాహకుఁ' డని రామరాయనికి బిరుదమున్నది. అక్కడ ఒక యుద్ధము జరిగియుండవలయును.

13. రామగిరి (ధర్మవరము తాలూకా) : 'రామగిరిదుర్గ ప్రతిష్ఠాపకుఁ' డని "రామరాయవిజయము"లో రామరాయనికి విశేషణమున్నది.

అనుబంధము III.

తెనుఁగు భాషయందలి పదముల సంఖ్య వృద్ధిపొందు మార్గము లనేకములున్నవి. ఉన్న దేశ్యపదములతో సమాసములను గల్పించి క్రొత్త పదముల నేర్పఱుచు కొనుట యొక మార్గము. ఇతరభాషాపదముల నెరవు తెచ్చుకొనుట మఱి యొక మార్గము. ఈ రెండు మార్గములలోఁ గొందఱ కొక మార్గమును గొందఱకు వేఱొకటియుఁ బ్రియతరముగ నుండును. సంస్కృత పండితులు తెనుఁగును దత్సమమయముగఁ జేయ నెంతురు. దేశికవులు దేశిపదముల సమాసములతోఁ గ్రొత్త యూహలఁ దెలుప నెంతురు. సాధారణ జనులకీ కవుల యిష్టానిష్టములతోఁ బనిలేదు. వారి కేపదములు సులభములో, యేవి యందుబాటులో నుండునో వానినే వాడుకొందురు. జనవ్యవహారమునఁ దత్సమపదములకుఁ బ్రచారము చాల తక్కువ. గొప్పకవులును దత్సమములను జాలవఱకుఁ బరిహరించుట యందే ప్రీతిని వెల్లడించిరి. సంస్కృతము నెడల వైముఖ్యమును జూపిన వారిలోఁ దమిళులు ముఖ్యులు.

తమిళులునందు సంస్కృత పదము లెంత తక్కువగ నున్నఁ గావ్య మంత యుత్తమ మయినదని లాక్షణికుల యభిప్రాయము. కన్నడమునం "దనుభవామృత" మను గ్రంథమున : 'సులిద బాళెయహణ్ణినందది, కళెద సిబరిన కబ్బినందది, యఱిది ఉష్ణద హాలినందది సులభవాగివే, లలితవహ కన్నడద నుడియలి, తిళిదు తన్నొళు తన్న మోక్షవ, ఘటిసికొండరె సాలదే సంస్కృతదలిన్నేను?' అనఁగా నొలిచిన యరఁటి పండువలెను, పైతొక్క తీసిన చెఱకువలెను, చల్లారిన పాలవలెను సులభముగనున్న లలితమగు కన్నడ భాషను దెలిసి తనయందు దానే మోక్షమును సంపాదించుకొన్నచోఁ జాలదే? సంస్కృతము వేఱె కావలెనా? యని కవీశ్వరుఁడు చెప్పి యున్నాఁడు. అచ్చ తెనుఁగు ప్రబంధములఁ జేసినవారిలో మొదటివాఁడగు పొన్నిగంటి తెలగన్న—

ఉ. అచ్చతెనుంగుపద్దె మొకటైనను గబ్బములోన నుండినన్
హెచ్చని యాడుచుందు రది యెన్నుచుఁ బెద్దలు పొత్తమెల్ల ని
ట్లచ్చతెనుంగున న్నొడువ నందుల చంద మెఱుంగువారు ని
న్నెచ్చరొ యబ్బురం బనరొ, మే లనరో కొనియాడరో నినున్.

అని యచ్చతెనుంగు నెంతయో కొనియాడి యున్నాఁడు. మఱియొకకవి-

"తే-గీ. దేవతలభాష కావునఁ దెనుఁగుకన్న
సంస్కృతము పెద్ద యని యంద్రు సరియె తెలిసె
రసికుఁ డగువాఁడు తనదుజాఱుసిగలోనఁ
దులసినే యిడుకొనునొ జాజులనె యిడునొ?"

యని తెనుంగుయొక్క పరిమళమును గొనియాడి యున్నాఁడు.

ఇట్లాయా భాషల యందలి కవులు స్వాభిమానముచే నెన్ని చెప్పినను బరభాషా పదములు తమమాటలతోఁ, గలియకపోవు. పై తెలగన్న పద్యము లోనే యెనిమిది సంస్కృతపదములు మాఱువేషములతో దాఁగుడుపడి యున్నవి.

ఒక భాషనుండి మఱియొక భాషలోనికి వచ్చుపదములు చాలమట్టుకు నామపదములై యుండును. వర్తకవ్యాపారముల వలనను నితర సంబంధముల వలనను, నాయావస్తువుల పేళ్ళను మనము ముఖ్యముగ నెరవు తెచ్చు కొందుము. తరువాత వచ్చునవి క్రియలును విశేషణములును. ఎంతయో పరి చయమును మైత్రియుఁ గలిగినఁ గాని సర్వనామములు, సంఖ్యావాచకములు, అవ్యయములు, ప్రత్యయములును నెరవు తెచ్చుకోఁబడవు. ఇవి భాషకు మూల ములు; అనాయాసముగ మనస్సు నాకర్షింప వీని నుపయోగింతుము. అది యుఁగాక వీనికి నామరూపమించుక యైన లేదు. వీనిలో నొకవేళ నెంతయో యవసరమైనపుడు సర్వనామములు నామరూపముఁ గొంతవఱకుఁ గలిగి యుండుటచే నెరవు తెచ్చుకొనఁబడును. ప్రత్యయములు మాత్రము మఱి యొక భాషయందుఁ జొరఁబడుట యసంభవము కాకపోయినను నెంతయో పరిచయ ముండినఁ గాని జరుగుట దుర్లభము.

పైఁ జెప్పఁబడిన రెండు విధములలోను శబ్దజాలమును వృద్ధిపఱుచుట కేమార్గము మంచిది యనువిచారము మనకుఁ గలుగకపోదు. కొంద ఱితర భాషాపదముల మనభాషలోనికిఁ జొప్పించి దానిని బాడుచేయు చున్నామని తలంప వచ్చును. కావలసిన యర్థమును సరిగఁ దెలిపినచో నొకపదముకంటె మఱియొకదాని యాధిక్యమెద్దియు లేదని మన మట్టివారికిఁ బ్రత్యుత్తర మీయవచ్చును. క్రొత్తపదము ప్రాఁతపదమువలె నందఱకు గ్రాహ్యము కాకపోయినచో నది తప్పక ననుపయోగమే. కాని యితరభాషాపదము మన భాషయందు నెలకొని యందఱకును బోధపడినచో స్వదేశపదము నదియును గూడ మంచివియే. స్వభాషాపదములనే సమాసము చేసి క్రొత్తమాట నేర్ప ఱిచినచో నది పరభాషాపదమువలె నందఱకును సుబోధము కాక పోయినపుడు స్వభాషాపద మనునాధిక్యము దానికిఁ గలుగనే కలుగదు. అందుచేత దేశ్య పదముల సమాసమును నితర భాషాపదమును గూడ జనులవాడుకను బట్టి

గ్రాహ్యమో యగ్రాహ్యమో యను విషయము తేలుచున్నది. ఇట్లు చెప్పుటచే నిచ్చకు వచ్చినరీతి నితరభాషాపదముల మనభాషలోనికిఁ జొప్పింపవలెనని యభిప్రాయము కాదు; గాని యొక యన్యభాషాపదము మనభాషలోనికిఁ జొచ్చి యందఱచేతను సంగీకృత మైనప్పుడు దాని గ్రాహ్యతాగ్రాహ్యతలఁ గూర్చి మఱి చర్చింప నవసరము లేదని దాని సూచన.

మన వైయాకరణులు తొలుతనుండియు దేశ్యాన్యదేశ్యపదవిభాగమును సరిగఁ జేయరైరి. కేతన 'ఎల్లవారికిఁ దెలిసెడి యాపలుకు లచ్చతెనుఁగు' లని 'తల, నెల, వేసవి, గుడి, నుడి, పులి, చలి' యను నుదాహరణములను, దేశితెనుఁగుల కుదాహరణముగ, ఎఱుకువ, నెత్తమ్మి, మఱకువ, మచ్చిక, నెన్ను, వీచోపులు లోనగునవియునుఁ జెప్పెను. ఈ విభాగ మంతసమంజసముగ లేదు. దేశితెనుఁగు లెల్లవారికిఁ దెలియుననే కాన నచ్చతెనుఁగులనుండి వీనిని వేఱుపఱుచుట యేలకో తెలియరాకున్నది. అప్పకవి విభాగ మింతకంటెఁ గొంతబాగుగ నున్నది.

తే. ఆంధ్రదేశపురస్థాయులైన సకల,
  జనములకును మఱుంగుదేశంబు లేక
  తేటతెల్లముగాఁ బల్కుమాటలెల్ల,
  నవని శుద్ధాంధ్రదేశ్యంబు లనఁగఁ బడును.

ఉదా. పాలు, పెరుఁగు, నేయి, ఉట్టి, ఱోలు, బిడ్డ, జోలి, అమ్మ, మొదలయినవి.

క. కేశవ యాంధ్రులు నానా, దేశంబులయందు నిలిచి తెలుఁగులెతత్త
  ద్దేశోక్తు లంటఁబలికిన, నాశబ్దము లన్యదేశ్యజాంధ్రము లయ్యెన్.

ఉదా. ఆలము, చివ్వ, కయ్యము, పోరు, బవరము, దురము, దొమ్మి, కలను.

(మనవా రెన్నిరీతుల దెబ్బలాడుచుండిరో గమనింపుఁడు.) ఒంటరి, నెల, వేసవి, పల్కులు, వీనులు, ఱునుక, నెమ్మి మొదలయివి. కేతన చెప్పిన యచ్చతెనుఁగులు దేశితెనుఁగులుఁ గూడ నప్పకవి చెప్పిన యన్యదేశ్యజాంధ్రములలోఁ గనఁబడుచున్నవి. మొత్తముమీఁద నప్పకవి విభాగము కొంత బాగుగ నున్నదని తోఁపకపోదు. తెలుఁగువా రితరదేశములకుఁ బోయి యాదేశపు భాషలోని పదములను దమభాషలోఁ జేర్పఁగా నేర్పడినపదము లన్యదేశ్యజాంధ్రములని యప్పకవి యభిప్రాయము; ఇతరభాషలను మాట్లాడువారు తెనుఁగుదేశమునకు వచ్చి తెనుఁగువారితో సంపర్కము గలుగుటవలన నాంధ్రమునఁ జేరిన పదములును నన్యదేశ్యజాంధ్రములనియే చెప్పవలసి యుండును. ఇదిగాక యప్పకవి శుద్ధాంధ్రదేశ్యములకును నచ్చతెలుఁగులకును భేదము కల్పించినట్లు తోఁచుచున్నది. ఎట్లన 'ఆంధ్రదేశ పురస్థాయులైన' అను పద్యములో నీ క్రిందిదానిని సరిచూచుకోవచ్చును.

క. నెలకొను సంస్కృత తత్సమ
ములు దొరలక తజ్జదేశ్యముల మూఁటను సం
ధిలి కేవలాంధ్రములునా,
నలరుఁ గృతుల నచ్చతెలుఁగులంద్రు తెలుఁగునన్.

కావ్యములలో సంస్కృత మాదిగాఁ గల భాషలనుండి పదముల కుప్పలుకుప్పలుగా నుపయోగించుట కలదుగాని సాధారణ సంభాషణలో నట్టి పదములు చాలఁ దక్కువగనే యుండును. పండితులైనవారు మాటలాడు నపుడుఁ గూడ నుపన్యాసములయందుఁ దప్పఁ దత్సమతద్భవములు సాధారణముగ దొరలనే దొరలవు. ఈ విషయమును గూర్చి పరిశీలించు బుద్ధి పుట్టి యిరువురు పండితులు సంభాషించుకొనుచుండఁగ రాత్రి యెనిమిదిగంటల నుండి పండ్రెండుగంటలవఱకు వింటిని. ఈ నాలుగు గంటలకాలములో వారుపయోగించినమాటలలో 42 తత్సమతద్భవములు, 6 ఇంగ్లీషుపదములును, 8 హిందూస్థానీపదములును దొరలినవి. తక్కిన వన్నియు దేశ్యపదములే. కోర్టువ్యవహారములఁ గూర్చి వారు మాటలాడుచుండుటచే నీ యింగ్లీషు హిందుస్థానీపదములు వచ్చినవిగాని లేనిచో నవియు రాకయుండు నేమో— ఏది యెట్లున్నను దేశ్యపదములను సర్వసాధారణముగ వాడుకొనుటయుఁ దక్కినపదముల నంత సాధారణముగ వాడుకొనకపోవుటయు నిర్వివాదాంశము. గ్రంథస్థమగుభాషయందుఁ గూడ దేశ్యపదములే చాల నెక్కువగ నుండు ననుటకు సందేహము లేదు. దీనికి నిదర్శనముగ మహాకవుల గ్రంథములనుండి దిఙ్మాత్రముగఁ గొన్ని పద్యముల నెత్తి వానియందలి సంస్కృత సమసంస్కృత సమేతరపదముల లెక్కపెట్టి చూతము.

నన్నయభట్టు.

మ. కురువృద్ధు ల్గురువృద్ధబాంధవు లనేకు ల్చూచుచుండ న్మదో
ద్ధురుఁడై ద్రౌపది నట్లు చేసినఖలున్ దుశ్శాసనున్ లోకభీ
కరలీలన్ వధియించి తద్విపులవక్షశ్శైలరక్తౌఘ ని
ర్ఝర ముర్వీపతి చూచుచుండ నని నాస్వాదింతు నుగ్రాకృతిన్.

భార. సభా. 2. [27 సంస్కృతము, 19 తెనుఁగు.]

తిక్కన.

శా. ఏమీ! పార్థుఁడు నీవు దండిమగలై యీవచ్చుకౌరవ్య సం
గ్రామక్షోభము బాహుదర్పమునఁ దీర్పన్ బెద్ద మిత్తెక్కి మి
మ్మెన్న మెల్లన్ వెఱఁ గంది చంచెదను గాకీనారికిం బోయి రా
భీముం డిత్తఱి రిత్తమాటలకుఁ గోపింపండు నూ పెంపఱన్.

ఉద్యో. ఆ. 3. [7 సం. 40 తె.]

ఎఱ్ఱాప్రగడ.

మ. తనకావించిన సృష్టి తక్కొరులచేతంగాదు నా నేముఖం
బునఁ దాఁబల్కినపల్కు లాగమములై పొల్పొందు నావాణి న
త్తనునీతం డొకరుండునాఁ జనుమహత్త్వాప్తిం గవిబ్రహ్మనా
వినుతింతుం గవితిక్కయజ్వ నఖిలోర్వీదేవతాభ్యర్చితున్.

హరివంశము. [16 సం. 30 తె.]

మంత్రిభాస్కరుఁడు.

ఉ. ఈ కొఱగాని కార్య మిటు లెవ్వఁడొకో యనుకూలశత్రుఁడై
నీకుఁ బ్రియంబుగాఁ బలికె నీవును నిత్తెఱఁ గాచరింపఁగా
రాక తలంచిచూడ నిది రాక్షసవంశవినాశకాలమో
కా కటుగాన నీకొనునె కాదనకీదృశ మెవ్వఁడేనియున్.

రామాయణము. అర. ఆ. 2. [8 సం. 36 తె.]

మారన.

ఉ. ఎక్కడనుండివచ్చె నతఁ డీతుహినాద్రికి వేడ్కనూని యే
నక్కట యక్కుమారు రుచిరాకృతి యాదట నేల చూచితిన్
మక్కువ నేల నాదుమది మన్మథుఁ డేచఁదొడంగె నాకయో
దిక్కఁక నెవ్వరిచ్చట మదీయు లటంచు దురాశ యేఁటికిన్.

మార్కండేయపురాణము. ఆ. 5. [10 సం. 31 తె.]

నాచనసోముఁడు.

చ. తిరిసినకూడు తెచ్చి నలుదిక్కులబోడలు తిండివెట్టఁగాఁ
బెరిఁగినపొట్టతోడ నొకవెంటపయిం దొరవ్రాలె నెవ్వరిన్
సరకుగొనండు పట్టుకొని చాఁగఁఅగొన్న బలే యెఱుంగుఁ డ
క్కరిబలుమోపుమోచు నయగారితనం బికువుట్టి గట్టినన్

చ. వెఱిగితిగాక నీవు నొక ప్రగ్గడవే సభ లుండుభంగి ము
న్నెఱుఁగనివాఁడవై భ్రమసి యెవ్వరిముందఱ నేమిమాటలో
యఱచిరి వారిజంకెలకు నంతటఁ జొప్పడి వచ్చి తిచ్చటన్
గఱువఁగవచ్చునే బలిమి గాడిదకుం బులితోలు గప్పినన్.

హరివంశము. [సం. 5. 68. తె.]

శ్రీనాథుఁడు.

ఉ. ఎట్టు పురాణము ల్పదియు నెన్మిదిఁ జెప్పితి వెట్టువేసముల్
గట్టితి వేర్పఱించి నుడికారము సొంపెసలార భారతం

పెట్టు రచించి తీవు ఋషివై ట్టయి తొక్కదినంబుమాత్రలోఁ
బొట్టకు లేక తిట్టెదవు పుణ్యగుణంబులరాశిఁ గాశికన్.

కాశీఖండము. [12. సం. 25. తె.]

బమ్మెరపోతరాజు.

శా. ఏరా దక్ష యదక్షమానస వృథా యీ దూషణం బేలరా
యోరీ పాపము లెల్లఁబో విడువురా యుగ్రాక్షుఁ జేపట్టురా
వైరం బొప్పదురా శివుం దలఁపురా వర్ణింపురా రాజితోం
కారాత్ముం డగునీలకంఠుఁ డెగడంగారాదురా దుర్మతీ.

వీరభద్రవిజయము, ఆ. 1. [15. సం. 25. తె.]

పిల్లలమఱ్ఱి పినవీరన్న.

ఉ. కాఁకనెదిర్చి సంగరముఖమ్మున హెచ్చిన రాజవంశముల్
గూఁకటివేళ్లతోఁ బెఱికి గోత్రవధంబును జేసి సట్టి యా
వ్రేఁకపుఁగీడుగాక ప్రజనేఁచఁదలంచిన గోరుచుట్టుపై
రోఁకటిపోటుచాడముగ రోసి జను ల్ననుఁజూచి తిట్టరే.

జైమినిభారతము. [8. సం. 31 తె.]

కృష్ణదేవరాయలు.

సీ. వాతెఱతోఁటికై పడి మాటలాడదు కుటిలవృత్తి వహించెఁ గుంతలంబు
లక్షులు సిరులురా నరచూడ్కిఁ గనుఁగొనె, నాడించె బొమగొనియాననంబు
పనుగొమల్నైగయ వక్షము పేక్షఁగి పెకొత్తె బాణిపాదము పెత్తివాఱఁదొడఁగె
సారెకుమధ్యంబు దారిద్ర్యము లెచెప్పె ఱోచ్పోర్వ్యకటుఁలోఁగఁబొచ్చె మేను
గీ. వట్టిగాంభీర్యమొక్కఁడు పెట్టుకొనియె, నాభినానాఁటికీగతి నాఁటిపొందు
చవుకయైనట్టి యిచ్చట చనదునిలువ, ననుచుజాఱెవకరణి బాల్యంబుజాఱె

ఆముక్తమాల్యద, ఆ. 5. [16. సం. 54. తె.]

అల్లసాని పెద్దన్న.

ఉ. ఎంతతపంబుచేసి జనియించినవారొకొ మర్త్యభామినుల్
కాంతుఁడవజ్ఞచేసినను గాయముఁబాయుదు రే సమర్త్యనై
చింతలవంతలంజివికి సిగ్గరితిఁ మృతిలేని నాదుచే
ల్వింతయు శూన్యగేహమున కెత్తినదీపిక యయ్యె నక్కటా.

మనుచరిత్ర. ఆ. 3. [14. సం. 27. తె.]

నంది తిమ్మన్న.

మ. జలజాతాసనవాసవాదిసురపూజాభాజనంబై తన
ర్చులతాంతాయుధుకన్నతండ్రిశిర మచ్చోవామపాదంబునన్
దొలఁగంద్రోచె లతాంగి యట్లయగు నాథుల్నేరముల్సేయఁ జే
రలుకం జెందినయట్టికాంత లుచితవ్యాపారము ల్నేర్తురే.

పారిజాతాపహరణము. [17. సం. 26. తె.]

పింగళి సూరన్న.

మ. తమిఁబూఁదీఁగెల తూఁగుటుయ్యెలలఁ బంతాలాడుచుందూఁగు నా
కొమరుం బ్రాయపుగబ్బిగుబ్బెతల యంఘ్రుల్చక్కఁగాఁజాఁగి మిం
టిమొగంబై చనుదెంచు శీవిఁగనుఁగొంచే దివ్యమౌనీంద్రు నా
కమృగీనేత్రలమీఁదఁ గయ్యమునకుం గాల్ద్రాఁచులాగొప్పెదుర్.

కళాపూర్ణోదయము, ఆ. 1. [7. సం. 34. తె.]

రామరాజభూషణుఁడు.

శా. రాజీవాక్షులనేఁచుపాతకివి, చంద్రా, రాదవానివు? నీ
రాజత్వంబునఁ జక్రముల్మనియెనో రంజిల్లి సత్సంతతుల్
తేజంబందెనొ? డిందెనో యహిభయోద్రేకంబు, తాఁ జెల్ల రే!
రాజై పుట్టుట రశ్మిమాత్రఫలమే? రాజౌటదోషార్థమే?

వసుచరిత్ర, ఆ. 4. [21. సం. 22. తె.]

చేమకూర వేంకటకవి.

చ. శివుఁడిటుఁరమ్మటంచు దయచేసిన వోఁ కల కెక్కి తుగ్రవై
భవమునఁ జూచుచో సడుఁగు బట్టితి వేమనవచ్చు నీగుణం
బవునవు నందిన న్నిగయు నందకయున్నను గాళ్లఁబట్టికొం
దువు హరిణాంక వేళకొలఁదుల్గద నీ నడకల్గలంపఁగన్.

విజయవిలాసము, ఆ. 3. [8. సం. 36. తె.]

ముద్దుపళని.

గీ. తనదుమట్టెంత తానెంత తానెయింత, చేయఁజూచిన నేనెంత చేయరాదు
వేలువాఁచిన కోలంత విరివియైన, కోలువాఁచిన నదియెంత మేలుగనునొ.

రాధికాసాంత్వనము. [దీనియందు సంస్కృతపదములు లేవు.

కంకంటి పాపరాజు.

మ. పలుతావుల్వెదచల్లు తెమ్మెరలు పైపైఁ డాయ కేరాజవ
న్నెలగాయన్ మధుపాళిమ్రోయఁ గలకంఠీపాళికూయన్ మరు

ల్లలనల్గానముచేయ నొంటి నిశివేళం దోఁటలో నైందవ్రా
పల వేదిన్వసియించు పాంథుని స్మరాపస్మారముల్సేరవే.

ఉత్తరరామాయణము, ఆ. 4. [17. సం. 27. తె.]

మండపాక పార్వతీశ్వరకవి.

ఉ. వ్రాయఁడు లెక్క లొక్కటిగ రంగడరంగ మెఱుంగుపూఁతలఁ
బూయఁడు భిత్తిభాగముల ముఖ్యవిధానములందు మందతం
బాయఁడు బాంధవాదు లగువారికిఁ జేయఁగలట్టి సత్కృతుల్
చేయఁడు వేఱె మీకిపుడు చెప్పఁగనేటికి మీరెఱుంగరే.

రాధాకృష్ణసంవాదము. ఆ. 2. [8. సం. 38. తె.]

పై యుదాహరణములవలనఁ జాలమట్టుకు సంస్కృత సమేతరపదములు సంస్కృతసమములకంటె నెక్కుడుగ నున్నవని తెలియఁగలదు. ఆయా పద్యములు కవీశ్వరుల రచనకు ముఖ్యోదాహరణములుగ నెంచవచ్చు నని తలంచెదను. ప్రతిగ్రంథమును దీసికొని లెక్కించినను బై విషయము స్థిరపడునని నానిశ్చయాభిప్రాయము. ఈ లెక్కించుటలోఁ బదములే కాక ప్రత్యయములును లెక్కలోనికి రావలసినదే కాక యాయాప్రత్యయములును బదములును నెన్నిసార్లుపయోగించిన నన్నిసారులు లెక్కింపవలయును. ఇతరభాషాపదములును నట్లులే లెక్కింపఁబడినవోఁ దప్పక దేశ్యపదసంఖ్య చాలహెచ్చుగ నుండు ననుటకు సందేహము లేదు. ఇదిగాక రసపుష్టి గలకావ్యములం దెల్ల దేశ్యపదము లెక్కుడుగ నుంషును. పదాడంబరము కొఱకును, పాండిత్యప్రకర్ష కొఱకును నన్యదేశ్యపదపూర్ణములుగఁ గావ్యముల నొనరించినచో రసమును, అర్థగాంభీర్యమును గొంత చెడకపోదు. నిత్యమును మనజిహ్వాగ్రమున నుండుమాటలు మనకు సుబోధములుగా నుండు ననుట వేఱె చెప్ప

ఆఱవ ప్రకరణము.

సమాస ప్రకరణము.

సంధిప్రకరణమున వర్ణవిధిని గూర్చిన నియమములు వివరింపఁబడినవి. సంస్కృతమున నజ్ఝల్లులలో నెవ్వియైన నవ్యవధానముగ నొకదానికొకటి పరమైనయెడల నేదియో యొకవిధమగుసంధి కలుగుచుండును. ఆ వర్ణములకుఁ గాని, యా వర్ణములు గల పదములకుఁగాని యర్థవిషయమున నెట్టి సంబంధము నుండనక్కఱలేదు. ఉదా. "తిష్ఠతు దధ్యశానత్వం శాకేన." ఇచట 'దధి'యను పదమునకును 'అశాన' అను క్రియకును నర్థసంబంధము లేకున్నను సంధి కలుగుచున్నది. "తిష్ఠతు కుమారీచ్ఛత్రం హర దేవదత్తాత్." ఇచట 'కుమారీ' శబ్దమునకును "ఛత్ర" శబ్దమునకును నర్థసంబంధము లేకున్నను సంధియందు 'తుక్కు' కలుగుచున్నది.

కాని, పదము లట్లర్థసంబంధము లేకయే కలియవు. అవి యట్లు కలియుటకు సమర్థములై యుండవలెను; అనఁగా వాని కర్థసంబంధ ముండవలెను. ఎట్లన, "కష్టం శ్రితః" (కష్టము నాశ్రయించినవాఁడు) అనుదానియందు 'కష్ట,' 'శ్రిత' శబ్దముల కర్థసంబంధముచేఁ గలియుటకు సామర్థ్యము గలదు; కాఁబట్టి యవి సమసించి "కష్టశ్రితః" అను ద్వితీయాతత్పురుషసమాస మేర్పడుచున్నది, కాని, "పశ్య దేవదత్త కష్టం, శ్రితో విష్ణుమిత్రో గురుకులమ్" అను వాక్యములందు "కష్టం, శ్రితః" అను శబ్దముల కర్థసంబంధము లేకుండుటచే సమసించుటకు వానికి సామర్థ్యము లేదు. కావుననే, "సమర్థంబులగు పదంబు లేకపదంబగుట సమాసం బనఁబడును" అని వైయాకరణులు నిర్వచింతురు.

సామర్థ్యము (1) వ్యపేక్షాసామర్థ్యము (2) ఏకార్థీభావసామర్థ్యము అని రెండువిధములు. రెండుపదములు సమసింప సమర్థములై యున్నను సమసింపక, అనఁగా రెండును గలిసి యేకపదముగాక వాక్యమున వేర్వేఱుగ నిలిచియున్నను నాకాంక్షచే వానిసంబంధము స్పష్టపడవచ్చును. 'రాజుయొక్క పురుషుఁడు' అనునప్పుడు 'రాజు' 'పురుషుఁడు' అను రెండుపదములును సమర్థములై యున్నను ఏకపదముగ సమసింపలేదు. "ఎవనిపురుషుఁడు" అని ప్రశ్నింపఁగా "రాజుయొక్క పురుషుఁడు" అను ప్రత్యుత్తరమునందు వానికిఁ గల సంబంధము వ్యక్తమగుచున్నది. ఇట్టి సామర్థ్యమునకు వ్యపేక్షాసామర్థ్యమని పేరు. కాని, యా రెండును సమసించి 'రాజపురుషుఁడు' అని యేకార్థీభావమును బొందుట యేకార్థీభావ సామర్థ్య మనఁబడును. సాధారణముగ

నేకార్థీభావసామర్థ్యము గల పదముల సమాసములకే సమాససంజ్ఞను వైయాకరణు లంగీకరించియున్నారు.

తెనుఁగున సమాసములు (1) సాంస్కృతికములు (2) ఆచ్ఛికములు (3) మిశ్రములు—అని మూఁడువిధములుగ నుండును. అందు సాంస్కృతిక సమాసములు (i) సిద్ధములు (ii) సాధ్యములు అని రెండువిధములు. సంస్కృతమునం దేర్పడిన సమాసములకే తెనుఁగునఁ దత్తత్ప్రత్యయములు చేరఁగాఁ గలిగినవి సిద్ధసాంస్కృతిక సమాసములు. సంస్కృతపదములు తత్సమములై సమసించినయెడల నట్టి సమాసములు సాధ్యసాంస్కృతిక సమాసములనఁబడును. తద్భవ, దేశ్యపదములలో నేవియైనను గలిసి యేర్పడిన సమాసము లాచ్ఛికములు; అనఁగా నిట్టిసమాసములందలి పదములన్నియు దేశ్యములయికాని, అన్నియుఁ దద్భవము లయికాని, తద్భవదేశ్యపదములు కలిసికాని యుండవచ్చును. మిశ్రసమాసమందు సంస్కృతసమపదములతో నాచ్ఛిక పదములు చేరును.

(1) i. సిద్ధసాంస్కృతిక సమాసములు—విశ్వవిద్యాలయము, ఆంధ్రభాషాచరిత్రము, ఆనందముద్రాశాల, రాధాకృష్ణులు.

ii. సాధ్యసాంస్కృతికములు: నదిజలము, జనకునాజ్ఞ, రాముని భార్య.

(2) ఆచ్ఛికసమాసములు— i. కేవల తద్భవపదములు (అర్వాచీన తద్భవములు) చేరినవి. అంచరవుతు, బంగారుకంటె.

ii. కేవలదేశ్యములు (ప్రాచీనతద్భవములు) చేరినవి—కనువినికి. కాయగూరలు.

iii. తద్భవదేశ్యములు కలిసినవి—చెలువునీరు, సిరిచెలువుఁడు, తెల్లగాడిద.

(3) మిశ్రసమాసములు: మంచిరాజు, నల్లయశ్వము, సిరివిభుఁడు.

(1) i. సిద్ధసాంస్కృతిక సమాసములు.

సిద్ధసాంస్కృతిక సమాసములనుగూర్చి సాధారణముగఁ దెనుఁగు వ్యాకరణములందు చెప్పు నాచారము లేదు. కాని, తెనుఁగు గ్రంథములందు సంస్కృత సమాసజ్ఞానములేనిదే జరుగదు. సంస్కృతవ్యాకరణము నభ్యసించినఁగాని యాజ్ఞాన మలవడదు. సంస్కృత సమాసముల నన్నిటిని దెనుఁగున విభక్త్యాది ప్రత్యయములనుజేర్చి యుపయోగింపవచ్చునను నొక యభిప్రాయము గలదు. ఇదితప్పు. సంస్కృతమునందలి సమాసములనన్నిటి నున్నవున్నట్లుగాని, తదర్థబోధక ప్రత్యయాదులనుజేర్చి కాని, ప్రయోగింప వీలు లేదు. సంస్కృతసమాసములలోఁ గొన్నివిధములు మాత్రము తెనుఁగునఁ

ప్రచారమం దున్నవి. అవిధములందయినను దత్తత్సూత్రముల ననుసరించిన కొన్ని సమాసములు మాత్రము తెనుఁగున నుపయోగింపవచ్చును. అట్టివానినే యితరముల నుపయోగింప వీలులేదు; అట్టి సమాసములు తెనుఁగున స్థిరపడ లేదు. సంస్కృతవ్యాకరణమువలన సాధ్యములగునని యింతవఱకుఁ దెనుఁగున స్థిరపడని సమాసములను కల్పించుట సమంజసముకానట్లు తోఁచుచున్నది. ఈక్రింద సిద్ధసంస్కృత సమాసముల నిష్పత్తివిధానము వివరింపఁబడుచున్నది. ఆయా స్థలములందు తెనుఁగునఁ బ్రయోగింపఁబడని సమాసరూపములును తెలుపఁబడును.

సంస్కృతమున సమాసము లెన్నివిధము లనువిషయమున ననేకు లనేకవిధములుగఁ జెప్పియున్నారు. "తత్పురుష, బహువ్రీహి, ద్వంద్వంబులని సమాసంబులెల్లం ద్రివిధంబులై యుండు" నని చిన్నయసూరి యొక యభిప్రాయమును వెల్లడించెను. ఇవిగాక అవ్యయీభావమను నొకసమాసమును గూర్చి సిద్ధాంతకౌముది వివరించుచున్నది. ప్రాదిసమాసములు, ఉపపద సమాసములు మొదలగు మఱికొన్ని సమాసములను గొందఱు ప్రత్యేకించి యున్నారు. "కేవలసమాసము" లను విభాగమును గూడఁ గొందఱు తెలిపిరి.

I. కేవలసమాసము.

శబ్దములు ప్రత్యేకముగా సుబంతాదులై యుండియు లోపాదులను బొందక యర్థవశమున వాక్యమునందు గలిసియున్నచో నవి కేవలసమాసము లనఁబడును. ఇట్టివి సమాసము లగునా యనుసందేహ ముదయింపకపోదు. అయినను నిట్టివానినిగూడ సమాసములుగనే కొందఱు పరిగణింతురు. వాగర్థా+ ఇవ = వాగర్థావివ; జీమూతస్య + ఇవ = జీమూతస్యేవ; మొదలయినవి కేవలసమాసములు.

సమాసమందు సుబంతము సమర్థమగుపదముతోఁ గలియును. ఆ సమర్థమగుపదము సుబంతమయినను కావచ్చును; లేదా, తిఙాదులలో నేదియైనఁ గావచ్చును. సుబంతపదమునకు ధాతువనికాని, ప్రాతిపదికమని కాని సంజ్ఞ కలిగినప్పుడు దానికిఁజేరిన సుప్ప్రత్యయము లోపించును.

II. అవ్యయీభావము.

అవ్యయము సమర్థమగు పదముతోఁగలిసి యేర్పడిన సమాసమునకు 'అవ్యయీభావ'మనిపేరు. అవ్యయీభావసమాసములు సాధారణముగ నపుంసకలింగములై యుండును. కావున నవి తెనుఁగునఁ జేరునప్పుడు సంస్కృత నపుంసకలింగ శబ్దములు తెనుఁగునఁ దత్సమము లగునప్పుడు వర్తించువిధులు వీనికిని వర్తించును.

పాణిని సూత్రములందు ప్రథమా విభక్త్యంతముగ చూపఁబడినది సమాసమందు ఉపసర్జనమను సంకేతమును పొందును. ఉపసర్జనత్వమును పొందు పదము సమాసమునఁ బూర్వపదముగాఁ బ్రయోగింపఁబడును. 'శ్రిత, అతీత, గత, అత్యస్త, ప్రాప్త, ఆపన్న, అను పదములతో ద్వితీయచేరి సమాసమగును' అను సూత్రమున 'ద్వితీయ' అనునది ప్రథమాంతముగా నిరూపింపఁ బడినది. కాఁబట్టి, ద్వితీయా విభక్త్యంత పదములు శ్రిత, అతీత, గత, అత్యస్త, ప్రాప్త, ఆపన్న, అనుపదములతోఁ గూడునప్పుడు ఉపసర్జనమగును. 'కష్టమును + శ్రితుఁడు' అను విగ్రహమున 'కష్టమును' అనునది ద్వితీయాంతముగా నున్నది. కావున నది యుపసర్జనము. అది సమాసమునఁ బూర్వపదమగును; అప్పుడు దాని విభక్తిప్రత్యయము లోపింపఁగా నది ప్రాతిపదికరూపమును బొంది 'కష్ట' అగును; రెండు పదములును సమసించి 'కష్టశ్రితుఁడు' అను రూప మేర్పడును.

సమసించు పదములలో నొకదాని విభక్తిప్రత్యయము విగ్రహమునందు మాఱక, రెండవదాని విభక్తి మాఱుచుండినచో, విభక్తిప్రత్యయము మాఱని సుబంతపదమునకును ఉపసర్జనమనియే సంకేతము. కాని, యీ యుపసర్జనత్వము నొందిన పదము సమాసమునఁ బూర్వపదముగా నుండ నక్కఱ లేదు. ఉదా. కౌశాంబినుండి నిష్క్రాంతుఁడు=నిష్కౌశాంబి; కౌశాంబినుండి నిష్క్రాంతుని=నిష్కౌశాంబిని; కౌశాంబినుండి నిష్క్రాంతునితో=నిష్కౌశాంబితో; కౌశాంబినుండి నిష్క్రాంతునికొఱకు=నిష్కౌశాంబికొఱకు; కౌశాంబినుండి నిష్క్రాంతునియందు = నిష్కౌశాంబియందు. ఈ యుదాహరణమున 'కౌశాంబినుండి' యను సుబంతము మాఱకుండినదే యది యుపసర్జనమగును; లేకున్నఁగాదు రాజుయొక్క కుమారి=రాజకుమారి; రాజుయొక్క కుమారిని=రాజకుమారిని; రాజుయొక్క కుమారివలన = రాజకుమారివలన—ఈ యుదాహరణమునందు కుమారీశబ్దముపై విభక్తి ప్రత్యయము మాఱుచుండుటచే నా పదమున కుపసర్జనత్వము కలుగదు.

సమాసమందలి రెండవపదము 'గో' శబ్దమయికాని, స్త్రీ ప్రత్యయాంతమయికాని యున్నయెడల నాపదముల తుది దీర్ఘాచ్చునకు హ్రస్వము కలుగును: ఉదా. చిత్రమైనగోవు = చిత్రగువు; శబలమైనగోవు = శబలగువు. (ఇట్టి రూపములు తెనుఁగువాఙ్మయమున మృగ్యములు.) నిః + కౌశాంబి = నిష్కౌశాంబి; అతి + ఖట్వా = అతిఖట్వ; తెనుఁగున. (ఉత్వము) + డుజ్ఞు= అతిఖట్వుఁడు. అతి + మాలా = అతిమాల; తెనుఁగున: (ఉత్వము) + డుజ్ఞు= అతిమాలుఁడు. అట్టిపద ముపసర్జనము కాకున్న నీ కార్యము కలుగదు. 'రాజ్ఞః భార్యా' అను విగ్రహమున రాజన్ శబ్దమున కుపసర్జనత్వ కలదుగాని భార్యా

శబ్దమునకు లేదు. కావున వానిసమాసము 'రాజభార్యః' అనియై తెనుఁగున రాజభార్యుఁడు అను సమాసము కలుగదు; సంస్కృతమున 'రాజభార్యా' అని సమాసము సిద్ధించి, తెనుఁగునఁ దుది దీర్ఘాచ్చునకు హ్రస్వము కలుగుటచే 'రాజభార్య' యనియగును. అట్లే, స్త్రీ ప్రత్యయములు చేరుటవలన నేర్పడిన స్త్రీ ప్రత్యయాంతములు కాని పదములందు సంస్కృతసమాసమున దీర్ఘాచ్చునకు హ్రస్వముకలుగదు. అతి + లక్ష్మీః, అతి + శ్రీః, అనువానియందు లక్ష్మీః, శ్రీః, అనుపదములు స్త్రీప్రత్యయములు చేరుటవలన స్త్రీలింగములయినవికావు; స్వతస్సిద్ధముగనే యవి స్త్రీలింగములు; కాఁబట్టి సంస్కృతమున వాని సమాసములు 'అతిలక్ష్మీః' అతిశ్రీః' అనికావు. తెనుఁగున తత్సమములగునపుడు అతఁడతిలక్ష్మి; 'అతఁడతిశ్రీ' యనియగును; కాని, యిట్టి రూపములు తెనుఁగునఁ గానరావు.

అదంతమయిన అవ్యయీభావము తుది సుప్ప్రత్యయము లోపింపదు; కాని, పంచమీ ప్రత్యయమయినఁదప్ప నా సుప్పునకు 'అమ్' అని యాదేశమగును. ఉదా. అపదిశమ్, తెనుఁగు. అపదిశము. ఇచట 'దిశయోఃమధ్యే' (రెండు దిశలకు మధ్యమందు) అని విగ్రహము; ఇందు దిశాశబ్దము సమాసమున రెండవపదమగుచు నుపసర్జన సంజ్ఞను బొందుచున్నది. కావున, 'నిష్కౌశాంబిః' యని సంస్కృత సమాసమయినట్లే నిదియును 'అపదిశయోః' అని కావలసెను. కాని, యీ సూత్రము ప్రకారము సప్తమీ ద్వివచన ప్రత్యయమగు 'ఓస్' స్థానమున 'అమ్' చేరి 'అపదిశమ్' అని సమాసమేర్పడినది. అదంతమయిన యవ్యయీభావసమాసములగుటవలన 'అధిహరి' మొదలగువానియందు అమాదేశము కలుగదు. పంచమీవ్యతిరిక్త విభక్తుల కనుటచేత 'ఉపకుంభాదానయ' అనియే యనవలెనుగాని 'ఉపకుంభమానయ' అని సంస్కృతమున ననఁగూడదు.

తృతీయాసప్తమీ విభక్త్యంతములగు పదములకు అమాదేశము బహుళముగా నగును. 'అప + దిశా' అను పదములకు ప్రథమా, ద్వితీయా, చతుర్థీ, పంచమీ, షష్ఠీ, విభక్తులందు 'అపదిశమ్' అనియు, తృతీయయందు 'అపదిశమ్, అపదిశేన' అనియు, సప్తమియందు 'అపదిశమ్, అపదిశే' అనియు సమాసములు సంస్కృతమున సిద్ధించును. తెనుఁగున నీ రూపముల కన్నిటికి 'అపదిశముగన్' 'అపదిశమున' 'అపదిశము' అనురూపములు గలుగును. అవ్యయీభావ సమాసమునకు 'సమృద్ధి' యనునర్థము గలుగునప్పుడు, సమాసమునందు నదీవాచకపదములు చేరినప్పుడును, సమాసమందలి యొకపదము సంఖ్యావాచక మయినప్పుడును, అమాదేశము నిత్యము: ఉదా. సుమద్రము

మద్రులసమృద్ధి ; సుమగధము = మగధులసమృద్ధి: ఇట్లే, ఉన్మత్తగంగము, లోహితగంగము, ఏకవింశతిభారద్వాజము మొదలయినవి.

అవ్యయీభావ సమాసములం దవ్యయములకు సాధారణముగ నీయర్థములలో నొకటి యుండును:

(1) విభక్తి వచనము: ఉదా. అధిహరి. ఇందు 'అధి' అను నుపసర్గము నకు సప్తమ్యర్థము గలదు; కావున సప్తమ్యంత పదములకుఁ గలుగు కార్యము దీనికిని గలిగి, 'అధి' యుపసర్జనమయి సమాసమునఁ బూర్వపదముగ నిలిచి, సమాసము నపుంసక లింగమగుచున్నది.

(2) సమీపవచనము: ఉదా. ఉపకృష్ణమ్ = కృష్ణునికి సమీపము. తెనుఁగు: ఉపకృష్ణము. కాని, యన్ని సమీపార్థ కావ్యయములకును సమాస కార్యములు కలుగవు. అభితః, పరితః, సమయా, నికషా, హా, అను నవ్యయములు ద్వితీయాకారకము గలవి. అట్లే, అన్యార్థకావ్యయములును, ఆరాత్, ఇతర, ఋతే, అనునవియుఁ బంచమీకారకము గలవి వీనిలో సమయా, నికషా, ఆరాత్, అనునవి సమీపవాచకావ్యయము లయినను సమాసము లందు చేరవు. ఉదా: సమయాగ్రామమ్, నికషాలంకా, ఆరాద్వనాత్ మొదలయినవి.

(3) సమృద్ధివచనము: ఉదా. సుమద్రమ్ (తెనుఁగు: సుమద్రము); సుమగధమ్ (తెనుఁగు: సుమగధము) మొదలయినవి.

(4) వ్యృద్ధివచనము: 'వ్యృద్ధి' యనఁగా వృద్ధిలేమి. ఉదా: దుర్యవనమ్ (తెనుఁగు: దుర్యవనము).

(5) అభావ వచనము: ఉదా. నిర్మక్షికమ్ (తె. - ము); నిర్మశకమ్ (తె. - ము) మొదలయినవి.

(6) అత్యయవచనము: అత్యయమనఁగా 'పోవుట, నశించుట.' ఉదా: నిర్హిమమ్ (తె. - ము); అతిహిమమ్ (తె. - ము.).

(7) అసంప్రతివచనము: ఉదా. అతినిద్రమ్ (తె.-ము.) = వేళయతిక్రమించిన నిద్ర.

(8) శబ్దప్రాదుర్భావ వచనము: ఉదా. ఇతిహరి = హరియను శబ్దము. వైష్ణవ గృహమున 'ఇతిహరి' వర్తించుచున్నది = హరి! హరి! యను శబ్దము వినఁబడుచున్నది.

(9) పశ్చాద్వచనము. ఉదా: అనువిష్ణు (తె. - వు) = విష్ణునివెంబడి.

(10) యథార్థవచనము: 'యథా' అను నవ్యయమునకు నాలుగర్థములు గలవు. అవి యీ యుదాహరణములవలన స్పష్టము లగును. ఉదా. (1) అను

రూపమ్ (తె.-ము) = తగినట్లు; (2) ప్రత్యర్థమ్ (తె.-ము) = అర్థము ననుసరించి; (3) యథాశక్తి = శక్తినతిక్రమింపక (4) సహరి = హరినిపోలిన.

(11) ఆనుపూర్వ్యవచనము: ఉదా. అనుజ్యేష్ఠం ప్రవిశంతు భవంతః = తాము అనుజ్యేష్ఠము (గా) ప్రవేశింతురుగాక; అనఁగా మొదట అందఱికంటెఁ బెద్దవాఁడు, తరువాత నంతకంటె చిన్నవాఁడు, ఈ రీతిగా వయసునుబట్టి యని యర్థము.

(12) యౌగపద్యవచనము: ఉదా. సచక్రం దేహి = చక్రముతోఁ గలిపి యిమ్ము; ఇచట 'సహ' అను నవ్యయమునకు 'స' ఆదేశమయినది; కాలార్థమున 'సహ' కు 'స' ఆదేశము కాదు. 'సహపూర్వాహ్ణము' అనవలెనుగాని, 'సపూర్వాహ్ణము' అని యనఁగూడదు.

(13) సాదృశ్య వచనము: ఉదా. ససఖి = మిత్రునివలె. (10) లో యాథార్థ్య వచనమున సాదృశ్యార్థమిమిడియున్నను గుణభూత సాదృశ్యార్థమునను సమాసము గలుగునని చెప్పుట కీ యర్థము పునరుక్తము చేయఁబడినది.

(14) సంపత్తి వచనము: ఉదా. సక్షత్త్రమ్ (తె. - ము); సమృద్ధి యనఁగా ఎక్కువతనము: సంపత్తి యనఁగా స్వభావానుకూలత.

(15) సాకల్యవచనము: ఉదా. సతృణమ్ (అత్తి), తె.-ము (తినును); అనఁగా తృణముకూడ విడువక యని యర్థము. కేవలము. గడ్డిపోచను కూడ తినునని యర్థము కాదు. సమస్తమును, దేనిని విడువకుండ నని యర్థము.

(16) అంతవచనము: ఉదా. సాగ్ని = అగ్నిని గూర్చిన వేదమందలి తుది యధ్యాయముతోఁ గూడనని యర్థము.

'యథా' యను నవ్యయము సాదృశ్యార్థమునఁగాక తక్కిన యర్థములందు సమాసములందుచేరును: ఉదా. యథావృద్ధమ్ బ్రాహ్మణానా మామంత్రయస్వ = వృద్ధబ్రాహ్మణుల వరుసతోని పిలువుము. ఇచట సాదృశ్యార్థము లేదు. "యథాహరి స్తథాహరః" అనుచోట సాదృశ్యార్థము కలదు కావున సమాసము కలుగదు.

'యావత్' అను నవ్యయము అవధారణార్థమున సమాసమునందు కలియును: ఉదా. యావత్తైలమ్ తావద్వ్యాఖ్యానమ్ = ఎంతవఱకు దీపమునకు చమురుండునో అంతవఱకు వ్యాఖ్యానము; యావదమత్రం బ్రాహ్మణానామామంత్రయస్వ = కుండలెన్ని యున్నవో అంతమంది బ్రాహ్మణులను పిలువుము; యావచ్ఛ్లోకం ప్రణామాః = శ్లోకములెన్ని యున్నవో అన్నినన్ని ప్రణామములు. తెనుఁగున: యావత్తైలము; యావదమత్రము; యావచ్ఛ్లో

కము. అవధారణార్థమునఁగాక యితరార్థములందు సమాసము కలుగదు: ఉదా. యావద్దత్తం తావద్భుక్తమ్ (మయా) = 'ఇచ్చినంత కాలమును తింటిని' అనఁగా ఎంతతింటినో తెలియదని యర్థము; కావున సమాసము సిద్ధింప లేదు.

'ప్రతి' యను నవ్యయము మాత్రార్థమున, అనఁగా 'కొంచెము' అను నర్థమున సుబంతముతో సమసించును: ఉదా. శాకప్రతి = కొంచెముకూర; సూపప్రతి = కొంచెముపప్పు. మాత్రార్థము లేనప్పుడు: 'వృక్షం వృక్షం ప్రతి విద్యోతతే విద్యుత్' = మెఱపు వృక్షము వృక్షమువైపునను మెఱయు చున్నది. ఇచట సమాసము కలుగలేదు. ఇట్టి సమాసములకు దెనుఁగునఁ బ్రచారము లేదు.

అక్ష, శలాకా, పదములును, సంఖ్యావాచకపదములును, 'పరి' అను నవ్యయముతో సమసించును. అక్ష, శలాకా, పదములు జూదమందలి పాచికలని యర్థము: ఉదా. అక్షపరి, శలాకాపరి, ఏకపరి. ఇట్టి సమాసములకును దెనుఁగునఁ బ్రచారము లేదు

అప, పరి, బహిస్, అను నవ్యయములును, 'అంచు' అను ధాతువంతమందు గల యవ్యయములును (అనఁగా 'ఉదంచ్,' 'ప్రాంచ్' మున్నగునవి) పంచమీ విభక్త్యంతములతో వైకల్పికముగా సమసించును: ఉదా. అప విష్ణు సంసారః, అపవిష్ణోః సంసారః (సంసారము విష్ణువునకు బయటనున్నది): పరిత్రిగర్తేభ్యః = త్రిగర్తదేశమునకు చుట్టును, బహిర్గ్రామం, బహిర్గ్రామాత్ = గ్రామమునకు బయట, ప్రాగ్గ్రామం, ప్రాగ్గ్రామాత్ = గ్రామమునకుఁ దూర్పున. తెనుఁగునఁ బంచమీసమాసములతోడి సమాసములు కలుగవు.

'ఆఙ్' అను నవ్యయము మర్యాద, అంతవఱకు, అభివిధి = హద్దును కలుపుకొని, అను నర్థములందు సుబంతములతో వైకల్పికముగా సమసించును: ఉదా. మర్యాదార్థము: ఆముక్తిసంసారః, ఆముక్తేః సంసారః = ముక్తి వఱకును సంసారము; అభివిధ్యర్థము: ఆబాలం హరిభక్తిః, ఆబాలేభ్యః హరిభక్తిః = బాలురవఱకును (బాలురను కలిపి) హరిభక్తి.

అభి, ప్రతి, అను నవ్యయములు 'వైపు' అనునర్థమున దేనివైపునకో తెలియఁజేయు సుబంతపదముతో వైకల్పికముగా సమసించును: ఉదా. అభ్యగ్ని శలభాః పతంతి, అగ్నిమభిశలభాః పతంతి = శలభములు అగ్ని వైపు పడుచున్నవి.

'దగ్గఱ' అను నర్థముగల 'అను' అనునవ్యయము దేనికి దగ్గఱయో తెలుపు సుబంతముతో వైకల్పికముగా సమసించును: ఉదా. అనువన మశని ర్గతః = పిడుగు వనమునకు దగ్గఱగా పోయెను.

'పొడుగున' అనునర్థముగల 'అను' అను నవ్యయము దేనికిపొడుగునదో తెలుపు సుబంతముతో వైకల్పికముగా సమసించును: ఉదా. అనుగంగం వారాణసీ, గంగాయా అను వారాణసీ = వారాణసి గంగపొడుగునను (ఉన్నది.).

'తిష్ఠద్గు' ప్రభృతు లవ్యయీభావ సమాసములు: తిష్ఠద్గు, వహద్గు, ఆయతీగవమ్, ఖలేయవమ్, ఖలేబుసమ్, లూనయవమ్, లూయమానయవమ్, పూతయవమ్, పూయమానయవమ్, సంహృతయవమ్, సంహ్రియమాణయవమ్, సంహృతబుసమ్, సంహ్రియమాణబుసమ్, సమభూమి, సమపదాతి, సుషమమ్, విషమమ్, దుఃషమమ్, నిఃషమమ్, అపసమమ్, ఆయతీసమమ్, పాపసమమ్, పుణ్యసమమ్, ప్రాహ్ణమ్, ప్రరథమ్, ప్రమృగమ్, ప్రదక్షిణమ్, (అపరదక్షిణమ్), సంప్రతి, అసంప్రతి, ఇత్యాదులు—తిష్ఠద్గు ప్రభృతులు,

'పార, మధ్య' అనువానికి 'పారే, మధ్యే' యను నవ్యయరూపము లగునప్పుడు వానికి షష్ఠీ ప్రత్యయాంత పదములతో సమాసము వైల్పికముగఁ గలుగును; వైకల్పికమనుటచేత నివి షష్ఠీతత్పురుష సమాసములుగఁ గూడ నేర్పడవచ్చును: ఉదా. పారేగంగాత్, గంగాపారాత్ (ఆనయ); మధ్యే గంగాత్, గంగామధ్యాత్ (ఆనయ).

సంఖ్యావాచకపదము వంశమను నర్థముగల పదముతో వైకల్పికముగా సమసించును. వంశమనఁగా గురుశిష్య వంశమనిగాని, జన్మముచేతఁ గలిగిన వంశమనిగాని యర్థము: ఉదా. ద్విముని వ్యాకరణస్య, త్రిముని వ్యాకరణస్య; ఏకవింశతి భారద్వాజమ్, మొదలయినవి.

సంఖ్యావాచకపదము నదీవాచకశబ్దములతోడను వైకల్పికముగనే సమసించును: ఉదా. సప్తగంగమ్, సప్తగోదావరమ్, ద్వియమునమ్ మొదలయినవి.

నదీవాచక శబ్దములు విభక్త్యంత పదములతోఁగలిసి, యా పదముల యర్థముగాక యితరార్థము కలిగినప్పుడును నవ్యయీభావ సమాసమేర్పడును: ఉదా. ఉన్మత్తగంగమ్, లోహితగంగమ్, కృష్ణగంగమ్, శనైర్గంగమ్, ఇవియన్నియు దేశములకు సంజ్ఞావాచకములు. ఈ సమాసములకును వందలి పదముల యర్థమునకును సంబంధము లేదు.

ఈ క్రింది ప్రత్యయములు సమాసముల యర్థము నేవిధముగను మార్పక వానియంతమునఁ జేరుచుండును:—

అవ్యయీభావమునందు శరత్ప్రభృతులకంటె 'టచ్' అను ప్రత్యయము వచ్చును; అనఁగా వానికంటె 'అ' త్తువచ్చును; అవ్యయీభావసమాసములు నపుంసకలింగము లగుటచేత 'మ్' అనునదియత్తుపైఁ జేరును—శరద్, విపాశ్, అనస్, మనస్, ఉపానహ్, అనడుహ్, దివ్, హిమవత్, హిరుక్, విట్; సద్, దిశ్, దృశ్, విశ్, చతుర్, త్యద్, తద్, యద్, కియత్, జరా (దీనికి 'జరస్' అని యాదేశమగును), ప్రత్యక్షమ్, పరోక్షమ్, సమక్షమ్, అన్వక్షమ్, పథిన్, సదృశ్—ఇవి శరత్ప్రభృతులు. ఉదా. ఉపశరదమ్, ప్రతివిపాశమ్ మొదలయినవి.

సమాసమున అన్ - అంత శబ్దము చేరునపుడు దానియంతమున టచ్ ప్రత్యయము చేరును. అపుడు దాని యంతమందలి 'అన్' లోపించును. ఉదా. ఉప + రాజన్ = ఉప + రాజన్ + టచ్ = ఉప + రాజ్ + టచ్ = ఉపరాజ; అవ్యయీభావము కావున 'ఉపరాజమ్.' ఇట్లే 'అధ్యాత్మమ్' మొదలయినవి.

నపుంసకలింగమగు అన్నంతశబ్దము సమాసమున పరపదమగునపుడు దానిపై 'టచ్చు' వైకల్పికముగా నగును: ఉదా. ఉపచర్మ, ఉపచర్మమ్.

నదీ, పౌర్ణమాసీ, ఆగ్రహాయణీశబ్దము లంతమందుగల యవ్యయీభావ సమాసముల యంతమందు 'టచ్' ప్రత్యయము వైకల్పికముగా వచ్చును: ఉదా. ఉపనదమ్, ఉపనది; ఉపపౌర్ణమాసం, ఉపపౌర్ణమాసి; ఉపాగ్రహాయణమ్, ఉపాగ్రహాయణి.

ఝయ్యులు (వర్గప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్థాక్షరములు) అంతమందుగల పదములు సమాసము నంతమందువచ్చినను వానిపై 'టచ్చు' వైకల్పికముగా వచ్చును: ఉదా. ఉపసమిధమ్, ఉపసమిత్, మొదలయినవి.

'గిరి' యనుపదము సమాసమున పరమందున్నను దానిపై టచ్చు వైకల్పికముగఁ జేరును: ఉదా. ఉపగిరమ్, ఉపగిరి.

పైరీతిగా సంస్కృతమున సిద్ధములయిన యవ్యయీభావసమాసములలోఁ గొన్ని తెనుఁగుగ్రంథములం దాయాపములతోడనే యవతరించినవి. అందు 'అమ్' అనునంతముగల సమాసములకుఁ దెనుఁగున ఉత్తుమాత్రము చేరి ప్రాచీనాంధ్రకావ్యయములందు తఱచుగఁ బ్రయోగములు గాన్పించుచున్నవి. తరువాతికాలమున వానిపై 'కన్, కాన్'లు చేరుచు వచ్చినవి.

III. తత్పురుష సమాసము.

కొన్ని సమాసములలోఁ గొన్నిటియందలి రెండుపదములలోఁ బూర్వ పదము నర్థము ప్రధానముగా నుండును. అట్టిసమాసములకు అవ్యయీభావ సమాసములని పేరు. కొన్నిటియం దుత్తరపదము నర్థమే ప్రధానమై యుండును; అట్టివి తత్పురుష సమాసములు. కొన్నిటియందు సమాసమందలి రెండుపదముల యర్థమునుగాక మఱియొకయర్థము ప్రాధాన్యమును పొందును. అట్టివి బహువ్రీహి సమాసములు. కొన్నిటియందు రెండుపదముల యర్థములును సమానప్రాధాన్యమును వహించును; అట్టివి ద్వంద్వసమాసములు.

పై వానిలో నుత్తరపదప్రధానములైన తత్పురుష సమాసములు సమానాధికరణము, వ్యధికరణము నని రెండువిధములుగా నుండును. విశేష్యమును విశేషణమును నొకటితో నొకటి కలిసి సమాసముగ నేర్పడుటకు సమానాధికరణమనిపేరు. ఇట్లు కలియు విశేషణ, విశేష్యములు విగ్రహమునం దేకవిభక్తియం దుండును. ఇట్టి తత్పురుషభేదమునకుఁ గర్మధారయ మని పేరు.

వ్యధికరణమనఁగా వేఱువేఱు (విభక్తుల) నాశ్రయించి యుండుట. ఇట్టి సమాసములందలి పదము లేకవిభక్తికములై యుండవు; వీనిలోఁ బూర్వపదము విశేషణమై యుండదు. ఇట్టిసమాసములు ద్వితీయా తత్పురుషము, తృతీయా తత్పురుషము, చతుర్థీ తత్పురుషము, పంచమీ తత్పురుషము, షష్ఠీ తత్పురుషము, సప్తమీ తత్పురుషము, అని యాఱువిధములుగా నుండును. అభావమును దెలుపు నఞ్ (న) పూర్వపదముగాఁ జేరిన సమాసమునకు నఞ్ సమాస మనిపేరు. దీనినిగూడ నఞ్ తత్పరుషమని తత్పురుష భేదముగాఁ బరిగణింతురు.

(అ) వ్యధికరణతత్పురుషము.

I. ద్వితీయాతత్పురుషము.

(1) ద్వితీయా విభక్త్యంతమగు పదము శ్రిత, అతీత, పతిత, గత. అత్యస్త, ప్రాప్త, ఆపన్న అనుపదములతో సమసించి ద్వితీయా తత్పురుష సమాసమగును. ఈ పదములకు గమీ, గామీ, బుభుక్షు మొదలగు పదములను గూడఁ జేర్చికొనవలెను: ఉదా. కష్టశ్రితుఁడు = కష్టము నాశ్రయించినవాఁడు; కష్టాతీతుఁడు = కష్టము నతిక్రమించినవాఁడు మొదలయినవి. ఇట్లే గ్రామగామీ = గ్రామమును (తెనుఁగు: గ్రామమునకు) పోఁగువాఁడు; అన్నబుభుక్షువు = అన్నమును తిన నిచ్ఛగించువాఁడు మొదలయినవి.

(2) ['స్వయం' అనుపదము క్త్వప్రత్యయాంత పదముతో సమసింపదు; అనఁగా దానిపైనుండు 'అమ్' ప్రత్యయమునకు లోపము కలుగదు. 'స్వయం' అనున దవ్యయముకావున దానికి ద్వితీయా విభక్తిక ప్రసక్తిలేదు: ఉదా. స్వయంకృతము; స్వయంలబ్ధము మొదలయినవి.]

(3) ఖట్వా శబ్దము ద్వితీయారూపము క్తప్రత్యయాంతముతో నిందార్థమున సమసించును: ఉదా. ఖట్వారూఢుఁడు, ఖట్వాప్లుతుఁడు (మంచ మెక్కినవాఁడు, మంచము (పై) నెగురువాఁడు) అనఁగా తెలివితక్కువవాఁడు, తప్పుదారిఁ ద్రొక్కినవాఁడు అని నిందార్థము. నిందార్థము లేనప్పుడు సమాసముకాదు. ఖట్వామారూఢః = మంచముపై పరుండి యున్నవాఁడు.

(4) ['సామి' (= సగము) అనునవ్యయము క్తాంతశబ్దముతో సమసించి తత్పురుష సమాసమగును: ఉదా. సామికృతము = సగము చేయఁబడినది. ఇట్టిసమాసమున ద్వితీయావిభక్తి ప్రసక్తిలేదు.]

(5) కాలవాచకపదములు అత్యంత సంయోగార్థకములు కానప్పుడు ద్వితీయాంతములై క్తాంతములతో వైకల్పికముగా సమసించును: ఉదా. ప్రతిపచ్చంద్రుఁడు మాసప్రమితుఁడు; మాసమును పరిచ్ఛేదింప నారంభించిన వాఁడని యర్థము.

(6) కాలవాచకపదము లత్యంతసంయోగార్థమునఁ గూడ ద్వితీయాంతములయి క్తాంతములు కానిపదములతోఁ గూడ వైకల్పికముగ సమసించును: ఉదా. ముహూర్తసుఖము = ముహూర్తము సుఖము.

ii. తృతీయా తత్పురుషము.

(1) తృతీయా విభక్త్యంతపదము దానిచే తెలుపఁబడు గుణవాచకపదముతో సమసించి తృతీయా తత్పురుష సమాసమగును: ఉదా. శంకులాఖండము = శంకులచేత చేయఁబడిన ఖండము; ధాన్యార్థము = ధాన్యముచేత సంపాదింపఁబడిన ధనము. తృతీయాంతపదబోధకవస్తువు కరణము కానప్పుడు సమాసము కలుగదు: ఉదా. అక్ష్ణా కాణః = కంటి(చేత) గ్రుడ్డివాఁడు. ఇచ్చట గ్రుడ్డితనమునకు కన్ను కరణముకాదు.

(2) తృతీయాంతపదము పూర్వ, సదృశ, సమ, ఊన, అర్థ, కలహ, నిపుణ, మిశ్ర, శ్లక్ష్ణ, అనుపదములతో సమసించి తృతీయా తత్పురుష సమాసమగును: ఉదా. మాసపూర్వుఁడు = మాసముచేత పూర్వుఁడు; మాతృసదృశుఁడు = తల్లితో పోలిక కలవాఁడు; పితృసముఁడు = తండ్రితో సమానుఁడు; మాషోనము, మాషవికలము (కార్షాపణము) = మినుపగింజ ఎత్తుచేత తక్కువయైన (కార్షాపణ మను నాణెము); వాక్కలహము = మాట

తో కలహము; ఆచారనిపుణుఁడు = ఆచారముచేత నేర్పరియైనవాఁడు; గుడ మిశ్రము = బెల్లముతో కలిసినది; ఆచారశ్లక్ష్ణుఁడు = ఆచారముచేత నాజూకయినవాఁడు.

ఈ కార్యము 'అవర' శబ్దముతోఁ గూడఁ గలుగును: మాసావరుఁడు = మాసముచేత వైఁబడినవాఁడు:—మిశ్రశబ్దమునకుఁ బూర్వమం దుపసర్గము చేరియున్నను సమాసము కలుగును: గుడసంమిశ్రము = బెల్లముతో చక్కగాఁ గలిసినది.

(3) కర్తృకరణ వాచకపదములు తృతీయయందుండి కృదంతములతో బహుళముగా సమసించి తృతీయా తత్పురుష సమాసము లగును: ఉదా. అహిహతుఁడు = పాముచేత చంపఁబడినవాఁడు (ఇచట 'పాము' కర్త); నఖభిన్నము = నఖములచేత భిన్నము (ఇచట నఖములు కరణము); ఇట్లే హరిత్రాతుఁడు, పరశుచ్ఛిన్నము, మొదలయినవి.

బహుళమనుటచేత 'దాత్రేణ లూనవాన్,' 'పరశునా ఛిన్నవాన్' అనుచోట్ల సమాసము కలుగదు. బహుళగ్రహణముచేతనే 'పాదహారకుఁడు,' 'గళచోపకుఁడు,' అనుచోట్ల సమాసము కలుగవీలులేకున్నను కలిగినది. కృదంతముతో సమసించు ననుటచేత "కాష్ఠైః పచతితరామ్" అనుచోట 'పచతితరామ్' అనునది క్రియాపదము కావున సమాసము కలుగదు.

(4) కర్తృకరణ వాచకపదములు తృతీయయందుండి కృత్యప్రత్యయాంతపదములతో అతిస్తుతి, అతినిందార్థములందు సమసించి తృతీయా తత్పురుష సమాసము లగును: ఉదా. వాతచ్ఛేద్యము (తృణము) = గాలిచేఁ గూడ ఛేదింపఁదగినది, అనఁగా అంత మృదువైనదని స్తుతిగాని, అంత అల్పమైనదని నిందార్థముగాని స్ఫురింపవచ్చును. అట్లే, 'కాకపేయ (నది)' = కాకి ఒడ్డునఁగూర్చుండి ముక్కుతో త్రాగఁదగినంత లోఁతు నీళ్లుగల నది యని స్తుత్యర్థముగాని, కాకి ముక్కు మాత్రము మునుఁగునంతటి లోఁతు గల నది యని నిందార్థముగాని స్ఫురించును.

(5) అన్నవాచకముతో వ్యంజన వాచకపదముచేరి తృతీయా తత్పురుష సమాస మగును: ఉదా. దధ్యోదనము = పెరుగుతో నన్నము.

(6) భక్ష్యవాచకపదములో రుచి కలిగించు వస్తువును తెలుపు పదము కలిసి తృతీయా తత్పురుష సమాసమగును: ఉదా. గుడధానములు = బెల్లముతో చేరిన యటుకులు.

iii. చతుర్థీ తత్పురుషము.

చతుర్థ్యంతపదము తాదర్థ్యబోధకపదముతోను, అర్థ, బలి, హిత, సుఖ, రక్షిత, శబ్దములతోడను సమసించి చతుర్థీతత్పురుష సమాసమగును: ఉదా. యూపముకొఱకు దారువు = యూపదారువు; రంధనాయ స్థాలీ = వంట కొఱకుస్థాలి యనుచో తాదర్థ్యములేదు కావున సమాసముకాదు; ద్విజుని కొఱకు ఇది (పప్పు) = ద్విజార్థము; భూతములకొఱకు బలి = భూతబలి; గోవులకొఱకు హితము = గోహితము; గోవులకొఱకు సుఖము = గోసుఖము; గోవులకొఱకు రక్షితము = గోరక్షితము.

iv. పంచమీ తత్పురుషము.

(1) పంచమీ విభక్త్యంతపదము భయశబ్దముతో వైకల్పికముగా సమసించి పంచమీ తత్పురుష సమాసమగును: ఉదా. చోరునివలన భయము = చోరభయము—భీత, భీతి, భీ శబ్దములతోడను పంచమ్యంతపదము సమసించును: ఉదా. చోరభీతుఁడు, చోరభీతి; 'భీ' శబ్దముతోడి సమాసము తెనుఁగునఁ గలుగదు.

(2) పంచమ్యంతపదము అపేత, అపోఢ, ముక్త, పతిత, అపత్రస్త అనుపదములతో సమసించి 'కొంచెము కొంచెముగా' అను నర్థమున పంచమీ తత్పురుష సమాసమగును: ఉదా. సుఖాపేతుఁడు = సుఖమువలన విడివడిన వాఁడు; కల్పనాపోఢుఁడు = కల్పనవలన తీసికొనిపోఁబడినవాఁడు; చక్రముక్తుఁడు = చక్రమునుండి విశిపింపఁబడినవాఁడు; స్వర్గపతితుఁడు = స్వర్గమునుండి పడినవాఁడు; తరంగాపత్రస్తుఁడు = తరంగములవలన భయపడిన వాఁడు. 'కొంచెము కొంచెముగా' అనుటవలన 'ప్రాసాదమునుండి పడిన వాఁడు' అనుటకు 'ప్రాసాదపతితుఁడు' అను సమాసము కాదు.

(3) పంచమ్యంతములైన 'కొంచెము', 'దగ్గఱ', 'దూరము', అనునర్థములుగల పదములును, 'కృచ్ఛ్ర' అనుపదమును క్తాంతపదములతో సమసించి పంచమీతత్పురుష సమాసములగును. ఇట్టి సమాసములందు విభక్తిలోపము కలుగదు: ఉదా. స్తోకాన్ముక్తుఁడు, అల్పాన్ముక్తుఁడు, అంతికాదాగతుఁడు, అభ్యాశాదాగతుఁడు, దూరాదాగతుఁడు, విప్రకృష్టాదాగతుఁడు, కృచ్ఛ్రాదాగతుఁడు, కృచ్ఛ్రాల్లబ్ధము మొదలయినవి.

v. షష్ఠీతత్పురుషము.

(1) షష్ఠ్యంతమగు పదము సమర్థమగు పదముతో సమసించి షష్ఠీ తత్పురుష సమాసమగును: ఉదా. రాజుయొక్క పురుషుఁడు = రాజపురుషుఁడు.

(2) షష్ఠ్యంతపదము 'యాజక' మొదలగు పదములతోఁ గలిసి షష్ఠీతత్పురుష సమాసమగును. యాజక, పూజక, పరిచారక, పరిషేచక, పరిషేచక, స్నాతక (స్నాతక), అధ్యాపక, ఉత్సాహ (-ద) క, ఉద్వర్తక, హోతృ, భర్తృ, రథగణక, పత్తిగణక, పోతృ, హర్తృ, వర్తక - ఇవి యాజకాదులు. ఉదా. బ్రాహ్మణుని యాజకుఁడు = బ్రాహ్మణయాజకుఁడు; దేవపూజకుఁడు మొదలయినవి.

షష్ఠ్యంతపద మాపదమునం దంతర్భూతమైన గుణమును దెలుపు పదముతోఁ గలిసి షష్ఠీతత్పురుష సమాసమగును: ఉదా. బ్రాహ్మణవర్ణము, చందనగంధము మొదలయినవి.

అట్లే, యది విశేషణముల 'తర' భావమును దెలుపు పదముతో సమసించియు షష్ఠీతత్పురుష సమాసమగును: ఉదా. అన్నిటికంటె శ్వేతతరము= సర్వశ్వేతము మొదలయినవి.

కృదంత పదముతోడి సంబంధమువలన నొకపదమునకు షష్ఠీ ప్రత్యయము చేరునపుడు, ఆ షష్ఠ్యంతపద మాకృదంతపదముతో సమసించి షష్ఠీతత్పురుష సమాసమగును: ఉదా. ఇధ్మవ్రశ్చనము = ఇధ్మములను (కట్టెలను) వ్రశ్చనము (చీల్చునట్టిది) = గొడ్డలి.

(3) నిర్ధారణార్థముగల షష్ఠ్యంతపదము మఱియొక పదముతో సమసింపదు. 'నరులలో ద్విజుఁడు శ్రేష్ఠుఁడు' అనవలెనుగాని 'ద్విజుఁడు నరశ్రేష్ఠుఁడు' అని సమాసము చేయరాదు.

(4) షష్ఠ్యంతపదము పూరణార్థక పదముతోడను, గుణవాచకముతోడను, సుహిత, సత్, అను నర్థములుగల పదములతోడను, అవ్యయముతోడను, తవ్యప్రత్యయాంత పదముతోడను, సమానాధికరణముతోడను, సమసింపదు. "ఉన్నవారిలో ఆఱవవాఁడు" అనునర్థమున 'సత్‌షష్ఠుఁడు' అనకూడదు. 'కాకినలుపు' అనునర్థమున 'కాకకార్ష్ణ్యము' అనకూడదు. 'ఫలమునకుతృప్తుఁడు' అనునర్థమున 'ఫలతృప్తుఁడు' అనకూడదు. 'ఫలముచేత తృప్తుఁడు' అని తృతీయతోఁ జేరునపుడు 'ఫలతృప్తుఁడు' అనవచ్చును. తృతీయా సమాసమయినప్పుడు సమాస మాద్యుదాత్తస్వరము కలది; షష్ఠి చెప్పునపు డంత్యోదాత్తస్వరము; 'బ్రాహ్మణునికి పనిచేయువాఁడు' అనునర్థమున 'బ్రాహ్మణకుర్వాణుఁడు' అనకూడదు; 'బ్రాహ్మణునికిచేసి' అనునర్థమున 'బ్రాహ్మణకృత్వా' అనకూడదు. 'బ్రాహ్మణుని కర్తవ్యము' అనునర్థమున 'బ్రాహ్మణకర్తవ్యము' అనకూడదు. ('తవ్య' ప్రత్యయాంతమయినప్పుడు సమాసము కలుగదుగాని, 'తవ్యత్' ప్రత్యయాంతమయినచో సమాసము సిద్ధించును: ఉదా. బ్రాహ్మ

కర్తృత్వము, స్వకర్తృత్వము మొదలయినవి. సమానాధికరణము, అనఁగా రెండు పదములును నేకవస్తువును దెలుపునప్పుడు: 'రాజ్ఞః పాటలిపుత్రకస్య' అనుదాని యందు రాజ, పాటలిపుత్రక శబ్దము లేకపురుషుని దెల్పుచున్నవి, కావున 'రాజ పాటలిపుత్రకుఁడు' అనుసమాసము సిద్ధింపదు. ఇట్లే, పాణిని సూత్రకారుఁడు, తక్షకసర్పము, అనుసమాసములును సిద్ధింపవు. అయినను 'సూత్రకార ఏవ పాణినిః' అను విగ్రహము చొప్పున 'సూత్రకారపాణిని' అను సమాసము సుసంగతమగును.

(5) షష్ఠ్యంతపదము పూజార్థమున క్తాంతపదముతో సమసింపదు పూజార్థమనుటవలన మతి, బుద్ధి, అను నర్థములును ద్యోతకములగును. రాజ్ఞాం మతః, బుద్ధః, పూజితః, అను విగ్రహార్థమున 'రాజమతః, రాజబుద్ధః, రాజపూజితః' అను సమాసములు కలుగవు. రాజులచేత పూజింపఁబడువాఁడు అను తృతీయార్థమున 'రాజపూజితుఁడు' అను తృతీయాతత్పురుష సమాసమునకు బాధకము లేదు.

(6) అధికరణవాచకశబ్దముతోఁ గూడ షష్ఠ్యంతపదము సమసింపదు. ఉదా. ఇదమేషాం వాసితం (- గతమ్ - భుక్తమ్.)

(7) షష్ఠ్యంతపదమునకు ద్వితీయార్థము కలుగునప్పు డది మఱియొక పదముతో సమసింపదు. ఉదా: 'ఆశ్చర్యో గవాం దోహో ఽగోపేన'. ఇచట 'గవాం' అను షష్ఠ్యంతపదమునకు ద్వితీయార్థమున్నది గావున 'గోదోహః' అని సమాసము సిదింపదు.

(8) షష్ఠ్యంతపదము కర్త్రర్థకములగు 'తృచ్', 'అక' అను ప్రత్యయములు చేరి యేర్పడిన పదములతో సమసింపదు: ఉదా. 'అపాం స్రష్టా' ('అప్స్రష్టా' అని కాదు); వజ్రస్యభర్తా ('వజ్రభర్తా' అనికాదు); ఓదనస్య పాచకః ('ఓదనపాచకః' అనికాదు).

(9) కర్త్రర్థము కలిగిన షష్ఠ్యంతపదము 'అక' ప్రత్యయాంతపదముతో సమసింపదు: ఉదా. భవతః శాయికా ('భవచ్ఛాయికా' అనికాదు).

(10) షష్ఠ్యంతపదము 'క్రీడ, జీవిక' అను నర్థములనిచ్చు 'అక' ప్రత్యయాంతపదముతో తప్పక సమసించి షష్ఠీతత్పురుష సమాసమగును: ఉదా. ఉద్దాలక పుష్పభంజిక = ఒకవిధమగు ఆట. ఈ యాటయం దుద్దాలకపుష్పము లను విఱుచుదురు; దంతలేఖకుఁడు = పండ్లకు రంగువేసి జీవించువాఁడు; నఖలేఖకుఁడు = గోళ్లకు రంగువేసి జీవించువాఁడు.

(11) పూర్వ, అపర, అధర, ఉత్తర అను పదములు మొత్తమునుండి ప్రత్యేకింపఁబడిన భాగములుగలిగిన యొకవస్తువును దెలుపుపదముతో

సమసించి, షష్ఠీతత్పురుష సమాసములగును: ఉదా. కాయమునకు పూర్వము = పూర్వకాయము; కాయమునకు అపరము = అపరకాయము.

(12) 'అర్ధము' అనుపదము 'సరిగా సగము' అనునర్థముఁ గలిగియున్నప్పుడు నపుంసకలింగ మగును. అట్టి 'అర్ధము' అను పదము సమభాగములుగల వస్తువును దెలుపు పదముతో (ఆ సమభాగములుగల వస్తువు సంపూర్ణవస్తువయినపుడు) సమసించి షష్ఠీతత్పురుష సమాసమగును: ఉదా. పిప్పలితో అర్ధము=అర్ధపిప్పలి.

(13) ద్వితీయ, తృతీయ, చతుర్థ, తుర్య, అను పదములు భాగములు గలిగిన సంపూర్ణవస్తువును దెలుపు పదముతో వైకల్పికముగా సమసించును: ఉదా. భిక్షయొక్క ద్వితీయము = ద్వితీయభిక్ష.

(14) ప్రాప్త, ఆపన్న, అనుపదములు ద్వితీయాంతపదములతోఁ గూడ వైకల్పికముగ సమసించును: ఉదా. ప్రాప్తజీవికుఁడు, జీవికాప్రాప్తుఁడు; ఆపన్నజీవికుఁడు, జీవికాపన్నుఁడు.

(15) కాలవాచకపదములు తత్పరిమాణవాచకపదములతో గలిసి షష్ఠీతత్పురుష సమాసములగును: ఉదా. జాతో మాసస్య = మాసజాతః, తెనుఁగు: మాసజాతుఁడు; ద్వ్యహో జాతస్య యస్య = ద్వ్యహ్నజాతః, తెనుఁగు; ద్వ్యహ్న జాతుఁడు మొదలయినవి.

vi. సప్తమీతత్పురుషము.

(1) సప్తమ్యంతపదము శౌండాదిపదములతోఁ గలిసి సప్తమీతత్పురుష సమాసమగును: శౌండ, ధూర్త, కితవ, వ్యాడ, ప్రవీణ, సంవీత, అంతర (స్థలవాచకమయినప్పుడు), అధి, పటు (అధిపటు), పండిత, కుశల, చపల, నిపుణ, సంవ్యాడ, భవ్య, సమీర - ఇవి శౌండాదులు. ఉదా. అక్షములందు శౌండుఁడు = అక్షశౌండుఁడు మొదలయినవి.

(2) అట్లే, సప్తమ్యంతపదము 'సిద్ధ, శుష్క, పక్వ, బంధ,' శబ్దములతోఁగూడ సమసించి సప్తమీతత్పురుష సమానమగును: ఉదా. సాంకాస్యమునందు సిద్ధుఁడు = సాంకాస్యసిద్ధుఁడు; ఆతపమునందు శుష్కము = ఆతపశుష్కము; స్థాలియందు వండఁబడినది = స్థాలీపక్వము; చక్రమునందు కట్టఁబడినది = చక్రబంధము,

(3) సప్తమ్యంతపదము నిందార్థమున ధ్వాంక్ష శబ్దముతోఁగలిసి సప్తమీతత్పురుష సమాసమగును: తీర్థమునందు ధ్వాంక్షము = (కాకము, వాయసము) తీర్థధ్వాంక్షము = నీటికాకి (నీటికానులతో అకు నది ఒడ్డున కాచుకొనియుండువాఁడు); లేదా, కాకి, నీటియొడ్డున నిలుకడగా నొకచోట నిలువక

మెగురుచుండును; అట్లే గురుకులమునఁ జేరి యచట చిరకాలము నిలువక లేచిపోవువాఁడును తీర్థవాయస మనఁబడును.

(4) సప్తమ్యంతపదము ఋణార్థమున కృత్యప్రత్యయాంత పదములతో సమసించి సప్తమీ తత్పురుష సమాసమగును. ఈ సూత్రమునందలి కృత్య ప్రత్యయము యత్ప్రత్యయమునకు మాత్రము వర్తించును: ఉదా. మాస మున నివ్వవలసిన ఋణము = మాసదేయము, 'సాయాహ్నే గేయం నామ' అనుచో 'ఋణార్థము' లేదు కావున సమాసము కాదు.

(5) సప్తమ్యంతపదము మఱియొక విభక్త్యంతపదముతోఁ గలిసి సంజ్ఞా వాచకమయి సప్తమీ తత్పురుష సమాసమగును. ఇట్టిచోట సప్తమీ ప్రత్య యమునకు లోపము గలుగదు: ఉదా. అరణ్యే తిలకాః = అడవి నువ్వులు.

(6) రాత్రియొక్క కాని, పగటియొక్క కాని భాగములను దెలుపుపద ములు క్తాంతపదములతో సమసించి సప్తమీ తత్పురుష సమాసములగును. ఉదా. పూర్వాహ్ణకృతము, అపరాహ్ణకృతము, అపరాత్రకృతము మొదలైనవి.

(7) 'తత్ర' అనుపదము సప్తమ్యంతము: అది క్తాంతపదముతోఁ గలిసి సప్తమీతత్పురుష సమాసమగును. ఉదా. తత్రభుక్తము.

(8) సప్తమ్యంతపదము నిందార్థమున క్తాంతపదముతో సమసించి సప్తమీ తత్పురుష సమాసమగును : ఉదా. ఈ నీపని అవతప్తే నకులస్థితము వలె నున్నది; ఈ మాట చపలమనస్సుగల వానినిగూర్చి చెప్పఁబడును.

(9) 'పాత్రేసమిత' మొదలగు పదములు నిందార్థమున సప్తమీ తత్పురుష సమాసములగును. పాత్రేసమితులు, పాత్రేబహులులు = తిండి వేళకు సిద్ధమగువారు; ఉదుంబరమశకము, ఉదుంబరకృమి, కూపకచ్ఛపము, అవటకచ్ఛపము, కూపమండూకము, కుంభమండూకము, ఉదపానమండూ కము = తానున్న దే లోక మనుకొనువాఁడు; నగరకాకము, నగరవాయసము = పట్టణములలో పనిపాటులు లేక తిరుగువాఁడు; మాతరిపురుషుఁడు = అమ్మకూచి; పిండీశూరుఁడు = తిండికిశూరుఁడు; పితరిశూరుఁడు = తండ్రిమీఁద శూరత్వము చూపువాఁడు; గేహేశూరుఁడు = ఇంటిలోమాత్రము శూరుఁడు; గేహేనర్దీ, గేహేక్ష్వేడి = ఇంట కేకలు వేయువాఁడు; గేహేవిజితి = ఇంటిలో గెలిచినానని చెప్పుకొనువాఁడు; గేహేవ్యాడుఁడు = ఇంటిలో పామువంటివాఁడు; గేహే మేహీ, గేహేదృప్తుఁడు, గేహేధృష్టుఁడు = ఇంట గర్వించువాఁడు; గేహేతృ ప్తుడు = ఇంటికూచి; ఆఖునికబకము = ఎలుకమీఁదికి కొంగవంటివాఁడు, అనఁగా తనకంటె చిన్నవారిమీఁదికి శూరుఁడు; గోష్ఠేశూరుఁడు = ఆవుల సాలలో శూరుఁడు, గోష్ఠేవిజితి = ఆవులసాలలో జయించువాఁడు; ఇట్లే, గోష్ఠే

ష్ఠ్వేడుఁడు, గోష్ఠేపటుఁడు, గోష్ఠేపండితుడు, గోష్ఠేప్రగల్భుఁడు, కర్ణేటిరటిర, కర్ణేచురచుర = చెవిలో గొనుగువాఁడు; ఇవి పాత్రేసమితాదులు.

(10) పూర్వకాలమును దెలుపునట్టి పదములును, ఏక, సర్వ, జరత్, పురాణ, నవ = క్రొత్త, కేవల, అనుపదములును విభక్త్యంతములై, అవే విభక్తులంతమందు గల పదములతో సమసించి సప్తమీతత్పురుష సమాసములగును : ఉదా. స్నాతానులిప్తుఁడు = మొదటస్నానముచేసి తరువాత అనులేపనము చేసికొన్నవాఁడు; కృష్ట సమీకృతము = మొదట దున్ని తరువాత చదునుచేయఁబడినది ; ఏకనాథుఁడు = ఒక్కనినే యధికారిగాఁ గలవాఁడు; ఏకభిక్షు = దినమునకొక్కసారి యెత్తినభిక్షు; సర్వమనుష్యులు = అందఱు మనుష్యులు; జరద్ధస్తి = ముసలియేనుఁగు; పురాణమీమాంసకులు=ప్రాఁత కాలపు మీమాంసకులు; నవపాఠకులు = క్రొత్తవిద్యార్థులు; కేవలవైయాకరణులు = వ్యాకరణము మాత్రము తెలిసినవారు.

(11) దిగ్వాచక పదములను, సంఖ్యావాచక పదములును, వానితో సంబంధించి యవే విభక్తులయందున్న పదములతో సమసించి, సంజ్ఞావాచకములై తత్పురుషసమాసము లగును: ఉదా. పూర్వేషుకామశమీ=తూర్పున నున్న కామశమి యను పట్టణము; సప్తర్షులు = సప్తర్షులను నక్షత్ర సముదాయము.

(12) తద్ధితార్థముగల విభక్తియందుగాని, సమాసముతో మఱియొక పదము సమసించినప్పుడు గాని, సమాహారార్థమునందుగాని, దిగ్వాచక, సంఖ్యావాచక పదములు, అవే విభక్తు లంతమందుగల పదములతో సమసించి, తత్పురుషసమాసములగును.

(అ) తద్ధితార్థముగల విభక్తి: 'పూర్వస్యాం శాలాయాం భవః' ఇచట 'భవః' అనుదానికి తద్ధితార్థముగలిగి 'పౌర్వశాలః' అనురూపము గలిగినది. ఇది తెనుఁగున మహద్వాచకమగునపుడు 'పౌర్వశాలుఁడు' అనియు, అమహద్వాచకమగునపుడు 'పౌర్వశాలము' అనియు, రూపముల నొంది తత్పురుష సమాసమగును. ఇట్లే 'ఆపరశాలుఁడు, ఆపరశాలము.'

(ఆ) సమాసముతో మఱియొకపదము సమసించుటకు: పూర్వశాలాప్రియుఁడు, అపరశాలా ప్రియుఁడు. ఇట్టి ఉత్తరపద సమాసములు నిత్య సమాసములుగావున వీనికి విగ్రహములేదు.

(ఇ) సమాహారార్థమున దిగ్వాచకములతో సమాసములు కలుగవు; అట్టివి ప్రయోగాసిద్ధములు.

సంఖ్యావాచకములతో తద్ధితార్థమున సమాసముకలిగినందుకు, పాణ్మాతురుఁడు.

'పంచగావో ధనం యస్య' అయిదుగోవులు ధనముగా ఎవనికిఁ గలవో వాఁడు అనుదానిని బహువ్రీహి సమాసము చేయుటకు, పూర్వము ' పంచ+గో ' అను పదములకు సమాసము కల్పించవలెను. ఇట్లుండఁగా,—

(13) తత్పురుష సమాసమున ద్వితీయాంగముగా నిలిచిన గోశబ్దమునకు, తద్ధితప్రత్యయమునకు లోపము కలుగకుండినచో, 'టచ్' ప్రత్యయమగును. అప్పుడు 'పంచ+గో ' అనునది 'పంచగవః' అను తత్పురుష సమాసమగును. తరువాత నా సమాసముపై 'ధన' శబ్దముచేరి 'పంచగవధనః' = పంచగవధనుఁడు అను బహువ్రీహిసమాసమగును.

' పంచ + గో ' అను పదములను తత్పురుషసమాసము చేయనియెడల 'టచ్' రాదు. అప్పు డా పదములపై 'ధన' శబ్దముచేరి 'పంచగోధనః' = పంచగోధనుఁడు, అనియే సమాసమగును.

(ఆ) కర్మధారయసమాసము.

ఇంతవఱకును వ్యధికరణ తత్పురుషము వివరింపఁబడినది. తత్పురుషమున సమానాధికరణమను రెండవ భేదమునకుఁ గర్మధారయ మనిపేరు. ఇదియును ఉత్తరపదము నర్థను ప్రధానముగాఁగలదియే. ఇందు విశేషణ విశేష్య పదములు కలిసి సమాసములగును; కొన్నియెడల రెండుపదములును విశేషణములే కావచ్చును. ఈ సమాసమునందలి రెండుపదములును మాత్రము ఒక్కవిభక్తియందే యుండును. ఇందలి విశేషణములకు సంభావన, ఉపమానము, మొ॥లగు నర్థములు గలిగి కర్మధారయమందు కొన్ని భేదములు గలుగును.

i. ద్విగుసమాసము.

కర్మధారయసమాసమందు సంఖ్యావాచకపదము పూర్వపదమైన యెడల దానికి ద్విగువను పేరు గలుగును, ద్విగుసమాసము (1) తద్ధితార్థగువు (2) ద్విపపదద్విగువు (3) సమాహారద్విగువు అని మూఁడువిధములుగా నుండును. ఉదా. (1) తద్ధితార్థద్విగువు: దశకపాలము = పదిపాత్రలయందు చేయఁబడిన బలిపదార్థము; (2) ఉపపదద్విగువు: సమాసముపై మఱియొక పదముచేరుట: పంచనావప్రియుఁడు = అయిదునావలను కలిగియుండ నిష్టము గలవాఁడు. (3) సమాహారద్విగువు: పంచగవము=అయిదు గోవుల సమాహము.

(1) ఇందు సమాహార ద్విగుసమాస మేకవచనమునందును నపుంసకలింగమునందును మాత్రముండును: పంచగవము = అయిదు గోవులసమా

హము. తద్ధితార్థద్విగువయినచో నేకవచనమునం దుండదుపంచకపాలములు= అయిదుకపాలములందు సంస్కరింపఁబడినవి: పంచగవములు (పటములు) = అయిదు గోవులతో కొనినవి (వస్త్రములు).

ii. కేవల కర్మధారయ సమాసము.

కుత్సితార్థమును దెలియఁజేయుపదములు కుత్సనార్థకపదములతో సమసించును: ఉదా. వైయాకరణఖసూచి = వ్యాకరణము తెలియక వ్యాకరణ ప్రశ్నము నడిగినప్పుడెల్ల నాకాశమువంకఁ జూచువాఁడు; మీమాంసకదుర్దురూఢుఁడు = బాగుగ మీమాంసాశాస్త్రమును దెలియనివాఁడు; యాజ్ఞికకితవుఁడు=యజ్ఞముచేయ నర్హులు కానివారికొఱకు యజ్ఞములను జేయించువాఁడు.

(2) 'పాప,' 'అణక' అనుపదములు కుత్సితార్థకపదములతో సమసించును. ఈ విధి పైసూత్రమున కపవాదము. 'పాప,' 'అణక' శబ్దములు కుత్సనార్థకములు కావునఁ బైసూత్రముప్రకారము సమాసమున నుత్తర పదములు కావలసియుండఁగా నీసూత్రమువలనఁ బూర్వపదము లగుచున్నవి: ఉదా. పాపనాపితుఁడు = దుష్టుఁడైన మంగలివాఁడు; అణకకులాలుఁడు = నీచుడైన కుమ్మరవాఁడు.

(3) ఉపమానవాచకపదములు సమానధర్మము గలవియై యుపమేయవాచకపదములతో సమసించును: (కృష్ణుఁడు) ఘనశ్యాముఁడు. ఇచట ఘనము (మేఘము)నకును కృష్ణునకును శ్యామత్వము (నలుపుఁదనము) సమానధర్మమగుటచే ఘన, శ్యామపదములకు సమానము కలిగినది. ఇం దుపమానవాచకమగు 'ఘన'శబ్దము సమాసమునఁ బూర్వపదముగా నున్నది. ఇట్లే, కుముదశ్యేతి, హంసగద్గదము, న్యగ్రోధపరిమండలము మొదలయినవి. ఇట్టి సమాసమునకు విగ్రహము చెప్పునప్పుడు 'ఇవ' = వలె అనుపదము వచ్చును. ఘనశ్యామః = ఘన ఇవ శ్యామః, ఘనమువలె శ్యామవర్ణము గలవాఁడు.

(4) ఉపమేయవాచకము 'వ్యాఘ్ర' మొదలగు నుపమానవాచకపదములతోఁ బైసూత్రమునందువలె సమానధర్మము ద్యోతకము కానప్పుడు సమసించును: ఉదా. పురుషవ్యాఘ్రుఁడు. దీనికి విగ్రహము 'పురుషోఽయం వ్యాఘ్ర ఇవ' = ఈ పురుషుఁడు (బలమున) వ్యాఘ్రము వంటివాఁడు' అని చెప్పవలెను.

వ్యాఘ్ర, సింహ, ఋక్ష, ఋషభ, చందన, వృక, వృష, వరాహ, హస్తిన్, తరు, కుంజర, రురు, పృషత్, పుండరీక, పలాశ, కితవ—ఇవి వ్యాఘ్రాదులు. ఇది యాకృతిగణము; కావున, ముఖపద్మము, ముఖకమలము, కరకిసలయము, పార్థివచంద్రుఁడు మొదలగు సమాసములును గలవని తెలియవలెను.

(5) విశేషణము విశేష్యముతో సమానవిభక్తియందుండి బహుళముగా సమసించును: ఉదా. నీలోత్పలము, రక్తోత్పలము. బహుళమనుటచేతఁ గొన్నిచోట్ల నీవిధి నిత్యము: ఉదా. కృష్ణసర్పము; కొన్నిచోట్లఁ గలుగదు: ఉదా. రాముఁడు జామదగ్న్యుఁడు; తక్షకుఁడను సర్పము మొదలయినవి.

(6) పూర్వ, అపర, ప్రథమ, చరమ, జఘన్య, సమాన, మధ్య, మధ్యమ, వీర అనుపదములును తమతో సమానవిభక్తియందున్న పదములతో సమసించును. ఇది నియమసూత్రము. వైపదము లెప్పుడును సమాసమునఁ బూర్వపదములుగనే యుండవలెనని యీ సూత్రము నియమించుచున్నది : ఉదా. పూర్వవైయాకరణుఁడు, అపరాధ్యాపకుఁడు మొదలయినవి.

అర్ధశబ్దముతో సమసించునప్పుడు 'అపర' అను పదమునకు బదులుగా 'పశ్చ' అను పదము వాడఁబడును: పశ్చార్ధము.

(7) 'శ్రేణి' మొదలగు పదములు 'కృత' మొదలగు పదములతో సమానవిభక్త్యంతములై సమసించును.

శ్రేణి, ఏక, పూగ, ముకుంద, రాశి, నిచయ, విషయ, నిధన, పర, ఇంద్ర, దేవ, ముండ, భూత, శ్రమణ, వదాన్య, అధ్యాపక, అభిరూపక, బ్రాహ్మణ, క్షత్త్రియ, (విశిష్ట), పటు, పండిత, కుశల, చపల, నిపుణ, కృపణ— ఇవి శ్రేణ్యాదులు.

కృత, మిత, మత, భూత, ఉక్త, (యుక్త), సమాజ్ఞాత, సమామ్నాత, సమాఖ్యాత, సంభావిత, (సంసేవిత), అవధారిత, అవకల్పిత, నిరాకృత, ఉపకృత, ఉపాకృత, (దృష్ట), కలిత, దలిత, ఉదాహృత, విశ్రుత, ఉదిత మొదలయినవి కృతాదులు. ఇది యాకృతిగణము గావున నిట్టి వింకను గలవని తెలియవలెను.

ఉదా. శ్రేణీకృతము మొదలయినవి.

(8) నఞ్తోఁ జేరని క్తాంతపదము నఞ్తోఁ జేరిన క్తాంతపదములతో సమానవిభక్తియందుండి సమసించును: ఉదా. కృతాకృతము, అశితానశితము, క్లిష్టాక్లిశితము.

(9) 'శాకపార్థివ' మొదలగు సమాసములందు ఉత్తరపదలోపము కలుగునని చెప్పవలెను; శాకప్రియుఁడగు పార్థివుఁడు 'శాకపార్థివుఁడు' = తన శకమువారికి ప్రియుఁడయి శకమును గల్పించువాఁడు; దేవపూజకుఁడగు బ్రాహ్మణుఁడు 'దేవబ్రాహ్మణుఁడు', మొదలయినవి.

శాకపార్థివ, కుతపశ్రౌశ్రుత = కుతపకాలమును జూచికొని యాతిథ్యము కొఱకు వచ్చువాఁడు; అజాతౌల్వలి = మేకపాలను త్రాగి బ్రతుకుఋషి—

ఇవి శాకపార్థివాదులు. ఇది యాకృతిగణము, అనఁగా నిట్టి వింకను నుండవచ్చు ననుట: కృతాపకృత, భుక్తవిభుక్త, పీతవిపీత, గతప్రత్యాగత, యాతానుయాత, క్రయాక్రయికా, పుటాపుటికా, ఫలాఫలికా, మానోన్మానికా మొదలయినవియు శాకపార్థివపదమువంటివే.

(10) సత్, మహత్, పరమ, ఉత్కృష్ట, అను పదములు పూజ్యార్థములను దెలుపు పదములతో సమసించును. ఉదా. సద్వైద్యుఁడు, మహాపురుషుఁడు, పరమపురుషుఁడు, ఉత్కృష్టపురుషుఁడు మొదలయినవి. పూజ్యార్థము లేనప్పుడు సమాసము కాదు. గోవు బురదనుండి యుత్కృష్టమయినది (వైకిలీయఁబడినది). ఇచట పూజ్యార్థము లేదు.

(11) పూజార్హతను దెలుపుపదము బృందారక, నాగ, కుంజర పదములతో సమసించును: ఉదా. గోబృందారకము మొదలయినవి.

(12) 'కతర, కతమ' అను పదములు జాతినిగూర్చి ప్రశ్నించునప్పుడు సమానవిభక్తికము లగుపదములతో సమసించును. ఉదా. కతరకఠుఁడు=వీరిలో నెవఁడు కఠజాతికిఁ జెందినవాఁడు? కతరకాలాపుఁడు = వీరిలో నెవఁడు కాలాపజాతికి చెందినవాఁడు. జాతియనఁగా గోత్రము, చరణము అని యర్థము. ఇట్టి సమాసములు తెనుఁగునఁ జేరలేదు.

(13) 'కిమ్' అనుపదము నిందార్థమున సమాసమున నితరపదముతోఁ జేరును: ప్రజలను రక్షింపనివాఁడు 'కింరాజు'; ద్వేషించు సఖుఁడు 'కింసఖుఁడు;' చూలుదాల్పనియావు 'కింగోవు' మొదలయినవి.

(14) జాతివాచకపదము పోటా (మీసముగల యాఁడుది), యువతి (యౌవనవతి), స్తోక (కొంచెము), కతిపయ (కొన్ని), గృష్టి (మొదటి యీఁతయావు), ధేను (పాఁడియావు), వశా (గొడ్రాలు), వేహద్ (గర్భచ్యుతి యైనయావు), బష్కయణీ (ఎదిగిన దూడ గలయావు), ప్రవక్తృ (వ్యాఖ్యానము చేయువాఁడు), శ్రోత్రియ (వేదము నభ్యసించిన బ్రాహ్మణుఁడు), అధ్యాపక (అధ్యయనము చేయించు గురువు), ధూర్త (మోసగాఁడు, నేర్పరి) అను పదములతో సమసించును. ఉదాహరణములు (15) లో చూపఁబడును.

(15) 'ఊ'కారాంత స్త్రీలింగపదములుతప్ప తక్కిన స్త్రీప్రత్యయాంత పదములు కర్మధారయసమాసమందు పూర్వపదములుగాఁ జేరియు, జాతీయ, దేశీయ, పదములకుఁ బూర్వమందుచేరియు పుంలింగ రూపములను దాల్చును. ఉదా. మహానవమి, కృష్ణచతుర్దశి, మహాప్రియ, పాచకస్త్రీ, దత్తభార్య, పంచమభార్య, సుకేశభార్య, బ్రాహ్మణభార్య, పాచకజాతీయ, పాచకదేశీయ, ఇభపోట, ఇభయువతి, అగ్నిస్తోకము, ఉదశ్విత్. కతిపయము = మజ్జిగబొట్టు,

గోగృష్టి, గోధేనువు, గోవశ, గోవేహత్తు, గోబష్కయణి, కఠప్రవక్త, కఠశ్రోత్రియుఁడు, కఠాధ్యాపకుఁడు; కఠధూర్తుఁడు (ఇచట ధూర్త శబ్దము నకు నిందార్థము లేదు, నేర్పరి యని యర్థము).

(16) జాతివాచక పదములు ప్రశంసావాచక పదములతో సమసించును: ఈ ప్రశంసావాచక పదములు రూఢి పదములుగా నుండవలెను; అనఁగా నితర లింగములందున్న పదములతో వీనిని జేర్చినను వీని లింగము మాఱఁగూడదు. ఉదా. గోప్రకాండము, గోమతల్లిక, గోమచర్చిక, గవ్యోద్ధము, గోతల్లజము. ఇట్టి ప్రశంసావాచక పదములు సాధారణముగ సమాసములందు పరపదములుగానే యుండును.

ప్రశంసార్థముగల ప్రశస్త, శోభన, రమణీయ మొదలగు పదములును, ప్రత్యేక ప్రశస్తిని దెలుపు శుచి, పటు, మొదలగు పదములును మతల్లికాది పదములతోఁ జేరవు. జాతివాచక పదములు సమసించు ననుటచేత 'కుమారీ మతల్లిక' అను సమాసము కలుగదు.

(17) 'యువా' శబ్దము 'ఖలతి, పలిత, వలిన, జరతి' అను పదములతో సమసించును: ఉదా. యువఖలతి (యౌవనములో బట్టతల గలవాఁడు-గలస్త్రీ); యువపలితుఁడు, పలిత (యౌవనములో వెండ్రుకలు నెరసినవాఁడు-నెరసిన స్త్రీ); యువవలినుఁడు, వలిన (యౌవనమున శరీరము ముడుతలు పడినవాఁడు-పడినస్త్రీ); యువజరుఁడు, జరతి (చిన్న తనములో ముసలితనము గలిగినట్లు కనఁబడువాఁడు-కనఁబడుస్త్రీ).

(18) కృత్య ప్రత్యయాంత పదములును, తుల్యార్థక పదములును జాతి వాచకములు కాని పదములతో సమసించును: ఉదా. భోజ్యోష్ణము = తినుటకు యోగ్యమయిన వేఁడి గలది; తుల్యశ్వేతము = సమానమగు తెలుపు గలది; అట్లే, సదృశశ్వేతము మొదలయినవి.

(19) వర్ణ (= రంగు) వాచకపదము వర్ణవాచక పదముతో సమసించును: ఉదా. కృష్ణసారంగము. ఇచట కృష్ణ, సారంగ పదములు రెండును. వర్ణవాచకములు. సారంగ మనఁగా చిత్రవర్ణము. కృష్ణసారంగ మనఁగా నల్లని మచ్చలు గలది, లేడి మొదలయినవి.

(20) కర్మధారయ సమాసమున 'కడార' మొదలగు పదములు వైకల్పికముగా పూర్వపదము లగును; ఉదా. కడార జైమిని, జైమిని కడారుఁడు; గడులశాండిల్యుఁడు, శాండిల్య గడులుఁడు మొదలైనవి. కడార, గడుల, ఖంజ, ఖాడ, కాణ, కుంఠ, ఖలతి, గౌర, వృద్ధ, భిక్షుక, పింగ, పింగల, తను, జఠర, బధిర, మఠర, కుంజ, బర్బర—ఇవి కడారాదులు. నౌ, కాక, అన్న,

శుక, శృగాల, ప్రకృతి, ప్రాయ, గోత్ర, సమ, విషమ, ద్విద్రోణ, పంచక, సాహస్ర, ప్రతి, పరి అను ఇవి గూడ కడారాదులలోఁ జేరినవి.

(21) 'కుమార' అను పదము 'శ్రమణా' మొదలగు పదములతో సమసించును. శ్రమణా, ప్రవ్రజితా, కులటా, గర్భిణీ, తాపసీ, దాసీ, బంధకీ, అధ్యాపక, అభిరూపక, పండిత, మృదు, కుశల, చపల, నిపుణ—ఈ పదములు శ్రమణాదులు. కుమార శబ్దము వీనిలోని స్త్రీలింగపదములతో సమసించినప్పుడు వైకల్పికముగ స్త్రీలింగరూపముతోడను, పుంలింగ పదములతో సమసించునపుడు పుంలింగరూపముతోడను ప్రయోగింపఁబడవలెను: ఉదా. కుమారీశ్రమణ, కుమారశ్రమణ; కుమారపండితుఁడు మొదలైనవి.

(22) చతుష్పాజ్జంతు వాచకపదము గర్భిణీ పదముతో సమసించును. ఉదా. గోగర్భిణి, అజాగర్భిణి మొదలయినవి. చతుష్పాజ్జంతువాచక పదమనుటచే 'బ్రాహ్మణీ గర్భిణీ' అను సమాసము కలుగదు.

(23) 'మయూరవ్యంసక' మొదలగునవియు కర్మధారయసమాసము లగును. మయూరవ్యంసక, ఛాత్రవ్యంసక, కంబోజముండ, యవనముండ, హస్తేగృహ్య (హస్తగృహ్య-వేదములో), పాదే (-ద) గృహ్య, లాంగూలే (-ల)గృహ్య, పునర్దాయ—ఇవి మయూరవ్యంసకాదులు. ఇవి యన్నియు నిపాతములు.

ఉదక్చ అవాక్చ 'ఉచ్చావచమ్' = తె. ఉచ్చావచము; నిశ్చితంచ ప్రచితంచ= 'నిశ్చప్రచమ్', తె. నిశ్చప్రచము; నాస్తి కించన యస్య = 'అకించనః', తె. అకించనుఁడు; నాస్తి కుతోభయం యస్య = 'అకుతోభయః', తె. అకుతోభయుఁడు. అన్యోరాజా = 'రాజాంతరమ్', తె రాజాంతరము; చిత్ ఏవ = చిన్మాత్రమ్, తె. చిన్మాత్రము.

క్రియాసాతత్యమున, అనఁగా ఒకక్రియ యెడతెగక జరుగుచున్నదను నరమున నొక క్రియాపదము మఱియొక క్రియాపదముతో సమసించి తత్పురుష సమాసమగును. అశ్నీతపిబతా = 'తినుఁడు, త్రాగుడు' అను మాటలు పుట్టుచున్నవిందు; పచతభృజ్జతా = 'వండుఁడు, వేయించుఁడు' అను మాటలు పుట్టునట్టి విందువంట; ఖాదత - మోదతా = 'తినుఁడు, సంతోషింపుఁడు' అను మాటలు గలవిందు; ఖాదతవమతా=తినుఁడు, క్రక్కుఁడు అను మాటలు గలవిందు; ఖాదతాచామతా = 'తినుఁడు, ఆచమింపుఁడు' అను మాటలుగల విందు; అహర నివపా; ఆహర నిష్కిరా; భింధి లవణా = పగుల గొట్టుము, చీల్చుము, అను మాటలు గలది; కృంధి విచక్షణా; పచ లవణా = వండుము, చీల్చుము, అనుమాటలు గలది; పచ ప్రకూటా; - ఇది

మూకృతిగణ మగుటచేత అకుతోభయ, కాందిశీక, ఆహోపురుషికా, అహమహమికా, యదృచ్ఛా, ఏహిరేయాహిరా, ఉన్మృజవిమృజా, ద్రవ్యాంతరమ్, అవశ్యకార్యమ్, మొదలగు సమాసములును సిద్ధించుచున్నవి.

'ఏహీడ' మొదలగు పదము లన్యపదార్థమును దెలుపుచుఁ దత్పురుష సమాసము లగును: ఏహీడమ్, ఏహిపచమ్, ఏహివాణిజా, అపేహివాణిజా, ప్రేహివాణిజా, ఏహిస్వాగతా, అపేహిస్వాగతా, ఏహిద్వితీయా, అపేహిద్వితీయా, ప్రేహిద్వితీయా, ఏహికటా, అపేహికటా, ప్రేహికటా, ఆహరకరటా, ప్రేహికరటా, ప్రేహికర్దమా, ప్రోహికర్దమా, విధమచూడా, ఉద్ధమచూడా, ఆహరచేలా, ఆహరవనితా, ఆహరవసనా, కృంతవిచక్షణా, ఉద్ధరోత్సృజా, ఉద్ధరావసృజా, ఉద్ధమవిధమా, ఉత్పచనిపచా, ఉత్పతనిపతా, ఉచ్చావచమ్, ఉచ్చనీచమ్, ఆచోపచమ్, ఆచపరాచమ్, నిశ్చప్రచమ్, అకించనః, స్నాత్వాకాలకః, పీత్వాస్థిరకః, భుక్త్వాసుహితః, ప్రోష్యపాపీయాన్, ఉత్పత్యపాకలా, నిపత్యరోహిణీ, నిషణ్ణశ్యామా, అపేహిప్రఘణి, ఏహివిఘసా, ఇహపంచమీ, ఇహద్వితీయా—ఇవి ఏహీడాదులు.

'జహి' అను క్రియాపదము ఆభీక్ష్ణ్యార్థమున (మఱియు మఱియు ననునర్థమున) దాని కర్మపదముతో సమసించి తత్పురుష సమాసమయి కర్తృపదమును దెలుపును: జహిజోడుఁడు = 'జహిజోడ' అని పలుమా రనువాఁడు, జహిస్తంబుఁడు = 'జహిస్తంబ' అని పలుమా రనువాఁడు.

(24) 'ఈషత్' అను పదము కృదంతముకాని గుణవాచకపదముతో సమసించి తత్పురుషసమాసమగును: ఈషత్కడారము = కొంచెము గర్వము; ఈషత్పింగలము = కొంచెము పింగలవర్ణము; ఈషద్వికటము = కొంచెము వికటము; ఈషదున్నతము = కొంచెము ఎత్తు; ఈషత్పీతము = కొంచెము పచ్చన, ఈషద్రక్తము = కొంచెము ఎఱుపు మొదలయినవి.

(25) 'అభావద్యోతకమగు 'నఞ్' అనునది సుబంతముతో సమసించి తత్పురుషసమాసమగును.

అట్లు సమసించునపుడు 'న' లోని నకారము లోపించును: న + బ్రాహ్మణుఁడు = అ + బ్రాహ్మణుఁడు = అబ్రాహ్మణుఁడు.

కాని, ఉత్తరపదము అజాదియైనయెడల 'అ' కారముపై నకారము చేరును: ఉదా. న + అశ్వము = అ + అశ్వము = అ + న్ + అశ్వము = అనశ్వము; న+అంతము = అ+అంతము = అ+న్ + అంతము = అనంతము మొదలయినవి.

నభ్రాజ్, నపాత్, నవేదమ్, నాసత్యా, నముచి, నకుల, నఖ, నపుంసక, నక్షత్ర, నక్ర, నాక, - అను పదములలో 'నఞ్' లోని నకారమునకు లోపము కలుగదు.

ప్రాణివాచకము కాని 'నగ' అను పదమునందు 'నఞ్' లోని నకారమునకు లోపము వైకల్పికముగా నగును: నగము, అగము = చెట్టు, కొండ; వృషలుఁడు చలిచే 'అగు'ఁడగుచున్నాఁడు, అనఁగా 'కదలలేకున్నాఁడు' అని ప్రాణివాచకమును దెలుపుటచేత నకారమునకు లోపము గలిగినది.

(26) (i) 'కు' అను నవ్యయమును, (ii) 'గతి' సంజ్ఞగల ప్రత్యయములును, (iii) ప్రాదులును నితర పదములతో సమసించును: ఉదా. i. కుపురుషుఁడు.

(ii) ఊరీ ప్రభృతులును, చ్వి, డాచ్ ప్రత్యయాంతశబ్దములును వ్యాకరణమున 'గతి' యనుసంజ్ఞను పొందుచున్నవి.—ఊరీ, ఉరరీ, వేతాలీ, ధూసీ, శకలా, స్రంసకలా, ధ్వంసకలా, భ్రంసకలా, గులుగుధా, సజూః, ఫల, ఫలీ, విక్లీ, ఆక్లీ, ఆలోష్టీ, కేవాలీ, సేవాలీ, శేవాలీ, వర్షాలీ, మసమసా, మస్మసా, వౌషట్, వషట్, శ్రౌషట్, స్వాహా, స్వధా, పాంపీ, ప్రాదుః, శ్రత్, ఆవిస్ - ఇవి ఊరీప్రభృతులు.—పాంసాలీ, సంకలా, కేవాసీ, వాదాలీ, పాదాలీ, ఆలంబీ, అంగీ, తంథీ, తాలీ, ఆతాలీ, ధూలీ, ఆశ్మసా, వశలా, మస్మసా, బంధా మొదలగునవియు నూరీప్రభృతులలో పఠింపఁబడుచున్నవి.

చ్వి - ప్రత్యయాంతపదములకు: శుక్లీకృతము, దూరీకృతము మొదలయినవి.

డాచ్ - ప్రత్యయాంతపదములకు: పటపటాకృతము మొదలయినవి.

'ఇతి' అను పదము పరముగాలేని యనుకరణ శబ్దములును గతి సంజ్ఞకము లగును. ఉదా: ఖాట్కృతము, యత్ ఖాట్కృతము మొదలయినవి.

'సత్' అనుపద మాదరార్థమునందును, 'అసత్' అనుపదము అనాదరార్థమందును గతి సంజ్ఞకములగును. సత్కృతము, అసత్కృతము.

'అలమ్' అను పదము క్రియతోఁ గలిసి భూషణార్థమును బొందునపుడు గతిసంజ్ఞను పొందును: అలంకారము, అలంకరణము.

'అంతర్' అను పదము అపరిగ్రహార్థమునఁ గ్రియతో సమసించునపుడు గతిసంజ్ఞక మగును: అంతర్గ్రహము = అపరిగ్రహము.

'కణే', 'మనస్' అను పదములు క్రియాపదముతోఁ గూడినప్పుడు శ్రద్ధాప్రతీఘాతార్థమున (తృప్తిచే అనహ్యము కలుగుట) గతిసంజ్ఞను పొందును:

ఉదా. కణేహాతముగ పాలు త్రాగుచున్నాఁడు; మనోహాతముగ పాలు త్రాగుచున్నాఁడు.

'పురస్' అనున దవ్యయమయి క్రియతోఁ గూడినప్పుడు గతి సంజ్ఞను బొందును: ఉదా. పురస్కృతము.

'అస్తం' అను పదమవ్యయమగునపుడు క్రియాపదముతో సమసించి గతిసంజ్ఞకమగును: సూర్యుఁ డస్తంగతుఁ డయ్యెను.

'ముందు', 'ఎదుట' అను నర్థములుగల 'అచ్ఛ' అను నవ్యయము 'గతి' అను నర్థముగల క్రియలతోను, 'వద్' అను ధాతురూపముతోడను సమసించి గతిసంజ్ఞకమగును: ఉదా. అచ్ఛగతి, అచ్ఛోద్యము.

ఒక క్రియాపదముతోఁ గలిసి మఱియొకని కుపదేశమును చూపించుట అను నర్థము లేనప్పుడు 'అదస్' అను పదమునకు 'గతి' యను సంజ్ఞ కలుగును: ఉదా. అదఃకృతము.

'తిరస్' అను పదము 'కనఁబడకుండుట' అను నర్థమునఁ గ్రియతోఁ గలిసి గతిసంజ్ఞను పొందును: ఉదా. తిరోధానము, తిరోభూతము.

'బలహీనులకు సహాయముచేయు' అను నర్థముగల 'ఉపాజే, అన్వాజే' అను పదములు 'కృత్'=చేయు అనుధాతువుతోఁజేరి వైకల్పికముగా గతిసంజ్ఞను పొందును: ఉదా. ఉపాజేకృతము, అన్వాజేకృతము.

'సాక్షాత్' మొదలగు పదములు 'కృ'=చేయు ధాతువుతోఁజేరి వైకల్పికముగా గతిసంజ్ఞను బొందును: ఉదా. సాక్షాత్కారము.

ఉరసి, మనసి, అను పదములు కృ = చేయు, అను ధాతువు పరమగునపుడు 'ఉంచు' అను నర్థము కలుగకున్నయెడల గతిసంజ్ఞను వైకల్పికముగాఁ బొందును: ఉదా. ఉరసికృతము, మనసికృతము.

'ఉంచు' అను నర్థమును బొందనప్పుడు 'మధ్యే', 'పదే', 'నివచనే' అను పదములును 'కృ'(= చేయు) ధాతువుతోఁజేరి వైకల్పికముగా గతి సంజ్ఞకము లగును: ఉదా. మధ్యేకృతము, పదేకృతము, నివచనేకృతము

'పెండ్లి' అను నర్థమున 'హస్తే', 'పాణౌ' అను పదములు కృ(=చేయు) ధాతువుతోఁజేరి నిత్యముగా గతిసంజ్ఞను బొందును: ఉదా. హస్తేకృతము, పాణౌకృతము.

'ప్రాధ్వమ్' అను నవ్యయము 'బంధనము' అను నర్థమున కృ(=చేయు) ధాతువుతోఁ గలిసి నిత్యముగా గతిసంజ్ఞను పొందును: ప్రాధ్వంకృతము.

జీవికా, ఉపనిషద్, అను పదములు - కృ (= చేయు) ధాతువుతోఁ జేరి 'పోలిక' అను నర్థమును బొందునపుడు నిత్యముగ గతిసంజ్ఞకము లగును. జీవికా కృతము, ఉపనిషత్కృతము.

ప్రాదిసమాసములు.

ప్రాదులతోఁ గూడిన సమాసములు గతిసంజ్ఞగలవి కావు.

(1) ప్రాదులు 'పోయిన' మొదలగు నర్థములలో ప్రథమావిభక్త్యంత పదముతో సమసించును: ఉదా. ప్రాచార్యుఁడు, ప్రపితామహుఁడు, ప్రమాతామహుఁడు.

(2) 'అతి' మొదలగునవి 'దాఁటిన, మించిన' అనునర్థములలో ద్వితీయావిభక్త్యంత పదములతో సమసించును: ఉదా. అతిమాలుఁడు, అతిఖట్వుఁడు, అభిముఖము, ఉద్వేలము, ప్రత్యక్షము.

(3) 'అవ' మొదలగునవి 'అఱచిన' మొదలగు నర్థములలో తృతీయావిభక్త్యంత పదములతో సమసించును: ఉదా. అవకోకిలము = కోకిల అఱచు కాలము; పరివీరుధము, సంవర్మము మొదలయినవి.

(4) 'పరి' మొదలగునవి 'అలసిన' మొదలగు నర్థములలో చతుర్థ్యంత పదములతో సమసించును: ఉదా. పర్యధ్యయనుఁడు = అధ్యయనము. కొఱకు నలసినవాఁడు; అలంకుమారి = కుమారి జీవనమునకు చాలినంతధనము.

(5) 'నిర్' మొదలగునవి 'దాఁటిన, మించిన,' మొదలగు నర్థములలో పంచమీవిభక్త్యంతపదములతో సమసించును: ఉదా. నిష్కౌశాంబి = కౌశాంబీనగరమును వదలినవాఁడు; నిర్వారణాసి = వారణాసి నగరమును విడిచినవాఁడు; ఉత్కులుఁడు = కులమును విడిచిపెట్టినవాఁడు; నిరంగులమ్ = వ్రేళ్లను విడిచినది.

ఉపపదసమాసములు.

పాణిని సూత్రములలో సప్తమీవిభక్త్యంతముగ నిరూపింపఁబడిన పదముచేఁ దెలుపఁబడు పదమునకు ఉపపదమను సంజ్ఞగలదు. ఉదాహరణమునకు 'కర్మణ్యన్' అనునది పాణినిసూత్రము. ఇందు 'కర్మణి' అనుపదము సప్తమ్యంతముగా నున్నది. కావున, కర్మమును దెలుపు ద్వితీయావిభక్త్యంతపదమున కుపపదమను సంజ్ఞ కలుగును. ఇట్లే తక్కినచోట్లను దెలియవలెను.

(1) సుబంతమయిన ఉపపదము సమర్థమగు పదముతో సమసించును. అట్టి సమాసము తిఙంతముగా నుండఁగూడదు: ఉదా. కుంభమును చేయువాఁడు 'కుంభకారుఁడు.'

(2) ఉపపదము 'అమ్' అంతమందుగల యవ్యయములతోడనే సమ సించును: ఉదా. స్వాదుంకారముగఁ దినుచున్నాఁడు = అన్నమును తీయగాఁ జేసికొని తినుచున్నాఁడు; లవణంకారముగఁ దినుచున్నాఁడు = అన్నములో ఉప్పుకలుపుకొని తినుచున్నాఁడు.

(3) తృతీయావిభక్త్యంతమగు నుపపదము 'అమ్' అంతమందుగల యవ్యయముతో వైకల్పికముగ సమసించును: ఉదా. మూలకోప దంశముగఁ దినుచున్నాఁడు = అన్నములో కందమూలమును జేర్చి తినుచున్నాఁడు.

(4) సంఖ్యావాచకముగాని, యవ్యయముగాని పూర్వమందుండి, 'అంగులీ' పదము పదమందువచ్చు తత్పురుష సమాసమునకు 'అచ్' ప్రత్య యము చేరును: ఉదా. ఈ కర్రె త్ర్యంగులము; నిరంగులము, అత్యంగులము మొదలయినవి.

(5) అహన్, సర్వ, అనుపదములుగాని, రాత్రియందలి భాగము లను దెలుపు పదములుగాని, సంఖ్యాత, పుణ్య, అను పదములుగాని, సంఖ్యా వాచకముగాని, యవ్యయముగాని పూర్వమందుగల 'రాత్రి' శబ్దమునకు 'అచ్' ప్రత్యయము చేరును: ఉదా. అహోరాత్రము, సర్వరాత్రము, పూర్వరాత్రము, సంఖ్యాతరాత్రము, పుణ్యరాత్రము, ద్విరాత్రము, అతి రాత్రము మొదలయినవి.

(6) రాజన్, అహన్, సఖ, అనుపదములు తత్పురుష సమాసమునఁ బరపదములుగా నున్నయెడల వానిపై 'టచ్' ప్రత్యయము వచ్చును: ఉదా. పరమరాజుఁడు, సప్తాహము, కృష్ణసఖుఁడు మొదలయినవి.

(7) సర్వ, సంఖ్యాత అనుపదములును, పగటియందలి భాగములను దెలుపు పదములును, సంఖ్యావాచకపదములును, అవ్యయములును పూర్వ పదములుగానుండి, 'అహన్' అనుపదము పరమందుండి తత్పురుషసమాస మగునపుడు 'అహన్' కు 'అహ్న' అని యాదేశమగును: ఉదా. సర్వా హ్ణము, సంఖ్యాతాహ్నము; పూర్వాహ్ణము, మధ్యాహ్నము, ఏకాహ్నము, ద్వ్యహ్నము, త్ర్యహ్ణము, అత్యహ్నము, నిరహ్నము మొదలయినవి.

అదంతమై నకారములు ణకారముగా మార్పఁగల యక్షరముగల పదము పూర్వమం దున్నయెడల 'అహ్న' అనుపదమందలి నకారము ణకార ముగా మారును: పూర్వాహ్ణము మొదలయినవి. నిరహ్నము, దురహ్నము, అనువానియందు పూర్వపద మదంతముకావున 'ణ' కారము కలుగలేదు.

(8) కర్మధారయసమాసము సంఖ్యాదిమై పరమందున్న 'అహార్' శబ్దముతో సమాహారార్థమును బొందినచో 'అహార్' అనుపదమునకు అహ్నాదేశము కలుగదు: ఉదా. ద్వ్యహము, త్ర్యహము.

(9) పుణ్య, ఏక, పదములకుఁ బరమైన 'అహార్' పదమునకును అహ్నాదేశము గలుగదు : పుణ్యాహము, ఏకాహము.

(10) తనజాతియందు శ్రేష్ఠము అనునర్థమున 'ఉరస్' శబ్దము తత్పురుషసమాసమునఁ బరపదముగా నున్నచో దానిపై 'టచ్' ప్రత్యయము వచ్చును: ఉదా. అశ్వోరసము = అశ్వజాతిలో శ్రేష్ఠమైనది.

(11) జాతినిగాని, సంజ్ఞనుగాని తెలుపుచుఁ దత్పురుషసమాసమునఁ బరపదములుగానుండు అనస్, అశ్మన్, అయస్, సరస్, అనువానిపై 'టచ్' ప్రత్యయము చేరును: ఉదా. ఉపానసము, అమృతాశ్మము, కాలాయసము, మండూకసరసము; ఇవి జాతివాచక సమాసములు. మహానసము, పిండాశ్మము, లోహితాయసము, జలసరసము.—ఇవి సంజ్ఞావాచక సమాసములు.

(12) గ్రామ, కౌట, అనుపదములు పూర్వపదములుగను, తక్షన్ అను పదము పరముగను గల తత్పురుషసమాసమున తక్షన్ శబ్దమునకు టచ్ ప్రత్యయము చేరును : ఉదా. గ్రామతక్షుఁడు, కౌటతక్షుఁడు.

(13) అతి పూర్వమగు శ్వన్ శబ్దముతోఁ జేరిన తత్పురుషసమాసముతుదను టచ్ ప్రత్యయము చేరును : ఉదా. ఈ వరాహము అతిశ్వము = కుక్కకంటె వేగముగా పరుగెత్తునది.

(14) ప్రాణినిగాక యితరవస్తువును దెలుపు పదముతో నుపమానమును దెలుపు శ్వన్ శబ్దము తత్పురుష సమాసమునఁ బరపదమగునపుడు దానిపై 'టచ్' ప్రత్యయము చేరును : ఉదా. ఆకర్షశ్వము = కుక్కను పోలిన విల్లు.

(15) ఉత్తర, మృగ, పూర్వ అను పదములు పూర్వమందుగల సక్థిన్ శబ్దముతోఁ గలిసిన తత్పురుషసమాసము తుదను టచ్ ప్రత్యయముచేరును : ఉదా. ఉత్తర సక్థము, మృగసక్థము, పూర్వసక్థము.

(16) ద్విగుసమాసమున నుత్తరపదముగానున్న 'నౌ' శబ్దమునకు టచ్ ప్రత్యయము చేరును; తద్ధితప్రత్యయము లోపించినచోఁ జేరదు : ఉదా. ద్వినావరూప్యుఁడు = రెండు నావలతో వచ్చినవాఁడు; పంచనావప్రియుఁడు; ద్వినావము, త్రినావము మొదలైనవి.

(17) అర్థశబ్దముతోఁ బరమైన [illegible] శబ్దమునకు 'టచ్' ప్రత్యయము చేరును; అర్ధనావము.

(18) ద్విగుసమాసమందును, అర్థశబ్దమునకుఁ బరమందున్నప్పుడును 'ఖారీ' శబ్దముపైఁగూడ 'టచ్' ప్రత్యయము వైకల్పికముగా వచ్చును: ఉదా. ద్విఖారము, ద్విఖారి; అర్ధఖారము, అర్ధఖారి.

(19) ద్విగుసమాసమున ద్వి, త్రి, శబ్దములు పూర్వపదములుగాఁగల 'అంజలి' శబ్దముమీఁద 'టచ్' ప్రత్యయము వైకల్పికముగా నగును: ఉదా. ద్వ్యంజలము, ద్వ్యంజలి; త్ర్యంజలము, త్ర్యంజలి.

(20) తత్పురుషసమాసమున నుత్తర పదముగానుండు బ్రహ్మన్ శబ్దముకంటె నొక దేశవాసియను నర్థము కలుగునప్పుడు 'టచ్' ప్రత్యయము చేరును: ఉదా. సురాష్ట్రబ్రహ్మ, అవంతిబ్రహ్మ మొదలయినవి.

(21) కు, మహత్, అను పదములు పూర్వమందుగలిగి బ్రహ్మన్ శబ్దము పరమందున్న తత్పురుషసమాసమున బ్రహ్మన్ శబ్దముకంటె టచ్ ప్రత్యయము వైకల్పికముగా చేరును: ఉదా. కుబ్రహ్మ.

(22) కర్మధారయసమాసమునఁ బూర్వపదముగా నుండినను 'జాతీయ' అను పదము దానికి పరమందున్నను మహత్ పదము నంత్య హల్లునకు 'ఆ' అని యాదేశమగును: ఉదా. మహాబ్రహ్మ, మహాదేశీయుఁడు. కర్మధారయసమాసము కానప్పుడు 'మహత్సేవ'.

(23) ద్వి, అష్టన్ అను సంఖ్యావాచకపదములపై మఱియొక సంఖ్యావాచకపదము చేరినయెడల వాని యంత్యవర్ణములకు 'ఆ' ఆదేశమగును: ఉదా. ద్వాదశము, ద్వావింశతి, అష్టాదశము, అష్టాశీతి మొదలైనవి.

(24) 'త్రి' అను పదమునకు మఱియొక సంఖ్యావాచకపదము పరమగునపుడు 'త్రి' కి 'త్రయస్' అను నాదేశము కలుగును: త్రయోదశము, త్రయోవింశతి, త్రయస్త్రింశత్తు—ఈ యాదేశము బహువ్రీహిసమాసమందును, 'అశీతి' అను పదము పరమగునపుడును గలుగదు: ఉదా. త్రిదశులు, త్ర్యశీతి. మఱియు నీ యాదేశము నూఱునకుఁగల సంఖ్యలను దెలుపు పదములు పరమగునపుడే కలుగును: ఉదా. త్రిశతము, త్రిసహస్రము మొదలగునవి.

(25) 'ఏక' అను పదముతో నారంభమగు పదమునందు 'నఞ్' అనునది లోపింపక నిలుచును; ఈ 'ఏక' శబ్దముపై 'అదుక్' అను నాగమము వచ్చును: ఏకాన్నవింశతి, ఏకాన్నవింశతి.

'షష్' = 6 అను పదముపై 'దత్, దశ, ధా' అనునవి చేరునపుడు దాని యందలి షకారమున కుత్వమాదేశమయి 'షో' అని యగును. దానిపైఁ జేరిన పదము నాది సకారము 'డ' కారముగనో, ఢకారముగనో మాఱును:

ఉదా. షోడన్ + దన్. షోడుఁడు = ఆఱుదంతములు గలవాఁడు; షోడశము; షోఢా = తెనుఁగు: షోఢము = ఆఱువిధములు.

సమాసముల లింగము.

(1) ద్వంద్వ తత్పురుషసమాసములు పరపదముయొక్క లింగమును గలిగియుండును: ఇవి కుక్కుటమయూరులు; ఇవి మయూరీ కుక్కుటములు.

(2) 'అశ్వము + వడవా' అను పదములు సమసించునపుడా సమాస లింగము పూర్వపదము లింగమును గలిగియుండును: ఇవి యశ్వవడవములు ('వడవా' శబ్దమాకారాంత స్త్రీలింగమయినను సమాసమున దానికి పుంలింగము కలిగినది).

(3) సంస్కృతసమాసములు అనంతములగునపుడు పుంలింగములయినను నపుంసకలింగములయినను తెనుఁగున వాని మహదమహత్త్వము ననుసరించియే ప్రత్యయములు చేరుచుండును.

(4) నఞ్ - తత్పురుష సమాసములును, కర్మధారయసమాసములును దప్పఁ దక్కిన తత్పురుషసమాసము లీ క్రింది సందర్భములందు నపుంసక లింగములగును:—

(i) 'కంథా' శబ్దము ఉశీనరదేశములోని పట్టణము అను నర్థమున సంజ్ఞావాచకమై తత్పురుషసమాసమునఁ బరపదముగాఁ జేరి నపుంసకలింగమగును: ఉదా. సౌశమికంథము. సంజ్ఞావాచకము కానప్పుడు 'వీరణకంథా = తెనుఁగు = వీరణకంథ'; ఉశీనరదేశములోని పట్టణము కానప్పుడు 'దాక్షికంథా = (తెనుఁగు) దాక్షికంథ.'

(ii) 'ఉపజ్ఞా, ఉపక్రమ' అను పదములు 'క్రొత్తగా కనిపెట్టఁబడిన, ఆరంభింపఁబడిన' అను నర్థములందు తత్పురుషసమాసములఁ బరపదములుగాఁ జేరి నపుంసకలింగములగును: ఈ గ్రంథము పాణిన్యుపజ్ఞము; ఈ ద్రోణము (కొలతపాత్ర) నందోపక్రమము (నందుఁడనురాజు తొలుత నేర్పఱిచినది).

(iii) 'ఛాయా' శబ్దము ఎక్కువగానున్న వస్తువులఛాయ అను నర్థమునఁ దత్పురుషసమాసమునఁ బరపదమై నపుంసకలింగమగును: ఇక్షుచ్ఛాయము.

(iv) 'రాజు' అను నర్థముగల పదముగాని, మనుష్యేతరుల పేర్లుగాని, పూర్వమందు గల 'సభా' శబ్దము తత్పురుషసమాసమున నపుంసకలింగమగును: ఉదా. ఇనసభము, ఈశ్వరసభము, రక్షస్సభము, పిశాచసభము. 'రాజు' అను నర్థముగల యుత్తరపదము [illegible] ప్పుడే యీ విధి వర్తించునుగాని

'రాజ' శబ్దమే యున్నచో సమాసము నపుంసకలింగము కాదు : రాజసభా (తె. - భ); చంద్రగుప్త సభా (తె. - భ).

(v) 'సభా' అను పదము 'శాల, ఇల్లు' అను నర్థమునఁగాక, 'సమూహము' అను నర్థమునఁ దత్పురుషసమాసమునఁ బరపదమై నపుంసకలింగమగును : ఉదా. స్త్రీసభము ; కాని 'ధర్మసభా (తె. - భ)'; ఇచట 'సభ'కు 'ఇల్లు' అని యర్థము.

(vi) నఞ్ - సమాసములును, కర్మధారయసమాసములును గాని తత్పురుషసమాసములందు 'సేనా, సురా, ఛాయా, శాలా, నిశా' అనునవి పరపదములై వైకల్పికముగ నపుంసకలింగములగును : ఉదా. తెనుఁగు: బ్రాహ్మణసేన, బ్రాహ్మణసేనము; యవసుర, యవసురము; కుడ్యచ్ఛాయ, కుడ్యచ్ఛాయము; శ్వనిశ, శ్వనిశము. - రాజు 'దృఢసేనుఁడు', ఇచట బహువ్రీహిసమాసము; ఇది అసేన, ఇచట నఞ్ - సమాసము; ఇది పరమసేన, ఇచట కర్మధారయసమాసము; కావున వీనికి నపుంసకత్వము కలుగ లేదు.

IV. బహువ్రీహిసమాసము.

(1) రెండుగాని, రెంటికంటె నెక్కువగాని పదములు ప్రథమా విభక్త్యంతములై యుండ నా ప్రత్యేకపదముల యర్థములకు భిన్నమగు క్రొత్త యర్థము గలది బహువ్రీహిసమాసమగును : ఉదా. ప్రాప్తముదకం (గ్రామమ్) = ప్రాప్తోదకో (గ్రామః), తెనుఁగు గ్రామము ప్రాప్తోదకము = ఏ గ్రామము ఉదకముచేత పొందఁదగినదో అది; ఇట్లే, (ఎద్దు) ఊఢరథము = ఏదిరథమునకు కట్టఁబడినదో (ఆ)ఎద్దు; (రుద్రుఁడు) ఉపహృతపశుఁడు = ఎవనికి పశువుపహారముగా నివ్వఁబడినదో వాఁడు; (స్థాలి) ఉద్ధృతౌదన = దేనియందు అన్న ముంచఁబడినదో అది (స్థాలి); (హరి) పీతాంబరుఁడు=ఎవనికి పీతవర్ణము గల వస్త్రముగలదో యతఁడు = హరి; (గ్రామము) వీరపురుషకము = దేని యందు వీరపురుషులుందురో అది (గ్రామము).

ప్రాదులకంటెఁ జేరిన ధాతుజ పదములతోఁ గూడినపదము బహువ్రీహి సమాసమునఁ జేరినచో నాప్రాదులవై నున్న పదములకు వైకల్పికముగా లోపము కలుగును: ఉదా. (ఈ వృక్షము) ప్రపతితవర్ణము; లేక 'ప్రపర్ణము'.

నఞ్‌తోఁ జేరిన యస్త్యర్థక పదములు బహువ్రీహిసమాసమునఁ జేరునపుడు వానికి వైకల్పికముగ లోపముగలుగును : ఉదా. అవిద్యమానపుత్రుఁడు, లేక అపుత్రుఁడు (ఎవనికి పుత్రులు లేరో వాఁడు); ఇట్లే, 'అథా

'అస్తిక్షీర' మొదలగునవి బహువ్రీహి సమాసములు. (ఈ బ్రాహ్మణి) అస్తిక్షీర = ఎవరికొద్ద పాలుగలవో యామె. 'అస్తి' యనునది క్రియాపద

మయినను నిట్టి సమాసములందు అవ్యయత్వమును బొందును; దానికి విభక్తి ప్రతిరూపకావ్యయమని పేరు.

(2) బహువ్రీహిసమాసమున స్త్రీప్రత్యయాంత పదమునకు మాఱుగ దానితో సరిపోవు పుంలింగరూప మీక్రింది సందర్భములందు వచ్చును; (i) ఆస్త్రీలింగ రూపమునకు సరిపోవు పుంలింగరూప ముండవలెను. (ii) ఆస్త్రీలింగరూపము 'ఊఙ్' ప్రత్యయములో నంతము కాకూడదు. (iii) సమాసమున దాని తరువాత వచ్చుపదము కూడ స్త్రీలింగమం దుండవలెను. (iv) ఆరెండవపదము మొదటిదానితో సమానాధికరణమం దుండవలెను; అనఁగా, ఆ రెండు పదములును ఏకవస్తువును బోధింపవలెను. (v) అట్లుత్తర పదముగా వచ్చినపదము (అ) పూరణార్థక సంఖ్యావాచకముగాని (ఆ) 'ప్రియ' మొదలగు పదములలో నొకటిగాని, కాకూడదు—ప్రియా, మనోజ్ఞా, కల్యాణీ, సుభగా, దుర్భగా, భక్తి, సచివా, స్వా, (స్వసా), కాంతా, క్షాంతా, సమా, చపలా, దుహితా, వామనా (సమా), తనయా, అంబా, - ఇవి ప్రియాదులు.

ఉదా. చిత్రా గావో యస్య సః = చిత్రగుః (తెనుఁగు : చిత్రగువు= ఎవనికి చిత్రవర్ణముగల గోవులు గలవో వాఁడు); దర్శనీయా భార్యా యస్య సః - దర్శనీయభార్యః = తెనుఁగు : దర్శనీయ భార్యుఁడు ఎవనిభార్య దర్శనీయయో వాఁడు); ఇట్లే, శ్లక్ష్ణచూడుఁడు, దీర్ఘజంఘుఁడు మొదలయినవి.

(స్త్రీ ప్రత్యయాంత పూరణార్థక సంఖ్యావాచక పదముగాని, ప్రమాణీ అను పదముగాని యంతమందుగల బహువ్రీహిసమాసము తుదను 'అప్' ప్రత్యయము జేరును. ఉదా. కల్యాణీ పంచమీ ఆసాం రాత్రీణామ్= కల్యాణి పంచమా (రాత్రయః) = తెనుఁగు: (రాత్రులు) కల్యాణీ పంచములు. ఇచట 'పంచమీ' అను దానిపై 'అప్' ప్రత్యయము వచ్చి 'పంచమ' అని యైనది. ఇట్లే 'కల్యాణీ దశమా రాత్రయః = తెనుఁగు: (రాత్రులు) కల్యాణీ దశమములు; స్త్రీ ప్రమాణీ ఏషామ్ = స్త్రీ ప్రమాణాః (కుటుంబినః) = తెనుఁగు: కుటుంబులు స్త్రీప్రమాణము.

(4) ఉత్తర పదము నదీపదము (దీర్ఘ ఈ కారాంత, ఊ కారాంత పదముగ నుండునట్టిగాని, ఋకారాంత పదముగ నుండునట్టిగాని బహువ్రీహిసమాసము తుదను కప్ ప్రత్యయము చేరును: ఉదా. బహ్వ్యః కుమార్యః అస్మిన్ దేశే = బహుకుమారీకో దేశః; ఇట్లే, బహుబ్రహ్మబంధూకము, బహుకర్తృకము మొదలయినవి.

(5) క ప్రత్యయమునకుఁ బూర్వమందుండు ఆ, ఈ, ఊలకు హ్రస్వము గలుగును: ఉదా. కుమారిక, కిశోరిక, బ్రహ్మబంధుక మొదలయినవి.

(6) బహువ్రీహిసమాసముల యంతమందు వచ్చు కప్ ప్రత్యయమునకుఁ బూర్వమందుండు ఆ, ఈ, ఊ అను నచ్చులకు హ్రస్వము గలుగదు. పై సూత్రమువలన కల్యాణ పంచమికః అను సమాసము సిద్ధింపవలసి యుండఁగా నీ సూత్రమువలన నట్టి రూపము నిషిద్ధమయినది. ఇట్లే, బహుకుమారీకుఁడు, బహులక్ష్మీకుఁడు, బహువృషలీకుఁడు మొదలగు రూపములు సిద్ధించుచున్నవి.

(7) ఊఙ్ - అంతము కానట్టియు, పుం రూపము గలిగినట్టియు స్త్రీలింగమగు పదము 'త్ర, తస్, తర(ప్), తమ(ప్), చర(ట్), జాతీయ(ర్), కల్ప(ప్), (దేశ్య), దేశీయ(ర్), రూప(ప్), పాశ(ప్), (థమ), థాల్, (దా, ర్హిల్, తి(ల్), థ్య(న్), తాతి(ల్), అను ప్రత్యయములకుఁ బూర్వమందు పుంలింగ రూపమును బొందును: ఉదా. బహ్వీ + త్ర = బహుత్ర; బహ్వీ + తస్ = బహుతః; దర్శనీయతరా, దర్శనీయతమా; పటుచరీ, పటుజాతీయా, దర్శనీయకల్పా, దర్శనీయదేశీయా, దర్శనీయరూపా, దర్శనీయపాశా, బహుధా, వృకతిః = ప్రశస్తావృకీ, అజథ్యా = అజాభ్యో హితాః, మొదలగునవి. పై ప్రత్యయముల ముందే కాక కొన్ని స్త్రీలింగ శబ్దములకు మఱికొన్ని ప్రత్యయములకుఁ బూర్వమున పుంలింగరూపము గలుగును.

i. బహు, అల్ప అను పదముల స్త్రీలింగరూపములు 'శస్' ప్రత్యయమునకుఁ బూర్వము పుంలింగ రూపములను దాల్చును: ఉదా. బహ్వీభ్యో దేహి = బహుశో దేహి, అల్పాభ్యో దేహి = అల్పశో దేహి.

ii. స్త్రీలింగమున నున్న విశేషణము 'త్వ' 'త(ల్)' ప్రత్యయములకుఁ బూర్వము పుంలింగ రూపమును బొందును: శుక్లాయాః భావః = శుక్లత్వమ్ (తె. శుక్లత్వము); ఇట్లే, శుక్లతా (తె. శుక్లత.)

iii. స్త్రీలింగ శబ్దము 'ఢ' అను తద్ధిత ప్రత్యయమునకుఁ బూర్వమందు తప్ప, తక్కిన భ-సంజ్ఞ గల తద్ధిత ప్రత్యయములకుఁ బూర్వమందు పుంలింగమగును: హస్తినీనామ్ సమూహః = హాస్తికమ్ (తె. హాస్తికము); సపత్నీ అను పదమునకు మూఁడర్థములు గలవు. (1) సపత్నుఁడు = శత్రువు, వాని భార్య 'సపత్నీ' (2) ఎవతెకు సమానుఁడగు మగఁడు గలఁడో ఆమె, ఈ యర్థమున 'సపత్నీ' శబ్దమునకుఁ బుంలింగరూపము లేదు. (3) ఎవతెకు సమానుఁడగు యజమానుఁడు (మగఁడు కాఁడు), కలఁడో ఆమె. సపత్నియొక్క అపత్యము అని చెప్పవలసినప్పుడు మొదటి రెండర్థములందును 'సాపత్నుఁడు' అనియు, మూఁడవ యర్థమున సాపత్న్యుఁడనియు రూపములు గలుగును.

(3) 'ఠక్,' 'ఛస్' అను ప్రత్యయములకుఁ బూర్వమందును స్త్రీలింగ శబ్దములు పుంలింగరూపములఁ బొందును: ఉదా. భవత్యాః ఛాత్రాః = భవత్కాః, భవదీయాః = తె. భవత్కులు, భవదీయులు.

(4) 'కుక్కుటీ' మొదలగు శబ్దములు 'అండ' మొదలగు శబ్దములకుఁ బూర్వమందు చేరి పుంలింగరూపములఁ దాల్చును: ఉదా. కుక్కుటి యొక్క అండము 'కుక్కుటాండము; మృగియొక్క పదము 'మృగపదము,' మృగియొక్క క్షీరము 'మృగక్షీరము; కాకియొక్క శావము 'కాకశావము,' మొదలయినవి.

(5) స్త్రీప్రత్యయాంతమగు స్త్రీలింగశబ్దము జాతివాచక మగునపుడు సమాసమునఁ బుంలింగ రూపమును బొందదు: శూద్రాభార్యుఁడు, బ్రాహ్మణీభార్యుఁడు.

(6) అవ్యయములును, ఆసన్న, అదూర, అధిక, అను పదములును, సంఖ్యావాచకపదములును సంఖ్యావాచకార్థమున సంఖ్యావాచకపదములతో సమసించి బహువ్రీహిసమాసములగును: ఉదా. ఉపదశములు = పదికి దగ్గఱగానుండు సంఖ్యలు, అనఁగా 9 లేక 11; ఉపవింశములు = ఇరువదికి దగ్గఱగానుండు సంఖ్యలు, అనఁగా 19 లేక 21—ఇట్టిసమాసమున 'వింశతి' శబ్దములోని 'తి'వర్ణమునకు లోపము గలుగును: ఉదా. ఆసన్నవింశములు; అదూరత్రింశములు, అధికచత్వారింశములు; 'రెండుగాని మూఁడుగాని;' 'ద్విత్రములు;' రెండుపదులు = ద్విదశములు మొదలయినవి.

(7) రెండు దిగ్వాచక పదములు సమసించి యారెండు దిక్కులకును మధ్యనుండు దిక్కును సూచించినచో బహువ్రీహిసమాస మగును: దక్షిణము యొక్కయు పూర్వముయొక్కయు దిక్కుల యంతరాలము 'దక్షిణపూర్వ;' ఇట్లే 'పూర్వోత్తర' మొదలగునవి. రూఢియగు దిగ్వాచకములకే యీ కార్యము కలుగును; యౌగికార్థమునఁగాదు: ఐంద్రీదిక్కునకును కౌబేరీదిక్కునకును మధ్యనుండు అంతరాలము అనునపుడు సమాసము కాదు.

(8) 'ఇది దీనిలో, లేక, దీనిచేతఁ గలిగినది. అను నర్థమున సరూపపదములలో పూర్వపదము తుదియచ్చునకు దీర్ఘము కలిగి బహువ్రీహిసమాస మేర్పడును: కేశాకేశి, దండాదండి, ముష్టీముష్టి మొద. తెనుఁగున 'ముష్టాముష్టి' అనియు నందురు; 'కేశాకేశి' మొదలగు రూపముల సాదృశ్యమున నీ రూపము తెనుఁగున నేర్పడినది.

(9) భ సంజ్ఞ గల ప్రాతిపదికము తుది ఉ, ఊ లకు గుణము కలుగును: ఉదా. బాభ్రవ్యాబాహవి.

(10) తుల్యయోగమున 'సహ' అను పదము తృతీయా విభక్త్యర్థక పదములతో సమసించి బహువ్రీహిసమాస మగును; ఇట్టి 'సహ'కు వైకల్పికముగా 'స' యాదేశమగును. సపుత్త్రుఁడు; సహపుత్త్రుఁడు; తాము వివాహమునకు సకుటుంబులుగ దయచేయవలెను—ఆశీరర్థమున 'సహ' కు 'స' కలుగదు. సహపుత్త్రుఁడగు (సహామాత్యుఁడగు) రాజునకు స్వస్తి యగుఁగాక! ఆశీరర్థమున 'గో, వత్స, హల' శబ్దములకుఁ బూర్వమునఁ జేరిన 'సహ'కు సాదేశము వైకల్పికముగ నగును: సహవత్సుఁడవగు (సవత్సుఁడవగు) నీకు; సహహలుఁడవగు (సహలుఁడవగు) నీకు-శుభమగుఁగాక !

(11) బహు, గణ, అను పదములతో నంతముగానట్టియు, సంఖ్యావాచకమును దెలుపు నట్టియు బహువ్రీహిసమాసము తుదిని 'డచ్', ప్రత్యయము వచ్చును. ఉదా. ఉపదశములు.

['నిస్త్రింశ' మొదలగు సంఖ్యావాచకపదములుగల తత్పురుషసమాసముల తుదనుగూడ 'డచ్' ప్రత్యయము చేరును. చైత్రునికి నిస్త్రింశములు వర్షములు గడచినవి=ముప్పదియేండ్లు దాఁటినవి; ఖడ్గము నిస్త్రింశము=పముప్పది యంగుళములకంటె నెక్కువ నిడివిగలది.]

(12) సక్థి, అక్షి, అనుపదములు బహువ్రీహిసమాసమున పరపదములుగాఁ జేరి దేహమునందలి యవయవములను సూచించునప్పుడు సమాసము తుదను షచ్ - ప్రత్యయము వచ్చును: దీర్ఘములగు సక్థులు గలవాఁడు దీర్ఘసక్థుఁడు; జలజాక్షి; కాని, దేహావయవముల యర్థము లేదు గావున 'శకటము దీర్ఘసక్థి, వేణుయష్టి స్థూలాక్షము' మొదలయినవి.

(13) 'అంగులి' శబ్దము పరముగానుండి 'కఱ్ఱముక్క' అనునర్థముగల బహువ్రీహిసమాసముతుదను షచ్ ప్రత్యయము చేరును: ఈ దారువు పంచాంగులము.

(14) ద్వి, త్రి అనుపదములు పూర్వమందు గలిగి 'మూర్ధన్' అను పద ముత్తరపదముగా నున్న బహువ్రీహిసమాసములందు ష-ప్రత్యయము వచ్చును: ద్విమూర్ధుఁడు, త్రిమూర్ధుఁడు.

(15) అంతర్, బహిస్, అనుపదములు పూర్వమందును లోమన్ శబ్దము పరమందును గల బహువ్రీహిసమాసముతుదను 'అప్' ప్రత్యయము వచ్చును. అంతర్లోమము, బహిర్లోమము (వస్త్రము).

(16) 'నాసికా' శబ్దము పరపదముగా గలిగిన బహువ్రీహిసమాసమున 'నాసిక'కు 'నస్' ఆదేశమయి, సంజ్ఞావాచకమగునపు డాసమాసము

తుదిని 'అచ్' అను ప్రత్యయముచేరును; నాసికాశబ్దమునకుఁ బూర్వమందు 'స్థూల' అనుపదము చేరినచో నీ ప్రత్యయమురాదు. ఇట్టిసమాసమందు పూర్వపదము నంతమున 'ర' వర్ణము లేకుండినచో 'నస్' లోని నకారమునకు ణకారమాదేశమగును: ఉదా. ద్రుణసుఁడు, ఖరణసుఁడు. కాని, 'వరాహము స్థూలనాసికము'—ఖుర, ఖర, అనుపదములపై వచ్చు నాసికా శబ్దమునకు 'నస్' ఆదేశమగునుగాని అచ్ - ప్రత్యయము చేరదు: ఖురణాః (తె. ఖుర ణుఁడు); ఖరణాః (తె. ఖరణుఁడు).

(17) ఉపసర్గపూర్వకమయిన 'నాసికా' శబ్దమునకు 'నస్' ఆదేశమయి సమాసముతుదను అచ్ - ప్రత్యయము చేరును: ఉదా. ఉన్నసుఁడు = ఉన్నతమైన ముక్కు ఎవనికి గలదో వాఁడు.

(18) ఉపసర్గముకంటె పరమైన 'నస్' అనుపదమునందలి నకారమున ణకారము గలుగుటకుఁ గారణమున్నచో నట్టిమార్పు బహుళముగాఁ గలుగును: ప్రణసుఁడు (వికసమైన నాసిక గలవాఁడు 'విగ్రుఁడు;' లేక 'విఖ్యుఁడు').

(19) సుప్రాత, సుశ్వ, సుదివ, శారికుక్ష, చతురస్ర, ఏణీపద, అజపద, ప్రోష్ఠపద, - అనునవి అచ్ - ప్రత్యయముతోఁ జేరిన బహువ్రీహిసమాసములు. ఇవి వ్యాకరణసూత్రముల నతిక్రమించినవి.

(20) హలి, సక్థి, అనుశబ్దములకుఁ బూర్వమున 'నఞ్' గాని, 'దుస్, సు,'లుగాని ఉండి, బహువ్రీహిసమాసమున నవి పరపదములుగా నున్నచో నా సమాసము తుదను అచ్-ప్రత్యయము వైకల్పికముగాఁ జేరును: అహలుఁడు, అహలి; దుర్హలుఁడు, దుర్హలి; సుహలుఁడు, సుహలి; అసక్థుఁడు, అసక్థి; సుసక్థుఁడు, సుసక్థి; దుస్సక్థుఁడు, దుస్సక్థి.

(21) నఞ్, దుస్, సు, ప్రత్యయములు పూర్వమందుగల ప్రజా, మేధా, శబ్దము లంతమందుగల బహువ్రీహిసమాసము 'తుదను 'అసిచ్' ప్రత్యయము చేరును:—అప్రజాః (అప్రజుఁడు),దుష్ప్రజాః (దుష్ప్రజుఁడు), సుప్రజాః (సుప్రజుఁడు); అమేధాః (అమేధుఁడు); దుర్మేధాః (దుర్మేధుఁడు), సుమేధాః (సుమేధుఁడు).

(22) బహువ్రీహిసమాసమున పూర్వపదము సమస్తపదముకాక, ఉత్తరపదము మఱియొక పదముతోఁ గూడని 'ధర్మ' శబ్దమైనయెడల, దానిపై 'అనిచ్' (అన్) ప్రత్యయము చేరును: కల్యాణధర్మన్, ప్రథమైకవచనము: కల్యాణధర్మా, లేకున్నచో 'పరమస్వధర్మః'. తెనుఁగున నీరెండు సందర్భములందును నొకటేవిధమగు రూపము గలుగును: కల్యాణధర్ముఁడు, పరమస్వధర్ముఁడు.

(23) బహువ్రీహిసమాసమున 'సు, హరిత, తృణ, సోమ, అనునవి పూర్వపదములుగాఁ గల జంభ (=ఆహారము, దంతము) శబ్దమునకు 'జంభన్' అను రూపము గలుగును: సుజంభా, హరితజంభా, తృణజంభా, సోమజంభా,' తెనుఁగున సుజంభుఁడు, హరితజంభుఁడు, తృణజంభుఁడు, సోమజంభుఁడు.

(24) కర్మవ్యతిహారార్థమున (ఒకపని పరస్పరముగ జరిగినట్లు తెలుపునపుడు) బహువ్రీహిసమాసమునంతమున 'ఇ(చ్)' ప్రత్యయము చేరును: కేశాకేశి, ముసలాముసలి.

(25) ద్విదండి మొదలగునవి [illegible] బహువ్రీహిసమాసములే: ద్విదండి, ద్విముసలి, ఉభాహస్తి, ఉభయాహస్తి మొదలగునవి.

ద్విదండి, ద్విముసలి, ఉభాంజలి, ఉభయాంజలి, ఉభాదంతి, ఉభయాదంతి, ఉభాహస్తి, ఉభయాహస్తి, ఉభాకర్ణి, ఉభయాకర్ణి, ఉభాపాణి, ఉభయాపాణి, ఉభాబాహు, ఉభయాబాహు, [illegible], [illegible], ఆఢ్యపది (ద్వ్యాఢ్యపది), సపది, నిష్కుచ్యకర్ణి, సంహతపుచ్ఛి, [illegible]—ఇవి ద్విదండ్యాదులు.

(26) ప్ర, సం, అను ఉపసర్గముల [illegible] 'జాను' శబ్దమునకు 'జ్ఞు' ఆదేశమగును: ప్రజ్ఞుః = ప్రజ్ఞుఁడు = [illegible] జానువు గలవాఁడు; సంజ్ఞుః = సంజ్ఞుఁడు = సంగతములైన జానువు లెవనికిఁ గలవో వాఁడు.

'ఊర్ధ్వ' శబ్దముపై నున్న 'జాను' శబ్దమునకు 'జ్ఞు' అను నాదేశము వైకల్పికముగా నగును: ఊర్ధ్వజ్ఞుః = ఊర్ధ్వజ్ఞుఁడు = ఊర్ధ్వములైన జానువు లెవనికిఁ గలవో వాఁడు, ఊర్ధ్వజానుః = ఊర్ధ్వజానుఁడు.

(27) బహువ్రీహిసమాసమున [illegible] 'ధనుస్' శబ్దము [illegible] వర్ణమునకు 'అనఙ్' ఆదేశమగును: శార్ఙ్గధన్వా = శార్ఙ్గధన్వుఁడు.

అట్టిసమాసము సంజ్ఞావాచకమైనప్పుడు [illegible] దేశము వైకల్పికముగా నగును: శతధన్వా = శతధన్వుఁడు, శతధనుః = [illegible] (-వు)

(28) బహువ్రీహిసమాసము [illegible] 'జాయా' శబ్దముపై 'నిఙ్' చేరును: 'యువతి + జాయా = యువతి + జాయా + ని' అనియుండఁగా:

(29) యకారముతప్ప నుండే యేహల్లయినను [illegible] వ, య, లకు లోపము గలుగును: యువతి + జా + ని; - 'యువతి' శబ్దమునకుఁ బుంవద్భావముగలిగి 'యువజానిః' అనురూపము గలుగును. తెనుఁగు: యువజాని, [illegible], 'వృద్ధజాని' మొదలయినవి.

(30) బహువ్రీహిసమాసమున 'ఉత్, పూతి, సు, సురభి,' అనుపదములు పూర్వమందుగల 'గంధ'శబ్దము తుదియచ్చునకు 'ఇ' ఆదేశమగును: ఉద్గంధి, పూతిగంధి, సుగంధి, సురభిగంధి, తక్కిన పదములు పూర్వమందున్నచో 'వాతము తీవ్రగంధము.' 'ఇ' ఆదేశము గంధశబ్దము గుణవాచకమగునపుడే కలుగును; ద్రవ్యవాచకమగుచోఁ గాదు: పుష్పము సుగంధి; వాయువు సుగంధి; కాని, సుగంధద్రవ్యము లెవనికిఁ గలవో వాఁడు 'సుగంధుఁడు (ఆపణికుఁడు).'

(31) బహువ్రీహిసమాసమున నేశబ్దము పూర్వమందున్నను 'అల్పము' అనునర్థముగల 'గంధ' శబ్దము పరమందున్నచో దాని తుదియచ్చునకు 'ఇ' ఆదేశమగును: ఈ భోజనము సూపగంధి (= కొంచెము పప్పుగలది); ఘృతగంధి (కొంచెము నేయిగలది).

(32) ఉపమానవాచక పూర్వపదముగల 'గంధ' శబ్దము తుదియచ్చునకును 'ఇ' ఆదేశము కలుగును: పద్మమువంటి గంధమెవనికిఁ గలదో వాఁడు పద్మగంధి; ఇట్లే, ఉత్పలగంధి, కరీషగంధి మొదలయినవి.

(33) బహువ్రీహిసమాసమున నుత్తరపదముగా నున్న 'పాద' శబ్దమునకుఁ బూర్వమున దానిలో నుపమించిన వస్తువాచకపద మున్నప్పు డా పాద శబ్దము తుది అకారము లోపించును; హస్తి మొదలగు శబ్దములు పూర్వమందున్నచో లోపము గలుగదు: వ్యాఘ్రపాత్ (తె. వ్యాఘ్రపాత్తు); కాని, హస్తిపాదః = హస్తిపాదుఁడు.

హస్తి, కుద్దాల, అశ్వ, కశిక, కురుత, కటోల, కటోలక, గండోల, గండోలక, కండోల, కండోలక, అజ, కపోల, జాల, గండ, మహేలా, దాసీ, గణికా, కుసూల—ఇవి హస్త్యాదులు.

'కుంభపదీ' మొదలగు సమాసములందును 'పాద'శబ్దము తుది అకారము లోపింపఁగా దానిపై స్త్రీ ప్రత్యయము చేరునప్పుడు 'పాత్'నకు 'పద్' ఆదేశము గలిగినది. స్త్రీప్రత్యయము చేరనిచో 'అ'కారలోపము గలుగదు; కుంభపాదః = కుంభపాదుఁడు.

కుంభపదీ, ఏకపదీ, జాలపదీ, శూలపదీ, మునిపదీ, గుణపదీ, శతపదీ, సూత్రపదీ, గోధాపదీ, కలశీపదీ, విపదీ, తృణపదీ, ద్విపదీ, త్రిపదీ, షట్పదీ, దాసీపదీ, శితి(త)పదీ, విష్ణుపదీ, సుపదీ, నిష్పదీ, ఆర్ద్రపదీ, కుణి(-ణా)పదీ, కృష్ణపదీ, శుచిపదీ, ద్రోణ(-ణీ)పదీ, ద్రుపదీ, సూకరపదీ, శకృత్పదీ, అష్టాపదీ, స్థూల(-ణా)పదీ, అపదీ, సూచీపదీ, మాలాపదీ, గోపదీ, ఘృతపదీ

మూపపదీ, పంచపదీ, అర్ధ్వపదీ, స్తనపదీ, కలహంసపదీ, విషపదీ—ఇవి కుంభ పద్యాదులు.

బహువ్రీహిసమాసమున సంఖ్యావాచకముగాని, 'సు'గాని పూర్వ మందుగల 'పాద'శబ్దము తుదియచ్చునకు లోపము గలుగును: ద్విపాత్, త్రిపాత్, సంపాత్ మొదలయినవి.

(84) బహువ్రీహిసమాసమున సంఖ్యావాచకపదముగాని, 'సు' గాని పూర్వమందుగల 'దంత' శబ్దమునకు వయస్సును దెలుపునప్పుడు 'దత్' అను నాదేశము గలుగును: రెండుదంతములు గల వయస్సుగల బిడ్డ ద్విదన్ (తెనుఁగు: ద్విదనుఁడు? సుదంతుఁడు?) ఇట్లే, త్రిదన్, చతుర్దన్, షోడన్, సుదన్ మొదలయినవి. స్త్రీవాచ్యమయినపుడు సుదతీ, ఏకదతీ, ద్విదతీ, మొదలయినవి. వయస్సు అను నర్థము లేనప్పుడు కరిద్విదంతము; సటుఁడు సుదంతుఁడు.

ఇతరపదములు పూర్వమందున్నను స్త్రీవాచకమయి సంజ్ఞాపదమయి నప్పుడును 'దంత' శబ్దమునకు 'దత్' ఆదేశమగును: అయోదతీ, ఫాలదతీ— మొదలైనవి. సంజ్ఞావాచకము కానప్పుడు: సమదంతీ, స్నిగ్ధదంతీ మొదలైనవి.

శ్యావ, అరోక, అనుపదములు పూర్వమందుగల దంతశబ్దమునకును వైకల్పికముగ దత్, ఆదేశమగును: శ్యావదన్, శ్యావదంతః; అరోకదన్, అరోకదంతః; అనఁగా పండ్లు ఎడములేనివాఁడు; తెనుఁగు: శ్యావదంతుఁడు, అరోకదంతుఁడు.

'అగ్ర' అనుపద మంతమందుగల పదములును, శుద్ధ, శుభ్ర, వృష, వరాహ, అను పదములును పూర్వమందుగల దంతశబ్దమునకు బహువ్రీహి సమాసమున 'దత్' ఆదేశమగును: ఉదా. కుడ్మలాగ్రదన్, కుడ్మలాగ్ర దంతః; శుద్ధదన్, శుద్ధదంతః; శుభ్రదన్, శుభ్రదంతః; వృషదన్, వృషదంతః; వరాహదన్, వరాహదంతః.

(85) జంతువుల వయస్సునుగాని, యవస్థనుగాని తెలియఁజేయు బహు వ్రీహిసమాసమున నుత్తరపదముగా నున్న 'కకుద'శబ్దము తుది అకారము నకు లోపము గలుగును: అజాతకకుత్, పూర్ణకకుత్.-అవస్థను తెలియఁ జేయునపుడు 'శ్వేత కకుదః.'

మూఁడు కకుదములుగల యొక పర్వతవిశేషము 'త్రికకుత్'. ఇది సంజ్ఞావాచకపదము; తె. త్రికకుత్తు.

ఉత్, వి, అను నుపసర్గములు పూర్వమందుగల 'కాకుద' శబ్దము తుది అకారము లోపించును: ఉత్కాకుత్, వికాకుత్; - 'పూర్ణ' శబ్దముతంోడ

బరమందున్న 'కాకుద' శబ్దముతుది అకారము వైకల్పికముగ లోపించును: పూర్ణకాకుత్, పూర్ణకాకుదః (తె. పూర్ణకాకుత్తు, పూర్ణకాకుదము).

(36) సుహృద్, దుర్హృద్, శబ్దములు మిత్ర, శత్రు, అర్థములందు వచ్చు బహువ్రీహి సమాసములు. సు(దుర్) + హృదయ, అని యుండఁగా 'హృదయ' లోని 'అయ' లోపించినది.

(37) బహువ్రీహిసమాసములం దుత్తరపదములుగావచ్చు 'ఉరస్' మొదలగు పదములపై 'క(ప్)' ప్రత్యయమువచ్చును: ఉదా. వ్యూఢోరస్కుఁడు; ప్రియసర్పిష్కుఁడు మొదలయినవి.

ఉరస్, సర్పిస్, ఉపానహ్, పుమాన్, అనడ్వాన్, పయస్, నౌః లక్ష్మీః, దధి, మధు, శాలి, అనర్థ— ఇవి ఉరఃప్రభృతులు.

(38) ఉత్తరపదము ఇనంతమయి, స్త్రీవాచకమగు బహువ్రీహిసమాసము తుదను 'క(ప్)' ప్రత్యయముచేరును: ఉదా. ఈ నగరి బహుదండికి; ఈ సభ బహువాగ్మిక.

(39) పై సమాసాంతములను గూర్చిన సూత్రములందు చెప్పఁబడని తక్కిన బహువ్రీహిసమాసములన్నిటికంటెను 'క(ప్)' ప్రత్యయము వైకల్పికముగాఁ జేరును: మహాయశస్కుఁడు, మహాయశుఁడు మొదలయినవి.

(40) ఆ కారాంత స్త్రీలింగ శబ్దముపై 'క(ప్)' ప్రత్యయము చేరునప్పు డా యాకారమునకు వైకల్పికముగా హ్రస్వము కలుగదు: బహుమాలాకుఁడు, బహుమాలకుఁడు - కప్ - ప్రత్యయము చేరనప్పుడు 'బహుమాలుఁడు.'

(41) బహువ్రీహిసమాసము సంజ్ఞావాచకమగునపుడు దానిపై - కప్ - ప్రత్యయము చేరదు: 'విశ్వేదేవుఁడు-' 'విశ్వేదేవకుఁడు' అనికాదు.

(42) 'ఈయస్' అనున దంతమందుగలది యుత్తరపదముగానుండు బహువ్రీహిసమాసముకంటె 'క(ప్)' ప్రత్యయమురాదు: ఉదా. బహుశ్రేయాన్, బహుశ్రేయసీ (తెనుఁగు: బహుశ్రేయాంసుఁడు, బహుశ్రేయసి).

(43) 'వందిత' అను నర్థముగల భ్రాతృశబ్ద ముత్తరపదముగాఁగల బహువ్రీహిసమాసముకంటె 'క(ప్)' ప్రత్యయమురాదు: సుభ్రాత—కాని, మూర్ఖభ్రాతృకుఁడు, దుష్టభ్రాతృకుఁడు.

(44) 'దేహావయవములు' అనునర్థమున నాడీ, తంత్రీపదములు బహువ్రీహిసమాసములం దుత్తరపదములుగా నున్నప్పు డా సమాసముకంటె'క(ప్)'

ప్రత్యయముచేరదు: ఈ కాయము బహునాడి; ఈ గ్రీవము బహుతంత్రి-కాని, ఈ స్తంభము బహునాడీకము; ఈ వీణ బహుతంత్రీక.

(45) 'నిష్ప్రవాణి' అను సమాసమున నుత్తరపదముగానున్న 'ప్రవాణి' శబ్దము నదీసంజ్ఞకమైనను దానిపై 'క(ప్)' ప్రత్యయము రాదు: ఈ బట్ట నిష్ప్రవాణి = మగ్గమునుండి తీసినది.

(46) సప్తమీవిభక్తియందున్న పదమును, విశేషణ పదమును బహువ్రీహిసమాసమునఁ బూర్వపదములుగా నుండవలెను: ఉదా. ఉరసి-లోముఁడు.

సర్వనామములును సంఖ్యావాచకములును బూర్వపదములుగ నుండును: సర్వశ్వేతుఁడు.

సర్వనామపదమును సంఖ్యావాచకపదమును గలిసి యేర్పడిన బహువ్రీహిసమాసమున సంఖ్యావాచకపదము పూర్వపదముగా నుండవలెను: ద్వ్యన్యుఁడు.

సమాసమునందలి రెండుపదములును సంఖ్యావాచకపదములైన యెడల తక్కువసంఖ్యను దెలుపునది పూర్వపదముగ నుండవలెను: ద్విత్రములు.

ద్వంద్వసమాసమునఁ గూడ రెండుసంఖ్యావాచకపదములు చేరునప్పుడు తక్కువసంఖ్యను దెలుపునది పూర్వపదముగా నుండవలెను: ద్వాదశము.

బహువ్రీహిసమాసమున 'ప్రియ' అను పదము పూర్వపదముగానైనను ఉత్తరపదముగానైనను నుండవచ్చును: గుడప్రియుఁడు; ప్రియగుడుఁడు.

'గడు' (=వంకర, గూను) మొదలగు పదములపై సప్తమీవిభక్త్యర్థకపదముత్తరపదముగఁ జేరును: గడుకంఠుఁడు, గడుశిరుఁడు. ఒకప్పుడిట్లుకాదు: వహీగడుఁడు (భుజమునందు వంకర గలవాఁడు).

(47) నిష్ఠావాచకపదము బహువ్రీహిసమాసమునఁ బూర్వపదముగా నుండును: కృతకృత్యుఁడు, యుక్తయోగుఁడు, కృతకటుఁడు, భిక్షితభిక్షి—సారంగజగ్ధి, మాసజాతుఁడు, సుఖజాతుఁడు, ఇచట నిష్ఠాపదముత్తరపదముగా నున్నది.

(48) 'ఆహితాగ్ని' మున్నగు సమాసములలో నిష్ఠాపదము వైకల్పికముగాఁ బూర్వపదము కావచ్చును: ఆహితాగ్ని, అగ్న్యాహితుఁడు.

'కొట్టుట' మొదలగు నర్థముగల పదముల తరువాతవచ్చు నిష్ఠాంత పదములును, సప్తమ్యర్థకపదములును సమాసమున నుత్తరపదములుగా నుండును: అభ్యుద్యతుఁడు, దండపాణి—ఒకప్పు డిట్లు కాదు; వివృతాసి.

V. ద్వంద్వసమాసము.

(1) 'చ' (= మఱియు) అనునర్థమున ననేకములగు సుబంతపదములు వైకల్పికముగా సమసించును. సమసించునపుడు ద్వంద్వసమాసమగును. 'చ' అను నవ్యయమునకు (1) సముచ్చయము (2) అన్వాచయము (3) ఇతరేతరము (4) సమాహారము-అను నాలుగర్థములు గలవు. పరస్పరసంబంధములేని రెండు స్వతంత్రపదములు ఒకదానిప్రక్క నొకటిచేరుట సముచ్చయమనఁబడును: ఈశ్వరుని, గురువును భజింపుము. ఇచట 'ఈశ్వర,' 'గురు' అనుపదములు స్వతంత్రములు; వానికిఁ బరస్పరసంబంధములేదు. వీనికి సమసింప సామర్థ్యములేదు గావున సమాసము సిద్ధింపదు. ఈ యుదాహరణమున రెండుద్రవ్యము లేక క్రియతో నన్వయించుచున్నవి. 'రాజు యొక్క గజమును, అశ్వమును' అనుచోట పరస్పరసంబంధములేని రెండు పదములు మఱియొకవస్తువుతో సంబంధించుచున్నవి. 'వస్త్రము, రక్తమును, శుక్లమును;' ఇచట రెండు స్వతంత్రములగు గుణవాచక విశేషణములు, పరస్పరసంబంధములేనివి, యొకవిశేష్యముతో సంబంధించుచున్నవి. 'రక్తమైన వస్త్రమును కుండలమును,' ఇచట రెండు స్వతంత్రవిశేష్యములు, పరస్పరసంబంధములేనివి ఒకవిశేషణముతో సంబంధించుచున్నవి. ఇవికూడ సముచ్చయార్థమున కుదాహరణములే.

ఒక ప్రధానకార్యము ననుసరించి యుపకార్యము కలుగుచున్నపు డా రెండుకార్యములను దెలుపుపదము లొకదానిప్రక్క నొకటిచేరుట 'అన్వాచయము'. 'భిక్షమునకు పొమ్ము, ఆవును తీసికొని రమ్ము,' అనుచోట భిక్షమునకు పోవుట నిశ్చయము; ఆవును తీసికొని వచ్చుట అది కనఁబడకపోయినచోఁ గాక పోవచ్చును. భిక్షాటనము ప్రధానకార్యము; ఆవును తీసికొని వచ్చుట యుపకార్యము. కావున నిచటఁగూడ సమాసము సిద్ధింపదు.

'ధవఖదిరములు' అనుచోట 'ధవవృక్షము, ఖదిరవృక్షము' అనునవి యితరేతరసంబంధము గలిగినవి కావున సమాసము సిద్ధించుచున్నది. 'సంజ్ఞాపరిభాషము' అనుచోట సమాహారార్థము (వస్తువులకూడిక) గలిగి సమాసము సిద్ధించుచున్నది.

హోతృ, పోతృ, నేష్టృ, ఉద్గాతృ అనుపదములు సమసించి 'హోతృపోతృ నేష్టృ-ద్గాతారులు' అనికాని, 'హోతా పోతా నేష్టోద్గాతారులు' అని

కాని యగును. మొదటి సమాసములో 'హోతృ, పోతృ' పదములపై నుత్తర పదములేదు గావున 'హోతా పోతా' అను రూపములను బొందలేదు. రెండవ సమాసములో 'హోతృ, పోతృ' శబ్దములు రెంటికిని, నేష్టృ, ఉద్గాతృ పదములు రెంటికిని ప్రత్యేకముగా సమాసములు గలిగినపిదప నా రెండు సమాసములును మఱల నొక పెద్దసమాసముగాఁ జేరినవి.

(2) 'రాజదంత' మొదలగు సమాసములందు ఉపసర్జనసంజ్ఞగల పదము ఉత్తరపద మగును. దంతములకురాజు = రాజదంతము - రాజదంత, అగ్రేవణమ్, లిప్తావసితమ్, నగ్నముషితమ్, సిక్తసంమృష్టమ్, మృష్టలుంచితమ్, అవక్లిన్నపక్వమ్, అర్పితోతమ్ (అర్పితోప్తమ్), ఉప్తగాఢమ్, ఉలూఖలముసలమ్, తండులకిణ్వమ్, దృషదుపలమ్, ఆరడ్వాయనీ (ఆరగ్వాయనబంధకీ), చిత్రరథబాహ్లీకమ్, అవన్త్యశ్మకమ్, శూద్రార్యమ్, స్నాతకరాజానౌ, విష్వక్సేనార్జునౌ, అక్షిభ్రువమ్, దారగవమ్, శబ్దార్థౌ, ధర్మార్థౌ, కామార్థౌ, అర్థశబ్దౌ, అర్థధర్మౌ, అర్థకామౌ, వైకారిమతమ్, గాజవాజమ్, గోజవాజమ్, గోపాలిధాన(-నీ)పూలాసమ్, పూలాసకారండమ్, (పూలాసకకురండమ్), స్థూలాసమ్ (స్థూలపూలాసమ్), ఉశీరబీజమ్ (జిజ్ఞాస్థి), సింజాస్థమ్ (సింజాశ్వత్థమ్), చిత్రాస్వాతీ(చిత్రస్వాతీ), భార్యాపతీ, దంపతీ, జంపతీ, జాయాపతీ, పుత్రపతీ, పుత్రపశూ, కేశశ్మశ్రు, (శేక, శ్మశ్రుకేశౌ), శిరోబీజమ్, శిరోజానూ, సర్పిర్మధునీ, మధుసర్పిషీ, ఆద్యన్తౌ, అన్తాదీ, గుణవృద్ధీ, వృద్ధిగుణౌ.

శబ్దార్థాదులకు సమాసమున స్థాననియమము లేదుగావునఁ బై పట్టికలో రెండేసి రూపములు చూపఁబడినవి.

(3) ద్వన్ద్వసమాసమున 'ఘి' అను వ్యాకరణసంజ్ఞగల పదము పూర్వపదముగా నిలచును. హరియును హరుఁడును 'హరిహరులు' సమాసమున 'ఘి' సంజ్ఞగల పదము లనేకము లున్నప్పుడు వానిలో దేనినైనను బూర్వపదముగ నుపయోగింపవచ్చును. హరియు, గురుఁడును, హరుఁడును 'హరిగురుహరులు' లేక 'హరిహరగురువులు.'

(4) అజాద్యదంత మగు పదము ద్వన్ద్వసమాసమునఁ బూర్వపదమగును; ఈశుఁడును కృష్ణుఁడును 'ఈశకృష్ణులు.' అట్టి పదము లనేకము లున్నప్పుడు వానిలో దేనినైనను బూర్వపదముగ వాడవచ్చును: అశ్వరథేంద్రులు, ఇంద్రాశ్వరథులు. ద్వన్ద్వసమాసమున అజాదియు నదంతమునైన పదమే పూర్వపదమగును: 'ఇంద్రాగ్నులు' అనుచోట 'ఇంద్ర'పద మజాదియు నదంతమును నైనది; 'అగ్ని' అనునది యాజాదియైనను నదంతము కాదు. కావున నిచట 'అగ్ని' పదము పూర్వపదముకాదు. 'ఇంద్ర' అనునదే మొదట నిలిచినది.

(5) ద్వంద్వసమాసమున తక్కువ యచ్చులుగలది పూర్వపదమగును: శివకేశవులు. 'శివ' అనుపదములో రెండచ్చులున్నవి; 'కేశవ' అనుదానిలో మూఁడున్నవి; కావున 'శివ' అనునది పూర్వపదమగుచున్నది.

సమాసమున తక్కువ యచ్చులుగల యనేకపదము లున్నప్పుడు వానిలో దేనినైనను బూర్వపదముగా వాడవచ్చును: శంఖదుందుభివీణలు; వీణాశంఖ దుందుభులు.

'ఋతువులయు' నక్షత్రములయు పేళ్లు సమానసంఖ్యగల యచ్చులను గలిగియున్నప్పుడు వానిని ఆనుపూర్వ్యముగ నుపయోగింపవలెను: హేమంతశిశిరవసంతములు; కృత్తికారోహిణులు. సమానసంఖ్యగల యచ్చులు లేనపుడీ నియమము లేదు: గ్రీష్మవసంతములు.

సమానసంఖ్యగల యచ్చు లున్నపదములైనను వానిలో లఘ్వక్షరములు గలపదమును మొదటవాడవలెను: కుశకాశములు.

ఎక్కువ గౌరవమును దెలియఁజేయు పదమును మొదటవాడవలెను: తాపసపర్వతులు, వాసుదేవార్జునులు.

వర్ణముల పేళ్లను యథాక్రమముగ నుపయోగింపవలెను. బ్రాహ్మణక్షత్రియులు, క్షత్రియవైశ్యులు, విట్శూద్రులు.

అన్నపేరిని తమ్ముని పేరికి ముందుగా నుంచవలెను; యుధిష్ఠిరార్జునులు.

(6) ప్రాణులు, తూర్యములు, సేన—వీనియంగములను దెలియఁజేయు పదములు ద్వంద్వసమాసమునఁ జేరునప్పుడా సమాస మేకవచనమందే యుండును: పాణిపాదము, శిరోగ్రీవము, మార్దంగికపాణవికము, వీణావాదకపరివాదకము, రథికాశ్వారోహము, [illegible].

ఇట్టి యేకవచనత్వము సమాహారద్వంద్వసమాసములకే వర్తించును; ఇతరేతరద్వంద్వములకు వర్తింపదు. పై యుదాహరణములవంటివి కేవల సమాహారద్వంద్వములు. 'దధిపయస్సులు' మొదలగునవి కేవలము నితరేతర ద్వంద్వములు; వానికేకవచనత్వము కలుగదు. వృక్ష, మృగ, తృణాదులను దెలియఁజేయు పదముల ద్వంద్వసమాసము వైకల్పికముగా నేకవచనమందుండును. కావున నవి సమాహారద్వంద్వములుగాని, యితరేతరద్వంద్వములు గాని కావచ్చును.

(7) ప్రాణివాచకములుగాని జాతులను దెలుపు పదముల ద్వంద్వసమాస మేకవచనమందుండును; ఈ జాతులు ద్రవ్యవాచకములై యుండవలెను: ఉదా, ధానాశష్కులి.

జాతులు గుణవాచకములైనను క్రియావాచకములైనను నేకవచనము రాదు : రూపరసములు, గమనాకుంచనములు.

ద్రవ్యవాచక జాతులనుదెలుపు పదముల సమాసమైనను సమాహార మగునప్పుడే యేకవచనము కలుగును. సమాహారార్థము లేనప్పుడు గలుగదు : బదరామలకములు.

(8) వేర్వేఱు లింగములందున్న పదముల సమాహారద్వంద్వసమాస మాపదములు నదీ, దేశ, నామము లగునప్పు డేకవచనముం డుండును : ఉదా. ఉద్ధ్యైరావతి ('ఉద్ధ్య' అనున దొకనదిపేరు), గంగాశోణము; కురుకురు-క్షేత్రము.

సమాసమందలి పదములు పట్టణముల పేళ్లైనప్పు డేకవచనము రాదు: జాంబవశాలూకనులు (జాంబవ, శాలూకి, అను పట్టణములు).

ఏకవచన నిషేధము గ్రామ, పట్టణవాచక పదములకేకాని, నగర వాచకపదములకు లేదు : మధురాపాటలిపుత్రము

సమాసములోని యొకపదము పట్టణ, గ్రామవాచకమును, నొకటి నగరవాచకమును నైనయెడల ఏకవచనము నిషిద్ధమగును : సౌర్యకేతవతములు (సౌర్యనగరము, కేతవత గ్రామము).

సమాసమందలి పదములు పర్వతనామము లయినను నేకవచనము గలుగదు: కైలాసగంధమాదనములు.

రెండుపదములును నేకలింగములం దున్నయెడల నేకవచనము గలుగదు : గంగాయమునలు (రెండును స్త్రీలింగములు), మద్రకేకయులు (మద్రదేశము, కేకయదేశము).

ఒకపదము దేశవాచకమును ఒకటి నదీవాచకమును నయినను ఏకవచనము గలుగదు : గంగాకురుక్షేత్రములు.

(9) క్షుద్రజంతువులను దెలుపు పదముల సమాహారద్వంద్వసమాస మేకవచనమున నుండును : యూకాలిక్షము (పేలు, ఈరుపేలు).

సహజవైరముగల జంతువులను దెలుపు పదముల ద్వంద్వసమాసము ఏకవచనముం దుండును : అహినకులము, గోవ్యాఘ్రము, కాకోలూకము.

(10) ఎక్కువ జాతులవారితోడి సంపర్కము నిషేధింపఁబడని శూద్ర జాతులను దెలుపు పదముల ద్వంద్వసమాసములు ఏకవచనముందుండును : తక్షాయస్కారము (వడ్రంగి, కమ్మరి); కాని, చండాల మృతపులు (వీరి కెక్కువ జాతులవారితో సంపర్కము లేదు).

(11) గవాశ్వము మొదలగు ద్వంద్వసమాసములును నేకవచనమందుండి సాధువు లగుచున్నవి: గవాశ్వము, గవాదికము, గవైడికము, అజావికము, అజైడకము, కుబ్జవామనము, కుబ్జకైరాతకము, పుత్రపౌత్రము, చండాలము, స్త్రీకుమారము, దాసీమాణవకము, శాటీపిచ్ఛకము, ఉష్ట్రఖరము, ఉష్ట్రశశము; మూత్రశకృత్, మూత్రపురీషము, యకృన్మేదము, మాంసశోణితము, దర్భశరము, దర్భపూతీకము, అర్జునశిరీషము, తృణోలపము, దాసీదాసము, కుటీకుటము, భగవతీభాగవతము—ఇవి గవాశ్వాదులు.

(12) వృక్ష, మృగ, తృణ, ధాన్య, వ్యంజన, పశు, శకుని, అను నర్థములు దెలుపుపేళ్ల ద్వంద్వసమాసములును; అశ్వవడవ, పూర్వాపర, అధరోత్తర, అను సమాసములును, వైకల్పికముగ ఏకవచనాంతములై యుండును: ప్లక్షన్యగ్రోధము(లు); రురుపృషతము(లు); కుశకాశము(లు); వ్రీహియవము(లు), దధిఘృతము(లు); గోమహిషము(లు); శుకబకము(లు); అశ్వవడవము(లు); పూర్వాపరము(లు), అధరోత్తరము(లు).

ఫలములు, సేన, పెద్దచెట్లు, అడవిమృగములు, పక్షులు, క్షుద్రజంతువులు, ధాన్యము, గడ్డి, వీనిపేళ్లు ఎక్కువ సంఖ్యనుగాని, ఎక్కువ మొత్తమునుగాని తెలియఁజేయుచు సమసించి సమాహారార్థమును బొందు నపు డాసమాసము ఏకవచనమం దుండును. సమాసమందలి యొక్కొక్క పదమును బహువచనమున నున్నచో సమాసమేకవచనమున నుండును: బదరములును ఆమలకములును 'బదరామలకము'; ఒకబదరము, ఒక ఆమలకము 'బదరామలకములు.' ఒక రథికుఁడును ఒక అశ్వారోహుఁడును 'రథికాశ్వారోహులు.' ఒక ప్లక్షమును ఒక న్యగ్రోధమును 'ప్లక్షన్యగ్రోధములు,' ఇట్లే, రురుపృషతములు, హంసచక్రవాకములు, యూకాలిక్షలు, వ్రీహియవములు, కుశకాశములు మొదలయినవానిలోని యొక్కొక్క పద మొక్కొక్క వస్తువునే తెలియఁజేయును.

(13) పరస్పర విరుద్ధార్థములుగల పదములు చేరిననమాస మాపదములు అప్రాణివాచక ద్రవ్యపదార్థముల పేళ్లు కానపుడు వైకల్పికముగ నేకవచనమం దుండును: శీతోష్ణము(లు), సుఖదుఃఖము(లు), జీవితమరణము(లు). 'దధిపయస్' మొదలగు ద్వంద్వసమాసము లేకవచనమున నుండవు. దధిపయసులు, సర్పిర్మధువులు, మధుసర్పిషులు, బ్రహ్మప్రజాపతులు, శివవైశ్రవణులు, పరివ్రాట్కౌశికులు, ప్రవర్గ్యోపసదులు, శుక్లకృష్ణములు, ఇధ్మాబర్హిషులు, దీక్షాతపసులు, శ్రద్ధాతపసులు, మేధాతపసులు, అధ్యయనతపసులు, ఉలూఖలముసలములు, ఆద్యావసానములు, శ్రద్ధామేధలు, ఋక్సామములు, వాఙ్మనసలు—ఇవి దధిపయ ఆదులు.

(14) ఒక నియతసంఖ్యగల యధికరణ (అప్రాణివాచకములు, అద్రవ్యవాచకములు) పదముల ద్వంద్వసమాసము ఏకవచనముగ నుండవలయు నను నియమము లేదు: దశదంతోష్ఠములు, పదేసి దంతములు, పదేసి పెదవులు.

ఒక సంఖ్య మించుమించుగాఁ దెలియఁజేయు పదముల ద్వంద్వసమాసము వైకల్పికముగా నేకవచనమై యుండును: ఉపదశదంతోష్ఠము(లు).

(15) ఋకారాంతపదములు రెండుచేరి ద్వంద్వసమాస మగునపుడు దానిలోని పూర్వపదము ఋకారమునకు ఆ(డజ్) అనున దాదేశమగును: హోతాపోతారులు, నేష్టోద్గాతారులు—కాని, హోతృపోతృనేష్టోద్గాతారులు. దీనిలో హోతృపోతృ పదములపై నుత్తరపదము లేదుగనుక వాని ఋకారమున కాదేశము రాలేదు.

(16) దేవతావాచకపదముల ద్వంద్వసమాసమునఁ బూర్వపదము తుదియచ్చునకు దీర్ఘము కలుగును: మిత్రావరుణులు—'వాయు' అను పదము పూర్వమందున్నను పరమందున్నను దానికి దీర్ఘము కలుగదు: అగ్నివాయువులు, వాయ్వగ్నులు.

(17) 'అగ్ని' అను పదమునకుఁ బరముగా 'సోమ, వరుణ' అను పదములు పరమై ద్వంద్వసమాసమగునపు డగ్నిశబ్దము తుదియచ్చునకు దీర్ఘము కలుగును: అగ్నీషోములు. (అగ్ని శబ్దమునకుఁ బరముగావచ్చు 'స్తుత్, స్తోమ, సోమ అను పదములందలి తొలి సకారమునకు షకారమాదేశమగును); అగ్నివారుణులు.

(18) దేవతావాచక పదముల ద్వంద్వసమాసమునఁ దొలుతనుండు 'దివ్' శబ్దమునకు 'ద్యావా' అను నాదేశము కలుగును: ద్యావాక్షామా, ద్యావాభూమీ.

(19) దేవతావాచక పదముల ద్వంద్వసమాసమునఁ దొలుతనుండు 'దివ్' శబ్దముపై పృథివీశబ్దము చేరినచో దివ్ శబ్దమునకు 'దివస్' అని కాని 'ద్యావా' అని కాని యాదేశము కలుగును: దివస్పృథివీ, ద్యావాపృథివీ.

(20) దేవతాద్వంద్వసమాసమునఁ బూర్వపదమగు 'ఉషస్' శబ్దమునకు 'ఉషాసా' అను నాదేశము కలుగును: ఉషాసాసూర్యులు, ఉషాసానక్తా (తె.-క్త).

(21) మాతృ, పితృశబ్దముల ద్వంద్వసమాసము 'మాతాపితరౌ' (తె. మాతాపితరులు) అనియే కాక 'మాతరపితరౌ' (తె. మాతరపితరులు) అని కూడ నగును.

(22) సమాహారద్వంద్వసమాసము నంతమున చవర్గీయ హల్లుగాని, ద, ష, హ అను హల్లులుగాని పరమగుచో దానిపై 'టచ్' ప్రత్యయము చేరును.

VI. ఏకశేష సమాసము.

ద్వంద్వసమాసమునఁ జేరిన పదములన్నియుఁ గొన్ని వికారములు గలిగినను లోపింపక నిలుచును. కాని, ఏకశేష సమాసమున కలిసినపదములలో నొకటి మాత్రము నిలిచి తక్కినవి లోపించిపోవును. నామవాచకాదుల బహువచనము చెప్పవలసినప్పుడు సరూపములైన పదములు చేరి యందొక్క పదముమాత్రము శేషించును. రామ+రామ+రామ అను సరూపములగు మూఁడు పదములు సమసించి 'రామరామరామ' అను సమాసముగాక, వానిలో నొక్కరామశబ్దము మాత్రము మిగిలి 'రాములు' అను రూప మేర్పడును. ఇట్లు సరూపములగు పదములు మాత్రమేకాక రూపభేదముఁ గలిగియున్నను నేకార్థముఁ గలిగిన పదములు కూడినప్పుడును వానిలో నొక్క పదము మాత్రము శేషించుట గలదు: ఉదా. వక్రదండము+కుటిలదండము= వక్రదండములు, లేక కుటిలదండములు.

(1) ఒక వంశము నారంభించిన వానినుండి కలిగిన పేరు గోత్రము; అట్లారంభించిన వాని కొడుకు కూడ నా గోత్రము వాఁడు. కాని, గోత్రకర్త మనుమఁడు జీవించియుండినచో నతని సంతతి 'యువ' మగును. 'గోత్ర' పదమునకు 'వృద్ధ' అనునది నామాంతరము. ఒక వృద్ధపదమును ఒక యువపదమును సమాసముగా చేసినప్పుడు వృద్ధపదము మాత్రము శేషించి, యువపదము లోపించును. ఈ రెండు పదముల రూపములందును వాని ప్రత్యయములందు మాత్రము భేదముండవలెను. ఉదా. గార్గ్యుఁడు+గార్గ్యాయనుఁడు = గార్గ్యులు. ఇచట 'గార్గ్య' అనునది వృద్ధపదము; గార్గ్యాయనుఁడు అనునది యువపదము; కావున రెండింటిలోను సమాసమున వృద్ధపదము శేషించినది. 'గార్గ్యుఁడు+వాత్స్యాయనుఁడు' అనుచోట గార్గ్య అనునది వృద్ధపదమును, వాత్స్యాయన అనునది యువపదమునైనను రెండు పదములకును సరూపత్వము లేదుగనుక యువపదము లోపింపదు; గార్గ్యవాత్స్యాయనులు అని మాత్రమే సమాసమగును. ఆ రెండు పదములును కేవల వృద్ధ, యువ, అను నర్థములను మాత్రము గలిగియుండవలెను; మఱియొకయర్థము గలిగిన యెడల నేకశేషసమాసము సిద్ధింపదు. 'భాగవిత్తి + భాగవిత్తికుఁడు' ఇచట భాగవిత్తికపదము నిందార్థమున్నది గనుక, యువపదముకాదు; కాఁబట్టి, భాగవిత్తి భాగవిత్తికులు అనియే సమాసమగును.

(2) వృద్ధ ప్రత్యయాంతమగు స్త్రీలింగపదమైనను దానితో సమాన రూపము గల యువ ప్రత్యయాంత పదముతో సమసించునపుడు వృద్ధపదము మాత్రము శేషించును; అప్పుడది పుంవద్రూపమును బొందును: గార్గీ+గార్గ్యాయనుఁడు = గార్గ్యులు; దాక్షీ+దాక్షాయణుఁడు = దాక్షులు.

(3) పుంలింగ పదము సరూపమగు స్త్రీ ప్రత్యయాంతపదముతోఁ జేరునప్పుడు పుంశబ్దము శేషించును: హంసి+హంస = హంసలు.

(4) భ్రాతృశబ్దము స్వసృశబ్దముతోను, పుత్రశబ్దము దుహితృశబ్దముతోడను జేరునప్పుడు భ్రాతృ, పుత్రశబ్దములు మాత్రము శేషించును: భ్రాతయు స్వసయు 'భ్రాతలు;' పుత్రుఁడును దుహితయు 'పుత్రులు.'

(5) ఒక నపుంసకలింగపదము, ప్రత్యయ మాత్రము వేఱుగా నున్న సరూప నపుంసకలింగ పదముతోఁ [illegible] ఒకటిది శేషించి వైకల్పికముగ నేకవచనము [illegible]: శుక్లం (వస్త్రము)+శుక్లా(శాటి)= శుక్లము(లు); [illegible] ప్రత్యయ [illegible] వేఱు [illegible] కలుగదు: శుక్లము+శుక్లః+శుక్లా = శుక్లములు.

(6) 'పితృ' శబ్దము మాతృశబ్దముతో సమసించునపుడు వైకల్పికముగా శేషించును: పితయు మాతయు 'పితరులు,' లేక 'మాతాపితరులు'.

(7) శ్వశురశబ్దము శ్వశ్రూశబ్దముతో సమసించునపుడు వైకల్పికముగా శేషించును: శ్వశురుఁడును శ్వశ్రువును 'శ్వశురులు,' లేక 'శ్వశ్రూశ్వశురులు.'

(8) త్యదాదులు [illegible] నామవాచకములతోఁ గాని కూడి పుంలింగముగా శేషించును — త్యద్, తద్, యద్, ఏతద్, ఇదమ్, అదస్, ఏక, ద్వి, యుష్మద్, అస్మద్, భవత్, కిమ్—ఇవి త్యదాదులు. సర్వ, విశ్వ, ఉభ, ఉభయ, [illegible], అన్యతర, ఇతర, త్వత్, త్వ, నేమ, సమ, సిమ, [illegible], ఉత్తర, అపర, అధర—ఇవి [illegible] సర్వనామములు [illegible]: సః + దేవదత్తః = తౌ (తె. వాఁడును దేవదత్తుఁడును 'వారు').

త్యదాదులు తమలో తాము సమసించునప్పుడు [illegible] వచ్చినది శేషించి తక్కినవి లోపించును: [illegible] + సః = [illegible] (తె. ఎవఁడు + వాఁడు = ఎవరు.) కిమ్ + యద్ = కిమ్

త్యదాదుల యేకశేషసమాసమున పుంస్త్రీలింగములందున్న పదములలో పుంలింగమందున్నది శేషించును; పుంనపుంసకలింగపదములలో

నపుంసకలింగపదము శేషించును; కావున స్త్రీ నపుంసకలింగపదములలో నపుంసకలింగపదమే శేషించును:

సా చ దేవదత్తశ్చ = తౌ (ఆమెయు దేవదత్తుఁడును వారు. ఇచట తెనుఁగున పుంస్త్రీవాచకములకు బహువచనమున భేదములేదు.) అదియు, దేవదత్తుఁడును; యజ్ఞదత్తయు 'అవి', అదియు దేవదత్తుఁడును 'అవి.' ఇది సంస్కృత సంప్రదాయము: తెనుఁగున అదియును ఆమెయును ననుటకుఁగాని అదియును వాఁడును అనుటకుఁగాని యేకశేష సమాసములు లేవు.

(9) గ్రామ్యపశువుల సంఘములందు తరుణములు గానివానిని దెలుపు పదములు కలిసినప్పుడు స్త్రీలింగపదము శేషించును: గోవులును వృషభములును 'గోవులు;' ఆఁడుమేకలును మగమేకలును 'అజములు.'

చీలిన డెక్కలుగల గ్రామ్యపశువులను దెలుపుపదములకు మాత్రమే యీ సూత్రము వర్తించును. ఇవి 'అశ్వములు' (మగవి, ఆఁడువి) - ఇచట పుంలింగపదము శేషించినది.

సర్వసమాసశేషము.

కృద్వృత్తి, తద్ధితవృత్తి, సమాసవృత్తి, ఏకశేషవృత్తి, సనాద్యంత ధాతురూపవృత్తి, అనివృత్తి యైదువిధములు. వృత్తియనఁగా ఒకపదము స్వార్థమునకు భిన్నమగు నర్థమును గల్పింపఁ గలశక్తి; అర్థభేదమును గొంచెమైనను గల్పింపఁజాలనిది వృత్తికాదు.

ధాతువునుండి మూలనామవాచకపదమును గల్పించుట కృద్వృత్తి; మూలనామవాచక పదమునుండి మఱియొక నామవాచక పదమును గల్పించునది తద్ధితవృత్తి; రెండుగాని యంతకంటె నెక్కువగాని పదములను జేర్చి యేకపదముగాఁ జేయునది సమాసవృత్తి; అనేకపదములు సమసించునప్పుడందలి యొకపదమును మాత్రము శేషింపఁజేయునది యేకశేషవృత్తి; నామవాచకమునుండి క్రియాపదమునుగాని, యొక మూలక్రియాపదమునుండి మఱియొక క్రియాపదమునుగాని గలిగించునది సనాద్యంత ధాతురూపవృత్తి.

ఒకవృత్తి యర్థమును వివరించు వాక్యమునకు విగ్రహమని పేరు. విగ్రహవాక్యము మూలపదముల నర్థమేరీతిగ మాఱినదో తెలియఁజేయును. విగ్రహము లౌకికమనియు, అలౌకికమనియు రెండువిధములు. సాధారణ భాషలో నర్థము ననుసరించి వివరింపఁబడినది లౌకికవిగ్రహము; వ్యాకరణ సంకేతములతో వివరింపఁబడినది యలౌకికవిగ్రహము. రాజపురుషః (రాజ

పురుషుఁడు) అను సమాసమునకు 'రాజ్ఞః పురుషః' (రాజయొక్క పురుషుఁడు) అని యర్థవివరణము చేయుట లౌకికవిగ్రహము. 'రాజన్ + ఙస్ + పురుష+ సు' (రాజన్ + అంత్యలోపము + ఉ + యొక్క + పురుష + ఉ + డు) అని వివరించుట యలౌకిక విగ్రహము.

లౌకికవిగ్రహము చెప్ప వీలులేనిది నిత్యసమాస మనఁబడును; అనఁగా నా సమాసమందలిపదముల సంబంధమును వేఱ్వేఱుగ వివరించి చెప్ప సాధ్యము కాదు.

సమాసములు అవ్యయీభావము, తత్పురుషము, ద్వంద్వము, బహువ్రీహి, యని నాలుగనియు, నవి వరుసగా పూర్వోత్తరోభయాన్యపదార్థ ప్రధానములనియుఁ జెప్పుట చూచాము. కాని, ఇది సిద్ధాంతము చాలదు. 'ఉన్మత్తగంగము' మొదలగు నవ్యయీభావసమాసములును, 'అతిమాలా' మొదలగు తత్పురుషసమాసములును, 'ద్విత్రాః' మొదలగు బహువ్రీహి సమాసములును, '[illegible]' మొదలగు ద్వంద్వసమాసములును పై నిర్వచనము ననుసరించి [illegible].

కర్మధారయము తత్పురుషభేదము; ద్విగువు కర్మధారయ భేదము. ద్వంద్వబహువ్రీహి సమాసములందు మాత్రము [illegible] పద ములు చేరును. '[illegible]' మొదలగు [illegible] తత్పురుషసమా[illegible] నందు [illegible] మాత్రము [illegible].

[illegible]సమా[illegible]ప్రకరణము

ఈ క్రింది [illegible] నా [illegible] సమాసముల [illegible] చేరు ప్రత్యయములు వివరింపఁబడును:

(1) ఋక్, [illegible], [illegible], ధూ, [illegible] అనువి సమాసముల నుత్తరపదములు [illegible] వానిపై '[illegible]' ప్రత్యయము వచ్చును: అర్ధర్చము, [illegible], [illegible] — '[illegible]' [illegible] 'అక్ష'శబ్దముతోఁ గలిసినపు[illegible] ప్రత్యయము రాదు, [illegible]. [illegible] – [illegible] = విష్ణుపురమ్; ఇట్లే, [illegible], [illegible] ([illegible]) విమలాపము.

(2) ద్వి, [illegible], [illegible]మీఁదను, [illegible]ములమీఁదను చేరిన 'అప్' అనుపదముపై 'అ' యను నచ్చు చేరును: ద్వీపము, [illegible], ప్రతీపము, సమీపము, మొదలగునవి.

'అను' అను నుపసర్గమీఁదఁ జేరిన 'అప్' శబ్దము మొదటి 'అ'కారమునకు బదులుగ స్థలార్థమున 'ఊ' అనునచ్చు ఆదేశమగును; అనూపము

(ఒకదేశము). సమాసాంతమునవచ్చు 'పథిన్' శబ్దమునిూఁదను 'అ' అను ప్రత్యయము చేరును: సఖిపథము, రమ్యపథము.

(3) ప్రతి, అను, అవ, అను నుపసర్గపూర్వకములగు 'సామన్, లోమన్' శబ్దములపై 'అచ్' అను ప్రత్యయము వచ్చును: ప్రతిసామము, అనుసామము, అవసామము; ప్రతిలోమము, అనులోమము, అవలోమము.

కృష్ణ, ఉదక్, పాండు, అను పదములును, సంఖ్యావాచకపదములును పూర్వమందుగల భూమిశబ్దమునిూఁదను 'అచ్' ప్రత్యయము చేరును: కృష్ణభూమము, ఉదగ్భూమము, పాండుభూమము, ద్విభూమము(ప్రాసాదము).

సంఖ్యావాచకపదములు పూర్వమందుగల గోదావరీ, నదీశబ్దముల మిూఁదను 'అచ్' ప్రత్యయము చేరును: సప్తగోదావరము, పంచనదము.

'అచ్' ప్రత్యయము మఱికొన్నిచోట్లను వచ్చును: పద్మనాభుఁడు, ఊర్ణనాభుఁడు, సమరాత్రము, దీర్ఘరాత్రము, అరాత్రము; వీనిలో నాభి, రాత్రి, శబ్దములపై 'అచ్' ప్రత్యయము చేరినది.

(4) 'అక్షి' శబ్దమునకు 'కన్ను' అనునర్థము లేనప్పుడును సమాసమున 'అచ్' ప్రత్యయము చేరును: గవాక్షము = వెలుతురుకొఱకు చేసిన కన్నము.

(5) అచతుర, విచతుర, సుచతుర; స్త్రీపుంసలు, ధేన్వనడుహములు, ఋక్సామములు, వాఙ్మనసములు; అక్షిభ్రువము, దారగవము, ఊర్వష్ఠీవము, పదష్ఠీవము, నక్తందివము, రాత్రిందివము, అహర్దివము, సరజసము, నిఃశ్రేయసము, పురుషాయుషము, ద్వ్యాయుషము, త్ర్యాయుషము, ఋగ్యజుషము, జాతోక్షము, మహోక్షము, వృద్ధోక్షము, ఉపశునము, గోష్ఠశ్వము, అను నిరువదియైదుసమాసములును 'అచ్' ప్రత్యయము చేరుటవలనఁ గలిగినవి.

(6) బ్రహ్మ, హస్తిశబ్దములకుఁ బరముగా వచ్చు 'వర్చస్' శబ్దము తుదను 'అచ్, ప్రత్యయము చేరును: బ్రహ్మవర్చసము, హస్తివర్చసము. పల్య, రాజ శబ్దములమిూఁదవచ్చు వర్చశ్శబ్దమునకును 'అచ్' ప్రత్యయము చేరును: పల్యవర్చసము, రాజవర్చసము.

(7) అవ, సమ్, అంధ అనువానిపై వచ్చు 'తమస్' శబ్దమునకును 'అచ్' ప్రత్యయము చేరును: అవతమసము, సంతమసము, అంధతమసము.

(8) సమాసమున 'శ్వః' శబ్దముకంటెఁ బరమైన 'వసీయస్, శ్రేయస్' శబ్దములమిూఁదను 'అచ్' ప్రత్యయము చేరును: శ్వోవసీయసము, శ్వఃశ్రేయసము.

(9) అను, అవ, తప్త, అనుపదములపై వచ్చు 'రహస్' శబ్దమునకును 'అచ్' ప్రత్యయము చేరును: అనురహసము, అవరహసము, తప్తరహసము.

(10) 'ప్రతి' అనుదానికి బరముగా సప్తమ్యర్థమున వచ్చు 'ఉరస్' శబ్దముపైఁ గూడ 'అచ్' ప్రత్యయము చేరును: ప్రత్యురసము.

(11) ఓకారాంత గోశబ్దముతోఁ గలిసిన 'అనుగవము' అనుసమాసము 'అచ్' ప్రత్యయాంతమై ఆయామార్థమును బొందుచున్నది.

(12) ద్విః + తావత్ = ఇంతకంటె రెండింతలు; త్రిః + తావత్ = ఇంతకంటె మూఁడింతలు అనునర్థమున 'వేది' శబ్దమునకు విశేషణములై 'ద్విస్తావా, త్రిస్తావా' అనుసమాసము లేర్పడుచున్నవి.

(13) సమాసమున నుపసర్గము పూర్వమందుగల 'అధ్వన్' అను పదము మీఁదను 'అచ్' ప్రత్యయము చేరును: (రథము) ప్రాధ్వము = చాలదూరము పోయినది.

(14) సు, అతి, అను నుపసర్గములు తప్ప పూజార్థముగల పదములు సమాసమునఁ బూర్వపదములుగా నున్నచో నా సమాసములపై సమాసాంత ప్రత్యయములు చేరవు: పరమరాజః (పరమరాజుఁడు), పరమగవః, (పరమగవుఁడు)---వీనిలో సు, అతి, అను నుపసర్గములు లేవు. కాని, సురాజా (సురాజు), అతిరాజా (అతిరాజు); ఇట్లే మహారాజః = మహారాజుఁడు = గొప్పరాజులు గలవాఁడు; మహారాజు = గొప్పరాజు.

(15) 'కిమ్' పూర్వకశబ్దముతోఁ గలిసి నిందార్థమును బొందినసమాసముమీఁదను సమాసాంత ప్రత్యయములు చేరవు. కింరాజా, కిం సఖా, కిం గౌః.

(16) రాజన్ మొదలగు పదములకుఁ బూర్వము 'నఞ్' చేరిన సమాసములతుదిని సమాసాంత ప్రత్యయములు చేరవు : అరాజా, అసఖా, అధురమ్ (శకటమ్).

(17) నఞ్పూర్వక పథిన్ శబ్దమువలనఁ గలిగిన తత్పురుషసమాసముపై వైకల్పికముగా సమాసాంత ప్రత్యయములు చేరవు: అపథము = చక్కని బాటలులేని దేశము; అపంథ = బాటలు లేకుండుట.

అలుక్సమాసము.

సమాసమున నుత్తరపదమునకుఁ బూర్వ మీక్రింది సందర్భములందు విభక్తి ప్రత్యయములకు లోపము కలుగదు.

(1) స్తోక మొదలగు పదములమీఁది పంచమికి లోపము లేదు : స్తోకాన్ముక్తుఁడు, అల్పాన్ముక్తుఁడు, అంతికాదాగతుఁడు, అభ్యాశాదాగతుఁడు, దూరాదాగతుఁడు, విప్రకృష్టాదాగతుఁడు, కృచ్ఛ్రాన్ముక్తుఁడు మొదలైనవి. వీనికి 'బ్రాహ్మణాచ్ఛంసి' అను సమాసమును జేర్పవలెను.

(2) ఓజస్, సహస్, అంభస్, తమస్, అను పదములమీఁది తృతీయా విభక్తి లోపింపదు: ఓజసాకృతము, సహసాకృతము, అంభసాకృతము, తమసాకృతము మొదలైనవి. 'అంజస్' శబ్దమునుగూడఁ బై వానికిఁ జేర్పవలెను: అంజసాకృతము—పుంసానుజుఁడు, జనుషాంధుఁడు, అను సమాసములు నిట్టివే.

(3) ఉత్తర పదముచేరి సంజ్ఞావాచకమైనప్పుడు 'మనస్' శబ్దము మీఁది తృతీయా విభక్తిప్రత్యయము లోపింపదు: మనసాగుప్త—సంజ్ఞా వాచకము కానప్పుడు: మనోదత్త, మనోగుప్త.

'ఆజ్ఞాయిన్' అను పదమునకుఁ బూర్వమందున్న మనశ్శబ్దముమీఁది తృతీయావిభక్తి ప్రత్యయము లోపింపదు: మనసాజ్ఞాయి.

'ఆత్మన్' శబ్దముమీఁది తృతీయాప్రత్యయమును లోపింపదు: ఆత్మనా పంచముఁడు = తనతో నయిదుగురు గలవాఁడు. ఇట్లు లోపింపకుండుట పూరణార్థక సంఖ్యావాచకము పరమగుచున్నప్పుడే యగును: ఆత్మకృతము.

(4) వ్యాకరణమున సంజ్ఞలగు సమాసములందు చతుర్థీవిభక్తి ప్రత్యయము లోపింపదు: ఆత్మనేపదము, పరస్మైపదము.

'పర' అను పదముమీఁదఁగూడ వ్యాకరణసంజ్ఞలు గల్గు సమాసము లందు చతుర్థీప్రత్యయము లోపింపదు: పరస్మైపదము, పరస్మైభాష.

(5) సమాసము సంజ్ఞావాచకమైనప్పుడు, హలంతములమీఁదను, అదంత శబ్దములమీఁదను వచ్చు సప్తమీవిభక్తి ప్రత్యయము లోపింపదు: త్వచిసారుఁడు.

గవి, యుధి అనువానిపై వచ్చు 'స్థిర' అను పదము నందలి సకారమునకు షకారము వచ్చును: గవిష్ఠిరుఁడు, యుధిష్ఠిరుఁడు, [illegible].

హృద్, దివ్, శబ్దములమీఁది సప్తమీవిభక్తి ప్రత్యయమును లోపింపదు: హృదిస్పృక్(-శము), దివిస్పృక్(-శము).

(6) తూర్పుదేశపువారియందు ప్రచారములోనున్న పన్నును తెలియఁజేయుచు, హలాదములను ఉత్తరపదములుగాఁ గల సమాసములఁ బూర్వపదముమీఁది సప్తమీవిభక్తిప్రత్యయము లోపింపదు: ముకుటేకార్షాపణము; దృషదిమాషము మొదలైనవి.

(7) గురుశబ్దముపరమందుగల మధ్య, అంత, అను పదములమీఁది సప్తమీవిభక్తిప్రత్యయము లోపింపదు: మధ్యేగురుఁడు, అంతేగురుఁడు.

(8) 'కామ' అనునదితప్ప మఱియేపద ముత్తరపదముగానున్నను 'మూర్ధన్,' 'మస్తక' అను పదములుతప్ప తక్కిన దేహావయవములఁ దెలుపు

పదములమీఁది సప్తమీవిభక్తి ప్రత్యయము లోపింపదు: కంఠేకాలుఁడు, ఉరసిలోముఁడు—కాని, మూర్ధశిఖుఁడు, మస్తకశిఖుఁడు; సుఖకాముఁడు.

(9) హలంత, అనంతపదములమీఁది సప్తమీవిభక్తి ప్రత్యయము 'బంధ' అను పదము పరమగునపుడు సమాసమున వైకల్పికముగ లోపించును: హస్తేబంధము, హస్తబంధము.

(10) తత్పురుష సమాసమున నుత్తరపదము కృదంతమగునపుడు పూర్వ పదముమీఁది సప్తమీవిభక్తి ప్రత్యయము వైకల్పికముగ లోపించును: స్తంబేరమము, కర్ణేజపము.

(11) 'జ' అనునది పరమగునపుడు 'ప్రావృట్, శరత్, కాల, దివ్' అను పదములమీఁది సప్తమీవిభక్తి ప్రత్యయము లోపింపదు: ప్రావృషిజము, శరదిజము, కాలేజము, దివిజుఁడు.

వర్ష, క్షుర, శర, వర అను పదములపై 'జ' పరమగునపుడు పూర్వ పదములమీఁది సప్తమీవిభక్తి ప్రత్యయము వైకల్పికముగా లోపించును: వర్షేజము, వర్షజము; క్షురేజము, క్షురజము; శరేజము, శరజము; వరేజము, వరజము

(12) తర(ప్), తమ(ప్), అనునవిగాని, 'కాల' అను పదముగాని, 'తన' అను ప్రత్యయముగాని పరమగుచున్న హలంతమైనదిగాని, అకారాంతమైనదికాని కాలవాచకపదముమీఁది సప్తమీవిభక్తిప్రత్యయము వైకల్పికముగ లోపింపదు: పూర్వాహ్ణేతరే(-మ్), పూర్వాహ్ణతరే(-మ్); పూర్వాహ్ణే(హ్ణ)కాలే; పూర్వాహ్ణే (-హ్ణ) తనే.

(13) శయ, వాస, వాసిన్, అను పదములకుఁ బూర్వమందున్న పదము కాలవాచకముకాక, హలంతముగాని, అకారాంతముగాని యున్నచో దానిమీఁది సప్తమీవిభక్తిప్రత్యయము వైకల్పికముగా లోపించును: ఖేశయుఁడు, ఖశయుఁడు; గ్రామేవాసము, గ్రామవాసము; గ్రామేవాసి, గ్రామవాసి.

(14) ఇన్ - అంతపదమునకును, 'సిద్ధ' అను పదమునకును, బంధ్ - ధాతువునుండి పుట్టిన పదమునకును బూర్వమందున్న సప్తమీవిభక్తి ప్రత్యయము లోపించును: స్థండిలశాయి, సాంకాశ్యసిద్ధుఁడు, చక్రబంధనము.

(15) వ్యావహారిక సంస్కృతభాషలో 'స్థ' కుఁ బూర్వమందున్న సప్తమీవిభక్తిప్రత్యయము లోపించును: సమస్థుఁడు.

(16) సమాసమున ఆక్రోశార్థమునఁ బూర్వపదము షష్ఠీప్రత్యయమునకు లోపము గలుగదు: చౌరస్యకులము; - ఆక్రోశార్థము లేనప్పుడు;

బ్రాహ్మణకులము - 'యుక్తి' అను పదము పరమందుగల 'వాక్' శబ్దము మీఁదను, 'దండ' పరకమగు దిశ్ - శబ్దముమీఁదను, 'హర' శబ్దపరకమగు 'పశ్యత్' శబ్దముమీఁదను గూడ షష్ఠీవిభక్తి ప్రత్యయము లోపింపదు: వాచోయు క్తి, దిశోదండము, పశ్యతోహరుఁడు.

ఆముష్యాయణుఁడు, ఆముష్యపుత్రిక, ఆముష్యకులిక, దేవానాం ప్రియుఁడు అనువానియందును షష్ఠీ ప్రత్యయమునకు లోపములేదు.

'దాస' శబ్దము పరముగానున్న 'దివ్' శబ్దముమీఁది షష్ఠీ ప్రత్యయము లోపింపదు : దివోదాసుఁడు.

(17) నిందార్థమున పుత్రశబ్దము పరముగానున్న పదముమీఁది షష్ఠీ ప్రత్యయము వైకల్పికముగా లోపింపదు : దాస్యాఃపుత్రుఁడు, దాసీపుత్రుఁడు. నిందార్థము లేనప్పుడు : బ్రాహ్మణీపుత్రుఁడు.

పుత్రశబ్దము పరమగునపుడు ఋదంతమై విద్యాసంబంధమునుగాని, రక్తసంబంధమునుగాని తెలుపు పదముమీఁది షష్ఠీ ప్రత్యయము లోపింపదు: హోతురంతేవాసి, హోతుఃపుత్రుఁడు, పితురంతేవాసి, పితుఃపుత్రుఁడు.

(18) స్వసృ, పతిశబ్దములు పరములుగానున్న ఋదంతశబ్దముల షష్ఠీ ప్రత్యయమునకు వైకల్పికముగా లోపముగలుగదు: మాతుఃస్వస, మాతృష్వస ; పితుఃస్వస, పితృష్వస ; దుహితుఃపతి, దుహితృపతి; ననాందుఃపతి, ననాంధృపతి.

మాతుర్, పితుర్ శబ్దములకు పరమందున్న స్వసృశబ్దము మొదటి సకారమునకు షకారము వైకల్పికముగా నగును : మాతుఃస్వస, మాతుః ష్వస; పితుః స్వస, పితుఃష్వస.

మాతృ, పితృ శబ్దములకుఁ బరమందున్న స్వసృశబ్దము తొలి సకార మునకు షకారమగును : మాతృష్వస, పితృష్వస - సమాసము కలుగునప్పుడు: మాతుఃస్వసా, పితుఃస్వసా.

సమాసాశ్రయవిధిప్రకరణము.

(1) తర, తమ, రూప, కల్ప అను ప్రత్యయములకును, చేల (ట్), బ్రువ, గోత్ర, మత, హత అనుపదములకును బూర్వమందు వచ్చు అనేకా క్షరములు కలిగి, సమాస పుంలింగరూపముగల ఙీప్రత్యయాంత స్త్రీలింగ పదము తుది దీర్ఘమునకు హ్రస్వముగలుగును: బ్రాహ్మణితరా, బ్రాహ్మణి తమా, బ్రాహ్మణిరూపా, బ్రాహ్మణికల్పా, బ్రాహ్మణిచేలీ, బ్రాహ్మణిబ్రువా, బ్రాహ్మణిగోత్రా, బ్రాహ్మణిమతా, బ్రాహ్మణిహతా.

(2) నదీసంజ్ఞగల తక్కిన స్త్రీలింగపదముల తుదిదీర్ఘమునకుఁ బై సందర్భములందు హ్రస్వము వైకల్పికముగా నగును. కృదంత నదీవాచకపదముల కీసూత్రము వర్తింపదు.

ఙీ-ప్రత్యయాంతములు కాని స్త్రీలింగపదములు నదీసంజ్ఞకములు. ఇవికాక ఈకారాంతములై యేకాక్షర పదములకును నీసూత్రము వర్తించును: బ్రహ్మబంధుతరా, బ్రహ్మబంధూతరా; స్త్రితరా, స్త్రీతరా.

కృత్ప్రత్యయముచేరిన పదములుకావున లక్ష్మీ, తంత్రీ పదముల దీర్ఘమునకు హ్రస్వము కలుగదు: లక్ష్మీతరా, తంత్రీతరా.

(3) ఉ, ఋ లు ఇద్వర్ణములుగాఁగల తద్ధిత ప్రత్యయములపైఁ జేరిన స్త్రీ ప్రత్యయమగు 'ఙీ' (ఈ) అనునది వైకల్పికముగా హ్రస్వమగును. విదుషితరా; హ్రస్వము కలుగనప్పుడు పుంవద్భావము గలిగి 'విద్వత్తరా.'

(4) లేఖ, లాస, అనుపదములకును యత్, అణ్ ప్రత్యయాంత పదములకును బూర్వమందుండు 'హృదయ' శబ్దమునకు 'హృద్' అను నాదేశమగును: హృల్లేఖము. హృల్లాసము, హృద్యము, హార్దము.

శోక, రోగ, అనుపదములుగాని, ష్యఙ్-ప్రత్యయముగాని పరమందు చేరిన హృదయశబ్దమునకు 'హృద్' అను నాదేశమగును. హృచ్ఛోకము, హృదయ - శోకము; హృద్రోగము, హృదయరోగము; సౌహార్ద్యము, సౌహృదయ్యము.

(5) ఆజి, ఆతి, గ, ఉపహతి అనువానికిఁ బూర్వమందు నుండు పాద శబ్దమునకు 'పద' అను నాదేశమగును: పదాజి, పదాతి, పదగము. పదోపహతుఁడు.

'దానికి సరిపోయిన' అనువర్థమునందు తప్ప, తక్కిన యర్థములందు వచ్చు యత్ - ప్రత్యయము చేరునప్పుడు 'పాద' శబ్దమునకు 'పద్' అను నాదేశము గలుగును: పాదములను వేధించునవి 'పద్యములు (-రాళ్లు); (ఉదకములు) పాదార్థములు.

'హిమ, కాషిన్, హతి' శబ్దముల పూర్వమందున్న పాదశబ్దమునకు 'పద్' అనునదాదేశమగును; పద్ధిమము, పత్కాషీ, పద్ధతి.

'శస్' ప్రత్యయముచేరిన పాదశబ్దమునకు ఋగ్వేద మంత్రమర్థమున 'పద్' అనున దాదేశమగును: పాద + శః = పచ్ఛః (గాయత్రీం పచ్ఛః శంసతి).

ఘోష, మిశ్ర, శబ్ద అనుపదములు పరమందున్న పాదశబ్దమునకు 'పద్' అనునదాదేశమగును: పద్ఘోషము, పాదఘోషము; పన్మిశ్రము, పాద మిశ్రము; పచ్ఛబ్దము, పాదశబ్దము.

(6) సమాసము సంజ్ఞావాచక మగునపుడు 'ఉదక' శబ్దమునకు 'ఉద' అనునాదేశము కలుగును: ఉదమేఘుఁడు = ఒకమనుష్యుని సంజ్ఞ.

ఉదకశబ్దము పరమందున్న సమాసముగూడ సంజ్ఞావాచకమగునపుడు 'ఉదక' కు 'ఉద' ఆదేశమగును: క్షీరోదము.

పేషం, వాస, వాహన, ధి, అనునవి పరమందున్న ఉదకశబ్దమునకు 'ఉద' ఆదేశమగును: ఉదపేషముగా నూఱుచున్నాఁడు; ఉదవాసము, ఉదవాహనము, ఉదధి.

నీటిచే నింపఁబడిన వస్తువుపేరు ఒక్కటే హల్లు ఆదియందుఁగలది పర మగునప్పుడు 'ఉదక' శబ్దమునకు 'ఉద' ఆదేశమగును: ఉదకుంభము, ఉదకకుంభము; ఉదపాత్రము, ఉదకపాత్రము. ఏకహలాది శబ్దము పరమందున్నపుడు: ఉదకస్థాలి.

మంథ, ఓదన, సక్తు, బిందు, వజ్ర, భార, హార, వీవధ, గాహ అను పదములు పరమందున్న 'ఉదక' శబ్దమునకు 'ఉద' అను నాదేశము వైకల్పికముగా నగును: ఉద (క) మంథము, ఉదోదనము, ఉదకోదనము, ఉద (క) సక్తు; ఉద (క) బిందువు, ఉద (క) వజ్రము; ఉద (క) భారము, ఉద (క) హారము, ఉద (క) వీవధము, ఉద (క) గాహము.

(7) సమాసమున నుత్తరపదమునకుఁ బూర్వమందుండు ఈ, ఊ, ఋ లకు హ్రస్వము కలుగును; స్త్రీ ప్రత్యయమగు జీ (ఈ) అనుదానికి మాత్రము కలుగదు.

గ్రామణి (ణీ) పుత్త్రుఁడు; బ్రహ్మబంధు (-ంధూ) పుత్త్రుఁడు. అవ్యయీభావసమాసములందును, విభక్తులు ఇయఙ్, ఉవఙ్, ఆగమములను బొందు పదములందును ఈ మార్పు గలుగదు: శ్రీమదము, భ్రూభంగము, శుక్లీభావము.

కాని, భ్రూకుంసుఁడు, భ్రుకుంసుఁడు, భ్రూకుటి, భ్రుకుటి, అను రెండేసి రూపములు గలవు.

(8) తద్ధిత ప్రత్యయము పరమందున్న 'ఏకా' అనుపదము సమాసమునఁ బూర్వపదమైనపుడు దాని తుది దీర్ఘమునకు హ్రస్వము గలుగును: ఏకస్యాః ఆగతమ్ = ఏకరూప్యమ్ (తె.-ము); ఏకస్యాః క్షీరమ్ = ఏకక్షీరమ్ (తె. - ము).

(9) సంజ్ఞావాచకపదములందును, వేదములందును స్త్రీలింగప్రత్యయములగు ఙీ (ఈ), ఆ (ప్), అనువానికి బహులముగా హ్రస్వము వచ్చును: ఆహ్రస్వము కలుగుటకు: రేవతిపుత్త్రుఁడు. హ్రస్వమురానందుకు: నాందీకరుఁడు, నాందీఘోషము, నాందీవిశాలము. వేదములో హ్రస్వము కలిగినందుకు: కుమారిదార. వేదములో కలుగనందుకు: ఫాల్గునీ పౌర్ణమాసీ (తై. - సి); జగతీచ్ఛందః (తై. - ము). సంజ్ఞావాచకపదములలో ఆప్ ప్రత్యయము: హ్రస్వము కలుగుటకు; అజక్షీరము, శిలప్రస్థము; కలుగనందుకు: లోమకాగృహము, లోమకాఖండము. వేదములో హ్రస్వము కలుగుటకు: అజక్షీరేణ జుహోతి; కలుగనందుకు: ఊర్ణాసూత్రేణ కవయో వయంతి.

(10) త్వ-ప్రత్యయమునకుఁ బూర్వమందున్న 'ఈ, ఆ' అను స్త్రీప్రత్యయములు బహులముగా హ్రస్వములగును: అజ (-జా) త్వము, రోహిణి (-ణీ) త్వము.

(11) చిత, అనుపదము పరముగానున్న 'ఇష్టికా' పదమునందును, 'తూల' అనుపదము పరముగానున్న 'ఇషీకా' పదమునందును, 'భారిన్' అనుపదము పరముగానున్న 'మాలా' పదమునందును దుది దీర్ఘమునకు హ్రస్వము గలుగును: ఇష్టకచితము, ఇషీకతూలము, మాలభారిణి (కన్య).

(12) 'కార' అనుపదము పరముగానున్న 'సత్య', 'అగద' అనుపదముపై 'ముమ్' అనునాగమము గలుగును. సత్యంకారము, అగదంకారుఁడు.

'అస్తు' పై 'కార' చేరినను నీయాగమము గలుగును: అస్తుంకారము.

'భవ్యా' శబ్దపరకమగు ధేను శబ్దముమీఁదను నీయాగమము కలుగును: ధేనుంభవ్య.

'పృణ' శబ్దపూర్వక 'లోక' శబ్దముమీఁదను నీయాగమము గలుగును: లోకంపృణుఁడు.

'ఇత్య' పదపూర్వక 'అనభ్యాశ' పదముమీఁదను గలుగును: అనభ్యాశమిత్యము.

'ఇంధ' పదపూర్వక 'భ్రాష్ట్ర, అగ్ని' అనుపదములమీఁదను గలుగును: భ్రాష్ట్రమింధుఁడు, అగ్నిమింధుఁడు.

'గిల' శబ్దపూర్వక పదముమీఁదను గలుగును: తిమింగిలము; 'గిల' అనునది పరమైనచోఁ గలుగదు: గిలగిలము.

'గిలగిల' శబ్దపూర్వకపదముమీఁదను 'ముమ్' ఆగమమగును: తిమింగిలగిలము.

'కరణ' శబ్దపూర్వకములగు 'ఉష్ణ, భద్ర,' అనుపదముల మీఁదను గలుగును : ఉష్ణంకరణము, భద్రంకరణము.

కృదంత పదపూర్వక 'రాత్రి' శబ్దముమీఁద నీయాగమము వైకల్పిక ముగఁ గలుగును : రాత్రి(ం) చరుఁడు, రాత్రిమటుఁడు, రాత్ర్యటుఁడు; కాని, రాత్రింమన్యుఁడు; - రాత్రిమన్యుఁడు అనికాదు.

(13) సమాసము సంజ్ఞావాచక మగునపుడు పూర్వపదమగు 'సహ' కు 'స' ఆదేశ మగును : సపలాశము.

'గ్రంథము తుదివఱకు, ఎక్కువ' అను నర్థముగల సమాసమునఁ బూర్వపదమగు 'సహ' కు 'స' ఆదేశమగును : జ్యోతిషము సకలము నభ్యసించెను (కలాంతమువఱకు); సముహూర్తము జ్యోతిషమును చదివెను (ముహూర్తభాగము తుదివఱకు); వ్యాకరణమును ససంగ్రహము చదివెను ('సంగ్రహము' అనుభాగము తుదివఱకు). 'ఎక్కువ' అనునర్థమున: 'సద్రోణముఖారి' (ద్రోణముకొలత యెక్కువయగు 'ఖారి' యను కొలత); సమాషము కార్షాపణము (మాష మెక్కువయైన కార్షాపణమను నాణెము).

రెండుపదములు సాధారణముగఁగలిసి ప్రయోగింపఁ బడునపు డం దొకటి ప్రత్యక్షముగఁ గనఁబడి, రెండవది మొదటి దానివలనఁ దెలిసికొనఁ దగిన దయినపుడు, మొదటిదాని కుపాఖ్యమనియు, రెండవదానికి అనుపాఖ్య మనియుఁ బేర్లు. మొదటిదానివలన రెండవదానిని దెలిసికొనవలసినప్పుడు మొదటిదానికిఁ బూర్వమందుండు 'సహ' అనుదానికి 'స' ఆదేశమగును.

సాగ్ని (కపోతము), అనఁగా నెక్కడనో మంటగలదని సూచించు పావురము; సపిశాచ (వాత్య), అనఁగా పిశాచములుగలవని సూచించుగాలి; సరాక్షసీక (నిశ), అనఁగా రాక్షసులు సంచరించుచున్నారని తెలుపు రాత్రి.

(14) జ్యోతిస్, జనపద, రాత్రి, నాభి, నామన్, గోత్ర, రూప, స్థాన, వర్ణ, వయస్, వచన, బంధు, అను పదములకుఁ బూర్వమందుండు 'సమాన' అనుపదమునకు 'స' అనున దాదేశమగును : సనామ=సమానమగు పేరుగలది మొదలయినవి.

'సమాన వేదచరణముల నభ్యసించువారు' అను నర్థమున 'సమాన' అను పదముపై 'బ్రహ్మచారిన్' అనుపదము చేరునపుడు 'సమాన' కు 'స' ఆదేశమగును : సబ్రహ్మచారి.

'తీర్థ' శబ్దముపై యత్ - ప్రత్యయము చేరునపుడు దానికిఁ బూర్వ మందున్న 'సమాన' అనుపదమునకు 'స' అను నాదేశమగును : సతీర్థ్యుఁడు = ఒక్క గురువునొద్ద తనతో సమానముగాఁ జదువుకొనువాఁడు.

యత్ - ప్రత్యయము పరమందుగల 'ఉదర' శబ్దమునకుఁ బూర్వమందున్న 'సమాన' అనుపదమునకు 'స' అను నాదేశము వైకల్పికముగా నగును : సోదర్యుఁడు, సమానోదర్యుఁడు.

దృక్, దృశ్, దృక్ష అను పదములకుఁ బూర్వమందున్న 'సమాన' అను పదమునకును 'స' ఆదేశమగును : సదృక్కు, సదృశుఁడు, సదృక్షుఁడు.

(15) దృక్, దృశ్, దృక్ష అను పదములు పరములగునపుడు 'ఇదమ్' పదమునకు 'ఈ' అనునదియు, 'కిమ్' పదమునకు 'కీ' అనియు నాదేశములగును : ఈదృక్కు, ఈదృశము, ఈదృశుఁడు ; కీదృక్కు, కీదృశము, కీదృశుఁడు. కీదృక్షము, కీదృక్షుఁడు.

(16) సమాసమున నంగులి శబ్దమునకుఁ బరమగు 'సంగ' శబ్దములోని సకారమునకు షకార మాదేశమగును : అంగులిషంగము.

సమాసమున భీరుపదము పూర్వమందున్న స్థానశబ్దమందలి సకారమునకు షకార మాదేశమగును : భీరుష్ఠానము.

జ్యోతిస్, ఆయుస్, అను పదములకు సమాసమునఁ బరముగానున్న 'స్తోమ' శబ్దమునందలి సకారమునకు షకార మాదేశమగును : జ్యోతిష్టోమము, ఆయుష్టోమము.

సుషామము, నిఃషామము, దుఃషామము ; సుషేధము, నిషేధము (నిఃషేధము); దుఃషేధము, సుషంధి, నిఃషంధి (నిషంధి), దుఃషంధి ; సుష్ఠు, దుష్టు (దుష్ఠు), గౌరిషక్థుఁడు (సంజ్ఞావాచకము), ప్రతిష్ణిక, జనాషాహము, నాషేచనము, (నౌషేచనము), దుందుభిషేవణము, (దుందుభిషేచనము, దుందుభిషేవనము), హరిషేణుఁడు, నక్షత్రషే (- సే) నుఁడు, రోహిణీషేణుఁడు. ఇట్టి పదములయందు సకారస్థానమున షకారము వచ్చినది.

సంజ్ఞావాచకసమాసమున పదము తొలి సకారమువై 'ఏ' యను నచ్చుచేరి దానికిఁ బూర్వమున ఇ, ఉ, ఋ, లు గాని, క, ఖ, గ, ఘ, ఙ లు గాని యున్నచో సకారమునకు షకార మాదేశమగును : హరిషేణుఁడు, పరిషేణుఁడు, వారిషేణుఁడు, జానుషేణి.

పై సందర్భములందు గలుగు సమాసము నక్షత్ర సంజ్ఞావాచకమైనచో సకారమునకు షకారము వైకల్పికముగా నగును : రోహిణీషేణుఁడు, రోహిణీసేనుఁడు.

(17) ఆశిస్, ఆశా, ఆస్థా, ఆస్థిత, ఉత్సుక, ఊతి, కారక, రాగ అను పదములును, 'ఛ' = ఈయ అను ప్రత్యయ మంతమందుగల పదములును షష్ఠీవిభక్తియందులేని 'అన్య' అనుపదమునకుఁ బరమందున్నపు డాపద

ముపై 'దుక్' (= ద్) అను నాగమము గలుగును: అన్యదాశీస్సు, అన్య దాశ, అన్యదాస్థ, అన్యదుత్సుకుఁడు, అన్యదూతి, అన్యత్కారకము, అన్య ద్రాగము, అన్యదీయము మొదలయినవి. షష్ఠ్యర్థమున అన్యాశ, అన్యాస్థ మొదలయినవి.

అర్థశబ్దము పరమందున్న 'అన్య' అనుపదము షష్ఠ్యర్థమున లేనప్పుడు దుగాగమము వైకల్పికముగా నగును: అన్యదర్థము, అన్యార్థము.

(18) తత్పురుషసమాసమున అజంతపదము పరమందుగల 'కు' అను దానికి 'కత్' అనునదాదేశమగును: కు + అశ్వము = కదశ్వము; కు + అన్నము = కదన్నము. 'త్రయ' అనుపదము పరమందున్నను 'కు' కు 'కత్' ఆదేశమగును: కత్త్రయము.

'రథ, వద' అనుపదములకుఁ బూర్వమందున్న 'కు' కును 'కత్' ఆదేశ మగును'—కద్రథము, కద్వదము.

జాతివాచకమగు 'తృణ' శబ్దము పరమందున్నను 'కు' కు 'కత్' ఆదేశ మగును: కత్తృణము.

పథిన్, అక్షి, శబ్దములు పరమందున్నచో, 'కు' కు 'కా' ఆదేశమ గును: కాపథము, కాక్షము - రెండవపదము 'అక్ష' అనునదైనచోఁ దత్పు రుషసమాసమును, 'అక్షి' యైనచో బహువ్రీహిసమాసము నగును.

'కొంచెము' అను నర్థమున సమాసమునఁ బూర్వపదముగానున్న 'కు'కు 'కా' అనున దాదేశమగును: కామధురము, కాలవణము, కామ్లము, కాజ లము.

'పురుష' శబ్దము పరమగునపు డీ యాదేశము వైకల్పికముగా నగును: కాపురుషుఁడు, కుపురుషుఁడు.

'ఉష్ణ' శబ్దము పరమగునపుడు 'కవ' అను నాదేశము కూడఁ గలుగును: కవోష్ణము, కోష్ణము.

'పృషోదర' మొదలగుపదములందు లోపాగమాదేశాదులు పూర్వ ఋషుల యుపదేశానుసారముగ సాధువులగును:—పృషత్తు ఉదరముగాఁ గలది 'పృషోదరము'; వారివాహకము = వలాహకము; జీవనముయొక్క మూతము 'జీమూతము'; శవముల శయనము 'శ్మశానము'; దేనికి 'ఖము' ఊర్ధ్వమో అది 'ఉలూఖలము'; 'పేశిని తినునది పిశాచము': 'మహిమీఁద ధ్వనించునది మయూరము':—'హంస' శబ్దమున వర్ణాగమము (హన్ ధాతు వుపై అచ్ ప్రత్యయముచేరి 'సక్' అను నాగమము వచ్చినది; సింహశబ్దమున వర్ణవ్యత్యయము (హింసించునది సింహము), 'గూఢోత్మ' అనుదానియందు వర్ణాదేశము; 'పృషోదర' శబ్దమునకు వర్ణలోపము కలిగినది.

దిగ్వాచకపదముపైఁ జేరిన 'తీర' శబ్దము 'తారం' అనియగును: దక్షిణ తీరము. దక్షిణతారము; ఉత్తరతీరము, ఉత్తర తారము.

'దాశ, నాశ, దభ, ధ్యై' అనునవి 'దుర్' అను నుపసర్గముపైఁ బర మగునపుడు దాని తుదిరేఫము 'ఉ' గా మాఱును; ఆ పదముల తొలి వర్ణములు మూర్ధన్యములుగా మాఱును: దూడాశము, దూణాశము, దూడభము, దూఢయము.

(19) వి, అష్టన్, పంచన్, మణి, భిన్న, ఛిన్న, ఛిద్ర, స్రువ, స్వస్తిక, అనునవి తప్ప మఱి యేపదముమీఁదనైనను 'కర్ణ' శబ్దముచేరి పశువుల స్వామిత్వమునకు గుఱుతును తెలియఁజేయునప్పు డా పదములతుది యచ్చునకు దీర్ఘమగును: ద్విగుణాకర్ణము మొదలయినవి, పశువుల స్వామిత్వము గుఱుతు కానప్పుడు 'శోభనకర్ణము'; ఇట్లే, వికర్ణము, అష్టకర్ణము, పంచకర్ణము, మునికర్ణము, భిన్నకర్ణము, ఛిన్నకర్ణము, ఛిద్రకర్ణము, స్రువకర్ణము, స్వస్తిక కర్ణము.

నహ్, వృత్, వృష్, వ్యధ్, రుచ్, సహ్, తన్ అనుధాతువులపై 'క్విప్' ప్రత్యయము చేరినప్పుడు వానికిఁ బూర్వమందున్న యచ్చునకు దీర్ఘము గలుగును: ఉపానహము, పరీణహము, నీవృతము, ఉపావృతము, ప్రావృట్టు, ఉపావృట్టు, మర్మావిత్తు, హృదయావిత్తు, శ్వావిత్తు, నీరుక్కు, అభీరుక్కు, ఋతీషట్టు, తరీషట్టు మొదలయినవి.

'కోటర' మొదలగు పదములపై 'వన' అనుపదము చేరునప్పుడును, 'కింశులక' మొదలగు పదములపై 'గిరి' అనుపదము చేరునప్పుడును సంజ్ఞావాచకము లేర్పడినచో కోటర కింశులకాది పదముల తుదియచ్చునకు దీర్ఘము కలుగును: కోటరావణము మిశ్రకావణము, సిధ్రకావణము, సారకావణము, పురగావణము; వీనిలో 'వన' శబ్దమందలి 'న' 'ణ' ఆయినది. కింశులకాగిరి, సాల్వకాగిరి, నడాగిరి, అంజనాగిరి, భంజనాగిరి, లోహితాగిరి, కుక్కుటాగిరి.

'వల' ప్రత్యయపూర్వమగు పదము తుది యచ్చునకును దీర్ఘము కలుగును: కృషీవలుఁడు.

రెంటికంటె నెక్కువ వర్ణములు గల పదముపై మతుప్ప్రత్యయముచేరి సంజ్ఞావాచక మేర్పడునపుడు దాని తుదియచ్చునకు దీర్ఘము వచ్చును, అమరావతి - అజిర, ఖదిర, పులిన, హంస, కారండవ (హంసకారండవ): చక్రవాక, అనుపదములపై మతుప్ప్రత్యయము చేరునప్పు డీ కార్యము కలుగదు: అజిరవతి, ఖదిరవతి మొదలయినవి.

శర, వంశ, ధూమ, అహి, కపి, మణి, ముని, శుచి, హను, అనుపద ములవై మతుప్-ప్రత్యయముచేరి సంజ్ఞావాచకమగునప్పుడును వాని తుది యచ్చునకు దీర్ఘము కలుగును: శరావతి, వంశావతి మొదలయినవి.

'పీలు' శబ్దమునందు తప్ప 'ఇ, ఉ' లంతమందుగల పదములకు 'వహ' అనుపదము పరమగునపుడు వాని తుదియచ్చునకు దీర్ఘము కలుగును:—

ఋషీవహము, కపీవహము, మునీవహము మొదలయినవి. 'పీలు' పదమునవేకాక మఱికొన్ని పదములందు నీ దీర్ఘము కలుగదు: దారువహము.

'ఘఞ్' అను కృత్ప్రత్యయమందుగల పదమునకుఁ బూర్వమందున్న యుపసర్గము తుదియచ్చునకు దీర్ఘము బహులముగాఁ గలుగును : సమాసము మనుష్యవాచకమగుచో నీ కార్యము గలుగదు : పరీపాకము, పరిపాకము; ఇచట వైకల్పికము—ప్రసేచము, ప్రసారము; ఇచట కలుగదు. ప్రాసాదము, ప్రాకారము. స్థలవాచకము లగునపుడు వీనియందు నిత్యము. 'వేశ' మొదలగు పదములు పరమందున్నచో దీర్ఘము వైకల్పికము: ప్రతి(తీ)వేశము, ప్రతి(తీ)రోధము మొదలగునవి. మనుష్యవాచకమగునపుడు 'నిషాదుఁడు'-కాని, 'ప్రతీహారుఁడు' అనురూపము సాధువే.

'కాశ' అనుపదము పరమయినపుడు ఇ, ఉ, లతో నంతమగు నుపసర్గము తుదియచ్చునకు దీర్ఘము కలుగును: నీకాశము, నీకాశము.

సంజ్ఞావాచకమగు సమాసమునఁ బూర్వపదమగు 'అష్టన్' లోని తుది వర్ణమునకు దీర్ఘాచ్చు ఆదేశమగును: అష్టాపదము.

కప్ ప్రత్యయముచేరిన 'చితి' శబ్దము తుదియచ్చునకు దీర్ఘము కలుగును: ఏకచితీకుఁడు.

సమాసము సంజ్ఞావాచకమగునపుడు 'నర' శబ్దము పరమందున్న 'విశ్వ' అనుపదము తుదియచ్చునకు దీర్ఘము కలుగును : విశ్వానరుఁడు.

సమాసము ఋషిసంజ్ఞావాచకమగునపుడు మిత్రశబ్దము పరమందున్న 'విశ్వ' అనుపదము తుదియచ్చునకు దీర్ఘము కలుగును: విశ్వామిత్రుఁడు.

(20) సమాసము సంజ్ఞావాచకము కాకున్నను 'ప్ర, నిర్, అంతర్, శర, ఇక్షు, ప్లక్ష, ఆమ్ర, కార్ష్య, ఖదిర, పీయూక్షా' అనుపదములు పూర్వమందుగల 'వన' అనుపదములోని 'న' కు 'ణ' ఆదేశమగును: ప్రవణము, నిర్వణము, అంతర్వణము, శరవణము, ఇక్షువణము, ప్లక్షవణము, ఆమ్రవణము, ఖదిరవణము, పీయూక్షావణము.

సమాసము ఓషధి, వనస్పతివాచకమై పూర్వపదమున నకారమును ణకారముగా మార్పఁగల వర్ణమున్నప్పు డుత్తరపదమగు 'వన' అనుపదము

లోని 'న'కారమునకు 'ణ'కారము వైకల్పికముగా నగును: దూర్వావణము, దూర్వావనము; శిరీషవణము, శిరీషవనము. 'ఇరికా' మొదలగు పదముల మీఁది వనశబ్దమున నీ మార్పు గలుగదు: ఇరికావనము, మిరికావనము. పూర్వపదము ద్వ్యక్షర త్ర్యక్షరపదమగునపుడే యీ మార్పు కలుగును. కావున, 'దేవదారువనము' అనుసమాసమున 'న' కు 'ణ' రాలేదు.

పూర్వపదమునందు 'న' ను 'ణ'గా మార్పఁగల వర్ణముండి అది మోయఁబడువస్తువు పేరైనపుడు పరమందువచ్చిన 'వాహన' శబ్దమందలి నకారమునకు ణకారమగును: ఇక్షువాహణము. కాని, ఇంద్రవాహనము అను సమాసమునకు ఇంద్రునికి సంబంధించిన వాహనము అనునర్థము గావున 'న'కారము ణకారముగ మాఱలేదు.

సమాసమునకు దేశము, జనులు, అనునర్థముండి, యందలిపూర్వపదము నందు నకారమును ణకారముగ మార్పఁగల వర్ణముండెనేని, పరపదముగా వచ్చిన 'పాన' అనుపదమందలి నకారమునకు ణకారము వచ్చును : ఉశీనరులు-క్షీరపాణులు; ప్రాచ్యులు సురాపాణులు.

సమాసమునకు భావకరణార్థము లున్నప్పుడు పై సందర్భములందు, 'పాన' శబ్దములోని నకారమునకు ణకారము వైకల్పికముగా నగును : క్షీర పాణము-క్షీరపానము = పలుత్రాగుట; క్షీరపాణము, క్షీరపానము = పాలు త్రాగు పాత్రము.

గిరినదీ, చక్రనితంబా, మొదలగు సమాసములందీ మార్పు వైకల్పికముగ నగును: గిరినది, గిరిణది; చక్రనితంబ, చక్రణితంబ మొదలయినవి.

(21) గోవుయొక్క పాదము 'గోపదము'; గోవులు సంచరించు స్థలము 'గోష్పదము'; గోవులు సంచరింపని స్థలము 'అగోష్పదము'; గోవుపాదమంత భూమి 'గోష్పదము.'

'ఆ + పదము' అనునప్పుడు 'స్థానము, ప్రతిష్ఠ' అను నర్థములందు 'ఆస్పదము' అని సమాసమగును: 'పదమువఱకు' అనునర్థమున 'ఆపదము' అగును.

(22) 'ఆ+చ్చర్యము' అనునపుడు 'వింత' అనునర్థమున 'ఆశ్చర్యము' అగును; ఈ యర్థములేనప్పుడు 'ఆచర్యము' అగును.

(23) 'అవ+కర' అనునది 'అవస్కరము' అయి 'అన్నమలము' అను నర్థమును పొందును. 'ముడ్డి' అనునర్థమునను 'అవస్కరము' అని యగును, ఈ యర్థము లేనప్పుడు 'అవకరము' అని యగును.

వి + కిరము = విష్కిరము, లేక వికిరము (ఒకవిధము గుపక్షి); ప్రతి + కశుఁడు = ప్రతిష్కశుఁడు; ప్రతికశము = (కొరడా)తో తోలఁబడునది (గుఱ్ఱము).

ప్ర + కణ్వుఁడు, హరి + చంద్రుఁడు అనునవి ఋషివాచకము లగునపుడు 'ప్రస్కణ్వుఁడు, హరిశ్చంద్రుఁడు' అను రూపములను బొందును. ఋషివాచకములు కానప్పుడు 'ప్రకణ్వుఁడు, హరిచంద్రుఁడు.'

మస్కరమనఁగా వెదురు; మస్కరి యనఁగా భిక్షువు; 'మకర' మనఁగా మొసలి; మకరి = మకరములు గలది (సముద్రము).

కాస్తీరము, అజస్తుందము, అనునవి దేశములు; కాతీరము = చిన్న తీరముగల ప్రదేశము; అజతుందము = అజమునకువలె తుందము గలది.

కారస్కర మనున దొకవృక్షము, వృక్షార్థము లేనపుడు 'కారకరము.' పారస్కర (దేశము), కారస్కర (వృక్షము), రథస్యా (నది), కిష్కు (ప్రమాణము), కిష్కింధా (గుహ), తస్కరుఁడు = దొంగ; బృహస్పతి=ఒక దేవత; ప్రాయశ్చిత్తి, ప్రాయశ్చిత్తము, వనస్పతి—ఇట్టి సమాసములందును 'సుట్' అను నాగమము గలుగుచున్నది:—

ప్రాకృతభాషలలో సమాస విధానము.

ఇట్లు పాణిని తెలిపిన సమాసవిధానమునకును ప్రాకృత గ్రంథముల యందు కనఁబడుదానికిని కొన్ని భేదములు కానవచ్చుచున్నవి. ప్రాకృత భాషలు కొన్ని పాణినీయ సంప్రదాయము నవలంబింపక పోవుట దీనికిఁ గారణమై యుండును. లేదా, తొల్లింటి పాణినీయ సంప్రదాయము రానురాను ప్రాకృత భాషలలో మార్పు చెందియుండవచ్చును. ఇట్టి మార్పుల కుదాహరణము లీ క్రింద చూపఁబడినవి.—

మాహారాష్ట్రి : ధవల కఓఅ వీఅ = సం. కృతధవలోపవీత (గఉడవహో, 1); కాసర విరల కుముఅ = సం. విరల కుముదకాసారాః (గఉడవహో 27); విరహా కరవత్త దూసహ ఫాలిజ్జంతమ్మి = సం దుస్సహ విరహా కరపత్త్ర స్ఫాల్య మానే (హాలుని సప్తశతి, 158); దరలంబి గొచ్ఛ కఇకచ్ఛు సచ్ఛహం = సం. దరలంబి కపికచ్ఛు గుచ్ఛ సదృశమ్ (హాలుని సప్తశతి 538); ముహాల ఘణ పఅ విజ్జంతఅం = సం. ముఖరఘన పీయమాన పయనమ్ (సేతుబంధము II. 24); సంఖోహువ్వత్త ణింత రఅణ మఊహం = సం. సంక్షోభోద్వృత్త రత్న నిర్యన్మయూఖమ్ (సేతుబంధము V. 40); పచ్ఛన్నపలాస = సం. పలాశ ప్రచ్ఛన్న (ఆయారంగసుత్త I. 6; I. 2.); కఅణేబ్బర దసదిసం = నిర్భరీకృత దశదిశమ్ (సేతుబంధము VIII. 27).

అర్ధమాగధి: లోహాగర ధమ్మమాణ ధమధమేంత ఘోసం = సం. ధ్మాయమాన లోహాకర ధమధమాయమాన ఘోషమ్(ఉవాసగదసాఓ * 108); తడివిమల - సరిస = సం. విమలతటి త్సదృశ (కప్పసుత్త I. 35); ఉడువఈ పడిపుణ్ణఅ సోమవయణే = సం. ప్రతిపూర్ణోడుపతి సౌమ్యవదనః (ఓవవఇయ సుత్త పు. 29. 18.)

సమాసములందలి యిట్టి వ్యత్యాసము లాధునిక ప్రాకృతభాషల యందును గాన్పించుచున్నది. వ్యావహారిక భాషలయందలి యీ సమాసముల వ్యత్యాసము గ్రాంథికభాషలయందును గలిగియుండవచ్చును. తెనుఁగు కవు లును సమాసములం దిట్టి వ్యత్యాసములను జేసిరి. కాని సమాసముల విషయ మున గ్రాంథికభాషలకును వ్యావహారిక భాషలకును ముఖ్యమగు భేదమొకటి కలదు. తొల్లింటి సంస్కృతకావ్యములందు దీర్ఘసమాసములు లేవు; రెండు మూఁడు పదములకంటె నెక్కువ చేరి యేర్పడిన సంస్కృతసమాసములు భాస కాళిదాసాదుల గ్రంథములందు గాన్పించవు. దీర్ఘసమాసకల్పనమునకు బాణుని కాదంబరి కారణమై యుండును. ఆరభటీవృత్తియందును, గౌడరీతి యందును నిట్టి దీర్ఘసమాసములు కావలసియుండునని లాక్షణికులు తలంప సాగిరి. ఈ యాచార మన్నియెడలను వ్యాపించెను. ప్రాకృత కావ్యములం దును దీర్ఘసమాసములు కల్పింపఁబడసాగెను. ఈ సంప్రదాయ మాధునిక ప్రాకృతకావ్యములందును గానవచ్చుచున్నది. కాని, యిది ద్రావిడభాషల యందుఁ ముఖ్యముగా నాంధ్ర కర్నాటక భాషలయందు తొలుతనుండియు సంపూర్ణముగ సంక్రమించినది. ఆంధ్ర కర్నాట భాషలయం దీ సంస్కృత మందలి యర్వాచీన సంప్రదాయము ప్రబలినది. తెనుఁగున నన్నయ భార తము నారంభించుచు—

"హరిహర హిరణ్యగర్భ పద్మా వాణీపతుల స్తుతియించి తత్ప్రసాద సమాసాదిత నిత్య ప్రవర్ధమాన మహామహీరాజ్య విభవుండును, నిజభుజవిక్రమ విజితారాతి రాజనివహుం డును, నఖిల జగజ్జేగీయమాన నానా గుణరత్న రత్నాకరుండును...అన్యరాజ తేజో జయశాలి శౌర్యుఁడు, విశుద్ధ యశశ్శరదిందు చంద్రికారాజిత సర్వలోకుఁ డపరాజిత భూరి భుజాకృపాణ ధారాజలశాంత శాత్రవ పరాగుఁడు ..ఘనదురితానుబంధ కలికాలజ దోష తుషార సంహతిం. (దత్త్వగఁబోపి)...రాజ్యసంతత నితాంత విభూతిని...ధర్మ దయార్ద్రి నిబద్ధ బుద్ధియై... అఖిల జలధివేలా వలయిత వసుమతీ వనితా విభూషణంబయిన...రాజమహేంద్రపురంబు నందు...మంత్రి పురోహిత సేనాపతి దండనాయక దౌవారిక మహాప్రధానాదిత సామంత విలాసినీ పరివృతుండయి...జననుత కృష్ణ ద్వైపాయనముని వృషభాభిహిత మహాభారత బద్ధ నిరూపితార్థము...(తెనుగున రచియింపుమన)...దుర్గమార్థ జలగౌరవ భారత భారతీ సము ద్రముఁ దఱియంగ...నేరఁబోలునే...(అయినను...రచియించెదనని)...హరిహరాజ గజాన నార్క షడాస్యమాతృ సరస్వతీ గిరిసుతాదిక దేవతాతతికి (న్నమస్కృతి సేసి)...పంపు

94

వివేక సౌరభ విభాసిత సద్గుణపుంజ వారిజోత్కర రుచిరంబులై...మహా మనోహర సుచరిత్ర పావన యశఃపరిపూర్ణములైన సత్ప్రభాంతర సరసీవనంబుల...గొనియాడి...భారత సంహితా రచన బంధురుఁ" డయ్యెను.

నన్నయ తాను రచించిన గ్రంథమునంతటిని సంస్కృతపద భూయిష్ఠము`ను సంస్కృత సమాస భూయిష్ఠముగను జేసినాఁడు. అతఁడు గ్రంథము నెట్లారంభించెనో దాని రచనమునుండి విరమించునప్పుడు నట్టి బిగితోడనే వదలిపెట్టెను. చూడుఁడు—

"శారదరాత్రు లుజ్జ్వల లసత్తర తారక హారపంక్తులం
జారుతరంబులయ్యె, వికసన్నవ కైరవ గంధ బంధురో
దార సమీర సౌరభముఁ దాల్చి సుధాంశు వికీర్యమాణ క
ర్పూర పరాగ పాండురుచి పూరములం బరిపూరితంబులై."

నన్నయ విడిచిన భాగము నెత్తికొని యెఱ్ఱాప్రగడయు (అతఁడే యరణ్యపర్వశేషమును బూరించినవాఁడైనచో) నట్టి బిగితోడనే యారంభించినాఁడు. చూడుఁడు—

స్ఫురదరుణాంశురాగరుచిఁ బొంపిరివోయి నిరస్త నీరదా
వరణములై దళత్కమలవైభవ జృంభణముల్లసిల్ల ను
ద్ధురతర హంససారస మధువ్రత నిస్వనముల్ సెలంగఁగాఁ
గరము వెలింగె వాసరముఖంబులు శారదవేళఁ జూడఁగన్.

అతి గాంభీర్యవిభూతి నేకచులుకాహంకార నిశ్శేషశో
షితపాథోధి పయస్కుఁడైన ముని దోఁచెం బుణ్యతేజోమయా
కృతి నయ్యామ్యదిగంతవీథిఁ బ్రకటక్రీడాకళాగర్వ ని
ర్జిత మందాకళంకితాంబుశుచితాసిద్ధి ప్రదాయుఁడై."

ఈ ధోరణి యెఱ్ఱాప్రగడ యితరగ్రంథములందును గాన్పించుచున్నది. తిక్కనయు భారతాంధ్రీకరణారంభమున నీ సమాసరచనావేశమునకు లోఁబడెను.

"తత్ప్రసాదాసాదిత కవిత్వ తత్త్వ నిరతిశయానుభవానంద భరితాంతఃకరణుండ నగుచుండి"-అని యెత్తుకొనెనుగాని వెంటనే మేల్కొనెనో యనునట్లు తనకు సహజమగు తెనుఁగుధోరణి నవలంబించెను. నన్నయభారతమునఁ దెనుఁగు రచన యెచ్చటనయినఁ గాన్పించినచో హాయి యనిపించును; అట్లే, సహజమధుర దేశి రచనాబంధురమగు తిక్కన భారతమున నచ్చటచ్చట సంస్కృత రచనచేరి సంతోషపారవశ్యమును జేకూర్చుచుండును. నన్నయ రచనయందు సంస్కృతపు డొంకలతో నిబిడమైనయడవిమధ్యమున తెనుఁగు

లతాగృహ మొకటి కాన్పించుచుండును; తిక్కన రచనయందు తెనుఁగు చంద్రికాపూరము లోలోన సంస్కృత స్ఫటికశిలపైఁ బ్రతిఫలించి వింత కాంతుల నీనుచుండును.

పోతన భాగవతరచనయందు సంస్కృత వ్యామోహము కాన్పించుచుండునుగాని, దీర్ఘసంస్కృత సమాసము లరుదుగనే యున్నవి. అనుప్రాస రచనావేశసందర్భమున పోతన దీర్ఘసమాసరచనాలోలుఁ డగుచుండును :

"వాలినభక్తి మ్రొక్కెద నవారిత తాండవ కేళికిన్ దయా
శాలికి శూలికిన్ శిఖరిజాముఖ పద్మమయూఖ మాలికిన్
బాలశశాంక మౌళికిఁ గపాలికి మన్మథగర్వ పర్వతో
న్మూలికి నారదాది మునిముఖ్య మనస్సరసీరుహాళికిన్." భాగ. I. 2.

భక్త్యావేశము గలిగినప్పుడును బోతన దీర్ఘసమాస రచనముచేఁ దన యుత్కంఠను దీర్చికొనును.—

"పరగోవింద కథా సుధారస మహావర్షోక్తి ధారా పరం
పరలం గాక బుధేంద్రచంద్ర యితరోపాయానురక్తిం బ్రవి
స్తర దుర్దాంత దురంత దుస్సహ జనుస్సంభావితానేక దు
స్తర గంభీర కఠోర కల్మష కనద్దావానలం బాఱునే." భాగ. I. 49.

వర్ణనభాగము వచ్చినప్పుడు, ముఖ్యముగా గద్యము వట్టియెడల వ్రాయునపుడు పోతనకు దీర్ఘసమాసములు ప్రియములై యుండును.—

"భుజగేంద్ర పాలితంబయిన భోగవతీ నగరంబు చందంబున స్వసమాన బల యదుభోజ దశార్హ కుకు రాంధక వృష్ణి వీరపాలితంబును, సకలకాల సంపద్యమానాంకుర పల్లవ కోరక కుట్మల కుసుమ ఫల మంజరీపుంజ భార వినమిత లతాపాదపరాజీ విరాజితోద్యాన మహోపవనారామ లాలితంబును, వనాంతరాళ రసాలసాల శాఖాంకురఖాదన ఘూర్ణ కషాయ కంఠ కలకంఠ మిథున కోలాహల ఫలరసాస్వాద పరిపూర్ణ శారికా కీరకుల కలకల కల్హార ఫుల్ల మకరందపాన పరవశ భృంగ భృంగీ కదంబ ఝుంకార సరోవర కనకకమల మృదుల కాండ ఖండ స్వీకార మత్త వరటాయుక్త కలహంసనివహ క్రేంకార సహితంబును..."
భాగ. I. 255.

వేళ్ల గుత్తడములు వ్రాయవలసివచ్చునపుడు పోతన కందపద్యములలో వాని నేకసమాసముగ ముగించును.

"అతులతమాల మహీజ । ప్రతతి క్షణ జాతజలద పరిశంకాంగీ
కృత తాండవ కేళన విల । సిత పింఛవిభాసి శాలశిఖి సేవ్యంబై;
కారండవ జలకుక్కుట । సారస బక చక్రవాక షట్పద హంసాం
భోరుహ కైరవ నవక । హ్లార విరాజిత సరోరుహాకరయుతమై;

కరి పుండరీక వృక శా । సర శశ భల్లూక హరిణ చమరీ హరి సూ
కర ఖడ్గ గవయ వలిముఖ । శరభ ప్రముఖోగ్ర వన్య సత్త్వాశ్రయమై.

భాగ. III. 769—771.

శ్రీనాథుఁడు విద్వత్కవి; సంస్కృత విద్వత్కవి; తెనుఁగు నుడికారమును స్వవశము చేసికొన్నవాఁడు. అతని కవితయం దచ్చటచ్చట, నుచిత స్థలములందు, దీర్ఘసమాసములు ప్రవహించుట వింతగాదు.

"కింశుర్వాణ పురందరాదిక మహాగీర్వాణ కోటీ కిరీ
టాంక స్థాపిత నూత్నరత్న రుచిధారాశ్లేష కిమ్మీరప
త్పంకేజుండు హరుండు జంతువులకుం బ్రాణాంతకాలంబునం
దోంకారాక్షర మంత్రరాజముఁ జెవిన్ యోజించుఁ గాశిస్థలిన్." కాశీ. III. 95.

"అదెమాస్వామి సుధారసోద్భవుఁడు దక్షారామభీమేశుఁ డ
భ్యుదయంబొంది ప్రతిష్ఠ నైకొనెడు నంభోరాశి తీరంబునం
బదమా షట్పదమాలికా కలిలసత్పాథోధునీ సంపదా
స్పద నానా సలిల ప్రవాహాలహరీ సంభార గోదావరీ." భీమ. III. 47.

కృష్ణదేవరాయల యాముక్తమాల్యదయందు దీర్ఘసమాసము లనేకము లున్నను వానియందు మార్దవము తక్కువ. సాధారణముగఁ దెనుఁగు కవు లందఱకును దీర్ఘసమాసఘటనమునందు ప్రీతిమెండే కాని, దాని నొక కళగా దిద్ది తీర్చినవాఁడు రామరాజభూషణుఁడు.

"పవమాన మానవ ప్లవమాన కైరవ చ్యవమానరజము మైనంటఁదివురుఁ
గరసారసాగ్ర తామరసాళిసాంద్ర సీధురసార్తిఁ గన్నీరుఁ దుడువఁగోరు
మదనానలభ్రమా సదనాభ్ర కోమలచ్ఛదనార్చిమైఁ జూపు జరపఁజూచు
సలయాహత లతా కిసలయాగ మలయాగ నిలయానిలున కూర్పు దెలుపఁదలఁచుఁ
గుంజపుట గుంజ దళిపుంజ శింజితంబు, వెగ్గలంబైనఁ జెవియొగ్గి వినఁగడంగుఁ
బంచ శరఘాత పరిభూత పంచభూత, మలఁ దదీయస్థలంబులఁ గలుపు కరణి.

వసు. III. 118.

రామరాజభూషణునితో నాంధ్రకవిత్వమందు ప్రతిభ కనఁబడుట తగ్గినది. తరువాతి తెనుఁగుకవులందఱును బూర్వకవులరచన ననుకరించినవారే. ఈ సంస్కృత సమాస రచనావేశమును బ్రతిఘటించుటకో యన నచ్చ తెనుఁగుఁ గావ్యములు బయలుదేరినవి. చేమకూర వెంకటకవి యచ్చతెనుఁగు కావ్యముల యస్వాభావికత్వముపై రోఁతఁగొని చక్కని దేశికవితకు దారి చూపినాఁడు. అతఁడును నతని ననుకరించినవారును తెనుఁగు రచనకుఁ బ్రాధాన్యమునిచ్చి సంస్కృతము నొక నియమముతో మితముగ వాడుకొన మొదలిడిరి.

మిశ్ర సమాసములు.

కేవల సంస్కృత ప్రాతిపదిక మాచ్ఛిక శబ్దముతో సమసింపదనియు, నట్టి సమాసములు పూర్వకవుల గ్రంథములలోఁ గ్వాచిత్కముగఁ గాన్పించి నను మహాకవులు వాని నుపయోగించి యుండుటచే నట్టివాని ననింద్య గ్రామ్యము లనవలెననియు, నట్టివాని సాదృశ్యమున నితరములను గల్పింపఁ గూడ దనియు, కల్పించినచో నవి గ్రామ్యములగుననియు లాక్షణికులు చెప్పు చుందురు. అనింద్య గ్రామ్యములని లాక్షణికు లుదాహరించిన సమాసములు.

కఱకంఠుఁడు, దినవెచ్చము, * రాయభారము, రాయభారి, చౌదంతి, చౌపదము, చౌపుటము, చౌషష్టి, కపిలకన్నులు, కపిలజడలు, శివగట్టు, ప్రాణ గొడ్డము; నిత్యపడి, ఉత్తరదంతెములు, అపదూఱు, అష్ట(-వ)పాడి; అపరాతిరి, అపనమ్మిక, అపనమ్మకము, అపనెపము, పంచవన్నె(లు) మొదలయినవి.

[కఱకంఠా క్షమియింపుము. భార. అర. II; దినవెచ్చమునకై తనమేనఁగల సొమ్ముఁ గొదుకక యిచ్చెంటఁ గుసుమవైచు - పాండు. III.; దంతి వంశమ్ము లాతముగఁ ద్రిప్పుచు వాడుఁ జౌపదమ్ములకుఁ బిశాచమొకటి - జైమి. V.; శేశ్వభంగిని జౌకళించి చౌపుటము లొక్కమ్మడి పదునైఁదు నుతికి యుతికి - అని రు. IV.; ఖగములగములు చవుషష్టికళలఁ గళలు - రుక్మాం. V.; లోభనిరతిఁ బెద్దకానపడి పాడి దొఱంగినఁ బ్రాణగొడ్డపుంబనులగు- భార. అను. IV. -; అవనిపతులు పలువు రపపాడి నొక్కఁడిఁ, దన్నుఁ బొడివికొనివఁ దరల కదిసి, పోటులాడి వాదు పుత్త్రుండు పడుటదాఁ, గీర్తికరముగాని కీడుగాదు-మార్కం. VIII.; సొమ్మెనకచోనుండఁగ నపనమ్మిక యొకచోటనుండు నరులకు నెప్పుడున్ - హరిశ్చ. V.; అటుఁ బోయినంతలో నపనెప మూను - పారం. II; పంచవన్నియలోడఁ బ్రసవనారాచుని కెట్టి చిచ్చుఱకంట జుట్టినాఁడు - భీమ. I.]

ఇవిగాక గ్రంథములం దిట్టి సమాసము లెన్నియో కాన్పించుచున్నవి; కొన్ని మాత్ర మీ క్రింద నుదాహరింపఁబడుచున్నవి.

[దినబత్తెము - 'నీకు మెచ్చలన్ దినబత్తెము నే నొడంబడన్. హరిశ్చ. IV. రసదాడి- 'రసదాడి చెలికతోఁ బ్రతి వెట్టి చెలికైనఁ జానవాతెఱ ప్రతి చక్కరగును—చంద్రభా.; రసదాడి సరి పసరచుఁ గానక పోల్చి యనువైన తలఁపులు గనక నిల్చి—చంద్రాం. I. వీర - 'మట్టెలు పిల్లాండ్లు మఱి వీరమద్దియ రెలమిని దొడిగెఁ దొయ్యాలి యొకర్తు -

* 'రాయభారము, రాయభారి' అను రూపములు తప్పనియు 'రాయబారము, రాయబారి' అనుటయే యొప్పనియుఁ గొందఱందురు. కాని, "దినవెచ్చము, 'రాయభారము' ఇత్యాదా ప్రాకృత సమత్వేనాపి రూపం సువచనమ్. 'రాయభారులు' ఇత్య త్రాధర్వణోక్త మిత్యాహు" అని యహోబలుఁ డనియుండుటచేత 'రాయభారము, రాయభారి' అను రూపము లనే యాతఁడు స్వీకరించి వానికి సాధుత్వమును గల్పింప యత్నించెనని గ్రహింపవచ్చును. లేకున్నఁ గఱకంఠాదులతో వాని నుదాహరించుటకుఁ గారణము కనఁబడదు.

యయాతి. IV; వీరముద్దియలు - 'మట్టియలు వీరముద్దియలు పాయవట్టంబులు - శైవ. VI; చంద్రకావి - 'అల వసంతధరాకాంతుఁ డరుగుదేర రాచిలుకచాలు పచ్చతోరణముగాఁగ, సాంద్రగతిఁగట్టు మేల్కట్టు చంద్రకావి యంశుకంబులు నాఁ బూచెఁ గింశుకంబు-రామా. I; నాగగన్నేరు - 'నాగగన్నేరులు మూనాళ్ళ సొబగు - భల్లా. III; నాగపడగలు; నాగపడగలదండ - 'భాసురంబగు నాగపడగలదండ, యానలఁజేరె నయ్యతివ నీదండ-భాగ. X; నాగవెత్తము - 'మలగొను చిన్నికెంజడలు మంతుల పొత్తము నాగవెత్తమున్... జెలువలరంగ నొప్ప నొక సిద్ధుఁడు సింగపు వారువంబుతోఁ - కళా. II; నాగవాసము - 'వనపుకాఁడ యుచేల్పు నాగవాసముగూడి మహిమ గోల్పోయెనే మూండకర్ణి - మను. II; నాడెంపుఁగోటల నాగవాసంబులఁ గొమ్మలు గొమ్ములఁ గొనలుసూప - అచ్చ. బాలకాం.' నాగసరము-'కంచు కొమ్ములు బూరగలు నాగసరము, లంచితపటహ కాహళములు సరుస-నల. II; నిరాపనింద-'పినతల్లివి పెనుపఁగనోపిన తల్లివి గాన వచ్చి పిలిచిన నయ్యో, కనికరములేక వానింగని కరము నిరాపనింద గట్టందగునే - సారం. III; పరవాది - 'మితిలేని తేనె నామెతఁజేసి విరవాది, యితరలతికల మరగి యేఁగునది పరవాది - మను. III; ఉపతాయి - 'ఉపతాయిలోఁదనకాద పెడు తోరహత్తము మాపి - భార. విరా. II; గరుడపచ్చ - గరుడపచ్చల చాయగల పచ్చి గంపని కూరలు శైవలాంకురములయ్యె. శై. VII; మనహత్తి - 'అచటి యొకపాటి దొర మద హత్తులకును నెత్తుగున్నలు దిక్కుల మత్తకరులు - పాంచా. V. కరదివ్వె (- విఱు,-వ్వియ)- కరమునఁ బూనిన ఖడ్గప్రకాశ మరుదుగాఁ గరదివ్వెయై త్రోవఁజూప - పారిజ. I; కరవాలు తివిరి కరవాలునేకాని, అవలవ లెపగంగ నత్తెలవపైఁ బడుచో - అచ్చ. సుం. కాం.]

ఇట్లే అతివస, అంతరదామర, అంతెరపల్లటీ, అపసిరి, అవదాయము, అవసడి, గరుడసరులు, పాండవబీడు, బాలసంగడము, గళకత్తెర, మూలదుంప, రసగుండు, లింగకట్టుమాత్ర, లింగకాయ, లింగదొండ, లింగిపొట్ల, లింగబలిజలు, లింగరాజు, వజ్రగార, వీరభద్రపళ్లెరము, నాగదాళి, నాగనేరేడు, నాగవెంజెర, నాగమల్లె, నాగముస్తె, నదాముస్తె, పరపత్తెము, దీపకంభము మొదలయినవి నిఘంటువుల కెక్కినవి.

లోకములో శుద్ధ, శుక్ల, బహుళ అను పదములతో వైకృతనామములు గల తిథులపేళ్లు సమసించి వినఁబడుచున్నవి: శుద్ధపాడ్యమి, శుద్ధవిదియ, శుద్ధతదియ, శుద్ధచవితి; ఇట్లే శుక్ల (బహుళ) పాడ్యమి (విదియ, తదియ, చవితి), మొదలగు మిశ్రసమాసములు వినఁబడుచున్నవి. ఈ రీతిగనే సంవత్సరాది పాడ్యమి, గౌరీపున్నమ మొదలగునవి. ఇవిగాక కంచసరులు, శుద్ధతప్పు, శుమ్మదండుగ, అనేక మా(-సా)ర్లు, అనేకమంది, అల్పసిరి, స్వల్పడబ్బు, దురలవాటు, దుస్సలహా మొదలగు ననేక మిశ్రసమాసములు వ్యవహారమున బహుళప్రచారమున నున్నవి. సంజ్ఞావాచకములలో జగన్నాథరావు, సుబ్బారాయావధాని, అన్నపుశాస్త్రి, అనంతవరము, శ్రీకాకుళము, సింహాద్రి అప్పన్న, కృష్ణదేవరాయలు మొదలగునవి.

పై వానిలో సంస్కృతపదము సమాసమునఁ బూర్వాంగముగా నున్నది; దానిపై నాచ్ఛికశబ్దము చేరినది. ఆచ్ఛికపద ప్రాతిపదిక రూపము పూర్వపదముగను సంస్కృతపదము పరమందునుగల సమాసములకు నిషేధమును లాక్షణికులు కల్పించినట్లు కానరాదు: అంచపదము, అంచయాన, అన్నప్పశాస్త్రి, అప్పలరాజు, అలిజాతి, ఉల్లిపాషాణము, ఎత్తుభారము, ఏలుకోట, ఒంటిబీజము, కొలిప్రాణము, చూలికారుఁడు, చొక్కటరము, తిరుచూర్ణము, తిరుపతి, తిరుమజ్జనము, తిరుమణి(వడము), తిరువారాధనము, తిరుమంత్రము, నడుమంతరము, పట్టివర్ధనము, పుడమీశుఁడు, పెద్దరోగము, పొగబాణము, బారిముద్ర, కటికదరిద్రుఁడు, చిలుకద్వాదశి, బిడాలవణము, మట్టమధ్యాహ్నము, ముక్కోపము, మట్టితైలము, ముంగోపము, ముక్కణము, కెంధూళులు, వసనాభి, వాటపద్యములు, వింజామరము, విన్నపత్రిక, కప్పతాళము, చిక్కతాళము, చిటితాళము, బొమ్మచారి, సజ్జరసము మొదలగునవి సాధువులే. పుబ్బానక్షత్రము, బుక్కరాయసముద్రము, నుచిలీపట్టణము, బరంపురము, కొర్లకోట, హాండే అనంతపురము, బేస్తవారము, ముల్లగూరశక్తి, మొదలగునవియు నిట్టి సమాసములే.

ఆచ్ఛిక పదమునకు సంస్కృతప్రత్యయము చేరిన కొన్నిపదములు సమాసములయి తెనుఁగున నిలుచుచున్నవి: ఉదా. గిరుటామంతుఁడు, గరుటాలమంతుఁడు ('కంబమయ్యరో మేలుకలిగిన నీకొక్క గరుటాలమంతుని గానుకిత్తు'-యయా. II; సిరిమంతుఁడు (నీలాను. I.); చెలికారము.

తత్సమ సమాసములు.

ఆధునిక వైయాకరణులు సంస్కృత సిద్ధసమాసములనేకాక సంస్కృతసమ పదముల సమాసములను నొకవిభాగమును జేసి వానికి సాధ్య సాంస్కృతిక సమాసములని పేరిడిరి. ఇట్టి విభాగమును గల్పించుట సమంజసము కానట్లు తోఁచుచున్నది. ఇట్టి సమాసములు సాధారణముగ నాచ్ఛిక సమాసముల తీరుననే యేర్పడుచుండును. వానిలోని పూర్వపదములం దెట్టి మార్పును గలుగదు; అనఁగా వానితుది విభక్తి ప్రత్యయములు లోపింపవు. లోపించినచో నవి శుద్ధసాంస్కృతిక సమాసములే యగును. 'తటాకంబు నుదకము, చెఱువునుదకము, మొగమునందము' అను సమాసములలో మొదటిదానిలోఁ దత్సమపదములును, రెండవదానిలో నాచ్ఛిక తత్సమ పదములును, మూఁడవదానిలో రెండును నాచ్ఛికపదములును నున్నను వాని రూపమునం దెట్టి భేదమును లేదు. ఇట్లే లక్ష్మీవల్లభుఁడు, లక్ష్మీమగఁడు, లచ్చిమగఁడు అను వానియందును. ఇట్లే మాలసౌందర్యము, దండసౌందర్యము, దండ

యందము, అను వానియందుఁగూడ సమాసరచనయందుగాని, రూపమునందు గాని యెట్టి భేదమును గాన్పింపదు.

ఇదిగాక తత్సమపదములతోఁ గేవలము చతుర్థీ షష్ఠీ తత్పురుషసమాసములను మాత్రము కల్పింప వీలగునేమోకాని, తక్కిన సంస్కృత సమాసములను గల్పింప వీలు లేనట్లు తోఁచుచున్నది. అవ్యయములను ప్రత్యేకముగాఁ దత్సమములుగ నుపయోగింప వీలు లేకపోవుటచేత సాధ్యసాంస్కృతికావ్యయీభావ సమాసములను గల్పింప వీలు లేదు. తత్పురుషములో 'కృష్ణశ్రితుఁడు' అనునది ద్వితీయాతత్పురుషసమాసమైనను దానినుండి కృష్ణుని శ్రితుఁడు అని సాధ్యసమాసముఁ గల్పింపరాదు. 'కృష్ణుని యాశ్రితుఁడు' అను సమాసము సాధ్యమయినను నది సంస్కృతసంప్రదాయార్థమును బట్టి ద్వితీయాతత్పురుషసమాస మనుకొనవలసినదే కాని రూపమున షష్ఠీతత్పురుషమే. ఇట్లే 'దుఃఖమునతీతుఁడు' అనుట తెనుఁగు సంప్రదాయము కాదు, దుఃఖమున కతీతుఁడనవలెను. గ్రామమునుగమి, అన్నమును బుభుక్షువు, మొదలగునవి తెనుఁగున నస్వాభావికములు. 'శంకుల ఖండము' అనుచోట తెనుఁగున 'శంకులచేత ఖండము' అని యర్థము స్ఫురింపక 'శంకులయొక్క ఖండము' అనియే స్ఫురించును. 'యూపముదారువు' అనుచోట చతుర్థీ తత్పురుషసమాస మేర్పడుచున్నది; ఇట్టిచోట్ల 'ము' వర్ణమునకు పు వర్ణ మగుచుండును: యూపపుదారువు, దీపపుస్తంభము మొదలగునవి. 'చోరుని భయము' అనుచోట రూపమున షష్ఠీతత్పురుషసమాసమే కానవచ్చుచున్నది గాని, పంచమీతత్పురుషము సిద్ధింపలేదు. 'ఈశ్వరుని యధీనము' అను చోటను షష్ఠీతత్పురుష రూపమే కాని సప్తమీతత్పురుష రూపము లేదు.

సంస్కృత సంఖ్యావాచకపదములలోఁ గొన్నిమాత్రము తత్సమములగును. ఏకుఁడు బ్రాహ్మణుఁడు మొదలగు సమాసములు తెనుఁగునఁ గలుగవుగదా. బ్రాహ్మణుల ద్వయము, వృక్షముల త్రయము, పుస్తకముల శతము, సైనికుల సహస్రము, భవనముల వింశతి మొదలగునవి సాధ్యములు గావచ్చునుకాని, వీనిలో సంఖ్యావాచకము పూర్వపదముగా లేదు; పుస్తకములు అనునది బహువచన మందున్నదీ; షష్ఠీరూపమును దాల్చియున్నది. అందుచేత నిట్టివానిని సాధ్యద్విగుసమాసములనుట సరికానట్లు తోఁచుచున్నది.

ఇట్లే యితర సమాసముల విషయమునఁ గూడఁ జెప్పవలసియున్నది. 'ఘనశ్యాముఁడు' అనునది 'ఘనుఁడు శ్యాముఁడు' అనికాని, 'పురుషవ్యాఘ్రుఁడు' అనునది 'పురుషుఁడు వ్యాఘ్రుఁడు' అనికాని సాధ్యసమాసమగుటకు వీలు లేదు. ఘనమువంటి శ్యామవర్ణము గలవాఁడు,' 'వ్యాఘ్రమువంటి పురుషుఁడు,' అని యీరీతిగా సమాసములను గల్పింతుమన్న వానిలో నాచ్ఛా

పదములు చేరి యుండుటచే నవి సాధ్యసమాసములు కాకపోవును. కర్మధారయ సమాసములను క్రియాజన్య విశేషణముల సంబంధము లేనిదే తత్సమ పదములనుండి యేర్పఱుచుట యసంభవము: 'మధురమైన ఫలము' అనవలెను గాని, 'మధురము ఫలము' అను సమాసము తెనుఁగున సిద్ధింపదు. ఇట్లే బహువ్రీహిసమాసములను గూడఁ దత్సమపదములతో నేర్పఱుప వీలులేదు. 'గ్రామము ప్రాప్తోదకము' అనుదానిని తత్సమసమాసము చేయఁదలఁచి నచో ద్రావిడప్రాణాయామపద్ధతి నుపయోగించి 'ఏచట నుదకము ప్రాప్తమో అది (గ్రామము)' అని చెప్పికోవలసినదే కాని వేఱు గతిలేదు. వ్యాఖ్యాప్రాయమయిన పదవిన్యాసమును సమాసము చెప్పుట తగదుగదా. నఞ్ - సమాసమునకుఁ దత్సమసమాసములతోఁ బ్రసక్తియే లేదు.

ఆచ్ఛిక సమాసములు.

ఆచ్ఛిక సమాసములు రెండువిధములు (i) అఖండ వైకృతములు (ii) ఇతరములు. (i) సంస్కృత సిద్ధసమాసము లున్న వున్నట్లుగానే వికృతినొందినవి వైకృతములు. ఇట్టివానిలోఁ బ్రత్యేకపదములు వికృతియందు గోచరింపక పోవచ్చును: ఉదా. శూర్పణఖ = చుప్పనాక, ఇందు 'చుప్ప', 'నాక' అను పదములకుఁ దెనుఁగునఁ బ్రత్యేకస్థితిలేదు. ఇట్లే అంఘ్రిజాత = అంగజాల; అంగారపోలికా = అంగవోల్లె (లు) అంభశ్చరము = అంచాచారము; అపూర్వము = అపురూపము; హరితాళము = అరిదళము; ఏకాంతము = ఎగ్గతము, ఏకతము; అఖండము = ఏకాండము; కాండపటము = గండవడము; చతురశీతి = చౌసీతి; గండనాయకుఁడు = దండనాయఁడు, మొదలయినవి.

కొన్నియెడల సిద్ధసమాసము సంపూర్ణరూపము వైకృతమయినప్పుడు సమాసమందలి యొకపదమునకుఁ దెనుఁగున వ్యస్తప్రయోగ ముండక పోవచ్చును: చెంద్రనాకలు; చేందురవంకలు (-కూరలు). చుబ్బనమాఱు, దిక్కు (-క్కు-చ్చు) మొగము, నెట్టిసీల, అంతిపురి (-వురి), ఆడపాప, అద్దమరేయి, ఆమవడ, పడిహారి, పరుసవేది; చౌసాల; గండగొడ్డలి, గండకత్తెర, - ఇట్టివానిలోని మొదటిపదములుగాఁ గాన్పించు 'చెంద్ర' చందుర, చుబ్బన, దిక్కు (-క్కు,-చ్చు), నెట్టి, అంతి, అడి, అద్దమ, ఆమ, పడి, పరుస, గండ, చౌ, మొదలగువానికిఁ దెనుఁగున వ్యస్తప్రయోగములేదు. మూలమున సమాసమున నుత్తరపదములుగా నుండిన పదములు వికృతియందు కేవల ప్రత్యయములుగా మాఱి తెనుఁగున వ్యస్తపదములయినవి. అట్లేకపదముగా నిప్పుడు గాన్పించు పదములు తొలుత సమాసములే.

(ii) వైరీతివిగాక ప్రత్యేకముగా వికృతులై ప్రత్యేకార్థములు గలిగిన పదముల సమాసములకును, వైకృతదేశ్య, దేశ్యదేశ్య పదములు చేరి

కలుగు సమాసములకును రూపఘటనమునందు భేదము కాన్పింపదు. ఇట్టి సమాసముల రూపమునుబట్టి వానిని కొన్ని వర్గములుగా నేర్పఱుపవచ్చును.

i. వ్యస్తపదముల కెట్టిమార్పును గలుగనివి.

కొన్ని సమాసములందు వ్యస్తముగానున్న పదముల కెట్టిమార్పును కలుగక యాపదము లొకదాని తరువాత నొకటిచేరి సమాసము లగును. 'Analytical languages' అనఁగా సుప్ - తిఙ్ ప్రత్యయరహితభాషలని భాషాశాస్త్రజ్ఞులు తెలుపు భాషలయందెల్ల సమాసఘటన మిట్లే యుండును. చీనాభాషయు, ఇంగ్లీషుభాషయు నిట్టివాని కుదాహరణములు. ఇంగ్లీషున సమాసములు క్రికెట్ మేచ్ (cricket match); మేచ్ - బాక్స్ (match box), రైల్వే - ట్రైన్ (rail-way-train), ఈ రీతిగానుండును. వీనిలోని పూర్వపదముల కెట్టి వికారమును గలుగదు. తెనుఁగున నాచ్ఛిక సమాసములలో సాధారణముగ నిట్లే యుండును. ఉదాహరణములు :—

రెండును వైకృత పదములు :— అడవికుక్క, ఒజ్జబంతి, కుమ్మరపురుగు, గడసాదన, తీఁగమల్లె, పట్టెమంచము మొదలయినవి.

ఒకటి వైకృతము నొకటి దేశ్యమునయిన పదములసమాసములు :— చలిగరువు, చనుమొన, చంకతాళి, చేఱుబొందు, చెలఁదితెర, చిచ్చుబుడ్డి, గోరుచుట్టు, గోనెసంచి, గుండుతాయి, గుంటప్రొయ్యి, గాలిపటము, గానుగపిండి, గుంటవేఁట, క్రిందుకయ్యాము, కోలదివియ, కొండగుఱుతు, కాంచువడియము, కట్టుగుద్దలి, కత్తెరవానము, కత్తిమందు, కడుపుమంట, చెవిపోటు, కంచెకోట మొదలయినవి.

రెండు పదములును దేశ్యములయిన సమాసములు :— అంటుపేను, ఆకుపచ్చ, ఆటవిడుపు, ఇలునింపడము, గొడుగుబల్ల, చుట్టుగుల్ల, జాలెత్రాడు, పందిమూతి, పనిముట్టు, పెండ్లినడక, పొగగూఁడు, పోగుపోత, బొడ్డుకేటు, బొమముడి, మూఁతబల్ల, మొయిమఱపు, వెన్నుపాము మొదలయినవి.

ii. వ్యస్త పదములకు సమాసమందు మార్పుగలుగుట.

(అ) పూర్వపదమునకు.

(1) పూర్వపద మాపవిభక్తిక మగుచో దాని యాపవిభక్తికరూపము నిలుచును: ఉదా. మునికోల, మునియేఁడు, చెలియలికట్ట, చాకలిపీఁట, పొత్తినూలికాయ, నూలిగరను, నోటిబీగము, అంగిటిముల్లు, కుందేటికొమ్ము, నాఁగటిచిప్ప, నాఁగటిదుంప, పొంగటిపండుగ, ఊటినీళ్లు, ఊటిముత్యము, ఛాటుప్పు, పాటినేల, పాటిరేవు, పురుటిల్లు, జంటితేన, మంటినూనె, వింటి

కోల, అడ్డవాతియమ్ము, దాతికత్తి, పాఱవాతియమ్ము, చేతిబిడ్డ, ఱాతియుప్పు, ఱాతిగుండె, ఱాతియులి, వాతిబియ్యము, దంపకత్తి.

(2) కొన్నియెడల పూర్వపదము తుది మువర్ణము 'ప' వర్ణమగును: అనుపసూది, నాఁపఱాయి, పాపజగము, ఇనుపకమ్మి, జనుపనార, దంపకత్తి మొదలయినవి.

(3) కొన్నియెడల పూర్వపదముతుది 'పు' వర్ణముపై 'అ' కారము చేరును. నిడుపకమ్ములు.

(4) కొన్నియెడల పూర్వపదము తుది మువర్ణమునకు 'పు' వర్ణమాదేశమగును: ఉదా. అగండ్రపాకు, అడిదపుమొకము, ఉంగరపువ్రేలు, మైనపుబిడ్డి, రాట్నపాకు, మగ్గపుగుంత.

(5) కొన్నియెడలఁ బూర్వపదము తుది మువర్ణమునకాదేశముగా వచ్చిన 'పు' వర్ణముపై నుగాగమముగలిగి సంధియందు ద్రుతమునకుఁ గలుగు కార్యములు కలుగును: ఉదా. కారపుఁజడుగు, తోండపుఁద్రాడు, పల్లపుఁబంట, ముత్తెపుఁజిప్ప, తోరణపుఁగమ్మి, చఱపుఁబెడుక మొదలయినవి.

(6) ఇట్టి 'పు' వర్ణమున కచ్చుపరమైనయెడలఁ గొన్నియెడల టుగాగమము కలుగును: ఉదా. నెయ్యపుటలుక. కొన్నియెడలఁ గలుగదు: ఉదా. రాట్నపాకు, తములపాకు.

(7) కొన్నియెడలఁ బూర్వపదము మువర్ణాంతము గాకున్నను దానిపై 'పు' వర్ణమాగమము గావచ్చును: ఉదా. తామరపాకు.

(8) కొన్నియెడలఁ బూర్వపదముపై టుగాగమము గలుగును: ఉదా. అచ్చుటెద్దు, ఆకుటిల్లు, ఉంకుటుంగరము, తూఁగుటుయ్యెల, దంపుటిల్లు, పడుకటిల్లు మొదలయినవి.

(9) కొన్నియెడల 'టి' వర్ణమాగమముగా వచ్చును: బుఱ్ఱటకొమ్ము, చిన్నటనాఁడు మొదలయినవి.

(10) కొన్నియెడల 'రి' వర్ణమాగమముగా వచ్చును: ఉదా. పీతిరిగుంట, సంగిరిమాట.

(11) ఉదంతస్త్రీ సమపదములపైఁ బరుష సరళములు పరమగునపుడు నుగాగమమగును: ఉక్కుఁదీఁగె, తొఱ్ఱుఁబట్టు, దుడ్డుఁగిఱ్ఱ, హొత్తుఁగుడుపు మొదలయినవి.

(12) ఈ కార్యము ఉదంతవిశేషణముల మీఁదను గలుగును: ఉదా. పెనుంగొమ్మ, పెనుంగొండ మొదలయినవి.

అఱుగు(-వు)ఁదెవులు, అలుకుఁజుట్ట, అదురుఁగ్రోవి, అదురుఁద్రిక్కు; ఊఁదుఁగ్రోవి.

(13) ఉదంత ధాతువులమీఁదను నీ కార్యము గలుగును : ఉదా. కట్టుఁగొయ్య, కట్టుఁగొమ్మ, కట్టుఁగోక, కట్టుఁగొంగు, కట్టుఁగొఱ్ఱు, పొర్లుఁగట్ట, విచ్చుఁగత్తి, త్రవ్వుఁగోల, మెట్టుఁబ్రాలు, మించుఁగాలు, తండుఁగోల, కక్కుఁదెవ్రలు, ఏఁగుఁబెండ్లి, ఎదురుఁగుత్తుక, వాలుఁబ్రొద్దు, వాలుఁగడుపు, వేఁగుఁజుక్క, తూఁగుఁబలక, ఒత్తుఁగమ్మి, కట్టుఁగంబము, పడుఁగాయ, పడుఁగొమ్మ, పిడుచుఁబాత, తోడుఁగఱ్ఱ, ఎండుఁదెవులు, ఆనుఁగఱ్ఱ, కడవుఁజేయి, తన్నుఁగోల, చూఁడుఁగొడుపు, పెట్టుఁగ్రోవి మొదలయినవి.

(14) భావార్థక డు వర్ణముమీఁదను నీ కార్యము గలుగును : ఉఱుకుడుంబొడ్డు, ఆనుడుంబెల్ల మొదలయినవి.

(15) కొన్నియెడల ధాతువుపై 'వు' వర్ణము చేరును : ఎండువుఁదట్ట.

(16) కొన్నియెడల ధాతువు తుదివర్ణము లోపించును : ఉడుఁబోతు పిందె.

(17) ఈ నుగాగమము కొన్నియెడల నితరాచ్ఛలాంతములు గల పదములమీఁదఁగూడఁ గలుగును : అకారాంతపదములపై : ఎడఁదెఱపి, ఎలఁదోఁట, ఒరఁగట్టు, ఒరఁగడుగు, ఒరఁగల్లు, ఒరఁగాలు, ఒరఁబదును, ఒఱఁబెంకు, కడఁగొఱవి, కమ్మఁగాడ్పు, కొయ్యఁగాలు, తెలఁద్రాడు, తిమ్మఁదియ్యము, తోఱఁదేనె, నానఁబ్రాలు, పుట్టఁగూడు, పుట్టఁదేనె, తియ్యఁగూర, పచ్చఁబ్రాలు, పిల్లఁగ్రోలు, పిల్లఁగ్రోవి, పిల్లనఁగ్రోలు, పిల్లనఁగ్రోవి, వాతెనఁబీఁట, ఎత్తనఁగోల, ఎత్తనఁగోలు, ఒడ్డఁగెడవు, కిఁటెనఁగాయ, కలపఁబిండి, కుదుకనఁగోలు, కుప్ప(న)ఁగూర, చిమ్మనఁగ్రోవి, తెలఁబ్రాలు, దీవనఁబ్రాలు, దోరఁగల్లు, పాయఁగొమ్మ, బింజనఁగ్రోవి, బట్టనఁగోల.

ఆకారాంత పదములపై : మ్రాఁగన్ను.

ఇకారాంత పదములపై : ఉరిఁగోల, ఒడిఁద్రాడు, ఒడిఁబ్రాలు, కాఁడిఁగట్టు, తరిఁగోల, తరిఁదీపు, తరిఁద్రాడు.

ఎకారాంత పదములపై : వాసెఁగ్రోలు.

ఏకారాంత పదములపై : క్రేఁగన్ను, క్రేఁగయి, చేఁద్రాడు, లేఁగసవు; లేఁబగలు, లేఁబోక, లేఁబ్రొద్దు.

ఓకారముపై : మోఁకాలు.

(18) ధాతువుల తుమున్నంత రూపములపై బరుష సరళములు పరమగునపుడు సహజముగనే ద్రుతకార్యములు గలుగును : ఒల్లఁబోక, కలఁగలవు, వడియఁబోఁత, దిగఁదుడుపు, తిరుగఁబోఁత.

(19) కొన్నియెడల ధాతువుల తుదివర్ణము లోపించియు నితర వికారములు గలిగియు నేర్పడిన రూపములపై 'ప', 'పన' మొదలగు వర్ణములు చేరును : తిరుపగూడ, కలపనంబిండి మొదలగునవి.

(20) కొన్నియెడల పూర్వపదము తుది వర్ణమునకు 'పు' వర్ణము గలుగదు : బోగమాట.

(21) కొన్నియెడలఁ బూర్వపదముగాఁ జేరిన ధాతువులపై 'రు', 'డు' వర్ణములు చేరును : వేగురుఁజుక్క; త్రొక్కుడుఁబట్టె, త్రొక్కుడుఁగమ్మి, త్రొక్కుడుఁబలక, చోపుడుఁగోల, చూపుడుఁబూఁట, చెక్కుడుఁబాఱ, ఎక్కుడుఁదీఁగ, దో(గో)కుడుఁబాఱ, తిరుగుడుఁజీల, తిరుగుడుఁద్రాడు.

(22) ధాతుజ విశేషణములతో సమాసములు గలుగును : పుట్టినిల్లు, మెట్టినిల్లు, కలరూపు, ఉన్నరూపు.

(23) ధాతువుల క్త్వార్థక రూపములును సమాసములందు పూర్వపదములుగా నుండును : పంచివేఁత, తేఁకిచూపు.

(24) ఒకప్పుడు సంపూర్ణ క్రియారూపములును సమాసములందు పూర్వపదములుగా నుండును : లేదుబంతి.

(25) కొన్ని సమాసములలోఁ బూర్వపదము షష్ఠీబహువచన రూపముఁ గలిగియుండును : అట్లతడియ, నాగులచవితి, పాలగిరువు, పాలగోకుడు, పాలపండ్లు, పాలబుగ్గలు, పాలమన్ను, పాలవిఱుగుడు, పాలసున్నము, పాలగచ్చు, పాలగార; ఆలపోతు, కట్లబల్ల, కట్లగుదియ, గీట్లబ్రద్ద, చేఱులకోల, పూలముడుపు, పెట్లకంబము, ప్రొద్దులనెల, నుల్లెలగుది, మేకలమంద, సకినలమంచము మొదలయినవి.

(26) కొన్నియెడలఁ బూర్వపదము తుదివర్ణము లోపించును : వంజెఱఁగు, మొగవీణె, మీసకట్టు, వ్రేపల్లె, ఎనుపోతు, ఎనుపెంటి, పూరేకు, పూనీరు, పూఁదోఁట, చేవ్రాలు, చేపట్టు, వాదోడు, నానుడి, పిరువీకు, బల్లెకోల, నెత్తపలక, గందపొడి, ఊర్పోక, వాచూరు, దూముడి, చాపరువు, చిక్కోల.

(27) కొన్నియెడలఁ బూర్వపదము తుదియచ్చుమాత్రము లోపించును : కందెఱ, పెంద్రోవ, పెందోడవ, పెందెరువు, కన్నీరు ('కన్ను నీరు' అనియుఁ బ్రయోగము గలదు). పుట్నిల్లు, పార్పత్తెము, నిట్రాయి, నిట్రాడు, చట్రాయి.

(28) చన్నీళ్లు, వేణ్ణీళ్లు, పేణ్ణీళ్లు, ఏణ్ణాళ్ళు, ముణ్ణాళ్ళు, విజ్ఞోడు, ఇన్నాఱు, మున్నూఱు, నన్నూఱు, ఏణ్ణూరు మొదలగువానిలో పరపదాది నకారము పూర్వపదాంత్య హల్లుతో గలిసి దానికి వికారము గలిగించినది.

(29) నిర్+కడి = నిగ్గడి; నిర్+కాక = నిక్కాక; ఈ సమాసములలో 'నిర్' అనునది 'ఎక్కువ' అను నర్థముగల యుపసర్గము.

(30) చిఱు, కుఱు, నడు, నిడు అను శబ్దములపై నచ్చు పరమగు నప్పుడు ద్విరుక్త టకారమగును : నిట్టుపాసము, నిట్టూరుపు, నట్టడవి; కుట్టు సురు, చిట్టంటుచేతలు, నట్టుంట్లు, నట్టేఱు, నట్టిల్లు.

ఒకప్పుడు ద్విరుక్త టకారము రాదు : చిఱుద్ది. ఒకప్పుడు 'ట్ర' కలుగును : నిట్రుపాసము.

(31) కొన్నియెడలఁ బూర్వపదము తుదియచ్చునకు దీర్ఘము కలుగును : తారాపేఁట, గునామొలనూలు, పెద్దాపురి, మచిలీపట్టణము.

(32) కొన్నియెడలఁ బూర్వపదముపైఁ గొన్నివర్ణము లాగమములుగా వచ్చును : తెల్లనాకు, చిటికెనవ్రేలు, బొట(-ట్ట)నవ్రేలు, బొటకనవ్రేలు, బొటమనవ్రేలు.

(33) కొన్నియెడల నుత్తరపదము నాది హల్లునకు లోపము గలుగును: పెందలాడ.

(34) సమాసమునఁ బూర్వపదముగా నిలిచిన 'పది' శబ్దమునకుఁ గలుగు మార్పు లీ క్రింది సమాసములవలనఁ దెలిసికొనవచ్చును : పదకొండు, పదనొకొండు, పదునొకండు, పండ్రెండు, పన్నెండు, పదుమూఁడు (పద్మూడు), పదునాలుగు (పధ్నాలుగు), పదునేను (పదిహేను), పదునైఁదు (పదహైదు), పదునాఱు (పదహాఱు), పదునేడు (పదిహేడు), పదునెనిమిది (పద్దెనిమిది, పజ్జెనిమిది), పందొమ్మిది (పంతొమ్మిది).

(35) సమాసమున నుత్తరపదముగానున్న 'పది' శబ్దమునకుఁ గలుగు మార్పు లీ క్రింది సమాసములవలనఁ దెలిసికొనవచ్చును : ఇరువది (ఇరువై, ఇరవై), ముప్పది, (ముప్ఫై), నలువది, నలుబది (నలభై), ఏఁబది (యాభై), అఱువది (అరువై, అరవై), డెబ్బది (డభ్భై), ఎనుబది (ఎనుభై; ఎనభై), తొంబది (తొంభై.)

(36) ఎనిమిది, తొమ్మిది, అను పదములు సమాసమునఁ బూర్వపదము లగునపుడు గలుగు మార్పుల నీక్రిందివానియందు గమనింపవచ్చును: ఎనమన్నూఱు, తొమ్మన్నూఱు, ఎనమనూఱు, తొమ్మనూఱు, తొంబనూఱు.

(37) ఈ క్రింది సమాసములలో నుత్తర పదములందు వికారము గలిగినది: తొలకరి, వెల్లివిరి, ముక్కంటి, వేఁగంటి, ననఁబోడి.

(38) ఈ క్రింది సమాసములలోని పూర్వపదములకు తెనుఁగున వ్యస్త ప్రయోగము లేదు. అడసాల (కన్న. అడికె = వంట), అడిగండ్లు, అలవ్రాక, ఉజ్జవకల్లు, ఎట్టపోగు, ఒమ్మచ్చు, ఒఱగడ్డము, ఒఱగొడ్డెము, ఓరచ్చులు, ఓలగందము, కరగోడ, కారగ్గి, కుంపెరుగు, కుడినీరు; గండపెండ (-ండా, - ండె)రము, గగ్గోలు, గొబ్బండు, చందురకావి, చరికుండ, చిత్తడి, చెందుప్పు, చొక్కాకు, జాలవల్లిక, జోబిల్లు, జొబ్బిల్లు, డా(దా) కల్లు, తిరుగొలను (-చిన్నము, - నాళ్లు, - నీఱు, - వతి, - మన్ను, - మణి, - మల, - మాళిగ), దుంబోడి, పంచకరపాటులు, పడసాల, పడివాగె, పరగడుపు, పాదట్టు, పొదొట్టు, పుదియబొట్టు, పులకండము, పులసరము, పొరిచూపు, పొలయలుక, పొలునోరు, ప్రెబ్బొత్తి, బడగొండ, బొమ్మంచు, మెఱమెచ్చు, మేలుబంతి (మేలు= మీఁది), వఱగొడ్డము, వల్లకాదు, వాలుమగఁడు, విసనకఱ్ఱ, వెరవేఁకి, సంగమదుఁగు, సయ్యొద్ద, సరకట్టు, సవదండవల, సురేకారము, సెలగోల, సేనకొప్పు.

(39) కొన్నియెడల ప్రథమావిభక్తి క వర్ణముమీఁద నుత్తరపదము చేరినను విభక్తి ప్రత్యయము లోపింపదు: సుబ్బారాయుఁడుషష్ఠి, కొలముసామి.

(40) వ్యవహారమున నివర్ణాంత పదముపై నజాది పదము చేరునప్పుడు సంధికలుగక ప్రకృతిభావమే నిలుచును; శని ఏకాదశి, దీపావళి(-ళీ) అమావాస్య; సింహాద్రిఅప్పన్న (సింహాద్రప్పన్న అనియు సంధిరూపము వ్యవహారమునఁ గలదు).

(41) ఆ, ఈ, ఏ అను నిర్ధారణార్థక విశేషణములకు త్రికమని పేరు. త్రికముమీఁది యసంయుక్త హల్లునకు ద్విత్వము బహుళముగా నగును; ద్విరుక్తమగు హల్లు పరమగునపు డాచ్ఛికంబగు వర్ణమునకు హ్రస్వమగును: ఆ+కన్య = అక్కన్య; ఈ + కాలము = ఇక్కాలము; ఏ + లోకము = ఎల్లోకము. బహుళమనుటచేత నూష్మరేఫములకు ద్విత్వము కలుగదు: ఆరాముఁడు, ఈశనివారము, ఏషష్ఠి, ఆసుందరి, ఆహరి. ఇట్లే ఋకారాదిపదము చేరునప్పుడును ద్విత్వముకలుగదు: ఆఋషి, ఆఋతువు. ఋకారముతోఁ గూడిన కొన్ని హల్లులకును ద్విత్వము ప్రయోగములందు కానరాదు: ఆ+బృందము+అబ్బృందము; ఆ+ ధృతి = అద్ధృతి; ఆ+ఘృతము = అఘ్ఘృతము-మొదలగు సంధులు కానరావు - కృతహ్రస్వమయిన త్రికముమీఁదిచోటు శబ్దమునందలి యోత్వమునకు హ్రస్వమగును; లేదా, ఓకారమున కత్తు ఆదేశమగును; ఆచోటు, అచ్చోటు, అచ్చొటు; ఈచోటు, ఇచ్చోటు, ఇచ్చొటు, ఇచ్చటు; ఏచోటు,

ఎచ్చోటు, ఎచ్చొటు, ఎచ్చటు. కృతహ్రస్వంబగు త్రికమనుటచే 'అచటు, ఈచటు, ఏచటు' అనురూపములు లేవని తెలియునవి. 'మూఁడు' శబ్దముపై సమానాధికరణమున నుత్తరపదము పరమగునపుడు అందలి డుజ్ వర్ణమునకు లోపమయి 'మూ' అని నిలుచును. లుప్తశేషమగు 'మూ' మీఁది హల్లునకు ద్విత్వము కలుగును; 'చోటు' శబ్దము పరమగుచో నందలి ఓత్వమునకు అత్వ ద్విత్వములు గలుగును: మూఁడు + చోటులు = మూ + చ్చోటులు = ముచ్చోటులు, ముచ్చొటులు, ముచ్చటులు; మూఁడు+కారు = ముక్కారు; మూఁడు+జగములు = ముజ్జగములు; మూఁడు + లోకములు = ముల్లోకములు; మూఁడు+పాతిక=(లు) ముప్పాతిక (లు), మూఁడు+త్రోవలు=ముత్త్రోవ (లు); మూఁడు+విధము = మువ్విధము (లు): ఇట్లే ముప్పది, మున్నాళు, ముక్కోటి, ముమ్మాళు, మొదలయినవి. ఈకార్యము కొన్నియెడలఁగాదు; 'ముబ్భువనములు' మొదలగు రూపములు కలుగవు; ఇట్లే ఊష్మరేఫములు పరమందున్నను నీ కార్యము కలుగదు. ముర్రూపములు, మొదలగు రూపములు కలుగవు. 'నాఁడు' శబ్ద ముత్తరపదమగునపుడు 'మూ' కు హ్రస్వము కలుగదు. ద్విత్వము వైకల్పికముగాఁ గలుగును: మూనాళ్లు, మూన్నాళ్లు. 'నెల' శబ్దము పరమగుచో డుజ్జునకు ణకార మాదేశమగును; 'మూ' కు హ్రస్వము కలుగదు: మూణ్ణెలలు; ద్విత్వమున నొకహల్లు లోపింపదు: 'మూనెలలు' అనికాదు. వేయి శబ్దము పరమగుచో డుజ్జునకు లోపము కలుగదు. మూఁడువేలు, (ముత్వేయి, ముత్వేలు, అనికాదు). 'మూఁడు శబ్దముపై నచ్చు పరమగుచోఁ గూడఁ గొన్నియెడల డుజ్వర్ణము లోపించి, యడాగమము గలిగిన తరువాత దీర్ఘమునకు హ్రస్వముగలిగి యకారమునకు ద్విత్వము కలుగును: ఉదా. ముయ్యేడు (మాఱులు); ముయ్యాఱు, ముయ్యేఱు మొదలయినవి.

సంఖ్యావాచకములగు రెండు, ఏడు, పదములపై నెల, నాఁడు అనునవి చేరునప్పుడు వానితుది డువర్ణమునకు ణకార మాదేశమగును : ద్విత్వ ణకారమునకు ద్విత్వ ణకారముగాని, క్రింది ణకారమునకు మాత్రము నకారముగాని కలుగవచ్చును. రెణ్ణాళ్లు, రెన్నాళ్లు, రెణ్నాళ్లు, రెణ్ణెలలు, రెణ్నెలలు, రెన్నెలలు; రెణ్ణాళ్లు, ఏణ్ణాళ్లు (ఏణ్ణెలలు, ఏణ్నెలలు), ఈ రూపములలో ద్విత్వ ణకారమునకు ద్విత్వ నకారము గలుగదు. 'ఏను' (= ఐఁదు) పై 'నాఁడు' చేరినచో దానితుది 'ను' వర్ణము లోపించును; ఏనాళ్లు-'ఏను' పదముపై నెల చేరదు; అనఁగా ఏనునెలలు, ఏనెలలు, అను రూపములు గలుగవు; కాని, 'పదునేను నెలలు' అనవచ్చును. 'ఏను' పై 'పది' చేరుచో 'ను' వర్ణమునకు బిందువు కలుగును: ఏంబది, ఏఁబది; (ఏంభది, ఏంభయి) ఏంభై, శాసనములందు కానవచ్చుచున్నవి; వ్యవహారమున యాభై, యేభై); 'పది' అనుపదము పర

ముగుచో 'నాలుగు' నకు 'నలు' ఆదేశమగును; 'ప' కు 'వ' ఆదేశమగును: నలువది; 'ఆఱు' నకు 'అఱు' ఆదేశము; 'పది' లోని 'పకు' 'వ' ఆదేశము: 'అఱువది'; 'ఏడు' నకు 'డె' ఆదేశము: డెబ్బది. 'ఎనిమిది' కి 'ఎను' ఆదేశము, 'ప' కు 'బ' ఆదేశము: 'తొమ్మిది' కి 'తొం' ఆదేశము. 'ప' 'బ' ఆదేశము: తొంబది. వ్యవహారమున 'నలు', 'అఱు' 'ఎను' అనువానికి 'నల, అఱ, ఎన' అని యగును; 'పది' ఇరవై, ముప్పై, నలభై, యాభై, అరవై, డెబ్భై, ఎనభై, తొంభై, అను సమాసములలో వై, పై, భై, లుగా మాఱినది. 'పది' పూర్వపదమగునపుడు 'పద, పదు, పన్' అను రూపములను దాల్చును. ఎనిమిది, తొమ్మిది. అనువానిలో నుత్తర పదమగు 'పది' 'మిది'గా మాఱి నది. 'ఇరు'వై నజంత సంఖ్యావాచకాచ్ఛికపదము చేరునపుడు దాని యికార మునకు దీర్ఘము కలుగును: ఈరాఱు, ఈఏడు.

(41) ప్రకృతియందుగాని, వికృతియందుగాని ప్రథమావిభక్తి ప్రత్యయము కానట్టి మువర్ణమంతమందు గలిగి పూర్వపదముగా నిలిచిన 'నాము' మొదలగు కొన్నిపదముల తుది మువర్ణమునకు బిందుపూర్వక పవర్ణమును, 'కనుము' మొదలగు కొన్నిటి తుది మువర్ణమునకు 'ప' వర్ణమును సమాసమందాదేశము లగును. విభక్తి ప్రత్యయముకాని 'మ్ము' అంతమందుగల కొన్నిపదములు సమాసమునం బూర్వమందు నిలిచినచో వాని తుది 'మ్ము' నకు 'ంప' ఆదేశమగును.

(i) నామ్వాదులు: నాము, పాము, ప్రే (పే)ము, వేము; నాంప చేను, పాంపజగము, ప్రే (పే)ంప సజ్జ, వేంపగింజ.

ఆము, ఈము, గాము, గీము, గోము, చీము, జోము, తూము, దీము, నోము, బాము, బోము - అనుపదముల తుది మువర్ణమునకు పవర్ణ మాదేశము కాదు. వీనిలో ఆము = అహము; ఈము = హిమము; గాము = గ్రహము; గీము = గృహము; గోము = * గప్తమ్; చీము = * ఛిత్తమ్; జాము = యామము; తూము = ? ; దీము = దీమము; వై.; నోము = నుతిము; బాము = భవము; బోము = భూతము. ఇట్లు వీని తుది మువర్ణము మూలమున ప్రథమావిభక్తికి సంబంధించినది గావున దానికి సమాసమున 'పజ్' వర్ణ మాదేశము కాలేదు.

(ii) 'మ్ము' అంతమందుగల పదములు: అమ్ము, ఎమ్ము, దమ్ము; అంప కోల, ఎంపపోగు, దంపసాగు. ఇమ్ము, ఒమ్ము, కుమ్ము, కొమ్ము, తుమ్ము, దిమ్ము, నెమ్ము, పమ్ము, తొమ్ము, వమ్ము - వీని తుది 'మ్ము' నకు 'ంప' ఆదేశము కాదు. ఇమ్ము = హితము; ఒమ్ము = అవహితము; కొమ్ము = ? ;

తుమ్ము = క్షుతము ; దిమ్ము = * ధృతమ్ ; నెమ్ము = నిర్హ్రీమము ; పుమ్ము = ? ; ఱొమ్ము = ఉరము ; వమ్ము = వ్యర్థము = వై. వయ్యము.

'కుమ్ము' లోని 'మ్ము' నకు 'ంప' అని యొకప్పు డాదేశము కలుగుచుండె నేమో. చూ. కుంపటి = కుమ్మునకు సంబంధించినది ; అట్లే 'ఱొమ్ము' నందుఁ గూడ. చూ. ఱొంప = ఱొమ్మునకు సంబంధించినది.

(iii) కనుమవ్వాదులు : అనుము, ఇనుము, ఉడుము, ఎనుము, కనుము, గినుము, జనుము, మినుము, మొరము ; అనుపచేను, ఇనుపకడ్డి, ఉడుపతోలు, ఎనుపపాలు, కనుపగడ్డి, గినుపపనులు, జనుపనార, మినుపవడ, మొరపనేల (మొరపవాన వెల్లుగురిసె, భార. ద్రో. III).

చిడుము, చిలుము, తుడుము, పిఱుము, వెనము, పొడుము, పొరము, మునుము, మెఱము, మెఱుము, సగము - వీని ము వర్ణమునకు ప వర్ణమా దేశముకాదు.

* 'గొనమ' అను 'మ' కారాంతపదమునకు 'గొనప' అను రూపాంతరము గలదు. ఇందు 'మ' కారమునకు 'ప' కారము వైరీతిగనే కలిగి యా రూపమే వ్యస్తముగఁ బ్రథమావిభక్తియందు నిలిచియుండవచ్చును. పదముల యాపవిభక్తికరూపములు కొన్ని ప్రథమావిభక్తియందు నిలుచుట కుదాహరణము లున్నవి : చూ. పాలు, పాఁడి.

(42) "ఆకారంబున కామ్రేడితంబునకుం దదర్థకంబునకు అయి, ఆయి అనుశబ్దములు విభాషనగును." 'ఆ+ఆ+కాలము' అనుచో ఆయా కాలము, అయ్యాకాలము, ఆయక్కాలము, అయ్యక్కాలము, ఆయయి కాలము, అయ్యయికాలము, ఆయాయికాలము, అయ్యాయికాలము ; 'అయి' కి 'ఐ' కలిగి 'ఆ యైకాలము, అయ్యై కాలము', అనికూడ నగును.

(43) సంబంధార్థమునఁ దచ్ఛబ్దములగు వాఁడు, అది (అమహ ద్వాచకము) అనుపదము లన్నిశబ్దములమీఁదను నుత్తర పదముగాఁ జేరి సమాస మగును : "నావాఁడు, నాయది ; ఇంటివాఁడు, ఇంటియది ; రామునివాఁడు, రామునియది." ఇట్టి సమాసములందు 'అది' యనుదాని తొలి అకారమునకు లోపమును గలుగును : నాది, ఇంటిది, రామునిది.

(44) ధాతుజ విశేషణములతో సమర్థములైన యన్ని పదములును జేరి సమాసము లగును : వచ్చినవాఁడు, వచ్చినయది, వచ్చినవీఁడు, వచ్చినయిది, చదివిన యొవఁడు, పడినయేది ; రానియప్పుడు ; చంపినపులి, పగిలినపలుక ; వచ్చిన రావణుఁడు ; వచ్చుమాసము, పోవుచున్న బండి, మొదలంఖునవి,

ఇట్లు సమాసములందు పూర్వపదములుగ నిలిచిన ధాతుజ విశేషణములపై అట్టి అను పదము వైకల్పికముగాఁ జేరుచుండును: వచ్చుచున్నట్టివాఁడు, వచ్చినట్టివాఁడు, వచ్చునట్టివాఁడు.

(45) నా, నీ, తన అను పదముల కుత్తరపదము పరమగునపుడు దుగాగమము వైకల్పికముగా నగును: నాదుమాట, నీదునేరము, తనదు రూపము. ఇట్టి రూపములు కేవలము గ్రంథస్థములు, వ్యవహారమున నిట్టి దుగాగమయుక్తరూపములు వినఁబడవు. 'యుష్మదస్మదాత్మభ్యో ద్వితివర్ణకః' అను నాంధ్రశబ్దచింతామణి సూత్రము ననుసరించి యందలి బహువచనప్రయోగము నాధారముగాఁ జేసికొని, కొంద ఱాధునికులు 'మనదు, మాదు, మీదు, తమదు' అనురూపములను బ్రయోగించుచున్నారు. కాని యిట్టి రూపములను వైయాకరణ ఛాందస కవియగు నప్పకవి (తమదు నడకలు, తమదు పంచమములు) తప్పఁ బూర్వకవులలోఁ సాధారణముగ నెవ్వరును బ్రయోగించియుండలేదు. వ్యవహారమున నేకవచనము మీఁదను బహువచనము మీఁదను దుగాగమము గలిగినరూపములు రెండును నస్వాభావికములు.

(46) గుణవచనములగు నల్ల మొదలగు వానిపైఁ గర్మధారయమున నిగాగమము బహుళముగా నగునని లాక్షణికు లందురుగాని వానిపైఁజేరిన భావార్థకమగు 'న' వర్ణముపై మతుబర్థక 'ఇ' వర్ణము చేరినదని చెప్పుట యుక్తమగును: 'నల్ల' విశేషణము; 'నల్లన' భావార్థక తద్ధితరూపము; నల్లన + ఇ = నల్లని = నల్లదనముగల. ఇట్టి సమాసములందు చేరునది 'ఇ' వర్ణమేకాని 'ని' వర్ణము కాదనుటకు 'తెలిదమ్మి, వెలిదామర, చిన్నికృష్ణుఁడు, పెద్దిభట్టు, మొదలగు సమాసములే నిదర్శనము. తెల + ఇ = తెలి; వెల + ఇ = వెలి; చిన్న + ఇ = చిన్ని; పెద్ద + ఇ = పెద్ది. భావార్థమున న వర్ణముచేరిన గుణవాచకపదములు సాధారణముగ నదంతములై యుండును. నల్ల, తెల్ల, వెల్ల, పచ్చ, ఎఱ్ఱ, చామ, తియ్య (తీయ), కమ్మ, పుల్ల, విన్న, తిన్న, నన్న, అల్ల, పల్ల, చల్ల, వెచ్చ, కోల, చక్క, చిక్క ఇవి నల్లాదులు. భావార్థక న వర్ణముచేరని కొన్ని గుణవాచక పదములమీఁద 'ఇ' వర్ణముమాత్రము చేరును: చిన్ని, తెలి, వెలి, పులి, సంజ్ఞావాచక పదములందుమాత్రము 'పెద్ద' పై 'ఇ' వర్ణముచేరును: పెద్దిభట్టు, పెద్దిరాజు మొదలయినవి. తెల, వెల, పల, చల, పుల, అను ద్విత్వరహిత రూపములపై ని వర్ణము చేరునుగాని 'తెల్ల, వెల్ల' మొదలగువానిపై చేరదు. 'చిక్క' అనుదానికి 'చిన్న' అను నర్థముగలప్పుడు దానిపై 'ఇ' చేరును: చిక్కిరెడ్డి. నల్లాదులలోఁ గొన్నిటిపై భావార్థమునఁజేరిన న వర్ణము మీఁదనే

'ఇ' వర్ణము చేరును; అనఁగా నల్లి, తెల్లి, ఎఱ్ఱి, పచ్చి మొదలగు రూపములు గలుగవు. 'చిన్న' అనుపదమును నవీనముగ నల్లాదులలోఁ జేరుచున్నది: చిన్నని, 'తెల్ల, వెల్ల, పుల్ల, చిన్న' ల తుది ద్విత్వమునం దొకహల్లు లోపించి వానిపై ని వర్ణముచేరును: తెలిదీవి, వెలిగారు, పులిసీరు, చినికృష్ణుఁడు. ఇట్టి విశేషము లింకను గలవు. వీనియందెల్ల సమాసమునఁ దొలిపదముపైఁ జేరునది 'ని' వర్ణము కాదనియు, 'ఇ' వర్ణమేయనియు గ్రహింపవలెను.

(47) ఆ, ఈ, ఏ, వెండల, తల అనువానిపై 'కడ' అను పదము చేరునపుడు దాని తొలిహల్లునకు లోపము కలుగును: ఆడ, ఈడ, ఏడ, వెండలాడ, తలాడ. ఇట్లు పరపదాదిహల్లు సమాసములందు లోపించుట మఱి కొన్నిచోట్లను కాన్పించుచున్నది.

(48) 'ద్వంద్వంబున ఋకారంబునకు ర వర్ణంబు విభాషనగు' నని చిన్నయసూరి 'ద్వంద్వేగ్రా ర్వాణికే దీర్ఘాత్పరతో౽పి వికల్పతః' అను కారికను బట్టి నిర్వచించెను. ఈ కార్య మన్నిఋకారాంత పదములమీఁదను గలుగునా యను సందేహము కలుగకపోదు. 'ఆనఙ్ ఋతోద్వంద్వే' అను పాణిని సూత్రముప్రకారము 'మాతృ + పితృ' అను పదములు 'మాతాపితరౌ' అను ద్వంద్వసమాసముగ నేర్పడును. ఇట్టి ఆనఙ్ ఆదేశము కలుగుటకు సమాసమందలి రెండు పదములును ఋదంతములుగ నుండవలెను: కావుననే 'పితృ పితామహులు' అని యగునుగాని 'పితా పితామహులు' అని కాదు. ఇట్టిచోట 'పిత్ర పితామహులు' అను రూపము కలుగదు. 'మాతర పితరావుదీచామ్' అను సూత్రమునఁ బాణిని ప్రత్యేకముగ నీ మాతృ, పితృ పదముల సమాసమునకుమాత్రము 'మాతర పిత(రు)లు' అను రూపవిశేషము నుదీచ్యులమతము ననుసరించి తెలిపియున్నాఁడు. ఈ 'మాతరపిత(రు)లు' అను దానిని మాత్రము కొందఱు తెనుఁగుకవులు మనస్సునం దుంచుకొని 'మాత్ర పితలు' అని ప్రయోగించియుందురు. పై యథర్వణకారిక ననుసరించి మాత్ర పుత్రులు, పిత్రపుత్రులు, హోత్రపోతలు మొదలగు సమాసములను గల్పింపరాదు. "క్షత్త్రియవంశ్యులై ధరణిఁగావఁగఁ బుట్టినవారు బ్రాహ్మణ, క్షత్త్రియ వైశ్యశూద్రులనఁగాఁ గల నాలుగుజాతులన్ స్వచారిత్రము తప్పకుండఁగఁ బరీక్షితు కాచినయట్లు రామ మాం, ధాతృరఘుక్షితీశులు మొదంబునఁగాదిరె యే యుగంబులన్' (భార. ఆది. II.) అను పద్యమునందు 'మాంధాతృ' పదమునకు 'మాంధాత్ర' అని పాఠాంతరమును గొందఱు కల్పించుట పొరపాటు. 'త్ర', 'త్రు', 'తృ' లకుఁ బోలఁగునఁ బ్రాసము

చెల్లి, సంయుతాసంయుత ప్రాసమగును. ఈ 'మాంధాత్ర' అను భారత పద్యపాఠమును సమర్థించుటకే పై కారిక పుట్టియుండును.

(49) ఆచ్ఛికసమాసములందు సంబంధార్థ షష్ఠీబహువచనమున వచ్చు 'ల' వర్ణమునకు లోపము రాదు : గుణములప్రోక, మాటలప్రోగు, వంటలక్క, తమలపాకులమోద, సకినలమంచము మొదలగువానియందును లవర్ణమునకు లోపము కలుగదు.

ప్రథమావిభక్తిక మువర్ణము తప్పఁ దక్కిన విభక్తులు సమాసమందు లోపించుననియు, డుజ్, వు, ప్రత్యయాంతములు మీఁదిపదముతో సమసింపవనియుఁ గొందఱందురు. 'సుబ్బారాయఁడు షష్ఠి' అని వ్యవహారమున నుండుట యింతకుముందు సూచింపఁబడినది. 'నట్టువ్రేజ్జ' అను సమాసము 'నట్టువ్రేజ్జనై మెలఁగుదు నగళులందు' అను భారతప్రయోగమునందు (విరా. I.) కాన వచ్చుచున్నది. ఇందు 'నట్టువ' అనునదే సరియగురూపముగాని 'నట్టువు' కాదని యెవరైనఁ జెప్పి శబ్దరత్నాకరమును జూపవచ్చును. కాని, శబ్దరత్నాకరమున నీ పదము 'వ' వర్ణాంతమే కాని వు వర్ణాంతము కాదనుటకుఁ దగిన ప్రమాణములేదు. సం. నృత్య = ప్రా. ణట్ట = తె. నట్టు(వు), అని యగును. 'నట్టు' అను పదముకూడ నీ యర్థమందే కలదు. 'ధర్మ' శబ్దము 'ధమ్మవు' అయినట్లే 'నృత్య' శబ్దము వికృతియందు 'నట్టువు' అగునుగాని 'నట్టువ' అని కాదు. 'ప్రభువునాజ్ఞ' మొదలగు సమాసములందలి వు వర్ణ మాగమాత్మకమైనదనుట వైయాకరణకల్పిత సంస్కారముగాని, యీ వువర్ణ మెన్నడును లోపింపనులేదు, మఱల రానులేదు. వు వర్ణము లోపించి మఱల నాగమముగా వచ్చినదనువారు 'ధర్మముతెలుఁగు' అను సమాసమునందును లోప పునర్దర్శన కార్యములు గలిగినదని యేల చెప్పరో తెలియదు.

సాధారణముగ తెనుఁగు సమాసములను సంస్కృత సమాసవిధానము ననుసరించి లాక్షణికులు వర్గీకరించుచుందురు. అట్టి వర్గీకరణము కొంతవఱకు మాత్రము పొసఁగును. సంస్కృత సమాసవిధానమునకు లొఁగని యనేక తెనుఁగు సమాసములను వేఱువర్గములుగ నేర్పఱుపవలసి యుండును. ఈ భావమునే 'ద్విగుకర్మధారయే తత్పురుషద్వంద్వౌ బహువ్రీహిః, అన్యేచ కేచి దుపమానోత్తర పదలోప రూపకాఖ్యాద్యాః పరిదృశ్యా ఇహ' అను నాంధ్ర శబ్దచింతామణి సూత్రము వివరించుచున్నది. కాని, ద్విగుకర్మధారయములు తత్పురుష భేదములై యుండఁగా వానిని ప్రత్యేకించిచెప్పుట యనావశ్యకమని తోఁచుచున్నది. కాని యహోబలుఁ డాచ్ఛికసమాసముల నేర్పఱించు వట్ల నిట్టి భేదపరిగణనమావశ్యకమని సమర్థించియున్నాఁడు. అవ్యయీభావ సమాసము తెనుఁగున లేదనుభావములోఁ గావలయు నది చెప్పఁబడలేదు.

ఉపమాన సమాసములు, ఉత్తరపదలోప సమాసములు, రూపక సమాసములు అను మూఁడు కేవలాచ్ఛికసమాసములుగాఁ బైయార్యయందు తెలుపఁబడినవి. ఇంకను గేవలాచ్ఛిక సమాసము లిట్టి వుండుననియు నా యార్య తెలుపుచున్నది.. నన్నయ వివరించిన పై సమాసముల కహోబలుఁడు చేసిన వ్యాఖ్యాన మాచ్ఛికసమాసములకు సంబంధించినంతమట్టు కీ క్రింద వివరింపఁ బడుచున్నది.

ముచ్చిచ్చు, ముప్వంక, ముప్వన్నె, ముప్పొద్దు, ముత్రోవ, ముక్కాక, ఇరుగడ, ఇరుమేను ఇత్యాదులు ద్విగుసమాసములు. మిశ్రసమాసము కాని ద్విగుసమాసము ప్రాయికముగా నేకవచనాంతమగును; మిశ్రసమాసమైనచో బహువచనాంతమగును; ఈ యేకవచన బహువచనాంతత్వ మితర సమాసములయందును నొకప్పుడు గలుగును. అమిశ్ర ద్విగుసమాసమునకు 'ముచ్చిచ్చు' మొదలగున వుదాహరణములు. (పాదంబు లిరుచేతఁబట్టి గుంజుండు - కాశీఖండము; ఇరుదెఱఁగున్న దీప్సితమె - ఆముక్తమాల్యద; ఇరుపెవి యెఱుఁగక యుండన్ - ఉత్తర హరివంశము; ఇట్టి ప్రయోగము లనేకములు గలవు.) (ప్రాయోగ్రహణముచే 'ముక్కాకలు', 'ఇరుగడలు' మొదలగు బహువచనాంతద్విగుసమాసములును గలవని తెలియవలెను.) 'నల్గడలఁ జెదరఁగా' నని నన్నయప్రయోగము. మిశ్రసమాసముల కుదాహరణములు: ముజ్జగములు, ముల్లోకములు మొదలయినవి. (ప్రాయోగ్రహణము మిశ్రసమాసములకును వర్తించునట్లు తోఁచుచున్నది; ముజ్జగంబేలురాజు, ముల్లోకమున కధిపతి మొదలగునవి.) ఇతర సమాసములందు బహువచనమున నేకవచనము గలుగుట కుదాహరణము: 'తనకూడు సీరకై కాంచనమడిగి' అని తిక్కయజ్వప్రయోగము.

చిగురుటాకు, కఱకుటమ్ము, పండువెన్నెల, నల్లగలువ, తెల్లదమ్మి, తెల్లనితమ్మి, నల్లనివాఁడు, నల్లనియది - ఇట్టివి కర్మధారయాభాసములు. కర్తృత్వము కారకము నాశ్రయించినచోఁ గర్మధారయాభాస మగునని యథర్వణుఁడు. 'తెల్లదమ్మి' మొదలగువానియందు బిందువున్నదని (తెల్లఁదమ్మి, తెల్లందమ్మి) చెప్పు నాధునిక లాక్షణికోక్త మప్రామాణికము. (ఈ విషయ మింతకుఁబూర్వము చర్చింపఁబడినది.) 'అస్త్యస్త్రీత్యుదీరిత' అను ప్రయోగానుసారముగ 'కలఁడు కలం డనెడువాఁడు' అను సమాస రూపకల్పనము చేయఁబడినది. 'పలరాచవారు' అను సమాసమున 'పరాశరమునీంద్రుఁడు' అను సమాసమున 'పరాశరుఁడు అను మునీంద్రుఁడు' అను విగ్రహమునందలి ఇత్యర్థకపదము లోపించినట్లే 'పలరాచ అను వారు' అని విగ్రహము చెప్పవలెను.

పడగఁదాల్పు, తేనెఁదిండి ఇట్టివి ద్వితీయాతత్పురుషసమాసములు. 'పట్టుఁ బుట్టముఁదాల్పు' అనునది యలుగ్ద్వితీయాతత్పుషసమాసము. ఉలి తునక, నెలతక్కువబిడ్డ, ఇత్యాదులు తృతీయాతత్పురుషసమాసములు. 'ఉలి తునుక' షష్ఠీతత్పురుషసమాసము కూడఁ గావచ్చును. 'దేవరమేలు' మొదలగునవి చతుర్థీతత్పురుషసమాసములు. 'దొంగయలుకు' ఇత్యాదులు పంచమీతత్పురుషసమాసములు. దొరమానిసి, తేఁటిపిల్ల, మల్లెపూవు, జాబిల్లి వెన్నెల, గట్టుపట్టి, రాచకొలము, నేతిముంత, కూటికుండ, ఇత్యాదులు షష్ఠీ తత్పురుషసమాసములు. 'మాటనేర్పరి' మొదలగునవి సప్తమీతత్పురుష సమాసములు.

డాలుడమాములు, కుంచెకాళంజులు, కాలుసేయి, ఊరువల్లెలు, తల్లిదండ్రులు, కీడుమేళ్లు, వెన్నెలచీ(సీ:)కట్లు, పగలురేలు, కన్నపెంచినవారు, విన్నకన్నవారు, ఇట్టివి ద్వంద్వసమాసములు. కన్నపెంచినవారు, విన్నకన్నవారు మొదలగువానిలోని తుది 'వారు' అను తచ్ఛబ్దము సమాసము తొలిపదము తోడను అన్వయించును. వచ్చిరాములు, చేసిచేయములు, చొచ్చిచొరములు, అను ద్వంద్వసమాసములును సాధువులే. క్త్వార్థకశబ్దముతోడను గొన్ని యెడల ద్వంద్వసమాసములు గలుగవచ్చునని యథర్వణుఁడనెను. (ఇట్లే వచ్చుచుపోవు చుందువారు, వచ్చుపోవువాఁ. వచ్చుచున్న పోవుచున్నవారు మొదలగునవియు ద్వంద్వసమాసములే యనవచ్చును.) 'వచ్చిరానిమాటలు' ఇట్టి సమాసము లప్రామాణికములు. "వచ్చియును రానిమాటలు" అనుట సాధువగును. (కాని యిట్టి ప్రయోగములు గ్రంథములం దనేకములున్నవి. వినీ వినమింబురిలోని సైనికుల్ (జైమి.); వినీ విననిభంగి (నైష. VI. 33); నరపతి నమ్మీనమ్మక (భార. శాంతి. II. 351 1901. ముద్రణము.) ద్వంద్వసమాసములు సాధారణముగ బహువచనాంతములుగ నుండును. కాని, యొకప్పుడవి యేకవచనాంతములుగఁగూడ నుండవచ్చును. అప్పుడవి సమాహారద్వంద్వములగును: కాలుసేయాడు తఱియంద కదలవలయు (కాశీఖండము); కాలునేతి బల్ త్రొక్కుల (ఆముక్తమాల్యద); అరయంగాఁ బిన్నపెద్దయై యతఁడుండున్ (కాశీఖండము); కూడు సీరకునింటఁగొదలేక యుండునే (హరవిలాసము); సంసారంబు వదల విడిచి కూడుసీరకు నవసియుండునట్టివాడు (భారతము: శాంతిపర్వము); ఇట్టి ప్రయోగము లనేకములు గలవు.) - వ్యవహారమున 'కూడూగుడ్డా, కూరాగాయా, కాలూచేయీ, పిన్నాపెద్దా, రాకాపోకా; ముందూవెనుకా, తేపూమాపూ, గొడ్డుగోదా-అని యీ రీతిగా సముచ్చయ దీర్ఘము రెండుపదముల మీఁదను చేరుచుండును. గ్రంథములం దుత్తరపదము మీఁదఁగాకున్నను బూర్వపదము మీఁదనయినను సముచ్చయ దీర్ఘము గలిగిన

ద్వంద్వసమాసముల కనేక ప్రయోగములు కాన్పించుచున్నవి. 'పాన్పా మీఁగడయున్ ఫలంబానగెదన్ (కవిచిం.); రోళ్లా రోఁకండ్లఁబాడ (వరాహ. VII. 22); రాకాపోకకావించె (చంపూ.) అన్నాదమ్ములఁగని (హరి ఉ. IV. 18); తల్లీతామరయునుబోలి (హరి. V. 200); చల్లాయంబలి ద్రావితిన్ (శ్రీనాథ వీథి.) మొదలయినవి.

అలరువిలుతుఁడు, వేయిగంటి, వేఁడివెలుఁగు, చలివెలుఁగు, ముక్కంటి, నలువ, ఇత్యాదులు, బహువ్రీహిసమాసములు. 'కఱకంఠుఁడు' అనునది మిశ్రబహువ్రీహిసమాసము. 'కఱకంఠ' మొదలగునవియు హితములే యని యథర్వణోక్తి. మొదలగునవి యనుటచేత దినవెచ్చము మొదలగునవి గ్రహింపఁబడు చున్నవి. త్రినేత్రుఁడు, పీతాంబరుఁడు అను సమాసార్థము ననుసరించి 'మూఁడుకన్నులవాఁడు, పీతాంబరమువాఁడు, పట్టుపుట్టముదొర మొదలగునవి ఆభాసబహువ్రీహు లగుచున్నవి. స్త్రీత్వమునం దివి మూఁడు కన్నులయది, పట్టుపుట్టమునది మొదలగునవియు నాభాసబహువ్రీహులే. ప్రథమాది ప్రయోగము వలన నాభాసబహువ్రీహి యగునని యథర్వ ణుఁడు; ఇచట ప్రథమాంతమనఁగా తచ్ఛబ్దార్థకపదములును నితరశబ్దములును గ్రహింపఁబడును. 'వేఁడివెలుఁగు' మొదలగు వానియందును షష్ఠ్యర్థ వివక్షచేతఁ బ్రథమాంత ప్రయోగము సాధువేయగును. కావున 'వేఁడి వెలుఁగు వాఁడు' అనియు ననవచ్చును. 'కన్నులుమూఁడుగలవాఁడు' అనునది యాభాస కర్మధారయసమాసము. 'మెఱుఁగుఁబోఁడి' మొదలయినవి ఉపమానగర్భ బహువ్రీహులు. (బహువ్రీహిని స్త్రీవాచ్యంబగుచో నుపమానంబు మీఁది మేనునకుఁబోఁడి యగునని చిన్నయసూర్యాదులనిరి. ఇట్లనుట వైయాకరణ సరణి. కాని, యిందు 'మేను' శబ్దప్రసక్తి యున్నట్లు కాన్పింప 'పోని = పోలిన' అను ధాతుజ విశేషణమువై 'స్త్రీ'వాచక తచ్ఛబ్దార్థక పదమగు 'అది' లోని, 'ది'వర్ణముచేరి 'పోనిది' అను రూపమేర్పడి, 'ని'మీఁది యిత్వము లోపించి 'ద'కారమునకు 'డ'కారము కలిగినది. మెఱుఁగుంబోని యది = మెఱుఁగుం బోనిది = మెఱుఁగుఁబోఁడి, ఇత్యాది రూపములు సిద్ధించుచున్నవి.) 'చౌదంతి' ఇది మిశ్రసమాసము; ప్రాకృతమునుండి వచ్చిన సిద్ధసమాసము. 'చతుః' అను నది ప్రాకృతమున 'చఉ = చౌ' అని యయినది; 'దంతి' అను దానియందు మార్పు కలుగలేదు. 'కర్మధారయసమాసముకంటె మతుప్ప్రత్యయము కలుగదనువిధి నిత్యముకాదు, కావున 'చౌదంతి' మొదలగు రూపములు సాధువులే.

కేలుదమ్మి, మోముదామర, కైదిగురు, మోవిపండు, అడుగుఁజివురు, మైదీఁగ, చన్నుఁగుబ్బము, కన్నుగలువ, కానుమిన్ను - ఇట్టివి ఉపమానసమాస

ములు. (ఇం దుపమానవాచకపద ముత్తరపదముగా నున్నది. ఇట్టివాని నుపమానోత్తరపద కర్మధారయసమాసములనియు, ఉపమితసమాసములనియుఁ గూడ నందురు.) సామాన్యధర్మ ప్రయోగము లేని యెడల నుపమితము వ్యాఘ్రాది శబ్దములతో సమసించు ననుశాస్త్రము ప్రకారము పురుషవ్యాఘ్రుఁడు, రాజచంద్రుఁడు మొదలగు సమాసములు సిద్ధించుచున్నవి. తత్సాదృశ్యముచే 'మానిసిపులి, రాచచందురుఁడు' మొదలగు సమాసములను గల్పింపవచ్చును" అని యహోబలుఁ డనెనుగాని యుద్దిష్టార్థమునకు బాధకము కలుగునప్పు డట్టి సమాసములను చేయఁగూడదు. మనుష్యుల మీఁదికి పులివంటివాఁడు, మనుష్యుల చంపువాఁడు, అను నర్థమును 'మానిసిపులి' యనుసమాసమువలన ద్యోతకమగుచున్నది గావున శ్రేష్ఠార్థమం దా సమాసము నుపయోగింపఁ గూడదు. రాచచందురుఁడు మొదలగు సమాసములు తెనుఁగు నుడికారమునకు దూరములు. ఇట్లే కరకిసలయము, అధరపల్లవము మొదలగు సమాసముల సాదృశ్యము ననుసరించి కైచిగురు, మోవిచివురు, మొదలయినవియు తెనుఁగు నుడికారమునకు భిన్నములు. పూర్వపదము నర్థమం దుత్తరపదము నర్థధర్మము నారోపించి చెప్పినయెడల రూపకసమాసమందురు. కేలుదమ్మి మొదలయిన విట్టివే.

పండుమోవి, తమ్మికేలు, తీఁగకౌను, తామరడుగు మొదలయినవి ఉపమానపూర్వపదకర్మధారయ సమాసములు. సంస్కృతమున వ్యాఘ్రశూరుఁడు, చంద్రసుందరము, సింహవిక్రముఁడు మొదలగున విట్టివే.

జవ్వాజిసెట్టి, పచ్చళ్లబాపిత, గాజులసెట్టి ఇట్టివి ఉత్తరపదలోపిసమాసములు. (వీనిని మధ్యమపదలోపి సమాసములనుటయుఁ గలదు). ఇట్టి సమాసముల విగ్రహమునఁ బూర్వపదమును ద్వితీయావిభక్తియందు చెప్పి దానిపై లోపించిన పదమును జేర్చి విగ్రహమును బూర్తిచేయవలెను (జవ్వాజిని అమ్మునెట్టి, పచ్చళ్లను చేయు బాపిత, గాజులను అమ్ము సెట్టి మొ.). (తిక్కన భారతము = తిక్కన (రచించిన) భారతము.)

అఱగన్ను, క్రేగన్ను, సామేను, కొనచేయి, పెడతల మొదలగున వేకదేశిసమాసములు. (ఇవి పూర్వకాయము, అర్ధరాత్రము మొదలగు సంస్కృత సమాసములవంటివి.)

తావిమొల్ల, పువ్వునీళ్లు, ఇట్టివి మతుప్సమాసములు (వీనిని గూడ నుత్తరపదలోపిసమాసములని చెప్పుటయే యుక్తము. తావి(గల)మొల్ల, పువ్వు(లుగల) నీళ్లు అని వాని విగ్రహము). 'పువ్వుయొక్క నీరు' అని విగ్రహము చెప్పుచో షష్ఠీతత్పురుషసమాసమగును.

'పూర్వాపరాధరోత్తర మేకదేశి నైకాధికరణే' 'అర్ధమ్ నపుంసకమ్' అనునట్టి పాణినీయ సూత్రముల స్వారస్యము ననుసరించి 'క్రేగన్ను, సామేను' మొదలగు సమాసములు యుక్తములయినను దెనుఁగున 'కనుక్రేవ, మేను సగము, వైసగము' మొదలగు నిట్టి యాచ్ఛికసమాసములును దెనుఁగునఁ గలవు. 'రాజహంస' మొదలగు సాంస్కృతిక సమాసముల ననుసరించి 'రాయంచ, రాచిలుక' మొదలగు నాచ్ఛికసమాసములును గలవు.

సమాసములోని రెండుపదములును విశేషణము లయినయెడల దానికి విశేషణోభయపద కర్మధారయమని పేరు. 'పండితుఁడును గవియునైనవాఁడు' అను నర్థమున 'పండితకవి' అను సమాసమేర్పడినట్లే ఎత్తును పల్లమునైనది 'ఎత్తుపల్లము' అను నాచ్ఛికసమాస మేర్పడును.

సంస్కృతమున 'ఇతి' అనునదియు, తెనుఁగున 'అను' అనునదియు పూర్వోత్తర పదములకునడుమ లోపించిన సమాసము సంభావనాపూర్వపద సమాసము: వింధ్యపర్వతము (వింధ్య ఇతి పర్వతః); మఱ్ఱిచెట్టు (మఱ్ఱి అను చెట్టు) మొదలయినవి.

తపోధనము = తపస్సేధనము - ఇట్టివి అవధారణ పూర్వపదసమాసములు. చెప్పుడుమాట, ఉంపుడులంజ మొదలగున విట్టిసమాసముల కుదాహరణములు కావచ్చును.

కేశాకేశి, దండాదండి, మొదలగు నిట్టి వ్యతిహారలక్షణ బహువ్రీహి సమాసములు తెనుఁగునను గలవు: హోరాహోరి, ఎకాయెకి మొదలయినవి.

తెనుఁగున నవ్యయీభావసమాసములకీ క్రింది యుదాహరణముల నీయవచ్చును :—

(1) ఉవ్వెత్తు, కలకాలము, తలక్రిందు, డబ్బాటు, ఉరువడి, బరువడి, వెంబడి—వీనియం దుత్తరపదము అవ్యయ ప్రతిరూపక విశేష్యముగా నున్నది.

(2) ఎల్లుండి, రేపాడి, వీనియం దుత్తరపదము క్త్వార్థకరూపమై విశేష్యార్థమును గలిగించుచున్నది.

(3) ఉండుండి, ఉండియుడిగి, ఇటుఁబట్టి, కాఁబట్టి, కనుకని, పడంపడి - వీనియం దుత్తరపదము క్త్వార్థకరూపమై యవ్యయములఁ గల్పించుచున్నవి.

(4) ఇందనుక, ఎడపదడప, క్రచ్చఱ, తెకతేర, - వీనియం దుత్తర పదము తుమున్నర్థకమై యవ్యయములను గల్పించుచున్నది.

(5) ఇంటిల్లిపాది, ఒండొండ, త్రెబ్బెత్తి, మేమెయి - ఇట్టి సమాసములును గలవు.

షష్ఠీతత్పురుషసమాసమందు ప్రాచీనగ్రంథముల నగాగమము వైకల్పికముగాఁ జేరుట కలదు: ఉదా. ఎలజవ్వనంబున విలసనంబు. ఈ కార్యము సప్తమీతత్పురుషమందును గొన్నియెడలఁ గాన్పించుచున్నది: వారణావతంబున వారు; విశ(శా)ఖపట్టణమున కోమటి (శాసనము).

బిరుదపద ముత్తరపదముగా నిలిచినపుడు స్త్రీ పుం సంజ్ఞావాచకాదుదంతపదముల తుది యచ్చునకు దీర్ఘము బహుళముగా నగును: రామాశాస్త్రి, హనుమానాయుఁడు, గుండూరావు. 'కొన్నియెడల నిచ్చో న నా పా మా యాగమంబులగు' నని ప్రౌఢవ్యాకరణకారుఁడనెనుగాని, యట్టియెడల 'అన్న, అప్ప, అమ్మ, అయ్య' అను పదములందలి ద్విత్వ వికల్పమువలనఁ గలిగిన 'అన, అప, అమ, అయ' అను రూపములుగాని యవి యాగమాక్షరములు కావు: తిక్కన సోమయాజి, నన్నపార్యుఁడు, కృష్ణమనాయుఁడు, నన్నయభట్టు. 'పై యాగమంబులు కొన్నియెడల ద్విత్వ యుక్తంబులగు' నను వచనముచేతనే పై యూహ దృఢమగుచున్నది.

ధాతుజ విశేషణములమీఁద తథార్థకావ్యయము చేరి కర్మధారయ సమాసమగును: భూసురోత్తముల్ వేదముల్ సదువునట్లు; కడుం బెద్ద దవ్వు పోయినయట్లు మొదలయినవి.

తథార్థకములకును, నివార్థకములకును దెనుఁగున భేదము కాన్పింపదు. 'అట్టు' నకు 'అట్టి'యు, 'పోలెన్' కు 'పోని', 'పోఁటి' అనునవియు, 'వలెన్' కు వంటియు విశేషణరూపములు. ఇవార్థకపదముల ప్రయోగవైచిత్రి యీ క్రింద చూపఁబడుచున్నది. ఇవి పూర్వపదములతోఁ జేరి కర్మధారయసమాసములగుచున్నవి.

1. అట్లు.

ఉపమేయము ప్రథమాంతమగునపుడు 'అట్లు' పరమైనచో నుపమానములగు నామ తదస్మద్యుష్మదాత్మార్థములకు షష్ఠియగును: నారాయణునట్లు, వానియట్లు, నాయట్లు, నీయట్లు, తనయట్లు మొదలయినవి.

2. అట్టి.

అట్టి, యిట్టి, యెట్టి విశేషణములమీఁది తచ్ఛబ్ద వకారమునకు లోపము విభాషనగు: అట్టీఁడు, అట్టివాఁడు; ఇట్టీఁడు, ఇట్టివాఁడు; ఎట్టీఁడు, ఎట్టివాఁడు.

3. పోని.

భారతమున 'క్రొమ్మెఱుంగునుం బోని' అనునట్లు సముచ్చయమగు 'ఉన్' పైఁ 'బోని' చేరుచుండును. 'పోని' అనునది ధాతుజవిశేషణము; 'పోలిన' అనుదానికి రూపాంతరము. 'క్రొమ్మెఱుఁగుం బోని' అనునట్టి సముచ్చయ

రహితరూపములు తరువాతికాలమున వ్యాప్తినొందినవి. (చూ. వరాహ. VI. 16.) ఇట్లే 'నినుఁబోలు సాధ్వి' (రామాభ్యు. V. 78) వంటి రూపములు 'పోలు' అను క్రియాజన్యవిశేషణములతో రానురాను భాషయందు చేరినవి.

4. పోలె.

'పోలెన్' తోడి యివార్థకరూపములు భారతానంతరమునను నిలిచినవి—ఉదయించు వడువున్బోలె (కుమా. భా. I. 272); కలభాషిణికిఁ బోలె (క శా. II. 36); మోహిఁబోలె (పాండు. II. 219; భారతభాషప్రకారము 'మోహియుంబోలె' అని యుండవలెను); చూచుటకుంబోలె (పాండు. III. 98); ఏనుబోలె (కాశీ. I. 10); ఎఱుఁగనిదానిఁబోలె (శకు. పరి. III. పు. 54); ననుఁబోలె; నినుంబోలె (శశాం. III.); అట్లపోలె (వరాహ. II. 19).

పై యుదాహరణములనుబట్టి 'పోలె' పరంబగునపుడు దానికిఁ బూర్వమందున్న పదము ప్రథమా, ద్వితీయా, షష్ఠీ విభక్తులం దుండవచ్చుననియు, అస్మద్యుష్మచ్ఛబ్దంబులు మాత్రము దానికి పూర్వపదములై, ప్రథమయందుండవనియుఁ దెలియనగును.

వసునాటివకతాబ్దమునాఁటికి 'వలె, బలె' అనునవి యివార్థములుగ గ్రంథములందు గానవచ్చుచున్నవి.

5. వలె.

i. ప్రథమపై : పుష్పాడివలె (వరాహ. IV. 168); ఇంద్రుండువలె (వరాహ. III. 58); దోసకాయలువలె (వరాహ. III. 24); గుండువలెన్ (పాండు. V. 240).

ii. ద్వితీయపై : మఁతోటన్వలె (రామాభ్యు. V. 87); ఇంద్రున్వలెన్ (ఉ. రా. I. పు. 22).

iii. షష్ఠిపై : మీవలెనె (ఉ. రా. పు. 88); తనవలె (ఉ. రా. V. పు. 91); నీవలె (పాండు. V. 19); వారివలెన్ (ఉ. రా. పు. 165).

iv. క్రియపై : తిప్పకాయవువలె (ప్రభులిం. పు. 66.)

v. అవ్యయముపై : ఇటువలె (రామాభ్యు. VI. 65; వరాహ. V. 92; ఉ. రా. పు. 14; దశావ. పు. 58); మున్నువలె వరాహ. V. 124.)

6. బలె.

i. ప్రథమపై : మీరుబలె (వరాహ. II. 88); నేనుబలె (వరాహ. II. 51); పెద్దవాఁడు బలె (ఉ. హరి. IV. 65).

ii. ద్వితీయపై : సముద్రముంబలె (రామాభ్యు. VII. 188); వీరివారింబలెన్ (వరాహ. II. 18).

iii. షష్ఠిపై: దానికింబలె (కళా. II. 19); కేసరిమీఁదికింబలె (రామాభ్యు. VII. 246); ఇల్లాలిబలె (వరాహ. I. 32).

iv. సముచ్చయముపై: విశేషంబులుంబలె (కళా. III. 9); దక్కినదింబలె (రామాభ్యు. V. 138); కల్పవల్లియుంబలెన్ (రామాభ్యు. VI. 158.) పై యుదాహరణములవలన 'బలె' అనునది పరమగునపుడు నామ తచ్ఛబ్దార్థములకు ప్రథమయేకాక ద్వితీయా షష్ఠులుగూడఁ గలుగుననియు, అస్మదర్థప్రభృతులకు ప్రథమకూడఁ గలుగవచ్చుననియుఁ దెలియనగును.

7. బోఁటి.

i. ద్వితీయపై: ననుబోఁటికి (పాండు. IV. 63); మముబోంట్లు (ఉ. హరి. II. 11); మముబోంట్లకున్ (కళా. II. 71); నినుబోఁటి (కాశీ. III. 150); మిమ్ముబోఁటులు (ప్రభులిం. IV. పు. 62); మిముబోఁటులు (వరాహ. XI. 41; కళా. I. 187);

ii. షష్ఠిపై: మా బోఁటులకు (ప్రభులిం. I. పు. 9); మాబోంట్లు (వరాహ. XI. 116; కళా. I. 178); మనబోంట్లు (కాశీ. VI. 76); మీ బోంట్లు (కళా. III. 61.)

8. వంటి.

i. ప్రథమపై: దేవరవంటి (వరాహ. I. 15; పాండు. II. 205); దిగ్గజమువంటివాని („ I. 32); నేఁడువంటి (వరాహ. II. 147); కార్చిచ్చువంటి (వరాహ. V. 117); ఆకాశమువంటి నడుము (వరాహ. VI. 10); పూఁత పసిండివంటి (మను. III. 33); పొగడపూవంటి (మను. V. 98); సుడివంటి నాభి (ప్రభులిం. I. పు. 8); పుండువంటి చలి (పాండు. II. 29); నూఁబూవువంటి నాసిక (హరవి. III. 23).

ii. షష్ఠిపై: నావంటి (శకుం. పరి. II. పు. 43); ననువంటి (వరాహ. VII. 90); మనవంటి (ఉ. రా. పు. 33); మావంటి (మను. I. 65; వరాహ. I. 114); మమువంటి (నమీ. III. 16), నీవంటి (వరాహ X. 2); మీవంటి (వరాహ. III. 101; 108; V. 40; మను. I. 65; ప్రభులిం. I. పు. 8); అతనివంటి (నమీ. VI. 25); తనవంటి (వరాహ. IX. 17); పులులవంటి (వరాహ. III. 28); క్రొమ్మెఱుఁగులవంటి (వరాహ. IV. 156); మెఱుఁగుల వంటి (వరాహ. VI. 52).

iii. ద్వితీయపై: నినువంటి (నమీ. II. 6); నిన్నువంటి (నమీ. II. 4; వరాహ. VI. 33); మిమువంటి (ఉ. రా. I. 11); మిమ్మువంటి (ఉ. రా. V. పు. 91).

iv. అవ్యయముపై: అటువంటి (రామాభ్యు. VII. 226); ఇటువంటి (ప్రభులిం. I. పు. 10; ప్రభా. III. 57; కళా. VI. ౫; ఉ. రా. V. పు. 85; విక్ర. VII. 131); ఎటువంటి (ప్రభులిం. II. పు. 88; కళా. III. 83; రామాభ్యు. VII. 102; వరాహ. II. 145; ఉ. రా. I. పు. 16; దశావ. పు. 44).

'వంటి' 'అంటి'గా కూడ వ్యవహారమున మారినదో, 'అట్టి' 'అంటి' అను ననునాసికోచ్చారణము నొందఁగా 'వ'కారమాగమముగా వచ్చినదో తెలియదు. 'అంటి' గ్రంథములలోని కెక్కినది: మునుపంటిపురము = మును పటివంటిపురము (పాంచా. పరి. IV. పు. 33).

లాగు, తరము, తోయను, పగిది మొదలగునవియుఁ దెనుఁగున నివార్థములుగ వాడఁబడుచున్నవి: మహానాగంబులాగున (వరాహ. III. 52); మీతరమువారు (మను. IV. 108; పాండు. VI. 44); ఆతోయము (కాశీ. VI. 7;) ఈతోయను = ఈమాఱు; (కాశీ. VI. 29); ఈతోయము = ఈగుంపు, (కాశీ. VI. 35)-అను నర్థములు గూడఁ గలవు); పగిది (వరాహ. IV. 162) మొదలయినవి.

ఇవార్థముపైఁ దిరుగ నివార్థకపదము గ్రంథములందు గాన్పించు చున్నది: నిలిపినభంగివోలె (కుమా. భా. II. 55); వచ్చువడువువోలె (కుమా. 64); చాడ్పునఁబోలె (కుమా. 259).

కొందఱు కవులకుఁ గొన్నికొన్ని యివార్థకపదములపై నభిమానము మెండు. నన్నయకు 'విధంబున, పోలె, పోని' మొదలగున విష్టములు. తిక్కనకు 'పగుసున' ఇష్టము.

వ్యవహారమున 'మోస్తరు' అనున దొకటి కలదు. అది కవులగ్రంథ ములలోని కెక్కలేదు. ఇఁక ముం దెక్కవచ్చును.

కొన్నియెడల నుపమానము లనేకము లగునపుడు ఇవార్థకశబ్దము తుది దానిపై మాత్రము చేరును: కమలషండంబు నాగలోకంబు దలిరుఁ బాన్పు కల్పాంతమున జముబానసంబు నింటిలోపలఁబోలె (నిర్వ. IV); పీండ్రను వాండ్రనుబలె (ప్రభా. I).

పోలె ప్రభృతులు క్రియాపదములమీఁదను గానంబడుచున్నవి; అట్టి యెడఁ గ్రియాపదముపై సముచ్చయార్థకమగు 'ఉన్' కూడ చేరవచ్చును: శోకతప్తంబయిన తనహృదయంబుఁ దడుపుచున్నదియుంబోలె (భార. అర. II); ధర్మఁ గూర్మిఁ గొనరుచున్నవి పోలె.—ఒకప్పుడ సంపూర్ణక్రియల మీఁదను నవి కాన్పించును: పయటకొంగది వాప్పఁగఁ బోలెఁ గాళ్లపైఁ బ్రబ్బికొనన్ (కళా. VIII).

తెనుఁగున నాచ్ఛికసమాసములు గలుగునప్పుడు తఱచుగ స్త్రీసమ పదము లొకదాని వెంబడి నొకటిచేరుచు నెట్టి వికారములను బొందకుండ నిలుచును. జున్నుగడ్డ, సేసుకట్ట, వాడవదినె, పోగుపోఁత మొదలగునవి. పూర్వపదము లౌపవిభక్తికము లగుచో నౌపవిభక్తిక రూపములతోడనే నిలువవచ్చును: ఇంటికప్పు, జుంటితేనె, కంటిపాప, వాతిబియ్యము;—కన్నీరు, జున్నుగడ్డ, అనురీతిగా నుపవిభక్తులు చేరకయు నుండవచ్చును.

బహువ్రీహిసమాసములం దుత్తరపదమొకప్పు డౌపవిభక్తికముగ నుండవచ్చును: ముక్కంటి, కడలిచూలి, వెడవింటి మొదలయినవి. ఇట్టివానియం దుత్తరపదముపైఁ జేరిన యివర్ణము మత్వర్థీయ తద్ధిత ప్రత్యయమైనను గావచ్చును. ఉపవిభక్తులు చేరియే కాక యితర లోపాదేశాగమములు గలిగియు నాచ్ఛికసమాసము లేర్పడుననుట కుదాహరణము లింతకుముందీయఁబడినవి. పూర్వపదముగాని, యుత్తరపదముగాని వికారము పొందకయుండు నాచ్ఛికపదములు మూఁటికంటె నెక్కువగఁ జేరి సాధారణముగ సమాసములు కానేరవు. నందెమల్లియసౌరు, మొదలయినవి. గాలిమేడరి పాన్పువాఁడు, కడలిరాచూలియల్లుఁడు - ఇట్టి సమాసములు తెనుఁగునకు సహజములుకావు. కొన్నిపదములయినను వికారమును బొందినచో నాచ్ఛికసమాసము కొంత దీర్ఘము కావచ్చును: వంటయింటికుందేటివడువు మొదలగునవి.

సమాసమనుపదమునకు శబ్దపరముగను నర్థపరముగనుకూడ వ్యాఖ్యానము చేసికొనవచ్చును. వ్యాకరణమునకు శబ్దముతోడనే కాని యర్థముతో సంబంధముండదు. అర్థము న్యాయమునకు సంబంధించినది. కాని, శబ్దార్థముల కవినాభావసంబంధ ముండుటచే నా రెంటిని విడదీయ వీలులేదు. కాని, వైయాకరణులును నైయాయికులును వానిని వేఱుచేసి యొండొరులతోఁ బోరాడుట సంప్రదాయమైనది. శాబ్దికులు తాము కల్పించుకొనిన సంకేతములను పడియచ్చులలోని కాయారూపముల నిరీక్షింపఁ జూతురు. అట్లుచేయుట యర్థనిరుద్ధమును నసహజమునైనను వ్యాకరణశాస్త్రము ప్రకార మారీతిగనే వ్యాఖ్యానింపవలెనని శాసింతురు. నైయాయికు లీ మార్గమున కొప్పుకొనక యర్థమునకే ప్రాధాన్యము నిత్తురు. సమాసములవిషయమున మాత్రము శాబ్దికులు నైయాయికమతమునకు లోఁబడక తీఱినదికాదు. సమాసములందు పృథగ్భూతంబులైన యర్థంబుల కేకార్థీభావము కలుగును. అట్లేకార్థీభావము నొందఁగలపదములే సమర్థములై సమసింపఁ గలవు. కావుననే పృథగ్భూతంబులయిన పదంబు లేకపదంబగుట సమాసంబగునని చెప్పక, సమర్థంబులయి పృథగ్భూతంబులయిన పదము లేకపదంబగుట సమాసం బగునని చెప్పవలసివచ్చినది.

ఇట్లు పృథగర్థముల కేకార్థీభావము కలుగునప్పుడు పదముల ప్రాతిపదిక రూపములే పూర్వపదములుగ నిలువవలయు నను నియమము కలుగదు. కావుననే లుక్సమాసములే కాక యలుక్సమాసములును శాస్త్రసమ్మతములైనవి. తెనుఁగున సాధారణముగ నన్నియుఁ 'బ్రథమా విభక్త్యంతపదము పూర్వ మందుగల సమాసములే యుండునని చెప్పవచ్చును. డుజ్, ము, వు, లు, మాత్రమే ప్రథమావిభక్త్యంతము లనుకొనుట పొరపాటయినట్లు తోఁచుచున్నది. 'రాముఁడు' వనము, తరువు మొదలగునవెట్లు ప్రథమావిభక్తి యందున్నవో, మాట, చీఁకటి, మ్రాను, సందె, గూఁడు, పాము, పురువు, మొదలగునవియుఁ బ్రథమావిభక్తియందే యున్నవి. అవి త్రిసమములనుట శాస్త్రార్థముగాని వాస్తవికము కాదు; అవి ప్రాతిపదికములును బ్రథమారూపములునుగూడ నగును. తెనుఁగు పదములకుఁ బ్రాతిపదికమనియుఁ బ్రథమా రూపమనియు భేదము లేదు. పూర్వపదముల కొకవేళ సమాసమందు వికారము కలిగినచో నవి యలుక్సమాసములుగనే నిలుచుచున్నవి. కావున నర్థమును బట్టి యొక విభక్త్యర్థమున మఱియొక విభక్తిరూపము నుపయోగించినను తెనుఁగున విభక్తి రూపమున కెన్నడును లుక్కు కలుగదు. అందువలనఁ దెనుఁగున సమాసములన్నియు నలుక్సమాసములే కాని లుక్సమాసములు లేవని చెప్పవచ్చును. కొన్నియెడల సమాసమందలి పూర్వపదము ప్రాతిపదిక రూపముఁ దాల్చినను నది సంస్కృతసిద్ధసమాసమునకు వికృతియని చెప్పవచ్చును గాని, ప్రత్యేకార్థికపదముల కూర్పువలన నయినదని చెప్పఁగూడ దనవచ్చును.

తెనుఁగున నర్థప్రాధాన్యమును వహించిన సమాస విధానమువలన దీర్ఘసమాసములకు తావేర్పడినది. కొన్ని యుదాహరణములు మాత్రము చాలును :

"ఘనదురితానుబంధ కలికాలజ దోషతుషార సుహాతిం
దనయుదయప్రభావమున దవ్వఁగఁ జోపి, జగజ్జనానురం
జనమగు రాజ్య సంతత వసంత నితాంత విభూతి నెంతయుం
దనరుఁ జళుక్యమన్మథుఁడు"—ఇదియంతయు నొక్క సమాసము.
"హిమకరుఁ దొట్టి పూరుభరతేశకురుప్రభు పాండుభూపతుల్
క్రమమున వంశకర్తలనఁగా మహినొప్పిన యస్మదీయ వం
శమునఁ బ్రసిద్ధులై విమలసద్గుణ శోభితులైన పాండవో
త్తములచరిత్ర"—ఇదియంతయు నొకసమాసము.
"ఇనుమును రాగియుఁ దగరంబును వెండియుఁ బసిఁడియుం బ్రభూతములై పే
ర్చిన సిరిఁ జేయఁ నొప్పెడు, ఖనులు".—ఇదియంతయు నొక్కటే సమాసము.

“అంబకై పూనివచ్చి బలాధికుండు జామదగ్న్యుండు సాధింపఁ జాల కున్న వాని (భీష్ము)”-ఇట్టి సమాసములకు ‘సమాసక’ము లని లాక్షణికులు పేరిడిరి.

“నిక్కలాదులు యథాప్రయోగంబుగ గ్రాహ్యంబులు” అని చెప్పి నిక్కల, కవ్వడి; పువ్విలుకాఁడు, అనుమూఁ డుదాహరణములను మాత్ర మిచ్చెను. వీనికి వ్యాకరణ శాస్త్రప్రకారము విగ్రహమును గల్పించుటకు సాధ్యముకాక కావలయు నాతఁడు వానినట్లే గ్రహింపవలెనని చెప్పివిడిచెను. ప్రౌఢవ్యాకరణకారుఁడును వీనికి విగ్రహమును గల్పింప యత్నింపలేదు; కానీ, తన శబ్దరత్నాకరమున ‘కవ + వడి = కవ్వడి’ యనియు, ‘నిక్కము + కల్ = నిక్కలయనియు పదములు వేఱుచేయఁబడినవి. కొందఱు పెత్తనము, వేఁగుఱుఁజుక్క, చిత్తరుబొమ్మ, ఎగాదిగ, ఎగుదల, బళాబళి, హాళాహాళి, పోటాపోటి, ఎడవంక. వలవంత, అవతల, ఇవతల, బెబ్బులి మొదలగు సమాసములను పైవానికిఁ జేర్చియున్నారు. వీనిలోఁ గొన్నిటికి శాస్త్రమును గల్పింపవచ్చును. కాని కొన్నిటి వ్యుత్పత్తులు మఱుఁగుపడి యుండుటచే వాని విగ్రహవాక్యములను వివరింప వీలుపడకున్నది. ఇట్టి సమాసములు తెనుఁగున ననేకములు గలవు. ఇవి యన్నియు వైకృత సమాసములయి యుండవచ్చును; అనఁగా సంస్కృత సిద్ధ సమాసములకు వికృతులు కావచ్చును.

పూర్వపదము నర్థము మఱుఁగుపడినవి.

ఉజ్జవ (ఉజ్ఝిత?) కల్లు, ఒమ్మచ్చు, ఒఱగడ్డము (ఒఱఁగు + అడ్డము? ఒఱ + గడ్డము?), ఒఱగొడ్డెము (ఒఱఁగు + ఒడ్డెము?, ఒఱ + గొడ్డెము?), ఓరచ్చులు (ఓరు + అచ్చు?), ఓల (?) గందము, కర (?) గోడ, కారగ్గి (కాడు + అగ్గి), ‘కారు’ ‘కాడు’ నకు రూపాంతరము కావచ్చును), కుం? పెరుగు, గ (?) గ్గోలు, గొ (?) బ్బందు, చరి (?) కుండ (‘చలి’ కి ‘చరి’ రూపాంతరమా? చలిదియన్న ముంచు కుండయేమో), చి (?) త్తడి (చిత్త్ర= చిత్ర + తడి?), దుం (?) బాడి (దుమ్ము + పాడి?), పంచకర (?) పాటులు, పడ (?) సాల (శ. ర. పడము + సాల, పడము = అందలము క్రింద పఱచెడు రత్నకంబళము; ఈ యర్థమునకును ‘పడసాల’ లోని ‘పడ’ కును సంబంధము లేదు. ‘పడ’ ‘పథ’ శబ్దభవమేమో; ఇంటియందు నలుగురును నడచెడు తావు నకు పడసాలయందురు); పడి (?) వాగె (పడి = ప్రతి?), పర (?) గడువు; పుదియ (?) బొట్టు; పొరి (?) చూపు (పొరి = పొలి?) పొల (?) యలుక (‘పొల్ల + అలుక’ అని శ. ర.), పొలు (?) నోరు (పొర్లు + నోరు, అని శ. ర.); మెఱమెచ్చు (‘మెచ్చు + మెచ్చు’ అని శ. ర; కన్నడము: మెఱచు=మెర్చు = మెచ్చు, మెఱ (చు) + మెచ్చు = మెఱమెచ్చు); మేలుబంతి (మేలు + బంతి;

కన్నడము, అఱవము, మళయాళము : మేల్ = మీఁదిభాగము; ఈ యర్థమున 'మేలు' కుఁ దెనుఁగున వ్యస్తప్రయోగము లేదు); వల్ల (?) కాడు 'వల్లడి=ఆపద+కాడు' అని శ. ర, కాని 'వల్ల' పదము 'ఒలికి' ఒలుకుల (మిట్ట) అను పదములతో సంబంధించి యుండును. ఒలికి యనఁగా సొదపేర్చెడిచోటు); వాలు (?) మగఁడు (వాలు = ఖడ్గము అను నర్థము సరికాదేమో); వెరవేఁకి ('వెర' 'విరహ' శబ్దభవము; దీనికి వ్యస్తప్రయోగము లేదు); సంగ (?) మడుఁగు (సంగడ + మడుగు; 'డ' లోపము; కన్న. సంగడ = సమీపము; తె. సంగడము); సర (?) కట్టు (సరము=స్వరము ('ము' లోపము)+కట్టు); సవ (?) దంగళ్ల (సవ=జాడ, అనునర్థము సరిపోదు); సురే (?) కారము; సెల (?) కోల—కట్టె, (సెల = ముల్లు; కొనను ముల్లుగలకోల, కట్టె); సేస (?) ఁబ్రాలు—కొప్పు (సేస=సం. శీర్ష); వీ (?) తోలు=పైనుండు సన్నని చర్మము; కంబర (?) త్రాడు (కంబర = కొబ్బెర; చూ. హిం. కోప్రా); గునా (?) మొలనూలు (చూ. కన్నడము : గున్నాంపట్టె = బంగారుపూత పూసినపట్టె; అఱవము : కురునాత్తగడు = ముచ్చెబంగారు మూసిన పళ్లెము) ; అల్లి (?) తెమ్మెర (అఱవము : అలరి = పరిమళముగల + తెమ్ = తేమగల ఎరల్ = గాలి, సౌరభమును శైత్యమునుగల గాలి); అల్లొ (?) నేరేడు (ప్రా. అల్లా = తల్లి, అల్లొ నేరేడు = తల్లి నేరేడు, లేక పెద్దనేరేడు, అని యర్థము చెప్పవచ్చునా? లేః, ఆహ్లాదక = ప్రా. అల్హాఅఓ = తె. అల్లొ(- ల్లో); లేక, ఆర్ద్రిక=ప్రా. అల్లఓ = తె. అల్లొ = రసముగల, అని చెప్పవచ్చునా ?); ఆణి (?) పోటు = జీవస్థానమునందు పొడిచినపోటు; ఇల్లి (?) ముక్కు = పగిలి నెత్తురుకాఱెడి ముక్కులోపలిభాగము; ఈ (?) రెండ (ఇవురు = ఈరు + ఎండ = చిగురువంటి, లేః లేఁత యెండ ?); ఉల్లకుట్టు (ఉల్లము = హృదయము + కుట్టు); ఎల (?) గోలు (ఎల(రు) + కోలు = ఉత్సాహముగొనుట ?); ఏఁడి (?) కోల (ఏరు = నాఁగలి; షష్ఠీవిభక్తిక రూపము ఏరి, ఏటి, ఏఁడి); ఏట (?) వాలు (కన్న. ఏఱు = క్రి. మీఁదికిపోవు; వి. మీఁదికిపోవునేల; షష్ఠీరూపము : ఏఱ్ఱి = * ఏట్ర = * ఏట్ట = తె. ఏట); ఏఱు (?) పిడుక (కన్న. ఏరు, ఎరుబు = పేఁడ, చూ. తె. ఏరుఁగు, ఎరువు); ఐ (?) నిల్లు (హిం. మరాఠీ. ఐన; కన్న. అయిను = మొదటి, ముఖ్యమైన + ఇల్లు = నట్టిల్లు, అంతర్గృహము); ఐ (?) మూల (అతిమూల ?), ఓర (?) వలి = 'వన్నెకోక' అను శ. ర. అర్థము తప్పు; 'అంచుకోక' అనవలెను; (ఓర = అంచు): ఔ (?) కాఁపు (అవుకు + కాఁపు ? = ఒకరికి లోఁబడి యుండవలసిన కాఁపురము ?); ఔ (?) దల = నడితల, తల; కాత్ర (?) గడ=కంపకోట; (కాష్ఠ = * కాత్ర; దీని నుండియే 'కత్తి, కట్టె' అను పదములు గలిగినవి); దిట్టకోల = ఇఱికించుటకుఁగా నొకతట్టు కొనలఁజేర్చికట్టి చిన్నకోల

లతో నేర్పఱుపఁబడిన సాధనము, అని శ. ర. కన్నడము : కిట్టి = చెవులను, ముక్కును, చేతులను రెండు కట్టెల నడుమనుంచి అదుమునట్టి హింస; అట్టి హింస కుపయోగించు కట్టెలు); గండ (?) దల (అఖండ = * అగండ=గండ; ఇట్లే 'గండదీపము' మొదలయినవి; 'గండ' అనఁగా 'పెద్ద' యని యర్థము కాదు), గడి (?) త్రాడు = రెండు రెండు పశువులను ఒక్కొక్క కాలుచేర్చి లంకెవేసెడు పలుపు (కన్న. కడి = గట్టి, బలమైన, పెద్ద; ఇట్లే, 'గడిపోతు'); గొంతెమ (?) కోరిక = శ. ర. సాధ్యముకాని కోరిక; 'గొంతెమ' స్త్రీవాచక పదమా ? 'గొంతెమ్మ' అను దేవత పురుటింటి నాశ్రయించియుండుననియు నది 'గొంతెమ పురుగు' రూపమునవచ్చి పురుటింటిలోని దీపము నార్పివేయు ననియు నొక నమ్మకము గలదు. 'కొత్తెమ్మ, కొత్తమ్మ' అని యిద్దఱు దేవతలు; వీరు పురుటింటి నాశ్రయించి యుందురు. పురుటి పదునొకండవదినమున వీరికి 'పులగము' నైవేద్యము పెట్టుదురు. ఈ 'కొత్తెమ్మ' యే 'గొంతెమ్మ' యా ? అయిన నీ 'గొంతెమ్మ' కోరు సాధ్యముకాని కోరిక యేమి ? 'గొంతెమ్మ' పాండురాజు భార్యయా ? ఆమె కోరిన సాధ్యముకాని కోరిక యేమి ? ఆలోచింపఁగా 'గొంతెమ' స్త్రీవాచకపదము కానట్లు తోఁచుచున్నది. తమిళములో 'కొత్తు' అనఁగా 'అకస్మికముగా మీఁదపడి ఒడిసిపట్టు, అని యర్థము; ఇది తెనుఁగున 'కొంతు, గొంతు' గా మాఱి 'ఎమ, ఎమ్మ' అను కృదంత ప్రత్యయములను గొనినట్లు తోఁచుచున్నది. గొంతెమకోరిక = అకస్మాత్తుగా మీఁదపడి ఒడిసిపట్టవలెనను కోరిక; గొంతెమపురుగు = అకస్మాత్తుగా దీపమును తెక్కలతో నార్పివేయు పురుగు; గొంతెమగోరు = ప్రసారణి అనునొక చెట్టు; ఇది తనమీఁద వ్రాలు కీటకాదులచుట్టును ఆకులను అకస్మాత్తుగా ముడిచి వానిని భక్షించును; అడ (?) సాల (కన్న. అడికె = వంట; అడు = వండు); అల (?) త్రోవ (కన్న. అలవు=అలపు; శ్రమము పోవుట); అలవాటు (అలవు= పరిశ్రమము + పాటు); అవద (?) గాకి ('అవద' కు వ్యుత్పత్తి తెలియదు; 'అవదళ' = దిక్కుమాలినతనము, అనుపదముతో సంబంధమున్నదా ?); ఆన (?) వాలు = ఆఱఁగాచినపాలు ('ఆఱు' అను క్రియతో 'ఆన' కు సంబంధమున్నదా ?); ఈరువాలు = అసివాలు ('అసివాలు' వలె నిదియు నన్యదేశ్య పదము కావచ్చును; ఎట్ట (?) పోగు = దండు, సైన్యము, అని శ. ర. "హరునకు వెట్టఁజుట్టిన యనూలయవాటికఁజేరి యచ్చటన్, మరుఁడు తదీయశాసనమునన్ విరహిప్రకరంబునొంప దుష్కరగతి నెట్టపో గెసగఁ గైకొని వచ్చినరీతి వచ్చెఁగ్రొవ్విరి రవ దుర్వచాల్గొని దివిన్ మలయానిలవాతపోతముల్." చంద్ర. - కన్నడము : ఎట్టి = మూర్ఖుఁడు, తుంటరి, మొండివాఁడు; పై పద్యమున 'తుంటరులగుంపు' అను నర్థమే సరిపోవును; ఒర (?) గట్టు (ఒర = [illegible]

ఒకప్రక్కకు కుచ్చెళ్లన్నియు మూటకట్టి ముడిచినకట్టు); ఓని (?) కట్టు = కొండల నడిమి గొందిదారి (సం. అవనికృష్ట=ప్రా. ఓనికట్ట = తె. ఓనికట్టు); కరి (?) వెద = నేలదున్ని విత్తుటకు వాన నెదురుచూచుట (కరి = 'కారు'నకు సంబంధించిన వెద = బీజము; కారున విత్తనములు చల్లుటకు సిద్ధపడుట; తోఱు (?) ద్రొక్కు (శ. ర. త్రొక్కు + త్రొక్కు; మళ. కన్న. తుళి, తొళి; తుళు. తొర్ = త్రొక్కు; మళ. కన్న. ళ = ఱ); పావ (?) కోళ్లు (పాద = ప్రా. పాఅ, తె. పావ); పోటనబంతి = పుట్టబంతి (పుట్ట = పోట; పోటంబంతి, పోటనబంతి); బొమ్మంచు = ఎఱుపు, ఎఱుపువన్నె వస్త్రము, ఎఱ్ఱనిది, 'బొమ్మ + అంచు' అని శ. ర. లో పదచ్ఛేదము; కాని, 'పొం = బంగారు, బంగారువన్నె' అనియే యర్థము చెప్పికొనవలెను; హేర(రా)వళి = ఇందు 'హేర(రా)' శబ్దమున కర్థము తెలియదు; 'వలి' యనఁగా వస్త్రము. 'పొడవన్నెకోక' యని శ. ర.

ఉత్తరపదము స్వరూపము మఱుఁగుపడినవి.

ఈరువెన ? (వెన = దువ్వెన, అని శ. ర. లో లేదు; గంజాము విశాఖ పట్టణము జిల్లాలలో శూద్రవ్యవహారమున 'పయిన' అనియు, ఉత్తమజాతివారి వ్యవహారమున 'పన్నె' అనియు వ్యవహారము గలదు); కొత్తముట్టు ?=శ. ర. వడుక నారంభించినప్పుడు ఏకుననుండి పురిలేక చాఁగఁదీసి కదురున కంటిం చెడునూలు; "కళ్యాలఁ బదిలంబుగాని గుఱ్ఱంబులఁ గొత్తముట్టున కియ్య కొలుపు వెరవు. - భార. విరా. V.—శ. ర. లోని యర్థముగల 'ముట్టు' శబ్దము వడకుటయందు వాడుకలో నున్నదేమో తెలియదు. ఇచట 'ముట్టు' అనఁగా 'కొఱముట్టు, పరికరము' అని యర్థము చెప్పవలెనేమో. "వాహన ములు వానివాని ముట్టులనొక్క వలనుగానొసర్చి"—భార. మా. I; "గుఱ్ఱ ములు కళ్లెములకు లొంగకపోయినయెడల వానిని లొంగఁదీయుటకుఁ గ్రొత్త సాధనముల నుపయోగించు నేర్పు" అని పై విరాటపర్వములోని పద్యమున కర్థము చెప్పవలెనేమో; ఆనవాలు (?) = గుఱుతు, ఆజ్ఞాపత్ర ?; ఏఁదుడి ?= ఆబ్దికము ('ఏఁదుఁడి' అని బిందుపూర్వక 'డి' వర్ణ ముండవచ్చును; 'ఉఁడి' 'ఉండి' కి సంక్షేపరూపము కావచ్చును; ఒకయేఁడుండి చేయు నాబ్దికము; చూ. ఎల్లుండి; కత్తెరగాయము (?)-సం. ఘాతము = తె. గాయము, కత్తెర ఆకారముగా గోడలో త్రవ్వఁబడిన గవాక్షము; నటవాలు = అశ్వగతి విశే షము, రేచితము = సం. నాట్యపాత ? - నిగ్గడి = మిక్కిలి కఠినము (నిఱు + కడి; 'కడి' కఠినశబ్దభవము.

రెండుపదముల స్వరూపమును మఱుఁగుపడినవి.

ఎద్దడి (?) = దారిద్ర్యము, శూన్యము; చిలువాయనము = చిల్లర, క్షుద్రము; చిలు = చిఱు ? నరగజము = నరగ = నగారా ('అల్గోజా' వలె 'నర్గోజా' కూడ నొక వాద్యవిశేషము; ఇది హిందూస్థానీపదము; 'నర్గోజా' తెనుఁగున 'నరగజము' అయినది; వానికి నర, గజ, పదములతో సంబంధము లేదు; పాణివడము = అమ్మిలపోది; పానవట్టము = పానము+వట్టము, అని శ. ర. లోని వ్యుత్పత్తి దుర్గ్రాహ్యము; 'ప్రాణప్రతిష్ఠ(ము)' అగునా ? = ప్రా. పాణవయట్టమ్ = తె. పానవట్టము; పారుపత్తెము = సం. పరభృత్యము; వడునుడి = రాజులకిచ్చుదండువు, విడిముడి = ధనము; సయ్యొద్ద=సహితార్థ ?- సింగోట (ఇందు పూర్వపదము 'శృంగ' శబ్దభవము; రెండవదాని వ్యుత్పత్తి తెలియదు); సీవిరి = సం. చామరీ ?

ఈ రీతిగా తెనుఁగున నర్థము విడవలసిన యనేక సమాసములు గలవు. వాని వ్యుత్పత్తులను దెలుపుటకుఁ జాల పరిశోధనము కావలెను. ఈ క్రింద నాలుగయిదు పదములకు మాత్రము వ్యుత్పత్తి విచారముచేసి యీ ప్రకరణమును ముగింపవలసి యున్నది.

1. కవ్వడి.

చిన్నయసూరి 'కవ్వడి' అను పదమును సమాసముగా గ్రహించి, దానిని నిక్కలాదులలోఁ జేర్చి, యథాప్రయోగముగ గ్రాహ్యమన్నాఁడు. ప్రౌఢవ్యాకరణకారుఁ డీప్రశంస నెత్తుకొనకపోయినను తన శబ్దరత్నాకరమున నా పదమును 'కవ + వడి'గా విడఁదీసి రెండుచేతుల వడిగలవాఁడని యర్థము చెప్పినాఁడు. ఆధునిక లాక్షణికులందఱును నాపదము నట్లే విడఁదీసినారు. ఇట్లు వా రాపదమును విడఁదీయుట కర్జునునికి సంస్కృతమున 'సవ్యసాచి' యను నామముండుటయే కారణముగఁ గనఁబడుచున్నది. 'సవ్యసాచి' యను పదమునకు 'ఎడమచేతివాఁడిగలవాఁడు' అని యర్థమగును గాని 'రెండుచేతుల వాఁడిగలవాఁడు' అను నర్థము పొసంగదు. ఎడమచేతి వాఁడి గలిగినను కుడిచేతికిఁగూడ వాఁడి లేకుండకపోదు; కాని రెండుచేతులకును సమానమగు వాఁడి యుండుట యసంభవము. అర్జునుఁడును "ఖండనమున నిరుగేలను గాండీవము దివియ నేర్పు గలిగిన నం దుద్దండమగు సవ్యకరము ప్రచండతఁ బరగుదును సవ్యసాచి యనంగన్" అని చెప్పికొన్నట్లు విరాటపర్వము IV. 145 పద్యమున నున్నది. ఎడమచేతివాఁడివానిరంతయో కొంతయో కుడిచేతితోఁగూడఁ బనిచేయఁగలరు. అందుచేతనే యర్జునుఁడు కవదొనలను ధరించి యుద్ధముచేసినట్లు వర్ణింపఁబడినాఁడు.

"కవదోన లేల పూనునొకో కవ్వడి నావల దుగ్రసంగరో
త్సవమున సవ్యపాణి నపసవ్యకరంబున మార్చి మార్చి గాం
డివముధరింపఁగా శరపటిష్ఠతయుం బోరిఁజేయిమార్చి చూ
పు వెరవుతోన వీడ్వడక పొందొడఁగూడెడు నప్డు సూచినన్ "—

విరా. V. 45.

"ఉభౌ మే దక్షిణౌ పాణీ గాండీవస్య వికర్షణే, తేన దేవమనుష్యేషు సవ్యసాచీతి మాం విదుః" అని సంస్కృత భారతమందున్నది. ఈ యర్థమును తిక్కన యొప్పుకొనక సవ్యసాచి పదమున కెడమచేతివాఁడి గలవాఁడనియే నిర్ధారించినాఁడు. "కవదోన" లను పై పద్యమువలన కవదోనలను బూనియర్జునుఁడు రెండు చేతులను బాణములను వదలుటవలనఁ గవ్వడి యనఁబడుచున్నాఁడను నభిప్రాయము వ్యక్తము కాదు. తిక్కన 'కవ్వడి' యను పదమును 'సవ్యసాచి' పదమునకుఁ బర్యాయపదముగా నుపయోగింపలేదనుటకొక్క యుదాహరణము చాలును. అర్జునుఁడు యతి రూపమున సుభద్రకడ నున్నప్పుడామె:

"అలినీలకుంతలుం డనియును, హరినీలసమవర్ణుఁడనియు, నాజానులంబి
తాయతస్థిరబాహుఁ డనియు, నారక్తాంత నలినదళాకార నయనుఁడనియు,
నుత్తుంగఘన విశాలోరస్కుఁడనియును, "గవ్వడి"యనియును గరము వేడ్క
విద్వచ్చు నెప్పుడు వినియెడునది దన వినినట్లు యతిఁ జూచి, వీఁడు విజయుఁ
డొక్కొ యనుచు సంశయోపేతచిత్తయై యుండి, యుండనోపకొక్క నాఁడు
భోజనావసానమునసున్న యమ్మునికిం దువడిన ప్రీతి నిట్టులనియె"

ఆది. VIII. 185.

సుభద్ర పై సందర్భమునం దర్జునుని యాకారమును వర్ణించుచున్నది. కవవడితన మాకారము కాఁజాలదు గదా. రెండు చేతులందును గుణకిణాంకములను జూచి కాని, భుజములపైనున్న యమ్ముల పొదుల గుర్తును చూచి కాని, సుభద్ర యాతని కవపడితనము నూహించెనందుమేని నామె కాతఁడు కపటయతి యగుట మొదటనే తెలిసియుండును; అట్లు జరుగలేదు. కావున నామె యాతని యాకారమున కొక లక్షణమయిన కవ్వడితనమును చూచిన దని చెప్పవలెను. ఇచ్చట చిన్న విశేషమున్నది. సంస్కృత భారతమున నర్జునుఁడు కపటయతివేషము వేసికొన్నట్టుగాని, సుభద్ర యాతనికి సేవచేసినట్టు కాని చెప్పఁబడియుండలేదు. అర్జునుని ద్వారకయందున్నవా రందఱును నర్జునుఁడనియే భావించిరి. కృష్ణుఁడు పంపిన రథముపై సుభద్ర పోయి రైవతాద్రిని పూజించి ద్వారకకు తిరిగి వచ్చుదారిలో నర్జునుఁ డామె నెత్తికొనిపోయినట్లు సంస్కృత భారతము చెప్పుచున్నది. అర్జునుని కపటయతివేష కథకు మూలము మృగ్యము.

అర్జునుని పేళ్లలో అర్జునుడు, ఫల్గునుఁడు, జిష్ణువు, కిరీటి, శ్వేతవాహనుఁడు, భీభత్సుఁడు, విజయుఁడు, కృష్ణుఁడు, సవ్యసాచి, ధనంజయుఁడు అను పేళ్లు విరాటపర్వమున నర్జునుఁ డుత్తరునకు తెలిపినవి. వీనినిగాక పార్థుఁడు, శక్రనందనుఁడు, గాండీవి, మధ్యమపాండవుఁడు, కపిధ్వజుఁడు, రాధాభేది, సుభద్రేశుఁడు, గుడాకేశుఁడు, బృహన్నల అను నర్జున నామములను జటాధరుఁడు తెలిపియున్నాఁడు. 'నర' అను పదముగూడ భారతమున నర్జునునికి వాడఁబడినది. తెనుఁగు భారతమున క్రీడి, వివ్వచ్చు, కవ్వడి, అను పేళ్లు కానవచ్చుచున్నవి. ఇందు 'క్రీడి' 'క్రీడిన్' భవమైన తత్సమపదము కాదు; కిరీటి = ప్రా. కిరీడి = తె. క్రీడి, అను నాచ్ఛికపదము; 'వివ్వచ్చు' భీభత్సు శబ్దభవము; 'కఱ్ఱి' కృష్ణ శబ్దభవము; ఈ మూఁడును తద్భవములు, అట్లే 'కవ్వడి' యను పదముకూడ తద్భవము కాకూడదా?

'కవ + వడి' = కవ్వడి, అని చెప్పి యది బహువ్రీహిసమాస మన్నచో ఇంద్రాత్మజ, ఇంద్రజ, ఇంద్రతనూజ, శక్రనందన,' పురందరసూతి అను రీతి నెన్ని సమాసములనైనఁ జేయ వీలగునట్లు 'కవవడి' పదమునకు 'ఇరువడి, జంటవడి, జతవడి, జంటవేగరి', మొదలగు పర్యాయపదములను గల్పింప వచ్చును. కాని, భారతకవు లట్టి సమాసములను గల్పింపలేదు; అర్జునునకు కవ్వడియను పేరు రూఢిమైనట్లు భావించి ప్రయోగించిరి. ఇదిగాక యాంధ్ర భారతమున 'కవ్వడి' అను పదము ప్రయోగింపఁబడినపుడెల్ల 'కవవడితనము' నే సూచించుటకు ప్రయోగింపఁబడలేదు 'కడఁగి ద్రుపదానుజుఁడు నెవ్వడిఁ గవ్వడినేసె నూఱువాఁడిశరములం, గినుకలిగి వాని నన్నియు నడుమన తుని యంగ నేసె నరుఁడస్త్రములన్' (ఆది. VI. 85) అను పద్యమునందు కవవడి తనమే ప్రధానమైనచో, 'కవ్వడి, నర' శబ్దములు తాఱుమాఱైనవి. 'కవవడి తనమే' యిచటఁ బ్రధానమైనచో 'ద్రుపదాత్మజుఁడు నెవ్వడి నరు నేసె నూఱు వాఁడి శరములన్ ... వానిని ... తునియంగ నేసె కవ్వడి యస్త్రములన్' అనిన మొదల నాచితి పోషింపఁబడియుండును. ఒకవేళ నర్జును పరాక్రమ ముద్దేశింపఁబడినప్పుడు 'కవ్వడి' అను పదము పదిను నట్టిమొదల పార్థ, నర మొదలగు పదములును ప్రయోగింపఁబడియుండుటచే 'కవ్వడి' పదము 'కవవడితన ము'ను సూచించుటకే వాడఁబడినదని చెప్ప వీలులేదు. ఇదిగాక తెనుఁగు భారతమునఁ గవ్వడిపద ముపయోగింపఁబడినచోట్ల సంస్కృత మూలమున 'కవవడితనము'ను సూచించు పదములు వాడఁబడియుండలేదు.

ఆంధ్ర భారతమున అర్జునుని పేళ్లలో అర్జున (487), పార్థ (209), పృథాతనయ (1), పృథాపుత్ర (1), నర (131), ఇంద్రుని కొడుకు నను నర్థమున (115), క్రీడి (98), కవ్వడి (80), సవ్యసాచి (77), కిరీటి (60), గాండీవి

(58); గాండీవధర (2), వివ్వచ్చు (57), ధనంజయ (56), విజయ (50), ఫల్గున (27), బీభత్సు (26), జిష్ణు (14), కపిధ్వజ (8), కపికేతన (1), శ్వేతవాహన (2), కృష్ణ (2), కిరీటి (2), ఇంద్రావరజసఖ (1), అనున వన్నియన్నిసార్లు వచ్చినవి. వీనిలో సవ్యసాచి, గాండీవి, గాండీవధర, వివ్వచ్చు, బీభత్సు, జిష్ణు, కపిధ్వజ, కపికేతన, శ్వేతవాహన అను పదములు సందర్భోచితముగ సార్థకములగుచున్నవి. కావున 'కవ్వడి' అనునది తద్భవమే కాని తెనుఁగున నయిన బహువ్రీహిసమాసము కాదనియే తోఁచుచున్నది.

'కవ్వడి' పదము తద్భవమైనచో నది 'కపర్దిన్' శబ్దభవము కావలెను. ఈ పదమునకు 'కవడి, కవడ్డి, కవ్వడి' అనునవి ప్రాకృత రూపములు; ప్రాకృతమున వానికి 'జటాధారి, గవ్వ' అని యర్థము. 'కపర్దిన్' పదము సంస్కృతమున శివునకు రూఢివాచకముగను, జటాధారులకు సామాన్యవాచకముగను నున్నది. కపర్దమనఁగా కిరీటమనియు నర్థముగలదు; 'కపర్ది' యనఁ గిరీటి కావచ్చును. ఇందుకు సంస్కృతమున ప్రయోగము మృగ్యము; కాని, ఋగ్వేదమున 'కపర్దిన్', శబ్దము 'కిరీటి' పదమునకుఁ బర్యాయముగ వాడఁబడియున్నది. "అయం సోమః కపర్దినే ఘృతం న్న పవతే మధు, ఆభక్షత్ కన్యాసు నః" (ఋగ్వేదము VII. 67. 11.) దీనిలోని 'కపర్దినే' అను పదమునకు భాష్యమున 'కల్యాణ ముకుటవతే' అని యర్థము చెప్పఁబడినది. ఈ సంప్రదాయార్థము ననుసరించి 'కిరీటి' పదమునకుఁ బర్యాయపదముగా 'కపర్ది' శబ్దభవమగు 'కవ్వడి' పదము తెనుఁగు భారతమున నుపయోగింపఁ బడియుండును. కాని, 'కిరీటి' పదమునకుఁ గ్రీడియను తద్భవముండనే యున్నది కావున 'కవ్వడి' పదము 'కపర్ది' భవముగనే అనఁగా 'కపర్దము' లేక 'జటాజూటము' కలవాఁడను నర్థముననే యుపయోగింపఁబడిన ట్లెంచుట యుక్తమని తోఁచుచున్నది.

అయినను భారతమునఁ గాని మఱి యెచ్చటఁగాని యర్జునునకు కపర్ది యను నామము కానరాదు. అంతమాత్రమున 'కవ్వడి' పదమునకు 'కపర్ది' భవత్వమును త్రోసివేయుటకు వీలులేదు. 'కవ్వడి' యనునది లక్షణార్థమునఁ దొలుత నుపయోగింపఁబడి తరువాత రూఢ్యర్థమునఁ దెలుఁగుకవుల వాడుక యందు నెలకొన్నదని చెప్పవలెను. అర్జునుఁడును కపర్దము కలవాఁడే యనుట కాతని 'గుడాకేశ' నామము తెలుపుచున్నది. గుడాకేశుఁ డనిను కపర్ది యనినను నర్థమొక్కటే. కపర్దాకారముగల కేశపాశమును జుట్టుకొనువారి కెల్లరకు కపర్ది, గుడాకేశనామములు చెల్లును. గుడాకేశపదము అర్జునునకుఁ గృష్ణునికి శివునకుఁగూడఁ జెల్లుచున్నది. వారి కేశరచనలక్షణము ననుసరించి వారి కాపేరు కలిగినది. కిరీటధారులు కపర్దాకారముగఁ శిరోజములను జుట్టుకొన్ననే యా కిరీటములు స్థిరముగ నిలుచును. అర్జునుఁడు కిరీటి కావున

నాతఁడు తన శిరోజములను కపర్దాకారముగఁ జుట్టికొనియుండుట యసంభవము కాదు. అర్జునుఁడు తెగబారెడు వెంట్రుకలవాఁడు కావున వానిని కపర్దాకారమునఁ జుట్టుకొనుట సహజమే. కావున, 'కవ్వడి' పదము 'కపర్ది' శబ్దభవమని చెప్పుటయే యుక్తమని తోఁచుచున్నది. ప్రాకృతమున 'కవ్వాడ' అను మఱియొక పదము గలదు. దీనికి 'ఎడమచేయి' అని యర్థము; 'కవ్వాడి' అనఁగా ప్రాకృతమున 'ఎడమచేతివాఁడు' అను నర్థము కలుగును. అర్జునుని సవ్యసాచిత్వము వలననే యర్జునునికి తెనుఁగున 'కవ్వడి' యను పేరు గలిగినదని సాధింపనెంచువా రీ ప్రాకృతపదము నాధారముగఁ దీసికొనవచ్చును; 'కవ+వడి' అని తెనుఁగున బహువ్రీహిసమాసమును కల్పించుకొన నక్కఱలేదు.

2. వడముడి.

కేశరచనను బట్టియే యర్జునునకుఁ గవ్వడి యను పేరు కలిగినదని చెప్పుటకు భీమునికి 'వడముడి' యను పేరుండుట యుపబలముగా నున్నది. 'వడముడి' యనఁగా కుడిప్రక్క శిరోజముల ముడిగలవాఁడని యర్థము. 'వడ' 'వల' కు రూపాంతరము. 'వల' యనఁగా కుడిప్రక్క. చూ. వలకేలు = కుడిచేయి; వలపల = కుడిప్రక్క; మొదలయినవి.

3. ఐదువ.

'ఐదువ' అనుపదమునకు శబ్దరత్నాకరమున కర్థమిట్లు వివరింపఁ బడియున్నది. "ఐదువ. ద్వ. వి. (ఐదు + వన్నెలు గలది.) సౌంగల్యము గలస్త్రీ (వన్నె యనఁగా ఇక్కడ సుమంగలియొక్క అలంకారము. ఐదేవనఁగా.—మంగళసూత్రము, పసుపు, కుంకుమము, గాజులు, చెవ్వాకు.) అయిదువ యొక్క రూపాంతరము." అని. ఈ వ్యుత్పత్తి సరియైనట్లు తోఁపదు. 'వ' అనునది 'వన్నె'కు సంక్షేపరూపముగ మఱియెచ్చటను సమాసములందును గానరాదు. పైని వివరించిన వైఁదును సుమంగలి కలంకారములని యేధర్మశాస్త్రమును వివరించి యుండలేదు. జనులవాడుకలో నవి సుమంగలి కలంకారములుగఁ బరిగణింపఁ బడుచున్నను నట్లు పరిగణింపఁబడు కాలివ్రేళ్ల మట్టెలు మొదలగు మఱికొన్నియుఁ గలవు.

అఱవములో 'ఐ' అనఁగా 'అందమయిన' అనియు, 'ఐదు' అనఁగా అందముగలది యనియు నర్థము లున్నవి. 'ఐదువు'న కీవ్యుత్పత్తిని జెప్పినచో దాని కందకత్తె యనునర్థము వచ్చునుగాని తెనుఁగునఁగల యర్థము కలుగదు.

ప్రాకృతమున 'అఇదుఅ', 'అఙదుఅ', 'అయిదువ' అను పదములు గలవు. అవి 'అవిధవా' శబ్దభవములు. తెనుఁగుననున్న 'ఐదువ' కూడ 'అవిధవా' శబ్దభవ మగునేమోయనియు, ప్రాకృతపదమే తెనుఁగున నట్లు యుపయోగింపఁబడుచున్నదనియు ననుకొనుట యుక్తమని తోఁచు

చున్నది. ఈ వ్యుత్పత్తి యీనాఁటివారిచెవులకుఁ గటువుగా నుండవచ్చును గాని, 'కూఁతురు' మొదలగుపదముల వ్యుత్పత్తులనువలె దీనినిగూడ సహించు కొనవలసియుండును. 'విధవ' యనఁగా మగఁడు లేనిది. పెండ్లి కాని కన్యయు, మగఁడు గతించిన స్త్రీయును విధవలే యగుదురు. కన్యక విధవయే కావున నామెకు సౌమంగల్యవిధాన మొనర్చుట * 'అవిధవాకరణ' మని సంస్కృత గ్రంథములఁ గానవచ్చుచున్నది. భాసకృత "స్వప్నవాసవదత్తము" తృతీయాంకమున 'అవిధవా కరణం' అని యొకచోటను, 'అవిధవాభిః' అని యొక చోటను బ్రయోగించియున్నాఁడు. కాళిదాసు "మేఘసందేశము"న 'అవిధవే' అని వాడినాఁడు. "నాగానందనాటకము"నను 'అవిధవా' శబ్దము కనఁబడు చున్నది. ఈ 'అవిధవా' శబ్దము వేదకాలమునుండియు వచ్చుచున్నదిగాని క్రొత్తగఁ గల్పించినదికాదు. ఋగ్వేదఖిలభాగమున నీ పదమున్నట్లు నిఘంటువులు చెప్పుచున్నవి. తైత్తిరీయబ్రాహ్మణము (3. 7. 5) లో 'ఇంద్రాణీ వా విధవా భూయాసం, అదితి రివ సుపుత్రా (భూయాసమ్)' అని యున్నది. ఇట్లే అదేగ్రంథమున (3. 5. 13) 'ఇంద్రాణీ వావిధవా అదితిరివసుపుత్రా' అని యున్నది. దీనికి భాష్యవివరణమున 'ఇంద్రస్య పత్నీంద్రాణీ, సా కదాచిదపి విధవా న భవతి; తద్వ దహ మపి యావజ్జీవ మవిధవా భూయాసమ్' అని యున్నది. కావున, 'అవిధవాకరణము' అను ప్రయోగమునుబట్టి కన్యకకు విధవాత్వమును, పతిగతించిన స్త్రీకి 'అహమవిధవా భూయాసమ్' అను ప్రయోగమునుబట్టి విధవాత్వమును సిద్ధించుచున్నవి. కాని, వ్యవహారమున విధవాత్వము భర్తృవియోగము నొందిన స్త్రీకే చెల్లుచు వచ్చినది. 'అవిధవా' శబ్దము మాత్రము ప్రాకృతద్వారమున తెనుఁగున 'అయిదువ' అను పదమున నిలిచియున్నదని చెప్పవచ్చును.

ఆంధ్రభాషా పరిశోధనమున నిప్పటి యవస్థయందు ననేకపదముల వ్యుత్పత్తిని నిర్ణయించుట కష్టసాధ్యము. పదములపొకడ లనేకరీతులుగ నుండును. వానినన్నిటిని సప్రమాణముగ నిరూపించుటకుఁ జాల పరిశోధనము కావలసి యుండును. శబ్దరత్నాకరకారుఁడు తెలిపిన కొన్ని పదముల వ్యుత్పత్తులు విద్వాంసుల విమర్శకొఱకై క్రింద నీయఁబడినవి.

అడియాలము = అడి + ఆలము = గుఱుతు, చిహ్నము (ఆలశబ్దమున కిక్కడ స్థానమర్థము); అడువ = అడుగు + పట్టినది; అరమర = అర + మఱుఁగు; అఱవము = అఱ + వాయి; అత్తాడు = అత్త + ఆడు; అల్లుఁడు = అల్లు + వాఁడు; ఔలగరి = ఔలగడుగు + అరి; ఔలగడుగు = ఔలకము +

* ఈ ప్రయోగములను నెల్లూరువాస్తవ్యులు మ-రా-రా. ఒంగోలు వెంకటరంగయ్య, బి. ఏ, బి. ఎల్. గారు నాకుఁ దెలిపియున్నారు. వారికిఁ గృతజ్ఞుఁడను.

కదుగు; జేలతారు = జలకము + తారు, జేలపోఁత = జేలకము + పోఁత; జేలపోసనము = జేలకము + పోసనము; నిక్కాక = నింపు + కాక; నిము కళా = నిమురు + కళ్లము; ముంగమురము = ముందు + కయి + మురము; ముంగయిమురము = ముందు + కయిమురము; మువ్వ = మూడు + వా; తెలివ = తెలి + వా; మోఁచేయి = మోఁద + చేయి; వదులుడి = వదులు + లూటి; వాకిలి = వా + ఇల్లు; వెన్న = నెల్ల + నేయి మొదలయినవి.

ద్విరుక్తప్రకరణము.

తెనుఁగున సంధినిగూర్చి వ్రాయునప్పు డామ్రేడితసంధినిగూర్చి కూడ విచారించియుంటిమి. మొదట నుచ్చరించిన పదమునే వ్యవధానము లేకుండ నుచ్చరించునప్పు డారెండవసారి యుచ్చరింపఁబడిన పదమున కామ్రేడితమని పేరు. ఈ యామ్రేడిత మనేకార్థములందు కలుగుచుండును. ఇంగ్లీషుభాష యందీ యామ్రేడితమున కంతగా వ్యాప్తిలేదు. సంస్కృతమునఁ గొన్ని సంద ర్భములం దామ్రేడితము గలుగుచుండును. భారతీయాధునికభాషలయందు మాత్ర మిది యెక్కువగఁ బ్రయోగింపఁబడుచున్నది. అందును వ్యవహారమున నిది యపరిహార్యముగా నున్నది.

ద్విరుక్తి నాలుగు విధములుగా నుండును: (1) పూర్వోక్తమైన మాటయే ప్రత్యయాదులతోఁగూడ మరల పలుకఁబడుట: ఉదా. గణగణ, తినితిని, అనఁగా అనఁగా, మొద. (2) పూర్వోక్తమయిన మాట ప్రత్యయా దులయందలి మార్పులతో మరల పలుకఁబడుట: ఉదా. మాటిమాటికి, వాఁడిట్లన్నాడు, అంటే నేనిట్లు చెప్పినాను, చెప్పి అంతటితో ఊరుకోలేదు మొద. (3) మొదట పలికిన మాటయే కాకున్నను, తెనుఁగుననైనను నితర భాషలయందయినను నదే యర్థముగల మాటను పలుకుట: ఉదా. కుండా మండా; బోర్డుబల్ల; గేటువాకిలి; పేరూ, ప్రతిష్ఠా మొద. (4) ప్రత్యయాదు లలో మార్పు కలిగియు, కలుగకుండకయు, కేవల స్వరభేదము గలిగి యదే మాట మరల పలుకఁబడుట: ఉదా. నూనూగుమీసాలు, చిట్టి చిట్టి పలుకులు, వేడి వేడి యిడ్డెనలు మొద.

ద్విరుక్తియందు గలుగు నర్థభేదములను వర్గీకరింప సాధ్యముకాదు. సిద్ధాంతకౌముదియందు వివరింపఁబడిన యర్థములందే కాక, తెనుఁగున నింకను ననేకార్థములందు ద్విరుక్తికి ప్రయోజనము గలదు. ఈ క్రిందఁ గొన్ని ప్రయోగములనుమాత్ర మిచ్చుచున్నాను. వాని యర్థభేదములను పాఠకులు సులభముగ గ్రహింపఁగలరు. వానిలోఁ గొన్ని యర్థములు సంస్కృత వ్యాక రణములందు వివరింపఁబడినవే.

(1) వండుతున్నాడు, వండుతున్నాడు, ఎంతటికిన్ని అన్నం ఉడుకదు.

(2) తిని, తిని బలిసినాడు; ఆడి, ఆడి అలసిపోయినాడు.

(3) చదువుతూ, చదువుతూ ఉన్నాడు.

(4) ఉండుండి ఒక చినుకు పడుతున్నది.

(5) చెట్టు చెట్టుకూ నీళ్లు పోసినాడు. ఇంటింటికిన్ని పోయినాడు.

(6) అనగా, అనగా, ఒక రాజు. ఆ రాజుకు ఏడుగురు కొడుకులు; ఏడుగ్గురు కొడుకులున్ను ఏట్లో పడినారు. పడి, ఏడు చేపలు తెచ్చినారు. తెచ్చి ఏటి ఒడ్డున ఎండ వేసినారు.

(7) అందులో ఒక చేప ఎండిందికాదు. "చేపా, చేపా ఎందు కెండినావు కావే?" - "గడ్డి దుబ్బు చాటు." - "గడ్డిదుబ్బా, గడ్డిదుబ్బా, ఎందుకు చాటే?" - "గుర్రం మేసింది కాదు." - "గుర్రం, గుర్రం, ఎందుకు మేసినావు కావే?" - "పోలిగాడు కాసినాడు కాదు." - "పోలిగా, పోలిగా, ఎందుకు కాసినావు కావురా?" - "పోలి అంబలి పెట్టలేదు." - "పోలీ, పోలీ, ఎందుకు అంబలి పెట్టలేదే?" - "చీమ కుట్టింది." - "చీమా, చీమా, ఎందుకు కుట్టినావే?" - నీ పెళ్లినాడు పప్పూ, కూడూ, పెట్టినావా, పెట్టినావా, పెట్టినావా?"

(8) ఆ దేశములో ఊరూరూ ఎంతో అందముగా ఉన్నది. ఇంటింటా ఒక పొయ్యి, మాయింట మరొక్కపొయ్యి.

(9) ఆ ఊరికి మీదు మీదుగా (దగ్గర దగ్గరగా, కింద కిందుగా) పోయినాడు.

(10) సారంగధరా, సారంగధరా, ఇట్లు తప్పించుకొంటావా?

(11) దేవా, దేవా, నీవే నాకు దిక్కు.

(12) మూర్ఖా, మూర్ఖా, నాచేత చిక్కినావు; ఇంకెక్కడకు పోతావు?

(13) శూరుడా, శూరుడా, ఏదీ నీ శౌర్య మెక్కడకు పోయినది?

(14) దొంగా, దొంగా, చూడు నిన్నేమిచేస్తానో!

(15) ఒకొక్కమాటా వెయ్యి వరహాలు చేస్తుంది, ఒకొక్కమాటు కలలు నిజమవుతవి; ఒకొక్కరే జారిపోయినారు; ఒక్కరొక్కరు చల్లగా జారిపోయినారు; ఒకానొకప్పుడు; ఒకానొక ఊరిలో, ఒకొక్కప్పుడు; ఒకొక్కకొమ్మకు కోటి రాక్షసులున్నారు; వారిలో ఒకరికొకరికి పడదు; ఒకరికొకరికి అట్లా వికారం పుట్టుతుంది; ఒకొక్కరికి ఒక రూపాయి ఇయ్యి, ఒకరికొకరు సాయపడవలెను; ఆ సేనలో ఒకరొకరూ మహారథులే; ఒక్కటే ఒక్కటి.

(16) ఉన్నదున్నట్టుగా చెప్పు. (17) ఉన్నవాడున్నట్టుగా లేచినాడు. (18) కమలాక్షు నర్చించు కరములు కరములు. (19) "దొంగ! దొంగ!" - "ఏడి, ఏడీ!" - "అదుగో! అదుగో!" - "పోయె! పోయె!" (20) రామ రామా! ఎంతపని జరిగినది? (21) చిట్టి చిట్టి పలుకులు; సంగిరిసంగిరి మాటలు; నూనూగు మీసాలు. (22) నల్ల నల్లనివాడు; తెల్ల తెల్లనిచీర. (23) తెల తెల వారుతున్నది; అతని మొగము వెలవెల పోయినది. (23) ఎఱ్ఱని ఎఱుపు; తెల్లని తెలుపు; నల్లని నలుపు; పచ్చని పసుపు. (24) వేడివేడి ఇడ్డెనలు, కారం కారం పచ్చడి, పుల్ల పుల్లని మజ్జిగ, తియ్య తియ్యని మామిడిపండ్లు. (25) చల్ల చల్లగా; మెల్ల మెల్లగా. (26) చటచట, గటగట, సరసర, (27) మహా మహా వాళ్లకే లేదు, నీకొచ్చింది (28) పెద్ద పెద్ద వాళ్లందరున్ను అనేమాటే యిది. (29) పెద్ద పేద్ద మాటలాడుతున్నాడు. (30) ఇంతింతై వటుఁడింతయై (31) అంతంత పనులు నావల్ల కావు; ఎంతెంత? ఇంతింత; (32) ఈ తెచ్చిన సామాను లెంతెంత అయినవి.? (33) వీళ్లకెన్నెన్ని ఇవ్వమన్నారు? (34) కొన్నికొన్ని సమయాలలో ఇట్లే జరుగుతుంది. (35) వీరివీరి కిన్నిన్ని (ఇంతింత) అని నిర్ణయించు. (36) పల్లెపల్లెకున్ను పోయి ప్రచారము చేసినాడు. (37) ఇంటి యింటెడు పనీ నేనే చేసుకోవాలి; ముంత ముంతెడు నీళ్లున్ను తాగేసినాడు. (38) గంపలు గంపలు ధాన్యం మోసుకొచ్చినారు; ఇంటింటికీ తిరిగినారు; వీసెలకు వీసెలు బంగారం కొన్నాడు; ఒంటి ఒంటెడు నగలున్ను దొంగలు దోచుకొన్నారు; ముద్దముద్దకూ బిసమిల్లా. (39) పాము! పాము! పాము! - ఏది! ఏది! ఏది! - కఱ్ఱ! కఱ్ఱ! కఱ్ఱ! - కొట్టు! కొట్టు! కొట్టు! - పోయె! పోయె! పోయె! పోయె! పోయె!! (40) వాడు వచ్చినాడు; వస్తే నువ్వుచెప్పినమాట చెప్పినాను; చెప్తే విన్నాడుకాడు; వినకపోతే, కోప్పడ్డాను; కోప్పడినా లక్ష్యపెట్టినాడు కాడు. (41) వసులు వసులుగా; బుల బులాగ్గా—ఈ రీతిగా నెన్నో యర్థభేదములను చూపవచ్చును.

పైని వివరించిన రీతులఁగాక యామ్రేడితము మఱికొన్ని విధములను గలుగుచుండును.

(1) **అత్యంతార్థమున:** (అ) ఎఱ్ఱ ఎఱుపు, తెల్లతెలుపు, నల్లనలుపు; ఈ యుదాహరణములలో రెండవపదము మొదటిదానికంటె కొంచెము భిన్నముగా నున్నను, నా రెండింటికిని గల సంబంధము స్పష్టముగానే కనఁబడుచున్నది.

(ఆ) కట్టకడ, ఎట్టఎదురు, చిమ్మచీకటి, తుట్టతుద, నట్టనడుము, పట్టపగలు, పిట్టపిడుగు, మిట్టమధ్యాహ్నము, మిట్టమిఱ్ఱు, మిట్టమీను, ముమ్మొనట్టు, మొట్టమొదట, విచ్చలవిడి. ఈ యుదాహరణములలో మొదటిపదము తెన్నుఁ

గునఁగాక మఱియొక ద్రావిడభాషలో రెండవపదమునకు రూపాంతరముగా నున్నది.

(ఇ) కారుప్పు (దీనిలో 'కారు' క్షారశబ్దభవము; 'ఉప్పు' దేశ్యము); చేదువిషం ('చేదు' దేశ్యము; 'విషము' సంస్కృతము); పుల్లఒడ్డు (పుల్ల, ఒడ్డు అను పదములు మాండలికములు);-ఈ యుదాహరణములలో పదములు వేర్వేఱయినను రెండింటికి నర్థమొక్కటే.

పైనిచూపిన (అ), (ఆ), (ఇ) లలోని యుదాహరణములందు మొదటి పదము మొదటియుచ్చుపై నూఁతయున్నది; అనఁగా నా యక్షరము నూఁది పలుకవలెను. ఆ యూఁత ననుసరించియే యత్యంతార్థము కలుగుచున్నది.

(ఈ) నిట్రుపాసము, నుగ్గునూచము—వీనిలోఁ గూడ 'నిట్రు', 'ఉపాసము' అను పదములకును, నుగ్గు, నూచము, అను పదములకును నర్థమొక్కటే. వీనిలోని నిట్రు, నూచము, అను పదములకు నేఁడు భాషయందు స్వతంత్రప్రయోగములేదు. వీని కత్యంతార్థమున్నను, నాయర్థ మంతస్పష్టముగ లేదు.

(ఉ) తుందుడుకు, దాదాపు-వీనిలో 'తుం', 'దా' అనునవి '* తుందు, దాపు' అను వానిలోని తొలితునుకలు; అవి ప్రత్యేకపదములు కావు.

(ఊ) ఉట్టూతలు, ఇల్లిగ్గులు, ఇట్టింకులు - వీనిలోని 'ఉట్టు, ఇల్లు, ఇట్టు' అనునవి తెనుఁగున నష్టపదములు. సజీవములైన 'ఊత, ఇగ్గు, ఇంకు' అను పదములతోఁ గలిసి యత్యంతార్థమును దెలుపుచున్నవి. (ఈ)-లోని సమాసము లేకవచనమున నుండఁగా నివి నిత్యముగ బహువచనమున నుండును.

(ఋ) తుందునుకలు, తెందెప్పలు - వీనిలోని 'తుం', 'తెం' అనునవి తునుక, తెప్ప, అను నర్థముగల పూర్ణపదముల తునుకలు. ఆ పదములిప్పుడు భాషనుండి లోపించినవి. ఇవి (ఉ)-లోని సమస్తపదములవంటివే కైనను నవి యేకవచనమందుండఁగా నివి బహువచనమం దున్నవి.

(ౠ) పెనుగొండకొండ (పెద్దకొండ యుండుటవలన నదియుండు నూరికి పెనుఁగొండయనుపేరు రూఢియైనది. ఆ 'పెనుగొండ' యను నూరఁగలకొండ 'పెనుగొండకొండ' యైనది.)—సీతాఫలప్పండు, రామాఫలప్పండు, కమలాఫలప్పండు (ఆ ఫలములపేళ్లు 'సీతాఫలము, రామాఫలము, కమలాఫలము, అని. ఆ పేరుగలపండ్లు అను నర్థమున పై పేళ్లు గంజాము మండలప్రాంతమున వాడుకయందున్నది.)—కాయులచెఱువు - చెఱువు (కాయులు త్రవ్వించిన చెఱు

వునుబట్టి దానియొద్దనున్న యూరికి 'రాయలచెఱువు' అను పేరు రూఢియైనది. ఆ యూరినిబట్టి యా చెఱువును 'రాయలచెఱువు చెఱువు' అను పేరు వచ్చినది. శ్రీశైలపర్వతము (శ్రీశైలము అను పర్వతము అని యర్థము)—సింహాచలం కొండయు నిట్టిదే.

(3) నిర్ధారణార్థము: బోర్డుబల్ల (ఇందు 'బోర్డు' ఇంగ్లీషుపదము; బల్ల తెనుఁగుపదము. అనేకవిధములగు బల్లలలో 'బోర్డు' అనుబల్ల ప్రత్యేకముగ నిర్దేశింపఁబడినది.—గేటువాకిలి ('గేటు' ఇంగ్లీషుపదము; వాకిలి తెనుఁగు పదము. వాకిలియనఁగా తలుపని రాయలసీమయందు వ్యవహారము. చూ. కన్నడము: బాగిలు = తలుపు. వాకిలి పదమునకు తలుపు అను నర్థమున గ్రంథములందును బ్రయోగములు గలవు. వాకిళ్లు (తలుపులు) అనేకవిధములైన వుండఁగా నందు 'గేటు'నకుండు తలుపు అని చెప్పుట కీ సమాసము నుపయోగింతురు.)—'స్లేటు పలక' ('స్లేటు' ఇంగ్లీషుపదము; పలక తెనుఁగు. పలక లనేకవిధములైన వుండఁగా నందు వ్రాఁతకుపయోగించు ఇంగ్లీషు 'స్లేటు' అను పలక యనునర్థమున నీ సమాసము వాడఁబడుచున్నది.—ఇట్లే 'పెన్సలుపుల్ల, ట్రంకుపెట్టె' మొదలగు వానిని దెలిసికొనవలెను.

(4) అగ్గినిప్పు, నడుమంతరము, పెఢవముండ - ఇట్టి సమాసములలో రెండుపదములకు నించుమించుగా నర్థమొక్కటే యైనను, పై యుదాహరణములందువలె వానిని గలుపుటవలన నర్థవిశేషము కలుగలేదు.

(5) అటమట, అదవద, అఱ (-ర) మర, అలబలము, అల్లిబిల్లి, ఉదురుమిడుకు, ఒడుదొడుకు, కట్టుపకాసి (-సు), గాసటబీసట, తటమట, తబ్బిబ్బు, దందడి, బటాబూరము, ముంగ (-ంగా, - గఁు, - గై) మురము (-రారి); వేళాకోళం—ఈ సమాసములలోని రెండుపదములకును నేఁడు వ్యస్తముగ వ్యవహారములేదు; ఎప్పుడయిన నుండెనేమో తెలియదు. 'అఱమర' లోని 'అఱ' కు మాత్రము పూర్వగ్రంథములందు వ్యస్తముగఁ బ్రయోగము గలదు.

(6) అట్టాఁక, అట్టాఁకలి - వీనిలో 'అట్టు' నకు 'ఆఁక', 'ఆఁకలి' యను నర్థము లితరద్రావిడభాషలయందు గలదు. అత్యంతార్థమున నివి యీ సమాసములలోఁ దొలిపదములుగఁ జేరినవి.

(7) నిర్ధారణార్థము: (అ) (3)-లో నింగ్లీషు పదములతో తెనుఁగు పదములు చేరిన సమాసములు చూపఁబడినవి. ఇతరభాషాపదములుఁ జేరిన సమాసముల కుదాహరణములు: అలిచిప్ప (హిందూస్థానీ: అలి = చిప్ప); ఆలెపొయ్యి (కన్నడము: ఆలె = ప్రొయ్యి); కందదుంప (సం. కంద్కధుం

ష; 'కందమూల' మని సంస్కృతమందే సమాసముగలదు. గంజాంజిల్లాలో 'కందమూలందుంప' అని దుంపగలదు. 'కందదుంప' కు 'కంద' అనియు వ్యవహారము గలదు. 'కందమూలము' నకే 'కందమూలందుంప' యని గంజాం వ్యవహారము)—కప్పతాళము ('కప్ప' యన్నను 'తాళ' మన్నను నొక్కటే 'కప్ప' యాకారముననుండుటచేఁ గావలయు 'కప్ప' యనుపేరు వచ్చినది 'తాళము' ఏభాషలోనిదో తెలియదు. తాళమునకు 'కప్ప' యనునర్థమేకాక దానిని తెఱచునట్టి చెవి యనునర్థమును గలదు. 'కప్పతాళము' లో తాళమునకు 'కప్ప' యనియే యర్థము.) - తాళంచెవి (హిందూస్థానీ: చాబీ=తాళం చెవి; తాళమన్నను, చెవియన్నను నొక్కటే యర్థము.) - కొల్లా (రు) బండి ('కొల్లారు' హిందూస్థానీ పదము. దాని యాకారముగల బండియని యర్థము.) గాజోపరుజో ('గాజో' 'పరుజో' అను రెండుపదములును నన్యదేశ్యములే. రెండును 'కత్తిపిడి' యను నేకార్థముగలవి).

(ఆ) కొఱవిచీమ, దుడ్డుకఱ్ఱ, గడ్డిపోచ - వీనిలోని రెండుపదములకును నర్థమొక్కటే. రెండును తెనుఁగుపదములే. సమాసమున నిర్ధారణమును దెలుపుచున్నవి. ఒకవిధమైన పెద్దచీమ, లావైన (దప్పమైన) కఱ్ఱ, గడ్డికి సంబంధించినపోచ అను నర్థములం దివి వాడఁబడుచున్నవి.

(8) కఱకఱ = బాధ; కొఱకొఱ = కోపము - మొదలగు ద్విరుక్త పదములు ధ్వన్యనుకరణములై భావార్థబోధకము లగుచుండును.

(ఆ) కింకిరి = కోపము (కిం = కిను, చూ. కినుక) కింగిరి = అల్పము (చూ. కన్న, కిఱు=చిన్న.)-ఇట్టి ద్విరుక్త పదములం దేదో యొకదానికి వికారము కలుగును. (ఇ) కయ్యాలక్రచ్చ మొదలగు వానిలో రెండుపదములకును నర్థమొక్కటే; మొదటిది బహువచన మందుండును. కయ్యమన్నను క్రచ్చ యన్నను నర్థమొక్కటే.

(9) అడఁగిమడఁగిఉండు, ఉఱ్ఱూట్లూఁగు, ఉఱ్ఱూఁతలూఁగు, ఊలమాల గుడుచు, అల్లాడు, అల్లల్లాడు, అల్లార్చు, ఒడ (న) గూడు, కదలాడు, నిఱ్ఱనీలుగు, బిఱ్ఱబిగియు, మాటుమణఁగు, ముచ్చముడుఁగు, పాఱఁజూచు—మొదలగు ధాతువులలో ద్విరుక్తికలదు. ఇందలి మొదటి పదము రెండవదానికి రూపాంతరమో, సమానార్థకమో, యయి యుండును. 'కదలాడు' అను దానిలో 'కదలు, ఆడు' వేర్వేఱు ధాతువులు. 'పాఱజుచు' అనుదానిలో 'పాఱ్' అనునది తమిళపదము, 'చూచు' అనియర్థము.

'వ్రచ్చి వందఱలాడు' అను ధాతువులో 'వ్రచ్చు' 'వందఱ' లు సమానార్థకములు. ఇచట రెండవపదము బహువచనరూపమున నున్నది.

(10) అందిపొందిన (వాఁడు), కనీవినని (మాట), కానిపోని (పని), పెట్టిపొయ్యలేని (వాఁడు), లేనిపోని (మాటలు),—ఈ ధాతుజ విశేషణము లలో రెండు పదములకును నర్థము వేఱయినను నవి యెల్లప్పుడును కలిసియే ప్రయోగింపఁ బడును.

(11) అచ్చికబుచ్చిక, అఱులుమఱులు, ఉవురునవురు, ఉవురునవురు, అనురునురు, ఉన్నురనురు - ఇందలి రెండుపదములు రూపమున భేదించినను నేకార్థకములు.

(12) అంక (-ంకా) పొంకములు, అగవుతగవులు, అంతలపొంతలవాఁడు, అరవరలు, ఆపసోపాలు (పడు), ఈఱతాఱులు, చెట్టాపట్టా (-ట్టీ) లు, మిటు మిట్లు, రొక్కాపక్కములు, వసివాళ్లు, విచ్చవిచ్చలు, వేనవేలు, సగ్గిసముగ్గి సలు— ఇవి నిత్యద్వంద్వసమాసములు; నిత్య బహువచనాంతములు. ఇందలి రెండుపదములును నేకార్థకములు.

కుప్పలుతిప్పలు మొదలగు సమాసములందు రెండుపదములును బహు వచనాంతములుగానే యుండును. 'కుప్ప తిప్పలు' అనుటయుఁ గలదు.

(13) ఈక్రిందివి యవ్యయములు:—

(అ) పదింబది, పొరి (ఁ) బొరి - వీనిలో మొదటిపదముపై ననుస్వారము చేరుచున్నది.

(ఆ) పరి (-ఱి) పరి (-ఱి), పాట పాట - వీనిలో మొదటిపదమే యామ్రేడిత మగుచున్నది.

(ఇ) కళవెళ, చిటపట, మొదలగువానిలో రెండవపదము మొదటి దానికంటె భిన్నమగుచున్నది. ఇట్టి వనేకములు ధ్వన్యనుకరణశబ్దములను శీర్షికక్రింద చూపఁబడినవి.

(ఈ) చుబ్బనచూఱ మొదలగు సమాసములందు నేకార్థకములగు భిన్నపదము లున్నవి.

(ఉ) అంజలిగుంజలి, ఉక్కిరిబిక్కిరి, కక్కిరిబిక్కిరి, కొక్కిరిబిక్కిరి, చిన్నారిపొన్నారి, చీకిలిమాకిలి, తక్కిడిబిక్కిడి, వంకరటింకర - ఇందు నేకార్థకము లగు భిన్నపదములు చేరినవి. ఈ రెండును నష్టధాతువుల కృద్వర్థక రూపములై యుండును.

(ఊ) ఎడపాదడపా, చెడాన (-మ) డా - ఇట్టివానియందు ధాతువుల తుమున్నర్థకరూపములు చేరినవి. ఇగ్గమ్రొగ్గ (నడచెను) అనుదాని

యందును తుమున్నర్థక రూపములే కలవు. కాని దీర్ఘము కలుగలేదు. 'తెక తేర' కూడ నిట్టి తుమున్నర్థకరూపములు గలవే.

(ఋ) చేతావాతా (కానివాఁడు), ముడ్డీనోటా (వాగుతాఁడు) - ఇట్టి వానియందు విశేష్యపదముల విభక్త్యంత రూపములు కానవచ్చుచున్నవి.

(ౠ) ఆదరాబాదరా - మొదలగునవి యన్యదేశ్యములు.

(ఎ) అకటావికటం, అతలాకుతలం, తాటాతూటం మొదలగు వాని యందు మొదటి పదమునకుమాత్రము దీర్ఘము కలిగినది.

(ఏ) జాదురజాదురంబు, అనుదానిలో దీర్ఘము కలుగలేదు.

(ఐ) ఇంచుమించు, కల్లబొల్లి, కొకిబికి, గుడిగుడి, కంచుమించు - వీని లోని పదములకు వికారము కలుగలేదు.

(ఒ) 'అడ్డ (-డ్డా) దిడ్డి' లో మొదటి పదము తుదియచ్చునకు దీర్ఘము వైకల్పికముగా కలుగును.

(ఓ) అయిటయిటికి, చీటికిమాటికి, మాటిమాటికి మొదలగునవి విశేష్యపదముల విభక్త్యంతరూపములు. చూ. (ఋ.) వీనిలో మొదటిపదము మీఁది విభక్తిప్రత్యయము వైకల్పికముగా లోపించును.

(ఔ) రమారమి, సగటుసుమారు, సరాసరి - మున్నగునవి యన్యదేశ్యములు.

(14) అయ్యేదీలేదు, పొయ్యేదీలేదు; ఉయ్యాలా, జంపాలా; ఊరా? పేరా? - పెట్టనా? పొయ్యనా? - పెట్టాలా? పొయ్యాలా? - లోపల లొటారము, బయట బటారము; విచ్చలవిడి, రామారాజ్యం; - ఇట్టివానిలో నాయా పదములు కలిసియే ప్రయోగింపఁబడును.

(15) పులిమీఁదపుట్ర, ఎముకలమీద బొమికలు—మొదలగు నానుడులనుగూడ నీ సందర్భమున స్మరింపవచ్చును.

(16) ఈ క్రింది ద్వంద్వసమాసములందు రెండవపదములు కేవల మూఁతగా నుపయోగింపఁబడినవి. ఇట్టి వనేకములు గలవు. కొన్నిమాత్ర ముదాహరింపఁబడుచున్నవి:—

అగ్గిబుగ్గి, అంటూసొంటూ, అడాపొడా, అడుగూమడుగూ, అడ్డందిడ్డం, అడ్డదిడ్డం, అడ్డాదిడ్డి, అందంచందం, అద్దాబద్దా, అనలూకొనలూ; అన్నంపున్నం, అప్పూసప్పూ, అరమరా అభ్యంతరం; అఱాగొఱా (అఱి గొఱి), అల్లంబెల్లం, ఆకూఅలమూ, ఆటాపాటా, ఆరూపోరూ, ఆలగోడు

బాలగోడు, ఆశాపాశా, ఆస్తీపాస్తీ, ఇంటావంటా, ఇంతో అంతో, ఇల్లా వాకిలీ, ఉచ్చంనీచం, ఉత్తరంపత్తరం, ఉప్పూకారం, ఊరూవాడా, ఊరూ పేరూ (లేనివాడు), ఊళ్లూపూళ్లూ (ఏకమయినవి), ఎక్కువా తక్కువా, ఎగుడూ దిగుడూ, ఎచ్చూ తగ్గూ, ఏళ్లూపూళ్లూ (పట్టును), ఒచ్చెం పొచ్చెం, కంచముంతా, కత్తులూకటార్లూ, కన్నూకాలూ, కబురూ కాకరకాయ, కబురూగట్రా; కర్రాకంపా (గట్రా), కసవూగట్రా, కాయూకసురూ, కారాకూరం, కారాలూ మిరియాలూ, కాలూచేయీ, కుండాచట్టీ, కుండా మండా, కూరాకాయా, కూరానారా, కూలీనాలీ, కొంపాగుడిశా, కొల్లూ కడపా (అన్యదే.), గట్టూపుట్టా, గడ్డీగట్రా, గడ్డీగాదరా, గుట్టూమట్టూ, గుండాపిండీ, గుడ్డాగుడుసూ, గుడ్డూగూసూ, గొడ్డూగోదా, చ(స)డీచప్పుడూ, చదువూసంధ్యా, చిందఱవందఱ, చిదుగూచిట్రా, చిన్నాపెద్దా, చిలుకూ ములుకూ, చిల్లరాచిట్రా, చిల్లరాచిదిపీ (చిదిపీచిల్లరా), చిల్లరామల్లరా, చీమలూగామలూ (కలగొనిచీమల గామలవలెను, జెలఁగుచుముందఱ శిశువు లాడంగ. హరిశ్చ. II.); చీరాచిట్రా, చుట్టంపక్కం, చెట్టూచేనూ, చెట్టూచేమా, చెత్తాచెదారం, చెరుపూమరుపూ, చేనూచెట్రా, జంకూ గొంకూ, జీతంనాతం, డబ్బూదసకం, డొక్కూడోలూ, తల్లీపిల్లా, తాఱు మాఱు, తిట్టాదిన్నే, తిండీతీర్థం, తొక్కాతోలూ, తోలూతొపారం, నగానట్రా, నీళ్లూనిప్పులూ, నుయ్యీగొయ్యీ, నోరూవాయీ, పనీపాటూ, పసుపూ కుంకం, పాడీపంటా, పాపంపుణ్యం, పిన్నాపెద్దా, పియ్యీపేడా, పిల్లా జెల్లా, పిల్లాపేకా, పిల్లామేకా, పిసరూపిప్పీ, పురుగూపుట్రా, పెట్టేపేడా, పెద్దాపిన్నా, పెళ్లీపెడాకులూ, పే(బీ)దాసాదా, పేరూప్రతిష్ఠా, పోలూ పొందూ, బుగ్గీబూడిదా, భూమీబుట్రా, మడీమట్రా, మందూమాకూ, మన్నూమశాణం, మన్నూమిన్నూ; మాలామాదిగా, మాటా మంతీ, మాయా మర్మం, మిట్టాపల్లం, ముక్కాముట్రా, ముడ్డీమొగం (తెలియనివాడు), ముద్దూ ముచ్చటా, మూటాముల్లే, మూతముప్పిడి, మేడామిద్దే, రండీమొండీ, రవ్వా రట్టూ (రట్టూ రవ్వా), రాకాపోకా, రాయీరాపపాణం, రాయీరప్పా (ప్రాకృతము : రప్ప=వల్మీకము; గుజరాతీ=రాఫడో); లంచంపంచం, లొడ్డూ లొసుకూ, వెట్టీమొట్టీ, వేరూవెల్లంకీ—మొదలయినవి.

పై జంటలయం దేకార్థీభావము కలిగియుండుటచే వానిని ద్వంద్వ సమాసము లనియే యనవలెను. వానిలోఁ గొన్నిటియందు సముచ్చయార్థక దీర్ఘములును తుది ము వర్ణకములును, బహువచన లు వర్ణమును లోపించి కేవల ద్వంద్వసమాసములు కావచ్చును. అప్పుడు కొంచె మర్థభేదము కలుగును.

(1) సముచ్చయదీర్ఘము లోపించుట.

అంటుసొంటులు, అడుగుమడుగులు, అప్పుసప్పులు, అరమరలు, అఱగొఱలు, ఆకలములు, ఊరువాడలు, ఎగుడుదిగుడులు, కుండమండలు, కూరనారలు, కూలినాలులు, గడ్డిగాదరలు, గుట్టుమట్టులు, గుడ్డగుడుసులు, గొడ్డుగోదలు, చదువుసంధ్యలు, చిలుకుమలుకులు, చిల్లరమల్లరలు, చెత్తచెదారములు, చెఱుపుమఱుపులు, జంకుగొంకులు, డబ్బుదసకములు, డొక్కుడోలులు, పిల్లజెల్లలు, పే(బీ)దసాదలు, బుగ్గిబూడిదలు, భూమిబుట్రలు, మడిమట్రలు, మందుమాకులు, మన్నుమశాణములు, మన్నుమిన్నులు, మాలమాదిగలు, మోటమంతులు, మిన్నుమన్నులు, ముద్దుముచ్చటలు, మూటముల్లెలు, మూతముప్పిడులు, మేడమిద్దెలు, రండిమొండులు, రవ్వరట్టులు, రాయిరప్పలు, లొడ్డులొసుకులు, వెట్టిమొట్టులు, వేరువెల్లంకులు.

వైవానిలో సముచ్చయదీర్ఘము రెండుపదములమీఁదను లోపించి రెండవపదము తుదిని బహువచనప్రత్యయము చేరుట కానవచ్చును. మొదటి పదము హ్రస్వమగునపుడు దానిపైఁ బరుషములు పరమగుచో దాని కొకప్పుడు గ స డ ద వాదేశము కలుగును; ఒకప్పుడు నేఁటి వ్యవహారమునఁ గలుగదు. పూర్వకాలమునఁ గలుగుచుండెడిదేమో.

(అ) గ స డ ద వాదేశము కలుగుటకు.

కాయగసురులు, కాలుసేతులు, కూరగాయలు, చడిసప్పుడులు, చిదుగుసిట్రలు, చెట్టుసేనులు, చెట్టుసేమలు, చెత్తసెదారములు, చేనుసెట్రలు, తిట్టదిన్నెలు, పసుపుగుంకములు.

(ఆ) గ స డ ద వాదేశము నేఁడు కలుగనందుకు.

అడపొడలు, ఆటపాటలు, ఆరుపోరులు, ఆశపాశలు, ఆస్తిపాస్తులు, ఊరుపేరులు, ఎక్కువతక్కువలు, ఎచ్చుతగ్గులు, కట్టుకంపలు, కాయకసురులు, కాలుకదపాలు గట్టుపుట్టలు, గుండపిండులు, తల్లిపిల్లలు, తిండితీర్థములు, తోలుతోపారములు, పాడిపంటలు, పిన్నపెద్దలు, పిల్లపేకలు. పిసరుపిప్పులు, పురుగుపుట్రలు, పెట్టపేడలు, పెద్దపిన్నలు, పేరుప్రతిష్ఠలు, పోలుపొందులు, రాకపోకలు.

(2) మొదట పదము తుది ము వర్ణము లోపించుట.

అడ్డదిడ్డములు, ఉచ్చనీచములు, జీతనాతములు.

మువర్ణము లోపింపఁగా గలిగిన పదముపైఁ బరుషములు నిలిచినచో వానికి గ స డ ద వా దేశము నేఁడు గలుగదు; పూర్వకాలమునఁ గలుగుచుండెడిదేమో.

అందచందములు, అన్నెపున్నెములు, ఉత్తరపత్తరములు, ఒచ్చెపొచ్చెములు, చుట్టపక్కములు, లంచపంచములు.

(3) బహువచన లు వర్ణము లోపించుట: నీరునిప్పులు.

బహువచన లు వర్ణము లోపింపఁగా మిగిలిన రూపముపైఁ బరుషములు చేరినయెడల నేఁడు గ స డ ద వాదేశము కానరాదు; పూర్వకాలమునఁ గలుగుచుండెడిదేమో. ఉదా. కత్తికటారులు.

కొన్నిజంటలను సాధారణ ద్వంద్వసమాసములుగఁ గూర్ప వీలులేదు; అప్పుడాజంటలలోని పదముల తుది దీర్ఘములకు హ్రస్వముగాని, ము, లు వర్ణములకు లోపముగాని కలుగదు. ఉదా. అద్దాబద్దా, అనలూకొనలూ 'అనలుకొనలు' అని సమాసము కావచ్చును; కాని, 'అనకొనలు' అని కాదు; ఊళ్లూప్రాళ్లూ; పల్లూపూళ్లూ; కన్నూకాలూ, కబురూకాకరకాయా, కారాలూ మిరియాలూ, చీమలూగామలూ, తొక్కూతోలూ.

ఒకప్పుడు పూర్వపదము తుది దీర్ఘము నిలిచి రెండవపదము తుది దీర్ఘమునకు మాఱుగ బహువచన లు వర్ణము నిలుచును: అడ్డాదిడ్డాలు, రొక్కపక్కములు, కకాపికలు, అప్పచెల్లెండ్రు మొదలయినవి.

ఒకప్పు డిట్టిసమాసములందలి యుత్తరపదము తొలిపరుషములకు గ స డ ద వ లాదేశము లగును: అన్నాదమ్ములు, అక్కసెల్లెండ్రు.

మఱల మిశ్రసమాసము.

ఇంతకుఁబూర్వము (చూ. పుట. 749) మిశ్రసమాసములనుగూర్చి ముచ్చటించియుంటిమి. అచట సంస్కృతాచ్ఛికపదముల కలయిక మాత్రము వివరింపఁబడినది. ఇట్టి సమాసములేకాక (i) కేవలాన్యదేశ్యము సమాసములు (ii) అన్యదేశ్యపదములును సంస్కృత పదములును గలిసిన సమాసములు (iii) అన్యదేశ్యములును దేశ్యములును గలిసిన సమాసములుకూడ తెనుఁగునఁ బ్రచారమున నున్నవి. ఇట్టివానిని గ్రంథములందు ప్రయోగించుటతోఁ బరిహరింప వీలుండునేమోకాని, వ్యవహారమున నవి యపరిహార్యములుగ నున్నవి. ఇచట నాయా తెగల సమాసములకుఁ గొలఁదిగ నుదాహరణముల నిచ్చినఁ జాలును.

i. కేవలాన్యదేశ్యపదముల సమాసములు.

(అ) కేవలాంగ్లపదములు.

రైల్వేస్టేషను, పోస్టాఫీసు, కాలేజీహాలు, మోటారుకారు, బాడీనిక్కరు, గ్రామోఫోనుప్లేటు, హైకోర్టు మొదలయినవి.

(ఆ) కేవల హిందూస్థానీపదములు.

హుజూరు సిరాస్తాదారు, హైదరాబాదు, కలందాను మొదలయినవి.

(ii) వేర్వేరు అన్యదేశ్యములు చేరినవి.

(అ) ఆంగ్ల హిందూస్థానీపదములు చేరినవి.

హెడ్‌మునిషీ, హెడ్‌గుమస్తా, డిస్ట్రిక్టుతహస్సీల్‌దారు, ఫుల్‌ఆరమ్‌కమీజు, హాఫ్-ఆరమ్‌చొక్కా, కలక్టరుకచేరీ, గవర్నరుదర్జా, పోలీసుజవాను, ప్రయిలు స్మామా, మొదలయినవి.

(ఆ) హిందూస్థానీ, ఆంగ్లపదములు చేరినవి.

హుజూరుమేజిస్ట్రేటు, బేడ్రెస్సు, సఫేదుపౌడరు, మొదలయినవి.

iii. అన్యదేశ్యములును సంస్కృతపదములును గలిసినవి.

(అ) ఆంగ్ల సంస్కృతపదములు కలిసినవి.

యూనివర్సిటీపరీక్ష, కాలేజీభవనము, హెడ్‌పండితుఁడు, గ్రామో ఫోను సంగీతము, ఎలెక్ట్రిక్‌దీపము, మొదలయినవి.

(ఆ) సంస్కృతాంగ్లపదములు కలిసినవి.

ప్రథమవ్రోటర్లలిస్టు, దక్షిణ మహరాట్టా రైల్వే, ఉత్తరఅమెరికా, దక్షిణఆఫ్రికా, అమృతాంజనండిపో, ఆంధ్రపత్రికా ఆఫీసు, ఆనందాప్రెస్సు, వెంకటేశ్వర్ అండు కో, మొదలయినవి.

(ఇ) హిందూస్థానీ, సంస్కృతపదములు చేరినవి.

హిందూస్థానీభాష, బేమర్యాద, జరూరుకార్యము, మున్సబుద్యోగము, ఘరానామనుష్యుఁడు, జనానాస్త్రీలు, నానా వజీర సేనా మానభేదనుఁడు, మొదలయినవి.

(ఈ) సంస్కృత, హిందూస్థానీపదములు చేరినవి.

కేవల హిందూస్థానీపదములు, అతిజరూరు, పండితదర్జా, మంత్రి హోదా, మొదలయినవి.

iv. అన్యదేశ్యములును ఆచ్ఛికపదములును గలిసినవి.

(అ) ఆంగ్లాచ్ఛికపదములు చేరినవి.

హార్మోనియంపెట్టె, రేడియోపాట, కలెక్టరు దొరవారు, లోయర్-సెకెండరీ తరగతి, హోటేలుతిండి, గార్డుబండి, పాళ్లినుగుడ్డ, మొదలయినవి.

(ఆ) ఆచ్ఛికాంగ్ల పదములు చేరినవి.

అప్పారావు మేష్టరుగారు, తెనుఁగుడాక్టరు, పశువులాసుపత్రి, మొదలయినవి.

(ఇ) హిందూస్థానీపదములును ఆచ్ఛికపదములును జేరినవి.

జరూరుపని, ఖజానాగది, సామానుబండి, కలముపోటు, కాపలామనిషి, మేజాబల్ల, సందుగపెట్టె, మొదలయినవి.

(ఈ) ఆచ్ఛికపదములును హిందూస్థానీపదములును చేరినవి.

బంగారుమొలాము, అంగడిసామాను, మొదలయినవి.

మిశ్రసమాసములలో మఱియొకరీతివిగూడఁ గలవు. ఇవి యాచ్ఛిక సంస్కృతపదములు కలియుటచే నేర్పడిన కఱకంఠాది సమాసములవంటి వయినను నిట్టివానిని సంస్కృతకవులును దెనుఁగుఁ గవులును గూడ విశేషముగ వాడియుండుటచే వీనిని బ్రత్యేకముగఁ బేర్కొనవలసియున్నది. సంస్కృతపదములు (1) ఆచ్ఛిక బిరుద పదములందును (2) ఆచ్ఛికసంజ్ఞా వాచకపదములందును సమసించును. అహోబలుఁ డిట్టివాని నుదాహరించి యున్నాఁడు.

(1) బిరుదనామములతోడి మిశ్రసమాసములు.

స్వామిద్రోహరగండలాంఛనుఁడు, పేమణీహనుమంత బిరుదాంకుఁడు, చౌహత్తమల్లుఁడు, హిందూరాయ సురత్రాణుఁడు ('సురత్రాణ' పదము 'సుల్తాను'నకు సంస్కృతీకరణము), మూరురాయరగండ బిరుదాంకుఁడు.

(2) సంజ్ఞావాచకపదములతోడి మిశ్రసమాసము.

మాగంటిపట్టణ మహేశుఁడు, మానూరిపట్టణవరము, అమ్మభూపతి, జమ్ములవంశసంభవుఁడు, గుజ్జమువంశసంభవుఁడు, కొల్లాపురశక్తి, కనువరాజ వంశజలధి కౌస్తుభాంచితోదయుఁడు మొదలయినవి.

ప్రత్యేకపదము లనేకములు కలిసి క్లుప్తరూపములను దాల్చి సమాసము లేర్పడుచున్నవి. సమాస మేర్పడునప్పుడు కేవల పదములే కాక, వాని యర్థములును సమసించి యేకార్థమును గలిగించుచుండును. సమాసమునందు చేరనంతకాలమును పదములు తమ ప్రత్యేకార్థములను గలిగి యుండును; కాని, యవి సమాసములఁ జేరినంతనే తమ ప్రత్యేకార్థములను మఱుఁగుపఱుచుకొని యస్వతంత్రములై సంపూర్ణసమాసార్థమున లీనము లయిపోవును. సమాసమున ననేకపదము లున్నను దానివలన మనస్సున నేదో యొక్క భావము మాత్రము వ్యక్తమగును.

సమాసమునకును దాని విగ్రహమునకును గల భేదమును పతంజలి యిట్లు వివరించి యున్నాఁడు-'విగ్రహవాక్యమున సుబలోపము, వ్యవధానము,

యథేష్టముగ నొకపదము నింకొకపదముతో సంబంధము గలిగియుండుట, ప్రత్యేకపదములకుఁ బ్రత్యేకస్వరము, సంఖ్యావిశేషము (అనఁగా ప్రత్యేక పదములు తమతమ వచనములం దుండుట, వ్యక్తాభిధానము (అనఁగా ప్రత్యేకపదములు స్వాతంత్ర్యముగఁ బ్రత్యేకార్థములను గలిగియుండుట, ఉపసర్జనవిశేషణము, 'చ' యోగము, అనువి యుండును. సమాసమున నివి యుండవు. సమాసము సనేకపదము లున్నను నది యేకపదముగనే పరిగణింపఁబడును. సమాసమునఁ జేరిన పదములన్నియు నొండొంటితో నతి సన్నిహితసంబంధము గలిగియుండుటచే నా సమాస మవిభాజ్యగుణమును బొందును. కావుననే కృత్తద్ధితములతోఁ బాటు సమాసములను గూడ పాణిని ప్రాతిపదికములుగఁ బరిగణించి యున్నాఁడు.

ఒకపదము సమాసమునందు చేరిన పిమ్మట నా సమాసమునకు బహిర్గతమయిన మఱియొకపదముతో సాధారణముగ నన్వయింపదు. "ఋద్ధస్య రాజమాతంగాః" అను నిట్టి ప్రయోగములు నసాధువులు. కాని, వ్యవహారమున నీ నియమమునకుఁ దప్పిన కొన్ని ప్రయోగములను లాక్షణికు లంగీకరించి యున్నారు. "దేవదత్తస్య గురుకులమ్," "చైత్రస్య దాసభార్యా" ఇత్యాదు లగు ప్రయోగములు గమకత్వశక్తిచే సాధువులని వారి యభిప్రాయము.

ఈ యభిప్రాయము ననుసరించియే కావలయు తెనుఁగుకవులు "తన ధర్మ విభవ సంతతి సంస్తుదామాప పరిపూర్ణులు" అను నిట్టి సమాసములలో 'తన' మొదలగు నాచ్ఛిక పదములను సంస్కృతసమాస మధ్యగతము లగు పదములతో నన్వయముఁ జేసి ప్రయోగించియున్నారు. ఇట్లు చేయఁగూడ దని యప్పకవి తెలుపు. పై సమాసమునందు 'సంస్తుదామాప పరిపూర్ణులు' అనుటకు 'సంస్తుతిచేఁ బరిపూర్ణులు' అని సవరించి నాఁడు. ఈ సవరణవలన నాతని యుద్దేశము స్పష్టమగుచున్నది. అయి నను 'ఆ నారాయణ పదసేవా మాహాత్మ్యముల వలన' అను సమాసము నన్వయింపఁదగినది కావున నాచెడుగారి చెల్లునని చెప్పుచున్నాఁడు. ఇందు 'ఆ' అనునది 'నారాయణ', 'పదసేవా', 'మాహాత్మ్య', 'వ్యవసాయ' అను పదములలో దేనితోనైనను, అన్నిటితోనైనను నన్వయము గలిగియుండ వచ్చును గదా. ఇట్టి యన్వయము పండితుల కనుగుణముగా నెన్నిటి నైన నుదాహరణముల నీయవచ్చును.

సవరణలు

పుట.	పంక్తి.	తప్పు.	సవరణ.
3	16	కోయంబ	కోయంబు
10	20	తిక్కన కాలము	నన్నయ కాలము
44	32	దోఁపను	దోపదు
62	8	కార్వ	కార్య
91	24	శాస్త్రజ్ఞులు	శాస్త్రజ్ఞులకే
128	13	ఒసఁగు	ఒసగు
203	17	కారము	నకారము
204	14	అఁటయనుకిలార్థకము	(దీనిని విడువవలెను)
207	7	దుష్పైత్తమ	దుత్తమ
245	7	భావలలోఁ	భావలలో
277	29	రేవము	రేఫము
325	13	దహానసో	దహీనసో
334	11	చున్నది	చున్నవి
372	16	చేరదు	చేరదు. తత్సమపదములందత్వమునకే కాక యిత్వమునకును 'ఆలు' శబ్దము పరమగునపుడును ఇత్వమున కుత్వమును రుగాగమమును గలుగును. ఉదా. పాపజాతురాల (భార. ఆర. VI. 307.)
410	1	కర్మణ్యర్థక	కర్త్రర్థక
446	3	వైకృతత్త్వము	వైకృతిత్వము
463	15	గలిగిన	కలిగిన
701	20	తర్పురుష	తత్పురుష
721	31	యాజాది	యజాది
728	20	కేకయులు	కేకములు
751	19	చెలికారము	చెలికారము; లావంతులు (భార విరా. II. 161)

పుట.	పంక్తి	తప్పు.	సవరణ.
776	4	విభక్త్యంత	విభక్త్యంత
,,	33	జేయఁనొప్పదు	జేయఁగనొప్పదు
781	30	రంతయో	కంతయో
785	21	తోఁపదు	తోపదు
791	5	నిర్ధారనార్థము	నిర్ధారణార్థము
800	18	సంస్తదామోద	సంస్తవామోద

Andhra University Publications

GENERAL

No. 16. Man—by Rabindranath Tagore. (Re. 1.)

ECONOMICS AND POLITICS

No. 1. The Beginnings of Local Taxation in the Madras Presidency—A study in Indian Financial Policy—1863-71 by M. Venkatarangaiya, M. A., Reader, History, Economics and Politics Department, Andhra University. (Rs. 2–4–0.)

No. 4. The World Economic Depression—a Plea for Co-operation—by Sir J. C. Coyajee, B. A., LL.B., formerly Professor, Department of History, Economics and Politics, Andhra University. (Re. 0–12–0.)

No. 5. India and the League of Nations—by Sir J. C. Coyajee. (Rs. 2–4–0)

No. 12. Federalism in Government—by M. Venkatarangaiya, M A. (Rs. 2.)

No. 17. The Evolution of Political Ideas and Institutions since the Great Indian Mutiny—by C. Y. Chintamani, Editor, 'Leader', Allahabad. (Rs. 2.)

HISTORY

No. 3. Buddhist Remains in Andhra and the History of Andhra between 225 and 610 A. D.—by Dr. K. R Subramanian, M. A., Ph. D., Lecturer in History, Maharajah's College, Vizianagaram. (Rs. 2.)

PHILOSOPHY

No. 9. Andhra Mimamsa Nyaya Muktavali—A Treatise on Purva Mimamsa Darsana—by K. Gopalakrishnamma, M A., L.T., Lecturer in Oriental Languages, Govt. Arts College, Rajahmundry. (In Telugu) (Re. 1–8–0.)

SCIENCE

No. 14. Viswarupamu (In Telugu)—by K. Kondayya, M.Sc., Department of Chemistry, Hindu University, Benares. (Rs. 2.)

SANSKRIT

No. 6. Chitraprabha—A Commentary on **Haridikshita's Laghusabdaratna**—by B. Hari Sastri—Edited with notes by Mahamahopadhyaya Tata Subbaraya Sastri, Maharajah's Sanskrit College, Vizianagaram. (Rs. 3.)

No. 7. Sangameswarakrodum—on Jagadisa's Siddhantalakshanam—by G. Sangameswara Sastri. (Re. 0–12–0.)

Nos. 10 & 13. History of Sanskrit Literature—Parts I and II—by M. Suryanarayana Sastri, Pandit, University College of Arts, Waltair. (In Telugu). (Each Part Rs. 2–4–0.)

TELUGU

No. 2 Lectures on Vemana—by R Anantakrishna Sarma, Lecturer, Maharajah's College, Mysore. (Re. 0–12–0)

No. 8. Kavithwathathwavicharamu—by C. Ramalinga Reddy, M.A. (Cantab.), M.L.C., D. Litt., Vice-Chancellor, Andhra University. (Re. 0–12–0.)

No. 11. A Descriptive Catalogue of the Telugu Manuscripts in the Tanjore Palace Library—Edited by P. P. S. Sastri, M.A., M.R.A.S. (Cantab), Professor, Presidency College and Curator, Govt. Oriental Manuscripts Library, Madras. (Re. 1–8–0.).

No. 15. Vaiyakarana Parijatamu—by V. Ch. Sitaramaswami Sastri, Pandit, University College of Arts, Waltair. (Rs. 3.)

No. 18. History of Telugu Language (In Two Volumes)—by C. Narayana Rao, M.A., L.T., Ph.D., Lecturer, C. D., College, Anantapur. (Each Volume Rs. 6.)

Note—Copies of the above publications can be had either from the Registrar or from any leading book-sellers.

श्रीवासुदेवानन्दसरस्वतीग्रंथमाला

पंचमपुष्पम् (५)

१ श्रीगुरुचरित्रकाव्यं सटीकम्

२ श्रीदत्तचंपूः सटीका

श्री. प. प. श्रीवासुदेवानन्दसरस्वतीटेम्बेस्वामिविरचितं

काव्यद्वयम्

आश्विन वद्य १२ (गुरुद्वादशी) शके १८७५ भौमवार — दि. ३ नोव्हेंबर सन १९५३

किमत ५ रुपये